

జీఎస్‌టీ వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలి

- పరిశ్రమలు, పంచాయతీరాజ్, పర్యాటకం, వాణిజ్య పన్నుల శాఖల సమన్వయంతో ముందుకు సాగాలి
- కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్

- వార్త 6వ పేజీలో..

వాగుల ఉగ్రరూపం

తగ్గని వర్షాలు.. పొంగి ప్రవహిస్తున్న వాగులు, గెడ్డలు

పెదబయలు మండలం గేదె గెడ్డ వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు

ఉధృతంగా ప్రవహిస్తున్న చాపరాయి

- వరద నీటితో చెరువులను తలపిస్తున్న పంట పొలాలు
- ముసురుతో జనజీవనానికి అంతరాయం

పాడేరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): **జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో గెడ్డలు, వాగులు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరడంతో చెరువులను తలపిస్తున్నాయి. గతకొన్ని రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షం బుధవారం కూడా కొనసాగింది.**

పాడేరు మండలంలోని మత్స్యగెడ్డ, రాయి గెడ్డ, చిలకలమామిడి గెడ్డ, పాడేరు, పెదబయలు మండలాలకు సరిహద్దున ఉన్న పరదానిపుట్టు గెడ్డ, జి.మాడుగుల మండలంలోని కోడిమామిడి గెడ్డ, ముంచంగిపుట్టు, పెదబయలు, డుంబ్రిగుడ మండలాల్లోని గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా గెడ్డలకు అవతల ఉన్న గిరిజనులు గ్రామాలకే పరిమితమవుతున్నారు. వర్షానికి బుధవారం డుంబ్రిగుడ మండలం కించుమండ, అనంతగిరి మండలం కాశీపట్నం, డముకు వారపు సంతలకు సైతం ఆటంకం కలిగింది. వివిధ ప్రాంతాల నుంచి గిరిజనులు వారపు సంతలకు రాలేని పరిస్థితి ఏర్పడడంతో వారపు సంతలు వెలవెలబోయాయి.

చెరువులను తలపిస్తున్న పంట పొలాలు

ప్రస్తుతం ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్న తరుణంలో వర్షాలు కొనసాగుతుండడంతో వర్షపు నీటితో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో దుక్కి పనులు పూర్తికాగా, మరికొన్ని ప్రాంతాల్లో పంట పొలాల్ని సిద్ధం చేస్తున్నారు. వర్షాలు కొనసాగడం, ముసురుతో కూడిన వాతావరణం ఏర్పడడంతో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. అధికార యంత్రాంగం ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలను అప్రమత్తం చేయడంతో ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించలేదు.

ముంచంగిపుట్టులో అత్యధిక వర్షపాతం

ఏజెన్సీలో ఒడిశాను ఆనుకుని ఉన్న ముంచంగిపుట్టులో బుధవారం 68.4 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. హుకుంపేటలో 42.4, జి.మాడుగులలో 40.8, అరకులోయలో 25.8, అనంతగిరిలో 21.6, పాడేరులో 20.4 మిల్లీమీటర్లు, ఇతర మండలాల్లో 20 మిల్లీమీటర్లలోపు వర్షం కురిసింది.

అరకులోయలో..

అరకులోయ: అరకులోయతో పాటు పరిసర ప్రాంతాల్లో బుధవారం రోజంతా వర్షం కురిసింది. దీంతో జనజీవనానికి ఆటంకం ఏర్పడింది. రహదారులు చిత్తడిగా మారడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

హుకుంపేట మండలంలోని చీడిపుట్టు వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు

చింతపల్లిలో..

చింతపల్లి: మండలంలో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు మోస్తరు వర్షం పడింది. చింతపల్లి మండలంలో 13 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల ఆదివాసీల వ్యవసాయ పనులకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. స్థానిక వారపు సంతలో వర్షానికి వర్తకులు, వినియోగదారులు అవస్థలు పడ్డారు.

కొయ్యూరులో..

కొయ్యూరు: మండలంలో బుధవారం వర్షం కురిసింది. దీంతో వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడింది. ముసురు వల్ల జనం ఇళ్లకే పరిమితమయ్యారు.

మూతబడిన చాపరాయి

డుంబ్రిగుడ: మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, గెడ్డలు పొంగి ... మిగతా 8వ పేజీలో

పాడేరు మండలం కుమ్మరిపుట్టు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జీసీసీ చైర్మన్ శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, తదితరులు

ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు

జిల్లాలో ఘనంగా ప్రారంభం

- కూటమి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్న టీడీపీ శ్రేణులు
- ప్రజల నుంచి సానుకూల స్పందన

పాడేరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం బుధవారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. టీడీపీ శ్రేణులకు ప్రజలు సాదరంగా స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమాన్ని ప్రజలకు పార్టీ నాయకులు వివరించారు. పాడేరులో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో కుమ్మరిపుట్టు గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో టీడీపీ అరకులోయ పార్లమెంటరీ అధ్యక్షుడు, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ కూటమి పాలనలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కుదేలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టడడంతో పాటు అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో తమ ప్రభుత్వం తొలి అడుగు వేసిందన్నారు. ముఖ్యంగా సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడంలో ముందుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ఏడాది కూటమి పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. తమ అధినేత చంద్రబాబునాయుడు పిలుపు మేరకు నేడు ఇంటింటికీ వెళ్లి తమ ఏడాది పాలనపై ప్రజల స్పందనను తెలుసుకుంటున్నామన్నారు. గత వైసీపీ పాలనతో పోలిస్తే తాము ఎంతో సంతోషంగా ఉన్నామని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కుమ్మరిపుట్టు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలుపర్తి గోవిందరావు, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, వైస్ ఎంపీపీ గంగపూజారి శివకుమార్, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సాగర సుబ్బారావు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ, సర్పంచులు లకే పార్వతమ్మ, బాకూరు వెంకటరమణరాజు, పాండురంగస్వామి, శశిభూషణ్, సత్యనారాయణ, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అరకులోయలో ఆర్టీసీ విజయనగరం జోన్ ... మిగతా 8వ పేజీలో

గత పాలకుల పాపం.. 30 గ్రామాలకు శాపం

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): **మండలంలోని చౌడుపల్లి- పశువులబంద రహదారి దారుణంగా తయారైంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పూర్తిగా ఛిద్రమైపోయింది. రహదారి ఆనవాళ్లు కనిపించడం లేదు. రహదారిపై ఏర్పడిన గోతులు చెరువులను తలపిస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఈ మార్గంలో రాకపోకలు సాగించే 30 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.**

చౌడుపల్లి చెరువు వద్ద రహదారి దుస్థితి

అధ్వానంగా చౌడుపల్లి-పశువులబంద రహదారి

- ఐదేళ్లుగా పట్టించుకోని గత వైసీపీ ప్రభుత్వం
- పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం శూన్యం
- వర్షాలకు రహదారి ఛిద్రం
- ఆర్టీసీ బస్సు సర్వీసు సైతం రద్దు
- పట్టించుకోని అధికారులు

పశువులబంద సమీపంలో రహదారి ఇలా..

మండలంలోని చౌడుపల్లి నుంచి పశువులబంద వరకు నాలుగు కిలోమీటర్ల రహదారి పూర్తిగా పాడైపోయింది. గత వైసీపీ ప్రభుత్వం కనీసం రహదారిపై ఏర్పడిన గోతులను సైతం పూడ్చలేదు. పలు మార్లు ఈ ప్రాంత ఆదివాసీలు వైసీపీ పాలకులు, అధికారులకు విన్నవించుకున్నప్పటికి కనీసం ఒక్కరూ పట్టించుకోలేదు. గత పాలకుల నిర్లక్ష్యానికి ఈ రహదారి పూర్తిగా దెబ్బతింది. ప్రస్తుతం అడుగడుగునా గోతులు ఏర్పడ్డాయి. ఒక్కొక్క గొయ్యి అడుగున్నర లోతు వుండడంతో ఆటోలు, కార్లు ప్రయాణిస్తుంటే నేలకు తగులుతున్నాయి. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకసారి ఈ మార్గంలో ప్రయాణిస్తే వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని బాధితులు అంటున్నారు. ఈ రహదారి పూర్తిగా పాడైపోవడం ... మిగతా 8వ పేజీలో

పండుటాకులకు ఎంత కష్టం!

పింఛన్ కోసం నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లిన వృద్ధులు

- లబ్ధిదారుల ఇళ్లకు సచివాలయ ఉద్యోగులు వెళ్లకపోవడంతో అవస్థలు

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రాపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ వృద్ధులు పింఛన్ కోసం నాలుగు కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. మండలంలోని గొందిపాకలు గ్రామ సచివాలయం ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేయకపోవడంతో వృద్ధులకు అవస్థలు తప్పలేదు. ఎర్రాపల్లి గ్రామంలో సుమారు 12 మంది వృద్ధులు ఉన్నారు. గత నెల వరకు సచివాలయం ఉద్యోగులు గ్రామానికి వెళ్లి వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ నెలలో సచివాలయం ఉద్యోగులకు పొరుగు మండలాలకు బదిలీ అయింది. మరో రెండు రోజుల్లో ఇక్కడ రిలీవ్ అయి తమకు కేటాయించిన ప్రాంతాల్లో చేరాల్సివుంది. అక్కడకు వెళ్లిపోతామనే ఉద్దేశంతో ఈ నెల పింఛన్ పంపిణీలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. వృద్ధుల ఇళ్లకు వెళ్లకుండా ఏదో ఒక గ్రామం వద్దకు అందరిని పిలిచి పంపిణీ చేస్తున్నారు. ఎర్రాపల్లి గ్రామానికి రహదారి అధ్వానంగా ఉందని, గ్రామానికి పింఛన్ పంపిణీకి రాలేనని వృద్ధులను నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న యర్రవరం గ్రామానికి పిలిపించుకుని సచివాలయం ఉద్యోగి పింఛన్ పంపిణీ చేశారు. దీంతో వర్షంలో కాలినడకన యర్రవరం గ్రామానికి వచ్చి పింఛన్ తీసుకోవలసి వచ్చిందని, గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు.

పింఛన్ కోసం వర్షంలో యర్రవరం గ్రామానికి నడిచి వెళుతున్న వృద్ధులు

పింఛన్ల పంపిణీలో జిల్లా టాప్

పాడేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): సామాజిక పింఛన్ల పంపిణీలో రాష్ట్రంలో జిల్లాకు ఈ నెల ప్రథమ స్థానం దక్కింది. జిల్లాలోని 22 మండలాల పరిధిలో మొత్తం 1,21,659 మంది సామాజిక పింఛన్ల లబ్ధిదారులకు గాను బుధవారానికి 1,19,642 మందికి పెన్షన్ సొమ్మును అందించడంతో 98.34 శాతంగా నమోదైంది. పింఛన్ల పంపిణీలో గత ఎనిమిది నెలలుగా(దీంతో తొమ్మిదో సారి) రాష్ట్రస్థాయిలో జిల్లాకే ప్రథమ స్థానం దక్కడంతో కలెక్టర్ దినేశ్‌కుమార్‌ను రాష్ట్రస్థాయి అధికారులు అభినందించారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ, తిరుపతి ద్వితీయ, అనంతపురం తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ వి.మురళి, ఎంపీడీవోలు, గ్రామ సచివాలయ సిబ్బందిని కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ అభినందించారు.

బురదలో నడుచుకుంటూ సొలభంగి గ్రామానికి వెళుతున్న ట్రైనీ కలెక్టర్

ట్రైనీ కలెక్టర్ సాహస ప్రయాణం

- మూడు కిలోమీటర్లు బురద రోడ్డులో నడుచుకుంటూ సొలభంగి గ్రామానికి చేరిన వైనం
- విద్యార్థులతో మమేకం

అనంతగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల పినకోట పంచాయతీ సొలభంగి గ్రామాన్ని ట్రైనీ కలెక్టర్ కనక చిరంజీవి నాగవెంకట సాహిత్ బుధవారం సందర్శించారు. ముందుగా వీరభద్రపేట నుంచి సొలభంగి వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర అడుగులోతు ... మిగతా 8వ పేజీలో

నాన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

గరిష్ట స్థాయికి డుడుమ జలాశయం నీటి నిల్వలు

- దిగువకు వెయ్యి క్యూసెక్కుల నీరు విడుదల

ముంచంగిపుట్టు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రానికి నీరందించే డుడుమ జలాశయంలో నీటి నిల్వలు గరిష్ట స్థాయికి చేరుకున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆ జలాశయానికి వరదనీరు ఇన్‌ఫ్లో పెరిగింది. డుడుమ జలాశయంలో 2,590 అడుగులు నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం ఉండగా, బుధవారం 2,588.03 అడుగులు నీటిమట్టం నమోదైంది. ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తుండడం, వరద నీరు ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉండడం వలన 7వ నంబరు గేటును ఎత్తి దిగువ ప్రాంతంలో ఉన్న ... మిగతా 8వ పేజీలో

డుడుమ నుంచి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

ప్రజా సమస్యలు పరిష్కరించేలా సమావేశాలు ఉండాలి

» అరకు మండల సర్వ సభ్య సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

అరకులోయ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల సమావేశాలు మొక్కుబడిగా కాకుండా ప్రజా సమస్యలు పరిష్కరించేలా ఉండాలని ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్మన్ సుభద్ర సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సమావేశంలో వైస్ ఎంపీపీ రామన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, జడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోష్నీతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మూడునెలలకు నిర్వహించే మండల సమావేశాలకు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా పాల్గొవాలన్నారు. సిబ్బంది పాల్గొవడం తగదన్నారు.

అభివృద్ధి పనుల సమాచారం ప్రజా ప్రతినిధులకు ఇవ్వాలి

ఈ సందర్భంగా గిరిజన సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుయస్, ఆర్‌అండ్‌బీ అధికారులు అభివృద్ధి పనుల సమాచారం సంస్థల ప్రజాప్రతినిధులతో పాటు ఎమ్మెల్యేకు ఇవ్వకుండా ప్రారంభించడం ప్రొటోకాల్ ఉల్లంఘించినట్లే అవుతున్నారు. ప్రజలనుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఇకపై విస్మరిస్తే సహించేదిలేదని అన్నారు. కాశీపట్నంనుంచి అరకు గ్రామం వరకు రహదారి శిథిలావస్థకు చేరడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. హైవేరోడ్ జాతీయ రహదారి సంస్థ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే, ఆర్‌అండ్‌బీ పరిధిలోని రహదారిని ఆ శాఖ అధికారులు అభివృద్ధి చేయాలని కోరారు. మరో వైపు కాశీపట్నం సమీపంలో ఐటీడీఏ టోల్‌గేట్ ద్వారా వాహనాలనుంచి ఫీజు వసూలు చేస్తున్న ప్పుడు రోడ్ల మరమ్మతులపై నిర్లక్ష్యం వహించడం సరికాదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. విశాఖపట్నం, ఎస్. కోట, డిపో బస్సులన్నీ అర కులోయవరకే నడపడంతో అరకు సంతబయలుకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు.

మూతపడిన పాఠశాలలు తెరవాలి: ఎమ్మెల్యే

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ పాఠశాలల్లో టీచర్లు లేకపోవడంతో విద్యార్థులు టీసీలు తీసుకోలేకపోతున్నారని, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపి ఉపాధ్యాయులు నియమించాలని కోరారు. మూతబడిన పా ఠశాలలు తెరవాలని ఆదేశించారు. మండల కేంద్రాల్లోని ఆశ్రమోన్నత పాఠశాలలో పరిమితికి మించి విద్యార్థులను చేర్పుకుంటున్నారని, అయితే, వసతి, మౌలిక సౌకర్యాలు లేక చిన్నారులు ఇబ్బంది పడుతున్నన్నట్టు సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. జైపూర్ జంక్షన్ వద్ద ఉన్న బాలికల వసతిగృహంలో గదుల్లో స్థలం చాలక పెట్టెలు, వరండాల్లో చిన్నారులు పడుకునే పరిస్థితి నెలకొందన్నారు. యండపల్లివలస-అరకు మధ్య బురదగెడ్డ వంతెన అప్రోచ్ పెద్ద గోతిని పూడ్చాలని సభ్యులు కోరారు. పంచాయతీలకు సీసీరోడ్లు, మరుగుదొడ్లు మంజూరుకు నిధులు మంజూరు చేయాలని పలువురు సర్పంచ్‌లు జడ్పీ చైర్పర్సన్‌కు కోరారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించారు.

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, పక్కన ఎమ్మెల్యే మత్స్యలింగం, అధికారులు

గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఈ సమావేశానికి హాజరుకాని అటవీశాఖ, జీసీసీ, పోలీస్, కాఫీ బోర్డు అధికారులకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో లవరాజుకు జడ్పీ చైర్‌పర్సన్ ఆదేశించారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో వివరించాలి

» ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర

పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న దొనుదొర

అరకులోయ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనతో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాలని టీడీపీ అరకు ఇన్‌చార్జి, ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో సుపరిపాలన తొలి ఏడాదిపై నియోజకవర్గ పరిధి 6 మండలాలకు చెందినబూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, పార్టీ మండల అధ్యక్షులు, నాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ, రా ష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తే.. 2019 తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం విధ్వంసానికి తెరలేపిందన్నారు. చంద్రబాబునాయుడు అమలు చేసిన 70శాతం సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారన్నారు. 2014లో చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావడంతో మళ్లీ ప్రజలకు సంక్షేమ పాలన చేరువైందన్నారు. 2019 పరిస్థితి పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలను వివరించాల్సిన ఆవశ్యకతపై పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఈ ప్రచార వీడియోలను టీడీపీ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ రోగులకు మెరుగైన చికిత్స: డీపీఎంవో

లోతుగెడ్డ పీహెచ్‌సీలో క్షయ రోగుల చికిత్స రికార్డులను పరిశీలిస్తున్న డీపీఎంవో కిరణ్ కుమార్

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): క్షయ రోగులకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్టు డీపీఎంవో ఎన్‌హెచ్‌ఎం, జిల్లా కుష్టు, క్షయ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన లోతుగెడ్డ పీహెచ్‌సీని సందర్శించారు. క్షయ రోగులకు అందుతున్న వైద్యం, క్షయ పరీక్షలు, రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్షయకు అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉందన్నారు. వారం రోజులకు మించి దగ్గు, జ్వరం ఉంటే బాధితులు కళ్లె పరీక్ష చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలన్నారు. క్షయ యూనిట్ సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ గుర్తించిన క్షయ రోగులకు అం దుతున్న చికిత్సను పరిశీలించాలన్నారు. క్షయ రోగులకు అం దుతున్న చికిత్స, రోగుల గుర్తింపుపై ఎటువంటి సందేహాలు, సమస్యలు ఎదురైనా మెడికల్ ఆఫీసర్ టీబీ కంట్రోల్ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు జానకి, శివ ప్రసాద్, ఫార్మసిస్టు సుధారాణి, టీబీ ఎస్టీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు లేక ప్రాథమిక పాఠశాలలు మూత

» పేట్రాయి, బూసుకొండలలో దుస్థితి

పేట్రాయిలో ఉపాధ్యాయుడిని నియమించాలంటూ వేడుకుంటున్న తల్లిదండ్రులు, విద్యార్థులు

సీలేరు, జూలై 2, (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండలం గుమ్మిరేవుల, దుప్పులవాడ పంచాయతీల పరిధిలోని పేట్రాయి, బూసుకొండ గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడంతో బడులు తెరుచుకోలేదు. వేసవి సెలవులు అనంతరం అన్ని ప్రాంతాల్లో జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమైనా, ఈ పాఠశాలలకు సెలవులు కొనసాగుతునే ఉన్నాయి. పాఠశాలలకు కొత్తగా నియమించిన ఉపాధ్యాయులు వచ్చి పాఠశాలలను తెరుస్తారని, తమ పిల్లలకు విద్యాబోధన చేస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నా ఫలితం కానరాకపోవడంతో నిరాశకు లోనవుతున్నారు. పేట్రాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5 వ తరగతి వరకు 45 మంది విద్యార్థులు, బూసుకొండ ప్రాథమిక పాఠశాలలో 35 మంది ఉన్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమై 19 రోజులు గడుస్తున్నా పాఠశాల తెరవకపోడంతో తమ పిల్లలు విద్యకు దూరమైపోతున్నారని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలంటూ బుధవారం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పేట్రాయి పాఠశాల ఆవరణలో నమస్కరిస్తూ అధికార్లను వేడుకుంటున్నారు. బూసుకొండ పాఠశాల మూతపడడంతో విద్యార్థులను ఆర్థికస్థోమత ఉన్న తల్లిదండ్రులు వారి పిల్లలను సీలేరు డీఏవీ పాఠశాలలో, ఇతర పాఠశాలల్లో చేర్పించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులను వేరే ప్రాంతాలకు బదిలీపై పంపించిన అధికారులు ఈ స్థానాల్లో తిరిగి ఉపాధ్యాయులను నియమించకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార్లు స్పందించి వెంటనే తమ పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలని ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

‘ఆశ్రమా’ల్లో విధిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

»డీఎంహెచ్‌వో విశ్వేశ్వరనాయుడు

ఆస్పత్రిలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విశ్వేశ్వరనాయుడు

జి. మాడుగుల జూలై 2 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలుఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌వో టి. విశ్వేశ్వరనాయుడు స్థానిక వైద్యులకు ఆదేశించారు. స్థానిక పీహెచ్‌సీకి ఆయన బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, మందులు తదితర రికార్డులను పరిశీలించారు. మలేరియా వ్యాధులు, ఆసుపత్రిలో నెలవారీ ప్రసవాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. వర్షాలతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున్న అప్రమత్తంగా ఉం డాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కిశోర్, యూడీసీ నాగేశ్వరరావు ఇతర సిబ్బంది ఉన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం : పీడీ బాబూనాయక్

లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ బాబు నాయక్

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పీ ఎం జన్‌మన్ పక్కా గృహాల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేయాలని జిల్లా హౌసింగ్‌శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి. బాబు నాయక్ అన్నారు. బుధ వా రం మండలంలోని పర్యటించిన ఆయన చిన్నగెడ్డ గ్రామంలో నిర్మాణంలోనున్న గృహాలను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పక్కా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నట్టు చెప్పారు. గృహాల నిర్మాణాలకు నిధుల కొరతలేదన్నారు. చింతపల్లి మండలంలో పీఎం జన్‌మన్ పథకంలో 4,307పక్కా గృహాలు మంజూరయ్యాయన్నారు. బెస్మెంట్ స్థాయిలో 1,440, రూఫ్ స్థాయిలో 1,141, స్లాబ్ స్థాయిలో 117 పునాదులు స్థాయిలో 1,504 గృహాలు ఉన్నాయన్నారు. 205 గృహాల నిర్మాణాలు పూర్తయినట్టు చెప్పారు. గృహాల నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తయి, జియోట్యాగింగ్ చేసిన వెంటనే నగదు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో చింతపల్లి, జీకేవీధి హౌసింగ్ ఏఈలు కె. రమణబాబు, సూరిబాబు, వర్కుఇన్‌స్పెక్టర్ ఎస్.రాజారావు, పి. పడాల్ పాల్గొన్నారు.

హైడ్రోపవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా నిరసన

గెడ్డ వద్ద గిరిజనులతో కలిసి ఆందోళన చేస్తున్న జడ్పీటీసీ

అనంతగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి):మండలంలోని పెదకోట పంచాయతీ రేగుళ్లపాలెం, కొండిబకోట, తముటు ప్రాంతంలోని 1800 మెగా వాట్లతో ఏర్పాటు చేయనున్న హైడ్రో పవర్ ప్రాజెక్టుల అనుమతులను వెంటనే రద్దు చేయాలని జడ్పీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి డీ.వెంకన్న డిమాండ్ చేశారు. ఈమేరకు గిరిజనులతో కలిసి సోమవారం ఆందోళన చేపట్టారు. అనుమతుల జీవో 51 కాపీని రద్దు దహనం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కెబినెట్‌లో అమోదం తెలిపిందని, దీనిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలను వెళ్లగొట్టాలనే ఆలోచనతోనే ప్రాజెక్టులకు అనుమతులు జారీ చేస్తున్నారని మండిపడ్డారు. గుమ్మకోట పం చాయతీ గుజ్జెలి, టోకూరు పంచాయతీ చిట్టంపాడు హైడ్రోపవర్ ప్రాజెక్టులకు సర్వేలకు కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాలు ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదకోట ఎంపీటీసీ సభ్యుడు సిగరం శ్రావణి, సోములు, ఎర్రయ్య, దేముడు, సింహచలం, ఆనంద్, గోవింద్, ఈశ్వరరావు,గిరిజనులు పాల్గొన్నారు.

మంగళపాలెం పాఠశాలకు నూతన భవనానికి చర్యలు

» ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి »‘ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్’

పాకలో నిర్వహిస్తున్న పాఠశాలను పరిశీలిస్తున్న ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి

గూడెంకొత్తవీధి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంగళపాలెం గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక పాఠశాలకు నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఏటీడబ్ల్యూవో బి. జయనాగలక్ష్మి అన్నారు. బుధవారం ‘ఆంధ్రజ్యోతి’ ‘పాకలో పాఠశాల’ శీర్షికన వార్తా కథనం ప్రచురించింది. ఈ కథనానికికలెక్టర్ ఏఎస్ దినేశ్ కుమార్, పాడేరు గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రజిని స్పందించారు. వారి ఆదేశాలపై చింతపల్లి ఏటీడబ్ల్యూవో గ్రామాన్ని సందర్శించి శిథిలావస్థలోనున్న పాఠశాల, విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్న పాకను పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ఈమేరకు ఏటీడబ్ల్యూవో మాట్లాడుతూ నూతన పాఠశాల భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. నూతన భవనం అందుబాటులోకి వచ్చే వరకు స్థానిక అంగన్‌వాడీ కేంద్ర భవనంలో విద్యార్థులు బోధించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో డీడీవో కె. సుమిత్ర, ఉపాధ్యాయుడు పి. గిరిబాబు, పాఠశాల చైర్మన్ జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

మాచ్‌ఖండ్ పరిధిలోని గ్రామాల్లో అంధకారం

లోకల్ ట్రాన్స్‌ఫార్మర్ విభాగంలో మరమ్మత్తులు చేపడుతున్న సిబ్బంది

ముంచంగిపుట్టు, జులై 2 (ఆంధ్రజ్యోతి): మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రం పరిధిలో పలు గ్రామాలు మంగళవారం అర్ధరాత్రి నుంచి అంధకారంలో ఉన్నాయి. ప్రాజెక్టులో లోకల్ ట్రాన్స్‌ఫార్మర్‌కు చెందిన కేబుల్ వైర్లు కాలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మాచ్‌ఖండ్, ఒనకడిల్లీ, జోలాపుట్టు క్యాంప్‌లతో పాటు సమీప గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ లేక తాగునీటి సరఫరా, బీఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్స్ పనిచేయలేదు. ఆయా గ్రామాల గిరిజనులు, ప్రాజెక్టు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది బుధవారం ఉదయం నుంచి ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తుపనులు చేపట్టి సాయంత్రం నాటికి విద్యుత్ పునరుద్ధరించారు.

పట్టు తప్పితే ప్రమాదమే..

ఒకరినొకరు పట్టుకుని వాగు దాటుతున్న ఎర్రాపల్లి ఆదివాసీలు

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎర్నాపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో వాగు దాటి వెళ్లేందుకు ఆదివాసీలు అవస్థలు పడుతున్నారు. బుధవారం గొందిపాకలు పంచాయతీ ఎర్రాపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీలు చింతపల్లి వారపు సంతకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో వాగు ఉధృతి పెరిగింది. దీంతో ఆదివాసీ మహిళలు ఒకరిచేయి ఒకరు పట్టుకుని అతికష్టంపై వాగుదాటి ఇళ్లకు వెళ్లారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎర్నాపల్లి వాగు వద్ద వంతెన నిర్మించాలని ప్రాంతీయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు గుణాత్మక విద్య అందుతుందని స్థానిక తహసీల్దార్ టి. రామకృష్ణ అన్నారు. బుధవారం చింతపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు విద్యా ప్రగతిని పరిశీలించారు. విద్యార్థులు తెలుగు, ఆంగ్ల, గణితంలో తహసీల్దార్ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చారు. తెలుగులో గేయాలు ఆలపించారు. వీరి విద్యా ప్రగతిపై తహసీల్దార్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంతోపాటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యూ ఏ నరసింహారావు పాల్గొన్నారు.

రోడ్డు బురదమయం .. రాకపోకలకు అవస్థలు

అనంతగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గత ఐదురోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని మట్టిరోడ్లన్నీ బుదమయంగా మారడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెదబిడ్డ పంచాయతీ చిమిటి గ్రామం నుంచి డముకు సంతకు నిత్యావసర సరుకులు కొనుగోలుకు గిరిజనులు ఆటోలో బయలుదేరారు. అయితే మార్గమధ్యలో ఆటోబురదలో కూరుకుపోయింది. దీనిని తొసుకుంటూ బయటకు తీశారు. తమ గ్రామానికి బీటీ రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

ఆధార్ కార్డులు తప్పనిసరి

మాట్లాడుతున్న సీడీపీవో రాణి

డుంబ్రిగుడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆధార్ కార్డులు లేనివారంతా తక్షణమే నమోదు చేయించుకోవాలని ఐసీడీఎస్ పీవో రాణి అన్నారు. ఆమె బుధవారం మా ట్లాడుతూ, డుంబ్రిగుడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు వారి పరిధిలోని లబ్ధిదారులందరికీ ఎఫ్ఆర్ఎస్ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించాలన్నారు. లేకుంటే ఆగస్టు నెల నుంచి అంగన్‌వాడీ కేంద్రానికి సరిపడా సరుకులు రావన్నారు. ప్రతీ గర్భిణీ, బాలింతలు మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలంతా వారి తల్లిదండ్రుల మొబైల్ నంబర్‌కు ఆధార్ కు అనుసంధారం చేయించుకోవాలన్నారు.

గుడ్ టచ్..బ్యాడ్ టచ్‌పై అవగాహన ఉండాలి: ఎస్ఐ

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసరావు

అనంతగిరి, జులై 2 (ఆంధ్రజ్యోతి): గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ డి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బింపోల్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో బుధ వా రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థినిలు చిన్నప్పటి నుంచే మానసికంగా ధైర్యంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐలు నాగమణి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పాడేరు డివిజన్ పరిధిలో పలు మండలాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. సీహెచ్ పాత్రుడు ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు-జి.మాడుగుల, చింతపల్లి మండలం అన్నవరం, కొయ్యూరు మండలంలోని శరభన్న పాలెం ఫీడర్ మరమ్మతులు చేపడుతున్నామన్నారు. ఈమేరకు జి.మాడుగుల మండలలోని అన్ని గ్రామాలతోపాటూ చింతపల్లి మండలంలోని అన్నవరం, జర్రెల, వంతల, లోతుగెడ్డ, బలపం, కొయ్యూరు మండలంలోని శరభన్నపాలెం, నడిమిపాలెం, పి.మాకవరం, వెగలపాలెం, కినపర్తి గ్రామాలకు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు చెప్పారు.

కౌలు రైతుల గుర్తింపు కార్డులకు దరఖాస్తులు చేసుకోండి

కొయ్యూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కౌలు రైతుల గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారి జి ప్రియాంక తెలిపారు. సంబంధి వీఆర్‌వోను సంప్రదించాలని సూచించారు. ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలు రైతులకు వర్తిస్తాయని ఏవో తెలిపారు.

ప్రకృతి సోయగం

అనంతగిరి వ్యూపాయింట్ వద్ద గిరులపై మేఘాలు

అనంతగిరి, జులై 2 (ఆంధ్రజ్యోతి): అనంతగిరి ప్రాంతంలో ప్రకృతి సోయగాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వర్షం పడి తగ్గిన వెంటనే ఎత్తైన గిరులపై పొగమంచు అద్భుతంగా కనిపిస్తోంది. బుధవారం అనంతగిరి సమీపంలో వ్యూపాయింట్ సమీపంలో, ఘాట్ మార్గంలో ఎత్తైన పచ్చని గిరులపై మంచుతెరలు ఆకట్టుకున్నాయి. ఈ దృశ్యాలను ‘ఆంధ్రజ్యోతి’ కెమెరాలో బంధించింది.

జీఎస్‌టీ వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలి: కలెక్టర్

పాడేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంలో వస్తు సేవల పన్నుల(జీఎస్‌టీ) వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ అన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై.కిరణ్‌కుమార్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు, పంచాయతీరాజ్, పర్యాటకం, వాణిజ్య పన్నుల శాఖల సమన్వయంతో జీఎస్‌టీ లక్ష్యాన్ని చేరేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జీఎస్‌టీ వసూళ్లకు సంబంధించి పక్కాగా వివరాలను సేకరించాలని, అవసరమైన తనిఖీలు చేపట్టి లక్ష్యం చేరేందుకు కృషి చేయాలన్నారు. జీఎస్‌టీకి బయట ఉన్న సంస్థలు, ఇతర వాటిని గుర్తించి జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. పాత బకాయిల వసూళ్లు, కొత్తవాటిని గుర్తించడంతోపాటు బకాయిదారుల ఆస్తుల గుర్తింపులోనూ జీఎస్‌టీ అధికారులకు ఇతర శాఖల అధికారులు సహకరించాలన్నారు. జిల్లా కేంద్రం పాడేరులో పూర్తి స్థాయి జీఎస్‌టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో జీఎస్‌టీ వసూళ్లు, తదితర అంశాలను వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై.కిరణ్‌కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు, రంపచోడవరం సబ్‌కలెక్టర్లు శౌర్యమన్‌పటేల్, కల్పశ్రీ, వాణిజ్య పనుల శాఖ డిప్యూటీ కమిషనర్ అపర్ణ, అసిస్టెంట్ కమిషనర్ రమేశ్‌కుమార్‌రెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ రమేశ్‌కుమార్, డ్వామా పీడీ విద్యాసాగరరావు, రోడ్లు, భవనాల శాఖ ఈఈ బాలసుందరబాబు, గిరిజన సంక్షేమశాఖ ఈఈ కె.వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి జి.దాసు, ఎల్‌డీఎం మాతునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేశ్‌కుమార్

కూటమి పాలనతోనే పేదలకు మేలు

» టీడీపీ నేత, ఏపీ టూరిజం డైరెక్టర్ రమేశ్‌నాయుడు

పాడేరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి పాలనలోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకటరమేశ్‌నాయుడు అన్నారు. మండలంలో మలకపాలం, లోచలిపుట్టు గ్రామంలో బుధవారం నిర్వహించిన ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలకు మేలు చేయడంలో కూటమి ప్రభుత్వానికి మరేవీ సాటిరావని అన్నారు. మాజీ మంత్రి మణికుమారి మాట్లాడతూ.... వైసీపీ పాలనలో గిరిజన ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని, కూటమి ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధకనబరుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, తెలుగు యువత నేత కేవీ సురేశ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు వర్తన లింగమ్మ, సీనియర్ నేత శోభా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధి పెద్దపీట

మలకపాలంలో కరపత్రాలు అందిస్తున్న రమేశ్‌నాయుడు, మాజీ మంత్రి మణికుమారి, తదితరులు

గూడెంకొత్తవీధి: గిరిజన గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీటవేసినట్టు జీకేవీధి పార్టీ పరిశీలకుడు తుడుము సుబ్బారావు అన్నారు. బుధవారం మండలంలోని లక్కవరపుపేటలో సుపరిపాలనలో భాగంగా తొలి అడుగు కార్యక్రమాన్ని పార్టీ మండలాధ్యక్షుడు ముక్కలి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పసుపులేటి నాగమణి, రామకృష్ణ, కొర్ర బలరామ్, నూకరాజు, కృష్ణమూర్తి, గిరిబాబు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఏడాది పాలనలో హామీలు అమలు

రేవళ్లలో అభివృద్ధి పనుల కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు

మాడుగులలో ఇంటింటికి వెళ్లి పథకాలు వివరిస్తున్న నాయకులు

‘సుపరిపాలనలో తొలి అడుగు’లో ఎమ్మెల్యే రాజు

చోడవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ తమది తమది చేతల ప్రభుత్వంగా నిరూపించుకుంటుందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తెలిపారు. మండలంలోని రేవళ్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానికులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గూనూరు మల్లునాయుడు, గవర కార్పోరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, జనసేన నాయకులు సిరిపురపు రమేష్, జెడ్పీటీ సీ మాజీ సభ్యుడు మత్స్యరాజు, దేవరపల్లి వెంకట అప్పారావు, సకురు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే బండారు

కె.కోటపాడు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని లంకవానిపాలెంలో ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సందర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, అన్న క్యాంటీన్లు తదితర కార్యక్రమాల ద్వారా అనేక మందికి మేలు చేసినట్టు వివరించారు. ఈ మేరకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ పీవీజీ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి ఏసుబాబు, టీడీపీ మండల అధ్యక్షులు రొంగలి మహేశ్, నాయకులు జూరెడ్డి రాము, సబ్బవరపు రామునాయుడు, దాడి ఎరుకునాయుడు, పూడి నారాయణమూర్తి, కన్నూరు సూర్యనారాయణ, బొడ్డు అక్కునాయుడు, వెలగల పైడిమ నాయుడు, ఆవుగడ్డ సోంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

చీడికాడలో...

చీడికాడ: మండల కేంద్రలో తొలిఅడుగు కార్యక్రమం ప్రారం భమైంది. ఈ సందర్భంగా బుధవారం టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డు వరహామూర్తి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ పోతల రమణమ్మ, యర్రా అప్పారావు, నడుపూరి ముత్యాలు, భూసాల దేముడునాయుడు తదితరులు ఇంటింటికీ వెళ్లి పథకాల వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మాడుగులలో...

మాడుగుల: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పాలన అందిస్తతన్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగును కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల రమేశ్, బూత్ ఇన్‌చార్జిలు లెక్కల కాశీబాబు, పుప్పాల లక్ష్మీ నారాయణ, మల్లికార్జునుడు, రమేశ్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి వెళ్లి పథకాలు వివరించాలి: రాజేశ్

నర్సీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని

సుపరిపాలనకు తొలి అడుగు పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాజేశ్, నాయకులు

25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ పిలుపునిచ్చారు. బుధవారం లియో గ్రాండ్ ఫంక్షన్ హాలులో నియోజవర్గం స్థాయిలో బూత్ కన్వీనర్లు, మండల నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలోనే పింఛను సొమ్ము పెంపు, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, తల్లికి వందనం, దీపం పథకంలో ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, బీటీ రోడ్లు మరమ్మతులు చేపట్టిందన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సాగునీటి ప్రాజెక్టులు, పాఠశాలలు, సీసీ రోడ్లు, శ్మశాన వాటికల అభివృద్ధి, సీసీ రోడ్లు వంటి మౌలిక సదుపాయాలకు రూ.118 కోట్లుతో ఖర్చు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో ‘సుపరిపాలనలో తొలి అడుగు’కు శ్రీకారం

నర్సీపట్నం: పురపాలక సంఘం పరిధిలోని 26వ వార్డులో కౌన్సిలర్లు చింతకాయల పద్మావతి, రాజేశ్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ సీఎం చద్రబాబునాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో నిర్వహిస్తున్న సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలులో భాగంగా తల్లికి వందనం పథకంలో ఇంట్లో చదువుకున్న పిల్లలందరికీ డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలు పట్టాలు ఎక్కబోతున్నాయని తెలిపారు. మునిసిపాలిటీలో రూ.21 కోట్లుతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేస్తున్న చింతకాయల పద్మావతి

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రం: ఎమ్మెల్సీ

పదవీ విరమణ పొందిన బంటు సత్యారావు, దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనిదని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్ తెలుగు పండిట్ బంటు సత్యారావు పదవీ విరమణ సందర్భంగా బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో 38 ఏళ్లు కొనసాగిన సత్యారావు ఎటువంటి రిమార్కు లేకుండా పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. అంతగా సేవలు అందించినందునే ఆయన పదవీ విరమణ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో అభిమానులు రావడం అభినందనీయమన్నారు. అనంతరం అభిమానులు సత్యారావు దంపతులను సన్మానించారు. .ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ గంజి మోదునాయుడు, మాడుగుల ఎంపీపీ తాళపురెడ్డి రాజారామ్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గల్ల రాజేశ్వరావు, న్యాయవాది పాతాళ సత్యనారాయణ, పీఆర్టీయూ అధ్యక్షులు డీజీనాథ్, ఎంఈవో బ్రహ్మాజీ, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లకు 62 మంది ఎంపిక

చోడవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక జవహర్ క్లబ్ ఆధ్వ ర్యంలో బుధవారం క్లబ్ ఆవరణలో నిర్వహించిన నేత్ర వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. క్లబ్ అధ్యక్షుడు పోతల ప్రకాశరావు సారధ్యంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 164 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. వీరిలో 62 మందిని ఉచితంగా కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శిబిరానికి హాజరైన వారికి అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి నాగేశ్వరరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ రహదారిపై వినూత్న నిరసన

కొత్తకోట వద్ద గుంతల్లో మొక్కలు నాటి నిరసన తెలుపుతున్న దృశ్యం

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీఎన్ రోడ్డు అభివృద్ధి చేయాలని కోరుతూ కొత్తకోట వద్ద గుంతల్లో చేరిన నీటిలో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు మాట్లాడుతూ, ఈ రోడ్డు అధ్వానంగా మారి వాహనాల రాక పోకలకు గండంగా మారిందన్నారు. చోడవరం మండలం వెంకన్న పాలెం నుంచి రోలుగుంట మండలం వెలంకాయలపాలెం వరకూ చెరువులను తలపించే గోతుల మయంతో ఉందన్నారు. గోతుల్లో వాహనాలు కూరుకు పోయి ప్రయాణికులు కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. కనీసం గోతులైనా పూడ్చితే కాస్త బాగుండేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కిల్లో పొట్టి దొర, పి.రమణాజీ, సీపీఐ నేత జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

కోనాంలో పారిశుధ్య పనులు

చీడికాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కోనాంలో పారిశుధ్య పనులు చేపడుతున్నట్టు పంచాయతీ కార్యదర్శి ఎస్.సింహాచలంనాయుడు అన్నారు. బుధవారం మాజీ సర్పంచ్ అప్పలనాయుడుతో కలిసి అన్ని వీధులను పరిశీలించి ఎక్స్‌కవేటర్ సహాయంతో షిల్ట్‌ని తొలగించారు. పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని గ్రామస్థులను కోరారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు: మాజీ మంత్రి అమర్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కష్ట కాలంలో పార్టీకి వెన్నంటి ఉన్న కార్యకర్తలను గుర్తుంచుకుంటామని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, చోడవరం నియోజక వర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. గర్నికంలోని ఓఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి విస్తృత సమావేశం బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు ముక్కామహాలక్ష్మీనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాల్గొని అమర్‌నాథ్ మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థ, గ్రామ సచివాలయాల ఏర్పాటుతో కార్యకర్తలకు గుర్తింపులేకుండా పోయిందన్నారు. దీని వల్లే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చవిచూశామని ఆయన అన్నారు. ఇకపై పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు పెద్ద పీట వేస్తామన్నారు. అధికార పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, వైసీపీ కన్వీనర్ కంచిపాటి జగన్నాధరావు, ఏరువాక సత్యారావు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఆనరి వాసు గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌డీటీగా రవిబాబు

దేవరాపల్లి, జూలై2 (ఆంధ్రజ్యోతి) మండల సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్‌గా ఏ.రవిబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. విశాఖ పట్నం కలెక్టరేట్‌లో పని చేసిన ఆయన ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ప్రజలకు సక్రమంగా సేవలు అందించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

రెవెన్యూ పనుల్లో జాప్యం లేకుండా చూడాలి

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని స్థానిక తహశీల్దార్ అంబేడ్కర్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు ఈకేవైసీ కాని రేషన్ లబ్ధిదారులకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మ్యూటేషన్లు పై అనుసరించాల్సిన విధానంపై సూచనలు తెలిపారు. వీఆర్వోలు నీటి తీరువ వసూలును వేగవంతం చేయాలన్నారు. ప్రజా వేదికల్లో వచ్చి ఫిర్యాదులకు సత్వరం పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీటి అప్పలనాయుడు పాల్గొన్నారు.

వైద్య నిపుణుడికి సత్కారం

దేవరాపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైద్య రంగంలో విశేష కృషి చేసి అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందిన కాశీపురానికి చెందిన న్యూరో ఫిజీషియన్ బొడ్డు దేముడుబాబుకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానించారు. డాక్టర్స్‌డే సందర్భంగా దేముడుబాబు అమెరికాలో బెస్ట్ డాక్టర్స్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సత్కరించారు.

‘విత్తనాలు లభించక రైతులు ఇబ్బంది’

కె.కోటపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైతులకు వరి విత్తనాలు లభ్యం కాక రైతులు అధిక ధరలకు ప్రైవేటు వ్యాపారులను కొనుగోలు చేయాల్సి వస్తోందని సీపీఐ నాయకుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వేచలపు కాసుబాబు ఆరోపించారు. ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా అరకొరగా విత్తనాలు పంపిణీ చేశారన్నారు. అవసరమైన విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో దొరకడం లేదన్నారు.

ఇలా ఉంటే ప్రయాణాలు ఎలా సాగుతాయి?

బీఎన్ రోడ్డు అభివృద్ధి పనుల్లో జాప్యంపై ఎమ్మెల్యే రాజు అసంతృప్తి

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్న బీఎన్ రోడ్డు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయకపోవడంపై ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు.. కాంట్రాక్టర్, ఆర్అండ్‌బీ అధికారుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్అండ్‌బీ సూపర్‌డెంట్ ఇంజనీర్ సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యాసాగర్‌లతో కలిసి ఎమ్మెల్యే రాజు బుధవారం చోడవరం నుంచి రోలుగుంట వరకు ఈ రోడ్డును పరిశీలించారు. గోతులను చూపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మరింత అధ్వానంగా మారి ప్రమాదాలు చోటు చేసుకోవడంతోపాటు వాహనదారులు ఇబ్బందులు పాలవుతున్నట్టు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌తో పాటు అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వం, తాము ప్రజలు నుంచి మాటపడాల్సి వస్తోందన్నారు. ఇకనైనా రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. సాంకేతిక పరమైన ఇబ్బందులుంటే కనీసం యుద్ధ ప్రాతి పదికన రాకపోకలకు ఇబ్బందిలేకుండా మరమ్మతులు పూర్తి చేయానని ఆర్అండ్‌బీ అధికారులకు ఆయన ఆదేశించారు. మేడివాడ వద్ద మోకాళ్ల లోతు ఉన్న గోతులను ఎమ్మెల్యే రాజు దిగి అధికారులకు చూపారు. ఇలా ఉంటే రాకపోకలు సాగించాలని ఆయన అధికారులను ప్రశ్నించారు. ప్రజల్లో తిరుగు బాటు రాక ముందే ఈ రహదారి గుంతల రహితంగా తీర్చి దిద్దాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, టీడీపీ నాయకులు వజ్రపు శివ, వై.శేషుబాబు, గొర్లె సాంబ శివ, బంటుశ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మేడివాడ వద్ద గోతుల్లో దిగి అధికారులకు చూపుతున్న ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు

రాయితీపై వరి విత్తనాల పంపిణీ

రోలుగుంట. జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కె.నాయుడు పాలెంలో రైతులకు ప్రభుత్వం రాయితీపై సరఫరా చేసిన వరి విత్తనాలను టీడీపీ మండల అధ్యక్షు లు గుములూరు చంద్రమౌళి ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో వరి నాట్లు వేసుకోవడానికి వీలుగా ముందుగానే విత్తనాలను ఆర్ఎస్‌కేల ద్వారానే నేరుగా పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుములూరు సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో...

బుచ్చెయ్య పేట: మండలంలో దిబ్బిడి గ్రామంలో విత్తనాలు రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సిబ్బంది, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దేవర అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగ అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అడ్డూరి శ్రీను, డి.బుల్లినాయుడు, టి.వెంకటరమణ, అద్దిపల్లి గోవింద్, పంచాయతీ కార్యదర్శి రాము పాల్గొన్నారు.

భూములు ఆన్‌లైన్ చేయాలని ధర్నా

తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న రైతులు

మాకవరపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భూములను ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేస్తూ జంగాలపల్లి రైతులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంగాలపల్లి గ్రామానికి చెందిన సుమారు 200 మంది రైతులకు జి.కోడూరు రెవెన్యూలో 550 ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమికి పూర్వ పట్టాదారు పాస్ పుస్తకాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ చేయాలని పదేళ్లుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నా అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమి వెబ్‌ల్యాండ్‌లో లేదని అధికారులు చెబుతున్నారని, సుమారు 550 ఎకరాల భూమిని వెబ్‌ల్యాండ్‌లో ఎందుకు తీసివేశారో అర్థం కావడం లేదని వాపోయారు. భూములు అన్‌లైన్ కాకపోవడంతో బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు కోల్పోయామన్నారు. అనంతరం డీటీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సుమారు 70 మంది రైతులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు అజయ్‌శర్మ

నర్సీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ పూర్వపు అధ్యక్షుడు ఎ.అజయ్ శర్మ పిలుపునిచ్చారు. స్థానిక నవనిర్మాణ సమితిలో కె.ప్రసన్న అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కనీస వేతనాలు అమలు కాకపోవడంతో నిరుద్యోగ సమస్య పెరిగిపోయి కార్మికులు, ప్రజల జీవన ప్రమాణాలు దిగజారి పోతున్నాయన్నారు. ఉద్యోగ భద్రత కల్పించకుండా ఔట్‌సోర్సింగ్ పేరుతో కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని వాపోయారు. ఈ క్రమంలో కార్మికులు ఐక్యంగా పోరాడాలని, ఈ నెల 9న నిర్వహించే సమ్మెకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు, అడిగర్ల రాజు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల పనులు ప్రారంభించకపోతే ఉద్యమిస్తాం

మాకవరపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మాకవరపాలెంలో మెడికల్ కళాశాల పనులు ప్రారంభించికపోతే ఉద్యమం తప్పదని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజయ్ శర్మ పేర్కొన్నారు. బోయినపాలెంలో నిర్మాణం చేపట్టి వదిలేసిన మెడికల్ కాలేజీ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతీ జిల్లాలో మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపట్టిందని, ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లాలోని మాకవరపాలెంమండలంలో కూడా నిర్మించిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులను ఆగిపోయాయన్నారు. ఈ పనులను పూర్తిచేసి ప్రభుత్వ ఆధీనంలో కళాశాలను నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరావు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారిగా సుధాకర్

నర్సీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారిగా బి.సుధాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏవోగా పని చేసిన సూర్యనారాయణ ఏప్రిల్‌లో ఉద్యోగ విరమణ చేశారు. రెండు నెలలుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. అనకాపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న సుధాకర్‌ను ఇక్కడి సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోగా నియమించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి అభినందనలు

మాధవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

చోడవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నియమితులైన పీవీఎస్ మాధవ్‌కు మండలానికి చెందిన నాయకులు అభినందనలు తెలిపారు. గవరవరానికి చెందిన బీజేపీ యు వమోర్చా నాయకులు నక్కా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు మాధవ్‌ను కలిసి శుభాకాంక్షలు అందచేశారు. ఆయన నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం ఆశాభావం వ్యక్తంచేశారు. తామంతా ఆయన అడుగుడజాడల్లో పార్టీ పురోగతికి పాటుపడతామని ఈ సందర్భంగా మాధవ్‌కు నేతలు హామీ ఇచ్చారు.

వంతెనల వద్ద గోతుల పూడ్చివేత

పోలీసుల ఆధ్వర్యంలో వడ్డాది వంతెన వద్ద మరమ్మతులు

బుచ్చెయ్యపేట జూలై 2 (ఆంధ్ర జ్యోతి): మండలంలో వడ్డాది గ్రామంలో పాత వంతెన, తాచేరు వంతెన పైన గుంతలను బుధవారం స్థానిక పంచాయతీ సహకారంతో పూడ్చి వేత పనులు చేపట్టారు. వడ్డాది కూలిన వంతెనపై చిన్న వాహనాలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతి ఇచ్చారు. ఈ వంతెన పైకి నీరు చేరింది. వాహన చోదకుల కష్టాలు వర్ణనాతీతం. దీంతో స్పందించి నఎస్ఐ శ్రీనివాసరావు పంచాయతీ వారితో మాట్లాడి గుంతలను పూడ్పిస్తున్నారు. రెండు వంతెనల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పోలీసు సిబ్బంది తో అవగాహన కల్పి స్తున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

చీడికాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో అప్పలరాజుపురం పీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలవరకు విద్యుత్ సరఫరా నిలుపుచేస్తామని ట్రాన్స్‌కో ఏఈ నమ్మి వెంకటరావు తెలిపారు. ఖండివరం, కోనాం, మంచాల, శిరిజాం, ఎల్‌బి.పట్నం, వీరభద్రునిపేట, బి.సింగవరం పంచాయతీల్లో వినియోగదారులు సహకరించాలని కోరారు.

దేవరాపల్లిలో..

దేవరాపల్లి: చీడికాడ నుంచి దేవరాపల్లికి వెళ్లే విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో ఈనెల 4న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈఈ కర్రి.శంకరరావుతెలిపారు. వేచలం, బి.కింతాడ తదితర గ్రామాల వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

కూలిన పాఠశాల ప్రహరీ గోడ

కూలిన దేవరాపల్లి హైస్కూల్ ప్రహరీ గోడ

దేవరాపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ మంగళవారం అర్ధరాత్రి కూలి పోయింది. వర్షాలకు తోడు బాలికల వసతి గృహం భవన నిర్మాణ పనుల్లో మట్టిని గోడపై వేయడంతో కూలిపోయింది. రాత్రి వేళ ఈ సంఘటన జరగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గోడ పునర్నిర్మాణ పనులు చేపట్టాలని విద్యార్థులు తల్లితండ్రులు కోరారు.

కొత్తకోటలో నేత్ర వైద్య శిబిరం

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తకోటలో బుధవారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పతివాడ ధనుంజయ ఆధ్వర్యంలో విజయనగరానికి చెందిన శ్రీవెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులు పావని, కావ్య పాల్గొని 30 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 15 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి విజయనగరం ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారికి అవసరమైన మందులను పంపిణీ చేశామని ఈ క్యాంపు కో ఆర్డినేటర్ మజ్జి సత్యనారాయణ తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం రేపు

రోలుగుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం ఈ నెల 4న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగేశ్వరరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయొద్దు

నర్సీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయవద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 5న విద్యుత్ కార్యాలయల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు. స్మార్ట్ మీటర్లపై కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలు, వ్యవసాయ రంగం, చిన్న పరిశ్రమలపై అధిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంతో పాటు నర్సీపట్నం డివిజన్ కేంద్రంలో విద్యుత్ కార్యాలయాల వద్ద ఈ నెల 5న నిర్వహించే ధర్నా కార్యక్రమానికి అందరూ తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాలేపల్లి వెంకటరమణ, గురుబాబు పాల్గొన్నారు.

కౌలు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

గొలుగొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కౌలు రైతుల గుర్తింపు కార్డులు మంజూరు కోసం వీఆర్‌వోలకు దరఖాస్తులు అందించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మండలంలోని అర్హులైన రైతులు కౌలు రైతుల గుర్తింపు కార్డుల మంజూరుకు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దీనిపై పూర్తి వివరాల కోసం మండల రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

శిథిలావస్థలో జడ్పీ అతిథి గృహం

అచ్యుతాపురంలో నిరుపయోగంగా అతిథి గృహం

నిర్వహణ లోపంతోనే నిరుపయోగం

- మోక్షం లభించని మరమ్మతుల ప్రతిపాదనలు
- ఇతర ప్రాంతాలనుంచి వచ్చే అధికారులకు విడిది సమస్య

అచ్యుతాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల కాంప్లెక్స్‌లో జడ్పీ అతిథి గృహం నిర్వహణ లోపంతో శిథిలావస్థకు చేరుకునే స్థితికి చేరింది. ఈ అతిథి గృహాన్ని నిర్మించి కేవలం తొమ్మిదేళ్లయినా, దీనిని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టించుకోలేదు. దీంతో శిథిలావస్థకు చేరింది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురంలో పదేళ్ల క్రితం ఇక్కడ అధికారులుండేందుకు ఎటువంటి సౌకర్యాలు లేవు. దీంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం మండల కాంప్లెక్స్‌లో ఎంపీడీఓ కార్యాలయం పక్కన జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌ని అన్ని సౌకర్యాలతో నిర్మించారు. దీని నిర్వహణ బాధ్యతను ఎంపీడీఓకి ఇచ్చారు. దీనిని 2016 మార్చి 2 వతేదీన ప్రారంభించారు. అప్పటికి అచ్యుతాపురంలో ఎటువంటి లాడ్జీలు లేవు. దీంతో ఏ అధికారి వచ్చినా ఈ గెస్ట్‌హౌస్‌లోనే బస చేసేవారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో దీనిని పట్టించుకున్న దాఖలాలులేవు. దీనికి తోడు అచ్యుతాపురం క్రమేపీ ఎంతగానో అభివృద్ధి చెందింది. భారీ స్థాయిలో హోటళ్లు, లాడ్జీలు వెలిశాయి. వీటి వల్ల జడ్పీ గెస్ట్‌హౌస్ ఉందన్న విషయమే అధికారులు మరచిపోయారు.

హాల్‌లో పెచ్చులూడిన సీలింగ్

గదిలో ఊడిపోయి సీలింగ్

పెచ్చులూడి పడిపోయిన శ్లాబ్

ఫలితంగా ఈ భవనం శ్లాబ్ పెచ్చులూడి పడిపోతున్నాయి. దీంతో వర్షం నీరు కిందికి దిగిపోయి గదులకు వేసిన సీలింగ్ తడిసి జారిపోతున్నాయి. శ్లాబ్ పెచ్చులూడి పడడంతో సీలింగ్ ఫ్యాన్లు విరిగిపోయాయి. వెలుపల నుంచి చూస్తే ఈ భవనం అందంగా, హుందాగా కనిపిస్తుంది. గెస్ట్‌హౌస్ ప్రధాన ద్వారం తీసి లోనికి వెళ్తేనే లోపాలు కనిపిస్తాయి. లోపల నుంచి వస్తున్న దుర్వాసనకు వాంతులు వచ్చే పరిస్థితి ఉంటోంది. ఈ భవనం మరమ్మతులకు రూ. 10 లక్షలు అవసరమని ఎంపీడీఓ గతంలో ప్రతిపాదనలు పంపించినా, జడ్పీ అధికారులనుంచి స్పందన కరువైంది. ఇకనైనా ఉన్నతాధికారులు గెస్ట్ హౌస్ పునర్నిర్మాణానికి చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

నూకాంబిక దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా సుధారాణి

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూకాంబిక అమ్మవారు దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా కేఎల్ సుధారాణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె జిల్లా సహాయ కమిషనర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. నూకాంబిక ఆలయ ఈవో వెంపలి రాంబాబు పదవీ విరమణ చేయడంతో ఆలయ ఇన్‌చార్జి ఈవోగా సుధారాణికి దేవదాయ శాఖ అధికారులు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మాజీ సభ్యులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సుధారాణి

పూడిమడక మత్స్యకారులకు భారీగా సూర చేపలు లభ్యం

అచ్యుతాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పూడిమడక మత్స్యకారుల వలలకు బుధవారం భారీగా సూర చేపలు (టూనా ఫిష్) చిక్కాయి. సోమవారం రాత్రి నుంచి సముద్రం చేపల వేటకు అనుకూలంగా లేదు. అయినా మంగళవారం కొందరు మత్స్యకారులు ధైర్యంతో చేపల వేటకు వెళ్లి ఖరీదైన కొమ్ముకోనెం చేపలు తెచ్చారు. దీంతో పూడిమడకలో కడపాలెం, కొండపాలెం, పెద్దూరు, జాలారిపేటకు చెందిన మత్స్యకారులు బుధవారం ఉదయం చేపల వేటకు వెళ్లారు. వేటకు వెళ్లిన ప్రతీ మత్స్యకారుని వలలో సూర చేపలు పడ్డాయి. బుధవారం సాయంత్రం వరకు తెప్పలు తీరానికి చేరుతునే ఉన్నాయి. అన్ని తెప్పల్లోను భారీగా టూనా ఫిష్‌లు ఉన్నాయి. చేప సైజుని బట్టి కేజీ రూ. 230 చొప్పున వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు.

పూడిమడక తీరంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న టూనా ఫిష్

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జి కోన తాతారావు

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : బ్యాంకుల ద్వారా తీసుకునే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జి కోన తాతారావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ సహకార సంస్థల సంవత్సరంగా ప్రకటించిన సందర్భంగా స్థానిక మండల పరిషత్‌లో డీసీసీబీ అనకాపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డ్వాక్రా సంఘాలకు, రైతులకు రూ. రెండు కోట్ల 50 లక్షల 40వేలు రుణాలను పంపిణీ ఆయన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సహకార బ్యాంకు ద్వారా ఏ వాణిజ్య బ్యాంకు ఇంతవరకు ఇవ్వని విధంగా ఒక్కో ఎకరానికి రూ.ఐదు లక్షలు రుణం అందిస్తున్నామన్నారు. డ్వాక్రా గ్రూపులకు ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా తక్కువ వడ్డీతో రూ.20లక్షల వరకు రుణాలు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా విద్య, వాహన, హౌసింగ్ వంటి లోన్లు కూడా ఇస్తామన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, డీసీసీబీ సీఈవో డీవీఎస్ వర్మ, నాబార్డు డీడీఎం సమత్‌కుమార్, అనకాపల్లి బ్రాంచ్ మేనేజర్ రజని తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు రుణాలందిస్తున్న తాతారావు

రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక బైక్‌లు

- జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా
- 16 ద్విచక్ర వాహనాలను ప్రారంభించిన ఎస్పీ

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక మోటారు సైకిళ్లను వినియోగిస్తామని జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా అన్నారు. బుధవారం జిల్లాకు కొత్తగా వచ్చిన 16 మోటారు సైకిళ్లను అనకాపల్లి టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాకు వచ్చిన వాటిలో 15 టీవీఎస్ అపాచీ, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ ఉన్నాయన్నారు. ప్రతీ మోటారు సైకిల్‌కు సైరన్, బ్లింకర్లు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, క్రౌడ్ కంట్రోల్ టెక్నాలజీని ఏర్పాటు చేశారన్నారు. ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడే ప్రాంతాలు, రోడ్డు ప్రమాదాలు జరిగే సంఘటనలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వీటిని ఉపయోగించి తక్షణమే చేరుకునే అవకాశం లభిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, డీఎస్పీలు ఎం.శ్రావణి, ఈ. శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు వెంకటనారాయణ, బాల సూర్యారావు, టీవీ విజయ్‌కుమార్, సంజీవరావు, ఎస్ఐలు రవికుమార్, శేఖరం, సత్యనారాయణ, అర్జునరావు, ఆర్ఎస్ఐ ఆదినారాయణ పాల్గొన్నారు.

వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ తుహిన్‌సిన్హా

వాగుల ఉగ్రరూపం

... 5వ పేజీ తరువాయి

ప్రవహిస్తున్నాయి. గెడ్డల ఉధృతికి చాపరాయి జలవిహారిని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ఆదేశాలతో తాత్కాలికంగా మూసివేశారు. కించుమండ సంతబయలులో బుధవారం జరిగిన వారపు సంత వర్షంతో వెలవెలబోయింది. చాపరాయి, గోరాపుర్, కురిడి గెడ్డల ఉధృతితో గెడ్డ అవతల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

హుకుంపేటలో..

హుకుంపేట: మండలంలో మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో అవతలి వైపు ఉన్న గ్రామాల ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. చీడిపుట్టు వంతెన పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

పెదబయలులో..

పెదబయలు: మండలంలోని కిముడుపల్లి పంచాయతీ పరిధిలో గల గేదె గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఇటు వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో గురువారం జరగాల్సిన గ్రామ సభను వాయిదా వేస్తున్నట్టు స్థానిక సర్పంచ్ శోభారాణి తెలిపారు.

జి.మాడుగులలో..

జి.మాడుగుల: మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. కుంబిడిసింగి పంచాయితీ రాళ్లగెడ్డ, అండంగిసింగి వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహించింది. దీంతో అటుగా రాకపోకలు నిలిచిపోయాయి. అండంగిసింగి వంతెన దాటే పరిస్థితి లేక ఉపాధ్యాయులు ఇబ్బంది పడ్డారు.

జి.మాడుగుల: రాళ్లగెడ్డ వంతెపై చిక్కుకున్న ఆటోను తీస్తున్న దృశ్యం

ముంచంగిపుట్టులో..

ముంచంగిపుట్టు: మండలంలో బుధవారం తెల్లవారుజాము నుంచే సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వాగులు, గెడ్డలు ఉధృతంగా ప్రవహించాయి. జోలాపుట్టు, కించాయిపుట్టు, మాకవరం, కరిముఖిపుట్టు, పనసపుట్టు, తదితర పంచాయతీల్లో పల్లపు ప్రాంతంలో ఉన్న పంట పొలాలు నీట మునిగాయి. జర్జుల పంచాయతీ పెద్దతమింగుల గ్రామంలో కె.బిస్సు అనే గిరిజనుడి ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. మట్టిగోడ కూలిపోయింది. లక్ష్మీపురంలో జరిగిన వారపు సంత వెలవెలబోయింది.



జి.మాడుగుల మండలంలోని అండంగిసింగి వంతెన దాటలేక నిరీక్షిస్తున్న ఉపాధ్యాయులు



అరకులోయలో వర్షం

ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు

... 5వ పేజీ తరువాయి

చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నియోజకవర్గంలోని టీడీపీ నేతలు పాల్గొన్నారు. అలాగే రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవీ ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పదకొండు మండలాలకు చెందిన నేతలు, క్షేత్రస్థాయి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ట్రైనీ కలెక్టర్ సాహస ప్రయాణం

... 5వ పేజీ తరువాయి

బురద రోడ్డులో నడుచుకుంటూ ఆ గ్రామానికి చేరుకున్నారు. తాత్కాలిక రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన నాన్ రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించారు. అక్కడి విద్యార్థులతో కొంత సేపు మాట్లాడారు. వారికి అక్షరాలు నేర్పించారు. పాఠశాలకు కావలసిన సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తామని చెప్పారు. అనంతరం గ్రామస్థుల సమస్యలు తెలుసుకున్నారు. వీరభద్రపేట నుంచి సొలభంగి గ్రామానికి రూ.2.75 కోట్లతో జరుగుతున్న రోడ్డు పనులపై ఆరా తీశారు. ఆయన వెంట అనంతగిరి తహశీల్దార్ వి.మాణిక్యం, వీఆర్వో రామకృష్ణ, కార్యదర్శి సతీశ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

గరిష్ఠ స్థాయికి డుడుమ జలాశయం నీటి నిల్వలు

... 5వ పేజీ తరువాయి

బలిమెలకు వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. అలాగే జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం 5 జనరేటర్ల సహాయంతో 97 మెగావాట్ల విద్యుదుత్పాదన చేస్తున్నామని ప్రాజెక్టు ఈఈ జనరేషన్ బి.గోవిందరాజులు తెలిపారు.

గత పాలకుల పాపం.. 30 గ్రామాలకు శాపం

... 5వ పేజీ తరువాయి

వల్ల ఐదేళ్ల క్రితం ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును కూడా రద్దు చేశారు. రహదారి నిర్మాణం కాకపోవడంతో ఇప్పటికీ ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించలేదు. ఈ మార్గంపై 30 గ్రామాల ప్రజలు ఆధారపడి వున్నారు. కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నామని, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇప్పటి వరకు ఈ రహదారి అభివృద్ధిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఈ రహదారికి మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు.

చొడుపల్లి సమీపంలో చెరువును తలపిస్తున్న గోతులు

ANDHRA JYOTHI CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PANASA SRIRAMYA (Old Name), W/o. Boddapati Nageswara Rao, resident of 6-129/2, Kottapeta St., Thummapala, Anakapalli. Change my name from PANASA SRIRAMYA (Old Name) to BODDAPATI RAMYA (New Name). Henceforth I am being called as BODDAPATI RAMYA (New Name) W/o. Boddapati Nageswara Rao, for all purposes.

AJV_ 241691

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

క్రైం... crime news

గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి

కృష్ణాదేవిపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు తట్టులేక గడ్డి మందు తాగిన తురుగోలు ధర్మరాజు (49) బుధవారం ఉదయం విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇందుకు సంబంధించి కృష్ణాదేవిపేట ఎస్ఐ వై.తారకేశ్వరరావు తెలిపిన వివరాలిలా వున్నాయి. గొలుగొండ మండలం ఏఎల్‌పురం గ్రామానికి చెందిన తురుగోలు ధర్మరాజు (49) గత కొంతకాలంగా వ్యక్తిగత సమస్యలతో బాధపడుతున్నాడు. మంగళవారం సాయంత్రం తన మంగళిషాపు వద్ద మనస్తాపం చెంది గడ్డి మందు తాగాడు. దీంతో అతని భార్య సాయిసత్య కృష్ణాదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యసేవలకు 108లో నర్సీపట్నం అక్కడ నుంచి విశాఖ కేజీహెచ్‌కు రాత్రి తరలించారు. దీంతో పరిస్థితి విషమించడంతో వైద్య సేవలు పొందుతూ బుధవారం ఉదయం 7.10 గంటలకు మృతి చెందినట్టు అక్కడ వైద్యులు సమాచారం ఇచ్చారని ఎస్ఐ వై.తారకేశ్వరరావు తెలిపారు. భార్య సాయిసత్య ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

ధర్మరాజు (ఫైల్)

చేపల వేటకు వెళ్లి మత్స్యకార యువకుడి గల్లంతు

అచ్యుతాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకార యువకుడు గల్లంతయ్యాడు. బుధవారం ఉదయం పూడిమడక శివారు కొండపాలెంకి చెందిన వాసుపల్లి ఎల్లాజీకి చెందిన తెప్పలో గనగళ్ల అప్పలరాజు, చోడిపల్లి ఎర్రయ్య, చోడిపల్లి కొర్లయ్య చేపల వేటకు వెళ్లారు. వీరు పూడిమడక తీరానికి 30 కిలోమీటర్ల దూరంలో వేట సాగిస్తుండగా.. వీరి గాలానికి పెద్ద కొమ్ముకోనెం చిక్కింది. దీనిని సముద్రంలోంచి తమ తెప్పలోకి ఎక్కించడానికి ప్రయత్నించే సమయంలో చోడిపల్లి ఎర్రయ్యను సముద్రంలోకి కొమ్ముకోనెం చేప లాగేసింది. దీంతో ఎర్రయ్య సముద్రంలో పడి గల్లంతయ్యాడు. ఈసంఘటన బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో జరిగింది. తెప్ప యజమాని ఎల్లాజీ ఫోన్ ద్వారా విషయాన్ని పూడిమడకలో తమ బంధువులకు తెలిపారు. వెంటనే పూడిమడక నుంచి నాలుగు మరబోట్లుతో మత్స్యకారులు వీరు చేపల వేట కొనసాగిస్తున్న ప్రాంతానికి వెళ్లి గాలించినా ఎర్రయ్య ఆచూకీ తెలియలేదు.

చోడిపల్లి ఎర్రయ్య

పవన్ కళ్యాణ్‌కి బౌన్సర్‌గా పనిచేసిన ఎర్రయ్య

ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వద్ద ఎర్రయ్య మూడేళ్ల క్రితం బౌన్సర్‌గా పనిచేశాడు రోడ్డు ప్రమాదంలో కాలుకి దెబ్బతగిలి ఆపరేషన్ కావడంతో చేపల వేటకు పరిమితమయ్యాడు. తండ్రి చనిపోవడంతో ఎర్రయ్య తన తమ్ముడు కొర్లయ్యతో కలిసి వేరొకరి తెప్పపై చేపల వేటకు వెళుతున్నాడు. తన కళ్లముందే అన్న గల్లంతవడంతో తమ్ముడు కొర్లయ్య కోలుకోలేకపోయాడు. విషయం తెలియడంతో కొండపాలెం శోక సంద్రంలో మునిగిపోయింది.

పరవాడలో ఎక్సైజ్ అధికారుల దాడులు

సోదాలు జరిపిన ఇంటి వద్ద కానిస్టేబుల్‌ను కాపాలా ఉంచిన దృశ్యం

పరవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కొత్త కాలనీలో రెండు ఇళ్లపై ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు బుధవారం రాత్రి దాడులు నిర్వహించారు. స్పిరిట్ కలిపి నాసిరకం మద్యాన్ని ఖరీదైన సీసాల్లోకి పోసి అమ్ముతూ భారీగా సొమ్ము చేసుకుంటున్న విషయం వెలుగులోకి రావడంతో ఈ దాడులు జరిపారు. రాష్ట్రంలో నకిలీ మద్యం కలకలం నేపథ్యంలో అమలాపురంలో జరిపిన దాడుల్లో పట్టుబడిన ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు పరవాడలో సోదాలు నిర్వహించారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్ సుజ్జిత్ సింగ్ పర్యవేక్షణలో సబ్బవరం, ఎలమంచిలి మండలాలకు చెందిన ఎక్సైజ్ పోలీసులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. పరవాడ కేంద్రంగా కల్తీ మద్యం విక్రయాలు ఎంత కాలం నుంచి జరుపుతున్నారు? ఈ మద్యాన్ని ఎక్కడెక్కడ తయారు చేస్తున్నారు? కల్తీ మద్యానికి అవసరమైన స్పిరిట్ ఎక్కడ నుంచి కొనుగోలు చేస్తున్నారు? అన్న విషయాలు వెల్లడించలేదు. ఈ వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉందన్న విషయాన్ని కూడా అధికారులు చెప్పలేదు. మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న వ్యక్తులే కల్తీ మద్యం విక్రయాలకు పాల్పడుతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే అదుపులోకి తీసుకున్న వ్యక్తులను విచారించిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

బీచ్‌రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సు

త్వరలో పర్యాటకులకు అందుబాటులోకి

పరిశీలించిన పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పర్యాటకులు సముద్ర సోయగాలతో పాటు ప్రకృతి అందాలను వీక్షించేందుకు వీలుగా బీచ్‌రోడ్డులో నడపనున్న ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సు బుధవారం సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరం సమీపంలో ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్‌కు చేరుకుంది. దీనిని పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ పరిశీలించారు. బస్సు పనితీరుపై ఆరా తీశారు. మొత్తం ఎన్ని సీట్లు ఉన్నాయి. ఎక్కడి నుంచి ఎక్కడివరకు నడపనున్నారని ప్రశ్నించగా మొత్తం 62 సీట్లు ఉన్నాయని, తొట్లకొండ నుంచి ఆర్కే బీచ్ వరకూ బీచ్‌రోడ్డులో బస్సును నడిపేందుకు నిర్ణయించామని అధికారులు వివరించారు. తొలివిడత ఒక బస్సు వచ్చిందని, త్వరలో మరో రెండు బస్సులు చేరుకుంటాయన్నారు. ఈ సందర్భంగా బీచ్‌రోడ్డులోని మ్యూజియాలు, సందర్శనీయ ప్రాంతాలను కలుపుతూ పరిమిత టికెట్ ధర నిర్ణయించి పర్యాటకులకు ప్యాకేజీగా అందించాలని సీఎస్ వారికి సూచించారు. ఆయన వెంట జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ జీవీవీ జగదీశ్, ఆర్డీవో సంగీత్ మాధుర్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, తహసీల్దార్ పాల్‌కిరణ్, జిల్లా పర్యాటక శాఖాధికారి కె.మాధవి, తదితరులున్నారు.

డబుల్ డెక్కర్ ఎలక్ట్రిక్ బస్సు

9న జడ్పీ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల తొమ్మిదో తేదీ ఉదయం 10.30 గంటలకు చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షత జరుగుతుందని సీఈవో పి.నారాయణమూర్తి తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కోరారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	70.00
లైవ్ ధర	90.00
విత్ స్కిన్	150.00
స్కిన్ లెస్	160.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	585
విజయనగరం	589
శ్రీకాకుళం	589

జిల్లాలో 97.51 శాతం పింఛన్ల పంపిణీ

» డీఆర్‌డీఏ పీడీ శచీదేవి

అనకాపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు బుధవారం సాయంత్రానికి 97.51 శాతం పూర్తయిందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ శచీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 2,54,285 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, 2,47,942 మందికి (97.51 శాతం) పంపిణీ పూర్తి చేసినట్టు తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి ఉండడం, వలస వెళ్లిన 6,343 మందికి ఇంకా పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. గురువారం వారికి కూడా అందజేస్తామని ఆమె తెలిపారు.

ఉత్సాహంగా తొలి అడుగు

జిల్లాలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రారంభం

» కూటమి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్న టీడీపీ శ్రేణులు

» ప్రజల నుంచి సానుకూల స్పందన

అనకాపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం బుధవారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. టీడీపీ శ్రేణులకు ప్రజలు సాదరంగా స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమాన్ని ప్రజలకు పార్టీ నాయకులు వివరించారు. అనకాపల్లి, నర్సీపట్నం, పాయకరావుపేట, ఎలమంచిలి, చోడవరం, పెందుర్తి, మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీలోని సీనియర్ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పాయకరావుపేట మండలం సీతారాంపురంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, తదితరులు

పాయకరావుపేట మండలం సీతారాం పురంలో జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన విజయాలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి అధికారులతో మంత్రి చర్చించారు. మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడు మండలం లంకవానిపాలెంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ఏడాది పాలనపై ప్రచారం చేశారు. నర్సీపట్నంలో కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ ఆధ్వర్యంలో, అనకాపల్లి నియోజకవర్గం కశింకోటలో అర్బన్ ఫైనాన్స్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనపై ప్రజలకు కరపత్రాలు అందజేశారు. రచ్చబండ నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. చోడవరం మండలం రేవెల్లు గ్రామంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలమంచిలి మండలం ఏటికొప్పాకలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు ఏడాది సుపరిపాలనపై ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. పెందుర్తి నియోజకవర్గం పరవాడలో ఏపీ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ కార్పొరేషన్ చైర్మన్, పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ, నియోజకవర్గ పరిశీలకుడు కోరాడ రాజుబాబు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. జిల్లా వ్యాప్తంగా తొలిరోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

కె.కోటపాడు మండలం లంకవానిపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు

చోడవరంలో వర్షం

వదలని ముసురు

జిల్లా వ్యాప్తంగా తేలికపాటి జల్లులు

» పాయకరావుపేట మండలంలో అత్యధికంగా 30 మిల్లీమీటర్ల వర్షపాతం

అనకాపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి/ న్యూస్ నెట్‌వర్క్): జిల్లాలో ముసురు వాతావరణం కొనసాగుతోంది. గత మూడు రోజులుగా చినుకులు పడుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లా వ్యాప్తంగా రోజంతా తేలికపాటి జల్లులు పడుతూనే ఉన్నాయి. ముసురు వాతావరణంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలో అత్యధికంగా పాయకరావుపేట మండలంలో 30 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. తక్కువగా కశింకోట మండలంలో 1.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దేవరాపల్లిలో 28.2, మాడుగులలో 26.2, కె.కోటపాడులో 25.6, మాకవరపాలెంలో 24.6, సబ్బవరంలో 22, నక్కపల్లిలో 21.4, అనకాపల్లిలో 18.2, కోటవురట్లలో 16.8, ఎస్.రాయవరంలో 14.6, చీడికాడలో 14.4, చోడవరంలో 13.4, బుచ్చెయ్యపేటలో 12.8, రావికమతంలో 12.4, రాంబిల్లిలో 9.6, రోలుగుంటలో 8.8, పరవాడలో 8.2, మునగపాకలో 7.2, నర్సీపట్నంలో 5.4, అచ్యుతాపురంలో 5, ఎలమంచిలిలో 4.6, నాతవరంలో 3.8, గొలుగొండలో 3.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మరో రెండు రోజులు ముసురు వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

రిజిస్ట్రేషన్ల ఆదాయం భేష్

గత ఏడాది కంటే పెరుగుదల

» మూడు నెలల్లో పెరిగిన ఆదాయం రూ.24.62 కోట్లు

అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వారితో సందడి

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి) జిల్లాలో రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయంలో వృద్ధి కనిపిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం తొలి మూడు నెలల్లో రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం పెరిగింది. జిల్లాలో పది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని దస్తావేజుల రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా పెరిగింది. ఈ ఏడాది 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తొలి మూడు నెలల్లోనే 19,646 దస్తావేజులు రిజిస్ట్రేషన్ కాగా, రూ.83.67 కోట్ల ఆదాయం సమకూరింది. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి మూడు నెలల్లో 13,709 దస్తావేజులు రిజిస్ట్రేషన్ కాగా రూ. 59.05 కోట్ల ఆదాయం వచ్చింది. అంటే గత ఏడాది కంటే ఈ ఆర్థిక సంవత్సరం తొలి మూడు నెలల్లో రూ.24.62 కోట్లు ఆదాయం అధికంగా వచ్చింది. గత ఏడాది ఏప్రిల్, మే, జూన్ నెలల్లో సార్వత్రిక ఎన్నికల సందడి వలన రిజిస్ట్రేషన్లు తగ్గాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక హేతుబద్ధీకరణ విధానంలో భూముల విలువ పెంచడం వల్ల మారుమూల కె.కోటపాడు, మాడుగుల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో 2019 సంవత్సరానికి ముందు గజం రూ.500 ధర ఉన్న భూమి విలువ ఏకంగా రూ.1000కి పెరిగింది. భూముల విలువ పెరగడంతో పాటు రిజిస్ట్రేషన్లు కూడా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి మూడు నెలల్లో అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అత్యధికంగా 2,681 దస్తావేజులు రిజిస్ట్రేషన్లు జరగగా, రూ.16.35 కోట్ల ఆదాయం వచ్చింది. మాడుగుల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తక్కువగా 1,132 దస్తావేజులు రిజిస్ట్రేషన్ కాగా, రూ.1.82 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. ప్రభుత్వం రిజిస్ట్రేషన్లకు స్లాట్ విధానాన్ని తీసుకురావడంతో మంచి ఫలితాలను ఇవ్వడంతో పాటు సమయం ఆదా అవుతోంది.

జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా మూడు నెలల్లో వచ్చిన ఆదాయం

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం	దస్తావేజులు	ఆదాయం
అనకాపల్లి	2,681	రూ.16.35 కోట్లు
చోడవరం	2,563	రూ. 5.18 కోట్లు
కె.కోటపాడు	1,326	రూ. 3.52 కోట్లు
కోటవురట్ల	1,920	రూ.5.03 కోట్లు
లంకెలపాలెం	1,520	రూ.13.53 కోట్లు
మాడుగుల	1,132	రూ.1.82. కోట్లు
నక్కపల్లి	2,111	రూ.9.38 కోట్లు
నర్సీపట్నం	2,258	రూ.6.47 కోట్లు
సబ్బవరం	1,795	రూ.10.28 కోట్లు
ఎలమంచిలి	2,340	రూ.12.12 కోట్లు
మొత్తం	19,646	రూ.83.68 కోట్లు

స్లాట్ బుకింగ్‌తో రిజిస్ట్రేషన్లు

జిల్లాలో పది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ప్రభుత్వం స్లాట్ బుకింగ్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. దీని వల్ల పారదర్శకతతో పాటు రిజిస్ట్రేషన్ల కోసం వచ్చేవారి సమయం ఆదా అవుతోంది. త్వరలో రిజిస్ట్రేషన్ నేస్తం సేవలు ప్రారంభించనున్నాం. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్లు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. - కె.మన్మథరావు, జిల్లా రిజిస్ట్రార్, అనకాపల్లి

చోడవరం శివారు అటవీశాఖ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై నిలిచిపోయిన వర్షపు నీరు

ఇదీ రోడ్డా.. చెరువా?

» చోడవరం శివారులో చెరువును తలపిస్తున్న రహదారి

» ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంతో వాహనచోదకుల పాట్లు

చోడవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులో అటవీ శాఖ కార్యాలయం సమీపంలో గల ప్రధాన రహదారి చెరువును తలపిస్తోంది. వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా పక్కనున్న పంట కాలువలోకి పోయే పరిస్థితి ఉండేది. అయితే ఇటీవల ఈ రోడ్డు పక్కన పొలాలు ఉన్న రైతు ఒకరు వర్షపు నీరు పోయే మార్గాన్ని కప్పివేయడంతో రోడ్డుపైనే నిలిచిపోతోంది. అయితే ఆర్‌అండ్‌బీ అధికారులు దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రోడ్డుపై నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.

సన్నాల వైపు సాగుదాం

జిల్లాకు అనువైన వరి రకాలు

» అధిక విస్తీర్ణంలో శ్రీకాకుళం సన్నాలు సాగు

» ధాన్యం సేకరణలో ప్రభుత్వం సన్న బియ్యం రకాలకే ప్రోత్సాహం

» వరి రకాల ఎంపికలో పెరిగిన ప్రాధాన్యం

శ్రీకాకాళం సన్నాలు

ఏటీయూ 1121 వరి విత్తనాలు

ఏటీయూ 1121 రకం

ఏటీయూ 1162 రకం

అనకాపల్లి అగ్రికల్చర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చాలా కాలంగా సాగులో ఉన్న శ్రీకాకుళం సన్నాలు (ఆర్‌జీఎల్ 2537) రైతుల మన్ననలను పొందుతూ అధిక శాతం విస్తీర్ణంలో సాగవుతోంది. కాగా విజేత, కాటన్ దొర సన్నాల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గుతోంది. రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ ఉన్న సన్న బియ్యం వరి రకాలనే పండించాలని, ఈ రకం విత్తనాలకే రాయితీ ఇస్తామని, ధాన్యం సేకరణలో ప్రాధాన్యం ఇస్తామని చెబుతోంది. ఈ నేపథ్యంలో వరి రకాల ఎంపిక ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

జిల్లా తుఫాన్ ప్రభావిత ప్రాంతం కనుక గాలులను తట్టుకొని నేల వాలకుండా నిలిచే శక్తి ఉన్నందున, నీటి ఎద్దడి, ముంపు పరిస్థితులను తట్టుకునే రకం అయినందున శ్రీకాకుళం సన్నాలనే రైతులు అధికంగా పండిస్తున్నారు. 160 రోజులకు ఇది కోతకు వస్తుంది. కోతకు ముందు మూడు, నాలుగు రోజులు పొలంలో నీరున్నా తట్టుకోగలదు. రబీలో కూడా దీనిని విస్తారంగా సాగు చేస్తున్నారు. ముదురు నారు ఊడ్పులకు ఇది అత్యుత్తమం. 60 రోజుల నారు నాటుకున్నా దిగుబడి పెద్దగా ప్రభావితం కావడం లేదు. మంచి బియ్యం నాణ్యతతో పాటు డిసెంబర్ మొదటి వారంలో కోతకు రావడం వలన రైతులు దీనిపైనే మొగ్గు చూపుతున్నారు. ఎకరాకు 30 నుంచి 35 బస్తాల(హెక్టారుకు 56.5 క్వింటాళ్లు) దిగుబడి వస్తుంది. సాగు ఖర్చు ఎకరాకు 40 వేల రూపాయలు అయితే స్థూల ఆదాయం రూ.68 వేలు వస్తుంది. అయితే దీనికి ఇన్ని సుగుణాలున్నా ఇది పదేళ్లకు పైబడి సాగులో ఉన్న రకమైనందున ఇది జన్యుపరంగా బలహీనపడుతుందని, దిగుబడులు, ఇతర విశిష్టతలు గతంలో మాదిరి ఉండవు కనుక దీనికి బదులు కొత్త రకాలలో ఈ ప్రాంతానికి అనువైన రకాలను ఎంచుకోవాలని ... మిగతా 8వ పేజీలో

డీఎంహెచ్‌వోగా

డాక్టర్ ఎం.హైమావతి బాధ్యతల స్వీకరణ

డాక్టర్ హైమావతి

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణిగా డాక్టర్ ఎం.హైమావతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె విశాఖ నుంచి అనకాపల్లికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించిన బాలాజీ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగులు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ జిల్లాలో మాతాశిశు మరణాలను తగ్గిస్తామన్నారు. మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర సీజనల్ వ్యాధులు రాకుండా పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సహకారంతో కృషి చేస్తామని చెప్పారు.

వామన అవతారంలో దర్శనమిస్తున్న జగన్నాథస్వామి

స్థానిక శ్రీకేశవస్వామి ఆలయంలో జగన్నాథుని దశ రూప మహోత్సవాల్లో భాగంగా బుధవారం జగన్నాథస్వామి వామన అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానార్చకులు సుదర్శన సీతారామాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. - చోడవరం/ఆంధ్రజ్యోతి

జైళ్ల శాఖ డీజీ సబ్‌జైలు తనిఖీ

» నిందితులు ఉండే గదుల పరిశీలన

» సబ్‌జైలును ఆనుకొని ఉన్న కార్యాలయాలపై ఆరా

సబ్‌జైలును పరిశీలిస్తున్న డీజీ అంజనాకుమార్

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక సబ్‌జైలును జైళ్ల శాఖ డీజీ అంజనాకుమార్ బుధవారం తనిఖీ చేశారు. సబ్‌జైలుకు వచ్చిన ఆయనకు జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం డీజీ సబ్‌జైలు పరిసరాలను పరిశీలించి, లోపల నిందితులు ఉండే గదులను తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి సబ్‌జైలును ఆనుకొని ఉన్న కార్యాలయాలపై ఆరా తీశారు. ఆయన వెంట జైళ్ల శాఖ డీఐజీ ఎం.ఆర్.రవికిరణ్‌రెడ్డి, సెంట్రల్ జైళ్ల అధికారి వై.సింహాచలంనాయుడు, డీఎస్పీ వేణుగోపాలరెడ్డి, డి.రాజు, అనకాపల్లి సబ్ జైలు సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, అనకాపల్లి డీఎస్పీ ఎం. శ్రావణి, సీఐలు టీవీ విజయ్‌కుమార్, అశోక్‌కుమార్, వెంకటనారాయణ, బాల సూర్యారావు, స్వామి నాయుడు, ఎస్‌ఐలు, సిబ్బంది ఉన్నారు.

వేడుక ఏదైనా..
సందర్భం ఎటువంటిదైనా
☛ వివాహా వార్షికోత్సవం
☛ స్వదేశీ, విదేశీయానం
☛ లీగల్ ప్రకటనలు
☛ పదవీ విరమణ
☛ శ్రద్ధాంజలి
☛ జన్మదినం
☛ షష్టిపూర్తి
☛ జయంతి
☛ వర్ధంతి
☛ క్లాసిఫైడ్స్
మీ స్నేహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులకు తక్కువ ఖర్చుతో ఆంధ్రజ్యోతిలో ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలియజేయండి
ఆంధ్రజ్యోతి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9985411644

సుపరిపాలనే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం : మంత్రి అనిత

పాయకరావుపేట రూరల్: సీతారాంపురంలో తొలి అడుగు బ్రోచర్‌ను అందజేస్తున్న హోం మంత్రి అనిత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు

ఎలమంచిలి: ఏటికొప్పాకలో గ్రామస్థులకు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన గురించి వివరిస్తున్న ప్రగడ నాగేశ్వరరావు

అచ్యుతాపురం రూరల్: ఖాజీపాలెంలో సుపరిపాలన తొలిఅడుగు బ్రోచర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎంపీ పప్పల చలపతిరావు

పాయకరావుపేట రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి):గ్రామ సుపరిపాలనే ధ్యేయంగా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర హోం మంత్రి అనిత అన్నారు. మండలంలోని సీతారాంపురంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పతకాలను వివరించారు. మహిళలు, వృద్ధులకు పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి అనిత మాట్లాడుతూ రాబోయే నాలుగేళ్లలో ప్రతీ గ్రామానికి గానీ, ఆ కుటుంబానికి గానీ ఏమి చేయాలన్న దానిపై పక్కా ప్రణాళిక తీసుకోవడానికి తొలి అడుగు ప్రారంభమయ్యిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఒక్క ఏడాదిలో సీతారాంపురం గ్రామంలోనే కోటి రూపాయల విలువైన అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, పరిశీలకులు వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దేవర సత్యనారాయణ, వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి, టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేశ్, లాలం కాశీనాయుడు, పెదిరెడ్డి చిట్టిబాబు, చించలపు ప్రదీప్, యాళ్ల వరహాలు, గూటూరు శ్రీనివాసరావు, చిక్కాల శ్రీను, కొప్పిశెట్టి బుజ్జి, ఎం.రమాకుమారి, చింతకాయల రాంబాబు, ప్రసాద్, ఉరుకుట్ల వెంకటరమణ, సర్పంచ్ శివకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు వెంకటరత్నం, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏటికొప్పాకలో ప్రారంభమైన సుపరిపాలన తొలి అడుగు

ఎలమంచిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నదని రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఏటికొప్పాక గ్రామంలో బుధవారం ఆయన ప్రారంభించారు. తొలుత గ్రామ దేవత బండిమాంబ అమ్మవారిని దర్శించుకుని కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి అంశాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రగడ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్, మంత్రులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. గత వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతూనే.. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని వైసీపీ నేతలు అబద్ధాలు చెప్పేందుకు వస్తున్నారని, వారిని నమ్మవద్దని ప్రగడ నాగేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయ్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి కాండ్రకోట చిరంజీవి, టీడీపీ మండల అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పట్టణ అధ్యక్షుడు గొర్లె నానాజీ, నాయకులు గొన్నాబత్తుల నాగేశ్వరరావు(శేషు), ఇత్తంశెట్టి రాజు, రాజాన వెంకునాయుడు, రాజాన నారాయణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మునగపాకలో సుపరిపాలన ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా ప్రచారంలో టీడీపీ శ్రేణులు

అన్ని వర్గాలకు భరోసాగా పాలన

మునగపాక, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ఏడాది పాలన అన్ని వర్గాలకు భరోసాగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు. గురువారం మునగపాకలో జరిగిన సుపరిపాలన ఇంటింటికి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రూ.4 వేలు మొదలుకొని రూ.10 వేలు వరకు అర్హులైన లబ్ధిదారులకు ప్రతినెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందిస్తున్నట్టు చెప్పారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ అభివృద్ధిలో ఏపీని అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి నారా లోకేశ్‌లు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, దాడి శివ, విల్లూరి నూకనర్సింగరావు, పెంటకోట శ్రీరామ్మూర్తి, బీలా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపాలెంలో సుపరిపాలన..

అచ్యుతాపురం రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం పాలన అందిస్తున్నదని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అన్నారు. బుధంఆరం మండలంలోని ఖాజీపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ విధ్వంస పాలనకు చరమగీతం పాడి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పీలా తులసీరాం, నేతలు గొతిన హరీష్, రమణ, గంగరాజు, నాగశ్రీను, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధిని గాలికొదిలేశారు

- రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత
- సీతారాంపురం రోడ్డుకు శంకుస్థాపన

సీతారాంపురంలో కల్వర్టును ప్రారంభించిన మంత్రి అనిత

పాయకరావుపేట రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని గాలికొదిలేసిందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మండలంలోని సీతారాంపురంలో బుధవారం రూ.60 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం దివీస్ కంపెనీ వారి ఆర్థిక సాయంతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, గెడ్డ కాలువపై నిర్మించిన కల్వర్టులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ వైపీసీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత సీతారాంపురం గ్రామానికి వెళ్లే రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. శిథిల స్థితిలో ఉన్న గెడ్డ కాలువపై కల్వర్టును రూ.10 లక్షలతో నిర్మించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ, వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి, టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

చిప్పాడ, పూడి సెజ్ నిర్వాసిత మేజర్లకు త్వరలో ఇళ్ల స్థలాలు

- ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

సమావేశంలో మాట్లాడుతున్న విజయకుమార్

అచ్యుతాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చిప్పాడు, పూడి పంచాయతీల్లో గల సెజ్ నిర్వాసిత మేజర్లకు కూడా ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ఏపీఐఐసీ కార్యాలయంలో చిప్పాడ, పూడి పంచాయతీ వాసులు, అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్వాసిత మేజర్లకు ఇంతవరకు స్థలాలు కేటాయించకపోవడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వెంటనే మేజర్ల జాబితాను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో చిప్పాడ పంచాయతీ పరిధిలో 81 మంది ఇంటి యజమానులకు ఇళ్ల స్థలాలు వెదురువాడ వద్ద ఇచ్చినా ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదని నిర్వాసితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీరికి వెంటనే పట్టాలు ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఎస్‌డీసీ అనిత, ఏపీఐఐసీ జెడ్ఎం ఎస్. నరసింహారావు, డిప్యూటీ జెడ్ఎం కె.సూర్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి ఇంటి వద్దే పెన్షన్

మండలంలోని దోసూరు పంచాయతీ కొల్లివానిపాలెంకి చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్తుడు పైల ఎర్రి నాయుడుకు బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పెన్షన్‌ని అందజేశారు. ఆయన్ని డయాలసిస్ కోసం విశాఖపట్నం తీసుకువెళుతున్నారని తెలిసిన ఎమ్మెల్యే పది వేలు పెన్షన్‌ను అందజేశారు. కూటమి నాయకులు నార్మల రామకృష్ణ, కొల్లి సతీష్ పాల్గొన్నారు.

జనవాణి వినతుల పరిష్కారంలో జాప్యం వహించవద్దు : సుందరపు

జనవాణిలో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

ఎలమంచిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జనవాణి వినతుల పరిష్కారంలో జాప్యం వహించవద్దని ఎమ్మెల్యే విజయకుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని జడ్పీ అతిథిగృహం ఆవరణలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఎమ్మెల్యే విజయకుమార్ ఎంతో ఓర్పుతో విని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినతులను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురుకాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన జైళ్ల శాఖ డీజీ

ఎలమంచిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి సబ్ జైలును బుధవారం జైళ్ల శాఖ డీజీ అంజన కుమార్ సందర్శించారు. జైలు పరిసరాలను పరిశీలించారు. సబ్ జైలులో ఉన్న 16 నిందితులతో మాట్లాడారు. వారికి అందుతున్న సేవలతోపాటు రికార్డులు పరిశీలించారు. జైలు అధికారి ప్రసాద్‌తో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి సీఐ ధనుంజయరావు, ఎస్ఐలు సావిత్రి, ఉపేంద్ర పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో ముసురు

అచ్యుతాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురంలో ముసురు వాతావరణం నెలకొంది. సోమవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన బుధవారం రాత్రి వరకు కొనసాగింది. రెండు రోజులుగా నిరంతరాయంగా చినుకులు పడుతునే ఉన్నాయి. దీంతో రోడ్లు చిత్తడిగా మారాయి. గొడుగు లేనిదే బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ఉద్యోగులు, చిరు వ్యాపారులు, భవన నిర్మాణ, రిక్షా కార్మికులు, దినసరి కూలీలు ఇబ్బందులు పడ్డారు.

లైసెన్స్‌డ్ దుకాణాల నుంచే మద్యం కొనుగోలు చేయాలి

పాయకరావుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. అనధికార వ్యక్తుల నుంచి కొనుగోలు చేసిన మద్యం ప్రమాదకరమన్నారు. ఆ మద్యం నకిలీది, ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించేది కావచ్చన్నారు. వివాహాలు, పార్టీలు, ఇతర సామూహిక వేడుకల సందర్భంలో మద్యాన్ని తక్కువ ధరకు సరఫరా చేస్తామని చెప్పేవారి మాటలు నమ్మితే మోసపోయే అవకాశం ఉందన్నారు. ఇటువంటి వ్యక్తుల వివరాలను తమకు తెలియజేయాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి : డీఈవో

ఎస్.రాయవరంలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం రుచి చూస్తున్న డీఈవో అప్పారావు నాయుడు, తదితరులు

ఎస్.రాయవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని జిల్లా విద్యాశాఖధికారి అప్పారావు నాయుడు అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌ను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం వంటకాల ప్రదేశాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల పట్ల వ్యవహరించాల్సిన పలు విషయాలపై డీఈవో సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి పెన్నాడ అప్పారావు, పాఠశాల హెచ్ఎం షేక్ రమణ తదితరులు పాల్గొన్నారు.

పెదబోదిగల్లం హైస్కూల్‌లో తరగతి గదులకు ప్రతిపాదనలు

నక్కపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శిథిలావస్థకు చేరుకున్న మండలంలోని పెదబోదిగల్లం హైస్కూల్‌లో కొత్తగా తరగతి గదుల మంజూరుకు ప్రతిపాదనలు పంపనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు తెలిపారు. బుధవారం పాఠశాలను సందర్శించిన డీఈవో శిథిలావస్థకు చేరిన తరగతి గదులను పరిశీలించారు. గత కొంతకాలంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను హెచ్ఎం జయశ్రీ వివరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు సరిపడ తరగతి గదులు లేకపోవడం వాస్తవమేనని, తక్షణమే పాత గదులు తొలగించి నూతన భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. శిథిలావస్థకు చేరిన తరగతి గదులను మూసివేసి అటువైపు విద్యార్థులు వెళ్లకుండా ఉపాధ్యాయులు శద్ధ వహించాలన్నారు. ఆయన వెంట డీవైఈఓ పి.అప్పారావు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొప్పిశెట్టి వెంకటేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వర్షం కురిస్తే.. నరకమే

- కోటవురట్ల మెయిన్ రోడ్డుపై నిలిచిపోతున్న నీరు
- పట్టించుకోని ఆర్అండ్‌బీ, పంచాయతీ అధికారులు

కోటవురట్ల ఎంపీడీవో ఆఫీసుకు ఎదురు రోడ్డుపై నిలిచిన వరద నీరు

కోటవురట్ల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): చినుకు పడితే చాలు ఆ రోడ్డుపై మోకాళ్ల లోతులో నీరు నిలిచిపోతోంది. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్లుగా ఈ సమస్యను అధికారులుగాని, ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదు. మండల కేంద్రమైన కోటవురట్ల ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్అండ్‌బీ మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా కాలువలు లేవు. రోడ్డు చాలా వరకు ఆక్రమణలకు గురైంది. రోడ్డుకు ఇరువైపుల కాలువలు నిర్మించేందుకు ఆర్అండ్‌బీ, పంచాయతీ అధికారులు పట్టించుకోలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కొద్దిపాటి వర్షం కురిస్తే ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా మెయిన్ రోడ్డుపై మోకాలు లోతులో నీరు నిలిచిపోతున్నది. దీంతో వాహన చోదకులు, ఇతర ప్రయణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల అవస్థలు వర్ణణాతీతం. బైక్, స్కూటీల సైలెన్సర్స్‌లోకి వరదనీరు పోయి, వాహనాలు నీటిలోనే ఆగిపోతున్నాయి. సైకిళ్లపై వెళుతున్న విద్యార్థులు జారి పోయి పడిపోతున్నారు. మంగళవారం హోంమంత్రి వంగలపూడి అనిత కోటవురట్ల పర్యటనలో రోడ్డుపరిస్థిని స్వయంగా చూశారు. ఆమె స్పందించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెయిన్ రోడ్డుకు ఇరువైపులా కాలువలు నిర్మించాలని మండల కేంద్ర వాసులు కోరుతున్నారు.

రెండు రోజులుగా వర్షం

జలమయమైన రోడ్లు.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు



రాంబిల్లిలో వర్షం

రాంబిల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బుధవారం ఉదయం వేకువజాము నుంచి వర్షం మోస్తరుగా పడుతూనే ఉంది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేకపోయారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రధాన రోడ్లు, జంక్షన్‌లు నిర్మానుష్యంగా మారిపోయాయి. గ్రామాల్లోని ప్రధాన రోడ్లు వర్షం నీటితో జలమయమైంది. పంట పొలాలు, కాలవల్లో వర్షం నీరు చేరింది. సంతపాలెం నుంచి వెల్చూరు మీదుగా పెదకవలాపల్లి వెళ్లే రోడ్డు, అప్పారాయుపాలెం రోడ్డు మరింత అధ్వానంగా తయారయ్యాయి. ఈ వర్షాలు కొబ్బరి తోటలకు, అపరాల పంటలు సాగుకు, వరి ఆకుమడులకు దోహదపడతాయని రైతులు చెబుతున్నారు.

బాలికల హాస్టల్‌లో అధికారుల కమిటీ విచారణ

వసతిగృహంలో విచారణ చేస్తున్న ఆర్డీఓ వీవీ రమణ

పాయకరావుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పాయకరావుపేట బీసీ బాలికల కాలేజి వసతి గృహంలో బుధవారం అధికారుల కమిటీ విచారణ చేపట్టింది. సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీచేసిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వసతి గృహంలో లోపాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జిల్లా అధికారులు వసతి గృహ వార్డెన్‌ని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఏర్పాటైన ఉన్నతాధికారుల కమిటీ ప్రతినిధులు నర్సీపట్నం ఆర్డీఓ వీవీ.రమణ, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీదేవి, సివిల్ సప్లయ్స్ జిల్లా మేనేజర్ జయంతి, తహసీల్దారు మహేశ్వరరావు బుధవారం వసతి గృహాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా వసతి గృహంలో వంట గది, భోజన వసతి సౌకర్యాలు పరిశీలించారు. మెనూ అమలుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం సస్పెండైన వార్డెన్ గంగాభవానీ నుంచి రాతపూర్వకంగా వివరణ తీసుకున్నారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కి అందజేస్తామని ఆర్డీఓ వీవీ.రమణ తెలిపారు.

ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ మొదలు

మునగపాక, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ ప్రక్రియ మొదలైందని ఆ సంస్థ ఏపీవో శివ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో మండలంలో 26 గ్రామ పంచాయతీల్లో రూ.14 కోట్లతో 430 పనులు జరిగాయని తెలిపారు. పనులను డీఆర్పీ, ఎస్ఆర్పీ, వీఎస్ఏలతో కూడిన బృందాలు ఈనెల 19వ తేదీ వరకు తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. చేసిన పనులకు సంబంధించిన వివరాలను తనిఖీ బృందాలకు అందజేశామన్నారు.

వరి నారులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పాయకరావుపేట రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ వరి నారుమడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి పి.ఆదినారాయణ అన్నారు. మండలంలోని ఎస్.నర్సాపురం, కుమారపురం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు విత్తన శుద్ధి, వరిలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతులు నారుమడులు సిద్ధం చేసుకుంటే వరి విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏఈఓ నాగమణి, వ్యవసాయ సిబ్బంది కల్పన, రూప, రైతులు పాల్గొన్నారు.

'పేట' ఎస్సీ వసతి గృహాల్లో 374 ఖాళీలు

పాయకరావుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తన పరిధిలోని ఎనిమిది వసతి గృహాల్లో 2025-26 విద్యాసంవత్సరంలో 374 ఖాళీలు ఉన్నాయని ఏఎస్‌డబ్ల్యూఓ పి.శ్రీకాంత్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పట్టణంలోని ఎస్సీ ఒకటో నంబరు బాలుర వసతి గృహంలో 51 ఖాళీలు. ఎస్సీ బాలుర రెండో నంబరు వసతి గృహంలో 56 ఖాళీలున్నాయన్నారు. ఎస్సీ బాలికల వసతి గృహంలో 2 ఖాళీలున్నాయని, ఎస్సీ కాలేజీ బాలికల వసతి గృహంలో 61 ఖాళీలున్నాయని తెలిపారు. నక్కపల్లి ఎస్సీ బాలుర వసతి గృహంలో 75, కోటవురట్ల ఎస్సీ బాలికల వసతి గృహంలో 40, ఎలమంచిలి ఎస్సీ బాలికల వసతి గృహంలో 15, ఎస్సీ కాలేజి బాలుర వసతి గృహంలో 75 ఖాళీలున్నాయన్నారు. కేటగిరీతో సంబంధం లేకుండా ఎవరు వచ్చినా చేర్చుకుంటామని, ఆసక్తి గల విద్యార్థులు స్వయంగా వచ్చి చేరవచ్చన్నారు. ఇతర వివరాలకు సెల్ నంబరు 97057 56544లో సంప్రదించాలని ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీకాంత్ తెలిపారు.

వైస్ ఎంపీపీ గోవిందరావుకు ఎంపీపీ బాధ్యతలు

గోవిందరావుకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎంపీడీవో సత్యనారాయణ

ఎస్.రాయవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ)గా వైస్ ఎంపీపీ-2 బొలిశెట్టి గోవిందరావును నియమించినట్టు ఎంపీడీవో సత్యనారాయణ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎంపీపీగా ఉన్న వెంకటలక్ష్మి వ్యక్తిగత కారణాల రీత్యా గత నెల 6న ఎంపీపీ పదవికి రాజీనామా చేసినట్టు చెప్పారు. ఆమె రాజీనామాను జడ్పీ సీఈవో ఆమోదించారని, నూతన అధ్యక్ష ఎన్నిక నిర్వహించే వరకు వైస్ ఎంపీపీగా ఉన్న గోవిందరావుకు అధ్యక్షుని బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేశారన్నారు. దీంతో గోవిందరావుకు ఎంపీపీ బాధ్యతలు అప్పగిస్తూ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశామన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

ఎస్.రాయవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మవరం అగ్రహారం జడ్పీ హైస్కూల్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కుసుమకుమారి, విమలాదేవి, దీపిక, శోభరానిలను బుధవారం పాఠశాల హెచ్ఎం ప్రశాంతి ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితాంబ, అప్పలనాయుడు, శ్రీను, రాజు, ప్రకాష్ పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు

వైసీపీ నేతలపై మండిపడిన జనసేన నాయకులు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నేతలు

ఎలమంచిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేక వైసీపీ నేతలు స్థానిక ఎమ్మెల్యే విజయకుమార్‌పై లేనిపోని ఆరోపణలు చేయడంపై జనసేన పార్టీ నాయకులు మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జనపరెడ్డి శ్రీనివాసరావు, బొద్దపు శ్రీను, శ్రీరామదాసు, చిన్నారావు తదితరులు మాట్లాడుతూ ఇటీవల అచ్యుతాపురంలో జరిగిన వైసీపీ సమావేశంలో కొందరు నేతలు స్థానిక ఎమ్మెల్యే విజయకుమార్‌పై లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. ఎమ్మెల్యే పరిశ్రమల స్థాపనకు, స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అహర్నిశలూ పాటుపడుతున్నారన్నారు. మీ పాలనలో చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే విజయకుమార్ చేసి చూపుతున్నారన్నారు. ఆయన కుటుంబ సభ్యులపై లేని విమర్శలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. అభివృద్ధి విషయంలో చర్చకు రావాలన్నారు. సమావేశంలో నాలుగు మండలాల జనసేన నేతలు పాల్గొన్నారు.

డీఎల్.పురంలో రక్షిత నీటి సరఫరాకు చర్యలు

నక్కపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో డీఎల్.పురం గ్రామంలో రక్షిత నీటి సరఫరాకు చర్యలు చేపడుతున్నామని ఎంపీడీఓ సీతారామరాజు తెలిపారు. బుధవారం గ్రామంలో పర్యటించిన ఆయన తాగునీటి వనరుల్లో నీటిని సేకరించి టెస్టింగ్ చేయించారు. వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ చేయించారు. నిర్మాణంలో ఉన్న నాడప్ పిట్స్ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్‌ని శానిటేషన్‌కు అందుబాటులో ఉంచాలని సర్పంచ్‌ని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాది పాలనలో 140 సంక్షేమ పథకాలు

అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా

ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏడాది పాలనలో 140 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. కాపుశెట్టివానిపాలెం, పట్టణంలోని 80వ వార్డు పరిధిలోని కర్రి వారి వీధిలో ఇంటింటికీ వెళ్లి మహిళలకు సంక్షేమ పథకాల కరపత్రాలను పీలా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీఎస్ఎంకే జోగినాయుడు, బొడ్డేడ మురళీ, కర్రి మల్లేశ్వరరావు, కాండ్రేగుల రాజు పాల్గొన్నారు.

అలాగే 81వ వార్డు పరిధిలోని వేగివీధిలో గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.కృష్ణ, వి.సూరిబాబు, ఎస్.నాయుడు పాల్గొన్నారు.

గవరపాలెంలోని దాడివారి వీధి, కర్రి పెద్దయ్యగారివీధి, రచ్చరాళ్ల, విజ్ఞాన

అనకాపల్లి పట్టణంలోని కర్రివారి వీధిలో కరపత్రం అందిస్తున్న పీలా

సమితి వీధుల్లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రభుత్వ పథకాలను వివరించారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ పెన్షన్ భరోసా, గ్యాస్ సిలెండర్లు వంటి పథకాలు అందుతున్నాయని మహిళలు తెలపారని రత్నాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్రి చినఅప్పలనాయుడు, కె.రాజు, ఎం. నాగేశ్వరరావు, సూరిశెట్టి బాల, కోటిపల్లి శ్రీను పాల్గొన్నారు.

కశింకోటలోని తీడ గ్రామంలో సంక్షేమ పథకాల కరపత్రాలు అందిస్తున్న రత్నాకర్

కశింకోటలో...

కశింకోట: మండల కేంద్రంతో పాటు తీడ గ్రామాల్లో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. గత ఏడాది కాలంగా అమలు చేసిన ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు వేగి గోపి, దాసరి బాబు, కొయిలాడ నాగు, వేగి సాయి, తాకాశి కృష్ణ, కాయల మురళీ, పెంటకోట రాము, చిరికి సన్యాసినాయుడు, నిమ్మదల సన్యాసినాయుడు, చైతన్య, అక్కునాయుడు, దుర్గాప్రసాద్, కన్నబాబు, దాలినాయుడు పాల్గొన్నారు.

ఏడాదిలోనే సూపర్ సిక్స్ పథకాలు: గండి బాబ్జి

పరవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నదని ఏపీ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పరవాడలో టీడీపీ శ్రేణులతో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? అని ఆయన ఆరా తీశారు. అర్హులందరికీ పథకాలు అందిస్తామని బాబ్జి చెప్పారు. అంతకు ముందు స్థానిక సంతబయలు వద్ద గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పెందుర్తి నియోజకవర్గం టీడీపీ పరిశీలకులు కోరాడ రాజబాబు, గండి బాబ్జీ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీడీపీ శ్రేణులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

పరవాడలో ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తున్న గండి బాబ్జీ

కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, టీడీపీ మండల అధ్యక్షుడు వియ్యపు చిన్న, నాయకులు పైలా సన్యాసిరావు, చిన అక్కునాయుడు, ఇందల కొండలరావు, పైలా బుజ్జి, ఎస్.జోగినాయుడు, కూండ్రపు శ్రీరామ్మూర్తి, మచ్చా శివకుమార్, కరణం అప్పారావు, గొర్లి శ్రీనివాస్, పైలా రామచంద్రరావు, గండి మహేశ్, గణపర్తి ఈశ్వరరావు, పి.వరలక్ష్మి, వాసవి పాల్గొన్నారు.

విత్తనశుద్ధి తప్పనిసరి

పరవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని ఏవో ఎం.రమాదేవి సూచించారు. మండలంలో రావాడ, వాడచీపురుపల్లి గ్రామాల్లో బుధవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వరి విత్తనాలను ఎలా శుద్ధి చేయాలో రైతులకు వివరించారు. అలాగే భూసార పరీక్ష నమూనాల సేకరించే విధానం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.లక్ష్మి, ఉప సర్పంచ్ కె.శ్రీనివాసరావు, ఏఈవో మూర్తి, వీహెచ్ఏ జాస్మిన్ పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి బీమా నగదు

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన దాడి వీరునాయుడు కళాశాల విద్యార్థి వి.అశ్వినికుమార్ కుటుంబానికి బుధవారం రూ.3 లక్షల బీమా మొత్తాన్ని తల్లి రామలక్ష్మికి అందజేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేశ్ తెలిపారు. కళాశాలలో చదువుతున్న 900 మంది విద్యార్థులు, సంస్థలో పనిచేస్తున్న వారి శ్రేయస్సు కోసం కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ప్రతి ఏటా గ్రూప్ ఇన్సూరెన్స్ చేస్తున్నారు. ఇందులో భాగంగా అశ్విన్‌కుమార్ తల్లికి ఈ మొత్తాన్ని అందించినట్టు వైస్ ప్రిన్సిపాల్ దయామాధురి తెలిపారు.

క్షతగాత్రులకు ఆర్థిక సాయం

కశింకోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తాళ్లపాలెం గ్రామానికి చెందిన మేరపురెడ్డి నితిన్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో కుడి కాలుకు ఆపరేషన్ చేశారు. అతని తండ్రి నాగేశ్వరరావు కూడా ఇటీవల తాళ్లపాలెం కూడలి వద్ద ద్విచక్రవాహనం ప్రమాదంలో గాయపడ్డారు. తండ్రీ, కొడుకులు మంచాన పడి ఉన్న విషయాన్ని తెలుసుకున్న 'సాయానికి 10 రూపాయలు సంస్థ' ప్రతినిధులు రూ.30 వేలు ఆర్థిక సహాయం చేశారు. సంస్థ అధ్యక్షుడు లాలం ఏసుబాబు ఆధ్వర్యంలో ఈ నగదును సభ్యుడు సాయికుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు షేక్ దరియాఖాన్, సారధి, రేణుక పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్ల పంపిణీ

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు వీరుయాదవ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బుధవారం వీల్‌చైర్లను పంపిణీ చేశారు. రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ సంస్థ కార్యదర్శి గాడి శ్రీను సహకారంతో ప్రముఖ వైద్యులు జీవీ సత్యనారాయణ వీటిని అందించారు. కార్యక్రమంలో రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ సంస్థ సభ్యులు మొల్లి చంద్రశేఖర్, కొల్లి జ్యోతి, ఎన్.తారకరామ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

పరవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మేజర్ పంచాయతీ పరవాడ గ్రామం అభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ ఎస్.అప్పలనాయుడు కోరారు. పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వార్డుల్లోనూ సీసీ రహదారులు నిర్మిస్తామన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మురళీధర్ పట్నాయక్, ఎంపీటీసీ సభ్యుడు పి.శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బి.రామారావు, వార్డు సభ్యుడు పైలా అప్పలనాయుడు, పి.హరీశ్, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

కొత్తూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీసీ వసతి గృహంలో వార్డెన్ సస్పెండ్ చేసినంత తొందరగా సమస్యలు పరిష్కరించడంలోనూ చొరవ చూపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్రకుమార్ డిమాండ్ చేశారు. అనకాపల్లి పట్టణంలోని కోడిగంటి గోవిందరావు భవనంలో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని విన్నవించినా ప్రభుత్వం స్పందించడం లేదని, రూ.53తో విద్యార్థులకు ఎలా పౌష్టికాహారం అందుతుందని ప్రశ్నించారు. తక్షణమే హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు జగదీశ్, సింహాద్రి, జస్వంత్ పాల్గొన్నారు.

బడి బస్ ఏర్పాటు చేయరూ..

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు బడి బస్ ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆర్టీసీ డీపీటీవో ప్రవీణకు వినతిపత్రం అందించారు. అనకాపల్లి చుట్టపక్కల ప్రాంతాల నుంచి అనేక మంది విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారని, బస్ సౌకర్యం లేక సమయానికి వెళ్లలేక వారు ఇబ్బంది పడుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణేంద్రకుమార్ వివరించారు. డీపీటీవోను కలిసిన వారిలో నాయకులు జగదీశ్, సింహాద్రి, జస్వంత్, ఏఐవైఎఫ్ రాజు తదితరులు ఉన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించండి

▸▸ ఏపీ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ

సబ్బవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయాధికారులు రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఏపీ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ సూచించారు. మొగలిపురం గ్రామంలో రాయితీ వరి విత్తనాల పంపిణీ ప్రక్రియను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సిన వరి విత్తనాలను రైతు సేవా కేంద్రాల్లో ప్రభుత్వం అందుబాటులో ఉంచిందన్నారు. రైతులు ఆధునిక పద్ధతుల్లో పంటలు పండించేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమల్లోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు టి.బంగారునాయుడు, సత్యనారాయణ, ఎ.నానాజీ, ఎం.రాము, గండి సురేశ్, కె.దేముడు తదితరులు పాల్గొన్నారు.

మొగలిపురంలో విత్తనాలు పంపిణీ చేస్తున్న గండి బాబ్జీ

పరశురామ అవతారంలో జగన్నాథస్వామి

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గూడ్స్ షెడ్డు వద్ద గల ఇంద్రజుమ్న మందిరంలో కొలువైన సుభద్ర బలభద్ర జగన్నాథస్వామి బుధవారం భక్తులకు పరశురాముని అవతారంలో దర్శనమిచ్చారు. తెల్లవారు జామున ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మండపంలో సంకీర్తనలు, కోలాటం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఈవో మురళీ, కమిటీ సభ్యులు తగిన చర్యలు చేపట్టారు.

పరశురామాఅవతారంలో దర్శనమిస్తున్న స్వామివారు

పరవాడలో మోస్తరు వర్షం

పరవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం పరవాడతో పాటు పరిసర ప్రాంతాల్లో బుధవారం ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. ఎడతెరిపి లేకుండా వాన పడడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల ప్రధాన రహదారులపై నుంచి నీరు ఏరులై పారింది. కొన్ని గ్రామాలకు వెళ్లే రహదారులు వర్షం కారణంగా చిత్తడిగా మారాయి. దీని కారణంగా రాకపోకలు సాగించేందుకు ఆయా గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవించారు. కాగా ఎడతెరిపి లేని వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కాగా ఈ వర్షంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమయ్యారు.

పరవాడలో కురుస్తున్న వర్షం

ఉత్తమ విద్యార్థులకు ఉపకార వేతనాలు

ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన కె.తేజేస్‌కు మెడల్ వేస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

అనకాపల్లి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పది, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పోలీసు కుటుంబాల విద్యార్థులకు జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా బుధవారం ఉపకార వేతనాలు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మొత్తం 26 మంది విద్యార్థులకు రూ.1.3 లక్షల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది పిల్లలు ఉన్నత విద్యలో ముందుకు వెళ్లేందుకు స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (క్రైమ్) ఎల్.మోహనరావు, ఏఆర్ డీఎస్పీ నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు బాల సూర్యారావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

సబ్బవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దుర్గాంబ పీఏసీఎస్‌లో బుధవారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి పీవీఎస్.శాస్త్రి సంస్థ ఆవరణలో సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సంఘం ద్వారా రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సీఈవో గొంప రమణ, సిబ్బంది జి.దేముడుబాబు, రామకృష్ణ, రాజు, శేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులపై అవగాహన అవసరం

▸▸ వ్యవసాయాధికారి రంగాచారి

కొత్తూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆధునిక సాగు పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి రంగాచారి సూచించారు. తుమ్మపాల గ్రామంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఖరీఫ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన పద్ధతులపై రైతులకు ఆయన సూచనలు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ దాడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వరి రైతులు యూరియా తగ్గించి పొటాషియం వాడాలన్నారు. జీవన ఎరువుల వాడడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పి.రామకృష్ణ, ప్రవీణ, సురేశ్, లలిత పాల్గొన్నారు.

'వంగలి పాఠశాలను అభివృద్ధి చేస్తాం'

సబ్బవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వంగలి పాఠశాలను దత్తత తీసుకుని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఐఐపీఈ డైరెక్టర్ సాలివాహన్, రిజిస్ట్రార్ రాంపాల్ దివేది చెప్పారు. బుధవారం ఈ పాఠశాల ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేశారు. అలాగే స్కూల్‌కు కంప్యూటర్, డస్టబిన్లు, ఆట వస్తువులు అందించారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లను సత్కరించి దుస్తులు పంపిణీ చేశారు. గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి రోగులు పరీక్షలు చేయిస్తామని వర్సిటీ డైరెక్టర్ సాలివాహన్ చెప్పారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఎంఈవో-2 రవీంద్రబాబు, సర్పంచ్ ఎ.శ్రీహేమ, ఎంపీటీసీ సభ్యురాలు గవర తులసీ, స్థానిక నేతలు ఎ.గణేశ్, జి.రాజు, హేమంత్ పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు పరిష్కరించేలా సమావేశాలు ఉండాలి

» అరకు మండల సర్వ సభ్య సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

అరకులోయ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల సమావేశాలు మొక్కుబడిగా కాకుండా ప్రజా సమస్యలు పరిష్కరించేలా ఉండాలని ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్మన్ సుభద్ర సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సమావేశంలో వైస్ ఎంపీ రామన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అరకు ఎమ్మెల్యే రేగం మత్సలింగం, జడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోష్నీలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మూడునెలలకు నిర్వహించే మండల సమావేశాలకు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా పాల్గొవాలన్నారు. సిబ్బంది పాల్గొవడం తగదన్నారు.

అభివృద్ధి పనుల సమాచారం ప్రజా ప్రతినిధులకు ఇవ్వాలి

ఈ సందర్భంగా గిరిజన సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ అధికారులు అభివృద్ధి పనుల సమాచారం సంస్థల ప్రజాప్రతినిధులతో పాటు ఎమ్మెల్యేకు ఇవ్వకుండా ప్రారంభించడం ప్రొటోకాల్ ఉల్లంఘించినట్టే అవుతున్నారు. ప్రజలనుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఇకపై విస్మరిస్తే సహించేదిలేదని అన్నారు. కాశీపట్నంనుంచి అరకు గ్రామం వరకు రహదారి శిథిలావస్థకు చేరడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఘాట్‌రోడ్ జాతీయ రహదారి సంస్థ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే, ఆర్‌అండ్‌బీ పరిధిలోని రహదారిని ఆ శాఖ అధికారులు అభివృద్ధి చేయాలని కోరారు. మరో వైపు కాశీపట్నం సమీపంలో ఐటీడీఏ టోల్‌గేట్ ద్వారా వాహనాలనుంచి ఫీజు వసూలు చేస్తున్నప్పుడు రోడ్డు మరమ్మతులపై నిర్లక్ష్యం వహించడం సరికాదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. విశాఖపట్నం, ఎస్. కోట, డిపో బస్సులన్నీ అర కులోయవరకే నడపడంతో అరకు సంతబయలుకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు.

మూతపడిన పాఠశాలలు తెరవాలి: ఎమ్మెల్యే

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్సలింగం మాట్లాడుతూ పాఠశాలల్లో టీచర్లు లేకపోవడంతో విద్యార్థులు టీసీలు తీసుకోలేకపోతున్నారని, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపి ఉపాధ్యాయులు నియమించాలని కోరారు. మూతబడిన పా ఠశాలలు తెరవాలని ఆదేశించారు. మండల కేంద్రాల్లోని ఆశ్రమోన్నత పాఠశాలలో పరిమితికి మించి విద్యార్థులను చేర్చుకుంటున్నారని, అయితే, వసతి, మౌలిక సౌకర్యాలు లేక చిన్నారులు ఇబ్బంది పడుతున్నన్నట్టు సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. జైపూర్ జంక్షన్ వద్ద ఉన్న బాలికల వసతిగృహంలో గదుల్లో స్థలం చాలక పెట్టెలు, వరండాల్లో చిన్నారులు పడుకునే పరిస్థితి నెలకొందన్నారు. యండపల్లివలస-అరకు మధ్య బురదగెడ్డ వంతెన అప్రోచ్ పెద్ద గోతిని పూడ్చాలని సభ్యులు కోరారు. పంచాయితీలకు సీసీరోడ్లు, మురుగుకాలువలకు జడ్పీ నుంచి నిధులు మంజూరు చేయాలని పలువురు సర్పంచ్‌లు జడ్పీ చైర్‌పర్సన్‌కు కోరారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించారు.

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, పక్కన ఎమ్మెల్యే మత్స్యలింగం, అధికారులు

గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఈ సమావేవానికి హాజరుకాని అటవీశాఖ, జీసీసీ, పోలీస్, కాఫీ బోర్డు అధికారులకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో లవరాజుకు జడ్పీ చైర్‌పర్సన్ ఆదేశించారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో వివరించాలి

» ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర

పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న దొనుదొర

అరకులోయ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనతో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాలని టీడీపీ అరకు ఇన్‌చార్జి, ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో సుపరిపాలన తొలి ఏడాదిపై నియోజకవర్గ పరిధి 6 మండలాలకు చెందినబూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, పార్టీ మండల అధ్యక్షులు, నాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ, రా ష్ట్ర విభజన తర్వాత ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తే.. 2019 తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం విధ్వంసానికి తెరలేపిందన్నారు. చంద్రబాబునాయుడు అమలు చేసిన 70శాతం సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారన్నారు. 2014లో చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావడంతో మళ్లీ ప్రజలకు సంక్షేమ పాలన చేరువైందన్నారు. 2019 పరిస్థితి పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలను వివరించాల్సి ఆవశ్యకతపై పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఈ ప్రచార వీడియోలను టీడీపీ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ రోగులకు మెరుగైన చికిత్స: డీపీఎంవో

లోతుగెడ్డ పీహెచ్‌సీలో క్షయ రోగుల చికిత్స రికార్డులను పరిశీలిస్తున్న డీపీఎంవో కిరణ్ కుమార్

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): క్షయ రోగులకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్టు డీపీఎంవో ఎన్‌హెచ్‌ఎం, జిల్లా కుష్టు, క్షయ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన లోతుగెడ్డ పీహెచ్‌సీని సందర్శించారు. క్షయ రోగులకు అందుతున్న వైద్యం, క్షయ పరీక్షలు, రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్షయకు అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉందన్నారు. వారం రోజులకు మించి దగ్గు, జ్వరం ఉంటే బాధితులు కళ్లె పరీక్ష చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలన్నారు. క్షయ యూనిట్ సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ గుర్తించిన క్షయ రోగులకు అం దుతున్న చికిత్సను పరిశీలించాలన్నారు. క్షయ రోగులకు అందుతున్న చికిత్స, రోగుల గుర్తింపుపై ఎటువంటి సందేహాలు, సమస్యలు ఎదురైనా మెడికల్ ఆఫీసర్ టీబీ కంట్రోల్ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు జానకి, శివ ప్రసాద్, ఫార్మసిస్టు సుధారాణి, టీబీ ఎస్టీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు లేక ప్రాథమిక పాఠశాలలు మూత

» పేట్రాయి, బూసుకొండలలో దుస్థితి

సీలేరు, జూలై 2, (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండలం గుమ్మిరేవుల, దుప్పులవాడ పంచాయతీల పరిధిలోని పేట్రాయి, బూసుకొండ గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడంతో బడులు తెరుచుకోలేదు. వేసవి సెలవులు అనంతరం అన్ని ప్రాంతాల్లో జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమైనా, ఈ పాఠశాలలకు సెలవులు కొనసాగుతునే ఉన్నాయి. పాఠశాలలకు కొత్తగా నియమించిన ఉపాధ్యాయులు వచ్చి పాఠశాలలను తెరుస్తారని, తమ పిల్లలకు విద్యాబోధన చేస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నా ఫలితం కానరాకపోవడంతో నిరాశకు లోనవుతున్నారు. పేట్రాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5 వ తరగతి వరకు 45 మంది విద్యార్థులు, బూసుకొండ ప్రాథమిక పాఠశాలలో 35 మంది ఉన్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమై 19 రోజులు గడుస్తున్నా పాఠశాల తెరవకపోడంతో తమ పిల్లలు విద్యకు దూరమైపోతున్నారని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలంటూ బుధవారం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పేట్రాయి పాఠశాల ఆవరణలో నమస్కరిస్తూ అధికార్లను వేడుకుంటున్నారు. బూసుకొండ పాఠశాల మూతపడడంతో విద్యార్థులను ఆర్థికస్థోమత ఉన్న తల్లిదండ్రులు వారి పిల్లలను సీలేరు డీఏవీ పాఠశాలలో, ఇతర పాఠశాలల్లో చేర్పించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులను వేరే ప్రాంతాలకు బదిలీపై పంపించిన అధికారులు ఈ స్థానాల్లో తిరిగి ఉపాధ్యాయులను నియమించకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార్లు స్పందించి వెంటనే తమ పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలని ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పేట్రాయిలో ఉపాధ్యాయుడిని నియమించాలంటూ వేడుకుంటున్న తల్లిదండ్రులు, విద్యార్థులు

'ఆశ్రమా'ల్లో విధిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

» డీఎంహెచ్‌వో విశ్వేశ్వరనాయుడు

ఆస్పత్రిలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విశ్వేశ్వరనాయుడు

జి. మాడుగుల జూలై 2 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలుఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌వో టి. విశ్వేశ్వరనాయుడు స్థానిక వైద్యులకు ఆదేశించారు. స్థానిక పీహెచ్‌సీకీ ఆయన బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, మందులు తదితర రికార్డులను పరిశీలించారు. మలేరియా వ్యాధులు, ఆసుపత్రిలో నెలవారీ ప్రసవాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. వర్షాలతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున్న అప్రమత్తంగా ఉం డాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కిశోర్, యూడీసీ నాగేశ్వరరావు ఇతర సిబ్బంది ఉన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం : పీడీ బాబూనాయక్

లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ బాబు నాయక్

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పీ ఎం జన్‌మన్ పక్కా గృహాల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేయాలని జిల్లా హౌసింగ్‌శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి. బాబు నాయక్ అన్నారు. బుధవా రం మండలంలోని పర్యటించిన ఆయన చిన్నగెడ్డ గ్రామంలో నిర్మాణంలోనున్న గృహాలను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పక్కా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నట్టు చెప్పారు. గృహాల నిర్మాణాలకు నిధుల కొరతలేదన్నారు. చింతపల్లి మండలంలో పీఎం జన్‌మన్ పథకంలో 4,307పక్కా గృహాలు మంజూరయ్యాయన్నారు. బెస్మెంట్ స్థాయిలో 1,440, రూఫ్ స్థాయిలో 1,141, స్లాబ్ స్థాయిలో 117 పునాదులు స్థాయిలో 1,504 గృహాలు ఉన్నాయన్నారు. 205 గృహాల నిర్మాణాలు పూర్తయినట్టు చెప్పారు. గృహాల నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తయి, జియోట్యాగింగ్ చేసిన వెంటనే నగదు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో చింతపల్లి, జీకేవీధి హౌసింగ్ ఏఈలు కె. రమణబాబు, సూరిబాబు, వర్కుఇన్‌స్పెక్టర్ ఎస్.రాజారావు, పి. పడాల్ పాల్గొన్నారు.

హైడ్రోపవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా నిరసన

గెడ్డ వద్ద గిరిజనులతో కలిసి ఆందోళన చేస్తున్న జడ్పీటీసీ

అనంతగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి):మండలంలోని పెదకోట పంచాయతీ రేగుళ్లపాలెం, కొండిబకోట, తముటు ప్రాంతంలోని 1800 మెగా వాట్లతో ఏర్పాటు చేయనున్న హైడ్రో పవర్ ప్రాజెక్టుల అనుమతులను వెంటనే రద్దు చేయాలని జడ్పీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి డీ.వెంకన్న డిమాండ్ చేశారు. ఈమేరకు గిరిజనులతో కలిసి సోమవారం ఆందోళన చేపట్టారు. అనుమతుల జీవో 51 కాపీని రద్దు దహనం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కెబినెట్‌లో అమోదం తెలిపిందని, దీనిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలను వెళ్లగొట్టాలనే ఆలోచనతోనే ప్రాజెక్టులకు అనుమతులు జారీ చేస్తున్నారని మండిపడ్డారు. గుమ్మకోట పం చాయతీ గుజ్జెలి, టోకూరు పంచాయతీ చిట్టంపాడు హైడ్రోపవర్ ప్రాజెక్టులకు సర్వేలకు కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాలు ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదకోట ఎంపీటీసీ సభ్యుడు సిగరం శ్రావణి, సోములు, ఎర్రయ్య, దేముడు, సింహచలం, ఆనంద్, గోవింద్, ఈశ్వరరావు,గిరిజనులు పాల్గొన్నారు.

మంగళపాలెం పాఠశాలకు నూతన భవనానికి చర్యలు

» ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి » 'ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్'

పాకలో నిర్వహిస్తున్న పాఠశాలను పరిశీలిస్తున్న ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి

గూడెంకొత్తవీధి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంగళపాలెం గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక పాఠశాలకు నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఏటీడబ్ల్యూవో బి. జయనాగలక్ష్మి అన్నారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి' 'పాకలో పాఠశాల' శీర్షికన వార్తా కథనం ప్రచురించింది. ఈ కథనానికికలెక్టర్ ఏఎస్ దినేశ్ కుమార్, పాడేరు గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రజిని స్పందించారు. వారి ఆదేశాలపై చింతపల్లి ఏటీడబ్ల్యూవో గ్రామాన్ని సందర్శించి శిథిలావస్థలోనున్న పాఠశాల, విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్న పాకను పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ఈమేరకు ఏటీడబ్ల్యూవో మాట్లాడుతూ నూతన పాఠశాల భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. నూతన భవనం అందుబాటులోకి వచ్చే వరకు స్థానిక అంగన్‌వాడీ కేంద్ర భవనంలో విద్యార్థులు బోధించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో డీడీవో కె. సుమిత్ర, ఉపాధ్యాయుడు పి. గిరిబాబు, పాఠశాల చైర్మన్ జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

మాచ్‌ఖండ్ పరిధిలోని గ్రామాల్లో అంధకారం

లోకల్ ట్రాన్స్‌ఫార్మర్ విభాగంలో మరమ్మత్తులు చేపడుతున్న సిబ్బంది

ముంచంగిపుట్టు, జులై 2 (ఆంధ్రజ్యోతి): మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం పరిధిలో పలు గ్రామాలు మంగళవారం అర్ధరాత్రి నుంచి అంధకారంలో ఉన్నాయి. ప్రాజెక్టులో లోకల్ ట్రాన్స్‌ఫార్మర్‌కు చెందిన కేబుల్ వైర్లు కాలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మాచ్‌ఖండ్, ఒనకడిల్లీ, జోలాపుట్టు క్యాంప్‌లతో పాటు సమీప గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ లేక తాగు నీటి సరఫరా, బీఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్స్ పనిచేయలేదు. ఆయా గ్రామాల గిరిజనులు, ప్రాజెక్టు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది బుధవారం ఉదయం నుంచి ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తుపనులు చేపట్టి సాయంత్రం నాటికి విద్యుత్ పునరుద్ధరించారు.

పట్టు తప్పితే ప్రమాదమే..

ఒకరినొకరు పట్టుకుని వాగు దాటుతున్న ఎర్రాపల్లి ఆదివాసీలు

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎర్నాపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో వాగు దాటి వెళ్లేందుకు ఆదివాసీలు అవస్థలు పడుతున్నారు. బుధవారం గొందిపాకలు పంచాయతీ ఎర్రాపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీలు చింతపల్లి వారపు సంతకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో వాగు ఉధృతి పెరిగింది. దీంతో ఆదివాసీ మహిళలు ఒకరిచేయి ఒకరు పట్టుకుని అతికష్టంపై వాగుదాటి ఇళ్లకు వెళ్లారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎర్నాపల్లి వాగు వద్ద వంతెన నిర్మించాలని ప్రాంతీయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు గుణాత్మక విద్య అందుతుందని స్థానిక తహసీల్దార్ టి. రామకృష్ణ అన్నారు. బుధవారం చింతపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు విద్యా ప్రగతిని పరిశీలించారు. విద్యార్థులు తెలుగు, ఆంగ్ల, గణితంలో తహసీల్దార్ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చారు. తెలుగులో గేయాలు ఆలపించారు. వీరి విద్యా ప్రగతిపై తహసీల్దార్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంతోపాటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యూ ఏ నరసింహారావు పాల్గొన్నారు.

రోడ్డు బురదమయం .. రాకపోకలకు అవస్థలు

అనంతగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గత ఐదురోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని మట్టిరోడ్లన్నీ బుదమయంగా మారడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెదబిడ్డ పంచాయతీ చిమిటి గ్రామం నుంచి డముకు సంతకు నిత్యావసర సరుకులు కొనుగోలుకు గిరిజనులు ఆటోలో బయలుదేరారు. అయితే మార్గమధ్యలో ఆటోబురదలో కూరుకుపోయింది. దీనిని తొసుకుంటూ బయటకు తీశారు. తమ గ్రామానికి బీటీ రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

ప్రకృతి సోయగం

అనంతగిరి వ్యూపాయింట్ వద్ద గిరులపై మేఘాలు

అనంతగిరి, జులై 2 (ఆంధ్రజ్యోతి): అనంతగిరి ప్రాంతంలో ప్రకృతి సోయగాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వర్షం పడి తగ్గిన వెంటనే ఎత్తైన గిరులపై పొగమంచు అద్భుతంగా కనిపిస్తోంది. బుధవారం అనంతగిరి సమీపంలో వ్యూపాయింట్ సమీపంలో, ఘాట్ మార్గంలో ఎత్తైన పచ్చని గిరులపై మంచుతెరలు ఆకట్టుకున్నాయి. ఈ దృశ్యాలను 'ఆంధ్రజ్యోతి' కెమెరాలో బంధించింది.

ఆధార్ కార్డులు తప్పనిసరి

మాట్లాడుతున్న సీడీపీవో రాణి

డుంబ్రిగుడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆధార్ కార్డులు లేనివారంతా తక్షణమే నమోదు చేయించుకోవాలని ఐసీడీఎస్ పీవో రాణి అన్నారు. ఆమె బుధవారం మా ట్లాడుతూ, డుంబ్రిగుడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు వారి పరిధిలోని లబ్ధిదారులందరికీ ఎఫ్‌ఆర్ఎస్ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించాలన్నారు. లేకుంటే ఆగస్టు నెల నుంచి అంగన్‌వాడీ కేంద్రానికి సరిపడా సరుకులు రావన్నారు. ప్రతీ గర్భిణీ, బాలింతలు మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలంతా వారి తల్లిదండ్రుల మొబైల్ నంబర్‌కు ఆధార్ కు అనుసంధారం చేయించుకోవాలన్నారు.

గుడ్ టచ్..బ్యాడ్ టచ్‌పై అవగాహన ఉండాలి: ఎస్ఐ

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసరావు

అనంతగిరి, జులై 2 (ఆంధ్రజ్యోతి): గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ డి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బింపోల్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో బుధవా రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థినిలు చిన్నప్పటి నుంచే మానసికంగా ధైర్యంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐలు నాగమణి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

చింతపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పాడేరు డివిజన్ పరిధిలో పలు మండలాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. సీహెచ్ పాత్రుడు ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు-జి.మాడుగుల, చింతపల్లి మండలం అన్నవరం, కొయ్యూరు మండలంలోని శరభన్న పాలెం ఫీడర్ మరమ్మతులు చేపడుతున్నామన్నారు. ఈమేరకు జి.మాడుగుల మండలంలోని అన్ని గ్రామాలతోపాటూ చింతపల్లి మండలంలోని అన్నవరం, జర్రెల, వంతల, లోతుగెడ్డ, బలపం, కొయ్యూరు మండలంలోని శరభన్నపాలెం, నడిమిపాలెం, పి.మాకవరం, వెగలపాలెం, కినపర్తి గ్రామాలకు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు చెప్పారు.

కౌలు రైతుల గుర్తింపు కార్డులకు దరఖాస్తులు చేసుకోండి

కొయ్యూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కౌలు రైతుల గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారిణి ప్రియాంక తెలిపారు. సంబంధి వీఆర్‌వోను సంప్రదించాలని సూచించారు. ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలు రైతులకు వర్తిస్తాయని ఏవో తెలిపారు.

జీఎస్‌టీ వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలి: కలెక్టర్

పాడేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంలో వస్తు సేవల పన్నుల(జీఎస్‌టీ) వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ అన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై.కిరణ్‌కుమార్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు, పంచాయతీరాజ్, పర్యాటకం, వాణిజ్య పన్నుల శాఖల సమన్వయంతో జీఎస్‌టీ లక్ష్యాన్ని చేరేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జీఎస్‌టీ వసూళ్లకు సంబంధించి పక్కాగా వివరాలను సేకరించాలని, అవసరమైన తనిఖీలు చేపట్టి లక్ష్యం చేరేందుకు కృషి చేయాలన్నారు. జీఎస్‌టీకి బయట ఉన్న సంస్థలు, ఇతర వాటిని గుర్తించి జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. పాత బకాయిల వసూళ్లు, కొత్తవాటిని గుర్తించడంతోపాటు బకాయిదారుల ఆస్తుల గుర్తింపులోనూ జీఎస్‌టీ అధికారులకు ఇతర శాఖల అధికారులు సహకరించాలన్నారు. జిల్లా కేంద్రం పాడేరులో పూర్తి స్థాయి జీఎస్‌టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో జీఎస్‌టీ వసూళ్లు, తదితర అంశాలను వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ వై.కిరణ్‌కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు, రంపచోడవరం సబ్‌కలెక్టర్లు శౌర్యమన్‌పటేల్, కల్పశ్రీ, వాణిజ్య పనుల శాఖ డిప్యూటీ కమిషనర్ అపర్ణ, అసిస్టెంట్ కమిషనర్ రమేశ్‌కుమార్‌రెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ రమేశ్‌కుమార్, డ్వామా పీడీ విద్యాసాగరరావు, రోడ్లు, భవనాల శాఖ ఈఈ బాలసుందరబాబు, గిరిజన సంక్షేమశాఖ ఈఈ కె.వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి జి.దాసు, ఎల్‌డీఎం మాతునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేశ్‌కుమార్

కూటమి పాలనతోనే పేదలకు మేలు

» టీడీపీ నేత, ఏపీ టూరిజం డైరెక్టర్ రమేశ్‌నాయుడు

పాడేరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి పాలనలోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకటరమేశ్‌నాయుడు అన్నారు. మండలంలో మలకపొలం, లోచలిపుట్టు గ్రామంలో బుధవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలకు మేలు చేయడంలో కూటమి ప్రభుత్వానికి మరేవీ సాటిరావని అన్నారు. మాజీ మంత్రి మణికుమారి మాట్లాడతూ.... వైసీపీ పాలనలో గిరిజన ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని, కూటమి ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధకనబరుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ. తెలుగు యువత నేత కేవీ సురేశ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు వర్తన లింగమ్మ, సీనియర్ నేత శోభా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధి పెద్దపీట

మలకపాలంలో కరపత్రాలు అందిస్తున్న రమేశ్‌నాయుడు, మాజీ మంత్రి మణికుమారి, తదితరులు

గూడెంకొత్తవీధి: గిరిజన గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీటవేసినట్టు జీకేవీధి పార్టీ పరిశీలకుడు తుడుము సుబ్బారావు అన్నారు. బుధవారం మండలంలోని లక్కవరపుపేటలో సుపరిపాలనలో భాగంగా తొలి అడుగు కార్యక్రమాన్ని పార్టీ మండలాధ్యక్షుడు ముక్కలి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పసుపులేటి నాగమణి, రామకృష్ణ, కొర్ర బలరామ్, నూకరాజు, కృష్ణమూర్తి, గిరిబాబు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రం: ఎమ్మెల్సీ

పదవీ విరమణ పొందిన బంటు సత్యారావు, దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్ తెలుగు పండిట్ బంటు సత్యారావు పదవీ విరమణ సందర్భంగా బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో 38 ఏళ్లు కొనసాగిన సత్యారావు ఎటువంటి రిమార్కు లేకుండా పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. అంతగా సేవలు అందించినందునే ఆయన పదవీ విరమణ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో అభిమానులు రావడం అభినందనీయమన్నారు. అనంతరం అభిమానులు సత్యారావు దంపతులను సన్మానించారు. .ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ గంజి మోదునాయుడు, మాడుగుల ఎంపీపీ తాళపురెడ్డి రాజారామ్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గల్ల రాజేశ్వరావు, న్యాయవాది పాతాళ సత్యనారాయణ, పీఆర్టీయూ అధ్యక్షులు డీజీనాథ్, ఎంఈవో బ్రహ్మాజీ, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లకు 62 మంది ఎంపిక

చోడవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక జవహర్ క్లబ్ ఆధ్వ ర్యంలో బుధవారం క్లబ్ ఆవరణలో నిర్వహించిన నేత్ర వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. క్లబ్ అధ్యక్షుడు పోతల ప్రకాశరావు సారధ్యంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 164 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. వీరిలో 62 మందిని ఉచితంగా కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శిబిరానికి హాజరైన వారికి అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి నాగేశ్వరరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ రహదారిపై వినూత్న నిరసన

కొత్తకోట వద్ద గుంతల్లో మొక్కలు నాటి నిరసన తెలుపుతున్న దృశ్యం

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీఎన్ రోడ్డు అభివృద్ధి చేయాలని కోరుతూ కొత్తకోట వద్ద గుంతల్లో చేరిన నీటిలో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు మాట్లాడుతూ, ఈ రోడ్డు అధ్వానంగా మారి వాహనాల రాక పోకలకు గండంగా మారిందన్నారు. చోడవరం మండలం వెంకన్న పాలెం నుంచి రోలుగుంట మండలం వెలంకాయలపాలెం వరకూ చెరువులను తలపించే గోతుల మయంతో ఉందన్నారు. గోతుల్లో వాహనాలు కూరుకు పోయి ప్రయాణికులు కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. కనీసం గోతులైనా పూడ్చితే కాస్త బాగుండేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కిల్లో పొట్టి దొర, పి.రమణాజీ, సీపీఐ నేత జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

కోనాంలో పారిశుధ్య పనులు

చీడికాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కోనాంలో పారిశుధ్య పనులు చేపడుతున్నట్టు పంచాయతీ కార్యదర్శి ఎస్.సింహాచలంనాయుడు అన్నారు. బుధవారం మాజీ సర్పంచ్ అప్పలనాయుడుతో కలిసి అన్ని వీధులను పరిశీలించి ఎక్స్కవేటర్ సహాయంతో షిల్ట్‌ని తొలగించారు. పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని గ్రామస్థులను కోరారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు: మాజీ మంత్రి అమర్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కష్ట కాలంలో పార్టీకి వెన్నంటి ఉన్న కార్యకర్తలను గుర్తుంచుకుంటామని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, చోడవరం నియోజక వర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. గర్నికంలోని ఓఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి విస్తృత సమావేశం బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు ముక్కామహాలక్ష్మినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాల్గొని అమర్‌నాథ్ మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థ, గ్రామ సచివాలయాల ఏర్పాటుతో కార్యకర్తలకు గుర్తింపులేకుండా పోయిందన్నారు. దీని వల్లే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చవిచూశామని ఆయన అన్నారు. ఇకపై పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు పెద్ద పీట వేస్తామన్నారు. అధికార పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, వైసీపీ కన్వీనర్ కంచిపాటి జగన్నాధరావు, ఏరువాక సత్యారావు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఆసరి వాసు గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌డీటీగా రవిబాబు

దేవరాపల్లి, జూలై2 (ఆంధ్రజ్యోతి) మండల సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్‌గా ఏ.రవిబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. విశాఖ పట్నం కలెక్టరేట్‌లో పని చేసిన ఆయన ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ప్రజలకు సక్రమంగా సేవలు అందించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

రెవెన్యూ పనుల్లో జాప్యం లేకుండా చూడాలి

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని స్థానిక తహశీల్దార్ అంబేడ్కర్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు ఈకేవైసీ కాని రేషన్ లబ్ధిదారులకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మ్యూటేషన్లు పై అనుసరించాల్సిన విధానంపై సూచనలు తెలిపారు. వీఆర్వోలు నీటి తీరువ వసూలును వేగవంతం చేయాలన్నారు. ప్రజా వేదికల్లో వచ్చి ఫిర్యాదులకు సత్వరం పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీటి అప్పలనాయుడు పాల్గొన్నారు.

వైద్య నిపుణుడికి సత్కారం

దేవరాపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైద్య రంగంలో విశేష కృషి చేసి అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందిన కాశీపురానికి చెందిన న్యూరో ఫిజీషియన్ బొడ్డు దేముడుబాబుకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానించారు. డాక్టర్సడే సందర్భంగా దేముడుబాబు అమెరికాలో బెస్ట్ డాక్టర్స్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సత్కరించారు.

'విత్తనాలు లభించక రైతులు ఇబ్బంది'

కె.కోటపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైతులకు వరి విత్తనాలు లభ్యం కాక రైతులు అధిక ధరలకు ప్రైవేటు వ్యాపారులను కొనుగోలు చేయాల్సి వస్తోందని సీపీఐ నాయకుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వేచలపు కాసు బాబు ఆరోపించారు. ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా అరకొరగా విత్తనాలు పంపిణీ చేశారన్నారు. అవసరమైన విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో దొరకడం లేదన్నారు.

రేవళ్లలో అభివృద్ధి పనుల కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు

మాడుగులలో ఇంటింటికి వెళ్లి పథకాలు వివరిస్తున్న నాయకులు

ఏడాది పాలనలో హామీలు అమలు

▸▸ 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే రాజు

చోడవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ తమది తమది చేతల ప్రభుత్వంగా నిరూపించుకుంటుందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తెలిపారు. మండలంలోని రేవళ్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానికులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గూనూరు మల్లునాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, జనసేన నాయకులు సిరిపురపు రమేష్, జెడ్పీటీ సీ మాజీ సభ్యుడు మత్స్యరాజు, దేవరపల్లి వెంకట అప్పారావు, సకురు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే బండారు

కె.కోటపాడు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని లంకవానిపాలెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సందర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, అన్న క్యాంటీన్లు తదితర కార్యక్రమాల ద్వారా అనేక మందికి మేలు చేసినట్టు వివరించారు. ఈ మేరకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ పీవీజీ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి ఏసుబాబు, టీడీపీ మండల అధ్యక్షులు రొంగలి మహేశ్, నాయకులు జూరెడ్డి రాము, సబ్బవరపు రామునాయుడు, దాడి ఎరుకునాయుడు, పూడి నారాయణమూర్తి, కన్నూరు సూర్యనారాయణ, బొడ్డు అక్కునాయుడు, వెలగల పైడిమ నాయుడు, ఆవుగడ్డ సోంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

చీడికాడలో...

చీడికాడ: మండల కేంద్రలో తొలిఅడుగు కార్యక్రమం ప్రారం భమైంది. ఈ సందర్భంగా బుధవారం టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డు వరహామూర్తి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ పోతల రమణమ్మ, యర్రా అప్పారావు, నడుపూరి ముత్యాలు, భూసాల దేముడునాయుడు తదితరులు ఇంటింటికీ వెళ్లి పథకాల వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మాడుగులలో...

మాడుగుల: ఎన్నికల్లో ఇచ్చిన హమీలను అమలు చేస్తూ మఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పాలన అందిస్తతన్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగును కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల రమేశ్, బూత్ ఇన్‌చార్జిలు లెక్కల కాశీబాబు, పుప్పాల లక్ష్మీ నారాయణ, మల్లికార్జునుడు, రమేశ్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి వెళ్లి పథకాలు వివరించాలి: రాజేశ్

సుపరిపాలనకు తొలి అడుగు పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాజేశ్, నాయకులు

నర్సీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ పిలుపునిచ్చారు. బుధవారం లియో గ్రాండ్ ఫంక్షన్ హాలులో నియోజవర్గం స్థాయిలో బూత్ కన్వీనర్లు, మండల నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలోనే పింఛను సొమ్ము పెంపు, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, తల్లికి వందనం, దీపం పథకంలో ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, బీటీ రోడ్లు మరమ్మతులు చేపట్టిందన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సాగునీటి ప్రాజెక్టులు, పాఠశాలలు, సీసీ రోడ్లు, శ్మశాన వాటికల అభివృద్ధి, సీసీ రోడ్లు వంటి మౌలిక సదుపాయాలకు రూ.118 కోట్లుతో ఖర్చు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'కు శ్రీకారం

ప్రభుత్వ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేస్తున్న చింతకాయల పద్మావతి

నర్సీపట్నం: పురపాలక సంఘం పరిధిలోని 26వ వార్డులో కౌన్సిలర్లు చింతకాయల పద్మావతి, రాజేశ్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో నిర్వహిస్తున్న సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలులో భాగంగా తల్లికి వందనం పథకంలో ఇంట్లో చదువుకున్న పిల్లలందరికీ డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలు పట్టాలు ఎక్కబోతున్నాయని తెలిపారు. మునిసిపాలిటీలో రూ.21 కోట్లుతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.

ఇలా ఉంటే ప్రయాణాలు ఎలా సాగుతాయి?

▸▸ బీఎన్ రోడ్డు అభివృద్ధి పనుల్లో జాప్యంపై ఎమ్మెల్యే రాజు అసంతృప్తి

మేడివాడ వద్ద గోతుల్లో దిగి అధికారులకు చూపుతున్న ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్న బీఎన్ రోడ్డు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయకపోవడంపై ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు.. కాంట్రాక్టర్, ఆర్అండ్‌బీ అధికారుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్అండ్‌బీ సూపర్‌డెంట్ ఇంజనీర్ సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యాసాగర్‌లతో కలిసి ఎమ్మెల్యే రాజు బుధవారం చోడవరం నుంచి రోలుగుంట వరకు ఈ రోడ్డును పరిశీలించారు. గోతులను చూపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మరింత అధ్వానంగా మారి ప్రమాదాలు చోటు చేసుకోవడంతోపాటు వాహనదారులు ఇబ్బందులు పాలవుతున్నట్టు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌తో పాటు అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వం, తాము ప్రజలు నుంచి మాటపడాల్సి వస్తోందన్నారు. ఇకనైనా రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. సాంకేతిక పరమైన ఇబ్బందులుంటే కనీసం యుద్ధ ప్రాతి పదికన రాకపోకలకు ఇబ్బందిలేకుండా మరమ్మతులు పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు ఆయన ఆదేశించారు. మేడివాడ వద్ద మోకాళ్ల లోతు ఉన్న గోతులను ఎమ్మెల్యే రాజు దిగి అధికారులకు చూపారు. ఇలా ఉంటే రాకపోకలు సాగించాలని ఆయన అధికారులను ప్రశ్నించారు. ప్రజల్లో తిరుగు బాటు రాక ముందే ఈ రహదారి గుంతల రహితంగా తీర్చి దిద్దాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, టీడీపీ నాయకులు వజ్రపు శివ, వై.శేషుబాబు, గొర్లె సాంబ శివ, బంటుశ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై వరి విత్తనాల పంపిణీ

రోలుగుంట. జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కె.నాయుడు పాలెంలో రైతులకు ప్రభుత్వం రాయితీపై సరఫరా చేసిన వరి విత్తనాలను టీడీపీ మండల అధ్యక్షు లు గుములూరు చంద్రమౌళి ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో వరి నాట్లు వేసుకోవడానికి వీలుగా ముందుగానే విత్తనాలను ఆర్ఎస్‌కేల ద్వారానే నేరుగా పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుములూరు సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో...

బుచ్చెయ్యపేట: మండలంలో దిబ్బిడి గ్రామంలో విత్తనాలు రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సిబ్బంది, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దేవర అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగ అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అద్దూరి శ్రీను, డి.బుల్లినాయుడు, టి.వెంకటరమణ, అద్దిపల్లి గోవింద్, పంచాయతీ కార్యదర్శి రాము పాల్గొన్నారు.

భూములు ఆన్‌లైన్ చేయాలని ధర్నా

తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న రైతులు

మాకవరపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భూములను ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేస్తూ జంగాలపల్లి రైతులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంగాలపల్లి గ్రామానికి చెందిన సుమారు 200 మంది రైతులకు జి.కోడూరు రెవెన్యూలో 550 ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమికి పూర్వ పట్టాదారు పాస్ పుస్తకాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ చేయాలని పదేళ్లుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నా అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమి వెబ్‌ల్యాండ్‌లో లేదని అధికారులు చెబుతున్నారని, సుమారు 550 ఎకరాల భూమిని వెబ్‌ల్యాండ్‌లో ఎందుకు తీసివేశారో అర్థం కావడం లేదని వాపోయారు. భూములు అన్‌లైన్ కాకపోవడంతో బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు కోల్పయామన్నారు. అనంతరం డీటీకి వినితిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సుమారు 70 మంది రైతులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు అజయ్‌శర్మ

నర్సీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ పూర్వపు అధ్యక్షుడు ఎ.అజయ్ శర్మ పిలుపునిచ్చారు. స్థానిక నవనిర్మాణ సమితిలో కె.ప్రసన్న అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కనీస వేతనాలు అమలు కాకపోవడంతో నిరుద్యోగ సమస్య పెరిగిపోయి కార్మికులు, ప్రజల జీవన ప్రమాణాలు దిగజారి పోతున్నాయన్నారు. ఉద్యోగ భద్రత కల్పించకుండా ఔట్‌సోర్సింగ్ పేరుతో కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని వాపోయారు. ఈ క్రమంలో కార్మికులు ఐక్యంగా పోరాడాలని, ఈ నెల 9న నిర్వహించే సమ్మెకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు, అడిగర్ల రాజు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల పనులు ప్రారంభించకపోతే ఉద్యమిస్తాం

మాకవరపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మాకవరపాలెంలో మెడికల్ కళాశాల పనులు ప్రారంభించికపోతే ఉద్యమం తప్పదని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రదాన కార్యదర్శి ఎ.అజయ్ శర్మ పేర్కొన్నారు. బోయినపాలెంలో నిర్మాణం చేపట్టి వదిలేసిన మెడికల్ కాలేజీ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతీ జిల్లాలో మెడికల్ కాలేజీఅ నిర్మాణాలు చేపట్టిందని, ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లాలోని మాకవరపాలెంమండలంలో కూడా నిర్మించిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులను ఆగిపోయాయన్నారు. ఈ పనులను పూర్తిచేసి ప్రభుత్వ ఆధీనంలో కళాశాలను నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారిగా సుధాకర్

నర్సీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారిగా బి.సుధాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏవోగా పని చేసిన సూర్యనారాయణ ఏప్రిల్‌లో ఉద్యోగ విరమణ చేశారు. రెండు నెలలుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. అనకాపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న సుధాకర్‌ను ఇక్కడి సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోగా నియమించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి అభినందనలు

మాధవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

చోడవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నియమితులైన పీవీఎస్ మాధవ్‌కు మండలానికి చెందిన నాయకులు అభినందనలు తెలిపారు. గవరవరానికి చెందిన బీజేపీ యు వమోర్చా నాయకులు నక్కా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు మాధవ్‌ను కలిసి శుభాకాంక్షలు అందచేశారు. ఆయన నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం ఆశాభావం వ్యక్తంచేశారు. తామంతా ఆయన అడుగుడజాడల్లో పార్టీ పురోగతికి పాటుపడతామని ఈ సందర్భంగా మాధవ్‌కు నేతలు హామీ ఇచ్చారు.

వంతెనల వద్ద గోతుల పూడ్చివేత

పోలీసుల ఆధ్వర్యంలో వడ్డాది వంతెన వద్ద మరమ్మతులు

బుచ్చెయ్యపేట జూలై 2 (ఆంధ్ర జ్యోతి): మండలంలో వడ్డాది గ్రామంలో పాత వంతెన, తాచేరు వంతెన పైన గుంతలను బుధవారం స్థానిక పంచాయతీ సహకారంతో పూడ్చి వేత పనులు చేపట్టారు. వడ్డాది కూలిన వంతెనపై చిన్న వాహనాలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతి ఇచ్చారు. ఈ వంతెన పైకి నీరు చేరింది. వాహన చోదకుల కష్టాలు వర్ణనాతీతం. దీంతో స్పందించి నఎస్ఐ శ్రీనివాసరావు పంచాయతీ వారితో మాట్లాడి గుంతలను పూడ్పిస్తున్నారు. రెండు వంతెనల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పోలీసు సిబ్బంది తో అవగాహన కల్పి స్తున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

చీడికాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో అప్పలరాజుపురం పీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలవరకు విద్యుత్ సరఫరా నిలుపుచేస్తామని ట్రాన్స్‌కో ఏఈ నమ్మి వెంకటరావు తెలిపారు. ఖండివరం, కోనాం, మంచాల, శిరిజాం, ఎల్‌బి.పట్నం, వీరభద్రునిపేట, బి.సింగవరం పంచాయతీల్లో వినియోగదారులు సహకరించాలని కోరారు.

దేవరాపల్లిలో..

దేవరాపల్లి: చీడికాడ నుంచి దేవరాపల్లికి వెళ్లే విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో ఈనెల 4న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈఈ కర్రి.శంకరరావుతెలిపారు. వేచలం, బి.కింతాడ తదితర గ్రామాల వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

కూలిన పాఠశాల ప్రహరీ గోడ

కూలిన దేవరాపల్లి హైస్కూల్ ప్రహరీ గోడ

దేవరాపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ మంగళవారం అర్ధరాత్రి కూలి పోయింది. వర్షాలకు తోడు బాలికల వసతి గృహం భవన నిర్మాణ పనుల్లో మట్టిని గోడపై వేయడంతో కూలిపోయింది. రాత్రి వేళ ఈ సంఘటన జరగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గోడ పునర్నిర్మాణ పనులు చేపట్టాలని విద్యార్థులు తల్లితండ్రులు కోరారు.

కొత్తకోటలో నేత్ర వైద్య శిబిరం

రావికమతం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తకోటలో బుధవారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పతివాడ ధనుంజయ ఆధ్వర్యంలో విజయనగరానికి చెందిన శ్రీవెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులు పావని, కావ్య పాల్గొని 30 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 15 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి విజయనగరం ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారికి అవసరమైన మందులను పంపిణీ చేశామని ఈ క్యాంపు కో ఆర్డినేటర్ మజ్జి సత్యనారాయణ తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం రేపు

రోలుగుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం ఈ నెల 4న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగేశ్వరరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయొద్దు

నర్సీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయవద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 5న విద్యుత్ కార్యాలయల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు. స్మార్ట్ మీటర్లపై కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలు, వ్యవసాయ రంగం, చిన్న పరిశ్రమలపై అధిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంతో పాటు నర్సీపట్నం డివిజన్ కేంద్రంలో విద్యుత్ కార్యాలయాల వద్ద ఈ నెల 5న నిర్వహించే ధర్నా కార్యక్రమానికి అందరూ తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాలేపల్లి వెంకటరమణ, గురుబాబు పాల్గొన్నారు.

కౌలు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

గొలుగొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కౌలు రైతుల గుర్తింపు కార్డులు మంజూరు కోసం వీఆర్‌వోలకు దరఖాస్తులు అందించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మండలంలోని అర్హులైన రైతులు కౌలు రైతుల గుర్తింపు కార్డుల మంజూరుకు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దీనిపై పూర్తి వివరాల కోసం మండల రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

శిథిలావస్థలో జడ్పీ అతిథి గృహం

అచ్యుతాపురంలో నిరుపయోగంగా అతిథి గృహం

నిర్వహణ లోపంతోనే నిరుపయోగం

- మరమ్మతులకు మోక్షం లభించని ప్రతిపాదనలు
- ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అధికారులకు విడిది సమస్య

అచ్యుతాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల కాంప్లెక్స్‌లో జడ్పీ అతిథి గృహం నిర్వహణ లోపంతో శిథిలావస్థకు చేరుకునే స్థితికి చేరింది. ఈ అతిథి గృహాన్ని నిర్మించి కేవలం తొమ్మిదేళ్లయినా, దీనిని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టించులేదు. దీంతో శిథిలావస్థకు చేరింది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురంలో పదేళ్ల క్రితం ఇక్కడ అధికారులుండేందుకు ఎటువంటి సౌకర్యాలు లేవు. దీంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం మండల కాంప్లెక్స్‌లో ఎంపీడీఓ కార్యాలయం పక్కన జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌ని అన్ని సౌకర్యాలతో నిర్మించారు. దీని నిర్వహణ బాధ్యతను ఎంపీడీఓకి ఇచ్చారు. దీనిని 2016 మార్చి 2 వతేదీన ప్రారంభించారు. అప్పటికి అచ్యుతాపురంలో ఎటువంటి లాడ్జీలు లేవు. దీంతో ఏ అధికారి వచ్చినా ఈ గెస్ట్‌హౌస్‌లోనే బస చేసేవారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో దీనిని పట్టించుకున్న దాఖలాలులేవు. దీనికి తోడు అచ్యుతాపురం క్రమేపీ ఎంతగానో అభివృద్ధి చెందింది. భారీ స్థాయిలో హోటళ్లు, లాడ్జీలు వెలిశాయి. వీటి వల్ల జడ్పీ గెస్ట్‌హౌస్ ఉందన్న విషయమే అధికారులు మరచిపోయారు.

హాల్‌లో పెచ్చులూడిన సీలింగ్

గదిలో ఊడిపోయి సీలింగ్

పెచ్చులూడి పడిపోయిన శ్లాబ్

ఫలితంగా ఈ భవనం శ్లాబ్ పెచ్చులూడి పడిపోతున్నాయి. దీంతో వర్షం నీరు కిందికి దిగిపోయి గదులకు వేసిన సీలింగ్ తడిసి జారిపోతున్నాయి. శ్లాబ్ పెచ్చులూడి పడడంతో సీలింగ్ ఫ్యాన్లు విరిగిపోయాయి. వెలుపల నుంచి చూస్తే ఈ భవనం అందంగా, హుందాగా కనిపిస్తుంది. గెస్ట్‌హౌస్ ప్రధాన ద్వారం తీసి లోనికి వెళ్తేనే లోపాలు కనిపిస్తాయి. లోపల నుంచి వస్తున్న దుర్వాసనకు వాంతులు వచ్చే పరిస్థితి ఉంటోంది. ఈ భవనం మరమ్మతులకు రూ.10 లక్షలు అవసరమని ఎంపీడీఓ గతంలో ప్రతిపాదనలు పంపించినా, జడ్పీ అధికారులనుంచి స్పందన కరువైంది. ఇకనైనా ఉన్నతాధికారులు గెస్ట్ హౌస్ పునర్నిర్మాణానికి చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

నూకాంబిక దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా సుధారాణి

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూకాంబిక అమ్మవారు దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా కేఎల్ సుధారాణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె జిల్లా సహాయ కమిషనర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. నూకాంబిక ఆలయ ఈవో వెంపలి రాంబాబు పదవీ విరమణ చేయడంతో ఆలయ ఇన్‌చార్జి ఈవోగా సుధారాణికి దేవదాయ శాఖ అధికారులు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మాజీ సభ్యులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సుధారాణి

పూడిమడక మత్స్యకారులకు భారీగా సూర చేపలు లభ్యం

అచ్యుతాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పూడిమడక మత్స్యకారుల వలలకు బుధవారం భారీగా సూర చేపలు (టూనా ఫిష్) చిక్కాయి. సోమవారం రాత్రి నుంచి సముద్రం చేపల వేటకు అనుకూలంగా లేదు. అయినా మంగళవారం కొందరు మత్స్యకారులు ధైర్యంతో చేపల వేటకు వెళ్లి ఖరీదైన కొమ్ముకోనెం చేపలు తెచ్చారు. దీంతో పూడిమడకలో కడపాలెం, కొండపాలెం, పెద్దూరు, జాలారిపేటకు చెందిన మత్స్యకారులు బుధవారం ఉదయం చేపల వేటకు వెళ్లారు. వేటకు వెళ్లిన ప్రతీ మత్స్యకారుని వలలో సూర చేపలు పడ్డాయి. బుధవారం సాయంత్రం వరకు తెప్పలు తీరానికి చేరుతునే ఉన్నాయి. అన్ని తెప్పల్లోను భారీగా టూనా ఫిష్‌లు ఉన్నాయి. చేప సైజుని బట్టి కేజీ రూ. 230 చొప్పున వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు.

పూడిమడక తీరంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న టూనా ఫిష్

పేకాట స్థావరాలపై దాడులు

- 8 బైక్‌లు, 5,100 నగదు స్వాధీనం

నాతవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పి.జగ్గంపేట, గునుపూడి దగ్గరల్లో పేకాట స్థావరాలపై బుధవారం సాయంత్రం దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ సీహెచ్ భీమరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎనిమిది బైక్‌లు, రూ.5,100 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

ANDHRA JYOTHI CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PANASA SRIRAMYA (Old Name), W/o. Boddapati Nageswara Rao, resident of 6-129/2, Kottapeta St., Thummapala, Anakapalli. Change my name from PANASA SRIRAMYA (Old Name) to BODDAPATI RAMYA (New Name). Henceforth I am being called as BODDAPATI RAMYA (New Name) W/o. Boddapati Nageswara Rao, for all purposes.

AJV_ 241691

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జి కోన తాతారావు

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : బ్యాంకుల ద్వారా తీసుకునే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జి కోన తాతారావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ సహకార సంస్థల సంవత్సరంగా ప్రకటించిన సందర్భంగా స్థానిక మండల పరిషత్‌లో డీసీసీబీ అనకాపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డ్వాక్రా సంఘాలకు, రైతులకు రూ. రెండు కోట్ల 50 లక్షల 40వేలు రుణాలను పంపిణీ ఆయన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సహకార బ్యాంకు ద్వారా ఏ వాణిజ్య బ్యాంకు ఇంతవరకు ఇవ్వని విధంగా ఒక్కో ఎకరానికి రూ.ఐదు లక్షలు రుణం అందిస్తున్నామన్నారు. డ్వాక్రా గ్రూపులకు ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా తక్కువ వడ్డీతో రూ.20లక్షల వరకు రుణాలు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా విద్య, వాహన, హౌసింగ్ వంటి లోన్లు కూడా ఇస్తామన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, డీసీసీబీ సీఈవో డీవీఎస్ వర్మ, నాబార్డు డీడీఎం సమత్‌కుమార్, అనకాపల్లి బ్రాంచ్ మేనేజర్ రజని తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు రుణాలందిస్తున్న తాతారావు

రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక బైక్‌లు

- జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా
- 16 ద్విచక్ర వాహనాలను ప్రారంభించిన ఎస్పీ

అనకాపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక మోటారు సైకిళ్లను వినియోగిస్తామని జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా అన్నారు. బుధవారం జిల్లాకు కొత్తగా వచ్చిన 16 మోటారు సైకిళ్లను అనకాపల్లి టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాకు వచ్చిన వాటిలో 15 టీవీఎస్ అపాచీ, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ ఉన్నాయన్నారు. ప్రతీ మోటారు సైకిల్‌కు సైరన్, బ్లింకర్లు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, క్రౌడ్ కంట్రోల్ టెక్నాలజీని ఏర్పాటు చేశారన్నారు. ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడే ప్రాంతాలు, రోడ్డు ప్రమాదాలు జరిగే సంఘటనలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వీటిని ఉపయోగించి తక్షణమే చేరుకునే అవకాశం లభిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, డీఎస్పీలు ఎం.శ్రావణి, ఈ. శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు వెంకటనారాయణ, బాల సూర్యారావు, టీవీ విజయ్‌కుమార్, సంజీవరావు, ఎస్ఐలు రవికుమార్, శేఖరం, సత్యనారాయణ, అర్జునరావు, ఆర్ఎస్ఐ ఆదినారాయణ పాల్గొన్నారు.

వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ తుహిన్‌సిన్హా

బీచ్‌రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సు

త్వరలో పర్యాటకులకు అందుబాటులోకి

పరిశీలించిన పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పర్యాటకులు సముద్ర సోయగాలతో పాటు ప్రకృతి అందాలను వీక్షించేందుకు వీలుగా బీచ్‌రోడ్డులో నడపనున్న ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సు బుధవారం సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరం సమీపంలో ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్‌కు చేరుకుంది. దీనిని పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ పరిశీలించారు. బస్సు పనితీరుపై ఆరా తీశారు. మొత్తం ఎన్ని సీట్లు ఉన్నాయి. ఎక్కడి నుంచి ఎక్కడివరకు నడపనున్నారని ప్రశ్నించగా మొత్తం 62 సీట్లు ఉన్నాయని, తొట్లకొండ నుంచి ఆర్కే బీచ్ వరకూ బీచ్‌రోడ్డులో బస్సును నడిపేందుకు నిర్ణయించామని అధికారులు వివరించారు. తొలివిడత ఒక బస్సు వచ్చిందని, త్వరలో మరో రెండు బస్సులు చేరుకుంటాయన్నారు. ఈ సందర్భంగా బీచ్‌రోడ్డులోని మ్యూజియాలు, సందర్శనీయ ప్రాంతాలను కలుపుతూ పరిమిత టికెట్ ధర నిర్ణయించి పర్యాటకులకు ప్యాకేజీగా అందించాలని సీఎస్ వారికి సూచించారు. ఆయన వెంట జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ జీవీవీ జగదీశ్, ఆర్డీవో సంగీత్ మాధుర్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, తహసీల్దార్ పాల్‌కిరణ్, జిల్లా పర్యాటకశాఖాధికారి కె.మాధవి, తదితరులున్నారు.

డబుల్ డెక్కర్ ఎలక్ట్రిక్ బస్సు

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

డీఈవో అప్పారావునాయుడు

డీఈవోతో మాట్లాడుతున్న టీచర్

సబ్బవరం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : బడిఈడు పిల్లలు ప్రభుత్వ బడుల్లో చేరేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని డీఈవో అప్పారావునాయుడు అన్నారు. మండలంలోని గొటివాడ ప్రాథమిక పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. పుస్తకాలు, దుస్తులు, బెల్టులు, స్కూల్ బ్యాగులు అందాయా అని ఆరా తీశారు. పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో టీచర్ ఆనంద్ పాల్గొన్నారు.

'సన్నాల' వైపు 'సాగు'దాం

... 5వ పేజీ తరువాయి

వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

ఎంటీయూ 1121(శ్రీధృతి): జిల్లాలో ఈ రకం వరి విస్తీర్ణం ఇటీవల కాలంలో త్వరగా పెరుగుతోంది. 130 నుంచి 140 రోజుల్లో కోతకు వస్తుంది. ఖరీఫ్, రబీలకు అనువైనది. ఇది కూడా గాలులకు అంత త్వరగా నేలవాలదు. ఎకరాకు 24 నుంచి 28 క్వింటాళ్ల (75 కిలోల బస్తాలు ఎకరాకు 50 నుంచి 55 వరకు) దిగుబడినిస్తుంది. ఎకరాకు రూ.35 వేల సాగు ఖర్చు కాగా, స్థూల ఆదాయం రూ.85 వేల వరకు ఉంటుంది. బ్యాక్టీరియల్, ఆకు తెగులు, కాండం కుళ్లు తెగులు నుంచి కాపాడుకోవాలి.

ఎంటీయూ 1224: 140 నుంచి 145 రోజులలో కోతకు వచ్చే ఈ రకం. అగ్గితెగులు వంటి తెగుళ్లను తట్టుకుంటుంది. బియ్యం నాణ్యత బాగుంటుంది. సన్నబియ్యంగా మంచి ధరే పలుకుతుంది. సాంబ మసూరికి బదులుగా ఇది వ్యాప్తిలోకి వస్తుంది. ఖరీఫ్, రబీలలో వేసుకోవచ్చు. ఎకరాకు 26 క్వింటాళ్ల దిగుబడినిస్తుంది.

ఎంటీయూ 1262: దీని మంచి నాణ్యమైన బియ్యం దిగుబడి ఇటు రైతులను, అటు మిల్లర్లను ఆకర్షిస్తోంది. ఈ ఖరీఫ్ రకం వరి పంట కాలం 140 నుంచి 145 రోజులు. ఎకరాకు 40 నుంచి 60 బస్తాల (ఎకరాకు 40 నుంచి 60 క్వింటాళ్లు) దిగుబడి లభిస్తుంది.

ఎంటీయూ 1318: 150 నుంచి 155 రోజుల్లో కోతకు వస్తుంది. దోమపోటు, అగ్గితెగులు తట్టుకుంటుంది. ఖరీఫ్, రబీలకు అనువైనది. నాణ్యమైన సన్నబియ్యం రకంగా వ్యాప్తి చెందుతోంది. మంచి రేటు కూడా లభిస్తోంది. 45 రోజుల ముదురు నారును కూడా వేసుకోవచ్చు. గాలులను తట్టుకోగలదు. చేను తొందరగా పడిపోదు. స్వర్ణ వరికి ప్రత్యామ్నాయంగా వృద్ధి చెందుతోంది. ఎకరాకు 40 నుంచి 50 బస్తాల దిగుబడి వస్తుంది.

ఈ ప్రధాన రకాలతో పాటు ప్రైవేటు వరి రకాలు సంపత్ సోనా వంటివి కూడా బాగా వ్యాప్తి చెందుతున్నాయి. ప్రభుత్వం ఆర్‌జీఎల్ 2537, ఎంటీయూ 1121, 1061 ఇంద్ర, సాంబ, ఎంటీయూ 1262, ఎంటీయూ 1318 విత్తనాలను సరఫరా చేస్తున్నారు. రైతులు ప్రభుత్వం ధాన్యం సేకరణకు అనుమతించిన రకాలనే వేసుకోవడం మంచిదని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

వరి విస్తీర్ణం పెరుగుతోంది

గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో వరి విస్తీర్ణం పెరుగుతోంది. మునగపాక వంటి ప్రాంతాల్లో చెరకు విస్తీర్ణాన్ని గణనీయంగా తగ్గించి రైతులు వరిని వేస్తున్నారు. రైతులు భూసార పరీక్షలు చేయించి వ్యవసాయ అధికారులు, లేదా శాస్త్రవేత్తల సలహాలను పాటించి తమ ప్రాంతానికి అనువైన రకం వేసుకోవాలి. యాజమాన్య పద్ధతులను పాటించడం అవసరం. ఇటీవల కాలంలో వరిలో మరే పంటలోను లేనంత యంత్రీకరణ జరుగుతోంది. ఇది మరింత పెరిగితే సాగు ఖర్చులు తగ్గుతాయి.

డాక్టర్ కేవీ రమణమూర్తి, ప్రధాన శాస్త్రవేత్త ఆర్ఏఆర్ఎస్, అనకాపల్లి

క్రైం... crime news

గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి

కృష్ణాదేవిపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు తట్టులేక గడ్డి మందు తాగిన తురుగోలు ధర్మరాజు (49) బుధవారం ఉదయం విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇందుకు సంబంధించి కృష్ణాదేవిపేట ఎస్ఐ వై.తారకేశ్వరరావు తెలిపిన వివరాలిలా వున్నాయి. గొలుగొండ మండలం ఏఎల్‌పురం గ్రామానికి చెందిన తురుగోలు ధర్మరాజు (49) గత కొంతకాలంగా వ్యక్తిగత సమస్యలతో బాధపడుతున్నాడు. మంగళవారం సాయంత్రం తన మంగళిషాపు వద్ద మనస్తాపం చెంది గడ్డి మందు తాగాడు. దీంతో అతని భార్య సాయిసత్య కృష్ణాదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యసేవలకు 108లో నర్సీపట్నం అక్కడ నుంచి విశాఖ కేజీహెచ్‌కు రాత్రి తరలించారు. దీంతో పరిస్థితి విషమించడంతో వైద్య సేవలు పొందుతూ బుధవారం ఉదయం 7.10 గంటలకు మృతి చెందినట్టు అక్కడ వైద్యులు సమాచారం ఇచ్చారని ఎస్ఐ వై.తారకేశ్వరరావు తెలిపారు. భార్య సాయిసత్య ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

ధర్మరాజు (ఫైల్)

చేపల వేటకు వెళ్లి మత్స్యకార యువకుడి గల్లంతు

అచ్యుతాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకార యువకుడు గల్లంతయ్యాడు. బుధవారం ఉదయం పూడిమడక శివారు కొండపాలెంకి చెందిన వాసుపల్లి ఎల్లాజీకి చెందిన తెప్పలో గనగళ్ల అప్పలరాజు, చోడిపల్లి ఎర్రయ్య, చోడిపల్లి కొర్లయ్య చేపల వేటకు వెళ్లారు. వీరు పూడిమడక తీరానికి 30 కిలోమీటర్ల దూరంలో వేట సాగిస్తుండగా.. వీరి గాలానికి పెద్ద కొమ్ముకోనెం చిక్కింది. దీనిని సముద్రంలోంచి తమ తెప్పలోకి ఎక్కించడానికి ప్రయత్నించే సమయంలో చోడిపల్లి ఎర్రయ్యను సముద్రంలోకి కొమ్ముకోనెం చేప లాగేసింది. దీంతో ఎర్రయ్య సముద్రంలో పడి గల్లంతయ్యాడు. ఈసంఘటన బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో జరిగింది. తెప్ప యజమాని ఎల్లాజీ ఫోన్ ద్వారా విషయాన్ని పూడిమడకలో తమ బంధువులకు తెలిపారు. వెంటనే పూడిమడక నుంచి నాలుగు మరబోట్లుతో మత్స్యకారులు వీరు చేపల వేట కొనసాగిస్తున్న ప్రాంతానికి వెళ్లి గాలించినా ఎర్రయ్య ఆచూకీ తెలియలేదు.

చోడిపల్లి ఎర్రయ్య

పవన్ కల్యాణ్‌కి బౌన్సర్‌గా పనిచేసిన ఎర్రయ్య

ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వద్ద ఎర్రయ్య మూడేళ్ల క్రితం బౌన్సర్‌గా పనిచేశాడు రోడ్డు ప్రమాదంలో కాలుకి దెబ్బతగిలి ఆపరేషన్ కావడంతో చేపల వేటకు పరిమితమయ్యాడు. తండ్రి చనిపోవడంతో ఎర్రయ్య తన తమ్ముడు కొర్లయ్యతో కలిసి వేరొకరి తెప్పపై చేపల వేటకు వెళుతున్నాడు. తన కళ్లముందే అన్న గల్లంతవడంతో తమ్ముడు కొర్లయ్య కోలుకోలేకపోయాడు. విషయం తెలియడంతో కొండపాలెం శోక సంద్రంలో మునిగిపోయింది.

పరవాడలో ఎక్సైజ్ అధికారుల దాడులు

నకిలీ మద్యం తయారు చేస్తున్నారన్న సమాచారంతో సోదాలు

అదుపులోకి పలువురు వ్యక్తులు

సోదాలు జరిపిన ఇంటి వద్ద కానిస్టేబుల్‌ను కాపాలా ఉంచిన దృశ్యం

పరవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కొత్త కాలనీలో రెండు ఇళ్లపై ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు బుధవారం రాత్రి దాడులు నిర్వహించారు. స్పిరిట్ కలిపి నాసిరకం మద్యాన్ని ఖరీదైన సీసాల్లోకి పోసి అమ్ముతూ భారీగా సొమ్ము చేసుకుంటున్న విషయం వెలుగులోకి రావడంతో ఈ దాడులు జరిపారు. రాష్ట్రంలో నకిలీ మద్యం కలకలం నేపథ్యంలో అమలాపురంలో జరిపిన దాడుల్లో పట్టుబడిన ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు పరవాడలో సోదాలు నిర్వహించారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్ సుజిత్ సింగ్ పర్యవేక్షణలో సబ్బవరం, ఎలమంచిలి మండలాలకు చెందిన ఎక్సైజ్ పోలీసులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. పరవాడ కేంద్రంగా కల్తీ మద్యం విక్రయాలు ఎంత కాలం నుంచి జరుపుతున్నారు? ఈ మద్యాన్ని ఎక్కడెక్కడ తయారు చేస్తున్నారు? కల్తీ మద్యానికి అవసరమైన స్పిరిట్ ఎక్కడ నుంచి కొనుగోలు చేస్తున్నారు? అన్న విషయాలు వెల్లడించలేదు. ఈ వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉందన్న విషయాన్ని కూడా అధికారులు చెప్పలేదు. మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న వ్యక్తులే కల్తీ మద్యం విక్రయాలకు పాల్పడుతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే అదుపులోకి తీసుకున్న వ్యక్తులను విచారించిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

వజ్రాల కొండపై పోలీస్ నిఘా

గ్రావెల్ తవ్విన ప్రాంతాలను పరిశీలిస్తున్న రెవెన్యూ, మైనింగ్ అధికారులు

సబ్బవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అసకపల్లి రెవెన్యూ పరిధిలోని వజ్రాల కొండపై పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ బి చిన్నికృష్ణ తెలిపారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో 'వజ్రాల కొండను మింగేస్తున్నారు' శీర్షికన ప్రచురితమైన కథనానికి రెవెన్యూ, మైనింగ్ అధికారులు స్పందించారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ బి చిన్నికృష్ణ, మైనింగ్ శాఖ రాయల్టీ అధికారి శ్రీనివాసరావు, ఆర్ఐ వీరయ్య, వీఆర్వో ఈశ్వరరావు వజ్రాల కొండ వాలు ప్రాంతాల్లో గ్రావెల్ తవ్వకాలు జరిపిన ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. రాత్రి వేళ్లలో తవ్వకాలు జరుగుతున్నందున పోలీసులు నిఘా ఉంచాలన్నారు. ఈ మేరకు వజ్రాల కొండ చుట్టూ రాత్రి వేళల్లో పోలీసు నిఘా పెట్టాలని తహసీల్దార్ స్థానిక ఎస్‌హెచ్‌వోకు లేఖ రాశారు.

9న జడ్పీ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల తొమ్మిదో తేదీ ఉదయం 10.30 గంటలకు చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షత జరుగుతుందని సీఈవో పి.నారాయణమూర్తి తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కోరారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	70.00
లైవ్ ధర	90.00
విత్ స్కిన్	150.00
స్కిన్ లెస్	160.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	585
విజయనగరం	589
శ్రీకాకుళం	589

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

అనంతపురం, రాప్తాడు, శింగనమల	:9985411608
తాడిపత్రి,	: 7659062646,
గుంతకల్లు, ఉరవకొండ,	: 9985411657,
కళ్యాణదుర్గం,	:9701120019,
రాయదుర్గం,	: 9000406723,

ఏసీఎమ్: 9985411154

● ఆత్మకూరు మండలం ముట్టాల నుంచి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. త్వరలో రేమండ్స్ సంస్థ రాబోతోందని, మూడు వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

● అనంతపురం 39వ డివిజన్ లక్ష్మీ నగర్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ తొలి అడుగు వేశారు. కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

● శెట్టూరు మండలం పెరుగుపాళ్యం నుంచి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తొలి అడుగును ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. గంటయ్యదొడ్డికి చెందిన గిరి అనే దివ్యాంగుడికి రూ.2 వేలు సొంతంగా పింఛన్ ఇచ్చారు. వచ్చే నెల నుంచి పింఛన్ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. రెండున్నరేళ్లలో బీటీపీ పనులు పూర్తిచేసి, నీరు తీసుకొస్తానని చెప్పామని, ఆ మాట నిలబెట్టుకున్నామని ప్రజలకు వివరించారు.

తొలి అడుగు.. పండుగ

నిలదీతలు.. నిరసనలు లేవు.. స్వాగతాలే..!

'సుపరిపాలనలో తొలి అడుగు'కు విశేష స్పందన

సమస్యలు ఉన్నాయా అని అడిగిన ఎమ్మెల్యేలు

వ్యక్తిగతమే తప్ప.. ప్రభుత్వపరంగా లేవన్న జనం

● కూడేరు మండలం జయపురంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజలకు కరపత్రాలు అందజేశారు. హంద్రీనీవాకు రూ.3,800 కోట్లు విడుదల చేసిన విషయాన్ని ప్రజలకు వివరించారు.

అనంతపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగు దేశం పార్టీ ప్రజాప్రతినిధులు చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి బుధవారం తొలిరోజే ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఏడాదిగా వైసీపీ నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే అనేందుకు ప్రజల స్పందన నిదర్శనంగా నిలిచింది. టీడీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులకు ప్రజల నుంచి ఎక్కడా నిలదీతలు, నిరసనలు ఎదురు కాలేదు. పైగా గజమాలలతో ఘనంగా సత్కరించారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. సీఎం చంద్రబాబు ఆశించినట్లు.. తొలి అడుగు పండుగను తలపించింది. ప్రజలు ప్రశ్నలు వేయకపోవడంతో కొందరు ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని రేషన్‌కార్డు ఉందా..? పింఛన్ వస్తోందా..? ఉచిత గ్యాస్ సొమ్ము బ్యాంక్ ఖాతాలో పడిందా..? తల్లికి వందనం వచ్చిందా..? అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యక్తిగత సమస్యలను ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువచ్చి, సాయపడాలని కోరారు. పింఛన్ సొమ్ము పెంచాలని, ఉపాధి కల్పించాలని కోరారు. తాడిపత్రి మినహా.. మిగిలిన ఏడు నియోజకవర్గాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు'ను ఎమ్మెల్యేలు నిర్వహించారు. వైసీపీ హయాంలో అరాచకం రాజ్యమేలిందని, చంద్రబాబు అధికారం చేపట్టాక రాష్ట్రంలో ప్రశాంతత ఏర్పడిందని వివరించారు. హంద్రీనీవా కాలువలో గంపెడు మట్టి తీయని జగన్‌కు, అభివృద్ధే అజెండాగా సాగుతున్న సీఎం చంద్రబాబు పాలనకు ఉన్న తేడాను వివరించారు.

● కసాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆ గ్రామం నుంచే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తొలి అడుగు ప్రారంభించారు. ఏడాది పాలనపై సంతృప్తిగా ఉన్నారా..? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం కావడంతో... తిరిగి ఇదే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.

● గుమ్మఘట్ట మండలం కేపీ కుంటలో రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తొలి అడుగును ప్రారంభించారు. మహిళలు, టీడీపీ నాయకులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. చంద్రబాబు ఏడాది పాలనలో ప్రగతిని ఆయన వివరించారు.

● గార్లదిన్నెలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఏడీసీసీబీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడుతో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. త్వరలో చీనీ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నిధులున్నా.. వాడుకోలేం..!

వైసీపీ పాలనలో భ్రష్టు పట్టించారు

మున్సిపాలిటీ నిధులపై సీఎం దృష్టి పెట్టాలి

జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి, జూలై 2(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ చర్యల కారణంగా మున్సిపాలిటీకి నిధులున్నా వాడుకోలేని దుస్థితి దాపురించిందని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి, విడుదల చేయాలని కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో మున్సిపాలిటీ డబ్బులన్నీ బ్యాంకులో మార్టిగేజ్ చేసి, వాడుకున్నారన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీకి నిధులు కేటాయించకపోతే నడపలేని పరిస్థితి ఉందన్నారు. నిత్యం చెత్తవాహనాలకు డీజిల్ బిల్లులు కట్టాలంటే ఇబ్బందికరంగా ఉందన్నారు. ఒకరోజు వెళ్లకపోతే ప్రజలు చెత్తాచెదారాన్ని బయట వేస్తున్నారన్నారు. మున్సిపాలిటీలో మార్చి 31కి ముందు రూ.5.35 కోట్లు ఉన్నా.. అప్పులు రూ.4కోట్లపైబడి చెల్లించామన్నారు. ఇంకా 1.80 కోట్లు ఉందన్నారు. ఇంత డబ్బులు ఉన్నా ఖర్చు చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. మార్చి 31 తర్వాత వసూలు చేసుకుని, ఖర్చు చేయాలన్న నిబంధనలు అడ్డంకిగా మారాయన్నారు. మున్సిపాలిటీ ఆదాయం తగ్గిందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం చొరవ చూపాలని కోరారు.

అడ్వెంట్ గ్లోబల్ ఫౌండేషన్‌తో జేఎన్‌టీయూ ఎంఓయూ

అక్రమాలకు పాల్పడితే ఉద్యోగాలు ఊడుతాయ్

7

చదువు చెప్పడం సాధ్యమేనా..?

ఒక్క టీచర్.. 103 మంది విద్యార్థులు

డి.హీరేహాళ్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మలపనగుడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 103 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలకు ఒకే ఒక టీచర్ ఉన్నారు. ఇంతమందికి ఒక్కరే చదువు చెప్పడం సాధ్యమేనా అని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ దుర్గేష్‌తో కలిసి గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం పాఠశాల వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. సమస్యను విద్యాశాఖ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. దీంతో చాలా మంది విద్యార్థులు పాఠశాలకు రావడం మానివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమ బిడ్డల భవిష్యత్తు నాశనమౌతోందని వాపోయారు. అధికారులు స్పందించకపోతే పాఠశాలకు తాళం వేస్తామని హెచ్చరించారు. సమస్యను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, రెండు, మూడు రోజుల్లోనే ఉపాధ్యాయులను నియమిస్తారని ఎంఈఓ సనోవర్ బాషా తెలిపారు.

పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

మహిళల సొమ్ము పక్కదారి

స్త్రీనిధిని కాజేస్తున్న అక్రమార్కులు

- ఆందోళన చేసినా కానరాని రికవరీ
- నష్టపోతున్న మహిళా సంఘాల సభ్యులు
- రుణం మంజూరులో పర్సెంటేజీల పర్వం

జిల్లా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘాల సమాఖ్య జిల్లా కార్యాలయం

పుట్టపర్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్త్రీనిధి పక్కదారి పడుతోంది. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు రుణాలిచ్చి జీవనోపాధి పెంచేందుకు తీసుకువచ్చినదే స్త్రీనిధి పథకం. కొంతమంది సిబ్బంది నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. అక్రమాలు బయటపడినా సొమ్ము రికవరీ మాత్రం కావడం లేదు. దీంతో నష్ట భారం మహిళా సంఘం సభ్యులపై పడుతోంది. జిల్లాలో మూడేళ్లుగా స్వయం సహాయక సంఘాల లావాదేవీల్లో తరచూ మోసాలు బయటపడుతూనే ఉన్నాయి. వీటిపై మహిళ సంఘాల సభ్యులు ఆందోళనకు దిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 4860 సంఘాలకు రూ.243 కోట్ల రుణాన్ని ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇప్పటికే రూ.24.05 కోట్ల రుణాలు మంజూరు చేశారు. అయితే రుణాలు కొందరికే అందుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా పరిధిలోని చాలా స్వయం సహాయక బృందం సభ్యులు రుణాల కోసం ఎదురు చూస్తున్నారు.

పర్సెంటేజీ ఇస్తేనే రుణం

చాలా మండలాల్లో కొంత మంది రిసోర్సుపర్సన్లు (ఆర్‌పీ) డ్వాక్రా మహిళలకు స్త్రీనిధి రుణాలను మంజూరు చేయించేందుకు పర్సంటేజీలు దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్త్రీనిధి సొమ్ము మంజూరులో కొందరు యానిమేటర్లు, సీసీలు, స్త్రీనిధి మేనేజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు చెప్పిందే వేదంగా మారింది. వీరు కొన్ని సంఘాల సభ్యులకు మాత్రమే స్త్రీనిధి రుణాలు మంజూరు చేయించి, చేతివాటం చూపుతున్నట్లు సమాచారం. రెండేళ్లుగా కొన్ని ప్రాంతాల్లో స్త్రీనిధి రుణాల మంజూరులో అక్రమాలు (మిగతా 6వ పేజీలో...)

జిల్లాలో అరటి పరిశోధనా కేంద్రం

భూములను పరిశీలించిన కలెక్టర్

తాడిపత్రి, జూలై 2(ఆంధ్రజ్యోతి): టిష్యూ కల్చర్‌లో మొక్కల ఉత్పత్తి, పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు మండలంలోని భూములను కలెక్టర్ వినోద్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ బీచ్ సహకారి సమితి లిమిటెడ్ (బీబీఎస్ఎస్ఎల్) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో వివిధ పంటల విత్తనాభివృద్ధి కొరకు ముఖ్యంగా అరటికి సంబంధించి టిష్యూ కల్చర్‌లో మొక్కల ఉత్పత్తి, పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రానికి ప్రతిపాదనలు పంపారన్నారు. దీనికి జిల్లాలోని తాడిపత్రి పరిసర ప్రాంతాల్లో అనుకూలమైన భూములు ఉన్నట్లు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. దాదాపు 50ఎకరాల్లో టిష్యూ కల్చర్ విధానంలో అరటి సాగు చేయడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. తలారిచెరువు, భోగసముద్రం, వెంకటాంపల్లి గ్రామాల మధ్యనున్న భూములను పరిశీలించారు. ఈభూములు చివరివరకు వాహనాలు వెళ్లకపోవడంతో ద్విచక్రవాహనంలో కలియతిరిగారు. అనంతరం అధికారులతో చర్చించారు. ఈ భూముల్లోకి వెళ్లడానికి రోడ్డు, బోర్లు, నేల సామర్థ్యం, విద్యుత్ సరఫరా వాతావరణ పరిస్థితులు తదితర అంశాలపై అధ్యయనం చేసి, నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ సోమశేఖర్, మండల సర్వేయర్ రాంమోహన్, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

గూగూడులో కొలువుదీరిన కుళ్లాయిస్వామి పీర్లు

భక్తిశ్రద్ధలతో ఐదో సరిగెత్తు

నార్పల, జూలై 2(ఆంధ్రజ్యోతి): గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఐదో సరిగెత్తును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఆంజనేయస్వామి, కుళ్లాయిస్వామిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అర కిలో మీటరుకు పైగా భక్తులు క్యూలైన్‌లో నిలబడి, మొక్కులు తీర్చుకున్నారు. ఆర్డీఓ కేశవనాయుడు, తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీఓ మమతాదేవి స్వామివార్లను దర్శించుకున్నారు. భక్తుల ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు సీఐ కౌలుట్లయ్య తెలిపారు.

మెప్మాలో డిజిటల్ సేవలు

● ఉమ్మడి జిల్లాకు 710 ట్యాబుల పంపిణీ

● ఆన్‌లైన్‌లోనే రుణాల చెల్లింపు, రికవరీ, సంస్థాగత నిర్వహణ

6 లో

తుంగభద్ర డ్యాం క్రస్ట్‌గేట్ల ఎత్తివేత

ఆరు గేట్ల నుంచి 17,635 క్యూసెక్కుల నీరు నదిలోకి విడుదల

6 లో

స్వదేశీఆగమన శుభాకాంక్షలు

Dr. B.Ramamohan Smt. B.Umamaheswari

Founder Divyasree Hospital, M.D., DNB (Senior Physician & Cardiologist)

విదేశీ పర్యటన దిగ్విజయంగా ముగించుకొని నేడు స్వదేశానికి తిరిగి విచ్చేస్తున్న శుభ సందర్భంగా గౌ॥ డా.బి.రామమోహన్ గారికి గౌ॥ శ్రీమతి బి. ఉమామహేశ్వరి గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు... స్వాగతం – సుస్వాగతం

గమనిక : డా.బి.రామమోహన్ గారు రేపు (05-07-2025) నుండి వైద్య సేవలకు అందుబాటులో ఉందురు అని గమనించగలరు.

Dr.Joshua Caleb.K

MBBS.,DNB (Gen. Med.)
DNB (Neurology)
Senior Consultant Neurologist

Dr.Krishna V.P

MBBS.,MD.DM
(Gastroenterology, SGPGI)
Senior Consultant Gastroenterologist

జెకె దివ్యశ్రీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్

పాత దివ్యశ్రీ హాస్పిటల్, 10/226, ఆదిమూర్తినగర్, అనంతపురం.

ఫోన్ : 08554-274322, సెల్ : 9494628787, 9859872872

కటారుపల్లి వద్ద సంచరిస్తున్న జింక

నెమళ్ల నృత్యాలు..
కుందేళ్ల పరుగులు..
జింకల గెంతులతో..
అడవులు..
ఆనందవనాలుగా ఉండేవి..
పరచుకున్న పచ్చదనం..
వన్యప్రాణుల సందడితో..
ఆహ్లాదాన్ని పంచేవి..
అలాంటి అరణ్యాలు
కళ తప్పాయి..
మేత, నీరు లేని
ఎడారులవుతున్నాయి..
ఆకలిదప్పులతో
వన్యప్రాణులు..
మృతువాత
పడుతున్నాయి..

వన విలాపం..!

అడవుల్లో మేత, నీరు కరువు
అంతరించిపోతున్న వన్యప్రాణులు
పట్టించుకోని అటవీ అధికారులు

గాండ్లపెంట వద్ద సంచరిస్తున్న నెమళ్లు

గతంలో గుంపులు గుంపులుగా సంచరిస్తున్న జింకలు

గాండ్లపెంట, జూలై 2(ఆంధ్రజ్యోతి): అడవుల్లో మేత, నీరు దొరక్క వన్యప్రాణుల సంఖ్య తగ్గిపోతోంది. కనబడేది కష్టమవుతోంది. రెండేళ్ల క్రితం వరకు మండలంలో గుంపులు గుంపులుగా జింకలు, నెమళ్లు, కందేళ్ల తదితర వన్యప్రాణులు సంచరిస్తుండేవి. ఇప్పుడు కనిపించకుండా పోతున్నాయి. అడవులకు ఇష్టారాజ్యంగా నిప్పుపెట్టి, బుగ్గి చేస్తున్నారు. దీంతో వన్యప్రాణులకు మేత కరువవుతోంది. నీటి వనరులు కూడా దెబ్బతింటుండడంతో దప్పికతో వన్యప్రాణాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వేటగాళ్ల వలలకు చిక్కుతున్నాయి. ఇలా.. వన్యప్రాణాలు అంతరించిపోతుండడంతో వనాలు కళ తప్పుతున్నాయి. ఇప్పటికైనా వాటి సంరక్షణకు చర్యలు తీసుకోకపోతే.. రాబోయే రోజుల్లో వాటిని పుస్తకాల్లో చూసుకునే దుస్థితి దాపురిస్తుందని జంతు ప్రేమికులు అంటున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు.. అరణ్యాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలనీ, నిప్పుపెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ, వేటగాళ్లను కట్టడి చేయాలని వారు కోరుతున్నారు.

మెప్మాలో డిజిటల్ సేవలు

ఉమ్మడి జిల్లాకు 710 ట్యాబుల పంపిణీ
ఆన్‌లైన్‌లోనే రుణాల చెల్లింపు, రికవరీ, సంస్థాగత నిర్వహణ

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల నిర్వహణ...లావాదేవీలన్నీ పుస్తకాల్లో నమోదు చేసేవారు. ఎలాంటి అవకతవకలు జరిగినా పుస్తకం తెరిస్తేగాని తెలిసేది కాదు. ఇక ఆ పరిస్థితి ఉండదు. ఎస్‌హెచ్‌జీల నిర్వహణ మొత్తం ఆన్‌లైన్‌లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలలోని మెప్మాకు ట్యాబులు అందజేసింది. మహిళా సంఘాల సంస్థాగత నిర్మాణం, రుణాల చెల్లింపులు, రికవరీ మొత్తం ఆన్‌లైన్‌లోనే ఉండాలని ట్యాబులు పంపిణీ చేశారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని 12 మున్సిపాలిటీలలో మెప్మా సేవలు ఇక అన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, ఎస్‌హెచ్‌జీలకు అమలు చేస్తున్న పథకాలు మొత్తం ఈ ట్యాబులోనే ఉంటాయి. ట్యాబులో నాలుగు రకాల యాప్‌లు ఉంటాయి. ఎస్‌హెచ్‌జీల నిర్మాణం, కార్యక్రమాలు, రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను రూపొందించారు. ఇక పుస్తకాలు, పెన్నులతో రాసే పనిలేకుండా నేరుగా ట్యాబులో వివరాలు నమోదు చేయవచ్చు.

మెప్మా కార్యాలయం, ట్యాబులు

ఉమ్మడి జిల్లాకు 710 ట్యాబులు

ఉమ్మడి అనంతపురం జిల్లాకు 710 ట్యాబులు ప్రభుత్వం అందించింది. అనంతపురం నగరపాలక సంస్థకు 129, తాడిపత్రి 42, గుంతకల్లు 73, కళ్యాణదుర్గం 39, గుత్తి 29, రాయదుర్గం 42 మొత్తం అనంతపురం జిల్లా పరిధిలోని 6 మున్సిపాలిటీలకు గాను 357 మంది రిసోర్స్ పర్సన్ (ఆర్‌పీ)లు ఉన్నారు. ఇక సత్యసాయి జిల్లా పరిధిలో పుట్టపర్తి 25, హిందూపురం 81, కదిరి 50, ధర్మవరం 69, పెనుకొండ 22, మడకశిర 24 మంది మొత్తంగా 271 మంది రిసోర్స్ పర్సన్‌లు పనిచేస్తున్నారు. వీరితో పాటు కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీఓ) 51 మంది, 41 మంది సిబ్బంది మెప్మా పరిధిలోని 12 మున్సిపాలిటీలలో పనిచేస్తున్నారు. మొత్తం ఉమ్మడి జిల్లాలోని 12 మున్సిపాలిటీలలో 710 ట్యాబులు ఆర్‌పీలు, సీసీలు, సిబ్బందికి అందజేసి ఆన్‌లైన్ సేవలు చేపట్టేలా చర్యలు చేపడుతున్నారు. ఒక్కో ట్యాబు రూ.30వేలు చొప్పున మొత్తం 710కి గాను రూ.2.16కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ మున్సిపాలిటీల్లో 8,726 స్వయం సహాయక సంఘాలలో 87,260 మంది మహిళలు ఉన్నారు.

మెప్మా సమాచారమంతా ట్యాబులోనే..

మెప్మా పరిధిలోని సమాచారమంతా ప్రభుత్వం అందజేసిన ట్యాబులోనే ఉంటుంది. ఇక పెన్నూ, పేపర్‌తో అవసరం ఉండదు. మెప్మాలో ఉండే స్వయం సహాయక సంఘాల సంస్థాగత నిర్వహణ, రుణాల చెల్లింపులు, రికవరీ మొత్తం ఆన్‌లైన్‌లోనే ఉంటుంది. ఎక్కడి నుంచి ఏ సంఘానికి, ఏ సభ్యురాలికి సంబంధించిన విషయాన్నయినా ఆ ట్యాబులోనే చూడొచ్చు. ప్రతి సభ్యురాలు, సీఓ, ఆర్‌పీలు కచ్చితంగా ట్యాబు వినియోగంపై కనీస అవగాహన కలిగిఉండాలి.

-విశ్వజ్యోతి, పీడీ, మెప్మా, ఉమ్మడి అనంతపురం జిల్లా

అవకతవకలకు అవకాశం ఉండదు

గతంలో స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్లు రుణాలు తీసుకోవడంలోనూ, తిరిగి చెల్లింపుల్లోనూ పుస్తకాల్లో రాసేవారు. ఇక పుస్తకాలతో పని ఉండదు. ప్రతి అంశం ప్రభుత్వం ఇచ్చిన ట్యాబులోనే ఉంటుంది. లావాదేవీల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉండదు. ప్రతి విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసునే వెసులుబాటు ఉంటుంది. సమావేశాలు, ఇతర కార్యక్రమాలు, సభ్యురాళ్ల హాజరు నమోదు అంతా ట్యాబులో నమోదు చేయాల్సి ఉంటుంది.

-మనోప్రియ, సీఓ, మెప్మా, అనంత నగరపాలక సంస్థ

ట్యాబుతో చాలా ప్రయోజనాలు

ప్రభుత్వం ఇచ్చిన ట్యాబుతో చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇదివరకు ఆయా సంఘాలు, సభ్యుల వివరాలు పుస్తకాల్లో ప్రతి నెల రాయాల్సి ఉండేది. ఇందుకు గంటల కొద్ది సమయం కేటాయించాల్సి ఉండేది. ట్యాబులు ఇవ్వడంతో ఇక ఆ సమస్య ఉండదు. ట్యాబులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మెప్మా ద్వారా అందించే పథకాలు, వివిధ రకాల రుణాలు, పొదుపునకు సంబంధించిన వివరాలన్నీ ఉంటాయి. నేరుగా మహిళలకు తెలియజేయడానికి సులువుగా ఉంటుంది.

-నిర్మల, రిసోర్స్ పర్సన్, మెప్మా, అనంత నగరపాలక సంస్థ

మహిళల సొమ్ము పక్కదారి

(5వ పేజీ తరువాయి)

బయటపడుతున్నాయి. మహిళా సంఘాల సభ్యులకు తెలియకుండానే వారి పేరిట రుణాలు తీసుకున్న వైనాలు కూడా వెలుగులోకి వచ్చాయి. కొన్ని మహిళ సంఘాల సభ్యుల పేర్లతో తీసుకుని అధిక వడ్డీలకు ఇస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇచ్చిన వారికే పదేపదే రుణాలు ఇస్తూ అర్హత ఉన్నా కొన్ని సంఘాల సభ్యులకు గత ఆర్థిక సంవత్సరంలో ఒక్క పైసా రుణం ఇవ్వలేదు. 2023లో బుక్కపట్నం, కొత్తచెరువు, నల్లచెరువు, రేగాటిపల్లిలో స్త్రీనిధి రుణాలు మంజూరులో అక్రమాలు జరిగాయంటూ మహిళలు ఆందోళనలతోపాటు ఫిర్యాదులు చేశారు. జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఇలాంటి ఫిర్యాదు వస్తున్నా తొక్కిపెడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. పర్యవేక్షణ చేయాల్సిన కమ్యూనిటీ ఆర్గనైజర్లు(సీవో) కొంత మంది అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

రికవరీకి చర్యలేవీ..?

- బుక్కపట్నం మండలం మారాల క్లస్టర్ పరిధిలో కృష్ణాపురం, గూనిపల్లి యాదాలంకపల్లి, రామాసాగరం సీసీతండా పరిధిలోని సంఘాలకు సంబంధించి స్త్రీనిధి రుణాలు పక్కదారి పట్టాయి. 2017నుంచి 2022దాకా పనిచేసిన ఐకేపీ సీసీ ప్రసాద్ నిధులను దారి తప్పించినట్లు 2023 మార్చిలో వెలుగుచూచింది. మహిళా సంఘాల నుంచి చెక్కులు తీసుకుని రుణం కింద జమచేయకుండా దారి మళ్లించారు. స్త్రీనిధి మేనేజర్‌ను మచ్చిక చేసుకుని స్నేహితులు, తన వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో రూ.50.17 లక్షలు జమ చేసుకున్నాడు. ఆలస్యంగా తెలుసుకున్న మహిళా సంఘాల సభ్యులు ఇటీవల బుక్కపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదైనా రికవరీ మాత్రం కాలేదు.
- అదే ఏడాది కొత్తచెరువులో స్త్రీనిధి సొమ్మును యానిమేటర్లు, సీసీలు, కంప్యూటర్ అపరేటర్లు స్వాహా చేశారంటూ వెలుగు కార్యాయలం వద్ద మహిళ సంఘాల సభ్యులు ధర్నా చేశారు కొత్తచెరువులోని ఎనిమిది గ్రామ సంఘాల నుంచి రూ. 20 లక్షలు కాజేశారని ఆందోళనకు దిగారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు విచారణకు ఆదేశిస్తే కొంత సొమ్ము రికవరీ చేసి వదిలేశారు.
- బుక్కపట్నం, పెనుకొండ, నల్లచెరువు, కొత్తచెరువు మండలాల్లో చెల్లింపుల బకాయిలు భారీగా ఉన్నాయి. చేన్నేకొత్తపల్లి, ముదిగుబ్బ, నల్లమాడ, గోరంట్ల, కనగానపల్లితోపాటు పలు మండలాల్లో బకాయిలు రికవరీ చేయాల్సి ఉంది. ఇలా 32 మండలాల్లో రూ. 4.55 కోట్ల మేర రుణ బకాయిలు పేరుకుపోయాయి.

చర్యలు తీసుకున్నాం: నరసయ్య, పీడీ, డీఆర్‌డీఏ

జిల్లాలో స్త్రీనిధి రుణాలు పక్కదారి పట్టినట్లు సంఘాల సభ్యుల ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నాం. మహిళ సంఘాలకు ఇచ్చిన రుణాలను రికవరీ చేస్తున్నాం. ఇందుకోసం ప్రతి మంగళవారం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నాం. ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే విచారణ చేపట్టి అక్రమాలు జరిగినట్లు తేలితే క్రమ శిక్షణ చర్యలతో పాటు రికవరీ చేపడుతున్నాం. స్త్రీనిధి రుణాల మంజూరులో అర్హత ఉండి రుణం కావాలని అడిగిన ప్రతి మహిళ సంఘాల సభ్యులకు అందిస్తున్నాం.

అనంత ఉద్యాన ఉత్పత్తులకు భలే గిరాకీ

ఉద్యాన పరిశోధనాస్థానం ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం

మాట్లాడుతున్న ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం

అనంతపురం అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): అనంత ఉద్యాన ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గిరాకీ ఉందని రేకులకుంట ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణా కేంద్రంలో ఉద్యాన రైతులు, ఎఫ్‌పీఓలకు నాణ్యమైన ఉద్యాన ఉత్పత్తుల సాగు, పంటకోత తర్వాత పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. నాణ్యమైన ఉద్యాన పంటలను పండించడం ద్వారా ఇతర దేశాలకు ఎగుమతులు పెరుగుతాయన్నారు. తద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకుని, నాణ్యమైన ఉద్యాన ఉత్పత్తులను సాగు చేసుకోవాలన్నారు. పంటకోత తర్వాత తగిన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా ఎగుమతికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అపెడా ప్రాంతీయ అధికారి అశోక్, నాబార్డు డీడీఎం అనురాధ, ఉద్యాన ఏడీ దేవానంద్, హెచ్‌ఓ రత్నకుమార్, గ్రాంట్ థర్నటన్ భారత్ కంపెనీ స్టేట్ కమిటీ లీడర్ రామాంజులు, ఎఫ్‌పీఓలు, ఉద్యాన రైతులు పాల్గొన్నారు.

చీనీ టన్ను రూ.25వేలు

అనంతపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం చీనీకాయలు (గైరంగాలు) టన్ను గరిష్టంగా రూ.25వేలకు అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు. అలాగే కనిష్టంగా రూ.10వేలు, సరాసరి రూ.15వేలకు విక్రయాలు జరిగాయన్నారు. ఇక సీజనల్ రకం కాయలు టన్ను గరిష్టంగా 15వేలు, కనిష్టంగా రూ.3వేలు, సరాసరి ధర రూ.10వేలు పలికాయన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 727 టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.

తుంగభద్రకు జలకళ

ఆరు క్రస్ట్‌గేట్ల నుంచి 17,635 క్యూసెక్కులు నదిలోకి విడుదల

నిండుకుండలా జలాశయం

రాయదుర్గం, జూలై 2(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర జలాశయం నుంచి అధికారులు బుధవారం నీటిని విడుదల చేశారు. డ్యాం గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 78.100 టీఎంసీలకు చేరాయి. డ్యాం భద్రత దృష్ట్యా ఈ ఏడాది 80 టీఎంసీలకు మించి నీటిని నిల్వ చేయవద్దని నిపుణులు సూచించడంతో అధికారులు ఆరు క్రస్ట్‌గేట్‌లను తెరిచారు. నదిలోకి 17,635 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ఠ నీటి మట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుతం 1625.20 అడుగుల వరకూ నీరు చేరింది. నీటి పారుదల సలహా మండలి తీర్మానం మేరకు కాలువలకు నీటి విడుదల ప్రక్రియ మంగళవారం నుంచి మొదలైంది. వివిధ సాగునీటి కాలువలకు 1,701 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాంలోకి 32,494 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. జలాశయం నీటి నిల్వలు గురువారం ఉదయానికి 80 టీఎంసీలు దాటే అవకాశం ఉండటంతో అధికారులు బుధవారం ఉదయం రెండు క్రస్ట్‌గేట్లను ఎత్తి.. తొలుత 4,680 క్యూసెక్కుల నీటిని నదికి వదిలారు. అనంతరం ఇన్‌ఫ్లో పెరుగుతుండడంతో సాయంత్రానికి నాలుగు గేట్లను రెండడుగుల మేరకు ఎత్తి 9,400 క్యూసెక్కుల నీరు నదికి వదిలారు. ఆ తరువాత మరో రెండు గేట్లను ఎత్తారు. మొత్తంగా ఆరు క్రస్ట్ గేట్‌ల నుంచి 17,635 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

భద్రతకు ప్రాధాన్యం

తుంగభద్ర జలాశయం ఎగువ పరివాహక ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇన్‌ఫ్లో పెరుగుతూ వచ్చింది. గత ఏడాది 19వ క్రస్ట్‌గేట్ కొట్టుకుపోయాక మిగిలిన క్రస్ట్‌గేట్‌ల పరిస్థితిని కేంద్ర జల సంఘం నిపుణులు పరిశీలించారు. డ్యాం భద్రత దృష్ట్యా ఈ ఏడాది నీటి నిల్వలను 80 టీఎంసీలకు పరిమితం చేయాలని సూచించారు. తాజా నిల్వలు, వరదల నేపథ్యంలో డ్యాం అధికారులు ముందు జాగ్రత్తగా నీటిని నదికి వదులుతున్నారు. జలాశయం భద్రతపై గట్టి నిఘా పెట్టారు. సాధారణంగా జలాశయం నుంచి ఆగస్టులో నదికి నీటిని వదిలేవారు. కానీ ఈ ఏడాది క్రస్ట్‌గేట్‌లపై ఒత్తిడి ఉండకూడదని నెలరోజుల ముందే నీటిని వదులుతున్నారు. జలాశయం చరిత్రలో ఇంత ముందస్తుగా నదికి నీరు వదిలిన సందర్భాలు లేవని బోర్డు అధికారులు అంటున్నారు. ఎల్‌బీఎంసీ, ఎల్లెల్సీ, హెచ్చెల్సీ లాంటి ప్రధాన కాలువలకు ఇప్పటి వరకు నీటిని విడుదల చేయలేదు. ఆ కాలువల మరమ్మతుల నేపథ్యంలో తాత్కాలికంగా ఆలస్యం చేస్తున్నారు. ఈ నెల 10 తేదీ నాటికి కాలువలకు చిన్నపాటి మరమ్మతులన్నీ పూర్తి అవుతాయి. దీంతో అప్పటివరకు జలాలను నదికి వదలాల్సిన పరిస్థితి ఏర్పడింది. 10వ తేదీ నుంచి హెచ్చెల్సీతో పాటు ఎల్లెల్సీకి కర్ణాటక వాటా నీటిని వదలాలని నిర్ణయించారు.



న్యాక్ సెంటర్‌లో ఉచిత శిక్షణ

గుంతకల్లు టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని న్యాక్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, అసిస్టెంట్ సర్వేయర్ కోర్సులలో ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని న్యాక్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందురాజులు బుధవారం ప్రకటనలో తెలిపారు. మూడు నెలలు ఉచిత శిక్షణ, వసతి సదుపాయం కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం ప్రభుత్వ గుర్తింపు సర్టిఫికెట్ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 7013858450, 8555841466 నంబర్లలో సంప్రదించాలన్నారు.

చిరు జల్లులు

అనంతపురం అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం చిరుజల్లులు పడ్డాయి. అనంతపురం, గార్లదిన్నె, కూడేరు, తాడిపత్రి, పుట్లూరు, గుడిబండ, మడకశిర తదితర మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి. మిగిలిన పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమైనా వర్షం పడలేదు.

గుడిబండలో కురుస్తున్న వర్షం

ఎమ్మెల్యే V/S టూమెన్ కమిటీ

- శింగనమల టీడీపీలో భగ్గుమన్న విభేదాలు
- మండల కమిటీల ఎన్నికలలో వాగ్వాదం

అనంతపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): శింగనమల టీడీపీలో విభేదాలు భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యుల వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతపురం ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం నియోజకవర్గం లోని ఆరు మండలాలకు సంబంధించిన టీడీపీ ముఖ్య నాయకులతో పార్టీ కమిటీ విభాగం ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ద్విసభ్యకమిటీ సభ్యులు ఏడీసీసీబీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, పార్టీ నియోజకవర్గం పరిశీలకులు పర్విన్‌తాజ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ లింగారెడ్డి, జిల్లా టీడీపీ అధికారప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరు మండలాలకు సంబంధించి నూతన మండల కన్వీనర్లు, అనుబంధ కమిటీలపై మాట్లాడారు. అనంతరం మండల కన్వీనర్ల ఎంపిక ప్రక్రియపై గురువారం ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అంతకుముందు నియోజకవర్గంలో చాలా చోట్ల డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల ఎంపిక బాగా లేదని, కొన్ని చోట్ల మార్పులు చేయాలని టూమెన్ కమిటీ వర్గం నాయకులు ఎమ్మెల్యేను కోరారు. అన్ని మండలాల్లో డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లను భర్తీ చేసిన తరువాత సమావేశం పెట్టాలని ఎమ్మెల్యేను కోరారు. ఇదివరకే హామీ ఇచ్చినా పదేపదే అడగడం ఏమిటని టూమెన్ కమిటీ వర్గంపై ఎమ్మెల్యే మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా ఇలా ప్రశ్నించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే ప్రతిసారి అలా మాట్లాడటం సరికాదని ఏడీసీసీబీ చైర్మన్ కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, రామలింగారెడ్డి ఆక్షేపించారు. ఆమె నియోజకవర్గానికి ఎమ్మెల్యే అన్న విషయం మరిచి మాట్లాడితే ఎలా అంటూ బయటికి వచ్చేశారు. ఆగ్రహంతో ఉన్న ఇరువర్గాల వారు ఆర్‌అండ్‌బీ అతిథిగృహం బయట వాగ్వాదానికి దిగారు. పార్టీ పరిశీలకులు పర్విన్‌తాజ్ జోక్యం చేసుకుని ఇరు వర్గాలకు నచ్చజెప్పి, కమిటీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.

ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద టీడీపీ వర్గాల వాగ్వాదం

దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

తిరుపతి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా నడిచే ఎస్వీవెటర్నరీ వర్సిటీ పరిధిలోని యానిమల్ హజ్బెండరీ పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 7వతేది వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవి కుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ, అనుబంధ కళాశాలలో రెండేళ్ల కాలవ్యవధితో ఆంగ్లమాధ్యమంలో ఆఫర్ చేసే ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు. వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ 'ఎస్వీవీయూ.ఈడీయూ.ఇన్'ని సంప్రదించాలని కోరారు.

ఈఈ బాధ్యతల స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ పీఐయూ ఈఈగా నవీన్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లాలో పీఆర్ఐ డీఈఈగా ఉన్న ఆయన్ను క్లియర్ వేకెంట్ ఉన్న అనంతపురం పీఐయూ ఇన్‌చార్జి ఈఈగా నియమించారు. ఈ నెలలోనే పదోన్నతుల ప్రక్రియలో భాగంగా రెగ్యూలర్ ఈఈ గా నవీన్‌కుమార్‌నే నియమించే అవకాశం ఉన్నట్లు కార్యాలయ వర్గాల సమాచారం.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

గుత్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): గుత్తి జీఆర్పీ పరిధిలోని నక్కనదొడ్డి తిమ్మనచెర్ల రైల్వే స్టేషన్ల మధ్య రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్ఐ నాగప్ప తెలిపారు. మృతుడి వయస్సు దాదాపు 45 సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతదేహాన్ని గుత్తిప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బోన్ క్యాన్సర్‌తో బీటెక్ విద్యార్థి మృతి

విష్ణువర్ధన్ (ఫైల్)

ధర్మవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాంనగర్‌కు చెందిన బీటెక్ విద్యార్థి విష్ణువర్ధన్ (19) బోన్ క్యాన్సర్‌తో బాధపడుతూ బుధవారం మరణించాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. రాంనగర్‌కు చెందిన బద్దల శోభన్‌బాబు, లక్ష్మీ దంపతులు కూలిమగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వీరి కుమారుడు విష్ణువర్ధన్ బోన్ క్యాన్సర్‌తో బాధపడుతుండేవాడు. ఐదేళ్ల క్రితం ఆపరేషన్ చేయించారు. నయమైన వ్యాధి ఈ ఏడాది ఫిబ్రవరిలో తిరగబడింది. బెంగళూరులోని ఆస్పత్రిలో చికిత్సలు చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం రాత్రి విష్ణువర్ధన్ మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. విష్ణువర్ధన్ తిరుపతిలోని ఓ ప్రైవేటు కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం పూర్తి చేశాడు.

మహిళ అదృశ్యం

మల్లీశ్వరి

తనకల్లు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పులకుంటపల్లికి చెందిన మల్లీశ్వరి కనిపించకుండా పోయింది. ఆమె తల్లి రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మల్లీశ్వరిని నాలుగేళ్ల క్రితం కర్ణాటకలోని చింతామణి తాలూకా బీముగానిపల్లికి చెందిన వ్యక్తి కిచ్చి వివాహం చేశారు. వీరికి కుమారుడు ఉన్నాడు. మల్లీశ్వరి నెల రోజుల క్రితం పుట్టినింటికి వచ్చింది. గతనెల 12న ఆరోగ్యం బాగాలేదని ఆస్పత్రిలో చూపించుకోవడానికి అన్నమయ్య జిల్లాలోని మొలకలచెరువుకు వెళ్లింది. తర్వాత తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితులను విచారించినా ఆచూకీ దొరకలేదు. దీనిపై అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

యువతుల మిస్సింగ్‌పై సిట్ వేయాలి

డీఎస్పీకి ఎన్ఎఫ్ఐడబ్ల్యూ వినతి

అనంతపురం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో యువతులు ఎక్కువగా అదృశ్యమవుతున్నారని దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నియమించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) నేతలు.. అనంతపురం డీఎస్పీ శ్రీనివాసులరావును కోరారు. బుధవారం ఆ సంఘం నేతలు డీఎస్పీని కలిశారు. నేతలు పద్మావతి, లక్ష్మి యశోద, అరుణ మాట్లాడుతూ.. కొంతకాలంగా అనేక పోలీసు స్టేషన్ల పరిధిలో యువతుల మిస్సింగ్ కేసులు నమోదవుతున్నాయన్నారు. నగరంలో మహిళల భద్రతపై అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. ఈ మిస్సింగ్ కేసులపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. దీనిపై సిట్ వేయాలని కోరారు. ఈ మేరకు డీఎస్పీకి వినతిపత్రం అందించారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

గోరంట్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): కంటైనర్ లారీ ఢీకొనడంతో యువకుడి మృతిచెందాడు. మండలంలోని కదిరి ప్రధాన రహదారిపై కసిరెడ్డిపల్లి సమీపంలో బుధవారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. కదిరివైపు నుంచి కంటైనర్ లారీ పెనుకొండవైపు వెళ్తుండగా కసిరెడ్డిపల్లి సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని ఢీకొని వెళ్లిపోయింది. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. అతడి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు సీఐ శేఖర్ ఆధ్వర్యంలో కంటైనర్ లారీని పాలసముద్రం క్రాస్‌రోడ్డు వద్ద పట్టుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ వలంటీర్ మోసం

జనాభా లెక్కల పేరుతో రూ.10వేలు కొట్టేసిన వైనం

యాడికి, జూలై 2(ఆంధ్రజ్యోతి): జనాభా లెక్కల కోసం వచ్చానని చెప్పి ఓ దుండగుడు వేలి ముద్రల ద్వారా మహిళ ఖాతా నుంచి రూ.పదివేలు కాజేసిన సంఘటన యాడికిలో జరిగింది. కొండకింద వీధికి చెందిన బాధిత మహిళ జయమ్మ తెలిపిన మేరకు.. బుధవారం ఉదయం 8:30గంటల సమయంలో మాజీ వలంటీర్ ఇంటివద్దకు వచ్చి జనాభా లెక్కల కోసం వచ్చినట్లు చెప్పాడు. కుటుంబ సభ్యుల వివరాలు, తన బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకున్నాడని బాధితురాలు తెలిపారు. వేలిముద్రలు తీసుకుని దుండగుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడన్నారు. ఇదంతా అనుమానంగా అనిపించడంతో బ్యాంక్ వద్దకు వెళ్లి వివరాలు చూసుకుంటే మాజీవలంటీర్ వేలిముద్ర వేయించుకున్న సమయంలోనే రూ.10వేలు డ్రా చేసినట్లు బ్యాంక్‌లో చెప్పారని బాధితురాలు వాపోయారు. ఆ మాజీ వలంటీర్ ఇంటివద్దకు వెళితే లేడని, అతడి ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ ఉందని తెలిపారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన జయమ్మ పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అదానీ పవర్ ప్రాజెక్టు వద్ద ఘర్షణ

తాడిమర్రి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల సరిహద్దులో నిర్మాణంలో ఉన్న అదానీ పవర్ ప్రాజెక్టు వద్ద కడప జిల్లా లింగాల మండలం పార్నపల్లికి చెందిన ఇరువర్గాల వారు పరస్పరం దాడులు చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పార్నపల్లికి చెందిన వైసీపీ నాయకుడు అశోక్.. తాడిమర్రి మండల వాసులతో కలిసి అదానీ పవర్ ప్రాజెక్టులో కాంట్రాక్టు పనులు చేస్తుంటాడు. పార్నపల్లికి చెందిన ధనుంజయ, పుల్లానాయుడుతో పాత కక్షలు ఉన్నాయి. ఈనేపథ్యంలో మంగళవారం సాయంత్రం పవర్ ప్రాజెక్టు వద్ద ఇరువర్గాల వారి మధ్య వాగ్వాదం తలెత్తింది. దీంతో పరస్పరం దాడులు చేసుకున్నారు. అశోక్ గాయపడ్డాడు.అశోక్ ఫిర్యాదు మేరకు ధనుంజయ, పుల్లానాయుడు, శ్రీనివాసులు, ఎంశ్రీనివాసులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణవేణి తెలిపారు.

ఓటు హక్కు నమోదు చేసుకోండి

కొత్తచెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక హజరత్ మస్తాన్‌వలీ దర్గా కమిటీ ఎన్నికలకు సంబంధించి ముస్లింలు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వక్ఫ్‌బోర్డు అధికారులు బుధవారం ప్రకటనలో తెలిపారు. జామియా మసీదు, జుమ్మామసీదు, హజరత్ మస్తాన్‌వలీ దర్గా మసీదులో నమోదు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులన్నారు. ఈనెల 21వతేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఆంధ్రజ్యోతి
ద్వారా మిమ్ములను అభిమానించే వారికి శ్రేయోభిలాషులకు, మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేయండి.
Advertisements
జన్మదిన వేడుకలు
వివాహ శుభాకాంక్షలు
విదేశీయాన శుభాకాంక్షలు
స్వదేశాగమన శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
మొదలగు అన్ని రకముల ప్రత్యేక ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి.
యాడ్స్ డిపార్ట్‌మెంట్ :
99854 11165, 99854 11179, 9900167475,
ప్రతి ప్రకటనపైన GST 5% వర్తించబడును.
అనంతపురం: 99854 10956, 99854 01208, 99854 01251, 99854 03749, 77804 27767
గుంతకల్లు: 89195 18075,
హిందూపురం: 97036 18698,
లేదా మీ సమీప ఆంధ్రజ్యోతి ఏజెంట్‌ను సంప్రదించండి.

ఇండస్ట్రీ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు

జేఎన్‌టీయూ వీసీ సుదర్శన్‌రావు

అడ్వెంట్ గ్లోబల్ ఫౌండేషన్‌తో ఎంఓయూ

ఎంఓయూ కుదుర్చుకుంటున్న జేఎన్‌టీయూ వీసీ తదితరులు

అనంతపురంరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నతమైన పారిశ్రామిక నైపుణ్యాలను పెంచుకుని, ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని జేఎన్‌టీయూ వీసీ సుదర్శన్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అడ్వెంట్ గ్లోబల్ ఫౌండేషన్‌తో సెంటర్ ఫర్ ఫ్యూచర్ స్కిల్స్ ఎస్టాబ్లిష్ చేయడానికి జేఎన్‌టీయూ బుధవారం ఎంఓయూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈసందర్భంగా జేఎన్‌టీయూ వీసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోందన్నారు. విద్యార్థులకు క్వాంటమ్ కంప్యూటింగ్‌లో తర్ఫీదు ఇవ్వటానికి ఈ అవగాహన ఒప్పందం దోహద పడుతుందన్నారు. ఈ ఒప్పందం అనుబంధ కళాశాలలతోపాటు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎంఓయూలో ఎన్ఎస్‌డీసీ, అడ్వాన్స్ లేబొరేటరీస్, డ్రోన్ కిట్స్, ఐఓటి, అటానమస్ సిస్టమ్స్, క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన ల్యాబ్స్‌ను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, కిశోర్, వర్సిటీ ఓఎస్‌డీ ఆచార్య దేవన్న, డైరెక్టర్లు, సత్యనారాయణ, భానుమూర్తి, వైశాలిగోస్వాడే, సుబ్బారెడ్డి, సుజాత, పద్మసువర్ణ, కిరణ్మయి, నాగప్రసాద్‌నాయుడు, ఈశ్వర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, సురేష్‌బాబు, జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వసుంధర తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లు వద్దు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్

క్యూఆర్ కోడ్ పత్రికలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

అనంతపురం టౌన్, జూలై2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ డిమాండ్ చేశారు. విద్యుత్ ధరల పెంపు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ ప్రజలు తమ వ్యతిరేకతను చాటేందుకు రూపొందించిన క్యూఆర్ కోడ్‌లను బుధవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. రాంభూపాల్ మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి రాకముందు స్మార్ట్ మీటర్లు పెట్టబోమనీ, ట్రూఅప్ చార్జీలు, సెకీ ఒప్పందాన్ని రద్దు చేస్తామని హామీలు ఇచ్చారన్నారు. అధికారం చేపట్టాక వాటిని విస్మరించడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా హామీలు నెరవేర్చాలనీ, లేనిపక్షంలో ప్రజలందరినీ కలుపుకుని ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, నాగేంద్రకుమార్, చంద్రశేఖర్ రెడ్డి, నగర కార్యదర్శి రామిరెడ్డి పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే ఉద్యోగాలు ఊడుతాయ్..!

బదిలీలపై సిబ్బందికి డీపీఓ వార్నింగ్

అనంతపురం న్యూటౌన్, జూన్2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గ్రేడ్-5 కార్యదర్శులు, గ్రేడ్-6 డిజిటల్ అసిస్టెంట్స్ బదిలీలలో అక్రమాలకు పాల్పడితే ఉద్యోగాలు ఊడుతాయని డీపీఓ నాగరాజనాయుడు హెచ్చరించారు. బదిలీలపై తన కార్యాలయంలో బుధవారం సుదీర్ఘంగా సమీక్షించారు. బదిలీల జాబితాలో లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. నాయకుల నుంచి సిఫార్సుల నేపథ్యంలో డీపీఓపై ఒత్తిడి పెరిగినట్లు తెలిసింది. ఉన్నతాధికారుల అనుమతితో, ముఖ్యమైన సిఫార్సులపై నిర్ణయం తీసుకుంటానని ఆయన చెప్పినట్లు సమాచారం. డీపీఓ కార్యాలయానికి బుధవారం సైతం సిబ్బంది తమ సమస్యలు చెప్పుకోవడానికి క్యూ కట్టారు. డీపీఓ అందుబాటులో ఉండటంతో కొందరు కలిసి, సమస్యలు చెప్పుకున్నారు. కొన్నింటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, మరికొన్నింటిని సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. బదిలీల జాబితా గురువారం సిద్ధమయ్యే అవకాశం ఉంది.

అప్పులు ఎక్కువై..

భార్యతో గొడవపడి..!

ధర్మవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రియాంక నగర్‌కు చెందిన లింగారెడ్డి(48) అనే వ్యక్తి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వన్‌టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపిన మేరకు, లింగారెడ్డి వంట పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆయనకు అప్పులు ఎక్కువై, వాటిని ఎలా తీర్చాలో తెలియక ఒత్తిడికి లోనయ్యాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. అప్పుల విషయంలో భార్య లక్ష్మీదేవితో బుధవారం సాయంత్రం గొడవపడ్డాడు. విచక్షణ కోల్పోయి, ఆమె తలపై కర్రతో కొట్టాడు. తీవ్రంగా గాయపడిన లక్ష్మీదేవి, అపరస్మారక స్థితిలోకి వెళ్లడంతో చనిపోయిందని భయపడ్డాడు. ఈ క్రమంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లక్ష్మీదేవి పరిస్థితి విషమంగా ఉండటంతో కుమారుడు అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

చంపేసేటోడే..!

అనంతపురం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కట్టుకున్న భార్యను చంపేందుకు ప్రయత్నించాడు భర్త. చున్నీతో గొంతు బిగించి, విష రసాయనం తాగించే ప్రయత్నం చేశాడు. ఇరుగూ పొరుగు గమనించి అడ్డుకోవడంతో ఆమె ప్రాణాలతో బయట పడ్డారు. స్థానికులు తెలిపిన మేరకు, భవానీ నగర్‌కు చెందిన ధనలక్ష్మితో మునీంద్రకు 20 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ముగ్గురు కూతుళ్లు. మునీంద్ర తన భార్యతో తరచూ గొడవ పడేవాడు. వివాదం ముదిరి, బుధవారం ఆమెను చంపబోయాడు. స్థానికులు అడ్డుకుని, ఆమెను వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాధితురాలు చికిత్స పొందుతున్నారు. ఔట్ పోస్ట్ పోలీసులు వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

మెడికల్ కాలేజీ అకౌంటెంట్ అరెస్టు

అనంతపురం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): అనంతపురం మెడికల్ కాలేజీ అకౌంటెంట్ ఓబులేశ్వరి(43) అలియాస్ వాణిని టూటౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌లో మెస్ కోసం విద్యార్థులు చెల్లించిన ఫీజులు దుర్వినియోగం కావడంతో పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. విద్యార్థి సంఘాల నేతలు ధర్నాలు చేయడం, వివాదం ముదరడంతో వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర అధికారులు వచ్చి విచారించారు. సుమారు రూ.26 లక్షలు కాజేశారని గత నెలలో అప్పటి ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నిందితురాలైన అకౌంటెంట్‌ను అరెస్టు చేశామని టూ టౌన్ సీఐ శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.

రూ.వంద కోసం కత్తితో దాడి

గాయపడిన నరసింహులు

నంబులపూలకుంట, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో రూ.వంద అప్పు చెల్లించే విషయమై బుధవారం కత్తితో దాడి చేశాడు. బాధితుడు నరసింహులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చీమలచెరువుపల్లికి చెందిన రవీంద్రారెడ్డి ఓ మహిళ వద్ద రూ.వంద అప్పు తీసుకున్నాడు. రవీంద్రారెడ్డి, నరసింహులు బుధవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళ అప్పు విషయం ప్రస్తావనకు వచ్చింది. 'అప్పు చెల్లించావా' అంటూ రవీంద్రారెడ్డిని నరసింహులు అడిగాడు. దీంతో ఆగ్రహం చెందిన రవీంద్రారెడ్డి సమీపంలోనే ఉన్న దుకాణంలో కత్తి కొనుగోలు చేసి, తీసుకొచ్చి గొంతుపై దాడిచేసి, గాయపరిచాడు. ఇరువురు పోలీసు స్టేషన్‌కు వెళ్లాడు. గాయపడిన నరసింహులును అన్నమయ్య జిల్లా కేంద్రానికి ప్రైవేటు వాహనంలో తరలించారు. రవీంద్రారెడ్డి పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

ఆర్ఎస్‌కే సిబ్బంది బదిలీ ఉత్తర్వులు జారీ

అనంతపురం అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే వ్యవసాయ, అనుబంధ శాఖల సిబ్బందికి బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలో 250 మంది విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, 315 విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు, 110 మంది పశుసంవర్ధక శాఖ సహాయకులకు బదిలీ చేశారు. తక్షణమే కొత్త స్థానాల్లో చేరాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

మద్యం దుకాణానికి ఒక్కటే దరఖాస్తు

అనంతపురం క్రైం, జులై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గీత కార్మికులకు రిజర్వ్ చేసిన నాలుగు మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానించగా ఒక్క దుకాణానికి మాత్రమే వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారులు తెలిపారు. జిల్లాలో రాయదుర్గం రూరల్ మండలంలో గౌండ్ల కులస్థులకు, డీ హీరేహాళ్ మండలంలో గౌడ కులస్థులకు, గుత్తి రూరల్ మండలంలోని గౌడ్ కులస్థులకు, కంబదూరు మండలంలో ఈడిగ కులస్థులకు మద్యం షాపులు రిజర్వ్ చేశారు. వాటిని గత నెల 30 వరకూ ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గుత్తి రూరల్ మండలంలోని షాపునకు ఒక దరఖాస్తు మాత్రమే వచ్చింది. పోటీలేకపోవడంతో దరఖాస్తు చేసిన గొల్లపల్లి రాముకు షాపు నిర్వహణకు లైసెన్సు మంజూరు చేసినట్లు తెలిపారు. మిలిగిన మూడు షాపులకు ఎలాంటి దరఖాస్తులు రాలేదు. వీటికి త్వరలో మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్‌మోహన్‌రెడ్డి తెలిపారు.

లైసెన్స్‌డ్ దుకాణాల్లోనే మద్యం కొనాలి

ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి

అనంతపురం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే మద్యం కొనాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి బుధవారం ప్రకటనలో సూచించారు. లైసెన్స్ లేని, అనధికార వ్యక్తుల ద్వారా మద్యం కొనడం ప్రమాదకరం అన్నారు. పెళ్లిళ్లు, పార్టీలు, ఇతర సామూహిక వేడుకలకు మద్యం తక్కువ ధరకు విక్రయిస్తామంటూ మోసం చేసే అవకాశం ఉందన్నారు. అలాంటి వారు విక్రయించే మద్యం నకిలీదయ్యే అవకాశం ఉందన్నారు. నాణ్యతలేని, నకిలీ మద్యం వల్ల ప్రాణాలకే ప్రమాదమన్నారు. ఎవరైనా, ఎక్కడైనా అనుమానితులు ఇలా వ్యవహరిస్తుంటే... ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 14405కిగానీ, జిల్లా ఎక్సైజ్ అధికారికి 9989628308 నంబరులోగానీ ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు.

మొబైల్ టవర్లు ఏర్పాటు చేయండి

జియో సీఈఓకు మంత్రి లేఖ

ధర్మవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో నెట్‌వర్క్ లోపాలున్న గ్రామాల్లో మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలని జియో సీఈఓకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ముదిగుబ్బ, ధర్మవరంరూరల్ మండలాల్లోని 24 గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్య ఉందనీ, ఫలితంగా విద్య, అత్యవసర వైద్యం, డిజిటల్ సేవలు, ఈ-గవర్నెన్స్ వంటి ప్రాథమిక అవసరాలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంత్రి లేఖలో ప్రస్తావించారు. ఆయా గ్రామాలకు నెట్‌వర్క్ కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

డీఈఓ ప్రసాద్‌బాబు

అనంతపురం విద్య, జూలై2 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి ఉత్తమ అవార్డుల కోసం 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి టీచర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ ప్రసాద్‌బాబు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈఅవార్డులకు అన్ని యాజమాన్యాలకు చెందిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ అర్హులే అన్నారు. దరఖాస్తుకు సంబంధించి కేంద్రమంత్రిత్వ శాఖ పొందుపరిచిన మార్గదర్శకాలను డీఈఓ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ప్రశాంతంగా సమగ్రశిక్ష బదిలీలు

అనంతపురం విద్య, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్రశిక్ష పరిధిలో బదిలీల పక్రియ ప్రశాంతంగా ముగిసింది. అందులో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న సీఆర్‌టీలు, సీఆర్‌పీలు, ఆపరేటర్లు, వాచ్‌మెన్‌కు బుధవారం మ్యూచువల్, రిక్వెస్ట్ బదిలీలు చేపట్టారు. సమగ్రశిక్ష కార్యాలయంలో ఏపీసీ శైలజ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. కోరుకున్న ప్లేస్‌లు వచ్చినవారు ఆనందంగా వెళ్లారు. చాలా మంది సిబ్బంది దరఖాస్తు చేసుకున్న ప్లేస్‌లు లేకపోవడంతో నాట్ ఆప్టెడ్ ఇచ్చి వెళ్లడం కనిపించింది. అలా కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో జీసీడీఓ కవిత, అసిస్టెంట్ సీఎంఓ ఫణిరాజ్, సూపరింటెండెంట్ ఇక్బాల్ పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలల బంద్

అధికారుల ఏకపక్ష ధోరణికి నిరసన: పుల్లారెడ్డి

పెనుకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రై వేట్ విద్యాసంస్థల సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ పుల్లారెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి గురువారం తెలిపారు. సరైన ధ్రువీకరణ లేని ఫిర్యాదుల ఆధారంగా షోకాజ్ నోటీసులు జారీచేయడం, గుర్తింపు రద్దు చేస్తామని బెదిరించడం, పక్షపాత ధోరణితో తనిఖీలు చేయడాన్ని నిరసిస్తూ బంద్ పాటిస్తున్నట్లు తెలిపారు.

మేము పాల్గొనం: ఏడీపీఎస్ఏ

అనంతపురం విద్య, జూలై2 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి కొన్ని సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం చేపడుతున్న బంద్‌లో తాము పాల్గొనడంలేదని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్(ఏడీపీఎస్ఏ) నాయకులు పేర్కొన్నారు. కమలానగర్‌లోని జిల్లా కార్యాలయంలో సంఘం నేతలు బుధవారం సమావేశమై చర్చించారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గంగాధర్, జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఉమ్మడి జిల్లాల సీఆర్ఓ రవిచంద్రారెడ్డి తదితరులు మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండానే బంద్‌కు పిలుపునివ్వడం సరికాద న్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందన్నారు. అందుకే గురువారం జరిగే పాఠశాలల బంద్‌లో ఏడీపీఎస్ఏ పాల్గొనడంలేదన్నారు. పాఠశాలలు యథాతథంగా నిర్వహించాలని వారు కోరారు. సమావేశంలో ఏడీపీఎస్ఏ నాయకులు రామచంద్ర, చంద్రశేఖరరెడ్డి, భాస్కరరెడ్డి, శ్రీవాత్సవ, జానకీరామ్, రఫీ, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ సమస్యలు పరిష్కరించండి: యూటీఎఫ్

అనంతపురం విద్య, జూలై2(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పీఎఫ్ ఖాతాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి జయచంద్రా రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి తదితరులు జడ్పీ పీఎఫ్ అకౌంట్ ఆఫీసర్‌ను బుధ వారం కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయుల పీఎఫ్ సొమ్ము, పేస్లిప్పులు 2021వరకు మాత్రమే అప్డేట్‌లో ఉన్నాయని, అవికూడా ఒక్కోసారి డిస్‌ప్లే కావడం లేదన్నారు. చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలో 2025వరకు అన్నీ సక్రమంగా ఉన్నాయన్నారు. ఈ జిల్లాలో కూడా ఉపాధ్యాయుల పీఎఫ్ సొమ్మును ఖాతాల్లోకి పూర్తి స్థాయిలో జమ చేసి అప్డేట్ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. దీంతో ఉద్యోగ విరమణ పొందిన టీచర్లు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆమేరకు అకౌంట్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు.

మల్టీ డే క్రికెట్ పోటీల్లో చిత్తూరుకు ఆధిక్యం

శశాంక్ శ్రీవత్స దీపన్‌సాయినాథ్ సూర్యచరణ్

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మల్టీ వన్డే క్రికెట్ పోటీల్లో చిత్తూరు జట్టు ఆధిక్యంలో నిలిచింది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీ వన్డే క్రికెట్ పోటీల్లో భాగంగా బుధవారం స్థానిక రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో చిత్తూరు, కడప జట్లు తలపడ్డాయి. మొదటి ఇన్నింగ్స్‌లో కడప 38.4 ఓవర్లలో 125పరుగులకు ఆలౌట్ అయ్యింది. చిత్తూరు బౌలర్లు సూర్యచరణ్, దీపన్‌సాయినాథ్ చెరో ఐదు వికెట్లు పడగొట్టారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన చిత్తూరు 33ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 194పరుగులు చేసింది. బ్యాటర్లు శశాంక్‌శ్రీవత్స 104, జ్ఞానేశ్వర్ 89పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. అనంతపూర్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో కర్నూలు-నెల్లూరు జట్లు తలపడ్డాయి. మొదటి ఇన్నింగ్స్‌లో కర్నూలు 70 ఓవర్లలో 8వికెట్లకు 208పరుగులు చేసింది. బ్యాటర్లు సంజయ్‌నాయుడు 85, సూర్యతేజ 61పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లు సాత్విక్ 3వికెట్లు, నారాయణ 2వికెట్లు తీశారు. జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి పోటీలను పర్యవేక్షించారు.

ఫెన్సింగ్ పోటీల్లో జిల్లాకు పతకాల పంట

పతకాలు సాధించిన విజేతలతో సభ్యులు, కోచ్‌లు

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో జిల్లాకు భారీగా పతకాలు దక్కాయి. ఇటీవల విజయవాడలో జరిగిన ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు 18పతకాలు సాధించారు. అండర్-10 విభాగంలో సాద్విన్, ఆర్య, మోహన్‌కృష్ణ, గౌతమ్‌కృష్ణ, చైత్ర, అస్వితభాయ్, అన్ని చౌదరి విజేతలుగా నిలిచారు. అండర్-12లో అబ్దుల్లా, దుర్గావియాన్ యాదవ్, జస్వంత్‌రెడ్డి, బాబాఫకృద్దీన్, ఫణికుమార్, జావీద్, ముక్తామేక, వీక్ష, లిఖితభాయిలు విజేతలుగా నిలిచి పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మురళీకృష్ణ, పుష్పావతి, ఖేలో ఇండియా కోచ్ లక్ష్మి, కోచ్ రాహుల్‌లు అభినందించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు ఈనెల 5, 6, 7 తేదీల్లో మహారాష్ట్రలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్‌క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్‌డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ.సంప్ర॥7382114647
AJA- 237895

ఉచిత విద్యావకాశాలు
ఇంటర్‌పాస్ స్టూడెంట్స్‌కి B.Sc (Nursing). B.Sc (MLT),BPT (ఫిజియోథెరపీ) GNM (Nursing) DMLT (బ్లడ్‌టెస్ట్ కోర్సు) Goverment సీట్స్‌కి అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫ్రీ ఎడ్యుకేషన్ మరియు ఫ్రీ హాస్టల్ కలదు. సంప్ర: జి.మురళి,అనంతపురం సెల్ :9030661651.
AJA- 237894

బాడుగకు
అనంతపురము గుత్తి రోడ్ లో PAR VASAVI MUNTIMADUGU Complex లో (Beside Maruti Show Room) 3BHK, 2BHK 11 ఫ్లాట్లు బాడుగకు ఉన్నాయి సంప్రదించండి. 9937610414,9849042827.
AJA-7120

CHANGE OF NAME
I, PRAVIN KUMAR GOYAL, S/o SITARAM GOYAL, R/at Flat No.404, Panchajanya Pariwar Apartment, Teachers Colony, Housing Board Colony Post, Near Water Tank, Hindupur–515201, Sri Sathya Sai District, AP, hereby declare that I have changed my name from PRAVIN GOYAL (Old Name) to PRAVIN KUMAR GOYAL (New Name) as per Aadhar No.2324 7666 2685.
AJA- Ramesh

SALE OR RENT
6.30 ACERS OF INDUSTRIAL LAND WITH 28000 Sqft SHEDS, 230 KVA POWER AVAILABLE NEXT TO MAIN ROAD CONT: 9347064164,7989038751.
AJA-Sathish

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
చిన్న ప్రకటన పెద్ద స్పందన

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

చంద్రబాబుతోనే సుపరిపాలన

● వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసం ● తొలి అడుగులో శింగనమల ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, ఎంపీ అంబికా

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

గార్లదిన్నె, జూలై2(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే బండారు శ్రా వణిశ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం వారు సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అనంతరం స్థానిక శి వాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసమైందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు సారథ్యంలో మళ్లీ కోలుకుంటోందని అన్నారు. ఎన్నికల హామీలను ఏడాదిలోపే సుమారు 80 శాతం అమలు చేసినట్లు చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ఆగస్టు 15న ప్రారంభిస్తారని చెప్పారు. అదేవిధంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. శింగనమల నియోజకవర్గంలో జాబ్‌మేళా నిర్వహించి అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించామన్నారు. అలాగే ఇక్కడి సాగు, తాగునీటిని సరఫరా చేసే మిడ్ పెన్నార్ డ్యాం మరమ్మతులను గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, కూటమి ప్రభు త్వం వచ్చాక 5కోట్ల 30 లక్షల రూపాయల నిధులు మం జూరు చేసిందని అన్నారు. యర్రగుంట్లలో పీహెచ్‌సీ నిర్మాణానికి రూ.కోటి 40 లక్షలు మంజూరు చేసిందని వివరించారు. అనంతరం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో డీసీ ఛైర్మన్ చంద్రశేఖర్‌నాయుడు, నాయకులు పర్వతనేని శ్రీధర్‌బాబు, గేట్‌క్రిష్టారెడ్డి, గుర్రం ఆదినారాయణ, అనిల్‌చౌదరి, పాండు, అశోక్, గుత్తాబాలకృష్ణ, జయరాం, మారుతి నాయుడు, డేగల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా పాలన సాగుతోంది

● ఏడాదిలోనే రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి ● రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

టీడీపీ శ్రేణులతో కలిసి కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మెచ్చేకునేలా సీఎం చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. మండలంలోని ముట్టాల గ్రామంలో బుధవారం ఆమె సుపరిపాలనలో తొలి అడుగు- ఇం టింటికీ టీడీపీ కార్యక్రమా న్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభు త్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అదేవిధంగా చేసిన అభివృద్ధి పనులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ప్రజలు మె చ్చేలా పాలన సాగిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నా రు. అలాగే వివిధ సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. మిగతావాటిని కూడా త్వరలోనే అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలు వివిధ సమస్యలపై వినతులు ఇవ్వగా స్వీకరించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తర్వాత బూత్ కన్వీనర్లతో కలిసి తొలిఅడుగు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆమె స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఉచితంగా విత్తన కం దులను రైతులుకు అందజేశారు. అలాగే గత ఐదేళ్లు గా మూతపడిన వాటర్ ప్లాంట్‌ను పునఃప్రాంభించా రు. ఎంపీటీసీ సభ్యురాలు పారిజాత మ్మ, టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డు ఛైర్మన్ సుధాకర్, క్లస్టర్ ఇన్‌చార్జిలు క్రిష్ణమోహన్ చౌదరి, వెంకటనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి, నాయకులు శ్రీనివాస రెడ్డి,రవీంద్రా రెడ్డి రామదాసు, అక్కులన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్కచాన్స్‌తో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్

● చంద్రబాబుతోనే అభివృద్ధి
● అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, నాయకులు

అనంతపురం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఒక్క చాన్స్ అంటూ చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నగరంలోని 39వ డివిజన్ లక్ష్మినగర్‌లో బుధవారం ఆయన ప్రారంభించారు. డివిజన్‌లో ఇంటింటికీ తిరుగుతూ... తొలిఅడుగు కరపత్రాలను ప్రజలకు అందిస్తూ...ప్రభుత్వ పథకాలను, అభివృద్ధిని వివరించారు. తర్వాత మాట్లాడుతూ..జగన్ ఐదేళ్లు రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక రాష్ట్రం మళ్లీ గాడిన పడుతోందన్నారు. అభివృద్ధి చేయాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో చెప్పిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే చాలావరకు అమలు చేశారని తెలిపారు. సాయంత్రం35వ డివిజన్‌లో కార్యక్రమం చేపట్టారు. పార్టీ 39వ డివిజన్ ఇన్‌చార్జి చేపల హరి, 35వ డివిజన్ ఇన్‌చార్జి రాజారావు, మాజీ ఎంపీ సైపుల్లా, రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జేఎల్ మురళి, రాయల్ మురళి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ గౌస్‌మొద్దీన్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగవరం రవి, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు లక్ష్మినరసింహ, పీఎల్ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మి నరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్‌అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధానకార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నగరాజు, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్లు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

కరపత్రాలు విడుదల చేస్తున్న నెట్టెం వెంకటేష్, తదితరులు

కనగానపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలిఅడుగు-ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మండల కేంద్రంలోని పరిటాల భవన్‌లో బుధవారం ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్ టీడీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం వంటి మంచి కార్యక్రమాలను తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు తెలియజేయాలని పార్టీ శ్రేణులకు, బూత్‌కన్వీనర్లకు సూచించారు. సర్పంచ్ రామంజి, ఎంపీటీసీ బిల్లే భాస్కర్, నాయకులు పతకమూరి అంజి, పూజారి రాజాక్రిష్ణ, అంకే వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

నందమూరి నగర్‌లో తొలి అడుగు..

నందమూరినగర్‌లో తొలిఅడుగు కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

అనంతపురంరూరల్: మండలంలోని కక్కలపల్లి కాలనీ పంచాయతీ నందమూరి నగర్‌లో బుధవారం టీడీపీ శ్రేణులు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలు సైతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ కన్వీనర్ చల్లా జయకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు రంగనాయకులు, సీనియర్ నాయకులు మనోహర్ నాయుడు, కుమ్మర రామాంజినేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పాపంపేటలో పార్టీ మండల కన్వీనర్ జింకాసూర్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి జయకృష్ణ, కో క్లస్టర్ ఇన్‌చార్జి రామాంజినేయులు. మార్కెట్ యార్డు డైరెక్టర్ సాలమ్మ, గ్రామకమిటీ అధ్యక్షుడు సైపుల్లాఖాన్, పలువురు నాయకులు కలిసి తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

సీకేపల్లిలో..

చెన్నేకొత్తపల్లి: మండలకేంద్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అంకే అమరేంద్ర, చెన్నకేశవులగౌడ్, ఆది, ఉత్తర, అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను అందజేస్తున్న టీడీపీశ్రేణులు

రామగిరిలో..

కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

రామగిరి: మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ నాయకుడు రామ్మూర్తినాయుడు, బీసీసెల్‌జిల్లాఅధ్యక్షుడు రంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, ప్రధానకార్యదర్శి ముత్యాలు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయనపల్లిలో..

సంక్షేమ పథకాలను మహిళలకు వివరిస్తున్న ఆలం వెంకట నరసానాయుడు

నార్పల: మండలంలోని నాయనపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నేత ఆలం వెంకట నరసానాయుడు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

అనంతపురంరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొడిమి, నరసనాయనికుంట గ్రామాల్లో బుధవారం వ్యవయాసాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి వెంకట్‌కుమార్, జిల్లా రిసోర్స్ సెంటర్ రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారిణి రూమనాబేగం అక్కడి వేరుశనగ, ఆముదం, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఆయా పంటలకు సోకే తెగుళ్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఏఈఓ మల్లికార్జున, ఉద్యాన సహాయకురాలు రాజేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

భూసేకరణ వేగవంతం చేయండి: కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రగతి పనులు, పరిశ్రమలకు అవసరమైన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో రెవెన్యూ సెక్టార్, పీజీఆర్ఎస్, ఈ-సర్వే, ఆధార్ సీడింగ్, అడంగల్ కరప్షన్, ఆర్ఓఆర్, వెబ్ ల్యాండ్ తదితర అంశాలపై జేసీ శివనారాయణ్ శర్మతో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్డీఓలు, తహసీల్దార్లు, నియోజకవర్గ, మండల సర్వేయర్లతో మాట్లాడారు. ఇంధన శాఖ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, రెన్యూవబుల్ ఎనర్జీ, ఇతర ప్రాజెక్టులకు భూసేకరణ త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటైతే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తలసరి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. రీసర్వేకి మండల, విలేజ్ సర్వేయర్లను పూర్తిగా ఉపయోగించుకోవాలని తహసీల్దార్లకు సూచించారు. సర్వే ఏడీ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్లు గ్రామాలకు వెళ్లి, అర్జీలను పరిశీలించి ఆధారాలు సేకరించాలని అన్నారు. పీజీఆర్ఎస్‌లో అందజేసిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని జేసీ ఆదేశించారు. రీసర్వే పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. వీసీలో డీఆర్వో మలోల, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్‌లు యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, పీజీఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ పాల్గొన్నారు.

టీడీపీ నేత ఆంజనేయులుకు ఘన నివాళి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పరిటాలసునీత

ఆత్మకూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొరిదిండ్ల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మాకినేని ఆంజనేయులు ఇటీవల మృతిచెందగా.. బుధవారం పెద్దదినం కార్యక్రమాన్ని జరిపారు. ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనకు మేనమామ అయిన మాకినేని ఆంజనేయులు మృతి తనను ఎంతగానో బాధించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లానుంచి పెద్దసంఖ్యలో వారి బంధువులు, టీడీపీ శ్రేణులు తరలివచ్చారు. పెద్దకుమారుడు అనిల్‌చౌదరి చేతులమీదుగా కార్యక్రమం జరిగింది.

విద్యాశక్తి పేరుతో టీచర్లపై పని ఒత్తిడి సరికాదు: ఎస్టీయూ

అనంతపురం విద్య, జూలై 2(ఆంధ్రజ్యోతి): పాఠశాలల పనివేళల తర్వాత విద్యాశక్తి పేరుతో అదనంగా పని చేయాలని టీచర్లపై ఒత్తి డి పెట్టడం సరికాదని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి రామాంజనేయులు పేర్కొన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో టీచర్లందరూ అడ్మిషన్లు, విద్యాబోధనపై ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగుతున్నారన్నారు. మరోవైపు ప్రభుత్వం చేపడుతున్న విద్యాకార్యక్రమాల అమలుకు కుస్తీ పడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో విద్యాశక్తి పేరుతో పాఠశాలలు వదిలిన తర్వాత సాయంత్రం అదనంగా తరగతులు నిర్వహించాలని టీచర్లపై ఒత్తిడి తేవడం బాధాకరమన్నారు. వెంటనే విద్యాశాఖ అదనపు పని నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులకు ధాన్యం డబ్బు చెల్లించండి

అనంతపురంవిద్య, జూలై 2(ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి సేకరించి కొనుగోలు చేసిన ధాన్యంకు వెంటనే డబ్బు చెల్లించాలని ఏపీ రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధిత రైతులతో కలిసి బుధవారం వారు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు. అనంతరం డీఆర్వో మలోలను కలిసి వినతిపత్రం అందజేశారు. రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ రైతులనుంచి కోట్లు విలువచేసే ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. అయితే మూడునెలలు కావస్తున్నా ఆరైతులకు డబ్బు చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా వారిఖాతాల్లోకి డబ్బు జమచేయాలన్నారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఐనాయకులు నాగార్జున, తిప్పేస్వామి, రైతులు రామాంజనేయులు, ఆనంద్, తిమ్మప్ప, గోవింద్, పెద్దిరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య తూమాటి దొణప్ప శతజయంతి వేడుకల కమిటీ ఏర్పాటు

అనంతపురంరూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి):ఆచార్య తూమాటి దొణప్ప శతజయంతి వేడుకల కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన ఆచార్య తూమాటి దొణప్ప శతజయంతి మొదలైన సందర్భంగా డాక్టర్ తూమాటి సంజీవరావు సంపాదకత్వంలో ఎన్.సుధాకర నాయుడు రచించిన ఆచార్య తూమాటి దొణప్ప జీవనయానం అనే లఘు గ్రంథాన్ని డాక్టర్ శాంతి నారాయణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా దొణప్ప శతయంతిని నగరంలో పెద్ద ఎత్తున జరపాలని నిర్ణయించారు. ఈ వేడుకల కమిటీకి కన్వీనర్‌గా ప్రసిద్ధ కథారచయిత ఉప్పరపాటి వెంకటేశ్వర్లును, సహకన్వీనర్‌గా ఏ. శేషగిరి రాయుడును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తరిమెల అమర నాథరెడ్డి, ఎస్ఎం బాషా, ఉప్పరపాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

'సస్పెండ్ చేసే అధికారం అడ్‌హక్ కమిటీకి లేదు'

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అనంతపూర్ క్లబ్‌లో సభ్యులను తొలగించే అధికారం అడహక్ కమిటీకి లేదని ఆ క్లబ్ మాజీ సహాయ కార్యదర్శి, సీనియర్ సభ్యుడు లక్ష్మన్న తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశంలో మాట్లాడారు. గతంలో క్లబ్ జాయింట్ సెక్రటరీగా రెండు దఫాలు ఎన్నికల్లో గెలిచానని, గత 40ఏళ్లుగా క్లబ్ సభ్యుడిగా కొనసాగుతున్నానని అన్నారు. ప్రస్తుత పాలక వర్గం గత వైసీపీ ప్రభుత్వంలో దౌర్జన్యంగా ఏర్పాటైందని తెలిపారు. పదవీకాలం గతేడాది ఆగస్టులోనే ముగిసిందన్నారు. అయితే అడహక్ కమిటీగా కొనసాగుతూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. క్లబ్ ఆవరణలో వైన్‌షాప్ పెట్టకూడదనే నిబంధనను సైతం తుంగలో తొక్కారన్నారు. నిబంధనల ప్రకారం అడహక్ కమిటీ క్లబ్ నుంచి ఖాళీ చేయకపోతే మెజార్టీ సభ్యుల ఆమోదంతో జిల్లా కలెక్టర్, క్లబ్ చైర్మన్‌ను కలిసి ఎన్నికల నిర్వహించాలని కోరతామని తెలిపారు.

ఘనంగా ముత్యాలమ్మ జ్యోతులు

చెన్నేకొత్తపల్లి, జూలై2(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారి జ్యోతుల ఉత్సవాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మందుగా నిర్వాహకులు ఆలయంలో అమ్మవారి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం మహిళలు జ్యోతులను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో ముత్యాలమ్మ

రేపు ఐద్వా నగర మహాసభ

అనంతపురం టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక గణేనాయక్ భవన్‌లో శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో నగర 8వ మహాసభను నిర్వహించనున్నామని, ఐద్వాకార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా నాయకురాళ్లు చంద్రిక, అశ్విని బుధవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు, అన్యాయాలు తదిర సమస్యలపై మహాసభలో చర్చిస్తామన్నారు.

హాస్టల్ సీట్లు పెంచండి

అనంతపురంవిద్య, జూలై2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో బీసీ విద్యార్థులకు హాస్టల్‌సీట్లు పెంచాలని విద్యార్థిసంఘాల నాయకులు కోరారు. జిల్లా బీసీసంక్షేశాఖ డీడీ ఖుష్బూ కొరారిని బుధవారం వారు కలిసి మాట్లాడారు. జిల్లాలో కొన్నిహాస్టల్స్‌ను మూసివేసారని వాటిని అవసరం ఉన్నచోట ఏర్పాటుచేయాలని కోరారు. గుత్తి,అనంతపురంలలో ప్రీమెట్రిక్‌బాలికల హాస్టళ్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం వినతి పత్రం అందజేసారు. నాయకులు చక్రధర్ యాదవ్, అమర్‌యాదవ్,అశ్వర్థ, పార్థుడు, నరేష్, తేజ,అంజి పాల్గొన్నారు.

జగన్‌పై విమర్శలు తగవు

అనంతపురం కలెక్టరేట్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బుద్ధి ఉందా..? అని విమర్శించడం తగదని నగర మేయర్ మహమ్మద్ వసీం అన్నారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి నాయకులు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక విమర్శలతో కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు.

సజావుగా ఎస్కేయూ టెండర్ల ప్రక్రియ

అనంతపురంరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో టెండర్ల ప్రక్రియ సజావుగా సాగింది. ఇటీవల ఎస్కేయూలోని సెనెట్ హాల్, వర్సిటీ ముఖద్వారం ఎదుట ఉన్న షాపులతోపాటు జన్మభూమి క్యాంటీన్, లేడీస్ హాస్టల్‌లో ఉన్న దుకాణాలకు టెండర్లు ఆహ్వానించారు. ఎస్కేయూ అధికారులు బుధవారం సాయంత్రం టెండర్ల ఓపెన్ చేశారు. గతంలో ఎన్నడూలేనివిధంగా జన్మభూమి క్యాంటీన్ నెలకు రూ.29వేలు చెల్లించేలా పలకడం గమనార్హం. గోదావరి హాస్టల్ షాపు రూ.22వేలు పలికింది. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రమేష్‌బాబు, యూనివర్సిటీ ఇంజనీర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

రాప్తాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి బుధవారం ప్రకటనలో తెలిపారు. అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకావాలన్నారు.

జగన్‌ను కలిసిన సాకే చంద్రశేఖర్

జగన్‌తో సాకే చంద్రశేఖర్

అనంతపురం కలెక్టరేట్, జూలై 2(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన జగన్‌ను కలిసి బుద్ధుని ప్రతిమను అందజేశారు. పార్టీలో యువజన విభాగం ఎంతో కీలకమని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగన్ సూచించినట్లు తెలిపారు. యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, నగరాధ్యక్షుడు శ్రీనివాసదత్త ఆయన వెంట ఉన్నారు.

డ్రిప్ వైరు చోరీ

రామగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి):మండలంలోని కొత్తగేరి గ్రామంలో రైతురమణయ్యకు చెందిన డ్రిప్ వైరు చోరీకి గురైంది. తోటలో ఉన్న దాదాపు 10కట్టల డ్రిప్ వైర్లు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతు తెలిపారు. దీనిపై పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశానన్నారు. మొత్తం రూ.25వేలు నష్టం వాటిల్లిందని వాపోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఎస్వీఐటీకి అటానమస్ హోదా

రాప్తాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని హంపాపురం సమీపంలో గల శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్వీఐటీ)కి అటానమస్ హోదా దక్కింది. నగరంలోని జేఎన్‌టీయూ కళాశాలలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్ రావు చేతుల మీదుగా బుధవారం ఆ కళాశాల కరెస్పాండెంట్ వీబీఆర్ శర్మ, ఛైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ ఛైర్మన్ రవీంద్ర రెడ్డి అటానమస్ హోదా ఆర్డర్ కాపీని అందుకున్నారు.

వేతనాలు పెంచే వరకు సమ్మె విరమించం

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేదిలేదని ఏపీ ము న్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న సమ్మె బుధవారానికి 13వ రోజుకు చేరింది. స్థానిక నగరపాలక సంస్థ ఎదుట దీక్ష నిర్వహించి పలువురు మాట్లాడారు. 13రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. వేతనాలు పెంచే వరకు సమ్మె విరమించేదిలేదని తెలిపారు. ఆ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, లోకేష్ నాయుడు, వైఎస్సార్ ట్రేడ్‌యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓబిరెడ్డి, రామాంజినేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేన్‌పీరా తదితరులు మద్దతు తెలిపారు. కార్మికులు సూర్యనారాయణ, పుల్లయ్య, నూర్‌బాషా, సురేష్‌బాబు, జగదీష్, రవిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య సేవలను వినియోగించుకోండి

రాప్తాడు, జూలై 1(ఆంధ్రజ్యోతి): పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్ సూచించారు. మండలంలోని గొల్లపల్లి, రామినేపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించి సన్న జీవాల్లో నట్టల నివారణ, కాలానుకూలమైన టీకాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. నట్టల నివారణకు ప్రతి ఏడాది ప్రభుత్వం టీకాలు వేసే కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. పాడిపశువుల్లో ఎంతో నష్టం కలిగిస్తున్న థైలేరియాసిస్‌కు ప్రభుత్వం మొట్టమొదటిసారిగా రూ.300 ధర ఉన్న టీకాలను ఉచితంగా ప్రవేశపెట్టిందని తెలిపారు. కార్యక్రమంలో ఆశాఖ ఏడీ ప్రకాష్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, వైద్యాధికారి సోమేశ్వరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి):మండలంలో 2025-26వ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద పండ్లతోటల పెంపకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ దివాకర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 10వతేదీ లోపు గ్రామ క్షేత్రసహాయకుల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఏఓగా మాధురి బాధ్యతల స్వీకరణ

కనగానపల్లి, జులై 2(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో వ్యవసాయాధికారిగా మాధురి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు మునుపు ఏఓ క్రిష్ణకుమారి అనంతపురం బదిలీ అయ్యారు. దీంతో కడప జిల్లా బద్వేలులో టెక్నికల్ ఏఓగా ఉన్న మాధురి ఇక్కడికి వచ్చారు.

న్యూస్ బాక్స్

కొలువుదీరిన పీర్లు

బొమ్మనహాళ్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో మొహర్రం సందర్భంగా వివిధ గ్రామాలలోని పీర్లచావిడిల్లో పీర్లను బుధవారం కొలువుదీర్చారు. గురువారం చిన్న సరిగెత్తు, శనివారం పెద్ద సరిగెత్తు నిర్వహించి ఆదివారం వేకువజామున పీర్లను ఊరేగించి అదే రోజు సాయంత్రం జలధి నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మండలంలోని గోవిందవాడ, దర్గాహొన్నూరు తదితర గ్రామాలలో ఎస్ఐ నబీరసూల్ పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

గుత్తి: పట్టణంలో మొహర్రం వేడుకలలో భాగంగా బుధవారం పీర్ల మకానాలలో పీర్లస్వామిలను కొలువుదీర్చారు. నిర్వాహకులు పీర్లను ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాములను దర్శించుకుని చక్కెర చదివింపులు చేశారు.

నెట్టికంటి సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు

గుంతకల్లు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కసాపురంలోని నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బుధవారం పూజలు చేశారు. బుధవారం ఉదయం ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేను ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారి సన్నిధిలో నామార్చనలు చేయించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ఈఓ వాణి ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యేను సన్మానించి ఆశీర్వచనం పలికారు. ఆలయ ధర్మకర్త కే సుగుణమ్మ, ఏఈఓ ఓంకారం వెంకటేశ్వరుడు, సూపరింటెండెంటు విజికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని ఓబుళాపురంలో రూ.2 కోట్లతో నిర్మించిన సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

రైతుల ఖాతాలకు వరిధాన్యం సొమ్ము జమ

కణేకల్లు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా రైతులు పండించి ప్రభుత్వానికి విక్రయించిన వరిధాన్యం సొమ్ము రెండురోజులుగా రైతుల ఖాతాలోకి జమ అవుతోంది. మొదటి విడతలో అనేక మంది రైతులకు 48 గంటల్లోపే సొమ్ము జమ కాగా మే 9 నుంచి 19 మధ్య విక్రయించిన 280 మంది రైతుల సొమ్ము కొద్దిగా ఆలస్యమైంది. దాదాపు 25,600 క్వింటాళ్లకు సంబంధించి రూ.5.96 కోట్ల సొమ్ము అందాల్సి ఉండగా మంగళవారం నుంచి రైతుల అకౌంట్‌లోకి జమ అవుతున్నట్లు మెసేజ్‌లు వస్తున్నాయి.

మానవహక్కుల సంఘం ఉపాధ్యక్షుడిగా భాస్కర్‌నాయుడు

పుట్లూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మానవహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని పి.చింతలపల్లి గ్రామానికి చెందిన గుత్తా భాస్కర్‌నాయుడును నియమించినట్లు బుధవారం ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గుత్తా భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ ప్రజల హక్కులకు భంగం వాటిల్లితే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఏపీఓగా లక్ష్మీకాంతాబాయి

బొమ్మనహాళ్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల ఏపీఓగా లక్ష్మీ కాంతాబాయి బుధవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విజయభాస్కర్‌ను కలసి ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న భాగ్యలక్ష్మిని శింగనమలకు బదిలీ చేయడంతో వజ్రకరూరు మండలంలో పనిచేస్తున్న లక్ష్మీకాంతాబాయిని ఇక్కడకు బదిలీ చేశారు. అందరికీ అందుబాటులో ఉండి ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ఉరవకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు మోసాలను క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్లాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వీరశైవ కల్యాణమండపంలో బుధవారం నియోజకవర్గ కార్యకర్తల సమావేశం, అనుబంధ సంఘాల నియామక అభినందన సభ నిర్వహించారు. నరేష్ కుమార్, వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కాలువ గట్టుకు మరమ్మతులు

ఉరవకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని నింబగల్లు సమీపం హెచ్చెల్సీ కాలువ గట్టు కోతకు గురికావడంతో అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువ గట్టు వద్ద భారీ కోతకు గురైన విషయం తెల్సిందే. కోతకు గురైన కాలువగట్టు అనే కథనం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైనా విషయం విదితమే. మరో పది రోజులకు కాలువకు నీరు విడుదల కానున్న నేపథ్యంలో మరమ్మతులు పనులు ముమ్మరం చేశారు.

సీపీఐ నూతన శాఖ ఏర్పాటు

గుంతకల్లు టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాతకొత్తచెరువులో మండలంలో సీపీఐ నూతన శాఖ ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి తెలిపారు. ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. కార్యదర్శిగా జగన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కల్యాడి, సూరి, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మహేష్, రాము, రామాంజనేయులు, ఎస్‌ఎండి గౌస్, దేవేంద్ర, సురేష్, మల్లయ్య, శంకరయ్య, రమేష్ పాల్గొన్నారు.

'రైతులకు మొక్కలు పంపిణీ చేస్తాం'

గుత్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అటవీశాఖ ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు ఉచితంగా మొక్కలను అందజేస్తామని స్థానిక ఫారెస్ట్ అధికారి మధుబాబు అన్నారు. అనంతపురం రోడ్డులోని సత్యసాయి పంప్ హౌస్ ఎదురుగా ఉన్న వన్యప్రాణి ఫారెస్ట్ నర్సరీలో 15 రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావాల్సిన రైతులు ఫారెస్ట్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

అర్ధనగ్న నిరసన

గుత్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజినీరింగ్ కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాజా, మురళీ, ఆదినారాయణ, రాజ్‌కుమార్, రవిశంకర్, నరసింహులు, శేఖర్ పాల్గొన్నారు.

అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

మనోహరమ్మతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి కేశవ్

కూడేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం మండలం జయపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి మంత్రి ప్రారంభించారు. మంత్రి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరి ముఖాల్లో చిరునవ్వు, సంతోషం కనిపించడంతో ఈ ప్రభుత్వం మాదేనని ప్రజల నుంచి స్పందన కనిపించిందన్నారు. గతంలో అరాచన పాలన ప్రభుత్వం ఉందని, ప్రజలను భయభ్రాంతులను చేసిందన్నారు. సంక్షేమం అంటే అన్ని పథకాలు అపేసి నాలుగు పథకాలు అమలు చేయడం కాదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడమే నాయకుడి లక్షణమన్నారు. జిల్లాలో హంద్రీ-నీవా వెడల్పు పనులు జరుగుతున్నాయని, డిస్ట్రిబ్యూరీ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అంతకుముందు జయపురం గ్రామ తెలుగు తమ్ముళ్లు మంత్రిని గజమాలతో సత్కరించి, మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 55 మంది రైతులకు 105 రకం కంది విత్తనాల ప్యాకెట్లు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, సర్పంచు వడ్డే రమాదేవి, కూడేరు సర్పంచు లలితమ్మ, మర్రిస్వామి, పరందామ, బోయ మర్రిస్వామి, నాగభూషణం, బోయసంగప్ప, నాపా ఎర్రిస్వామి, శివ, విరాంజనేయలు, రామాంజనేయులు మధు, తిప్పయ్య, ఆర్డీటీ మర్రిస్వామి, సోమశేఖర్, కృష్ణమూర్తి, మంత్రి పర్యటన సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్, సీఐ రాజు బందోబస్తు పర్యవేక్షించారు.

మాట నిలబెట్టుకున్నాం: అమిలినేని

శెట్టూరు: ఏడాదిలోనే సూపర్‌సిక్స్ పథకాలను అమలుచేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెరుగుపాలెం, ములకలేడు, తిప్పనపల్లిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా వున్నా సీఎం చంద్రబాబు ప్రతి హామీ ప్రజలకు అందించారన్నారు. గడపగడపకు ప్రజాసమస్యలు తెలుసుకుంటూ వెళుతున్న సమయంలో అక్కడే వున్న ములకలేడు సర్పంచ్ లక్ష్మీదేవి సర్పంచ్‌లకు నిధులు లేక అప్పుల పాలయ్యామంటూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యేకు ఆ మహిళా సర్పంచ్ వివరించారు. కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకుసాగుతున్నాయని సర్పంచ్ ఎమ్మెల్యేకు విన్నవించారు.

మహిళను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అమిలినేని

సుపరిపాలన టీడీపీతోనే సాధ్యం: కాలవ

కేపీకుంటలో కాలవకు స్వాగతం పలుకుతున్న మహిళలు, టీడీపీ నాయకులు

గుమ్మఘట్ట: రాష్ట్రంలో సుపరిపాలన అందించడం టీడీపీతోనే సాధ్యమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. బుధవారం గుమ్మఘట్ట మండలం కేపీ కుంట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి హాజరై ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. మహిళలు కలశాలతో ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. వృద్ధులకు ఫించన్లు పెంపు, తల్లికి వందనం పేరుతో ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం నగదు జమ చేయడంతో గ్రామాల్లోని కుటుంబాల్లో ఆనందాలు వెల్లువిరుస్తున్నాయన్నారు. కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి కాలవ సన్నన్న, బీటీ ప్రాజెక్ట్ చైర్మన్ కాలవ రాజు, కేపీ దొడ్డి నాగరాజు, ముత్తన్న, స్థానిక నాయకులు రాము, ఈరన్న పాల్గొన్నారు.

సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం: జయరాం

సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే జయరాం

గుంతకల్లు: రాష్ట్రాన్ని సమర్థవంతంగా అభివృద్ధి పథంలో నడపి సుపరిపాలనను అందించే సత్తా కేవలం సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని కసాపురం గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కసాపురం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఒక సంవత్సరంలో చేసి చూపిన అభివృద్ధిని వివరించారు. బడుగులకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లను జగన్ మూతేయిస్తే, చంద్రబాబు తిరిగి తెరిపించి పేదల కడుపు నింపుతున్నారన్నారు. ఒక కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలందరికీ రూ.15వేల తల్లికి వందనం డబ్బును ఖాతాల్లో వేసి అద్భుతాన్ని సృష్టించారన్నారు. నాయకులు బండారు ఆనంద్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, పాల మల్లికార్జున, గుమ్మనూరు వెంకటేశులు, తలారి మస్తానప్ప, రామన్న చౌదరి, హనుమంతు, పత్తి హిమబిందు, ఫజులు, ఫ్రూట్ మస్తాన్, రాయల్ వెంకటేశులు, సురేశ్, వీరేశ్, చిప్పగిరి ప్రతాప్, ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగును విజయవంతం చేయండి

రాయదుర్గంరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆవులదట్లలో శుక్రవారం నిర్వహించే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ హనుమంతు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొంటారన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు రాయదుర్గంలో..

రాయదుర్గం: సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని మూడవ వార్డులో నిర్వహించనున్నట్లు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. పోస్టాఫీస్, బార్ మారెమ్మ గుడి వద్ద నుంచి సాయంత్రం 4.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

బొమ్మనహాళ్, జూలై2(ఆంధ్రజ్యోతి): మండలంలోని చంద్రగిరి గ్రామానికి చెందిన ఎనిమిది మంది పేకాట రాయుళ్లను ఎస్ఐ నబిరసూల్ బుధవారం అరెస్టు చేశారు. చంద్రగిరి గ్రామ శివారులోని పేకాట ఆడుతున్నాట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.7,200 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి వారిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్ఐ చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

పెద్దవడుగూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని అప్పేచర్ల గ్రామ సమీపం ప్రధాన రహదారిలో ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో గుత్తిమండలం కొత్తపేట గ్రామానికి చెందిన ఆనంద్ అనే వ్యక్తి గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన మేరకు ఆనంద్ స్వగ్రామం నుంచి రాయలచెరువుకు వెళుతుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు చికిత్స నిమిత్తం గుత్తికి తరలించారు.

కేబుల్ వైరు చోరీ

యాడికి, జూలై2(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయలచెరువులో 750మీటర్ల కేబుల్‌వైరు చోరీకి గురైంది. స్థానికులు తెలిపిన మేరకు మంగళవారం రాత్రి హైస్కూల్ సమీపాన నాగేంద్ర అనే రైతుకు తోట ఉంది. తోటలో వ్యవసాయ బోరు బావి మోటారు మరమ్మతులకు గురి కావడంతో మోటారు, కేబుల్‌వైరు పైకి తీశారు. అక్కడే భద్రపరిచారు. మంగళవారం రాత్రి దొంగలు పడి కేబుల్‌వైరు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. వీటి విలువ రూ.75వేలు ఉంటుందన్నారు.

పాఠశాల పరిశీలన

శెట్టూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బుధవారం సందర్శించారు. పాఠశాలలో డెస్కులు లేవని చైర్మన్, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు విన్నవించగా రూ.40 లక్షలు తన సొంత నిధులు వెచ్చించి ఎమ్మెల్యే తెప్పించారు. త్వరలోనే పాఠశాలకు అందించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

ఎమ్మెల్యే పరామర్శ: మండలంలోని యాటకల్లు గ్రామానికి చెందిన టీడీపీ వార్డు మెంబర్ ధనలక్ష్మి భర్త బాబు లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న అతడిని ఎమ్మెల్యే పరామర్శించి మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి వైద్యం అందించాలని కోరారు. ధైర్యంగా వుండాలని అతడికి తెలిపి ఆస్పత్రికి వెళ్లేందుకు రూ.10 వేలు భార్యకు అందజేశారు.

హార్టికల్చర్‌ను అభివృద్ధి చేయాలి: ఏపీడీ

పెద్దపప్పూరు, జూలై2(ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామంలో హార్టికల్చర్‌ను అభివృద్ధి చేయాలని ఉపాధి సిబ్బందికి ఏపీడీ పుల్లారెడ్డి సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 29మంది రైతులు 84ఎకరాల్లో హార్టికల్చర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేశామన్నారు. ఫాంపాండ్ పనులను 15వతేదీకల్లా పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఎంపీడీఓ శకుంతల, ఏపీఓ గంగరాజు పాల్గొన్నారు.

రైతులు విత్తనశుద్ధి చేసుకోవాలి

ఉరవకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): పంటలు సాగు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని ఏడీఏ సత్యనారాయణ సూచించారు. వజ్రకరూరు మండలం రాగులపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఏవోలు మధుకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ఉపాధిహామీ పనులు జరగాలి

రాయదుర్గంరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామంలో ఉపాధిహామీ పనులు నిర్వహించేలా చూడాలని ఎంపీడీఓ కొండన్న సిబ్బందికి సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ప్రభుత్వం నిర్దేశించిన పండ్ల తోటల పెంపకానికి పెద్దపీట వేయాలన్నారు. 8వ తేదీన అన్ని గ్రామాల్లో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపీఓ రవి, టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రామరాజ్యం నడిచిందా?

● తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు జగన్నాథరెడ్డి

తాడిపత్రి, జూలై 2(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో రామరాజ్యం ఏమైనా నడిచిందా అని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు జగన్నాథరెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జి శైలజానాథ్ రెండురోజులక్రితం పెద్దారెడ్డిని పరామర్శిస్తూ తాడిపత్రిలో ఆటవిరాజ్యం నడుస్తోందని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పెద్దారెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వకుండా తాడిపత్రికి రావడం ఇక్కడ ఏమైనా జరుగుతుందన్న ఉద్దేశ్యంతో పోలీసులు అతనికి రక్షణ కల్పించి అనంతపురం తరలించారన్నారు. అక్కడి నుంచి మీరు పెద్దారెడ్డి ఉన్న ఇంటికి వెళ్లి పరామర్శించడం సమంజసమే కానీ మాట్లాడిన మాటలు మీకు ఏమనిపిస్తున్నాయో అర్థం కావడం లేదన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడటం ఎంతవరకు సమంజసమో మీరే ఆలోచించుకోవాలన్నారు.

ఎన్‌సీసీ క్యాంపులో విద్యార్థులకు శిక్షణ

కూడేరు, జూలై 2, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎన్‌సీసీ నగర్‌లో 6వ ఆంధ్ర బాలికల బెటాలియన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. బుధవారం క్యాంపును కర్నూలు గ్రూప్ కమాండర్ అలోక్ త్రిపాటి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఢీల్లీలోని తాల్‌సేన క్యాంపునకు ఎంపికచేసేందుకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎన్‌సీసీ అధికారి రాజ్యలక్ష్మి, తోట నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పశువుల దాణా పంపిణీ

బెళుగుప్ప, జూలై 2(ఆంధ్రజ్యోతి): పాడి రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పశువుల దాణాను బుధవారం స్థానిక పశువైద్య కేంద్రంలో డాక్టర్ మంజునాథ్ పంపిణీ చేశారు. దాణాతో పశువులు ఆరోగ్యంగా వుంటాయని అధిక పాల దిగుబడి లభిస్తాయన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

గుంతకల్లుటౌన్, జూలై2(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రూ.6,499 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద బుధవారం భిక్షాటన చేస్తూ ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇంత వరకు ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. బకాయిలు కేవలం పేపర్ ప్రకటనలకు పరిమితం అవుతున్నాయన్నారు. విద్యార్థులకు శాపంగా మారిని జీఓ77 రద్దు చేయాలన్నారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. కుళ్లాయిస్వామి, నరసింహయాదవ్, వెంకట్‌నాయక్, మంజునాథ్, అఖిల్, శివమణి, ముక్తియార్, ప్రసాద్, కార్తీక్, భాస్కర్, అన్వర్ పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు వీరేంద్రప్రసాద్ మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి వినాయక సర్కిల్ వద్ద నిరసన చేపట్టారు. జిల్లా కోశాధికారి బండారు శంకర్ పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

గుత్తి: కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని 9వ వార్డులో బుధవారం ఇంటింటి పర్యటన చేపట్టారు.

పుట్లూరు: ఎస్. కొండేపల్లిలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ బాల రంగయ్య, సుదర్శన్‌నాయుడు పాల్గొన్నారు.

యల్లనూరు: సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు.

తాడిపత్రి: పట్టణంలోని నందపాడు, భగత్‌సింగ్‌నగర్, సంజీవనగర్, ఫడమటిగేరి, పాతకోట కాలనీల్లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం చేపట్టినట్లు టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్‌నాయుడు తెలిపారు.

కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఓబుళాపురం గ్రామస్థులు

డీ.హీరేహాళ్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓబుళాపురం గ్రామ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న లోహిత్ కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డికి ప్రజలు వినతిపత్రం సమర్పించారు. బుధవారం ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు, మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు తాయప్ప, గ్రామస్థులు తహసీల్దార్‌ను కలిసి విన్నవించారు. సర్వే నంబర్ 25, 26లో చాలా రోజులుగా భవన నిర్మాణాన్ని చేపడుతున్నారన్నారు. నిర్మాణానికి సంబంధించి గ్రామస్థులు విచారించగా అక్కడ ఒక కెమికల్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నారని, గతంలో కర్ణాటక బళ్లారి తదితర ప్రాంతాలలో ఈ కెమికల్ ఫ్యాక్టరీని ప్రజలు వ్యతిరేకించడంతో నిలిపివేశారన్నారు. విచారించి గ్రామానికి ఇబ్బందికరంగా ఉన్న కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

రైతు సమస్యపై దృష్టి: తహసీల్దార్

రైతుతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి తహసీల్దార్ రాము

యల్లనూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): రైతు సమస్యలపై దృష్టి సారించినట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ రాము అన్నారు. ఏడాదికాలంగా మండలంలో ఇన్‌చార్జి తహసీల్దార్ పాలన కొనసాగుతోందని ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైంది. స్పందించిన ఇన్‌చార్జి తహసీల్దార్ దీర్ఘకాలంగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని పత్రికలో రావడంతో రీసర్వేలో భూ సమస్య ఎదుర్కొంటున్న కాచర్లకుంట గ్రామానికి చెందిన రైతు చంద్రశేఖర్‌రెడ్డి విషయంపై స్పందించారు. వెంటనే వీఆర్వో ద్వారా రైతును కార్యాలయానికి పిలిపించి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ భూమి మార్పు, చేర్పులపై ఇంకా ప్రభుత్వం నుంచి నివేదికలు రాలేదని వచ్చిన వెంటనే మార్పు చేయిస్తానని రైతులకు తెలియజేశారు.

దేవాలయ భూముల వేలం

కణేకల్లు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్యం గ్రామంలో వెలసిన కల్లేశ్వర, బసవేశ్వరస్వామి ఆలయ భూములను ఏడాది కౌలుకు బుధవారం వేలం వేశారు. ఈఓ దేవదాసు, ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, ధర్మకర్త విజయ్ ఆధ్వర్యంలో 59.84 ఎకరాల భూమికి సంబంధించి వేలం నిర్వహించగా 39 మంది రైతులు వేలంపాటలో పాల్గొన్నారు. ఏడుగురు రైతులు భూములను దక్కించుకోగా రూ.8.11 లక్షల ఆదాయం లభించింది. గ్రామపెద్దలు శరభనగౌడ్, అశోక్, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, విజయ్‌కుమార్, శ్రీరాములు, అర్చకులు వీరభద్రస్వామి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పామిడి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డిప్యూటీ ఎంపీడీఓ దామోదర్‌రెడ్డి తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసకువచ్చారు. పట్టణంలో ఎస్‌బీఐ కాలనీ వెనుక కాలనీలో సీసీ రోడ్లు మాత్రమే నిర్మించడంతో డ్రైనేజీ సమస్య తలెత్తుతోందన్నారు. ఈఓ అశ్వత్థమనాయుడు, ఎన్డీయే కూటమి నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ చౌదరి, గౌస్‌పీరా, సంజీవకుమార్, శివ, బొమ్మా మోహన్‌కృష్ణ, ధనుంజయ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

కళ్యాణదుర్గంరూరల్, జూలై2(ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆర్డీవో వసంత్‌బాబు అధికారులకు సూచించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేసిన వారిపై కేసు నమోదు చేయాలని సూచించారు. సబ్‌ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని సూచించారు. డీఎస్పీ రవిబాబు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, హాస్టల్ వార్డెన్ నాగరాజు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్‌గా సోము

ఉరవకొండ, జూలై2(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్‌గా రాయంపల్లి గ్రామానికి చెందిన ఎగ్గడి సోము ఎన్నికయ్యారు. స్థానిక రోడ్లు భవనాల వసతి గృహంలో బుధవారం జిల్లా ఇన్‌చార్జి చిన్న సుబ్బారావు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. సోము మాట్లాడుతూ.. దళితుల సమస్యలపై తనవంతుగా పోరాడతానన్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలల బంద్

రాజంపేట టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను తనిఖీల పేరుతో వేధిస్తున్నారని, అందుకు నిరసనగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సంఘం నేతలు గురువారం బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఆ సంఘం కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలకు షోకాజ్ నోటీసులు పేరుతో వేధించడం ఎక్కువయ్యాయన్నారు. దీంతో గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయని తెలిపారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES-KADAPA
(AUTONOMOUS)
(Approved by AICTE & Affiliated to SBTET, Vijayawada.
Accredited by NBA (B.Tech- EEE, ECE & CSE) & NAAC 'A' Grade)
Utukur (P), C.K. Dinne (V & M), Kadapa Y.S.R. Dist.,A.P.
Web : www.aitskadapa.ac.in
AP POLYCET COUNSELING CODE: AITK
Diploma (Polytechnic) Courses Offered :
❖ Electrical and Electronics Engineering (EEE)
❖ Electronics and Communication Engineering(ECE)
❖ Computer Engineering (CME)
Transport facility is available from Kadapa Town, Vontimitta, Rayachoti and Mydukur.
You Can avail free help desk at our campus for web options.
For Details Contact :
9603999591, 8801236667, 7386324079

ఉగ్ర కలకలం

- ఉగ్రవాదుల అరెస్టుతో ఉలిక్కిపడ్డ రాయచోటి..
- 30 ఏళ్లుగా రాయచోటిలో నివాసం
- ఉగ్రవాదుల ఇళ్ల నుంచి కీలక వస్తువుల స్వాధీనం



(రాయచోటి-ఆంధ్రజ్యోతి)

ప్రశాంతంగా ఉన్న రాయచోటి ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టుతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. 30 సంవత్సరాల క్రితం తమిళనాడు, కేరళ, కర్ణాటకలలో బాంబుదాడుల కేసుల్లో నిందితులైన అబూబక్కర్ సిద్దిక్, మొహమ్మద్ అలీ అనే ఇద్దరు ఉగ్రవాదులను యాంటీ టెర్రరిజం స్క్వాడ్ పోలీసులు సోమవారం అర్ధరాత్రి అరెస్టు చేసి తమిళనాడుకు తరలించారు. ఈ సంఘటనతో ఉగ్రవాదులు ఉన్న వీధుల్లోని జనం భయాందోళన చెందారు. ఇంతకాలం తమ పక్కన ఉన్నది ఉగ్రవాదులా? అని వణికిపోతున్నారు. అదే సమయంలో పోలీసులు సైతం 30 ఏళ్లలో ఈ ఇద్దరు ఉగ్రవాదులు రాయచోటితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో ఎంతమంది యువకుల మనస్సుల్లో విషం నింపి ఉంటారో? అని ఆరా తీస్తున్నారు.

పలు కీలక వస్తువుల స్వాధీనం

మంగళవారం అర్ధరాత్రి 2 గంటల నుంచి 4 గంటల వరకు రెండు పోలీసు బృందాలు ఉగ్రవాదుల ఇళ్లలో సోదాలు చేశారు. పట్టణంలోని కొత్తపల్లె ఉర్దూ పాఠశాల ఎదురుగా నివాసం ఉన్న అబూబక్కర్, మహబూబ్‌బాషా వీధిలో నివాసం ఉన్న మొహమ్మద్ అలీ ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాంబుల తయారీకి సంబంధించిన కీలక వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అదేవిధంగా గుట్టుగా సాగుతున్న వీరి ఉగ్ర కార్యకలాపాలకు సంబంధించి కీలక సమాచారాన్ని సైతం సేకరించినట్లు తెలుస్తోంది. చిల్లర దుకాణం నిర్వహిస్తున్న అబూబక్కర్, చీరల వ్యాపారం చేస్తున్న మొహమ్మద్ అలీలు ఒక్కోసారి రెండు, మూడు నెలల పాటు కనిపించకుండా ఎక్కడికో వెళ్లే వారని స్థానికులు చెబుతున్నారు.

ఇద్దరిదీ పెద్ద నేరచరిత్రే

1995 నుంచి పోలీసులకు దొరకకుండా పరారీలో ఉన్న అబూబక్కర్‌పైన అనేక ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిన కేసులు ఉన్నాయి. 1995 చెన్నై చింతాద్రిపేటలో హిందూ మున్నాని కార్యాలయంలో బాంబుపేలుడులో ఇతను నిందితుడు. 1995లో నాగూరులో జరిగిన పార్శిల్ బాంబుపేలుడు ఘటనలో తంగం అనే వ్యక్తి మృతి చెందాడు. ఇందులోనూ ఇతను నిందితుడు. 1999లో చెన్నై పోలీసు కమిషనర్ కార్యాలయం లక్ష్యంగా బాంబులు ఉంచడం దీంతో పాటు చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూరు, కేరళలోనూ బాంబులు ఉంచిన కేసులు ఇతడిపైన ఉన్నాయి. 2011లో మధురైలో ఎల్‌కే అడ్వానీ రథయాత్ర సమయంలో పైపు బాంబు అమర్చిన కేసులో, 2012లో వేలూరులో డాక్టర్ అరవింద్‌రెడ్డి హత్య కేసులో, 2013లో బెంగళూరు మల్లేశ్వరంలో బీజేపీ కార్యాలయం సమీపంలో బాంబు పేలుడు కేసుల్లో ఇతడు నిందితుడు. ఇతడు రాయచోటి పట్టణం కొత్తపల్లె ఉర్దూ పాఠశాల ఎదురుగా చిల్లర దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. స్థానికంగా అమానుల్లా పేరుతో నివశిస్తున్నాడు. తాను కేరళ నుంచి వచ్చినట్లు స్థానికులకు చెప్పినట్లు తెలుస్తోంది. ఇతడిని స్థానికులు కేరళ కుట్టీగా పిలుస్తారు. మొహమ్మద్ అలీ 1999లో తమిళనాడు, కేరళలో బాంబు దాడుల్లో పాల్గొన్నాడు. ఇతడు 26 ఏళ్లుగా పోలీసులకు దొరకకుండా పరారీలో ఉన్నాడు. ఇతడు రాయచోటి పట్టణం మహబూబ్‌బాషా వీధిలో నివాసం ఉంటున్నాడు. ఇతడికి ఇక్కడ సొంత ఇల్లు ఉంది. ఇతడికి చీరల వ్యాపారంతో పాటు చిల్లర దుకాణం ఉంది.

ఎందరి మనస్సులో విషం నింపారో?

తమిళనాడు, కర్ణాటక, కేరళలలో నేరాలకు పాల్పడ్డ ఇద్దరు ఉగ్రవాదులు రాయచోటిని షెల్టర్ జోన్‌గా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇక్కడికి వచ్చేసి 30 సంవత్సరాల పాటు పోలీసులకు దొరకకుండా తమ ఉగ్ర కార్యకలాపాలు నిర్వహించారు.

ఈ నేపథ్యంలో ప్రస్తుతం పోలీసులు వీళ్లకు సహకారం అందించిన వాళ్లు ఎవరనే కోణంలో విచారిస్తున్నట్లు సమాచారం. అయితే స్థానికంగా ఈ ఇద్దరు ఉగ్రవాదులు ఎటువంటి గొడవల్లో తల దూర్చిన సందర్భాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు. తమ ఉనికి బయటపడకుండా జాగ్రత్తలు తీసుకున్న ఉగ్రవాదులు ఈ ప్రాంతంలో పలువురు యువకుల మనస్సులో విద్వేషాలు రగిలేలా ఏమైనా చేశారా అనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి బయట ప్రాంతాలకు వెళుతున్న వీరు ఏమేమి చేశారు? ఎవరిని కలిశారు? అనే కోణంలో ఉన్నత స్థాయి పోలీసు విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. వీళ్లిద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి కుటుంబ సభ్యులను విచారించి.. సమాచారం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది.

మొహమ్మద్ అలీ దుకాణం వద్ద పోలీసులు

'ఆల్విన్'కు ప్రత్యామ్నాయం కలేనా..?

- నిరుపయోగంగా 305 ఎకరాల భూమి
- పరిశ్రమ ఏర్పాటు చేస్తే సద్వినియోగం



6

బుద్ధ విగ్రహం ధ్వంసం



దుండగులు ధ్వంసం చేసిన బుద్ధుడి విగ్రహం

మదనపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లె సమీపంలోని బుద్ధుడి కొండపై గౌతమ బుద్ధుడి విగ్రహంతో పాటు సీసీ కెమెరాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దిమ్మెపై నుంచి విగ్రహాన్ని కిందకు తోసేసి తల తీసేసి కాళ్ల దగ్గర పెట్టారు. ఈ ఘటన రెండు రోజుల క్రితం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. గతంలో కూడా దుండగులు ఇక్కడ మూడు విగ్రహాలు, సీసీ కెమెరాలను నామరూపాలు లేకుండా చేశారు. ఇలా ఏడాదిలో నాలుగుసార్లు విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేయడంపై ఫౌండర్ ట్రస్టీ పీటీఎం శివప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిసారి ఏదో విధంగా కొందరు వ్యక్తులు కొండపైకి వెళ్లి బుద్ధుడి విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్నారని, దీనిపై పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని, అందుకే దుండగులు బరితెగించి మళ్లీ మళ్లీ ఇదే పనిచేస్తున్నారని ఆయన వాపోయారు. ఇది ఆకతాయిల పనా? లేక ఉద్దేశపూర్వకంగా ఎవరైనా చేయిస్తున్నారా? అనే అంశంపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని లేకుంటే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

టమోటా ధరలకు రెక్కలు

- మదనపల్లెలో కిలో రూ.43

మదనపల్లె మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

మదనపల్లె టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాది రాష్ట్రాల్లో టమోటా దిగుబడి తగ్గిపోవడం, మదనపల్లె ప్రాంతాల్లో నాణ్యమైన టమోటా దిగుబడి వస్తుండటంతో టమోటా ధరలకు రెక్కలొస్తున్నాయి. నాలుగు రోజులుగా టమోటా ధర పెరుగుతూ బుధవారానికి కిలో రూ.43కు చేరుకుంది. మహారాష్ట్ర, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, రాయపూర్, ఢిల్లీ ప్రాంతాల్లో టమోటా సీజన్ పూర్తి కావడం, అక్కడ వర్షాలు ఎక్కువగా పడి టమోటా తోటలు తుడిచి పెట్టుకుపోవడంతో అక్కడికి ఎగుమతి అవుతోంది. మదనపల్లె మార్కెట్‌కు వారం క్రితం వరకు నిత్యం 1500 టన్నుల టమోటా విక్రయానికి రాగా నాలుగు రోజుల నుంచి కేవలం 1000 టన్నులు మాత్రమే వస్తోంది. దీంతో వ్యాపారుల మధ్య వేలం పాటల్లో పోటీ పెరిగి ధరలు పెరుగుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో టమోటాకు డిమాండ్ పెరిగే అవకాశాలు ఇంకా ఎక్కువగా ఉండటంతో మదనపల్లె ప్రాంతంలో టమోటాలకు ఈనెల అంతా మంచి ధరలు వచ్చే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. వచ్చే నెలలో అనంతపురం మార్కెట్‌లో సీజన్ ప్రారంభం వరకు ఈ ధరలు ఇలాగే కొనసాగుతాయని వ్యాపారులు అంటున్నారు.

పింఛన్ల కోసం వితంతువుల ఎదురుచూపు

కలికిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొత్తగా వితంతు పింఛన్లు మంజూరై రెండు వారాల పైబడుతున్నా వాటి పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారు. గత నెల 12న పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సమాయత్తమైనా అదేరోజు కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సుపరిపాలన..స్వర్ణాంధ్ర పేరుతో ఎమ్మెల్యేలు, ఎంపీలతో అమరావతిలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సమావేశం కారణంగా వితంతు పింఛన్ల పంపిణీని చివరి నిమిషంలో ప్రభుత్వం వాయిదా వేసింది. గతంలో పింఛను తీసుకుంటూ చనిపోయిన వ్యక్తి భార్యలు వితంతు పింఛన్ల కోసం రెండేళ్లుగా కొత్త పింఛన్లు మంజూరు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2023 నవంబరు 1వ తేదీ నుంచి 2024 అక్టోబరు 31 మధ్య చనిపోయిన పింఛనుదార్ల జాబితాలు అందుబాటులో ఉండటంతో వారందరికీ కొత్త పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఆ తరువాత పింఛనుదారుడు చనిపోతే వితంతు భార్యకు ఆ మరుసటి నెల నుంచి పింఛను మంజూరయ్యేలా చర్యలు తీసుకోనున్నారు. జిల్లాలో భర్తలు చనిపోయారని చెబుతున్న మొత్తం 3316 మంది వివరాలపై విచారణ చేపట్టగా అందులో 2417 మంది అర్హులుగా తేలింది. వీరందరికీ గత నెల 12వ తేదీ పంపిణీ చేసేందుకు సమాయత్తం కాగా చివరి నిమిషంలో వాయిదా పడింది. పింఛన్లకు సంబంధించిన నిధులు కూడా మున్సిపల్ కమిషనర్లకు, ఎంపీడీవోలకు అప్పట్లో విడుదల చేశారు. ఈ నిధులు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన వెంటనే పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు చెబుతున్నారు. జూలై నెల పింఛన్ల పంపిణీ కూడా పూర్తయినా కొత్త వితంతు పింఛన్ల పంపిణీ మాత్రం జరగలేదు. బుధవారం నుంచి ప్రారంభమైన సుపరిపాలన.. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లడం మొదలు పెట్టడంతో కొత్త వితంతు పింఛన్ల గురించి లబ్ధిదారులు ఆరా తీస్తున్నారు. వాస్తవానికి గత నెల పంపిణీ జరిగి ఉంటే జూలైలో అది కొనసాగేది. ఇప్పుడు రెండు నెలల పింఛను పంపిణీ చేయాల్సి ఉందని చెబుతున్నారు.

మా భూములకు రికార్డులు ఇప్పించండి

- సబ్ కలెక్టర్‌ను కోరిన గిరిజనులు

మదనపల్లె టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మా భూములను 50 ఏళ్లుగా మేమే అనుభవిస్తున్నాం.. ఒకప్పటి రికార్డులు అగ్నిప్రమాదంలో కాలిపోయాయి, ఇప్పుడు మీరే మా భూమికి రికార్డులు ఇప్పించండి అని పెద్దమండ్యం మండలానికి చెందిన గిరిజనులు సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌ను వేడుకున్నారు. బుధవారం పెద్దమండ్యం మండలం బండ్రేవు పంచాయతీ అవికేనాయక్‌తాండాకు చెందిన గిరిజనులు సబ్‌కలెక్టర్‌కు తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ పూర్వీకులు నాలుగు కుటుంబాలకు చెందిన వారు దిగువపల్లె గ్రామంలో సర్వే నెంబర్-102, 103లోని 55.56 ఎకరాలకు సంబంధించి టెన్ వన్-బీ అడంగళ్లు ఉండేవన్నారు. 30 ఏళ్ల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో ఈ రికార్డులు కాలిపోయాయన్నారు. ఇప్పుడు రీసర్వే చేసినప్పుడు కొందరు తమ భూముల్లోకి వచ్చి, అవి మావే అంటూ మాపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు విచారించి తమకు న్యాయం చేయాలని గిరిజనులు సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు విన్నవించారు. కార్యక్రమంలో గిరిజనులు గణేశ్వరి, లక్ష్మి, కాంతమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టరేట్ వద్ద పెద్దమండ్యం గిరిజన మహిళలు

సుపరిపాలనతో ప్రజల వద్దకు...

- ఏడాదిలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ..
- ఇంటింటికీ తిరిగిన ప్రజా ప్రతినిధులు

దేవపట్లలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కొత్తమాధవరంలో ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరిస్తున్న జగన్‌మోహన్‌రాజు

రాయచోటి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా ప్రజలకు చేసిన మేలు గురించి వివరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి తాము చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలు విని తక్షణం పరిష్కారం అయ్యే సమస్యల పట్ల వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రాయచోటి నియోజకర్గంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖాల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సంబేపల్లె మండలం దేవపట్ల, రౌతుకుంట గ్రామాలలో ఇంటింటికీ తిరిగారు. కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా వివరించారు. రౌతుకుంట గ్రామం దిన్నెమీదపల్లె ప్రాథమిక పాఠశాలలో పై భాగంలో విద్యుత్ వైర్లు వెళుతుండడంతో వాటిని వెంటనే తొలగించాలని మంత్రి అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. దేవపట్లలో మహిళలు తాగునీటి సమస్యను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. బోరు మోటార్లను బిగించి సమస్యను పరిష్కారిస్తామని తెలిపారు.

మదనపల్లె పట్టణం రెండవ వార్డులోని బీకే పల్లె కాలనీలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం నుంచి వివిధ పథకాల రూపంలో వచ్చిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు స్థానికులు నీటి సరఫరా, వీధిలైట్లు, రోడ్లు కాలువలు నిర్మించాలని కోరారు. పీలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి కలికిరి పట్టణంలోని బండకాడపల్లె, రాంనగర్ కాలనీలలో ప్రభుత్వ విజయాలపై కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వాల్మీకిపురం పట్టణంలోని తోటవీధి, కొత్తవీధి ప్రాంతాల్లోనూ. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరం, కొండమాచుపల్లె గ్రామాల్లో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండల పరిధిలోని చిన్నఓరంపాడు గ్రామ పంచాయతీలో నియోజకవర్గ ఇన్‌చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ఇంటంటికీ తిరిగి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పెద్దతిప్పసముద్రం మండలంలో చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ వివరించారు.



కలికిరిలో ప్రభుత్వ పథకాలపై మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి



చిన్న ఓరంపాడులో ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న ముక్కా రూపానందరెడ్డి

మదనపల్లె పట్టణ బీకే పల్లెలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

లక్ష్య సాధనకు కృషి చేయండి

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- విజన్ ప్రణాళికకు చర్యలు తీసుకోండి : కలెక్టర్ శ్రీధర్

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా రాయచోటి నియోజకవర్గ విజన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రాయచోటి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ చామకూరి శ్రీధర్, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. 175 నియోజకవర్గాలకు సంబంధించి ఒక సిస్టంను ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారని, నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్‌కు ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారన్నారు. వైస్ చైర్మన్‌గా ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా ఉంటారన్నారు. నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారని మంత్రి తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన వనరులను సమకూర్చుకుని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో 100 బెడ్లను ఏర్పాటు చేశామని, అలాగే రూ.24 కోట్లతో ట్రామాకేర్ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గువ్వలచెరువు ఘాట్ టన్నెల్ నిర్మాణానికి రూ.950 కోట్లతో టెండర్లు పిలుస్తున్నామన్నారు. కడప నుంచి పీలేరు వకు ఫోర్ లేన్‌తో రెండు ప్యాకేజీ రోడ్లు వస్తున్నాయని తెలిపారు. గండి రోడ్డు కూడా మరమ్మతులు చేస్తున్నామని, రింగు రోడ్డు కూడా ఫోర్ లేన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. కలెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కార్యాలయంలో ఐదు మంది సచివాలయ సిబ్బంది చొప్పున ఆరు నియోజకవర్గాల్లో 30 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు.

మూసివేసిన ఆల్విన్ కర్మాగారం స్థానంలో ఏదో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని నందలూరు మండలవాసులు కోరుకుంటున్నారు. జిల్లాలో చెన్నై, ముంబై ప్రధాన రైలు రోడ్డు మార్గానికి అనుసంధానంగా ఎక్కడా భారీ పరిశ్రమ చేసేంత విస్తీర్ణంలో భూమిలేదు. నందలూరు మండల కేంద్రంలోని ఆల్విన్ రిఫ్రిజిరేటర్ల కర్మాగారం స్థలం మాత్రం దీనికి మినహాయింపు. ఇక్కడి 305 ఎకరాల భూమి సైతం తనను ఎవరు సద్వినియోగం చేస్తారా అని ఎంతోకాలంగా ఎదురు చూస్తోంది



'ఆల్విన్'కు ప్రత్యామ్నాయం కలేనా..?

● నిరుపయోగంగా 305 ఎకరాల భూమి ● పరిశ్రమ ఏర్పాటు చేస్తే సద్వినియోగం ● ప్రభుత్వం చొరవ చూపాలంటున్న స్థానికులు

నందలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ప్రాంత ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో 1984లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆల్విన్ కర్మాగారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 1989-90 నాటికి 800 మంది సిబ్బందితో కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైంది. పలు కారణాల వల్ల 1999లో ఈ కర్మాగారం ఓల్టాస్ అనే ప్రైవేటు సంస్థ పరమైంది. 2021లో దీనిని ఎలక్ట్రోలక్స్ సంస్థ కొనుగోలు చేసింది. అప్పటి నుంచి ఇప్పటిదాకా ఆ సంస్థ కర్మాగారం పునరుద్ధరణకు యత్నించిన దాఖలాలు లేవు. కొందరు పారిశ్రామికవేత్తలు ఈ కర్మాగారాన్ని కొనేందుకు ముందుకు వచ్చినా ప్రస్తుత యజమాని అధిక ధర చెప్పడంతో వెనుదిరిగి వెళ్లారని సమాచారం. మరోవైపు జిల్లా రాజకీయ నేతల అండతో కొందరు ఈ భూమితో స్థిరాస్థి వ్యాపారం చేసేందుకు యత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. మూతపడిన కర్మాగారం భవనాలు ప్రస్తుతం అసాంఘిక శక్తులకు నిలయంగా మారాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆల్విన్ రిఫ్రిజిరేటర్ల కర్మాగారం కడప - చెన్నై ప్రధాన రైలు, రోడ్డు మార్గంలో ఉంది. ఈ స్థలం చెన్నైకు 250 కిలోమీటర్లు, రేణిగుంట విమానాశ్రయానికి 100 కిలోమీటర్లు, కడప విమానాశ్రయానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. నందలూరులోనే రైల్వేస్టేషన్ ఉంది. ఇలా అన్నిరకాలుగా ఈ స్థలం ఏ భారీ పరిశ్రమకైనా ఎంతో అనుకూలంగా ఉంది. మాజీ ఎంపీ సాయిప్రతాప్ కేంద్ర ఉక్కు, గనుల సహాయమంత్రిగా ఉన్నప్పుడు నందలూరు రైల్వే కేంద్రంలోని పాత రైల్వే లోకోషెడ్ స్థలాన్ని ఈ ఆల్విన్ కర్మాగార స్థలాన్ని కలిపి బీహెచ్‌సీఎల్ ఆధ్వర్యంలో కర్మాగారం ఏర్పాటు చేసేందుకు యోచించారు. కేంద్ర అధికారుల బృందం వచ్చి స్థల పరిశీలన కూడా చేసి వెళ్లింది. రైల్వే, జాతీయ రహదారులకు చాలా దగ్గరగా ఉన్న సుమారు 300 ఎకరాలకు పైగా భూమి భారీ కర్మాగారాలకు ఎంతో అనుకూలమైన స్థలమని ఆ బృందం వ్యాఖ్యానించింది. ఆ తర్వాత సాయిప్రతాప్ మంత్రి పదవి కోల్పోగా ఆ ప్రతిపాదనకు అక్కడే ఫుల్‌స్టాప్ పడింది. ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నందలూరులో ఆల్విన్ కర్మాగారం ఏర్పాటు చేసి వందలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే, ఆ తర్వాత వచ్చిన పాలకులు ఈ కర్మాగారాన్ని మూసివేయించి ప్రైవేటు పరం చేశారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం , కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఇక్కడ భారీ పరిశ్రమను ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ తక్షణం ఈ స్థలంపై దృష్టి సారించి కొత్తగా ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమ లేదా విద్య, వైద్య వైజ్ఞానిక పరిశోధన శిక్షణ సంస్థను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో అన్నిరకాల మౌలిక వసతులు పుష్కలంగా ఉన్న ఈ స్థలంలో ఏదైనా ప్రత్యామ్నాయ భారీ పరిశ్రమ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థనైనా ఏర్పాటు చేసి స్థానికులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించాలని స్థానికులు ఆశిస్తున్నారు.

ముళ్ల పొదల్లో నిరుపయోగంగా సిబ్బంది క్వార్టర్స్

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

మూతపడిన ఆల్విన్ కర్మాగారాన్ని పునరుద్ధరించాలి. ఆ స్థానంలో ప్రత్యామ్నాయ పరిశ్రమను ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.

- డాక్టర్ అరిగె రాంప్రసాద్, బీజేపీ రాజంపేట అసెంబ్లీ కోకన్వీనర్

మా భూములు మాకు ఇప్పించండి

స్థానికంగా ఉపాధి కలుగుతుందన్న ఆశతో భూమిని ఇచ్చాం. ఆ భూమికి సంబంధించి నష్టపరిహారం కూడా ఇవ్వలేదు. ఉద్యోగాలు కల్పించలేదు. కర్మాగారం మూత పడినందున మా భూముల్ని తిరిగి ఇస్తే మేం వ్యవసాయం చేసుకుంటాం.

- వేపగుంట సామ్రాజ్, స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షుడు నాగిరెడ్డిపల్లె

మహిళ ఆత్మహత్య

లత మృతదేహం

రామాపురం, జూలై2(ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపులు తాళలేక ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీ మన్నేరువాండ్లపల్లెకు చెందిన మన్నేరు లత (38) వితంతువు. తనను ప్రేమించాలని, లేకపోతే చనిపోతానంటూ అదే గ్రామానికి చెందిన ఏనుగుల శివ అనే వ్యక్తి కొంత కాలంగా ఆమెను వేధించేవాడు. ఆ విషయం కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక మంగళవారం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వేలూరు సీయంసీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకుని..

మదనపల్లె అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు పట్టణంలోని అమ్మినేని వీధికి చెందిన రాజేంద్రప్రసాద్ (50)రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. ఇటీవల వ్యాపారం మందగించడంతో అప్పులు అధికమయ్యాయి. దీంతో మనోవేదనకు గురైన ఆయన బుధవారం ఇంట్లో తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు సమాచారం అందించడంతో వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్నిమదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఇతనికి భార్య, లత, కుమార్తె ఉంది. వన్‌టౌన్ సీఐ ఎరిసావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

అక్రమంగా కేసు నమోదు చేశారని కౌన్సిలర్ ఆందోళన

పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న కౌన్సిలర్ ప్రసాద్‌బాబు , అనుచరులు

మదనపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వాహన పార్కింగ్‌ప్రదేశం నుంచి బయటకు వచ్చే క్రమంలో ఇద్దరి మధ్య జరిగిన చిన్నపాటి వివాదం ఘర్షణకు దారి తీసింది. చివరకు అది కేసులు, ఆందోళన దశకు చేరుకుని చివరికి కౌంటర్ కేసు నమోదుతో ముగిసింది. మదనపల్లె పట్టణం ఆరో వార్డు కౌన్సిలర్ ప్రసాద్‌బాబు బుధవారం స్థానిక గొల్లపల్లెలోని పార్కింగ్ ప్లేస్ నుంచి కారులో బయటకు వస్తుండగా, ఎదురుగా వచ్చిన సుధాకర్‌నాయుడు మధ్య దారి వదిలే విషయంలో వివాదం ఏర్పడింది. చివరకు అది ఘర్షణకు దారి తీసింది. దీంతో తనపై దాడి చేశారంటూ సుధాకర్‌నాయుడు ఫిర్యాదు చేయడంతో కౌన్సిలర్ ప్రసాద్‌బాబుపై స్థానిక టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ప్రసాద్‌బాబు.. బుధవారం తనకు జరిగిన అన్యాయంపై పోలీసులను నిలదీశారు. తనపై దాడి జరిగితే..తనపైనే కేసు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇదంతా రాజకీయంగా వెనుకుండి నడిపిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని గొల్లపల్లె వాసులతో కలసి టూటౌన్ స్టేషన్ ముందు బైఠాయించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు.. మీరూ ఫిర్యాదు చేయండి.. వారిపై కూడా కేసు నమోదు చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ క్రమంలో ఇరువర్గాలపై కేసు నమోదు చేయడంతో వివాదం సద్దు మణిగింది.

దళారులను నమ్మి విత్తనాలు కొనవద్దు

● జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

వరినాట్లపై సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

ఒంటిమిట్ట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైతులు దళారులను నమ్మి విత్తనాలు కొనుగోలు చేయరాదని జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ సూచించారు. బుధవారం మండలంలోని చెర్లోపల్లె, నడింపల్లెల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు అధీకృత డీలరు దగ్గ ర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలన్నారు. వరినాట్లువేసే ప్రతి రైతు నారు కొనలు తుంచి నాటాలన్నారు. దీనికారణంగా కాండం తొలుచు పురుగు ఉధృతిని నివారించవచ్చునన్నారు. జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులను సాగుచేసి గుత్తిలో కలియదున్నడం వల్ల మొక్కకు పోషకాలు ఎక్కువగా అందుతాయన్నారు. గుత్తిలో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వేయాలన్నారు. వరినాటే పొలాల గట్లపై కూరగాయలు పండిస్తే అదనపు ఆదాయం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రభాకర్‌రెడ్డి, వీఏఏ చంద్రమోహన్, వీహెచ్ఏ ప్రియదర్శిని, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులకే అధికారుల అండ!

● కలెక్టర్‌కు పూజారివాండ్లపల్లె వాసుల ఫిర్యాదు

రాయచోటి (కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామ సమీపంలోని పెద్ద చెరువును ఆక్రమించడంతో పాటు, అందులో బోరు వేసి పంటలు సాగు చేస్తున్న రెవెన్యూ అధికారులు ఆక్రణదారులకే కొమ్ముకాస్తున్నారని పూజారి పెద్దసుబ్బరాయుడు, రామాంజులు, చిన్నసుబ్బరాయుడు, నివాసులు బుధవారం కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. .. టి.సుండుపల్లె మండలంలోని చిన్నగొల్లపల్లె గ్రామం పూజారివాండపల్లెకు సమీపంలోని పెద్దచెరువులోని ఎకరాకు పైగా భూమిని గ్రామానికి చెందిన ముద్దం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు ఆక్రమించి, బోరు వేసి సాగు చేసుకుంటున్నారు. గ్రామానికి పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలాన్ని సైతం ఆక్రమించి మామిడి, టెంకాయ మొక్కలు నాటడంతోపాటు, పైరు సాగు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలోని రస్తాను సైతం ఆక్రమించి అడ్డంగా గోడలు కట్టి దారి లేకుండా చేశారన్నారు. ఆక్రమణలను తొలగించాల్సిన అధికారులు ,ఆక్రమణదారులకు అండగా నిలుస్తూ పట్టా స్థలంలో దారి ఇవ్వాలంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.

నాణ్యమైన బోధన అందించాలి

ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఐటీడీఏ అధికారి మల్లికార్జునరెడ్డి

తంబళ్లపల్లె, జూలై 2 (ఆంధ్ర జ్యోతి): విద్యార్థులకు మెరుగుగా విద్యా బోధన చేయాలని ఐటీడీఏ నెల్లూరు ప్రాజెక్టు అధికారి మల్లికార్జునరెడ్డి సూచించారు. బుధవారం ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తేజశ్వినితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌలికవసతులు, తాగునీరు, వంటగది, మరుగు దొడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. తాగునీటి ట్యాంకులను నెలకు రెండు సార్లు శుభ్రం చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల తో ముఖాముఖి నిర్వహించి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలిం చారు. భోజనం నాణ్యతను అడిగి తెలుసుకుని, మెనూ మేరకు రుచికరమైన భోజనాన్ని అందించాలని వంట నిర్వాహకులకు సూచిం చారు. గతేడాది కంటే ఈ ఏడాది పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు త్వరలో రెగ్యులర్ ప్రిన్సిపాల్, పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు. పాఠశాల నూతన భవనం మంజూరుకు ప్రతి పాదనలు పంపామని తెలిపారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రంగనాయకులు ఉన్నారు.

అసభ్య పోస్టింగులపై పోలీసులకు ఫిర్యాదు

ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న జనసేన నేతలు

తంబళ్లపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, సోషల్ మీడియాలో అసభ్యకరమైన మాటలు, మార్ఫింగ్ ఫొటోలతో పోస్టులు పెడుతున్న కన్నెమడుగు సురేష్‌పై కేసు నమోదు చేయాలని జనసేన నేతలు బుధవారం తంబళ్లపల్లె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి బేరి శీన ఆధ్వర్యంలో ఎద్దుల నర సింహులు, పవన్‌రెడ్డి, మనోహర్, సోము శేఖర్ రెడ్డి ఎస్ఐ ఉమా మహేశ్వర్‌రెడ్డిని కలిసి అభ్యంతకర పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పీఎం సూర్యఘర్ యోజనను సద్వినియోగం చేసుకోండి

● విద్యుత్‌శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ జానకీరామ్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీజీఎం జానకీరామ్

రాయచోటిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ జానకీరామ్ సూచించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని సాయిశుభ కల్యాణ మండపంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటి డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు, ఉద్యోగులు, కార్మికులతో ముఖాముఖి నిర్వహించి సెక్షన్‌ల వారీగా సమీక్ష నిర్వహించారు. వినియోగదారులు అడిగిన పలు సమస్యలకు సవివరంగా సమాధానాలిచ్చారు. ఈ పథకానికి సంబంధించిన కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒకసారి పెట్టుబడి పెట్టి సోలార్ ప్యానల్ అమర్చుకోవడం ద్వారా 25 ఏళ్ల పాటు సున్నా కరెంటు బిల్లుతో సంతోషంగా జీవించవచ్చునన్నారు. ఈ పథకం కేవలం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పథకానికి బ్యాంకు వారు ఏడు శాతం వడ్డీతో 90 శాతం రుణం ఇస్తారని, సోలార్ ప్లాంట్ అమర్చే వారికి వన్ కిలో వాట్‌కు రూ.30 వేలు, 2 కిలో వాట్స్‌కు రూ.60 వేలు, 3 కిలో వాట్స్‌కు రూ.78 వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. సోలార్ ప్లాంట్ అమర్చుకునే బీసీ వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.20 వేలు ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెట్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ రాయచోటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యుగంధర్, ఈశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చాంద్‌బాషా, విజయ్‌కుమార్‌రెడ్డి, నాగమునిస్వామి, అధికారులు, సిబ్బంది, వినియోగారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

మాయమాటలతో మభ్యపెట్టేందుకు జగన్ యత్నాలు

● నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిశోర్, టీడీపీ పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి

వాల్మీకిపురం, జూలై2: గడిచిన ఎన్నికల్లో ఘోర ఓటమిని చవిచూసిన వైఎస్ జగన్ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర టీడీపీ పరిశీలకులు, పీలేరు నియోజకవర్గ అబ్జర్వర్ సుధాకర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా అధిగమించి, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో జగన్ నిరుపేద కుటుంబాలను మోసం చేశాడని, ప్రస్తుత ప్రభుత్వం తల్లికి వందనం పథకంతో ప్రతి విద్యార్థికీ న్యాయం చేసి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. కూటమి పాలనపై బురద చల్లేందుకు వైసీపీ నేతలు కుయుక్తులు పన్నుతున్నారని, ఇందులో భాగంగా ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని ఆరోపించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ నిరుపేదలందరికీ లబ్ధి చేకూర్చిందని, ఆగస్టు 15 నాటికి మరో రెండు పథకాల అమలుతో ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు.

9న అంగన్‌వాడీల సార్వత్రిక సమ్మె

● ఐసీడీఎస్ సూపరింటెండెంట్‌కు నోటీసు

ఐసీడీఎస్ సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసును అందజేస్తున్న అసోసియేషన్ లీడర్లు

రాయచోటిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కారంకోసం ఈ నెల 9న కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని అంగన్వాడీలందరూ పాల్గొంటారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరి తెలిపారు. బుధవారం వారు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం సూపరింటెండెంట్ లక్ష్మీదేవికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ ఎలాంటి ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పెన్షన్, గ్రాట్యుటీ ఇన్సూరెన్స్, సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్న అంగన్‌వాడీలను యాప్‌ల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేధిస్తున్నా యన్నారు. మినీ అంగన్వాడీలకు మెయిన్ హోదా కల్పించిన కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు రేణుక, శశికళ, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు సందర్భంగా ఘర్షణ

● పోలీసు, రెవెన్యూ అధికారుల సమక్షంలో బాహాబాహీ
● ఇద్దరికి గాయాలు ● పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అశోక్, రామాంజులు

సుండుపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆక్రమణలు తొలగించేందుకు వెళ్ళిన తహసీల్దారు ముందే గ్రామం లోని ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో ఇద్దరికి గాయాలు కాగా, పోలీసులు కేసు నమోదు చేశారు మండలంలోని. బుర్రలదిన్నెపల్లెకు దక్షిణ భాగాన సర్వే నెంబర్ 395లోని రహదారితోపాటు ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన ఇంటిని తొలగించి పొలాలకు వెళ్లేందుకు దారి కల్పించాలని భూమారపు రామాంజనేయులు, అశోక్ హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు, ఆ కేసు ఈ నెల 3వ తేదీన విచారణకు వస్తోంది . ఈ నేపథ్యంలో తహసీల్దార్ మహబూబ్ చాంద్, సుండుపల్లె ఎస్ఐ శ్రీనివాసులుతో కలసి బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆక్రమణలు తొలగించేందుకు గ్రామానికి వెళ్లారు. దీంతో మంగిరి సురేష్, భూమారపు శంకర, భూమారపు జయరాం, మద్దికారి వెంకటరమణ తదితరులు కట్టెలు, రాళ్లతో ఫిర్యాదుదారులపై దాడి చేసి చంపేస్తామని బెదిరించారు. దీంతో అశోక్, రామాంజులు తీవ్రంగా గాయపడ్డారు.ఈ నేపథ్యంలో తమపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భూమారపు అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ ఘటనపై తహసీల్దార్ మహబూబ్‌చాంద్‌ను వివరణ కోరగా పై అధికారుల ఆదేశాల మేరకు ఆక్రమణలు తొలగించేందుకు వెళ్లామని, ఆ సమయంలో దాడి చేసుకున్నట్లు తెలిపారు.

పలువురిపై కేసు నమోదు

ఈ ఘటనలో దాడికి పాల్పడిన మంగిరి సురేష్, భూమారపు శంకర, భూమారపు జయరాం, మద్దికారి వెంకటరమణతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం సభ్యులు

సిద్దవటం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి నగలు, నగదు అపహరించుకు వెళ్లారు. పోలీసుల కథనం మేరకు మండలంలోని మాధవరం-1 గ్రామం పదో వీధిలో నివాసం ఉన్న మోదుగుల నరసింహులు ఉపాధి నిమిత్తం కువైత్‌కు వెళ్లగా, భార్య లక్ష్మీ ప్రసన్న, తండ్రి నరసింహులు ఇంట్లో ఉంటున్నారు. ఆదివారం ఉదయం అతని తండ్రి మృతి చెందడంతో లక్ష్మీ ప్రసన్న ఇంటికి తాళం వేసి మృతదేహాన్ని సొంత గ్రామమైన పొత్తపికి దహన సంస్కారాల నిమిత్తం తీసుకువెళ్లింది. విషయం తెలుసుకున్న మోదుగుల నరసింహులు కూడా సోమవారం పొత్తపికి తిరిగి వచ్చాడు. కాగా, మంగళవారం రాత్రి మాధవరంలోని వారి ఇంట్లో దొంగలు పడి 8 తులాల బంగారం, రూ.30 వేలు నగదు, ఒక మొబైల్ ఫోను అపహరించుకు వెళ్లాడు. బుధవారం తిరిగి వచ్చిన కుటుంబసభ్యులు చోరీ విషయం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ మహమ్మద్ రఫీ, ఏఎస్ఐ సుబ్బరామచంద్ర సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం సాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

కలికిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కలికిరి టోల్ గేట్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు వినేష్ (28) మృతి చెందాడు. కర్ణాటకకు చెందిన తుఫాన్ వాహనం ఢీ కొట్టడంతో జరిగిన ప్రమాదం తెలిసిందే. ఈ ప్రమాదంలో గాయ పడిన వినేష్ తిరుపతి రూయా వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. కలికిరి సర్పంచు ఎల్లయ్య కుమారుడైన వినేష్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. బుధవారం రాత్రి ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యోగేష్ రెడ్డి ఎల్లయ్యను పరామర్శించారు. వినేష్ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ములకలచెరువు వాసి దుర్మరణం

రమణ(ఫైల్)

ములకలచెరువు, జులై 2(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర - తెలంగాణ సరిహద్దులో బొలెరో వాహనాన్ని మహారాష్ట్రకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ములకలచెరువు వాసి దుర్మరణం పాలయ్యాడు. స్థానికుల కథనం మేరకు... ములకలచెరువులోని వినాయకనగర్‌కు చెందిన పప్పు రమణ(45) తంబళ్లపల్లె రోడ్డులో ఎరువుల ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నాడు. మమారాష్ట్ర - తెలంగాణ సరిహద్దులో నర్సరీలు ఏర్పాటు చేసి టమోటా, మిరప, వంకాయ మొక్కలు విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం బొలెరో వాహనంలో మహారాష్ట్ర రాష్ట్రం గుడిహత్నూర్‌కు వెళ్లాడు. అక్కడ పనులు ముగించుకుని స్వ గ్రామానికి వస్తుండగా మహారాష్ట్ర -తెలంగాణ సరిహద్దులోని అంబాటి ఘాట్‌లో బొలెరో వాహనాన్ని మహారాష్ట్రకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో పప్పు రమణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని బుధవారం ములకలచెరువుకు తరలించి అంత్య క్రియలు నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పించి సానుభూతిని తెలియజేశారు.

శభాష్.. నరసింహుడు!

● రైలు కింద పడేందుకు సిద్ధమైన యువకుడిని కాపాడిన ఎస్ఐ
● ప్రశంసించిన స్థానికులు

యువకుడి కుటుంబానికి కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ నరసింహుడు

ములకలచెరువు, జులై 2(ఆంధ్రజ్యోతి): ఒక నిండు ప్రాణం కాపాడిన ములకలచెరువు ఎస్ఐ నరసింహుడును స్థానికులు ప్రశంసిస్తున్నారు. స్థానికుల కథనం మేరకు.. స్థానిక ఉమాశంకర్ కాలనీకి చెందిన సాయికుమార్ గుజరీ వ్యాపారం చేస్తుంటాడు. ఇతనికి భార్య రోజా, 15 రోజుల కుమార్తె ఉంది. గురువారం సాయంత్రం భార్యతో గొడవపడ్డాడు. రైలు కిందపడి చనిపోతానని చెప్పి వెళ్ళాడు. సమీపంలోని రైల్వేట్రాక్ వద్దకు వెళ్లి పట్టాలపై పడుకున్నాడు. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ నరసింహుడు అక్కడికి చేరుకుని పట్టాల మీద పడుకుని ఉన్న యువకుడిని పైకి లేపి పక్కకు పిలుచుకెళ్ళారు. ఇదే సమయంలో ముంబై నుంచి నాగర్‌కోయిల్‌కు వెళ్తున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు అటుగా వెళ్ళింది. సరైన సమయానికి యువకుడిని కాపాడిన ఎస్ఐ నరసింహుడును స్థానికులు అభినందించారు. సాయి కుమార్‌తో పాటు భార్య రోజా, కుటుంబీకులను ఎస్ఐ నరసింహుడు స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

సాగుకు 'డ్రోన్' సాయం

- 80 శాతం రాయితీపై అందిస్తున్న ప్రభుత్వం
- రైతన్నకు ఖర్చు, సమయం ఆదా
- రైతు సంఘాలకు అధికారుల అవగాహన

డ్రోన్ పనితీరును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ప్రొద్దుటూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాడి మేడికి కాలం చెల్లింది. నాగలి పట్టి పొలం దున్నే రైతన్నలు అరుదుగా కనిపిస్తున్నారు. కాలానికి అను గుణంగా అధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో పంటలు సాగు చేసేందుకు రైతులు ఉత్సుకత కనబరుస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోంది. ఆధునిక పరికరాలను సబ్సిడీపై అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో డ్రోన్ వినియోగం పెరిగిపోతోంది. అటు వేడుకల్లో, ఇటు నిఘా వ్యవస్థలోనూ వీటిని ముమ్మరంగా వినియోగిస్తున్నారు. అదే విధంగా ఇప్పుడు డ్రోన్ల సాయంతో వ్యవసాయ పనులకు రైతన్నలు సంసిద్ధమవుతున్నారు. రైతులు బృందాలుగా ఏర్పడితే ప్రభుత్వం 80 శాతం రాయితీపై డ్రోన్లను అందిస్తోంది.

జిల్లాలో రైతు సంఘాలకు 42 యూనిట్లు అందజేయాలని వ్యవసాయ అధికారుల లక్ష్యం. జిల్లాలోని 36 మండలాల నుంచి రైతు బృందాలు దరఖాస్తులు చేసుకున్నాయి. వ్యవసాయానికి వినియోగించే డ్రోన్ విలువ రూ.9.80 లక్షలు. రైతు సంఘం తరుపు చెల్లించాల్సిన నగదు రూ.1.96 లక్షలు. ప్రభుత్వం అందించే రాయితీ రూ.7.84 లక్షలు. ముందుగా రైతు సంఘాలు చెల్లించాల్సింది రూ.5 లక్షలు. ఇప్పటి వరకు జిల్లాలో (మంగళవారం నాటికి)రైతు సంఘాలకు 15 డ్రోన్లను అందించగా మరో మూడు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. డ్రోన్ వినియోగంపై ఇప్పటికే ఆయా రైతు సంఘాలకు శిక్షణ అందించారు.

రైతుమిత్ర సంఘానికి సబ్సిడీపై అందించిన డ్రోన్ కిట్

రైతు సంఘం ఖాతాకు రాయితీ జమ

వ్యవసాయ పనులకు ఉపకరించే డ్రోన్లను ప్రభుత్వం సంఘాలకు అందజేస్తుంది. అయిదు మంది రైతులు ముందుగా బృందంగా ఏర్పడాలి. ఆ బృందం తరుపు రూ.5 లక్షలను బ్యాంకులో డిపాజిట్ చేయాలి. దానికి అనుగుణంగా బ్యాంకు, మిగిలిన సొమ్మును రుణంగా అందిస్తుంది. ఆ మొత్తంతో డ్రోన్‌ను కొనుగోలు చేసిన తర్వాత దానిని రైతు సంఘాలకు అందిస్తారు. తర్వాత ప్రభుత్వం అందించే రాయితీ సొమ్ము రైతు సంఘం ఖాతాకు జమ చేస్తారు.

డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారిని పరిశీలిస్తున్న దృశ్యం

రైతులకు ఎంతో ఉపయోగం

పంటలకు మందులను పిచికారి చేయడం, నానో ఎరువుల పిచికారికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతాయి. లక్ష్యాలకు అనుగుణంగా రైతు సంఘాలకు వ్యవసాయ శాఖ అవగాహన కల్పిస్తోంది. డ్రోన్ వినియోగంపై ఇప్పటికే ఆయా సంఘాలకు శిక్షణ ఇచ్చారు. సాగులో డ్రోన్ వినియోగం ఎంతగానో సహాయ పడుతుంది. సేద్యం సులభతరం అవుతుంది.

- డాక్టర్ సాంబ వరహరికుమార్,
వ్యవసాయ శాఖాధికారి, ప్రొద్దుటూరు.

30 శాతం ఎరువుల్లో ఆదా

సాగులో కూలీల కొరత రైతులను ఇబ్బంది పెడుతోంది. పంటకు సరైన సమయంలో మందుల పిచికారి చేయాలన్నా, నీటిలో కలిసే ఎరువులు, నానో ఎరువులు వేసేందుకు డ్రోన్‌ను ఉపయోగించవచ్చు. దీని వలన కూలీల ఖర్చుతోపాటు సమయం కలిసి వస్తుంది. మునుపటి పాత పద్ధతిలో వినియోగించే ఎరువుల్లో డ్రోన్‌ను ఉపయోగించడం ద్వారా 30 శాతం ఎరువులు ఆదా అవుతాయి. మందు కూడా మొక్కలకు సమానంగా అందుతుంది. పురుగుల మందు పిచికారి సమయంలో మనుషులపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. డ్రోన్ వినియోగిస్తే ఆ ఇబ్బంది ఉండదు. అన్ని రకాల పంటలకు మందుల పిచికారి కోసం ఈ పరికరాన్ని ఉపయోగించవచ్చు. స్ప్రేయర్‌తో ఎకరాకు 200 లీటర్ల నీరు అవసరమైతే డ్రోన్‌తో 10 లీటర్లు సరిపోతుంది. డ్రోన్‌లో 10 లీటర్ల పురుగు మందులను మోసుకెళ్లే డ్రమ్ము ఉంటుంది. ఎకరాకు మందులు పిచికారి చేయడానికి కనీసం 8-10 నిమిషాల్లోపు సమయం పడుతుంది.

ట్రిపుల్‌ఐటీ మెస్‌లను స్వచ్ఛంద సంస్థకు అప్పగించాలి

- మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి

ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలసిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

వేంపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల్లో విద్యార్థులకు భోజనం అందించే మెస్‌లను స్వచ్ఛంద సంస్థకు అప్పగించాలని ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌కు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని మంత్రి కార్యాలయంలో బుధవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. నాలుగు ట్రిపుల్‌ఐటీల్లో వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, అక్కడ భోజనం పెట్టే మెస్‌లు సక్రమంగా భోజనం అందించక ఎన్నోమార్లు విద్యార్థులు ఆందోళనకు దిగిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు చదువుతున్నారని, వారికి నాణ్యమైన భోజనం అందించడంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలుమార్లు జరిగిన సంఘటనలే నిదర్శనమని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అక్షయ పాత్రలాంటి స్వచ్ఛంద సంస్థకు గాని, మరే ఇతర మంచి సంస్థకు నాలుగు ట్రిపుల్‌ఐటీల మెస్‌లను నిర్వహిస్తే ఎలాంటి విమర్శలకు తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

మార్కెట్ ధరకు అనుగుణంగా ఇంటి పన్ను పెంచండి : డీపీవో

ఇంటి కొలతలను పరిశీలిస్తున్న డీపీవో

ముద్దనూరు జూలై 2 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ ధరకు అనుగుణంగా ఇంటి పన్ను పెంచి గ్రామ పంచాయతీ అభివృద్ధికి దోహదపడాలని పంచాయతీ సిబ్బందికి డీపీవో రాజ్యలక్ష్మి సూచించారు. మండలంలో బుధవారం ఆమె సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగా పట్టణంలో ఇంటి పన్నుకు సంబంధించి కొలతల్లో వ్యత్యాసం ఉన్న ఇళ్లకు కొలతలు వేయించారు. 74 రీ అసెస్‌మెంట్ ఇళ్లకు కొలతల్లో వ్యత్యాసం ఉందన్నారు. ఇంటి పన్నులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఉప్పలూరు గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. తడి, పొడి చెత్త సేకరణపై ఇళ్ల వద్దకు వెళ్లి విచారించారు. వాటర్ ట్యాంకును పరిశీలించి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య, డీపీఆర్సీ కోఆర్డినేటర్ రమణారెడ్డి, ఎంపీడీవో రాధాక్రిష్ణవేణి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, ఈవో నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

అత్యాచార నిందితుల అరెస్టు

అరెస్టు చేసిన వ్యక్తిని చూపుతున్న సీఐ, ఎస్ఐ

దువ్వూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఒక యువతిని అత్యాచారం చేసిన నిందితులను బుధవారం అరెస్టు చేసినట్లు మైదుకూరు రూరల్ ఇన్‌చార్జి సీఐ ఆర్.మోహన్ తెలిపారు. సీఐ వివరాల మేరకు... గుడిపాడు గ్రామానికి చెందిన ఓ బాలుడు, అతని స్నేహితుడు వై.కార్తీక్ కుమార్‌రెడ్డి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఆయన వెల్లడించారు. బాధిత యువతికి చెందిన న్యూడ్ వీడియోలు, ఫొటోలు తీసి వాటిని అడ్డం పెట్టుకుని మొదట బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. అతని స్నేహితుడు కార్తీక్‌కుమార్‌రెడ్డికి సదరు న్యూడ్ వీడియోలు వాట్సాప్ ద్వారా పంపించడంతో వాటిని అడ్డం పెట్టుకుని కార్తీక్‌కుమార్‌రెడ్డి కూడా యువతిని బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు సీఐ వివరించారు. నిందితులను ఎస్ఐ వినోద్‌కుమార్‌తో కలిసి గుడిపాడు క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు.

అదుపు తప్పి కారు బోల్తా... యువకుడు మృతి

ప్రభాకర్ మృతదేహం

ముద్దనూరు జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని శెట్టివారిపల్లె నూతన సచివాలయం సమీపంలో కడప-తాడిపత్రి హైవేపై బుధవారం కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రభాకర్ (29) అనే యువకుడు మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు వివరాలిలా.. అనంతపురం జిల్లా తాడిపత్రి టౌన్‌కు చెందిన ప్రభాకర్ ప్లెక్సీల దుకాణం నడుపుతున్నాడు. పని నిమిత్తం కారులో కడపకు వెళ్లాడు. పని ముగించుకొని తాడిపత్రికి కారులో తిరుగు ప్రయాణమయ్యారు. శెట్టివారిపల్లె సమీపంలోకి రాగానే కారు అదుపు తప్పి రోడ్డు పక్కగా బోల్తా పడింది. దీంతో కారు నుజునుజ్జు అయ్యింది. అందులో ప్రయాణిస్తున్న ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తేజేశ్వర్‌కు స్వల్పగాయాలయ్యాయి.

భార్య ఫిర్యాదుతో రీపోస్టుమార్టం

ఖాజీపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అప్పనపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాస్‌యాదవ్ (50) గత నెల 11వ తేదీ మృతి చెందాడు. ఆయన మృతదేహానికి బుధవారం రీ పోస్టుమార్టం నిర్వహించినట్లు సీఐ మోహన్ తెలి పారు. శ్రీనివాస్‌యాదవ్ ఇద్దరు భార్యలు. మొదటి భార్య లక్ష్మీదేవి, రెండవ భార్య సునీల. అయితే గత నెల 11వ తేదీ శ్రీనివాస్‌యాదవ్ మృతి చెందా డు. ఈ సమాచారం లక్ష్మీదేవికి తెలియజేయకపోవడంతో ఆమె స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శ్రీనివాస్ యాదవ్ మృతదేహానికి బుధవారం రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఏవీ రమణమ్మ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

450 బస్తాల రేషన్ బియ్యం సీజ్

రేషన్ బియ్యం బస్తాలను చూపుతున్న విజిలెన్స్ అధికారులు

సింహాద్రిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నంద్యాలంపల్లెలో ఓ మహిళ అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని బుధవారం విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని ఓ తోట వద్ద అక్రమంగా బియ్యం నిల్వ చేసినట్లు సమాచారం రావడంతో తనిఖీలు చేసి సమారు 450 బస్తాలు బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బియ్యం నిల్వ చేసిన మహిళపై సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ సుధీర్, తహసీల్దార్ సాయినాథరెడ్డిలు తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

పులివెందుల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ లీలాధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్ సీఎస్ఈ-ఐటి, ఎంసీఏ, ఎంఎస్సీ కంప్యూ టర్ సైన్స్ పూర్తిచేసిన వారు అర్హులన్నారు. ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాల కోసం 8985061341 నెంబర్‌కు ఫోన్ చేస్తే పూర్తి వివరాలు అందిస్తామన్నారు.

అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై దృష్టి సారించండి

మాట్లాడుతున్న కలెక్టరు చెరుకూరి శ్రీధర్

కడప కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు రూమ్‌లో స్వర్ణాంధ్ర విజన్ -2047లో భాగంగా జిల్లా, నియోజకవర్గ విజన్ యాక్షన్‌ప్లాన్‌పై జేసీ అదితిసింగ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో స్వర్ణాంధ్ర విజన్ 2047 తీసుకు వచ్చిందన్నారు. ఇందులో భాగంగా జిల్లా, నియోజకవర్గ, మండలాల అభివృద్ధి విజన్ ప్లాన్‌పై ప్రతి ఒక్క నియోజకవర్గ స్పెషల్ అధికారులు, మండల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీరో పావర్టీ పీ4 పాలసీలను అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. మనం సమాజం ద్వారా అభివృద్ధి చెందుతున్నామని, ప్రతి ఒక్కరూ తిరిగి సమాజానికి ఎంతో కొంత సేవలు అందించాలన్నదే పీ4 పాలసీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలోని వనరులను వినియోగించుకుని అభివృద్ధి దిశగా జిల్లాను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పేదరిక నిర్మూలన కోసం జిల్లా, నియోజకవర్గ విజన్ ప్లాన్ అమలులో భాగంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించాలన్నారు. మండలస్థాయి అధికారులు మండల విజన్ డాక్యుమెంట్స్ రూపొందించి ప్రజెంటేషన్ ఇవ్వాలన్నారు. కార్యక్ర మంలో సీపీవో హజరతయ్య, ఇన్‌చార్జ్ డీఆర్వో వెంకటపతి, డీఆర్ డీఏ పీడీ రాజ్యలక్ష్మి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, బద్వేలు ఆర్డీవో చంద్ర మోహన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

కడప క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కడప ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఉత్తమకుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుపతికి చెందిన మహిళ ఆర్కెస్ట్రాలో పనిచేస్తుండేది. ఇటీవల కడపలో ఈవెంట్‌కు హాజరు కాగా ఏఆర్ కానిస్టేబుల్ ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ సంఘటనపై ఆమె ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ తప్పు చేశాడని విచారణలో రుజువు కావడంతో సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఇద్దరు ఎంఈఓలకు షోకాజ్ నోటీసులు

కడప ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీటీ బదిలీల మాన్యువల్ కౌన్సెలింగ్‌లో ప్రిఫరెన్షియల్ కేటగిరీలో బదిలీల చట్టం 2025 ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై కడప ఎంఈఓ గంగిరెడ్డి, ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రమ్మలకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు డీఈఓ షంషుద్దీన్ తెలిపారు. ప్రిఫి రెన్షియల్ కేటగిరీలో కేటాయించిన స్థానాలకంటే అధికంగా కేటాయించారని.. దీనిద్వారా ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని యూటీఎఫ్ ప్రతినిధులు ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. అలాగే విధుల పట్ల అలసత్వంగా వ్యవహరించినందుకు ఉపాధ్యాయుడు శివారెడ్డికి కూడా షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు.

డ్రిప్, స్ప్రింక్లర్లను సద్వినియోగం చేసుకోండి

పులివెందుల,జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తొండూరు, సింహాద్రిపురం మండలాల్లో జైన్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సబ్సిడీపై అందించిన స్ప్రింక్లర్ సిస్టం యూనిట్లను ఆయన పరిశీలించారు. వీటి ఏర్పాటుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, 2025-26కు సంబంధించి ప్రభుత్వం సబ్సిడీ వివరాలను ప్రిపేర్ చేసిందన్నారు. పది ఎకరాల్లోపు ఉన్న ఓసి, బీసీ రైతులకు 90శాతం సబ్సిడీ, అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు 5 ఎకరాల వరకు వందశాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందిస్తామన్నారు. జైన్ ప్రతినిధి వెంకటరామిరెడ్డి, తొండూరు ఎంఐఓ మధుసూదన్‌నాథ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ మృతి

దువ్వూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని క్రిష్ణంపల్లె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శీలం వెంకటేశ్వరరెడ్డి (57) మృతి చెందాడు. అనారోగ్య కారణాల వలన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వీరి బంధువులు తెలిపారు.

డ్రాగా ముగిసిన కడప-నెల్లూరు మ్యాచ్

కారుణ్యప్రసాద్

కడప స్పోర్ట్స్, జులై 2 (ఆంధ్రజ్యోతి):కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్-19 మెన్స్ మల్టీడే (మూడు రోజుల) క్రికెట్ పోటీలలో భాగంగా కడప-నెల్లూరు జట్ల మధ్య సాగుతున్న మ్యాచ్ బుధవారం డ్రాగా ముగిసింది. వివరాలిలా...... మొదటి రోజైన సోమవారం తొలుత బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 69.3 ఓవర్లలో 232 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. ఇందుకు ప్రతిగా బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు మొదటి, రెండవ రోజు కలిపి మొత్తంగా 67.3 ఓవర్లలో 303 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దీంతో కడప జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 71 పరుగుల ఆధిక్యత లభించింది. దీంతో రెండవ ఇన్నింగ్స్‌కు దిగిన నెల్లూరు జట్టు మూడవరోజైన బుధవారం 114 ఓవ ర్లలో 8 వికెట్ల నష్టానికి 419 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఇందులో రోహిత్ 73 పరుగుల వద్ద ఔట్ కాగా కారుణ్య ప్రసాద్ 103, ఎస్.ఎస్. హుస్సేన్ 80 పరుగులు చేశారు. దీంతో నెల్లూరు జట్టుకు రెండు ఇన్నింగ్స్‌లకు కలిపి 275 పరుగుల ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన కడప జట్టు ఆట ముగిసే సమయానికి 13 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్‌ను నిర్వాహకులు డ్రాగా ముగిసినట్లు వెల్లడించారు.

గండిలో టెండర్లు

చక్రాయపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసోత్సవాల సందర్భంగా గండి క్షేత్రంలో జరిగే ఉత్సవాలకు నిర్వహించిన టెండర్లు కొన్ని పూర్తయినట్లు ఆలయ సహాయ కమీషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, చలువపందిళ్లు, బారికేడ్లు, ఫోటోలు, వీడియోలు రికార్డింగ్, స్వాగత ఆర్చీలు, ప్రత్యేక భజంత్రీల ఏర్పాటు సీల్డ్ టెండర్లు నిర్వహించారు. వీటిలో పందిర్లు, బారికేడ్లకు ఇద్దరు ఒకే రేట్‌కోట్ చేసినందుకు, ప్రత్యేక పూల అలంకరణకు ఎవరు సీల్డ్ టెండర్లు దాఖలు చేయనందున వీటిని రద్దుచేశామన్నారు. టెండర్ల పర్యవేక్షణ అధికారిగా రమణమ్మ, జిల్లా ఎండోమెంట్ అధికారి, ఆలయ చైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ ప్రధాన అర్చకులు ,సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

రోడ్డుపై ధర్నా చేస్తున్న మృతుని బంధువులు

బ్రహ్మంగారిమఠం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలంటూ బుధవారం అతని బంధువులు ఆందోళనకు దిగారు. ఇందుకు సంబంధించి వివరాలిలా.. మైదుకూరు మండలం సర్వాయపల్లె వద్ద నిర్మాణంలో ఉన్న బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బి.కోడూరు మండలం గుంతపల్లెకు చెందిన జయరామిరెడ్డి (42), ఖాజీపేట మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన కొండా వెంకటరమణారెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిద్దరిని మైదుకూరు-పోరుమామిళ్ల రోడ్డు పనులు చేపడుతున్న ఓ కంపెనీకి చెందిన కాంక్రీటు మిల్లర్ ఢీకొట్టడంతో ప్రమాదానికి గురయ్యారు. వీరిలో జయరామిరెడ్డి మంగళవారం చికిత్స పొందుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మరణించారు. దీంతో అతని బంధువులు బుధవారం రోడ్డు ప్రమాదానికి కారణమైన బ్రహ్మంగారిమఠం మండలంలోని డి.అగ్రహారం గ్రామ సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు కన్‌స్ట్రక్షన్ కంపెనీ వద్ద ధర్నాకు దిగారు. జయరామిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలంటూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 వరకు ధర్నా చేపట్టారు. వాహనాలు రాక పోకలు ఆగిపోడంతో సంఘటనా స్థలానికి మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్‌యాదవ్, బి.మఠం ఎస్ఐ శివప్రసాద్‌లు చేరుకుని అక్కడ శాంతిభద్రతలు పర్యవేక్షిస్తున్నారు. కంపెనీ వారు స్పందించకపోవడంతో రాత్రి అయినా ధర్నా కొనసాగుతూనే ఉంది.

ఒకే సం.లో టెన్త్, ఇంటర్
ఒకే సంవత్సరంలో టెన్త్, ఇంటర్ పాస్ (APOSS 100%) ఓపెన్ ఇంటర్‌తో పాటు రెగ్యులర్ ఇంటర్ M.P.H.W., M.L.T., C.S.E. కి అడ్మిషన్స్ జరుగుచున్నవి. సెల్ : 62815 10785
Ajc-245153

WANTED TEACHERS
కడప నగరంలో ప్రముఖ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు 8 to 10 తరగతులకు హిందీ (Salary: 25 to 27K), సోషియల్ (30 to 35K), ఫిజిక్స్ (30 to 35K), P.E.T. (male & female : 18 to 20K) టీచర్స్ కావలెను.
Contact : 92926 07689, 9059119922
Ajc-233210

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్,షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 237881

ముస్లీం వివాహ సంబంధాలు
బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో,** నంద్యాల జిల్లా. సెల్: **87908 44959** (2వ సంబంధాలు కలవు)
AJL-236636

CHANGE OF NAME
I SHAIK MAHAMMAD ARIFULLA [OLD NAME] S/o SHAIK MAHABOOB BASHA, D.No. 7/4012-C, SRI NIVASA NAGAR, PRODDATUR - 516360 HAVE CHANGES MY NAME FROM SHAIK MAHAMMAD ARIFULLA [OLD NAME] TO SHAIK ARIFULLA [NEW NAME]. HENCE FORTH I MAY CALLED AS SHAIK ARIFULLA FOR ALL PURPOSES.
AJC-245028

MISSING
శ్రీ సత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లె గ్రామానికి చెందిన అన్నం నవీన్ కుమార్ తండ్రి శంకరయ్య అను నాకు సంబందించిన టెన్త్ (హాల్ టికెట్ నెంబర్ **2222127148**), ఇంటర్మీడియట్ (హాల్ టికెట్ నెంబర్ **2424212745**), సర్టిఫికెట్స్ మరియు ఇంటర్మీడియట్ **T.C.** పోయినది. చక్రాయపేట నుండి బస్సులో రాయచోటికి వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి. ఈ సర్టిఫికెట్స్ దొరికినవారు అందజేయగలరు. **Cell : 81437 50128**
Ajc-233273

మార్క్స్ జాబితా పోయినది
కొండా స్నేహ తండ్రి కొండా చంద్రయ్య, తల్లి కొండా సుగుణమ్మ చెన్నరాజుపాడు హరిజనవాడ, కొర్లకుంట పోస్ట్, ఓబులవారిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్., అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, **KGBV Jr College** లో చదివిన **SSC** మార్క్స్ జాబితా **నెం.2222613432/July 2022**, జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి కోదూరుకు బైక్ లో వెళ్తుండగా పోయినది. దొరికినవారు అందజేయగలరు.
Ajc-000

మార్క్స్ జాబితా పోయినది
అవుల కావేరి తండ్రి అవుల గంగయ్య, తల్లి అవుల సావిత్రి, D.NO.9/99, కొత్తపల్లి విలేజ్, ఓబనపల్లి పోస్ట్, రైల్వే కోడూరు మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్., అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు టౌన్, **ZP High School (Girls)** లో చదివిన **SSC** మార్క్స్ జాబితా **నెం.2222613990/July 2022**, జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి కోదూరు బస్టాండ్ బైక్ లో వెళ్తుండగా పోయినది. దొరికినవారు అందజేయగలరు.
Ajc-000

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

చంద్రబాబును కలిసిన ప్రసాద్‌బాబు

రాయచోటిటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని సచివాలయియంలో మంగళవారం టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలోని పలు అంశాలపై చర్చించారు. అలాగే ఇంటింటికి మంచి ప్రభుత్వం- తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు ప్రసాద్‌బాబుకు సూచించారు.

ఐసీడీఎస్ అధికారులకు సమ్మె నోటీసు

సమ్మె నోటీసును అందజేస్తున్న దృశ్యం

రైల్వేకోడూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా అంగన్వాడీ కార్యకర్తలు ఐసీడీఎస్ ఏసీడీపీవో సరళాదేవికి బుధవారం నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మాదరాజు గంగాధర్ మాట్లాడుతూ సమ్మెను ఉధృతం చేసి తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీసం వేతనం రూ.35వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్‌ను రద్దు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు అంగన్వాడీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నిర్మల, విజయలక్ష్మీ, శారద తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు పెంచండి

- కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్

సిద్దవటం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కడప - చెన్నై జాతీయ రహదారి కడప ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రాజీవ్ స్మృతివనంలో 4 లక్షలు మొక్కలు పెంపకం చేపడుతున్నామని కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ తెలిపారు. మండలంలోని కడప-చెన్నై జాతీయ రహదారి జేఎంజే కళాశాల సమీపాన ఉన్న రాజీవ్ స్మృతివనంలో వేప, నేరేడు, ఉసిరి, ఎర్రచందనం, కానుగ, నెమలినార, గన్నేరు, గుల్‌మహల్ తదితర మొక్కలను నర్సరీ ద్వారా 4 లక్షలకు పైగా పెంపకం చేపట్టారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ బుధవారం మాట్లాడుతూ ఈ నెల 5న మొక్కలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి మొక్క నాటే విధంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కడప రేంజ్ ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు

సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు చేయిస్తున్న రాజానాయుడు

సిద్దవటం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దెబ్బతిన్న రోడ్డును తన సొంత నిధులతో పనులు చేపట్టి అందరి ప్రశంసలు పొందారు టీడీపీ యువ నాయకుడు. మండలంలోని జంగాలపల్లె పెన్నా నది నుంచి గత వైసీపీ పాలనలో టిప్పర్ల ద్వారా ఇసుక రవాణా చేయడం వల్ల జంగాలపల్లె సమీప ప్రాంతంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు దెబ్బతింది. అటు ఆర్‌అండ్‌బీ అధికారులు, ఇసుక కాంట్రాక్టర్లు మరమ్మతులు చేయక వదిలేశారు. తద్వారా ఈ రోడ్డు గుండా వెళ్లే వారు ఇబ్బందులు పడుతుండడంతో రాజంపేట నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు రాజానాయుడు తన సొంత నిధులతో పనులు చేయించేందుకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో నాగభూషణం, అయ్యప్పనాయుడు, కోనపల్లె పెంచలయ్య, శివనాయుడు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలి

- కాపు నాయకుల డిమాండ్

రైల్వేకోడూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలకు సంబంధించిన నిధులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కాపు నాయకులు చెన్నంశెట్టి రమేష్‌బాబు, మండల నాగేంద్రలు డిమాండ్ చేశారు. బుధవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. కాపు కార్పొరేషన్‌లో నిధులు ఉన్నా ఇంత వరకు నిధులు ఎందుకు విడుదల చేయాలేదని ప్రశ్నించారు.

గరుడ వాహనం బహూకరణ

గరుడ వాహనాన్ని అందజేస్తున్న దృశ్యం

రాజంపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలం తాళ్లపాకలోని అన్నమయ్య ఆరాధ్య దైవం చెన్నకేశవస్వామికి ఆ గ్రామ సర్పంచ్ శ్యాంబోయిన గౌరీశంకర్ కుటుంబ సభ్యులు రూ.2.10 లక్షలు విలువ చేసే గరుడ వాహనాన్ని బహూకరించారు. ఈ నెల 6 నుంచి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా స్వామి ఊరేగింపుల కోసం ఈ గరుడ వాహనాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజి ద్వారా స్వామికి సమర్పించారు. ఈ సందర్భంగా గౌరీశంకర్ మాట్లాడుతూ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గరుడ వాహనం స్వామి వారి సేవలకు అందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

పీస్ కమిటీ సమావేశం

చిన్నమండెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మొహరం సందర్భంగా ఎస్‌ఐ సుధాకర్ అధ్యక్షతన పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముస్లిం మైనార్టీ మత పెద్దలు, మత గురువులతో పాటు స్థానిక హిందూ, ముస్లింలతో కలిసి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం విధించిన నిబంధనకు లోబడి ఈ కార్యక్రమం నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు : హెచ్‌ఎం

చిన్నమండెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉత్తమ సేవతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని మల్లూరు ప్రధానోపాధ్యాయుడు రెడ్డెన్న తెలిపారు. మల్లూరు హైస్కూల్‌లో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మాన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైందని తెలిపారు. బదిలీపై వెళ్తున్న సాంబశివ, మోహన్‌నాయక్, గంగాధర్‌రెడ్డిలను దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు శివనాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి

దేవపట్ల గ్రామంలో తాగునీటి సమస్యలను మంత్రికి తెలియజేస్తున్న మహిళలు, నందలూరులో పాల్గొన్న విజయశేఖర్‌రెడ్డి, తదితరులు, ఓబులవారిపల్లెలో ముక్కా రూపానందరెడ్డి తదితరులు

సంబేపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం సీఎం ఏడాది సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా దేవపట్ల, రౌతుకుంట గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. దేవపట్ల గ్రామంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ జెండా ఆవిష్కరించి డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేశారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో 6 మండలాల్లో జలజీవన్ మిషన్ కింద రూ.240 కోట్లతో 910 పల్లెలకు తాగునీరు కల్పించినట్లు తెలియజేశారు. పేదల ఆరోగ్యమే భాగంగా రాయచోటి రూ.29 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా రూ.33.96 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను వివరించారు. కాగా బోయపల్లెకు చెందిన టీడీపీ కార్యకర్త నడిపెన్న కుమార్తె రెడ్డెమ్మ అంగవైకల్యంతో బాధపడుతోంది. కుమారుడికి కూడా రెండు కిడ్నీలు చెడిపోయాయి. దీంతో మంత్రి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గాలివీడు: టీడీపీతోనే రాష్ట్రంలో సుపరిపాలన అందుతుందని పూలుకుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పూలుకుంట, బోరెడ్డిగారిపల్లె కేంద్రాల పరిధిలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ రఫీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, బూత్ కమిటీ ఏజెంట్ నాగేశ్వరరావు, యువగళం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల యువజన నాయకుడు యనమల మదన్‌మోహన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దప్పేపల్లి, దిన్నెపాడు, అనంతపురం, బి.యర్రగుడి, కోనంపేట, లక్కిరెడ్డిపల్లె, చింతకుంటపల్లి గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. కార్యక్రమంలో టీడీపీ యువనాయకులు రౌతు శివశంకర్ (ఉస్మాన్ శంకర్), చలపతి, రమణయ్య, బోనాల ధన, రవిశంకర్‌రాయల్, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె: ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైన సందర్భంగా చిన్నఓరంపాడు గ్రామ పంచాయతిలో నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నఓరంపాడు కమ్మపల్లె గ్రామంలో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దుద్యాల అనితాదీప్తి, మాజీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, పున్నాటి వాసుదేవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిన్నరాయుడు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నందలూరు: కూటమి ప్రభుత్వంలో ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని టంగుటూరు గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీనరసయ్య, నాగిరెడ్డిపల్లె, టంగుటూరు గ్రామ పంచాయతీ సర్పంచులు సూర్యనారాయణ, షేక్ మైనుద్దీన్, ఎంపీటీసీ పెంచలయ్య, టీడీపీ నాయకులు యానాది, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట: రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యమని, టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొత్తమాధవరం, కొండమాచుపల్లె గ్రామాల్లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అంతకుముందుగా కొత్తమాధవరంలో నూతన చౌకదుకాణాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీ రమణ, మండల ప్రధాన కార్యదర్శి రాయుడు, మండల మాజీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్వేలి: సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చిట్వేలి మండలంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు బుధవారం రాజుకుంటలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముక్కా వరలక్ష్మీ, ముక్కా వికాస్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనితాదీప్తి, గుత్తి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం

నిరసన తెలుపుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

రాయచోటిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గత 20 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తూ అన్ని రకాల సమస్యలను ఎదుర్కొంటున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బీవీ రమణ హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కొరకు రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో గల వాటర్ ట్యాంక్ వద్ద మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు పనిముట్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు గత 15 ఏళ్లుగా రూ.15 వేలు జీతంతో వ్యక్తి చాకిరీ చేయించుకుంటున్నారని ఆరోపించారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు చుక్కల్లో ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చే రూ.15 వేలు ఏ మూలకు సరిపోదంటూ ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాయచోటి అధ్యక్షుడు అక్బర్, గౌరవాధ్యక్షుడు శంకర, కోశాధికారి దేవ, కార్యదర్శి ఈశ్వరయ్యలతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం ప్రారంభం

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న చమర్తి

ఒంటిమిట్ట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్త మాధవరం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు ప్రారంభించారు. బుధవారం కొత్త మాధవరానికి చెందిన శివ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో రైతుసంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వీ రమణ, ప్రధాన కార్యదర్శి రాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పీర్ల పండుగ ఉత్సవానికి ఆహ్వానం

చిన్నమండెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పవిత్ర ఉరుసు మహోత్సవం సందర్భంగా జరగనున్న హజరత్ గంధపు పీరు వారి పీర్ల పండుగ కార్యక్రమానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. జూలై 5న రాత్రి 10 గంటలకు గంధపు ఊరేగింపు చిన్నమండెంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను సమీక్షించిన నిర్వాహకులు, మంత్రిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ పండుగ మహోత్సవ సందర్భంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ వారికి మంత్రి సూచన చేశారు.

స్వగ్రామంలో ప్రజా దర్బార్

మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. పలు అభివృద్ధి పనులపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంచినీటి బోరు

రాయచోటిటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాయచోటి పట్టణ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గత రెండు రోజుల క్రితం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కళాశాలలో నెలకొని ఉన్న తాగునీటి సమస్య రెండు రోజుల్లో పరిష్కరిస్తానని మంత్రి ఇచ్చిన హామీ మేరకు బుధవారం బోర్ బండి పంపించి కళాశాల ఆవరణంలో బోరు వేయించారు. దీంతో అధ్యాపకులతో పాటు కళాశాల విద్యార్థులు మంత్రి మండిపల్లికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు

రైల్వేకోడూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక భుజంగేశ్వరస్వామి ఆలయంలో వినాయకుడికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని గడ్డి, పూలతో అలంకరణలు చేశారు. ఈ కార్యక్రమం అర్చకులు యోగిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు పాల్గొని కాయాకర్పూరం సమర్పించారు.

ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి): లక్కిరెడ్డిపల్లెలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వర్ల రమేశ్ తెలిపారు. చివరి తేదీ జూలై 5 అని, ఆ లోపు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

గాలివీడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): పూల సునీత భూమిని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అన్నారు. మంగళవారం గాలివీడుటౌన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు మండల పరిధిలోని నడిమిపల్లి నివాసురాలైన సునీత పేరు మీద ఉన్న భూమిని సర్వే నెంబర్ 679/3లో అక్షరాల మూడు ఎకరాల 88 సెంట్లను కొంత మంది కబ్జా చేసి ఆన్‌లైన్ చేసుకున్నారని ఆరోపించారు. వెంటనే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని, అదేవిధంగా బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

పెనగలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చక్రంపేట ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్న కోలగట్ల పద్మజ, ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఇండ్ల జలయక్ష్మీలను బుధవారం పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయుడు లేబాకు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. సాధారణ బదిలీల్లో భాగంగా చక్రంపేట ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఇరువురికి ఉపాధ్యాయ బృందం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.హరిప్రసాద్, అన్వర్ బాషా, ప్రమీల, ప్రసాదరావు, సుదర్శన్, కృష్ణకుమారి, శ్రీవాణి, పరిమిళ, మహేంద్ర, శివనరసింహులు, ప్రసాద్, సతీష్‌బాబు పాల్గొన్నారు.

వైభవంగా అంకాలమ్మ జాతర

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రాజంపేటటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలం కొల్లావారిపల్లె పంచాయతీ పరిధి జి.వడ్డిపల్లెలో బుధవారం వైభవంగా అంకాలమ్మ జాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో కొలువుదీర్చారు. అంతకుముందుగా పోతురాజు ఊరేగింపు నిర్వహించారు. రాజంపేట చుట్టపక్కల ప్రాంతాల నుంచి భక్తులు హాజరై పొంగళ్లు నిర్వహించుకుని పూజలు నిర్వహించారు. దీంతో జి.వడ్డిపల్లె గ్రామం భక్తులతో కిటకిటలాడింది.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు చేపట్టాలి : సీపీఐ

పెనగలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణ నెల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల రాఘవేంద్ర పాఠశాల యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా బుధవారం వినతిపత్రాన్ని పెనగలూరు ఎంఈవో కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు. రాఘవేంద్ర పాఠశాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలియకుండా అకస్మాత్తుగా మూసివేశారని, విద్యార్థులకు టీసీలు, రికార్డు సీట్లు ఇవ్వకుండా యాజమాన్యం పొంతనలేని సాకులన్నీ చెబుతూ అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. విద్యాశాఖాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి జి.ఆదినారాయణ, సహాయ కార్యదర్శి వీరి లక్ష్మీనారాయణ, సభ్యులు పి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిని కలిసిన పెనగలూరు నేతలు

పెనగలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు పోకల వంశీనాగేంద్ర మాధవ్‌ను పెనగలూరు బీజేపీ మండల అధ్యక్షుడు కోనేటి రెడ్డిక్రిష్ణరాయల్, తదితరులు కలిశారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల సమస్యల గురించి వివరిస్తూ పరిష్కారం చూపాలని కోరినట్లు ఆయన తెలిపారు.

డెంగ్యూపై అప్రమత్తంగా ఉండండి

- అడిషనల్ డీఎంహెచ్‌వో రవిబాబు

సిద్దవటం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డెంగ్యూ మాసోత్సవ కార్యక్రమంలో భా గంగా (జూలై 1 నుంచి 30 వరకు) మండలంలోని కడప -చెన్నై జాతీయ రహదారి చాముండేశ్వరిపేట గ్రామంలోని ఓ ప్రైవేటు స్కూల్లో బుధవారం విద్యార్థులకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కడప అడిషనల్ డీఎంహెచ్‌వో రవిబాబు మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం నివారణ కొరకై విద్యార్థులు శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, సూపర్‌వైజర్ రమణయ్య, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో అనువైన పంటసాగు చేపట్టండి

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివనారాయణ

సంబేపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులకు అనువైన పంట సాగు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివనారాయణ తెలిపారు. బుధవారం శెట్టిపల్లి గ్రామం అడవికమ్మపల్లిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వరి సాగులో కేఎన్‌ఎం 1638 రకం మంచి దిగుబడి ఇస్తుందని తెలియజేశారు. అలసంద, తిరుపతి, నారాయణ రకాలను సాగు చేసుకోవాలని తెలియజేశారు. రైతుసేవా కేంద్రాల్లో నారాయణి రకం వేరుశనగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ శ్రీలత, మండల వ్యవసాయశాఖ అధికారి కిశోర్‌నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ పిలుపు

రైల్వేకోడూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి:): దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఈ నెల 9న నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయా లని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం వీఆర్‌ఏలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో వీఆర్‌ఏలు పాలు పంచుకోవాలని, వీఆర్‌ఏలకు కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను పెంచి, జీతాలు తగ్గిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం రైల్వేకోడూరు వీఆర్‌ఏల నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆహారపు అలవాట్లతోనే అనారోగ్యం

- డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సానెశేఖర్

సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

రాజంపేటటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆహారపు అలవాట్లు మారడంతోనే అనారోగ్య బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోందని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సానె శేఖర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అనారోగ్య బారిన పడిన వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి ఆరోగ్య వివరాలు నమోదు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయన్నారు. అందుకే ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌ను ఏర్పాటు చేసి తద్వారా అభా (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందిస్తేనే గుర్తింపు

సుండుపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బడుల్లో చదివే చిన్నారులకు మెరుగైన విద్య అందిస్తేనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌రాజు తెలిపారు. బుధవారం తిమ్మసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తుండడంతో స్థానికులు సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న రామచంద్రరాజు, రమేశ్, ఉమాశంకర్‌లను ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి వీరు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓబులేసునాయుడు, పలు సంఘాల ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

మూసివేసిన ఆల్విన్ కర్మాగారం స్థానంలో ఏదో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని నందలూరు మండలవాసులు కోరుకుంటున్నారు. జిల్లాలో చెన్నై, ముంబై ప్రధాన రైలు రోడ్డు మార్గానికి అనుసంధానంగా ఎక్కడా భారీ పరిశ్రమ చేసేంత విస్తీర్ణంలో భూమిలేదు. నందలూరు మండలంలోని ఆల్విన్ రిఫ్రిజిరేటర్ల కర్మాగారం స్థలం మాత్రం దీనికి మినహాయింపు. ఇక్కడి 305 ఎకరాల భూమి సైతం తనను ఎవరు సద్వినియోగం చేస్తారా అని ఎంతోకాలంగా ఎదురు చూస్తోంది

'ఆల్విన్'కు ప్రత్యామ్నాయం కలేనా..?

● నిరుపయోగంగా 305 ఎకరాల భూమి ● పరిశ్రమ ఏర్పాటు చేస్తే సద్వినియోగం ● ప్రభుత్వం చొరవ చూపాలంటున్న స్థానికులు

నందలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ప్రాంత ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో 1984లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆల్విన్ కర్మాగారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 1989-90 నాటికి 800 మంది సిబ్బందితో కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైంది. పలు కారణాల వల్ల 1999లో ఈ కర్మాగారం ఒల్లాస్ అనే ప్రైవేటు సంస్థ పరమైంది. 2021లో దీనిని ఎలక్ట్రోలక్స్ సంస్థ కొనుగోలు చేసింది. అప్పటి నుంచి ఇప్పటివరకూ ఆ సంస్థ కర్మాగారం పునరుద్ధరణకు యత్నించిన దాఖలాలు లేవు. కొందరు పారిశ్రామికవేత్తలు ఈ కర్మాగారాన్ని కొనేందుకు ముందుకు వచ్చినా ప్రస్తుత యజమాని అధిక ధర చెప్పడంతో వెనుదిరిగి వెళ్లారని సమాచారం. మరోవైపు జిల్లా రాజకీయ నేతల అండతో కొందరు ఈ భూమిలో స్థిరాస్తి వ్యాపారం చేసేందుకు యత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. మూతపడిన కర్మాగారం భవనాలు ప్రస్తుతం అసాంఘిక శక్తులకు నిలయంగా మారాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆల్విన్ రిఫ్రిజిరేటర్ల కర్మాగారం కడప - చెన్నై ప్రధాన రైలు, రోడ్డు మార్గంలో ఉంది. ఈ స్థలం చెన్నైకు 250 కిలోమీటర్లు, రేణిగుంట విమానాశ్రయానికి 100 కిలోమీటర్లు, కడప విమానాశ్రయానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. నందలూరులోనే రైల్వేస్టేషన్ ఉంది. ఇలా అన్నిరకాలుగా ఈ స్థలం ఏ భారీ పరిశ్రమకైనా ఎంతో అనుకూలంగా ఉంది. మాజీ ఎంపీ సాయిప్రతాప్ కేంద్ర ఉక్కు, గనుల సహాయమంత్రిగా ఉన్నప్పుడు నందలూరు రైల్వే కేంద్రంలోని పాత రైల్వే లోకోషెడ్ స్థలాన్ని ఈ ఆల్విన్ కర్మాగార స్థలాన్ని కలిపి బీహెచ్ఈఎల్ ఆధ్వర్యంలో కర్మాగారం ఏర్పాటు చేసేందుకు యోచించారు. కేంద్ర అధికారుల బృందం వచ్చి స్థల పరిశీలన కూడా చేసి వెళ్లింది. రైల్వే, జాతీయ రహదారులకు చాలా దగ్గరగా ఉన్న సుమారు 300 ఎకరాలకు పైగా భూమి భారీ కర్మాగారాలకు ఎంతో అనుకూలమైన స్థలమని ఆ బృందం వ్యాఖ్యానించింది. ఆ తర్వాత సాయిప్రతాప్ మంత్రి పదవి కోల్పోగా ఆ ప్రతిపాదనకు అక్కడే ఫుల్‌స్టాప్ పడింది. ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నందలూరులో ఆల్విన్ కర్మాగారం ఏర్పాటు చేసి వందలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే, ఆ తర్వాత వచ్చిన పాలకులు ఈ కర్మాగారాన్ని మూసివేయించి ప్రైవేటు పరం చేశారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం , కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఇక్కడ భారీ పరిశ్రమను ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ తక్షణం ఈ స్థలంపై దృష్టి సారించి కొత్తగా ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమ లేదా విద్య, వైద్య వైజ్ఞానిక పరిశోధన శిక్షణ సంస్థను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో అన్నిరకాల మౌలిక వసతులు పుష్కలంగా ఉన్న ఈ స్థలంలో ఏదైనా ప్రత్యామ్నాయ భారీ పరిశ్రమ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థనైనా ఏర్పాటు చేసి స్థానికులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించాలని స్థానికులు ఆశిస్తున్నారు.

ముళ్ల పొదల్లో నిరుపయోగంగా సిబ్బంది క్వార్టర్స్

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

మూతపడిన ఆల్విన్ కర్మాగారాన్ని పునరుద్ధరించాలి. ఆ స్థానంలో ప్రత్యామ్నాయ పరిశ్రమను ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.

- డాక్టర్ అరిగె రాంప్రసాద్, బీజేపీ రాజంపేట అసెంబ్లీ కోకన్వీనర్

మా భూములు మాకు ఇప్పించండి



స్థానికంగా ఉపాధి కలుగుతుందన్న ఆశతో భూమిని ఇచ్చాం. ఆ భూమికి సంబంధించి నష్టపరిహారం కూడా అందలేదు. ఉద్యోగాలు కల్పించలేదు. కర్మాగారం మూత పడినందున మా భూముల్ని తిరిగి ఇస్తే మేం వ్యవసాయం చేసుకుంటాం.

- వేమనపల్లి సాయిరాజ్, స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షుడు నాగిరెడ్డిపల్లె

మహిళ ఆత్మహత్య

లత మృతదేహం

రామాపురం, జూలై2(ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపులు తాళలేక ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీ మన్నేరువాండ్లపల్లెకు చెందిన మన్నేరు లత (38) వితంతువు. తనను ప్రేమించాలని, లేకపోతే చంపేస్తానంటూ అదే గ్రామానికి చెందిన ఏనుగుల శివ అనే వ్యక్తి కొంత కాలంగా ఆమెను వేధించేవాడు. ఈ విషయం కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక మంగళవారం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వేలూరు సీఎంసీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకుని..

మదనపల్లె అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు పట్టణంలోని అమ్మినేని వీధికి చెందిన రాజేంద్రప్రసాద్ (50)రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. ఇటీవల వ్యాపారం మందగించడంతో అప్పులు అధికమయ్యాయి. దీంతో మనోవేదనకు గురైన ఆయన బుధవారం ఇంట్లో తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్నిమదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఇతనికి భార్య, లత, కుమార్తె ఉంది. వన్‌టౌన్ సీఐ ఎరిసావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా కేసు నమోదు చేశారని కౌన్సిలర్ ఆందోళన

పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న కౌన్సిలర్ ప్రసాద్‌బాబు, అనుచరులు

మదనపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వాహన పార్కింగ్‌ప్రదేశం నుంచి బయటకు వచ్చే క్రమంలో ఇద్దరి మధ్య జరిగిన చిన్నపాటి వివాదం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. చివరకు అది కేసులు, ఆందోళన దశకు చేరుకుని చివరికి కౌంటర్ కేసు నమోదుతో ముగిసింది. మదనపల్లె పట్టణం ఆరో వార్డు కౌన్సిలర్ ప్రసాద్‌బాబు బుధవారం స్థానిక గొల్లపల్లెలోని పార్కింగ్ ప్లేస్ నుంచి కారులో బయటకు వస్తుండగా, ఎదురుగా వచ్చిన సుధాకర్‌నాయుడు మధ్య దారి వదిలే విషయంలో వివాదం ఏర్పడింది. చివరకు అది ఘర్షణకు దారి తీసింది. దీంతో తనపై దాడి చేశారంటూ సుధాకర్‌నాయుడు ఫిర్యాదు చేయడంతో కౌన్సిలర్ ప్రసాద్‌బాబుపై స్థానిక టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ప్రసాద్‌బాబు.. బుధవారం తనకు జరిగిన అన్యాయంపై పోలీసులను నిలదీశారు. తనపై దాడి జరిగితే..తనపైనే కేసు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇదంతా రాజకీయంగా వెనుకుండి నడిపిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని గొల్లపల్లె వాసులతో కలసి టూటౌన్ స్టేషన్ ముందు బైఠాయించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు.. మీరూ ఫిర్యాదు చేయండి.. వారిపై కూడా కేసు నమోదు చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ క్రమంలో ఇరువర్గాలపై కేసు నమోదు చేయడంతో వివాదం సద్దు మణిగింది.

దళారులను నమ్మి విత్తనాలు కొనవద్దు

● జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

వరినాట్లపై సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

ఒంటిమిట్ట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైతులు దళారులను నమ్మి విత్తనాలు కొనుగోలు చేయరాదని జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ సూచించారు. బుధవారం మండలంలోని చెర్లోపల్లె, నడింపల్లెల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు అధీకృత డీలరు దగ్గ ర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలన్నారు. వరినాట్లువేసే ప్రతి రైతు నారు కొనలు తుంచి నాటాలన్నారు. దీనికారణంగా కాండం తొలుచు పురుగు ఉధృతిని నివారించవచ్చునన్నారు. జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులను సాగుచేసి గుత్తిలో కలియదున్నడం వల్ల మొక్కకు పోషకాలు ఎక్కువగా అందుతాయన్నారు. గుత్తిలో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వేయాలన్నారు. వరినాటే పొలాల గట్లపై కూరగాయలు పండిస్తే అదనపు ఆదాయం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రభాకర్‌రెడ్డి, వీఏఏ చంద్రమోహన్, వీహెచ్ఏ ప్రియదర్శిని, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులకే అధికారుల అండ!

● కలెక్టర్‌కు పూజారివాండ్లపల్లె వాసుల ఫిర్యాదు

రాయచోటి (కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామ సమీపంలోని పెద్ద చెరువును ఆక్రమించడంతో పాటు, అందులో బోరు వేసి పంటలు సాగు చేస్తున్న రెవెన్యూ అధికారులు ఆక్రణదారులకే కొమ్ముకాస్తున్నారని పూజారి పెద్దసుబ్బరాయుడు, రామాంజులు, చిన్నసుబ్బరాయుడు, నివాసులు బుధవారం కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. .. టి.సుండుపల్లె మండలంలోని చిన్నగొపల్లె గ్రామం పూజారివాండపల్లెకు సమీపంలోని పెద్దచెరువులోని ఎకరాకు పైగా భూమిని గ్రామానికి చెందిన ముద్దం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు ఆక్రమించి, బోరు వేసి సాగు చేసుకుంటున్నారు. గ్రామానికి పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలాన్ని సైతం ఆక్రమించి మామిడి, టెంకాయ మొక్కలు నాటడంతోపాటు, పైరు సాగు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలోని రస్తాను సైతం ఆక్రమించి అడ్డంగా గోడలు కట్టి దారి లేకుండా చేశారన్నారు. ఆక్రమణలను తొలగించాల్సిన అధికారులు ,ఆక్రమణదారులకు అండగా నిలుస్తూ పట్టా స్థలంలో దారి ఇవ్వాలంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేరొన్నారు.

నాణ్యమైన బోధన అందించాలి

ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఐటీడీఏ అధికారి మల్లికార్జునరెడ్డి

తంబళ్లపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెరుగుగా విద్యా బోధన చేయాలని ఐటీడీఏ నెల్లూరు ప్రాజెక్టు అధికారి మల్లికార్జునరెడ్డి సూచించారు. బుధవారం ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తేజశ్వినితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌలికవసతులు, తాగునీరు, వంటగది, మరుగు దొడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. తాగునీటి ట్యాంకులను నెలకు రెండు సార్లు శుభ్రం చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల తో ముఖాముఖి నిర్వహించి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలిం చారు. భోజనం నాణ్యతను అడిగి తెలుసుకుని, మెనూ మేరకు రుచికరమైన భోజనాన్ని అందించాలని వంట నిర్వాహకులకు సూచిం చారు. గతేడాది కంటే ఈ ఏడాది పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు త్వరలో రెగ్యులర్ ప్రిన్సిపాల్, పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు. పాఠశాల నూతన భవనం మంజూరుకు ప్రతి పాదనలు పంపామని తెలిపారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రంగనాయకులు ఉన్నారు.

అసభ్య పోస్టింగులపై పోలీసులకు ఫిర్యాదు



ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న జనసేన నేతలు

తంబళ్లపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, సోషల్ మీడియాలో అసభ్యకరమైన మాటలు, మార్ఫింగ్ ఫొటోలతో పోస్టులు పెడుతున్న కన్నెమడుగు సురేష్‌పై కేసు నమోదు చేయాలని జనసేన నేతలు బుధవారం తంబళ్లపల్లె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి బేరి శీన ఆధ్వర్యంలో ఎద్దుల నర సింహులు, పవన్‌రెడ్డి, మనోహర్, సోము శేఖర్ రెడ్డి ఎస్ఐ ఉమా మహేశ్వర్‌రెడ్డిని కలసి అభ్యంతకర పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పీఎం సూర్యఘర్ యోజనను సద్వినియోగం చేసుకోండి

● విద్యుత్‌శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ జానకీరామ్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీజీఎం జానకీరామ్

రాయచోటిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ జానకీరామ్ సూచించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని సాయిశుభ కల్యాణ మండపంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటి డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు, ఉద్యోగులు, కార్మికులతో ముఖాముఖి నిర్వహించి సెక్షన్‌ల వారీగా సమీక్ష నిర్వహించారు. వినియోగదారులు అడిగిన పలు సమస్యలకు సవివరంగా సమాధానాలిచ్చారు. ఈ పథకానికి సంబంధించిన కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒకసారి పెట్టుబడి పెట్టి సోలార్ ప్యానల్ అమర్చుకోవడం ద్వారా 25 ఏళ్ల పాటు సున్నా కరెంటు బిల్లుతో సంతోషంగా జీవించవచ్చునన్నారు. ఈ పథకం కేవలం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పథకానికి బ్యాంకు వారు ఏడు శాతం వడ్డీతో 90 శాతం రుణం ఇస్తారని, సోలార్ ప్లాంట్ అమర్చే వారికి వన్ కిలో వాట్‌కు రూ.30 వేలు, 2 కిలో వాట్స్‌కు రూ.60 వేలు, 3 కిలో వాట్స్‌కు రూ.78 వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. సోలార్ ప్లాంట్ అమర్చుకునే బీసీ వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.20 వేలు ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెట్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ రాయచోటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యుగంధర్, ఈశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చాంద్‌బాషా, విజయ్‌కుమార్‌రెడ్డి, నాగమునిస్వామి, అధికారులు, సిబ్బంది, వినియోగారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

మాయమాటలతో మభ్యపెట్టేందుకు జగన్ యత్నాలు

● నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిశోర్, టీడీపీ పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి

వాల్మీకిపురం, జూలై2: గడిచిన ఎన్నికల్లో ఘోర ఓటమిని చవిచూసిన వైఎస్ జగన్ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర టీడీపీ పరిశీలకులు, పీలేరు నియోజకవర్గ అబ్జర్వర్ సుధాకర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా అధిగమించి, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో జగన్ నిరుపేద కుటుంబాలను మోసం చేశాడని, ప్రస్తుత ప్రభుత్వం తల్లికి వందనం పథకంతో ప్రతి విద్యార్థికీ న్యాయం చేసి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. కూటమి పాలనపై బురద చల్లేందుకు వైసీపీ నేతలు కుయుక్తులు పన్నుతున్నారని, ఇందులో భాగంగా ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని ఆరోపించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ నిరుపేదలందరికీ లబ్ధి చేకూర్చిందని, ఆగస్టు 15 నాటికి మరో రెండు పథకాల అమలుతో ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు.

9న అంగన్‌వాడీల సార్వత్రిక సమ్మె

● ఐసీడీఎస్ సూపరింటెండెంట్‌కు నోటీసు

ఐసీడీఎస్ సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసును అందజేస్తున్న అసోసియేషన్ లీడర్లు

రాయచోటిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కారంకోసం ఈ నెల 9న కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని అంగన్వాడీలందరూ పాల్గొంటారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరి తెలిపారు. బుధవారం వారు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం సూపరింటెండెంట్ లక్ష్మీదేవికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ ఎలాంటి ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పెన్షన్, గ్రాట్యుటీ ఇన్సూరెన్స్ సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్న అంగన్‌వాడీలను యాప్‌ల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేధిస్తున్నా యన్నారు. మినీ అంగన్వాడీలకు మెయిన్ హోదా కల్పించిన కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు రేణుక, శశికళ, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు సందర్భంగా ఘర్షణ

● పోలీసు, రెవెన్యూ అధికారుల సమక్షంలో బాహాబాహీ

● ఇద్దరికి గాయాలు ● పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అశోక్, రామాంజులు

సుండుపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆక్రమణలు తొలగించేందుకు వెళి న తహసీల్దారు ముందే గ్రామం లోని ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో ఇద్దరికి గాయాలు కాగా, పోలీసులు కేసు నమోదు చేశారు మండలంలోని. బుర్రలదిన్నెపల్లెకు దక్షిణ భాగాన సర్వే నెంబర్ 395లోని రహదారితోపాటు ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన ఇంటిని తొలగించి పొలాలకు వెళ్లేందుకు దారి కల్పించాలని భూమారపు రామాంజనేయులు, అశోక్ హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు, ఆ కేసు ఈ నెల 3వ తేదీన విచారణకు వస్తోంది . ఈ నేపథ్యంలో తహసీల్దార్ మహబూబ్ చాంద్, సుండుపల్లె ఎస్ఐ శ్రీనివాసులుతో కలసి బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆక్రమణలు తొలగించేందుకు గ్రామానికి వెళ్లారు. దీంతో మంగిరి సురేష్, భూమారపు శంకర, భూమారపు జయరాం, మద్దికారి వెంకటరమణ తదితరులు కట్టెలు, రాళ్లతో ఫిర్యాదుదారులపై దాడి చేసి చంపేస్తామని బెదిరించారు. దీంతో అశోక్, రామాంజులు తీవ్రంగా గాయపడ్డారు.ఈ నేపథ్యంలో తమపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భూమారపు అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ ఘటనపై తహసీల్దార్ మహబూబ్‌చాంద్‌ను వివరణ కోరగా పై అధికారుల ఆదేశాల మేరకు ఆక్రమణలు తొలగించేందుకు వెళ్లామని, ఆ సమయంలో దాడి చేసుకున్నట్లు తెలిపారు.

పలువురిపై కేసు నమోదు

ఈ ఘటనలో దాడికి పాల్పడిన మంగిరి సురేష్, భూమారపు శంకర, భూమారపు జయరాం, మద్దికారి వెంకటరమణతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం సభ్యులు

సిద్దవటం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి నగలు, నగదు అపహరించుకు వెళ్లారు. పోలీసుల కథనం మేరకు మండలంలోని మాధవరం-1 గ్రామం పదో వీధిలో నివాసం ఉన్న మోదుగుల నరసింహులు ఉపాధి నిమిత్తం కువైత్‌కు వెళ్లగా, భార్య లక్ష్మీ ప్రసన్న, తండ్రి నరసింహులు ఇంట్లో ఉంటున్నారు. ఆదివారం ఉదయం అతని తండ్రి మృతి చెందడంతో లక్ష్మీ ప్రసన్న ఇంటికి తాళం వేసి మృతదేహాన్ని సొంత గ్రామమైన పొత్తపికి దహన సంస్కారాల నిమిత్తం తీసుకువెళ్లింది. విషయం తెలుసుకున్న మోదుగుల నరసింహులు కూడా సోమవారం పొత్తపికి తిరిగి వచ్చాడు. కాగా, మంగళవారం రాత్రి మాధవరంలోని వారి ఇంట్లో దొంగలు పడి 8 తులాల బంగారం, రూ.30 వేలు నగదు, ఒక మొబైల్ ఫోను అపహరించుకు వెళ్లాడు. బుధవారం తిరిగి వచ్చిన కుటుంబసభ్యులు చోరీ విషయం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ మహమ్మద్ రఫీ, ఏఎస్ఐ సుబ్బరామచంద్ర సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం సాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

కలికిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కలికిరి టోల్ గేట్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు వినేష్ (28) మృతి చెందాడు. కర్ణాటకకు చెందిన తుఫాన్ వాహనం ఢీ కొట్టడంతో జరిగిన ప్రమాదం తెలిసిందే. ఈ ప్రమాదంలో గాయ పడిన వినేష్ తిరుపతి రూయా వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. కలికిరి సర్పంచు ఎల్లయ్య కుమారుడైన వినేష్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. బుధవారం రాత్రి ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యోగేష్ రెడ్డి ఎల్లయ్యను పరామర్శించారు. వినేష్ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ములకలచెరువు వాసి దుర్మరణం

రమణ(ఫైల్)

ములకలచెరువు, జులై 2(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర - తెలంగాణ సరిహద్దులో బొలెరో వాహనాన్ని మహారాష్ట్రకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ములకలచెరువు వాసి దుర్మరణం పాలయ్యాడు. స్థానికుల కథనం మేరకు... ములకలచెరువులోని వినాయకనగర్‌కు చెందిన పప్పు రమణ(45) తంబళ్లపల్లె రోడ్డులో ఎరువుల ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నాడు. మమారాష్ట్ర - తెలంగాణ సరిహద్దులో నర్సరీలు ఏర్పాటు చేసి టమోటా, మిరప, వంకాయ మొక్కలు విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం బొలెరో వాహనంలో మహారాష్ట్ర రాష్ట్రం గుడిహత్నూర్‌కు వెళ్లాడు. అక్కడ పనులు ముగించుకుని స్వ గ్రామానికి వస్తుండగా మహారాష్ట్ర -తెలంగాణ సరిహద్దులోని అంబాటి ఘాట్‌లో బొలెరో వాహనాన్ని మహారాష్ట్రకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో పప్పు రమణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని బుధవారం ములకలచెరువుకు తరలించి అంత్య క్రియలు నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పించి సానుభూతిని తెలియజేశారు.

శభాష్.. నరసింహుడు!

● రైలు కింద పడేందుకు సిద్ధమైన యువకుడిని కాపాడిన ఎస్ఐ

● ప్రశంసించిన స్థానికులు

ములకలచెరువు, జులై 2(ఆంధ్రజ్యోతి): ఒక నిండు ప్రాణం కాపాడిన ములకలచెరువు ఎస్ఐ నరసింహుడును స్థానికులు ప్రశంసిస్తున్నారు. స్థానికుల కథనం మేరకు.. స్థానిక ఉమాశంకర్ కాలనీకి చెందిన సాయికుమార్ గుజరీ వ్యాపారం చేస్తుంటాడు. ఇతనికి భార్య రోజా, 15 రోజుల కుమార్తె ఉంది. గురువారం సాయంత్రం భార్యతో గొడవపడ్డాడు. రైలు కిందపడి చనిపోతానని చెప్పి వెళ్లాడు. సమీపంలోని రైల్వేట్రాక్ వద్దకు వెళ్లి పట్టాలపై పడుకున్నాడు. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ నరసింహుడు అక్కడికి చేరుకుని పట్టాల మీద పడుకుని ఉన్న యువకుడిని పైకి లేపి పక్కకు పిలుచుకెళ్లారు. ఇదే సమయంలో ముంబై నుంచి నాగర్‌కోయిల్‌కు వెళ్తున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు అటుగా వెళ్ళింది. సరైన సమయానికి యువకుడిని కాపాడిన ఎస్ఐ నరసింహుడును స్థానికులు అభినందించారు. సాయి కుమార్‌తో పాటు భార్య రోజా, కుటుంబీకులను ఎస్ఐ నరసింహుడు స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

యువకుడి కుటుంబానికి కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ నరసింహుడు

డ్రోన్ పనితీరును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

సాగుకు 'డ్రోన్' సాయం

- 80 శాతం రాయితీపై అందిస్తున్న ప్రభుత్వం
- రైతన్నకు ఖర్చు, సమయం ఆదా
- రైతు సంఘాలకు అధికారుల అవగాహన

డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారిని పరిశీలిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాడి మేడికి కాలం చెల్లింది. నాగలి పట్టి పొలం దున్నే రైతన్నలు అరుదుగా కనిపిస్తున్నారు. కాలానికి అను గుణంగా అధునిక, సాంకేతిక పరిజ్ఞానం తో పంటలు సాగు చేసేందుకు రైతులు ఉత్సు కత కనబరుస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలు స్తోం ది. ఆధునిక పరికరాలను సబ్సిడీపై అంద జేస్తూ వారిని ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో డ్రోన్ వినియోగం పెరిగిపోతోంది. అటు వేడుకల్లో, ఇటు నిఘా వ్యవస్థలోనూ వీ టిని ముమ్మరంగా వినియోగిస్తున్నారు. అదే విధంగా ఇప్పుడు డ్రోన్ల సాయంతో వ్యవసాయ పనులకు రైతన్నలు సంసి ద్ధమవుతున్నారు. రైతులు బృందాలుగా ఏర్పడితే ప్రభుత్వం 80 శాతం రాయితీపై డ్రోన్లను అందిస్తోంది.

జిల్లాలో రైతు సంఘాలకు 42 యూనిట్లు అందజేయాలని వ్యవసాయ అధికారుల లక్ష్యం. జిల్లాలోని 36 మండ లాల నుంచి రైతు బృందాలు దరఖాస్తులు చేసుకున్నాయి. వ్యవసాయానికి వినియో గించే డ్రోన్ విలువ రూ.9.80 లక్షలు. రైతు సంఘం తరుపు చెల్లించాల్సిన నగదు రూ.1.96 లక్షలు. ప్రభుత్వం అందించే రా యితీ రూ.7.84 లక్షలు. ముందుగా రైతు సంఘాలు చెల్లించాల్సింది రూ.5 లక్షలు. ఇప్పటి వరకు జి ల్లాలో (మంగళవారం నాటికి)రైతు సంఘా లకు 15 డ్రోన్లను అందించగా మరో మూ డు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. డ్రోన్ వినియోగంపై ఇప్పటికే ఆయా రైతు సంఘాలకు శిక్షణ అందించారు.

రైతుమిత్ర సంఘానికి సబ్సిడీపై అందించిన డ్రోన్ కిట్

రైతు సంఘం ఖాతాకు రాయితీ జమ

వ్యవసాయ పనులకు ఉపకరించే డ్రోన్లను ప్ర భుత్వం సంఘాలకు అందజేస్తుంది. అయిదు మంది రైతులు ముందుగా బృందంగా ఏర్పడాలి. ఆ బృందం తరుపు రూ.5 లక్షలను బ్యాంకులో డి పాజిట్ చేయాలి. దానికి అనుగుణంగా బ్యాంకు, మిగిలిన సొమ్మును రుణంగా అందిస్తుంది. ఆ మొత్తంతో డ్రోన్‌ను కొనుగోలు చేసిన తర్వాత దానిని రైతు సంఘాలకు అందిస్తారు. త ర్వాత ప్రభుత్వం అందించే రాయితీ సొమ్ము రైతు సంఘం ఖాతాకు జమ చేస్తారు.

30 శాతం ఎరువుల్లో ఆదా

సాగులో కూలీల కొరత రైతులను ఇబ్బంది పెడుతోంది. పంటకు స రైన సమయంలో మందుల పిచికారి చేయాలన్నా, నీటిలో కలిసే ఎ రువులు, నానో ఎరువులు వేసేందుకు డ్రోన్‌ను ఉపయోగించవచ్చు. దీని వలన కూలీల ఖర్చుతోపాటు సమయం కలిసి వస్తుంది. ము నుపటి పాత పద్ధతిలో వినియోగించే ఎరువుల్లో డ్రోన్‌ను ఉపయో గించడం ద్వారా 30 శాతం ఎరువులు ఆదా అవుతాయి. మందు కూ డా మొక్కలకు సమానంగా అందుతుంది. పురుగుల మందు పిచికా రి సమయంలో మనుషులపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. డ్రోన్ వినియోగిస్తే ఆ ఇబ్బంది ఉండదు. అన్ని రకాల పంటలకు మందుల పిచికారి కోసం ఈ పరికరాన్ని ఉపయోగించవచ్చు. స్ప్రేయర్‌తో ఎకరాకు 200 లీటర్ల నీరు అవసరమైతే డ్రోన్‌తో 10 లీటర్లు సరిపోతుంది. డ్రోన్‌లో 10 లీటర్ల పురుగు మందులను మోసు కెళ్లే డ్రమ్ము ఉంటుంది. ఎకరాకు మందులు పిచికారి చేయడానికి కనీసం 8-10 నిమిషాల్లోపు సమయం పడుతుంది.

రైతులకు ఎంతో ఉపయోగం

పంటలకు మందులను పిచికారి చేయడం, నానో ఎరువుల పిచి కారికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతాయి. లక్ష్యాలకు అను గుణంగా రైతు సంఘాలకు వ్యవసాయ శాఖ అవగాహన కల్పి స్తోంది. డ్రోన్ వినియోగంపై ఇప్పటికే ఆయా సంఘాలకు శిక్షణ ఇచ్చారు. సాగులో డ్రోన్ వినియోగం ఎంతగానో సహాయ పడు తుంది. సేద్యం సులభతరం అవుతుంది.

- డాక్టర్ సాంబ వరహరికుమార్, వ్యవసాయ శాఖాధికారి, ప్రొద్దుటూరు.

ట్రిపుల్‌ఐటీ మెస్‌లను స్వచ్ఛంద సంస్థకు అప్పగించాలి

- మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి

వేంపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం లో ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల్లో విద్యార్థులకు భోజనం అందించే మెస్ లను స్వచ్ఛంద సంస్థకు అప్పగించాలని ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌కు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని మంత్రి కార్యా లయంలో బుధవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. నాలుగు ట్రిపు ల్‌ఐటీల్లో వేలాది మంది విద్యార్థులు చదు వుకుంటున్నారని, అక్కడ భోజనం పెట్టే మెస్‌లు సక్రమంగా భోజనం అందించక ఎన్నోమార్లు విద్యార్థులు ఆందో ళనకు దిగిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యా ర్థులు చదువుతున్నారని, వారికి నాణ్యమైన భోజనం అందించడంలో నిర ్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలుమార్లు జరిగిన సంఘటనలే నిదర్శనమని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అక్షయ పాత్రలాంటి స్వచ్ఛంద సంస్థకు గాని, మరే ఇతర మంచి సంస్థకు నాలుగు ట్రిపుల్‌ఐటీల మెస్‌లను నిర్వహిస్తే ఎలాంటి విమర్శలకు తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలసిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

తలకోనలో యువకుడు గల్లంతు

- ఎగువ గుండంలో ఈతకు దిగిన మిత్రబృంద
- కనిపించకుండా పోయిన మదనపల్లి యువకుడు
- గాలింపునకు మూడు శాఖల సిబ్బంది విఫలయత్నం

తలకోన ఎగువ ఝురి, గల్లంతైన షహీల్

ఎర్రావారిపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తలకోన ఎగువన ఈతకు దిగి గల్లంతయ్యాడో యువకుడు. ఎస్సై బాల కృష్ణ తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా మదన పల్లెకు చెందిన రియాజ్ ఆటోడ్రైవర్ కుమా రుడు షహీల్ (21) ఇటీవల ఇంటర్ మీడియట్ పూర్తి చేశాడు. ఆరుగురు మిత్రులతో కలిసి బుధవారం తలకోన పర్యటనకు వచ్చాడు. ఈక్రమంలో వీరంతా తలకోన పైభాగంలోని(ఎగువ ఝురి) వరకు కొండెక్కారు. అక్కడి ఎగువ గుండంలో సరదాగా ఈతకు దూకారు. షహీల్ నీటిమగుడు నుంచి ఎంత సేపటికీ బయటకు రాకపోవడంతో అతని స్నేహితులు 100 నంబరుకు ఫోన్‌చేసి పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై బాల కృష్ణ వెంటనే పీలేరు ఫైర్ సర్వీస్‌కు తెలియజేసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు, ఫైర్ , అటవీ సిబ్బంది ఎంత వెతికినా షహీల్ అచూకీ తెలియలేదు. చీకటిపడడంతో చేసేదిలేక వారు వెనుతిరిగారు. శేషా చలంలో ఎత్తు నుంచి నీరు మడుగులోకి వస్తుంది. ఆ నీరు భూగ ర్భంలోని సొరంగాల ద్వారా కింది భాగంలోకి ప్రవహిస్తుంది. నీటి మడు గున సొరంగం ఉందని తెలియక పోవడం, సరిగా ఈత రాకపోవడంతో ఈ యువకుడు గల్లంతయ్యాడని భావిస్తున్నారు. సాధారణంగా జల పాతం దిగువన ఈతకు దిగుతారు. ఎగువ ఝురి ప్రమాదకరం. అంత ఎత్తుకు వెళ్లడానికి అనుమతి కూడా లేదు. అయితే ఇటీవల కొందరు యువకులు అధికారుల కళ్ళు కప్పి చేరుకుని సెల్ఫీలు దిగుతున్రాఉ. సర దాలాడుతుంటారు.

అత్యాచార నిందితుల అరెస్టు

అరెస్టు చేసిన వ్యక్తిని చూపుతున్న సీఐ, ఎస్ఐ

దువ్వూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఒక యువతి ని అత్యాచారం చేసిన నిందితుల ను బుధవారం అరెస్టు చేసినట్లు మైదుకూరు రూరల్ ఇన్‌చార్జి సీఐ ఆర్.మోహన్ తెలిపారు. సీఐ వివరాల మేరకు... గుడిపా డు గ్రామానికి చెందిన ఓ బాలు డు, అతని స్నేహితుడు వై.కార్తీక్ కుమార్‌రెడ్డి ఈ ఘాతుకానికి పా ల్పడ్డారని ఆయన వెల్లడించారు. బాధిత యువతికి చెందిన న్యూడ్ వీడియోలు, ఫొటోలు తీసి వాటిని అడ్డం పెట్టుకుని మొదట బా లుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. అతని స్నేహితుడు కార్తీక్‌కు మార్‌రెడ్డికి సదరు న్యూడ్ వీడియోలు వాట్సాప్ ద్వారా పంపించ డంతో వాటిని అడ్డం పెట్టుకుని కార్తీక్‌కుమార్‌రెడ్డి కూడా యువతి ని బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు సీఐ వివరించారు. నిందితులను ఎస్ఐ వినోద్‌కుమార్‌తో కలిసి గుడిపాడు క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు.

అదుపు తప్పి కారు బోల్తా... యువకుడు మృతి

ప్రభాకర్ మృతదేహం

ముద్దనూరు జూలై 2 (ఆంధ్ర జ్యోతి) : మండల పరిధిలోని శెట్టివారిపల్లె నూతన సచివా లయం సమీపంలో కడప-తాడిపత్రి హైవేపై బుధవా రం కారు అదుపు తప్పి బో ల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రభాకర్ (29) అనే యువకు డు మృతి చెందాడు. స్థానికు ల సమాచారం మేరకు వివ రాలిలా.. అనంతపురం జిల్లా తాడిపత్రి టౌన్‌కు చెందిన ప్రభాకర్ ఫ్లెక్సీల దుకాణం నడుపుతు న్నాడు. పని నిమిత్తం కారులో కడపకు వెళ్లాడు. పని ముగించుకొ ని తాడిపత్రికి కారులో తిరుగు ప్రయాణమయ్యారు. శెట్టివారిపల్లె సమీపంలోకి రాగానే కారు అదుపు తప్పి రోడ్డు పక్కగా బోల్తా పడింది. దీంతో కారు నుజునుజ్జు అయ్యింది. అందులో ప్రయాణి స్తున్న ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తేజేశ్వర్‌కు స్వల్పగాయాలయ్యాయి.

భార్య ఫిర్యాదుతో రీపోస్టుమార్టం

ఖాజీపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అప్పనప ల్లె గ్రామానికి చెందిన శ్రీనివాస్‌యాదవ్ (50) గత నెల 11వ తేదీ మృతి చెందాడు. ఆయన మృతదేహానికి బుధవారం రీ పోస్టుమా ర్టం నిర్వహించినట్లు సీఐ మోహన్ తెలి పారు. శ్రీనివాస్‌యాదవ్ ఇద్దరు భార్యలు. మొదటి భార్య లక్ష్మీదేవి, రెండవ భార్య సునీల. అయితే గత నెల 11వ తేదీ శ్రీనివాస్‌యాదవ్ మృతి చెందా డు. ఈ సమాచారం లక్ష్మీదేవికి తెలియజేయకపోవడంతో ఆమె స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శ్రీనివాస్ యాదవ్ మృతదేహానికి బుధవారం రీ పోస్టుమార్టం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఏవీ రమణమ్మ, వైద్యులు త దితరులు పాల్గొన్నారు.

450 బస్తాల రేషన్ బియ్యం సీజ్

రేషన్ బియ్యం బస్తాలను చూపుతున్న విజిలెన్స్ అధికారులు

సింహాద్రిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నంద్యాలం పల్లెలో ఓ మహిళ అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని బుధ వారం విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామం లోని ఓ తోట వద్ద అక్రమంగా బియ్యం నిల్వ చేసినట్లు సమా చారం రావడంతో తనిఖీలు చేసి సమారు 450 బస్తాలు బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బియ్యం నిల్వ చేసిన మహిళపై సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ సుధీర్, తహసీల్దార్ సాయినాథ రెడ్డిలు తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

పులివెందుల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ లీలాధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్ సీఎస్‌ఈ-ఐటి, ఎంసీఏ, ఎంఎస్సీ కంప్యూ టర్ సైన్స్ పూర్తిచేసిన వారు అర్హులన్నారు. ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాల కోసం 8985061341 నెంబర్‌కు ఫోన్ చేస్తే పూర్తి వివరాలు అందిస్తామన్నారు.

అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై దృష్టి సారించండి

మాట్లాడుతున్న కలెక్టరు చెరుకూరి శ్రీధర్

కడప కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ శ్రీధర్ చెరు కూరి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు రూమ్ లో స్వర్ణంధ్ర విజన్ -2047లో భాగంగా జిల్లా, నియోజకవర్గ విజన్ యాక్షన్‌ప్లాన్‌పై జేసీ అదితిసింగ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వర్చువల్ విధా నంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో స్వర్ణాంధ్ర విజన్ 2047 తీసుకు వచ్చిం దన్నారు. ఇందులో భాగంగా జిల్లా, నియోజకవర్గ, మండలాల అభి వృద్ధి విజన్ ప్లాన్‌పై ప్రతి ఒక్క నియోజకవర్గ స్పెషల్ అధికారులు, మండల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీరో పావర్టీ పీ4 పాలసీలను అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. మనం సమాజం ద్వారా అభివృద్ధి చెందు తున్నామని, ప్రతి ఒక్కరూ తిరిగి సమాజానికి ఎంతో కొంత సేవలు అందించాలన్నదే పీ4 పాలసీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలోని వనరులను వినియోగించుకుని అభివృద్ధి దిశగా జిల్లాను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పేదరిక నిర్మూలన కోసం జిల్లా, నియోజకవర్గ విజన్ ప్లాన్ అమలులో భాగంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ప్రారం భించాలన్నారు. మండలస్థాయి అధికారులు మండల విజన్ డాక్యు మెంట్స్ రూపొందించి ప్రజెంటేషన్ ఇవ్వాలన్నారు. కార్యక్ర మంలో సీపీవో హజరతయ్య, ఇన్‌చార్జ్ డీఆర్వో వెంకటపతి, డీఆర్ డీఏ పీడీ రాజ్యలక్ష్మి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, బద్వేలు ఆర్డీవో చంద్ర మోహన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

కడప క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కడప ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఉత్తమకుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుపతికి చెందిన మహిళ ఆర్కెస్ట్రాలో పనిచేస్తుండేది. ఇటీవల కడపలో ఈవెంట్‌కు హాజరు కాగా ఏఆర్ కానిస్టేబుల్ ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ సంఘటనపై ఆమె ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ తప్పు చేశాడని విచారణలో రుజువు కావడంతో సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఇద్దరు ఎంఈఓలకు షోకాజ్ నోటీసులు

కడప ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీటీ బదిలీల మాన్యు వల్ కౌన్సెలింగ్‌లో ప్రిఫరెన్షియల్ కేటగిరీలో బదిలీల చట్టం 2025 ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై కడప ఎంఈఓ గంగిరెడ్డి, ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రమ్మలకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు డీఈఓ షంషుద్దీన్ తెలిపారు. ప్రిఫి రెన్షియల్ కేటగిరీలో కేటాయించిన స్థానాలకంటే అధికంగా కేటాయించారని.. దీనిద్వారా ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని యూటీఎఫ్ ప్రతి నిధులు ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. అలాగే విధుల పట్ల అలసత్వంగా వ్యవహరించినందుకు ఉపాధ్యాయుడు శివారెడ్డికి కూడా షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు.

డ్రిప్, స్ప్రింక్లర్లను సద్వినియోగం చేసుకోండి

పులివెందుల,జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తొండూరు, సింహా ద్రిపురం మండలాల్లో జైన్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సబ్సిడీపై అందించిన స్పింక్లర్ సిస్టం యూనిట్లను ఆయన పరిశీలించారు. వీటి ఏర్పాటుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, 2025-26కు సంబంధించి ప్రభుత్వం సబ్సిడీ వివరాలను ప్రిపేర్ చేసిందన్నారు. పది ఎకరాల్లోపు ఉన్న ఓసి, బీసీ రైతులకు 90శాతం సబ్సిడీ, అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు 5 ఎకరాల వరకు వందశాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందిస్తామన్నారు. జైన్ ప్రతినిధి వెంకటరామిరెడ్డి, తొండూరు ఎంఐఓ మధుసూదన్‌నాథ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ మృతి

దువ్వూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని క్రిష్ణంపల్లె గ్రామా నికి చెందిన మాజీ ఎంపీటీసీ శీలం వెంకటేశ్వరరెడ్డి (57) మృతి చెం దాడు. అనారోగ్య కారణాల వలన చికిత్స పొందుతూ మృతి చెందిన ట్లు వీరి బంధువులు తెలిపారు.

డ్రాగా ముగిసిన కడప-నెల్లూరు మ్యాచ్

కారుణ్యప్రసాద్

కడప స్పోర్ట్స్, జులై 2 (ఆంధ్ర జ్యోతి):కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్-19 మెన్స్ మల్టీడే (మూడు రోజుల) క్రికెట్ పోటీ లలో భాగంగా కడప-నెల్లూరు జట్ల మధ్య సాగుతున్న మ్యాచ్ బుధవారం డ్రాగా ముగిసింది. వివరాలిలా......

మొదటి రోజైన సోమవారం తొలుత బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 69.3 ఓవర్లలో 232 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. ఇందుకు ప్రతిగా బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు మొదటి, రెండవ రోజు కలిపి మొత్తంగా 67.3 ఓవర్లలో 303 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దీంతో కడప జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 71 పరుగుల ఆధిక్యత లభించింది. దీంతో రెండవ ఇన్నింగ్స్‌కు దిగిన నెల్లూరు జట్టు మూడవరోజైన బుధవారం 114 ఓవ ర్లలో 8 వికెట్ల నష్టానికి 419 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఇందులో రోహిత్ 73 పరుగుల వద్ద ఔట్ కాగా కారుణ్య ప్రసాద్ 103, ఎస్.ఎస్. హుస్సేన్ 80 పరుగులు చేశారు. దీంతో నెల్లూరు జట్టుకు రెండు ఇన్నింగ్స్‌లకు కలిపి 275 పరుగుల ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన కడప జట్టు ఆట ముగిసే సమయానికి 13 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్‌ను నిర్వాహకులు డ్రాగా ముగిసినట్లు వెల్లడించారు.

గండిలో టెండర్లు

చక్రాయపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసోత్సవాల సందర్భంగా గండి క్షేత్రంలో జరిగే ఉత్సవాలకు నిర్వహించిన టెండర్లు కొన్ని పూర్తయినట్లు ఆలయ సహాయ కమీషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం స్థానిక కార్యాల యంలో ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, చలువపందిళ్లు, బారికేడ్లు, ఫోటోలు, వీడియోలు రికార్డింగ్, స్వాగత ఆర్చీలు, ప్రత్యేక భజంత్రీల ఏర్పాటు సీల్డ్ టెండర్లు నిర్వహించారు. వీటిలో పందిర్లు, బారికేడ్లకు ఇద్దరు ఒకే రేట్‌కోట్ చేసినందుకు, ప్రత్యేక పూల అలంకరణకు ఎవరు సీల్డ్ టెండర్లు దాఖలు చేయనందున వీటిని రద్దుచేశా మన్నారు. టెండర్ల పర్యవేక్షణ అధికారిగా రమణమ్మ, జిల్లా ఎండోమెంట్ అధికారి, ఆలయ ఛైర్మన్ కావలి కృష్ణతేజ, ఆల య ప్రధాన అర్చకులు ,సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

రోడ్డుపై ధర్నా చేస్తున్న మృతుని బంధువులు

బ్రహ్మంగారిమఠం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలంటూ బుధవారం అతని బంధువులు ఆందోళనకు దిగారు. ఇందుకు సంబంధించి వివరాలిలా.. మైదుకూరు మండలం సర్వాయపల్లె వద్ద నిర్మాణంలో ఉన్న బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బి.కోడూరు మండలం గుంతపల్లెకు చెంది న జయరామిరెడ్డి (42), ఖాజీపేట మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన కొండా వెంకటరమణారెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిద్దరిని మైదుకూరు-పోరుమామిళ్ల రోడ్డు పనులు చేపడుతున్న ఓ కంపెనీకి చెందిన కాంక్రీటు మిల్లర్ ఢీకొట్టడంతో ప్రమాదానికి గురయ్యారు. వీరిలో జయరామిరెడ్డి మంగళవారం చికిత్స పొందు తూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మరణించారు. దీంతో అతని బంధు వులు బుధవారం రోడ్డు ప్రమాదానికి కారణమైన బ్రహ్మంగారిమఠం మండలంలోని డి.అగ్రహారం గ్రామ సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు కన్‌స్ట్రక్షన్ కంపెనీ వద్ద ధర్నాకు దిగారు. జయరామిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలంటూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 వరకు ధర్నా చేపట్టారు. వాహనాలు రాక పోకలు ఆగిపోడంతో సంఘటనా స్థలానికి మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్‌యాదవ్, బి.మఠం ఎస్ఐ శివప్రసాద్‌లు చేరుకుని అక్కడ శాంతిభద్రతలు పర్యవేక్షిస్తున్నారు. కంపెనీ వారు స్పందించకపోవడంతో రాత్రి అయినా ధర్నా కొనసాగుతూనే ఉంది.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

PASSPORT MISSING
My Passport Number: V5416532 Veeramallu Shivanaga Chandu S/o Kasi Jagannadham Veeramallu, D.No: 23-2-150/1A, TTD Plots, Lakshmi Nagar, MR Palli, Tirupati, Chittoor District, A.P. 517501. I have lost my Passport in My House Swifting. if any one know please inform Ph: 98661 77356..
AJT - 1397

WANTED
తిరుపతి రైల్వేస్టేషన్ ఎదురుగా ప్రముఖ లాడ్జి నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్స్, రూంబాయ్స్, క్లీనింగ్ లేడీస్ కావలెను. వయస్సు: 30 నుండి 45. సంప్ర: 98485 86831
AJT -1399

వెంటనే కావలెను
లేసర్ మెషిన్ ఆపరేటర్, ఎంబ్రాయిడరీ మెషిన్ ఆపరేటర్, ఇన్వెంటరీ మేనేజర్, డేటా ఎంట్రీ, అర్హత : 10th Pass ప్రత్యేకమైన నైపుణ్యాలు అవసరం లేదు. పూర్తిస్థాయి ఉద్యోగం. మరిన్ని వివరాలకు సంప్ర. Darshan Dresses, Cell : 9505751243 / 9440250863.
AJT - 239882

CHANGE OF NAME
I, KAIVARAM USHARANI (Old Name), W/o K MURALI, R/at D.No.28-102/13/5/7-2, Kothapeta, Reddemma Quarters Back Side, Punganur -517247, Chittoor Dist, AP. I have changed my name to K MANJULA (New Name).
AJT - 1398

PLOTS FOR SALE
అతి తక్కువ ధరల్లో 42 సులభ వాయిదా పద్ధతిలో, తుడా/ డిటిసిపి ఆమోదించబడిన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు సంప్ర: 91145 61456.
AJT - 1394

వధువు కావలెను
69 తిరుపతి బలిజ ద్వితీయ చురుకైన వ్యక్తికి తగిన సిరిగల అందమైన స్త్రీ వధువుగా కావలెను. ఇష్టమైన వాళ్ళు మాత్రమే సంప్రదించగలరు. డైరెక్ట్: 83338 67884
AJT - 239883

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టు మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237881

WANTED
Wanted teachers for Higher class All Subjects and Computers Teacher,Hostel CooK, for a Reputed School in S.N Puram, Tirupati, Attractive Salary, Cell: 92908 98331,70138 81383.
AJT - 1393

నేపాల్ రైలు యాత్ర
మహాలయ పక్షంలో నేపాల్ (ముక్తినాథ్) తేది. 06-09-25. 12 రో టి1కి 25,000/- (రైలు, భోజనం, రూం, A/c బస్సు). కె. వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-212094

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా చెల్లించబడిన /క్లెయిమ్స్‌కు, ఇట్టి వ్యవహారిక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

అభివృద్ధిలో తొలిఅడుగు

ప్రజా సంక్షేమమే ధ్యేయం ● నిరుపేదల కోసమే 'సూపర్ సిక్స్' ● జగన్ 'అబద్ధాలు నమ్మకండి'

● ఇంటింటా తిరిగి ప్రచారం చేసిన ఎమ్మెల్యేలు షాజహాన్ బాష, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

రాష్ట్ర అభివృద్ధిలో తొలి అడుగు పడుతోందని, ఇప్పటికే సంక్షేమ పథకాల అమలుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నారని ఎమ్మెల్యేలు షాజహాన్ బాష, నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ పరిశీలకుడు, పీలేరు నియోజకవర్గం అబ్జర్వర్ సుధాకర్ రెడ్డి అన్నారు. అధిష్టానం పిలుపు మేరకు బుధవారం పట్టణంలోని బీకే పల్లె కాలనీ రెండో వార్డులో 'సుపరిపాలన - తొలి అడుగు'లో వారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వివరాల్లోకెళితే...

ఇంటింటి పర్యటనలో ఇస్త్రీ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): 'సుపరిపాలన- తొలిఅడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని 5.5 కోట్ల మంది ప్రజలను దత్తత తీసుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్లు, చౌకదుకాణాల్లో బియ్యం పంపిణీ చేస్తున్నామని, త్వరలో చెక్కెర, కందిబేడలు కూడా పంపిణీ చేస్తారన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ఖజానాను దివాళ తీయించారని, కాని చంద్రబాబు బడ్జెట్ లోటులో వున్నా ఒకటో తేదీకే ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్ వేస్తున్నారన్నారు. కాలనీ ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవిస్తే వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఓ ఇంటి ముందు లాండ్రీ వద్ద ఇస్త్రీ పెట్టెను తీసుకు ని ఎమ్మెల్యే దుస్తుల ను ఇస్త్రీ చేసి అందరి నీ ఆకట్టుకున్నారు. సంస్థాగత ఎన్నికల పరి శీలకులు చలపతినాయుడు, సురేష్, శ్రీనివాసు లు, స్థానిక టీడీపీ నేతలు ఆర్కే రామకృష్ణా చారి, రఘుపతి నాయుడు, జీవీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

పెద్దతిప్పసముద్రం జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్‌చార్జ్ జయచంద్రా రెడ్డి అన్నారు. నేతలతో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం ఉందన్నారు.

నిరుపేదల కోసమే 'సూపర్ సిక్స్'

వాల్మీకిపురం, జూలై2: రాష్ట్రంలో నిరుపేద ప్రజల కోసమే సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టారని, ఎన్ని ఇబ్బందులున్నా ఒక్కో పథకాన్ని అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. 'సుపరిపాలన తొలి అడుగు'లో భాగంగా ఎమ్మెల్యే స్థానిక తోటవీధిలో ఇంటింటా పర్యటించారు. మహిళలు ఆయనకు గజమాలు వేస్తూ మంగళ హారతులు పట్టి ఘనంగా స్వా గతించారు. పలు సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాంధీపేట రమణ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యక్షుడు బొక్కసం రామకృష్ణ, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల రమణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్రరెడ్డి, నేతలు, కార్యకర్తలు నల్లారి అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

'అబద్ధాలు నమ్మకండి'

కలికిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందు టీడీపీ హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలన్నీ వరుసగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన ఇంటింటికీ వెళ్లి అమలు చేస్తున్న పథకాల కరపత్రాలను పంచిపెట్టారు. వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. వైసీపీ అబద్ధాలతో కూడిన ప్రచారం నమ్మవద్దని రుజువులు సహా వివరించారు. కలికిరి మాజీ సర్పంచు నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నల్లారి చంద్రకుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాగభూషణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మాలతి, ఉపాధ్యక్షుడు సనావుల్లా, మండల టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, ఉపాధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, యోగేష్ రెడ్డి, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జీలు రమేష్, రమణ, అన్సర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ జమానాలో మోసం, దగా

పీలేరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతోందని మండల టీడీపీ అధ్యక్షుడు వారణాశి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. పేదరికమే కొలబద్దగా సీఎం చంద్రబాబు పేదలకు సంక్షేమ ఫలాలు పార్టీలకతీతంగా అందిస్తున్నారని తెలిపారు. వైసీపీ జమానాలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప చేసింది శూన్యమని విమర్శించారు. సైనిక్ నగర్‌లో శ్రీనాథరెడ్డి, కోటపల్లె బాబురెడ్డి, రెడ్డిబాబు, జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనపై వివరించారు. మాజీ సర్పంచ్ ఎం. రెడ్డిబాషా, చాను, షమా, షౌకత్, టీడీపీ నేతలు అమరనాథ రెడ్డి, మల్లెల రెడ్డిబాషా, పీ. సురేంద్ర, కంచి సూరి, హరినాథ్, రియాజ్, రమాదేవి పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు మేలు

కలకడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని నేతలు అన్నారు. కోన, బాలయ్యగారిపల్లె గ్రామాల్లో బుధవారం సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఇంటింటా ప్రజలను కలుసుకుని అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో నేతలు బరకం శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ కుమారి, చంద్రమోహన్, త్యాగరాజు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో గజమాలతో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు - పీటీఎంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జయచంద్రారెడ్డి - పీలేరు జండామాను ఏరియాలో టీడీపీ ప్రచారం

హైస్కూల్లో సబ్జెక్టు టీచర్లను నియమించాలి

● యూటీఎఫ్ నేతల డిమాండ్

డీవైఈఓకు వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నేతలు

మదనపల్లె అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): హైస్కూళ్లలో సబ్జెక్టు టీచర్లను నియమించాలని డీవైఈఓ లోకేశ్వరరెడ్డికి యూటీఎఫ్ నేతలు వినతి పత్రం అందజేశారు. యూటీఎఫ్ నేతలు మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా అనేక పాఠశాల్లో నూతన ఉపాధ్యాయులు చేరినా సబ్జెక్టు టీచర్లను నియమించాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక టెన్త్ విద్యార్థులు ఇబ్బందులు పడతారన్నారు. మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే బియ్యం స్టాక్ పాయింట్‌కు హెచ్‌ఎం వచ్చి తీసుకెళ్లాలనడంతో ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, జిల్లా కార్యదర్శి పురం వెంకటరమణ, హెచ్‌ఎం గంపల శ్రీనప్ప, కన్వీనర్ విజయ్‌కుమార్, డివిజన్ కన్వీనర్ మెల్లం సుధాకర్, గాలి రవీంద్ర, చలపతి నాయుడు, మునిరాజా పాల్గొన్నారు.

ఏఎంసీ ఆధ్వర్యంలో రైతు బజారు నిర్మాణం

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

పీలేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): తమ ఆధ్వర్యంలో రైతు బజారు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి తెలియజేశారు. ఏఎంసీ కార్యాలయంలో పాలక మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీలేరు మండలం సహా పొరుగున ఉన్న కేవీపల్లె, సదుం, కలికిరి, రొంపిచెర్ల మండలాల రైతుల సౌకర్యార్థం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద రైతు బజారు నిర్మాణానికి పూనుకున్నామన్నారు. పీలేరు-తిరుపతి రోడ్డులో ఏఎంసీ ఆధ్వర్యంలో రెండెకరాల పరిధిలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. కేవీపల్లెలో ఉన్న ఆరెకరాల మార్కెట్ కమిటీ స్థలం అన్యాక్రాంతం కాకుండా అక్కడ ప్రహరీ నిర్మిస్తామన్నారు. వైస్-చైర్మన్ సురేంద్రారెడ్డి, సభ్యులు అమరనాథరెడ్డి, మల్లెల సాదన, లక్ష్మీకాంతమ్మ, రమాదేవి, సుబ్బయ్య, రాజశేఖర్ నాయునివారు, వనిత, అనూరాధ, కృష్ణమూర్తి, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో యువకుడికి గాయాలు

మదనపల్లె అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కరెంటు షాక్‌తో యువకుడికి గాయాలయ్యాయి. వన్‌టౌన్ సీఐ ఎరిసావలి తెలిపిన వివరాల మేరకు నిమ్మనపల్లె మండలం, ఉంటువారిపల్లెకు చెందిన రామప్ప కుమారుడు వెంకటరమణ విద్యుత్ కాంట్రాక్టర్ వద్ద పనులు చేస్తుండేవాడు. బుధవారం మదనపల్లె పట్టణం, ఎన్టీఆర్ సర్కిల్‌లో తెగిపడిపోయిన వైర్లను సరిచేయడానికి విద్యుత్ స్థంభం ఎక్కాడు. వైర్లకు కరెంటు సరఫరా అవడంతో షాక్‌కొట్టి గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు వన్‌టౌన్ సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
ఉద్యోగ అవకాశం
ఆంధ్రజ్యోతి తిరుపతి యూనిట్ నందు పనిచేయుటకు
డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్ కావలెను.
ఇతర పత్రికలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
అర్హత : ఇంటర్మీడియట్
Salary: అనుభవాన్ని బట్టి నిర్ణయించబడును.
ఆసక్తి కల్గిన అభ్యర్థులు క్రింద తెలిపిన అడ్రస్సును సంప్రదించగలరు.
Interview Date: 5-7-2025
ఉ॥10గం॥ నుండి మ॥ 2 గం॥ వరకు
సంప్రదించవలసిన చిరునామ :
ఆంధ్రజ్యోతి ఆఫీసు, తిరుచానూరు బైపాస్‌రోడ్, తూకివాకం, టయోటా షోరూం దగ్గర,
తిరుపతి- 517 520,
సెల్ : 99854 11592.

కన్నుల పండువగా ద్రౌపది కల్యాణం

ద్రౌపది కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కలకడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): మహల్ క్రాస్‌లో నిర్వహిస్తున్న మహాభారతంలో భాగంగా ద్రౌపది కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా ముస్తాబైన ద్రౌపది, పాండవ మూర్తులను మంగళవాయిద్యాల నడుమ వేదిక వరకు ఊరేగించారు. మండపంలో కల్యాణం అర్చకులు నిర్వహించి వివాహ విశిష్టతను వివరించారు. కేవీపల్లె, కలకడ, కలికిరి మండలాల నుంచి భక్తులు హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. సోమినేని సుందరమ్మ, లింగయ్యనాయుడు ఉభయదారులుగా వ్యవహ రించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా : ఎమ్మెల్యే

మదనపల్లె టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందిస్తామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. స్థానిక అమ్మచెరువు మిట్ట వద్ద సబ్‌స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన 8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎస్పీడీసీఎల్ ఈఈ గంగాధరం, టౌన్ ఏడీఈ హరిబాబు, ఏఈలు, ఎస్పీడీసీఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రామచంద్ర

పెద్దతిప్పసముద్రం జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా పులికల్లు వాసి మబ్బు రామచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీమండల కమిటీ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ప్రతాప్‌కుమార్ మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ గూటం ఈశ్వరప్ప మాదిగ అధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బొమ్మకపల్లెకు చెందిన వెంకట్రమణ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడిగా పి.వెంకట్రమణ, ఉపాధ్యక్షుడిగా గంగాధర్‌ను ఎంపిక చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ డానియల్ మాదిగ, నియోజకవర్గ అధ్యక్షుడు ప్రతాప్ కుమార్, మాజీ జడ్పీటీసీ గూటం ఈశ్వరప్ప, జిల్లా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

గాయాలపాలైన కూలీ కుటుంబాన్ని ఆదుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మదనపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర గాయాలపాలైన కార్మికుడు వెంకటరమణ కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక కదిరిరోడ్డులోని విద్యుత్తులైన్ మరమ్మతు కోసం కూలికి వచ్చిన నిమ్మనపల్లె మండలం తవళం వాసి వెంకటరమణ విద్యుత్తుషాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని ఆస్పత్రిలో పరామర్శించిన శ్రీనివాసులు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ట్రాన్స్‌కో అధికారులు ఎల్‌సీ తీసుకోవడంలో స్పష్టత లేకపోవడంతో వెంకటరమణ గాయపడినట్లు ఆయన ఆరోపించారు. మరమ్మతులు చేయాల్సిన లైన్ ఎన్‌సీ ఒకటైతే, మరో లైన్‌కు ఎల్‌సీ తీసుకున్నారని, ఇలా కూలీల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విద్యుత్తు అధికారులపై చర్యలు తీసుకుంటూ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. సామాన్య కార్మికుడి ప్రాణం అంటే విద్యుత్తుశాఖ అధికారులకు లెక్కేలేదని బీవైఎస్ అధ్యక్షుడు పునీత్‌కుమార్ విమర్శించారు. ప్రమాదం జరిగి ఐదు గంటలవుతున్నా బాధితున్ని పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

విధుల్లోకి వెళ్లండి : కమిషనర్


కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్ ప్రమీల

మదనపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి): సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి వెళ్లాలని కమిషనర్ కె.ప్రమీల కోరారు. డిమాండ్ల సాధనకు 29రోజులుగా కాంట్రాక్టు కార్మికులు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. కొందరు విధులు నిర్వహిస్తుండగా, మరికొందరు విధులు ముగించుకుని సమ్మెలో పాల్గొన్నారు. అయితే మంగళ, బుధవారాల్లో విధులకు హాజరు కాకుండా సమ్మె చేస్తున్నారు. దీంతో పట్టణంలో అక్కడక్కడా నీటి సమస్య, వీధిలైట్ల నిర్వహణ ఇబ్బందిగా మారిన పరిస్థితుల్లో బుధవారం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించారు. వీధిలైట్లు ఆటోమెటిక్‌గా వెలగడం, నీటి సరఫరాకు పారిశుధ్య కార్మికులను ఎంపిక చేశారు. విషయం తెలుసుకున్న కార్మికులు సమ్మె విరమించేది లేదని భీష్మించి కూర్చున్న నేపథ్యంలో కమిషనర్ మరోసారి కార్మికులతో సమావేశమయ్యారు. అనంతపురం రీజియన్‌లో ఎక్కడా సమ్మె చేయలేదని, మీరెందుకు మొండిగా వెళ్తామని, మాకు స్థానిక సమస్యలను పరిష్కరించాలని కార్మికులు కోరగా, అందకు కమిషనర్, అంగీకరించారు. ఈపీఎఫ్ సమస్యలు పరిష్కరించాలని, ఇంజనీరింగ్ విభాగంలో అదనపు కార్మికులను నియమించాలని కోరారు. యూనియన్ నేతలు గోపాలకృష్ణ, నాగరాజు, ఎస్.కె.రెడ్డెప్ప, కె.ఎస్.రెడ్డెప్ప, కన్నయ్య పాల్గొన్నారు.

ఎండీయూ వాహనం ఎత్తుకెళ్లారని ఫిర్యాదు

బి.కొత్తకోట, జూలై 2(ఆంధ్రజ్యోతి): తన అధీనంలో వున్న ఎండీయూ వాహనాన్ని దౌర్జన్యంగా తన్వీర్ ఎత్తుకెళ్లాడంటూ పట్టణంలోని సంతబజారు వీధికి చెందిన ఖలీల్ బాషా బుధవారం తహశీల్దార్ బావాజాన్‌కు ఫిర్యాదు చేశాడు. ప్రారంభంలో కొద్దిరోజులు వాహనాన్ని తోలిన తర్వాత రూ.65000లకు తనకు విక్రయించాడని, అప్పటి నుంచి గట్టు పరిసర ప్రాంతాల పల్లెలకు తానే బియ్యం సరఫరా చేశానన్నాడు. ప్రభుత్వం ఆ వాహనాల ద్వారా సరఫరా నిలిపేశాక వాహనాన్ని ఇంటి వద్ద వుంచుకున్నానని బుధవారం తన్వీర్ తన భార్యపై దౌర్జన్యం చేసి వాహనాన్ని తీసుకెళ్లాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

మదనపల్లె టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మదనపల్లె పట్టణ పరిసరాల్లో ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా వున్న స్థలాలు ఆక్రమనలకు గురవుతున్నాయని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ ఆర్అండ్‌బీ ఈఈకి ఫిర్యాదు చేశారు. బుధవారం సీటీఎం రోడ్డులోని ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఈఈ అరవింద దేవికి బీవైఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. బీవైఎస్ నేతలు హరికృష్ణ, జిలాని, శశి, వినయ్ పాల్గొన్నారు.

'వర్గాలు వీడి ఐకమత్యంతో పనిచేయండి'

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జే వెంకటేష్

తంబళ్లపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె టీడీపీ శ్రేణులు వర్గాలు వీడి ఐక్యంగా పనిచేయాలని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ సూచించారు. బుధవారం టీడీపీ రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబుతో కలసి ఎంపీడీఓ కార్యాలయంలో టీడీపీ నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారు పేరైన టీడీపీలో వర్గాలకు తావు లేదన్నారు. గ్రామ కమిటీల్లో అసంతృప్తి, సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే క్షేత్రస్థాయిలో చర్చించి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. వైసీపీ అరాచకాలను ఎదుర్కొని టీడీపీ అభ్యున్నతికి కష్టించి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కమిటీల్లో ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టపడిన వారందరికీ తగిన గుర్తింపు

● టీడీపీ రాష్ట్ర పరిశీలకుడు గురుమూర్తి గౌడ్

టీడీపీ సంస్థాగత ఎన్నికల విషయమై సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు గురుమూర్తి గౌడ్

మదనపల్లె టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి, పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ తగిన గుర్తింపు వుంటుందని టీడీపీ రాష్ట్ర పరిశీలకులు గురుమూర్తి గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఎన్వీఆర్ కల్యాణమండపంలో మదనపల్లె పట్టణం, మండల టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సంస్థాగత ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లె టీడీపీకి కంచుకోట అని, ఇక్కడ పార్టీ పుట్టినప్పటి నుంచి పనిచేసిన అందరినీ అధిష్టానం గుర్తుంచుకుందన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ గ్రామాల్లో టీడీపీ నేతలు అధికారులను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించామన్నారు. అనంతరం పట్టణ, మండల టీడీపీ సంస్థాగత ఎన్నికల విషయమై ఆశావహుల పేర్ల జాబితా తీసుకున్నారు. నియోజకవర్గ టీడీ పీ పరిశీలకులు శివరామ్‌ప్రతాప్, పట్టణ, మండల టీడీపీ నేతలు పాల్గొన్నారు.

కలికిరి వీఆర్వోపై ఫిర్యాదుల వెల్లువ

కలికిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కలికిరి అమరనాథ రెడ్డి కాలనీలో జరిగిన ఏడాది పాలన..తొలి అడుగు సందర్భంగా వీఆర్వో గౌరిపై పలువురు ప్రజలు తీవ్ర ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి ఇంటింటికీ పర్యటిస్తున్న సందర్భంగా వీఆర్వో వ్యవహార శైలిపై స్థానికులు ఫిర్యాదు చేశారు. ఎలాంటి క్లిష్టత లేని కులం సర్టిఫికెట్ల విషయంలో కూడా వీఆర్వో ఒక్కో సర్టిఫికెట్టుకు వారం రోజుల వంతున నెల రోజులు తిప్పుకుంటోందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆరోపణలు చేస్తున్న వారిని ఎమ్మెల్యే వారిస్తూ వీఆర్వో గౌరిని పిలిచి మందలించారు. సర్టిఫికెట్ల విషయంలో ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. సర్టిఫికెట్ల జారీని సరళతరం చేయాలని ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్నా మధ్యలో మీరెందుకు ఇబ్బందులు పెడతారని చెప్పారు. రెవెన్యూ అధికారులను పిలిచి సమస్య లేకుండా చూడాలని చెప్పారు. వీఆర్వో గౌరిపై మొదటి నుంచి ప్రజలు ఆరోపణలు చేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని చెపుతున్నారు.

విద్యార్థులు మంచి నడవడికతో మెలగాలి

బి.కొత్తకోట, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలో మంచినడవడికతో మెలిగితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బి.కొత్తకోట సీఐ జీవన్‌గంగనాథ్‌బాబు పేర్కొన్నారు. బుధవారం సుంకు జూనియర్ కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలు, శక్తియాప్‌పై అవగాహన కల్పించారు. బాలికలు చట్టాలపై అవగాహన కలిగి వుండాలని, ఎటువంటి సమస్య వచ్చినా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలన్నారు. ప్రిన్సిపాల్ మంజునాథ్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు

బి.కొత్తకోట, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై సోషియల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలంటూ జనసేన ప్రతినిధులు బి.కొత్తకోట సీఐ జీవన్ గంగనాథ బాబుకు ఫిర్యాదు చేశారు. సురేష్ అభ్యంతరకరమైన పోస్టులు పెట్టారని అతన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఎంపీడీఓగా పరమేశ్వరరెడ్డి

గుర్రంకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎంపీడీఓగా పరమేశ్వరరెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడి ఎంపీడీఓ వెంకటేశులు ఉద్యోగ విరమణ చేయడంతో నిమ్మనపల్లె ఎంపీడీఓను గుర్రంకొండకు బదిలీ చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

తంబళ్లపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఉమా మహేశ్వరరెడ్డి సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్‌క్రైమ్స్, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు భద్రతా నియమాలు, పోక్సో చట్టం, ర్యాగింగ్‌తో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి కంప్యూటర్ యుగంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపకులు రమణ, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత చంద్రప్ప మృతి

రామసముద్రం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎలవానెల్లూరు పంచాయతీ కొత్తూరు సీనియర్ నేత మేకల చంద్రప్ప బుధవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ నివాళులర్పించారు. టీడీపీ నేతలు గజ్జల సీతప్ప, కొండూరు నారాయణ రెడ్డి, శివప్ప, చిన్నస్వామి, రాజేష్, వెంకటరమణ, మురుగ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా గఫూర్

రామసముద్రం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా గఫూర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన ఇక్కడే డిప్యూటీ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తుండగా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన చెప్పారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన భానుప్రసాద్ సాధారణ బదిలీలో భాగంగా కలకడకు బదిలీ అయ్యారు.

కూలీల సంఖ్య పెంచండి

పెద్దమండ్యం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని పెద్దమండ్యం ఎంపీడీఓ శ్రీధర్‌రావు అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకి పని లక్ష్యంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు పని చేయాలన్నారు. గ్రామాల్లో పనుల వివరాలను కూలీలకు తెలియజేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలన్నారు. ఆన్‌లైన్ జాబ్‌కార్డులో పేర్లు నమోదు, కూలీల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధి ఏపీఓ సురేంద్రారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన కార్యదర్శులు

పెద్దమండ్యం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తగా ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు విధుల్లోకి చేరినట్లు ఎంపీడీఓ శ్రీధర్‌రావు వెల్లడించారు. కోటకాడపల్లి పంచాయతీ నూతన కార్యదర్శిగా జనార్ధన, సి. గొల్లపల్లి పంచాయతీ నూతన కార్యదర్శిగా మంజుభార్గవి, పాపేపల్లి పంచాయతీ కార్యదర్శిగా గోవర్ధనరెడ్డి విధుల్లోకి చేరినట్లు ఎంపీడీఓ తెలిపారు.

రేపు మండలమీట్

బి.కొత్తకోట, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ క్రిష్ణవేణి తెలిపారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలన్నారు. మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో రావాలన్నారు. అయితే గత మండల మీట్‌కు నామమాత్రంగా హాజరై తమ సభ్యత్వాలకు సమస్య లేకుండా చేసుకుని, ఎంపీటీసీలూ ఏకమై ప్రస్తుత ఎంపీపీ లక్ష్మీనరసమ్మపై అవిశ్వాసం ప్రకటిస్తూ అప్పటి ఎంపీడీఓకు వినతిపత్రం ఇచ్చారు. ఆ సమావేశంలో ఆర్థిక పర తీర్మానాలు ఏవీ చేయరాదని అల్టిమేటం ఇచ్చారు. ఈ నేపథ్యంలో శుక్ర వారం జరిగే సమావేశానికి వారు హాజరవుతారా లేదా అనేది సందిగ్ధంగా వుంది.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

గురువారం 3 జూలై 2025



రేపల్లె : 1వవార్డులో మహిళలకు సుపరిపాలన కరపత్రాలను అందిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

ఉత్సాహంగా.. తొలి అడుగు

- జిల్లా అంతటా ఇంటింటికీ టీడీపీ ఆరంభం
- చేసిన పనులు వివరిస్తూ ప్రజల్లోకి ప్రజాప్రతినిధులు
- నాలుగేళ్లలో చేసే పనులు చెప్తూ.. సమస్యలు తెలుసుకున్న నేతలు

అమృతలూరు: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

బాపట్ల: కాలనీ వాసులతో సమావేశమై మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

చీరాల: తోటవారిపాలెంలో కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఇది మంచి ప్రభుత్వం.. సుపరిపాలనకు.. తొలిఅడుగు.. అంటూ బుధవారం టీడీపీ ప్రజాప్రతినిధులు, నేతలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లారు. చేసిన పనులు చెప్తూ.. రాబోయే నాలుగేళ్లలో చేపట్టే పనులు వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ నేతలు ప్రజలతో మమేకమయ్యారు. నేరుగా తమ గడప వద్దకు వస్తున్న ప్రజాప్రతినిధులకు ఎక్కడికక్కడ ప్రజలు స్వాగతం పలికి, వారిని సత్కరించేందుకు ఉత్సాహం చూపారు. ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జిల్లా అంతటా కోలాహలంగా ప్రారంభమైంది. బూత్ స్థాయి నుంచి నియోజవర్గ స్థాయి వరకు నేతలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఇంటింటికి వెళ్లిన నేతలు వారితో ఫొటోలు తీసుకుని ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలను సేకరించారు. ప్రజలు తెలిపిన సమస్యలతో పాటు వారి అభిప్రాయాలను టీడీపీ యాప్‌లో నమోదు చేశారు. కూటమి పాలనకు ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంక్షేమం.. అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలను చెబుతూ సుపరిపాలనతో ప్రజలకు స్వేచ్ఛ లభించిందని వివరించారు. సూపర్‌సిక్స్ పథకాల్లో ఇప్పటికే పింఛన్ పెంపుదల, ఉచిత గ్యాస్ సిలెండర్లు, తల్లికివందనం అమలు చేశామని చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాల అమలు చేస్తామని ప్రకటించగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన వెంటనే ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు పేదల కడుపు నింపుతున్నాయన్నారు.

తొలి అడుగులో ఎమ్మెల్యేలు..

తొలిరోజు తొలిఅడుగు కార్యక్రమంలో బుధవారం పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బాపట్ల 9, 11వ వార్డుల్లో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ చేపట్టారు. వైసీపీ పాలనలో జరిగిన అన్యాయం గురించి ప్రజలను అడిగి తెలుసుకుని నిరుపేదలపై కక్షపూరితంగా వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమృతలూరులో చేపట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఏడాదిలో ప్రభుత్వం అందించిన పథకాలు, పాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చీరాల మండలం తోటవారిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొండయ్య చేపట్టారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందుబాటులో లేకపోవడంతో పార్టీ శ్రేణులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నాయి.

ఏ యాత్ర చేసిన జగన్‌ను నమ్మరు : మంత్రి అనగాని

రేపల్లె: జగన్‌రెడ్డి పాదయాత్ర కాదు ఏ యాత్ర చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా రేపల్లె మండలం కారుమూరు గ్రామంలో మంత్రి ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి 11 సీట్లు ఇచ్చినా జగన్ బుద్ధి మారలేదన్నారు. ఐదేళ్ల పాలనలో దోపిడీ తప్ప ప్రజలకు జగన్ ఒరగపెట్టిందేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక మతి భ్రమించినట్లు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఉన్న వారినైనా దక్కించుకునేందుకు నోటికొచ్చిన అబద్ధాలు ఆడుతున్నారన్నారు.

బల్లికురవలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తున్న మంత్రి రవికుమార్

సంక్షేమంతో చేరువ : మంత్రి రవికుమార్

బల్లికురవ: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో చేరువైందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బల్లికురవలో జరిగిన కార్యక్రమంలో మంత్రి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందన్నారు. మారుమూల గ్రామాలలో కూడా నాణ్యమైన విద్యుత్ అందించేలా సబ్‌స్టేషన్లు మంజురు చేయించామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి 34,000 కోట్లు సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీల అమలులో తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. వైసీపీకి ఇచ్చిన ఒకే ఒక్క అవకాశంతో రాష్ట్రం పాతికేళ్లు వెనక్కి వెళ్లిపోయిందని మంత్రి తెలిపారు.

వాన్ పిక్ భూముల్లో అక్రమ తవ్వకాలు

- పరిశీలించిన అధికారులు
- చెక్ పోస్టులు ఏర్పాటుకు ఆదేశాలు

వేటపాలెం(చీరాల), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వాన్ పిక్ భూములైన వేటపాలెం మండల పరిధిలోని పుల్లరిపాలెం సర్వే నెం.179లో, దేశాయిపేట రైల్వే గేటు సమీపంలోని సర్వే నెం.22/2 పట్టా భూమిలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, డీఎస్పీ ఎండీ మొయిన్ సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. రవాణా సాగుతున్న మార్గాల్లో చెక్‌పోస్టులు ఉంచి అక్రమార్కులకు అడ్డుకట్ట వేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సిఐ శేష గిరిరావు, ఎస్సై జనార్ధన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలు జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, డీఎస్పీ ఎండీ మొయిన్

ఆ ఇద్దరి కనుసన్నల్లోనే..

ఇసుక తవ్వకాల్లో ఇద్దరు వ్యక్తులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకొని దందా నిర్వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. తవ్వకాలు జరిగిన గుంతలను చూ స్తుంటే వేల కొద్ది టిప్పర్‌ల ఇసుక రవాణా జరిగినట్లు తె లుస్తోంది. ఇప్పటికైనా ఇసుకాసురులపై విచారణ చేసి, వారికి అడ్డుకట్ట వేయకుంటే, అక్రమ రవాణా పునరావృ తమయ్యే అవకాశం ఉందని స్థానికులు చెప్పడం గమనార్హం.

ప్లాస్టిక్ మయం

అమలు కాని నిషేధం

- మహమ్మారిలా మారిన ప్లాస్టిక్
- యథేచ్ఛగా వినియోగం.. విక్రయం
- తనిఖీలు మరిచిన మున్సిపల్ అధికారులు
- కాల్వల్లో, ఖాళీ ప్రదేశాల్లో పేరుకుపోతున్న కవర్లు

నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం

వరద నీటి కాలువ నిండా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు

ప్లాస్టిక్.. ప్లాస్టిక్.. ఎక్కడ చూసినా.. ఎవరి చేతిలో చూసినా.. ప్లాస్టిక్ కవర్లే. కర్రీ పాయింట్ల నుంచి టిఫిన్ బళ్లు సహా పెద్దపెద్ద హోటళ్లలో వేడివేడి ఆహార పదార్థాల ప్యాకింగ్‌కు ప్లాస్టిక్ కవర్లనే వినియోగిస్తున్నారు. ప్రాణాలు తీయడమే కాదు.. పర్యావరణానికి ముప్పు అంటున్నా విక్రయాలు.. వినియోగం యథేచ్ఛగా జరుగుతోంది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా 2018 అక్టోబరు 2 నుంచి అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్లపై నిషేధం విధించింది. అపట్లో దాడులు.. కేసులు.. జరిమానాలతో కొంతవరకు ప్లాస్టిక్ కవర్ల వినియోగం, విక్రయం కొంత అదుపులోకి వచ్చింది. అయితే 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల నిషేధాన్ని నీరుగార్చింది. దీంతో పట్టణాల్లో యథావిధిగా వినియోగం, విక్రయాలు సాగుతున్నాయి. డ్రెయిన్లు, ఖాళీ స్థలాల్లో గుట్టలుగుట్టలుగా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను చూస్తే వాటి వినియోగం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తోపుడు బండ్ల వ్యాపారులు, చికెన్ సెంటర్లు, కూరగాయల వ్యాపారులు, ఆహార పదార్థాల విక్రయదారులు ఇలా అందరూ ప్లాస్టిక్ కవర్లను వినియోగి స్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదు.

(ఆంధ్రజ్యోతి - న్యూస్‌నెట్‌వర్క్)

వేడివేడి ఆహర పదార్థాలు, కూరలు, కూల్‌గా ఉండే జ్యూస్‌లు, పండ్లు, ఇతర సామగ్రి ఏది తెచ్చుకోవాలన్నా ప్లాస్టిక్ కవర్లనే వినియోగిస్తున్నారు. టిఫిన్ బళ్ల నుంచి కూరగాయల వ్యాపారుల వరకు కూడా ప్లాస్టిక్ కవర్లనే వాడుతున్నారు. పర్యావరణానికి పెనుభూతంగా మారిని ప్లాస్టిక్ నిషేధం అమలుకు నోచుకోకపోగా రోజు రోజుకు పెరుగుతుంది. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వాడకంపై నిషేధం అమల్లోకి తెచ్చినా గ్రామాలు సహా పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా అమలు కావడంలేదు. ఎక్కడికక్కడ విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లను బహిరంగంగానే విక్రయిస్తున్నా.. ప్రజలు వినియోగిస్తున్నా పట్టించుకునే వారే లేరు. సామగ్రి ఏదైనా దుకాణాల్లో కొనుగోలు చేస్తే ప్లాస్టిక్ కవర్లపైనే ఆధారపడుతున్నాడు. దీనిని వ్యాపారులు ప్రోత్సహిస్తుండటంతో కవర్లను ఇష్టం వచ్చినట్లు వినియోగిస్తున్నారు. మున్సిపల్ పట్టణాల్లో ప్లాస్టిక్ కవర్లపై కఠిన నిషేధం ఉన్నా అధికారులు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు పైపై దాడులతోనే సరిపెడుతున్నారు. కేసులు నమోదు కఠినంగా వ్యవహరించకపోవడంతో (మిగతా 8వ పేజీలో)

అత్తులూరివారిపాలెం - కృష్ణా జిల్లా వల్లూరుపాలెం మధ్య దొంగదిబ్బపై రెండు జిల్లాల సరిహద్దుల్లో ఎక్స్‌కవేటర్‌తో ఇసుక తవ్వి గుట్టలుపోసి, లారీలకు లోడ్ చేస్తున్న చిత్రం

సరిహద్దుల్లో ఇసుక మాయ

- అనుమతి ఒక పక్క. తవ్వకాలు మరోపక్క
- దొంగదిబ్బ కొల్లగొట్టేందుకు నదిలోకి ఎక్స్‌కవేటర్

తెనాలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఒక జిల్లాలోని పట్టా భూముల్లో ఇసుక తవ్వుకునేందుకు అనుమతి తీసుకున్నారు. అయితే తవ్వకాలు మాత్రం పక్క జిల్లా పరిధిలో. అధికారులు దాడులు చేసేందుకు వస్తే సరిహద్దుల మాయచేసి, వారికి మామూళ్ల మత్తుమందుచల్లుతున్నారు. అమ్మకాలు మాత్రం రెండు జిల్లాల్లో యథేచ్ఛగా చేసుకుంటున్నారు. నిన్నటి వరకు బాపట్ల జిల్లా గాజుల్లంక, కృష్ణా జిల్లా శ్రీకాకుళం మధ్య ఈ తరహా మాయ జరిగితే, తాజాగా గుంటూరు జిల్లా కొల్లిపర కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం మధ్య ఇసుక దందాకు దిగారు. రెండు జిల్లాల పరిధిలో నది మధ్యలో దొంగదిబ్బ పేరుతో ఇసుక మేట వేసి ఉంది. నదిలో కలసిపోయిన చల్లపల్లి జమిందారుకు సంబంధించిన కొంత భూమి, సొసైటీ భాగాల పట్టాలతో కృష్ణా జిల్లాకు చెందిన కొందరు ఇసుక తవ్వుకునేందుకు అనుమతి తీసుకున్నామని చెబుతున్నారు. అయితే వారు అనుమతి పొందిన భూమి కృష్ణా జిల్లా పరిధిలో ఉంటే, తవ్వకాలు గుంటూరు జిల్లా పరిధిలో జరుగుతున్నాయని స్థానికుల ఆరోపణ. అత్తులూరివారిపాలేనికి చెందిన రైతులు కొందరు సర్పంచ్‌కు, మండల స్థాయి అధికారులకు తవ్వకాలపై ఫిర్యాదులు చేశారు. నెల క్రితం ఇదే అంశంపై వాగ్వాదం జరిగితే, రెండు జిల్లాల అధికారులు జిల్లా సరిహద్దులను నిర్ధారించారు. తర్వాత వరదలతో తవ్వకాలు ఆగిపోయాయి. ప్రస్తుతం నీరు తగ్గడంతో మళ్లీ తవ్వకాలు మొదలు పెట్టారు. అయితే గతంతో తవ్వినచోట కాకుండా గుంటూరు జిల్లావెపు తవ్వకాలు చేస్తున్నారు. దొంగదిబ్బపై సొసైటీ భాగాలుంటే, కృష్ణా జిల్లాలో ఎలా అనుమతులు తీసుకుంటారనేది స్థానికుల ప్రశ్న. నది మధ్యలోనే ఇసుక దిబ్బలు పోస్తున్నారు. మాన్‌సూన్ సీజన్ కావడంతో నదిలో తవ్వకాలు నిషేధం. అయినా నదిలోకి ఎక్స్‌కవేటర్లను దింపి, లారీల్లోకి ఇసుక లోడింగ్ చేస్తున్నారు. డంపింగ్ ప్రదేశాల్లో ఉండాల్సిన ఇసుక గుట్టలు నదిలోనే ఉంటున్నాయి. కొల్లిపర మండలం వైపునకు రావడానికి నీటిపాయ ఉండటంతో లారీలు మొత్తం కృష్ణా జిల్లావైపునకే వెళుతున్నాయి. ఇటు బాపట్ల జిల్లా గాజుల్లంక - కృష్ణా జిల్లా శ్రీకాకుళం మధ్య అనుమతులు ఒకచోటైతే మరోచోట తవ్వుతున్న పరిస్థితి ఉంది. గుంటూరు జిల్లా వైపు అనుమతి ఉంటే, రవాణా మాత్రం కృష్ణా జిల్లాకు తరలిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఘంటసాల మండల అధికారులు శ్రీకాకుళం పక్కన గాలు మార్గంలోకి లారీలు దిగకుండా గండి కొట్టించారు. అధికారులకు మామూళ్లు ముట్టినన్ని రోజులూ అక్రమంగా ఇసుక తరలిపోతున్నా, పట్టించుకోకుండా మామూళ్లు ఆగినప్పుడు గాడి కొట్టించడం ఏమిటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వర్సిటీలో అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు

- గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలపై రికార్డులు అందజేయండి
- ఇన్‌చార్జి వీసీని కోరిన విజిలెన్స్ అధికారులు

నేడు పడవ రేవులకు వేలం

పేకాట స్థావరంపై దాడి

- జూదరుల నుంచి రూ.10లక్షలు స్వాధీనం 6



ఉండవల్లి హెడ్ రెగ్యులేటర్ నుంచి విడుదలవుతున్న సాగునీరు

ముందస్తుగా సాగునీరు

- పశ్చిమ డెల్టాకు నీటి విడుదల
- ప్రధాన కాల్వ నుంచి 317 క్యూసెక్కుల ప్రవాహం

తెనాలి, గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ డెల్టాలో ఈ ఏడు ముందస్తుగానే కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. నారుమళ్ల పెంపుదల కోసం రైతులకు అవసరమైన సాగునీటిని బుధవారం జలవనరులశాఖ విడుదల చేసింది. ఈ నెల మధ్యలో నీరు విడుదల చేయాల్సి ఉండగా మొదటి వారంలోనే లాంఛనంగా నీటిని విడుదల చేసింది. దీంతో ముందస్తుగానే డెల్టా కాల్వల్లో నీరు పారుదల ప్రారంభమైంది. రెండు రోజుల క్రితం కలెక్టర్ నాగలక్ష్మితో ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం సమావేశమైనప్పుడు ఈ నెల 5 నుంచి నీటిని విడుదల చేయాలని భావించారు. అయితే ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలతో నాలుగు రోజుల ముందుగానే నీటి విడుదలను ప్రారంభించారు. తొలుత కేడబ్ల్యూ మెయిన్ కెనాల్‌కు 317 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాల్వల కింద ఉన్న తాగునీటి చెరువులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. రైతులు నారుమళ్లు పెట్టుకోవడం, నేరుగా వెద పద్ధతిలో వరి నాట్లు వేయడాన్ని బట్టి కాలువలకు నీటి విడుదలను పెంచుకుంటూ పోతామని ఎస్ఈ తెలిపారు. కాల్వ పనులు జరుగుతున్న చోట పరిమాణాన్ని తగ్గిస్తూ, పది రోజుల్లో ఆయా పనులు ముగియనున్నందున పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేస్తామన్నారు.

ఆశ్చర్యం.. ఆనందం

సుదీర్ఘకాలం తర్వాత జరుగుతున్న డెల్టా కాల్వల మరమ్మతు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నీటి విడుదలలో జాప్యం జరుగుతుందని రైతులు భావించారు. దీంతో బోర్ల కింద ఇప్పటికే వెద పద్ధతిలో నారుమళ్లు సిద్ధం చేసుకునే పనిలో రైతులు ఉన్నారు. ఈ క్రమంలో ముందుగానే నీరు వస్తుండటంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముందస్తు సమాచారం లేకుండానే కాల్వలకు నీటి విడుదల చేయడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. సాధారణంగా నీటి విడుదల తేదీని ప్రకటించి అందుకు డెల్టా రైతులను సిద్ధం చేసేవారు. అయితే ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడం, ఇంకా జలాశయాల్లోకి పూర్తిస్థాయిలో ఇన్‌ఫ్లోలు లేకపోవడంతో నీటి విడుదల విషయంలో అధికారులు వెనకడుగు వేయాల్సిన పరిస్థితి. అయితే శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లో పెరగడం, పులిచింతల డ్యాంలో నిల్వ చేసిన నీరు ఉండటంతో ఖరీఫ్ సాగుకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని భావించి అధికారులు నీటిని ముందుగానే విడుదల చేయడం ప్రారంభించారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో కలిపి డెల్టా కింద 5.98 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నది. ఇందులో 5.71 లక్షల ఎకరాలు కేడబ్ల్యూడీ కింద, 27 వేల ఎకరాలు గుంటూరు ఛానల్ కింద ఉన్నాయి. ప్రస్తుత గుంటూరు జిల్లాలో 1,84,190 ఎకరాలు, బాపట్లలో 3,79,997 ఎకరాలు, ప్రకాశంలో 7,164 ఎకరాల రిజిష్టర్డ్ ఆయకట్టు ఉన్నది. అంతే కాకుండా మైనర్ ఇరిగేషన్ కింద 31,505 ఎకరాలయాకట్టు ఉన్నది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కలిసి 270 చెరువులు కూడా ఆయకట్టు కింద ఉన్నాయి.

నేడు పడవ రేవులకు వేలం

గుంటూరు సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు పడవ రేవులకు గురువారం వేలం పాట నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ తెలిపారు. ఉదయం టెండర్ ప్రక్రియ ప్రారంభించి, మధ్యాహ్నం బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. అచ్చంపేట మండలంలోని గింజుపల్లి, చింతపల్లి పడవ రేవులతో పాటు మాదిపాడు బల్లకట్టుకు వేలంపాట నిర్వహిస్తామని తెలిపారు. మాచవరం మండలంలోని గోవిందాపురం బల్లకట్టుకు, అమరావతి మండలంలోని దిడుగు పడవ రేవుకు, కొల్లిపర మండలంలోని వల్లభాపురం పడవ రేవుకు వేలం నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే బహిరంగ వేలం లో పాల్గొనాలని డిప్యూటీ సీఈఓ కృష్ణ సూచించారు.

వర్సిటీలో అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు

● గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలపై రికార్డులు అందజేయండి

● ఇన్‌చార్జి వీసీని కోరిన విజిలెన్స్ అధికారులు

పెదకాకాని, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. బుధవారం విశ్వవిద్యాలయానికి చేరుకున్న విజిలెన్స్ అధికారులు వై శివన్నారాయణ, మరో అధికారి నేరుగా వర్సిటీ ఇన్‌చార్జి వీసీ ఆచార్య కే గంగాధర్ రావుతో భేటీ అయ్యారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్లపాటు విశ్వవిద్యాలయంలో జరిగిన అక్రమాలపై నివేదికలు కోరారు. అప్పటి వీసీ ఆచార్య రాజశేఖర్ పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు, వర్సిటీ ఇంజనీరింగ్ అధికారులు దోపిడీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. నకిలీ ఉద్యోగుల నియామకాలు, ఒక ఇంజనీరింగ్ అధికారి తనకు ఇష్టం వచ్చినట్లుగా సిబ్బందిని నియమించుకున్నట్లు, కొంతమంది పేరుమీద అడ్డగోలుగా జీతాలు డ్రా చేసినట్లు ఫిర్యాదులు అందాయి. కొన్ని పనులు చేయకుండానే నిధులు డ్రా చేసినట్లు వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేయనున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.

పాత బంగారం కొంటామని మోసం

● పెదకాకాని దర్గా వద్ద ఆశ్రయం పొందుతున్న నిందితులు

● ముఠాను అదుపులో తీసుకున్న శ్రీకాళహస్తి పోలీసులు

పెదకాకాని, జూలై 2(ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రాంతంలో మోసాలకు పాల్పడుతూ గుంటూరు జిల్లా పెదకాకాని బాజీ బాబా దర్గా వద్ద ఆశ్రయం ముఠాను బుధవారం శ్రీకాళహస్తి పోలీసులు అదుపులో తీసుకున్నారు. నార్త్ ఇండియాకి చెందిన ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు మొత్తం ఐదుగురు ఒక టీంగా ఏర్పడి శ్రీకాళహస్తి ప్రాంతంలో ప్రజలు మోసగిస్తున్నారు. పాత బంగారాన్ని కొంటామని చెప్పి, బంగారం తెచ్చిన తర్వాత నోట్ల కట్ల మధ్యలో తెల్ల కాగితాలు పెట్టి వారికి అప్పజెప్పి, అక్కడ నుంచి పారిపోతున్నారు. ఈ విధంగా పాత బంగారం ముసుగులో అనేక మందిని ఆ ప్రాంతంలో మోసం చేశారు. దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన శ్రీకాళహస్తి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అక్కడ మోసాలకు పాల్పడి పెదకాకాని బాజీ బాబా దర్గా వద్ద ఆశ్రయం పొందుతున్న ఈ దొంగల ముఠా గురించి సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు గుర్తించారు. దీంతో పెదకాకాని పోలీసులను శ్రీకాళహస్తి పోలీసులు ఆశ్రయించారు. పెదకాకాని పోలీస్‌స్టేషన్ సిబ్బంది దర్గా వద్ద వీరు ఉంటున్న ప్రాంతాన్ని శ్రీకాళహస్తి పోలీసులకు చూపించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఐదుగురిని అదుపులో తీసుకొని శ్రీకాళహస్తి తరలించారు.

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

→ దయానంద వేద గురుకులం, రాయపూడి గ్రామం, తుళ్ళూరు (మం), BSC/MSC గణితం / సైన్స్ విద్యార్థులు కలిగిన మెయిల్ ట్యూటర్ కమ్ వార్డెన్ కావలెను. గురుకుల వాతావరణంలో పనిచేయగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. సెల్ : 99859 78380
AJG-239280

→ Wanted a well experienced Principal Wanted Eng. P.S. Social Staff for 8th to 10th. Contact : Sarojini Vidyalayas, Prathipadu & Pulladigunta, Guntur (Dt), Ph : 9491213407, 9542547509.
AJG-239200

→ శ్రీ వసుధ డిజిటల్ నందు ఎలక్ట్రానిక్ ఐటమ్ సేల్ చేయుట కొరకు అనుభవం గల సేల్స్ మేనేజర్ & సేల్స్ గర్ల్స్ మరియు డ్రైవర్స్ కావలెను. ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-2, గుంటూరు. సంప్ర॥ 77319 51999.
AJG-239427

→ గుంటూరు, నల్లపాడు రోడ్డులో గల శ్రీ నాగసాయి మందిర్‌లో స్వామి వారికి అర్చనాది కైంకర్యములు చేయుటకు అర్చకులు కావలెను. వసతి మరియు జీతము ఇవ్వబడును. వ్యక్తిగతముగా సంప్రదించవలెను. మేనేజర్: 93927 43225
AJG-239426

→ NK అగ్రో ఎక్స్‌పోర్ట్ Pvt.Ltd, తోడేళ్ళగూడెం గ్రా, డోర్నకల్ మం, మహబూబాబాద్ జిల్లాలో పని చేయుటకు చిల్లిపౌడర్ మెషినరీ ఆపరేటర్స్-3 No.s కావలెను. అర్హత : ITI / పాలిటెక్నిక్ డిప్లొమా (ఏదైనా బ్రాంచ్), మెషీన్ ఆపరేటర్‌గా 3 నుండి 4 సం.లు అనుభవము వుండాలి. సంప్ర॥ 9949976505, మెయిల్ : hr@nkexpo.com
AJG-238772

ఉచిత జాబ్ ట్రైనింగ్

→ తెనాలిలోని వైష్ణవి విద్యా సంస్థలో 3 నెలలు ఉచిత హాస్టల్ వసతి, జాబ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. అర్హత : 10th పాస్ ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి సెల్ నెం : 9290769284, 9701399994
AJG-239363

స్థలం అమ్మకము

→ గుంటూరు, అమరావతి రోడ్డు రెడ్డిపాలెం హిమని నగర్, 2వలైను, సచివాలయం ప్రక్కన 300 గజాల దక్షిణం ఫేస్ స్థలం అమ్మబడును. 150 + 150 గజాలగా కూడా అమ్మబడును. ఫోన్ : 63058 39392, 80991 47726
AJG-239429

FLAT FOR SALE

→ తెనాలి కొత్తపేట, అష్టలక్ష్మి గుడి దగ్గర మహాలక్ష్మి టవర్స్, ఫ్లాట్ నెంబర్ - 402లోని డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 6305370456
AJG-239282

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

→ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235545

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, సకల పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్నా, ఏదైనా నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ల	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

నెలవారీ మామూళ్లు డిమాండ్ చేస్తున్నారు

● ఆర్‌టీవో రూ. 18 వేలు, పోలీసులు రూ. 3 వేలు ఇస్తేనే పంపిస్తున్నారు ● లేకుంటే భారీ పెనాల్టీలు విధించి కేసులు బనాయింపు ● ఇసుక లారీల యజమానులు, డ్రైవర్ల సమ్మె

అమరావతి రోడ్డులో సమ్మెకు దిగిన ఇసుక లారీల యజమానులు, డ్రైవర్లు

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నెలవారీ మామూళ్ల కోసం రవాణ, పోలీసుశాఖ సిబ్బంది తమను వేధిస్తున్నారని ఇసుక లారీల యజమానులు, డ్రైవర్లు ఆరోపించారు. రవాణా శాఖ సిబ్బంది ఒక్కో లారీకి రూ. 18 వేలు, పోలీసులు రూ. 3 వేలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఇవ్వకపోతే కేసు నమోదు చేసి రూ. 50 వేల వరకు పెనాల్టీలు విధిస్తున్నారని చెప్పారు. ఈ వేధింపులను జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అడ్డుకోకపోతే తాము నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. బుధవారం సాయంత్రం అమరావతి రోడ్డులోని హోసన్నా మందిరం వద్ద ఇసుక లారీల యజమానులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం పేరుతో లోడింగ్ చేస్తున్న లారీలకు ఇష్టానుసారంగా జరిమానాలు విధిస్తున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇలానే వేధించే వారని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు నెలల పాటు ఏమి అనలేదని, ఇప్పుడు మళ్లీ మామూళ్లు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. తద్వారా ప్రభుత్వానికి అధికారులు చెడ్డ పేరు తీసుకొస్తున్నారని తెలిపారు. తాము బిల్డర్లకి తక్కువ రేటుకి ఇసుక అందిస్తున్నామని, అయినప్పటికీ 3 నెలల నుంచి రవాణా శాఖ సిబ్బంది లారీ యాజమాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కేసులు రాయకుండా ఉండాలి అంటే ముఖ్యమంత్రి దగ్గర నుంచి ప్రత్యేక జీవో తెచ్చుకోమని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద లోడింగ్ చేయడానికి ఎక్కువ రేటు తీసుకుంటున్నారని 20 టన్నులకు ఇవ్వాల్సిన బిల్లు 18 టన్నులకు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. దీంతో ఎక్కువ మోతాదులో ఇసుక తెస్తున్నారని రవాణా శాఖ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారు. తాడికొండ, తుళ్లూరు పోలీసుస్టేషన్ల సిబ్బంది తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే గురువారం 100 లారీలతో నిరసన తెలుపుతామని హెచ్చరించారు. హోసన్నా మందిరం నుంచి చిల్లీస్ వరకు లారీలతో ర్యాలీ చేపట్టి నాలుగు రోడ్ల కూడలిని దిగ్బంధిస్తామన్నారు. క్వారీల్లో లోడింగ్ విధానం ఒకేలా ఉండేలా చూడాలని కోరారు. కొన్ని లారీలకు ఓవర్ లోడింగ్‌కి అనుమతిస్తూ కొన్ని లారీలకు ఓవర్ లోడింగ్ ఇవ్వట్లేదన్నారు. రాజకీయంగా పలుకుబడి ఉన్న లారీలకు ఆర్టీవో అధికారులు కేసులు పెట్టకుండా సహకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇసుక లారీల యజమానుల సంఘం నాయకులు డేగల ప్రదీప్, బోయపాటి తేజ, తన్నీరు శివ, తాడేపల్లి కోటేశ్వరరావు, వెనిగండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ వీడనందుకు పెన్షన్ కట్ చేశారు..

● ఎమ్మెల్యే వేగేశన వద్ద ఆవేదన వెలిబుచ్చిన దివ్యాంగురాలు శివమ్మ ● త్వరలో పెన్షన్ ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ

దివ్యాంగురాలు బోయిన శివమ్మ చేయిపట్టుకుని నడిపిస్తూ సమస్యను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయనటానికి ఇదొక నిదర్శనం. పుట్టుకతోనే పోలియోబారిన పడి రెండుకాళ్ళు పనిచేయని పరిస్థితులో ఉన్న బోయిన శివమ్మకు ఎన్టీఆర్ పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టిన నాటి నుంచి 70 రూపాయల పెన్షన్ తీసుకుంటూ వచ్చింది. కేవలం తెలుగుదేశంపార్టీకి చెందిన వారని చెప్పి గత పాలకులు ఆమె పెన్షన్ నిలిపివేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే టీడీపీని వీడి వైసీపీలో చేరితే పెన్షన్ కొనసాగిస్తామని నీచరాజకీయాలు చేశారు. పెన్షన్ అయిన వదులుకుంటానుకాని పార్టీని మాత్రం వీడనని చెప్పిన దివ్యాంగురాలు బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకు తన ఆవేదన వెళ్ళబుచ్చింది. బాపట్ల పట్టణంలోని 9వ వార్డు చిల్లరగొల్లపాలెంకు చెందిన బోయిన శివమ్మకు పెన్షన్ పథకం ప్రారంభం నుంచే దివ్యాంగురాలు కావటంతో పెన్షన్ వచ్చేది. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కోన రఘుపతి ఆమె పెన్షన్ కట్ చేయించారు. కేవలం ఆమె కుటుంబం తెలుగుదేశంపార్టీ వారు కావటమే కారణం. పెన్షన్ నిలిపివేయటం గురించి కోన రఘుపతిని అడిగితే పార్టీ మారితే ఇస్తామని చెప్పటంతో ఆమె పెన్షన్ వదులుకుంది. పార్టీని వీడలేదు.వార్డుకొచ్చిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకు జరిగినదంతా వివరించి మన ప్రభుత్వంలో తిరిగి నాకు పెన్షన్ ఇప్పించు అన్నా అని కోరింది. దీంతో తీవ్రంగా చెలించిపోయిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆమె చేయి పట్టుకుని నడిపిస్తూ వైసీపీ అరాచకాలను ప్రజలకు వివరించారు. ఇలాంటి వెదవపనులు కోన రఘుపతికే చెల్లుతాయని విమర్శించారు. త్వరలో పెన్షన్ ఇప్పిస్తానని హామీనిచ్చారు. అదేవిధంగా చిల్లర గొల్లపాలెంలోని కుర్రా వీరయ్య, దొడ్డక వెంకటేశ్వరమ్మ పెన్షన్‌లు కూడా తీసేశారని ఎమ్మెల్యేకు వివరించారు. వైసీపీ అరాచకాలను వివరిస్తూ కూటమి ప్రభుత్వ సుపరిపాలన గురించి తెలియజేస్తూ పార్టీశ్రేణులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందజేశారు.

ఉప్పరపాలెం మెటల్ క్వారీలలో అధికారుల తనిఖీలు

యడ్లపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : యడ్లపాడు మండలం ఉప్పరపాలెం గ్రామ పరిధిలోని మెటల్ క్వారీలలో రెవెన్యూ, మైనింగ్‌శాఖల అధికారులు బుధవారం ఉమ్మడిగా తనిఖీలు నిర్వహించారు. ఇటీవల ఉప్పరపాలెం గ్రామానికి చెందిన కొందరు నిబంధనలకు విరుద్ధంగా క్వారీయింగ్ చేస్తున్నారంటూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పల్నాడు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ ఆర్డీవో మధులతను పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించగా జూన్ 26న మైనింగ్, స్థానిక రెవెన్యూ, పంచాయతీ అధికారులతో కలసి ఆర్డీవో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉమ్మడి తనిఖీలకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మైనింగ్, రెవెన్యూ అధికారులు ఉమ్మడి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయశ్రీ మాట్లాడుతూ గ్రామ పరిధిలోని సర్వే నంబరు 240/10లో గల కొండలో క్వారీయింగ్ నిర్వహించుకునేందుకు 23 మందికి లీజులు ఇవ్వడం జరిగిందన్నారు. వీటిలో 4 క్వారీల యజమానులు చైతన్య స్టోన్ క్రషర్‌కు 2, గాయత్రి స్టోన్ క్రషర్, ఆర్ సత్యన్నారాయణలకు చెందిన ఒక్కొక్క క్వారీకి పూర్తి అనుమతులు ఉన్నాయన్నారు. మరో 7 క్వారీలకు సంబంధించి దరఖాస్తులు ప్రాసెస్‌లో ఉన్నాయని, అన్ని అనుమతులు పూర్తయ్యాయని పొల్యూషన్ బోర్డు నుంచి సీఎఫ్‌వో మాత్రమే రావాల్సి ఉందన్నారు. మిగిలిన 12 క్వారీలకు అనుమతులు లేవని, వివిధ రకాల సమస్యల కారణంగా అనుమతులు రాలేదన్నారు. పూర్తి అనుమతులు ఉన్న నాలుగు క్వారీలకు సంబంధించి ఉమ్మడి తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. రెవెన్యూ సర్వేయర్లు అనుమతులు ఉన్న క్వారీలలో ఎంతమేర క్వారీయింగ్ జరిగిందన్న విషయంపై గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం(జీఎన్ఎస్ఎస్) ద్వారా కొలతలు సేకరిస్తారన్నారు. అయితే ఏ సర్వే నంబరులో ఎన్ని క్వారీలు ఉన్నాయి, లీజుదారులు ఎంతమంది, వారికి కేటాయించిన విస్తీర్ణం ఎంత, ఎప్పటి నుంచి ఎప్పటి వరకు అనుమతులు ఉన్నాయి, అన్న విషయాలను మైనింగ్ అధికారులు తేల్చాల్సి ఉందన్నారు. అన్ని అంశాలను పరిశీలించి ఉమ్మడి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో మైనింగ్ టీఏ కల్యాణి, సర్వేయర్ రవితేజ, మండల ఆర్ఐ సుబ్బారావు, మండల సర్వేయర్ సురేంద్ర, వీఆర్వో శివ కోటేశ్వరరావు, విలేజ్ సర్వేయర్లు శ్రీనివాసరావు, పవన్, ఏఎస్ఐ వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరపాలెం గ్రామ పరిధిలోని క్వారీలో జీఎన్ఎస్ఎస్ పరికరంతో కొలతలు వేస్తున్న మైనింగ్, సర్వే అధికారులు

గృహహింస బాధితులకు టోల్ ఫ్రీ నెంబర్ 15100

నరసరావుపేట లీగల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) గృహహింస బాధిత మహిళలకు జాతీయన్యాయ సేవాధికార సంస్థ పూర్తి అండగా నిలుస్తుందని సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేయవలసిందిగా స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ 13వ అదనపుజిల్లా సెషన్స్ న్యాయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. బాధిత మహిళలకు చట్ట ప్రకారంఆర్థిక,ఆరోగ్య, ఉచిత నివాస, చట్టపరమైన సహాయాలు లభిస్తాయన్నారు. బాధిత మహిళల తరపున పోలీసులకు సంబంధిత అధికారులు ఫిర్యాదు చేస్తారన్నారు. గృహహింస బాధిత మహిళలు తమ హక్కులను వినియోగించుకోవాలని. ఎవరూ అండగా లేరని తమలో తాము బాధపడాల్సిన అవసరం లేదన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

బాపట్లరూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : గుర్తుతెలియని కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీ వైఎస్సార్ నగర్ గ్రామానికి చెందిన మల్లవరపు సాంబయ్య (65) అనే వ్యక్తి సైకిల్ మీద బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంటికెళుతుండగా బాపట్ల కమ్మకల్యాణ మండపం రహదారి మీద వెనుక నుంచి వస్తున్న గుర్తుతెలియని కారు సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో సాంబయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆ కారులో ఉన్న వ్యక్తులు బాపట్ల పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు క్షతగాత్రుడిని తీసుకొచ్చారు. అయితే మార్గ మధ్యలోనే సాంబయ్య మృతి చెందటంతో కారులో ఉన్న ఇద్దరు మృతదేహాన్ని ప్రైవేట్ వైద్యశాలలో ఉంచి పారిపోయారు. ఈ మేరకు మృతుడి భార్య మల్లవరపు నాగేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాపట్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం బాపట్ల ఏరియావైద్యశాలకు పోలీసులు తరలించారు.

పౌర్ణమికి అరుణాచలంనకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈనెల 10న పౌర్ణమికి అరుణాచలం పుణ్యక్షేత్రానికి వెళ్ళే భక్తుల కోసం గుంటూరు-2 డిపో నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సీహెచ్ సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అరుణాచలంలో గిరి ప్రదక్షణ మహోత్సవాలకు డిపో నుంచి స్పెషల్ హైటెక్ (2+2)పుష్ బ్యాక్ బస్ ఏర్పాటు చేశామని, ఈ బస్ జూలై 8వ తేదీన రాత్రి 9, 15 గంటలకు గుంటూరులో బయలు దేరి, జూలై 9న శ్రీకాళహస్తి, కాణిపాకం,శ్రీ పురం గోల్డెన్ టెంపుల్ దర్శించుకొని అదే రోజు రాత్రి అక్కడ నుంచి బయలు దేరి పౌర్ణమిరోజు అనగా జూలై 10న ఉదయం అరుణాచలం చేరుకుంటుందని, అదే రోజు గిరి ప్రదక్షిణ, అరుణాచలేశ్వరుని దర్శించుకొని, జూలై 10 వ తారీకు సాయంత్రం అరుణాచలంలో బయలు దేరి జూలై 11వ తారీకు ఉదయం 6, 30 గంటలకు గుంటూరు చేరుతుందన్నారు. సర్వీస్ 96164 నెంబర్ ద్వారా ఆన్‌లైన్ రిజర్వేషన్ చేసుకొనే అవకాశం కల్పించామన్నారు. ప్రయాణీకులు ఉపయోగించుకోవాలని ఒక్కో టికెట్ ధర రూ 2420 మాత్రమేనని, అదనపు సమాచారం కోసం 7382897459, 7382894613 సంప్రదించాలని కోరారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు నిబంధనలు పాటించాలి

● విద్యుత్ భద్రతా డైరక్టర్ విజయలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి, వేదికపై ఈఈ శ్రీనివాసబాబు తదితరులు

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రమాదాల నివారణకు సీపీడీసీఎల్ యంత్రాంగం మరింత పకడ్బందీగా నిబంధనలు పాటించాలని విద్యుత్‌శాఖ భద్రతా డైరక్టర్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ జీ విజయలక్ష్మి సూచించారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా గుం టూరు నల్లచెరువులోని గుంటూరు టౌన్-1 డివిజన్ కార్యాల యంలో ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ శ్రీనివాసబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ జూన్ 26వ తేదీ నుంచి జూలై 2 వరకు జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ పోల్స్‌ను, సపోర్టు తీగెలను తాకవద్దని, సేఫ్టీ పరికరాలతోనే పనిచేయాలన్నారు. మూడు పిన్‌ల సాకె ట్‌లను, మూడు పిన్‌ల ప్లగ్‌లను మాత్రమే వాడాలన్నారు. విద్యుత్ సరఫరా నిలపకుండా పనిచేయరాదని, సరఫరా నిలిపివేసి నిర్ధారించుకున్నాక మరమ్మతులు చేయాలని సూచించారు. తడిచేత్తో విద్యుత్ పరికరాలు, స్విచ్‌లను వేయవద్దన్నారు. న్యూట్రల్ వైర్, ఎర్త్ వైర్‌లను ఒకదానికి ఒకటి కలపవద్దన్నారు. గృహాలలో వినియోగించే ఇన్వ ర్టర్‌లకు సరైన గాలి, వెలుతురు ప్రసరించే విధంగా ఉండా లన్నారు. ఎప్పుడూ మరమ్మతులు, తనిఖీ కోసం ధృవీక రించిన ఎలక్ట్రీషియన్‌ను మాత్రమే సంప్రదించాలన్నారు. సమావేశంలో ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఆపరేషన్ డిప్యూటీ ఈఈలు, ఏఈలు ఉన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు

● 11 వాహనాలు స్వాధీనం

అరెస్టయిన దొంగలు, పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

చిలకలూరిపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న పట్టణానికి చెందిన ముగ్గురు యువకులను చిలకలూరిపేట అర్బన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పోలాసు ఉదయకిరణ్ (21), బాణావతు జశ్వంత్ నాయక్ (20), కొడావతు బాలస్వామి నాయక్ (26) ఉన్నారు. ఈ సందర్భంగా విలేకలరు సమావేశంలో అర్బన్ సీఐ పీ రమేష్ మాట్లాడుతూ మాల్స్, గృహాలు, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాల్స్ వద్ద పార్కు చేసిన వాహనాలను వీరు దొంగిలిస్తున్నారని తెలిపారు. స్థానిక పోలిరెడ్డిపాలెం వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పద స్థితిలో వీరు పోలీసుల కంటపడ్డరని.. విచారించగా చిలకలూరిపేటలో 9, పెదకాకాని, నందివెలుగులలో ఒక్కొక్కటి చొప్పున వాహనాలను దొంగిలించినట్టు గుర్తించారు. దొంగిలించిన వాహనాలను స్థానిక నరసరావుపేట రోడ్డులో ఒక గిడ్డంగి పక్కన ముళ్ళపొదలలో దాచి ఉంచగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో ఎస్ఐలు చెన్నకేశవులు, రహంతుల్లా పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

● జూదరుల నుంచి రూ.10లక్షలు స్వాధీనం

జూదరులను అదుపులోకి తీసుకున్న సీఐ అచ్చయ్య, ఎస్ఐలు

అమరావతి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పుణ్యక్షేత్రమైన అమరేశ్వరాలయం సమీపంలోని ఎస్ఆర్ఆర్ వసతి గృహంలో రూమ్ నెంబరు 206ను అద్దెకు తీసుకుని పేకాట ఆడుతున్న తరుణంలో అమరావతి పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహిం చారు. ఎస్పీ కే శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డీఎస్పీ హనుమంతరావు ఆధ్వ ర్యంలో బుధవారం పోలీసులు నిర్వహించిన దాడిలో పది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.10 లక్షల 38వేల నగదును, 11సెల్‌ఫోన్లు, రెండు కార్లు, ఒక బైక్ స్వాదీనం చేసుకున్నారు. జూదరులను స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేశారు. వసతి గృహం యజమానిపై కేసు నమోదు చేశారు. వీరు సత్తెనపల్లి, క్రోసూరు, నరసరావుపేట నుంచి వచ్చి పేకాట ఆడుతున్నారు. దాడులు నిర్వహిం చిన వారిలో సీఐ అచ్చయ్య, ఎస్ఐలు రాజశేఖర్, అమీర్‌లతో పాటు స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు. అమరావతిలో పేరుకు భక్తులకు, పర్యాటకులకు వసతి గృహాలు నిర్వహి స్తూ పేకాట, విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల నుంచి వచ్చే జంటలకు ఆతిథ్యం ఇస్తున్నారు. వీటిపై పోలీసుల పర్యవేక్షణ కొరవడటంతో ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికైన వారం వారం వసతి గృహాలను తనిఖీ నిర్వహించి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

లైసెన్స్‌డ్ దుకాణాల నుంచే మద్యం కొనుగోలు చేయాలి

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి మణికంఠ

నరసరావుపేట లీగల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయవలసిందిగా పల్నాడు జిల్లా ప్రొహిబిషన్‌అండ్ ఎక్సైజ్ అధికారి మణికంఠ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వివాహాలు, పార్టీలు, ఇతర సామూహిక వేడుకల సందర్భాలలో మద్యం తగ్గింపు ధరలకు సరఫరా చేస్తామని చెప్పి కొందరు వ్యక్తులు మోసం చేసే అవకాశం ఉందన్నారు. వారు సరఫరా చేసేది నకిలీ మద్యం కావచ్చన్నారు. ఆ మద్యం సేవించినట్లయితే ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగి.. కొన్ని సందర్భాలలో మరణానికి కూడా దారి తీయవచ్చునన్నారు. సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్14405 కు గాని, పల్నాడు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నెంబర్ 9440902480కు గాని తెలియజేయాలన్నారు.

పింఛన్ సొమ్ము తిరిగి ప్రభుత్వ ఖాతాకు జమ

యడ్లపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సామాజిక పింఛను నిధులను వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న యడ్లపాడు గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వ ఖాతాకు జమ చేశాడు. స్వంతానికి వాడుకున్న రూ.9,50,500నగదు మొత్తాన్ని బుధవారం ప్రభుత్వ ఖాతాకు జమచేశాడు. యడ్లపాడు 1, 2 సచివాలయాల పరిధిలో పంపిణీ కాని పింఛను సొమ్మును ఏ నెలకు ఆ నెల తిరిగి ప్రభుత్వ ఖాతాకు జమచేయకుండా వెల్ఫేర్ అసిస్టెంట్ నాలుగు నెలలుగా స్వంత అవసరాలకు వాడుకున్నట్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. డీఆర్డీఏ అధికారులు చేపట్టిన తనిఖీలలో ఈ విషయం వెలుగు చూడడంతో ఎంపీడీవో హేమలతకు సమాచారం అందించారు. దీనితో ఎంపీడీవో విచారించి 24గంటల వ్యవధిలోగా నగదు జమ చేయకపోతే కేసు నమోదు చేస్తామని మంగళవారం హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వెల్ఫేర్ అసిస్టెంట్ బుధవారం వాడుకున్న మొత్తాన్ని తిరిగి ప్రభుత్వ ఖాతాకు జమ చేశాడు. దీనితో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వెల్ఫేర్ అసిస్టెంట్‌పై శాఖాపరమైన చర్యలు ఉంటాయా అన్న ప్రశ్నకు అది తమ పరిధిలోకి రాదని సంబంధిత డీఆర్‌డీఏ శాఖాధికారుల నిర్ణయం మేరకు ఆధారపడి ఉంటుందని ఎంపీడీవో హేమలతాదేవి తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.90 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	101, 109, 120
చికెన్ విత్ స్కిన్(కిలో)	194.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	204.00

45,224 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 46,390 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 45,224 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 10,119 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9500	13000
నెంబరు. 5	10000	13200
273	10000	12500
341	10000	13400
సూపర్ 10	9700	12400
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14000
షార్క్-1	---	---
బ్యాడిగి 355	10000	12800
సింజెంటా బ్యాడిగి	---	---
దేవనూరు డీలక్స్	10000	12600

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	9700	11000
ఏసీ కామన్ వెరైటీ		
334	9500	12800
నెంబరు. 5	10000	13300
341	10000	13200
4884	10000	12400
సూపర్ 10	---	---
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13600
బ్యాడిగి	10000	12800
దేవనూరు డీలక్స్	10000	12500
తాలుకాయలు	4500	7000

పట్టణంలోని 11వ వార్డులో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, చిత్రంలో బావుడా చైర్మన్ రాజశేఖరబాబు తదితరులు

వైసీపీ పాలనలో దగా పడ్డ మహిళలు

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మానవత్వం లేని వైసీపీ పాలనలో మహిళలు దగా పడ్డారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు బుధవారం పట్టణంలోని 9, 11 వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీశ్రేణులతో కలిసి ఆయా వార్డులలోని ప్రజల ఇళ్ళ వద్దకెళ్ళి కూటమి ప్రభుత్వంలో జరిగిన మేలు గురించి వివరిస్తూ కరపత్రాలు పంచి పెట్టారు. వైసీపీ పాలనలో జరిగిన అన్యాయం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 9వవార్డు చిల్లర గొల్లపాలెంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో తెలుగుదేశంపార్టీకి చెందిన మహిళల పెన్షన్‌లను తొలిగించటంపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. పార్టీ మారలేదన్న కారణంతో పుట్టకతో దివ్యాంగురాలైన బోయిన శివమ్మకు వచ్చే పెన్షన్‌ను నిలిపివేయటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు. గోపాపురం గ్రామంలో వైసీపీకి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి పెన్షన్ ఇచ్చేందుకెళ్ళి వారి పరిస్థితిని చూచి చెలించిపోయి తాను దత్తతు తీసుకోవటం జరిగిందన్నారు. వైసీపీవారు అని తెలిసిన కడుదయనీయ పరిస్థితులలో ఉన్నవారిని ఆదుకోవటమే కర్తవ్యంగా భావించి నిర్ణయం తీసుకున్నానన్నారు. అదే వైసీపీ హయాంలో కోన రఘుపతి టీడీపీ వారికి సంక్షేమ కార్యక్రమాలు రాకుండా చేశారని విధ్వంసం అంటే ఇదికాదా అని ప్రశ్నించారు? ఇలాంటి వారు ప్రజాస్వామ్యంలో ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. దివ్యాంగుల పెన్షన్‌లు తీసివేసిన దౌర్భాగ్యపు ఆలోచనలు, వెదవబుద్ధి కోన రఘుపతికే చెల్లిందన్నారు.

● వార్డు పరిధిలో సరైన డ్రైనేజి వ్యవస్థ లేదని చిల్లరగొల్లపాలెం ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కోన రఘుపతి ఇదే వార్డులో ఉంటున్నప్పటికి తామంతా టీడీపీ వారమని నిర్లక్ష్యంగా వ్యవహరించి ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయలేదని తెలిపారు. గతంలో తాగునీరు కూడా వచ్చేదికాదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తాగునీరు సరఫరా చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కనీసం ఫ్లెక్సీలు కూడా పెట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు. ఇకపై వార్డులో ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తూ అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖరబాబు, మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డుల ప్రెసిడెంట్ పుప్పాల శ్రీనివాసరావు, దారా అశోక్, యూనిట్ ఇన్‌చార్జి సూరగాని శేఖర్, కొమ్మనబోయన సత్యనారాయణ, బోయిన గాంధీ, గవిని ఆంజనేయులు, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, సీనియర్ నాయకులు మందపాటి ఆంద్రేయ, పరీద్‌మస్తాన్, కొల్లూరి వెంకట్రావు, అల్లం గోపికృష్ణ, కూచిపూడి ఝాన్సీరాణి, శీలం శ్రీనివాసరావు, కూచిపూడి శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

మంతెనవారిపాలెంలో...

పిట్టలవానిపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీశ్రేణులతో కలిసి బుధవారం ఆయన మండలంలోని మంతెనవారిపాలెం గ్రామసచివాలయంలో ఏడాది పాలనలో లబ్దిదారులకు ప్రభుత్వపరంగా మంజూరైన పథకాలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ లక్కంరాజు ఆదిలక్ష్మీ వెంకటపతిరాజు, బాపట్ల మార్కెట్‌యార్డు ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కనుమూరి సాంబమూర్తిరాజు, మంతెనవారిపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు పందరబోయన మురళి, విష్ణువర్ధన్, సలీమ్, నియాజి, మాజీ ఎంపీపీ బొలగాని వెంకటసులోచన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చుండూరుపల్లి, అప్పికట్లలో...

బాపట్లరూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం చుండూరుపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం బాపట్ల మండల టీడీపీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొడ్డు బాబూజి, బూత్ కన్వీనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అప్పికట్ల గ్రామంలో బుధవారం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని సీనియర్ టీడీపీ నాయకులు ఇనగంటి గాంధీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్, రాజేష్, పూర్ణచంద్రరావు, శివన్నారాయణలు ఉన్నారు.

అన్నం సతీష్ నియామకం హర్షణీయం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండమూది

అన్నం సతీష్ ప్రభాకర్‌ను సత్కరించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బంగారుబాబు, అనీల్‌కుమార్

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ కౌన్సిల్ నుంచి భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ వరకు ఎదిగిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ సేవలు ఆదర్శణీయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబు అన్నారు. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా నియమించబడి బుధవారం బాపట్లకు విచ్చేసిన సతీష్‌ను సీనియర్ నాయకులు కొండారెడ్డి అనీల్‌కుమార్‌తో కలిసి వెళ్ళి సత్కరించారు. జిల్లాలో బీజేపీ బలోపేతానికి కలిసి కట్టుగా పని చేస్తానని చెప్పారు. రాబోయే రోజుల్లో బీజేపీ జెండా ఎగురవేయటం ఖాయమని స్పష్టం చేశారు. దేశానికి బీజేపీ నాయకత్వం అవసరమని భావించి ఎమ్మెల్సీ పదవిని కూడా వదిలేసి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న అన్నం సతీష్ అడుగుజాడలలో తామంతా ప్రయణిస్తామని కొండారెడ్డి అనీల్‌కుమార్ అన్నారు. అదేవిధంగా పట్టణ పార్టీ అధ్యక్షులు బ్రహ్మాండం బాలనారాయణ, సీనియర్ నాయకులు ఎస్‌బీఎస్‌జీ తిలక్, కొత్రా వెంకటరామకృష్ణ, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, కొమ్మనబోయన మణియాదవ్, శ్రీనివాసరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పేరిరెడ్డి, నరేష్, బుర్లె రత్తయ్య తదితరులు సతీష్‌ను కలిసి అభినందించారు.

బీజేపీలో బాపట్లకు అధిక ప్రాధాన్యం : బంగారుబాబు

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లాకు అధిక ప్రాధాన్యత కల్పించటంతోపాటు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, ముప్పల వెంకటరమణబాబును ఎంపిక చేయటం సంతోషదాయకమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబు అన్నారు. పటేల్ నగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీశ్రేణులతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో బీజేపీ తిరుగులేని శక్తిగా మార్చటానికి ఇరువురు నాయకుల కృషి ఎంతో అవసరమన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బ్రహ్మాండం బాలనారాయణ, రూరల్ అధ్యక్షుడు ఎన్.పేరిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరాజు, అసెంబ్లీ కన్వీనర్ కె.మణియాదవ్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు మామిడి రమేష్‌కుమార్, పిట్టలవానిపాలెం అధ్యక్షుడు టి.శ్రీనివాసరావు, గిరి, శ్రీహరి, షేక్ కరీముల్లా, పరిమిరామకృష్ణసాయి, కొత్రా వెంకటరామకృష్ణ, పి.శ్రీనివాసరాజు, టి.గోపి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భూ వారాహి మహాదేవిగా బగళాముఖి అమ్మవారు

శ్రీ భూ వారాహిమహా దేవిగా శ్రీబగళాముఖి

పిట్టలవానిపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి దేవస్థానంలో శ్రీవారాహి అమ్మవారి నవరాత్ర మహోత్సవాలలో భాగంగా 7వ రోజు బుధవారం శ్రీ బగళాముఖి అమ్మవారిని శ్రీభూ వారాహి మహా దేవిగా అలంకరణ చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకులు కె.శ్రీనివాసరావు, నాగుల శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యం

● తీరప్రాంతంలో రూ.4 కోట్లతో అభివృద్ధి

● మంత్రి అనగాని సత్యప్రసాద్

కారుమూరు గ్రామంలో కరపత్రాలను అందజేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి) : భావితరాల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లె మండలం కారుమూరు గ్రామం, పట్టణంలోని 1వవార్డు ఎస్టీ కాలనీలో సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సంవత్సరకాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలను అందించారు. గ్రామంలో మంత్రి అనగానికి మహిళలు, విద్యార్థులు పూలతో స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వంలో విధ్వంసాన్ని సృష్టించారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం, తల్లికివందనం అందిస్తున్నామన్నారు. అన్న క్యాంటిన్‌లు ప్రారంభించి ప్రజల ఆకలిని తీర్చారన్నారు. నియోజకవర్గంలో తాగునీరు, రహదారులు, కాల్వల అభివృద్ధి రూ.400 కోట్లతో సంవత్సర కాలంలో చేశామన్నారు. అర్హులలైన వారికి త్వరలో పెన్షన్‌లు , రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మత్స్యకారులకు గత ప్రభుత్వ హయాంలో రూ.10వేలు ఇచ్చేవారని ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో రూ.20 వేలు చొప్పున భరోసాను అందించామన్నారు. సముద్రతీరప్రాంతం వెంట ఆక్వా, రొయ్యల సాగు ఎక్కువగా ఉండటంతో వాటి అభ్యున్నతి కోసం రూ.85 కోట్లతో ఆక్వా పార్కును మంజూరు చేయించటం జరిగిందన్నారు. రేపల్లెలో డ్రెయిన్‌లు అభివృద్ధి చేయటంతోపాటు అవసరమైన చోట సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని, పట్టణ ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందించేందుకు పక్కా ప్రణాళికలు ఏర్పాటు చేసి కొత్త పైపులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, మాజీ జడ్పీటీసీ మేకా వెంకటశివరామకృష్ణ, టీడీపీ నాయకులు జీవీనాగేశ్వరరావు, మేకా రామకృష్ణ, గూడవల్లి బాబూరావు, తాతాఏడుకొండలు, కేసనరామకృష్ణ, ల్యాబ్‌కిషోర్, వెనిగళ్ళసుబ్రహ్మణ్యం, యలవర్తిలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగం

● ఆగని విక్రయాలు.. పట్టించుకోని అధికారులు

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్లాస్టిక్ వినియోగం వల్ల ఆహారం కలుషితం కావటమే కాకుండా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాయి. అయినప్పటికి బాపట్ల నియోజకవర్గంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నానాటికి పెరిగిపోతున్నది. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో శానిటరీ సిబ్బంది గడిచిన రెండు నెలల్లో పట్టణంలో 8 వేల మెట్రిక్ టన్నుల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పట్టుకున్నారు. విక్రయ దుకాణదారులకు జరిమానాలు విధించారు. కేవలం అతికొద్ది మంది మాత్రమే జరిమానా చెల్లించగా ఎక్కువమంది చెల్లించకుండా ఉన్నారు. అధికారులు ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు. ఏ డ్రెయిన్ చూచిన ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి. శానిటరి సిబ్బంది శుభ్రం చేసిన వారంలో మరలా వచ్చి చేరుతున్నాయి. డంపింగ్ యార్డు మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పగా కనిపిస్తున్నది. ఈవిధంగా మానవ మనుగడకు విఘాతం కలిగించే విధంగా ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతున్నది. విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

రేపల్లె నేతాజీనగర్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడుకుపోయిన ప్రధాన డ్రెయిన్



బాపట్లలో డ్రైనేజిలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

రేపల్లెలో...

రేపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం నియంత్రించటంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారు. ఒక పక్క పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్నా రేపల్లె పురపాలక సంఘంలో మాత్రం అందుకు విరుద్ధంగా కొనసాగుతుంది. యధేచ్ఛగా కూరగాయలు, చిల్లర దుకాణాలు, పండ్ల వ్యాపారస్తులు ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లే వినియోగిస్తున్నారు. గృహ యజమానులు ప్లాస్టిక్ కవర్లను డ్రెయిన్‌లో వేయటంతో ఎక్కడికక్కడ మురుగునీరుపారుదల నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతూ అంటువ్యాధులు విజృంభిస్తున్నాయి. ప్లాస్టిక్ నిషేధించాలంటూ కనీసం షాపుల యజమానులు, వ్యాపారస్తులను హెచ్చరించకపోవటంతో ప్లాస్టిక్ కవర్ల వినియోగం యధేచ్ఛగా కొనసాగుతుంది. మున్సిపల్ అధికారులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ కవర్‌లను నియంత్రించాలని కోరుతున్నారు.

సూర్యఘర్ పథకం నమోదు పెంచాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సూర్యఘర్ పథకం నమోదు పెంచాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. సూర్యఘర్ పథకం, పారిశుధ్య కార్యక్రమాలు అమలుపై మండలస్థాయి అధికారులతో బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రజలందరికి సూర్యఘర్ పథకం కింద సౌర విద్యుత్ అందించటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల నమోదు, రుణసదుపాయం, యూనిట్ రౌండింగ్‌పై సెర్ప్, మెప్మా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. చుండూరు, చీరాల, చినగంజాం మండలాలలో సూర్యఘర్ పథకం అమలులో పురోగతి సాధించటంపై కలెక్టర్ అభినందించారు. కొరిశపాడు, యద్దనపూడి మండలాలలో పురోగతి తక్కువగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. రహదార్ల వెంట చెత్త లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. నిబంధనలు ప్రకారం కాకుండా చెత్తను ఇష్టానుసారంగా డంప్ చేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీలు సెర్ప్, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అపోహలు వద్దు...అండగా ఉంటాను : వేగేశన

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్‌లు, కొనుగోలుదారులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. బాపట్ల ఎన్జీవో హోమ్‌లో బుధవారం భావపురి రియల్ ఎస్టేట్ ఏజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఇన్సూరెన్స్‌పత్రాలు, గుర్తింపుకార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు పిండిమర కృష్ణ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం విషయంలో ఎలాంటి అపోహలు వద్దు అని, తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. తీరంలో త్వరలో 10 స్టార్ హోటల్స్ రాబోతున్నాయన్నారు. మున్సిపల్ ఎన్నికలు కూడా త్వరలో జరుగుతాయని చెప్పారు. నెలకు 27 రోజులు అందుబాటులో ఉంటానని చెప్పారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, గోపాలంరామస్వామి, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు బి. శివసాంబిరెడ్డి, సమ్మెటబాబులురెడ్డి, బొట్టు కృష్ణ, గోపాలం రెడ్డియ్య, ముప్పా రమేష్ పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మి అమ్మవారి పంచలోహ విగ్రహ సంప్రోక్షణ

ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ మహాలక్ష్మి

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని త్యాగరాయ నగర్‌లో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పంచలోహ విగ్రహ సంప్రోక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పంచామృతాభిషేకం, జీవకలన్యాసం, పూర్ణాహుతి, లక్ష్మీకుబేర హోమం కార్యక్రమాన్ని డాక్టర్ కపిల్‌వాయి రామశాస్త్రి సోమయాజుల శిష్యబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పీవీఎం ప్రసాద్, ఉదయలక్ష్మి, సంపత్‌కుమార్, విజయలక్ష్మి, ధర్మకర్త సుబ్రహ్మణ్య సీతామహాలక్ష్మి, సెక్రటరి పోకుల వెంకటేశ్వరరావు, శ్రీనివాససేవాసమితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విగ్రహదాత శనివారపు సుబ్రహ్మణ్యశాస్త్రి, వరలక్ష్మీలను అభినందించారు.

రహదారులను పరిశీలించిన డ్వామా పీడీ

కర్లపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మ్యాజిక్ డ్రైన్ షోకేజ్ ఛానల్ నిర్మాణం వల్ల తక్కువ ఖర్చుతో వర్షపునీరు భూమిలోకి ఇంకుతుందని బాపట్ల డ్వామా పీడీ ఏవీ విజయలక్ష్మి అన్నారు. నల్లమోతువారిపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో పైలట్ ప్రాజెక్ట్ కింద మ్యాజిక్ డ్రైన్ షోకేజ్ ఛానల్‌ను నిర్మించేందుకు బుధవారం ఆమె రహదారులను పరిశీలించారు. ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, క్వాలిటీ కంట్రోల్ పి.సతీష్, ఏపీవో శ్యామ్, స్థానిక నాయకులు మాడా శ్రీనివాసరావు, మునిపల్లి చిన్న, గరిగంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రికి ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు

● రోశయ్యకు గౌరవం ఇవ్వడంపై హర్షం

వేమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వేమూరు గ్రామ నివాసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్యకు తెలంగాణ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తూ ప్రకటన చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వేమూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 4న జరగనున్న రోశయ్య జయంతిని ఇకపై తెలంగాణ ప్రభుత్వం ద్వారా అధికారికంగా నిర్వహించాలని రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో పాటు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖకు జయంతి వేడుకల బాధ్యతను అప్పగించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ పాల్గొని రోశయ్య జయంతి నిర్వహించాలని, నివాళులర్పించాలని కూడా ఆదేశాలలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆర్య వైశ్య సంఘం నాయకులు బొలిశెట్టి ప్రభాకరరావు, కల్వ వెంకటరాధా మధుసూదనరావు, నంబూరు గాంధీ, పెరుమాళ్ళ వెంకటసుబ్బయ్య, గోనుగుంట్ల మురళి, కొలిపాకుల మస్తాన్‌రావు, కొమ్మూరి రమణరావు, దుంప గణేష్, బాదం వెంకటసుబ్బయ్య తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధ్యతలు చేపట్టిన వైద్యులకు ఎంపీపీ సూచనలు

భట్టిప్రోలు (కొల్లూరు), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్యులకు ఎంపీపీ డీవీ లలితకుమారి, ఎంపీడీవో ఎస్.వెంకటరమణలు పలు సూచనలు, సలహాలు చేశారు. భట్టిప్రోలు, మండల పరిధిలో వెల్లటూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు సయ్యద్ మహసీనాతాజ్, అబ్రహంలింకన్, పవన్ చైతన్యలు బాధ్యతలు చేపట్టి భట్టిప్రోలులో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెం తహసీల్దార్‌గా షాకీర్ పాషా

షాకీర్ పాషా

కర్లపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం తహసీల్దార్‌గా షాకీర్ పాషా బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. డీటీ శ్రీదేవి, ఎస్‌ఐ రవీంద్ర, పలువురు నాయకులు నూతనంగా తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన షాకీర్ పాషాకు శుభాకాంక్షలు తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం : వైసీపీ

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయటంలో ఘోరంగా విఫలమైందని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి అన్నారు. బాపట్ల జిల్లా వైసీపీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 4 నుంచి 11వ తేదీ వరకు నియోజకవర్గస్థాయిలో, 12న మండలస్థాయిలో, 21 నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు గ్రామాలలో ఇంటింటా తిరిగి ప్రభుత్వం ఆచరిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, నియోజకవర్గ సమన్వయకర్తలు గాదె మధుసూదనరెడ్డి (పర్చూరు), కరణం వెంకటేష్ (చీరాల), పి.చిన్న హనిమిరెడ్డి (అద్దంకి), డాక్టర్ ఈపూరి గణేష్ (రేపల్లె), వరికూటి అశోక్‌బాబు(వేమూరు), నాయకులు వరికూటి అమృతపాణి, కాగిత సుధీర్‌బాబు, మరుప్రోలు ఏడుకొండలురెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, మేరుగ చంద్‌నాథ్, దొంతిబోయిన సీతారామిరెడ్డి, జయభరత్‌రెడ్డి, జిల్లాపార్టీ ఉపాధ్యక్షులు కొకి రాఘవరెడ్డి, ఇనగలూరి మాల్యాద్రి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్రదించండి 99854 11227 99854 02292

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం

● విమర్శలకు తావులేకుండా పరిపాలన

● ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

అమృతలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఎలాంటి విమర్శలకు తావులేకుండా కూటమి ప్రభుత్వం పాలన సాగుతుందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రం అమృతలూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిధిలో తొలిగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఇంటింటా తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన పథకాలు, ప్రభుత్వ పాలన ఎలా ఉంది అన్న విషయాలను ప్రజల వద్ద నుంచి అడిగి తెలుసుకున్నారు. చేసిన అభివృద్ధిపై పాంప్లెట్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. మూడు వేలు ఉన్న పెన్షన్ 4 వేలకు పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ప్రతి మహిళకు 3 ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం పేరుతో చదువుకునే ప్రతి ఒక్క విద్యార్థికి రూ.13 వేలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. వచ్చే నెలలో కేంద్ర సాయంతోపాటు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20 వేలు 3 విడతలగా ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. గత వైసీపీ 5 సంవత్సరాల పాలనలో అభివృద్ధి అన్నది ప్రజలు మరిచిపోయారన్నారు. గ్రామాల్లో వేల కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. ప్రధాన రహదారులు అధ్వానంగా ఉన్నాయని నిధుల కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అనేక రోడ్లను 1000 కోట్లతో మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు 13 వేల కోట్లు బకాయిలు పెడితే తమ ప్రభుత్వం రైతులకు వెంటనే నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, తమ్మా శివారెడ్డి, వీఎస్‌కె ప్రసాద్, యలవర్తి బ్రహ్మానందం, క్రొత్తపల్లి రవీంద్రబాబు, కొసరాజు దేవకుమార్, మట్లపూడి జయపాల్, అమర్తలూరి ప్రభాకరరావు, బాబురావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు కష్టపడాలి

● మండల స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు కష్టపడాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార బాధ్యతలను ప్రతి ఒక్కరూ పంచుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. గ్రామంలో చేసే మంచి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జిల పర్యవేక్షణలో ప్రతి ఇంటికీ చేరే విధంగా కష్టపడాలన్నారు. ప్రతి రోజు 30 నుంచి 50 ఇళ్ళను సందర్శించి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని తెలియజేసి వారి వద్ద నుంచి సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి గంగాధర్, కొత్తపల్లి రవీంద్రబాబు, కూచిపూడి డీసీ కొరటాల లీల సత్యసాయి, మట్లపూడి జయపాల్, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు

నేడు వేమూరులో 'సుపరిపాలనలో తొలి అడుగు'

వేమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో గురువారం ఉదయం 10 గంటలకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. అనంతరం లక్ష్మీ పద్మావతి కల్యాణ మండపంలో మండల టీడీపీ విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా రవీంద్రబాబు

రవీంద్రబాబు

అమృతలూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : అమృతలూరు మండల టీడీపీ అధ్యక్షుడిగా కొత్తపల్లి రవీంద్రబాబును నియమించినట్లు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గ్రామ కమిటీ, మండల కమిటీల నియామకం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడిగా కొత్తపల్లి రవీంద్రబాబు, ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి మాధ్యూస్, ప్రధాన కార్యదర్శిగా పాములపాటి వెంకట సుబ్బారావు, అర్గనైజింగ్ సెక్రటరీలుగా కావూరి కృష్ణ, కొత్తగర్ల మురళీకృష్ణ, ఊసరపు వెంకటేశ్వరరావు, కోశాధికారిగా తాతా నాగేశ్వరరావు, కార్యదర్శులుగా వేజళ్ళ పద్మావతి, షేక్ నాగూర్‌బాషా, ఉల్లగుంట జగదీష్ లను ఎంపిక చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అనందబాబు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. త్వరలోనే అనుబంధం సంస్థల నియామకం కూడా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీని సత్కరించారు. నూతన కమిటీకి వేమూరు మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి అభినందనలు తెలిపారు.

పందులను జనావాసాల మధ్య తిరగనివ్వొద్దు : కమిషనర్

రేపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తుండటంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పందులను ఇళ్ళ మధ్య పెంచకుండా, జనావాసాల మధ్య తిరగనివ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత పందుల యజమానులపై ఉందని మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పందుల యజమానులకు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన రహదారులపై పందులు ఇష్టానుసారంగా తిరుగుతున్నాయని, వాటిని అదుపుచేసుకోవాలని సూచించారు. ఊరు బయట ఖాళీ స్థలాల్లో పందులను పెంచుకోవాలని, పట్టణంలో గృహాల మధ్య ఉంచరాదన్నారు. రోడ్లపైన పందులు కనబడితే యాజమానులపై చర్యలు తీసుకుంటామని సూచించారు. ఎస్‌ఐ రాజశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

మినీ వాటర్‌ప్లాంట్‌కు ఆర్థికసాయం

నిజాంపట్నం(రేపల్లె), జూలై 2(ఆంధ్రజ్యోతి) : పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించాలనే ఉద్ధేశ్యంతో మినీ వాటర్ ప్లాంట్ కోసం ఆర్థిక సాయం అందించినట్లు నిజాంపట్నం మండల టీడీపీ అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన బుధవారం మట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛమైన నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల యాజమాన్యం తమ దృష్టికి తేవటంతో తమ తండ్రి దండుప్రోలు పెదసుబ్బారావు జ్ఞాపకార్థం రూ.75 వేలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో దండుప్రోలు పిచ్చియ్య, దండుప్రోలు చక్రపాణి, పాఠశాల ఉపాధ్యాయులు వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

కొల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పేదలైన తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మండల కేంద్రం కొల్లూరు గాంధీనగర్ కాలనీవాసులు సీపీఎం నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని బుధవారం ధర్నా చేశారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు బొనిగల ఆగస్టీన్ మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఎన్నికలు వస్తున్నాయన్న హడావుడిలో కొంతమందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారని, కానీ నేటికి ఆ స్థలాలు ఎక్కడ ఉన్నాయనేది తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో మణిరత్నకుమార్, శ్రీనివాస్, యేసేబు పాల్గొన్నారు.

ఏపీఈఏపీసెట్ కౌన్సెలింగ్‌కు.. సిద్ధమవ్వండి

ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చరల్ కళాశాలలో ప్రవేశం కోసం నేడో రేపో సాంకేతిక విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేయనుంది. అందువల్ల విద్యార్థిని విద్యార్థులు ముందుగానే కౌన్సెలింగ్‌కు సన్నద్ధంగా ఉండాలని ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు సూచిస్తున్నారు. ప్రధానంగా రిజిస్ట్రేషన్, కౌన్సెలింగ్‌కు అవసరమైన సర్టిఫికెట్లను సిద్ధం చేసుకుని చివరలో జరిగే వెబ్ కౌన్సెలింగ్‌కు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గుంటూరు విద్య జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో రెండు ప్రభుత్వ యూనివర్సిటీలు (ఏఎన్యూ, జేఎన్టీయూకే నరసరావుపేట)36 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నాయి. అదేవిధంగా దాదాపు 25పైగా ఫార్మసీ కళాశాలలు రెండు అగ్రికల్చరల్ యూనివర్సిటీలు ఉన్నాయి. ఆయా ఇంజనీరింగ్ కళాశాలలో దాదాపు 30,250 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఫార్మసీ, వ్యవసాయ కళాశాలలో 10 వేలకు పైగా సీట్లు ఉన్నాయి.ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్సీ, ఈసీఈ మెకానికల్, సివిల్ ,కెమికల్, డేటా సైన్స్ ఇతర బ్రాంచీలు అందుబాటులో ఉన్నాయి. డిమాండ్ ఉన్న ప్రధాన బ్రాంచీల్లో సీట్లు రావాలంటే ముందుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధ్యాపకులను సూచిస్తున్నారు .లేని పక్షంలో మంచి ర్యాంకు వచ్చినా మంచి కళాశాలలో మంచి బ్రాంచిలో సీట్లు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు లేదా నిర్దేశించిన హెల్ప్‌లైన్ సెంటర్స్ లేదా సొంతంగానే ఆప్షన్స్ ఇచ్చుకోవాలని సూచిస్తున్నారు.

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు (పాత చిత్రం)

సర్టిఫికెట్లు ముందుగానే ఉంచుకోండి

కన్సల్టెన్సీలను, మధ్యవర్తులను నమ్మితే ఇంతే సంగతులు..

కన్సల్టెన్సీలు దళారులను నమ్మితే ఇంతే సంగతులు

ఇంజనీరింగ్ ,ఫార్మసీ, అగ్రికల్చరల్ కౌన్సెలింగ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ కన్సల్టెన్సీలను, దళారులను నమ్మవద్దని కళాశాల యాజమాన్యాలు సూచిస్తున్నాయి. కన్సల్టెన్సీలకు, దళారులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదా వ్యక్తిగత ఫోన్ నెంబర్లు ఇవ్వడం చేయడం తగదని విజ్ఞప్తి చేస్తున్నారు. దళారులు కన్సల్టెన్సీలు కొన్ని కళాశాలలతో కుమ్మక్కై విద్యార్థిని విద్యార్థులను మోసం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. సాధ్యమైనంత వరకు దగ్గర్లోని హెల్ప్ లైన్ కేంద్రానికి వెళ్లి లేదా తెలిసిన ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుల సహాయం తీసుకుని ఆప్షన్స్ ఇచ్చుకోవాలని సూచిస్తున్నారు.

కౌన్సెలింగ్ అవసరమైన సర్టిఫికెట్లు ఇవే..

ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థులు కౌన్సెలింగ్ కోసం ప్రధానంగా కొన్ని సర్టిఫికెట్లు సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి. ఏపీ ఈ ఏపీ సెట్ హాల్ టికెట్, ర్యాంక్ ,కార్డు 6 నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్, టీసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు అయితే ఆయా సామాజిక వర్గాలకు చెందిన సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోవాలి. అదేవిధంగా తల్లిదండ్రుల ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉండాలి. ఆదాయం సంవత్సరానికి రూ 2.50 లక్షలు మించరాదు. అప్పుడే ఫీజు రీయింబర్స్మెంట్ కు అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులు (ఈడబ్ల్యూఎస్) ఆర్థిక సంవత్సరానికి అనుగుణంగా సర్టిఫికెట్ తీసుకోవాలి . ఏప్రిల్ తర్వాత తీసుకున్న సర్టిఫికెట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. ఇలా సాంకేతిక విద్యాశాఖ నిర్దేశించిన సర్టిఫికెట్లు కౌన్సెలింగ్ కు ముందే విద్యార్థిని విద్యార్థులు సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి. రిజిస్ట్రేషన్ సమయంలో సర్టిఫికెట్లు స్కాన్ చేసి అప్లోడ్ చేయాలి. అందువల్ల స్కాన్ చేసే సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ మాత్రమే స్కాన్ చేయాలి. జిరాక్స్ స్కాన్ చేయడం వల్ల అవి అప్లోడ్ కాక ఇబ్బందులు వస్తాయని అధ్యాపకులు సూచిస్తున్నారు.

ప్లాస్టిక్ మయం

(5వ పేజీ తరువాయి)

వ్యాపారుల నిషేధాన్ని పట్టించుకోవడంలేదు. గుంటూరులో రోజుకి 400 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమైతే అందులో 150 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు. తయారీ పరిశ్రమలపైనే దాడులు చేసి వాటి ఉత్పత్తినే నిలిపేస్తే వ్యవహారం ఇక్కడిదాకా రాదనేది అందరి మాట. అయితే ఈ విషయంలో అటు ప్రభుత్వం, ఇటు అధికార యంత్రాంగం మౌనం వహిస్తున్నాయి. ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్‌తో తయారు చేసిన పాలథిన్ కవర్లు, ప్లాస్టిక్ సీసాలు, గ్లాసులు ఇలా 18 రకాలపై గత జూలై నుంచి కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో ఆధికార యంత్రాంగం అమలు చేయాల్సి ఉంది. నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తులను ఆరికట్టే చర్యలు ప్రస్తుతం ప్రకటనలకే పరిమితమయ్యాయి. 2021 సెప్టెంబరులో 75 మైక్రాన్లకు తక్కువ కాకుండా ఉండే ప్లాస్టిక్ వినియోగించాలని భావించారు. 2022లో 120 మైక్రాన్ల కంటే తక్కువ ఉండే ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించారు. అయినా రోజు సరాసరి క్వింటాళ్లలో ప్లాస్టిక్ వ్యాపారం సాగుతోంది.

అనారోగ్యం అంటున్నా ఆలకించడంలేదు

ఒకప్పుడు మార్కెట్‌కు, దుకాణాలకు వెళ్తుంటే చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరి వద్ద చేతి సంచి తప్పనిసరిగా ఉండేది. హోటళ్లలో ఆహార పదార్థాలు, మాంసం తదితరాల కొనుగోలు చేసినా స్టీల్ క్యారియర్లు, బాక్సులు తీసుకెళ్లేవారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి ఎక్కడా లేదు. బాక్సులు, చేతి సంచి తీసుకెళ్లడం నామోషీగా భావిస్తున్నారు. దీనికితోడు విక్రయదారులు వస్తువు ఏదైనా కవర్లలో ఇస్తున్నారు. దీంతో ప్రజలు ప్రత్యేకంగా సంచులు, బాక్సులు లాంటివి వినియోగించడంలేదు. కొనుగోలు చేసిన కూరగాయలను వ్యాపారులు కవర్లలో ఇస్తుండగా వాటిని అలాగే తెచ్చి నిల్వ చేసుకుంటున్నారు. టీ, కాఫీ తదితర దుకాణాల్లోనూ కప్పులను వినియోగిస్తున్నారు. పేరుకు అవి పేపరు కప్పు లంటున్నా వాటి తయారీలో వినియోగించే గమ్ము వేడి టీతో పాటు కరిగి కడుపులో చేరి ప్రాణాంతక జబ్బులు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోజుకు మూడు సార్లు ఈ కప్పుల్లో టీ, కాఫీ తాగితే 75 వేల సూక్ష్మ ప్లాస్టిక్ వ్యర్థాలను కడుపులోకి పంపినట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేడి, చల్లటి వాతావరణాలలో ప్లాస్టిక్‌లో ఉన్న సూక్ష్మ వ్యర్థాలు ఆహార పదార్థాల్లో మిళితమై వాటిని మనం తిన్నప్పుడు కడుపులో చేరి అనారోగ్యం బారిన పడేస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ప్లాస్టిక్ కవర్లు.. ఇతర వస్తువులు వినియోగంపై నిషేధం విధించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో నిబంధనలు అమలు కావడంలేదు. ప్రతి మనిషి నిత్యం సగటున 25 నుంచి 50 గ్రాము ల మేర ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు పలు సర్వేలు చెబుతున్నాయి. ఈ లెక్కన మూడు జిల్లాల్లో ప్లాస్టిక్ వినియోగం టన్నుల్లో ఉంటుండగా అదంతా చెత్త కుప్పల్లో పోగుపడి అక్కడి నుంచి డంపింగ్ యార్డులకు చేరి చివరికి భూమిలో కరగక నీరు, వాయు, భూ కాలుష్యానికి కారణమవుతోంది. అధికారులు చర్యలు తీసుకోవడం మాట ఎలా ఉన్నా ఎవరికి వారు ప్లాస్టిక్ వినియోగంపై స్వీయ నియంత్రణ అవసరం. ప్రజా చైతన్యంతోనే ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టే అవకాశం ఉంటుంది.

క్రోసూరు : రోడ్డు పక్కన పడవేసిన ప్లాస్టిక్ ఖాళీ బాటిల్స్

తెనాలి : నిషేధిత కవర్లలో ఆహారం పార్సిల్‌ను తీసుకువెళుతున్న వ్యక్తి

రాజకీయ జోక్యం..

ప్లాస్టిక్ నిషేధం అమలుపై మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. 2019 వరకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పలు మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేశారు. ఆ తర్వాత రాజకీయ జోక్యంతో నిషేధం అటకెక్కింది. ప్లాస్టిక్ విక్రయించే వ్యాపారులకు వైసీపీ నేతలు కొమ్ముకాయడంతో నిషేధం నిలిచిపోయింది. ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గతంలో మున్సిపల్ అధికారులు నిషేధాన్ని పక్కాగా అమలు చేసే క్రమంలో పలు మున్సిపాలిటీల్లో అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్లాస్టిక్ పదార్థాలు ఎంత ఇస్తే అంతకు సమానంగా ఉల్లిపాయలు, ఇతర కూరగాయలు అందించి ప్లాస్టిక్ రహిత తెనాలిగా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఆయా అధికారులు ఉద్యోగ విరమణ చేశాక వచ్చిన యంత్రాంగం వాటి నిషేదంపై పెద్దగా దృష్టిపెట్టకపోవడంతో యథావిధిగా జరుగుతుందన్న ఆరోపణలున్నాయి.

రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ..

భాగస్వాములు కావాలి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

గుంటూరు(తూర్పు), జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన గుంటూరు, రైలుపేటలోని బీజేపీ సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు నివాసానికి విచ్చేసి మాజీ ఎమ్మెల్సీ, దివగంత జూపూడి యజ్ఞనారాయణ సతీమణి జూపూడి హైమావతమ్మను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరిగితే బీజేపీ మరింతగా బలోపేతం అవుతుందని అన్నారు. అమరావతి అభివృద్ధికి కేంద్రం అందజేస్తున్న సహకారం, కేంద్ర పథకాలపై రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. సంస్థాగతంగా బీజేపీ బలోపేతమే నా ముందున్న లక్ష్యమని, దీనికి పార్టీ శ్రేణులును సమాయత్తం చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, కొత్తూరి వెంకట సుబ్బారావు, యడ్లపాటి స్వరూపరాణి, నేరెళ్ల మాధవరావు, భీమినేని చంద్రశేఖర్, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, చరక కుమార్ గౌడ్, బొల్లాప్రగడ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పీవీఎన్ మాధవ్‌ను సత్కరిస్తున్న జూపూడి రంగరాజు, జూపూడి హైమావతమ్మ

రెండు ప్రత్యేక రైళ్లకు..

టిక్కెట్ల బుకింగ్ ప్రారంభం

● 4వ తేదీన నాందేడ్, 6న తిరుపతి నుంచి బయలుదేరనున్న రైళ్లు

● నెమలిపురి, రొంపిచర్లలో స్టాపేజ్ లేని వైనం

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గంలో భాగంగా వినుకొండ వరకు పూర్తి అయిన రైలుమార్గంలో రెండు ప్రత్యేక రైళ్లను ప్రకటించిన రైల్వే శాఖ వాటిని ఎట్టకేలకు పీఆర్ఎస్(ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్)లోకి చేర్చింది. అయితే షెడ్యూల్‌లో ప్రకటించిన నెమలిపురి, రొంపిచర్ల రైల్వేస్టేషన్లలో మాత్రం నిలుపుదల సౌకర్యాన్ని కల్పించలేదు. పీఆర్ఎస్‌లో పిడుగురాళ్ల తర్వాత వినుకొండ మాత్రమే కనిపిస్తున్నది. దీంతో ఈ రెండు రైళ్లలో నెమలిపురి, రొంపిచర్ల పరిసరా ప్రాంతాల ప్రయాణీకులు టిక్కెట్లను బుకింగ్ చేసుకోలేని పరిస్థితి నెలకొన్నది. ఈ నెల నాల్గో తేదీన తొలి రైలు నాందేడ్ నుంచి బయలుదేరనుంది. దీనిని పరిగణనలోకి తీసుకొంటే మరికొన్ని గంటల సమయం మాత్రమే టిక్కెట్‌లు బుకింగ్ చేసుకోవడానికి అవకాశం ఉన్నది. అయినప్పటికీ రైల్వే శాఖ కమర్షియల్ సర్క్యులర్ విడుదల చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నది. దీని వలన ప్రయాణీకుల ఆదరణ ఉండే అవకాశం లేకుండా పోయింది.

ఈ నెల 4, 11, 17, 25(శుక్రవారం) తేదీలలో నంబరు. 07189 నాందేడ్ - తిరుపతి ప్రత్యేక రైలుని పిడుగురాళ్ల నుంచి నెమలిపురి, రొంపిచర్ల మీదగా వినుకొండకు తీసుకెళ్లి అక్కడి నుంచి నంద్యాల మార్గంలో తిరుపతికి నడిపేందుకు షెడ్యూల్‌ని ఇప్పటికే ప్రకటించింది. అలానే నంబరు. 07190 తిరుపతి - నాందేడ్ స్పెషల్ ట్రైన్‌ని ఈ నెల 6, 13, 20, 27(శనివారం) తేదీల్లో తిరుపతి నుంచి నంద్యాల మార్గంలో వినుకొండ వరకు తీసుకొచ్చి అక్కడి నుంచి రొంపిచర్ల - నెమలిపురి మీదగా నడికుడి మార్గంలోకి మళ్లించి నాందేడ్‌కు నడిపేందుకు సమయ పట్టికని విడుల చేసింది. దీంతో తమ ప్రాంతానికి రైలు రాబోతున్నదని నెమలిపురి, రొంపిచర్ల పరిసర ప్రాంతాల ప్రజలు ఎంతో సంతోషానికి గురయ్యారు. ఈ రైలు వలన సులభతరంగా తిరుపతి చేరుకోవచ్చని భావించారు.

ఎంతో ఉత్సాహంతో పాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ కౌంటర్లకు వెళ్లి తిరుపతికి టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొనేందుకు ప్రయత్నించగా పీఆర్ఎస్‌లో ఈ రెండు స్టేషన్లకు ఇంకా అనుమతి రాలేదని సిబ్బంది సమాధానం చెబుతుండటంతో ప్రయాణీకులు అసంతృప్తికి గురవుతున్నారు. కనీసం ఐఆర్‌సీటీసీ తదితర ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లు, యాప్‌లలోనూ యాక్టివేట్ చేయలేదు. మరోవైపు రిజర్వేషన్ బుకింగ్ గడవు సమయం సమీపిస్తుండటంతో కొత్త రైలుని తాము ఎక్కలేమేమోనని ప్రయాణికులు అసంతృప్తికి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డివిజనల్ అధికారులు హెడ్‌క్వార్టర్స్‌తో మాట్లాడి కనీసం గురువారం ఉదయానికి అయినా పీఆర్ఎస్‌లో నెమలిపురి, రొంపిచర్ల స్టేషన్లు కనిపించేలా చూడాలని ప్ర యాణికులు విజ్ఞప్తి చేశారు. కనీసం జనరల్ టిక్కెట్‌లు తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయిం ది. సీసీఎం నుంచి రైళ్లను ఆపరేట్ చేసేందుకు కమర్షియల్ సర్క్యులర్ విడుదలైతే రైల్వేకు సంబంధించి సాఫ్టువేర్ పర్యవేక్షించే సంస్థ నిమిషాల్లోనే యాక్టివేషన్ చేసే అవకాశం ఉన్నదని సమాచారం.

పనితీరు ఆధారంగానే బదిలీలు

● సీటీవోలు, డీసీటీవోలను గ్రేడ్‌లుగా వర్గీకరణ

● కార్యాలయాలూ విభజన

● నేటితో ఆప్షన్స్ ఎంపిక ప్రక్రియ ముగింపు

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇకపై వాణిజ్యపన్నులశాఖలో అధికారులకు పనితీరు ఆధారంగానే బదిలీలు చేపట్టేలా ఆ శాఖ చీఫ్ కమిషనర్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. తాజా ఆదేశాల మేరకు సీటీ శాఖలో ఉద్యోగుల మినహా సీటీవో, డీసీటీవోలకు గ్రేడ్ల వారీగా విభజించి బదిలీ ప్రక్రియ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వాణిజ్యపన్నులశాఖలో ఉద్యోగులు ఒకే స్థానంలో ఐదేళ్ళ కాల పరిమితి పూర్తి చేసిన వారు బదిలీకి అర్హతతో పాటు అంతకు లోపు సర్వీసు ఉన్న వారు రిక్వెస్ట్ బదిలీ పెట్టుకునేలా ఇప్పటికే మార్గదర్శకాలు విడుదలైన విషయం తెలిసిందే. ఆ మేరకు ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే బదిలీలకు తుది గడువు ఈనెల 4వ తేదీ వరకు పొడిగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చీఫ్ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారుల పనితీరు ఆధారంగా వారిని ఏ, బీ గ్రేడ్‌లుగా వర్గీకరించే ప్రక్రియ చేపట్టారు. అలానే రెవెన్యూ ఆధారంగా కార్యాలయాలను ఏ, బీ గ్రేడ్‌ల వారీగా విభజించారు. ఆయా గ్రేడ్‌ల వారీగా అధికారుల బదిలీ ప్రక్రియ చేపట్టనున్నారు. అధికారుల పనితీరును బట్టి ఏ, బీ కేటగిరీలుగా విభజించి వారికి ఆయా కార్యాలయాలకు బదిలీ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. అధికారులకు ఆప్షన్స్ ఎంపిక ప్రక్రియకు గురువారం వరకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. 4న పూర్తిస్థాయిలో బదిలీల ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఈ దఫా ఉద్యోగులకూ గ్రేడ్‌ల విభజన....

ఈ దఫా ఉద్యోగుల పనతీరు ఆధారంగా గ్రేడ్‌ల వారీగా విభజించనున్నట్లు ఆ శాఖ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం అధికారులను వారి పనితీరు బట్టి గ్రేడ్‌ల విభజించారని, వచ్చే దఫా బదిలీల సమయానికి కింది స్థాయిలో ఉద్యోగుల పనితీరును బట్టి వారిని కూడా ఏ, బీ కేటగిరీలుగా విభజించనున్నట్లు చెబుతున్నారు. వారి పనితీరు ఆధారంగానే బదిలీ ప్రక్రియ ఉంటుందని, అంతా ఆన్‌లైన్‌లైనే ఈ తంతు కూడా జరుగుతుందని పేర్కొన్నారు.

ఫస్టు రిజర్వేషన్ ఛార్టింగ్

సమయంలో మార్పు

● రైల్వేబోర్డు నుంచి కమర్షియల్ సర్క్యులర్ జారీ

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైళ్ల ఫస్టు రిజర్వేషన్ ఛార్టింగ్ సమయంలో రైల్వేబోర్డు కొన్ని సవరణలు చేసింది. ఇప్పటివరకు ఏ రైలు అయినా బయలుదేరడానికి నాలుగు గంటల ముందుగా తొలి ఛార్టింగ్ చేస్తుంది. అనంతరం ఖాళీలు ఏమైనా ఉంటే కరెంటు ఎవలైబులిటిలోకి తీసుకొస్తుంది. అయితే వెయిటింగ్ లిస్టులో టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొన్న ప్రయాణికులు తమ టిక్కెట్ కన్‌ఫర్మ్ అయిందో, లేదో తెలుసుకోవడానికి రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు వరకు నిరీక్షించాల్సి వస్తున్నది. కన్‌ఫర్మ్ కాకపోతే అప్పటికప్పుడే ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను వెతుక్కోవడంలో చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు కొన్ని సవరణలు చేసింది. ఇక నుంచి తదుపరి రోజు వేకువజామున 5 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల మధ్యన బయలుదేరే రైళ్లకు తొలి రిజర్వేషన్ ఛార్టు ముందురోజు రాత్రి 9 గంటలకే సిద్ధమౌతుంది. దాంతో గతంలో కంటే ముందుగానే వెయిటింగ్ లిస్టు టిక్కెట్ కన్‌ఫర్మ్ అయిందో, లేదో తెలిసిపోతుంది. అలానే మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 11.59 గంటల మధ్యన, అర్ధరాత్రి 12 గంటల నుంచి వేకువజామున 5 గంటల మధ్యన బయలుదేరే రైళ్లకు ఎనిమిది గంటల ముందుగా తొలి ఛార్టు సిద్ధమౌతుంది. ఇక సెకండ్ ఛార్టింగ్ విషయంలో ఎలాంటి మార్పులు చేయలేదు. రిమోట్ లోకేషన్స్‌లో రూపొందించే ఛార్టులకు కూడా ఇవే నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నది. ఈ నిర్ణయం దృష్ట్యా గుంటూరు డివిజన్‌లో ఉదయం బయలుదేరే పల్నాడు, గోల్కొండ, సింహాద్రి, ఔరంగాబాద్, కాచీగూడ, రేపల్లె - సికింద్రాబాద్, శబరి, ఫలక్‌నుమా రైళ్లకు ముందురోజు రాత్రి 9 గంటలకే తొలి ఛార్టు సిద్ధమౌతుంది. దాని వలన కరెంటు బుకింగ్‌లో టిక్కెట్‌లు ఎన్ని ఉన్నాయనేది తెలుసుకోవచ్చు.

గిజిగాడి గూడు.. ఆ అల్లిక చూడు

వర్షాకాలం వచ్చిందంటే చాలు చెరువు కట్టలపై ఉన్న చెట్ల వద్ద గిజిగాళ్ళ సందడి మొదలవుతుంది. తోడుతో జతకట్టేందుకు అందమైన గూళ్ళు కట్టి జతగాళ్లను గిజిగాళ్లు ఆకర్షిస్తాయి. ఎంతో నైపుణ్యంతో మంత్ర ముగ్ధుల్ని చేసే ఈ గూళ్ళు ఎంతో నైపుణ్యంతో కట్టిన వీటిని చూసి ఆశ్చర్యానికి గురికావాల్సిందే.

-గుంటూరు(ఆంధ్రజ్యోతి)

విద్యుత్ సరఫరా నిలిపివేత

పంగులూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : మండలంలోని రామకూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో భగవాన్‌రాజుపాలెం ఫీడర్‌కు సంబంధించి నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ అనిల్ కుమార్ తెలిపారు. విద్యుత్ మరమ్మతు పనులలో భాగంగా గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. భగవాన్‌రాజుపాలెం ఫీడర్ పరిదిలోని విద్యుత్ వినియోగ దారులు సిబ్బందికి సహకరించాలన్నారు.

నేడు అద్దంకిలో..

అద్దంకి, జూలై2(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో విద్యుత్ లైన్ ల మరమ్మతుల దృష్ట్యా గురువారం శింగరకొండ రోడ్డులో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి భవానిసెంటర్, ఎన్టీఆర్ నగర్, కొత్త దామావారిపాలెం, పాతదామావారిపాలెం, కట్టకిందపాలెం,దర్శి రోడ్డు,పోలేరమ్మ గుడి, గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డు, నాగులబండ బజార్,పోస్టాఫీస్ సెంటర్ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని డిఈఈ దామోదరం తెలిపారు.

ఆలయాల్లో చోరీలు చేస్తున్న నిందితుల అరెస్ట్

- రూ. 56,36,300 విలువైన విగ్రహాలు, ఆభరణాలు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

కొత్తపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో చోరీలు చేస్తున్న ఇద్దరు నిందితులను, సామగ్రి కొనుగోలు చేస్తున్న వ్యక్తిని ఎల్‌బీనగర్ సీసీఎస్, ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 56,36,300 విలువ చేసే పంచలోహ దేవతా మూర్తుల విగ్రహాలు, బంగారు నగలు, వెండి తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు బుధవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ కర్నూల్‌కు చెందిన కరచ శివానంద(52) వనస్థలిపురం ఎన్‌జీఓస్ కాలనీలో, ప్రకాశం జిల్లా వల్లపల్లికి చెందిన షేక్ హంషరీఫ్(36) ఎల్‌బీనగర్‌లో ఉంటున్నారు. కూలీల అడ్డాల్లో ఇద్దరూ కలిసేవారు. సమయం దొరికినప్పుడు కలిసి మద్యం తాగేవారు. సులభంగా డబ్బు సంపాదించడానికి నేరాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఆలయాల్లో దేవతా విగ్రహాలు చోరీ చేసి విక్రయిస్తే పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని శివానంద పథకం వేశాడు. ఇద్దరూ అద్దె ఆటోలో తిరుగుతూ ఇబ్రహీంపట్నం యాచారం ప్రాంతంలో రెక్కీ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 27న యాచారం గండ్లగూడలో ఆలయాల్లో 4 గంటలు, జూన్ 15న ఉప్పరిగూడ మల్లన్న ఆలయంలో వంద గ్రాముల బంగారు పుస్తెల తాడు, 2 దీపపు షమ్మెలు, జూన్ 24న ఉప్పల్ మెట్రో క్యాష్ అండ్ క్యారీ వద్ద పార్కు చేసిన బైక్ చోరీ చేశారు. జూన్ 29న అబ్దుల్లాపూర్‌మెట్ సద్దుపల్లి తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లో దేవతా మూర్తుల పంచలోహ, వెండి విగ్రహాలు, పూజా సామగ్రి చోరీ చేశారు. జూన్ 30న ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆలయాల్లో పంచలోహ దేవతామూర్తుల విగ్రహాలు, స్వామివార్ల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. సిద్దిపేటకు చెందిన అక్కపల్లి క్రాంతికుమార్(31) ఉప్పల్ భరత్‌నగర్‌లో ఉంటూ మండి మార్కెట్, అన్నపూర్ణ కాలనీలో శివ కుమార్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో స్క్రాప్ వ్యాపారం చేస్తున్నాడు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న విగ్రహాలు, ఇతర సామగ్రి

శివానంద, షరీఫ్ చోరీ చేసిన పూజా సామగ్రి, విగ్రహాలను క్రాంతికుమార్‌కు రూ. 18,500కు విక్రయించారు. బుధవారం ఉదయం ఇబ్రహీంపట్నం మంగల్‌పల్లి గేటు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న శివానంద, షరీఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారించగా చోరీలు చేస్తున్నట్టు అంగీకరించారు. చోరీ సొత్తు కొనుగోలు చేస్తున్న క్రాంతికుమార్‌ను కూడా అరెస్ట్ చేశారు.

నిందితుల నుంచి ఆభరణాలు, విగ్రహాలు, గంటలు, పూజా సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. శివానందపై కాజీపేటలో రెండు, మీర్‌పేటలో రెండు, నాగోల్‌లో చోరీలు చేసి పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు. శివానంద, షరీఫ్‌పై యాచారం, అబ్దుల్లాపూర్‌ట్‌లో ఒక్కో కేసు, ఇబ్రహీంపట్నంలో నాలుగు కేసులు ఉన్నాయని సీపీ తెలిపారు. సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, ఇబ్రహీంపట్నం, ఎల్‌బీనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు ఎన్. వెంకటేశ్వర్లు, ఎం. మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ మయం

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారుల నిషేధాన్ని పట్టించుకోవడం లేదు. గుంటూరులో రోజుకి 400 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమైతే అందులో 150 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో తెలుసుకో వచ్చు. తయారీ పరిశ్రమలపైనే దాడులు చేసి వాటి ఉత్పత్తినే నిలిపేస్తే వ్యవహారం ఇక్కడిదాకా రాదనేది అందరి మాట. అయితే ఈ విషయంలో అటు ప్రభుత్వం, ఇటు అధికార యంత్రాంగం మౌనం వహిస్తున్నాయి. ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్‌తో తయారు చేసిన పాలథిన్ కవర్లు, ప్లాస్టిక్ సీసాలు, గ్లాసులు ఇలా 18 రకాలపై గత జూలై నుంచి కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అమలు చేయాల్సి ఉంది. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అరికట్టే చర్యలు ప్రస్తుతం ప్రకటనలకే పరిమితమయ్యాయి. 2021 సెప్టెంబరులో 75 మైక్రాన్లకు తక్కువ కాకుండా ఉండే ప్లాస్టిక్ వినియోగించాలని భావించారు. 2022లో 120 మైకాన్ల కంటే తక్కువ ఉండే ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించారు. అయినా రోజు సరాసరి క్వింటాళ్లలో ప్లాస్టిక్ వ్యాపారం సాగుతోంది.

అనారోగ్యం అంటున్నా ఆలకించడంలేదు

ఒకప్పుడు మార్కెట్‌కు, దుకాణాలకు వెళ్తుంటే చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరి వద్ద చేతి సంచి తప్పనిసరిగా ఉండేది. హోటళ్లలో ఆహార పదార్థాలు, మాంసం తదితరాల కొనుగోలు చేసినా స్టీల్ క్యారియర్లు, బాక్సులు తీసుకెళ్లేవారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి ఎక్కడా లేదు. బాక్సులు, చేతి సంచి తీసుకెళ్లడం నామోషీగా భావిస్తున్నారు. దీనికితోడు విక్రయదారులు వస్తువు ఏదైనా కవర్లలో ఇస్తున్నారు. దీంతో ప్రజలు ప్రత్యేకంగా సంచులు, బాక్సులు లాంటివి వినియోగించడంలేదు. కొనుగోలు చేసిన కూరగాయలను వ్యాపారులు కవర్లలో ఇస్తుండగా వాటిని అలాగే తెచ్చి నిల్వ చేసుకుంటున్నారు. టీ, కాఫీ తదితర దుకాణాల్లోనూ కప్పులను వినియోగిస్తున్నారు. పేరుకు అవి పేపరు కప్పులంటున్నా వాటి తయారీలో వినియోగించే గమ్ము వేడి టీతో పాటు కరిగి కడుపులో చేరి ప్రాణాంతక జబ్బులు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోజుకు మూడు సార్లు ఈ కప్పుల్లో టీ, కాఫీ తాగితే 75 వేల సూక్ష్మ ప్లాస్టిక్ వ్యర్థాలను కడుపులోకి పంపినట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేడి, చల్లటి వాతావరణాలలో ప్లాస్టిక్‌లో ఉన్న సూక్ష్మ వ్యర్థాలు ఆహార పదార్థాల్లో మిళితమై వాటిని మనం తిన్నప్పుడు కడుపులో చేరి అనారోగ్యం బారిన పడేస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రజలు పట్టించుకోవడంలేదు. ప్లాస్టిక్ కవర్లు.. ఇతర వస్తువులు వినియోగంపై నిషేధం విధించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో నిబంధనలు అమలు కావడంలేదు. ప్రతి మనిషి నిత్యం సగటున 25 నుంచి 50 గ్రాముల మేర ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు పలు సర్వేలు చెబుతున్నాయి. ఈ లెక్కన మూడు జిల్లాల్లో ప్లాస్టిక్ వినియోగం టన్నుల్లో ఉంటుండగా అదంతా చెత్త కుప్పల్లో పోగుపడి అక్కడి నుంచి డంపింగ్ యార్డులకు చేరి చివరికి భూమిలో కరగక నీరు, వాయు, భూ కాలుష్యానికి కారణమవుతోంది. అధికారులు చర్యలు తీసుకోవడం మాట ఎలా ఉన్నా ఎవరికి వారు ప్లాస్టిక్ వినియోగంపై స్వీయ నియంత్రణ అవసరం. ప్రజా చైతన్యంతోనే ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టే అవకాశం ఉంటుంది.

రాజకీయ జోక్యం..

ప్లాస్టిక్ నిషేధం అమలుపై మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. 2019 వరకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పలు మున్సిపాల్టీల్లో ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేశారు. ఆ తర్వాత రాజకీయ జోక్యంతో నిషేధం అటకెక్కింది. ప్లాస్టిక్ విక్రయించే వ్యాపారులకు వైసీపీ నేతలు కొమ్ముకాయడంతో నిషేధం నిలిచిపోయింది. ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గతంలో మున్సిపల్ అధికారులు నిషేధాన్ని పక్కాగా అమలు చేసే క్రమంలో పలు మున్సిపాల్టీల్లో అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్లాస్టిక్ పదార్థాలు ఎంత ఇస్తే అంతకు సమానంగా ఉల్లిపాయలు, ఇతర కూరగాయలు అందించి ప్లాస్టిక్ రహిత తెనాలిగా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఆయా అధికారులు ఉద్యోగ విరమణ చేశాక వచ్చిన యంత్రాంగం వాటి నిషేధంపై పెద్దగా దృష్టిపెట్టకపోవడంతో యథావిధిగా జరుగుతుందన్న ఆరోపణలున్నాయి.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

చినగంజాం, జూలై 2(ఆంధ్రజ్యోతి) : అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగిన రైతులందరూ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆర్.చంద్రశేఖర్ సూచించారు. మండలం లోని పెదగంజాం, నీలాయపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెదగంజాం, నీలాయపాలెం గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వేసే పైర్లైన వరి, వేరుశనగ పంటలను తప్పనిసరిగా ఈ క్రాఫ్ చేయించుకోవాలని తెలిపారు. విత్తన కొనుగోలు అధీకృత లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాల న్నారు. అలానే సంచుల మీద ఉంచిన ట్యాగ్‌లను భద్ర పరచాలని తెలిపారు. పంట వేసేటప్పుడు విత్తన శుద్ధి, యాజమాన్య పద్ధతులు పాటించాలని అన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని అన్నారు. కార్యక్రమంలో నీలాయపాలెం గ్రామసర్పంచ్ తూమాటి శ్రీనివాస రావు, ఏఈవోలు డి.శివతేజస్వి, డి.మొబీనా, పెదగంజాం, నీలాయపాలెం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పొగాకు వద్దు- అపరాలు ముద్దు

- రైతులకు వ్యవసాయాధికారుల సూచన

మాట్లాడుతున్న ఏవో వెంకటకృష్ణ

అద్దంకిటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైతులు పొగాకు ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకోవాలని ఏవో కొర్రపాటి వెంకట కృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని గోపాలపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతు అపరాల సాగుకు ప్రభుత్వం ఉచితంగా కందులు, మినుములు, సరఫరా చేస్తుందని, కావాల్సిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలిపారు. ఉద్యానశాఖ అధికారి ఎస్. దీప్తి మాట్లాడుతు ఉద్యానశాఖ బిందు, తుంపర సేద్య పరికాలను రాయితీపై అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమలో ఏఈవో కోటేశ్వరావు, రేణుక, రైతులు యర్రా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది

చీరాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలని ఈఈ జాన్‌థామస్ పేర్కొన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలలో భాగంగా బుధవారం సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి చేతులతో స్విచ్‌బోర్డులు, వైర్‌లు తాకరాదని చెప్పారు. ఆక్వాసాగు రైతులు నేలపై తీగలను ఉంచరాదని సూచించారు. రైతులు పొలాల సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని అన్నారు. అలాగే నివాసాల్లో హీటర్ స్విచ్ ఆపకుండా నీటిని తాకరాదని చెప్పారు. కార్యక్రమంలో డివైఈఈలు హరిప్రసాదరావు, శ్రీనివాసులు, ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'సుపరిపాలనలో తొలి అడుగు'ను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే బీఎన్

సంతనూతలపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ కోరారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో టీడీపీ నాలుగు మండలాల అధ్యక్షులు, సెక్రటరీలు, క్లస్టర్ ఇన్‌చార్జులు, కార్యకర్తలతో మాట్లాడారు. నెలరోజుల పాటు ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును వివరించాలన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు మై టీడీపీ యాప్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌటశ్రీనివాసరావు, రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హాకీ పోటీలకు ఎంపిక

లోహితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సంతనూతలపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): హాకీ ఇండియా ఆధ్వర్యంలో జార్ఖండ్ రాష్ట్రం రాంచిలో ఈనెల 3 నుంచి 12వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి సబ్‌జూనియర్ మహిళల హాకీ పోటీలకు మైనంపాడు హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని ఎ.లోహిత ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక స్కూలులో హెచ్‌ఎం నరసింహారావు ఆమెను అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ బ్రహ్మయ్య, పీఈటీలు రవికుమార్, శ్రీనివాసరావు, జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలకు ఉచితంగా న్యాయ సేవలు

- న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఇబ్రహీంషరీఫ్

ఒంగోలు క్రైం, జూలై2(ఆంధ్రజ్యోతి): న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఖైదీలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని ఆ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి షేక్ ఇబ్రహీంషరీఫ్ తెలిపారు. మంగళవారం ఒంగోలులోని జిల్లా జైలును ఆయన సందర్శించి అక్కడ ఖైదీలతో మాట్లాడారు. న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే స్థోమత లేని వారికి న్యాయసేవాధికార సంస్థ నుంచి ఉచితంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ సిస్టం ద్వారా న్యాయ సహాయం అందజేస్తామన్నారు. తొలుత జైలులో వంటగది, స్టోర్ రూమ్ పరిశీలించారు. ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జైలు పర్యవేక్షణాధికారి పి.వరుణారెడ్డి, డాక్టర్ బ్రహ్మతేజ, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.రవిశంకర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వీరరాఘవులు, జైలర్ యల్లమంద తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం వద్ద న్యాయాధికారి ఇబ్రహీమ్‌షరీఫ్

ఆధార్ కేంద్రం పరిశీలన

ఒంగోలు(రూరల్): ఒంగోలు నగరం సంతపేటలోని గల ఆధార్ సేవా కేంద్రాన్ని బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయాధికారి ఇబ్రహీమ్‌షరీఫ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ కొంతమంది పేదలకు ఆధార్‌కార్డులు లేవని, అలాంటి వారికి బాధ్యత తీసుకుని అందేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో పీడీ ఎస్.సువర్ణ, తహసీల్దార్ పి.మధుసూదనరావు, జిల్లా పిల్లల సంరక్షణ అధికారి డి.దినేష్, న్యాయవాదులు ఎ.గ్రేస్‌కుమారి, నూకతోటి రవికుమార్, ఎ.రామసుబ్బయ్య, బచ్చు రాజేష్, పారాలీగల్ వలంటీర్లు పెంట్యాల శ్రీనివాసరావు, పి.సతీష్, ఎస్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి ఆగమన ఉత్సవాలు

ఒంగోలు కల్చరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీగిరి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీఅభయాంజనేయస్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఇక సాయంత్రం స్వామివారికి ఊంజల్ సేవ జరిగింది. దేవస్థాన ఆస్థాన విద్వాంసులు వినోద్‌కుమార్ అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు. ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ఆర్జిత సేవల ధర్మకర్త సుశీలాదేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ.రామ కృష్ణారావు, ధర్మకర్తలు వెంకటేశ్వరరావు, లక్ష్మీకుమారి, జైశంకర్ పర్యవేక్షించారు. ఆరాధన ఉత్సవాల్లో భాగంగా గురువారం హనుమద్ యాగం, పూర్ణాహుతి, సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణ జరుగుతుందని వారు తెలిపారు.

గానం చేస్తున్న వినోద్‌కుమార్

27వ డివిజన్‌లో కరపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ఒంగోలు మండలం వలేటివారిపాలెంలో..

చీమకుర్తిలో కరపత్రాన్ని అందిస్తున్న టీడీపీ నాయకులు

గత ఐదేళ్లలో విధ్వంసం.. కూటమి పాలనలో అభివృద్ధి

- ఎమ్మెల్యే దామచర్ల
- నగరంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' ప్రారంభం
- ఉత్సాహంగా పాల్గొన్న శ్రేణులు
- మద్దిపాడులో పర్యటించిన ఎమ్మెల్యే బీఎన్

ఒంగోలు కార్పొరేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే అభివృద్ధిలో ఎంతో ముందంజ వేసిందని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని 5,6 డివిజన్లలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మమేకం అయ్యి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమిపై నమ్మకముంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎన్నికలకు ముందే తాము ప్రకటించినట్లు సూపర్ సిక్స్ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. అందులో భాగంగా పింఛన్లు పెంపు, తల్లికి వందనం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇక అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లోనే పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు. ఇక నిరుద్యోగ యువత కోసం డీఎస్సీ విడుదల చేసి ఉద్యోగాలు అందిస్తున్నామని, రైతన్నల కోసం అన్నదాత సుఖీభవతో అండగా నిలుస్తున్నామని చెప్పారు. అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం హయాంలో పింఛన్లు తొలగించారని, అలాగే రేషన్ కార్డులు కూడా కోల్పోయామని తెలిపారు. పారిశుధ్యం మెరుగుపరచాలని, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన దామచర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్‌లు, కో-కన్వీనర్లు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఒంగోలులో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

మద్దిపాడులో కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బీఎన్, నాయకులు

27వ డివిజన్‌లో..

సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నగరంలోని 27వ డివిజన్‌లో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పప్పు శ్రీనివాసరావు, బూత్ ఇన్‌చార్జి వాకాటి వెంకటేష్, పప్పు రవీంద్ర, నారాయణం శివ, నారాయణ, ఎస్‌కే.కరిముల్లా, మునీర్, కరవది సాయి, నవీన్, ఆనందం పాల్గొన్నారు.

ఒంగోలు మండలంలో..

ఒంగోలు(రూరల్): కూటమి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని టీడీపీ నాయకులు కోరారు. బుధవారం వలేటివారిపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను అందజేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజ్‌విమల్, హనీఫ్‌పఠాన్, పోలవరపు వెంకటరామయ్య, నలమోతు బాలగంగాధర్, మండల అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు, వలేటి రాంబాబు, పిల్లుట్ల సుధాకర్, నల్లమోతు ఆంజనేయులు, నరేంద్ర పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే బీఎన్

మద్దిపాడు: అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే బీఎన్.విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మద్దిపాడు బీసీకాలనీలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బీఎన్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కూటమి పాలనలో తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి బ్యాంకు ఖాతాలో నగదు జమ చేసినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సుపరిపాలన జరుగుతోందని, గ్రామాల్లో రహదారులు, డ్రైన్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీకాలనీ అభివృద్ధి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ జయంత్‌బాబు, మండవ గోపీనాథ్, సురేంద్రబాబు, మండపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నున్నా బాలసుబ్రహ్మణ్యం, బీజేపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి వెంకట రమణ, అప్పల కుమారస్వామి, పోతినేని శ్రీనివాసరావు, నల్లూరి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: టీడీపీ అధిష్టానం పిలుపుమేరకు చీమకుర్తి పట్టణంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం ప్రారంభించారు. నాయకులు ఉత్సాహంగా ఇంటింటా తిరుగుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. నూతనంగా మంజూరైన అనారోగ్య బాధితులకు పింఛన్లు అందజేశారు. పట్టణంలోని 18,19 వార్డులతో పాటు మరికొన్ని వార్డుల్లో పర్యటించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కాట్రగడ్డ రమణయ్య, పట్టణ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య, యూనిట్ ఇన్‌చార్జి యడ్లపల్లి రామబ్రహ్మం, నాయకులు గొల్లపూడి సుబ్బారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

లారీ ఢీకొని బైకిస్టుకు తీవ్రగాయాలు

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ యువకుడు

బల్లికురవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వేమవరం నాలుగు రోడ్ల జంక్షన్ సమీపంలో బుధవారం లారీ ఢీకొని మోటార్ బైకుపై వస్తున్న నాగార్జున అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు వేమవరం వైపు నుంచి లారీ వస్తుండగా మల్లాయపాలెం వైపు నుండి వస్తున్న బైకును మలుపులో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైకు లారీచక్రాల కింద నలిగి పోయింది. ప్రమాదంజరిగే సమయంలో వెంటనే బైకుపై ఉన్న వ్యక్తి పక్కకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది. తీవ్రంగా గాయపడిన బైకిస్టును 108లో మెరుగైన వైద్యం కోసం చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు.

అద్దంకి డిపోకు పూర్వ వైభవం తీసుకురావాలి

● బాపట్ల డీపీటీవో సామ్రాజ్యం

ఆర్టీసీ గ్యారేజ్‌లో కార్మికులతో మాట్లాడుతున్న బాపట్ల డీపీటీవో సామ్రాజ్యం

అద్దంకి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అద్దంకి డిపోకు పూర్వ వైభవం తీసుకురావాలని బాపట్ల డీపీటీవో సామ్రాజ్యం అన్నారు. బాపట్ల డీపీటీవోగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటి సారిగా బుధవారం అద్దంకి డిపోకు వచ్చిన ఆమె అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు, సిబ్బందితో మాట్లాడారు. గతంలో అద్దంకి డిపో అన్ని విభాగాలలో ప్రథమస్థానంలో ఉండేదన్నారు. అదేస్ఫూర్తితో సిబ్బంది పనిచేయాలన్నారు. 2000-2003 సంవత్సరాల మధ్య తాను ఇక్కడ డీఎంగా ఉన్న సమయంలో తనతో కలసి పనిచేసిన కార్మికుల గురించి, అప్పట్లో వచ్చిన అవార్డులు గురించి వివరించారు. తొలిసారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన చోటుకు ఇప్పుడు అధికారిగా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో షాపులను పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడారు. అద్దంకి బస్టాండ్‌లో మరమ్మతు పనులు జరుగుతున్న నేపథ్యంలో పరిశీలించారు. డీఎం రామ్మోహనరావు, అసిస్టెంట్ డీఎం మహబూబి, కొండలు, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

అప్పుల భారంతో యువకుడి ఆత్మహత్య

సురేష్(ఫైల్)

పంగులూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అప్పులభారంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రామకూరు గ్రామంలో చోటు చేసుకొంది. గ్రామానికి చెందిన ఎర్రిబోయిన సురేష్ (36) గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బుధవారం వెలుగుచూసింది. అందిన సమాచారం మేరకు సురేష్ గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు భార్య తిరుపతమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్న సురేష్ లక్షలలో అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చలేని సురేష్ కొద్దిరోజుల క్రితం గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సురేష్‌ను చికిత్స నిమిత్తం చిలకలూరిపేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం అవసరంగా గుర్తించి సమీపంలోని కాటూరి వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సురేష్ మంగళవారం మరణించారు. సమాచారం తెలుసుకున్న రేణంగివరం పోలీసులు సురేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ వినోద్‌బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ కోత

మార్టూరు, జూలై2 (ఆంధ్రజ్యోతి):మార్టూరు సబ్‌డివిజన్ పరిధిలో గురువారం విద్యుత్‌కోత ఉంటుందని డీఈఈ ఎం.సురేంద్రబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ కోత ఉంటుందన్నారు. మార్టూరు మండలంలోని డేగరమూడి, యద్దనపూడి మండలంలోని యనమదల, బల్లికురవ మండలంలోని వైదన, ఎస్ఎల్ గుడిపాడు, రామాంజనేయపురం, సంతమాగులూరు మండలంలోని తంగేడుమల్లి ఫీడరు పరిధిలోని తంగేడుమల్లి, చవటపాలెం, గురాజీపల్లి, చుట్టుపక్కల పరిశ్రమలకు విద్యుత్ కోత ఉంటుందన్నారు.

ఘనంగా ఉపాధ్యాయుల వీడ్కోలు సభ

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్ఎం, తోటిఉపాధ్యాయులు

చినగంజాం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలుగా పనిచేసి ఇటీవల జరిగిన బదిలీల కార్యక్రమంలో ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నన్నపనేని రవి ఆధ్వర్యంలో పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు డి.నారాయణరెడ్డి, బి.నాగేశ్వరరావు, ఎ.వీరాచారి, బి.చెంచురెడ్డి, పి.బ్రహ్మయ్య, ఎన్.శ్రీరమణ, జి.హావీలదేవి, ఎం.రాజశేఖర్‌లను ఉపాధ్యాయులు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యూటీఎఫ్ నాయకులు కొమ్మోజు శ్రీనివాసరావు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ ఆసోది సుదర్శనరెడ్డి, ఉపాధ్యాయులు కే.నాగరాజు, మరియన్‌బాబు, ఎన్.రమణమూర్తి, టి.వినయ్, ఎల్.శివప్రసాద్, పీ.డి. అనీల్‌కుమార్, ఎ.సుబ్బరాజు, సీఆర్పీ రామకృష్ణారెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ కుమార్, గ్రామపెద్దలు, రామదండు సభ్యులు, పెదగంజాంఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.12/2023
IN
O.S.No. 228/2022

మధ్యన :-
గాలం వెంకటరావు ..... డి.హెచ్.ఆర్
మరియు
బల్లా @ బొల్లా కోటయ్య ..... జె.డి.ఆర్

పై నంబర్ EP లో ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని పై కోర్టు వారు తేది.23-07-2025న ఉదయం గం॥10:30ని॥లకు పై కోర్టులో బహిరంగ వేలం జరుపుతున్నారు. కావున కావలసినవారు సదరు కోర్టు వారి షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

షెడ్యూల్

బాపట్ల జిల్లా - పూర్వం ప్రకాశం జిల్లా - బాపట్ల జిల్లా రిజిస్ట్రేషన్ - పూర్వం మార్కాపురం జిల్లా రిజిస్ట్రేషన్ - అద్దంకి సబ్ రిజిస్ట్రేషన్ - అద్దంకి మండలం - కుంకుపాడు గ్రామ సర్వే నెం.30 - సబ్ డివిజన్ నెం. 30-1 - An extent of Ac.0-23 of dry land bounded by : **East** : Land of Bolla Srinu, **South** : A-Schedule Land (Bolla Veeraiah), **West** : Land of Challa Purna, **North** : Land of Bolla Srinivasa Rao.

DHR Value of Rs. 1.50,000/-
Amin Value Rs.2,00,000/-
Market Value Rs.45,540/-
Date of Sale : 23-07-2025
Date of Further hearing 30-07-2025
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

అద్దంకి
తేది.02-07-2025
దాచేపల్లి హయగ్రీవాచారి, M.A., L.L.B.
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్, అద్దంకి

5న ప్రత్యేక సమావేశం

అద్దంకిటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అద్దంకి నియోజకవర్గంలోని మండల స్థాయి, నియోజకవర్గస్థాయి అధికారులతో ఈ నెల 5న పీ4, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అంశాలపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బత్తిన సింగయ్య బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ఇంటింటికీ సంక్షేమ ప్రభుత్వం

● బల్లికురవలో 'సుపరిపాలనకు తొలి అడుగు' ● పాల్గొన్న మంత్రి రవికుమార్ ● ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన

ప్రజలకు కరపత్రాల ద్వారా తెలియజేస్తున్న మంత్రి రవికుమార్

బల్లికురవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు సకాలంలో చేరువ చేసేలా బాధ్యతతో పనిచేయాలని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం బల్లికురవ మండల కేంద్రంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంత్రి రవికుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి చేయుతతో తయారు చేయించిన 16 తోపుడు బండ్లను చిరువ్యాపారులకు అయన అందజేశారు. అలానే 8 మంది దివ్యాంగులకు ట్రై మోటార్ స్కూటర్లను అందజేశారు. అలానే వైదన గ్రామానికి చెందిన ఐదుగురు రైతులకు రాయితీపై మంజూరైన వ్యవసాయ డ్రోనును అందజేశారు. రైతులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న మిని కిట్ కంది విత్తనాలను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం బల్లికురవ గ్రామంలో రూ.30 లక్షలతో ఇటీవల అభివృద్ధి పరిచిన సీసీ రోడ్లను అయన ప్రారంభించారు.అనంతరం మంత్రి గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ కాలనీ వాసులు తమకు ఇంటి స్థలాలు అందించాలని కోరారు. ఎస్సీ కాలనీవాసులు డ్రైనేజ్ కాలువలు అభివృద్ధి పరచాలని కోరారు. నూతన పింఛన్లు, రేషన్ కార్డులలో ఉన్న లోపాల గురించి మంత్రికి పలువురు అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మర్చిందన్నారు. అయితే టీడీపీ కేంద్రప్రభుత్వ సహకారంతో ఒక వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు వృద్ధులకు రూ.4 వేలు పింఛన్ చేశామని, ప్రతి ఇంటికి దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు అందిస్తున్నామన్నారు. అలానే నిరుద్యోగ యువతకు డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేస్తున్నామ న్నారు. నిరుపేదల ఆకలి కేకలు లేకుండా 204 అన్న క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. తల్లికివందనం ద్వారా ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉన్న వారికి రూ.15 వేల చొప్పున నగదు అందించామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ తేల ప్రోలు రమేష్, టీడీపీ మండల నాయకులు గొట్టిపాటి లక్ష్మయ్య, కొండేటి ఇజ్రాయల్, దూళిపాళ్ల రామగోవిందు, దేవినేని నరేంద్ర గొట్టిపాటి మారుతి, దూళిపాళ్ల హనుమంతరావు, గొట్టిపాటి అనీల్, శంకర్, సింగరయ్య, చంద్రమౌళి, అడుసుమల్లి హర్ష, దర్శి రామస్వామి, మామిళ్లపల్లి ప్రవీణ్, ముంద్రు దానయ్య, జాష్టి శ్రీరంగనాయకులు, చిట్టిపోతు నరేంద్ర, పోగుల శేఖర్, దద్దాల అంజయ్య సర్పంచ్ పందిరి అంజిబాబు, కత్తి అశోక్, ఎంపీడీవో కుసుమకుమారి, తహసీల్దార్ రవినాయక్, ఎంఈవోలు వస్త్రంనాయక్, రమేష్, ఏఈ మాధవ్, గిరినాయక్, ఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు

పొగాకు బేళ్లను పరిశీలిస్తున్న ఛైర్మన్ వెంకట్రావు

పర్చూరు, జులై 2 (ఆంధ్రజ్యోతి) : అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పర్చూరు ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే నల్లబర్లీ పొగాకును ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక అంశం అన్నారు. బుధవారం స్థానిక ఏఎంసీలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు కొనుగోలు జరగక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించడం హర్షించతగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో పర్చూరు నియోజక వర్గంలోనే సాగైందన్నారు. పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించే విధంగా యంత్రాగం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు తమ వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మార్క్‌ఫెడ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన ఏఎంసీ పాలకవర్గం పనిచేయాలి

మంత్రి గొట్టిపాటి రవికుమార్

నూతన పాలకవర్గంతో మంత్రి రవికుమార్

అద్దంకి, జూలై2(ఆంధ్రజ్యోతి): పదవులు అలంకారం కోసం కాకుండా రైతులకు ప్రయోజనం కలిగే విధంగా మార్కెట్ కమిటీ పాలకవర్గం పనిచేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా వరగాని పద్మావతి, వైస్‌ఛైర్మన్‌గా ధర్మవరపు నాగేశ్వరరావు, సభ్యులుగా చింతా వెంకటేశ్వరరెడ్డి, గుంజి రామాంజనేయులు, గుంజి రేణుక, కర్నాటి పూర్ణచంద్రరావు, కొప్పర్తి నాగరాజు, మద్దుమాల నారయ్య, మేకల అంకమ్మ, పూనాటి పద్మ, రాయపాటి రామాంజమ్మ, షేక్ రహిమూన్‌బీ, బొప్పూడి భారతి, కురిచేటి వెంకటసుబ్బారావు, మిద్దెబోయిన పాపారావులతో ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి సూర్యప్రకాశరెడ్డి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి రవికుమార్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అద్దంకి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అన్నగారిసంత రైతులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని, అయితే వైసీపీ ప్రభుత్వం హయాంలో పూర్తిగా భ్రష్టుపట్టించారన్నారు. మరలా గాడిలో పెట్టేందుకు పాలకవర్గం కృషి చేయాలన్నారు. కొరిశపాడు మండలం పి. గుడిపాడు వద్ద జాతీయరహదారిపై హోల్‌సేల్ మార్కెట్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు అంగీకరించారన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోందన్నారు. దీనికి నిదర్శనమే బర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడమన్నారు. కొరిశపాడు మండలంలో కూడా బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని గ్రామాలలో ఇంటింటికి కొళాయి కనెక్షన్ ఇచ్చేందుకు జలజీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరు అయ్యాయన్నారు. రూ.85 కోట్లతో అద్దంకి పట్టణంలో చేపట్టిన మంచినీటి పథకం పనులు కూడా పూర్తి చేయించనున్నట్లు తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో రూ.50 కోట్లతో చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులు 6 నెలలలో పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో సంత మాగులూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ తేల ప్రోలు రమేష్, అద్దంకి ఏఎంసీ మాజీ ఛైర్మన్ నాగినేని రామకృష్ణ, బత్తుల రామకోటయ్య, చిన్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని మున్సిపల్ కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

అద్దంకిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటిలో ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కారించాలని సీఐటీయూ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఇంజనీరింగ్ కార్మికులు కళ్లకుగంతలు కట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు.స్కిల్ వర్కర్స్‌కు రూ.24వేలు, అన్ స్కిల్ వర్కర్స్‌కు రూ.21వేల రూపాయలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఈ నెల 4న ఛలో విజయవాడ కార్యక్రమంలో కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆదాం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జి.బీష్మా, ఇంజనీరింగ్ విభాగం కార్యదర్శి ఉసురుపాటి సామ్యేలు, కే.జాన్, మారుతి, మార్కు తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు: ఈ నెల 9వ తేదీన దేశ వ్యాపితంగా జరిగే కార్మిక, కర్షక బంద్‌ను అన్నివర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సి.పి.యం. జిల్లా కార్యదర్శి గంగయ్య కోరారు. మండల కేంద్రమైన పంగులూరులో బుధవారం సాయంత్రం జరిగిన సి.పి.యం. మండల కమిటీ సమావేశంలో గంగయ్య మాట్లడుతూ కార్మికుల చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం 10 గంటల పని విధానాన్ని తీసుకొచ్చిందని, దీనిని వ్యతిరేకిస్తూ దేశవ్యాపితంగా కార్మికులు కదులుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలు, ఆశాలు, వివిధ రకాల అసంఘిటితరంగ కార్మికులు సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారని గంగయ్య తెలిపారు. 9న జరిగే సమ్మెకు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా మద్దతు తెలిపి సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సి.పి.యం. నాయకులు తలపనేని రామారావు, రాయిణి వినోద్‌బాబు, మానం హరిబాబు, ఏలియా, నాయపాము ప్రభాకర్, సుబ్బరాజుల పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతో నైపుణ్యాలకు పదును

ఎంఈవో వెంకట్రామయ్య

బహుమతిని అందజేస్తున్న ఎంఈవో వెంకట్రామయ్య

పర్చూరు, జులై 2 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పోటీపరీక్షలు ఎంతగానో దోహద పడతాయని ఎంఈవో పి.వెంకట్రామయ్య అన్నారు. 'తల్లికి వందనం' కార్యక్రమంపై బుధవారం పర్చూరు వైఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు మండల స్థాయిలో వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి నాణ్యమైన ఉచితవిద్యను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఈదర.రాజశేఖర్, మోదుగుల నాగిరెడ్డి, వివిధ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

బల్లికురవ. జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వాహనాలను నడిపేటప్పుడు ఎవరైన నిబందనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వై.నాగరాజు హెచ్చరించారు. బుధవారం బల్లికురవ కూడలీలో పలు వాహనాలను ఎస్ఐ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతు గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైన సంచరిస్తుంటే వారిపై కదలికలను ప్రజలు గమనించాలన్నారు. అలానే రైతులు రాత్రులు పొలాల్లో విలువైన వస్తువులు ఉంటే ఇళ్లకు తెచ్చుకోవాలన్నారు. బల్లికురవ కూడలిలో సీసీ కెమోరాలను ఏర్పాటు చేశామని చోరీలు జరగకుండా నిఘాపెంచామన్నారు.

ఈ ఏడాది నల్లబర్లీ సాగు చేయవద్దు

పంగులూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది రైతులెవరూ నల్లబర్లీ పొగాకు సాగుచేపట్టవద్దని ఏవో డి.సుబ్బారెడ్డి సూచించారు. మండలంలోని తూర్పు తక్కెళ్లపాడు, కొప్పెరపాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ నలబర్లీ పొగాకు సాగుకు ప్రత్యామ్నాయంగా జొన్న, మొక్కజొన్న, అపరాల పంటలు సాగు చేయాలని కోరారు. ప్రతి కౌలురైతు సంబంధిత అధికారులను సంప్రదించి కౌలు గుర్తింపు కార్డు పొందాలన్నారు. పంటసాగులో విత్తనశుద్ధి ప్రాముఖ్యతను రైతులందరూ గుర్తించాన్నారు. కార్యక్రమంలో వీవోఏ. సునీత, స్థానిక నేత శ్రీనివాసరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

అంతరపంటల సాగుతో అధిక లాభాలు

బల్లికురవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మెట్టపంటలు సాగు చేసే రైతులు అంతర పంటల సాగు చేపడితే అదిక లాభాలు గడించ వచ్చని వ్యవసాయ శాఖ ఏవో పి.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండలంలోని ముక్తేశ్వరం, చెన్నుపల్లి గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఏవో చర్చించారు. గ్రామాలలో ఏ పంటలు సాగు చేస్తారు ఎంత పెట్టుబడులు పెడతారు ఎంత ఆదాయం వస్తుంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేస్తే ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువ వస్తుందన్నారు. అలానే కౌలు రైతులు గుర్తింపు కార్డులను పొందాలన్నారు. కార్డులు ఉన్న రైతులకే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. పచ్చిరొట్ట పైర్లుసాగు చేపట్టి పూత దశలో భూమిలో కలియదున్నితే భూసారం పెరుగుతుందన్నారు. పంట మార్పిడి విదానాన్ని రైతులు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో మౌలాలి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

కౌలురైతు గుర్తింపుకార్డుల జారీపై అవగాహన

పంగులూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ విషయంలో వీఆర్‌వోలు, వ్యవసాయ సహాయకులు సమన్వయంతో పనిచేసి నిర్ణిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ సింగారావు ఆదేశించారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గ్రామ సర్వేయర్లు, వీఆర్‌వోలు, వ్యవసాయ సహాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలానికి 2500 కౌలురైతు కార్డుల జారీ లక్ష్యంగా ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. పెండింగ్‌లో ఉన్న 567 జాయింట్ ఎల్‌పీఎంల స్ప్లిట్టింగ్ నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని గ్రామ సర్వేయర్లు, వీఆర్‌వోలకు సూచించారు. గృహనిర్మాణాల కోసం అందిన ధరఖాస్తులను పరిశీలించి వెంటనే పొజిషన్ సర్టిఫకెట్లు జారీ చేయాలని, నీటి పన్ను కట్టించి నిర్ణీత లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు, గ్రామ సర్వేయర్లు, వీవోఏలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానంగా కావూరివారిపాలెం ప్రధాన రహదారి

అధ్వానంగా పాత కావూరివారిపాలెం ప్రధాన రహదారి

కావూరివారిపాలెం (చీరాల), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండల పరిధిలోని కావూరివారిపాలెం పంచాయతీ ప్రజలకు రహదారి సమస్య తప్పడం లేదు. గ్రామంలోని పాలిబోయినవారిపాలెం నుంచి పాత కావూరివారిపాలేనికి దాదాపుగా ముప్పైఏళ్ల క్రితం నిర్మించిన ప్రధాన రహదారి అత్యంత అధ్వానంగా మారింది. రోడ్డు అంచులు పూర్తిగా శిథిలమై రూపాన్ని కోల్పోయింది. పైగా ఆ మార్గంలో విద్యుత్ సౌకర్యం అంతంత మాత్రంగానే ఉంది. దీంతో రాత్రి వేళల్లో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వాహనదారులు, ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. రహదారి మరమ్మతులు చేపట్టి ఇప్పటికైనా వారి వేదనను పట్టించుకోవాలని వేడుకుంటున్నారు.

మూడు వాహనాలపై కేసులు నమోదు

మార్టూరు,జూలై2(ఆంధ్రజ్యోతి): మార్టూరు గ్రామంలో పాండురంగస్వామి గుడి వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, అతివేగంతో వెళ్లే 3 వాహనాలను బుధవారం సాయంత్రం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి గురువారం అద్దంకి కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ సైదా తెలిపారు.

హోమియో వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

● డాక్టర్ దాసరి చంద్రశేఖర్

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

ఉప్పుటూరు (పర్చూరు), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : హోమియోపతిలో అందించే వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దాసరి చంద్రశేఖర్ అన్నారు. హోమియోపతిని కనిపెట్టిన జర్మనీ ఆంగ్ల వైద్యుడు డాక్టర్ శామ్యూల్ 182వ వర్ధంతి సందర్భంగా బుధవారం పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామంలో హోమియో వైద్యం అవశ్యకతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి సైడ్ ఎఫెక్టలకు తావులేని హోమియో వైద్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల ప్రేమగా మెలగండి

● ఎంఈవో పురుషోత్తం

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈవో పురుషోత్తం

వేటపాలెం(చీరాల), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రేమగా మెలగాలని వేటపాలెం ఎంఈవో పురుషోత్తం అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆమోదగిరిపట్నం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్య మిత్ర కిట్‌లను పరిశీలించారు. అలాగే బోధనాభ్యాసన, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పల సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేఖరరావు, సుధాకర్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ డ్రోన్ గ్రూపులకు రాయితీ విడుదల

డ్రోన్‌ను సభ్యులకు అందజేస్తున్న ఏవో

అద్దంకిటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కిసాన్ డ్రోన్ గ్రూపులకు రాయితీ విడుదలైనట్లు ఏవో వెంకటకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని బొమ్మనంపాడు గ్రామంలో రాయితీపై వచ్చిన డ్రోన్ పరికలను గ్రూప్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో మొదటి విడతగా మూడు డ్రోన్‌లు మంజూరు కాగా రెండు డ్రోన్‌లు సరఫర చేయడం జరిగిందన్నారు. డ్రోన్‌లు సరఫర చేసిన నాలుగు రోజులలోనే ప్రభుత్వం డ్రోన్ గ్రూపులకు రాయితీ కింద ఒ క్కొక్క గ్రూప్‌కు 7.84 లక్షలు రూపాయలు బ్యాంక్ ఖాతాలల్లో జమ చేశారని తెలిపారు. ఇంత త్వరగా రాయితీ విడుదల చేయడం పట్ల గ్రూప్ సభ్యులు గూడాల పెద్దిరెడ్డి, కోట హరిబాబు, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

వికలాంగురాలి సమస్య ఆలకిస్తూ...

చిన్నారులను బుజ్జగిస్తూ...

వృద్ధుడికి పింఛను అందిస్తూ...

ఏడాదిలో స్వర్ణ కుప్పం సాకారం

రూ.1292 కోట్లతో అభివృద్ధి పనులు

- 3041 మందికి కొత్త పింఛన్లు మంజూరు
- 10393 బంగారు కుటుంబాలకు మార్గదర్శులు
- కుప్పం ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు

'కుప్పానికి ఇప్పటిదాకా బ్రాండ్ ఇమేజ్ లేదు. ఇకమీదట తీసుకు వస్తాం. ఇక్కడ కోట్ల రూపాయలతో పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానికంగా ప్రజలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించి బ్రాండ్ కుప్పం సృష్టిస్తాం'..... ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం ప్రజలకు ఇచ్చిన హామీ ఇది. కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం తుమ్మిశి మోడల్ స్కూలు సమీపంలో బుధవారం జరిగిన ప్రజా వేదికలో పాల్గొని ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, దీపం 2 వంట గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ప్రజావేదిక సభకు హాజరైన జనానికి చంద్రబాబు అభివాదం

కుప్పం/శాంతిపురం,జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏడాదిలోపే స్వర్ణ కుప్పం కల సాకారం చేస్తానని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ ఏడాదిలోనే హంద్రీ-నీవా కాలువ పనులను పూర్తి చేసి చివరి ఆయకట్టు దాకా జలాలను పారిస్తానన్నారు. దీనికి రూ.3890 కోట్లను వ్యయం చేస్తున్నామన్నారు. మరోవైపు రూ.850 కోట్లతో విమానాశ్రయం నిర్మిస్తామని తెలిపారు. కొంతమంది రైతులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. తన మాట వింటే భూములిచ్చిన రైతులు అన్ని విధాలుగా బాగుపడతారని, నియోజకవర్గం కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు.కుప్పం నియోజకవర్గంలో మొత్తం రూ.1292.74 కోట్ల విలువ కలిగిన వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో రూ.125.13 కోట్ల విలువ కలిగిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కాగా మరో రూ.1167.61 కోట్ల విలువ కలిగిన అభివృద్ధి కార్యక్రమాలు మంజూరై వివిధ దశల్లో కొనసాగుతున్నాయన్నారు. ప్రత్యేక పథకాల విలువ మరో రూ.7.89 కోట్లుగా పేర్కొన్నారు. సూర్యఘర్ పథకం కింద ప్రతి ఇంటికీ సోలార్ ప్యానెల్స్ బిగిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇస్తామని, బీసీలకు ప్రత్యేక సబ్సిడీ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. బస్సులు, ఆటోలు.. అన్నింటినీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ కింద ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేస్తామన్నారు. కుప్పం రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరిస్తున్నామన్నారు. పలమనేరు నుంచి కృష్ణగిరిదాకా ఫోర్ లేన్ రహదారి ఏర్పరుస్తామన్నారు.కుప్పంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా పారిశ్రామిక హబ్‌గా మారుస్తానన్నారు. ఆలయాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో కుప్పాన్ని పర్యాట కేంద్రంగా మారుస్తామని చెప్పారు. పరిశ్రమలు స్థాపించడం ద్వారా స్థానికంగానే యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించి, వలసలను నివారిస్తానని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతానని హామీ ఇచ్చారు.

బంగారు కుటుంబాల దత్తత

రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలను గుర్తించి బంగారు కుటుంబాలుగా వాటికి నామకరణం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇటువంటి బంగారు కుటుంబాలు కుప్పంలో 10393 ఉన్నట్లు సర్వేల ద్వారా గుర్తించామన్నారు. పీ4 ద్వారా అంటే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ భాగస్వామ్యం ద్వారా ఆ కుటుంబాలను పైకి తీసుకు వచ్చే బాధ్యత తన మీద ఉన్నదన్నారు. ఇందుకోసం మార్గదర్శులను వెదుకుతున్నామన్నారు. అన్నిరకాలుగా అభివృద్ధి చెందిన మార్గదర్శులను గుర్తించి, వారికి ఆయా కుటుంబాల దత్తత బాధ్యత అప్పగిస్తామన్నారు. నాల్గవ సారి ముఖ్యమంత్రి కావడానికి, 9 సార్లు ఎమ్మెల్యేగా తనను గెలిపించిన కుప్పం ప్రజలే కారణమన్నారు. వారి రుణం ఒక అన్నదమ్మునిగా తీర్చుకోవాల్సిన బాధ్యత తనమీద ఉన్నదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుప్పంలో అందరూ పోకిరీ వాళ్లే అయిపోయారని, చివరకు తనను కూడా అడ్డుకొన్నారని గుర్తు చేసుకున్నారు. వారి ఆటలు ఇప్పుడు సాగవని, తోకలు కట్ చేస్తానని హెచ్చరించారు.

మావాళ్లు చెప్పరు

'ఎన్డీయే ప్రభుత్వంలో మేము ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా మా పార్టీ వాళ్లు మీకు చెప్పరు. అందుకే నేనే పార్టీ తరపున ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం పెట్టాను, ఈరోజునుంచి వాళ్లు మీ ఇంటికి వస్తారు. చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్తారు.' అని పార్టీ శ్రేణులకు చంద్రబాబు చురక అంటించారు.కుటుంబాలకు ఈప్రభుత్వం వల్ల మంచి జరిగిన వాళ్లు కూడా మరొకరికి ఆ విషయం గురించి చెప్పాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

3 కంపెనీలతో ఎంవోయూలు

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా వేదిక సభ వద్ద వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏస్ టెక్నాలజీస్, ఎస్వీఎఫ్ సోయా, ఈ రాయిస్ కంపెనీలతో కడా ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అలాగే కొత్తగా మంజూరైన 3041 పింఛన్లు, దీపం 2 పథకం కింద వంట గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 100 ఎలక్ట్రిక్ సైకిళ్లు, ఈ రాయిస్ కంపెనీ సామాజిక బాధ్యతలో భాగంగా ఉచితంగా కడాకు ఇవ్వనున్న 130 ఎలక్ట్రిక్ ఆటోల్లో కొన్ని ఆటోల పంపిణీ కూడా జరిగింది.

చిత్తూరులో కరపత్రాలు అందించి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జగన్మోహన్ - పడిగలకుప్పంలో ఎమ్మెల్యే అమర్‌కు సమస్య విన్నవిస్తున్న వృద్ధ దంపతులు - ఎమ్మెల్యే మురళిని డీకే చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించమని కోరుతున్న మహిళలు

పండుగ వాతావరణంలో తొలి అడుగు

చిత్తూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం బుధవారం పండుగ వాతావరణంలో జిల్లావ్యాప్తంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యేలు సహా అధికార పార్టీ నాయకులు ఏడాది పాలనలో చేసిన మంచి చెప్పి, ప్రజలు చెప్పుకున్న సమస్యలు విన్నారు. చాలా చోట్ల తల్లికి వందనం లబ్ధిదారులు ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. బుధవారం ఉదయం నుంచే ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, రాత్రి సీఎం చంద్రబాబు శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లెలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వి.కోట మండలం పడిగలకుప్పం గ్రామంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. బహిరంగ సభ ఏర్పాటుచేసి ఏడాది కాలంలో ఆ గ్రామానికి చేసిన పనుల గురించి వివరించారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పార్టీ అధ్యక్షుడు సీఆర్‌రాజన్, చుడా ఛైర్‌పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తదితరులు హాజరయ్యారు. చిత్తూరు నగరంలోని ఎం.అగ్రహారం, మురకంబట్టు, చవటపల్లె, దొడ్డిపల్లె, కట్టమంచి ప్రాంతాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పర్యటించారు. ప్రారంభ సమయంలో ఎంపీ దగ్గుమళ్ల, సీఆర్ రాజన్, కటారి హేమలత, దొరబాబు, మేయర్ అముద తదితరులు ఆయనతో పాటు ఉన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ బంగారుపాళ్యం మండలంలోని నూనెగుండ్లపల్లె, తవణంపల్లెలోని తెల్లగుండ్లపల్లె, ఐరాలలోని వడ్రాంపల్లె, పూతలపట్టులోని కమ్మగుట్టపల్లెలో, యాదమరి మండలంలోని డీకే చెరువు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి చేసిన పనుల గురించి వివరించారు. నగరి నియోజకవర్గానికి సంబంధించి విజయపురం మండలం పన్నూరులో ఓ రైతుకు ప్రభుత్వ రాయితీతో డ్రోన్, డ్వాక్రా సంఘాలకు రుణంగా రూ. 10 లక్షల చెక్కు పంపిణీ చేయడం ద్వారా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తొలి అడుగును ప్రారంభించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించే క్రమంలో కొందరు లబ్దిదారులు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతను చాటారు. దేవి అనే మహిళ తల్లికి వందనం కింద తన నలుగురు పిల్లలకు నగదు వచ్చిందని చెబుతూ భావోద్వేగంతో కంటతడి పెట్టుకున్నారు. అలాగే ఎమ్మెల్యే ఓ ఇంటి వద్ద కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఏడేళ్ళ సత్య అనే చిన్నారిని పలకరించారు. అక్కడే వున్న తండ్రి మణికంఠ మాట్లాడుతూ తన కొడుక్కు నెలకు రెండు సార్లు నగరి లేదా తిరుపతిలో డయాలసిస్ చేయిస్తున్నామని, ప్రభుత్వం నెలకు రూ. 15 వేలు పెన్షన్ అందించకుంటే తన కొడుకు ఎప్పుడో చనిపోయి వుండేవాడని అన్నారు.పులిచెర్ల మండలం కల్లూరులో టీడీపీ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. జీడీనెల్లూరు ఎమ్మెల్యే థామస్ ప్యారిస్‌లో ఉండడంతో ఆయా మండలాల్లో స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పన్నూరులో తల్లికి వందనం లబ్ధిదారులతో ఆనందం పంచుకుంటున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

ఆర్‌అండ్‌బీ ఇన్చార్జ ఎస్ఈగా సురేష్‌బాబు

చిత్తూరు సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆర్‌అండ్‌బీ ఇన్చార్జ్ ఎస్ఈగా సురేష్‌బాబును నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈయన కర్నూలు డివిజన్ ఈఈగా పనిచేస్తున్నారు. చిత్తూరు ఎన్‌హెచ్ డీఈగా ఉన్న కృష్ణయ్యను అనంతపురం ఎన్‌హెచ్ సర్కిల్‌కు ఇన్చార్జ్ ఈఈగా బదిలీ చేశారు. చిత్తూరు ఎన్‌హెచ్ సబ్ డివిజన్ డీఈగా ఉన్న సత్యమూర్తిని టెక్కలి ఇన్చార్జ్ ఆర్‌అండ్‌బీ ఈఈగా బదిలీ చేశారు. కర్నూలు ఆర్‌అండ్‌బీ ఏఈగా పనిచేస్తున్న సుజాతను పదోన్నతిపై చిత్తూరు సబ్ డిఇజన్ డీఈగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

జిల్లా కోర్టు పీపీగా రామకృష్ణ

పూతలపట్టు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది వి.ఆర్. రామకృష్ణను రాష్ట్రప్రభుత్వం నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈయన చిత్తూరు కోర్టులో సీనియర్ న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు. మూడేళ్ల కాలపరిమితితో ఈయన్ను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రభుత్వం నియమించింది.

- ఏపీపీగా బాలాజి

జిల్లా కోర్టు ఆవరణలో వున్న 6వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టుకు పబ్లిక్ అదనపు ప్రాసిక్యూటర్‌గా ఎం.బాలాజిని నియమిస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మూడేళ్ల కాలపరిమితితో ఈయన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహించనున్నారు. వీరి నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

పుంగనూరులో టమోటా కిలో రూ.32

పుంగనూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): టమోటా ధరలు కొంతకాలంగా తగ్గిపోతూ వస్తుండటంతో రైతులు భారీగా నష్టపోయారు. ఈ క్రమంలో కొద్దికొద్దిగా ధరలు పెరుగుతున్నాయి. పుంగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మొదటి టమోటా రకం కిలో రూ.32 పలికింది. రెండో రకం కిలో రూ.27.40, మూడోరకం కిలో రూ.22.40 చొప్పున ధరలు పలికాయి. మార్కెట్‌కు వచ్చిన 545.98 మెట్రిక్ టన్నుల టమోటాను వ్యాపారులు కొనుగోలు చేసి.. వివిధ ప్రాంతాలకు తరలించారు. కాగా.. సోమవారం టమోటా మొదటి రకం కిలో రూ.24, రెండోరకం రూ.22, మూడోరకం రూ.20.. మంగళవారం మొదటి రకం కిలో రూ.29.40, రెండోరకం రూ.25.40, మూడోరకం రూ.21.40 చొప్పున ధరలు పలికిన విషయం తెలిసిందే.

ఆంధ్రజ్యోతి
ఉద్యోగ అవకాశం
ఆంధ్రజ్యోతి తిరుపతి యూనిట్ నందు పనిచేయుటకు
డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్ కావలెను.
ఇతర పత్రికలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
అర్హత : ఇంటర్మీడియట్
Salary: అనుభవాన్ని బట్టి నిర్ణయించబడును.
ఆసక్తి కల్గిన అభ్యర్థులు క్రింద తెలిపిన అడ్రస్సును సంప్రదించగలరు.
Interview Date: 5-7-2025
ఉ॥ 10గం॥ నుండి మ॥ 2 గం॥ వరకు
సంప్రదించవలసిన చిరునామ :
ఆంధ్రజ్యోతి ఆఫీసు, తిరుచానూరు బైపాస్‌రోడ్,
తూకివాకం, టయోటా షోరూం దగ్గర,
తిరుపతి- 517 520,
సెల్ : 99854 11592.

టీచర్ సురేష్‌పై సస్పెన్షన్ వేటు

చిత్తూరు సెంట్రల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ సమయంలో డీఈవో వరలక్ష్మి పట్ల దురుసుగా ప్రవర్తించిన టీచర్ ఎస్.సురేష్‌ను సస్పెండ్ చేస్తూ తిరుపతి డీఈవో కేవీఎన్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా బదిలీ వ్యవహారంలో భాగంగా మే 29వ తేదీన చిత్తూరులో ఉపాధ్యాయ సంఘాల నేతలు పలు అభ్యంతరాలు లేవనెత్తారు. వీరితో పాటు ప్రస్తుతం తిరుపతి అర్బన్ మంగళం ట్రెండ్స్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ ఎస్.సురేష్ డీఈవో వరలక్ష్మి పట్ల దురుసుగా ప్రవర్తించారు. దీంతో సీసీఏ రూల్స్ ప్రకారం సురేష్‌పై సస్పెన్షన్ వేటు వేశారు. కాగా ఇదే వ్యవహారంలో తన విధులకు ఆటంకం కలిగించి, సహ టీచర్లను రెచ్చగొట్టేలా ప్రవర్తించిన జీడీ నెల్లూరు మండలం, వీబీ అగ్రహారం, ఎంపీయూపీఎస్‌లో ఎస్జీటీగా పనిచేస్తున్న టి.విజయకుమార్‌పై విచారణకు ఆదేశిస్తూ డీఈవో వరలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు.

గల్లంతైన తలకోన ఎగువ ఝరి

తలకోనలో మదనపల్లె యువకుడి గల్లంతు

గల్లంతైన షహీల్

ఎర్రావారిపాలెం, జూలై2 (ఆంధ్రజ్యోతి): తలకోన ఎగువన ఉన్న ఝరిలో గల్లంతయ్యాడో యువకుడు. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన రియాజ్ అహ్మద్ కుమారుడు షహీల్ (21) ఐదుగురు మిత్రులతో కలిసి బుధవారం తలకోనకు వచ్చాడు. తలకోన పైభాగంలోని ఎగువ ఝరి వరకు ఎక్కారు. అక్కడి ఎగువకుండంలో సరదాగా ఈతకు దూకారు. నీటి మడుగు నుంచి షహీల్ ఎంత సేపటికీ బయటకు రాకపోవడంతో తోటి స్నేహితులు డయల్ 100కు సమాచారమిచ్చారు. ఎస్ఐ బాలకృష్ణ వెంటనే పీలేరు ఫైర్ సర్వీస్‌కు తెలియజేసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు, ఫైర్, అటవీ సిబ్బంది ఎంత వెతికినా షహీల్ ఆచూకీ తెలియలేదు. చీకటిపడటంతో వారు వెనుదిరిగారు. శేషాచలంలో ఎత్తు నుంచి నీరు మడుగులోకి వస్తుంది. ఆ నీరు సొరంగం ద్వారా కింది భాగంలోకి ప్రవహిస్తుంది. నీటి మడుగున సొరంగం ఉందని తెలియక పోవడం, సరిగా ఈత రాకపోవడంతో ఈ యువకుడు గల్లంతయ్యాడని భావిస్తున్నారు. సాధారణంగా జలపాతం దిగువన ఈతకు దిగుతారు. ఎగువ ఝరి ప్రమాదకరం. అంత ఎత్తుకు వెళ్లడానికి అనుమతి కూడా లేదు. అయినా కొందరు యువకులు అధికారుల కళ్లు కప్పి అక్కడికి చేరుకుని సెల్ఫీలు దిగుతున్నారు.

పశుసంవర్ధక డిప్లొమా దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

తిరుపతి అర్బన్, జూలై2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా నడిచే ఎస్వీ వెటర్నరీ వర్సిటీ పరిధిలోని యానిమల్ హజ్బెండరీ పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 7వతేది వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ వి.రవికుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ అనుబంధ కళాశాలల్లో రెండేళ్ల కాలవ్యవధితో ఆంగ్లమాధ్యమంలో ఆఫర్ చేసే ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఇతర వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ ఎస్వీవీయూ.ఈడీయూ.ఇన్‌ని సంప్రదించాలని కోరారు.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని 16 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో 3 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

సోమవారం హుండీ ఆదాయం: రూ.3.97 కోట్లు

మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 76,126

తలనీలాలు సమర్పించినవారు: 24,720

కొండల్లా పేరుకుపోతున్న ప్లాస్టిక్ కవర్ల వ్యర్థాలు (కరకంబాడి రోడ్డులోని డంపింగ్ యార్డు)

తిండి కోసం ప్లాస్టిక్ కవర్లనే తినేస్తున్న పందులు, కుక్కలు

ప్లాస్టిక్ కవర్లలో మిగిలిపోయిన తిండిని వెతుక్కుంటున్న పశువులు

ప్లాస్టిక్ సిటీ

మళ్లీ తిరుపతి నగరాన్ని కమ్మేసిన భూతం

నిషేధాన్ని నీరుగార్చేశారు

ఏడేళ్ల కిందట అత్యంత సమర్థంగా ప్లాస్టిక్ నిషేధం అమలైన తిరుపతి నగరాన్ని మళ్లీ ప్లాస్టిక్ భూతం ఆక్రమించేసింది. నాయకుల పట్టనితనం, అధికారుల ఉదాశీనత వల్ల తిరుపతి ప్లాస్టిక్ సిటీగా మారిపోయింది. అందుకు సాక్ష్యమే ఈ చిత్రాలు...

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

నేడు ప్లాస్టిక్ కవర్ల వ్యతిరేక దినోత్సవం

వర్తమానం దారుణం

2025 జూలై 2: రాష్ట్రంలో అధికారం మారినా తిరుపతి నగరంలో ప్లాస్టిక్ తీరు మారలేదు. కూటమి నాయకులు ప్లాస్టిక్ భూతం జోలికి వెళ్లలేదు. అధికారులు కూడా మనకెందుకీ తలనొప్పి అని ఊరకుండిపోయారు. ఫలితంగా నగరం మొత్తం ప్లాస్టిక్ మయం అయిపోయింది. అత్యంత పలుచనైన కవర్లు సైతం విస్తృతంగా వినియోగంలోకి వచ్చేశాయి. ముంజులు మొదలు, సకల సరకులూ వాటిల్లోనే ఇస్తున్నారు. ఆఖరికి వేడివేడి టీ కూడా ప్లాస్టిక్ కవర్లలో పోసి పార్శిల్ ఇస్తున్నారు. కేన్సర్ కారకం అని ఎంత మొత్తుకున్నా ప్రజలు కూడా మారడం లేదు. కవర్లను మానడం లేదు. వాడేసిన ప్లాస్టిక్ కవర్లే చెత్తకుప్పల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయిన మురుగు కాలువల్లో పారుదల ఆగిపోతోంది. నగర వీధుల్లో తిరిగే పందులూ, పశువులూ ఆఖరికి కుక్కలు కూడా ఆహార పదార్థాల వ్యర్థాలున్న కవర్లను తినేస్తున్నాయి. స్వచ్ఛసర్వేక్షణ్‌లో ప్లాస్టిక్ ఫ్రీ సిటీ అంటూ గొప్పలు చెప్పుకోవడమే కానీ, వాస్తవం మాత్రం దారుణంగానే ఉంది.

గతం ఘనం

2018 అక్టోబరు2: గాంధీ జయంతి సాక్షిగా తిరుపతి నగరంలో ప్లాస్టిక్ నిషేధం అమలులోకి వచ్చింది. అప్పటికే నగరంలో ప్రజలకు దీనిపై విస్తృతంగా అవగాహన కలిగించారు. అప్పటి కమిషనర్ విజయరామరాజు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సహా అనేక సంస్థలు భాగమయ్యాయి. పెద్ద దుకాణాల నుంచి బండ్ల వ్యాపారుల దాకా అందరూ సహకరించారు. తమ ఆరోగ్యం కోసమే అని ప్రజలు అర్థం చేసుకున్నారు. అన్ని రకాల ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు బంద్ అయ్యాయి. ప్రత్యామ్నాయంగా కాయితం పొట్లాలు వినియోగంలోకి వచ్చాయి. చికెన్ దుకాణాలకి ప్రజలు ఇంటి నుంచి స్టీలు డబ్బాలతో వెళ్లడం అలవాటు చేసుకున్నారు. డ్వాక్రా సంఘాలు, నిరుద్యోగులను ప్రత్యామ్నాయ వస్తువులు తయారుచేసేలా ప్రోత్సహించారు. విజయరామరాజు తర్వాత తిరుపతి కమిషనర్‌గా వచ్చిన గిరీష కూడా ఇదే స్ఫూర్తితో నిషేధం అమలును కొనసాగించారు. రెండేళ్లపాటు తిరుపతి నగరం ప్లాస్టిక్ రహితంగా కనిపించింది. 2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రెండేళ్లపాటూ ఇదే పరిస్థితి తిరుపతి నగరంలో కనిపించింది. ఆ తర్వాత వైసీపీ నేతలు నిదానంగా నీరుగార్చే పని మొదలు పెట్టారు. ప్లాస్టిక్ కవర్ల తయారీ యూనిట్లకూ వైసీపీ నేతలకూ ఒప్పందం కుదిరిందనే ప్రచారం జరిగింది. యదాతధంగా మొత్తం అన్ని రకాల ప్లాస్టిక్ కవర్లూ మళ్లీ వచ్చేశాయి. మూడేళ్ల శ్రమ వృధా అయిపోయింది. నేతలకు ముడుపులు ముట్టడంతోనే ఇందుకు తెగబడ్డారనే విమర్శలు వచ్చాయి. నిషేధం కోసం రోడ్ల మీదకు వచ్చి కష్టపడ్డ సంస్థలు కూడా వైసీపీ వారితో మనకెందుకులే అని మిన్నకుండిపోయారు. ప్లాస్టిక్ భూతం మళ్లీ తిరుపతి నగరాన్ని కమ్మేసింది.

కాలువ మూత తెరిస్తే ప్లాస్టిక్ భూతం ప్రత్యక్షం(మధురానగర్‌లో)

కార్పొరేషన్‌పై వ్యర్థాల భారం

నగరంలో నాన్ బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు నగరపాలక సంస్థకు మోయలేనంత ఆర్థిక భారం పడుతోంది. ప్లాస్టిక్‌తో నిండిపోయిన కాలువలు, డ్రైన్లను శుభ్రపరిచేందుకు రూ57.13 లక్షలను ఏటా వెచ్చిస్తోంది.

మంగళం రోడ్డులో

పాస్టిక్ కవర్లూ, వ్యర్థాలతో ప్రగతినగర్, కొరమేనుగుంట ప్రాంతాల్లో పేరుకుపోయిన మురుగు కాలువలు

• సప్తవర్ణ శోభితం

గోవిందుడి పుష్పయాగం

తిరుపతి అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గోవిందరాజస్వామి ఆలయంలో బుధవారం కన్నులపండువగా పుష్పయాగం జరిగింది. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం చేశారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం 4గంటల వరకు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. మూడు టన్నుల మేర(12రకాల సంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల పత్రాలు) పత్ర, పుష్పాలతో ఉత్సవర్లను అభిషేకించారు. వీటిని ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాతలు సమకూర్చారు. సాయంత్రం ఉత్సవర్లు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీఈవో శాంతి, ఉద్యానవనాధికారి శ్రీనివాసులు, ఏఈవో గోపీనాథ్, అర్చకస్వాములు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్‌తో వరి పంటకు పిచికారి

పంటల సాగులో డ్రోన్ల వాడకం ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. బుధవారం బుచ్చినాయుడు కండ్రిగలో రైతు నాగేశ్వరనాయుడు డ్రోన్‌తో వరిపంటకు పురుగు మందులను పిచికారీ చేయించారు. ఎకరం పంటకు డ్రోన్‌తో ఐదు నిమిషాల్లో పిచికారీ చేసేశారు. దీనికి బాడుగ రూ.400 వసూలు చేశారు.

- బుచ్చినాయుడుకండ్రిగ, ఆంధ్రజ్యోతి

'తొక్కిసలాట' ఘటనపై తుదిదశకు న్యాయవిచారణ

• ఈనెలలో ప్రభుత్వానికి నివేదిక • తిరుపతికి వచ్చిన జస్టిస్ సత్యనారాయణమూర్తి

తిరుపతి(కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): 'తిరుపతి' తొక్కిసలాట ఘటనలో న్యాయవిచారణ ముగింపుదశకు వచ్చింది. ఈ నెలలో తుదినివేదకను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి బుధవారం తిరుపతికి చేరుకున్నారు. శ్రీవారి వైకుంఠ ఏకాదశి ద్వార దర్శన టోకెన్ల పంపిణీకి సంబంధించి జనవరి 8న తిరుపతిలోని పద్మావతి పార్కు వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతిచెందగా, 44మంది తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. దీనిపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తిని ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ చైర్మన్‌గా నియమించింది. ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు బాధితులు, ఈ ఘటనలో సస్పెండైన అధికారులతో పాటు విధుల్లో ఉన్న వివిధ శాఖల అధికారులు.. ఇలా సుమారు వందమందిని వివిధ దశల్లో విచారించారు. సుమారు 2వేల పేజీల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు తెలిసింది. ఇక, భవిష్యత్తులో టీటీడీ ఆలయాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సలహాలు, చర్యలతో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక ఇవ్వడానికి శ్రీవారి ఆలయంతో పాటు క్యూలైన్లను జస్టిస్ సత్యనారాయణమూర్తి పరిశీలించారు. న్యాయవిచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు నెలల గడువు ముగింపునకు రావడంతో చివరిసారిగా బుధవారం రాత్రి జస్టిస్ సత్యనారాయణమూర్తి తిరుపతికి వచ్చారు. కాగా, గురువారం కలెక్టరేట్‌లో పర్యటన.. శ్రీవారిని దర్శించుకుని వెళ్లనున్నారు.

భక్తుల సేవలకు ఆటంకం కలిగిస్తే చర్యలు

• టీటీడీలో 'ఎస్మా' అమల్లో ఉంది • ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు సిద్ధమంటూ ప్రకటన

తిరుపతి(వైద్యం), జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి భక్తులకు సేవలు అందించే కాంట్రాక్టు ఉద్యోగులు విధులను బహిష్కరించి నిరసనలకు దిగితే చర్యలు తప్పవని టీటీడీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. కాంట్రాక్టు ఉద్యోగులు వారి సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలని టీటీడీ పేర్కొంది. 'భక్తుల సేవలకు ఉద్యోగులు ఆటంకం కలిగించే చర్యలను నిషేధించే ముఖ్యమైన సేవల నిర్వహణ చట్టం(ఎస్మా) టీటీడీలో అమల్లో ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టు ఉద్యోగులు వారి విధులను బాధ్యతగా నిర్వర్తించాలి. ప్రపంచవ్యాప్త గుర్తింపున్న అధ్యాత్మిక సంస్థల్లో విధులను బహిష్కరించడం సరికాదు. నిబంధనలు ఉల్లంఘించి సమ్మెబాట పడితే ఎస్మా చట్టాన్ని అమలు చేస్తాం. ఎస్‌ఎల్‌ఎస్‌ఎంపీసీ సంస్థతోపాటు కాంట్రాక్టు, పలు సొసైటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు విధులను బహిష్కరిస్తే ఎస్మా చట్ట ప్రకారం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం. గతంలో ఇదే తరహాలో విధులను బహిష్కరిస్తే మళ్లీ విధుల్లోకి తీసుకున్నాం. ఈసారి తొలగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ విధుల్లోకి తీసుకునేది లేదు. ఉద్యోగుల విధులకు టీటీడీతో సంబంధం లేని బయట వ్యక్తులు ఆటంకం కలిగిస్తే క్రిమినల్ చర్యలకూ వెనకాడం' అని ఆ ప్రకటనలో హెచ్చరించింది.

స్విమ్స్‌లో వైద్య సేవలను బహిష్కరిస్తే చర్యలు

'స్విమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి శ్రీనివాస కార్పొరేషన్‌లోని కాంట్రాక్టు ఉద్యోగులు కొంత కాలంగా పలు రకాల కోర్కెలతో విధులను బహిష్కరించేందుకు సిద్ధపడుతున్నారు. స్విమ్స్‌లో ఎస్మా చట్టం అమల్లో ఉన్నందున సమ్మె నోటీస్ ఇవ్వడం చట్ట విరుద్ధమనే విషయాన్ని సిబ్బంది గుర్తుంచుకోవాలి' అని స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప విధులు బహిష్కరిస్తే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. విధులను బహిష్కరించిన వారిని ఒకసారి తొలగిస్తే మళ్లీ తీసుకునే అవకాశం లేదన్నారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సిబ్బంది తమ విధులను కొనసాగించాలని సూచించారు. స్విమ్స్‌తో సంబంధం లేని బయటి వ్యక్తుల ప్రమేయంతో నిరసనలకు దిగితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

ఎర్రచందనం సీజ్డ్ వెహికల్స్ వాడేస్తున్నారు!

రేణిగుంట రోడ్డులో ప్రమాదానికి గురైన టాస్క్‌ఫోర్సు అధికారి వాడిన కారు

మంగళం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎర్రచందనాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ వాహనాలను టాస్క్‌ఫోర్సు అటవీ శాఖ అధికారులు వ్యక్తిగత అవసరాలకు వాడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సీజ్ చేసిన వాహనాలను సొంత అవసరాలకు వినియోగించడం చట్టరీత్యా నేరం. పట్టుబడ్డ వాహనాలలో కండిషన్‌లో ఉన్న వాటిని ప్రభుత్వ, అటవీ శాఖ ఉన్నతాధికారుల అనుమతితో డిపార్ట్‌మెంట్ అవసరాలకు కొంతకాలం వాడుకునే వెసులుబాటు ఉంది. దీన్ని ఆసరాగా తీసుకుని కొందరు అధికారులు డిపార్ట్‌మెంట్ పేరుతో కుటుంబ అవసరాలకు వాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే టాస్క్‌ఫోర్సుకు చెందిన సీఐ స్థాయి అధికారి తన కుటుంబ సభ్యులతో కలిసి సుదూర ప్రాంతానికివెళ్లి తిరిగి తిరుపతికి వస్తుండగా రేణిగుంట రోడ్డులో ఏపీ16 సీఆర్3299 నెంబరు కారు ప్రమాదానికి గురైంది. ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డ ఈ కారును నడిపిన డ్రైవర్ మరో కారును ఢీకొట్టాడు. పైగా దెబ్బతిన్న కారును మరమ్మతు చేయించాలని అవతలి వ్యక్తిపై బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఈ కేసు గురించి టాస్క్‌ఫోర్సు ఉన్నతాధికారులకు తెలియకపోవడం గమనార్హం.

సీజ్డ్ వాహనాలను కుటుంబ అవసరాలకు వాడటం నేరం

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డ వాహనాల్లో కండిషన్ బాగా ఉన్న వాటిని ప్రభుత్వ, పీసీసీఎఫ్ అనుమతితో శాఖాపరమైన అవసరాల కోసం వినియోగిస్తుంటాం. కుటుంబ అవసరాల కోసం వినియోగించకూడదు. నేను వచ్చిన తర్వాత సీజ్డ్ వాహనాలను వాడటంలేదు. మంగళవారం రేణిగుంట రోడ్డులో జరిగిన ప్రమాదం గురించి సమాచారంలేదు. అయితే వాహనానికి పీసీసీఎఫ్ అనుమతి ఉంది. దానిపై స్పష్టత రావాల్సి ఉంది. విచారణ జరుపుతాం.

- ఎస్పీ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్సు

ఇసుక డంప్ స్వాధీనం

సత్యవేడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు మండలం వానెల్లూరు పంచాయతీలో ఇసుక డంప్‌ను శ్రీసిటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడి రంగనాథపురంలోని ఓ మామిడి తోటలో ఇసుక నిల్వలు ఉన్నట్లు బుధవారం సోషల్ మీడియాలో స్థానికులు పోస్టులు పెట్టారు. ఇది వైరల్‌గా మారడంతో సత్యవేడు తహసీల్దార్ రాజశేఖర్, సీఐ మురళి, శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రామస్వామి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ఇసుక నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతం శ్రీసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండడంతో అక్కడి పోలీసులు ఇసుకను స్వాధీనం చేసుకుని, రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఈ ఇసుక నియోజకవర్గంలోని ఓ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిది అన్న ఆరోపణలున్నాయి.

కోటపల్లె వద్ద ఒంటరి ఏనుగు హల్‌చల్

ఏనుగు విరిచేసిన మామిడి చెట్టు కొమ్మ

కల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం పాళెం పంచాయతీ కోటపల్లె వద్ద మంగళవారం రాత్రి ఒంటరి ఏనుగు హల్‌చల్ చేసింది. మూడు నెలలుగా ఏనుగుల గుంపు మండలంలో తిష్ట వేసింది. పగలంతా అడవిలో సేదతీరడం.. రాత్రయితే పంటలను ధ్వంసం చేయడం పనిగా పెట్టుకున్నాయి. 15 రోజుల కిందట రెండు గ్రూపులుగా ఉన్న 17 ఏనుగుల గుంపు ఒకే గ్రూపుగా ఏర్పడి దేవళంపేట, పాళెం, కల్లూరు పంచాయతీల్లో పంటలను ధ్వంసం చేయడంతో రైతులకు అపారనష్టం వాటిల్లింది. మంగళవారం రాత్రి తూర్పువిభాగం అటవీ ప్రాంతంలోని చింతలవంక వద్ద ఉన్న ఏనుగుల గుంపులో నుంచి ఒంటరి ఏనుగు పాళెం పంచాయతీ కోటపల్లె వద్దకు చేరుకుని ఘీంకారం చేసింది. గ్రామానికి సమీపంలో గోపి అనే రైతు మామిడితోటలోకి చొరబడింది. మామిడి చెట్ల కొమ్మలను విరిచింది. తర్వాత వచ్చిన దారిలోనే అడవిలోకి వెళ్లిపోయింది. మిగిలిన 16 ఏనుగుల గుంపు పాకాల మండలం పదిపుట్లబైలు పంచాయతీ పుల్లావాండ్లపల్లె సమీపంలోకి అడవిలోకి చేరుకున్నట్లు అటవీశాఖ సిబ్బంది తెలిపారు.

టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

అప్పుల బాధ, మరో నాయకుడి వేధింపులే కారణమన్న కుటుంబీకులు

అపస్మారక స్థితిలో ఉన్న సుబ్రహ్మణ్యంరెడ్డి

చౌడేపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్త ఒకరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు.. చౌడేపల్లె మండలంలోని కాటిపేరి పంచాయతీకి చెందిన టీడీపీ కార్యకర్త ఎస్.సుబ్రహ్మణ్యం రెడ్డి(40) వ్యవసాయం కోసం సుమారు రూ.15లక్షలు అప్పులు చేశారు. టమోటా పంట చేతికొచ్చే సమాయానికి ధరలేక పోవటంతో అప్పులు ఎక్కువయ్యాయి. అలాగే అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పాత కక్షలతో తన తల్లి మునెమ్మతోపాటు కుటుంబీకులను తప్పుడు కేసుల్లో ఇరికించి వేధిస్తున్నాడని మనస్తాపంతో పురుగుల మందు తాగేశాడు. గమనించిన కుటుంబీకులు పుంగనూరు ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లగా మదనపల్లె ఆస్పత్రికి వెళ్లాలని వైద్యులు సూచించారు. అక్కడికి తీసుకెళితే పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. కొంతకాలంగా టీడీపీ నాయకుల్లో వర్గపోరుతో కార్యకర్తలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ అధిష్ఠానం చొరవచూపి ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సోదరుల మధ్య భూ తగాదా : ఒకరిపై దాడి

గాయపడిన మహేంద్రరెడ్డి

పుంగనూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సోదరుల మధ్య భూతగాదా కారణంగా ఓ వ్యక్తిపై దాడి జరిగిన సంఘటన పుంగనూరు మండలంలో జరిగింది. సీఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు.. పుంగనూరు మండలం అడవినాథునికుంట వద్ద సర్వే నెంబరు 140/1లోని 1.72 ఎకరాల భూమికి సంబంధించి కృష్ణారెడ్డి, ఆయన సోదరుడు రత్నాకర్‌రెడ్డికి భూతగాదాలున్నాయి. గతనెల 12వ తేదీన పొలం వద్ద రెవెన్యూ అధికారులు, సర్వేయర్ భూమి సర్వే చేస్తుండగా ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. ఈనేపథ్యంలో పుంగనూరు సూర్యానగర్‌లో కాపురం ఉండే రత్నాకర్‌రెడ్డి కుమారుడు మహేంద్రరెడ్డి బుధవారం అడవినాథునికుంటకు వెళ్లాడు. అక్కడున్న కృష్ణారెడ్డి, ఆయన కుమారుడు లోకేశ్‌రెడ్డి, మనమళ్లు సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డిలు కలిసి మహేంద్రరెడ్డిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడిని పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేశాక వైద్యుల సూచనతో మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మహేంద్రరెడ్డి సోదరుడు మహేశ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఏనుగులు సంచరిస్తున్నాయి.. రైతులు జాగ్రత్తగా ఉండాలి

ఐరాల, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఐరాల మండలంలో ఏనుగుల గుంపు సంచరిస్తున్నాయని.. రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉప అటవీ క్షేత్రాధికారి రాకేష్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నాగమవవాండ్లపల్లె, వినాయకపురం, నయనంపల్లె,బసివిరెడ్డి ఇండ్లు, దేవరిండ్లు, ఐకేరెడ్డిపల్లె, నెల్లిమందలపల్లె, పి.యల్లంపల్లె, బెల్లంగోవిందుపల్లె, కట్టకిందపల్లె గ్రామాల్లో ఏనుగులు సంచరిస్తున్నట్లు తెలియజేశారు. రాత్రి సమయంలో పంట పొలాల వద్ద రైతులు బస చేయరాదని తెలిపారు. ఎవరికైనా ఏనుగులు కనిపిస్తే వెంటనే 79953 53573, 94907 36196, 91826 27681 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

● రూ.75 వేలు నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం

దొంగను అరెస్టు చూపుతున్న పోలీసులు

నగరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): నివాస గృహాల్లో దొంగతనం చేసే అంతర్రాష్ట్ర దొంగను నగరి పోలీసులు బుధవారం అరెస్టు చేసి, రూ.75 వేలు నగదు, రూ.40,000 విలువ చేసే రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నగరి సీఐ విక్రమ్ కథనం మేరకు... పట్టణంలోని మండపం వద్ద నగరి కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న లోకేష్ ఆఫీసులో జూన్ 8వ తేదిన రూ.లక్ష నగదు, రెండు సెల్‌ఫోన్లు పోయినట్లు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో ధరణ్‌సాయి అనే వ్యక్తిని బుధవారం ఓంశక్తి ఆలయం వద్ద పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుడి వద్ద ఉన్న రూ.75వేలు నగదు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

మల్టీ డే క్రికెట్ పోటీల్లో చిత్తూరు ఆధిక్యం

శశాంక్ శ్రీవత్స - దీపన్ సాయినాథ్ - సూర్యచరణ్

అనంతపురం , జూలై 2 (ఆంధ్రజ్యోతి): మల్టీ వన్డే క్రికెట్ పోటీల్లో చిత్తూరు జట్టు ఆధిక్యంలో నిలిచింది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీ వన్డే క్రికెట్ పోటీల్లో భాగంగా బుధవారం అనంతపురంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో చిత్తూరు, కడప జట్లు తలపడ్డాయి. మొదటి ఇన్నింగ్స్‌లో కడప 38.4 ఓవర్లలో 125పరుగులకు ఆలౌటయ్యింది. చిత్తూరు బౌలర్లు సూర్యచరణ్, దీపన్ సాయినాథ్ చెరో ఐదు వికెట్లు తీశారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన చిత్తూరు 33ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 194పరుగులు చేసింది. శశాంక్‌శ్రీవత్స 104, జ్ఞానేశ్వర్ 89పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి పోటీలను పర్యవేక్షించారు.

వి.కోటలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

మీ రుణం తీర్చుకుంటా!

● రెండు కుటుంబాలు దత్తత తీసుకుంటా
● సీఎంకు విదేశీ విద్య పథకంలో లబ్ధిదారుడి హామీ
● తిమ్మరాజుపల్లె 'తొలి అడుగు'లో చంద్రబాబుకు విశేష స్పందన

'ఏమయ్యా.. బాగున్నారా?'
'సార్, బాగున్నాం. మీరు అందించిన విదేశీ విద్య పథకం ద్వారా విదేశాలకు వెళ్లి, అక్కడే మంచిగా చదువుకుని, ఉద్యోగం కూడా అక్కడే సాధించా.'
'గుడ్, మరి మీ ఊరికి మీ వాళ్లకు ఏం చేస్తావ్?
'సార్, మీరు ఇంతకుముందు మీటింగులో చెప్పారు కదా, పీ ఫోర్ గురించి. నేను బాగా సెటిల్ అయ్యాను కాబట్టి, మా ఊరిలోని రెండు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటాను. వారి బాగోగులు చూసుకుంటాను.'
'వెరీ గుడ్. ఇలాగే కాస్త ఉన్నవారందరూ మీలాగా పేద కుటుంబాలను ఆదుకోవాలి. అప్పుడే పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుంది.'

శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ తిమ్మరాజుపల్లెలో అమెరికాలో ఉద్యోగం చేస్తున్న బాలసుబ్రమణ్యం అనే గ్రామస్తుడికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మధ్య జరిగిన సంభాషణ ఇది.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తిమ్మరాజుపల్లెనుంచి ప్రారంభించారు. బుధవారం రాత్రి 8.15 గంటలకు తిమ్మరాజుపల్లె చేరుకున్న ఆయన, గ్రామంలోని 16 ఇళ్లు తిరిగి కుటుంబాలను పలుకరించారు. వారి కుటుంబ పరిస్థితులును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా సల్లాపురి అనే గ్రామస్థుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో అమెరికానుంచి గ్రామానికి వచ్చివున్న కుమారుడు బాలసుబ్రమణ్యాన్ని పలకరించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య పై సంభాషణ చోటు చేసుకుంది. తాను 2014-2019లో అమలు చేసిన విదేశీ విద్యా పథకం ఇటువంటి ఫలితాన్ని ఇవ్వడం చూసి మురిసిపోయారు. అలాగే షెడ్యూల్ సమయం మించిపోవడంతో ఆయన ముందుగా ఎంపిక చేసిన 26 గృహాలకు బదులుగా కేవలం 16 ఇళ్లకు మాత్రమే వెళ్లి, వారిని పలకరించారు. వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. అడిగిన వారికి అవులు పట్టిస్తామని, విద్యకు సాయం చేస్తామని, డ్వాక్రా మహిళలకు పశువుల మేత కోసం ఉపాధి పథకం కింద గడ్డి సాగు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని చెప్పారు. అలాగే నందీశ్ అనే విద్యార్థికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఉచిత విద్య అందిస్తామని, వారి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. చంద్రయ్య అనే గ్రామస్తుడు తాను రూ.13 లక్షలు అప్పున్నానని, సాయం చేయాలని విన్నవించగా, చూసి వీలైనంత సాయం చేస్తానన్నారు. ఆయన కుమారుడికి ఉచిత విద్య ఇస్తానని, నాలుగు ఆవులు పట్టించి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తానని భరోసా ఇచ్చారు. శివ, చిలకమ్మ అనే దంపతులకు వ్యవసాయ భూమి ఇప్పించడంతోపాటు, ఆవులను పట్టించి వారి పేదరికాన్ని పారదోలడానికి సాయం చేస్తానన్నారు. భర్త వదిలేసిన మునెమ్మకు పింఛను మంజూరు చేయిస్తానని, ఆవులకు బతుకు తెరువుకోసం పట్టిస్తానని, కుమార్తెకు ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. వెంకటస్వామి బిడ్డల చదువుకు సాయం చేస్తానని, ఆయన అడిగినట్లుగా 14 గ్రామాలకు కలిపి రామాలయం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇల్లిచ్చినా తిరస్కరించి గుడారంలో నివాసముంటున్న రాజు అనే వ్యక్తికి పక్కా గృహం నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. వెంకటమ్మ అనే మహిళకు ఇల్లిస్తానని, ఆమె కుటుంబానికి బతుకు తెరువు కోసం ఆటో తీసిస్తానని చంద్రబాబు భరోసా ఇచ్చారు.ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్ తదితరులు పాల్గొన్నారు.

- కుప్పం/శాంతిపురం, ఆంధ్రజ్యోతి

అయినా అదే అభిమానం!

● పర్యటన ఆలస్యమైనా బాబుకు తగ్గని ఆదరణ

కుప్పం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన యధావిధిగా ఆలస్యమైనా, అదే అభిమానంతో జనం ఎదురు చూశారు. ఆయన ప్రతి మాటకూ ఉత్సాహంగా ప్రతిస్పందించారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు, తుమ్మిశి వద్ద ఉన్న మోడల్ స్కూల్ వద్దకు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు చేరుకుని, 2.15 గంటలకు బహిరంగ సభలో పాల్గొనాల్సి ఉంది. అయితే ఆయన సుమారు 1.15 గంటల ఆలస్యంగా మధ్యాహ్నం 3.45కు చేరుకుని, 4 గంటలకు సభా వేదికపై ప్రసంగం ప్రారంభించారు. ఆయన ప్రసంగం గంటపాటు అనర్గళంగా సాగింది. అయినా సరే, అప్పటిదాకా ఓపిగ్గా వేచి ఉన్న మహిళలు, ఇతరులు ప్రసంగానికి ప్రతిస్పందిస్తూ చప్పట్లు కొట్టడం కనిపించింది. విమానాశ్రయం ఏర్పాటు గురించి ప్రస్తావించినప్పుడు హోరుమని శబ్దం చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ప్రసంగం తర్వాత కూడా వివిధ పథకాల పంపిణీలు, స్టాల్స్ సందర్శన, కంపెనీలతో ఎంఓవోలు కుదుర్చుకోవడం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ రాత్రి 7.45 గంటలదాకా ఇక్కడే ఉండిపోయారు. తిమ్మరాజుపల్లెలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి సాయంత్రం 4.35 గంటలకు హాజరు కావాల్సి ఉంది. ఈ కార్యక్రమం మరీ ఆలస్యమై పోయింది. సుమారు 3.45 గంటలు ఆలస్యంగా రాత్రి 8.15 గంటలకు ఆయన తిమ్మరాజుపల్లె చేరుకుని ఇంటింటినీ సందర్శించారు.ఈ కార్యక్రమం రాత్రి 11గంటల దాకా కొనసాగింది. తిమ్మరాజు పల్లెలో కార్యక్రమం ముగిశాక చంద్రబాబు రాత్రి 11.15గంటలకు కడపల్లె వద్ద గల స్వగృహం చేరుకుని బస చేశారు.

చంద్రబాబును కలిసేందుకు ఎగబడుతున్న జనం

కుప్పంలో అభివృద్ధి పరుగులు

ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్సీ శ్రీకాంత్



సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పింఛన్ల మెగా చెక్కు అందుకుంటున్న రత్నమ్మ

కుప్పం/శాంతిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కుప్పంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శాంతిపురం మండల పరిధిలోని మోడల్ స్కూల్ సమీపంలో బుధవారం జరిగిన ప్రజా వేదిక సభలో వారు ప్రసంగించారు. ఎంపీ మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా టీడీపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం పాలన సాగిస్తున్నదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేరుస్తున్నారన్నారు. తల్లికి వందనంతోసహా సూపర్ సిక్స్ హామీలను అమలు పరుస్తున్న విషయం గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే హామీలను నెరవేర్చిన విషయాన్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. కుప్పంలో ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని, తద్వారా ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. చేస్తున్న అభివృద్ధిని టీడీపీ శ్రేణులు సరిగా ప్రచారం చేసుకోవడం లేదన్నారు. అందుకే ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం పెట్టి, ప్రజల వద్దకే వెళ్లి చేసిన అభివృద్ధి గురించి చెబుతామని తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. కుప్పంలో సుమారు 1,300 కోట్ల మేర అభివృద్ధి జరుగుతున్నదని లెక్కలు చెప్పారు. పరిశ్రమల స్థాపన ద్వారా వేలకొద్దీ ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. పార్టీలు, వర్గాలు చూసుకోకుండా నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తికీ, కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు తన బిడ్డలుగా భావించడంవల్లే ఇది సాధ్యమవుతున్నదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకు ఇంతకుమించి మెజారిటీ ఇవ్వాలని కోరారు. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ.. కుప్పంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, కడా పీడీ వికాస్ మర్మత్, కడా సలహా మండలి సభ్యుడు డాక్టర్ బీఆర్ సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ పొందిన మద్యం దుకాణాల నుంచి మాత్రమే కొనుగోలు చేయండి

● ఈఎస్ శ్రీనివాస్

చిత్తూరు సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్సు పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని ఈఎస్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్సు లేని వ్యక్తులు (అనధికార వ్యక్తులు) వద్ద నుంచి మద్యం కొనుగోలు చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. అటువంటి వారి వద్ద మద్యం కొనుగోలు చేస్తే అది నకిలీది కావచ్చుని పేర్కొన్నారు. వివాహాలు, పార్టీలు ఇతర సామూహిక వేడుకల సందర్భాల్లో తక్కువ ధరకు మద్యం సరఫరా చేస్తామని చెప్పేవారిని నమ్మకూడదని చెప్పారు. ఇలాంటి నకిలీ మద్యం సేవించడం వల్ల ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలగడం, కొన్ని సందర్భాలో మరణించే ప్రమాదముందని ఆయన తెలిపారు. ఎవరైనా నకిలీ మద్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14405కు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆ ప్రకటనలో ఈఎస్ తెలిపారు.

రెండో రోజూ పిల్లలను బడికి పంపని తల్లిదండ్రులు

సమస్య పరిష్కారానికి చల్లా రామచంద్రారెడ్డి చర్యలు

దారి సమస్యను పరిశీలిస్తున్న చల్లా రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దారి సమస్య పరిష్కారం కాకపోవడంతో రొంపిచెర్ల మండలంలోని బండకిందపల్లె ప్రాథమిక పాఠశాలకు తమ పిల్లలను రెండో రోజైన బుధవారం కూడా తల్లిదండ్రులు పంపలేదు. కొత్తగా నిర్మించిన మోడల్ ప్రాథమిక పాఠశాలకు తమ పిల్లలు వెళ్లాలంటే అనంతపురం-తిరుపతి హైవేలోని అండర్ పాస్ నుంచి దారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. ఇక్కడ దారివ్వక పోవడం వల్ల సుమారు రెండు కిలోమీటర్లు చుట్టుకుని పిల్లలు బడికి వెళ్లాల్సి వస్తుందని తల్లిదండ్రులు చెబుతున్నారు. మంగళవారం కూడా పిల్లలను బడికి పంపక పోవడంతో తహసీల్దార్ అమరనాథ్, ఎంఈవో శ్రీనివాసులు వారివద్దకొచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హైవే పనులు చేస్తున్న కంపెనీ మేనేజర్ విజయకుమార్‌తో మాట్లాడి, తాత్కాలిక దారి వసతి కల్పించాలని తహసీల్దార్ సూచించారు. అయితే ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో బుధవారం కూడా తమ పిల్లలను బడికి పంపలేదు. విషయం తెలియడంతో పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి వెంటనే బండకిందపల్లెకు వచ్చారు. కంపెనీవారితో చర్చించారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

అక్రమ పట్టాలిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

● రిటైర్డు సబ్ రిజిస్ట్రార్ శ్రీహరి డిమాండ్

చిత్తూరు సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): తన భూములపై అక్రమంగా పట్టాలు జారీ చేసిన వ్యవహారంలో అప్పటి అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని పెనుమూరుకు చెందిన రిటైర్డు సబ్ రిజిస్ట్రార్ శ్రీహరి డిమాండ్ చేశారు. బుధవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు తెలియకుండానే తన భూమిని 2022లో కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి కాజేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో అప్పటి పెనుమూరు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వోల పాత్ర ఉందన్నారు. గత ప్రభుత్వంలోని కొందరి ప్రభుత్వ పెద్దల సహకారంతో అధికార దుర్వినియోగానికి పాల్పడి తమ ఆస్తులను ఇతరుల పేర్లపై మార్చేలా నకిలీ పత్రాలను సృష్టించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై అప్పటి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని పీజీఆర్ఎస్‌లో కూడా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని చెప్పారు. అయితే తన సమస్యను పరిష్కరించకుండానే సమస్య పరిష్కారమైందంటూ మెసేజ్ వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమిపై వేరే వ్యక్తులకు అక్రమ పట్టాలిచ్చిన వారిపై చర్యలు తీసుకునేలా కలెక్టర్ చొరవ చూపాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మరెవ్వరూ ఇలాంటి అన్యాయానికి గురికాకుండా చూడాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

PASSPORT MISSING
My Passport Number: V5416532 Veeramallu Shivanaga Chandu S/o Kasi Jagannadham Veeramallu, D.No: 23-2-150/1A, TTD Plots, Lakshmi Nagar, MR Palli, Tirupati, Chittoor District, A.P. 517501. I have lost my Passport in My House Swifting. if any one know please inform Ph: 98661 77356..
AJT - 1397

WANTED
తిరుపతి రైల్వేస్టేషన్ ఎదురుగా ప్రముఖ లాడ్జి నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్స్, రూంబాయ్స్, క్లీనింగ్ లేడీస్ కావలెను. వయస్సు: 30 నుండి 45. సంప్ర: 98485 86831
AJT -1399

వెంటనే కావలెను
లేసర్ మెషిన్ ఆపరేటర్, ఎంబ్రాయిడరీ మెషిన్ ఆపరేటర్, ఇన్వెంటరీ మేనేజర్, డేటా ఎంట్రీ, అర్హత : 10th Pass ప్రత్యేకమైన నైపుణ్యాలు అవసరం లేదు. పూర్తిస్థాయి ఉద్యోగం. మరిన్ని వివరాలకు సంప్ర. Darshan Dresses, Cell : 9505751243 / 9440250863.
AJT - 239882

CHANGE OF NAME
I, KAIVARAM USHARANI (Old Name), W/o K MURALI, R/at D.No.28-102/13/5/7-2, Kothapeta, Reddemma Quarters Back Side, Punganur -517247, Chittoor Dist, AP. I have changed my name to K MANJULA (New Name).
AJT - 1398

PLOTS FOR SALE
అతి తక్కువ ధరల్లో 42 సులభ వాయిదా పద్ధతిలో, తుడా/ డిటిసిపి ఆమోదించబడిన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు సంప్ర: 91145 61456.
AJT - 1394

వధువు కావలెను
69 తిరుపతి బలిజ ద్వితీయ చురుకైన వ్యక్తికి తగిన సిరిగల అందమైన స్త్రీ వధువుగా కావలెను. ఇష్టమైన వాళ్ళు మాత్రమే సంప్రదించగలరు. డైరెక్ట్: 83338 67884
AJT - 239883

WANTED
Wanted teachers for Higher class All Subjects and Computers Teacher,Hostel CooK, for a Reputed School in S.N Puram, Tirupati, Attractive Salary, Cell: 92908 98331,70138 81383.
AJT - 1393

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237881

నేపాల్ రైలు యాత్ర
మహాలయ పక్షంలో నేపాల్ (ముక్తినాథ్) తేది. 06-09-25. 12 రో టి1కి 25,000/- (రైలు, భోజనం, రూం, A/c బస్సు). కె. వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-212094

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

చేసిన మంచిని ప్రజలకు చెప్పడానికే ఇంటింటికీ వెళుతున్నాం

● పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి

చల్లా రామచంద్రారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

కల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు చెప్పడానికే ఇంటింటికీ వెళుతున్నామని పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ తలారివారిపల్లెలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి పనులు చేస్తున్న ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందు చల్లాను టీడీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. మహిళలు కర్పూరహారతులతో స్వాగతం పలికారు. తల్లికి వందనం పథకం అమలుపై జేజేలు కొట్టారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ పథకం అమలుచేయడం అద్భుతంగా ఉందని చెప్పారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వ పాలన సంతృప్తికరంగా ఉందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ, నాయకులు కుమార్‌రెడ్డి, మురళీధర్‌నాయుడు, సుబ్బారెడ్డి, మునికృష్ణమనాయుడు, లోకేష్, ధనంజయనాయుడు, గోపినాయుడు, నరేంద్రచౌదరి, కరుణాకర్‌నాయుడు, నజీర్, నూర్‌బాషా, అనీల్‌కుమార్, ఖాదర్‌వల్లి, అబ్బాస్, రమేష్, మహేష్, శంకర్, దేవ, అన్వర్ బాషా, మోహన్‌నాయుడు, పూల రమేష్, నాగరాజనాయుడు, భాస్కర్, సురేష్, ఈఎం రత్నం, హరికృష్ణ, పార్థసారథి నాయుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు

హనుమంతరాయనిపేటలో ఉయ్యాల రమణ తదితరులు

రొంపిచెర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టరు, టీడీపీ మండల అధ్యక్షుడు ఉయ్యాల రమణ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని బుధవారం బండకిందపల్లె పంచాయతీ హనుమంతరాయనిపేటలో ప్రారంభించారు. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మదనమోహన్‌రెడ్డి, సర్పంచ్ అన్సర్‌బాష, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు నాగిశెట్టి నాగరాజ, నాయకులు చంద్రారెడ్డి, ప్రకాష్, వి.అమరనాథరెడ్డి, శ్రీరామిరెడ్డి, భారేషా, భాస్కరయ్య, వెంకట్రమరెడ్డి పాల్గొన్నారు.

గజమాలతో సత్కారం

బైరెడ్డిపల్లె, జూలై2 (ఆంధ్రజ్యోతి): వి.కోట పర్యటనకు వెళుతున్న ఎమ్మెల్యే అమర నాథ రెడ్డికి బైరెడ్డిపల్లెలో టీడీపీ నాయకులు బుధవారం స్వాగతం పలికి.. గజమాలతో సత్కరించారు. టీడీపీ మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యంశెట్టి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రికార్డుల్లేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తాం: ఎంవీఐ

సుప్రియ

పుంగనూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు పరిధిలో రికార్డుల్లేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తామని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) ఆర్.సుప్రియ హెచ్చరించారు. బుధవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రైవేటు పాఠశాల వ్యాన్లు, బస్సులు నడిపే డ్రైవర్లకు కనీసం ఐదేళ్ల అనుభవం ఉండాలన్నారు. వాహనానికి అన్ని ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. తనిఖీల్లో భాగంగా పట్టణంలోని ఓ స్కూల్ బస్సుకు పర్మిట్, ట్యాక్స్ లేకపోవడంతో సీజ్ చేశామన్నారు.

'ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

కార్మికులకు మద్దతు తెలిపిన పండ్ల వ్యాపారులు

పుంగనూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పుంగనూరు పండ్ల వ్యాపారులు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతు తెలిపారు. వ్యాపారులు అఫ్సర్, చందు, లియాఖత్, భక్షు, షబాజ్, సద్దాం, జబీర్, అన్వర్, కార్మికసంఘ నేతలు శ్రీరాములు జవహర్‌అలీ, కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

కేక్ కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు

గంగవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గంగవరం పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి జన్మదినం సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం భారీ కేక్ కట్‌చేశారు. పేదలకు అన్నదానం చేశారు. టీడీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, ప్రసాద్‌నాయుడు, రామ్మోహన్ నాయుడు, మురళి, ఆలకుప్పం రాజన్న, హరికృష్ణ, బాలాజి, సతీష్, రెడ్డెప్ప, ఎస్సీ సెల్ రవి, యుగంధర్, జయసింహ, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: వైసీపీ

గంగవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ శ్రేణులకు జిల్లా అధ్యక్షుడు కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గంగవరంలో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' పోస్టర్లను ఆవిష్కరించి, ప్రసంగించారు. పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, నాయకులు మొగసాల కృష్ణమూర్తి, హేమంత్‌కుమార్‌రెడ్డి, చెంగారెడ్డి, గణేష్‌యాదవ్, నరేష్, రహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పుంగనూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు అంబేడ్కర్ భవన్ వద్ద ఓ వ్యక్తి మృతదేహాన్ని బుధవారం స్థానికులు గుర్తించారు. ఏఎస్ఐ అశ్వర్థనారాయణ తెలిపిన వివరాల మేరకు.. మృతి చెందిన వ్యక్తి పట్టణంలో కొంతకాలంగా భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో మృతదేహాన్ని పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కుటుంబసభ్యుల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.

తిమ్మరాజుపల్లెలో చంద్రబాబుకు స్వాగతం పలకడానికి వేచి ఉన్న మహిళలు

శాంతిపురంలో నిర్వహించిన ప్రజావేదిక సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

మహిళకు ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ - కడాతో ఒప్పందం కుదుర్చుకున్న ఎనర్జీ కంపెనీ ప్రతినిధులతో చంద్రబాబు

చంద్రబాబు టాటూ వేసుకుని సీఎంకు చూపుతున్న అభిమాని

తిమ్మరాజుపల్లెవాసులతో చంద్రబాబు - సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులతో ముఖ్యమంత్రి

వైసీపీ నేతల విష ప్రచారాన్ని తిప్పికొట్టండి

చేసిన మేలు వివరిస్తూ ప్రజలతో మమేకంకండి - టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పిలుపు

పడిగలకుప్పం సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

వి.కోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేతలు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా వి.కోట మండలం కొంగాటం పంచాయతీ పడిగలకుప్పంలో జరిగిన బహిరంగ సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుతో కలసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ వారితో మమేకం కావాలని టీడీపీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఎంపీ మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో ప్రజలు వేధింపులు భరించలేక పోయారని చెప్పారు. అందుకే కూటమి సర్కారుకు అద్వితీయ గెలుపును అందించారన్నారు. ఎంపీడీవో ఈశ్వరన్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఆపై గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను స్థానికులకు అందజేశారు. అలాగే వ్యక్తిగత, గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ పథకం కోసం గతంలో తమ భూమిని ప్రభుత్వం తీసుకుని ఇప్పటివరకు పరిహారం ఇవ్వలేదని, కనీసం తన పొలానికి వెళ్లాలంటే దారివ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని పాపిరెడ్డి అనే వృద్ధ రైతు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎగువ వీధి, దిగువ కాలనీకి తాగునీటి సమస్య ఉందని మహిళలు తెలిపారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను అమర్ ఆదేశించారు. చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ మనోహర్, చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, కార్యదర్శి ఈశ్వర్, నేతలు రాంబాబు, ధీరజ్, శబరీష్, చౌడప్ప, చంద్రారెడ్డి, సోము, కుమార్, విశ్వనాథరెడ్డి, కేశవరెడ్డి, గోవిందరెడ్డి, హరినాథరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సీనియర్ డాక్టర్లకు సన్మానం

గంగవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పలమనేరు, గంగవరం పరిధిలో ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న సీనియర్ డాక్టర్లను ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో సన్మానించారు. బుధవారం గంగవరంలోని ఓ ప్రైవేట్ హాల్‌లో జరిగిన సమావేశంలో పలమనేరు నియోజకవర్గ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ.. సీనియర్ డాక్టర్ల సేవలు వెలకట్టలేమన్నారు. సన్మానం అందుకున్నవారిలో సీనియర్ డాక్టర్లు అయిన బలరాం, వరలక్ష్మి, లక్ష్మీనారాయణ శెట్టి, జనార్ధన్, సుబ్బారెడ్డి ఉన్నారు. పలమనేరు ఐఎంఏ పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పలువురి శుభాకాంక్షలు

అమర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పూతలపట్టు టీడీపీ నాయకులు- పూసల రవి తదితరులు

పలమనేరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పలమనేరులో ఎమ్మెల్యే ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన వేదపండితులు అమరనాథరెడ్డి, రేణుకారెడ్డి దంపతులను ఆశీర్వదించారు. టీడీపీ నాయకులు వసంతకుమార్, యువరాజులునాయుడు, శ్రీధర్‌వర్మ తదితరులు అమర్‌ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎస్.వి.రమణారెడ్డి, టీడీపీ నేతలు కుట్టి, నాగరాజు, పూసల రవి, సుబ్రహ్మణ్యంగౌడు, కృష్ణమూర్తి, బీఆర్సీకుమార్ ఉన్నారు.

666మంది కొత్త లబ్ధిదారులకు పింఛన్లు

రామకుప్పం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలంలో కొత్తగా 666మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరయ్యాని టీడీపీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి తెలిపారు. రామకుప్పంకు చెందిన లబ్ధిదారు రత్నమ్మ.. శాంతిపురం మండలం తుమ్మిశి సమీపంలో బుధవారం జరిగిన ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పింఛన్లకు సంబంధించిన మెగా చెక్కు అందుకున్నారని చెప్పారు.

అమర్‌ని కలిసిన టీడీపీ నాయకులు

అమర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఆంజినేయరెడ్డి తదితరులు

రామకుప్పం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వి.కోట మండలం కొంగాటంలో రామకుప్పం మండల టీడీపీ నేతలు ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని బుధవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో మాజీ ఎంపీపీ ఆంజినేయరెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పట్రనారాయణ, నేతలు రామ్మూర్తి, మహ్మద్‌రఫీ, జయశంకర్, రామలింగారెడ్డి, నాగభూషణం, విజయ్‌కుమార్‌రెడ్డి, మనోహర్, వెంకటాచలం, అవినాష్‌రెడ్డి, భువన్‌రెడ్డి, కృష్ణానాయక్ తదితరులున్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

సోమల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శశిధర్, సీఎంవో మధుసూదన్ అన్నారు. బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయం, ఇరికిపెంట, నంజంపేట పాఠశాలలను వారు సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలపై సమీక్షించారు. హెచ్ఎం శోభారాణి, సీఆర్పీలు సోమశేఖర్, సురేంద్ర, టీచర్లు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయండి

● టీడీపీ నాయకులకు చల్లా సూచన

సోమల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): టీడీపీలో పదవులు పొందినవారు ప్రజలకు సేవ చేయాలని పుంగనూరు పార్టీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి సూచించారు. బుధవారం రొంపిచెర్లలోని ఆయన నివాసంలో సోమల మండలం టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సోమల సింగల్‌విండో అధ్యక్షుడిగా పి.వి.శివశంకర్, డైరెక్టర్లుగా అష్రఫ్ అలీ, సతీశ్ పేర్లు ఖరారు కావడంతో వారిని చల్లా అభినందించారు. సోమల టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులునాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఉమాపతి నాయుడు, మహేంద్రబాబు, రెడ్డి పార్థసారథి, సుబ్బు యాదవ్, పి.శ్రీనివాసులు, పాల శ్రీనివాసులు, హరిప్రసాద్, రమేశ్‌నాయుడు, మోహన్ నాయుడు, వైవీ సుబ్బయ్యశెట్టి, వెంకటరత్నం పాల్గొన్నారు.

క్రమశిక్షణ కల్గిన కార్యకర్తలకు గుర్తింపు

పుంగనూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): టీడీపీలో క్రమశిక్షణ కల్గిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని చల్లా రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం తనను కలిసిన పుంగనూరు మండలం నేతిగుట్లపల్లెకు చెందిన కోలాట వెంకటరమణను ఆయన అభినందించారు. వెంకటరమణ పార్టీకి చేసిన సేవలను గుర్తించి సింగిల్‌విండో డైరెక్టర్‌గా నియమించినట్లు చెప్పారు.

ఘనంగా అమరనాథరెడ్డి జన్మదిన వేడుకలు

వి.కోటలో భారీ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

వి.కోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి జన్మదిన వేడుకలు వి.కోటలో టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం వి.కోటకు చేరుకున్న ఆయనకు మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్ నేతృత్వంలో ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ కూడలిలో 65కిలోల భారీ కేక్‌ను ఎమ్మెల్యేతో కట్ చేయించారు. గజమాలను భారీ క్రేన్ సాయంతో వేసి.. సన్మానించారు. పేదలకు అన్నదానం చేశారు. నాయకులు ఈశ్వర్, రాంబాబు, ధీరజ్, శబరీష్, మురుగేష్, లక్ష్మణ్, సురేంద్ర, విశ్వనాథ్, సతీష్, నాగరాజు, హరి, జనార్థన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంశెట్టి, భక్తా, గుణ, కోదండరెడ్డి, రాము, నారాయణస్వామి, వెంకట్రామప్ప, ముకుంద, భాస్కర్, అమరేంద్ర, దాము, చిట్టిబాబు, చందు, నాసీర్, రుహుల్లా, షేక్ ఉమ్మర్, గౌస్‌సీర్, ఇక్బాల్, రాంబాబు, రఘు పాల్గొన్నారు.

అమర్‌కు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

బెంగళూరు నుంచి రోడ్డు మార్గాన కుప్పం పర్యటనకు వెళుతున్న చంద్రబాబు మార్గమధ్యంలో బుధవారం మధ్యాహ్నం వి.కోటలో తనకు జైకొడుతున్న జనాన్ని చూసి, ఆగారు. వారి వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా తనను కలిసిన ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

గంగవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న వారికి రక్తం దానం చేయడం ప్రాణదానంతో సమానమని పలమనేరు నియోజకవర్గ ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ అన్నారు. బుధవారం ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. పత్తికొండ వైద్యాధికారి మల్లికార్జున్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ, ఎంవీఆర్ రెడ్డి, కిషోర్, శ్రీపురం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

పెద్దపంజాణి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పుట్టిన రోజు వేడుకలను టీడీపీ నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కొళత్తూరు పంచాయతీ టీడీపీ నాయకులు అంజనీకుమార్, సుబ్బయ్య, మునిలింగప్ప, హేమంత్‌కుమార్, రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో జీవదాత వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు.

విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలి

పుంగనూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందని పుంగనూరు శుభారాం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సూచించారు. సామాజిక ప్రభావానికి యువత అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం కాలేజీ ఆవరణంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. అధ్యాపకులు అనీల్‌కుమార్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

పుంగనూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

సమావేశంలో ప్రసంగిస్తున్న అయూబ్‌ఖాన్

పుంగనూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) ఇంటర్మీడియట్ ప్రభుత్వ కాలేజీలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుంగనూరు ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చైర్మన్ పి.అయూబ్‌ఖాన్ తెలిపారు. బుధవారం బసవరాజ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రతిభ చూపిన విద్యార్థులు నగేష్, బ్రహ్మతేజ, చైత్రలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బాలుర, బాలికల కాలేజీల ప్రిన్సిపాళ్లు దయానందరాజు, గంగాధర్‌నాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

లఘుదేవి అలంకారంలో వైష్ణవిదేవి

చౌడేపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వారాహిదేవి నవరాత్రులు సందర్భంగా పుదిపట్లలోని వైష్ణవిదేవి అమ్మవారు ఏడో రోజైన బుధవారం లఘుదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు వినోద్‌కుమార్‌రెడ్డి, శ్రావణిలు తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తులకు సరిపడా అన్నం వడ్డించండి

అన్నదాన కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈవో పెంచలకిషోర్

ఐరాల(కాణిపాకం), జూలై 2(ఆంధ్రజ్యోతి): వరసిద్ధుడి ఆలయానికి విచ్చేసే అన్న ప్రసాద కేంద్రానికి వచ్చే భక్తులకు సరిపడా అన్నం వడ్డించాలని ఈవో పెంచలకిషోర్ సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన ఆలయ అన్నదాన కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ అన్నదాన కేంద్రానికి విచ్చేసే భక్తులతో మర్యాదగా నడుచుకోవాలన్నారు.అన్నదాన కేంద్రాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి భక్తుడిని గోవింద అని సంబోధించాలన్నారు. అనంతరం ఆయన అన్నదాన కేంద్రంలో ప్రతి భక్తుడిని భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈఈ వెంకటనారాయణ, ఏఈవో ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానసుధలో 67 మంది ఉద్యోగాలకు ఎంపిక

ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న కళాశాల చైర్మన్ శ్రీధర్

చిత్తూరు సెంట్రల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక విజ్ఞానసుధ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 67మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ శ్రీధర్ తెలిపారు. జాబ్‌మేళాలో 105 మంది పాల్గొనగా, 67 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. స్టార్‌టెక్‌లో 18 మంది, క్యాడ్‌మ్యాక్స్‌లో 22 మంది, ఫాక్స్‌కాన్‌కు 27 మంది ఎంపికైనట్లు తెలిపారు. వీరికి వార్షిక వేతనం కింద రూ.2.80 లక్షలు ఆయా కంపెనీలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉద్యోగం పొందిన వారికి నియామక పత్రాలు అందజేసి అభినందించారు.

విదేశీ పర్యటనలో థామస్

వెదురుకుప్పం, జూలై 2(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనకు తొలి అడుగు - ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం బుధవారం మొదలైంది. అయితే గంగాధరనెల్లూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ పారిస్ పర్యటనలో ఉన్న కారణంగా ఈ కార్యక్రమానికి హాజరుకాలేక పోయారు. పార్టీ శ్రేణులు ఆ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

IN THE COURT OF THE DISTRICT JUDGE, CHITTOOR
Transfer O.P. No. 273 of 2024
O.S.No. 77 of 2024
On the file of 1st Addl. Civil Judge (Junior Division), Chittoor
Between:
G.Ramamoorthy & another ... Petitioner
And:
Smt R.Kasi Ammal & 5 others ...Respondents
NOTICE THE RESPONDENTS 1 TO 3
To
1. Smt R.Kasi Ammal W/o Late L.Ramamoorthy
2. L.R.Srinivas S/o Late L.Ramamoorthy
3. L.R.Eswari @ Ammulu D/o Late L.Ramamoorthy
No.1 to 3 are residents of D.No.20-230/1,(now D.No.24-227),Forth Railway Gate, Santhyanarayanapuram, C.G.Palli Post, Chittoor - 517001.
Take notice that the above Transfer O.P. No.273 of 2024 filed for transfer of the suit O.S.No.77 of 2024 is stands posted to 18-07-2025 at 10-30 a.m. for your notice and appearance before the above Court. Therefore at your liberty to appear either in person or through an Advocate before the above Court on 18-07-2025 at 10-30 A.M. and raise objections if any, failing which the matter will be decided according to law.
Sd/-G.VASANTHA KUMAR
Advocate for Petitioners
Cell : 9440842465
Place: Chittoor Date:01-07-2025

IN THE COURT OF THE DISTRICT JUDGE, CHITTOOR
Transfer O.P. No. 272 of 2024
O.S.No. 229 of 2024
On the file of Prl. Civil Judge (Junior Division), Chittoor
Between:
G.Ramamoorthy & another ... Petitioners
And:
Smt R.Kasi Ammal & 5 others ...Respondents
NOTICE THE RESPONDENTS 1 TO 3
To
1. Smt R.Kasi Ammal W/o Late L.Ramamoorthy
2. L.R.Srinivas S/o Late L.Ramamoorthy
3. L.R.Eswari @ Ammulu D/o Late L.Ramamoorthy
No.1 to 3 are residents of D.No.20-230/1,(now D.No.24-227), Forth Railway Gate, Santhyanarayanapuram, C.G.Palli Post,Chittoor - 517001.
Take notice that the above Transfer O.P. No.272 of 2024 filed for transfer of the suit O.S.No.229 of 2024 is stands posted to 18-07-2025 at 10-30 a.m. for your notice and appearance before the above Court. Therefore at your liberty to appear either in person or through an Advocate before the above Court on 18-07-2025 at 10-30 A.M. and raise objections if any, failing which the matter will be decided according to law.
Sd/-G.VASANTHA KUMAR
Advocate for Petitioners
Cell : 9440842465
Place: Chittoor Date:01-07-2025

అది ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదికలా లేదు

● కుమార్తె మరణంపై టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ ఆరోపణ

చిత్తూరు సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): టీడీపీ మహిళా కార్యదర్శి దుర్గా మృతిపై ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక అపోలో యాజమాన్యం మేనేజ్ చేసినట్లుగా ఉందని చిత్తూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ షణ్ముగం ఆరోపించారు. బుధవారం ఆయన చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ తన కుమార్తె దుర్గా మృతికి ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కమిటీ నివేదికలో నిరూపించలేకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. ఈ నివేదికపై హైకోర్టులో గతనెల 30న రిట్ పిటిషన్‌ను దాఖలు చేశానని చెప్పారు. తన అభ్యర్థనపై జస్టిస్ కిరణ్మయి విచారణ జరిపి 15 రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేశారని చెప్పారు. తన కుమార్తె మరణానికి కారకులైన వారిపై న్యాయ పోరాటం చేస్తానని, అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళతానని చెప్పారు.

కార్మికులకు అన్నదానం

చిత్తూరు కల్చరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గత తొమ్మిది రోజులుగా తమ కోర్కెల సాధనకై ఆందోళన చేస్తున్న నగరపాలక ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఇంజనీరింగ్ కార్మికులు బుధవారంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా కార్మికులకు మద్దతుగా చిత్తూరు వైసీపీ ఇన్‌చార్జి విజయానందరెడ్డి అనుచరులు అన్బూ, కేపీ శ్రీధర్, జయకుమార్‌లు కార్మికులకు అన్నదానం చేశారు.

పబ్లిక్ నోటీస్

ఇందు మూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని లేట్ **శ్రీ టి.మునస్వామి శెట్టి** S/o లేట్ **శ్రీరామయ్య శెట్టి గారు** సదరు ఆస్తి అప్పటి యజమాని అయిన శ్రీ సి.పి. జగదీశన్ మరియు సి.జె. మురళి వద్ద నుండి 12.10.1967న కొనుగోలు చేసి విక్రయ పత్రము పొంది ఉన్నారు. సదరు విక్రయమ పత్రము డాక్యుమెంటు నెం. 6636/1967గా ఉన్నది. ప్రస్తుతం సదరు ఆస్తి నా కక్షిదారులు అనగా **లేట్ శ్రీ టి.మునస్వామి శెట్టి గారి** వారసులు, చిత్తూరు,దేవరాయరెడ్డి వీధి, డోర్ నెం. 16–225,16–225/1లో నివాసముండు కుమారులు **1)) టి.ఎం.గౌరి శంకర్, 2) టి.ఎం. చంద్రశేఖర్, 3) టి.ఎం.రామకృష్ణ** మరియు కుమార్తెలు **4) శ్రీమతి బి.విజయలక్ష్మీ, 5) శ్రీమతి ఆర్. రాజేశ్వరి, 6)శ్రీమతి పి.వాణిశ్రీ 7) శ్రీమతి టి. భువనేశ్వరి**ల కు చెంది వారి స్వాధీనానుభవంలో ఉన్నది. ఇదివరలో నా కక్షిదారు తండ్రిగారు లేట్ శ్రీ టి.మునస్వామి శెట్టిగారు ఈ క్రింది ఆస్తి పత్రములను దేవి ఫైనాన్సియర్స్ వారికి తాకట్టు పెట్టి రుణము పొంది ఉన్నారు. కాగా దేవి ఫైనాన్షియర్ వారు బాకీ వసూలు నిమిత్తం చిత్తూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు నందు **O.S.No.120/1976** దావా వేసి ఉన్నారు. లేట్ శ్రీ టి.మునస్వామి శెట్టిగారు జీవించి ఉన్న కాలములోనే సదరు బకాయిని దేవీ ఫైనాన్షియర్స్ వారికి పూర్తి చెల్లించి ఉన్నారు. కాగా సదరు దేవి ఫైనాన్షియర్ వారు సదరు ఒరిజినల్ మూల పత్రములను కోర్టు నుండి లేట్ టి. మునస్వామి శెట్టి గారికి తీసి ఇవ్వడంలో జాప్యం కారణంగా కోర్టు వారు గెజిట్ పబ్లికేషన్ ద్వారా పాత రికార్డులను **Destroy** చేసి ఉన్నారు. అందులో భాగంగా ఈ ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ మూల పత్రము డాక్యుమెంటు నెం. 6636/1967 ను కూడా **Destroy** చేసి నట్టు కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. కాగా నా కక్షిదారుల తల్లి గారైన శ్రీమతి సరస్వతి 19/07/1990 లో మరియు వారి తండ్రిగారైన శ్రీమునస్వామి శెట్టి 22/01/2017 లో గతించి ఉన్నారు. కావున క్రింద పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఎవరికైనా హక్కులు గాని, ఆక్షేపణలు గాని ఉన్న ఎడల నాకు గాని లేక పై తెలిపిన నా కక్షిదారులకు గాని ఈ రోజు నుండి 15 రోజుల లోపు తెలియజేయవలసినది కోరడమైనది.

షెడ్యూలు: చిత్తూరు జిల్లా,- చిత్తూరు ఉప జిల్లా - చిత్తూరు జిల్లా పరిషత్ - చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ - ప్రస్తుత డి.నెం. 16–225,16–225/1 మూడు అంతస్తుల రెసిడెన్షియల్ బిల్డింగు.
కొలతలు : తూర్పు నుండి పడమ 103 1/2, ఉత్తర నుండి దక్షిణం 37 1/2 మొత్తం విస్తీర్ణం 3881 1/4 చదరపు అడుగులు
ఇందుకు హద్దులు : ఉత్తరం : ఇదివరలో వకీలు గుమస్తా రామస్వామి మొదలియార్ కు చెంది ప్రస్తుతం డి.నెం. 16–226 గా గల ఇల్లు, దక్షిణం : ఇదివరలో రాసియా బేగంకు చెంది ప్రస్తుతం సకల వెంకటేష్ గుప్తా కు చెందిన డి.నెం. 16–224గా గల ఇల్లు, తూర్పు : దేవరాయరెడ్డి వీధి, పడమర : స్కావెంజర్ లేన్.

సి.సుధాకర్ గుప్త, అడ్వకేట్, చిత్తూరు

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం

● ఎమ్మెల్యేలు జగన్మోహన్, మురళీమోహన్, భానుప్రకాష్ ● మొదటిరోజు అట్టహాసంగా ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం

చిత్తూరులో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌ను ఆప్యాయంగా హత్తుకుని మాట్లాడుతున్న వృద్ధురాలు

వడ్రాంపల్లెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్ - పన్నూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

ఐరాల, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలను తప్పక పరిష్కరిస్తామని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. సుపరిపాలనకు తొలి అడుగు - ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా ఐరాల మండలంలోని వడ్రాంపల్లె, దామరగుంట, మిట్టఇండ్లు, లింగారెడ్డిఇండ్లులో ఎమ్మెల్యే పర్యటించారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం దామరగుంటలోని ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు, నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ వడ్లపాటి గిరిధర్‌బాబు, మాజీ జడ్పీటీసీ లత, నాయకులు మణి నాయుడు, ఎంఎన్.చౌదరి, దేవాజీ, బత్తల సురేంద్ర నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● తవణంపల్లె (ఆంధ్రజ్యోతి): మండలంలోని తెల్లగుండ్లపల్లెలో ఎమ్మెల్యే మురళీమోహన్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గాలి దిలీప్, మాజీ జడ్పీటీసీలు వెంకటేష్ చౌదరి, లత, బంగారుపాళ్యం మార్కెట్‌కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు, నాయకులు హరిబాబునాయుడు, మోహన్ నాయుడు, సునీల్, ధనంజయ నాయుడు, అమరేంద్ర నాయుడు, చిట్టెమ్మ పాల్గొన్నారు.

● బంగారుపాళ్యం(ఆంధ్రజ్యోతి): మండలంలోని సంక్రాంతిపల్లె పంచాయతీ నూనెగుండ్లపల్లెలో ఎమ్మెల్యే మురళీమోహన్ ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రజలకు కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఎన్పీ ధరణీప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు ఎన్పీ జయప్రకాష్, నియోజకవర్గ పరిశీలకులు బొమ్మన శ్రీధర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్థన్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు లోకేష్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి మోహన్‌నాయుడు, సర్పంచ్ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● పూతలపట్టు (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమ్మగుట్టపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీమోహన్ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ టీడీపీ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు దొరబాబు చౌదరి, నాయకులు గంగారపు హరి, ప్రతాపనేని చంద్రమౌళి, ఎల్బీఐ లోకేష్‌రెడ్డి, కార్తికేయ చౌదరి, సోమశేఖర్ నాయుడు, హిమకర్, దివాకర్, గణపతి నాయుడు, సీకే చిట్టి, మంజునాథ్, ఏకాంబరం, నేతాజి, శేషాద్రి నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● యాదమరి(ఆంధ్రజ్యోతి): యాదమరి మండలండీకేచెరువులో ఎమ్మెల్యే మురళీమోహన్ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. మహిళలు బస్సు సౌకర్యం, అంగన్వాడీ భవనం ఏర్పాటుచేయాలని, వృద్ధాప్య పింఛన్లు, ఇంటిపట్టాల కొరకు వినతులు అందజేశారు. తహసీల్దార్ పార్థసారథి, ఎంపీడీవో వేణు, ఎస్‌ఐ ఈశ్వర్, మండల అధ్యక్షుడు మురార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబీ, నాయకులు హేమగిరి, నిత్యానందం, వల్లేరు అమరనాథ నాయుడు, చిత్రానాయుడు, మాధవనాయుడు, సతీష్‌నాయుడు, సర్పంచ్ భజలింగం, వేణునాయుడు, విజయేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

యోగ క్షేమాలు అడుగుతూ..

చిత్తూరు సిటీ (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనకు తొలి అడుగు - ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం మొదటిరోజు అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ బుధవారం నగరంలోని దొడ్డిపల్లిలోని కన్నికలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎం.అగ్రహారం, మురకంబట్టు, టి.చవటపల్లి, దొడ్డిపల్లి, కట్టమంచి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నారని చెప్పారు. ఎం.అగ్రహారం, చవటపల్లిలో నీటి సమస్య ఉందని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, బోరు వేస్తామని హామీ ఇచ్చారు. ప్రాథమిక పాఠశాల, వార్డు సచివాలయాలను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పార్టీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్, నియోజకవర్గ పరిశీలకులు సునీల్‌కుమార్, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, నేతలు కాజూరు బాలాజి, త్యాగరాజు, డివిజన్ ఇన్చార్జ్‌లు, కార్పొరేటర్లు, అనుబంధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటాం

● ఎమ్మెల్యే భాను సమక్షంలో కన్నీటి పర్యంతమైన మహిళలు

విజయపురం(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటామని బుధవారం పన్నూరులో ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సమక్షంలో మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. మా కుటుంబంలో తల్లికి వందనం పథకంలో నలుగురి పిల్లలకు మొత్తం రూ.52 వేలు అందుకున్నామని దేవి అనే మహిళ కన్నీటి పర్యంతమయ్యారు. నా ఇద్దరి పిల్లలకు తల్లికి వందనం రూ.26 వేలు అందుకున్నానని, నా భర్త గత నెల మృతి చెందితే ఈ నెల వింతంతువు పింఛను అందుకున్నానని సత్య ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షలు చెక్కును, వ్యవసాయ మందులు పిచికారి చేసే డ్రోన్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అమాసరాజశేఖర్‌రెడ్డి, పరిశీలకులు చెరకూరి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి చుక్కా ధనుంజయయాదవ్, చిత్తూరు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, నాయకులు గోవిందయ్య, రఘునాథరెడ్డి, మహేంద్ర, శరత్, బాబు, దొరైరాజ్, ముకుందరెడ్డి, గోవర్ధన్, సాయి, గుణశేఖర్‌రెడ్డి, పరంధామనాయుడు, మురళీ, సెల్వం, రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిపై నుంచి పడి పశ్చిమబెంగాల్ వాసి మృతి

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ఆశీష్‌మండే

బంగారుపాళ్యం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ బ్రిడ్జిపై నుంచి పడి గాయాలపాలై చికిత్స పొందుతూ పశ్చిమబెంగాల్‌కు చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మొగిలివారిపల్లె సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... పశ్చిమబెంగాల్ రాష్ట్రం సతీష్‌నగర్‌కు చెందిన దయాల్‌మండే కుమారుడు ఆశీష్‌మండే(31) కూలి పనుల నిమిత్తం చెన్నై-బెంగళూరు హైవే పనుల్లో మొగిలివారిపల్లె సమీపంలో మంగళవారం బ్రిడ్జి సెంట్రింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తున పైనుంచి కిందపడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన ఆశీష్‌మండేని బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్య నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం ఆశీష్‌మండే మృతిచెందినట్లు ఏఎస్సై మల్లప్ప తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

బంగారుపాళ్యం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మంగళపల్లె పంచాయతీలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు బుధవారం తహశీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్, ఏడి కొండయ్య, ఏఈ హేమచంద్రుడు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళపల్లె, జిల్లేడుపల్లె, తంబుగానిపల్లె పంచాయతీల్లో లోవోల్టేజీ సమస్యలను పరిష్కరించడానికి 33/11 సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి భూరికార్డులను త్వరలో విద్యుత్ శాఖ అధికారులకు అందజేస్తామని తెలిపారు. టీడీపీ నాయకులు మోహన్ నాయుడు, హరి, రమేష్ పాల్గొన్నారు.

డెంగ్యూపై అవగాహన ర్యాలీ

వెదురుకుప్పం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మండలం కత్తెరపల్లెలో బుధవారం డెంగ్యుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్ యార్లపల్లి హేమశ్రీ మాట్లాడుతూ దోమలు కుట్టడం వల్ల విషజ్వరాలు, డెంగ్యూ వంటివి రాకుండా ఉండాలంటే దోమ కాటుకు గురికాకుండా ఉండాలన్నారు. విద్యార్థులతో కలసి ఆరోగ్య సిబ్బంది కత్తెరపల్లెలో మానవహారం ఏర్పాటు చేశారు. సీహెచ్‌వో రాజేశ్వరి, పీహెచ్‌ఎన్ గౌరీ, సూపర్‌వైజర్ త్యాగు పాల్గొన్నారు. ● దోమలు కుట్టకుండా దోమతెరలను విధిగా వాడాలని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ అసిస్టెంట్ పట్టుబాల కృష్ణారెడ్డి అన్నారు. పచ్చికాపల్లం ఆరోగ్య ఉప కేంద్రం వద్ద అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో కార్యాలయం ప్రారంభం

విజయపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాధవరం పంచాయతీ పన్నూరు సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌కో కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి 7 గంటలు విద్యుత్ ఇవ్వాలని, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఈఈ నరేష్‌బాబు, డీఈఈ వెంకటముని, సీఐ భాస్కర్, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో రాజేంద్ర, ట్రాన్స్‌కో ఏఈఈ సదాశివం, పశువైద్యాధికారి వరప్రసాద్, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన కార్యకర్తకు టీడీపీ సాయం

వెదురుకుప్పం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త సురేష్(35)కు ఆర్థికసాయమందించామని తెలుగు యువత జీడీనెల్లూరు నియోజకవర్గ అధ్యక్షుడు గురుసాల కిషన్‌చంద్ బుధవారం తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో సురేష్ గాయపడటంతో సమాచారం అందుకుని అతడి స్వగృహంలో ఆర్థికసాయం అందించామని చెప్పారు. టీడీపీ నాయకులు సువ్వాల మునిరాజారెడ్డి, మురళీరెడ్డి ఉన్నారు.

ఘనంగా గుండాలమ్మ జలప్రవేశం

చిత్తూరు కల్చరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని అశోక్‌పురం వెలసిన గుండాలమ్మ జాతర మహోత్సవాలు బుధవారంతో వైభవంగా ముగిశాయి. సాయంత్రం విశేష అలంకారంతో, మేళతాళాలతో, ఓంశక్తి భక్తుల విన్యాసాలతో అమ్మవారి జలప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు మరుగేషన్, రవి నాయుడు, సామాజిక కార్యకర్త పార్థసారథి నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా అమర్ జన్మదిన వేడుకలు

అమరనాథరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పూతలపట్టు టీడీపీ నాయకులు

పలమనేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితులు అమరనాథరెడ్డి, రేణుకారెడ్డి దంపతులను ఆశీర్వదించారు. టీడీపీ నాయకులు వసంతకుమార్, యువరాజులునాయుడు, శ్రీధర్‌వర్మ తదితరులు అమర్‌ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్‌చేశారు. పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి, టీడీపీ నాయకులు కుట్టి, నాగరాజు, పూసలరవి, సుబ్రహ్మణ్యంగౌడు, కృష్ణమూర్తి, బీఆర్సీకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఏడాదిపాలనపై వివరించండి: టీడీపీ

నేతలతో కలిసి కరపత్రాలను ప్రదర్శిస్తున్న ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు

గంగాధరనెల్లూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని ప్రజలతో టీడీపీ నేతలు, కార్యకర్తలు మమేకమై కూటమి ప్రభుత్వం ద్వారా ఏడాది పాలనలో ఒనగూరిన ప్రయోజనాలపై వివరించాలని పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు పిలుపునిచ్చారు. సుపరిపాలనకు తొలి అడుగు-ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా బుధవారం గంగాధరనెల్లూరు అల్లియెల్లమ్మ గుడిలో పలువురు నేతలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మోతరంగనపల్లెలో కూటమి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులకు చెందిన కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు శ్రీధర్‌యాదవ్, స్వామిదాస్, దేవసుందరం, జ్యోతిరెడ్డి, రాంబాబురెడ్డి, పుష్పరాజ్, మురళీశ్వరరెడ్డి, అశోక్‌నాయుడు, శివప్రసాద్, జీవరత్నం, క్రిష్ణయ్య, రాజేష్, గంగయ్య, శేఖర్, ఆనందన్, గోపి తదితరులు పాల్గొన్నారు.


పెనుమూరులో కరత్రాలు పంచుతున్న టీడీపీ నేతలు

● పెనుమూరు (ఆంధ్రజ్యోతి): పెనుమూరులో టీడీపీ నాయకులు ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకుని యాప్‌లో నమోదు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, నాయకులు ఈశ్వర్‌ప్రసాద్, శ్రీనివాసచౌదరి, చిరంజీవిరెడ్డి, గురప్పనాయుడు, ప్రసాద్‌రెడ్డి, యాగమనాయుడు, పూలశేఖర్, శివయ్యనాయుడు, మునేంద్ర, చిన్నబ్బనాయుడు, రాజగోపాల్ నాయుడు, గంగాధం తదితరులు పాల్గొన్నారు.

పెరుమాళ్లపల్లెలో టీడీపీ శ్రేణులు

● వెదురుకుప్పం (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను టీడీపీ నేతలు వివరించారు. క్లస్టర్ ఇన్‌చార్జి పి.మోహన్‌మురళి, తెలుగు యువత జీడీనెల్లూరు నియోజకవర్గ అధ్యక్షుడు గురుసాల కిషన్‌చంద్, నాయకులు మునిచంద్రారెడ్డి, నరసింహయాదవ్, చెంగల్రాయరెడ్డి, భాస్కర్‌నాయుడు, రామకృష్ణారెడ్డి, బుజ్జిబాబు, మనోహర్‌నాయుడు, చిరంజీవినాయుడు, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

● పాలసముద్రం(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు పేరిట టీడీపీ నాయకులు మండలంలోని బలిజకండ్రిగ, ఆముదాల గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఒక్క సంవత్సరంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రాజేంద్రన్, ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, నాయకులు వాసునాయుడు, అరుళ్‌నాథన్, జె.విజయ్‌కుమార్, రవినాయుడు, తంగరాజ్, శ్రీనురాజు, వాసుయాదవ్, బాబుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

వెదురుకుప్పం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మండలం డీఎంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం సహా ఉపాధ్యాయులను బుధవారం పాఠశాల యాజమాన్య కమిటీ ఘనంగా సన్మానించి సత్కరించారు. బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం కేశవులు, ఉపాధ్యాయులు హరిత, సుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటరమణయ్య, ఢిల్లీబాబు, చిన్నయ్యశెట్టి, తిరుమలరాజుకు శాలువ కప్పి సత్కరించారు. ఆ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు, వైస్ చైర్మన్ సంధ్య, హెచ్‌ఎం నాదముని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా తిరుపతిలో రుయాస్పత్రి ముందు టీడీపీ నేత యువరాజుల నాయుడి ఆధ్వర్యంలో అన్నదానం

హామీల అమలులో టీడీపీ విఫలం: వైసీపీ

సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర రెడ్డి

శ్రీరంగరాజపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోసపూరితమైన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీపై నియోజకవర్గ వైసీపీ నాయకులతో బుధవారం 49.కొత్తపల్లెమిట్టలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న చేసిన మంచిని, చంద్రబాబు కూటమి ప్రభుత్వం చేస్తున్న దగాను ప్రజల్లోకి తీసుకెళ్లి ఇంటింటికీ చెప్పడమే వైసీపీ లక్ష్యమన్నారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఇన్‌చార్జి కృపాలక్ష్మి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు గురవారెడ్డి, మాజీ సర్పంచ్ విజయబాబు, శ్యామ్‌రాజ్, ఆరు మండలాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు చేసుకోండి

యాదమరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రైతులు తమ పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ ఏడీఏ ఉమా పిలుపునిచ్చారు. బుధవారం పట్రపల్లి రైతు సేవాకేంద్రం పరిధిలో రైతులు ఖరీఫ్ సీజన్‌లో భాగంగా పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. వరి విత్తనాలు నాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పీఎం కిసాన్ నమోదు, రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ చేయించాలన్నారు. వర్షాకాలం ముందే విత్తే పద్ధతులపై అవగాహన కల్పించి, స్థానిక రైతు రత్నమ్మ పొలంలో ఆకుల మడత పురుగు, రసం పీల్చే పురుగుల ప్రభావంతో నష్టపోయిన వేరుశనగ పంటపొలాన్ని సందర్శించి సంరక్షణ చర్యలను రైతుకు సూచించారు. ఏవో దీపా, సహాయకులు మోహన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధర అమలుకాకపోతే ఎలా?

● మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

గంగాధరనెల్లూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): తోతాపురి మామిడి కాయల కొనుగోలులో ప్రభుత్వం నిర్ణయించిన ధర అమలుకాకపోతే ఎలాగని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గంగాధరనెల్లూరు పంచాయతీ 100 గొల్లపల్లె జైన్‌ఫ్యాక్టరీ వద్ద వేచిఉన్న రైతులతో బుధవారం నేతలతో కలిసి మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తోతాపురి మామిడికి గిట్టుబాటు ధరలేక రైతులు నిండా మునిగిపోయారని ఆరోపించారు. నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి కృపాలక్ష్మి, మండల వైసీపీ కన్వీనర్ వెంకటరెడ్డి, నేతలు మునిరాజారెడ్డి, గుణారెడ్డి, కలిజవేడు సుబ్రమణ్యంరెడ్డి, ఏకాంబరం, సురేంద్రరెడ్డి, అయ్యప్పరెడ్డి, కిశోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన సమస్యల పరిష్కారం

చిత్తూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డేలో సమస్యలపై సమర్పించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిచనున్నట్లు ఆపరేషన్ డివిజన్ ఈఈ మునిచంద్ర అన్నారు. బుధవారం స్థానిక గాంధీ రోడ్డులోని చిత్తూరు ఆపరేషన్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రీవెన్స్‌లో 3 అర్జీలు రాగా, అన్నిటిని పరిష్కరించినట్లు ఆయన తెలిపారు.

తొలి రోజు.. తొలి అడుగు..

» 'సుపరిపాలన'పై ఎమ్మెల్యేల ఇంటింటి ప్రచారం » టీడీపీ శ్రేణులతో కలిసి ప్రజలతో మమేకం

జిల్లాలో తొలిరోజు 'సుపరిపాలనలో తొలిఅడుగు' ఘనంగా పడింది. ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలను పంచారు. వైసీపీ హయాంలో అరాచకాలు, అక్రమాలతో నష్టపోయిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏవిధంగా బాగు చేస్తోందో వివరించారు. పించన్లు, అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం తదితర సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్న తీరును, పెంచిన సొమ్ములను సవివరంగా ప్రస్తావించారు. ఈ పర్యటనల్లో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. రాజమహేంద్రవరం సిటీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ నియోజకవర్గం కడియంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తరపున టీడీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్ తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని బిక్కవోలు మండలం తొస్సిపూడిలో ప్రారంభించారు. కొవ్వూరు మండలం అరికిరేవులలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, నల్లజర్ల మండలం పోతవరంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. నిడదవోలులో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

రాజమహేంద్రవరం ఒకటో డివిజన్‌లో తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ యాప్‌లో అభిప్రాయాలు నమోదు చేస్తున్న సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

బిక్కవోలు మండలం తొస్సిపూడిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. కడియంలో కరపత్రాలు ప్రచారంలో టీడీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్

పెరవలి మండలం కానూరు- నడిపల్లికోట రహదారిని నడిచి వెళ్లి పరిశీలిస్తున్న మంత్రి దుర్గేష్

రహదారి దుస్థితిని పరిశీలించిన మంత్రి దుర్గేష్

పెరవలి, జూలై2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కందుల దుర్గేష్ బుధవారం పెరవలి మండలం కానూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కానూరు-నడిపల్లికోట రహదారి అధ్వాన్నంగా ఉందన్న వార్తకు స్పందించారు. స్థానిక నాయకులతో కలిసి కాలినడకన బురదలో నడుచుకుంటూ వెళ్లి ఆ రోడ్డును పరిశీలించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గతంలోనే ఈ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు అయినప్పటికీ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల ఇంకా పనులు ప్రారంభించలేదని, వాతావరణాన్ని బట్టి వెంటనే పనులు ప్రారంభించి పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈలోగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాత్కాలిక చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నిడదవోలు-నరసాపురం రహదారిలో ఆసుపత్రి సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులు ఆయన పరిశీలించారు. కల్వర్టు నిర్మాణంలో చాలా నాణ్యతగా పనులు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను, అధికారులను ఆదేశించారు.

'సుఖీభవ'కు సంసిద్ధం!

» ఉమ్మడి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం అమలుకు కసరత్తు పూర్తి
» ఎట్టకేలకు సిద్ధమైన అర్హుల జాబితా
» 3.97,938 లక్షల మంది రైతుల ఈకేవైసీలు ఖరారు
» ఈనెల మొదటివారంలోనే కేంద్రం ఇచ్చే డబ్బులతో కలిపి అన్నదాతల ఖాతాల్లో జమ
» పథకం వర్తించని రైతులు దరఖాస్తు చేసుకునేందుకు నిన్నటి నుంచి అవకాశం
» తద్వారా అర్హుల జాబితాకు అదనంగా మరో 4 వేల మంది జతవుతారని అంచనా
» పథకం అమలుకు ఉమ్మడి జిల్లాకు రూ.636 కోట్ల వరకు నిధులు అవసరం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం అమలుకు సర్వం సిద్ధమవుతోంది. ఎట్టకేలకు అనేక వడపోతల అనంతరం వ్యవసాయశాఖ అధికారులు అర్హులైన అన్నదాతల జాబితా సిద్ధంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన రైతుల జాబితాలను గ్రామ స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన రైతుల ఈకేవైసీలు పూర్తిచేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఐటీ చెల్లింపులు చేస్తున్నవారు, భూస్వాముల పేర్లపై పూర్తిగా వడపోత ద్వారా తుది జాబితా ఖరారు చేశారు. అందులోభాగంగా ఉమ్మడి జిల్లాలో 3.97,938 లక్షల మంది రైతులు పథకం పరిధిలోకి వస్తున్నట్టు గుర్తించారు. వీరందరి ఈకేవైసీలు పూర్తిచేసి సుఖీభవ పథకం డబ్బులు జమ చేయడానికి వీలుగా జాబితా తయారు చేశారు. పథకం అమలుకు ఉమ్మడి జిల్లాకు రూ.636 కోట్ల వరకు అవసరం కానుంది. ఈనెల తొలి వారంలోనే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒకేసారి రైతుల ఖాతాల్లో డబ్బుల జమచేయనుంది.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీడీపీ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని మేనిఫెస్టోలో ప్రకటించింది. అందులో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం ధగాతో మోస పోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో గతనెల్లో ప్రభుత్వం జిల్లాల వారీగా రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులకు పంపింది. జాబితా ప్రకారం రైతుల్లో అర్హులు ఎందరు? అనర్హులు ఎందరో తేల్చాలని ఆదేశించింది. దీంతో దాదాపు మూడు వారాలు జిల్లాల వారీగా అధికారులు గ్రామస్థాయిలో రైతుల వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారు, భూస్వాములు, ఆదాయపు పన్ను పరిధిలో ఉన్న వారి వివరాలను స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా పరిశీలించారు. వీటిని పరిశీలించి అర్హులైన రైతులను గుర్తించారు. ఆతర్వాత వీరి ఈకేవైసీ కూడా పూర్తిచేశారు. ఇలా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పథకానికి 3,97,938 మంది రైతులు అర్హులుగా లెక్క తేల్చారు. వీరందరి ఈకేవైసీలు అన్నీ పక్కాగా నిర్ధారించి డబ్బులు జమ చేయడానికి వీలుగా జాబితా ఖరారు చేశారు. ఇందులో కాకినాడ 1.49,764 మంది రైతులు పథకానికి అర్హత సాధించారు. అయితే ఇదివరకు ప్రభుత్వం పంపిన జాబితాను క్షుణ్ణంగా పరిశీలించగా 21వేల మంది అనర్హులుగా తేలారు. వీటిని మినహాయించి మిగిలిన రైతుల వివరాలను పరిశీలించి అర్హులుగా ఖరారు చేశారు. కోనసీమ జిల్లాలో 1,34,797 మంది రైతులు అర్హులుగా నిర్ధారణ అయ్యారు. అత్యధికంగా లబ్ధిదారులు ఐ.పోలవరం మండలంలో 6,140 మంది ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 1,13,377మంది అర్హులుగా తేలారు. 1,962మంది వివిధ కారణాలతో అనర్హులుగా అధికారులు గుర్తించారు. అయితే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 98 శాతానికి పైగా రైతుల వివరాలు ఈకేవైసీ పూర్తి అయింది. మరోపక్క పథకానికి ఇంకా కొందరు అనర్హులుగా ఉన్న నేపథ్యంలో వీరి నుంచి అర్జీలు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మ్యుటేషన్లు ఇంకా పూర్తికాని రైతులు, ఈనాం భూములు, ఆధార్ సీడింగ్ జరగని రైతులు వేగంగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. వీరి కోసం మంగళవారం నుంచి ప్రభుత్వం ఆన్‌లైన్‌లో అర్హుల పేర్లను పంపేలా వ్యవసాయ శాఖకు లాగిన్‌లో అవకాశం కల్పించింది. దీంతో స్థానిక రైతు సేవా కేంద్రాల్లో అర్జీలు స్వీకరించి పరిశీలన అనంతరం అర్హుల జాబితాలోకి చేర్చనున్నారు. అయితే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం ఖరారైన జాబితాకు అదనంగా నాలుగు వేల మంది వరకు జతయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కాగా ఉమ్మడి జిల్లాలో పథకం అమలుకు కేంద్రం ఇచ్చే డబ్బులు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ.636 కోట్ల వరకు నిధులు వెచ్చించాల్సి ఉంది.

గతంలో మాదిరి కాకుండా..

వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా పేరుతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచింది. కేవలం కేంద్ర వాటాతో కలిపి రూ.13,500 ఇచ్చి చేతులు దులిపేసుకుంది. పైగా అప్పట్లో రైతు భరోసా పేరుతో ఇచ్చిన డబ్బులు కూడా వాయిదాలపై వాయిదా వేస్తూ సకాలంలో డబ్బులు ఇవ్వకుండా అన్నదాతలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. కొందరికే డబ్బులు ఇచ్చి మిగిలిన వారికి నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయకుండా ఉసురుపోసుకుంది. నిధుల భారంతో అర్హులైన రైతులను పథకం నుంచి తప్పించేసి తూతూమంత్రంగా పథకాన్ని అమలు చేసింది. దీంతో అన్నదాతలు వైసీపీ ప్రభుత్వం తీరుపై అప్పట్లో ఎక్కడికక్కడ నిలదీసిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రైతులకు అండగా ఉండడానికి చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించారు. అర్హులైన ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 6,300 కోట్లు కేటాయించారు. అటు పథకం కూడా అర్హులైన రైతులు ఎంతమంది ఉంటే అంతమందికీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ సాకుతో కోతలు వేయకుండా అర్హులందరినీ పథకంలోకి చేర్చాలని వ్యవసాయశాఖను ఆదేశించింది. అయితే పథకం అమలు ఎప్పుడెప్పుడా అని రైతులు ఎదురుచూస్తోన్న తరుణంలో మంగళవారం కొవ్వూరులో పర్యటించిన సీఎం చంద్రబాబు రైతులకు తీపికబురు అందించారు. కేంద్రం త్వరలో ఇచ్చే డబ్బులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. దీంతో రైతుల్లో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది.

అటు సిట్టింగ్.. ఇటు ఇన్‌కం

పర్మిట్ రూం (ఫైల్)

» త్వరలో పర్మిట్ రూములు
» ఉమ్మడి జిల్లాలో 452 షాపులు
» 200 రకాల బ్రాండ్లు అందుబాటులో..
» ఆదాయం అంతంత మాత్రమే
» పర్మిట్ రూంలు లేకపోవడమే కారణం
» ప్రతిపాదనల స్థాయిలో కసరత్తు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం వచ్చి కొత్త మద్యం పాలసీ తెచ్చినా.. నాణ్యమైన సరుకు డిపోల నిండా ఉన్నా మద్యం అమ్మకాల్లో ఆదాయం మాత్రం మగతగానే ఉంది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది. దీంతో ఆదాయం ఆశాజనకంగా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్‌రూంలు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడనట్టు వదిలేస్తున్నా.. ఆదాయంలో మెరుగుపడడం లేదు. దీంతో త్వరలో పర్మిట్‌రూంలు ఇవ్వడానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. జగన్ హయాంలో ఎన్నికలు ఉంటాయని తెలిసినా.. రెండేళ్లకు బార్‌లకు లైసెన్సు ఫీజును కట్టించుకున్నారు. వీళ్లకు సెప్టెంబరు దాకా గడువుంది. దీంతో కూటమి ప్రభుత్వం ఏడాది ఆదాయం కోల్పోయింది.

బీర్లు 40 శాతం పెరిగినా..

వైసీపీ ప్రభుత్వంలో బ్రాండెడ్ మందు కావాలంటే గొంతెండిపోయేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్యం పాలసీని ఆసాంతం మార్చేసింది. దీంతో జగన్ జమానాలో పారిపోయిన అంతర్జాతీయ కంపెనీలు మళ్లీ అడుగు పెట్టాయి. లోకల్ తయారీకి స్వస్తి చెప్పి ఆయా కంపెనీల ఒరిజినల్ డిస్టిలరీల్లో తయారైన మద్యాన్ని అందుబాటులో ఉంచుతున్నారు. దరిమిలా నాణ్యమైన మద్యం అన్ని షాపుల్లోనూ దొరుకుతోంది. పైగా అధిక ధరలకూ కళ్లెం పడింది. మద్యం వ్యాపారులకు ప్రభుత్వం కమిషనూ పెంచింది. కానీ ఖజానాకు జమ అవుతున్న సొమ్ములో మాత్రం పెరుగుదల కనిపించడం లేదు. ఉదాహరణకు జిల్లాలోని రాజమహేంద్రవరం డిపోకు సంబంధించి వైసీపీ ప్రభుత్వంలోనూ, కూటమి సర్కారులోనూ అంతే ఆదాయం వస్తోంది. వేసవిలో సాధారణంగా బీర్ల అమ్మకాలు ఏరులై పారతాయి. కానీ ఈసారి ఓ 40 శాతం మేర బీర్ల అమ్మకాల్లో పెరుగుదల కనిపించినా.. ఆ మేరకు మిగతా బ్రాండ్ల మద్యం అమ్మకాల్లో తరుగుదల నమోదు కావడంతో రాబడి లెక్కల్లో మార్పు లేకుండా పోయింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి నడుస్తోంది. ఇప్పుడు పర్మిట్‌రూమ్‌లిస్తే ఆదాయం పెరగొచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

పర్మిట్ రూంలు ఇస్తే..

బార్‌లలో అదనపు ధరలు వసూలు చేస్తుండడం, పరిశుభ్రత పట్టించుకోకపోవడం వంటి కారణాలతో మద్యం షాపుల వద్ద తాగేసి వెళ్లడానికి మందుబాబులు మొగ్గు చూపుతున్నారు. అయితే పర్మిట్‌రూంలు లేకపోవడంతో సిట్టింగ్‌కి ఇబ్బందిపడుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో బార్‌లకు లైసెన్సు ఫీజును రెండేళ్లకు జమ చేసుకొంది. వాళ్లకు ఈ సెప్టెంబరు వరకూ సమయం ఉంది. దీంతో కూటమి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చినా రాబడిలో పెద్దగా ఫలితం కనిపించడం లేదు. దీంతో ఈ సెప్టెంబరు నుంచి పర్మిట్ రూంలు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్తగా బార్ పాలసీ కూడా రానుంది. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త బార్ పాలసీలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నారు. అంటే ఆ మండలానికి కేటాయించిన షాపులు మండల పరిధిలో ఎక్కడైనా పెట్టుకోవచ్చు. మండల కేంద్రాల్లో జన సంచారం ఎక్కువగా ఉంటుందని అక్కడే షాపులు పెట్టారు. దీంతో కాస్త పెద్ద గ్రామాల్లో సైతం మద్యం దుకాణం అందుబాటులోకి రాలేదు. ఇది కూడా రాబడిపై ప్రతికూల ప్రభావం చూపింది. ఇప్పుడు పర్మిట్‌రూంలు ఇవ్వడంతోపాటు మినీ మద్యం షాపులను ఏర్పాటుచేసే యోచన ఉంది.

● సరుకు ఫుల్..

వైసీపీ హయాంలో జగన్ పిచ్చి మందు అందుబాటులో ఉండేది. చీప్‌లిక్కరుకు కూడా రూ. 150 లాగేయడం జరిగేది. పైగా ఏరోజు ఏ చిత్రమైన పేరుతో అందుబాటులో ఉంటుందో తెలియని పరిస్థితి ఉండేది. డిపోల్లో కూడా నాసిరకం మద్యం మాత్రమే ఉండేది. అది కూడా రేషన్ విధానంలో షాపులకు ఇచ్చేవారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం పాలసీపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయించారు. జగన్ జమానాలో రాష్ట్రం నుంచి పరుగు పెట్టిన ఎంసీ, సియాగ్రమ్స్ వంటి అంతర్జాతీయ కంపెనీలను రప్పించారు. ఇప్పుడు టిన్ బీర్లతోసహా దాదాపు 200 రకాల బ్రాండ్ల సరుకు వస్తోంది. ఏపీఎస్‌బీసీఎల్ డిపోల నిండా మద్యం ఉంది. కానీ విక్రయాల రాబడి మాత్రం వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్నట్టే ఇప్పుడూ నమోదవుతూ ఉంది. వైసీపీ ప్రభుత్వంలో నాసిరకం మద్యం రోజుకు ఉమ్మడి తూర్పులో రూ. 10 కోట్ల మేర అమ్మకాలు ఉంటే.. ఇప్పుడు నాణ్యమైన సరుకు.. 200 రకాల బ్రాండ్లు అందుబాటులో ఉన్నా అంతే విక్రయాలు ఉండడం గమనార్హం. దీంతో మద్యం అమ్మకాల ద్వారా ఆదాయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది.

● ఉమ్మడి జిల్లాలో 452 దుకాణాలు

తూర్పుగోదావరిలో 135, 20 బార్లు.. కాకినాడ జిల్లాలో 171, 13 బార్లు.. కోనసీమ జిల్లాలో 146 మద్యం దుకాణాలు 10 బార్లు ఉన్నాయి. మొత్తంగా 452 మద్యం షాపులు 43 బార్లు ఉన్నాయి. ప్రభుత్వం బార్లకు మినహా అన్ని షాపులకూ పర్మిట్‌రూంలు ఇవ్వాలని యోచిస్తోంది. 2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ. 5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. ఉమ్మడి తూర్పులో కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు.. మిగతావి మునిసిపాలిటీలు, పంచాయతీలున్నాయి. పర్మిట్‌రూంల ద్వారా ఏడాదికి ప్రభుత్వానికి రూ.30 కోట్ల వరకూ జమకానుంది.

సీఎం చంద్రబాబుకు అజ్జరం ఇత్తడి జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

సీఎం చంద్రబాబుకు అజ్జరం ఇత్తడి జ్ఞాపిక

తయారీ పరిశ్రమ గురించి వివరించిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి

కొవ్వూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మంగళవారం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అజ్జరం ఇత్తడి జ్ఞాపికను కలెక్టర్ పి.ప్రశాంతి అందజేశారు. తాళ్లపూడి మండలం మలకపల్లి విచ్చేసిన చంద్రబాబుకు అజ్జరం కళాకారులు తయారుచేసిన ఈ ఇత్తడి డిన్నర్ సెట్, జ్ఞాపికను అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గ పరిధిలోని పెరవలి మండలం అజ్జరం గ్రామంలో ఇత్తడి వస్తువుల తయారీపై 300 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని సీఎంకు వివరించారు. అజ్జరం గ్రామంలో ఇత్తడి వస్తువుల తయారీ పరిశ్రమకు అంతర్జాతీయ మార్కెట్‌లో అవకాశాలు, శిక్షణ, ప్రోత్సాహకాల గురించి ముఖ్యమంత్రి దృష్టికి కలెక్టర్ తీసుకువెళ్లారు. చేతివృత్తుల వారసత్వానికి ఆ గ్రామం ప్రతిరూపం అన్నారు. రెండు శతాబ్దాల నుంచి వీరు ఈ చేతివృత్తుల సంప్రదాయం కలిగి ఉన్నారన్నారు. ఇత్తడి, కాంస్యంతో మతపరమైన ఆచారాల్లో ఉపయోగించే పవిత్ర పాత్రలను శ్రద్ధతో తయారుచేస్తారన్నారు. కళాకారుల పనితనానికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందన్నారు. రాష్ట్రప్రభుత్వం చేతివృత్తుల వారసత్వాన్ని గుర్తించి, ప్రోత్సహించడంపై ముఖ్యమంత్రికి అజ్జరం కళాకారుల తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.

ఆంధ్రా పపర్‌మిల్లు వద్ద లారీ నుంచి రసాయనం లీకేజీని అరికడుతున్న ఫైర్ సిబ్బంది

రాజమహేంద్రవరంలో కలకలం

» లోడు లారీ నుంచి హైడ్రోజన్ ఫెరాక్సైడ్ లీక్
» పొగచిమ్మడంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం
» రెండు గంటల్లో అదుపులోకి తెచ్చిన అగ్నిమాపకశాఖ
» తృటిలో తప్పిన ప్రమాదం

- వార్త మెయిన్ 3లో

రాజమహేంద్రవరంలోని ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లు సమీపంలో పాత ఊటలంక రోడ్డులో హైడ్రోజన్ పెరాక్సైడ్ లోడుతో ఉన్న లారీ నుంచి లీకేజీ రావడంతో ఆ ప్రాంతమంతా పొగ కమ్మేసింది. రాజమహేంద్రవరం నుంచి రెండు అగ్నిమాపక వాహనాలు, కొవ్వూరు నుంచి ఒక వాహనాన్ని తీసుకువచ్చి మొత్తం మూడు వాహనాలతో అత్యధిక వాటర్ ప్రెజర్‌చేసి ఈ రసాయనాలను నిర్వీర్యం చేశారు. ఈ లారీలో 26 టన్నుల హైడ్రోజన్ పెరాక్సైడ్ ఉంది.

ప్లాస్టిక్ భూతాన్ని.. తరిమికొడదాం

రాజమహేంద్రవరంలోని గోదావరి తీరంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు(ఫైల్ ఫొటో)

భూకాలుష్యానికి ప్రధాన కారణంగా నిలుస్తోన్న ప్లాస్టిక్ సంచులు మానవాళికి పెను సవాల్ విసురుతున్నాయి. మూగజీవాల ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. వీటి మితిమీరిన వాడకంతో పర్యావరణం ప్రశ్నార్థకంగా మారింది. ఇదే కొనసాగితే రానున్న భవిష్యత్ తరాలు అనారోగ్య సమాజంలో జీవించాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గోనె(జూట్) సంచుల వాడకం ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. ఇందులో ప్రభుత్వాల పాత్ర కన్నా ప్రజల భాగస్వామ్యం ముఖ్యం. ఇంటినుంచి బయలుదేరే ముందే గోనె సంచి పట్టుకోవడం.. రానున్న ఆరోగ్యకర సమాజానికి నాంది. నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినం సందర్భంగా బాధ్యత కలిగిన పౌరుడిగా ప్రతిజ్ఞకు పూనుదాం.

- పర్యావరణ పరిరక్షణకు నడుం బిగిద్దాం
- ప్రత్యామ్నాయంగా జూట్ లేదా గోనె సంచులు వాడదాం
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా భారీగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం
- సముద్ర తీరం, గోదావరి ఒడ్డు, దేవాలయాలు ప్లాస్టిక్ మయం
- వాడకం తగ్గించాలంటున్న పర్యావరణవేత్తలు
- నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినం

ఆంధ్రజ్యోతి, కార్పొరేషన్(కాకినాడ):

ఉమ్మడి జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లతోపాటు ఇతర మున్సిపాల్టీల్లోను ప్లాస్టిక్ వాడకంపై నిషేధం ఉంది. కానీ, క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదు. సమాజంలో ప్లాస్టిక్ వాడకం సర్వసాధారణమైంది. దీనివల్ల కలిగే అనర్థాలు కళ్ల ముందు కనిపిస్తున్నా పట్టించుకోని బాధ్యతారాహిత్యం అందరిలోను కనిపిస్తోంది. ఇంటికి వెళ్లేటప్పుడు వస్తువులను సగటు వ్యక్తి ప్లాస్టిక్ సంచుల్లోనే తీసుకెళ్తున్నారు. ఇవి పర్యావరణానికి పెను ముప్పని తెలిసినా తప్పని పరిస్థితి. భూమిలో వందేళ్లయినా ప్లాస్టిక్ కవరు అలాగే ఉండిపోతోంది. అంటే దీనివల్ల ఏర్పడే నేల కాలుష్యం ఎంత ప్రమాదకరమో అర్థమవుతోంది. మనం తీసుకునే అనేక రకాల ఆహార పదార్థాల ద్వారా ప్రమాదకర రసాయనాలు కడుపులోకి వెళ్లి అనర్థాలకు దారి తీస్తున్నాయి. మనిషి నిత్య జీవితంలో ప్లాస్టిక్ సంచుల వాడకం ఓ భాగమైంది. వీటివల్ల ఎన్ని అనర్థాలున్నాయో నిపుణులు, విశ్లేషకులు, పలు అధ్యయన సంస్థలు ఎప్పటికప్పుడు వెల్లడిస్తున్నా ప్రజల్లో అవగాహన పెరగకపోగా కనీస చైతన్యం రాకపోవడం భవిష్యత్ తరాలకు ఆందోళనకర సంకేతాలు చూపుతున్నాయి. ఇదే తీరు కొనసాగితే రానున్న అతికొద్ది సంవత్సరాల్లో నేల, నీరు, నింగి కాలుష్యంగా మారి అనారోగ్య సమాజంలో జీవించాల్సి దుస్థితి ఏర్పడుతుంది.

జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం

ప్రతి మనిషికి రోజుకు 0.12 కిలోగ్రాములు వ్యర్థం వస్తుందని నిపుణుల అంచనా. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జనాభా 55లక్షలు మందికిగాను ఏడాదికి ప్లాస్టిక్ వ్యర్థం 2.3 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈస్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అయితే మనుగడ ప్రమాదకరంగా మారేలా ఉందని నిపుణులు భయపడుతున్నారు. కాకినాడ బీచ్, రాజమహేంద్రవరం గోదావరి తీరం, ఏజెన్సీ ప్రాంతం ప్లాస్టిక్ భూతానికి నిలువెత్తు నిదర్శనాలు.. ప్లాస్టిక్ వినియోగంపై పర్యాటకులకు సైతం సరైన అవగాహన లేక పర్యాటక ప్రాంతాల్లో వాటిని ఇష్టనుసారం పాడేయడంతో అందమైన ప్రదేశాలు కాస్తా.. కాలుష్య కాసారాలుగా మారుతున్నాయి. నగరాల్లో డ్రైనేజీలు సైతం ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా మురుగు ముందుకు పారక.. పూడికలు ఏర్పడి ప్రజారోగ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

మనం ఏం చేయాలంటే..

- ప్లాస్టిక్ సంచులకు బదులుగా జూట్, క్లాత్, పేపర్ బ్యాగ్స్ వాడాలి.
- ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా తాము తీసుకునే సంచులను మళ్లీ వాడతానని ప్రతిజ్ఞ చేయాలి.
- స్థానిక సంస్థలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి కార్యక్రమాలు నిర్వహించి సామూహిక చైతన్యం కల్పించాలి.

ప్రతి వ్యక్తి చైతన్యం పెంచుకోవాలి

ప్లాస్టిక్ సంచులను వాడితే కలిగే అనర్థాలపై ప్రతి వ్యక్తి చైతన్యం పెంచుకోవాలి.అప్పుడే వాటి నిషేధం పూర్తిగా జరుగుతుంది. ఇప్పటినుంచే ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా వాడకపోతే భవిష్యత్తు తరాలకు పెను ముప్పుతప్పదు. మన పిల్లలకు ఆరోగ్యకర పర్యావరణం అందించాలంటే మార్పు ఈరోజు మొదలవ్వాలి.

-భావన, కమిషనర్, కాకినాడ కార్పొరేషన్

ఇంటినుంచే సంచి తీసుకెళ్లాలి

ప్రతి వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు గోనె, గుడ్డ సంచిని తీసుకెళ్లడం నేర్చుకోవాలి. దీనివల్ల ప్లాస్టిక్ వినియోగం తగ్గించవచ్చు. ప్లాస్టిక్ కవర్లు రోడ్లపై వేయడంవల్ల మూగజీవాలు వాటిని తిని జీర్ణవ్యవస్థ పనిచేయక మరణిస్తున్నాయి.

-డాక్టర్ డి.పృథ్వీచరణ్, హెల్త్ ఆఫీసర్, మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ

అవగాహన కల్పిస్తున్నాం..

మా స్వచ్ఛంద సంస్థ తరఫున ప్లాస్టిక్ భూతాన్ని అంత మొందించడానికి కృషిచేస్తున్నాం. పాఠశాలలు, కళాశాలలు, వివిధ ఆఫీసుల్లో, మార్కెట్లలో సదస్సులు నిర్వహిస్తూ అవగాహన కల్పించి ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్నాం.

-చెక్కా సుశీ, మైత్రేయి ఉమెన్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు

తయారీ సంస్థలకు ప్రోత్సహకాలేవి?

నార సంచులను పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ(ఫైల్)

ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గోనె, గుడ్డ సంచులతో అనేక పరిశ్రమలు ఏర్పడుతున్నాయి. వాటికి సరైన ప్రోత్సాహకాలు లేకపోవడంతో అవి అంతంతమాత్రంగానే పనిచేస్తున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాలో అనేక మంది జూట్ బ్యాగులను తయారుచేస్తున్నారు. ఆశించిన స్థాయిలో ఆదరణ కరువై బహిరంగ మార్కెట్‌లోకి రాలేకపోతున్నారు. తయారైన సంచులను రైతు బజార్లు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర వాణిజ్య సముదాయాల్లో అవకాశాలు కల్పిస్తే అందుబాటులో ఉంటాయి.

ఆర్టీసీ రైతుబజారులో ఏటీబీ మిషన్ నిరుపయోగం

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు 2024, జనవరిలో ఆర్టీసీ రైతు బజారులో ఏటీబీ(ఎనీ టైం బ్యాగ్) యంత్రాన్ని ఏర్పాటు చేశారు. యంత్రంలో పదిరూపాయిలు నోట్ పెడితే ఒక గుడ్డ సంచి బయటకు వస్తుంది. రైతు బజారుకి వచ్చే వినియోగదారులు ప్లాస్టిక్ బదులు గుడ్డ సంచులు వాడాలన్న ఆలోచన మంచిదే కాని అధికారులు మాత్రం మమ అనిపించి చేతులు దులుపుకున్నారు. దీంతో ఆ యంత్రం ఏర్పాటు చేసేందుకు సరైన స్థలం లేకపోవడంతో రైతు బజారు ఆఫీసు గదిలో ఉంచారు. దీంతో మార్కెట్‌కి వచ్చే వినియోగదారులకు ఈ యంత్రం కనిపించే పరిస్థితులు లేవు. అటు పొల్యూషన్ బోర్డు కానీ, ఇటు రైతు బజారు ఎస్టేట్ ఆఫీసర్లు కానీ పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది.

కాకినాడ రైతుబజారులో నిరుపయోగంగా జ్యూట్ బ్యాగ్స్ యంత్రం

కింద పడి ఉన్న ఎస్వీఆర్ విగ్రహం.. ముసుగులో..

మరిచారా..!

ధవళేశ్వరంలో కిందపడిన విగ్రహం

నేడు జయంతి

విశ్వనట చక్రవర్తి దివంగత ఎస్వీ రంగారావు గురించి తెలియని వారుండరు. ఆయన 107వ జయంతి నేడు. గతంలో ఎస్వీ రంగారావు విగ్రహాన్ని ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ వద్ద నెలకొల్పారు. దీన్ని స్వయంగా ప్రస్తుత మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. కొంతకాలానికి ఈ విగ్రహం ఒరిగిపోయి కింద పడిపోయింది. దాన్ని స్తంభానికి కట్టి వదిలేశారు. ప్రస్తుతం ముసుగు కప్పి ఉంచారు. కళలకు సాంస్కృతిక రాజధానిగా నిలిచిన రాజమహేంద్రవరంలో భాగమైన ఎస్వీఆర్ స్వగ్రామం ధవళేశ్వరంలో ఇలా వదిలేయడం చర్చనీయాంశమైంది. పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న దుర్గేష్ అయినా ఈ విగ్రహానికి పూర్వవైభవం తెచ్చేలా చూడాలని కళాభిమానులు, ఎస్వీఆర్ అభిమానులు కోరుతున్నారు. **- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం**

ఉప్పాడ తీరానికి కొట్టుకొచ్చిన కొబ్బరికాయలు

అలలపై గుట్టలు గుట్టలుగా...

కాకినాడ జిల్లా ఉప్పాడ తీరానికి కొట్టుకొచ్చిన కొబ్బరికాయలు

కొత్తపల్లి, జూలై2 (ఆంధ్రజ్యోతి): తుపాన్లు, అల్పపీడనాలు ఏర్పడినప్పుడు సముద్రంలో వివిధ రకాల వస్తువులు కొట్టుకురావడం సర్వసాధారణం. సముద్రం అల్లకల్లోలంగా మారి అలలు ఎగసిపడే సమయాల్లో ఒడ్డుకు బంగారు రజను కొట్టుకురావడం పరిపాటి. అయితే కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంలో ఇందుకు విభిన్నమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సముద్రంలో అలల ఉధృతి కొనసాగుతోంది. సముద్ర అలలపై కొబ్బరికాయలు తేలియాడటాన్ని చూసిన ప్రయాణికులు తొలుత ఏదైనా సినిమా షూటింగేమో అని ఊహించారు. కానీ గుట్టలుగుట్టలుగా కొట్టుకురావడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. బీచ్ రోడ్డులో శిథిలమైన వంతెన కింద నుంచి కొబ్బరికాయలు రావడాన్ని గుర్తించారు. కొందరైతే ఆ కొబ్బరికాయలను ఉప్పాడ బీచ్ రోడ్డులో రాళ్లకేసి కొట్టి మరీ పరిశీలించడంతోపాటు ఆసక్తిగా గమనించారు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కృష్ణయ్యతో చర్చిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బలభద్రపురంలో క్యాన్సర్ వ్యాప్తిపై

సమగ్ర విచారణ జరిపిస్తాం

ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కృష్ణయ్య

అనపర్తి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో క్యాన్సర్ వ్యాప్తిపై ఎన్ఈఈఆర్ఐ సహకారంతో సమగ్ర విచారణ జరిపించి చర్యలు చేపడతామని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిక్కవోలు మండలం బలభద్రపురం, రంగంపేట మండలం నల్లమిల్లి గ్రామాల్లో కేపీఆర్ ఫెర్టిలైజర్స్, బలభద్రపురంలోని గ్రాసిమ్ ఇండస్ట్రీ, పలు పౌల్ట్రీలు, రైస్‌మిల్లుల ద్వారా వస్తున్న కాలుష్య వివరాలను చైర్మన్‌కు వివరించారు. ఏపీ పేపర్ మిల్ ద్వారా గోదావరిలోకి వదిలే వ్యర్థాలు, తుల్యభాగ నదిలో కలుస్తున్న వ్యర్థాలపైనా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాలుష్యం వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమలపై చర్యలు చేపడతామన్నారు. బలభద్రపురంలో క్యాన్సర్ వ్యాప్తికి పరిశ్రమల ప్రమేయంపై వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలన చేస్తున్నామని, త్వరలో నివేదికలు రూపొందిస్తామని చెప్పారు.

జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో వినతిపత్రం నకలు చూపిస్తున్న జడ్పీ కాంట్రాక్టర్లు

రూ.6 కోట్ల బకాయిలు చెల్లించి ఆదుకోవాలి

- జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు జిల్లా పరిషత్ కాంట్రాక్టర్ల వినతి

కాకినాడ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కోనసీమ ప్రాంతంలో జిల్లా పరిషత్ గ్రాంట్లతో రూ.6కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసినా తమకు మూడు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందిపడుతున్నామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డివిజన్ జడ్పీ కాంట్రాక్టర్లు వాపోయారు. బుధవారం వారు ఈ మేరకు కాకినాడ జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సంతకాలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. అమలాపురం డివిజన్ జడ్పీ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్లాడి వెంకటరమణ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇస్తే ఆర్థిక ప్రోత్సాహం

- యజమానికి, ఉద్యోగికీ లబ్ధి
- కొలువుల కల్పనే ధ్యేయంగా కొత్త పథకం
- పీఎఫ్ రీజనల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

రాజమహేంద్రవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొలువుల కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పథకాన్ని అమలు చేస్తోందని పీఎఫ్ రీజనల్ కమిషనర్-2 కె.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఈ పథకానికి సంబంధించి పలు వివరాలు వెల్లడించారు. 'ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఈఎల్ఐ)ం' పేరుతో అమలు చేసే ఈ కొత్త పథకానికి సంబంధించి ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో అమోదం లభించిందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అటు యజమానులకు, ఇటు ఉద్యోగులకు కూడా ఆర్థికంగా మేలు చేకూరుతుందని చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య కొత్తగా ఉద్యోగులను నియమించుకుంటే యజమానులకు నెలకు రూ.3వేలు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. ఇలా రెండేళ్లు ఇస్తారని, తయారీ రంగానికైతే నాలుగేళ్లపాటు ఈ ప్రోత్సాహం ఇస్తారన్నారు. ఉద్యోగులకు ఆరు నెలలకు రూ.7,500, ఏడాది గడిచాక రూ.7,500 డీబీటీ విధానంలో నేరుగా వారి బ్యాంకు ఖాతాకే జమ అవుతుందన్నారు. అయితే తప్పనిసరిగా ఈపీఎఫ్‌లో ఎన్‌రోల్‌మెంట్ చేయించుకోవాలని చెప్పారు. ఆయా ఉద్యోగులు అంతకు ముందు వేరొకచోట ఉద్యోగిగా పనిచేసి ఉండకూడదన్నారు. టర్నోవర్‌తో సంబంధం లేకుండా ఆయా కంపెనీలకు ఈ ఆర్థిక చేయూత అందుతుందని తెలిపారు. ఉద్యోగికి జీతంగా నెలకు రూ.10వేల వరకు ఇస్తే రూ.వెయ్యి, రూ.10వేల నుంచి రూ.20వేల వరకు ఇస్తే రూ.2వేలు, ఆపైబడి రూ.లక్ష వరకు జీతం ఇస్తే రూ.3వేలు ఆయా యాజమాన్యాలకు జమ అవుతుందని వివరించారు. తమ పరిధిలోకి వచ్చే ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, యానాంలోని ఔత్సాహికులు, వ్యాపారులు, యాజమాన్యాలు ఉద్యోగ కల్పనకు చొరవ చూపడం ద్వారా లబ్ధి పొందాలని కోరారు. కొత్త వ్యాపారం/సంస్థ ఏర్పాటు చేసినా ఉద్యోగాలు కల్పిస్తే ఈ పథకం వర్తిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు పీఎఫ్ కార్యాలయాల్లో సంప్రదించాలని వెంకటేశ్వర్లు సూచించారు.

తలుపులమ్మ అమ్మవారికి సారె సమర్పణ

తుని రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లోవ దేవస్థానంలో ఆషాఢ మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ద్రాక్షారామ శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి దేవస్థానం నుంచి ఆలయ సహాయ కమిషనరు దుర్గాభవాని అమ్మవారికి చీర, సారె సమర్పించారు. ఆమెకు లోవ దేవస్థానంలో అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో దుర్గాభవానీకి పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి శేష వస్త్రాలతో సత్కరించారు.

తలుపులమ్మ అమ్మవారికి సారె సమర్పిస్తున్న ద్రాక్షారామ భీమేశ్వరాలయ సహాయ కమిషనరు దుర్గాభవాని

అరట్లకట్టలో డోర్ నెంబర్ల ఏర్పాటుపై రగడ

కరప, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం అరట్లకట్ట పంచాయతీ పరిధిలో బుధవారం కొంతమంది వ్యక్తులు ఇంటింటికీ డోర్ నెంబర్లు ఏర్పాటుచేస్తామంటూ ప్రజల నుంచి రూ.50 చొప్పున వసూలుచేయడం వివాదాస్పదమైంది. క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ బోర్డులు ఏర్పాటుచేస్తామని నమ్మబలికి తీరా సాధారణ రేకు బోర్డులను తగిలించి వాటిపై మార్కర్ పెన్‌తో నెంబర్లు వేయడాన్ని పలువురు వ్యతిరేకించారు. దీనిపై సంబంధిత వ్యక్తులను నిలదీయగా కాజులూరు మండలానికి సంబంధించిన ఒక ఆర్డర్ కాపీని చూపించారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు కరప మండలానికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు ఏమైనా ఉంటే చూపించాలని ప్రశ్నించగా వారు తెల్లముఖం వేశారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావును వివరణ కోరగా... ఇళ్లకు డోర్ నెంబర్ల ఏర్పాటుకు ఒక వ్యక్తి జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆర్డర్ పొందాడన్నారు. బలవంతమేమీ లేదని, ప్రజల ఇష్టంమేరకే ఇళ్లకు డోర్ నెంబర్లు వేస్తామన్నారు. మార్కర్ పెన్‌తో నెంబర్లు వేయడం కరెక్ట్ కాదని, విచారించి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

అవకతవకలకు పాల్పడిన అధికారులపై

విచారణకు ఆదేశం

కాకినాడ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరంగిలోని సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర హస్టల్ నెం.3లో 2019లో ఏసీబీ గుర్తించిన పలు అవకతవకలపై ప్రభుత్వం విచారణాధికారిని నియమించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణాధికారిగా అమరావతిలోని సాంఘిక సంక్షేమ శాఖ డీడీగా పని చేస్తున్న జీవపుత్ర కుమార్‌ను నియమించింది. అప్పట్లో ఇక్కడ ఏసీబీ జరిపిన విచారణలో అవకతవకలకు బాధ్యులుగా పలువురు అధికారులను గుర్తించింది.

మత్స్య శాఖ కాకినాడ జాయింట్ డైరెక్టర్‌గా ఎఫ్ఏసీ హోదాలో పనిచేసి రిటైరైన పీవీవీ సత్యనారాయణపై విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఈయన ఇన్‌చార్జి జేడీగా పనిచేసిన సమయంలో క్యాష్ బుక్‌ల నిర్వహణలో విఫలమయ్యారు. ఈ అక్రమాలపై విచారణకు అమరావతి లైవ్‌స్టాక్ డవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈవో శ్రీనివాసరావును విచారణాధికారిగా నియమించారు.

పశుసంవర్థక డిప్లొమా

దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

తిరుపతి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా నడిచే ఎస్వీ వెటర్నరీ వర్సిటీ పరిధిలోని యానిమల్ హజబెండరీ పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 7వ తేదీ వరకు పొడిగించినట్టు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవికుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ, అనుబంధ కళాశాలలో రెండేళ్ల కాల వ్యవధితో ఆంగ్ల మాధ్యమంలో ఆఫర్ చేసే ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఇతర వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ 'ఎస్వీవీయూ.ఈడీయూ.ఇన్'ని సంప్రదించాలని కోరారు.

నేడు మరిడమ్మ అమ్మవారికి కుంభం

పెద్దాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురంలో మరిడమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి అమ్మవారికి కుంభం వేయనున్నట్టు దేవస్థానం సహాయ కమిషనరు కురుం విజయలక్ష్మి తెలిపారు. కుంభం మహా నివేదన సందర్భంగా ఆ రోజు అమ్మవారి దర్శనం ఉండదని, సంప్రోక్షణ అనంతరం ఈ నెల 5న దర్శనం ఉంటుందని చెప్పారు.

ఆగ్రహా'వేశాలు'

- వాకౌట్ పేరుతో వైసీపీ జడ్పీటీసీల హంగామా
- ఐదు నిమిషాల్లోనే తిరిగి సమావేశానికి హాజరు
- వైసీపీ జెడ్పీటీసీల మధ్య బయటపడిన విభేదాలు
- వైస్ చైర్మన్ అనుబాబుతో సొంత పార్టీ జడ్పీటీసీల వాగ్వాదం
- జడ్పీ సమావేశంలో సమస్యల వాణి వినిపించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- సాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణపై చర్చ
- డ్రైనేజీ బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ తీర్మానం
- ఉమ్మడి జిల్లాలోని పలు సమస్యలపై అధికారుల నిలదీత

ఉమ్మడి జిల్లా జడ్పీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు

కాకినాడ/కాకినాడ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వరదాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా జడ్పీ సమావేశంలో సాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణపై ప్రధానంగా చర్చ సాగింది. డ్రైనేజీ బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ తీర్మానం చేశారు. రైతులకు ధాన్యం సొమ్ము చెల్లించాలంటూ సభ్యులు కొద్దిసేపు వాకౌట్ చేశారు. కాకినాడ జడ్పీ కార్యాలయంలోని జీఎంసీ బాలయోగి సమావేశ మందిరంలో బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ విచ్చేశారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కుడుపూడి సూర్యనారాయణ, తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. జడ్పీ సమావేశంలో పలు అంశాలపై ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల వాణి వినిపించారు. పరిశ్రమల కాలుష్యాలతో తుల్యభాగ నీరు విషతుల్యమవుతుందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వీర్రాజు మండిపడ్డారు. పరిశ్రమల కాలుష్య నివారణ చర్యలు కచ్చితంగా ఆ మేలు చేయాలని పట్టుబట్టారు. దీనిపై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ తుల్యభాగ కాలుష్య సమస్యపై పొల్యూషన్ బోర్డు పరిశీలి స్తోందని, కాలుష్య నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. కూనవరం డ్రెయిన్ చల్లపల్లి- చింతలపూడి లాకుల వరకూ ఉప్పునీరు వెనుకకు తన్నుకురావడం వల్ల పండలేని ఎకరాల్లో సేద్యం దెబ్బతింటుందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పిం చాలని కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ ఆ జిల్లా అధికారులను సూచించారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలు, డ్రైన్ల ఆధునికీకరణ, డ్రైనేజీ బోర్డు అవసరమని పలువురు సభ్యులు ప్రస్తావించగా ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమని జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వ సభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

పరిశ్రమల కాలుష్యంపై..

మాట్లాడుతున్న రాజ్యసభ ఎంపీ బోసు

నీటి విడుదలపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిలదీత..



మాట్లాడుతున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోదావరి డెల్టాలకు విడుదల చేసినట్టే మెట్ట ప్రాంతంలోని ఏలేరు, భూపతిపాలెం, ముసురుమిల్లి ప్రాజెక్టులు, పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్ట్‌ల కింద ఉన్న రెండు లక్షల ఆయకట్టుకు జూన్ ఒకటో తేదీ నుంచి ఎందుకు నీరు విడుదల చేయలేదని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులను నిలదీశారు. ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయం లేక రైతులు ఇబ్బం దులు పడుతున్నారని, దీనికి పరిష్కా రంగా మెట్టప్రాంతంలో ప్రత్యేక ఇరిగేషన్ డివిజన్ ఏర్పాటు అవసరమన్నారు. కాలువలో మానవ విసర్జితాలను వదులుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని కుడుపూడి సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ వివరణ ఇస్తూ జూన్ ఒకటో తేదీ నాటికి పురుషోత్తపట్నం వద్ద కనీస నీటిమట్టం స్థాయి 14 అడుగులకు దిగువన ఉన్నందున ఎత్తిపోతల ద్వారా మెట్టప్రాంతానికి నీటి విడుదల సాధ్యపడలేదని, ప్రస్తుతం 14.5 స్థాయికి జలాలు ఉన్నందున పుష్కర ద్వారా రేపటి నుంచి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. అలాగే మిగిలిన ప్రాజెక్టుల నుంచి జూలై 15 నుంచి నీరు విడుదల చేస్తామన్నారు. ఇరిగేషన్, పంచాయతీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కాలువలో మానవ విసర్జితాలు కలవకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

వాకౌట్ అంటూ వెళ్లి.. వెంటనే తిరిగొచ్చి..

సభ ప్రారంభంలోనే ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రైతులకు ధాన్యానికి సంబంధించిన సొమ్ములు అందలేదని, దానికి నిరసనగా సభ్యులందరూ వాకౌట్ చేస్తున్నామని చెప్పారు. దీంతో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్.. ముందు సమస్యలపై చర్చిద్దామని చెప్పినా.. సభ్యులు వినిపించుకోకుండా వాకౌట్ చేశారు. దీంతో చేసేదేమీ లేక ఎంపీ బోస్ కూడా వారిని అనుసరించాల్సి వచ్చింది. ఆది కొంతసేపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసినా.. ఎవరూ పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక తిరిగి సమావేశానికి హాజరైనారి సీట్లలో ఆసీనులయ్యారు. ఈ సమయంలోనే వైసీపీ జడ్పీటీసీలు, జడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు మధ్య వాగ్వాదం జరిగింది. సొంత పార్టీ సభ్యులు వాకౌట్ చేస్తున్నా ఆయన పట్టించుకోకుండా సభలో ఉండిపోవడంపై కొంతమంది జడ్పీటీసీలు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై వైసీపీ అధిష్ఠానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

పలు సమస్యల ప్రస్తావన

ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలు, డ్రైన్ల ఆధునీకరణ, డ్రైనేజీ బోర్డు అవసరమని పలువురు ప్రస్తావించగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమని జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆక్వా రైతులు జనరేటర్లు నడుపుకునేందుకు ఈకేవైసీ పెట్టాల్సి వస్తోందని, ఇక బోర్లకు స్మార్ట్ మీటర్లు పెడితే రైతులకు బిల్లులు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఇక ఆధార్ నంబరుతో 3 కరెంటు మీటర్లు ఉండడం వల్ల కొంతమందికి తల్లికి వందనం మంజూరు కావడం లేదని, పంచాయతీలకు 2023 నుంచి స్టాంపు డ్యూటీ జమాకర జనరల్ ఫండ్ ఉండడం లేదని, రైతులకు ధాన్యం సొమ్ము సత్వరం చెల్లించాలని, గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణతో సీజనల్ వ్యాధులను నివారించాలని, మండలాల్లో చేసిన వివిధ పనులకు చెల్లింపులు జరపాలని జడ్పీటీసీలు కోరారు. రౌతులపూడి మండలంలోని గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్యపరిరక్షణకు రెండువారాలు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కాకినాడ కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాఖాధికారులు పాల్గొన్నారు. తొలుత రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలుపుతూ 2నిమిషాలు మౌనంపాటించారు.

పోశమ్మ గండి బోట్ పాయింట్ వద్ద నిలిచిన పర్యాటక బోట్లు

పాపికొండలు యాత్ర బోట్ల నిలిపివేత

దేవీపట్నం/ వీఆర్‌పురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గోదావరి నదికి వరద నీరు పెరుగుతున్న నేపథ్యంలో అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో పోశమ్మ గండి బోట్ పాయింట్ నుంచి పాపికొండలు విహార యాత్రకు వెళ్లే పర్యాటక బోట్లను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. వర్షంతోపాటు గోదావరి నీటిమట్టం పెరుగుతున్న కారణంగా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నామని, త్వరలో తదుపరి తేదీని వెల్లడిస్తామన్నారు. బుధవారం పాపికొండలు విహార యాత్రకు వెళ్లేందుకు ఆన్‌లైన్ టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకున్నవారు వెనుతిరగక తప్పలేదు. పాపికొండలు పేరంటాలపల్లి విహారయాత్ర కూడా తాత్కాలికంగా ఆపేశారు.

గోదావరికి చేరుతున్న వరదనీరు

దేవీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాలైన మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో గత కొన్ని రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వరదనీరు పోటెత్తి ప్రవహించడంతో గోదావరి నదికి వరదనీరు చేరింది. దీంతో అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో గోదావరి పరివాహక ముంపు ప్రాంతాలైన కొండ మొదలు, నడిపూడి, తెలిపేరు, గొందూరు, కచ్చులూరు, సద్ద కొండ, మంటూరు, మాడిపల్లి, మూలపాడు, అగ్రహారం, దేవీపట్నం, తొయ్యేరు, పూడిపల్లి, పోశమ్మగండి తదితర గ్రామాలను ఆనుకుని వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. పోశమ్మగండి అమ్మవారి ఆలయం వద్ద వరద నీరు చేరింది. గురువారం ఆలయంలోకి చేరే అవకాశం ఉంది.

దూసుకొచ్చిన విద్యుత్ వైర్లు.. తప్పించుకున్న యువకులు..

సీసీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యం

విద్యుత్‌వైర్లతో రోడ్డుపై పడ్డ కొబ్బరిచెట్టు

ఆలమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి వద్ద బిలకల పాడు-చుక్క రోడ్డులో బుధవారం పెద్ద ప్రమాదం తప్పింది. ఈ రోడ్డులో ఇద్దరు యువకులు మాట్లాడుకుంటుండగా రోడ్డు పక్కనే ఉన్న కొబ్బరిచెట్టు ఒక్కసారిగా కూలి 11 కేవీ విద్యుత్‌వైర్లపై పడింది. ఈ వైర్లు తమ మీదకు దూసుకురావడం గుర్తించిన యువకులు క్షణాల్లో తప్పించుకున్నారు. ఈ దృశ్యం అక్కడ ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయింది. అలా పెద్ద ప్రమాదం తప్పింది. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్‌లైను సరిచేశారు.

నిబంధనలు పాటించని స్కూలు బస్సులపై 34 కేసులు

రూ.1.58 లక్షలు జరిమానా

కాకినాడలో స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారులు, పోలీసులు

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యాసంస్థలు ప్రారంభంకావడంతో కాకినాడ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులపై రవాణా శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. ఇప్పటికే పలు బస్సులు ఫిట్నెస్ పూర్తి చేసుకోగా, మిగిలిన బస్సులు ఫిట్నెస్ పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆర్టీవో శివారెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా తనిఖీలు నిర్వహించి పలు కేసులు నమోదు చేశారు. కాకినాడ అన్నమ్మ ఘాటీ సెంటర్, అచ్చంపేట జంక్షన్, పెద్దాపురం, కత్తిపూడి, జగ్గంపేట వంటి పలు ప్రాంతాల్లో ప్రైవేటు స్కూలు బస్సులను ఆపి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. 2రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో ఎటువంటి నిబంధనలు పాటించని వివిధ పాఠశాలల బస్సులపై 34 కేసులు నమోదు చేసి రూ.1.58 లక్షలు జరిమానా విధించామని డీటీసీ శ్రీధర్ తెలిపారు. అవసరమైతే ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అంతరా వాహనాల సర్టిఫికెట్లను లైసెన్సులను పరివాహన యాప్ లేదా డిజీ లాకర్ యాప్‌లు డౌన్లోడ్ చేసుకుని వాటిలో భద్రపరుచుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు ప్రస్తుతాలను అడిగినప్పుడు వాటిని చూపిస్తే సరిపోతుందని ఆ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. వాహనాలు తనిఖీచేసే పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తనిఖీల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి.వి.మురళీకృష్ణ, ఎస్.నవీన, బి.శ్రీనివాస్, కే.ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్.గౌరీ శంకర్, ఎం.కళాజ్యోతి, కెవి.నాగేంద్ర పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది తీరుపై ఫుడ్ కమిషన్ సభ్యుల ఆగ్రహం

షోకాజ్ నోటీసులు జారీకి ఆదేశం

కొరుపల్లి అంగన్‌వాడీలో నిల్వ గుడ్ల వినియోగంపై సిబ్బందిని నిలదీస్తున్న సభ్యులు

కరప, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం కొరుపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ.లక్ష్మీరెడ్డి, జె.క్రిష్ణకిరణ్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కేంద్రంలో చిన్నారులకు నిల్వ గుడ్లను పెడుతున్నట్టు గుర్తించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రంలో ఎక్స్పైర్ ఇండెంట్ ఉండడం, హాజరుశాతం తక్కువగా ఉండడం, ఏడాది గా రిజిస్టర్లను సంబంధిత అధికారులు తనిఖీ చేయకపోవడం తదితర లోపాలను గుర్తించి సిబ్బందిని నిలదీశారు. కేంద్ర నిర్వాహణను గాలికొదిలేశారని, నిల్వ గుడ్లను పెడుతూ చిన్నారుల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారని, పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్ పత్తాలేకుండా పోయారని సభ్యులు పేర్కొన్నారు. దీనికి బాధ్యులైన సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తకు షోకాజ్ నోటీసులు జారీచేయమని ఆదేశించారు. కొరుపల్లి రేషన్ దుకాణాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్, సరుకు నాణ్యతను పరిశీలించారు. అనంతరం వాకాడ, కూరాడ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. కూరాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సన్న బియ్యం ఉండి కూడా పోర్టిఫైడ్ రైస్‌ను వండి వడ్డించడంపై ఆగ్రహించిన కమిషన్ సభ్యులు సంబంధిత హెచ్ఎంకు షోకాజ్‌నోటీసు జారీచేశారు. ఆ తర్వాత వేళంగి ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి రికార్డులను, అందులో స్టాక్‌ను పరిశీలించారు. బియ్యం బస్తాల్లో తరుగు ఉండడాన్ని గుర్తించి దానికి గల కారణాలపై ఆరాతీశారు. ఐసీడీఎస్ సీడీపీవో యాసరపు లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ నాయుడు వెంకటేశ్వరరావు, ఎంఈవో కొప్పల బులిక్ష్మవేణి, సివిల్ సప్లయిస్ డీటీ జి.వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

హామీలను గాలికొదిలేసిన ప్రభుత్వం

ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త బొత్స సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న బొత్స

అమలాపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేందుకు ప్రతీ నాయకుడు, కార్యకర్త ఇంటింటికీ వెళ్లాలని ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. హామీల అమలుకై ప్రభుత్వాన్ని నిలదీయడమే ప్రతిపక్ష లక్ష్యమని గుర్తించాలన్నారు. ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జూనియర్ కాలేజీ ఫంక్షన్ హాలులో బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ పేరిట బుధవారం వైసీపీ జిల్లాస్థాయి విస్తృత సమావేశం జిల్లాశాఖ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా బొత్స మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కలిసి బాండ్ పేపర్లపై సంతకం పెట్టి మరీ సూపర్-6 పథకాలపై హామీలిచ్చి ప్రజలను నిలువునా మోసం చేశారని విమర్శించారు. తల్లికి వందనం కోసం వైసీపీ పోరాటం చేస్తే ఇప్పటి వరకు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. హామీల అమలు చేయకపోతే మెడలు వంచి మీతో చేయిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్ సూచన మేరకు బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీపై నియోజకవర్గ, మండలస్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసి నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, మాజీ మంత్రులు పినిపే విశ్వరూప్, గొల్లపల్లి సూర్యారావు, చెల్లుబోయిన వేణు, కోఆర్డినేటర్లు తోట త్రిమూర్తులు, పిల్లి సూర్యప్రకాష్, పొన్నాడ సతీష్‌కుమార్, గన్నవరపు శ్రీను, పినిపే శ్రీకాంత్, మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, జక్కంపూడి రాజా, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, పీకే రావు, జక్కంపూడి గణేష్, పితాని బాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ అటవీశాఖ ఐటీ సలహాదారుడిగా నాగబాబు



డిప్యూటీ సీఎం పవన్‌తో నాగబాబు

పి.గన్నవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వ అటవీశాఖ ఐటీ సలహాదారుడిగా అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఉడిమూడి గ్రామానికి చెందిన పెన్మమర్రెడ్డి నాగబాబు నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంగళవారం రాత్రి ఉత్తర్వులు అందినట్టు నాగబాబు తెలిపారు. నాగబాబు జనసేన ఆవిర్భావం నుంచి ఐటీ విభాగంలో కీలకపాత్ర పోషిస్తు పార్టీకి విశేష సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో కీలక పదవి రావడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు రాజోలు, పి.గన్నవరం ఎమ్మెల్యేలు, మంత్రి కందుల దుర్గేష్, జనసేన ఎమ్మెల్యేలతో పాటు స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు నాగబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల జనసేన నాయకులు ఎంపీపీ గన్నాబత్తుల నాగలక్ష్మి, వానపల్లి కుమార్, యడ్ల ఏసుబాబు, రావు, యల్లమిల్లి కృష్ణవేణి, తాటికాయల శ్రీనివాస రావు, షేక్ దొరబాబు, నూరయ్యశాస్త్రి, సాయిబాబు, రాజేంద్రప్రసాద్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

చంద్రశేఖర్ (ఫైల్‌ఫోటో)

ఏలేశ్వరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించారు. ఏలేశ్వరం పట్టణానికి చెందిన చెప్పుల షాపు యజమాని గూడ పాటి నాగ సత్యంద్రశేఖర్ (44) షాపు నిర్మాణం నిమిత్తం తెల్లవారుజామున నల్లమెట్ల లోడు రావడంతో రోడ్డుపై వెళ్తుండగా యర్రవరం నుంచి నర్సీపట్నం వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో మృతి చెందాడని స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోలీసులు చేరుకుని మృతదేహాన్ని ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామలింగేశ్వరరావు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు

పిఠాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలో జరిగిన చోరీ కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ పిఠాపురం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.విజయారమేశ్వరి బుధవారం తీర్పు చెప్పారు. పిఠాపురం రైల్వేస్టేషన్ సమీపంలో గల కుక్కుటేశ్వర ఆలయంలో 2024 జూన్ 22న 16 గ్రాముల బంగారు నగలు చోరీకి గురయ్యాయి. దీనిపై ఆలయ ఈవో మూర్తిమోహన్ కేసు నమోదు చేసి చోరీకి పాల్పడిన కిర్లంపూడి మండలం భూపాలపట్టణానికి చెందిన తవిటిశెట్టి శ్రీనును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో 2 సెక్షన్ల కింద రెండేళ్ల వంతున జైలుశిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పు చెప్పారు. ఏకకాలంలో జైలుశిక్ష అనుభవించే వెసులుబాటు కల్పించారు. రూ.1000 జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల జైలు శిక్ష విధిస్తామని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీలు లోగా రోజా, జగదీష్ వాదనలు వినిపించగా సాక్షులను కోర్టు కానిస్టేబుల్ ఎండీ ఖరీం, పట్టణ ఎస్ఐ మణికుమార్ కోర్టులో ప్రవేశపెట్టారు. కేసును దర్యాప్తు చేసిన సీఐ శ్రీనివాస్, ఏపీపీలను కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు.

గొల్లప్రోలు చోరీ ఘటనపై పోలీసుల దర్యాప్తు

గొల్లప్రోలు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎలక్ట్రికల్ షాపులో యజమాని సామాన్ల కోసం అడిగి లోపలకు వెళ్లగానే క్యాష్ బాక్స్‌లో నగదు తీసుకుని గుర్తు తెలియని ఆగంతకుడు పరారైన ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా పిఠాపురం, సామర్లకోట, తాళ్లరేవు, తుని తదితర ప్రాంతాల్లో జరిగిన ఇటువంటి ఘటనల గురించి ఆరా తీస్తున్నారు. అక్కడ సీసీ ఫుటేజీలు ఉంటే వాటిని కూడా పరిశీలించాలని పోలీసులు భావిస్తున్నారు. ఇంకా ఎక్కడెనా జరిగివుంటే వాటిని కూడా చేర్చి విచారణ చేస్తున్నారు. ఇంకా ఎవరైనా ఉన్నారా తదితర అంశాలను పరిశీలిస్తున్నారు.

శంఖవరంలో డెంగ్యూ

శంఖవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా శంఖవరం దళితవాడకు చెందిన మహిళకు డెంగ్యూ ఎన్ఎస్1 పాజిటివ్ రావడంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. 4 రోజులుగా జ్వరంతో ఇబ్బంది పడుతున్న మహిళకు రౌతులపూడి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయగా పాజిటివ్ వచ్చిందని వైద్యురాలు రాజీవ్ తెలిపారు. గ్రామంలో పాగింగ్‌తో పాటు ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్నామన్నారు.

శంఖవరంలో పారిశుధ్య పనులు

పోక్సో కేసులో నిందితుడికి రిమాండ్

కరప, జూలై 2(ఆంధ్రజ్యోతి): పోక్సో కేసులో నిందితుడిని బుధవారం అరెస్ట్ చేసి కాకినాడ స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఫర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టులో హాజరుపరచగా కోర్టు 14రోజుల రిమాండ్ విధించిందని కరప ఎస్ఐ తోట సునీత తెలిపారు. కాకినాడ జిల్లా కరపలో ఉంటున్న రాజస్థాన్‌కు చెందిన కుటుంబంలోని బాలికను తేదీగ్రామానికి చెందిన బుద్దాల మణికంఠ అనే యువకుడు మాయమాటలు చెప్పి గత నెల 8న అపహరించుకుపోయాడు. దీనిపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలిక అదృశ్యం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని ఎస్ఐ చెప్పారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక పోలీస్ టీమ్ అనంతపురం జిల్లా హిందూపూర్‌లో ఉన్న నిందితుడిని, బాలికను కనుక్కొని తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. బాలిక స్టేట్మెంట్ ఆధారంగా నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశామన్నారు. కాకినాడ సబ్‌డివిజన్ ఎస్డీపీఓ పాటిల్ దేవరాజ్‌మనీష్ సమక్షంలో నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు.

వైసీపీ అధికార ప్రతినిధిపై కేసు

కాకినాడ రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని గొర్రిపూడికు చెందిన అనసూరి వెంకటరమణ, కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు 49వ డివిజన్ గొర్రిపూడిలో గల భూమిని వారి సోదరుడు అనసూరి సుబ్రహ్మణ్యం మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి సహకారంతో నకిలీ పత్రాలు సృష్టించి సంపర విద్యాసాగర్, మాధవకృష్ణ సహకారంతో కొంతభూమిని తనపేరిట నకిలీ రిజిస్ట్రేషన్ చేశారని 2025 ఏప్రిల్ 28న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్డీవో విచారణ చేసి మే24న కలెక్టర్‌కు సమర్పించిన నివేదికలో నకిలీవని నిర్ధారించారు. కాకినాడ గొర్రిపూడిలో సర్వేనంబరు 162/1,2,3 163/1,2లలో సుమారు 1 ఎకరం 50సెంట్ల వారసత్వభూమి ఉండని దరఖాస్తులో పేర్కొన్నారు. కాకినాడ మాజీ మేయర్ భర్త, వైసీపీ అధికార ప్రతినిధి సుంకర విద్యాసాగర్, ఆతడి సోదరుడు మాధవకృష్ణపై సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో పోర్టరీ, చీటింగ్, భూఆక్రమణ కింద కేసు నమోదైంది.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



షాహీన్ (ఫైల్)

కాకినాడ క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు యువకులు వివిధ కారణాలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. కాకినాడ గాంధీనగర్ ఎన్ఎస్ఆర్‌కు చెందిన దండె షాహీన్ (22) ఓ యువతిని ప్రేమించాడు. అయితే ఆమె గత కొన్నిరోజులుగా షాహీన్‌తో మాట్లాడం మానేసింది. ఈ క్రమంలో ఆ యువకుడు గత వారం రోజులుగా అన్యమనస్కంగా ఉంటున్నాడు. అయితే బుధవారం తల్లి శాంతకుమారి బయటకు వెళ్లిన సమయంలో షాహీన్ ఇంటి శ్లాబు గడ్డెకు వేలాడుతున్న ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

మనస్తాపంతో మరొకరు...

రాజు (ఫైల్)

కాకినాడ ప్రతాప్‌నగర్ అమ్మతావురం గేటు సమీపంలో నివసిస్తున్న నల్లా రాజు (29)కు భార్య అనిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే అతడు చేసిన అప్పులు తీర్చలేక అప్పులిచ్చిన వారి ఒత్తిళ్లు తట్టుకోలేక తీవ్ర మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యంలో బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో దుప్పటితో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించారు. టూటౌన్ సీఐ మజ్జి అప్పలనాయుడు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ (కేంద్ర/రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగులకు (కేంద్ర/రాష్ట్ర) సులభ వాయిదా పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్, Govt. Reg.No.176/2019. Cell: 9550648668

AJD:207846

వధువు కావలెను

37 సంగాల అగ్రికులాల గాజు స్థిరమైన డ్రైవర్ (రెడ్డి) వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు నో డౌరీ సెల్: 6301943220, 8008440189

AJD:

కావలెను

కాకినాడ మెయిన్ రోడ్డులో Jewelry & Textiles షోరూంలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. Qly: Inter Salary 16 వేలు, వయస్సు 18నుండి, వెంటనే రిపోర్ట్ చేయగలరు. కూ.22,000/- మరియు కాకినాడలో ఒక ఇంట్లో వంట మనిషి కావలెను. వయస్సు 35 సంవత్సరాలు పైబడిన వారు కావలెను. జీతం రూ.20వేలు కాకినాడ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్: 6301943220, 8008440189

AJD:

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం

నిడదవోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛం ద సంస్థలు ఏర్పాటుచేస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని సమిశ్రగూడెం ఎస్ఐ బాలాజీ అన్నారు. బుధవారం నిడదవోలు మండలం సమిశ్రగూ డెంలో తిమ్మరాజుపాలెం లయన్స్ క్లబ్ ఆధ్వర్య ంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిడదవోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : నిడదవోలు మండలం తాడిమళ్ల గ్రామపరిధిలో 11 కేవీ ఫీడర్ నిర్వహణలో భాగంగా 4వతేదీ శుక్రవారం ఉదయం 8నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తిందని విద్యుత్ శాఖా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు.

త్వరలో 5100 కొత్త రేషన్ కార్డులు, 360 కొత్త పింఛన్లు

రాజమహేంద్రవరంసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో అతిత్వరలో 5100 కొత్త రేషన్‌కార్డులు, 360నూతన పింఛన్లు అందించబోతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. కూటమి ప్రభుత్వ పిలుపుమేరకు రాజమహేంద్రవరం సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలోని 1వ డివిజన్‌లో ఆ వార్డుపార్టీ ఇన్‌చార్జి కడలి రామకృష్ణ పర్యవేక్షణలో బుధవారం తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేతోపాటు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, నియోజకవర్గ పరిశీలకులు బోళ్ళ ప్రసాద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యర్రా వేణుగోపాలరాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, బుడ్డిగ రాదా, ఉప్పులూరి జానకీరామయ్యలతో కలిసి ఇంటింటికీ వెళ్లి సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వం పథకాలు అమలుతీరు, ఇంకా వారికి ఏమి అవసరం వంటి వాటిని అడిగి ఆన్‌లైన్‌లో ఆండ్రాయిడ్ ఫోనులో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఇళ్లు, పింఛన్లు కోసమే అధికంగా శాతం అవసరత కనిపించింది. అనంతరం ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఏడాది కాలం నుంచి ప్రజలకు అవసరమైన రోడ్లు, కాలువలు, నిర్మిస్తున్నామని, నగరంలో వర్షం ముంపుప్రాంతాలలో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని చెప్పారు. వీరభద్రపురం, వీఎల్‌పురంలో ముంపు సమస్యకు పరిష్కారం చూపించామని మిగిలిన ప్రాంతాల్లో కూడా ముంపు నివారణకు అధికారులతో చర్యలకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. అదేవిధంగా నగరంలో గతంలో వైసీపీ పాలనలో ప్రజలకు చెల్లని పట్టాలు ఇచ్చారని, ఒక్కరేషన్ కార్డుగాని, పింఛనుగానీ మంజూరు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నూతనంగా రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేశామని, త్వరలో వాటిని లబ్ధిదారులకు అందిస్తామన్నారు. ఇళ్ల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో టీడీపీకి చెందిన నాయకులు క్లస్టర్ యూనిట్లు, బూత్ స్థాయి సభ్యులు అంతా ఇంటింటికీ వెళ్లి రూ.వెయ్యి పెంచిన పెన్షన్ వల్ల సంతృప్తిగా ఉందా, దీపం పథకంలో గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం వల్ల సంతోషంగా ఉన్నారా లేదా అనేది తెలుసుకుని వారికి ఇంకా ఏమికావాలో అది కూడా తెలుసుకుని టీడీపీ యాప్ ద్వారా అధిష్టానానికి పంపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

గత వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని పదేళ్లు వెనక్కి తీసుకెళ్లారు

కడియం/రాజమహేంద్రవరంరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): టీడీపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రాజమహేంద్రవరంరూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆదేశానుసారం బుధవారం కడియం, రూరల్ మండలాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వైద్యవిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవిరామ్‌కిరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలో ఇచ్చిన హామీలను, చేసిన అభివృద్ధిని, సంక్షేమ పనులను ప్రజలకు వివరించాలన్నారు. ఇందుకోసం బూత్‌స్థాయి నుంచి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంను గద్దె దింపినప్పటికీ, రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే విధం గా ఆ పార్టీ అసత్యప్రచారాలు చేస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ, మరో ప్రక్క సంక్షేమ పాలనను ప్రగతి పథంలోకి తీసుకెళుతూ సుపరిపాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు మనం అంతా తోడుగా నిలవాలన్నారు.

• సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో నాయకులు

• కడియంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ, మార్గాని సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి నాని, టీడీపీ నాయకులు చెల్లుబోయిన శ్రీను, పితాని శివ, ప్రత్తిపాటి రామారావుచౌదరి, ముత్తాబత్తుల విజయ, పాతూరి రాజేష్, మర్రెడ్డి రమేష్, వట్టికూటి జానకీరామ్, వరగోగుల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి శ్రీరామ్ పాల్గొన్నారు.

• రూరల్‌లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు మత్యేటి ప్రసాద్, ఆళ్ళ ఆనందరావు, కామిని ప్రసాద్‌చౌదరి, బీమరశెట్టి రమేష్, పండూరి అప్పారావు, యర్రమోతు ధర్మరాజు, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, బొప్పన నానాజీ, పిల్లా తనూజ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బిక్కవోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామంలో బుధవారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి కూటమి నేతలతో కలసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వినాయకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో యేడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ఇంటింటా పర్యటించి గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంచి సమస్యలు అడిగి తెల్సుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యేడాది కాలంలో అనపర్తి నియోజకవర్గంలో రూ.452.4కోట్లు, తొస్సిపూడి గ్రామంలో రూ. 3.89 కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసంవత్సర కాలం లో మేము చేసిన ప్రగతిపై కరపత్రాలు పంచుతున్నామని, ఐదేళ్లలో మీరు చేసిన ప్రగతిపై చర్చకు సిద్దమా అని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. ఈనెలలో అన్నదాన సుఖీభవ కింద 47 లక్షల మంది రైతులను గుర్తించామని, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, త్వరలో నిరుద్యోగ భృతి, ఆడబిడ్డల నిధి కార్యక్రమాలను కూడా అమలు చేయబోతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీడీపీ పరిశీలకులు, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆకుల రామకృష్ణ, నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, ఎంపీపీ తేతలి సుమ, సర్పంచ్ కొవ్వూరి సీతారత్నం, కూటమి నేతలు కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, తమలంపూడి సుధాకరరెడ్డి, పడాల రాము, కర్రి శేషారత్నం, బేరా వేణమ్మ, జుత్తుగ సూర్యకుమారి, పడాల చినబుజ్జి, కర్రి శ్రీనివాసరావు, తేతలి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య కోళ్ల ఫారాన్ని తొలగించాలి

గ్రామంలో ఇంటింటా పర్యటిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని గ్రామంలో ఇళ్ల మధ్య వున్న కోళ్ల ఫారం వల్ల వచ్చే దుర్వాసన, ఈగలు, దోమలతో తాము నానా ఇబ్బందులు పడుతున్నామని తెలపడంతో వెంటనే ఆయన స్పందించి కార్యదర్శిని కోళ్ల ఫారం యజమానికి నోటీసు ఇచ్చి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే తల్లికి వందనం నిధులు జమకాలేదని కొందరు తల్లులు ఫిర్యాదు చేయగా, వారి అప్పీళ్లను గ్రీవెన్స్‌లో పంపామని, త్వరలో నిధులు జమ అవుతాయని వెల్ఫేర్ అసిస్టెంట్ వివరించారు.

సువర్ణ వర్తక సంఘం అధ్యక్షుడిగా అడపా శ్రీహరి

రాజమహేంద్రవరసిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి):రాజమహేంద్రవరంలోని సువర్ణ వర్తక సంఘం అధ్యక్షుడిగా అడపా శ్రీహరిని మళ్లీ ఎన్నుకున్నారు. సంఘం కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు అడపా శ్రీహరి అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కోశాధికారి జిల్లా అధ్యక్షుడు అనిల్ జైన్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులుగా కూర్మదాసు ప్రభాకర్, దొండపాటి సత్యంబాబు వెత్సా బాబ్జి పాల్గొన్నారు. గత ఆరేళ్ళుగా సంఘానికి సేవ చేస్తున్న అడపా శ్రీహరి కమిటిని 2025-27 సంవత్సరానికి ఏక గ్రీవంగా ఎన్నిక చేసారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ సువర్ణవర్తకులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి దొండపాటి జయసింహ, బొడ్డు రామారావు, గంటా ప్రకాష్, కొనగళ్ళ వరదరాజు, అస్రార్ , కటకంశెట్టి ప్రసాద్, సప్పా వెంకటరమణ, కృష్ణకుమార్ జవ్వార్, కరణం జానకీరాం, నాగుల కొండ రమేష్, దినేష్ కుమార్, కాంతారామ్ పాటిల్, కుమార్, అల్లు చంద్రకాంత్, యువరాజ్, అడపా రఘు, సూరి బాబు పాల్గొన్నారు.

పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

గోకవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): గోకవరం జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని జిల్లా పరిషత్ స్థలంలో నివసిస్తున్న నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని స్థానిక ఎంపీపీ సుంకర శ్రీవల్లి, వీరబాబు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని కోరారు. కాకినాడలో సోమవారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో వారు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సుమారు 70 ఏళ్లు గా జడ్పీ ఉన్నత పాఠశాలను ఆనుకొని సుమారు 120 కుటుంబాలు జీవిస్తున్నాయని, ఇంత వరకు వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయలేదని కలెక్టర్‌కు తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఎన్ఓసీ ఇవ్వాలని జడ్పీ సీఈవోను ఆదేశించినట్లు ఎంపీపీ శ్రీవల్లి, వీరబాబు తదితరులు స్థానిక విలేఖరులకు తెలిపారు.

సత్యనారాయణస్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

రాజమహేంద్రవరంకల్చరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్యాపురంలో ఉన్న శ్రీ సత్యనారాయణస్వామి దేవస్థానంలో ప్రతీరోజూ జరిగే నిత్యాన్నదాన సమారాధనకు రాజమండ్రి ఆర్యాపురం వాస్తవ్యుడు ఆకెళ్ళ సూర్యసుబ్రహ్మణ్య కామేశ్వర శర్మ, లలితాదేవి దంపతులు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్. లక్ష్మీబాయికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారిణి, అర్చకులు, సిబ్బంది, కామేశ్వరశర్మ దంపతులకు కృతజ్ఞతను తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు, సిబ్బంది పాల్గొన్నారు.

విరించి వానప్రస్థ వృద్ధాశ్రమంలో మేనేజరు తీరు దారుణం

• వృద్ధుడు ఇంద్రగంటి గోపాలకృష్ణ

రాజమహేంద్రవరం సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): శ్రీ శృంగేరి పీఠాధిపతులు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నడుపుతున్న విరించి వనప్రాస్థ వృద్ధాశ్రమంలో మేనేజర్‌గా పనిచేస్తున్న మధు తీరు దారుణంగా ఉందని అదే ఆశ్రమంలో ఉండి బయటకు వచ్చిన అన్నవరం దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగి ఇంద్రగంటి గోపాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశ్రమంలో చేరాలంటే రూ.50 వేలు డిపాజిట్ కట్టాలని ఇది తిరిగి ఇవ్వరని చెప్పారు. ప్రతినెలా రూ.12వేలు నగదు కట్టించుకుంటారని చెప్పారు. ఈ ఆశ్రమంలో చేరేవారితో కొన్ని డాక్యుమెంట్లపై సంతకాలు చేయించుకుంటారని అవి ఎందుకోసమో చెప్పరని తెలిపారు. ఈ ఆశ్రమం పెద్దలు వి భాస్కరరావు ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరుగుతుందని కాని తన ప్రాపకం కోసం మేనేజరు వారిని తప్పుదారిపట్టించారని అన్నారు.

కోనేరు మురళిని పరామర్శించిన టీటీడీ చైర్మన్ నాయుడు

పుత్రవియోగంతో బాధపడుతున్న కోనేరు మురళిని పరామర్శిస్తున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

రాజమహేంద్రవరంసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): పుత్రవియోగతంతో బాధపడుతున్న ప్రముఖ టీడీపీ నాయకుడు కోనేరు మురళిని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరామర్శించారు. బుధవారం రాజమహేంద్రవరంలో మురళి నివాసంలో జరిగిన చినకార్యం కార్యక్రమంలో చైర్మన్ బీఆర్‌నాయుడు పాల్గొని కోనేరు సుష్మంత్ వెంకట్ చిత్రపటానికి నివాళులర్పించారు. తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా అమలాపురం ఎంపీ హరీష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, విజయవాడ తూర్పుమాజీ ఎమ్మెల్యే ఎండీ రవీంద్రనాథ్, రుడాచైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, ఎండోమెంట్ కమిషనర్ కోడూరి శ్రీరామచంద్రమోహన్, టీడీపీ హెల్త్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవిరామ్ కిరణ్ గోరంట్ల,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు కోనేరు మురళి నివాసానికి చేరుకుని సుష్మంత్ వెంకట్ చిత్రపటానికి నివాళులర్పించారు. కోనేరు మురళిని పరామర్శించారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి):మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఈగల్ డిపార్టుమెంట్ సీఐ వీవీ సూర్యమోహన్ అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, వాటి దుష్ఫరిణామాలు, ఈగల్ క్లబ్స్ పనితీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం అని అన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు, చదువుపై వాటి ప్రభావం, కుటుంబ సమస్యలు వంటి వాటి గురించి వివరించారు. ఏదైనా సమాచారం తెలిస్తే ఈగల్ టోల్‌ఫ్రీ నెంబరు 1972కు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీవీ తిరుపణ్యాం, డీవీ రమణమూర్తి, పీవీబీ సంజీవరావు, వి.దీప్తి, ఎం.శివప్రసాద్, ఎస్.రాజకుమార్, ఇతర అధ్యాపకులు, కళాశాల ఈగల్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ సూర్యమోహన్

నేడు ప్రైవేట్ పాఠశాలలు బంద్

దివాన్‌చెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర సంఘాల పిలుపుమేరకు అన్ని ప్రైవేట్ పాఠశాలలను గురువారం మూసివేసి బంద్ పాటిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) రాజానగరం నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం విలేకరులకు ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలలు సజావుగా పనిచేయడానికి ఆటంకం కలిగించే వివిధ నియమాలను ఏకపక్షంగా అమలు చేయడమే ఈ బంద్‌కు కారణమని చెప్పారు. మూడు మండలాల్లోని ఎంఈవోలకు సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అపుస్మాతో బాటు అన్ని ప్రైవేట్ పాఠశాలల సంఘాలు ఈ బంద్‌లో పాల్గొంటున్నాయని వక్తలు తెలిపారు.

రాజానగరం, (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలలపై ఏకపక్ష చర్యలను నిరసిస్తూ నేడు బంద్ పాటిస్తున్నట్లు మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తెలిపాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలపై త్రీ మెన్ కమిటీలు, తనిఖీలు అమలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ అధికారుల చర్యలను నిరసిస్తూ రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ పిలుపు మేరకు బంద్ పాటిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ మండల యాజమాన్యం రాజానగరంలోని విద్యాశాఖా కార్యాలయంలో ఎంఈవో రామన్న దొరకు వినతిపత్రం అందజేశామన్నారు.

రాజానగరంలో ఎంఈవో జ్యోతి ప్రసాద్‌కు వినతి పత్రం ఇస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం

బీజేపీతోనే దేశాభివృద్ధి

గోకవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఆపార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అన్నారు. మండలంలోని గంగంపాలెం, ఠాకూరుపాలెం గ్రామాలకు చెందిన పలువురు బుధవారం విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రధాని మోడీ ధ్యేయమన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ గంగంపాలెం, ఠాకూరుపాలెం గ్రామాల నుంచి సుమారు 500 మంది బీజేపీ తీర్థం పుచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, రామసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరావు, శ్రీనివాసరావు

స్మార్టు మీటర్లతో ప్రజలపై పెనుభారం

• సీపీఎం జిల్లా కార్యదర్శి అరుణ్

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి అరుణ్, ఇతర నాయకులు

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నివాస గృహాలకు స్మార్టుమీటర్లు బిగించే ప్రక్రియ ప్రారంభమైందని, ఇది సాధారణ, మధ్యతరగతి ప్రజలకు పెనుభారంగా మారనుందని సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇళ్లకు స్మార్టు మీటర్లు బిగిస్తున్నవారంతా అదానీ కంపెనీకి చెందినవారని, అయితే తాము విద్యుత్‌శాఖకు చెందినవారమని చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. స్మార్టుమీటర్ల ఖర్చును ప్రజలే భరించాల్సి ఉంటుందని తెలిపారు. పీక్ టైం ఛార్జీల పేరుతో ఉదయం 6-10 గంటలు, సాయంత్రం 6-10 గంటల మధ్య అధిక ఛార్జీలు వసూలు చేస్తారని ఆయన తెలిపారు. మొబైల్ ఫోన్ మాదిరిగా ముందుగా డబ్బులు చెల్లించాలని, లేకుంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని తెలిపారు. విద్యుత్‌రంగాన్ని అదానీ వంటి ప్రైవేట్ కంపెనీలకు అప్పగించాలనే కుట్రలో భాగంగానే ఈ స్మార్టుమీటర్ల ఏర్పాటు అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదని, ఆనాడు జగన్ దీనికి మద్దతునిస్తే ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం కూడా అదేబాటలో వెడుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నీటి నిల్వలే డెంగ్యూకు కారణం

సీతానగరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇంటితోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడం వల్ల డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉందని డాక్టర్ ఏవీకె చైతన్య అన్నారు. డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా చినకొండేపూడి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది డెంగ్యూపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడారు. దోమల వృద్ధికి కారణమయ్యే ఇంటి లోపల పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ సుబ్బారాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


కాపవరంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సత్కరిస్తున్న గ్రామస్తులు

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సత్కారం

బిక్కవోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కాపవరం ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించారు. ఈసందర్భంగా ఉమామహేశ్వరరెడ్డి, లోవ ప్రసాద్, వెంకటలక్ష్మి, ప్రసాద్‌రెడ్డి, గంగాధరంలను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.గోపాలకృష్ణారావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

కొవ్వూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ 13వ వార్షికోత్సవాన్ని కొవ్వూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కొల్లి సాక్షిబాబు ఆధ్వర్యంలో బుధవారం యుఎస్‌ఏ నుంచి విచ్చేసిన బిషప్ డాక్టర్ జి.విలియమ్స్, డాక్టర్ జి.మనషేలు ముఖ్య అతిథులుగా పాల్గొని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాలకు చెందిన ఎన్‌సీపీ నాయకులు వి.విల్సన్, ఎం.హిజ్కియారాజు, జి.మధు, ఎన్.జాన్‌విక్టర్, బిషప్ జోషఫ్, సిస్టర్ షారోన్‌జ్యోతి, వి.అబ్రహం, కె.సంతోష్, కె.శ్యాంబాబు, టి.పాల్‌రాజులు పాల్గొన్నారు.

తొర్రిగడ్డ పంపింగ్ స్కీమ్ వద్ద నీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి, తదితరులు

పంపింగ్ స్కీంల నుంచి నీరు విడుదల

సీతానగరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పురుషోత్తపట్నం వద్దనున్న తొర్రిగడ్డతో పాటు కాటవరం ఎత్తిపోతల పథకాల నుంచి బుధవారం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరుకొండ వీరన్న చౌదరి, జనసేన నాసేన నావంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి నీరు విడుదల చేసారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మండలంలో సమయానికి రెండు పథకాల నుంచి నీరు విడుదల చేయడం వల్ల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు కాటవరం వద్ద రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరుకొండ వీరన్న చౌదరి, జనసేన నాసేన నావంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, బీజేపీ మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మిలను రైతులు సన్మానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప్‌సిన్హా

నేడు సీఎస్ఎన్ చర్చిలో భారతీయ క్రైస్తవ దినోత్సవం

రాజమహేంద్రవరం సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): నేడు భారతీయ క్రైస్తవ దినోత్సవం నిర్వహిస్తున్నామని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ కె. ప్రతాప్ సిన్హా తెలిపారు. రాజమహేంద్రవరం ఏవిఏ రోడ్డులోని సీఎస్ఎన్ చర్చి ప్రాంగణంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీస్తుశకం 52వ సంవత్సరంలో యేసు క్రీస్తు 12 మంది శిష్యులలో ఒకరైన పరిశుద్ధ తోమా దేశంలో కేరళ వచ్చి క్రీస్తు సువార్తను గురించి పరిచయం చేసారని చెప్పారు. దేశంలో క్రైస్తవులు చేసిన మేలులను గుర్తుచేస్తూ 2021 నుంచి జూలై 3న భారతీయ క్రైస్తవ దినోత్సవం జరుపుతున్నారని చెప్పారు. ప్రేమ, సేవా, వేడుక అనే నినాదంతో చేస్తున్న పర్వదినంగా చెప్పారు. క్రీస్తు ప్రేమ, రక్షణ, క్రీస్తుతత్వం తెలియపరుస్తూ, భారతీయ క్రైస్తవ దినోత్సవం చేస్తున్నామని దేశంలో క్రైస్తవ మిషనరీలు క్రైస్తవులు చేసిన ,చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికి తెల్సినవేనని అన్నారు. హోసన్న మందిర దైవజనులు పాస్టర్ డాక్టర్ జాన్ వెస్లీ వర్తమానం అందించే క్రైస్తవ దినోత్సవానికి ముఖ్యగౌరవ అతిథులుగా రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి దుర్గేష్, ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణచౌదరి, క్రైస్తవ నాయకులు గాలి సుబ్బరాజు, టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, ఎంఎస్ఆర్ చంద్రశేఖర్ యాదవ్ లు హాజరవుతారని చెప్పారు. వారిని సత్కరిస్తున్నట్లు తెలిపారు. క్రైస్తవ్యంపై ఉన్న అపోహలుతొలగించడంలో భాగంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రటరీ డాక్టర్ జుహాని హలోనెన్, డాక్టర్ మోజేష్ బాబు, పాస్టర్స్ ఫెలోషిప్ అడిషనల్ సెక్రటరీ ఎం.విజయసారధి, జనరల్ సెక్రటరీ జి.జాన్ ప్రసాద్, కోశాధికారి డాక్టర్ టీ సుకుమార్‌లు పాల్గొన్నారు.

శ్రీ నాళం వారి సత్రం
దేవదాయ ధర్మదాయ శాఖ, రాజమహేంద్రవరం
షాపులు లీజుహక్కు కొరకు సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలంపాట మరియు ప్రొవిజన్స్ సీల్డ్ టెండర్ ప్రకటన

1. దేవదాయ ధర్మదాయ శాఖ తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం నగరంలో గల శ్రీనాళం వారి సత్రము యొక్క పూర్తిహక్కుభుక్తమైనటువంటి రాజమహేంద్రవరం నగరం, ఆల్కట్ తోట డోర్ నెం.2-40-143లోని షాపు నెం.1,4,5,6 & గోడౌన్ నకు, రంగాచారి రోడ్, డోర్.నెం.7-30-1/1 లోని షాపు నెం.5 & 6 లకు మరియు మెయిన్ రోడ్, డోర్.నెం.7-30-1 లోని షాపు నెం.4 నకు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ వారి తీర్మానమునునసరించి మరియు దేవదాయ శాఖ నిబంధనలు మేరకు **ది.10.07.2025 గురువారం ఉదయం గం10.00 ని.లకు** సత్రం కార్యాలయం నందు దేవదాయ ధర్మదాయ శాఖ పర్యవేక్షణాధికారి సమక్షమున 3 సంవత్సరముల కాలమునకు లీజు లైసెన్స్ హక్కు కొరకు సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలంపాట జరుపబడును. యితర వివరములు మరియు టెండర్ అప్లికేషన్ కొరకు సత్రం కార్యాలయము నందు **ది.09.07.2025** లోపు సంప్రదించగలరు. ఆసక్తిగలవారు పాల్గొనగలరు. ఫోన్ నెం:0883-2476847.
2. ఈ సత్రమునకు కిరాణా, బియ్యం, కూరగాయలు, పెరుగు వగైరాలు కొరకు టెండరు పద్ధతిపై **01.08.2025 సంవత్సరం నుండి ది.31.07.2026 సంవత్సరము** వరకు సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూలు శ్రీ నాళం వారి సత్రం కార్యాలయము పనిచేయు వేళలో నిర్ణీత రుసుము చెల్లించి షెడ్యూలు తీసుకొని **ది.10.07.2025 తేది ఉదయం 11:00 ని.లకు** సత్రము కార్యాలయము టెండర్ బాక్సునందు వేయవలెను. **ది.10.07.2025 తేది ఉదయం 11:30 గం.లకు** సత్రం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మరియు పర్యవేక్షణాధికారి వార్ల సమక్షములో టెండర్లు తెరవబడును. సీల్డు టెండర్లు నందు తక్కువ కోడ్ చేసిన వారికేనెగోషియేషన్ చేసి అధికారులు ఉత్తర్వులు వచ్చిన తదుపరి ఖరారు చేయబడును. నిర్ణీత సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించినవారు మాత్రమే టెండర్లు నందు పాల్గొనటకు అర్హులు. పూర్తి వివరములు కొరకు కార్యాలయము పని దినములలో తెలుసుకొనవలెను.

రాజమహేంద్రవరం ది.01-7-2025 | శ్రీనాళం వెంకటేష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ | టి.వి.ఎస్.ఆర్.ప్రసాద్, కార్యనిర్వహణాధికారి

నేడు పోలవరం- తాడిపూడి కాల్వ నీరు విడుదల

దేవరపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పోలవరం కుడికాల్వ- తాడిపూడి లిప్టు ఇరిగేషన్ కాల్వ నుంచి గురువారం ఉదయం నీటిపారుదల శాఖాధికారులు నీటిని విడుదల చేయడం జరుగుతుంది. దీంతో రైతులు పశువులను గురువారం ఉదయం నుంచి కాల్వలోకి దిగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దేవరపల్లి తహశీల్దార్ ఎన్.శ్రీనివాస్ తెలిపారు.

తొలి రోజు.. తొలి అడుగు..

- 'సుపరిపాలన'పై ఎమ్మెల్యేల ఇంటింటి ప్రచారం
- టీడీపీ శ్రేణులతో కలిసి ప్రజలతో మమేకం

జిల్లాలో తొలిరోజు 'సుపరిపాలనలో తొలిఅడుగు' ఘనంగా పడింది. ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలను పంచారు. వైసీపీ హయాంలో అరాచకాలు, అక్రమాలతో నష్టపోయిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏవిధంగా బాగు చేస్తోందో వివరించారు. పింఛన్లు, అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం తదితర సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్న తీరును, పెంచిన సొమ్ములను సవివరంగా ప్రస్తావించారు. ఈ పర్యటనల్లో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. రాజమహేంద్రవరం సిటీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ నియోజకవర్గం కడియంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తరపున టీడీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్ తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని బిక్కవోలు మండలం తొస్సిపూడిలో ప్రారంభించారు. కొవ్వూరు మండలం అరికిరేవులలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, నల్లజర్ల మండలం పోతవరంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. నిడదవోలులో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

రాజమహేంద్రవరం ఒకటో డివిజన్‌లో తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ యాప్‌లో అభిప్రాయాలు నమోదు చేస్తున్న సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

నల్లజర్ల మండలం పోతవరంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు, కొవ్వూరు మండలం అరికిరేవులలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు 'తొలి అడుగు' కార్యక్రమంలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు..

పెరవలి మండలం కానూరు- నడిపల్లికోట రహదారిని నడిచి వెళ్లి పరిశీలిస్తున్న మంత్రి దుర్గేష్

రహదారి దుస్థితిని పరిశీలించిన మంత్రి దుర్గేష్

పెరవలి, జూలై2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కందుల దుర్గేష్ బుధవారం పెరవలి మండలం కానూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కానూరు-నడిపల్లికోట రహదారి అధ్వాన్నంగా ఉందన్న వార్తకు స్పందించారు. స్థానిక నాయకులతో కలిసి కాలినడకన బురదలో నడుచుకుంటూ వెళ్లి ఆ రోడ్డును పరిశీలించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గతంలోనే ఈ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు అయినప్పటికీ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల ఇంకా పనులు ప్రారంభించలేదని, వాతావరణాన్ని బట్టి వెంటనే పనులు ప్రారంభించి పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈలోగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాత్కాలిక చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నిడదవోలు-నరసాపురం రహదారిలో ఆసుపత్రి సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులు ఆయన పరిశీలించారు. కల్వర్టు నిర్మాణంలో చాలా నాణ్యతగా పనులు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను, అధికారులను ఆదేశించారు.

'సుఖీభవ'కు సంసిద్ధం!

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం అమలుకు సర్వం సిద్ధమవుతోంది. ఎట్టకేలకు అనేక వడపోతల అనంతరం వ్యవసాయశాఖ అధికారులు అర్హులైన అన్నదాతల జాబితా సిద్ధంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన రైతుల జాబితాలను గ్రామ స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన రైతుల ఈకేవైసీలు పూర్తిచేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఐటీ చెల్లింపులు చేస్తున్నవారు, భూస్వాముల పేర్లపై పూర్తిగా వడపోత ద్వారా తుది జాబితా ఖరారు చేశారు. అందులోభాగంగా ఉమ్మడి జిల్లాలో 3.97,938 లక్షల మంది రైతులు పథకం పరిధిలోకి వస్తున్నట్టు గుర్తించారు. వీరందరి ఈకేవైసీలు పూర్తిచేసి సుఖీభవ పథకం డబ్బులు జమ చేయడానికి వీలుగా జాబితా తయారు చేశారు. పథకం అమలుకు ఉమ్మడి జిల్లాకు రూ.636 కోట్ల వరకు అవసరం కానుంది. ఈనెల తొలి వారంలోనే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒకేసారి రైతుల ఖాతాల్లో డబ్బుల జమచేయనుంది.

- ఉమ్మడి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం అమలుకు కసరత్తు పూర్తి
- ఎట్టకేలకు సిద్ధమైన అర్హుల జాబితా
- 3.97,938 లక్షల మంది రైతుల ఈకేవైసీలు ఖరారు
- ఈనెల మొదటివారంలోనే కేంద్రం ఇచ్చే డబ్బులతో కలిపి అన్నదాతల ఖాతాల్లో జమ
- పథకం వర్తించని రైతులు దరఖాస్తు చేసుకునేందుకు నిన్నటి నుంచి అవకాశం
- తద్వారా అర్హుల జాబితాకు అదనంగా మరో 4 వేల మంది జతవుతారని అంచనా
- పథకం అమలుకు ఉమ్మడి జిల్లాకు రూ.636 కోట్ల వరకు నిధులు అవసరం

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీడీపీ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని మేనిఫెస్టోలో ప్రకటించింది. అందులో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం ధగాతో మోసపోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో గతనెల్లో ప్రభుత్వం జిల్లాల వారీగా రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులకు పంపింది. జాబితా ప్రకారం రైతుల్లో అర్హులు ఎందరు? అనర్హులు ఎందరో తేల్చాలని ఆదేశించింది. దీంతో దాదాపు మూడు వారాలు జిల్లాల వారీగా అధికారులు గ్రామస్థాయిలో రైతుల వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారు, భూస్వాములు, ఆదాయపు పన్ను పరిధిలో ఉన్న వారి వివరాలను స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా పరిశీలించారు. వీటిని పరిశీలించి అర్హులైన రైతులను గుర్తించారు. ఆతర్వాత వీరి ఈకేవైసీ కూడా పూర్తిచేశారు. ఇలా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పథకానికి 3,97,938 మంది రైతులు అర్హులుగా లెక్క తేల్చారు. వీరందరి ఈకేవైసీలు అన్నీ పక్కాగా నిర్ధారించి డబ్బులు జమ చేయడానికి వీలుగా జాబితా ఖరారు చేశారు. ఇందులో కాకినాడ 1.49,764 మంది రైతులు పథకానికి అర్హత సాధించారు. అయితే ఇదివరకు ప్రభుత్వం పంపిన జాబితాను క్షుణ్ణంగా పరిశీలించగా 21వేల మంది అనర్హులుగా తేలారు. వీటిని మినహాయించి మిగిలిన రైతుల వివరాలను పరిశీలించి అర్హులుగా ఖరారు చేశారు. కోనసీమ జిల్లాలో 1,34,797 మంది రైతులు అర్హులుగా నిర్ధారణ అయ్యారు. అత్యధికంగా లబ్ధిదారులు ఐ.పోలవరం మండలంలో 6,140 మంది ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 1,13,377మంది అర్హులుగా తేలారు. 1,962మంది వివిధ కారణాలతో అనర్హులుగా అధికారులు గుర్తించారు. అయితే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 98 శాతానికి పైగా రైతుల వివరాలు ఈకేవైసీ పూర్తి అయింది. మరోపక్క పథకానికి ఇంకా కొందరు అనర్హులుగా ఉన్న నేపథ్యంలో వీరి నుంచి అర్జీలు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మ్యుటేషన్లు ఇంకా పూర్తికాని రైతులు, ఈనాం భూములు, ఆధార్ సీడింగ్ జరగని రైతులు వేగంగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. వీరి కోసం మంగళవారం నుంచి ప్రభుత్వం ఆన్‌లైన్‌లో అర్హుల పేర్లను పంపేలా వ్యవసాయ శాఖకు లాగిన్‌లో అవకాశం కల్పించింది. దీంతో స్థానిక రైతు సేవా కేంద్రాల్లో అర్జీలు స్వీకరించి పరిశీలన అనంతరం అర్హుల జాబితాలోకి చేర్చనున్నారు. అయితే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం ఖరారైన జాబితాకు అదనంగా నాలుగు వేల మంది వరకు జతయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కాగా ఉమ్మడి జిల్లాలో పథకం అమలుకు కేంద్రం ఇచ్చే డబ్బులు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ.636 కోట్ల వరకు నిధులు వెచ్చించాల్సి ఉంది.

గతంలో మాదిరి కాకుండా..

వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా పేరుతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచింది. కేవలం కేంద్ర వాటాతో కలిపి రూ.13,500 ఇచ్చి చేతులు దులిపేసుకుంది. పైగా అప్పట్లో రైతు భరోసా పేరుతో ఇచ్చిన డబ్బులు కూడా వాయిదాలపై వాయిదా వేస్తూ సకాలంలో డబ్బులు ఇవ్వకుండా అన్నదాతలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. కొందరికే డబ్బులు ఇచ్చి మిగిలిన వారికి నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయకుండా ఉసురుపోసుకుంది. నిధుల భారంతో అర్హులైన రైతులను పథకం నుంచి తప్పించేసి తూతూమంత్రంగా పథకాన్ని అమలు చేసింది. దీంతో అన్నదాతలు వైసీపీ ప్రభుత్వం తీరుపై అప్పట్లో ఎక్కడికక్కడ నిలదీసిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రైతులకు అండగా ఉండడానికి చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించారు. అర్హులైన ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.6,300 కోట్లు కేటాయించారు. అటు పథకం కూడా అర్హులైన రైతులు ఎంతమంది ఉంటే అంతమందికీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ సాకుతో కోతలు వేయకుండా అర్హులందరినీ పథకంలోకి చేర్చాలని వ్యవసాయశాఖను ఆదేశించింది. అయితే పథకం అమలు ఎప్పుడెప్పుడా అని రైతులు ఎదురుచూస్తోన్న తరుణంలో మంగళవారం కొవ్వూరులో పర్యటించిన సీఎం చంద్రబాబు రైతులకు తీపికబురు అందించారు. కేంద్రం త్వరలో ఇచ్చే డబ్బులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. దీంతో రైతుల్లో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది.

అటు సిట్టింగ్.. ఇటు ఇన్‌కం

పర్మిట్ రూం (ఫైల్)

- త్వరలో పర్మిట్ రూమ్‌లు
- ఉమ్మడి జిల్లాలో 452 షాపులు
- 200 రకాల బ్రాండ్లు అందుబాటులో..
- ఆదాయం అంతంత మాత్రమే
- పర్మిట్ రూంలు లేకపోవడమే కారణం
- ప్రతిపాదనల స్థాయిలో కసరత్తు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం వచ్చి కొత్త మద్యం పాలసీ తెచ్చినా.. నాణ్యమైన సరుకు డిపోల నిండా ఉన్నా మద్యం అమ్మకాల్లో ఆదాయం మాత్రం మగతగానే ఉంది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది. దీంతో ఆదాయం ఆశాజనకంగా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్‌రూంలు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడనట్టు వదిలేస్తున్నా.. ఆదాయంలో మెరుగుపడడం లేదు. దీంతో త్వరలో పర్మిట్‌రూంలు ఇవ్వడానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. జగన్ హయాంలో ఎన్నికలు ఉంటాయని తెలిసినా.. రెండేళ్లకు బార్‌లకు లైసెన్సు ఫీజును కట్టించుకున్నారు. వీళ్లకు సెప్టెంబరు దాకా గడువుంది. దీంతో కూటమి ప్రభుత్వం ఏడాది ఆదాయం కోల్పోయింది.

బీర్లు 40 శాతం పెరిగినా..

వైసీపీ ప్రభుత్వంలో బ్రాండెడ్ మందు కావాలంటే గొంతెండిపోయేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్యం పాలసీని ఆసాంతం మార్చేసింది. దీంతో జగన్ జమానాలో పారిపోయిన అంతర్జాతీయ కంపెనీలు మళ్లీ అడుగు పెట్టాయి. లోకల్ తయారీకి స్వస్తి చెప్పి ఆయా కంపెనీల ఒరిజినల్ డిస్టిలరీల్లో తయారైన మద్యాన్ని అందుబాటులో ఉంచుతున్నారు. దరిమిలా నాణ్యమైన మద్యం అన్ని షాపుల్లోనూ దొరుకుతోంది. పైగా అధిక ధరలకూ కళ్లెం పడింది. మద్యం వ్యాపారులకు ప్రభుత్వం కమిషనూ పెంచింది. కానీ ఖజానాకు జమ అవుతున్న సొమ్ములో మాత్రం పెరుగుదల కనిపించడం లేదు. ఉదాహరణకు జిల్లాలోని రాజమహేంద్రవరం డిపోకు సంబంధించి వైసీపీ ప్రభుత్వంలోనూ, కూటమి సర్కారులోనూ అంతే ఆదాయం వస్తోంది. వేసవిలో సాధారణంగా బీర్ల అమ్మకాలు ఏరులై పారతాయి. కానీ ఈసారి ఓ 40 శాతం మేర బీర్ల అమ్మకాల్లో పెరుగుదల కనిపించినా.. ఆ మేరకు మిగతా బ్రాండ్ల మద్యం అమ్మకాల్లో తరుగుదల నమోదు కావడంతో రాబడి లెక్కల్లో మార్పు లేకుండా పోయింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి నడుస్తోంది. ఇప్పుడు పర్మిట్‌రూమ్‌లిస్తే ఆదాయం పెరగొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్నట్టే ఇప్పుడూ నమోదవుతూ ఉంది. వైసీపీ ప్రభుత్వంలో నాసిరకం మద్యం రోజుకు ఉమ్మడి తూర్పులో రూ.10 కోట్ల మేర అమ్మకాలు ఉంటే.. ఇప్పుడు నాణ్యమైన సరుకు.. 200 రకాల బ్రాండ్లు అందుబాటులో ఉన్నా అంతే విక్రయాలు ఉండడం గమనార్హం. దీంతో మద్యం అమ్మకాల ద్వారా ఆదాయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది.

పర్మిట్ రూంలు ఇస్తే..

బార్‌లలో అదనపు ధరలు వసూలు చేస్తుండడం, పరిశుభ్రత పట్టించుకోకపోవడం వంటి కారణాలతో మద్యం షాపుల వద్ద తాగేసి వెళ్లడానికి మందుబాబులు మొగ్గు చూపుతున్నారు. అయితే పర్మిట్‌రూంలు లేకపోవడంతో సిట్టింగ్‌కి ఇబ్బందిపడుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో బార్‌లకు లైసెన్సు ఫీజును రెండేళ్లకు జమ చేసుకొంది. వాళ్లకు ఈ సెప్టెంబరు వరకూ సమయం ఉంది. దీంతో కూటమి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చినా రాబడిలో పెద్దగా ఫలితం కనిపించడం లేదు. దీంతో ఈ సెప్టెంబరు నుంచి పర్మిట్ రూంలు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్తగా బార్ పాలసీ కూడా రానుంది. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త బార్ పాలసీలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నారు. అంటే ఆ మండలానికి కేటాయించిన షాపులు మండల పరిధిలో ఎక్కడైనా పెట్టుకోవచ్చు. మండల కేంద్రాల్లో జన సంచారం ఎక్కువగా ఉంటుందని అక్కడే షాపులు పెట్టారు. దీంతో కాస్త పెద్ద గ్రామాల్లో సైతం మద్యం దుకాణం అందుబాటులోకి రాలేదు. ఇది కూడా రాబడిపై ప్రతికూల ప్రభావం చూపింది. ఇప్పుడు పర్మిట్‌రూంలు ఇవ్వడంతోపాటు మినీ మద్యం షాపులను ఏర్పాటుచేసే యోచన ఉంది.

● సరుకు ఫుల్..

వైసీపీ హయాంలో జగన్ పిచ్చి మందు అందుబాటులో ఉండేది. చీప్‌లిక్కరుకు కూడా రూ.150 లాగేయడం జరిగేది. పైగా ఏరోజు ఏ చిత్రమైన పేరుతో అందుబాటులో ఉంటుందో తెలియని పరిస్థితి ఉండేది. డిపోల్లో కూడా నాసిరకం మద్యం మాత్రమే ఉండేది. అది కూడా రేషన్ విధానంలో షాపులకు ఇచ్చేవారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం పాలసీపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయించారు. జగన్ జమానాలో రాష్ట్రం నుంచి పరుగు పెట్టిన ఎంసీ, సియాగ్రమ్స్ వంటి అంతర్జాతీయ కంపెనీలను రప్పించారు. ఇప్పుడు టిన్ బీర్లతోసహా దాదాపు 200 రకాల బ్రాండ్ల సరుకు వస్తోంది. ఏపీఎస్‌బీసీఎల్ డిపోల నిండా మద్యం ఉంది. కానీ విక్రయాల రాబడి మాత్రం

● ఉమ్మడి జిల్లాలో 452 దుకాణాలు

తూర్పుగోదావరిలో 135, 20 బార్లు.. కాకినాడ జిల్లాలో 171, 13 బార్లు.. కోనసీమ జిల్లాలో 146 మద్యం దుకాణాలు 10 బార్లు ఉన్నాయి. మొత్తంగా 452 మద్యం షాపులు 43 బార్లు ఉన్నాయి. ప్రభుత్వం బార్లకు మినహా అన్ని షాపులకూ పర్మిట్‌రూంలు ఇవ్వాలని యోచిస్తోంది. 2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ.5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. ఉమ్మడి తూర్పులో కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు.. మిగతావి మునిసిపాలిటీలు, పంచాయతీలున్నాయి. పర్మిట్‌రూంల ద్వారా ఏడాదికి ప్రభుత్వానికి రూ.30 కోట్ల వరకూ జమకానుంది.

సీఎం చంద్రబాబుకు అజ్జరం ఇత్తడి జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

సీఎం చంద్రబాబుకు అజ్జరం ఇత్తడి జ్ఞాపిక

- తయారీ పరిశ్రమ గురించి వివరించిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి

కొవ్వూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మంగళవారం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అజ్జరం ఇత్తడి జ్ఞాపికను కలెక్టర్ పి.ప్రశాంతి అందజేశారు. తాళ్లపూడి మండలం మలకపల్లి విచ్చేసిన చంద్రబాబుకు అజ్జరం కళాకారులు తయారుచేసిన ఈ ఇత్తడి డిన్నర్ సెట్, జ్ఞాపికను అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గ పరిధిలోని పెరవలి మండలం అజ్జరం గ్రామంలో ఇత్తడి వస్తువుల తయారీపై 300 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని సీఎంకు వివరించారు. అజ్జరం గ్రామంలో ఇత్తడి వస్తువుల తయారీ పరిశ్రమకు అంతర్జాతీయ మార్కెట్‌లో అవకాశాలు, శిక్షణ, ప్రోత్సాహకాల గురించి ముఖ్యమంత్రి దృష్టికి కలెక్టర్ తీసుకువెళ్లారు. చేతివృత్తుల వారసత్వానికి ఆ గ్రామం ప్రతిరూపం అన్నారు. రెండు శతాబ్దాల నుంచి వీరు ఈ చేతివృత్తుల సంప్రదాయం కలిగి ఉన్నారన్నారు. ఇత్తడి, కాంస్యంతో మతపరమైన ఆచారాల్లో ఉపయోగించే పవిత్ర పాత్రలను శ్రద్ధతో తయారుచేస్తారన్నారు. కళాకారుల పనితనానికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందన్నారు. రాష్ట్రప్రభుత్వం చేతివృత్తుల వారసత్వాన్ని గుర్తించి, ప్రోత్సహించడంపై ముఖ్యమంత్రికి అజ్జరం కళాకారుల తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.

పెండ్లం ధరలు పతనం!

- ఎకరానికి కౌలుతో కలిపి రూ.లక్షా 50 వేల ఖర్చు
- పది టన్నుల పెండ్లం రూ.40 వేలకు కొనుగోలు.. కౌలు కూడా రాదు..

దేవరపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పెండ్లం ధరలు పతనం కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో ఎక్కువగా పెండ్లం సాగు చేస్తున్నారు. ఈ ఏడాది పెండ్లం ధరలు పతనం కావడంతో కనీసం పెట్టుబడులు రావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 300 ఎకరాల్లో పెండ్లం సాగవుతోంది. రెండేళ్ల కిందట పది టన్నుల లోడు 2లక్షల 50వేల నుంచి 4 లక్షల ధర పలికిందని.. గతేడాది, ఈ ఏడాది రైతులకు ఈ పంట తీవ్ర నష్టం కలిగించిందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పది టన్నుల పెండ్లం లోడు రూ.40 వేలకు కొనుగోలు చేస్తున్నారని, దీంతో కనీస కూలి ధరలు కూడా రావని అన్నారు. ఎకరం పెట్టుబడి, కౌలు కలిపి రూ.లక్షా50వేల వరకు ఖర్చవుతుందని, కనీసం కౌలు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది తీవ్రనష్టాలు వాటిల్లుతున్నాయని, ఈ పంట ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌కి ఎగుమతి అవుతుంటాయి. ధరలు పతనం కావడంతో కొనేనాథుడు లేక కొంత మంది తవ్వకుండా వదిలేయడం, తవ్విన పెండ్లాన్ని బస్తాలతో లాట్లు పెడుతున్నారు. వర్షాలు పడితే పెండలం మొలకవచ్చి పాడై పోతాయని ఆందోళన చేస్తున్నారు.





పొలంలో తవ్విన పెండ్లం.. లాట్‌గా పెట్టిన పెండ్లం బస్తాలు

ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి

నేను నాలుగెకరాలు పెండ్లం సాగు చేస్తున్నాను. రెండేళ్లుగా ధరలు పెరగక తీవ్రంగా నష్టపోయాను. కిలో ధర రూ.4కి పడిపోయింది. దీనివల్ల కనీసం పెట్టుబడులు కూడా రావు.

- కూచిపూడి సత్యనారాయణ, పల్లంట్ల

కౌలు కూడా వచ్చే పరిస్థితి లేదు

ఆరెకరాల్లో పెండ్లం పంటవేశాను. ఈ ఏడాది 10 టన్నుల లోడు ధర ఒక్కసారిగా రూ.40 వేలకు పడిపోవడంతో కౌలు కూడా రాదు.

- యండ్రప్రగడ వెంకట సూర్యప్రసాద్, పల్లంట్ల

ఉద్యోగం ఇస్తే..ఆర్థిక ప్రోత్సాహం

- యజమానికి.. ఉద్యోగికీ లబ్ధి
- కొలువుల కల్పనే ధ్యేయంగా కొత్త పథకం
- పీఎఫ్ రీజనల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

రాజమహేంద్రవరం, జూలై2(ఆంధ్రజ్యోతి): కొలువుల కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పథకాన్ని అమలు చేస్తోందని రీజనల్ పీఎఫ్ కమిషనర్-2 కె.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన వివరాలను వెల్లడించారు. 'ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఈఎల్ఐ) పథకం' పేరుతో అమలుచేసే ఈ కొత్త పథకానికి సంబంధించి ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించిందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అటు యజమానులకు ఇటు ఉద్యోగులకు కూడా ఆర్థికంగా మేలు చేకూరుతోందని చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య కొత్తగా ఉద్యోగులను నియమించుకుంటే యజమానులకు నెలకు రూ.3వేలు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. ఇలారెండేళ్లు ఇస్తారని, తయారీ రంగా నికైతే నాలుగేళ్లపాటు ఈ ప్రోత్సాహం ఇస్తారన్నారు. అలాగే ఉద్యోగులకు ఆరు నెలలకు రూ.7500, ఏడాది గడిచాక రూ.7500 డీబీటీ విధానంలో నేరుగా వారి బ్యాంకు ఖాతాలకేజమ అవుతుందన్నారు. అయితే తప్పనిసరిగా ఈపీఎఫ్‌లో ఎన్‌రోల్‌మెంట్ చేయించుకోవాలని చెప్పారు. ఆయా ఉద్యోగులు అంతకుముందు వేరొకచోట ఉద్యోగిగా పనిచేసి ఉండకూడదన్నారు. టర్నోవర్‌తో సంబంధం లేకుండా ఆయా కంపెనీలకు ఈ ఆర్థిక చేయూత అందుతుందని తెలిపారు. ఉద్యోగికి జీతంగా నెలకు రూ.10వేల వరకూ ఇస్తే రూ.వెయ్యి, రూ.10వేల నుంచి రూ.20వేల వరకూ ఇస్తే రూ.2వేలు, ఆపైబడి రూ.1లక్ష వరకూ జీతం అందజేస్తే రూ.3వేలు ఆయా యాజమాన్యాలకు జమ అవుతుందని ఆయన వివరించారు. తమ పరిధిలోకి వచ్చే ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి, యానాంలోని ఔత్సాహికులు, వ్యాపారులు, యాజమాన్యాలు ఉద్యోగ కల్పనకు చొరవచూపడం ద్వారా పథక లబ్ధిని పొందాలని కోరారు. కొత్త వ్యాపారం /సంస్థను ఏర్పాటుచేసినా ఉద్యోగాలు కల్పిస్తే ఈ పథకం వర్తిస్తుందన్నారు. పీఎఫ్‌లో మాత్రం తప్పనిసరిగా ఎన్‌రోల్ చేసుకోవాలని చెప్పారు. వివరాలకు పీఎఫ్ కార్యాలయాల్లో సంప్రదించాలని ఆయన సూచించారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిడదవోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : నిడదవోలు మండలం తాడిమళ్ళ గ్రామపరిధిలో 11 కేవీ ఫీడర్ నిర్వహణలో భాగంగా 4వతేదీ శుక్రవారం ఉదయం 8నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తిందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభం

కొవ్వూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని సమపాళ్ళలో ముందుకు తీసుకువెళుతుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా కొవ్వూరు మండలం ఆరికిరేవుల గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజలు, గ్రామ సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వయోవృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, డయాలసిస్ పేషెంట్లకు రూ.10వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయినవారికి రూ.15వేలు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లులకు తల్లికి వందనం రూ. 15వేలు, సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్‌లు ఉచిత పథకంలో ఇప్పటికే ఒక సిలిండర్ అందించామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక 16,340 పోస్టులకు మెగా డీఎస్సీ కింద పరీక్షలు నిర్వహించామన్నారు. మెగా జాబ్‌మేళాలు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. మరమ్మతులకుగురైన రోడ్లలో గోతులు పూడ్చామన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, మద్దిపట్ల శివరామకృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, సూరపనేని చిన్ని, చావా శ్రీనివాసరావు, గుత్తా రమణ, యనమదల శివరామకృష్ణ, వట్టికూటి వెంకటేశ్వరరావు, మరపట్ల కళాధర్, పెనుమాక జయరాజు, వరిగేటి కాంతరాజు, గారపాటి రామచంద్రరావు పాల్గొన్నారు.

నెలటూరులో కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

నిడదవోలులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కూటమి పథకాలపై అవగాహన కల్పిస్తున్న కొమ్మిన వెంకటేశ్వరరావు

సోషల్ మీడియాలో టీడీపీ శ్రేణులు ఉత్సాహంగా ఉండాలి

చాగల్లు: శ్రేణులు సోషల్ మీడియా వేదికగా ఉత్సాహంగా ఉండాలని ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయాలని, లైక్‌లు, షేర్‌లు చేయాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని నెలటూరు శ్రీసీతారామా కళ్యాణ మండపంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జరిగిన టీడీపీ మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేయడంలో విఫలమై ఎన్నికల్లో ఓటమి చెందినట్లు ఆయన చెప్పారు. అటువంటి పొరపాట్లు మరలా జరక్కుండా నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని, వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసి ప్రచారం చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకే పదవులు లభిస్తాయని అందుకు సంబంధించిన సమాచారంను పార్టీ అధిష్టానం తనవద్ద భద్రపరుచుకుంటుందని చెప్పారు. సామాజికభద్రత పెన్షన్‌లు ప్రవేశపెట్టిన ఘనత ఎన్‌టీ ఆర్‌కి దక్కుతుందని వాటిని రూ.4వేలుకు పెంచిన గొప్పతనం చంద్రబాబుదన్నారు. తల్లికి వందనం పథకంలో కుటుంబంలోని అందరు పిల్లకు వేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వందే అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రూ.20వేలు వంతున రైతులుకి త్వరలోనే వాయిదాల పద్ధతిలో వేస్తామన్నారు. ఈసందర్భంగా నెలటూరు గ్రామంలో పలు వీధుల్లో పర్యటించి ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అములు చేస్తున్న పథకాలపై కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ప్రజల నుండి కొత్త పెన్షలు మంజూరు, రోడ్లు, డ్రైన్‌లు వంటి సమస్యల నాయకులు దృష్టికి తీసుకొచ్చారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ళ శ్రీరామ్‌చౌదరి, మాజీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు, టీడీపీ నాయకులు కరుటూరి సతీష్, యడ్లపల్లి రకారావు, తాళ్ళూరి ప్రసాద్, మద్దిపాటి వీరరాఘవులు, గారపాటి శ్రీనివాసరావు, తాళ్ళూరి శ్రీనివాసరావు, కోడూరి రామకృష్ణ, కూచిపూడి దుర్గారావు, అబ్బూరి సీతారాముడు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

నిడదవోలు: సుపరిపాలనలో ఇది తొలి అడుగు అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా పథకాలు అమలుచేస్తూ ముందుకు సాగుతుందని పట్టణ టీడీపీ అధ్యకుడు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, చేపట్టబోయే కార్యక్రమాలపై ఇంటింటా కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, కాళ్ళ లక్ష్మణరావు, మంచింశెట్టి గోవిందరాజు, సూర్యకాంతం పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

నల్లజర్ల: కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మంగళవారం పోతవరంలో తొలి అడుగు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలన లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి-సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని వైసీపీ ఆర్థిక సంక్షోభంలో నెట్టడంతో రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు సైతం అనేక ఇబ్బందులుపడి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు చెప్పారు. ఎంతభారం అయినా రాష్ట్రంలో తల్లికి వందనం సొమ్ములు ప్రతితల్లి ఖాతాలో జమచేశామన్నారు. అనంతరం పోత వరం-యర్నగూడెం సీసీ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పద్మశ్రీ, టీడీపీ మండలాధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పసుమర్తి రతీష్, మాజీ మండలాధ్యక్షుడు ఏలేటి సత్యనారాయణ (జెడి). గన్నమనేని వెంకటేశ్వరరావు, అబ్బూరి పట్టియ్య, అబ్బూరి నరేష్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలలు బంద్

కొవ్వూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలలపై తీసుకుంటున్న ఏకపక్ష చర్యలను నిరసిస్తూ గురువారం పాఠశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ కొవ్వూరు జోన్ సెక్రటరీ పి.వెంకటరత్నం తెలిపారు. అధికారులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై 3 మేన్ కమిటీల తనిఖీలను అమలు చేయడం దురదృష్టకరమన్నారు. తప్పుడు ఫిర్యాదులు ఆధారంగా నోటీసులు జారీచేసి యాజమాన్యాలను ఆవేదనకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 55శాతం విద్యార్థులకు సేవలందిస్తున్న ప్రైవేటు పాఠశాలలకు షోకాజ్ నోటీసులతో వేధించడం, పాఠశాలల గుర్తింపును రద్దుచేస్తామని బెదిరించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ప్రైవేటు పాఠశాలలు బంద్ చేపడుతున్నామన్నారు.

తాళ్లపూడి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల యాజమాన్య యూనియన్ నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జూలై 3వ తేదీన ప్రవేటు పాఠశాలలు బంద్ తలపెట్టినట్లు తాళ్లపూడి మండల ప్రైవేటు పాఠశాలల యూనియన్ సభ్యులు తెలిపారు. ఎంఈవో బాలామణికి, ఏంఈవో-2 నెహ్రూజీలకు బంద్ నోటీసులు అందజేశారు. పలువురు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

నల్లజర్లలో ఎంఈవోకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

నల్లజర్ల: కొంతమంది అధికారులు చేస్తున్న ఏకపక్ష చర్యలపై గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలన్నీ మూసివేస్తున్నట్లు ప్రైవేటు పాఠశాలల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన వినతిపత్రాన్ని బుధవారం ఎంఈవో సత్యనారాయణకు అందించారు.

సీఎం చంద్రబాబుకు మెప్మా, డ్వాక్రాలు మానస పుత్రికలు

- మంత్రి దుర్గేష్

నిడదవోలు, జూలై 2(ఆంధ్ర జ్యోతి): కార్పొరేషన్, మున్సిపాలిటీలలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు త్వరితగతిన సేవలు అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో డిజిటల్ విధానానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దర్గేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మెప్మా రిసోర్స్‌పర్సన్స్ కు ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిసోర్స్‌పర్సన్స్‌కు పనిభారం సమయాభావం తగ్గించాలనే ఉద్దేశంతోనే ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నామన్నారు. మెప్మా, డ్వాక్రాలు సీఎం చంద్రబాబు మానసపుత్రికలని మహిళల సంక్షేమానికి సాధికారతకు కూటమిప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ డిజిటల్ విధానంతో మెప్మాలో మరింత పారదర్శకంగా సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

నిడదవోలులో మెప్మా రిసోర్స్ పర్సన్స్‌కు ట్యాబ్‌లు అందిస్తున్న మంత్రి దుర్గేష్

అదుపుతప్పి లోడు లారీ బోల్తా

- తప్పిన పెను ప్రమాదం

నల్లజర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దూబచర్ల- కొత్తగూడెం రహదారిలో పామాయిల్ లోడుతో వెళుతున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. బుధవారం నల్లజర్ల నుంచి అయ్యవరం అయిల్‌పాం ఫ్యాక్టరీకి 25 టన్నుల అయిల్‌పాం గెలల లోడుతో వెళుతున్న లారీ రోడ్డు మార్జిన్‌కు వెళ్ళడంతో అదుపు తప్పి ప్రక్కనే ఉన్న డ్రైనేజీలోకి పడిపోయింది. ఈ మార్గంలో నిత్యం వందలాది మంది భక్తులు కాలినడకన ద్వారకాతిరుమల వెళుతుంటారు. ఆ సమయంలో ఎవరూ రాకపోవడం, వాహనాలు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. డ్రైవర్ చాకచక్యంగా వాహనం నుంచి తప్పించుకోవడంతో ఎటు వంటి గాయాలు కాలేదు.

కొత్తగూడెంలో అదుపు తప్పి బోల్తా పడిన అయిల్ పాం లోడు లారీ

కోనేరు మురళిని పరామర్శించిన టీటీడీ చైర్మన్ నాయుడు

పుత్రవియోగంతో బాధపడుతున్న కోనేరు మురళిని పరామర్శిస్తున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

రాజమహేంద్రవరంసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): పుత్రవియోగతంతో బాధపడుతున్న ప్రముఖ టీడీపీ నాయకుడు కోనేరు మురళిని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరామర్శించారు. బుధవారం రాజమహేంద్రవరంలో మురళి నివాసంలో జరిగిన చినకార్యం కార్యక్రమంలో చైర్మన్ బీఆర్‌నాయుడు పాల్గొని కోనేరు సుష్మంత్ వెంకట్ చిత్రపటానికి నివాళులర్పించారు. తన ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా అమలాపురం ఎంపీ హరీష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, విజయవాడ తూర్పుమాజీ ఎమ్మెల్యే ఎండీ రవీంద్రనాథ్, రుడాచైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, ఎండోమెంట్ కమిషనర్ కోడూరి శ్రీరామచంద్రమోహన్, టీడీపీ హెల్త్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవిరామ్ కిరణ్ గోరంట్ల,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు కోనేరు మురళి నివాసానికి చేరుకుని సుష్మంత్ వెంకట్ చిత్రపటానికి నివాళులర్పించారు. కోనేరు మురళిని పరామర్శించారు.

నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై కేసులు నమోదు

స్కూల్ బస్సులు తనిఖీ చేస్తున్న మోటారు వెహికల్ అధికారులు

కొవ్వూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై కేసులు నమోదుచేసినట్లు కొవ్వూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.వి.శివప్రసాద్ తెలిపారు. కొవ్వూరు, నిడదవోలు రహదారిలో బుధవారం స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మోటారు వాహనాల చట్ట ప్రకారం స్కూల్ బస్సులలో పాటించాల్సిన నిబంధనలు అతిక్రమించిన వారిపై 8కేసులు నమోదు చేశారు. రూ.84,300లు అపరాద రుసుములు విధించారు. బస్సులలో అటెండెంట్ లేకపోవడం, అగ్నిమాపక యంత్రాలు, ఫైర్ అలారం ఏర్పాటు చేయకపోవడం, లైసెన్సులు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని, స్కూల్, కళాశాల వాహనాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బస్సులలో ప్రయాణించే విద్యార్థులకు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ తనిఖీలలో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి.లక్ష్మీప్రవీణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలి

- 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి : సీఐటీయూ

సమ్మె ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సుందరబాబు, హమాలీ కార్మికులు

తాళ్లపూడి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): హమాలీ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలని, నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో హమాలీ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక సాయిబాబా కల్యాణ మండపం వద్ద రైస్‌మిల్లుల హమాలీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సుందరబాబు మాట్లాడుతూ కేంద్రలో బీజేపీ, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ దేశవ్యాప్తంగా కోట్లాది కార్మికులు, రైతులు సమ్మెలో పాల్గొంటారని హమాలీ కార్మికులు సైతం పెద్దసంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను పెద్ద కంపెనీల యజమానులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల శ్రమను దోపిడీచేసే విధంగా చట్టాలను మారుస్తున్నారని మన హక్కులను మనం కాపాడుకోవాలంటే కార్మిక వర్గం ఐక్యతగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్.వెంకటేశ్వరరావు, రాచర్లవిష్ణు, వర ప్రసాద్, శేషగిరి, శ్రీనివాస్,ధర్మయ్య హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ వేంకటేశ్వరరావుకు నివాళి

గౌరీపట్నంలో ఆండ్రూ వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

దేవరపల్లి, జూలై2 (ఆంధ్రజ్యోతి): గౌరీపట్నం గ్రామానికి చెందిన మండల టీడీపీ అధ్యక్షుడు, జిల్లా క్వారీ అండ్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆండ్రూ అనిల్ తండ్రి మాజీ సర్పంచ్ ఆండ్రూ వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందడంతో బుధవారం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గౌరీపట్నంలో ఆండ్రూ వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుమారుడు ఆండ్రూ అనిల్‌ను పరామర్శించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా క్వారీ అండ్ క్రషర్స్ అసోసియేషన్ సభ్యులు గౌరీబాబు, కనకేశ్, సూర్యనారాయణ రాజు, దేవరపల్లి మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు సుంకర దుర్గారావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు కరుటూరి శ్రీనివాస్, టీడీపీ నాయకులు యాగంటి సాయిబాబు, చెరుకూరి కృష్ణాజీ పరామర్శించినవారిలో ఉన్నారు.

ముసిరేసింది

- కొవ్వూరులో ఎడతెరిపి లేని వర్షం
- లోతట్టు ప్రాంతాలు జలమయం

కొవ్వూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : కొవ్వూరు పట్టణ, మండలంలో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా ముసురు పట్టుకుంది. గత రాత్రి నుంచి ఆకాశం మేఘావృతమై ఏకదాటిగా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో పాఠశాలలకు, కార్యాలయాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులకు గురయ్యారు. వర్షంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి, వ్యాపారాలు వెలవెలబోయాయి. లోతట్టు ప్రాంతాలు, రహదారి గోతులలో వర్షపునీరు చేరి వాహనదారులకు అసౌకర్యాన్ని కలిగించాయి. ఫైర్‌స్టేషన్ ఆవరణ అంతా వర్షపునీటితో నిండిపోయింది. పట్టణ పోలీ స్టేషన్, కోర్టు ప్రాంగణాలలో వర్షపునీరు నిల్వ ఉండడంతో ఆయా పనులు నిమిత్తం కార్యాలయాలకు వచ్చే వారంతా అవస్థలు పడ్డారు. లోతట్టు ప్రాంతాలలో వర్షపునీరు చేరడంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు.

కొవ్వూరు ఫైర్‌స్టేషన్ ఎదుట నిలిచిన వర్షం నీరు

వేంకటేశ్వరరావు మృతి బీజేపీకి తీరనిలోటు

నిడదవోలు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ సీనియర్ నాయకుడు మాట్ల వెంకటేశ్వరరావు మృతి బీజేపీకి తీరనిలోటని రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కె.లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. బుధవారం నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో బీజేపీ నాయకుడు మాట్ల వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిమి రాధాకృష్ణ, బండి సత్యనారాయణ, చింతల బాలాజీ, దేవన పాపారావు పాల్గొన్నారు.

ఎరువుల వాడకంలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

సత్యవాడలో వరినారుమడుల వద్ద రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో రాజారావు

ఉండ్రాజవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): రైతులు ఎరువులు, పురుగుమందులు పొల్లాల్లో వాడేటపుడు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.రాజారావు చెప్పారు. బుధవారం సత్యవాడ, కాల్ధరి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాజారావు మాట్లాడుతూ రైతులు విధిగా భూసారపరీక్షలు చేయించుకోవాలన్నారు. భూసారాన్ని పెంచడానికి రైతులు పచ్చిరొట్ట, పైరు పెంపకం వేయాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసేటపుడు జాగ్రత్తలు పాటించి నాణ్యమైన వాటిని కొనుగోలు చేయాలన్నారు. వరి, మినుము, అరటి సాగు చేసే రైతులు పంటల బీమా చేయించుకోవాలని ఏవో రాజారావు పేర్కొన్నారు. నారుమడులు, నాట్లు వేసే సమయాల్లో రైతులు సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో సూచించారు. అనంతరం నారుమడులు వద్దకు రైతులను తీసుకువెళ్లి సస్యరక్షణ చర్యలు ఏవో రాజారావు వివరించారు. ఆయా గ్రామాల నాయకులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

కొవ్వూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ 13వ వార్షికోత్సవాన్ని కొవ్వూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కొల్లి సాక్షిబాబు ఆధ్వర్యంలో బుధవారం యుఎస్ఏ నుంచి విచ్చేసిన బిషప్ డాక్టర్ జి.విలియమ్స్, డాక్టర్ జి.మనషేలు ముఖ్య అతిథులుగా పాల్గొని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాలకు చెందిన ఎన్‌సీపీ నాయకులు వి.విల్సన్, ఎం.హిజ్కియారాజు, జి.మధు, ఎన్.జాన్‌విక్టర్, బిషప్ జోషఫ్, సిస్టర్ షారోన్‌జ్యోతి, వి.అబ్రహం, కె.సంతోష్, కె.శ్యాంబాబు, టి.పాల్‌రాజులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం

నిడదవోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటుచేస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సమిశ్రగూడెం ఎస్ఐ బాలాజీ అన్నారు. బుధవారం నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో తిమ్మరాజుపాలెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ బండి అరుణ కుమారి, సెక్రటరి ఎన్‌వీవీఎస్ రామచంద్రరావు, గౌరీరావు, సుంకవల్లి శ్రీధర్, దాపర్తి రాధాకృష్ణ పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎస్ఐ బాలాజీ

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
1
గురువారం 3 జూలై 2025

విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా జడ్జి శ్రీదేవి

5న జాతీయ లోక్ అదాలత్

ఏలూరు క్రైం, జులై 2(ఆంధ్రజ్యోతి):జిల్లాలో అన్ని కోర్టులలో ఈనెల 5న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి ఎస్ శ్రీదేవి చెప్పారు. జిల్లా కోర్టు హాలులో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్జి శ్రీదేవి మాట్లాడారు. రాజీ అయ్యే కేసులను లోక్‌అదాలత్ ద్వారా త్వరితగతిన పరిష్కారం చేసుకోవచ్చన్నారు. మార్చి 8న జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో 6 వేలకు పైగా సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కారమయ్యాయన్నారు. ప్రస్తుతం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 4633 రాజీకాదగిన కేసులు గుర్తించామని, 1891 క్రిమినల్, 2501 సివిల్, 241 ఇతర కేసులు ఉన్నాయన్నారు. కేసుల రాజీపై కక్షిదారులకు న్యాయవాదుల ద్వారా అవగాహన కలిగించాలని జిల్లాలోని బార్ అసోసియేషన్ అధ్యక్షులను కోరినట్లు జడ్జి తెలిపారు. కేసు పరిష్కారం తరువాత ఇరుపార్టీల వారు సంతోషంతో ఇంటికి వెళతారన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌కు జిల్లాలో 34 బెంచ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి రాలేని కక్షిదారులు ఆన్‌లైన్ ద్వారా కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోనే సీతారాం పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తోన్న డీఎంహెచ్‌వో మాలిని

డెంగీ నివారిద్దాం

ఏలూరులో అవగాహన ర్యాలీ

ఏలూరు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):జాతీయ డెంగీ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ, మలేరియా విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని జిల్లా వైద్యాధికారి మాలిని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ డెంగీ జ్వరానికి చికిత్సలేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, జంగారెడ్డిగూడెం, నూజివీడు ఏరియా ఆసుపత్రుల్లో డెంగీ నిర్ధారణకు మ్యాక్ ఎలీజా పరీక్షల కిట్లను అందుబాటులో ఉంచామన్నారు. తీవ్రమైన జ్వరం, కండరాల నొప్పులుంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆరోగ్య కార్యకర్త, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్, పీహెచ్‌సీలో కూడా సంప్రదించవచ్చన్నారు. పరిసరాలు, నీటి నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ర్యాలీ అనంతరం జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇమ్యునైజేషన్ ఆఫీసర్ శోభ, ఏవో గంగాభవాని, జిల్లా మలేరియా అధికారి ప్రసాద్, అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విస్తారంగా వర్షాలు

ఏలూరు సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి):బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి కారణంగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పగలు తెరిపినిచ్చినా రాత్రి 10 గంటల తర్వాత జోరు వాన పడుతోంది. ఈదురుగాలి, ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. గడచిన 24 గంటల్లో జిల్లాలో అత్యధికంగా వేలేరుపాడు మండలంలో 103.2 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. కుక్కునూరులో 82, పోలవరంలో 28.4, కొయ్యలగూడెం 25.6, బుట్టాయగూడెం 17.4, జంగారెడ్డిగూడెం 16.6, లింగపాలెం 13.8, ఉంగుటూరు 13.2, ముసునూరు 12.4, టి.నరసాపురం 12.2, నిడమర్రు 11.8, పెదవేగి 9.8, ద్వారకాతిరుమల 9.4, జీలుగుమిల్లి 9, కామవరపుకోట 8.8, చింతలపూడి 8.2, ఆగిరిపల్లి 7.6, చాట్రాయి 7.4, నూజివీడు 6.8, ఏలూరు రూరల్ 6.2, ఏలూరు అర్బన్ 6.2, కలిదిండి 5.6, ముదినేపల్లి 5.4, దెందులూరు 5.2, భీమడోలు 5.2, కైకలూరు 3.8, మండవల్లిలో 2 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది.

ముగిసిన మెగా డీఎస్సీ పరీక్షలు

ఏలూరు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):డీఎస్సీ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. గతనెల 6న ఆన్‌లైన్ పరీక్షలు ప్రారంభంకాగా 23రోజులపాటు జరిగాయి. జిల్లాలోని 3 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు మొత్తం 17,386 మంది అభ్యర్థులను కేటాయించగా, వారిలో 16,154మంది హాజరయ్యారు. మొత్తం 1232 మంది గైర్హాజరయ్యారు. చివరిరోజు మంగళవారం జరిగిన పరీక్షకు ఉదయం షిఫ్ట్‌లో 520 మంది అభ్యర్థులకుగాను 507మంది, మధ్యాహ్నం షిఫ్ట్‌లో 476 మందికి 454మంది హాజరయ్యారు.

పరుశురాముడిగా జగన్నాథుడు

ఎస్‌సీఈఆర్‌టీకి యూపీ స్కూళ్ల డీగ్రేడ్ ఫైలు

ఉన్నతాధికారుల పరిశీలన

లోపలి పేజీలో..

తొలి అడుగు.. అదుర్స్

"ఎలా ఉన్నారు.. పింఛన్ పెంచి ఇస్తున్నాం కదా. సంతృప్తిగా ఉందా..?

"తల్లికివందనం మీకు అందిందా. ఎంత మంది పిల్లలున్నా ఇచ్చిన మాటకు నిలబడి మీ ఖాతాల్లో వేశాం. మీరు పిల్లలు సంతోషంగా ఉన్నారా..?

"ఊళ్లోకి రావాలంటే గతంలో రోడ్డంతా గోతులే. ఇప్పుడవి లేవు కదా, ధాన్యం డబ్బులు ఇంతకు ముందు నెలలు తరబడి పెండింగ్. ఇప్పుడా పరిస్థితి లేదుగా..?

"ఊళ్లో అవసరాలు ఇంకేం కావాలి. మీరు అడగండి.. మేం ఇస్తాం.. కూటమి ప్రభుత్వం మీది స్వేచ్ఛగా ఉండండి. ప్రభుత్వానికి మద్దతివ్వండి. ఏదైనా కావాలంటే భయం లేకుండా అడగండి. కొద్దిగా ఆర్థికంగా స్థిమితపడిన తర్వాత అన్ని పనులు పూర్తి అవుతాయి. సుపరిపాలనలో ఏడాది పేరిట ఇంటింటికి వెళ్లినప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానికులను ఇలా పలకరించారు..

పెదవేగిలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ మహేశ్, ఎమ్మెల్యే చింతమనేని, నూజివీడు మండలంలో ప్రజల్లో మంత్రి పార్థసారథి

- పల్లె, పట్టణం వైపు కదలిన ఎమ్మెల్యేలు
- మంత్రి, ఎంపీ, నేతలకు ప్రజల స్వాగతం
- ఉత్సాహంగా పార్టీ కేడర్
- అన్నిచోట్ల అనూహ్య స్పందన
- వర్షం పడుతున్నా తొలి అడుగులో అడుగేసిన జనం
- చేసింది నచ్చిందా.. ఎమ్మెల్యేల ఆరా
- ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలు అమలు
- పాలన బాగుందంటూ జనం కితాబు
- తొలిరోజే జిల్లాలో కలియతిరిగిన టీడీపీ శ్రేణులు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట బుధవారం నుంచి వినూత్న కార్యక్రమం తలపెట్టారు. తెలుగుదేశం శ్రేణులు ఊరూ, వాడా ఇంటి ముంగిట వాలారు. ఏడాది పొడవునా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అవసరాలున్నాయని ఆరా తీశారు. అవి కూడా చేస్తామంటూ భరోసా ఇచ్చారు. తెలుగుదేశం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలతో పాటు కూటమి ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాల్లోనూ టీడీపీ కన్వీనర్లే తొలి అడుగుకు మార్గదర్శకం చేశారు.

మంత్రి, నేతలకు ప్రజల స్వాగతం

మంత్రి పార్థసారధి ప్రాతినిధ్యం వహిస్తున్న నూజివీడు నియోజకవర్గం సీతారామపురంతో సహా మరికొన్ని గ్రామాలకు వచ్చిన టీడీపీ నేతలకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. మంత్రితో సహా మిగతా నేతలు తరలిరావడమే కాకుండా పేదల ఇళ్లకు వెళ్లి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. చాలా సందర్భాల్లో తమకు పింఛను పెంచి ఇవ్వడం సంతోషంగా ఉందని, మందులు ఇతరత్రా ఖర్చులకు ఇప్పుడు పరాయి వాళ్లను చేయిచాచి అడగాల్సిన పనిలేదని పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వైఫల్యాలను ఒక్కొక్కటిగా తొలగిస్తూ మీరు మెచ్చే విధంగా పాలన చేస్తున్నామా? లేదా అంటూ స్థానికుల నుంచి మంత్రి సమాధానాలు రాబట్టారు. ప్రభుత్వపరంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదవర్గాల కోసం ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని, ఇవికాక రాబోయే నెలరోజుల్లో మరిన్ని పథకాలు మీకు అందబోతున్నాయని స్థానికులకు వివరించే ప్రయత్నం చేశారు. గతం కంటే భిన్నంగా తొలి అడుగు కార్యక్రమంలో ఊరూరా జనం తరలివచ్చారు. నేతలు తమ ఇళ్లకు వచ్చి ఆప్యాయంగా పలకరించడం సంతృప్తికరంగా ఉందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

నియోజకవర్గాల్లో కదిలిన శ్రేణులు

జిల్లావ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట పార్టీ శ్రేణులన్నీ ఉత్సాహంగా కదిలాయి. దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వినూత్నంగా తొలి అడుగేశారు. నియోజకవర్గం నుంచి వందలాది మంది లక్ష్మీపురం మార్కెట్ యార్డుకు తరలివచ్చారు. తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు ముఖ్యనేతలు, కార్యకర్తలు కూడా తరలివచ్చారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ అందరినీ ఆకట్టుకునేలా ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ నేత అని పేద వర్గాలను ఆదుకోవడమే ఆయన ప్రధాన లక్ష్యంగా పేర్కొంటూ ఏడాదిలో ప్రజలకు చేసిన మేలును ప్రభాకర్, పుట్టా వివరించారు. ఏలూరు నియోజకవర్గంలో అట్టహాసంగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్యే బడేటి చంటితో పాటు ఎంపీ మహేశ్ కుమార్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మేయర్ షేక్ నూర్జహాన్ పాల్గొన్నారు. నగర పరిధిలో ప్రజలను కలుసుకున్నప్పుడు.. ఏడాదిలో మార్పు చూపించారు. ఇప్పుడు స్వేచ్ఛగా ఉన్నాం. పింఛన్ దగ్గర నుంచి తల్లికి వందనం వరకు అంతా భేష్. బస్సులో కూడా ఉచిత ప్రయాణం అంటున్నారు.. ఇంతకంటే సంతోషం ఏమీ ఉంటుంది అంటూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో నేతలు ఉబ్బితబ్బిబయ్యారు. చింతలపూడి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ అందుబాటులో లేకపోయినా ఆయనకు బదులుగా స్థానిక నాయకులే కార్యక్రమాన్ని భుజానికెత్తుకున్నారు.

ఆ మూడు చోట్ల సక్సెస్

జనసేన ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు ప్రాతినిధ్యం వహిస్తున్న పోలవరం, ఉంగుటూరు, బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న కైకలూరులో టీడీపీ కన్వీనర్లు కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఉంగుటూరులో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు భీమడోలు, గణపవరం మండలాల్లో ఇంటింటికి వెళ్లి ఏడాది విజయాలను వివరించారు. బుట్టాయగూడెంలో పోలవరం టీడీపీ కన్వీనర్ బొరగం శ్రీనివాస్, కైకలూరులో టీడీపీ కన్వీనర్ అచ్యుతరావు పార్టీ శ్రేణులను వెంటబెట్టుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిరోజే తొలి అడుగు కార్యక్రమానికి అనూహ్య ప్రజామద్దతు దక్కడంతో టీడీపీ నేతలు సంతోషం వ్యక్తం చేశారు.

నేడు ప్రైవేటు పాఠశాలల బంద్

- ఉచిత అడ్మిషన్లలో సమస్యలు
- విద్యాశాఖ అధికారుల వేధింపులు
- యాజమాన్యాల ఆవేదన

ఏలూరు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు గురువారం మూసివేస్తున్నట్లు ఏపీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (అపుస్మా) జిల్లా కార్యదర్శి ఎన్‌ఆర్‌కేపీ. ప్రసాద్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీఈ చట్టం 12(1)సి ప్రకారం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వడంలో సమస్యలను పరిష్కరించాలన్నారు. మరికొన్ని డిమాండ్లను అపుస్మా నాయకులు ప్రభుత్వం ముందుంచారు. ఆర్టీఈ దరఖాస్తుదారులను తగిన ధ్రువీకరణ లేకుండా చేర్చుకోవాలని అధికారులు బలవంతం చేస్తున్నారని, యాజమాన్యాలకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం, ప్రభుత్వ గుర్తింపును రద్దు చేస్తామని బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ప్రసాద్ వివరించారు. ఆర్టీఈ నియమాలను పరిశీలించకుండా నోటీసులు జారీచేయడం, చర్యలకు ఉపక్రమించడం వంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే వాటిని అమలుచేసేవారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా నోటీసులు జారీ, ఫీల్డ్ అధికారులు అగౌరవ సందే శాలు, హెచ్చరికలు జారీ చేయడంపై నిరసన వ్యక్తం చేశారు.

నేడు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ పర్యటన

ఏలూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ బుధవారం ఉదయం 11 గంటలకు హనుమాన్ జంక్షన్‌కు చేరుకుని శక్తిసదన్‌ను సందర్శిస్తారు. అనంతరం ముసునూరు గురుకుల పాఠశాలను పరిశీలిస్తారు. భోజనానంతరం అక్కడి నుంచి బయల్దేరి ఏలూరు ప్రభుత్వాసుపత్రిలోని వన్‌స్టాప్ సెంటర్, అనంతరం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 3.30 గంటలకు దెందులూరు బాలసదనం సందర్శిస్తారు. అనంతరం అక్కడి నుంచి బయల్దేరి తాడేపల్లిగూడెం వెళతారు.

భూమి క్రయ విక్రయాలతో భూయజమానికి పేరిట రికార్డులు అప్‌డేట్ చేసే ప్రక్రియ మ్యుటేషన్. ఒకరి నుంచి మరొకరికి ఆస్తి టైటిల్ యాజమాన్యాన్ని బదిలీ చేసినప్పుడు మ్యుటేషన్ జరుగుతుంది. ఇటీవల రిజిస్ట్రేషన్ శాఖలో మ్యుటేషన్ సులభతరం అయినప్పటికీ సాంకేతిక సమస్యలతో తిప్పలు తప్పడం లేదు. స్లాట్ రిజిస్ట్రేషన్ బుక్ చేసుకుని దస్తావేజులతో వెళ్లిన క్రయ, విక్రయదారులకు జాప్యం తప్పడం లేదు.

ముప్పుతిప్పలు పెడుతున్న మ్యుటేషన్

సాంకేతిక సమస్యలతో కక్షిదారులకు ఇబ్బందులు

- రిజిస్ట్రేషన్లలో జాప్యం
- రోజుల తరబడి ఎదురుచూపులు
- రీసర్వే జాయింట్ ఎల్‌పీఎం సమస్య
- సబ్ డివిజన్ నిబంధన ప్రతిబంధకం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

భూముల లావాదేవీలు జరిగిన రికార్డుల్లో మార్పులకు జాప్యం కారణంగా గంటల తరబడి, ఒక్కోసారి రోజుల తరబడి ఎదురుచూపులు తప్పడం లేదు. భూముల రీసర్వేలో జాయింట్ ఎల్‌పీఎంల సమస్య వలన కూడా రిజిస్ట్రేషన్లలో ఇక్కట్లు తప్పడం లేదు. జిల్లాలో ఏలూరు రిజిస్ట్రార్, 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏదొక చోట సాంకేతికంగా కార్డు విధానంలో సమస్యలున్నట్లు చెబుతున్నారు. క్రయ, విక్రయాలు పూర్తయ్యాక కొత్త యజమాని పేరు రికార్డుల్లో మార్పు జరిగాక వచ్చే యాజమాన్య హక్కులతో బ్యాంకుల నుంచి రుణాలు, ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది.

కొలతల్లో తేడాలతో ఇక్కట్లు

రకరకాల కొర్రీలతో ముఖ్యంగా భూమి కొలతల్లో తేడాలు ఉన్నాయని, కుటుంబ సభ్యులను నుంచి ఫ్యామిలీ సర్టిఫికెట్ కావాలని, ఇతర కారణాలతో దరఖాస్తులు పక్కనపెడుతున్నారు. కొన్నిచోట్ల కుటుంబ సభ్యుల మధ్య కలహాలు, ఒకరిపై మరొకరి ఫిర్యాదులతో మ్యుటేషన్లు ఆగుతున్నాయి. భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్ కంటే ముందుగానే సబ్ డివిజన్ చేయించుకోవాలన్న నిబంధన రైతులకు చుక్కలు చూపిస్తోంది.

మిగతా 4వ పేజీలో..

బియ్యపుతిప్ప హార్బర్ స్థలాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

బియ్యపుతిప్ప హార్బర్‌పై అధ్యయనం

- కేంద్ర బృందం పరిశీలన

నరసాపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి):బియ్యపుతిప్పలో హార్బర్‌కు కేటాయించిన స్థలాన్ని బుధవారం సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కోస్టల్ ఇంజనీరింగ్ ఫర్ ఫిషరీస్ బృందం బుధవారం పరిశీలించింది. సంస్థ చీఫ్ ఇంజనీర్ బెల్లియాప్ప ఆధ్వర్యంలో బెంగళూరు నుంచి వచ్చిన బృందం గతంలో శంకుస్థాపన చేసిన స్థలం, గోదావరి ప్రవాహం, మట్టి నమూనాలను పరిశీలించారు. గతంలో ప్రతిపాదించిన ఫిషింగ్ ల్యాండ్, తరువాత డిజైన్ మార్చి ప్రతిపాదించిన కార్గో హార్బర్ డిజైన్లను స్థానిక మత్స్యశాఖ అధికారులు బృందానికి చూపించారు. అనంతరం సీఐసీఈఎఫ్ చీఫ్ ఇంజనీర్ బెల్లియాప్ప విలేకర్లతో మాట్లాడారు. గతంలో ఈ స్థలంలో రూ 13.50 కోట్లతో పిష్ ల్యాండింగ్ సెంటర్‌కు ప్రతిపాదించారన్నారు. తరువాత డిజైన్ మార్చి కార్గో హార్బర్‌గా మార్చారన్నారు. తాము సర్వే చేశామని ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. బృందంలో డిప్యూటీ డైరెక్టర్ గోపాలకృష్ణ, టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, మత్స్యశాఖ సహకార సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏడీఈ దినేష్‌కుమార్, మైలా వసంతరావు, మత్స్యశాఖ అధికారి భారతి, వాతాడి ఉమా పాల్గొన్నారు.

పోలీస్ అకాడమీ సెంటర్ స్థలం పరిశీలిస్తున్న డీజీపీ గుప్తా

త్వరలో పోలీస్ అకాడమీ నిర్మాణం

- స్థలం పరిశీలించిన డీజీపీ గుప్తా

ఆగిరిపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నుగొండపల్లిలో ఏపీ పోలీస్ అకాడమీ సెంటర్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా బుధవారం పరిశీలించారు. పోలీస్ శిక్షణ సదుపాయాలు కలిగిన ఆధునిక పోలీస్ అకాడమీ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖకు అకాడమీ ఎంతో ఉపయోగకరమ ఆయన తెలిపారు. ఆయన వెంట అదనపు డీజీపీ మధుసూదనరెడ్డి, ఐజీ జీవీజీ.అశోక్‌కుమార్, డీఐజీ (పీ అండ్ ఎల్) సత్యఏసుబాబు, ఏలూరు ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్, సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, డీఎస్పీ కేవీవీఎన్‌వీ.ప్రసాద్, సీఐ కె.రామకృష్ణ, తహసీల్దార్ పీఎన్వీ ప్రసాద్, ఆగిరిపల్లి ఎస్‌ఐ కె.శుభశేఖర్, పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆసుపత్రి కమిటీ సమావేశంలో ఎంపీ మహేశ్, కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యేలు

మెరుగైన వైద్య సేవలందించండి

- జిల్లా ఆసుపత్రి కమిటీ సమావేశంలో ఎంపీ పుట్టా మహేశ్

ఏలూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్, కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఏలూరు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం జరిగింది. చైర్‌పర్సన్ కలెక్టర్ వెట్రిసెల్వి, ఎంపీ మహేశ్ సమీక్షించారు. ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి జిల్లా ఆసుపత్రికి అత్యవసర పరిస్థితిలో రోగులు వస్తుంటారని, వారికి వెంటనే చికిత్స అందేలా వైద్యసిబ్బంది పనిచేయాలన్నారు. వైద్య సేవల లోపం కారణంగా ఎటువంటి మరణం సంభవించకుండా డాక్టర్లు జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. సదరం శిబిరంలో నమోదు చేసుకున్న వారికి వెంటనే ధ్రువీకరణ పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి మాట్లాడుతూ ప్రసూతి విభాగంలో పడకలు పెంచాలని, అత్యవసర సమయంలో రోగులను విజయవాడకు తరలించేందుకు అంబులెన్స్‌లు అందుబాటులో లేవన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అల్ట్రాసౌండ్ స్కానింగ్, గుండె జబ్బులకు 2డీ ఎకో స్కానింగ్ చేసేందుకు డాక్టర్లు అందుబాటులో లేరని, రేడియాలజిస్ట్ పోస్టు భర్తీ చేయాలన్నారు. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశిధర్, డీసీహెచ్‌ఎస్ పాల్ సతీష్, డీఎంహెచ్‌వో డాక్టర్ మాలిని, జిల్లా ఆసుపత్రి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం బకాయి చెల్లింపు

- రైతుల ఖాతాలో రూ.18.58 కోట్లు జమ

ఏలూరు సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి):ధాన్యం కొనుగోలుతో రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో బుధవారం రూ.18.58 కోట్లు విడుదలయ్యాయి. జిల్లాలో 2.70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం 2.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మొత్తం 20,523 మంది రైతుల నుంచి రూ.582.78 కోట్లు విలువైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించారు. 2,52,473 మెట్రిక్ టన్నులకు సంబంధించి 546.45 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇంకా 1324 రైతులకు రూ.36.35 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం రూ. 18.58 కోట్లు రైతుల ఖాతాలకు జమ అయ్యాయని జిల్లా పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. మిగిలిన రూ.17.77 కోట్లు కూడా విడుదల అవుతాయని అధికారులు చెప్పారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ఈసారి ధాన్యం సొమ్ములు సక్రమంగా రైతుల బ్యాంకు ఖాతాలకు చేరాయి. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం సొమ్ము నెలల తరబడి చెల్లించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం ధాన్యం బకాయి సొమ్ములను త్వరితగతిన విడుదల చేసింది. రబీ కొనుగోళ్లలో కూడా 48 గంటల్లో సొమ్ములు రైతుల బ్యాంకు ఖాతాలకు జమచేయాల్సి ఉండగా 24 గంటలలోనే జమ చేశారు. చివరిగా కొనుగోలు చేసిన ధాన్యం సొమ్ము బకాయిలు పడడం జరిగింది. ఆ బకాయి సొమ్ములు కూడా విడుదల అవుతుండడంతో రైతులకు ఊరట లభించింది. మిగిలిన బకాయి సొమ్ము కూడా త్వరలో విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నేటి నుంచి సదరం స్లాట్‌లు

మీ సేవ, గ్రామ సచివాలయాల్లో బుకింగ్

లోపలి పేజీలో..

మావుళ్లమ్మకు గజమాల బహూకరణ

భీమవరంటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మావుళ్లమ్మ అమ్మవారికి వైజాగ్‌కు చెందిన తమని సూర్యసంపత్ భారీ గజమాల సమర్పించారు. వీరికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొప్పేశ్వరరావు పూజలు చేసి ఆశీర్వచనం చేశారు. సమర్పించిన గజమాలను అమ్మవారికి అలంకరణ చేశారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ద మహాలక్ష్మి నగేష్ వీరికి ప్రసాదాలు అందించారు.

శాకాంబరి అలంకరణల్లో వారాహి, కనకదుర్గాంబ అమ్మవార్లు

శాకాంబరిగా వారాహి, కనకదుర్గాంబ

పెనుమంట్ర/ఏలూరు కార్పొరేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పెనుమంట్ర మండలం మల్లిపూడిలోని వారాహి నవరాత్రులు పురస్కరించుకుని ఏడో రోజు బుధవారం వారాహి అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు. అర్చకులు వారణాశి, రామలింగ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తులు పంచామృత అభిషేకాలు, సహస్ర నామార్చన పూజలు నిర్వహించారు. అనంతరం పలు రకాల పండ్లు, కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. పసుపు కుంకుమ సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకుల గుడిమెట్ల సాయిబాబారెడ్డి, కార్తీక్ రెడ్డి తెలిపారు. ఏలూరు బావిశెట్టివారిపేటలోని కనకదుర్గాంబ అమ్మవారి ఆలయంలో వారాహి నవరాత్రుల సందర్భంగా బుధవారం వారాహిదేవిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు వారాహి దేవి అలంకరణలో ఉన్న కనకదుర్గాంబను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో సి.హెచ్.వినాయగేశ్వరరావు, సిబ్బంది భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు.

తీర్థ యాత్రల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎం గిరిధర్‌కుమార్

ఆషాఢం యాత్ర స్పెషల్ బస్సులు

తణుకు, జూలై 2(ఆంధ్రజ్యోతి): పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురం డిపోల నుంచి ఆషాఢ మాసంలో పలు దేవాలయాల యాత్రకు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ మేరకు ఆయా తీర్థ యాత్రలకు సంబంధించిన టిక్కెట్ ధరలను అధికారులు ప్రకటించారు. భక్తుల సౌకర్యార్థం ముందుగా అన్ని డిపోల నుంచి ఒక్కొక్క బస్సు చొప్పున ఏర్పాటు చేశారు. భక్తుల సంఖ్య పెరిగితే మరిన్ని బస్సులు నడిపేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తుంది. షట్ షణ్ముఖ-రామేశ్వరంతో పాటు అరుణాచలం యాత్రకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

యాత్ర ఇలా : షట్ షణ్ముఖ-రామేశ్వరం యాత్రలో భాగంగా భువనేశ్వర్, పూరీ, కోణార్క్, అరసవిల్లి శ్రీకూర్మం పుణ్యక్షేత్రాలకు పూరీ యాత్ర స్పెషల్ సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ధర రూ.3,500, శ్రీకాళహస్తి, తిరుత్తణి, కంచి స్వామిమల్తై, పూజచోమలై, మధురై, త్రిపురకుండ్రమ్, రామేశ్వరం, తిరుచందూర్, కన్యాకుమారి, పళణి, తిరువాణమలై, శ్రీపురం, కాణిపాకంల దర్శనం కోసం ఏడు రోజులు లగ్జరీ బస్సుకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి టిఫిన్‌తో కలిపి టికెట్ రూ.8వేలు అన్నారు. 35 మంది భక్తులు ఉంటే వారు కోరిన రోజు బస్సు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వివరాలకు 63042 10265 నంబరులో సంప్రదించాలని కోరారు.

8న అరుణాచలానికి ప్రత్యేక సర్వీసు

భీమవరంటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి ఈనెల పదో తేదీన పురస్కరించుకుని అరుణాచలానికి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసును నడుపుతున్నట్టు భీమవరం ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సురేష్ తెలిపారు. ఈనెల 8 మంగళవారం భీమవరం కొత్త బస్టాండ్ నుంచి రాత్రి ఏడు గంటలకు బయలుదేరి శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనాలు చేయించి గురుపౌర్ణమికి అరుణాచలం చేరుకుంటుందన్నారు. అక్కడ గిరి ప్రదక్షిణ, దర్శనాలు పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణంలో కంచి కామాక్షి అమ్మవారి దర్శనం, విష్ణు కంచి దర్శనం చేయించి 12వ తేదీ శనివారం భీమవరం చేరుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని, ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. టికెట్ ధర ఒక్కరికి రూ.3 వేలుగా నిర్ణయించామని, వివరాల కోసం 738292 24754, రిజర్వేషన్‌కు 96660 89036 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉప్పేరు మోడల్ స్కూల్లో పాఠాలు బోధిస్తున్న ఒకే ఉపాధ్యాయుడు

90 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు

కుక్కునూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):కుక్కునూరు మండలంలో ఒక పాఠశాలలో ఎంతమంది విద్యార్థులున్నా అందరికి ఒక్క ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల జరిగిన బదిలీల్లో దాదాపు 58మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయారు. ప్రస్తుతం 28 మంది మాత్రమే ఉన్నారు. ఉప్పేరు మోడల్ స్కూల్లో 90 మంది విద్యార్థులు ఉన్నారు. ఏడో తరగతి వరకు విద్యార్థులకు పాఠాలు బోధించాలి. ప్రస్తుతం ఆ పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారు. ఇదే పరిస్థితి మండలంలో ఉన్న పలు పాఠశాలల్లో ఉంది. ఉదయం విద్యార్థులకు హాజరువేసి విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచి మధ్యాహ్న భోజనం నిర్వహణ చేయడంతోనే ఉపాధ్యాయుడి సమయం గడిచిపోతుంది. పదుల సంఖ్యలో ఉన్న విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడే ఆరు సబ్జెక్టులు ఎలా బోధిస్తారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. బదిలీల సమయంలో ఇక్కడ పరిస్థితి ముందుగా అంచనా వేయకపోవడంతో పోస్టులన్నీ ఖాళీ అయిపోయాయి. ఈ ఏడాది విద్యార్థుల చదువులు ఎలా జరుగుతాయోనన్న ఆందోళన విద్యార్థుల తల్లిదండ్రుల్లో నెలకొంది. జిల్లా అధికారులు ఇప్పటికైనా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఉన్న చదువులు సజావుగా సాగేలా చూడాల్సిన అవసరం ఉంది.

ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ?

ద్వారకాతిరుమల కొండపై ఓ దుకాణంలో ప్లాస్టిక్ సంచులు

గణపవరంలో రోడ్డుపక్కన చెత్త

నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం

అవసరం మేరకు ఏ వస్తువును వాడినా అంత సమస్య ఉండదు. అది మితిమీరితేనే ఇబ్బందులు.. ప్లాస్టిక్ విషయంలోనూ ఇప్పుడు అదే జరుగుతోంది. సౌకర్యం కోసం తయారుచేసుకున్న ఈ పాలిథిన్.. ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా మారింది. ఏ వీధిలో చూసినా రంగురంగుల ప్లాస్టిక్ సంచులే దర్శనమిస్తున్నాయి. నేటి సమాజంలో ప్లాస్టిక్ లేని ఇళ్లు ఉండడం లేదు. మన జీవితంలో భాగమై.. మనతోనే జీవించే ప్లాస్టిక్ సంచులు మనకు మేలు చేస్తున్నట్టు పైకి కన్పిస్తున్నా.. ఇవి పర్యావరణానికి తీరని నష్టం కల్గిస్తున్నాయి. అధికారుల నామమాత్రపు దాడులతో ప్లాస్టిక్ నిషేధం అమలు అంతంత మాత్రంగానే ఉంది. ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన కోసం జూలై 3న.. 'నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం' సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

ద్వారకాతిరుమల/గణపవరం జూలై 2(ఆంధ్రజ్యోతి) :

రసాయనాలతో తయారైన ప్లాస్టిక్ సంచులు పర్యావరణానికి ముప్పుగా మారాయి. 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ ఎన్నేళ్లయినా భూమిలో కరిగిపోకుండా ఉండడం ప్రమాదకరంగా మారుతోంది. ఇవి భూమిలో కలిసిపోయేందుకు 700 నుంచి వెయ్యేళ్ల వరకు పడుతుంది. ఏటా మిగిలిపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలలో కేవలం 9 శాతం రీసైక్లింగ్ చేస్తుంటే మరో 13శాతం వ్యర్థాలను కాల్చివేస్తున్నారు. మిగిలినవి భూమిమీద పేరుకుపోతూ భవిష్యత్ తరాలకు చాలానష్టం చేకూరుస్తున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన కల్పించేందుకు వాడకాన్ని పూర్తిగా నిషేధించేలా ప్రజలను చైతన్యవంతులు చేయడమే 'అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం' ప్రధాన ఉద్దేశ్యం. ప్రపంచాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్న ఈ సంచులపై ప్రజలకు అవగాహన ఉన్నా.. వాటి నివారణ ఆచరణలో సాధ్యపడడం లేదు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ సంచితో ఇంటికి చేరుతున్నాడు. నగరాల్లో సగటున ఓ కుటుంబం రోజుకు ఏడు నుంచి తొమ్మిది పాలిథిన్ సంచులు వినియోగిస్తున్నారు. వాటిని పునర్వినియోగించే అవకాశం ఉండడం లేదు. పంట పొలాల్లో వాటిని పారేయడం వల్ల భూసారం తగ్గిపోతోంది.

ప్లాస్టిక్ నిషేధం అమలుకు దూరం

- పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నా విచ్చలవిడిగా వినియోగం
- అధికారుల తనిఖీలు నామమాత్రం

కొంతమంది పర్యావరణ వేత్తలు, పలు స్వచ్ఛంద సంస్థలు ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయం సూచిస్తున్నారు. పరిష్కారం చెప్పడమే కాకుండా ఆచరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. 1950 తర్వాతే మార్కెట్‌లోకి ప్లాస్టిక్ సంచులొచ్చాయి. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. కేంద్రం ఆదేశాలతో 2022 జూలై ఒకటి నుంచి ప్లాస్టిక్ నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

అధికారుల తనిఖీలు నామమాత్రం

మార్కెట్లలో, దుకాణాల్లో యథేచ్ఛగా ప్లాసిక్ కవర్లను వినియోగిస్తున్నారు. అప్పుడప్పుడు అధికారులు మెరుపుదాడులు జరిపి జరిమానాలు విధిస్తూ కొన్నిరోజులు హడావుడి చేస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో నిబంధనలు అమలు చేయడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్లాస్టిక్ మహమ్మారిని దశలవారీగా ప్రపంచం నుంచి తరిమికొట్టేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు.

ప్లాస్టిక్ వల్ల నష్టాలు ఇవీ..

- నదీ జలాల్లో ప్లాసిక్ చేరడంతో వీటిలో ఉండే హానికర రసాయనాలు నీటిలో కలిసే ప్రమాదం ఉంది. డ్రెయినేజీ సిస్టమ్‌లోకి ఈ ప్లాస్టిక్ వెళ్లి నీటి ద్వారా వచ్చే వ్యాధులకు కారణమవుతాయి.
- ప్లాస్టిక్ వల్ల నీరు భూమిలోకి ఇంకడం లేదు. దీనివల్ల భూతాపం పెరిగి పర్యావరణం దెబ్బతినే అవకాశం ఉంది.
- మైక్రోప్లాస్టిక్‌ను చేపలు, ఇతర జలచరాలు సముద్రజీవులు తినడం వల్ల వాటి శరీరంలో విషం చేరుతుంది, ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది.. ఈ విషం మనకూ ముప్పు కలిగిస్తుంది.
- ప్లాస్టిక్ కాలుష్యం వల్ల ఆవాసాలు, సహజ ప్రక్రియలు మారుతున్నాయి.
- వాతావరణ మార్పులకు అనుగుణంగా పర్యావరణ వ్యవస్థల సామర్థ్యం తగ్గిస్తోంది.

ఇవీ నిషేధం ..

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, అమ్మకం, వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది. 100 మైక్రాన్ల కంటే తక్కువ కలిగిన పీవీసీ బ్యానర్లు, బెలూన్లకు కట్టే ప్లాస్టిక్స్ స్టిక్స్, థర్మాకోల్ అలంకరణ వస్తువులపై నిషేధం విధించిది. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల నిబంధనల ప్రకారం అలంకరణ కోసం వాడే థర్మాకోల్, స్వీట్‌బాక్స్‌లు, ఆహ్వానపత్రికలు, ఇయర్‌బడ్స్, ప్లాస్టిక్ జెండాలు, ఐస్‌క్రీం పుల్లలు, ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, చెంచాలు, కవర్లు, బ్యానర్లు తదితరాలు వాడకూడదు.

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు..

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌కు బదులుగా బయోప్లాస్టిక్ సంచులు, పలు రంగులు, డిజైన్లలో లభించే కాగితపు సంచులు. రీసైక్లింగ్‌కు సులభమైనవి. జనపనార సంచులు, క్లాత్ బ్యాగులు, పాత బట్టలతో బ్యాగులు, కాన్వాస్‌తో తయారైన టోట్ బ్యాగ్స్, వెదురుసంచులు, ఇంకా పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలి.

శ్రీవారి క్షేత్రంలోనూ విచ్చలవిడిగా వాడకం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల గ్రామ, క్షేత్ర పరిసరాల్లో యథేచ్ఛగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. ఈవిధంగా విచ్చలవిడిగా ప్లాస్టిక్‌ను వాడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. దాదాపు దశాబ్దకాలం క్రితం సైతం శ్రీవారి క్షేత్రంలో సంపూర్ణప్లాస్టిక్ నిషేధం అంటూ అధికారులు హడావుడి చేశారు. దుకాణదారులకు హెచ్చరికలు చేశారు. తనిఖీలు చేసి జరిమానాలు సైతం విధించారు. క్రమేపీ నిబంధనలను తుంగలోకి తొక్కేశారు. ప్రస్తుతం ఏ భక్తుని చేతిలో చూసినా క్యారీబ్యాగ్ కనిపిస్తోంది. కొండపైన దాదాపు అన్ని దుకాణాల్లోనూ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు. బాటిల్స్ కొండ దిగువన చిరువ్యాపారులు పండ్లు, నిమ్మకాయలు, జామకాయలు వంటి వాటిని ఈ కవర్ల ద్వారానే విక్రయిస్తున్నారు. అయినప్పటికీ అటు పంచాయతీ అధికారులు, ఇటు ఆలయ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.

ద్వారకాతిరుమల కొండపైకి వెళ్లే దారిలో..

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

ప్లాస్టిక్ వినియోగం, విక్రయాల ఉత్పత్తిపై నిఘా పెంచుతున్నాం. ఇప్పటికే మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్లాస్టిక్ నిషేధంపై తీర్మానం చేశాం. కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక మహాయజ్ఞంలా ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్నాం. గ్రామ, వార్డు, సచివాలయ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేస్తాం. ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం.

– బేబి శ్రీలక్ష్మి, ఎంపీడీవో, గణపవరం

నరసాపురం- భీమ వరంరోడ్డులో రథాన్ని లాగుతున్న భక్తులు

వైభవంగా జగన్నాథ రథోత్సవం

- ఆకట్టుకున్న రథం మార్గంలో వేసిన రంగవల్లులు

భీమవరంటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఇస్కాన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం గునుపూడిలోని పంచారామ క్షేత్రమైన గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయం వద్ద నుంచి జగన్నాథ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై జగన్నాథ, సుభద్ర, బలరాములతో ఆశీనులు అయ్యారు. అనంతరం హారతులు ఇచ్చి.. హరే రామ సంకీర్తన, మేళ తాళాలతో రథోత్సవం బయలు దేరింది. రథం బయలు దేరే మార్గంలో రంగులతో వేసిన రంగవల్లులు భక్తులను ఆకట్టుకున్నాయి. పూలను చల్లుతూ 'హరేరామ, హరే రామ, రామ రామ హరే హరే, హరే కృష్ణ, హరే కృష్ణ' అంటూ నామ స్మరణతో భజనలు చేస్తూ రథయాత్రను ముందుకు సాగించారు. చిరు జల్లులు కురుస్తున్నప్పటికీ భక్తులు భక్తి పారవశ్యంతో స్వామివారి రథంతో ముందుకు సాగారు. పట్టణంలోని పుర వీధుల మీదుగా జువ్వలపాలెం రోడ్డులోని ఏఎస్ఆర్ నగర్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం వరకు సాగింది. అక్కడ స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలు చేశారు. రథోత్సవానికి ఎక్కడా ఇబ్బందులు రాకుండా పోలీసు అధికారులు బందోబస్తును నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని భక్తులు అందించారు.

రథంపై ఉన్న జగన్నాథస్వామి

ఆనందోత్సాహాలతో భక్తుల భజన

పరశురాముడిగా జగన్నాథుడు

ద్వారకాతిరుమల, జూలై 2(ఆంధ్రజ్యోతి): పరశురాముని అలంకరణలో జగన్నాథుడు బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఒక చేతిలో గొడ్డలిని, మరో చేతిలో కమండలాన్ని ధరించి ఉన్న పరశురామ అలంకరణ భక్తులను కనువిందు చేసింది. శ్రీవారి దత్తత దేవాలయమైన లక్ష్మీపురం ఆలయంలో జరుగుతున్న జగన్నాథ రథోత్సవాలను పురస్కరిం చుకుని పూరి క్షేత్రం నుంచి తెచ్చిన దారువిగ్రహాలు రోజుకో అలంకరణలో దర్శనమిస్తున్నాయి. బుధవారం పరశురామునిగా ఉన్న అలంకారాన్ని అధికసంఖ్యలో భక్తులు దర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

రేపు మొగల్లులో 'అల్లూరి' ధ్యాన మందిరం ప్రారంభం

- వర్చువల్‌గా ప్రారంభించనున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

యోగాసనంలో ఉన్న అల్లూరి విగ్రహం

మొగల్లులో సిద్ధమైన అల్లూరి సీతారామరాజు ధ్యాన మందిరం

పాలకోడేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : అల్లూరి సీతారామరాజు నడయాడిన పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం మొగల్లు గ్రామం మరోసారి కీర్తి ప్రతిష్ఠలు చాటేందుకు సిద్ధమైంది. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పురిటిగడ్డ మొగల్లులో ఆయన జ్ఞాపకాలను పదిలపరిచే విధంగా అల్లూరి సీతారామరాజు స్మారక మందిరం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ధ్యాన మందిర ప్రారంభోత్సవాన్ని ఒక వేడుకగా చేసేందుకు సిద్ధమయ్యారు. మొగల్లులో 2013లోనే పూర్ణానంద స్వామి సమక్షంలో ఆయన నడయాడిన ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు స్మారక మందిరం అప్పటి ట్రస్ట్ ఛైర్మన్ దివంగత పెన్మెత్స శ్రీరామరాజు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. కొన్ని అనివార్య కారణాల వల్ల మందిర నిర్మాణం ఆలస్యమైంది. గ్రామంలోని క్షత్రియ యువజన సంఘాల ఆధ్వర్యంలోనే జయంతి, వర్ధంతి సభలను నిర్వహిస్తూ వస్తున్నారు. మొగల్లు గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే పార్టీలకతీతంగా నాయకులు చెప్పుకుంటూ వస్తున్నారు. దీనిలో భాగంగానే అల్లూరి సీతారామరాజు క్షత్రియ సేవా సమితి నాయకులు, ట్రస్ట్ సభ్యులు అల్లూరి నడయాడిన ప్రాంతంలో ధ్యాన మందిరాన్ని నిర్మించేందుకు శ్రీకారం చుట్టి సుమారు 2022 నుంచి భవన నిర్మాణ పనులు తలపెట్టారు. ఆ భవన నిర్మాణంలో భాగంగా నాలుగు సెంట్ల స్థలాన్ని రాజమహేంద్రవరానికి చెందిన డీఎస్ఆర్ బాబు.. అల్లూరి సీతారామరాజు ట్రస్ట్‌కు అందించగా, ధ్యాన మందిరాన్ని నిర్మించేందుకు వీవీఆర్ వర్మ (వెర్టెక్స్ వర్మ) సహాయ సహకారాలతో రూ. 55లక్షలతో ఆ భవనాన్ని ట్రస్ట్ సభ్యులు నిర్మించారు.

వర్చువల్‌గా ధ్యాన మందిరం ప్రారంభం

అల్లూరి సీతారామరాజు 128వ జయంతి పురస్కరించుకుని మొగల్లు గ్రామంలో నిర్మించిన ధ్యాన మందిరాన్ని హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక నుంచి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ భవనాన్ని ప్రారంభించనున్నారు. అదే రోజున చుట్టుపక్కల గ్రామాల క్షత్రియ యువజన సంఘాలు, మొగల్లు గ్రామస్థులు, పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామంలో పండుగ వాతావరణంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ధ్యాన మందిరంలో మరిన్ని సేవలు

క్షత్రియ కార్పొరేషన్ ద్వారా గ్రామంలో నిర్మించిన ధ్యాన మందిరంలో అల్లూరి సీతారామరాజు పేరును రాబోయే తరానికి తెలిసే విధంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది ఆగస్టు 15న స్థలాన్ని అందించిన రాజమహేంద్రవరానికి చెందిన డీఎస్ఆర్ బాబు, భవన నిర్మాణానికి చేయూతనందించిన వెర్టెక్స్ వర్మతోపాటు ఆ గ్రామంలోని మరికొంత మందికి, క్షత్రియ సేవా సమితి సభ్యులను ఘనంగా సత్కరిస్తామని సేవా సమితి రాష్ట్ర ఛైర్మన్ డి.శ్రీనివాసరాజు తెలిపారు.

జూలైలో 'మే' పుష్పాలు

ఆకివీడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మే పుష్పాలు జూలై మాసంలో వికసించాయి. స్థానిక శాంతినగర్‌లో నివశిస్తున్న టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం ఉమా నివాసంలో బుధవారం మే పుష్పాలు వికసించి కనిపించాయి. చుట్టుపక్కల జనం వాటిని ఆసక్తిగా తిలకించారు.

ఎస్‌సీఈఆర్‌టీకి చేరిన యూపీ స్కూళ్ల డీగ్రేడ్ ఫైలు

ఉన్నతాధికారుల ఆదేశాలతో నివేదిక పంపిన జిల్లా అధికారులు

ముదినేపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని యూపీ పాఠశాలల స్థాయి తగ్గించి బేసిక్ ప్రైమరీ పాఠశాలలుగా మార్పు చేసిన వ్యవహారం చివరికి రాష్ట్ర విద్యా పరిశోధనా మండలికి చేరింది. మండలంలోని తొమ్మిది మండల పరిషత్తు అప్పర్ ప్రైమరీ పాఠశాలలను డీగ్రేడ్ చేయడంపై వివాదం చెలరేగడంతో ఈ అంశాలను పరిశీలించేందుకు పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. మండలంలోని అన్ని యూపీ పాఠశాలలను బేసిక్ ప్రైమరీ పాఠశాలలుగా మార్పు చేయడంపై బుధవారం ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు జిల్లా విద్యాశాఖాధికారిని పూర్తిస్థాయి నివేదిక కోరారు. కలెక్టర్ ఆదేశాలతో మండలంలో డీగ్రేడ్ అయిన యూపీ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశాల తీర్మానాలను పంపాలని ఎస్‌సీఈఆర్‌టీ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి ఆదేశించారు. తాజాగా తల్లిదండ్రులు, ఎస్ఎంసీ కమిటీల నుంచి సేకరించిన అభిప్రాయాలు, సమావేశాల తీర్మానాలకు సంబంధించిన నివేదికలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులు రాష్ట్ర కార్యాలయానికి పంపారు. డీ గ్రేడ్ అయిన యూపీ పాఠశాలల విద్యార్థులు 6, 7, 8 తరగతులు చదివేందుకు ఎంత దూరంలో ఉన్న జడ్పీ హైస్కూళ్లకు వెళ్లాలి, విద్యార్థుల సంఖ్యతో కూడిన సమగ్ర నివేదికను కూడా అడిషనల్ డైరెక్టర్ కోరగా అన్ని వివరాలతో కూడిన నివేది కను డీఈవో పంపినట్లు తెలిసింది.

విజయ దుర్గాదేవి ఆషాఢ మాసోత్సవాలకు ఏర్పాట్లు

ముదినేపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం దేవపూడి గ్రామంలో వున్న విజయ దుర్గాదేవి ఆలయంలో ఆషాఢ మాసోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి భగవాన్‌దాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5న అమ్మవారికి శాకంబరీ దేవి అలంకరణ, 6న ఆషాఢ సారె సమర్పణ, అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు చావలి సత్యసాయిబాబా శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అలంకరణలు చేస్తారని తెలిపారు.

గొల్లలకోడేరులో ధర్నా చేస్తున్న ఆక్వా రైతులు

ఎలక్ట్రికల్ కాటా మోసాలను నివారించాలి

పాలకోడేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):ఎలక్ట్రికల్ కాటాలతో రైతులను దళారులు మోసం చేస్తున్నారంటూ జిల్లాలోని ఆక్వా రైతులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. గొల్లలకోడేరులో ఆక్వా రైతుల సంఘ సమావేశం బుధవారం పశ్చిమ గోదావరి ఫ్రాన్స్ ఫార్మర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాటా మోసాలను వివరిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఫ్రాన్స్ ఫార్మ ర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు ఎన్.జగపతిరాజు, సుబ్బరాజులు మాట్లాడుతూ అసలే ఆక్వా రైతులు వైరస్, వివిధ రోగాలతో ఇబ్బందులు పడుతూ నష్టాల బారినపడుతున్నామన్నారు. ఆక్వా సాగు చేస్తున్నా పెట్టుబడులు రాక నానా ఇబ్బందులు పడుతున్న తరుణంలో దళారులు ఎలక్ట్రికల్ కాటాలతో మోసం చేస్తూ రొయ్య రైతులను మరిన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. టన్నుకు 60 కేజీలు నష్టపోయేలా ఎలక్ట్రికల్ కాటాలను ట్యాంపరింగ్ చేస్తూ రొయ్య రైతు నడ్డి విరుస్తున్నారన్నారు. రొయ్య రైతులకు న్యాయం చేసేలా తూనికలు, కొలతల అధికారులు ఎలక్ట్రికల్ కాటాలకు ఎటువంటి ట్యాంపరింగ్ చేయకుండా ఉండేలా చర్యలు చేపట్టినప్పుడే రొయ్య రైతు బాగుపడతారన్నారు. జిల్లా ఆక్వా సంఘ రైతులు తులసి రాంబాబు, వీరవల్లి చంద్రశేఖర్, బుజ్జి, నాని, ఈతకోట బాబి, చినబాబు, వర్మ తదితర రైతులు పాల్గొన్నారు.

సహకార వ్యవస్థను బలోపేతం చేయాలి

» జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ

తణుకు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సహకార వ్యవస్థ బలోపేతానికి రైతుల, సిబ్బంది సమష్టిగా పని చేయాలని జిల్లా సహకార అధికారి సంకు మురళీ కృష్ణ పేర్కొన్నారు. అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా బుధవారం తణుకు రూరల్ మండలం దువ్వ సొసైటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు బలోపేతం చేసేందుకు సభ్యులను ఎక్కువ సంఖ్యలో చేర్పించాలని కోరారు. రైతులకు అవసరమైన రుణాలను సకాలంలో అందించడం ద్వారా సహకార వ్యవస్థ మరింత పటిష్టమవుతుందన్నారు. సబ్ డివిజనల్ సహకార అధికారి పి.వెంకటేశ్వరరావు, సొసైటీ కార్యదర్శి రుద్ర సూర్య కిరణ్ పాల్గొన్నారు. సొసైటీలో కొత్తగా సభ్యత్వం పొందిన 10 మందికి జిల్లా సహకార అధికారి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

నేటి నుంచి సదరం స్లాట్‌లు బుక్ చేసుకోవచ్చు

ఏలూరు క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి):జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు వైకల్య నిర్ధారణకు ఈ నెల 3వ తేదీ నుంచి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభించినట్టు ఏలూరు జిల్లా ఆస్పత్రి సేవల సమన్వయాధికారి డాక్టర్ పాల్ సతీశ్ తెలిపారు. జూలై నుంచి సెప్టెంబర్ వరకు మూడు నెలలకుగాను సదరం స్లాట్ బుకింగ్ నిమిత్తం తమ దగ్గరలోని మీ సేవ కేంద్రాలు లేదా తమ గ్రామ, వార్డు సచివాలయంలో సదరం స్లాట్‌లు బుక్ చేసుకోవచ్చన్నారు. ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మంగళవారం శారీరక, మానసిక, బదిరులు, దృష్టి వైకల్యం ఉన్నవారికి, నూజివీడులోని ఏరియా ఆసుపత్రిలో మంగళవారం శారీరక దృష్టి వైకల్యం కలిగిన వారికి కైకలూరు సిహెచ్‌లో సోమవారం శారీరక వైకల్యం ఉన్నవారికి, జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో శారీరక, దృష్టి వైకల్యం కలిగిన వారికి సదరం ధృవీకరణ పత్రాలు జారీ చేసేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని డాక్టర్ పాల్ సతీశ్ తెలిపారు.

నకిలీ మద్యం జోలికి వెళ్లొద్దు

భీమవరం క్రైం/ఏలూరు క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ఎస్.అమరేశ్వరన్, ఏలూరు జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఆనాల ఆవులయ్య కోరారు. ఆయా జిల్లాల అధికారులు వేర్వేరుగా ఓ ప్రకటన విడుదల చేశారు. లైసెన్స్ లేని వ్యక్తుల నుంచి మద్యం కొనుగోలు చేయడం ప్రమాదకరమన్నారు. వివాహాలు, పార్టీలు లేదా ఇతర సామూహిక వేడుకల సందర్భాల్లో మద్యాన్ని తగ్గింపు ధరలకు సరఫరా చేస్తామని చెప్పేవారిని నమ్మవద్దన్నారు. నకిలీ మద్యం కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారితీయవచ్చన్నారు. అక్రమ మద్యం విక్రయించే అనుమానిత వ్యక్తుల వివరాలు వెంటనే ఎక్సైజ్ శాఖకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. టోల్‌ఫ్రీ నంబర్(14405)కి, పశ్చిమ గోదావరి జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి(98482 03823)కి తెలపాలని కోరారు. ఏలూరు జిల్లా డ్రిస్టిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి(94409 02425) సమాచారం తెలిపాలన్నారు.

ఐక్యత చాటుతున్న రైతు సంఘం నాయకులు

రూ.50 రాయితీని 15 వరకు కొనసాగించండి

» ప్రభుత్వాన్ని కోరిన కోకో రైతుల సంఘం

పెదవేగి, జూలై 2(ఆంధ్రజ్యోతి):కోకో పంటకు అంతర్జాతీయ మార్కెట్ ధర లభించేలా ప్రభుత్వం ఫార్ములా రూపొందించి, అమలు చేయాలని కోకో రైతులు డిమాండ్ చేశారు. కోకో గింజలకు ప్రభుత్వం అందిస్తున్న కిలోకు రూ.50 రాయితీని ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. పెదవేగి మండలం కొండలరావుపాలెంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో కోకో రైతులను ఆదుకోవాలని నినదించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.రామకృష్ణ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సక్రమంగా తీసుకోకపోవడంతో చాలమంది రైతులు కోకో గింజలను నిర్ణీత కాలంలోగా విక్రయించలేకపోయారని, దీంతో రైతుల దగ్గరే కోకో గింజల నిల్వలు ఉన్నాయని, వాటన్నింటిని విక్రయించుకోవడానికి అనువుగా ప్రభుత్వం అందించే రాయితీని ఈనెల 15వ తేదీ వరకు కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

LAND FOR SALE

తాడేపల్లిగూడెం యాగర్లపల్లి కరెంట్ ఆఫీసు దగ్గరలో 600 చ.గ. తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకం.సంప్రదించండి : **99895 15392, 98498 49363**

AJN - 242742

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/ రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. **Cell: 9550648668**

AJD:207846

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఎదుగుదల లేని డీసీఎంఎస్

» ఎరువులు, విత్తనాల అందుబాటు అంతంతే

» వ్యాపార విస్తరణపై దృష్టి సారించని వైనం

» కొత్త చైర్మన్ అయినా రైతులకు సేవలు విస్తరిస్తారా ?

అడుగంటుతున్న వ్యాపారాలు

ఏలూరు డీసీఎంఎస్ కార్యాలయం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి):

సహకార స్ఫూర్తికి విరుద్ధంగా డీసీఎంఎస్ తప్పటడుగులు వేస్తోంది. రైతులకు, ఇతర వర్గాలకు సేవలందించడం ప్రధాన మార్గంగా ఉండాలి. కానీ పూర్తిగా రైతుల సేవలను అందించడంలో వైఫల్యాలే ఈ శాఖను కుంగదీస్తోంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాల విస్తరణ చేయకపోవడంతో ఏటేటా ఎదుగుదల లేకపోగా.. రానురాను నిర్వహణకే గడ్డుకాలం దాపురించే పరిస్థితి ఏర్పడింది. జిల్లా సహకార కో-ఆపరేటింగ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, ఇతరత్రా ఏర్పాట్లలో అవకాశాలను సద్వినియోగం చేసుకోకపోగా.. ప్రైవేట్ వ్యాపారాల విస్తరణకు దొడ్డిదారిన మార్గాలకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఏలూరు జిల్లా కేంద్రంగా కేవలం సూపర్‌బజార్, జనరిక్ ఔషధాల కేంద్రాలే పనిచేస్తున్నాయి. 2022లో నిర్మించిన ఒక కన్వెన్షన్ (ఫంక్షన్‌హాల్) ఆదాయం వచ్చేది తప్ప.. పెద్దగా ఆదాయం వచ్చేవి ఏ మాత్రం ఏర్పాటు చేసుకోలేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఏలూరు సూపర్‌బజార్ లాభాల్లో నడవడానికి అవకాశం ఉన్నప్పటికీ పెద్దగా లాభాలబాట పట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. నగరానికి నడిబొడ్డును కీలకమైన డీసీఎంఎస్ కాంప్లెక్సు ఉన్నా తద్వారా షాపులు, ఇతరత్రా కాంప్లెక్సు విస్తరణ ద్వారా ఆదాయం పొందేందుకు వీలున్నా కూడా దృష్టిలోపం శాపంగా మారింది. డీసీఎంఎస్ కేంద్రంగా ఒకప్పుడు లేపాక్షి పుస్తకాలు, టెక్స్ట్‌బుక్స్ విక్రయాల క్యూలో నిల్చొని కొనేవారు. టెక్స్టుబుక్స్ మినహాయించినా, కనీసం నోట్‌బుక్స్, ఇతర పుస్తకాలను విక్రయాలను చేసినా బ్రాండ్ ఇమేజ్‌తో కొనుగోళ్లు పెరుగుతాయి. అవకాశాలన్నీ పుష్కలంగా ఉన్నప్పటికీ అందిపుచ్చుకొనేవారు. అందించే వారు కరువయ్యారు. ఏడాదిలో రూ.100 కోట్ల పైబడే వ్యాపారాలు చేస్తున్నట్టు చూపిస్తున్నప్పటికీ కేవలం రూ.5 కోట్లకు మించి లాభాలు రావడం లేదని సమాచారం. ఇదంతా ఎవరి కనుసన్నల్లో సాగుతుంది.. జిల్లా కేంద్రంలో ఉద్యోగుల పాత్రపైన అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వారి జీతాల కోసం కార్యాలయంలో పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది.

ఎరువులు అంతంతమాత్రమే

ఉమ్మడి జిల్లాలో 20 బ్రాంచిలైన అప్పనవీడు, బాదరాల, భీమవరం, బుట్టాయగూడెం, చింతలపూడి, దొండపూడి, ఏలూరు, గజ్జరం, జంగారెడ్డిగూడెం, కామయ్యపాలెం, ఖండవల్లి, నల్లజర్ల, నిడదవోలు, పెనుమంట్ర, పెరవలి, పెరుగ్గూడెం, పోతవరం, వీసీహెచ్ గూడెంల్లో ఎరువుల డిపోల ద్వారా వ్యాపారం చేస్తున్నారు. వీటిల్లో కేవలం ఎరువులే రెండు సీజన్లలో అమ్మకాలు సాగిస్తున్నారు. కీలకమైన కాంప్లెక్సు, ఇతర ఎరువుల నిల్వలు ఉంచకపోవడం వల్ల ప్రైవేట్ బాటలో రైతులు నడుస్తున్నారు. ఆక్వా రంగంలో కూడా ఎక్కువగా పలు పురుగు మందులు, యూరియా, దాణాల విక్రయాలు జిల్లాలో విపరీతంగా పెరిగాయి. ఈ రంగంవైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. విత్తనాలు, పురుగు మందుల విక్రయాల తగ్గిపోయాయన్న విమర్శలున్నాయి. ప్రైవేట్ వ్యాపారాలకు మార్గాలు ఏర్పాటు చేసేలా పురుగుమందుల అందుబాటులో ఉంచే పరిస్థితి లేదన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏయే వ్యాపారాల విస్తరణ వల్ల రైతులకు మేలు జరుగుతుందో రైతులతో ముఖాముఖి మాట్లాడడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఆదాయం పెరిగే అవకాశం ఉంది.

ఎర్రకాలువ నుంచి నీటిని విడుదల చేస్తున్న కరాటం రాంబాబు

ఎర్రకాలువ నుంచి సాగునీరు విడుదల

జంగారెడ్డిగూడెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కొంగువారిగూడెం శ్రీకరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ జలాశయం నుంచి సాగునీటిని బుధవారం విడుదల చేశారు.ఎడమ ప్రధాన కాలువ ద్వారా డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, కుడి ప్రధాన కాలువ ద్వారా జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డీఈ సునీత మాట్లాడుతూ కుడి ప్రధాన కాలువ నుంచి పది వేల ఎకరాల ఆయకట్టుకు, ఎడమ ప్రధాన కాలువ నుంచి ఐదు వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరందుతుం దని తెలిపారు. ఎర్రకాలువ ప్రాజెక్ట్ చైర్మన్ వందనపు రమణ, ఇరిగేషన్ ఏఈ రాహుల్ భాస్కర్, ఆయా నీటి సంఘాల అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కలిదిండి ఆక్వా మందుల షాపుల్లో తనిఖీలు చేస్తున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

నిషేధిత ఆక్వా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

» మత్స్యశాఖ ఏడీ రాజ్‌కుమార్

కలిదిండి, జూలై 2(ఆంధ్రజ్యోతి): నిషేధిత ఆక్వా మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ ఏడీ రాజ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం ఏలూరు జిల్లాలోని కలిదిండి, కోరుకొల్లులోని ఆక్వా మందుల షాపులను టాస్క్‌ఫోర్స్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. కలిదిండి వినాయక ఆక్వా మందుల షాపులో లేబుల్ లేకుండా విక్రయిస్తున్న మందులను, కోరుకొల్లు కార్తికేయ ఆక్వా మందులు షాపులో సీఏఏ అనుమతి లేని మందులను గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఎంపెడా ఏడీ దుర్గారావు, కలిదిండి మండల మత్స్య శాఖాధికారి రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల గ్రాంటు వినియోగంపై మార్గదర్శకాలు

కమిషనర్ ఉత్తర్వులు జారీ

ముదినేపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నూతన బడుల వ్యవస్థలో కొత్తగా ఏర్పాటైన మోడల్ ప్రాథ మిక పాఠశాలల తల్లిదండ్రుల కమిటీకి ప్రభుత్వం కేటాయించిన నిధుల వినియోగంపై మార్గదర్శక సూత్రాలను విడుదల చేస్తూ విద్యాశాఖ పాఠశాల మౌలిక వసతుల విభాగం కమిషనర్ బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు తల్లిదండ్రుల కమిటీల ఖాతాల నుంచి నిధుల వినియోగానికి విద్యాశాఖ కమిషనర్ అనుమతి తప్పని సరిగా ఉండాలని, ఉల్లంఘన జరిగితే బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టాల్సిన పనులను కూడా కమిషనర్ సూచించారు. పాఠశాలల్లోని తరగతి గదుల విభజన, కొత్త ఫర్నిచర్, గ్రీన్ బోర్డులు ఏర్పాటు, పెయింటింగ్ వేయటం, వరండాలను గదులుగా మార్చటం, భవనాల మరమ్మత్తులకు మాత్రమే తల్లి దండ్రుల ఖాతాల్లోని నిధులను వినియోగించాలని స్పష్టం చేశారు. ఇందుకు విరుద్ధంగా నిధుల వినియోగం జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ వితరణ

చాట్రాయి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సి. గుడిపాడు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థు లకు స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు పుచ్చకాయల నోబుల్ రెడ్డి, తల్లాడ శ్రీనివాసరావు, ఫౌండేషన్‌కు చెందిన వెంకటేశ్వరరెడ్డి, యోగేంద్రరెడ్డి, హెచ్‌ఎం బుక్కయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విరాళం చెక్‌లను అందిస్తున్న రిటైర్డ్ టీచర్ కోటేశ్వరరావు

పాఠశాల, గ్రామాభివృద్ధికి రిటైర్డ్ టీచర్ విరాళం

దెందులూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): తనకు ఆ గ్రామంతో ఏవిధమైన సంబంధం లేకపోయిన తాను చదువు చెప్పిన పాఠశాలకు, గ్రామానికి విరాళం అందించి నేటి తరానికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు టీవీ కోటేశ్వరావు ఆదర్శంగా నిలిచారు. 1985లో దెందులూరు మండలం చల్లచింతలపూడి సంస్కృతోన్నత హైస్కూల్లో హిందీ పండిట్‌గా చేసినందుకు గాను 40 ఏళ్ల తరువాత చదువు చెప్పిన హైస్కూల్ చూసేందుకు హైదరాబాద్ నుంచి వచ్చి హైస్కూల్‌ను చూసి పాఠశాల అభివృద్ధికి రూ.10 వేల చెక్‌ను హెచ్‌ఎం మల్లేశ్వరికి అందించారు. చల్లచింతలపూడి గ్రామాభివృద్ధికి లక్ష రూపాయలను పంచాయతీకి అందజేశారు. అందరూ చదువుకోవాలని విద్యావ్యాప్తి చేయాలని అందుకే ధనవంతుడిని కాకపోయిన దాచుకున్న లక్షా పది వేల రూపాయల విరాళాన్ని గ్రామాభివృద్ధికి అందించానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు గ్రామస్థులు అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.

కాల్వలోకి ఒరిగిన స్కూల్ బస్సు

తప్పిన ముప్పు

మొగల్తూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):రామన్నపాలెం ప్రధాన కాలువలోకి బుధవారం సాయంత్రం ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు ఒరిగింది. నరసాపురానికి చెందిన ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు విద్యార్థులను తూర్పుతాళ్ల వైపు తీసుకువెళుతుండగా రామన్నపాలెం పంచాయతీ పరిధి జెట్టిపాలెం వద్ద పంట కాలువలోకి ఒరగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సులోని 33 మంది విద్యార్థులు, డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

అగ్నికి ఆహుతవుతున్న వాటర్ ప్లాంట్

వాటర్ ప్లాంట్ దగ్ధం

ఆకివీడు, జూలై 2(ఆంధ్రజ్యోతి):వాడుకలో లేని నాందీ ఫౌండేషన్ వాటర్ ప్లాంట్ అగ్నికి ఆహుతైంది. స్థానిక ఆనాల మంచినీటి చెరువు గట్టున ఉన్న ఈ ప్లాంట్‌లో బుధవారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పరికరాలు కాలి బూడిదయ్యాయి. ఈ ప్లాంట్ కొంతకాలంగా నిరుపయోగంగా ఉంది. అగ్నిమాపక శాఖాధికారులు, సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. ఆకతాయిల కేర్‌లెస్ స్మోకింగ్ వల్ల ఈ అగ్నిప్రమాదం జరిగిందని అగ్నిమాపకశాఖాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు తెలిపారు.

పట్టుబడిన నిందితుడు, మద్యం బాటిళ్లు

మద్యంలో నీళ్లు కలిపి విక్రయం

నరసాపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మద్యం సీసాలు తీసుకొచ్చి వాటిలో మద్యం, నీళ్లు కలిపి విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి 15 లీటర్ల నీళ్లు కలిపిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం సీఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లికి చెందిన పి. శ్రీనివాస్ పది లీటర్ల మద్యాన్ని కొనుగోలు చేశాడు. కోనసీమ జిల్లా నుంచి మద్యం సీసాలు తెచ్చి వాటిలో నీళ్లు, కొనుగోలు చేసి మద్యాన్ని కలిపి చిల్లరిగా విక్రయాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. నిఘా వేసి అరెస్టు చేయగా ఆతని వద్ద 15 లీటర్ల మద్యం దొరికిందన్నారు. ఎస్సైలు ఖాసిం, జైనులాబ్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

వాగ్వాదానికి దిగాడనే హత్య!

» వీడిన పంట కాల్వలో మృతదేహం మిస్టరీ » నిందితుడి అరెస్టు » వివరాలు వెల్లడించిన ఎస్పీ

నరసాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి):కొప్పర్రు పంట కాల్వలో ఈ ఏడాది జనవరిలో కొట్టుకొచ్చిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం మిస్టరీ వీడింది. తొలుత పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే దర్యాప్తులో హత్య అని తేలడంతో నిందితుడిని అరెస్టు చేశారు. సెల్‌ఫోన్, లాకుల వద్ద లస్కర్ల తెలిపిన వివరాల ఆధారంగా కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. వివరాలను ఎస్పీ నయీం బుధవారం డీఎస్పీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం నడిపల్లికి చెందిన చుక్కల శ్రీనివాస్ మృతదేహం ఈ ఏడాది జనవరి 27న కొప్పర్రు పంట కాల్వలో లభ్యమైంది. అయితే అప్పటికే బాగా కుళ్లిపోవడంతో గుర్తించ లేకపోయారు. శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో హత్యగా భావించి దర్యాప్తు చేపట్టారు. పాలకొల్లు, కవిటం, మార్టేరు లాకుల వద్ద పోలీసులు మృతదేహంపై ఆరా తీశారు. పెరవలి దాటిన తరువాతే కొట్టుకొచ్చినట్లు విచారణలో తేలింది. సెల్ సిగ్నల్, మిస్సింగ్ కేసుల ఆధారంగా మృతుడు పెరవలి మండలానికి చెందిన చుక్కల శ్రీనివాస్‌గా గుర్తించారు. చివరిసారి అతనికి ఫోన్ ఇదే మండలానికి చెందిన చిరువ్యాపారి మల్లిపూడి శ్రీనివాస్ నుంచి వచ్చినట్టు పోలీసుల విచారణలో తేలింది. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా.. ఇద్దరి మధ్య తలెత్తిన వాగ్వాదంతో తాను శ్రీనివాస్‌ను హత్య చేసి కాల్వలో పడేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. ఈ కేసు ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన నరసాపురం రూరల్, పాలకొల్లు రూరల్, పోడూరు, పెరవలి ఎస్సైలకు ఎస్పీ ప్రశంసా పత్రాలం దించారు. సమావేశంలో అదనపు ఎస్పీ భీమారావు, డీఎస్పీ శ్రీవేద, సీఐ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ నయీం

వేగవరం వద్ద జాతీయ రహదారిపై లారీల బీభత్సం

వెనుక నుంచి లారీని ఢీకొన్న మరో లారీ - పలు వాహనాలు ధ్వంసం

జంగారెడ్డిగూడెం, జూలై 2(ఆంధ్రజ్యోతి):వేగవరం వద్ద జాతీయ రహదారిపై బుధవారం రెండు లారీలు బీభత్సం సృష్టించాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాల య్యాయి. తెలంగాణ నుంచి వైజాగ్‌కు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ ముంబై నుంచి రాజమండ్రి పేపర్ లోడ్‌తో వెళ్తున్న లారీని వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీ కొంది. ఈ ప్రమా దంలో ముందున్న లారీ ఓ కారు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి రోడ్డుకు ఎడమ పక్క ఉన్న దుకాణాల్లోకి దూసుకువెళ్లింది. వెనుక నుంచి ఢీ కొట్టిన లారీ అదుపు తప్పి కుడి వైపున ఉన్న దుకాణాలపైకి దూసు కెళ్లింది. ఈ ఘటనతో అక్కడి వారంతా భయబ్రాంతులకు గురై పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ పాపన ఫిన్నెబాయ్, రోడ్డు పక్కన ఉన్న కొప్పర్తి నాగేంద్ర బాబు అనే వ్యక్తికి తీవ్ర గాయా లయ్యాయి. సీఐ సుభాష్ ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని తన వాహనంలో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో వేగవరం గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. రోడ్డును ఆక్ర మించి దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని రాస్తారోకో చేశారు. ఆందోళన కారులతో సీఐ సుభాష్ మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. ఈ ప్రమాదంలో రోడ్డు పక్కన ఉన్న పలు ద్విచక్ర వాహనాలు, కార్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నుజ్జునుజ్జయిన వాహనాలు

వరదలు ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు చేపట్టండి

వేలేరుపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి):గోదావరి నదికి వరదలు సంభవించే ప్రమాదం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు తహసీల్దార్ డీవీ సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. పార్టీ మండల కార్యదర్శి ధర్ముల రమేశ్ మాట్లాడుతూ గతంలో వచ్చిన వరదల కారణంగా ఇళ్లు మునిగి సమీపంలోని గుట్టలమీద వర్షాలకు తడుస్తూనే ఉండాల్సి వచ్చిందని అలాంటి పరిస్థితులు మరలా తలెత్తకుండా తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ఏడాది కూడా గోదావరి నదికి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, నిత్యవసర సరుకులు బియ్యం, బరకాలు, కొవ్వొత్తులు అందుబాటులో ఉంచుకుని వరదబాధితులకు అందించాలని కోరారు. తహ సీల్దార్‌ను కలిసిన వారిలో ఆ పార్టీ నాయకులు మడిమి దుర్గారావు, కారం వెంకట్రావు, మడకం ఏసు బాబు, కరటం ప్రకాశ్, కొత్తా వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

కత్తితో దాడి.. ముగ్గురికి రిమాండ్

పెంటపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి):పాత గొడవల కారణంగా ఒక వ్యక్తిపై ముగ్గురు వ్యక్తులు కత్తితో దాడి చేసిన ఘటన పెంటపాడులో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం పెంటపాడు గ్రామానికి చెందిన గుబ్బల ప్రసాద్‌కు అదే గ్రామానికి చెందిన నెల్లి దుర్గాప్రసాద్, నెల్లి గురువులు, నెల్లి చంటిలకు పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గుబ్బల ప్రసాద్ తన యజమాని రమణతో కలసి వెళ్తుండగా దుర్గాప్రసాద్, గురువులు, చంటి రమణతో గొడవ పడ్డారు. తన యజమానితో ఎందుకు గొడవ పడుతున్నారంటూ ప్రసాద్ ప్రశ్నించడంతో కత్తితో అతనిపై దాడి చేశారు. తలకు తీవ్ర గాయమైన ప్రసాద్‌ను తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులు దుర్గాప్రసాద్, గురువులు, చంటిని అరెస్టు చేసి తాడేపల్లిగూడెం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్‌ఐ స్వామి తెలిపారు. కోర్టు నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించిందన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడి దుర్మరణం

ఏలూరు క్రైం, జులై 2 (ఆంధ్రజ్యోతి): ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏలూరు గిలకలగేటు వద్ద బుధవారం రాత్రి సుమారు 65 ఏళ్ల వయస్సు కల్గిన ఒక వృద్ధుడు రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న ఏలూరు రైల్వే ఎస్‌ఐ సైమన్, కానిస్టేబుల్ విజయ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఏలూరు రైల్వే ఎస్‌ఐ సెల్ నెంబర్ 99892 19559కు సమాచారం అందించాలని రైల్వే పోలీసులు కోరారు.

క్షణికావేశంలో గృహిణి ఆత్మహత్య

జంగారెడ్డిగూడెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): అత్తగారితో గొడవపడిన కోడలు క్షణికావేశంలో కలుపు మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. లక్కవరం ఎస్‌ఐ శశాంక వివరాల ప్రకారం టెక్కినవారిగూడెం గ్రామానికి చెందిన గౌతు నాగవెంకట శిరీష (39) మంగళవారం తన అత్తగారితో గొడవ పడింది. క్షణికావేశంలో కలుపు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. బంధువులు జంగారెడ్డిగూడెం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి భర్త, కుమారుడు ఉన్నారు.

వైద్య భగవానుడి సన్నిధిలో పూర్ణాహుతి

ఏలూరు కార్పొరేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):ఆషాఢ సప్తమి నేపథ్యంలో బుధవారం పవరు పేట స్టేషన్ రోడ్డులోని శ్రీధన్వంతరి వైద్య భగవానుడి ఆలయంలో భక్తులు స్వామివారికి అభి షేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం పూర్ణాహుతిని జరిపారు. ఆలయ అర్చకులు రాళ్ళ బండి ఆదినారాయణశర్మ భక్తులతో పూజలు, అభిషేకాలు చేయించి అనంతరం పూర్ణాహుతి పూజలు జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు వనమూలికల తీర్థాన్ని అందజేశారు. అలాగే సూర్యనమస్కారాలు జరిపారు.

కుక్కునూరులో నూతన సొసైటీ ఏర్పాటు

కుక్కునూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):కుక్కునూరులో కొత్తగా సొసైటీ ఏర్పాటైంది. గత వైసీపీ హయాంలో కుక్కునూరు, వింజరం సొసైటీలను రద్దు చేశారు. దాదాపు నాలుగేళ్లుగా సొసైటీ లేకపోవడంతో రైతాంగానికి ఎరువులు, సబ్సిడీ విత్తనాలు అందుబాటులో లేకుండాపో యాయి. ఈ క్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా డీసీసీబీ చైర్మన్ గన్ని వీరాంజనేయుల్ని కలిసి కొత్తగా సొసైటీ ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి గన్ని వెంటనే స్పందించి సొసైటీ ఏర్పాటుకు అనుమతించారు.

యూటీఎఫ్ వార్షిక సభ్యత్వ నమోదు

ఏలూరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి):రూరల్ మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) సభ్యులుగా చేర్పించే వార్షిక నమోదు కార్యక్రమం బుధవారం యూటీఎఫ్ నాయకులు ప్రారంభించారు. ఏలూరు మండల శాఖ ఆధ్వర్యంలో మూడ్రోజుల పాటు జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమం సత్రంపాడు, గౌరవరం, శనివారపుపేట, కండ్రికగూడెం, తంగెళ్ళమూడి, హనుమాన్‌నగర్, సాయినగర్, బూరాయిగూడెం, తదితర గ్రామాలలోని పాఠశాల ఉపాధ్యాయులను కలిసి యూటీఎఫ్ సభ్యులుగా చేర్పించినట్టు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నంబూరి రాంబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు ఎస్.కె.పురాఖాన్, కె.నాగేశ్వరరావు, కె.వి. లక్ష్మీ, పి.ముకుంద, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గుండుగొలనులో తాగునీరు బురదమయం



భీమడోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): భీమవరం మండలం గుండుగొలను గ్రామ ప్రజలకు రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు బురదమయంగా ఉందని అధికారులు పట్టించుకోవడం లేదంటూ మాజీ ఏఎంసీ చైర్మన్ వగ్వాల భాస్కర్ ఆరోపించారు. ఇటీవల తాగునీటి సమస్యపై ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదులు చేసినా పంచాయతీ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ బురద నీరు తాగడం వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు.

కొల్లేరు సమస్యలపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ఏలూరుకార్పొరేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):కొల్లేరు సమస్యలపై గురువారం విజయవాడలో రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఏపీ రైతు సంఘం నాయకులు పి.శ్రీనివాస్ తెలిపారు. అన్నేభవనంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు బి.బలరాం, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తదితరులు హాజరవుతారన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు విజయవాడలోని రాఘవయ్య పార్కు ఎదురుగా ఉన్న బాలోత్సవ భవనంలో ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కొల్లేరు ప్రజల సమస్యలపై పనిచేస్తున్న వివిధ సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొని సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించండి : సీపీఎం

ఏలూరుకార్పొరేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్‌కు, సీఎంకు వినతిపత్రాలు పంపినట్టు సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి తెలిపారు. తపాలా ద్వారా వినతిపత్రాలు పంపించినట్టు చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్ సందర్భంగా ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో టీచర్ల కొరత ఏర్పడిందన్నారు. కొరతతో ఈ రెండు మండలాల విద్యార్థులకు విద్య అందించడంలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఒక్కో మండలంలో 41 పాఠశాలల చొప్పున కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 82 ఉన్నాయన్నారు.ఒక పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నాడని చెప్పారు. ఉపాధ్యాయులను నియమించి కొరతను పరిష్కరించాలని కోరారు.

ప్రజల పక్షాన పోరాడితేనే ఆదరణ : కోటగిరి శ్రీధర్

కామవరపుకోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్రజల పక్షాన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పోరాడితేనే ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని, ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని ఏలూరు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం కామవరపుకోట మండలం కె.ఎస్.రామవరం గ్రామంలో కామవరపుకోట ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి నివాస గృహం వద్ద మండలంలోని నాయకులతో కొద్దిసేపు ఆయన ముచ్చటించారు. సమస్యలపై ఆరా తీశారు. భవిష్యత్ కార్యాచరణకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. నాయకులు జడ్పీటీసీ కడిమి రమేశ్, వైసీపీ మండలాధ్యక్షులు మిడతా రమేశ్, సొసైటీ మాజీ అధ్యక్షులు సాయన కనకరాజు, పంచాయతీ వైస్ సర్పంచ్ మేడూరి రంగబాబు, అప్పారావు, మేడంకి చిన్ని, ఘంటా భాస్కరరావు, తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, ఆరుమళ్ళ ధర్మ, సుబ్బు, మోహన్, వేముల సాయి ఉన్నారు.

తడికలపూడిలో పొలం పిలుస్తోంది

కామవరపుకోట, జూలై 2(ఆంధ్రజ్యోతి):మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాలరావు ఆధ్వర్యంలో బుధవారం తడికలపూడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. నవధాన్యాలు వేసిన భూముల్లో రైతులకు తగు సలహాలు, సూచనలిచ్చారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుకు పెట్టుబడి తక్కువ, నాణ్యతా ప్రమాణాలు కలిగిన ఉత్పత్తులు సాధిస్తారని, అధిక ఆదాయం కూడా లభిస్తుందని ఏవో ముత్యాలరావు తెలిపారు. పచ్చిరొట్ట జాతులు, నూనె, పప్పు జాతి, సుగంధ ద్రవ్యాలు, చిరు ధాన్యాలు తదితర రకాల సాగుపై అవగాహన కల్పించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కుమార్ తగు సూచనలు ఇచ్చారు. సర్పంచ్ కొత్తపల్లి రజిని, ఉప సర్పంచ్ కోలా విష్ణు, పంచాయతీ కార్యదర్శి కె.నాగరాజు, విఆర్వోలు ఎం.లక్ష్మీనారాయణ, వి.రమేష్, యూనిట్ ఇన్‌చార్జి ప్రమీల పాల్గొన్నారు.

అర్హులందరికీ అందని సంక్షేమ పథకాలు

టి.నర్సాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి):స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ కీలకపాత్ర పోషించిందని ఆ పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య తెలిపారు. మక్కినవారిగూడెంలో సీపీఐ 9వ మండల మహాసభ కొండముచ్చు శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణచైతన్య మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. మోదీ విభజన హామీలు అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్‌కు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందటలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనేరు రంగారావు భూకమిటీ సిఫార్సులు అమలు చేయాలని ఆయన కోరారు. అరసం రాష్ట్ర కార్యదర్శి బీఎన్.సాగర్, జిల్లా కమిటీ సభ్యులు రాజు, మండల కార్యదర్శి కే.కోట, టీ.నర్సాపురం మండల సహాయ కార్యదర్శులు జకీర్ హుస్సేన్, తాడిగడప జయరాజు, వీరంకి వెంకట్రావు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

ముప్పుతిప్పలు పెడుతున్న మ్యుటేషన్

(1వ పేజీ తరువాయి)

రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ల్యాండ్ మ్యాప్ పార్శిల్(ఎల్‌పీఎం) జారీలో నూతన విధానాన్ని అనుసరి స్తున్నారు. గ్రామంలో చివరిగా కేటాయించిన ఎల్‌పీఎం తర్వాత సబ్ డివిజన్ నంబర్లు ఇస్తున్నట్లు సమాచారం. దీని వలన అమ్మదలుచుకున్న పొలం ఎల్‌పీఎంకు, సబ్ డివిజన్ ఎల్‌పీఎంకు అనుసంధానం ఉండట్లేదని రైతులు లేదా భూ యజమానులు ఆరోపిస్తున్నారు. సబ్ డివిజన్ చేసుకుని వస్తేనే రిజిస్ట్రేషన్లు చేయాలన్న నిర్ణయం కొత్త ఇబ్బందులు తెచ్చింది. పొలంలో కొత్త భాగాన్ని అమ్మాలనుకుంటే, ముందుగా తహసీల్దార్ ద్వారా సబ్ డివిజన్ చేయించుకుని రావాలన్న నిబంధన అడ్డంకిగా మారింది. గరిష్ఠంగా ఏడు రోజుల్లో తహసీల్దార్ నుంచి మ్యుటేషన్ జరగడం వలన సమస్యలు తీరడం లేదు. జాయింట్ ఎల్‌పీఎంల సమస్యలను రెవెన్యూశాఖ ఇటీవల పరిష్కరిస్తుండటంతో రిజిస్ట్రేషన్లకు ఆటంకం ఉండదని చెబుతున్నారు. అన్ని ఈ వారంలో సర్దుకుంటాయని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

రోజుల వ్యవధిలో పరిష్కారం : జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు

మ్యుటేషన్‌లో ఇబ్బంది ఉన్న ఆటో మ్యుటేషన్ ద్వారా సంబంధిత ఆస్తుల వివరాలపై క్లిక్ చేస్తే విస్తీర్ణం వివరాలు వస్తున్నాయి. తద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. ఉన్నతస్థాయిలో సాఫ్ట్‌వేర్‌లో సమస్యలను సరిచేశారు. సమస్య ఉన్న వారు మమ్మల్ని సంప్రదిస్తే 4,5 రోజుల్లోనే రిజిస్ట్రేషన్‌కు ఏర్పాట్లు చేస్తున్నాం. రోజుల తరబడి ఎదురు చూపులతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఆటోమ్యుటేషన్ విధానంతో సమస్యలు తీరుతున్నాయి. ఒకప్పుడు ఆస్తి బదలాయింపు ప్రక్రియ ఒక పెద్ద ప్రహసనంగా ఉండేది. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కోసం రెవెన్యూ శాఖకు దరఖాస్తు చేసుకోవడం, సవ్యంగా పూర్తవుతుందా అనుమానాలు తొలిగాయి. ఆస్తిలో ఒక భాగం రిజిస్ట్రేషన్ పూర్తయిన గంటలోపే మరో భాగం రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యం ఉంది. స్లాట్ బుక్ చేసుకున్న వారికి మ్యుటేషన్‌లో ఇబ్బంది ఉన్న అది పూర్తయ్యాక సవ్యంగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయి.

బూసరాజుపల్లిలో ప్రచార పత్రాన్ని అందజేస్తున్న బొరగం

పెరుగుగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతమనేని

లింగపాలెంలో ప్రచార పత్రాలు విడుదల చేస్తున్న కొళ్ల

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

పెదవేగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ఏడాది పాలన సాగిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. లక్ష్మీపురంలోని దెందులూరు మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించగా ఎంపీ, పుట్టా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏడాది పాలనలో తొలి అడుగుపై ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఎంపీ మహేశ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాజీలేని కృషిని అందిస్తున్నారని, చేసిన అభివృద్ధి, జరిగిన సంక్షేమాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లాలని, ఆ దిశగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయి సందర్శన చేయాలని ఆయన సూచించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఐదేళ్ల అరాచక పాలన చూసిన ప్రజలు ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి అబ్బుర పడుతూ ప్రభుత్వానికి కితాబునిస్తున్నారన్నారు. చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, దెందులూరు ఏఎంసీ చైర్ పర్సన్ గారపాటి రామసీత, లక్ష్మీపురం సర్పంచ్ మేకా కనకరాజు, పార్టీ నాయకులు ఈడ్పుగంటి అనిల్, బొప్పన సుధాకర్, తాతా సత్యనారాయణ, ఉప్పలపాటి శ్రీరామ్‌ప్రసాద్, మాగంటి నారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.

● బుట్టాయగూడెం: ప్రజలకు సుపరిపాలన అందించడంలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతోందని ఏపీ ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాసులు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లిలో ప్రారంభించారు. ఐటీడీఏ క్వార్టర్స్, పైదావారిగూడెం, సింగన్నపల్లి కాలనీ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేస్తున్న పథకాలను కరపత్రాలను పంచుతూ ప్రజలకు వివరించారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్టు తెలిపారు. నియోజకవర్గ పరిశీలకుడు అనమర్తి వెంకటనారాయణ, నాయకులు మొగపర్తి సోంబాబు, పారేపల్లి నరేశ్,

ఇంటింటికీ సుపరిపాలన వివరించిన నాయకులు

అమరవరపు ఆశోక్, యంత్ర ప్రగడ శ్రీనివాసరావు, బొడ్డు కృష్ణ, మడకం రామకృష్ణ, ఆకుల అరుణ, చింతల వెంకటరమణ, పెండ్యాల రమాదేవి పాల్గొన్నారు.

● దెందులూరు : పెరుగుగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ యలమమర్తి హేమ శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు పావులూరి దశరథరామయ్య ఆధ్వర్యంలో సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు. టీడీపీ మండల అధ్యక్షుడు మాగంటి మిల్లుబాబు, మోతుకూరి నాని, ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీతలతో కలిసి ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి కూటమి అందిస్తున్న పథకాలను తెలియజేశారు. అలాగే పెరుగుగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణానికి లక్షా 20 వేలు మంజూరు చేశారు. చల్లంతలపూడిలో టీడీపీ మండల కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు వేమన రాము గౌడ్, పార్టీ నాయకులతో కలిసి సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌చార్జిలు గారపాటి కొండయ్య చౌదరి పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెం: సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం బుధవారం స్థానిక 16, 17 వార్డులలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా అశ్వారావుపేట రోడ్డులోని కాకర్ల కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 16,17 వార్డుల్లో ప్రజల ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో చేసిన అభివృద్ధి ని వివరించారు.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి పథకాలు త్వరలోనే ప్రారంభం అవుతాయని పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ తెలిపారు. టీడీపీ నాయకులు మండవ లక్ష్మణరావు, రావూరి కృష్ణ, పరిమి సత్తిపండు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టి బోయిన రామలింగేశ్వరరావు, పెనుమర్తి రామకుమార్, బొబ్బర రాజ్‌పాల్ కుమార్, అబ్బిన దత్తాత్రేయ,గుమ్మడి ప్రసాద్, చెరుకూరి శ్రీధర్, బూరుగుపల్లి సూరిబాబు, అల్లూరి రామకృష్ణ, కౌన్సిలర్లు కరుటూరి రమాదేవి, తెల గారపు జ్యోతి, గుళ్లపూడి శ్రీదేవి, పాతూరి అంబేద్కర్, బిలాల్ మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ యాకూబ్ పాల్గొన్నారు.

● లింగపాలెం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు కొళ్ల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా లింగపాలెంలో నియోజకవర్గ స్థాయిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేశారు. గరిమళ్ల చలపతిరావు, జగ్గవరపు ముత్తారెడ్డి, మోరంపూడి మల్లికార్జునరావు, గుత్తా సత్యసాయివరప్రసాద్, బొంతు రాంబాబు, గారపాటి బుజ్జయ్య, తాళం సోంబాబు, పి మహేశ్, రాధాకృష్ణ, సి.హెచ్.రామ్మోహన్‌రావు, వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

● చింతలపూడి: జోరు వర్షంలోనూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పలు గ్రామాల్లో నిర్వహించారు. చింతలపూడి నగర పంచాయతీలో తాటి అప్పారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి వెలమపేటలో ఇంటింటా ప్రభుత్వ పథకాలపై వివరిస్తూ ఏదైనా సమస్యలు ఉన్నాయా, ఇబ్బందులు ఉన్నాయా అని ప్రశ్నించి తెలుసుకున్నారు. ప్రగడవరం మేజర్ పంచాయతీలో టి.చంద్రశేఖరరెడ్డి, మాజీ ఎంపీటీసీ కె.రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి గ్రామంలో ఇంటింటికీ వెళ్ళి సంక్షేమ పథకాలను వివరించారు. యర్రగుంటపల్లిలో మాజీ జడ్పీటీసీ టి. రాధారాణి ఆధ్వర్యంలో కార్యకర్తలతో ఇంటింటికి ప్రచారం జరిపి పథకాలపై వివరించారు. టీడీపీ నాయకులు సి.హెచ్.ధర్మరాజు, బోడా నాగభూషణం, కొత్తపూడి శేషగిరిరావు, అనీష్ కుమార్, పలువురు పాల్గొన్నారు.

● ఏలూరుటూటౌన్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్టు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, ఎమ్మెల్యే బడేటి చంటి, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగులో భాగంగా బుధవారం 50వ డివిజన్‌లో టీడీపీ నేతలు పర్యటించారు. నాలుగేళ్ల తరువాత కూడా టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఇడా చైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పార్థసారధి, కోఆప్షన్ సభ్యులు పెదబాబు, బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

20 మంది తలసీమియా చిన్నారులకు రక్తమార్పిడి

రక్తమార్పిడి చేస్తున్న రెడ్‌క్రాస్ చైర్మన్, సిబ్బంది

ఏలూరు క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి):ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తలసీమియా భవనంలో 20మంది చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎంబిఎస్‌వి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసీమియా బాధిత చిన్నారులు శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి ఆధారంగా నెలకు రెండు లేదా మూడుసార్లు రక్తమార్పిడి చికిత్స చేయించుకోవలసి ఉంటుందని, ఈ సందర్భంలో ఐరన్ స్థాయి పెరగకుండా ప్రత్యేకమైన ఫిల్టర్ సెట్‌లను ఉపయోగించడంతో పాటు, కొన్ని రకాల మందులను వాడాల్సి ఉంటుందన్నారు. తలసీమియా చిన్నారులకు వారి సహాయకులకు 50 మందికి భోజనం ఏర్పాటు చేసిన మానేపల్లి సత్యనారాయణ, హేమ సునీత దంపతులకు అభినందనలు తెలిపారు. చిన్నపిల్లల వైద్యులు పీఏఆర్ఎస్ శ్రీనివాస్, డాక్టర్ అల్బర్ట్, డాక్టర్ వరప్రసాదరావు, కడియాల కృష్ణారావు, రత్నాకరరావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్‌జివిబి స్వామి పాల్గొన్నారు.

సీపీఐ ద్వితీయ మహాసభలను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ఏలూరుకార్పొరేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):ఏలూరు జిల్లా సీపీఐ ద్వితీయ మహాసభలు ఈ నెల 5, 6, 7 తేదీల్లో చింతలపూడిలో జరగనున్నాయని, వాటికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేలాది మంది మహాసభలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతారని, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి.వి.ప్రసాద్, డేగా ప్రభాకర్ తదితర ప్రముఖులు హాజరవుతారన్నారు.

● జీలుగుమిల్లి : చింతలపూడిలో జరిగే సీపీఐ జిల్లా మహా సభలను జయప్రదం చెయ్యాలని పార్టీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల కోరారు. స్వర్ణవారిగూడెంలో మహిళా సమాఖ్య నాయకురాలు కారం కుమారి అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు అమలు చెయ్యాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా పూర్తి చెయ్యాలని సీపీఐ పేదల పక్షాన పోరాడుతుందన్నారు. కృష్ణకుమారి ఉన్నారు.

● వేలేరుపాడు: చింతలపూడిలో నిర్వహించే ఏలూరు జిల్లా సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండీ మున్నీర్ పిలుపునిచ్చారు. బుధవారం వేలేరుపాడులోని ఆ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యకర్తలనుద్దేశించి మున్నీర్ మాట్లాడుతూ మండలం నుంచి వెయ్యి మంది తరలివెళ్లేలా ఏర్పాట్లు చేశామన్నారు.

బదిలీ టీచర్ల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ వినతి

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఏలూరు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):నూతన బదిలీస్థానాల్లో చేరేలా ఉపాధ్యాయులను తక్షణమే ప్రస్తుత స్థానాల నుంచి విడుదల చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం డీఈవో వెంకట లక్ష్మమ్మను కలుసుకుని వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం కల్పించిన సెలవులు వినియోగించుకునే విషయంలో అధికారులు పెట్టిన నిబంధలను సవరించాలని కోరారు. పాఠ్య పుస్తకాలు, విద్యార్థిమిత్ర కిట్లు కొత్తగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలన్నారు. కేడర్ స్ట్రెంగ్త్‌ను ఇటీవల జరిగిన బదిలీలకు అనుగుణంగా సవరించే క్రమంలో కొత్తగా పాఠశాలలకు వెళ్లిన వారికి జూన్ జీతభత్యాలు ఇంత వరకు జమకా లేదని, వీరందరికీ వారంలో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 5న మొహర్రం పండుగను పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు(ఓహెచ్) విషయమై ప్రభుత్వం త్వరితగతిన స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. డీఈవోను కలిసిన సంఘ నాయ కుల్లో రాష్ట్ర కార్యదర్శి బి.త్రినాథ్, తదితరులున్నారు.

డాక్టర్ రవి దంపతులకు సన్మానం

రవి దంపతులకు సన్మానిస్తున్న మానవత సభ్యులు

ఏలూరుటూటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):పేదలకు అతితక్కువ ఫీజుతో వైద్యం అందిస్తున్న డాక్టర్ రవి కుమార్, డాక్టర్ శాలిని దంపతులను మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నేతర అజయ్ బాబు కొనియాడారు. డాక్టర్స్‌డేను పురస్కరించుకుని రవి న్యూరోకేర్ ఆసుపత్రిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ రవి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో మున్నుల జాన్‌గురునాథ్, కందుల రమేశ్, నేతల రమేశ్, సూర్యనారాయణ, అబ్రహాం, టీడీపీ నేతలు ఆర్‌అండ్ఆర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి కుటుంబానికి పరామర్శ

టి.నర్సాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి):సందేపూడి సాయి మరణం పార్టీకి తీరనిలోటని టీడీపీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్‌లు అన్నారు. టీ.నర్సాపురం గ్రామ పంచాయతీకి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ సందేపూడి ప్రభాకర్‌సాయి ప్రభాకర్ (59) మంగళవారం గుండెపోటుతో మరణించారు. సాయిప్రభాకర్ మరణ వార్త తెలిసిన పలువురు నాయకులు సాయి నివాసానికి చేరుకుని భౌతిక కాయానికి టీడీపీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌లు మాట్లాడుతూ సందేపూడి పార్టీలో చురుకైన పాత్ర పోషించారని, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో రాష్ట్ర కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామమూర్తి, ఆచంట సూర్యనారాయణ, తోట లక్ష్మీనారాయణ, చింతయ్య, అల్లూరి రమేశ్, సోంబాబు, తానేటి రాంబాబు, ఆదిత్యకుమార్, పేరం రాంబాబు, తదితర నాయకులు ఉన్నారు.

విద్యార్థులతో కలిసి నేలపై కూర్చున్న ఎమ్మెల్యే చంటి

విద్యావ్యవస్థలో సమూల మార్పులు

ఏలూరుటూటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):విద్యావ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. గాంధీ నగర్ మున్సిపల్ హైస్కూల్‌ను బడేటి చంటి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులతో పాటు ఎమ్మెల్యే చంటి భోజనం చేశారు. విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. సన్నబియ్యంతో భోజనం పథకాన్ని అమలు చేయడంతో విద్యార్థులు సంతృప్తికరంగా భోజ నం చేస్తున్నారని అన్నారు. ఇడా చైర్మన్ శివప్రసాద్, కూటమినేతలు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన 40 మంది విద్యార్థులు

పెదవేగి, జూలై 2(ఆంధ్రజ్యోతి):రక్తదానం చేస్తే ఒక రి ప్రాణం నిలబెట్టినట్టేనని ఏలూరు పీఠం వికార్ జనరల్ ఫాదర్ పి.బాల అన్నారు. దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంతవైద్య కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ బాల మాట్లాడుతూ ప్రమాదాల్లో తీవ్ర రక్తస్రావం కారణంగా సమయానికి రక్తం అందుబాటులోలేక నిత్యం ఎంతోమంది మృతి చెందుతున్నారన్నారు. రక్తదానం చేయడంద్వారా అలాంటివారి ప్రాణాలను మనం నిలబెట్టిన వారమవుతామని, రక్తదానంతో అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడంతోపాటు మన ఆరోగ్యం కూడా మెరుగవుతుందన్నారు. రక్తదానం చేయడం మనకు మంచిదేనని, రక్తదానం చేయడం ద్వారా కలిగే లాభాలను తెలుసుకుని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో 40మంది ఎన్ఎస్ఎస్ దంతవైద్య విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి.మోజెస్, ఏవో ఫాదర్ ఫెలిక్స్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.స్లీవరాజు, ప్రజా దంతవైద్య విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ పావన సంధ్య, ఎన్ఎస్ఎస్ ఏపీవో డాక్టర్ టి.ప్రశాంత్, డాక్టర్ కె.విష్ణుప్రియ పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

ఏలూరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి):ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం ఇఫ్టూ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాల ఆవిష్కరించారు. మార్కెట్ యార్డు హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మీసాల రమణ, మంగరాజు రాము, కోరాడ అప్పారావు, సూరిబాబు, దుర్గారావు, రెడ్డి రమణ, తాబేలు శ్రీను, మజ్జి శ్రీను, నకిరెడ్డి లక్ష్మణరావు, నూకరాజు, కడసాల వెంకటరమణ, నాగరాజు, త్రినాథ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఏలూరు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): 41వ డివిజన్ నరసింహా స్పెషల్ మోడల్ ప్రైమరీ స్కూలు విద్యార్థులకు బుధవారం బొమ్మి రంగారావు స్మారక గ్రంథాలయ ట్రస్టు ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలను పంపిణీ చేశారు. ట్రస్టు అధ్యక్షుడు బి. మురళి, హెచ్ఎం టి.రామారావు, టీచర్లు వెంకటరత్నం, లక్ష్మీదేవి, బోడియ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెదవేగి, జూలై 2(ఆంధ్రజ్యోతి):కొప్పాక విద్యుత్ ఉప కేంద్రంలో కొత్త బ్రేకర్ ఏర్పాటు చేస్తున్న కారణంగా గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఏలూరు ఈఈ కేఎం.అంబేడ్కర్ తెలిపారు. కొప్పాక విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో కొప్పాక, అమ్మపాలెం, పెదకడిమి అంకన్నగూడెం గ్రామాలకు గురువారం ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. పెదవేగి విద్యుత్ ఉప కేంద్రంలో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. పెదవేగి, రామసింగవరం, ఆసన్నగూడెం గ్రామాలతోపాటు గుడిగుంట విద్యుత్ ఉపకేంద్రం పరిధలోని ఎంఆర్‌సీ కాలనీ, కొప్పులవారిగూడెం, నాగన్నగూడెం గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

బిల్లులు త్వరలో చెల్లిస్తాం

ఏలూరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఏలూరు రూరల్ మండలంలో పల్లెకు వందనం, కార్యక్రమంలో భాగంగా నిర్మించిన సీసీ రోడ్లు నీటి తొట్టెలు, గోకులం షెడ్లకు సంబంధించి, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. దీనిపై ప్రచురితమైన కథనానికి డ్వామా అధికారులు స్పందించారు. కాంట్రాక్టర్లకు సుమారు 55 లక్షలు వారి ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. మిగతా బిల్లులు త్వరలో చెల్లిస్తామని డ్వామా పీడీ రఘుబాబు తెలిపారు. కాంట్రాక్టర్లుకు చెల్లించాల్సిన బకాయి సొమ్ముకు సంబంధించి బిల్లులు అప్లోడ్ చేసినట్లు తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే సొమ్ము కాంట్రాక్టర్ల ఖాతాలోకి నేరుగా జమ చేయనున్నట్టు తెలిపారు.

జనసురక్షతో ప్రయోజనాలు

ఏలూరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): జనసురక్ష పథకాల ద్వారా పలు ప్రయోజనాలు పొందవచ్చునని నాబార్డు డీడీఎం టి.అనిల్ కాంత్ తెలిపారు. బుధవారం ఏలూరు రూరల్ మండలం చాటపర్రులోని కమ్యూనిటీ హాల్‌లో జనసురక్ష పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా లీడ్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్ చంద్రశేఖర్, కెనరా బ్యాంక్ చాటపర్రు బ్రాంచ్ మేనేజర్ డి ఆదిరెడ్డి, సిఎఫ్ఎల్‌టీం సభ్యులు, చాటపర్రు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎంపీ దృష్టికి సమస్యలు

కుక్కునూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):టీడీపీ మండలాధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు బుధవారం ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్‌ను కలిసి మండలంలోని పలు సమస్యలను వివరించారు. ప్రధానంగా మండలంలో ఇటీవల ఉపాధ్యాయులంతా బదిలీపై వెళ్లడంతో ఆ పోస్టులు ఖాళీ అయ్యాయని విద్యార్థులకు పాఠాలు చెప్పే పరిస్థితి లేదని ఎంపీకి వివరించారు. అలాగే వెంకటాపురంలో పాత పోడుభూముల్లో రైతాంగం ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారని అటవీ శాఖాధికారులు సాగును అడ్డుకుంటున్నారని వివరించారు. దీంతో ఎంపీ స్పందించి జిల్లా అటవీ శాఖాధికారులతో మాట్లాడారు. ఎప్పటి నుంచో సాగు చేసుకుంటున్న భూముల్లో రైతాంగం సాగును అడ్డుకోవద్దన్నారు. ఎంపీని కలిసిన వారిలో టీడీపీ నాయకులు చుంచు సత్యనారాయణ, గుర్రం ఉదయ్, గుర్రం సందీప్, తదితరులు ఉన్నారు.

వైద్యులకు సత్కారం

కామవరపుకోట, జూలై 2(ఆంధ్రజ్యోతి): జీలకర్రగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైస్కూలు వద్ద డాక్టర్స్ డేను నిర్వహించారు. ప్రగడవరం హోమియో ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ మాధవిలత, వైద్యులు డాక్టర్ భరత్, చార్టర్డ్ అకౌంటెంట్ స్వామిలను లయన్స్ క్లబ్ ప్రతినిధులు సత్కరించారు. లయన్స్ క్లబ్ నాయకులు ఎస్.ఆర్.ఆర్.రంగరాజు, మహేశ్వరి, రత్నకుమారి, బాలవర్ధిరాజు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి

కామవరపుకోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలని కామవరపుకోట ఎంపీడీవో కె.సరళ కుమారి సూచించారు. పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని, రిక్షాల ద్వారా చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలని చెప్పారు. గ్రామ సర్పంచ్ కరిపోతు అనూష, పంచాయతీ కార్యదర్శి రవినాయక్ పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుపరచండి : డీపీవో

కలిదిండి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వర్షాల దృష్ట్యా మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి కొడాలి అనూరాధ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం కలిదిండి, తాడినాడ గ్రామాల్లో పారిశుధ్య పనులను భారీగా పేరుకుపోయిన చెత్త కుప్పలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ గ్రామాల్లో డ్రైనేజీల్లో పూడికతీత, బ్లీచింగ్ చల్లాలన్నారు. ఎంపీడీవో ఫణీంద్ర, కలిదిండి సర్పంచ్ మారుతి ప్రసన్న, ఈవోపీఆర్డీ రమేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాల సాధనే లక్ష్యం: ఎంపీడీవో

ముసునూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ గ్రామాల సాధనే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో బీఏ సత్యనారాయణ తెలిపారు. బుధవారం ముసునూరు, చింతలవల్లి, గోపవరం తదితర గ్రామాల్లో జరుగుతున్న చెత్త సేకరణను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం సంకల్పించిన స్వచ్ఛ గ్రామాల లక్ష్యాన్ని నేరవేర్చేలా పాలకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల్లో క్రమం తప్పకుండా ఇంటింటికి చెత్త సేకరణ జరగాలన్నారు.

పల్లెర్లమూడిలో పాల్గొన్న మంత్రి పార్థసారథి

కైకలూరులో కరపత్రాలు అందిస్తున్న నాయకులు

ఆరుగొలనుపేటలో సుపరిపాలనలో తొలి అడుగు

వడాలిలో సుపరిపాలనపై తొలి అడుగు ప్రచారం

చెక్కపల్లిలో కరపత్రాలిస్తున్న టీడీపీ నాయకులు

సుపరిపాలనతో ముందడుగు

► జగన్ పాలనతో నష్టపోయిన రాష్ట్రం ► చంద్రబాబుతోనే అభివృద్ధి : మంత్రి సారథి

నూజివీడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజన కన్నా జగన్ పాలనతోనే ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి, నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థసారధి అన్నారు. నూజివీడు మండలం పల్లెర్లమూడి, సీతారాంపురం, మర్రిబంధం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం బిందు సేద్యాన్ని పట్టించుకోకుండా సబ్సిడీని ఎత్తివేస్తే దానిని తిరిగి ప్రవేశపెట్టామన్నారు. వర్షాలకు దెబ్బతిన్న చెరువులను త్వరలో అభివృద్ధి పరుస్తామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పించన్లను 4 వేలకు పెంచడంతో పాటు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ. 13 వేలు తల్లుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని ఇందులో భాగంగా ఇప్పటికే రెండు సిలిండర్ల డబ్బులు జమ చేశామన్నారు. అతి త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా అమలు పరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి అధికారులకు తగు సూచనలు చేస్తూ సారధి ముందుకు సాగారు. టీడీపీ శ్రేణులు పాల్గొన్నాయి.

చాట్రాయి: చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని టీడీపీ నాయకులు ప్రజలకు వివరించారు. మండలంలోని ఆరుగొలనుపేట, చిన్నంపేట తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్ళి కూటమి ఏడాది పాలన ప్రగతి వివరించారు. టీడీపీ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి అత్తులూరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు సీహెచ్. నాగమల్లేశ్వర రావు, పానుగళ్ళ కోటేశ్వరరావు, ఈడా శ్రీనివాసరావు, అప్పారావు, సత్తార్, ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముసునూరు: కూటమి పాలనతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని టీడీపీ మండల అధ్యక్షుడు గద్దె రఘుబాబు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం చెక్కపల్లి, కాట్రేనిపాడు గ్రామాల్లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు సంయుక్తంగా ఇంటింటికి వెళ్ళి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించి, కరపత్రాలను అందజేశారు. పార్టీ గ్రామ అధ్యక్షులు కాటేపల్లి సత్యనారాయణ, మొక్కపాటి బుజ్జియ్య, మందలపు ధర్మరాజు, నాయకులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్. వేణు శోభనాపురంలో బుధవారం ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈదరలో టీడీపీ నాయకుడు దొండపాటి ఏసుపాదం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు గరిసేపల్లి శ్రీనివాసరావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కైకలూరు నియోజకవర్గంలో...

కైకలూరు: బుధవారం కైకలూరు బైపాస్ రోడ్డులోని ఆది వినాయకస్వామి ఆలయంలో పూజల అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ప్రారంభించారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో రాష్ట్రాన్ని ధ్వంసం చేసిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ప్రగతిబాట పడుతోందన్నారు. ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. కొడాలి వినోద్, పీజేఎస్ మాల్యాద్రి, పార్టీ మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాధరాజు, ప్రధాన కార్యదర్శి పి. రాధాకృష్ణ, డీసీ చైర్మన్ పొత్తూరి వాసురాజు, మహిళా నాయకురాలు పోలవరపు లక్ష్మీరాణి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కేకే బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పడమటి వాసు, సాగునీటి సంఘం అధ్యక్షుడు గంగుల ఏసురాజు, మైనార్టీ నాయకులు ఎండీ జాని, ఎండీ ఉస్మాన్, సయ్యద్ బాషీర్, మాజీ సర్పంచ్ తెంటు నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకుడు వీరాబత్తిన సుధా, టీడీపీ నేతలు బంకపల్లి భాస్కరరావు, వేగిరెడ్డి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి: కూటమితోనే ప్రజలకు నీతివంతమైన పాలన అందుతుందని టీడీపీ కైకలూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగుపై ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని ముదినేపల్లి మండలం వడాలిలో ఆయన ప్రారంభించారు. ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, నెరవేర్చిన హామీలను వివరించారు. టీడీపీ గ్రామ టీడీపీ అధ్యక్షుడు నక్కా అప్పారావు, నాయకులు కట్టా కోటయ్య, జొన్నలగడ్డ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం టీడీపీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఆధ్వర్యంలో మండవల్లిలో బుధవారం నిర్వహించారు. లబ్ధిదారులకు కరపత్రాలు అందజేసి ప్రభుత్వ పథకాలపై వివరించారు. క్లస్టర్ ఇన్‌చార్జి కూనపురెడ్డి కోటేశ్వరరావు, కోక్లస్టర్ ఇంచార్జి గోల్కొండ చంద్రశేఖర్, బూత్ కన్వీనర్ గుడివాడ గణేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే మండవల్లి మండల టీడీపీ అధ్యక్షుడు నారగాని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని కొవ్వాడలంక గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీడీపీ నాయకులు సత్తిబాబు, మారగాని చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకుడు శివప్రసాద్

కష్టపడి పని చేసే వారికే సముచిత స్థానం

కలిదిండి, జూలై 2 (ఆంధ్ర జ్యోతి): పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికే సముచిత స్థానం ఉంటుందని నియోజకవర్గ పరిశీలకులు, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పి.శివ ప్రసాద్, పార్టీ మండల పరిశీలకుడు ఎం.పార్థసారథి అన్నారు. బుధవారం కలిదిండిలో టీడీపీ మండల కమిటీ ఎన్నికపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ అధ్యక్ష రేసులో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సున్న సుబ్రహ్మణ్యం ఉన్నారు. ప్రధాన కార్యదర్శి రేసులో బండి తులసీరావు ఒక్కరే ఉన్నారు. ఏకాభిప్రాయ యత్నాలు ఫలించకపోవటంతో పార్టీ మండల అధ్యక్ష పదవికి పోటీ ఏర్పడింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా పరిశీలకులు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్ల అభిప్రాయాలను గ్రామాల వారీగా రహస్యంగా సేకరించారు. నివేదికను అధిష్టానానికి పంపుతామని పరిశీలకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, నియోజకవర్గ సమన్వయ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తా నాగేంద్ర కుమార్, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు పోకల జోగిరాజు, పార్టీ పరిశీలకుడు మెంటే పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు, వాటర్ కూలర్ వితరణ

వాటర్ కూలర్‌ను అందజేస్తున్న శోభనాచలపతి గుప్త

ఆగిరిపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దాతల స్ఫూర్తి అభినందనీయమని ఎంఈవో ఆనంద్‌కుమార్ అన్నారు. ఆగిరిపల్లి గ్రామానికి చెందిన జూలూరి శోభనాచలపతి గుప్త తన తల్లిదండ్రుల స్మృత్యర్థం బుధవారం గ్రంథాలయానికి 100 పుస్తకాలు, వాటర్ కూలర్ బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఈవో దాతను అభినందించారు.

విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ వితరణ

చాట్రాయి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సి. గుడిపాడు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు పుచ్చకాయల నోబుల్ రెడ్డి, తల్లాడ శ్రీనివాస రావు, ఫౌండేషన్‌కు చెందిన వెంకటేశ్వరరెడ్డి, యోగేంద్రరెడ్డి, హెచ్‌ఎం బుక్కయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి సదరం స్లాట్‌లు బుక్ చేసుకోవచ్చు

ఏలూరు క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి):జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు వైకల్య నిర్ధారణకు ఈ నెల 3వ తేదీ నుంచి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభించినట్టు ఏలూరు జిల్లా ఆస్పత్రి సేవల సమన్వయాధికారి డాక్టర్ పాల్ సతీశ్ తెలిపారు. జూలై నుంచి సెప్టెంబర్ వరకు మూడు నెలలకుగాను సదరం స్లాట్ బుకింగ్ నిమిత్తం తమ దగ్గరలోని మీ సేవ కేంద్రాలు లేదా తమ గ్రామ, వార్డు సచివాలయంలో సదరం స్లాట్‌లు బుక్ చేసుకోవచ్చున్నారు. ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మంగళవారం శారీరక, మానసిక, బదిరులు, దృష్టి వైకల్యం ఉన్నవారికి, నూజివీడులోని ఏరియా ఆసుపత్రిలో మంగళవారం శారీరక దృష్టి వైకల్యం కలిగిన వారికి కైకలూరు సిహెచ్‌లో సోమవారం శారీరక వైకల్యం ఉన్నవారికి, జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో శారీరక, దృష్టి వైకల్యం కలిగిన వారికి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244

నెక్ కోడి గుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.475

స్టేషనరీ అందజేత

నూజివీడు టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులకు బుధవారం నూజివీడు సీడీపీవో విజయ్‌కుమారి స్టేషనరిని అందించారు. 117 అంగన్‌వాడీ కేంద్రాలకు స్టేషనరీని పంపిణీ చేశారు.

టీడీపీ నాయకుడికి ముద్దరబోయిన పరామర్శ

ముసునూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాట్రేనిపాడు బీసీ కాలనీకి చెందిన టీడీపీ నాయకుడు పిన్నిబోయిన మంగేశ్వరరావును టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మంగేశ్వరరావు గాయపడడంతో ఆయనకు శస్త్రచికిత్స చేశారు. ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన ఆయనను ముద్దరబోయిన పరామర్శించారు. ఆర్థికంగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ

ఆగిరిపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆగిరిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లోని బుధవారం భవిత కేంద్రం నందు డాక్టర్ ప్రశాంతి ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. శారీరక వైకల్యం ఉన్న పిల్లలకు మసిల్ స్టిమ్యులేషన్, సైక్లింగ్, శక్తి వృద్ధి వ్యాయామాలు, బ్యాలెన్సింగ్ వ్యాయామాలు చేయించారు. 3 నుంచి 18 సంవత్సరాల పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులకు తెలియజేశారు. భవిత కేంద్రంలో ప్రతి బుధవారం ఫిజియోథెరపీ చేస్తామన్నారు. అనంతరం పిల్లలకు అవసరమైన వ్యాయామాలు ఇంట్లో ఎలా చేయాలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎంఈవో కొవ్వలి ఆనంద్ కుమార్, ఝాన్సీరాణి, బి. రజని, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో వ్యవసాయానికి మహర్దశ

ముసునూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే వ్యవసాయానికి మహర్దశ వచ్చిందని వేంపాడు మేజర్ డీసీ చైర్మన్ రాపర్ల బాలకృష్ణ, టీడీపీ నాయకుడు గద్దల మోహన్ రావు అన్నారు. బుధవారం పొలం పిలుస్తోందిలో భాగంగా రైతులతో జరిగిన సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వం రద్దు చేసిన సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ తదితర వాటిని పునరుద్ధరించి రైతులకు మేలు చేకూర్చిందన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హత కలిగి ప్రతి రైతుకు రూ. 20 వేలు అందించనున్నందని ఆయన తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో వరి నారుమడులు, ఇతర పంటలను ఏవో పరిశీలించి, సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.

ఎస్సీఈఆర్‌టీకి చేరిన యూపీ స్కూళ్ల డీగ్రేడ్ ఫైలు

ఉన్నతాధికార్ల ఆదేశాలతో నివేదిక పంపిన జిల్లా అధికారులు

ముదినేపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని యూపీ పాఠశాలల స్థాయి తగ్గించి బేసిక్ ప్రైమరీ పాఠశాలలుగా మార్పు చేసిన వ్యవహారం చివరికి రాష్ట్ర విద్యా పరిశోధనా మండలికి చేరింది. మండలంలోని తొమ్మిది మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలను డీగ్రేడ్ చేయడంపై వివాదం చెలరేగడంతో ఈ అంశాలను పరిశీలించేందుకు పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికార్లు రంగంలోకి దిగారు. మండలంలోని అన్ని యూపీ పాఠశాలలను బేసిక్ ప్రైమరీ పాఠశాలలుగా మార్పు చేయడంపై బుధవారం ఎస్సీఈఆర్‌టీ అధికార్లు జిల్లా విద్యాశాఖాధికారిని పూర్తిస్థాయి నివేదిక కోరారు. కలెక్టర్ ఆదేశాలతో మండలంలో డీ గ్రేడ్ అయిన యూపీ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశాల తీర్మానాలను పంపాలని ఎస్సీఈఆర్‌టీ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి ఆదేశించారు. తాజాగా తల్లిదండ్రులు, ఎస్‌ఎంసీ కమిటీల నుంచి సేకరించిన అభిప్రాయాలు, సమావేశాల తీర్మానాలకు సంబంధించిన నివేదికలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికార్లు రాష్ట్ర కార్యాలయానికి పంపారు. డీ గ్రేడ్ అయిన యూపీ పాఠశాలల విద్యార్థులు 6, 7, 8 తరగతులు చదివేందుకు ఎంత దూరంలో ఉన్న జడ్పీ హైస్కూళ్ళకు వెళ్ళాలి, విద్యార్థుల సంఖ్యతో కూడిన సమగ్ర నివేదికను కూడా అడిషనల్ డైరెక్టర్ కోరగా అన్ని వివరాలతో కూడిన నివేదికను డీఈవో పంపినట్లు తెలిసింది.

పాఠశాలల గ్రాంటు వినియోగంపై మార్గదర్శకాలు

కమిషనర్ ఉత్తర్వులు జారీ

ముదినేపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నూతన బడుల వ్యవస్థలో కొత్తగా ఏర్పాటైన మోడల్ ప్రాథమిక పాఠశాలల తల్లిదండ్రుల కమిటీకి ప్రభుత్వం కేటాయించిన నిధుల వినియోగంపై మార్గదర్శక సూత్రాలను విడుదల చేస్తూ విద్యాశాఖ పాఠశాల మౌలిక వసతుల విభాగం కమిషనర్ బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు తల్లిదండ్రుల కమిటీల ఖాతాల నుంచి నిధుల వినియోగానికి విద్యాశాఖ కమిషనర్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని, ఉల్లంఘన జరిగితే బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టాల్సిన పనులను కూడా కమిషనర్ సూచించారు. పాఠశాలల్లోని తరగతి గదుల విభజన, కొత్త ఫర్నిచర్, గ్రీన్ బోర్డులు ఏర్పాటు, పెయింటింగ్ వేయటం, వరండాలను గదులుగా మార్చటం, భవనాల మరమ్మత్తులకు మాత్రమే తల్లిదండ్రుల ఖాతాల్లోని నిధులను వినియోగించాలని స్పష్టం చేశారు. ఇందుకు విరుద్ధంగా నిధుల వినియోగం జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ముప్పుతిప్పలు పెడుతున్న మ్యుటేషన్

(5వ పేజీ తరువాయి)

రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ల్యాండ్ మ్యాప్ పార్శిల్ (ఎల్‌పీఎం) జారీలో నూతన విధానాన్ని అనుసరి స్తున్నారు. గ్రామంలో చివరిగా కేటాయించిన ఎల్‌పీ ఎం తర్వాత సబ్ డివిజన్ నంబర్లు ఇస్తున్నట్లు సమాచారం. దీని వలన అమ్మదలుచుకున్న పొలం ఎల్‌పీఎంకు, సబ్ డివిజన్ ఎల్‌పీఎంకు అనుసంధానం ఉండట్లేదని రైతులు లేదా భూ యజమానులు ఆరోపిస్తున్నారు. సబ్ డివిజన్ చేసుకుని వస్తేనే రిజిస్ట్రేషన్లు చేయాలన్న నిర్ణయం కొత్త ఇబ్బందులు తెచ్చింది. పొలంలో కొత్త భాగాన్ని అమ్మాలనుకుంటే, ముందుగా తహసీల్దార్ ద్వారా సబ్ డివిజన్ చేయించుకుని రావాలన్న నిబంధన అడ్డంకిగా మారింది. గరిష్ఠంగా ఏడు రోజుల్లో తహసీల్దార్ నుంచి మ్యుటేషన్ జరగడం వలన సమస్యలు తీరడం లేదు. జాయింట్ ఎల్‌పీఎంల సమస్యలను రెవెన్యూశాఖ ఇటీవల పరిష్కరిస్తుండటంతో రిజిస్ట్రేషన్లకు ఆటంకం ఉండదని చెబుతున్నారు. అన్ని ఈ వారంలో సర్దుకుంటాయని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నాం



మ్యుటేషన్‌లో ఇబ్బంది ఉన్న ఆటో మ్యుటేషన్ ద్వారా సంబంధిత ఆస్తుల వివరాలపై క్లిక్ చేస్తే విస్తీర్ణం వివరాలు వస్తున్నాయి. తద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. ఉన్నత స్థాయిలో సాఫ్ట్‌వేర్‌లో సమస్యలను సరిచేశారు. సమస్య ఉన్న వారు మమ్మల్ని సంప్రదిస్తే 4,5 రోజుల్లోనే రిజిస్ట్రేషన్‌కు ఏర్పాట్లు చేస్తున్నాం. రోజుల తరబడి ఎదురు చూపులతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఆటోమ్యుటేషన్ విధానంతో సమస్యలు తీరుతున్నాయి. ఒకప్పుడు ఆస్తి బదలాయింపు ప్రక్రియ ఒక పెద్ద ప్రహసనంగా ఉండేది. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కోసం రెవెన్యూ శాఖకు దరఖాస్తు చేసుకోవడం, సవ్యంగా పూర్తవుతుందా అనుమానాలు తొలిగాయి. ఆస్తిలో ఒక భాగం రిజిస్ట్రేషన్ పూర్తయిన గంటలోపే మరో భాగం రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యం ఉంది. స్లాట్ బుక్ చేసుకున్న వారికి మ్యుటేషన్‌లో ఇబ్బంది ఉన్న అది పూర్తయ్యాక సవ్యంగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయి.

-జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు

చాట్రాయి మెయిన్ ప్రాథమిక పాఠశాల

టీచర్లేరీ..?

బదిలీపై వెళ్ళే వారు ఎక్కువ, వచ్చేవారు తక్కువ

చాట్రాయి మండలంలో 43 టీచర్ పోస్టులు ఖాళీ

ఉపాధ్యాయ బదిలీల తరువాత చాట్రాయి మండలంలో 43 టీచర్ పోస్టులు ఖాళీ అయ్యాయి. సర్కార్ బడుల్లో తీవ్ర టీచర్ల కొరత ఏర్పడటంతో తమ పిల్లల భవిష్యత్ ఏమిటని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌కు పంపటం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటోంది. ఈ పరిణామం సర్కార్ విద్యా వ్యవస్థకు పెద్దదెబ్బ అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చాట్రాయి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రాథమిక పాఠశాలలు 49, ప్రాథమికోన్నత పాఠశాలలు 7 ఉండగా వీటిలో 119 టీచర్ పోస్టులు ఉన్నాయి. ప్రస్తుతం 66 మంది రెగ్యులర్ ఉపాధ్యాయులు, 10 మంది ఎంటీఎస్ టీచర్స్ మొత్తం 76 మంది పనిచేస్తున్నారు. 43 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో మారుమూల మండలం కావటంతో ఇక్కడి నుంచి బదిలీపై వెళ్ళేవారే కానీ, ఇక్కడకు రావటానికి చాలా మంది ఇష్టపడకపోవటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అధికారిక సమాచారం ప్రకారం మండలంలో అసలు ఉపాధ్యాయులు లేని పాఠశాలు 11, ఎంటీఎస్ ఉపాధ్యాయులతో నడుస్తున్న స్కూల్స్ 6, సింగిల్ టీచర్లతో నడుస్తున్న పాఠశాలలు 11, ఇద్దరు ఉపాధ్యాయులున్న పాఠశాలలు 10 ఉన్నాయి. 4 మోడల్ స్కూల్స్‌లో 18 మంది ఉపాధ్యాయులకు గాను 12 మందే పని చేస్తున్నారు. 7 యూపీ స్కూల్స్‌లో 35 మంది టీచర్లకు గాను 23 మందే పని చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే సర్కార్ బడుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, నూజివీడు ఎమ్మెల్యే, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి చొరవ తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

పరుశురాముడిగా జగన్నాథుడు

ద్వారకాతిరుమల, జూలై 2(ఆంధ్రజ్యోతి): పరశురాముని అలంకరణలో జగన్నాథుడు బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఒక చేతిలో గొడ్డలిని, మరో చేతిలో కమండలాన్ని ధరించి ఉన్న పరుశురామ అలంకరణ భక్తులను కనువిందు చేసింది. శ్రీవారి దత్తత దేవాలయమైన లక్ష్మీపురం ఆలయంలో జరుగుతున్న జగన్నాథ రథోత్సవాలను పురస్కరించుకుని పూరి క్షేత్రం నుంచి తెచ్చిన దారువిగ్రహాలు రోజుకో అలంకరణలో దర్శనమిస్తున్నాయి. బుధవారం పరశురామునిగా ఉన్న అలంకారాన్ని అధికసంఖ్యలో భక్తులు దర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రతపై కార్యదర్శులకు ఆదేశాలు

ఆగిరిపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులకు శుభ్రపరిచాలంటూ ఎంపీడీవో బి. భార్గవి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. వర్షాకాలాన్నీ దృష్టిలో ఉంచుకొని ట్యాంకుల శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. బుధవారం స్థానిక మెట్ల సమీపంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ఆమె పరిశీలించి, పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు ఇచ్చారు.

కలిదిండి ఆక్వా మందుల షాపుల్లో తనిఖీలు చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

నిషేధిత ఆక్వా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

కలిదిండి, జూలై 2 (ఆంధ్ర జ్యోతి): నిషేధిత ఆక్వా మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ ఏడీ రాజ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం కలిదిండి, కోరుకొల్లు ఆక్వా మందుల షాపులను టాస్క్‌ఫోర్స్‌తో కలసి తనిఖీ చేశారు. కలిదిండి వినాయక ఆక్వా మందుల షాపులో లేబుల్ లేకుండా విక్రయిస్తున్న మందులను, కోరుకొల్లు కార్తికేయ ఆక్వా మందులు షాపులో సిఏఏ అనుమతి లేని మందులను గుర్తించామన్నారు. ఎంపెడా ఏడీ దుర్గారావు, కలిదిండి మండల మత్స్యశాఖాధికారి రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

నూజివీడు టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు కోరారు. జూలై 9న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొననున్నట్టు మున్సిపల్ కార్మికులు నూజివీడు మున్సిపల్ మేనేజర్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. అనంతరం పుల్లారావు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేసి, కనీస వేతనం 26వేలు రూపాయిలు నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ముత్యాల విజయ్, ఆకుల మహేష్, సింగపల్లి శ్యామల, బంగారు నాగమణి, ఆకుల హరికృష్ణ, ముత్యాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆషాఢ మాసోత్సవాలకు ఏర్పాట్లు

ముదినేపల్లి, జులై 2 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం దేవపూడి గ్రామంలోని శ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో ఆషాఢ మాసోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 5న అమ్మవారికి శాకంబరీ దేవి అలంకరణ, 6న ఆషాఢసారె సమర్పణ, అన్నసమారాధన కార్యక్రమాలు జరుగుతాయి. ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి భగవాన్ దాస్ తెలిపారు.

సింగరాయపాలెం దేవస్థానాల ఈవోగా కొండలరావు

ముదినేపల్లి, జులై 2 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం సింగరాయపాలెంలోని బావాజీ మఠంలో వేంచేసి ఉన్న కోదండ రామ, లక్ష్మీ నృసింహ, అమృతేశ్వరస్వామి వార్ల ఆలయాలకు అదనపు బాధ్యతలతో కూడిన కార్యనిర్వహణాధికారిగా ఎ.కొండలరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. పై దేవస్థానాల ఈవో పి.యేసు నాయుడు జూన్ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయటంతో కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం కొండాలమ్మ అమ్మవారి దేవస్థానం ఈవోగా వ్యవహరిస్తున్న కొండలరావుకు సింగరాయపాలెం దేవస్థానాల ఈవోగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ దేవాదాయశాఖ కమీషనర్ రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. రిటైరైన ఈవో యేసు నాయుడును ఘనంగా సత్కరించారు.

విద్యార్థులకు కిట్ల పంపిణీ

ముదినేపల్లి, జులై 2 (ఆంధ్రజ్యోతి):డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లను బుధవారం ముదినేపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేశారు. మండలంలోని 3362 మంది విద్యార్థులకు ఈ కిట్ల ద్వారా యూనిఫాం, బూట్లు, సాక్స్, బెల్టులు పంపిణీ చేసినట్లు ఎంఈవో నరేష్ కుమార్ తెలిపారు. నాణ్యతతో కూడిన ఏక రూప దుస్తులను విద్యార్థులకు ప్రభుత్వ సరఫరా చేసినట్లు తెలిపారు. పంపిణీ కార్యక్రమాల్లో ఎస్ఎంసీల చైర్మన్లు, సభ్యులు, హెచ్‌ఎంలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు
నూజివీడు : 99854 02464
కైకలూరు : 99854 11868

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గుంటూరు జిల్లా వార్తలు

5

గురువారం 3 జూలై 2025



మంగళగిరి: తాడేపల్లి మహానాడు కాలనీలో లోకేశ్‌ను ఆశీర్వదిస్తున్న మహిళలు

ఉత్సాహంగా.. తొలి అడుగు

- జిల్లా అంతటా ఇంటింటికీ టీడీపీ ఆరంభం
- చేసిన పనులు వివరిస్తూ ప్రజల్లోకి ప్రజాప్రతినిధులు
- నాలుగేళ్లలో చేసే పనులు చెప్తూ.. సమస్యలు తెలుసుకున్న నేతలు

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

ఇది మంచి ప్రభుత్వం.. సుపరిపాలనకు.. తొలిఅడుగు.. అంటూ బుధవారం టీడీపీ ప్రజాప్రతినిధులు, నేతలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లారు. చేసిన పనులు చెప్తూ.. రాబోయే నాలుగేళ్లలో చేపట్టే పనులు వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ నేతలు ప్రజలతో మమేకమయ్యారు. నేరుగా తమ గడప వద్దకు వస్తున్న ప్రజాప్రతినిధులకు ఎక్కడికక్కడ ప్రజలు స్వాగతం పలికి, వారిని సత్కరించేందుకు ఉత్సాహం చూపారు. ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జిల్లా అంతటా కోలాహలంగా ప్రారంభమైంది. బూత్ స్థాయి నుంచి నియోజవర్గ స్థాయి వరకు నేతలు ఈ కార్యక్రమంలో భాగస్వా ములయ్యారు. ఇంటింటికి వెళ్లిన నేతలు వారితో ఫొటోలు తీసుకుని ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలను సేకరించారు. ప్రజలు తెలిపిన సమస్యలతో పాటు వారి అభిప్రాయాలను టీడీపీ యాప్‌లో నమోదు చేశారు. కూటమి పాలనకు ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంక్షేమం.. అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలను చెబుతూ సుపరిపాలనతో ప్రజలకు స్వేచ్ఛ లభించిందని వివరించారు. సూపర్‌సిక్స్ పథకాల్లో ఇప్పటికే పింఛన్ పెంపుదల, ఉచిత గ్యాస్ సిలెండర్లు, తల్లికివందనం అమలు చేశామని చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాల అమలు చేస్తామని ప్రకటించగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన వెంటనే ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు పేదల కడుపు నింపుతున్నాయన్నారు.

తుళ్లూరు : హరిశ్చంద్రపురంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

పెదపలకలూరులో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

పొన్నూరు : మామిళ్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పాల నాణ్యతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

తొలి అడుగులో ఎమ్మెల్యేలు..

తొలిరోజు తొలిఅడుగు కార్యక్రమంలో బుధవారం పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని మహానాడు ప్రాంతంలో బుధవారం సాయంత్రం మంత్రి నారా లోకేశ్ 'తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహానాడు ప్రాంతవాసులు లోకేశ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక సమస్యల పరిష్కారంతోపాటు, కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నసీర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్‌తో కలిసి వాసవీ నగర్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి కొండయ్యకాలనీ మూడో లైనులో పర్యటించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని గుంటూరు రూరల్ మండలం పెదపలకలూరు గ్రామంలోని ముస్లిం కాలనీ జెండా చెట్టు సెంటర్లో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావుతో కలిసి పర్యటించారు. పొన్నూరు నియోజకవర్గం మామిళ్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తుళ్లూరు మండలం హరిశ్చంద్రపురం బోరుపాలెం గ్రామంలో పర్యటించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని వివరించారు.

మంగళగిరి: తాడేపల్లి మహానాడు కాలనీలో వృద్ధురాలి కాళ్లపై పూలు చల్లుతున్న మంత్రి లోకేశ్

49వ డివిజన్‌లో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు వాసవి నగర్‌లో కరపత్రాన్ని ప్రజలకు అందజేస్తున్న ఎమ్మెల్యే నసీర్, ఏపీఐడీసీ చైర్మన్ డేగల

రాత్రి గస్తీలో ఇద్దరు నేరస్తుల గుర్తింపు

అదుపులోకి తీసుకున్న పోలీసులకు రివార్డులు

హోంగార్డులను అభినందిస్తున్న డీఎస్పీ అరవింద్

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాత్రి గస్తీలో వేలిముద్రల పరికరం ఆధారంగా పాత నేరస్తులైన బసవరాజు, మోహన్‌లను పట్టాభిపురం పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకున్న కానిస్టేబు ల్ శ్రీనివాసరావు, హోంగార్డు గురవయ్యలను బుధవారం వెస్ట్ డీఎస్పీ అరవింద్, సీఐ గంగా వెంకటేశ్వర్లు అభినందించారు. ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకుని బాధ్యతగా విధులు నిర్వహించాల న్నారు. రాత్రి గస్తీ సమయంలో అనుమానాస్పద వ్యక్తులను ఫింగర్ ప్రింట్ డివైజ్‌తో తనిఖీలు చేయాలన్నారు.

ఇద్దరు తల్లులు సహా పది మంది అదృశ్యం

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోబాల్డుపేట ఆరో లైన్ లో ఇద్దరు తల్లులు సహా పది మంది అదృశమైనట్లు పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు. ఆరోలైన్‌లోని ఓ ఇంట్లో సయ్యద్ సంధాని, సయ్యద్ చిన్న బాజీ అనే బంధువులు ఇద్దరు తమ కుటుంబాలతో ఒకరు కింది పోర్షన్‌లో, మరొకరు పైపోర్షన్‌లో అద్దెకు ఉంటున్నారు. ముస్లిం మత ప్రచారాలకు సంబంధించిన ఖర్చులకు చందాలు వసూలు చేస్తుంటారు. అయితే బుధవారం మధ్యాహ్నం సంధా ని భార్య కరీమూన్, వారి పిల్లలు మహమ్మద్ షాహిద్ (9), అబ్దుల్ నలీం(7) అబ్దుల్ హఫీజ్(5), చిన్న బాజీ భార్య రజియా, వారి పిల్లలు ముస్తాక్ ఖాన్(8), ముజాంబీర్(7), మొహరీన్ ఫిర్దోస్(4) లతో పాటు వారి మరదలు, ఆమె కూతురు మొత్తం పది మంది ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా అదృశమయ్యారు. వీరిలో వారి మరదలుకు మాత్రమే సెల్ఫోన్ ఉంది. ఆ సెల్ఫోన్ గుజ్జనగుండ్ల ఆటో స్టాండ్ వద్ద స్విచ్ ఆఫ్ చేశారు. ఆ తర్వాత నుంచి వారి ఆచూకీ తెలియరాలేదు. బాధితులు సంధాని, చినబాజీ ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వర్సిటీలో అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు

- గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలపై రికార్డులు అందజేయండి
- ఇన్‌చార్జి వీసీని కోరిన విజిలెన్స్ అధికారులు

నేడు పడవ రేవులకు వేలం

పేకాట స్థావరంపై దాడి

- జూదరుల నుంచి రూ.10లక్షలు స్వాధీనం

6

ప్లాస్టిక్ మయం

అమలు కాని నిషేధం

- మహమ్మారిలా మారిన ప్లాస్టిక్
- యథేచ్ఛగా వినియోగం.. విక్రయం
- తనిఖీలు మరిచిన మున్సిపల్ అధికారులు
- కాల్వల్లో, ఖాళీ ప్రదేశాల్లో పేరుకుపోతున్న కవర్లు

ప్లాస్టిక్.. ప్లాస్టిక్.. ఎక్కడ చూసినా.. ఎవరి చేతిలో చూసినా.. ప్లాస్టిక్ కవర్లే. కర్రీ పాయింట్ల నుంచి టిఫిన్ బళ్లు సహా పెద్దపెద్ద హోటళ్లలో వేడివేడి ఆహార పదార్థాల ప్యాకింగ్‌కు ప్లాస్టిక్ కవర్లనే వినియోగిస్తున్నారు. ప్రాణాలు తీయడమే కాదు.. పర్యావరణానికి ముప్పు అంటున్నా విక్రయాలు.. వినియోగం యథేచ్ఛగా జరుగుతోంది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా 2018 అక్టోబరు 2 నుంచి అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్లపై నిషేధం విధించింది. అపట్లో దాడులు.. కేసులు.. జరిమానాలతో కొంతవరకు ప్లాస్టిక్ కవర్ల వినియోగం, విక్రయం కొంత అదుపులోకి వచ్చింది. అయితే 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల నిషేధాన్ని నీరు గార్చింది. దీంతో పట్టణాల్లో యథావిధిగా వినియోగం, విక్రయాలు సాగుతున్నాయి. డ్రెయిన్లు, ఖాళీ స్థలాల్లో గుట్టలుగుట్టలుగా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను చూస్తే వాటి వినియోగం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తోపుడు బండ్ల వ్యాపారులు, చికెన్ సెంటర్లు, కూరగాయల వ్యాపారులు, ఆహార పదార్థాల విక్రయదారులు ఇలా అందరూ ప్లాస్టిక్ కవర్లను వినియోగి స్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదు.

(ఆంధ్రజ్యోతి - న్యూస్‌నెట్‌వర్క్)

వేడివేడి ఆహార పదార్థాలు, కూరలు, కూల్‌గా ఉండే జ్యూస్‌లు, పండ్లు, ఇతర సామగ్రి ఏది తెచ్చుకోవాలన్నా ప్లాస్టిక్ కవర్లనే వినియోగిస్తున్నారు. టిఫిన్ బళ్ల నుంచి కూరగాయల వ్యాపారుల వరకు కూడా ప్లాస్టిక్ కవర్లనే వాడుతున్నారు. పర్యావరణానికి పెనుభూతంగా మారిని ప్లాస్టిక్ నిషేధం అమలుకు నోచుకోకపోగా రోజు రోజుకు పెరుగుతుంది. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వాడకంపై నిషేధం అమల్లోకి తెచ్చినా గ్రామాలు సహా పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా అమలు కావడంలేదు. ఎక్కడికక్కడ విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లను బహిరంగంగానే విక్రయిస్తున్నా.. ప్రజలు వినియోగిస్తున్నా పట్టించుకునే వారే లేరు. సామగ్రి ఏదైనా దుకాణాల్లో కొనుగోలు చేస్తే ప్లాస్టిక్ కవర్లపైనే ఆధారపడుతున్నాడు. దీనిని వ్యాపారులు ప్రోత్సహిస్తుండటంతో కవర్లను ఇష్టం వచ్చినట్లు వినియోగిస్తున్నారు. మున్సిపల్ పట్టణాల్లో ప్లాస్టిక్ కవర్లపై కఠిన నిషేధం ఉన్నా అధికారులు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు పైపై దాడులతోనే సరిపెడుతున్నారు. కేసులు నమోదు కఠినంగా వ్యవహరించకపోవడంతో (మిగతా 8వ పేజీలో)

అత్తలూరివారిపాలెం - కృష్ణా జిల్లా వల్లూరుపాలెం మధ్య దొంగదిబ్బపై రెండు జిల్లాల సరిహద్దుల్లో ఎక్స్‌కవేటర్‌తో ఇసుక తవ్వి గుట్టలుపోసి, లారీలకు లోడ్ చేస్తున్న చిత్రం

సరిహద్దుల్లో ఇసుక మాయ

- అనుమతి ఒక పక్క.. తవ్వకాలు మరోపక్క
- దొంగదిబ్బ కొల్లగొట్టేందుకు నదిలోకి ఎక్స్‌కవేటర్

తెనాలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఒక జిల్లాలోని పట్టా భూముల్లో ఇసుక తవ్వకునేందుకు అనుమతి తీసుకున్నారు. అయితే తవ్వకాలు మాత్రం పక్క జిల్లా పరిధిలో. అధికారులు దాడులు చేసేందుకు వస్తే సరిహద్దుల మాయచేసి, వారికి మామూళ్ల మత్తుమందుచల్లుతున్నారు. అమ్మకాలు మాత్రం రెండు జిల్లాల్లో యథేచ్ఛగా చేసుకుంటున్నారు. నిన్నటి వరకు బాపట్ల జిల్లా గాజుల్లంక, కృష్ణా జిల్లా శ్రీకాకుళం మధ్య ఈ తరహా మాయ జరిగితే, తాజాగా గుంటూరు జిల్లా కొల్లిపర కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం మధ్య ఇసుక దందాకు దిగారు. రెండు జిల్లాల పరిధిలో నది మధ్యలో దొంగదిబ్బ పేరుతో ఇసుక మేట వేసి ఉంది. నదిలో కలసిపోయిన చల్లపల్లి జమిందారుకు సంబంధించిన కొంత భూమి, సొసైటీ భాగాల పట్టాలతో కృష్ణా జిల్లాకు చెందిన కొందరు ఇసుక తవ్వకునేందుకు అనుమతి తీసుకున్నామని చెబుతున్నారు. అయితే వారు అనుమతి పొందిన భూమి కృష్ణా జిల్లా పరిధిలో ఉంటే, తవ్వకాలు గుంటూరు జిల్లా పరిధిలో జరుగుతున్నాయని స్థానికుల ఆరోపణ. అత్తలూరివారిపాలేనికి చెందిన రైతులు కొందరు సర్పంచ్‌కు, మండల స్థాయి అధికారులకు తవ్వకాలపై ఫిర్యాదులు చేశారు. నెల క్రితం ఇదే అంశంపై వాగ్వాదం జరిగితే, రెండు జిల్లాల అధికారులు జిల్లా సరిహద్దులను నిర్ధారించారు. తర్వాత వరదలతో తవ్వకాలు ఆగిపోయాయి. ప్రస్తుతం నీరు తగ్గడంతో మళ్లీ తవ్వకాలు మొదలు పెట్టారు. అయితే గతంతో తవ్వినచోట కాకుండా గుంటూరు జిల్లావెపు తవ్వకాలు చేస్తున్నారు. దొంగదిబ్బపై సొసైటీ భాగాలుంటే, కృష్ణా జిల్లాలో ఎలా అనుమతులు తీసుకుంటారనేది స్థానికుల ప్రశ్న. నది మధ్యలోనే ఇసుక దిబ్బలు పోస్తున్నారు. మాన్‌సూన్ సీజన్ కావడంతో నదిలో తవ్వకాలు నిషేధం. అయినా నదిలోకి ఎక్స్‌కవేటర్లను దింపి, లారీల్లోకి ఇసుక లోడింగ్ చేస్తున్నారు. డంపింగ్ ప్రదేశాల్లో ఉండాల్సిన ఇసుక గుట్టలు నదిలోనే ఉంటున్నాయి. కొల్లిపర మండలం వైపునకు రావడానికి నీటిపాయ ఉండటంతో లారీలు మొత్తం కృష్ణా జిల్లావైపునకే వెళుతున్నాయి. ఇటు బాపట్ల జిల్లా గాజుల్లంక - కృష్ణా జిల్లా శ్రీకాకుళం మధ్య అనుమతులు ఒకచోటైతే మరోచోట తవ్వుతున్న పరిస్థితి ఉంది. గుంటూరు జిల్లా వైపు అనుమతి ఉంటే, రవాణా మాత్రం కృష్ణా జిల్లాకు తరలిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఘంటసాల మండల అధికారులు శ్రీకాకుళం పక్కన గాలు మార్గంలోకి లారీలు దిగకుండా గండి కొట్టించారు. అధికారులకు మామూళ్లు ముట్టినన్ని రోజులూ అక్రమంగా ఇసుక తరలిపోతున్నా, పట్టించుకోకుండా మామూళ్లు ఆగినప్పుడు గాడి కొట్టించడం ఏమిటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ముందస్తుగా సాగునీరు

- పశ్చిమ డెల్టాకు నీటి విడుదల
- ప్రధాన కాల్వ నుంచి 317 క్యూసెక్కుల ప్రవాహం



ఉండవల్లి హెడ్ రెగ్యులేటర్ నుంచి విడుదలవుతున్న సాగునీరు

తెనాలి, గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ డెల్టాలో ఈ ఏడు ముందస్తుగానే కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. నారుమళ్ల పెంపుదల కోసం రైతులకు అవసరమైన సాగునీటిని బుధవారం జలవనరులశాఖ విడుదల చేసింది. ఈ నెల మధ్యలో నీరు విడుదల చేయాల్సి ఉండగా మొదటి వారంలోనే లాంఛనంగా నీటిని విడుదల చేసింది. దీంతో ముందస్తుగానే డెల్టా కాల్వల్లో నీరు పారుదల ప్రారంభమైంది. రెండు రోజుల క్రితం కలెక్టర్ నాగలక్ష్మితో ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం సమావేశమైనప్పుడు ఈ నెల 5 నుంచి నీటిని విడుదల చేయాలని భావించారు. అయితే ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలతో నాలుగు రోజుల ముందుగానే నీటి విడుదలను ప్రారంభించారు. తొలుత కేడబ్ల్యూ మెయిన్ కెనాల్‌కు 317 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాల్వల కింద ఉన్న తాగునీటి చెరువులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సింది గా ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. రైతులు నారుమళ్లు పెట్టుకోవడం, నేరుగా వెద పద్ధతిలో వరి నాట్లు వేయడాన్ని బట్టి కాలువలకు నీటి విడుదలను పెంచుకుంటూ పోతామని ఎస్ఈ తెలిపారు. కాల్వ పనులు జరుగుతున్న చోట పరిమాణాన్ని తగ్గిస్తూ, పది రోజుల్లో ఆయా పనులు ముగియనున్నందున పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేస్తామన్నారు.

ఆశ్చర్యం.. ఆనందం

సుదీర్ఘకాలం తర్వాత జరుగుతున్న డెల్టా కాల్వల మరమ్మతు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నీటి విడుదలలో జాప్యం జరుగుతుందని రైతులు భావించారు. దీంతో బోర్లు కింద ఇప్పటికే వెద పద్ధతిలో నారుమళ్లు సిద్ధం చేసుకునే పనిలో రైతులు ఉన్నారు. ఈ క్రమంలో ముందుగానే నీరు వస్తుండటంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముందస్తు సమాచారం లేకుండానే కాల్వలకు నీటి విడుదల చేయడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. సాధారణంగా నీటి విడుదల తేదీని ప్రకటించి అందుకు డెల్టా రైతులను సిద్ధం చేసేవారు. అయితే ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడం, ఇంకా జలాశయాల్లోకి పూర్తిస్థాయిలో ఇన్‌ఫ్లోలు లేకపోవడంతో నీటి విడుదల విషయంలో అధికారులు వెనకడుగు వేయాల్సిన పరిస్థితి. అయితే శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లో పెరగడం, పులిచింతల డ్యాంలో నిల్వ చేసిన నీరు ఉండటంతో ఖరీఫ్ సాగుకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని భావించి అధికారులు నీటిని ముందుగానే విడుదల చేయడం ప్రారంభించారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో కలిపి డెల్టా కింద 5.98 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నది. ఇందులో 5.71 లక్షల ఎకరాలు కేడబ్ల్యూడీ కింద, 27 వేల ఎకరాలు గుంటూరు ఛానల్ కింద ఉన్నాయి. ప్రస్తుత గుంటూరు జిల్లాలో 1,84,190 ఎకరాలు, బాపట్లలో 3,79,997 ఎకరాలు, ప్రకాశంలో 7,164 ఎకరాల రిజిష్టర్డ్ ఆయకట్టు ఉన్నది. అంతే కాకుండా మైనర్ ఇరిగేషన్ కింద 31,505 ఎకరాల యాకట్టు ఉన్నది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కలిసి 270 చెరువులు కూడా ఆయకట్టు కింద ఉన్నాయి.

నేడు పడవ రేవులకు వేలం

గుంటూరు సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు పడవ రేవులకు గురువారం వేలం పాట నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ చౌపర కృష్ణ తెలిపారు. ఉదయం టెండర్ ప్రక్రియ ప్రారంభించి, మధ్యాహ్నం బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. అచ్చంపేట మండలంలోని గింజుపల్లి, చింతపల్లి పడవ రేవులతో పాటు మాదిపాడు బల్లకట్టుకు వేలంపాట నిర్వహిస్తామని తెలిపారు. మాచవరం మండలంలోని గోవిందాపురం బల్లకట్టు, అమరావతి మండలంలోని దిడుగు పడవ రేవుకు, కొల్లిపర మండలంలోని వల్లభాపురం పడవ రేవుకు వేలం నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే బహిరంగ వేలం లో పాల్గొనాలని డిప్యూటీ సీఈఓ కృష్ణ సూచించారు.

వర్సిటీలో అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు

● గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలపై రికార్డులు అందజేయండి
● ఇన్‌చార్జి వీసీని కోరిన విజిలెన్స్ అధికారులు

పెదకాకాని, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. బుధవారం విశ్వవిద్యాలయానికి చేరుకున్న విజిలెన్స్ అధికారులు వై శివన్నారాయణ, మరో అధికారి నేరుగా వర్సిటీ ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె గంగాధరరావుతో భేటీ అయ్యారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్లపాటు విశ్వవిద్యాలయంలో జరిగిన అక్రమాలపై నివేదికలు కోరారు. అప్పటి వీసీ ఆచార్య రాజశేఖర్ పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు, వర్సిటీ ఇంజనీరింగ్ అధికారులు దోపిడీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. నకిలీ ఉద్యోగుల నియామకాలు, ఒక ఇంజనీరింగ్ అధికారి తనకు ఇష్టం వచ్చినట్లుగా సిబ్బందిని నియమించుకున్నట్లు, కొంతమంది పేరుమీద అడ్డగోలుగా జీతాలు డ్రా చేసినట్లు ఫిర్యాదులు అందాయి. కొన్ని పనులు చేయకుండానే నిధులు డ్రా చేసినట్లు వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేయనున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.

45,224 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 46,390 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 45,224 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 10,119 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9700	11000
334	9500	13000	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	10000	13200	334	9500	12800
273	10000	12500	నెంబరు. 5	10000	13300
341	10000	13400	341	10000	13200
సూపర్ 10	9700	12400	4884	10000	12400
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			సూపర్ 10	---	---
తేజ	10000	14000	**ఏసీ స్పెషల్ వెరైటీ**		
షార్క్-1	---	---	తేజ	10000	13600
బ్యాడిగి 355	10000	12800	బ్యాడిగి	10000	12800
సింజెంటా బ్యాడిగి	---	---	దేవనూరు డీలక్స్	10000	12500
దేవనూరు డీలక్స్	10000	12600	తాలుకాయలు	4500	7000

నెలవారీ మామూళ్లు డిమాండ్ చేస్తున్నారు

● ఆర్‌టీవో రూ. 18 వేలు, పోలీసులు రూ. 3 వేలు ఇస్తేనే పంపిస్తున్నారు ● లేకుంటే భారీ పెనాల్టీలు విధించి కేసులు బనాయింపు ● ఇసుక లారీల యజమానులు, డ్రైవర్ల సమ్మె

అమరావతి రోడ్డులో సమ్మెకు దిగిన ఇసుక లారీల యజమానులు, డ్రైవర్లు

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నెలవారీ మామూళ్ల కోసం రవాణ, పోలీసుశాఖ సిబ్బంది తమను పీడిస్తున్నారని ఇసుక లారీల యజమానులు, డ్రైవర్లు ఆరోపించారు. రవాణా శాఖ సిబ్బంది ఒక్కో లారీకి రూ. 18 వేలు, పోలీసులు రూ. 3 వేలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఇవ్వకపోతే కేసు నమోదు చేసి రూ. 50 వేల వరకు పెనాల్టీలు విధిస్తున్నారని చెప్పారు. ఈ వేధింపులను జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అడ్డుకోకపోతే తాము నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. బుధవారం సాయంత్రం అమరావతి రోడ్డులోని హోసన్నా మందిరం వద్ద ఇసుక లారీల యజమానులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం పేరుతో లోడింగ్ చేస్తున్న లారీలకు ఇష్టానుసారంగా జరిమానాలు విధిస్తున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇలానే పీడించే వారని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు నెలల పాటు ఏమి అనలేదని, ఇప్పుడు మళ్లీ మామూళ్లు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. తద్వారా ప్రభుత్వానికి అధికారులు చెడ్డ పేరు తీసుకొస్తున్నారని తెలిపారు. తాము బిల్డర్లకి తక్కువ రేటుకి ఇసుక అందిస్తున్నామని, అయినప్పటికీ 3 నెలల నుంచి రవాణా శాఖ సిబ్బంది లారీ యాజమాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కేసులు రాయకుండా ఉండాలి అంటే ముఖ్యమంత్రి దగ్గర నుంచి ప్రత్యేక జీవో తెచ్చుకోమని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద లోడింగ్ చేయడానికి ఎక్కువ రేటు తీసుకుంటున్నారని 20 టన్నులకు ఇవ్వాల్సిన బిల్లు 18 టన్నులకు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. దీంతో ఎక్కువ మోతాదులో ఇసుక తెస్తున్నారని రవాణా శాఖ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారు. తాడికొండ, తుళ్లూరు పోలీసుస్టేషన్ల సిబ్బంది తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే గురువారం 100 లారీలతో నిరసన తెలుపుతామని హెచ్చరించారు. హోసన్నా మందిరం నుంచి చిల్లీస్ వరకు లారీలతో ర్యాలీ చేపట్టి నాలుగు రోడ్ల కూడలిని దిగ్బంధిస్తామన్నారు. క్వారీల్లో లోడింగ్ విధానం ఒకేలా ఉండేలా చూడాలని కోరారు. కొన్ని లారీలకు ఓవర్ లోడింగ్‌కి అనుమతిస్తూ కొన్ని లారీలకు ఓవర్ లోడింగ్ ఇవ్వట్లేదన్నారు. రాజకీయంగా పలుకుబడి ఉన్న లారీలకు ఆర్టీవో అధికారులు కేసులు పెట్టకుండా సహకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇసుక లారీల యజమానుల సంఘం నాయకులు డేగల ప్రదీప్, బోయపాటి తేజ, తన్నీరు శివ, తాడేపల్లి కోటేశ్వరరావు, వెనిగండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాత బంగారం కొంటామని మోసం

● పెదకాకాని దర్గా వద్ద ఆశ్రయం పొందుతున్న నిందితులు
● ముఠాను అదుపులో తీసుకున్న శ్రీకాళహస్తి పోలీసులు

పెదకాని, జూలై 2(ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రాంతంలో మోసాలకు పాల్పడుతూ గుంటూరు జిల్లా పెదకాకాని బాజీ బాబా దర్గా వద్ద ఆశ్రయం ముఠాను బుధవారం శ్రీకాళహస్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నార్త్ ఇండియాకి చెందిన ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు మొత్తం ఐదుగురు ఒక టీంగా ఏర్పడి శ్రీకాళహస్తి ప్రాంతంలో ప్రజలు మోసగిస్తున్నారు. పాత బంగారాన్ని కొంటామని చెప్పి, బంగారం తెచ్చిన తర్వాత నోట్ల కట్ట మధ్యలో తెల్ల కాగితాలు పెట్టి వారికి అప్పజెప్పి, అక్కడ నుంచి పారిపోతున్నారు. ఈ విధంగా పాత బంగారం ముసుగులో అనేక మందిని ఆ ప్రాంతంలో మోసం చేశారు. దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన శ్రీకాళహస్తి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అక్కడ మోసాలకు పాల్పడి పెదకాకాని బాజీ బాబా దర్గా వద్ద ఆశ్రయం పొందుతున్న ఈ దొంగల ముఠా గురించి సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు గుర్తించారు. దీంతో పెదకాకాని పోలీసులను శ్రీకాళహస్తి పోలీసులు ఆశ్రయించారు. పెదకాకాని పోలీస్‌స్టేషన్ సిబ్బంది దర్గా వద్ద వీరు ఉంటున్న ప్రాంతాన్ని శ్రీకాళహస్తి పోలీసులకు చూపించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఐదుగురిని అదుపులో తీసుకొని శ్రీకాళహస్తి తరలించారు.

పౌర్ణమికి అరుణాచలంనకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈనెల 10న పౌర్ణమి అరుణాచలం పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం గుంటూరు-2 డిపో నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సీహెచ్ సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అరుణాచలంలో గిరి ప్రదక్షిణ మహోత్సవాలకు డిపో నుంచి స్పెషల్ హైటెక్ (2+2)పుష్ బ్యాక్ బస్ ఏర్పాటు చేశామని, ఈ బస్ జూలై 8వ తేదీన రాత్రి 9, 15 గంటలకు గుంటూరులో బయలుదేరి, జూలై 9న శ్రీకాళహస్తి, కాణిపాకం,శ్రీ పురం గోల్డెన్ టెంపుల్ దర్శించుకొని అదే రోజు రాత్రి అక్కడ నుంచి బయలు దేరి పౌర్ణమిరోజు అనగా జూలై 10న ఉదయం అరుణాచలం చేరుకుంటుందని, అదే రోజు గిరి ప్రదక్షిణ, అరుణాచలేశ్వరుని దర్శించుకొని, జూలై 10 వ తారీకు సాయంత్రం అరుణాచలంలో బయలు దేరి జూలై 11వ తారీకు ఉదయం 6.30 గంటలకు గుంటూరు చేరుతుందన్నారు. సర్వీస్ 96164 నెంబర్ ద్వారా ఆన్‌లైన్ రిజర్వేషన్ చేసుకొనే అవకాశం కల్పించామన్నారు. ప్రయాణికులు ఉపయోగించుకోవాలని ఒక్కో టికెట్ ధర రూ 2420 మాత్రమేనని, అదనపు సమాచారం కోసం 7382897459, 7382894613 సంప్రదించాలని కోరారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.90 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	101, 109, 120
చికెన్ విత్ స్కిన్(కిలో)	194.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	204.00

పార్టీ వీడనందుకు పెన్షన్ కట్ చేశారు..

● ఎమ్మెల్యే వేగేశన వద్ద ఆవేదన వెలిబుచ్చిన దివ్యాంగురాలు శివమ్మ ● త్వరలో పెన్షన్ ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ

దివ్యాంగురాలు బోయిన శివమ్మ చేయిపట్టుకుని నడిపిస్తూ సమస్యను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయనటానికి ఇదొక నిదర్శనం. పుట్టుకతోనే పోలియోభారిన పడి రెండుకాళ్ళు పనిచేయని పరిస్థితులో ఉన్న బోయిన శివమ్మకు ఎన్టీఆర్ పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టిన నాటి నుంచి 70 రూపాయల పెన్షన్ తీసుకుంటూ వచ్చింది. కేవలం తెలుగుదేశంపార్టీకి చెందిన వారని చెప్పి గత పాలకులు ఆమె పెన్షన్ నిలిపివేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే టీడీపీని వీడి వైసీపీలో చేరితే పెన్షన్ కొనసాగిస్తామని నీచరాజకీయాలు చేశారు. పెన్షన్ అయిన వదులుకుంటానుకాని పార్టీని మాత్రం వీడనని చెప్పిన దివ్యాంగురాలు బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకు తన ఆవేదన వెళ్ళబుచ్చింది. బాపట్ల పట్టణంలోని 9వ వార్డు చిల్లరగొల్లపాలెంకు చెందిన బోయిన శివమ్మకు పెన్షన్ పథకం ప్రారంభం నుంచే దివ్యాంగురాలు కావటంతో పెన్షన్ వచ్చేది. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కోన రఘుపతి ఆమె పెన్షన్ కట్ చేయించారు. కేవలం ఆమె కుటుంబం తెలుగుదేశంపార్టీ వారు కావటమే కారణం. పెన్షన్ నిలిపివేయటం గురించి కోన రఘుపతిని అడిగితే పార్టీ మారితే ఇస్తామని చెప్పటంతో ఆమె పెన్షన్ వదులుకుంది. పార్టీని వీడలేదు.వార్డుకొచ్చిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకు జరిగినదంతా వివరించి మన ప్రభుత్వంలో తిరిగి నాకు పెన్షన్ ఇప్పించు అన్నా అని కోరింది. దీంతో తీవ్రంగా చెలించిపోయిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆమె చేయి పట్టుకుని నడిపిస్తూ వైసీపీ అరాచకాలను ప్రజలకు వివరించారు. ఇలాంటి వెదవపనులు కోన రఘుపతికే చెల్లుతాయని విమర్శించారు. త్వరలో పెన్షన్ ఇప్పిస్తానని హామీనిచ్చారు. అదేవిధంగా చిల్లర గొల్లపాలెంలోని కుర్రా వీరయ్య, దొడ్డక వెంకటేశ్వరమ్మ పెన్షన్లు కూడా తీసేశారని ఎమ్మెల్యేకు వివరించారు. వైసీపీ అరాచకాలను వివరిస్తూ కూటమి ప్రభుత్వ సుపరిపాలన గురించి తెలియజేస్తూ పార్టీశ్రేణులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందజేశారు.

పల్లవి డీలక్స్ ఎ/సి - గుంటూరు	ఈశ్వర్‌సాయి - సత్తెనపల్లి
శివ డీలక్స్ ఎ/సి - గుంటూరు	శ్రీనివాస ఎ/సి - మాచర్ల
హాలివుడ్ ఎ/సి - గుంటూరు	కీర్తి కాంప్లెక్స్ - వినుకొండ
వి.ప్లాటినో ఎ/సి - గుంటూరు	శ్రీలక్ష్మి ఎ/సి - పొన్నూరు
మైత్రి ఎ/సి - గుంటూరు	విజయకృష్ణా - బాపట్ల
సినీప్రైమ్ ఎ/సి - గుంటూరు	VNS థియేటర్ - అద్దంకి
JLE సినిమా - గుంటూరు	శ్రీవెంకటేశ్వర - టంగుటూరు
గోరంట్ల కాంప్లెక్స్ - ఒంగోలు	K3K కాంప్లెక్స్ - చీమకుర్తి
ఆషా థియేటర్ - తెనాలి	శ్రీవెంకటేశ్వర - మంగళగిరి
మోహన్ ఎ/సి - చీరాల	అశ్విని ఎ/సి - పిడుగురాళ్ళ
కె.ఆర్. కాంప్లెక్స్ - చిలకలూరిపేట	బసవేశ్వర ఎ/సి - రేపల్లె
ఈశ్వర్ మహల్ - నరసరావుపేట	రామకృష్ణ ఎ/సి - తాడేపల్లి
గీతామల్టిప్లెక్స్ - నరసరావుపేట	

గుంటూరు జిల్లా: శ్రీ వెంగమాంబ సినిమాస్
సెల్: 9097519999

ఉప్పరపాలెం మెటల్ క్వారీలలో అధికారుల తనిఖీలు

యడ్లపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : యడ్లపాడు మండలం ఉప్పరపాలెం గ్రామ పరిధిలోని మెటల్ క్వారీలలో రెవెన్యూ, మైనింగ్‌శాఖల అధికారులు బుధవారం ఉమ్మడిగా తనిఖీలు నిర్వహించారు. ఇటీవల ఉప్పరపాలెం గ్రామానికి చెందిన కొందరు నిబంధనలకు విరుద్ధంగా క్వారీయింగ్ చేస్తున్నారంటూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పల్నాడు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ ఆర్డీవో మధులతను పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించగా జూన్ 26న మైనింగ్, స్థానిక రెవెన్యూ, పంచాయతీ అధికారులతో కలసి ఆర్డీవో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉమ్మడి తనిఖీలకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మైనింగ్, రెవెన్యూ అధికారులు ఉమ్మడి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయశ్రీ మాట్లాడుతూ గ్రామ పరిధిలోని సర్వే నంబరు 240/10లో గల కొండలో క్వారీయింగ్ నిర్వహించుకునేందుకు 23 మందికి లీజులు ఇవ్వడం జరిగిందన్నారు. వీటిలో 4 క్వారీల యజమానులు చైతన్య స్టోన్ క్రషర్‌కు 2, గాయత్రి స్టోన్ క్రషర్, ఆర్ సత్యన్నారాయణలకు చెందిన ఒక్కొక్క క్వారీకి పూర్తి అనుమతులు ఉన్నాయన్నారు. మరో 7 క్వారీలకు సంబంధించి దరఖాస్తులు ప్రాసెస్‌లో ఉన్నాయని, అన్ని అనుమతులు పూర్తయ్యాయని పొల్యూషన్ బోర్డు నుంచి సీఎఫ్‌వో మాత్రమే రావాల్సి ఉందన్నారు. మిగిలిన 12 క్వారీలకు అనుమతులు లేవని, వివిధ రకాల సమస్యల కారణంగా అనుమతులు రాలేదన్నారు. పూర్తి అనుమతులు ఉన్న నాలుగు క్వారీలకు సంబంధించి ఉమ్మడి తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. రెవెన్యూ సర్వేయర్లు అనుమతులు ఉన్న క్వారీలలో ఎంతమేర క్వారీయింగ్ జరిగిందన్న విషయంపై గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం(జీఎన్ఎస్ఎస్) ద్వారా కొలతలు సేకరిస్తారన్నారు. అయితే ఏ సర్వే నంబరులో ఎన్ని క్వారీలు ఉన్నాయి, లీజుదారులు ఎంత మంది, వారికి కేటాయించిన విస్తీర్ణం ఎంత, ఎప్పటి నుంచి ఎప్పటి వరకు అనుమతులు ఉన్నాయి, అన్న విషయాలను మైనింగ్ అధికారులు తేల్చాల్సి ఉందన్నారు. అన్ని అంశాలను పరిశీలించి ఉమ్మడి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో మైనింగ్ టీఏ కల్యాణి, సర్వేయర్ రవితేజ, మండల ఆర్ఐ సుబ్బారావు, మండల సర్వేయర్ సురేంద్ర, వీఆర్వో శివ కోటేశ్వరరావు, విలేజ్ సర్వేయర్లు శ్రీనివాసరావు, పవన్, ఏఎస్ఐ వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

● జూదరుల నుంచి రూ.10లక్షలు స్వాధీనం

అమరావతి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పుణ్యక్షేత్రమైన అమరేశ్వరాలయం సమీ పంలోని ఎస్ఆర్ఆర్ వసతి గృహంలో రూమ్ నెంబరు 206ను అద్దెకు తీసుకుని పేకాట ఆడుతున్న తరుణంలో అమరావతి పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహిం చారు. ఎస్పీ కే శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డీఎస్పీ హనుమంతరావు ఆధ్వ ర్యంలో బుధవారం పోలీసులు నిర్వహించిన దాడిలో పది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.10 లక్షల 38వేల నగదును, 11సెల్‌ఫోన్లు, రెండు కార్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నారు. జూదరులను స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేశారు. వసతి గృహం యజమానిపై కేసు నమోదు చేశారు. వీరు సత్తెనపల్లి, క్రోసూరు, నరసరావుపేట నుంచి వచ్చి పేకాట ఆడుతున్నారు. దాడులు నిర్వహిం చిన వారిలో సీఐ అచ్చయ్య, ఎస్ఐలు రాజశేఖర్, అమీర్‌లతో పాటు స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు. అమరావతిలో పేరుకు భక్తులకు, పర్యాటకులకు వసతి గృహాలు నిర్వహి స్తూ పేకాట, విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల నుంచి వచ్చే జంటలకు ఆతిథ్యం ఇస్తున్నారు. వీటిపై పోలీసుల పర్యవేక్షణ కొరవడటంతో ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికైన వారం వారం వసతి గృహాలను తనిఖీ నిర్వహించి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు
నిబంధనలు పాటించాలి

● విద్యుత్ భద్రతా డైరక్టర్ విజయలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి, వేదికపై ఈఈ శ్రీనివాసబాబు తదితరులు

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రమాదాల నివారణకు సీపీడీసీఎల్ యంత్రాంగం మరింత పకడ్బందీగా నిబంధనలు పాటించాలని విద్యుత్‌శాఖ భద్రతా డైరక్టర్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ జీ విజయలక్ష్మి సూచించారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా గుంటూరు నల్లచెరువులోని గుంటూరు టౌన్-1 డివిజన్ కార్యాలయంలో ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ శ్రీనివాసబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ జూన్ 26వ తేదీ నుంచి జూలై 2 వరకు జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ పోల్స్‌ను, సపోర్టు తీగెలను తాకవద్దని, సేఫ్టీ పరికరాలతోనే పనిచేయాలన్నారు. మూడు పిన్‌ల సాకెట్లను, మూడు పిన్‌ల ప్లగ్‌లను మాత్రమే వాడాలన్నారు. విద్యుత్ సరఫరా నిలపకుండా పనిచేయరాదని, సరఫరా నిలిపివేసి నిర్ధారించుకున్నాక మరమ్మతులు చేయాలని సూచించారు. తడిచేత్తో విద్యుత్ పరికరాలు, స్విచ్‌లను వేయవద్దన్నారు. న్యూట్రల్ వైర్, ఎర్త్ వైర్‌లను ఒకదానికి ఒకటి కలపవద్దన్నారు. గృహాలలో వినియోగించే ఇన్వర్టర్‌లకు సరైన గాలి, వెలుతురు ప్రసరించే విధంగా ఉండా లన్నారు. ఎప్పుడూ మరమ్మతులు, తనిఖీ కోసం ధృవీకరించిన ఎలక్ట్రిషియన్‌ను మాత్రమే సంప్రదించాలన్నారు. సమావేశంలో ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఆపరేషన్ డిప్యూటీ ఈఈలు, ఏఈలు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

⇒ దయానంద వేద గురుకులం, రాయపూడి గ్రామం, తుళ్ళూరు (మం), BSC/MSC గణితం / సైన్స్ విద్యార్హతలు కలిగిన మెయిల్ ట్యూటర్ కమ్ వార్డెన్ కావలెను. గురుకుల వాతావరణంలో పనిచేయగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. సెల్ : 99859 78380
AJG-239280

⇒ Wanted a well experienced Principal Wanted Eng. P.S. Social Staff for 8th to 10th. Contact : Sarojini Vidyalayas, Prathipadu & Pulladigunta, Guntur (Dt), Ph : 9491213407, 9542547509.
AJG-239200

⇒ శ్రీ వసుధ డిజిటల్ నందు ఎలక్ట్రానిక్ ఐటమ్ సేల్ చేయుట కొరకు అనుభవం గల సేల్స్ మేనేజర్ & సేల్స్ గర్ల్స్ మరియు డ్రైవర్స్ కావలెను. ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-2, గుంటూరు. సంప్ర॥ 77319 51999.
AJG-239427

⇒ గుంటూరు, నల్లపాడు రోడ్డులో గల శ్రీ నాగసాయి మందిర్‌లో స్వామి వారికి అర్చనాది కైంకర్యములు చేయుటకు అర్చకులు కావలెను. వసతి మరియు జీతము ఇవ్వబడును. వ్యక్తిగతముగా సంప్రదించవలెను. మేనేజర్: 93927 43225
AJG-239426

⇒ NK అగ్రో ఎక్స్‌పోర్ట్ Pvt.Ltd, తోడేళ్ళగూడెం గ్రా, డోర్నకల్ మం, మహబూబాబాద్ జిల్లాలో పని చేయుటకు చిల్లిపౌడర్ మెషినరీ ఆపరేటర్స్-3 No.s కావలెను. అర్హత : ITI / పాలిటెక్నిక్ డిప్లొమా (ఏదైనా బ్రాంచ్), మెషీన్ ఆపరేటర్‌గా 3 నుండి 4 సం.లు అనుభవము వుండాలి. సంప్ర॥ 9949976505, మెయిల్ : hr@nkexpo.com
AJG-238772

ఉచిత జాబ్ ట్రైనింగ్

⇒ తెనాలిలోని వైష్ణవి విద్యా సంస్థలో 3 నెలలు ఉచిత హాస్టల్ వసతి, జాబ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. అర్హత : 10th పాస్ ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి సెల్ నెం : 9290769284, 9701399994
AJG-239363

స్థలం అమ్మకము

⇒ గుంటూరు, అమరావతి రోడ్డు రెడ్డిపాలెం హిమని నగర్, 2వలైను, సచివాలయం ప్రక్కన 300 గజాల దక్షిణం ఫేస్ స్థలం అమ్మబడును. 150 + 150 గజాలగా కూడా అమ్మబడును. ఫోన్ : 63058 39392, 80991 47726
AJG-239429

FLAT FOR SALE

⇒ తెనాలి కొత్తపేట, అష్టలక్ష్మి గుడి దగ్గర మహాలక్ష్మి టవర్స్, ఫ్లాట్ నెంబర్ - 402లోని డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 6305370456
AJG-239282

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

⇒ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235545

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction
జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : విజయవాడ-2

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.11-08-2025న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	స్వాధీనం తేది & విధం	ఆస్తి వివరాలు (శ్రీమతి కాకర్ల శారద, భర్త : కాకర్ల అనిల్ కుమార్ గారికి చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. అక్షర ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న కరెస్పాండెంట్ : అనిల్ కుమార్ కాకర్ల, తండ్రి : బంగారు నాయుడు, డి.నెం.9-1/2, ధనేకుల కళ్యాణ మండపం ప్రక్కన, పటమట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. 2. కాకర్ల దామోదర్ నాయుడు, తండ్రి : బంగారు నాయుడు, డి.నెం.1-44, కమ్మ కండ్రిగ, రామచంద్రాపురం, చిత్తూరు జిల్లా - 517561. 3. కాకర్ల శారద, భర్త : అనిల్ కుమార్, డి.నెం. 401, తార టవర్, ఎన్‌సిబి నాయుడు కాలనీ, బెంజి సర్కిల్ దగ్గర, వెంకటేశ్వరపురం, విజయవాడ టౌన్, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. 4. ఎమ్. నారాయణ రావు, తండ్రి : వెంకటేశ్వరరావు, భాగ్యనగర్, ఒంగోలు టౌన్ & జిల్లా - 523001. 5. అభిషేక్ చౌదరి కాకర్ల, తండ్రి : కె. అనిల్ కుమార్, డి.నెం.401, తార టవర్స్, ఎన్‌సిబి నాయుడు కాలనీ, బెంజి సర్కిల్ దగ్గర, పటమట, వెంకటేశ్వరపురం, విజయవాడ టౌన్, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. 6. ఆకాష్ కాకర్ల, తండ్రి : కె. అనిల్ కుమార్, డి.నెం.401, తార టవర్స్, ఎన్‌సిబి నాయుడు కాలనీ, బెంజి సర్కిల్ దగ్గర, పటమట, వెంకటేశ్వరపురం, విజయవాడ టౌన్, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. 7. కాకర్ల రోజా, భర్త : కాకర్ల దామోదర్ నాయుడు, డి.నెం.1-44, కమ్మ కండ్రిగ, రామచంద్రాపురం, చిత్తూరు జిల్లా - 517561. 8. పి. శ్రీనివాసరావు, తండ్రి : పి. ఆంజనేయులు, డి.నెం.74-31-16, రఘు గార్డెన్ వీధి, అశోక్ నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా -520007.	చెల్లించాల్సిన మొత్తం రూ. 1,05,01,917/- (అక్షరాల ఒక కోటి ఐదు లక్షల ఒక వేయి తొమ్మిది వందల పదిహేడు రూపాయలు మాత్రమే) (27.01.2023 వరకు వడ్డీ చార్జీ చేయబడింది) తో పాటు రుణ ఒప్పందం నెం. VIJA9TF2001240002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు డిమాండ్ నోటీసు తేది : 27-01-2023	24-05-2025 భౌతిక స్వాధీనం ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు ఉద్దేశించిన అమ్మకం ప్రకటన తేది : 30.05.2025	గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ డిస్ట్రిక్ట్, తాడేపల్లి మండలం, కుంచనపల్లి గ్రామ పంచాయితీ ఏరియా, కుంచనపల్లి గ్రామం, సర్వే నెం.111/6 మరియు తదుపరి సబ్ డివిజన్ ప్రకారం సర్వే నెం.111/6ఎ లోని ఎ.0.39 సెంట్లు లేదా 0.159 హెక్టార్లు లేదా 1887.6 చ॥గ॥ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమికి హద్దులు: తూర్పు : డొంక, దక్షిణం : డొంక, పడమర: కందకం, ఉత్తరం : తల్లపనేని స్వాతి మరియు వీరమాచినేని విజయలక్ష్మి గార్ల భూమి. పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.39 సెంట్లు లేదా 0.159 హెక్టార్లు లేదా 1887.6 చ॥గ॥ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి మాత్రమే. (ఈ ఆస్తి ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ యొక్క డాక్యుమెంట్ నెం.4495/2017 ప్రకారం కలదు). రిజర్వు ధర మొత్తం : రూ.96,00,000/- ఇఎండి మొత్తం : రూ.9,60,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 09-08-2025, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు RTGS/ NEFT ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, ముంబయి (MH). ఖాతా నెం: 230010200005265, IFSC కోడ్ : UTIB0000230	11 ఆగస్టు, 2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	సిహెచ్. లక్ష్మీ నారాయణ, 8367466865. కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 07-08-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.11-08-2025లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.
ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి అసద్ ఖాన్, మొబైల్ నెం.: 7128695102, శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ లక్ష్మి నారాయణచిరకాల, మొబైల్ నెం.8367466865 నందు సంప్రదించగలరు.
బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
ప్రదేశం : విజయవాడ, తేది : 02-07-2025 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

గుంటూరు సిటీ వార్తలు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర: 99854 11213 99854 11225 99854 01877 99854 04047 99854 01614

నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నసీర్

ఏడాదిపాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి

● గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
● వాసవీ నగర్‌లో 'సుపరిపాలనలో తొలి అడుగు'

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఏడాది పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ చెప్పారు. నియోజకవర్గంలోని వాసవీ నగర్లో బుధవారం ఆయన ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, చిట్టాబత్తిని చిట్టిబాబు, ఈస్ట్ అబ్జర్వర్ అంజనేయులు, మద్దిరాల మ్యాని, రాజా మాస్టర్‌తో కలిసి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి తమ ఏడాది పాలన ఏడాది ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఏడాది ప్రోగ్రెస్ సూపర్ సక్సెస్ అయ్యిందని ప్రజలు కితాబిచ్చారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చెప్పిన విధంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. పింఛన్లు నాలుగు వేల రూపాయలు పెంచి ప్రతి నెల ఇంటికే తీసుకొచ్చి అందిస్తున్న ప్రభుత్వాన్ని అవ్వ, తాతలు హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నారన్నారు. ఆరోగ్యానికి ఏ ఒక్కరూ బాధపడకూడదనే కృతనిశ్చయంతో తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 200 మందికి రూ.2.50 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా భరోసా కల్పించామని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి వందల కోట్లతో పనులు చేపట్టామని వెల్లడించారు. ఇంటర్ విద్యను అభ్యసించే ఓ విద్యార్థిని ఎమ్మెల్యే నసీర్ వద్దకు వచ్చి తన చదువుకు సహకరించాలని కోరగా ఆమెకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

నిత్యం ప్రజల్లో ఉండండి

తెలుగు గుంటూరులోని తన కార్యాలయంలో పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. ప్రజల సమస్యలు వారి కంటే ముందే నాయకులు తన వద్దకు తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా పార్టీ నాయకులే ముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎల్లావుల అశోక్, పోతురాజు సమత, ముప్పవరపు భారతి, వేమూరి జ్యోతి, వేములకొండ శ్రీనివాస్, రిహానా, అన్వర్, పిచ్చిరెడ్డి, శైలజ, జాబి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి పరుగులు

● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టించారని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన అధ్యక్షతన తాడికొండ నియోజకవర్గ సుపరిపాలనలో తొలిఅడుగు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితులు, ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, పథకాలను ఆపకుండా అమలు చేయడం గుమనార్హమన్నారు. ఇప్పటికే రెండున్నర కోట్ల పైచిలుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించామన్నారు. వైసీపీ అధినేత జగన్‌రెడ్డి చేసిన డ్రామాలు ప్రజలు గమనించి 11 సీట్లతో బుద్ధి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో దామినేని శ్రీనివాసరావు, చిరుమామిళ్ల మధుసూదనరావు, ముత్తినేని రాజేష్, నక్కల అగస్టీన్, కంచర్ల శివరామయ్య, గుంటుపల్లి మధుసూదనరావు, కొత్తపల్లి కోటేశ్వరరావు, దూళిపాళ్ల ఏసుబాబు, మండవ నరసింహారావు, మల్లిపెద్ది రమేష్, ధనేకుల సుబ్బారావు, తలశిల ప్రసన్న కుమార్, తలతోటి సురేంద్ర, షేక్ అబ్దుల్ గని, షేక్ జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

డంపర్ బిన్ ఫ్రీ నగరంగా గుంటూరు

● ఎమ్మెల్యే రామాంజనేయులు, కమిషనర్

గుంటూరు కార్పొరేషన్, జులై 2 (ఆంధ్రజ్యోతి): డంపర్ బిన్ ఫ్రీ నగరంగా గుంటూరుని తీర్చిదిద్దేలా పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరపాలక సంస్థ పరిధిలోని ప్రత్తిపాడు నియోజకవర్గ డివిజన్లలో పారిశుధ్య సమస్యలపై ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కమిషనర్ పులి శ్రీనివాసులు ఇరువురు కలిసి కార్పొరేటర్లు, ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లతో పారిశుధ్యం మెరుగు కోసం ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజారోగ్య విభాగ అవసరాల రీత్యా పుష్ కాట్స్, చెత్త తరలింపు వాహనాలను డివిజన్ ఇన్‌స్పెక్టర్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ నగరం రోజు రోజుకి విస్తరిస్తుందని, అందుకు తగిన విధంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలకు పారిశుధ్య పనులతో పాటు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు బాధ్యత తీసుకోవాలన్నారు. నగరంతో పోలిస్తే కార్మికుల, వాహనాల సంఖ్య విలీన గ్రామాలకు, శివారు ప్రాంతాలకు అవసరమన్నారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓలు(ఇన్‌చార్జి) రామారావు, సోమశేఖర్, ఎస్ఎస్ ఐజాక్, కార్పొరేటర్లు, ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, పక్కన కమిషనర్ శ్రీనివాసులు తదితరులు

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఆర్‌వీఆర్ జేసీ విద్యార్థులకు ఉద్యోగాలు

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

గుంటూరు (విద్య), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ ఔషధ సంస్థ దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 9 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆర్‌వీఆర్ అండ్ జేసీ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ బుధవారం ప్రకటన పేర్కొన్నారు. వార్షిక వేతనం రూ.2.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, వివిధ శాఖల విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ కె.సురేష్‌బాబు తదితరులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

నూరు శాతం మెరుగైన పారిశుధ్యం అందించాలి

● ఎమ్మెల్యే నసీర్, కమిషనర్ పులి శ్రీనివాసులు

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నసీర్, కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నగరంలో మైక్రో ప్లాన్ మేరకు నూరుశాతం మెరుగైన పారిశుధ్యం అందించేలా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తామని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి, తూర్పు నియోజకవర్గంలో కార్పొరేటర్లు, ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లతో పారిశుధ్యం మెరుగు కోసం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి మునిసిపల్ శాఖపై సుదీర్ఘ సమీక్ష చేశారని, అందులో పలు అంశాల్లో గుంటూరు నగరపాలక సంస్థ రాష్ట్రంలో ముందుందన్నారు. నగరంలో ప్రతి 350 ఇళ్లకు ఒక మైక్రో ప్యాకెట్ ఉంటుందని, మైక్రో ప్యాకెట్ ఇద్దరు కార్మికులని కేటాయించామన్నారు. రాబోయే నెలరోజుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్‌ని సిద్ధం చేసుకోనున్నాం, దాని ద్వారా ఏఐ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించుకొని వర్కర్స్ హాజరు, క్షేత్ర స్థాయిలో పనితీరు, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ చేస్తుంది, లేనిదీ కూడా కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తామన్నారు.

కమిషనర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చెత్త మీద పన్ను విధించి, ప్రజలను ఇబ్బందికి గురి చేసిందని, ప్రస్తుతం పన్ను లేకుండా, చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారన్నారు. నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపరుచుకొని, పరిశుభ్రమైన వాతావరణాన్నితీసుకురావడానికి నగరపాలక సంస్థ శానిటరీ విభాగం ఇన్‌స్పెక్టర్స్‌తో పాటు కమిషనర్, సీఎంఓహెచ్, అలాగే శానిటరీ సిబ్బంది యావత్తుతో కలిసి కార్పొరేటర్స్‌తో ఒక ఇంటరాక్షన్ ప్రోగ్రామ్‌ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ(ఇన్‌చార్జి) జె.రామారావు, ఎస్ఎస్‌లు ఆయుబ్ ఖాన్, సాంబయ్య, కార్పొరేటర్లు, ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అవుట్ ఫాల్ డ్రెయిన్ శుభ్రం చేయాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నగరపాలక సంస్థ పరిధిలో ప్రధానంగా శివారు ప్రాంతాల్లో అవుట్ ఫాల్ డ్రెయిన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, అంతర్గత డ్రెయిన్‌లు మేజర్ డ్రెయిన్లలో కలిసే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెష్‌ల వద్ద నిలిచే వ్యర్థాలను తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. కమిషనర్ బుధవారం రెడ్డిపాలెం, విష్ణుశనగర్, పోస్టల్ కాలనీ, వర్కర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను డ్రోన్ ద్వారా పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల వారీగా తమ పరిధిలో డ్రెయిన్ల శుభ్రంపై దృష్టి సారించాలన్నారు. అలాగే వార్డుల వారీగా ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి, స్థలాలు శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలన్నారు. స్పందించని వారి స్థలాల్లో జీఎంసీ బోర్డులను ఏర్పాటు చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులను ఆదేశించారు. పర్యటనలో డీఈఈ రమేష్ బాబు, కార్పొరేటర్ కె.రంగారెడ్డి, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రాధికకు వెండింగ్ ఐడీ కార్డుని అందజేస్తున్న ఎమ్మెల్యే నసీర్, కమిషనర్ తదితరులు

రాధికాకు వెండింగ్ ఐడీ కార్డు అందజేత

గుంటూరు కార్పొరేషన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : నగరపాలక సంస్థ పరిధిలోని జీజీహెచ్ ఎదుట జీవనోపాధి కోసం టిఫిన్ బండి పెట్టుకోవాలని కలెక్టర్‌ని కోరిన అలవాల రాధికకు స్థలం కేటాయించిన కమిషనర్ బుధవారం గుంటూరు తూర్పు శాసన సభ్యులు మహ్మద్ నసీర్‌తో కలిసి కౌన్సిల్ సమావేశ మందిరంలో రాధికకు వెండింగ్ ఐడీ కార్డుని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధిక గతంలో జిజిహెచ్ దగ్గర తోపుడు బండిపై టిఫిన్ వ్యాపారం చేసుకున్నప్పటికీ వెండింగ్ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోలేదన్నారు. తనకు ప్రస్తుతం వ్యాపారం చేసుకోవడానికి వీలు కల్పించినందున వెండింగ్ ఐడీ కార్డుని నగరపాలక సంస్థ ఉపా సెల్ ద్వారా అందించామని తెలిపారు. సదరు ఐడీ కార్డు ద్వారా తన వ్యాపారానికి బ్యాంక్‌ల ద్వారా రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీధి వ్యాపారులకు అందించే సంక్షేమ పథకాలకు అర్హత పొందే వీలుకలుగుతుందని తెలిపారు. అర్జీ అందించిన తక్కువ వ్యవధిలోనే వ్యాపారానికి స్థలం చూపి, గుర్తింపు కార్డును కూడా అందించిన నగరపాలక సంస్థకు రాధిక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్పీలకు ట్యాబ్‌ల పంపిణీ

గుంటూరు(తూర్పు), జూలై 2(ఆంధ్రజ్యోతి): తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆదేశాల మేరకు స్థానిక 15వ డివిజన్‌లో ఆర్పీలకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. టీడీపీ డివిజన్ అధ్యక్షుడు సూరె శ్రీనివాసరావు, స్థానిక అధికారుల చేతుల మీదగా ఆర్పీలకు ట్యాబ్‌లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు అందజేసే రుణాల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఆర్పీలకు ప్రభుత్వం ట్యాబ్‌లను ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మల్లెంపూడి శ్రీనివాసరావు, రాతంశెట్టి జగన్, సురం లక్ష్మి, పి.వెంకటేశ్వరరావు, పాటిబండ్ల శ్రీనివాసరావు, బడే శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణి చేస్తున్న కూటమి నాయకులు

ప్రైవేటు పాఠశాలల బంద్‌కు అప్స దూరం

● ప్రభుత్వం నుంచి సహకారం అందుతున్నప్పుడు ఆందోళన తగదు

గుంటూరు (విద్య)జులై 2 (ఆంధ్రజ్యోతి): నేడు జరగనున్న ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్స)కు సంబంధం లేదని అధ్యక్ష, కార్యదర్శులు వై.సుబ్రహ్మణ్యబాబు, టి సింహాచలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు అన్ని విధాలుగా చేయూతనిస్తుందని తల్లికి వందనం, పాఠశాలల గుర్తింపు రెన్యువల్, ఇతర అంశాలపై నూతన ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు ఈ నేపథ్యంలో కొన్ని అసోసియేషన్ సభ్యులు బంద్‌కు పిలుపునివ్వడం తగదని ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి సహకారం అందుతున్నప్పుడు ఇంకా సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. తాము పాఠశాల యధావిధిగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

ఆర్ అండ్ బీ ఇన్‌చార్జి డీఎస్ఈగా రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): రహదారులు భవనాల శాఖ గుంటూరు సర్కిల్ ఇన్‌చార్జి డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా డీఈఈ పీ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం అర్ అండ్ బీ మదనపల్లె డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు పీఏగా ఉన్న ఆయనను ప్రభుత్వం గుంటూరు సర్కిల్ ఇన్‌చార్జిగా బదిలీ చేసింది.

రెండో దశ భూసేకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాబురావు

గుంటూరు(తూర్పు), జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాజధాని ప్రాంతంలో రెండో దశలో భాగంగా భూ సేకరణ చేపట్టాలని ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబురావు డిమాండ్ చేశారు. స్థానిక బ్రాడీపేటలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం పాశం రామారావు అధ్యక్షత జరిగిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. తొలి దశలో రైతుల నుంచి 34వేలు ఎకరాలు దానితోడు ఉన్న ప్రభుత్వ భూమితో కలిపి దాదాపు 54 వేల ఎకరాల భూమి ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. మరో 44వేల ఎకరాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం అర్థరహితమని అన్నారు. రాజధాని అభివృద్ధికి కేంద్రం కేవలం రూ.1500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేఖంగా ఆందోళనలు జరుపుతున్నట్టు తెలిపారు. సమావేశంలో వై.నేతాజీ, ఎన్.భావన్నారాయణ, ఈమని అప్పారావు, నళినికాంత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆటోలు, బస్సు డ్రైవర్‌లకు ట్రాఫిక్ పోలీసుల కౌన్సెలింగ్

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ ఆటోలు, వ్యాన్‌లు, బస్సులలో ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్, లైసెన్స్, సరైన డాక్యుమెంట్స్ లేకుండా నడిపినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం స్కూల్ వాహనాలపై ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ లిమిట్స్‌లో సీఐ అశోక్ కుమార్ స్కూల్స్ ఆటోలు, వ్యాన్‌లు, బస్సుల మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిర్లక్ష్యంగా, సరైన పత్రాలు లేకుండా స్కూల్ పిల్లలను తీసుకొని వెళ్తున్న సుమారు పది వాహనాలకు రూ.20 వేలు అపరాధ రుసుం విధించినట్లు సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. ప్రతిరోజూ స్కూల్, కాలేజ్ వాహనాలపై స్పెషల్ డ్రైవ్ జరుగుతుందని తెలిపారు.

స్కూల్ ఆటో డ్రైవర్‌లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్

సంజీవయ్యనగర్‌లో రేషన్ బియ్యం స్వాధీనం

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : స్థానిక అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంజీవయ్య నగర్ ఒకటవ లైన్‌లో బుధవారం తెల్లవారుజామున మూడు టాటా ఏస్ వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న రెండు టన్నుల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. ఆయా వాహనాల డ్రైవర్లు ఏడుకొండలు, అంజిబాబు, వనమాల వెంకటేశ్వరరావులను అరెస్టు చేసారు. సమీప ప్రాంతాల్లో ప్రజల నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి వాటిని ఆర్టీసీ కాలనీలోని అల్లం నాగేశ్వరరావు వద్దకు చేరుస్తున్నట్లు నిందితులు వెల్లడించారు. దీని వెనుక రేషన్ మాఫియా అనిల్ హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారును ఢీకొన్న కాలేజి బస్సు

ఏటుకూరు బైపాస్‌లో కారును కాలేజీ బస్సు ఢీ కొనడం వివాదాస్పదమైంది. కారు డైవర్ బస్సు డ్రైవర్‌ని ప్రశ్నిస్తే కాలేజీ బస్సు డ్రైవర్ కారు యజమానిపై దురుసుగా ప్రవర్తించాడు. కారు యజమాని స్థానిక జిన్నింగ్ మిల్లు నిర్వాహకుడు కావడంతో విషయం తెలుసుకున్న మిల్లు కార్మికులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలికి చేరుకుని రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పి, బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని నల్లపాడు పోలీసులకు అప్పగించారు.

నాట్స్ సభలకు రచయిత ఉమామహేశ్వర్‌రెడ్డికి ఆహ్వానం

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జూలై 4, 5, 6 తేదీల్లో ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ఆధ్వర్యంలో జరగనున్న సభలకు గుంటూరు జిల్లాకు చెందిన తెలుగు రచయితల సంఘం ఉపాధ్యక్షుడు బొమ్ము ఉమామహేశ్వర్‌రెడ్డికి ఆహ్వానం అందింది. అమెరికా గడ్డపై తెలుగుజాతి గొప్పదనాన్ని చాటి చెప్పే అవకాశం తనకు రావడం శుభపరిణామం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ తరంగిణి

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఏటి అగ్రహారం ప్రభుత్వ పాఠశాలలో మహిళా స్టేషన్ ఎస్సై తరంగణి బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థునులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టెక్నాలజీ బాధ్యతాయుతమైన వినియోగం, సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. అలాగే వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశాలపై విద్యార్థినులకు మహిళా పోలీస్ స్టేషన్ సూచనలు అందించారు. అత్యవసర సమయంలో 112 నెంబర్‌కు డయల్ చేయాలని సందేశమిచ్చారు.

వారాహి స్తుతి సర్వరక్షా కౌచం

ప్రవచనం చేస్తున్న కే వీ కోటేశ్వరరావు

గుంటూరు(తూర్పు), జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై వారాహి వైభవం అనే అంశంపై ప్రవచనం జరిగింది. కార్యక్రమంలో సుందర సత్సంగ్ సభ్యుడు కేవీ కోటేశ్వరరావు పాల్గొని ప్రవచిస్తూ వారాహి మాత రక్షణ శక్తిగా అవతరించి దేవతలా భయాన్ని హరించిందన్నారు. వారాహి దేవి ద్వాదశ నామాలను పఠించిన వారికి దేవి ప్రసన్నురాలై, వజ్రకౌచంలా కాపాడి వారి దుఃఖాలను మటు మాయం చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమాలను తొలుత ఆలయ పాలకమండలి ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు.

4 నుంచి గురు పౌర్ణమి మహోత్సవాలు

గుంటూరు(తూర్పు), జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యానగర్, శ్రీ సాయినాధ సన్నిధానంలో ఈ నెల 4 నుంచి 10వ తేది వరకు గురు పౌర్ణమి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు సన్నిధానం గౌరవ అధ్యక్షుడు యడ్లపాటి ఆశోక్‌కుమార్, అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 4న అఖండ దీప ఆవిష్కరణ, 5న లక్ష మల్లెల అర్చన, 6న సాయి సత్యవ్రతాలు, 7న సాయి పారాయణం, 8న నాగవల్లీ దళార్చన, 9న గ్రామోత్సవం, 10న విశేష దర్శనం, అన్న వితరణ జరుగుతాయ న్నారు. ఉత్సవంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని బాబా వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

తొలి అడుగు కరపత్రాలను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి
● 49వ డివిజన్‌లో 'సుపరిపాలనలో తొలి అడుగు'

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతోపాటు, ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తోందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం 49వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం కోలాహలంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యే గళ్లా మాధవి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటికి తిరిగి ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు ఇచ్చి వాటిని వివరించారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలను, నేడు వాటిని నెరవేర్చి, తిరిగి ఈ డివిజన్‌లో పర్యటిస్తున్న తమకు ప్రజలు బ్రహ్మారధం పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం అమ్మఒడి పేరుతో మోసం చేస్తే, తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం అంటూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేసి తల్లులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని చెప్పారు. యువతను వైసీపీ సర్కార్ గంజాయికి బానిసను చేయటమే కాక, కల్తీ మద్యాన్ని ప్రజలకి తాగించి, వారి రక్తాన్ని జగన్ రెడ్డి తాగారని మండిపడ్డారు. వైసీపీ ఇష్టానుసారం ప్రజలని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని, అర్హులైన వారిని అనర్హులుగా చేసి, తమ పార్టీ సానుభూతి పరులకు దోచి పెట్టి, సచివాలయ ఉద్యోగులను తమ చెప్పుచేతల్లో పెట్టుకొని నియంత పాలనను తలపించేలా చేసిన వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, మద్దిరాల మ్యాని, సుఖవాసి శ్రీనివాస్, తెలగతోటి సుధీర్, మానుకొండ శివ ప్రసాద్, మల్లె ఈశ్వర్, తాళ్ల వెంకటేష్ యాదవ్, ఈరంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరావు, రావిపాటి సాయి, బెల్లంకొండ సురేశ్, పార్టీ నేతలు, అభిమానులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చర్మ కారుని ఇంటికి సీఎం వెళ్ళటం చారిత్రాత్మకం



డాక్టర్ కత్తెర సురేష్ కుమార్

గుంటూరు సిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి) : పేద చర్మకారుని ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్ళటం చారిత్రాత్మకం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ అన్నారు. తద్వారా చేతల ముఖ్యమంత్రి అని చంద్రబాబు మరోసారి రుజువు చేసుకున్నారని అన్నారు. గుంటూరులో బుధవారం ఆయన మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో పేదల సేవలో కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చర్మకారుడు పోసిబాబును తన కారులో ఎక్కించుకొని వారి ఇంటికి వెళ్లి స్థితిగతులు తెలుసుకున్నారని చెప్పారు. చర్మకారుని వృత్తి జీవన విధానం, కుటుంబ స్థితిగతులు తెలుసుకుని ఆ కుటుంబానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అంతేకాక వెంటనే అమలు చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఒక సామాన్యుడి ఇంటికి ముఖ్య మంత్రి స్థాయిలో వెళ్లి అక్కడి పరిస్థితులు కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకునీ అండగా నిలవడం హర్షణీయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు.

నిరసనలపై ఆంక్షలు ఎత్తివేయాలి

గుంటూరు(తూర్పు), జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సెక్షన్ 30 చట్టం నిరంతరం శాశ్వతంగా అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ప్రకటించడాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ఒక ప్రకటనలో ఖండించారు. 75 ఏళ్ల తరువాత నాటి బ్రిటిష్ నిరంకుశ చట్టాన్ని కొనసాగించడం సరైనది కాదని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రభుత్వ విధానాలపై నిరసనలు వ్యక్తం చేసేందుకు రాజ్యాంగం కల్పించిందని అన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన ప్రకాశంజిల్లా,మద్దిపాడు(మం), మల్లవరం గ్రామ కాపురస్తుడు తలతోటి చార్లెస్ గారి కుమారుడు తలతోటి జయరత్న సుధాకర్ బాబు గారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తి తమిళనాడు రాష్ట్రం, చెన్నై నివాసి అయిన శ్రీమతి పాలవల్లి చంద్రశేఖరన్ ఝున్సీలక్ష్మి, W/o.చంద్రశేఖరన్ గారు విక్రయ ద.నెం.9853/2014గా కొనుగోలుచేసి సర్వహక్కులతో అనుభవించుచున్న ఆస్తి అని సదరు ఆస్తికి చెందిన ద.నెం.9853/2014 దాని లింకు ద.నెం.3561/1997 పోయినవని సదరు విషయమై తెనాలి 1వ టౌన్ పోలీసువారి వద్ద నుండి ది.25-02-2025న నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేట్ నెం.MLD012500505579 పొంది యున్నానని తెలిపి మా క్లయింటుతో విక్రయ ఖరారు పడినారు. ఈ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు, కోర్టుజప్తులు, తనఖాలు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన తేది నండి 15 రోజుల లోగా మాకు గాని, మాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో రిజిష్టర్ పోస్టు ద్వారా తెలియజేయగలరు. గడువులోగా ఎలాంటి క్లయిములు రాని యెడల షెడ్యూలు ఆస్తిని నిష్పేచి ఆస్తిగా భావించి మాక్లయింటు సదరాస్తి కొనుగోలుచేసి తన పేరుమీద రిజిష్టరు చేయించుకొనగలడు.గడువు అనంతరము వచ్చు ఎట్టి ఆక్షేపణలు షెడ్యూలు ఆస్తిని గాని, మా క్లయింటు హక్కులను గాని బైండుచేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు డి॥, మంగళగిరి సబ్.డి॥, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ ఏరియాలో చేరిన తాడేపల్లి మున్సిపల్ తాలూకు సర్వే నెం.83/సి మరియు 89 బాపతు 12వ బ్లాక్, డోర్.నెం. 12-456/ఏ సమీపమున ప్లాట్ నెం.107రు దాఖలా చ.గ.198లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు. తూరు:** అ.33లు వెడల్పుగల రోడ్డు హద్దు, అ.33లు, **దక్షిణం:** ప్లాట్ నెం.,106రు స్థలంహద్దు, అ.54లు, **పడమర:** ప్లాట్ నెం.119రు స్థలం హద్దు, అ.33లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.108రు స్థలం హద్దు అ.54లు. ఈ హద్దుల మధ్య చ.గ.198 లేక చ.మీ. 164.60లు ఖాళీ నివేశన స్థలము.

కాశినేడి బాజీ గంగాధరరావు,
అరెగకూటి రామ్మోహన్ రెడ్డి, అడ్వకేట్స్,
మంగళగిరి. సెల్ : 9390798999, 9989870118

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు జిల్లా, గుంటూరు నగరంలోని మారుతీనగర్ రోడ్డు, డోర్.నెం. 1-34-254, లక్ష్మీ వెంకటేశ్వర హైట్స్ యూనిట్, ఫ్లాట్ నెం.102 కాపురస్తు రాలైన [illegible]

GOVINDU SUDHA MADHURI, Advocate,
Flat No:201, Hanuman Heights, Anjaneyapet 3rd lane,
Amaravathi Road, Guntur,Cell:9440260307

ఏపీఈఏపీసెట్ కౌన్సెలింగ్‌కు.. సిద్ధమవ్వండి

ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చరల్ కళాశాలలో ప్రవేశం కోసం నేడో రేపో సాంకేతిక విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేయనుంది. అందువల్ల విద్యార్థిని విద్యార్థులు ముందుగానే కౌన్సెలింగ్‌కు సన్నద్ధంగా ఉండాలని ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు సూచిస్తున్నారు. ప్రధానంగా రిజిస్ట్రేషన్, కౌన్సెలింగ్‌కు అవసరమైన సర్టిఫికెట్లను సిద్ధం చేసుకుని చివరలో జరిగే వెబ్ కౌన్సెలింగ్‌కు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు (పాత చిత్రం)

గుంటూరు విద్య జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో రెండు ప్రభుత్వ యూనివర్సిటీలు (ఏఎన్యూ, జేఎన్టీయూకే నరసరావుపేట)36 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నాయి. అదేవిధంగా దాదాపు 25పైగా ఫార్మసీ కళాశాలలు రెండు అగ్రికల్చరల్ యూనివర్సిటీలు ఉన్నాయి. ఆయా ఇంజనీరింగ్ కళాశాలలో దాదాపు 30,250 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఫార్మసీ, వ్యవసాయ కళాశాలలో 10 వేలకు పైగా సీట్లు ఉన్నాయి.ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్సీ, ఈసీఈ మెకానికల్, సివిల్ ,కెమికల్, డేటా సైన్స్ ఇతర బ్రాంచీలు అందుబాటులో ఉన్నాయి. డిమాండ్ ఉన్న ప్రధాన బ్రాంచీల్లో సీట్లు రావాలంటే ముందుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధ్యాపకులను సూచిస్తున్నారు .లేని పక్షంలో మంచి ర్యాంకు వచ్చినా మంచి కళాశాలలో మంచి బ్రాంచిలో సీట్లు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు లేదా నిర్దేశించిన హెల్ప్‌లైన్ సెంటర్స్ లేదా సొంతంగానే ఆప్షన్స్ ఇచ్చుకోవాలని సూచిస్తున్నారు.

సర్టిఫికెట్లు ముందుగానే ఉంచుకోండి

కన్సల్టెన్సీలను, మధ్యవర్తులను నమ్మితే ఇంతే సంగతులు..

కన్సల్టెన్సీలు దళారులను నమ్మితే ఇంతే సంగతులు

ఇంజనీరింగ్ ,ఫార్మసీ, అగ్రికల్చరల్ కౌన్సెలింగ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ కన్సల్టెన్సీలను, దళారులను నమ్మవద్దని కళాశాల యాజమాన్యాలు సూచిస్తున్నాయి. కన్సల్టెన్సీలకు, దళారులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదా వ్యక్తిగత ఫోన్ నెంబర్లు ఇవ్వడం చేయడం తగదని విజ్ఞప్తి చేస్తున్నారు. దళారులు కన్సల్టెన్సీలు కొన్ని కళాశాలలతో కుమ్మక్కై విద్యార్థిని విద్యార్థులను మోసం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. సాధ్యమైనంత వరకు దగ్గర్లోని హెల్ప్ లైన్ కేంద్రానికి వెళ్లి లేదా తెలిసిన ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుల సహాయం తీసుకుని ఆప్షన్స్ ఇచ్చుకోవాలని సూచిస్తున్నారు.

కౌన్సెలింగ్ అవసరమైన సర్టిఫికెట్లు ఇవే..

ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థులు కౌన్సెలింగ్ కోసం ప్రధానంగా కొన్ని సర్టిఫికెట్లు సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి. ఏపీ ఈ ఏపీ సెట్ హాల్ టికెట్, ర్యాంక్ ,కార్డు 6 నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్, టీసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు అయితే ఆయా సామాజిక వర్గాలకు చెందిన సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోవాలి. అదేవిధంగా తల్లిదండ్రుల ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉండాలి. ఆదాయం సంవత్సరానికి రూ 2.50 లక్షలు మించరాదు. అప్పుడే ఫీజు రీయింబర్స్మెంట్ కు అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులు (ఈడబ్ల్యూఎస్) ఆర్థిక సంవత్సరానికి అనుగుణంగా సర్టిఫికెట్ తీసుకోవాలి . ఏప్రిల్ తర్వాత తీసుకున్న సర్టిఫికెట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. ఇలా సాంకేతిక విద్యాశాఖ నిర్దేశించిన సర్టిఫికెట్లు కౌన్సెలింగ్ కు ముందే విద్యార్థిని విద్యార్థులు సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి. రిజిస్ట్రేషన్ సమయంలో సర్టిఫికెట్లు స్కాన్ చేసి అప్లోడ్ చేయాలి. అందువల్ల స్కాన్ చేసే సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ మాత్రమే స్కాన్ చేయాలి. జిరాక్స్ స్కాన్ చేయడం వల్ల అవి అప్లోడ్ కాక ఇబ్బందులు వస్తాయని అధ్యాపకులు సూచిస్తున్నారు.

ప్లాస్టిక్ మయం

(5వ పేజీ తరువాయి)

వ్యాపారుల నిషేధాన్ని పట్టించుకోవడంలేదు. గుంటూరులో రోజుకి 400 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమైతే అందులో 150 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు. తయారీ పరిశ్రమలపైనే దాడులు చేసి వాటి ఉత్పత్తినే నిలిపేస్తే వ్యవహారం ఇక్కడిదదాకా రాదనేది అందరి మాట. అయితే ఈ విషయంలో అటు ప్రభుత్వం, ఇటు అధికార యంత్రాంగం మౌనం వహిస్తున్నాయి. ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్‌తో తయారు చేసిన పాలథిన్ కవర్లు, ప్లాస్టిక్ సీసాలు, గ్లాసులు ఇలా 18 రకాలపై గత జూలై నుంచి కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అమలు చేయాల్సి ఉంది. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను ఆరికట్టే చర్యలు ప్రస్తుతం ప్రకటనలకే పరిమితమయ్యాయి. 2021 సెప్టెంబరులో 75 మైక్రాన్లకు తక్కువ కాకుండా ఉండే ప్లాస్టిక్ వినియోగించాలని భావించారు. 2022లో 120 మైకాన్ల కంటే తక్కువ ఉండే ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించారు. అయినా రోజు సరాసరి క్వింటాళ్లలో ప్లాస్టిక్ వ్యాపారం సాగుతోంది.

అనారోగ్యం అంటున్నా ఆలకించడంలేదు

ఒకప్పుడు మార్కెట్‌కు, దుకాణాలకు వెళ్తుంటే చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరి వద్ద చేతి సంచి తప్పనిసరిగా ఉండేది. హోటళ్లలో ఆహార పదార్థాలు, మాంసం తదితరాల కొనుగోలు చేసినా స్టీల్ క్యారియర్లు, బాక్సులు తీసుకెళ్లేవారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి ఎక్కడా లేదు. బాక్సులు, చేతి సంచి తీసుకెళ్లడం నామోషీగా భావిస్తున్నారు. దీనికితోడు విక్రయదారులు వస్తువు ఏదైనా కవర్లలో ఇస్తున్నారు. దీంతో ప్రజలు ప్రత్యేకంగా సంచులు, బాక్సులు లాంటివి వినియోగించడంలేదు. కొనుగోలు చేసిన కూరగాయలను వ్యాపారులు కవర్లలో ఇస్తుండగా వాటిని అలాగే తెచ్చి నిల్వ చేసుకుంటున్నారు. టీ, కాఫీ తదితర దుకాణాల్లోనూ కప్పులను వినియోగిస్తున్నారు. పేరుకు అవి పేపరు కప్పు లంటున్నా వాటి తయారీలో వినియోగించే గమ్ము వేడి టీతో పాటు కరిగి కడుపులో చేరి ప్రాణాంతక జబ్బులు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోజుకు మూడు సార్లు ఈ కప్పుల్లో టీ, కాఫీ తాగితే 75 వేల సూక్ష్మ ప్లాస్టిక్ వ్యర్థాలను కడుపులోకి పంపినట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేడి, చల్లటి వాతావరణాలలో ప్లాస్టిక్‌లో ఉ న్న సూక్ష్మ వ్యర్థాలు ఆహార పదార్థాల్లో మిళితమై వాటిని మనం తిన్న ప్పుడు కడుపులో చేరి అనారోగ్యం బారిన పడేస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ప్లాస్టిక్ కవర్లు.. ఇతర వస్తువులు వినియోగంపై నిషేధం విధించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో నిబంధనలు అమలు కావడంలేదు. ప్రతి మనిషి నిత్యం సగటున 25 నుంచి 50 గ్రాము ల మేర ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు పలు సర్వేలు చెబుతున్నాయి. ఈ లెక్కన మూడు జిల్లాల్లో ప్లాస్టిక్ వినియోగం టన్నుల్లో ఉంటుండగా అదంతా చెత్త కుప్పల్లో పోగుపడి అక్కడి నుంచి డంపింగ్ యార్డులకు చేరి చివరికి భూమిలో కరగక నీరు, వాయు, భూ కాలుష్యానికి కారణమవుతోంది. అధికారులు చర్యలు తీసుకోవడం మాట ఎలా ఉన్నా ఎవరికి వారు ప్లాస్టిక్ వినియోగంపై స్వీయ నియంత్రణ అవసరం. ప్రజా చైతన్యంతోనే ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టే అవకాశం ఉంటుంది.

తెనాలి : నిషేధిత కవర్లలో ఆహారం పార్సిల్‌ను తీసుకువెళుతున్న వ్యక్తి

క్రోసూరు : రోడ్డు పక్కన పడవేసిన ప్లాస్టిక్ ఖాళీ బాటిల్స్

రాజకీయ జోక్యం..

ప్లాస్టిక్ నిషేధం అమలుపై మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. 2019 వరకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పలు మున్సిపాల్టీల్లో ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేశారు. ఆ తర్వాత రాజకీయ జోక్యంతో నిషేధం అటకెక్కింది. ప్లాస్టిక్ విక్రయించే వ్యాపారులకు వైసీపీ నేతలు కొమ్ముకాయడంతో నిషేధం నిలిచిపోయింది. ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గతంలో మున్సిపల్ అధికారులు నిషేధాన్ని పక్కాగా అమలు చేసే క్రమంలో పలు మున్సిపాల్టీల్లో అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్లాస్టిక్ పదార్థాలు ఎంత ఇస్తే అంతకు సమానంగా ఉల్లిపాయలు, ఇతర కూరగాయలు అందించి ప్లాస్టిక్ రహిత తెనాలిగా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఆయా అధికారులు ఉద్యోగ విరమణ చేశాక వచ్చిన యంత్రాంగం వాటి నిషేధంపై పెద్దగా దృష్టిపెట్టకపోవడంతో యథావిధిగా జరుగుతుందన్న ఆరోపణలున్నాయి.

రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ..

భాగస్వాములు కావాలి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

గుంటూరు(తూర్పు), జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన గుంటూరు, రైలుపేటలోని బీజేపీ సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు నివాసానికి విచ్చేసి మాజీ ఎమ్మెల్సీ, దివంగత జూపూడి యజ్ఞనారాయణ సతీమణి జూపూడి హైమావతమ్మను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరిగితే బీజేపీ మరింతగా బలోపేతం అవుతుందని అన్నారు. అమరావతి అభివృద్ధికి కేంద్రం అందజేస్తున్న సహకారం, కేంద్ర పథకాలపై రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. సంస్థాగతంగా బీజేపీ బలోపేతమే నా ముందున్న లక్ష్యమని, దీనికి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, కొత్తూరి వెంకట సుబ్బారావు, యడ్లపాటి స్వరూపరాణి, నేరెళ్ల మాధవరావు, భీమినేని చంద్రశేఖర్, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, చరక కుమార్ గౌడ్, బొల్లాప్రగడ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పీవీఎన్ మాధవ్‌ను సత్కరిస్తున్న జూపూడి రంగరాజు, జూపూడి హైమావతమ్మ

రెండు ప్రత్యేక రైళ్లకు..

టిక్కెట్ల బుకింగ్ ప్రారంభం

● 4వ తేదీన నాందేడ్, 6న తిరుపతి నుంచి బయలుదేరనున్న రైళ్లు

● నెమలిపురి, రొంపిచర్లలో స్టాపేజ్ లేని వైనం

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గంలో భాగంగా వినుకొండ వరకు పూర్తి అయిన రైలుమార్గంలో రెండు ప్రత్యేక రైళ్లను ప్రకటించిన రైల్వే శాఖ వాటిని ఎట్టకేలకు పీఆర్ఎస్(ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్)లోకి చేర్చింది. అయితే షెడ్యూల్‌లో ప్రకటించిన నెమలిపురి, రొంపిచర్ల రైల్వేస్టేషన్లలో మాత్రం నిలుపుదల సౌకర్యాన్ని కల్పించలేదు. పీఆర్ఎస్‌లో పిడుగురాళ్ల తర్వాత వినుకొండ మాత్రమే కనిపిస్తున్నది. దీంతో ఈ రెండు రైళ్లలో నెమలిపురి, రొంపిచర్ల పరిసరా ప్రాంతాల ప్రయాణికులు టిక్కెట్లను బుకింగ్ చేసుకోలేని పరిస్థితి నెలకొన్నది. ఈ నెల నాల్గో తేదీన తొలి రైలు నాందేడ్ నుంచి బయలుదేరనుంది. దీనిని పరిగణనలోకి తీసుకొంటే మరికొన్ని గంటల సమయం మాత్రమే టిక్కెట్‌లు బుకింగ్ చేసుకోవడానికి అవకాశం ఉన్నది. అయినప్పటికీ రైల్వే శాఖ కమర్షియల్ సర్క్యులర్ విడుదల చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నది. దీని వలన ప్రయాణీకుల ఆదరణ ఉండే అవకాశం లేకుండా పోయింది.

ఈ నెల 4, 11, 17, 25(శుక్రవారం) తేదీలలో నంబరు. 07189 నాందేడ్ - తిరుపతి ప్రత్యేక రైలుని పిడుగురాళ్ల నుంచి నెమలిపురి, రొంపిచర్ల మీదగా వినుకొండకు తీసుకెళ్లి అక్కడి నుంచి నంద్యాల మార్గంలో తిరుపతికి నడిపేందుకు షెడ్యూల్‌ని ఇప్పటికే ప్రకటించింది. అలానే నంబరు. 07190 తిరుపతి - నాందేడ్ స్పెషల్ ట్రైన్‌ని ఈ నెల 6, 13, 20, 27(శనివారం) తేదీల్లో తిరుపతి నుంచి నంద్యాల మార్గంలో వినుకొండ వరకు తీసుకొచ్చి అక్కడి నుంచి రొంపిచర్ల - నెమలిపురి మీదగా నడికుడి మార్గంలోకి మళ్లించి నాందేడ్‌కు నడిపేందుకు సమయ పట్టికని విడుల చేసింది. దీంతో తమ ప్రాంతానికి రైలు రాబోతున్నదని నెమలిపురి, రొంపిచర్ల పరిసర ప్రాంతాల ప్రజలు ఎంతో సంతోషానికి గురయ్యారు. ఈ రైలు వలన సులభతరంగా తిరుపతి చేరుకోవచ్చని భావించారు.

ఎంతో ఉత్సాహంతో పాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ కౌంటర్లకు వెళ్లి తిరుపతికి టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొనేందుకు ప్రయత్నించగా పీఆర్ఎస్‌లో ఈ రెండు స్టేషన్లకు ఇంకా అనుమతి రాలేదని సిబ్బంది సమాధానం చెబుతుండటంతో ప్రయాణీకులు అసంతృప్తికి గురవుతున్నారు. కనీసం ఐఆర్‌సీటీసీ తదితర ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లు, యాప్‌లలోనూ యాక్టివేట్ చేయలేదు. మరోవైపు రిజర్వేషన్ బుకింగ్ గడవు సమయం సమీపిస్తుండటంతో కొత్త రైలుని తాము ఎక్కలేమేమోనని ప్రయాణీకులు అసంతృప్తికి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డివిజనల్ అధికారులు హెడ్‌క్వార్టర్స్‌తో మాట్లాడి కనీసం గురువారం ఉదయానికి అయినా పీఆర్ఎస్‌లో నెమలిపురి, రొంపిచర్ల స్టేషన్లు కనిపించేలా చూడాలని ప్ర యాణికులు విజ్ఞప్తి చేశారు. కనీసం జనరల్ టిక్కెట్‌లు తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయిం ది. సీసీఎం నుంచి రైళ్లను ఆపరేట్ చేసేందుకు కమర్షియల్ సర్క్యులర్ విడుదలైతే రైల్వేకు సంబంధించి సాఫ్ట్‌వేర్ పర్యవేక్షించే సంస్థ నిమిషాల్లోనే యాక్టివేషన్ చేసే అవకాశం ఉన్నదని సమాచారం.

పనితీరు ఆధారంగానే బదిలీలు

● సీటీవోలు, డీసీటీవోలను గ్రేడ్‌లుగా వర్గీకరణ

● కార్యాలయాలూ విభజన

● నేటితో ఆప్షన్స్ ఎంపిక ప్రక్రియ ముగింపు

గుంటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇకపై వాణిజ్యపన్నులశాఖలో అధికారులకు పనితీరు ఆధారంగానే బదిలీలు చేపట్టేలా ఆ శాఖ చీఫ్ కమిషనర్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. తాజా ఆదేశాల మేరకు సీటీ శాఖలో ఉద్యోగుల మినహా సీటీవో, డీసీటీవోలకు గ్రేడ్‌ల వారీగా విభజించి బదిలీ ప్రక్రియ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వాణిజ్యపన్నులశాఖలో ఉద్యోగులు ఒకే స్థానంలో ఐదేళ్ళ కాల పరిమితి పూర్తి చేసిన వారు బదిలీకి అర్హతతో పాటు అంతకు లోపు సర్వీసు ఉన్న వారు రిక్వెస్ట్ బదిలీ పెట్టుకునేలా ఇప్పటికే మార్గదర్శకాలు విడుదలైన విషయం తెలిసిందే. ఆ మేరకు ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే బదిలీలకు తుది గడువు ఈనెల 4వ తేదీ వరకు పొడిగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చీఫ్ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారుల పనితీరు ఆధారంగా వారిని ఏ, బీ గ్రేడ్‌లుగా వర్గీకరించే ప్రక్రియ చేపట్టారు. అలానే రెవెన్యూ ఆధారంగా కార్యాలయాలను ఏ, బీ గ్రేడ్‌ల వారీగా విభజించారు. ఆయా గ్రేడ్‌ల వారీగా అధికారుల బదిలీ ప్రక్రియ చేపట్టనున్నారు. అధికారుల పనితీరును బట్టి ఏ, బీ కేటగిరీలుగా విభజించి వారికి ఆయా కార్యాలయాలకు బదిలీ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. అధికారులకు ఆప్షన్స్ ఎంపిక ప్రక్రియకు గురువారం వరకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. 4న పూర్తిస్థాయిలో బదిలీల ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఈ దఫా ఉద్యోగులకూ గ్రేడ్‌ల విభజన....

ఈ దఫా ఉద్యోగుల పనతీరు ఆధారంగా గ్రేడ్‌ల వారీగా విభజించనున్నట్లు ఆ శాఖ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం అధికారులను వారి పనితీరు బట్టి గ్రేడ్‌ల విభజించారని, వచ్చే దఫా బదిలీల సమయానికి కింది స్థాయిలో ఉద్యోగుల పనితీరును బట్టి వారిని కూడా ఏ, బీ కేటగిరీలుగా విభజించనున్నట్లు చెబుతున్నారు. వారి పనితీరు ఆధారంగానే బదిలీ ప్రక్రియ ఉంటుందని, అంతా ఆన్‌లైన్‌లైనే ఈ తంతు కూడా జరుగుతుందని పేర్కొన్నారు.

ఫస్టు రిజర్వేషన్ చార్టింగ్

సమయంలో మార్పు

● రైల్వేబోర్డు నుంచి కమర్షియల్ సర్క్యులర్ జారీ

గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైళ్ల ఫస్టు రిజర్వేషన్ ఛార్టింగ్ సమయంలో రైల్వేబోర్డు కొన్ని సవరణలు చేసింది. ఇప్పటివరకు ఏ రైలు అయినా బయలుదేరడానికి నాలుగు గంటల ముందుగా తొలి ఛార్టింగ్ చేస్తుంది. అనంతరం ఖాళీలు ఏమైనా ఉంటే కరెంటు ఎవలైబులిటిలోకి తీసుకొస్తుంది. అయితే వెయిటింగ్ లిస్టులో టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొన్న ప్రయాణికులు తమ టిక్కెట్ కన్‌ఫర్మ్ అయిందో, లేదో తెలుసుకోవడానికి రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు వరకు నిరీక్షించాల్సి వస్తున్నది. కన్‌ఫర్మ్ కాకపోతే అప్పటికప్పుడే ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను వెతుక్కోవడంలో చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు కొన్ని సవరణలు చేసింది. ఇక నుంచి తదుపరి రోజు వేకువజామున 5 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల మధ్యన బయలుదేరే రైళ్లకు తొలి రిజర్వేషన్ చార్టు ముందురోజు రాత్రి 9 గంటలకే సిద్ధమౌతుంది. దాంతో గతంలో కంటే ముందుగానే వెయిటింగ్ లిస్టు టిక్కెట్ కన్‌ఫర్మ్ అయిందో, లేదో తెలిసిపోతుంది. అలానే మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 11.59 గంటల మధ్యన, అర్ధరాత్రి 12 గంటల నుంచి వేకువజామున 5 గంటల మధ్యన బయలుదేరే రైళ్లకు ఎనిమిది గంటల ముందుగా తొలి చార్టు సిద్ధమౌతుంది. ఇక సెకండ్ ఛార్టింగ్ విషయంలో ఎలాంటి మార్పులు చేయలేదు. రిమోట్ లొకేషన్స్‌లో రూపొందించే ఛార్టులకు కూడా ఇవే నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నది. ఈ నిర్ణయం దృష్ట్యా గుంటూరు డివిజన్‌లో ఉదయం బయలుదేరే పల్నాడు, గోల్కొండ, సింహాద్రి, ఔరంగాబాద్, కాచీగూడ, రేపల్లె - సికింద్రాబాద్, శబరి, ఫలక్‌నుమా రైళ్లకు ముందురోజు రాత్రి 9 గంటలకే తొలి చార్టు సిద్ధమౌతుంది. దాని వలన కరెంటు బుకింగ్‌లో టిక్కెట్‌లు ఎన్ని ఉన్నాయనేది తెలుసుకోవచ్చు.

గిజిగాడి గూడు.. ఆ అల్లిక చూడు

వర్షాకాలం వచ్చిందంటే చాలు చెరువు కట్టలపై ఉన్న చెట్ల వద్ద గిజిగాళ్ళ సందడి మొదలవుతుంది. తోడుతో జతకట్టేందుకు అందమైన గూళ్ళు కట్టి జతగాళ్లను గిజిగాళ్లు ఆకర్షిస్తాయి. ఎంతో నైపుణ్యంతో మంత్ర ముగ్ధుల్ని చేసే ఈ గూళ్ళు ఎంతో నైపుణ్యంతో కట్టిన వీటిని చూసి ఆశ్చర్యానికి గురికావాల్సిందే.

-గుంటూరు(ఆంధ్రజ్యోతి)

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

ల్యాండ్ పూలింగ్‌పై నేడు గ్రామసభలు

తాడికొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా ఇప్పటికే 29 గ్రామాల నుంచి 33 వేల ఏకరాల భూమిని రైతుల వద్ద నుంచి ల్యాండ్ పూలింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. రాజధాని నిర్మాణానికి భవిష్యత్తు అవసరాల నిమిత్తం 44వేల ఎకరాలు భూమి కావాల్సి ఉందని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించింది. దీంతో రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న తాడికొండ మండలంలోని గ్రామాల్లో కూడా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకోవటానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీనిలో భాగంగా గురువారం పాములపాడు, బేజాత్‌పురం, రావెల గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మెహర్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలోని మోతడక, లచ్చన్న గుడిపూడి, ముక్కామలలో గ్రామ సభలను నిర్వహించారు. సభలు నిర్వహించిన గ్రామాల్లో రాజధాని నిర్మాణానికి భూములు ఇవ్వడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కాకుమాను, జూలై 2(ఆంధ్రజ్యోతి): కాకుమానులో స్టేషన్ మరమ్మతులలో భాగంగా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈ పఠాన్ మౌలాలి ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని సూచించారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

తాడికొండ(బండారుపల్లి), జూలై 2 (ఆంధ్రజ్యోతి): పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన తాడికొండ మండలం బండారుపల్లిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొపూరి ముత్తయ్య(52) పెయింట్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ముత్తయ్య మద్యానికి బానిసై వింతగా ప్రవర్తించేవాడు. దీంతో సోమవారం మద్యం తాగి ఇంటికి వచ్చిన ముత్తయ్య ఇంట్లోని పురుగు మందు తాగాడు. అనంతరం వాంతులు చేసుకోవటంతో కుటుంబసభ్యులు గమనించి చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం అతడి భార్య కుమారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కే వాసు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తుళ్లూరు, జులై 2 (ఆంధ్రజ్యోతి) అక్షయ పాత్రలో వాటర్ ప్లాంట్ ఆపరేటర్‌గా పని చేస్తున్న పల్నాడు జిల్లా అమరావతి మండలం లేమల్లె గ్రామానికి చెందిన మేకల లక్ష్మణ రావు (26) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్టు తుళ్లూరు ఎస్‌ఐ బాబురావు తెలిపారు. గత నెల 30న ఇంటి నుంచి మంగళగిరి అక్షయ పాత్ర విధులకు బయలుదేరాడు. పెదపరిమి నీరుకొండ రోడ్డులో ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. బైకు మీద నుంచి పడిపోవటమా.. లేదా ఏదైనా వాహనం ఢీకొనిందా.. అనేది తెలియాల్సి ఉంది. లక్ష్మణరావు మృతదేహం ముళ్ల పొదల్లో ఉండటంతో వెంటనే గుర్తించలేదని తెలిపారు. బుధవారం మృతదేహాన్నిగుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్టు ఎస్‌ఐ చెప్పారు.

గంజాయి కేసులో జైలు శిక్ష

మంగళగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన ఓ వ్యక్తికి న్యాయస్థానం బుధవారం జైలు శిక్ష, జరిమానా విధించింది. మంగళగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జీ వీరాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. 2019లో తాడేపల్లి మండలం కుంచనపల్లి రోడ్డులో 1600 గ్రాముల గంజాయితో గుండు హేమంత్‌కుమార్ పట్టుబడ్డాడు. ఈ కేసులో హేమంత్‌కుమార్‌కు ఆరు నెలల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ గుంటూరు ఫస్ట్ అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి వీపీఎల్ సత్యవతి తీర్పు వెలువరించారని తెలిపారు. ప్రాసిక్యూషన్ తరపున బి.కోటేశ్వరరావు, రాజశేఖర్‌రెడ్డి వాదనలు వినిపించారని తెలియజేశారు.

మృతి చెందిన బాలిక గుర్తింపు

తాడేపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మంగళవారం రాత్రి ఓ పదేళ్ల బాలికను గుర్తు తెలియని వ్యక్తి కుంచనపల్లి బకింగ్‌హామ్ కెనాల్ బ్రిడ్జిపై నుంచి కాలువలోకి విసిరివేసిన ఘటనలో బాలిక మృతి చెందిన విషయం విదితమే.. బాలిక మృతదేహాన్ని పోలీసులు మార్చురీలో భద్రపరిచారు. కాగా సదరు బాలిక తాడికొండ మండలం బడేపురం గ్రామానికి చెందిన కూరపాటి హేమగా గుర్తించామని డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. ఈ బాలిక మృతికి కారకులైన వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉందని డీఎస్పీ తెలిపారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక పసుపు మార్కెట్ యార్డులో బుధవారం జరిగిన వేలంలో కేవలం 183 బస్తాల పసుపు విక్రయాలు జరిగాయి. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్టధర రూ.9,250, గరిష్టధర రూ.10,425, మోడల్‌ధర రూ.10,300 పలికాయి. కాయ కనిష్టధర రూ.9,250, గరిష్టధర రూ.10,425, మోడల్‌ధర రూ.10,425 పలికాయి.

పశ్చిమడెల్టాకు 305 క్యూసెక్కులనీరు

కృష్ణాపశ్చిమ డెల్టాకు ప్రకాశం బ్యారేజి నుంచి 305 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు బుధవారం తెలిపారు. ప్రకాశం బ్యారేజి వద్ద ప్రస్తుతం నీటిమట్టం 12.0అడు గుల మట్టం ఉంది. ప్రస్తుతం కొమ్మమూరు కాల్వకు మాత్రమే నీరు విడుదల చేస్తున్నారు.

నట్టల నివారణ మందులు

ఫిరంగిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొనుగుపాడులో బుధవారం నుదురుపాడు పశు వైద్యాధికారి షేక్ పీర్ అహమ్మద్ 950 గొర్రెలకు, వంద మేకలకు నట్టల నివారణ మందులను తాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల నివారణ వల్ల జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని.. మందులను రైతులు సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మళ్లీ మీరే మా ఎమ్మెల్యే

● మంత్రి నారా లోకేశ్‌కు జననీరాజనం
● మహానాడులో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

మంత్రి లోకేశ్‌కు హారతి పడుతున్న మహిళలు

తాడేపల్లి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న మాకు ఇంటిపట్టాలు ఇచ్చారు.. అంతే కాకుండా రిజిస్ట్రేషన్‌లు చేయించారు.. పింఛన్లు పెంచారు.. ఇలా అన్ని మాకు మంచే చేశారు.. అని జనాలు నీరాజనాలు పలికారు. సీఎం చంద్రబాబు పిలుపుమేరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ద్వారా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి పట్టణ మహానాడు ప్రాంతంలో మంత్రి నారా లోకేశ్ బుధవారం సాయంత్రం పర్యటించారు. తొలుత సీతానగరం రైల్వే వంతెనల వద్ద కృష్ణానది తీరాన్ని లోకేశ్ అధికారులతో కలిసి పరిశీలించారు. వరదల సమయంలో నది పొంగడం వల్ల జరిగే ముంపు నష్టం గురించి స్థానిక నాయకులు మంత్రికి వివరించారు. వరద ముప్పును నివారించేందుకు విజయ వైపు నిర్మించిన రిటైనింగ్ వాల్ లాగా సీతానగరం రైలు వంతెన నుంచి కనకదుర్గమ్మ వారధి వరకు వాల్‌ను నిర్మించే అంశంపై అధికారులతో మాట్లాడా రు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్ప డిన తరువాత సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి స్థానికులను అడిగి అభిప్రాయాలను తెలుసు కున్నారు. స్థానికులు విన్నవించిన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదే శించారు. కాగా పలువురు మహిళలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఇంటిపట్టాల గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేదు... యాపతి లక్ష్మి

నా కుమారుడికి తల్లికి వందనం పథకం కింద సాయమందింది. మేము నివసిస్తున్న ఇంటికి పట్టా ఇచ్చారు. ఇన్నేళ్లలో ఎవరూ పట్టించుకోలేదు. గ్యాస్ సబ్సిడీ నగదు అందింది. నాన్నకి వృద్ధాప్య పింఛను ఇస్తున్నారు. ఈ ప్రాంతం లో గంజాయి నియంత్రణ చర్యలు తీసుకున్నా రు.

రిటైనింగ్ వాల్ నిర్మించాలి.. షేక్ మెహబూబా

ఇంటి పట్టా అందించి మా 40 ఏళ్ల కలను నెరవేర్చారు. మా పిల్లలకు తల్లికి వందనం సాయం అందింది. వరదలు వచ్చినప్పుడు మునిగిపోకుండా రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. మాకు చాలా ఆనందంగా ఉంది.

సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి హాజరైన ప్రజలు

స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి లోకేశ్

రేషన్ కూడా ఇంటికే తెస్తున్నారు..

● బొందిలి భాగ్యలక్ష్మిబాయి

నెలనెలా మొదటి తేదీనే ఇంటివద్దకు వచ్చి పింఛను అందిస్తున్నారు. గత నెలలో రేషన్ కూడా ఇంటికే తెచ్చారు. ఇకపై నెలా నెలా ఇంటికి తెచ్చి రేషన్ సరకులు అందజేస్తామని డీలర్ చెప్పారు. గ్యాస్ సిలిండర్ డబ్బులు పడ్డాయి... మా ఇంటికి పట్టా ఇచ్చారు.. చంద్రబాబు పాలన బాగుంది. మళ్లీ లోకేశ్ మా ఎమ్మెల్యేగా ఉండాలని కోరుకుంటున్నాం.

సుస్థిరాభివృద్ధితో కూడిన ప్రగతే కూటమి లక్ష్యం

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), జూలై 2(ఆంధ్రజ్యోతి): సుస్థిరాభివృద్ధితో కూడిన ప్రగతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. పాలన ఏడాది పూరైన సందర్భంగా కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని పెదపలకలూరు, రూరల్ మండలం ఓబులనాయుడుపాలెం గ్రామాల్లో బుధవారం ఆయన ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో ఆయన ప్రసంగించారు. గత వైసీపీ పాలనలో అభివృద్ధి సంక్షేమం పూర్తిగా కుంటుపడిందని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో ఒకేసారి పెరిగిన పింఛన్ అమలు చేయడం, ప్రతి పిల్లవానికి తల్లికివందనం, ఉచితంగా మూడు సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, రోడ్ల మరమ్మతులు చేసామని, త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. మరో వైపు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం ఒకేసారి జరగడం చంద్రబాబు నాయుడి సమర్థతకు నిదర్శనమని అన్నారు. నియోజకవర్గంలో గుంటూరు ఛానల్ పొడిగింపు, కొత్త మల్లయ్యపాలెంలో ఎకనామికల్ హబ్, పాత మద్రాస్ రోడ్డు నాలుగు లైన్ల విస్తరణ, ఈఎస్ఐ ఆస్పత్రి, ఆయుష్ హాస్పిటల్ ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్‌చైర్మన్ పిల్లి మాణిక్యరావు, కూటమి నాయకులు, అధికారులు, క్లస్టర్, బూత్ యూనిట్, డివిజన్ పార్టీల అధ్యక్షులు, కార్పొరేటర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలు చెబుతున్న సమస్యలను నోట్ చేసుకుంటున్న ఎమ్మెల్యే బూర్ల రామంజనేయులు

● సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న బూర్ల రామాంజనేయులుకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. పెదపలకలూరు, ఓబులనాయడుపాలెం ప్రజలు ఆయనకు హారతుల తో ఘన స్వాగతం పలికారు.

కాకుమానులో మరో పొగాకు కేంద్రం

పెదనందిపాడు వద్ద పొగాకు రైతులు చేపట్టిన నిరసనపై ఎమ్మెల్యే రామాంజనేయులు స్పందించారు. పర్చూరు ప్రాంత రైతుల కోసం కానుమానులో ఇప్పటికే కేంద్రం ఏర్పాటు చేశామని చెప్పారు. కాకుమాను చుట్టు ప్రక్కల రైతుల కోసం వచ్చే సోమవారం నుంచి మరో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పర్చూరు వద్ద మరో కేంద్రం ఉందని, దీంతో మొత్తం మూడు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు.

నూతన ఆవిష్కరణలకు కోమటి వెంకటేశ్వరరావు మార్గదర్శకం

● మలినేని విద్యా సంస్థల చైర్మన్ పెరుమాళ్ళు

కోమటి వెంకటేశ్వరరావును అభినందిస్తున్న చైర్మన్ పెరుమాళ్ళు తదితరులు

వట్టిచెరుకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మలినేని సంస్థల్లో విద్య, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో ముందుకు సాగేందుకు కోమటి వెంకటేశ్వరరావు అనుభవం ఒక దిక్సూచీలా ఉంటుందని, ఆయన నాయకత్వంలో కళాశాల అభివృద్ధి చెందుతుందని మలినేని విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని పుల్లడిగుంట సమీపంలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కోమటి వెంకటేశ్వరరావు డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కళాశాల చైర్మన్ పెరుమాళ్ళ ప్రిన్సిపాల్ జే అప్పారావు, డీన్‌లు పోపూరి రమేష్‌బాబు, ప్రొఫెసర్ జంపని కిషోర్ బాబు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ ఫ్యాకల్టీలు పాల్గొని కళాశాల డైరెక్టర్‌గా కోమటి వెంకటేశ్వరరావు నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఎ కార్యక్రమంలో డీన్‌లు, వివిధ విభాగాల అధిపతులు, సీనియర్ ప్యాకల్టీస్ పాల్గొని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

రాజధాని ప్లాట్లను వెంటనే అభివృద్ధి చేయాలి

● రైతు సంఘం ప్రతినిధులతో రాజధాని రైతులు

తాడేపల్లి (పెనుమాక), జూలై 2 (ఆంధ్రజ్యోతి): పదేళ్ళ క్రితం మా పొలాలకు పూలింగ్‌కు ఇచ్చాము.. ఇప్పటి వరకు ప్లాట్లలో మనిషి వెళ్లేందుకు వీలు లేకుండా ఉన్న పరిస్థితి... అభివృద్ధి జాడ కనపడని పరిస్థితి... ఇంకా 45 వేల ఎకరాలు ఎందుకంటూ పలువురు రాజధాని రైతులు రైతు సంఘం ప్రతినిధుల ముందు వాపోయారు. ఒకవేళ తీసుకోదలిస్తే గతంలో రాజధానికి ఇచ్చిన 33 వేల ఎకరాలు అభివృద్ధి చేసి మరలా 45వేల ఎకరాలు మీ ఇష్టమొచ్చిన విధంగా తీసుకోండని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం తాడేపల్లి మండలంలోని ఉండవల్లి, యర్రబాలెం, పెనుమాక, మంగళగిరి మండలం కురగల్లు, కృష్ణాయపాలెం, తుళ్లూరు మండలం వెంకటపాలెం, వెలగపూడి గ్రామాల్లో రైతు సంఘం ప్రతినిధులు పర్యటించి రాజధానికి భూములు ఇచ్చిన రైతులను, యూ 1 జోన్ రైతులను కలిసి అభిప్రాయం కోరారు. రైతులందరూ ముక్తకంఠంతో రాజదాని ప్లాట్లు డెవలప్‌చేసి రాజధానిని విస్తరణ చేసుకోమని చెప్పారు. టీడీఆర్ బాండ్లు ఇంత వరకు ప్రయోజనం లేదన్నారు. సీఆర్‌డీఏ అధికారులు తక్షణం 29 గ్రామాల రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర బాధ్యులు కేశవరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్నా శివ శంకర్, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, రాజధాని రైతు సంఘం అధ్యక్షుడు కే ఈశ్వర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు నుంచి ప్రభుత్వం పొగాకు కొనుగోలు

● గింజుపల్లి శివరామప్రసాద్

ప్రత్తిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పొగాకు పండించిన ప్రతి రైతు నుంచి పొగాకు కొనుగోలు చేస్తుందని, అందుకు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కృషి చేస్తున్నారని టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు గింజుపల్లి శివరామప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు రాజకీయ లబ్ధి కోసం ధర్నాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడారని, చివరి ఆకు వరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఇందు కోసం గిడ్డంగి అన్వేషణ జరుగుతుందని, పుల్లడిగుంట వద్ద పత్తిని నిల్వ చేసే వీలున్న మిల్లులు ఉన్నాయేమో అని చూడటం జరుగుతుందన్నారు. రైతులు ఎవరూ అపోహ పడవద్దని, ప్రతి రైతు నుంచి పొగాకు కొనుగోలు చేసే బాధ్యత ఎమ్మెల్యే తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, చిన్నం శ్రీకాంత్, ఆలపాటి పాండురంగారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి రోటరీ క్లబ్‌కు పలు అవార్డులు

మంగళగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రోటరీ జిల్లా 3150 అవార్డ్స్ నైట్ ఎక్స్‌ట్రా మైలర్స్ కార్యక్రమంలో మంగళగిరి రోటరీ క్లబ్ 25 అవార్డులను కైవసం చేసుకుందని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. మంగళగిరిలో బుధవారం ఈ వివరాలను వెల్లడించారు. రోటరీ యాక్షన్ ప్లాన్ చాంపియన్‌తోపాటు పలు విభాగాల్లో ప్రతిష్టాత్మక గోల్డ్ అవార్డులు, పలు అంశాల్లో సిల్వర్ అవార్డులు, ప్రశంసాపత్రాలు సాధించినట్టు చెప్పారు. గాజుల శ్రీనివాసరావు రోటరీ జిల్లా 3150 ఆంధ్రా రీజియన్‌లో ఉత్తమ ప్రెసిడెంట్, అందె మురళీమోహనరావు ఉత్తమ సెక్రెటరీ, అనిల్ చక్రవర్తి అవుట్ స్టాండింగ్ డిస్ట్రిక్ట్ కోచైర్మన్ అవార్డు పొందారని తెలియజేశారు. రోటరీ క్లబ్ మంగళగిరిలో నిర్వహించిన కృత్రిమ కాళ్ల పంపిణీ ప్రాజెక్టు, పశు వైద్యశాల నవీకరణ ప్రాజెక్టు, స్కూల్‌లో ఆర్వో ప్లాంట్లు నెలకొల్పడం వంటి ప్రాజెక్టులకు ప్రశంసాపత్రాలు లభించాయన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి, ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లడిగుంటలో ఉప్పుటూరి సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం ఉప్పుటూరి చినరాములు నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్‌ను బుధవారం సందర్శించిన టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

ప్రత్తిపాడులో అన్న క్యాంటిన్ ఏర్పాటు

ప్రత్తిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులో అన్న క్యాంటిన్ ఏర్పాటుకు చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. గత తెలుగుదేశం పార్టీ హయాంలో పునాదులకే పరిమితమైన నిర్మాణం స్థానంలో ఇప్పుడు కొత్తగా నూతన భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రత్తిపాడు ప్రధాన రహదారిలో పంచాయతీ కార్యాలయం ముందు గతంలో అన్న క్యాంటిన్ నిర్మాణం ప్రారంభమైంది. ఆ సమయంలో వివిద కారణాలతో పునాదులకే పరిమితం కావడం, అంతలో ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. ఇప్పుడు మరలా అదేస్థలంలో అన్న క్యాంటిన్ నిర్మాణానికి ఎమ్మెల్యే రామాంజనేయులు పూనుకున్నారు. వెంటనే అధికారులు పరిశీలన చేయడం ఆ వెను వెంటనే పనులు ప్రారంభమయ్యాయి. లోతుగా ఉన్న స్థలంలో మట్టి తోలి శంకుస్థాపనకు సిద్ధం చేస్తున్నారు.

80 శాతం సబ్సిడీపై కిసాన్ డ్రోన్స్

ప్రత్తిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైతులకు 80శాతం సబ్సిడీపై కిసాన్ డ్రోన్స్ అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు వ్యవసాయ శాఖాధికారి షేక్ సుగుణ బేగం తెలిపారు. మండల పరిధిలోని పాతమల్లాయపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా దుకాణదారుడి నుంచి బిల్లు తీసుకోవడంతో పాటు విత్తనాలు వేసిన తరువాత ప్యాకెట్లను పంట పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

వేములూరిపాడులో పారిశుధ్య పరిశీలన

ఫిరంగిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేములూరిపాడు గ్రామంలో బుధవారం ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుధ్య కార్మికులతో ఇంటింటికి వెళ్ళి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి వ్యర్థ ఘన పదార్థాల షెడ్డులో నిల్వ ఉంచాలని, దానిని ఎరువుగా మార్చాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జెట్టి సుమన్ తదితర టీడీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వద్దు : ఎంపీడీవో

కాకుమాను, జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తాగునీటి సరఫరాలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎంపీడీవో యుగకీర్తి అన్నారు. మండల పరిధిలోని వల్లూరు, చిన్నలింగాయపాలెం, లింగంగుంటపాలెం గ్రామాలలో బుధవారం స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఫిల్టర్ బెడ్‌లను పరిశీలించారు. నీటిని క్లోరినేషన్ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా సాల్వేషన్‌ఆర్మీ వ్యవస్థాపక దినోత్సవం

దుగ్గిరాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈమని గ్రామంలో సాల్వే షన్‌ఆర్మీ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఎస్‌ఏ చర్చివద్ద సాల్వేషన్ ఆర్మీ జెండాను చర్చి మేజర్ వెంకట్రావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 160ఏళ్లుగా 185దేశాల్లో దేవునిసేవతోపాటు సమాజ సేవ చేస్తోందన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి, పేదరిక నిర్మూలన

● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్
● రెండు గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు

తుళ్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమితోనే రాష్ట్రాభివృద్ధి, పేదరిక నిర్మూలన జరుగుతుందని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా బుధవారం మండలపరిధిలోని హరిశ్చంద్రపురం, బోరుపాలెంలో ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ ప్రతి ఇంటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. పథకాలు అందుతున్నాయా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది ఒకటి తరగతిలో చేరిన వారికి తల్లికి వందనం పథకం అమలు చేయాలని ఎమ్మెల్యేను మహిళలు కోరారు. బడిలో చేరిన వివరాలు ఇస్తే పథకం అమలు జరుగుతుందని వివరించారు. పదో తరగతి నుంచి ఇంటర్మీడియట్‌లో చేరిన విద్యార్థుల వివరాలు తాజాగా అందిజేయాలని ఎమ్మెల్యే సూచించారు. సందర్శించిన ఇంటి వివరాలు ఆన్‌లైన్‌లో అక్కడక్కడ నమోదు చేయించారు. అభివృద్ధి చేసిన పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, హరిశ్చంద్రపురం, బోరుపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొమ్మినేని కోటేశ్వరావు, కట్టా నరసిహారావు, మండల టీడీపీ అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, మండల మాజీ అధ్యక్షులు కొమ్మినేని సత్యనారాయణ, కొమ్మినేని సాంబశివరావు, జొన్నలగడ్డ కిరణ్, మైనేని గిరిజా, కారుమంచి నరేంద్ర, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డంపర్ బిన్ ఫ్రీ నగరంగా గుంటూరు

● ఎమ్మెల్యే రామాంజనేయులు, కమిషనర్

గుంటూరు కార్పొరేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): డంపర్ బిన్ ఫ్రీ నగరంగా గుంటూరుని తీర్చిదిద్దేలా పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని పత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రత్తిపాడు నియోజకవర్గ డివిజన్లలో పారిశుధ్య సమస్యలపై ఎమ్మెల్యే రామాంజనేయులు, కమిషనర్ పులి శ్రీనివాసులు కలిసి కార్పొరేటర్లు, ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లతో పారిశుధ్యం మెరుగు కోసం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గుంటూరు నగరాన్ని డంపర్ బిన్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దుకోవడమే లక్ష్యంగా పారిశుధ్య విభాగంలో సమూల మార్పులు చేపట్టన్నామన్నారు. ఇప్పటికే 23గా ఉన్న శానిటరీ డివిజన్లను తొలుత 32, ప్రస్తుతం ఎన్నికల వార్డ్‌కి ఒకటి చొప్పున 57 డివిజన్లగా పెంపుదల చేశామన్నారు. నూతనంగా ప్రజారోగ్య విభాగ అవసరాల రీత్యా పుష్ కాట్స్, చెత్త తరలింపు వాహనాలను డివిజన్ ఇన్స్పెక్టర్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమావేశంలో సీఎంవోహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్‌వోలు(ఇన్‌చార్జి) రామారావు, సోమశేఖర్, ఎస్ఎస్ ఐజాక్, కార్పొరేటర్లు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలఉత్పత్తి సహకార సంఘ అధ్యక్షురాలిగా కాకాణి

సహకారసంఘ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాకాణి లక్ష్మీతిరుపతమ్మతో పాలకవర్గ సభ్యులు

వట్టిచెరుకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్ల పాడు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ అధ్యక్షురాలిగా లక్ష్మీ తిరుపతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పల్లపాడు గ్రామంలోని పాల ఉత్పత్తి సహకార సంఘ కార్యాలయంలో మంగళవారం రాత్రి సంగం డెయిరీ నుంచి వచ్చిన అధికారుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికలో అధ్యక్షురాలిగా కాకాణి లక్ష్మీ తిరుపతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సంఘ ఉపాధ్యక్షుడిగా నల్లూరి వీరరాఘవయ్య, సభ్యులుగా నల్లూరి హరిబాబు, కొర్రపాటి సాంబశివరావు, ఘంటా రమణమ్మ, చెన్నుపాటి శ్రీనివాసరావు, కాటి శ్రీనివాసరావు, కావేటి శ్రీనివాసరావు, జెర్రిబోయిన వెంకటేశ్వర్లు ఎన్నికైనట్టు అధికారులు ప్రకటించారు.

నాట్స్ సభలకు కాళహస్తి

కాళహస్తి సత్యనారాయణ

పెదనందిపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): అమెరికాలోని ఫ్లోరిడాలో ఈనెల 4, 5 తేదీల్లో జరిగే ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) సభలకు పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు, ఏపీ విశ్రాంత పోలీసు అధికారుల సంఘ రాష్ట్ర ప్రధాప కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణకు ఆహ్వానం అందినట్లు బుధవారం సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సభలకు ఆయన తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. సత్యనారాయణ 15ఏళ్లగా ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి, పేద విద్యార్థులకు చేయూత నందించడంతో పాటు, విశ్రాంత పోలీసు అధికారుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషిచేస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో తనవంతు సహాయ సహకారాలు అందించడంతో ఈ సభలకు ఆహ్వానం వచ్చినట్లు తెలిపారు. దీనిపై పలువురు అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న ఇంజనీరింగ్ కార్మికుల నిరసన

మంగళగిరి సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపాలిటీల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింజేయాలని కోరుతూ ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యాన మంగళగిరిలో చేస్తున్న నిరసన బుధవారం నాటికి మూడో రోజుకు చేరింది. ఇంజనీరింగ్ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన ప్రకాశంజిల్లా,మద్దిపాడు(మం), మల్లవరం గ్రామ కాపురస్తుడు తలతోటి చార్లెస్ గారి కుమారుడు తలతోటి జయరత్న సుధాకర్ బాబు గారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తి తమిళనాడు రాష్ట్రం, చెన్నై నివాసి అయిన శ్రీమతి పాలవల్లి చంద్రశేఖరన్ ఝన్సీలక్ష్మీ, W/o.చంద్రశేఖరన్ గారు విక్రయ ద.నెం.9853/2014గా కొనుగోలుచేసి సర్వహక్కులతో అనుభవించుచున్న ఆస్తి అని సదరు ఆస్తికి చెందిన ద.నెం.9853/2014 దాని లింకు ద.నెం.3561/1997 పోయినవని సదరు విషయమై తెనాలి 1వ టౌన్ పోలీసువారి వద్ద నుండి ది.25-02-2025న నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేట్ నెం.MLD012500505579 పొంది యున్నానని తెలిపి మా క్లయింటుతో విక్రయ ఖరారు పడినారు. ఈ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు, కోర్టుజప్తులు, తనఖాలు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన తేది నండి 15 రోజుల లోగా మాకు గాని, మాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో రిజిష్టర్ పోస్టు ద్వారా తెలియజేయగలరు. గడువులోగా ఎలాంటి క్లయిములు రాని యెడల షెడ్యూలు ఆస్తిని నిష్పేచి ఆస్తిగా భావించి మాక్లయింటు సదరాస్తి కొనుగోలుచేసి తన పేరుమీద రిజిష్టరు చేయించుకొనగలడు. గడువు అనంతరము వచ్చు ఎట్టి ఆక్షేపణలు షెడ్యూలు ఆస్తిని గాని, మా క్లయింటు హక్కులను గాని బైండుచేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు డి॥, మంగళగిరి సబ్.డి॥, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ ఏరియాలో చేరిన తాడేపల్లి మున్సిపల్ తాలూకు సర్వే నెం.83/సి మరియు 89 బాపతు 12వ బ్లాక్, డోర్.నెం. 12-456/ఏ సమీపమున ప్లాట్ నెం.107రు దాఖలా చ.గ.198లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు.** **తూరు:** అ.33లు వెడల్పుగల రోడ్డు హద్దు, అ.33లు, **దక్షిణం:** ప్లాట్ నెం.,106రు స్థలంహద్దు, అ.54లు, **పడమర:** ప్లాట్ నెం.119రు స్థలం హద్దు, అ.33లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.108రు స్థలం హద్దు అ.54లు. ఈ హద్దుల మధ్య చ.గ.198 లేక చ.మీ. 164.60లు ఖాళీ నివేశన స్థలము.

కాశినేడి బాజీ గంగాధరరావు,
అరెగకూటి రామ్మోహన్ రెడ్డి, అడ్వకేట్స్,
మంగళగిరి. సెల్ : 9390798999, 9989870118

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తెనాలిరూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా గురువారం తెనాలిలోని పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్‌కుమార్ ఓ ప్రకటనలో బుధవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పట్టణంలోని చిన్నరావూరు స్టేషన్ రోడ్డు, డొంకరోడ్డు, డిపోరోడ్డు, చిన్నరావూరు, రామలింగేశ్వరపేట, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సుందరయ్యనగర్, గాంధీచౌక్, ప్రకాశం రోడ్డు, నారాయణస్వామి హాస్పటల్ రోడ్డు, రజక చెరువు రోడ్డు, వంటి ఏరియాల్లో లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు తొలగించడం, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు జరుగుతాయన్నారు. వినియోగదారులు సహకరించాలని డీఈ కోరారు.

అన్న క్యాంటీన్‌లో ఇన్‌చార్జ్ కమిషనర్ తనిఖీ

తెనాలి, మారీసుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చెంచుపేటలోని జిల్లా వైద్యశాల రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు బుధవారం ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన క్యాంటీన్ నిర్వాహకులను క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు రుచిగా, శుచిగా ఆహారాన్ని అందించాలని సూచించారు. క్యాంటీన్‌లో అల్పాహారం స్వీకరిస్తున్న పలువురిని ఆహార నాణ్యతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పురపాలక సంఘ పరిధిలోని 7వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీచేశారు. పారిశుధ్య కార్మికుల హాజరు పట్టీని పరిశీలించారు. ప్రతిరోజు కార్మికుల హాజరు 100శాతం ఉండేలా చూడాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావుకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి

తెనాలి అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కార్మికులంతా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.బాబుప్రసాద్ కోరారు. మార్కెట్ యార్డులో కార్యదర్శికి బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కెమికల్ ఫ్యాక్టరీలో యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా చనిపోయిన వారికి న్యాయం చేయాలన్నారు. పరిశ్రమల్లో తనిఖీలు లేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. లేబర్ కోడ్ రద్దు చేసి ఆరు గంటల పనివిధానం ప్రవేశ పెట్టాలని కోరారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్ వలి, శ్రీనివాసరావు, రవిబాబు, వీరాంజనేయులు, గోపాలరావు, శేషాద్రి పాల్గొన్నారు.

ప్రతి నెల సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలి

● డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి

కొల్లిపర, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా మహిళలు ప్రతి నెల సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి అన్నారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో యానిమేటర్లకు, పొదుపు సంఘాల సభ్యులకు ఆమె సమీక్ష నిర్వహించారు. పొదుపు సంఘాల సభ్యులకు బ్యాంకు రుణాలపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తే అధిక రుణాలు పొందటానికి అవకాశం ఉంటుందన్నారు. మండలంలో ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా 729 గ్రూపులకు 42కోట్ల 64లక్షల రూపాయల రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. డ్వాక్రా గ్రూపు సభ్యులు స్త్రీనిధిలో కూడా పొదుపు చేసుకోవాలన్నారు. సమావేశంలో సీసీలు విజయకుమార్, మధు, పూర్ణయ్య, ఎమ్ఎస్‌ఏ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రక్షణ సైన్యం వ్యవస్థాపక దినోత్సవం

కొల్లిపర, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కొల్లిపరలో బుధవారం 160వ రక్షణ సైన్య వ్యవస్థాపక దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు ప్రార్థనలు నిర్వహించి ఏసుక్రీస్తు గురించి పలు సందేశాలను తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. ఉన్నదానిలో లేటివారికి సాయం చేయడమే క్రీస్తు బోధనల పరమార్థం అన్నారు. అనంతరం పాస్టర్లు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు కె.జాన్‌మార్కు, కె.ప్రమీలారాణి, సంఘస్థులు, వైద్యాధికారులు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐతానగర్‌లో...

తెనాలి అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఐతానగర్‌లో రక్షణ సైన్యం చర్చి వ్యవస్థాపక దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. చర్చి స్థాపించి 160ఏళ్లు పూర్తయ్యాయని కల్నల్ థామస్ పేర్కొన్నారు. పతాకాన్ని ఆవిష్కరించి ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చి స్థాపనకు కృషిచేసిన పెద్దలను స్మరించారు. కార్యక్రమంలో సీయోనుకుమారి, క్రీస్తుదాసు, రాజకుమారి, పెద్దలు జక్రయ్య, రవికుమార్, కనకరత్నం, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), జూలై 2 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం గరువుపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు చేబ్రోలు పోలీసులు బుధవారం తెలిపారు. గత నెల 30న గరువుపాలెం వద్ద సుమారు 33 సంవత్సరాల వయసు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సదరు వ్యక్తిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందిన సంఘటనపై మంగళవారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డెల్టాలో పెరిగిన మాగాణి కౌలు ధరలు

కొల్లిపర వ్యవసాయ కార్యాలయంలో సబ్సిడీపై సిద్ధంగా ఉన్న బీపీటీ వరి విత్తనాలు

కొల్లిపర, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ఈ ఖరీఫ్ సీజన్‌కు డెల్టాలో వ్యవసాయ భూముల కౌలు ధరలు పెరిగాయి. గత సంవత్సరం ఖరీఫ్‌లో సాగు చేసిన వరిలో దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో పాటు రబీలో

● బీపీటీ సాగుకే ఎక్కువమంది మొగ్గు

సాగుచేసిన మొక్కజొన్న, జొన్న పంటల్లో కూడా అధిక దిగుబడులు వచ్చాయి. గతంలో ధాన్యం కౌలుకు మరింత డిమాండ్ ఉండేది. అటువంటిది నేడు ఆ పరిస్థితికి భిన్నంగా ఉంది. నగదు కౌలు తీసుకునేందుకు కౌలు రైతులు ఆసక్తి చూపుతున్నారు. గత ఏడాది బీపీటీ సాగుచేసిన రైతులకు అధిక దిగుబడులు రావడంతో ఈ ఖరీఫ్‌లో ఎక్కువశాతం మంది బీపీటీ సాగుకు ఆసక్తి చూపుతున్నారు. గత ఖరీఫ్‌లో ఎకరానికి కౌలు ధర రూ.25వేల నుంచి రూ.30వేల వరకు ఉండగా అటువంటిది ఈ సంవత్సరం రూ.30వేల నుంచి రూ.35వేల వరకు కౌలు రేట్లు పెరిగినట్లు రైతులు చెబుతున్నారు. ధాన్యం కౌలు కూడా ఎకరానికి 20 బస్తాలు నుంచి 25 బస్తాలు వరకు ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. రబీలో కూడా ఈ సంవత్సరం ఎక్కువ శాతం మంది రైతులు మొక్కజొన్న, జొన్న పంటలు వేశారు. అయితే మొక్కజొన్న, జొన్నలకు ఈ సంవత్సరం ధర బాగుండటంతో రైతులు లాభాలు గడించటంతో ఈ సంవత్సరం కౌలు ధరలు పెరగటానికి కారణమని రైతులు తెలిపారు. ఖరీఫ్ దిగుబడులు ప్రారంభమైన తరుణంలో ధాన్యం బస్తా 1450 రూపాయలు ఉండగా రాను, రాను 1700 రూపాయలకు చేరుకుంది. దీంతో ఈ ఏడాది రైతులంతా బీపీటీ సాగుకే మొగ్గు చూపుతున్నారు. రైతులు సాగుచేసే పంటలకు అనుగుణంగా వ్యవసాయాధికారులు కూడా బీపీటీ 5204 రకం విత్తనాలను సిద్ధంగా ఉంచారు. అడపాదడపా కురుస్తున్న వర్షాల కారణంగా మాగాణి భూములన్నీ సాగుకు అనుకూలంగా మారాయి. దీంతో కొంతమంది రైతులు రొటావేటర్‌తో భూములను చదును చేస్తున్నారు. మరి కొంతమంది రైతులు పశువుల ఎరువును చల్లి ట్రాక్టర్ల ద్వారా దుక్కులు చేయడానికి సిద్ధమవుతున్నారు. వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు మేరకు పోషక విలువలు కలిగిన ఎరువులను భూమికి అందించే ఆలోచనతో రైతులు ఉన్నారు. కొంత మంది రైతులు వెద పద్ధతి ద్వారా నాట్లు వేయటానికి సిద్ధపడుతున్నారు.

విద్యుత్ శాఖ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, జూలై, 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మామిళ్లపల్లిలో విద్యుత్ శాఖ అధికారులపై ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి బుధవారం విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు విద్యుత్ శాఖపై ఫిర్యాదులు చేశారు. విద్యుత్ సరఫరాలో సిబ్బంది అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై ప్రశ్నిస్తే దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మామిళ్లపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఉన్నప్పటికీ ప్రతిరోజూ ఏదో ఒక కారణంతో మూడు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. విద్యుత్ సరఫరాపై ఫోన్లు చేస్తే స్పందించకపోగా సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతున్నారని మహిళలు సైతం వాపోయారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గ్రామప్రజలతో కలిసి సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. విద్యుత్ కోతల పునరుద్ధరణపై లాగ్ బుక్ చూపాలని షిఫ్టు ఆపరేటర్లను ఎమ్మెల్యే ప్రశ్నిస్తే రికార్డులు సైతం అందుబాటులో లేవు. కార్యాలయంలో వైసీపీ నాయకులను కూర్చోబెట్టి దౌర్జన్యం చేస్తున్నారని ఎమ్మెల్యే సమక్షంలోనే స్థానికులు ఆరోపించారు. కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటాలను ఉంచడంపై కూడా గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్ అధికారులపై ఆగ్రహం వక్తం చేస్తూ విద్యుత్ కోతలపై నిలదీశారు. పనిచేయకపోతే స్వచ్ఛందంగా శెలవు పెట్టి వెళ్లిపోవాలని హెచ్చరించారు. ప్రజలను ఇబ్బందిపెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరికలు జారీచేశారు.

సంక్షేమ పథకాల అమలులో వివక్షతకు తావులేదు: ధూళిపాళ్ల

పొన్నూరు టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలు అమలుచేయడంలో వివక్షతకు తావులేదని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మామిళ్లపల్లిలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మామిళ్లపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు తెలుగు యువత మండల అధ్యక్షుడు మొవ్వా వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో వీధి వీధినా పర్యటించి ప్రజలను కలిసి ఎమ్మెల్యే స్వయంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ముద్రించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌గా అప్‌గ్రేడేషన్ అయిన పాఠశాలకు మాజీ మంత్రి ధూళిపాళ్ల వీరయ్యచౌదరి పేరు పెట్టాలని, అంగన్‌వాడీ, బీసీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అనుమతులిస్తూ తీర్మానం చేశారు. అనంతరం జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. పథకాల అమలు తీరును గ్రామస్థాయిలో పరిశీలించేందుకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం దోహదపడుతుందన్నారు. వైసీపీ నాయకులు ఇంటింటికీ పెన్షన్ల పంపిణీ సాధ్యం కాదని దుష్ప్రచారం చేసినప్పటికీ ప్రతి నెలా 1వ తేదీనే 98శాతం పంపిణీ చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాతా సుఖీభవ వంటి హామీలు అమలు చేయనున్నట్లు తెలిపారు. కొద్దిమంది అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఇచ్చిన అధికారం ప్రజా సమస్యల పరిష్కారానికే వినియోగిస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించడంలో ముందుంటుందన్నారు. అనంతరం కౌలురైతు రుణ అర్హత కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మామిళ్లపల్లిలో మహిళల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

కూటమి ఏడాది పాలనలో అభివృద్ధి పరుగులు

● సుపరిపాలనలో తొలి అడుగులో టీడీపీ నాయకులు

తెనాలిరూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడితే కూటమి ఏడాదిపాలనలోనే అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు తీస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా మండలంలోని సోమసుందరపాలెంలో పార్టీ శ్రేణులతో కలిసి కేసన కోటేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ మహిళలకు ఏడాది కూటమి పాలనలో చేసిన పనులను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాకా శ్రీనివాసరావు, యడ్లపాటి బాబు, వాకా అర్జున్, ఏనుముల వెంకటేశ్వరరావు, వేముల ఏడుకొండలు, ఏ.శ్రీహరి, కేసన మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

● సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి పేదల కడుపునింపారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ చెప్పారు. బుధవారం పట్టణంలోని 31వ వార్డులో ఏడాదిపాలనపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రావి సూర్యకిరణ్‌తేజ, రావి చిన్ని, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కాకుమాను రాంబాబు, చుక్కపల్లి రవి, కె.శివారెడ్డి, నాగూర్, ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

తెనాలి, మారీసుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం తేవాలంటూ భర్త, అత్తమామలు వేధిస్తున్నారని మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక నందులపేట గాంధీనగర్‌కు చెందిన షేక్ మజీద్‌బాషా చేబ్రోలుకు చెందిన షేక్ జరీనాకు 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కొంతకాలంగా భర్త, అత్తమామలు అదనపుకట్నం తీసుకురావాలని జరీనాను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నారు. వారి వేధింపులు భరించలేక బాధితురాలు బుధవారం పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పీర్లచావిడి వద్ద జెండా ఆవిష్కరణ

పొన్నూరు టౌన్, జూలై, 2 (ఆంధ్రజ్యోతి): మొహర్రం వేడుకలను పురస్కరించుకని పీర్లచావిడి వద్ద బుధవారం హజరత్ అలీ జెండాను ఆవిష్కరించారు. పీర్లచావిడి వద్ద హజరత్ మొహ్మద్ మనుమల త్యాగాలను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 4వ తేదీన మొహర్రం పండుగను పురస్కరించుకుని నిప్పులగుండంపై నడవడం, షరగతుల ఊరేగింపు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చావిడి నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ముజావర్‌ల కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

అత్తింటి ఎదుట కోడలి మౌన పోరాటం

అత్తింటి ఎదుట నిరసన తెలుపుతున్న స్వప్న

పెదకాకాని, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కుటుంబ పోషణ కోసం అత్తవారింటి ఎదుట కోడలు మౌన పోరాటానికి దిగిన సంఘటన పెదకాకాని మండలం ఉప్పలపాడులో బుధవారం జరిగింది. ఉప్పలపాడు చెందిన పెద్ది ప్రసాదరావు, సులోచన దంపతులకు ఇద్దరు సంతానం. వారి కుమారుడు పెద్ది రాజేష్ కుమార్‌కు 15సంవత్సరాల క్రితం పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం అవిశాయపాలెం గ్రామానికి చెందిన స్వప్నతో వివాహం జరిగింది. అయితే రాజేష్ కుమార్ ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వివాహ సమయంలో రాజేష్ కుమార్ పేరిట ఉప్పలపాడులో రెండు ఇళ్లు, రెండు ఎకరాల భూమి ఉన్నట్లు చెప్పారని. వాటిపై వచ్చే ఆదాయాన్ని తన పోషణ నిమిత్తం ఇవ్వాలని పెద్ది స్వప్న మౌన పోరాటానికి దిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఉప్పలపాడు చేరుకొని బాధితురాలిని పెదకాకాని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు. దీంతో బాధితురాలు పెదకాకాని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

వైద్య రంగానికి వన్నెతెచ్చిన తెనాలి వైద్యులు

● ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అనిల్‌కుమార్

తెనాలి, మారీసుపేట,జూలై 2 (ఆంధ్రజ్యోతి): కళలు కళాకారులు, రాజకీయవేత్తలే కాక డాక్టర్లు వైద్య సేవలతో తెనాలి ప్రాంతానికి వన్నెతెచ్చారని ఐఎంఏ తెనాలి శాఖ అధ్యక్షుడు డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక బోసురోడ్డులోని శ్రీమతి శ్యామల రత్తమ్మ, డాక్టర్ ఉళ్లక్కి మెమోరియల్ ఐఎంఏ హాల్‌లో మంగళవారం రాత్రి జాతీయ డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ఐఎంఏ తెనాలి శాఖ అధ్యక్షుడు డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా నిర్వహించారు. అనంతరం సీనియర్ వైద్యులు డాక్టర్ గుత్తి సుబ్రహ్మణ్యం, భీమవరపు సాంబిరెడ్డిలను సత్కరించి మెమోంటోలను అందించారు. కార్యక్రమంలో ఐఎంఏ వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ పావని ప్రియాంక, జనరల్ సెక్రటరీ డాక్టర్ జి.మధు ప్రభాకర్ బాబు, కోశాధికారి డాక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

దశావతార సన్నిధిలో ప్రత్యేక పూజలు

పెదకాకాని, జులై 2 (ఆంధ్రజ్యోతి): ఏఎన్‌యూ ఎదుట ఉన్న దశావతార వెంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆషాడమాసం సందర్భంగా నరసరావుపేటకు చెందిన మిత్ర బృందం స్వామివారికి అషాడ పట్టి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లింగమనేని పూర్ణ భాస్కరరావు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

టెక్నాలజీకి అనుగుణంగా ఫొటోగ్రాఫర్లు శిక్షణ పొందాలి

● ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్

తెనాలి అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఫొటోగ్రాఫర్లు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ పొందాలని ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడేపల్లి ప్రభాకర్ చెప్పారు. కొత్తపేటలోని ఎన్జీవో కల్యాణ మండపంలో బుధవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించారు. ఫొటో పరివార్ మేళా పేరుతో నిర్వహించిన వర్క్‌షాపులో హైదరాబాద్ సాంకేతిక నిపుణులు రమేష్ అభిమన్యు నూతన టెక్నాలజీతో ఫొటోగ్రఫీ రంగంలో వచ్చిన మార్పులను పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసి వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌ను ఈ రంగంలో ఉపయోగించుకునే విధానంపై అవగాహన కల్పించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: సీఐటీయూ

పెదకాకాని, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పెదకాకాని మెయిన్ సెంటర్‌లో బుధవారం జరిగిన నిరసన ప్రదర్శనలో ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నపనేని శివాజీ, సీఐటియు నాయకులు జి.రాజా, రమేష్, కే సత్యనారాయణ, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు బాబురావు, యు.శివయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఇస్మాయిల్, యాకోబు, అప్పారావు, సుబ్బారెడ్డి, బుల్లెబ్బాయి, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి

● మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి

కొల్లిపర, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సాగుచేసే రైతులు తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించాలని ఎన్.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అత్తోట, కుంచవరం గ్రామాల్లో వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు ఖరీఫ్ సాగుపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. వరి, మినుము పంటలు వేసే రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ చేయించుకుంటే బీమా పథకం పొందటానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల వెంట వ్యర్థాలు వేయకుండా చూడాలి

● పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం సభ్యుల వినతి

తెనాలి అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సేకరిస్తున్న వ్యర్థాలు రోడ్ల వెంబడి వేయకుండా చూడాలని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం సభ్యులు కోరారు. ఇన్‌చార్జి కమిషనర్ లక్ష్మీపతికి బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గుంటూరు, విజయవాడ, పరిమి, యడ్లపల్లి రోడ్ల వెంబడి చెత్తపోస్తున్నారని, కొబ్బరి బొండాలు వేయడంతో ఆ మార్గంలో ప్రయాణించే వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెత్త తగలబెట్టడం వలన పొగ కారణంగా ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.

మలేరియా హెల్త్ అసిస్టెంట్ మహేష్‌బాబు మృతి

తెనాలి, మారీసుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక కొత్తపేటలోని మలేరియా సబ్ యూనిట్ కార్యాలయంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గుత్తికొండ మహేష్ బాబు (45) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. మహేష్‌బాబు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఇంటివద్దే ఉన్నాడు. ఇతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మహేష్ భౌతికాయాన్ని మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, పలువురు మలేరియా, ఫైలేరియా సిబ్బంది సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు.

స్వచ్ఛ గ్రామాల సాకారానికి కృషి: డీపీవో

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీపీవో సాయికుమార్ అన్నారు. మండల పరిధిలోని సుద్దపల్లిలో బుధవారం డీపీవో సాయికుమార్ పర్యటించారు. తాగునీటి నాణ్యతను తనిఖీ చేసి పారిశుధ్య పనులను పరిశీలించారు. గృహాల నుంచి వెలువడే మురుగునీరు, వ్యర్థాల నిర్వహణపై ఆరాతీశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.గోవిందమ్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంగంజాగర్లమూడిలో అందని విద్యాకిట్లు

● స్కూల్ ప్రారంభమై నెలయినా.. ఎదురుచూపులే

తెనాలిరూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంగంజాగర్లమూడి హైస్కూల్‌లో ఆరవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించే విద్యాకిట్లు అందలేదు. విద్యా సంవత్సరం ప్రారంభమై స్కూల్స్ ప్రారంభించి నెల కావస్తున్నా విద్యార్థులు ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, యూనిఫాంకోసం ఎదురు చూపులు తప్పటం లేదు. క్లాస్ రూమ్‌లో ఉపాధ్యాయులు సైతం పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందకపోవడంతో ఏం పాలుపోలేని అయోమయ పరిస్థితి నెలకొంది. తల్లిదండ్రులు ప్రభుత్వ స్కూల్స్‌లో నాణ్యమైన విద్య అందుతుందన్న నమ్మకంతో ప్రైవేట్ స్కూల్స్‌ను కాదనుకుని ప్రభుత్వ స్కూల్స్‌కు పంపుతుంటే ఇంతరవకూ విద్యాసామగ్రి అందించకపోవడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు విద్యార్థులకు విద్యాసామగ్రిని అందించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఆక్రమణల తొలగింపును పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రాధిక, కౌన్సిలర్ వెంకటేశ్వరరావు తదితరులు

డ్రెయిన్లపై ఆక్రమణలను తొలగించండి

● మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

తెనాలి, మారీసుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డ్రెయిన్లపై ఆక్రమణలను తొలగించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక నందులపేట 4వ వార్డులో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రెయిన్లను ఆక్రమించి నిర్మించిన ర్యాంపులను గమనించి వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ వార్డు ప్రజలు డ్రెయిన్లు, మురుగు కాలువలను ఆక్రమించరాదని మురుగునీటి పారుదలకు అడ్డంకులు ఏర్పడ్డాయని వెంటనే వాటిని తొలగించాలన్నారు. పారిశుధ్య పనులకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం 5వ వార్డులో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అడుసుమల్లి వెంకటేశ్వరావు, తోట రఘురామ్, టీపీవో సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి

10లోపు నూరుశాతం పూర్తిచేయాలి

● పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు డాక్టర్ పద్మావతి

తెనాలి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పెంపకందారులు మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులను వేయించకుంటే అటువంటి వారిని గుర్తించి ఈ నెల 10లోపు మందుల పంపిణీ పూర్తిచేయాలని పెదరావూరు పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వై.పద్మావతి అధికారులను ఆదేశించారు. బుధవారం సబ్ డివిజన్‌లోని పెదరావూరు, పలు ప్రాంతాల్లో నట్టల నివారణ మందుల పంపిణీ జరుగుతున్న తీరును ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జీవాలకు మందును పంపిణీచేసిన అనంతరం పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వం పశువుల్లో ఎదుగుదల లోపం తలెత్తకుండా సామూహిక నట్టల నివారణ కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రారంభించిందన్నారు. ఎంతో వ్యయప్రయాసలతో జీవాలను పెంచే పెంపకందారులకు జీవాల ఆరోగ్య పరిరక్షణకు భరోసా కల్పించేలా ప్రభుత్వం నట్టల నివారణకు ఉచితంగా మందులు వేస్తుందన్నారు. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో మందుల పంపిణీ కార్యక్రమం సమీప పశువైద్యుల ద్వారా వేగవంతంగా జరుగుతోందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగిరెడ్డి, పలువురు వెటర్నరీ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన ప్రకాశంజిల్లా,మద్దిపాడు(మం), మల్లవరం గ్రామ కాపురస్తుడు తలతోటి చార్లెస్ గారి కుమారుడు తలతోటి జయరత్న సుధాకర్ బాబు గారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తి తమిళనాడు రాష్ట్రం, చెన్నై నివాసి అయిన శ్రీమతి పాలవల్లి చంద్రశేఖరన్ ఝున్సీలక్ష్మీ,W/o.చంద్రశేఖరన్ గారు విక్రయ ద.నెం.9853/2014గా కొనుగోలుచేసి సర్వహక్కులతో అనుభవించుచున్న ఆస్తి అని సదరు ఆస్తికి చెందిన ద.నెం.9853/2014 దాని లింకు ద.నెం.3561/1997 పోయినవని సదరు విషయమై తెనాలి 1వ టౌన్ పోలీసువారి వద్ద నుండి ది.25-02-2025న నాన్‌ట్రేసబుల్ సర్టిఫికెట్ నెం.MLD012500505579 పొంది యున్నానని తెలిపి మా క్లయింటుతో విక్రయ ఖరారు పడినారు. ఈ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు, కోర్టుజప్తులు, తనఖాలు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన తేది నండి 15 రోజుల లోగా మాకు గాని, మాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో రిజిష్టర్ పోస్టు ద్వారా తెలియజేయగలరు. గడువులోగా ఎలాంటి క్లయిములు రాని యెడల షెడ్యూలు ఆస్తిని నిష్చేచి ఆస్తిగా భావించి మాక్లయింటు సదరాస్తి కొనుగోలుచేసి తన పేరుమీద రిజిష్టరు చేయించుకొనగలడు.గడువు అనంతరము వచ్చు ఎట్టి ఆక్షేపణలు షెడ్యూలు ఆస్తిని గాని, మా క్లయింటు హక్కులను గాని బైండుచేయజాలవు.

షెడ్యూలు:గుంటూరు డి॥, మంగళగిరి సబ్.డి॥, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ ఏరియాలో చేరిన తాడేపల్లి మున్సిపల్ తాలూకు సర్వే నెం.83/సి మరియు 89 బాపతు 12వ బ్లాక్, డోర్.నెం. 12-456/ఏ సమీపమున ప్లాట్ నెం.107రు దాఖలా చ.గ.198లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు.**
తూరు:అ.33లు వెడల్పుగల రోడ్డు హద్దు, అ.33లు,
దక్షిణం: ప్లాట్ నెం.,106రు స్థలంహద్దు, అ.54లు,
పడమర: ప్లాట్ నెం.119రు స్థలం హద్దు, అ.33లు,
ఉత్తరం : ప్లాట్ నెం.108రు స్థలం హద్దు అ.54లు. ఈ హద్దుల మధ్య చ.గ.198 లేక చ.మీ. 164.60లు ఖాళీ నివేశన స్థలము.

కాశినేడి బాజీ గంగాధరరావు,
అరెగకూటి రామ్మోహన్ రెడ్డి, అడ్వకేట్స్,
మంగళగిరి. సెల్ : 9390798999, 9989870118

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ)
నిడుబ్రోలు శాఖ- 7050, పొన్నూరు (మం), గుంటూరు జిల్లా, ఫోన్ : 9100910481

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా మా నిడుబ్రోలు శాఖ బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములను ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపిన వారు బాకీ చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారు నగలు ది. **10.07.2025** గురు వారము సాయంత్రం 4 గంటలకు బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేసి వారి పేరున వున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలంలో పాల్గొనదలచిన వారు ది. **10-07-2025** ఉదయం 11 గం॥లోపు **10,000/-** డిపాజిట్‌గా చెల్లించవలెను. ఎట్టి కారణము చూపకుండానే వేలమును రద్దు చేయుటకు గాని వాయిదా వేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

క్ర సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని అడ్రస్సు	బంగారం గ్రాములలో
1	705030049170375	నిమ్మకాయల లక్ష్మీ, తండ్రి విశ్వనాథం, రైలుపేట, నిడుబ్రోలు	7.90
2	705030049169638	నిమ్మకాయల లక్ష్మీ, తండ్రి విశ్వనాథం, రైలుపేట, నిడుబ్రోలు	5.00

తేది : 02-07-2025, ప్రదేశం: నిడుబ్రోలు సం/- బ్రాంచి మేనేజర్

అందరి సహకారంతోనే బాలల రక్షణ

● ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి

కడప ఎన్టీఆర్ సర్కిల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారంతోనే బాలల రక్షణ సాధ్యమవుతుందని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం బాలల రక్షణలో భాగస్వాముల పాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకంలో తహశీల్దార్లు, ఎంపీడీవోలు, బాలల సంక్షేమ పోలీసు అధికారులు, మండల విద్యాధికారుల పాత్రపై చర్చించారు. బాలల రక్షణలో ప్రతి విభాగం సమన్వయం అవసరమని అన్నారు. పిల్లలకు సంబంధించిన కేసుల్లో వీరందరి పాత్ర ఎంతో కీలకమని వివరించారు. పిల్లలకు మానవీయ దృక్పథంతో సేవలు అందించడం, బాల్యవివాహాల నిరోధంలో తహశీల్దార్ల సహకారం కీలకమన్నారు. అదేవిధంగా సంక్షేమ పథకాల అమలులో ఎంపీడీఓల పాత్ర తప్పనిసరి అన్నారు. బాలలపై నేరాల విచారణలో బాల సంక్షేమ పోలీసు అధికారులు (సీడబ్ల్యూపీవో)ల బాధ్యతల గురించి ఆమె వివరించారు. స్కూళ్లల్లో బాలల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా ఎంఈవోలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ అధికారులు, సమాజ సంక్షేమశాఖ ప్రతినిధులు, బాలల హక్కుల పరిరక్షణలో పనిచేసే స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వ్యక్తుల వద్ద మద్యం కొనుగోలు ప్రమాదకరం

● ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్

కడప క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎక్సైజ్‌శాఖ ద్వారా లైసెన్సు పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని అలా కాకుండా లైసెన్సు లేని వ్యక్తుల వద్ద మద్యం కొనుగోలు చేయడం చాలా ప్రమాదకరమని ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపారు. ఆ మేరకు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వివాహాలు, పార్టీలు లేదా ఇతర సామూహిక వేడుకల సందర్భాల్లో తగ్గింపు ధరలకు మద్యం సరఫరా చేస్తామని చెప్పేవారి మాటలను నమ్మవద్దని సూచించారు. వారు సరఫరా చేసే నకిలీ మద్యం వల్ల ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలుగుతుందని హెచ్చరించారు. అటువంటి అనుమానిత వ్యక్తుల వివరాలను వెంటనే ఎక్సైజ్‌శాఖకు తెలపాలని కోరారు. అలాగే టోల్ ఫ్రీ నెంమర్ 14405కి కానీ వైఎస్సార్ కడప జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి సెల్ నెంబర్ 6300720018కు తెలపాలని కోరారు.

తహశీల్దారు మహేశ్వర్‌రెడ్డికి..

బిగుస్తున్న ఉచ్చు

● నిన్న వీరబల్లి మండలంలో ఫ్రీహోల్డ్ అక్రమాలపై విచారణకు నోటీసులు

● నేడు సీకేదిన్నెలో ప్రభుత్వ భూముల అక్రమ మ్యుటేషన్లపై..

● డబ్బు కోసం అవ్యాజ ప్రేమ చూపారంటూ ప్రభుత్వ ఆగ్రహం

తహసీల్దార్ మహేశ్వరరెడ్డి (ఫైల్ ఫొటో)

కలికిరి / కడప, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తహశీల్దారు మహేశ్వర్‌రెడ్డి అవినీతి భాగోతం ఒక్కోటి వెలుగులోకి వస్తున్నాయి. దీంతో ప్రభుత్వం ఆయనపై చర్యలకు ఉపక్రమిస్తోంది. అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలో 216 ఎకరాల డీకేటీ భూములను అక్రమంగా ఫ్రీ హోల్డ్ చేసి భూమార్పిడి కోసం రిజిస్ట్రేషన్‌లకు సహకరించాడనే ఆరోపణలతో అప్పటి వీరబల్లి తహశీల్దారుగా పనిచేసిన బి.మహేశ్వర్ రెడ్డికి ప్రభుత్వం నోటీసులు జారీ చేసి వారం తిరక్కుండానే.. తాజాగా 13.37 ఎకరాల ప్రభుత్వ భూములను బడాబాబుల పేరుతో మ్యుటేషన్ చేసేసినట్లు ప్రభుత్వం బుధవారం ఆయనకు నోటీసులు జారీ చేసింది. కేవలం డబ్బుకు లోబడి ఈ వ్యవహారంలో అవ్యాజ ప్రేమ కనబరిచారని ప్రభుత్వం తీవ్రంగా ఆక్షేపించింది. కడప జిల్లా సీకే దిన్నె మండల తహశీల్దారుగా 2020లో పనిచేస్తున్నప్పుడు ఈ అక్రమాలకు తెగబడినట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం మహేశ్వర్ రెడ్డి నెల్లూరు సర్వజన ఆస్పత్రిలో డిప్యూటీ కలెక్టరు హోదాలో పరిపాలనాధికారి (ఏఓ)గా పనిచేస్తున్నారు.

అప్పట్లో సీకేదిన్నె మండలం మామిళ్లపల్లె గ్రామానికి చెందిన 13.37 ఎకరాల ప్రభుత్వ భూములను ముగ్గురు పేర్లతో మ్యుటేషన్ చేసినట్లు ప్రభుత్వం ఆరోపించింది. సర్వే నెం.455-5లో 10 సెంట్లు, 455-6లో 1.13 ఎకరాలు చలమల ఎల్లా రెడ్డి (ఖాతా నం.1727) పేరుతో 2020 అక్టోబరు 22న రికార్డులను తారుమారు చేసి మ్యుటేషన్ చేశాడు. అదే తేదీన సర్వే నం. 455-5లోనే 5 ఎకరాలు, 455-6లో 1.12 ఎకరాలు కంబయ్యగారి బాస్కర్ రెడ్డి పేరుతో (ఖాతా నం.1498) మ్యుటేషన్ జరిగింది. ఇక 2021 ఫిబ్రవరి 4వ తేదీన ఇవే సర్వే నంబర్లు 455-5లో 4.89 ఎకరాలు, 455-6లో 1.13 ఎకరాలు అందూరి మాధవి (ఖాతా నం. 1313) పేరుతో మ్యుటేషన్ జరిగింది. దీని పైన మ్యుటేషన్లు చేయించుకున్న వారు పరస్పరం హైకోర్టులో కేసులు కూడా నడిపారు. అయితే ఈ భూములు గతంలోనే చిన్న మల్లారెడ్డి పేరుతో పట్టాలు జారీ చేశారనే వాదనను తెరపైకి తెచ్చారు. ఆ తరువాత కూడా వివాదాలు రావడంతో రికార్డుల్లో మహేశ్వర్ రెడ్డి తారుమారు చేసి రైతుల పేర్లను కూడా మార్చేసినట్లు ప్రభుత్వం వివరించింది. అంతకు ముందు ఈ భూములు 1978లో గువ్వల రాయప్ప, జి.గోవిందు పేర్లతో డీకేటీ పట్టాలు జారీ చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. మొత్తం వ్యవహారాన్ని అధ్యయనం చేసిన కలెక్టరు ఈ భూములపై వాస్తవ నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. దీన్ని పరిశీలించిన ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని నిర్ణయించి 10 రోజుల్లో వివరణలు సమర్పించాలని మహేశ్వర రెడ్డిని ఆదేశించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ కార్యదర్శి జి. జయలక్ష్మి బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

ఊటుకూరులో కూడా..

మహేశ్వర్ రెడ్డి పనిచేసిన చోటంతా అవినీతికి పాల్పడ్డారని.. ముఖ్యంగా వైసీపీ నేతలకు జీ హుజూర్ అంటూ పనిచేశారనే ఆరోపణలు ఉన్నాయి. సీకే దిన్నె మండలంలోనే ఊటుకూరు గ్రామంలో వైసీపీ నేతలకు దాదాపు రూ.200 కోట్ల విలువ చేసే భూములు అప్పగించేశాడనే ఫిర్యాదులున్నట్లు ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. నిబంధనలకు విరుద్ధంగా డీకేటీ భూముల్లో లేఔట్లు వేసేందుకు సహకరించాడని ఆరోపణలున్నాయి. ఊటుకూరు గ్రామంలోనే 692/1ఏ, 1బి, 692/2, 718/1, 2, 719/1, 2, 3, 720/1, 2 ఇలా పలు సర్వే నంబర్లలోని భూములు కడప పట్టణం సమీపంలో కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారికి పక్కనే ఉన్నాయి. వీటికి మంచి ధర పలకడంతో ఈ అవకాశాన్ని నేతలతో కలిసి మహేశ్వర్ రెడ్డి సొమ్ము చేసుకున్నట్లు ఫిర్యాదులున్నాయి. వీటివిలువ దాదాపు రూ.200 కోట్లుగా చెపుతున్నారు. కడప భావన టౌన్‌షిప్‌కు నిరభ్యంతర పత్రాలు జారీ చేయడంలో కూడా మహేశ్వర్ రెడ్డి కీలక భూమిక పోషించినట్లు ప్రభుత్వం వద్ద ఆధారాలున్నట్లు తెలిసింది. అక్కడ మామిళ్లపల్లె భూముల విలువ కూడా రూ.కోట్లకు చేరుకోవడంతోనే వివాదం రేగిందని సమాచారం. 2022లో ఒకసారి మహేశ్వర్ రెడ్డి సస్పెన్షన్‌కు గురైనా కేవలం రెండు నెలల్లోనే తిరిగి యథాస్థానానికి రాగలిగాడంతో అప్పటి అధికార పార్టీ నేతల చేయూత ఈయనకు ఎంత ఎక్కువగా ఉందో తెలుస్తోందని అంటున్నారు. మొత్తం మీద ఒక్క సీకే దిన్నె మండలంలోనే కనీసం రూ.400 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కావడం వెనుక మహేశ్వర రెడ్డి పాత్ర ఉందని సమాచారం.

ప్రారంభమైన బీఈడీ పరీక్షలు

కడప ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైవీయూ అనుబంధ బీఈడీ కళాశాలల్లో రెండో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం జిల్లా వ్యాప్తంగా 16 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. వైవీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కేఎస్వీ కృష్ణారావుతో కలిసి తనిఖీ చేశారు. కడప నగరం శ్రీహరి డిగ్రీకళాశాల, నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను, వసతులను పరిశీలించారు. 4,551 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వారు తెలిపారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES-KADAPA
[AUTONOMOUS]
(Approved by AICTE & Affiliated to SBTET, Vijayawada.
Accredited by NBA (B.Tech- EEE, ECE & CSE) & NAAC 'A' Grade)
Utukur (P), C.K. Dinne (V & M), Kadapa Y.S.R. Dist.,A.P.
Web : www.aitskadapa.ac.in
AP POLYCET COUNSELING CODE: AITK
Diploma (Polytechnic) Courses Offered :
- Electrical and Electronics Engineering (EEE)
- Electronics and Communication Engineering(ECE)
- Computer Engineering (CME)
Transport facility is available from Kadapa Town, Vontimitta, Rayachoti and Mydukur.
You Can avail free help desk at our campus for web options.
For Details Contact :
9603999591, 8801236667, 7386324079

గండికోటలో టూరిజంకు మహర్దశ

● ఒబెరాయ్ హోటల్‌కోసం 50 ఎకరాలు కేటాయిస్తూ జీవో

ప్రొద్దుటూరు, జూలై 2 (ఆంధ్ర జ్యోతి): కూటమి ప్రభుత్వంలో గండికోటలో టూరిజం కు మహర్దశ పట్టనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన గండికోటపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఆమేరకు అక్కడ ఒబెరాయ్ సంస్థ ఆధ్వర్యంలో స్టార్ హోటల్‌తో పాటు రిసార్ట్స్ ఏర్పాటుకు ఇటీవల జరిగిన మంత్రిమండలి సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అందులో బాగంగా ఒబెరాయ్ సంస్థ కు జమ్మలమడుగు మండలం దిగువపట్నం రెవెన్యూ గ్రామ పొలంలోని సర్వేనెంబరు 134-1లో 12.48 ఎకరాలు, 135 సర్వేనెంబరులో 37.52 ఎకరాలు మొత్తం 50 ఎకరాలు కేటాయిస్తూ బుధవారం జీవో విడుదల చేస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ భూమిని హోటల్ నిర్మాణానికి తప్ప దుర్వినియోగం చేయరాదని అలాగే మరొకరికి బదలాయించడం లీజుకు ఇవ్వడం గానీ చెల్లవని అలా జరిగితే భూకేటాయింపు రద్దు పరుస్తామని ప్రభుత్వం నిబంధనల్లో పేర్కొంది.

ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి ఓపెన్ హార్ట్ సర్జరీ

ప్రొద్దుటూరు, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగిందని ఆయన కుమారుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తెలిపారు. హార్ట్ సర్జరీ విజయవంతంగా ముగిసిందని ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని వెల్లడించారు. రెండు రోజుల్లో తాను ప్రొద్దుటూరుకు వచ్చి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటానని తెలిపారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాత్రం 10 రోజుల పాటు హైదారాబాదులోనే ఉంటారన్నారు. ఆయనను చూడటానికి హైదారాబాదుకు ఎవ్వరూ రావద్దని కోరారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఫలరాజు.. బేజారు

● గిట్టుబాటు ధరలేక మామిడి చెట్లను నరికేస్తున్న రైతులు

చక్రాయపేటలో మామిడిచెట్లను నరికేసి దుంగలను ట్రాక్టర్‌లో వేస్తున్న దృశ్యం

చక్రాయపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పండ్లలో రారాజు మామిడి.. మామిడిని సాగుచేసే రైతు మాత్రం బేజారు. వరుసగా ఐదేళ్లపాటు గిట్టుబాటు ధరలేక, ప్రతి ఏటా పెట్టుబడులు మాత్రం పెరుగుతుండటంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది కూడా టన్ను రూ.10వేలు కూడా పోకపోవడంతో ఆవేదన చెందిన కొందరు రైతులు తమ తోటల్లోని మామిడి చెట్లను నరికేస్తున్నారు. చక్రాయపేట మండలంలో దాదాపు 1500 హెక్టార్లలో మామిడిని రైతులు సాగుచేశారు. అయితే కొందరు పంటలు రాక కొట్టేసే దానికి సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని చాన్‌బాషా, పీరా అనే రైతులు ఇద్దరూ ఆరెకరాల్లో ఉన్న 400చెట్లను కొట్టేస్తున్నారు. దాదాపు 15 సంవత్సరాలుగా పెంచిన చెట్ల ద్వారా ఏటా నష్టాలే మిగులుతుండటంతో మరో దారిలేక చెట్లను నరికేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది మామిడికాయలు టన్ను రూ.5వేల నుంచి రూ.10వేలు కూడా పలకక పోవడంతో ఆశలు వదులుకున్నామని తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో మామిడిగుజ్జు పరిశ్రమలు లేవని, ఎగుమతులూ సాగడం లేదని దీంతో తాము చెట్లను నరికేస్తున్నామని అన్నారు.

ఐదేళ్లుగా ఆదాయం లేదు

ఐదు సంవత్సరాలుగా మామిడితోటలో ఖర్చులు వస్తున్నాయి తప్ప ఆదాయం ఏమాత్రం లేదు. 15 సంవత్సరాలుగా కన్నబిడ్డల్లా పెంచుకున్న చెట్లను కొట్టేస్తున్నాం. తహశీల్దార్ ఏమో చెట్లు కొట్టేసేదానికి పర్మిషన్ ఇవ్వలేదు. చెక్‌పోస్టు వద్ద డబ్బులు అడుగుతున్నారు. మా చెట్లను మేము నరుక్కున్నా మేము లంచం ఇవ్వాలంటే ఎలా..?

– చాన్‌బాషా, పీరా, రైతులు, చక్రాయపేట

పేదలకు నాణ్యమైన విద్యే లక్ష్యం

● కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

● డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహాగురుకులంలో తరగతి గదులు ప్రారంభం

బ్రహ్మంగారిమఠం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పేద, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే మహాగురుకులాల లక్ష్యమని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. బ్రహ్మంగారిమఠం మండలంలో నూతనంగా ఏర్పాటైన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహాగురుకులం (బాలుర) విద్యాలయంలోని అకడమిక్ భవనాల్లో తరగతులు, వసతిగృహ భవనాలను ఎస్పీ అశోక్‌కుమార్, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌తో కలిసి బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యాధునిక మౌలిక సదుపాయాలతో సువిశాల ప్రాంగణంలో రూపుదిద్దుకున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహాగురుకులాన్ని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. దాదాపు వెయ్యిమంది విద్యార్థులకు ఇక్కడ వసతులున్నాయని, ఈ విద్యాసంవత్సరానికి 660మంది విద్యార్థులతో అడ్మిషన్లు ప్రారంభించామన్నారు. మహాగురుకులంలో చేరేందుకు అర్హులైన పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2016వ సంవత్సరంలో ఈ గురుకులం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, టెండర్లు పూర్తిచేసి రూ.21 కోట్ల వ్యయంతో తోట్లపల్లెలో పనులు చేపట్టామన్నారు. అప్పట్లోనే పనులు దాదాపు పూర్తి చేశామని కానీ మిగిలి ఉన్న పెండింగు పనులు గత ప్రభుత్వంలో పూర్తి చేయలేదన్నారు. ప్రస్తుతం కలెక్టరు ప్రత్యేక చొరవతో రెండు వారాల్లోనే ఫర్నీచర్, కిచెన్ సామగ్రి, కంప్యూటర్స్ తదితర వస్తువులు సమకూర్చారన్నారు. తాజాగా రూ1.23 కోట్ల వ్యయంతో రోడ్లు, ప్లేగ్రౌండు సుందరీకరణ పనులు పూర్తి చేశామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో అన్నింటికీ మూలం ఒక విద్య మాత్రమే అన్నారు. ఒక పాఠశాల ఎంతోమంది ప్రయోజకులను తీర్చిదిద్దుతుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అనంతర ం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో షంషుద్దీన్, ఆర్డీవో చంద్రమోహన్, ఎస్ఎస్ఏ పీఏ నిత్యానందరాజు, సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతి, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, తహశీల్దారు రాజనరసింహ నరేంద్ర, ఎంపీడీవో వీరకిశోర్, మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కాణాల మల్లికార్జునరెడ్డి, ఎత్తపు ఈశ్వర్‌రెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, సాంబశివారెడ్డి, పూజా శివాయాదవ్, ఏపీ రవీంద్ర, సర్పంచ్ నారాయణ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహాగురుకుల పాఠశాల తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చిత్రంలో ఎస్పీ అశోక్‌కుమార్, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ

400 మంది సర్వేయర్ల బదిలీ

కడప కలెక్టరేట్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని గ్రామ, వార్డు సర్వేయర్లు 400 మందికి బదిలీ జరిగింది. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లోని సర్వే శాఖ ఏడీ కార్యాలయంలో జిల్లా సర్వేశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ సర్వేయర్లకు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించి బదిలీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కడప డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రావు, మరికొందరు సర్వే అధికారులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీ మెస్‌లను స్వచ్ఛంద సంస్థకు అప్పగించాలి

7

సాగుకు 'డ్రోన్' సాయం

● 80 శాతం రాయితీపై అందిస్తున్న ప్రభుత్వం

● రైతన్నకు ఖర్చు, సమయం ఆదా

● రైతు సంఘాలకు అధికారుల అవగాహన

7

సుపరిపాలనతో ప్రజల వద్దకు

ఏడాదిలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ.. ● ఇంటింటికీ తిరిగిన టీడీపీ ప్రజాప్రతినిధులు, నేతలు

(కడప-ఆంధ్రజ్యోతి): చంద్రబాబు సారథ్యంలో ఏడాది పాలనలో ప్రజలకు చేసిన మేలు గురించి వివరించడానికి చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా టీడీపీ బుధ వారం ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి తాము చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. సంవత్సరకాలంలో ఆయా ప్రాంతాల్లో అమలైన సంక్షేమ పథకాలు, ఆ ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధుల పింఛను రూ.4వేలు ఇస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు.

కమలాపురం మండలం గంగవరం గ్రామంలో పాల్గొన్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి,

కడప 10వ డివిజన్‌లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కరపత్రాలు అందించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్.మాధవి

బద్వేలు మండలం రఘునాథపురం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేశ్‌కుమార్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి తదితరులు

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడంతో పాటు పేద మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ఉచిత ఇసుకను అమలు చేస్తున్నారన్నారు. జగన్ హయాంలో ట్రాక్టరు ఇసుక కొనాలంటేనే నానాకష్టాలు పడాల్సి వచ్చేది. ఇప్పుడు కావాల్సినంత ఇసుక ఉచితంగా దొరుకుతుందన్నారు. కూలీనాలీ చేసుకునేవారు వివిధ పనులపై పట్టణాలకు వచ్చేవారికి రూ.5తోనే ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు, తల్లికి వందనం ద్వారా చెప్పినట్లే ఎంత మంది పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ.15వేలు అందించామన్నారు. జగన్ హయాంలో తారు రోడ్లన్నీ గోతులు పడి తిరిగేందుకు ఇబ్బందిగా ఉంటే పల్లెల్లో మురుగు కాల్వతో జనం తీవ్ర అవస్థలు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పల్లెలన్నీ సీసీరోడ్లు, డ్రైనేజీతో పూర్వవైభవం సంతరించుకున్నాయని.. తొలి ఏడాదిలోనే సుపరిపాలన అందిస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కడపలోని 10వ డివిజనులో ఎమ్మెల్యే ఆర్.మాధవి పర్యటించారు. కమలాపురంలోని గంగవరంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, మైదుకూరులోని 18వ వార్డులో పుట్టా సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు. పులివెందులలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, జమ్మలమడుగు మండలం గూడెంచెరువులో ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి, బద్వేలు మున్సిపాలిటీ 30వ డివిజనులో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీశ్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే ప్రొద్దుటూరులో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, కడప 12వ డివిజనులో నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివకొండారెడ్డి, 21వ డివిజనులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.గోవర్ధనరెడ్డి, పోరుమామిళ్లలో సర్పంచ్ యనమల సుధాకర్ పాల్గొని ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు.

మూసివేసిన ఆల్విన్ కర్మాగారం స్థానంలో ఏదో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని నందలూరు మండలవాసులు కోరుకుంటున్నారు. జిల్లాలో చెన్నై, ముంబై ప్రధాన రైలు రోడ్డు మార్గానికి అనుసంధానంగా ఎక్కడా భారీ పరిశ్రమ చేసేంత విస్తీర్ణంలో భూమిలేదు. నందలూరు మండల కేంద్రంలోని ఆల్విన్ రిఫ్రిజిరేటర్ల కర్మాగారం స్థలం మాత్రం దీనికి మినహాయింపు. ఇక్కడి 305 ఎకరాల భూమి సైతం తనను ఎవరు సద్వినియోగం చేస్తారా అని ఎంతోకాలంగా ఎదురు చూస్తోంది



'ఆల్విన్'కు ప్రత్యామ్నాయం కలేనా..?

● నిరుపయోగంగా 305 ఎకరాల భూమి ● పరిశ్రమ ఏర్పాటు చేస్తే సద్వినియోగం ● ప్రభుత్వం చొరవ చూపాలంటున్న స్థానికులు

నందలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ప్రాంత ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో 1984లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు ఆల్విన్ కర్మాగారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 1989-90 నాటికి 800 మంది సిబ్బందితో కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైంది. పలు కారణాల వల్ల 1999లో ఈ కర్మాగారం ఓల్టాస్ అనే ప్రైవేటు సంస్థ పరమైంది. 2021లో దీనిని ఎలక్ట్రోలక్స్ సంస్థ కొనుగోలు చేసింది. అప్పటి నుంచి ఇప్పటిదాకా ఆ సంస్థ కర్మాగారం పునరుద్ధరణకు యత్నించిన దాఖలాలు లేవు. కొందరు పారిశ్రామికవేత్తలు ఈ కర్మాగారాన్ని కొనేందుకు ముందుకు వచ్చినా ప్రస్తుత యజమాని అధిక ధర చెప్పడంతో వెనుదిరిగి వెళ్లారని సమాచారం. మరోవైపు జిల్లా రాజకీయ నేతల అండతో కొందరు ఈ భూమితో స్థిరాస్థి వ్యాపారం చేసేందుకు యత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. మూతపడిన కర్మాగారం భవనాలు ప్రస్తుతం అసాంఘిక శక్తులకు నిలయంగా మారాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆల్విన్ రిఫ్రిజిరేటర్ల కర్మాగారం కడప - చెన్నై ప్రధాన రైలు, రోడ్డు మార్గంలో ఉంది. ఈ స్థలం చెన్నైకు 250 కిలోమీటర్లు, రేణిగుంట విమానాశ్రయానికి 100 కిలోమీటర్లు, కడప విమానాశ్రయానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. నందలూరులోనే రైల్వేస్టేషన్ ఉంది. ఇలా అన్నిరకాలుగా ఈ స్థలం ఏ భారీ పరిశ్రమకైనా ఎంతో అనుకూలంగా ఉంది. మాజీ ఎంపీ సాయిప్రతాప్ కేంద్ర ఉక్కు, గనుల సహాయమంత్రిగా ఉన్నప్పుడు నందలూరు రైల్వే కేంద్రంలోని పాత రైల్వే లోకోషెడ్ స్థలాన్ని ఈ ఆల్విన్ కర్మాగార స్థలాన్ని కలిపి బీహెచ్‌సీఎల్ ఆధ్వర్యంలో కర్మాగారం ఏర్పాటు చేసేందుకు యోచించారు. కేంద్ర అధికారుల బృందం వచ్చి స్థల పరిశీలన కూడా చేసి వెళ్లింది. రైల్వే, జాతీయ రహదారులకు చాలా దగ్గరగా ఉన్న సుమారు 300 ఎకరాలకు పైగా భూమి భారీ కర్మాగారాలకు ఎంతో అనుకూలమైన స్థలమని ఆ బృందం వ్యాఖ్యానించింది. ఆ తర్వాత సాయిప్రతాప్ మంత్రి పదవి కోల్పోగా ఆ ప్రతిపాదనకు అక్కడే ఫుల్‌స్టాప్ పడింది. ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నందలూరులో ఆల్విన్ కర్మాగారం ఏర్పాటు చేసి వందలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే, ఆ తర్వాత వచ్చిన పాలకులు ఈ కర్మాగారాన్ని మూసివేయించి ప్రైవేటు పరం చేశారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం , కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఇక్కడ భారీ పరిశ్రమను ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ తక్షణం ఈ స్థలంపై దృష్టి సారించి కొత్తగా ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమ లేదా విద్య, వైద్య వైజ్ఞానిక పరిశోధన శిక్షణ సంస్థను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో అన్నిరకాల మౌలిక వసతులు పుష్కలంగా ఉన్న ఈ స్థలంలో ఏదైనా ప్రత్యామ్నాయ భారీ పరిశ్రమ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థనైనా ఏర్పాటు చేసి స్థానికులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించాలని స్థానికులు ఆశిస్తున్నారు.

ముళ్ల పొదల్లో నిరుపయోగంగా సిబ్బంది క్వార్టర్స్

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

మూతపడిన ఆల్విన్ కర్మాగారాన్ని పునరుద్ధరించాలి. ఆ స్థానంలో ప్రత్యామ్నాయ పరిశ్రమను ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.

- డాక్టర్ అరిగె రాంప్రసాద్, బీజేపీ రాజంపేట అసెంబ్లీ కోకన్వీనర్

మా భూములు మాకు ఇప్పించండి

స్థానికంగా ఉపాధి కలుగుతుందన్న ఆశతో భూమిని ఇచ్చాం. ఆ భూమికి సంబంధించి నష్టపరిహారం కూడా ఇవ్వలేదు. ఉద్యోగాలు కల్పించలేదు. కర్మాగారం మూత పడినందున మా భూముల్ని తిరిగి ఇస్తే మేం వ్యవసాయం చేసుకుంటాం.

- వేపగుంట స్వామాజ్, స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షుడు నాగిరెడ్డిపల్లె

మహిళ ఆత్మహత్య

లత మృతదేహం

రామాపురం, జూలై2(ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపులు తాళలేక ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీ మన్నేరువాండ్లపల్లెకు చెందిన మన్నేరు లత (38) వితంతువు. తనను ప్రేమించాలని, లేకపోతే చనిపోతానంటూ అదే గ్రామానికి చెందిన ఏనుగుల శివ అనే వ్యక్తి కొంత కాలంగా ఆమెను వేధించేవాడు. ఆ విషయం కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక మంగళవారం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వేలూరు సీయంసీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకుని..

మదనపల్లె అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు పట్టణంలోని అమ్మినేని వీధికి చెందిన రాజేంద్రప్రసాద్ (50)రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. ఇటీవల వ్యాపారం మందగించడంతో అప్పులు అధికమయ్యాయి. దీంతో మనోవేదనకు గురైన ఆయన బుధవారం ఇంట్లో తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు సమాచారం అందించడంతో వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్నిమదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఇతనికి భార్య, లత, కుమార్తె ఉంది. వన్‌టౌన్ సీఐ ఎరిసావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

అక్రమంగా కేసు నమోదు చేశారని కౌన్సిలర్ ఆందోళన

పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న కౌన్సిలర్ ప్రసాద్‌బాబు , అనుచరులు

మదనపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వాహన పార్కింగ్‌ప్రదేశం నుంచి బయటకు వచ్చే క్రమంలో ఇద్దరి మధ్య జరిగిన చిన్నపాటి వివాదం ఘర్షణకు దారి తీసింది. చివరకు అది కేసులు, ఆందోళన దశకు చేరుకుని చివరికి కౌంటర్ కేసు నమోదుతో ముగిసింది. మదనపల్లె పట్టణం ఆరో వార్డు కౌన్సిలర్ ప్రసాద్‌బాబు బుధవారం స్థానిక గొల్లపల్లెలోని పార్కింగ్ ప్లేస్ నుంచి కారులో బయటకు వస్తుండగా, ఎదురుగా వచ్చిన సుధాకర్‌నాయుడు మధ్య దారి వదిలే విషయంలో వివాదం ఏర్పడింది. చివరకు అది ఘర్షణకు దారి తీసింది. దీంతో తనపై దాడి చేశారంటూ సుధాకర్‌నాయుడు ఫిర్యాదు చేయడంతో కౌన్సిలర్ ప్రసాద్ బాబుపై స్థానిక టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ప్రసాద్‌బాబు.. బుధవారం తనకు జరిగిన అన్యాయంపై పోలీసులను నిలదీశారు. తనపై దాడి జరిగితే..తనపైనే కేసు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇదంతా రాజకీయంగా వెనుకుండి నడిపిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని గొల్లపల్లె వాసులతో కలసి టూటౌన్ స్టేషన్ ముందు బైఠాయించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు.. మీరూ ఫిర్యాదు చేయండి.. వారిపై కూడా కేసు నమోదు చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ క్రమంలో ఇరువర్గాలపై కేసు నమోదు చేయడంతో వివాదం సద్దు మణిగింది.

దళారులను నమ్మి విత్తనాలు కొనవద్దు

● జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

వరినాట్లపై సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

ఒంటిమిట్ట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైతులు దళారులను నమ్మి విత్తనాలు కొనుగోలు చేయరాదని జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ సూచించారు. బుధవారం మండలంలోని చెర్లోపల్లె, నడింపల్లెల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు అధీకృత డీలరు దగ్గ ర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలన్నారు. వరినాట్లువేసే ప్రతి రైతు నారు కొనలు తుంచి నాటాలన్నారు. దీనికారణంగా కాండం తొలుచు పురుగు ఉధృతిని నివారించవచ్చునన్నారు. జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులను సాగుచేసి గుత్తిలో కలియదున్నడం వల్ల మొక్కకు పోషకాలు ఎక్కువగా అందుతాయన్నారు. గుత్తిలో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వేయాలన్నారు. వరినాటే పొలాల గట్లపై కూరగాయలు పండిస్తే అదనపు ఆదాయం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రభాకర్‌రెడ్డి, వీఏఏ చంద్రమోహన్, వీహెచ్ఏ ప్రియదర్శిని, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులకే అధికారుల అండ!

● కలెక్టర్‌కు పూజారివాండ్లపల్లె వాసుల ఫిర్యాదు

రాయచోటి (కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామ సమీపంలోని పెద్ద చెరువును ఆక్రమించడంతో పాటు, అందులో బోరు వేసి పంటలు సాగు చేస్తున్న రెవెన్యూ అధికారులు ఆక్రణదారులకే కొమ్ముకాస్తున్నారని పూజారి పెద్దసుబ్బరాయుడు, రామాంజులు, చిన్నసుబ్బరాయుడు, నివాసులు బుధవారం కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. .. టి.సుండుపల్లె మండలంలోని చిన్నగొల్లపల్లె గ్రామం పూజారివాండపల్లెకు సమీపంలోని పెద్దచెరువులోని ఎకరాకు పైగా భూమిని గ్రామానికి చెందిన ముద్దం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు ఆక్రమించి, బోరు వేసి సాగు చేసుకుంటున్నారు. గ్రామానికి పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలాన్ని సైతం ఆక్రమించి మామిడి, టెంకాయ మొక్కలు నాటడంతోపాటు, పైరు సాగు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలోని రస్తాను సైతం ఆక్రమించి అడ్డంగా గోడలు కట్టి దారి లేకుండా చేశారన్నారు. ఆక్రమణలను తొలగించాల్సిన అధికారులు ,ఆక్రమణదారులకు అండగా నిలుస్తూ పట్టా స్థలంలో దారి ఇవ్వాలంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.

నాణ్యమైన బోధన అందించాలి

ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఐటీడీఏ అధికారి మల్లికార్జునరెడ్డి

తంబళ్లపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెరుగుగా విద్యా బోధన చేయాలని ఐటీడీఏ నెల్లూరు ప్రాజెక్టు అధికారి మల్లికార్జునరెడ్డి సూచించారు. బుధవారం ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తేజస్వినితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌలికవసతులు, తాగునీరు, వంటగది, మరుగు దొడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. తాగునీటి ట్యాంకులను నెలకు రెండు సార్లు శుభ్రం చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల తో ముఖాముఖి నిర్వహించి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలిం చారు. భోజనం నాణ్యతను అడిగి తెలుసుకుని, మెనూ మేరకు రుచికరమైన భోజనాన్ని అందించాలని వంట నిర్వాహకులకు సూచిం చారు. గతేడాది కంటే ఈ ఏడాది పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు త్వరలో రెగ్యులర్ ప్రిన్సిపాల్, పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు. పాఠశాల నూతన భవనం మంజూరుకు ప్రతి పాదనలు పంపామని తెలిపారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రంగనాయకులు ఉన్నారు.

అసభ్య పోస్టింగులపై పోలీసులకు ఫిర్యాదు

ఎస్‌ఐకి ఫిర్యాదు చేస్తున్న జనసేన నేతలు

తంబళ్లపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, సోషల్ మీడియాలో అసభ్యకరమైన మాటలు, మార్ఫింగ్ ఫొటోలతో పోస్టులు పెడుతున్న కన్నెమడుగు సురేష్‌పై కేసు నమోదు చేయాలని జనసేన నేతలు బుధవారం తంబళ్లపల్లె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి బేరి శీన ఆధ్వర్యంలో ఎద్దుల నర సింహులు, పవన్‌రెడ్డి, మనోహర్, సోము శేఖర్ రెడ్డి ఎస్‌ఐ ఉమా మహేశ్వర్‌రెడ్డిని కలసి అభ్యంతకర పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పీఎం సూర్యఘర్ యోజనను సద్వినియోగం చేసుకోండి

● విద్యుత్‌శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ జానకీరామ్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీజీఎం జానకీరామ్

రాయచోటిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ జానకీరామ్ సూచించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని సాయిశుభ కల్యాణ మండపంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటి డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు, ఉద్యోగులు, కార్మికులతో ముఖాముఖి నిర్వహించి సెక్షన్‌ల వారీగా సమీక్ష నిర్వహించారు. వినియోగదారులు అడిగిన పలు సమస్యలకు సవివరంగా సమాధానాలిచ్చారు. ఈ పథకానికి సంబంధించిన కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒకసారి పెట్టుబడి పెట్టి సోలార్ ప్యానల్ అమర్చుకోవడం ద్వారా 25 ఏళ్ల పాటు సున్నా కరెంటు బిల్లుతో సంతోషంగా జీవించవచ్చునన్నారు. ఈ పథకం కేవలం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పథకానికి బ్యాంకు వారు ఏడు శాతం వడ్డీతో 90 శాతం రుణం ఇస్తారని, సోలార్ ప్లాంట్ అమర్చే వారికి వన్ కిలో వాట్‌కు రూ.30 వేలు, 2 కిలో వాట్స్‌కు రూ.60 వేలు, 3 కిలో వాట్స్‌కు రూ.78 వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. సోలార్ ప్లాంట్ అమర్చుకునే బీసీ వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.20 వేలు ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెట్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ రాయచోటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యుగంధర్, ఈశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చాంద్‌బాషా, విజయ్‌కుమార్‌రెడ్డి, నాగమునిస్వామి, అధికారులు, సిబ్బంది, వినియోగారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

మాయమాటలతో మభ్యపెట్టేందుకు జగన్ యత్నాలు

● నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిశోర్, టీడీపీ పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి

వాల్మీకిపురం, జూలై2: గడిచిన ఎన్నికల్లో ఘోర ఓటమిని చవిచూసిన వైఎస్ జగన్ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర టీడీపీ పరిశీలకులు, పీలేరు నియోజకవర్గ అబ్జర్వర్ సుధాకర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా అధిగమించి, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో జగన్ నిరుపేద కుటుంబాలను మోసం చేశాడని, ప్రస్తుత ప్రభుత్వం తల్లికి వందనం పథకంతో ప్రతి విద్యార్థికీ న్యాయం చేసి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. కూటమి పాలనపై బురద చల్లేందుకు వైసీపీ నేతలు కుయుక్తులు పన్నుతున్నారని, ఇందులో భాగంగా ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని ఆరోపించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ నిరుపేదలందరికీ లబ్ధి చేకూర్చిందని, ఆగస్టు 15 నాటికి మరో రెండు పథకాల అమలుతో ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు.

9న అంగన్‌వాడీల సార్వత్రిక సమ్మె

● ఐసీడీఎస్ సూపరింటెండెంట్‌కు నోటీసు

ఐసీడీఎస్ సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసును అందజేస్తున్న అసోసియేషన్ లీడర్లు

రాయచోటిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కారంకోసం ఈ నెల 9న కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని అంగన్వాడీలందరూ పాల్గొంటారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరి తెలిపారు. బుధవారం వారు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం సూపరింటెండెంట్ లక్ష్మీదేవికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ ఎలాంటి ఉద్యోగ భద్రత, ఈఎస్‌ఐ, పెన్షన్, గ్రాట్యుటీ ఇన్సూరెన్స్, సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్న అంగన్‌వాడీలను యాప్‌ల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేధిస్తున్నా యన్నారు. మినీ అంగన్వాడీలకు మెయిన్ హోదా కల్పించిన కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు రేణుక, శశికళ, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు సందర్భంగా ఘర్షణ

● పోలీసు, రెవెన్యూ అధికారుల సమక్షంలో బాహాబాహీ

● ఇద్దరికి గాయాలు ● పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అశోక్, రామాంజులు

సుండుపల్లె, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆక్రమణలు తొలగించేందుకు వెళి న తహసీల్దారు ముందే గ్రామం లోని ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో ఇద్దరికి గాయాలు కాగా, పోలీసులు కేసు నమోదు చేశారు మండలంలోని. బుర్రలదిన్నెపల్లెకు దక్షిణ భాగాన సర్వే నెంబర్ 395లోని రహదారితోపాటు ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన ఇంటిని తొలగించి పొలాలకు వెళ్లేందుకు దారి కల్పించాలని భూమారపు రామాంజనేయులు, అశోక్ హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు, ఆ కేసు ఈ నెల 3వ తేదీన విచారణకు వస్తోంది . ఈ నేపథ్యంలో తహసీల్దార్ మహబూబ్ చాంద్, సుండుపల్లె ఎస్‌ఐ శ్రీనివాసులుతో కలసి బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆక్రమణలు తొలగించేందుకు గ్రామానికి వెళ్లారు. దీంతో మంగిరి సురేష్, భూమారపు శంకర, భూమారపు జయరాం, మద్దికారి వెంకటరమణ తదితరులు కట్టెలు, రాళ్లతో ఫిర్యాదుదారులపై దాడి చేసి చంపేస్తామని బెదిరించారు. దీంతో అశోక్, రామాంజులు తీవ్రంగా గాయపడ్డారు.ఈ నేపథ్యంలో తమపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భూమారపు అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ ఘటనపై తహసీల్దార్ మహబూబ్‌చాంద్‌ను వివరణ కోరగా పై అధికారుల ఆదేశాల మేరకు ఆక్రమణలు తొలగించేందుకు వెళ్లామని, ఆ సమయంలో దాడి చేసుకున్నట్లు తెలిపారు.

పలువురిపై కేసు నమోదు

ఈ ఘటనలో దాడికి పాల్పడిన మంగిరి సురేష్, భూమారపు శంకర, భూమారపు జయరాం, మద్దికారి వెంకటరమణతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం సభ్యులు

సిద్దవటం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి నగలు, నగదు అపహరించుకు వెళ్లారు. పోలీసుల కథనం మేరకు మండలంలోని మాధవరం-1 గ్రామం పదో వీధిలో నివాసం ఉన్న మోదుగుల నరసింహులు ఉపాధి నిమిత్తం కువైత్‌కు వెళ్లగా, భార్య లక్ష్మీ ప్రసన్న, తండ్రి నరసింహులు ఇంట్లో ఉంటున్నారు. ఆదివారం ఉదయం అతని తండ్రి మృతి చెందడంతో లక్ష్మీ ప్రసన్న ఇంటికి తాళం వేసి మృతదేహాన్ని సొంత గ్రామమైన పొత్తపికి దహన సంస్కారాల నిమిత్తం తీసుకువెళ్లింది. విషయం తెలుసుకున్న మోదుగుల నరసింహులు కూడా సోమవారం పొత్తపికి తిరిగి వచ్చాడు. కాగా, మంగళవారం రాత్రి మాధవరంలోని వారి ఇంట్లో దొంగలు పడి 8 తులాల బంగారం, రూ.30 వేలు నగదు, ఒక మొబైల్ ఫోను అపహరించుకు వెళ్లాడు. బుధవారం తిరిగి వచ్చిన కుటుంబసభ్యులు చోరీ విషయం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ మహమ్మద్ రఫీ, ఏఎస్‌ఐ సుబ్బరామచంద్ర సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం సాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

కలికిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కలికిరి టోల్ గేట్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు వినేష్ (28) మృతి చెందాడు. కర్ణాటకకు చెందిన తుఫాన్ వాహనం ఢీ కొట్టడంతో జరిగిన ప్రమాదం తెలిసిందే. ఈ ప్రమాదంలో గాయ పడిన వినేష్ తిరుపతి రూయా వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. కలికిరి సర్పంచు ఎల్లయ్య కుమారుడైన వినేష్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. బుధవారం రాత్రి ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యోగేష్ రెడ్డి ఎల్లయ్యను పరామర్శించారు. వినేష్ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ములకలచెరువు వాసి దుర్మరణం

రమణ(ఫైల్)

ములకలచెరువు, జులై 2(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర - తెలంగాణ సరిహద్దులో బొలెరో వాహనాన్ని మహారాష్ట్రకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ములకలచెరువు వాసి దుర్మరణం పాలయ్యాడు. స్థానికుల కథనం మేరకు... ములకలచెరువులోని వినాయకనగర్‌కు చెందిన పప్పు రమణ(45) తంబళ్లపల్లె రోడ్డులో ఎరువుల ఫ్యాక్టరీ నిర్వహిసున్నాడు. మమారాష్ట్ర - తెలంగాణ సరిహద్దులో నర్సరీలు ఏర్పాటు చేసి టమోటా, మిరప, వంకాయ మొక్కలు విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం బొలెరో వాహనంలో మహారాష్ట్ర రాష్ట్రం గుడిహత్నూర్‌కు వెళ్లాడు. అక్కడ పనులు ముగించుకుని స్వ గ్రామానికి వస్తుండగా మహారాష్ట్ర -తెలంగాణ సరిహద్దులోని అంబాటి ఘాట్‌లో బొలెరో వాహనాన్ని మహారాష్ట్రకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో పప్పు రమణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని బుధవారం ములకలచెరువుకు తరలించి అంత్య క్రియలు నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పించి సానుభూతిని తెలియజేశారు.

శభాష్.. నరసింహుడు!

● రైలు కింద పడేందుకు సిద్ధమైన యువకుడిని కాపాడిన ఎస్‌ఐ

● ప్రశంసించిన స్థానికులు

ములకలచెరువు, జులై 2(ఆంధ్రజ్యోతి): ఒక నిండు ప్రాణం కాపాడిన ములకలచెరువు ఎస్‌ఐ నరసింహుడును స్థానికులు ప్రశంసిస్తున్నారు. స్థానికుల కథనం మేరకు.. స్థానిక ఉమాశంకర్ కాలనీకి చెందిన సాయికుమార్ గుజరీ వ్యాపారం చేస్తుంటాడు. ఇతనికి భార్య రోజా, 15 రోజుల కుమార్తె ఉంది. గురువారం సాయంత్రం భార్యతో గొడవపడ్డాడు. రైలు కిందపడి చనిపోతానని చెప్పి వెళ్ళాడు. సమీపంలోని రైల్వేట్రాక్ వద్దకు వెళ్లి పట్టాలపై పడుకున్నాడు. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్‌ఐ నరసింహుడు అక్కడికి చేరుకుని పట్టాల మీద పడుకుని ఉన్న యువకుడిని పైకి లేపి పక్కకు పిలుచుకెళ్ళారు. ఇదే సమయంలో ముంబై నుంచి నాగర్‌కోయిల్‌కు వెళ్తున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు అటుగా వెళ్ళింది. సరైన సమయానికి యువకుడిని కాపాడిన ఎస్‌ఐ నరసింహుడును స్థానికులు అభినందించారు. సాయి కుమార్‌తో పాటు భార్య రోజా, కుటుంబీకులను ఎస్‌ఐ నరసింహుడు స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

యువకుడి కుటుంబానికి కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ నరసింహుడు

సాగుకు 'డ్రోన్' సాయం

- 80 శాతం రాయితీపై అందిస్తున్న ప్రభుత్వం
- రైతన్నకు ఖర్చు, సమయం ఆదా
- రైతు సంఘాలకు అధికారుల అవగాహన

డ్రోన్ పనితీరును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ప్రొద్దుటూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాడి మేడికి కాలం చెల్లింది. నాగలి పట్టి పొలం దున్నే రైతన్నలు అరుదుగా కనిపిస్తున్నారు. కాలానికి అను గుణంగా అధునిక, సాంకేతిక పరిజ్ఞానం తో పంటలు సాగు చేసేందుకు రైతులు ఉత్సుకత కనబరుస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోంది. ఆధునిక పరికరాలను సబ్సిడీపై అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో డ్రోన్ వినియోగం పెరిగిపోతోంది. అటు వేడుకల్లో, ఇటు నిఘా వ్యవస్థలోనూ వీటిని ముమ్మరంగా వినియోగిస్తున్నారు. అదే విధంగా ఇప్పుడు డ్రోన్ల సాయంతో వ్యవసాయ పనులకు రైతన్నలు సంసిద్ధమవుతున్నారు. రైతులు బృందాలుగా ఏర్పడితే ప్రభుత్వం 80 శాతం రాయితీపై డ్రోన్లను అందిస్తోంది.

జిల్లాలో రైతు సంఘాలకు 42 యూనిట్లు అందజేయాలని వ్యవసాయ అధికారుల లక్ష్యం. జిల్లాలోని 36 మండలాల నుంచి రైతు బృందాలు దరఖాస్తులు చేసుకున్నాయి. వ్యవసాయానికి వినియోగించే డ్రోన్ విలువ రూ.9.80 లక్షలు. రైతు సంఘం తరుపు చెల్లించాల్సిన నగదు రూ.1.96 లక్షలు. ప్రభుత్వం అందించే రాయితీ రూ.7.84 లక్షలు. ముందుగా రైతు సంఘాలు చెల్లించాల్సింది రూ.5 లక్షలు. ఇప్పటి వరకు జిల్లాలో (మంగళవారం నాటికి)రైతు సంఘాలకు 15 డ్రోన్లను అందించగా మరో మూడు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. డ్రోన్ వినియోగంపై ఇప్పటికే ఆయా రైతు సంఘాలకు శిక్షణ అందించారు.


రైతుమిత్ర సంఘానికి సబ్సిడీపై అందించిన డ్రోన్ కిట్

రైతు సంఘం ఖాతాకు రాయితీ జమ

వ్యవసాయ పనులకు ఉపకరించే డ్రోన్లను ప్రభుత్వం సంఘాలకు అందజేస్తుంది. అయిదు మంది రైతులు ముందుగా బృందంగా ఏర్పడాలి. ఆ బృందం తరుపు రూ.5 లక్షలను బ్యాంకులో డిపాజిట్ చేయాలి. దానికి అనుగుణంగా బ్యాంకు, మిగిలిన సొమ్మును రుణంగా అందిస్తుంది. ఆ మొత్తంతో డ్రోన్‌ను కొనుగోలు చేసిన తర్వాత దానిని రైతు సంఘాలకు అందిస్తారు. తర్వాత ప్రభుత్వం అందించే రాయితీ సొమ్ము రైతు సంఘం ఖాతాకు జమ చేస్తారు.

డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారిని పరిశీలిస్తున్న దృశ్యం

30 శాతం ఎరువుల్లో ఆదా

సాగులో కూలీల కొరత రైతులను ఇబ్బంది పెడుతోంది. పంటకు సరైన సమయంలో మందుల పిచికారి చేయాలన్నా, నీటిలో కలిసే ఎరువులు, నానో ఎరువులు వేసేందుకు డ్రోన్‌ను ఉపయోగించవచ్చు. దీని వలన కూలీల ఖర్చుతోపాటు సమయం కలిసి వస్తుంది. మునుపటి పాత పద్ధతిలో వినియోగించే ఎరువుల్లో డ్రోన్‌ను ఉపయోగించడం ద్వారా 30 శాతం ఎరువులు ఆదా అవుతాయి. మందు కూడా మొక్కలకు సమానంగా అందుతుంది. పురుగుల మందు పిచికారి సమయంలో మనుషులపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. డ్రోన్ వినియోగిస్తే ఆ ఇబ్బంది ఉండదు. అన్ని రకాల పంటలకు మందుల పిచికారి కోసం ఈ పరికరాన్ని ఉపయోగించవచ్చు. స్ప్రేయర్‌తో ఎకరాకు 200 లీటర్ల నీరు అవసరమైతే డ్రోన్‌తో 10 లీటర్లు సరిపోతుంది. డ్రోన్‌లో 10 లీటర్ల పురుగు మందులను మోసుకెళ్లే డ్రమ్ము ఉంటుంది. ఎకరాకు మందులు పిచికారి చేయడానికి కనీసం 8-10 నిమిషాల్లోపు సమయం పడుతుంది.

రైతులకు ఎంతో ఉపయోగం

పంటలకు మందులను పిచికారి చేయడం, నానో ఎరువుల పిచికారికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతాయి. లక్ష్యాలకు అనుగుణంగా రైతు సంఘాలకు వ్యవసాయ శాఖ అవగాహన కల్పిస్తోంది. డ్రోన్ వినియోగంపై ఇప్పటికే ఆయా సంఘాలకు శిక్షణ ఇచ్చారు. సాగులో డ్రోన్ వినియోగం ఎంతగానో సహాయ పడుతుంది. సేద్యం సులభతరం అవుతుంది.

- డాక్టర్ సాంబ వరహరికుమార్,
వ్యవసాయ శాఖాధికారి, ప్రొద్దుటూరు.

ట్రిపుల్‌ఐటీ మెస్‌లను స్వచ్ఛంద సంస్థకు అప్పగించాలి

- మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి

ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలసిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

వేంపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల్లో విద్యార్థులకు భోజనం అందించే మెస్‌లను స్వచ్ఛంద సంస్థకు అప్పగించాలని ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌కు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని మంత్రి కార్యాలయంలో బుధవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. నాలుగు ట్రిపుల్‌ఐటీల్లో వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, అక్కడ భోజనం పెట్టే మెస్‌లు సక్రమంగా భోజనం అందించక ఎన్నోమార్లు విద్యార్థులు ఆందోళనకు దిగిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు చదువుతున్నారని, వారికి నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలుమార్లు జరిగిన సంఘటనలే నిదర్శనమని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అక్షయ పాత్రలాంటి స్వచ్ఛంద సంస్థకు గాని, మరే ఇతర మంచి సంస్థకు నాలుగు ట్రిపుల్‌ఐటీల మెస్‌లను నిర్వహిస్తే ఎలాంటి విమర్శలకు తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

మార్కెట్ ధరకు అనుగుణంగా ఇంటి పన్ను పెంచండి : డీపీవో

ఇంటి కొలతలను పరిశీలిస్తున్న డీపీవో

ముద్దనూరు జూలై 2 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ ధరకు అనుగుణంగా ఇంటి పన్ను పెంచి గ్రామ పంచాయతీ అభివృద్ధికి దోహదపడాలని పంచాయతీ సిబ్బందికి డీపీవో రాజ్యలక్ష్మి సూచించారు. మండలంలో బుధవారం ఆమె సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగా పట్టణంలో ఇంటి పన్నుకు సంబంధించి కొలతల్లో వ్యత్యాసం ఉన్న ఇళ్లకు కొలతలు వేయించారు. 74 రీ అసెస్‌మెంట్ ఇళ్లకు కొలతల్లో వ్యత్యాసం ఉందన్నారు. ఇంటి పన్నులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఉప్పలూరు గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. తడి, పొడి చెత్త సేకరణపై ఇళ్ల వద్దకు వెళ్లి విచారించారు. వాటర్ ట్యాంకును పరిశీలించి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య, డీపీఆర్సీ కోఆర్డినేటర్ రమణారెడ్డి, ఎంపీడీవో రాధాక్రిష్ణవేణి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, ఈవో నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

అత్యాచార నిందితుల అరెస్టు

అరెస్టు చేసిన వ్యక్తిని చూపుతున్న సీఐ, ఎస్‌ఐ

దువ్వూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఒక యువతిని అత్యాచారం చేసిన నిందితులను బుధవారం అరెస్టు చేసినట్లు మైదుకూరు రూరల్ ఇన్‌చార్జి సీఐ ఆర్.మోహన్ తెలిపారు. సీఐ వివరాల మేరకు... గుడిపాడు గ్రామానికి చెందిన ఓ బాలుడు, అతని స్నేహితుడు వై.కార్తీక్ కుమార్‌రెడ్డి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఆయన వెల్లడించారు. బాధిత యువతికి చెందిన న్యూడ్ వీడియోలు, ఫొటోలు తీసి వాటిని అడ్డం పెట్టుకుని మొదట బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. అతని స్నేహితుడు కార్తీక్‌కుమార్‌రెడ్డికి సదరు న్యూడ్ వీడియోలు వాట్సాప్ ద్వారా పంపించడంతో వాటిని అడ్డం పెట్టుకుని కార్తీక్‌కుమార్‌రెడ్డి కూడా యువతిని బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు సీఐ వివరించారు. నిందితులను ఎస్‌ఐ వినోద్‌కుమార్‌తో కలిసి గుడిపాడు క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు.

అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై దృష్టి సారించండి

మాట్లాడుతున్న కలెక్టరు చెరుకూరి శ్రీధర్

కడప కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు రూమ్‌లో స్వర్ణంధ్ర విజన్ -2047లో భాగంగా జిల్లా, నియోజకవర్గ విజన్ యాక్షన్‌ప్లాన్‌పై జేసీ అదితిసింగ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో స్వర్ణాంధ్ర విజన్ 2047 తీసుకు వచ్చిందన్నారు. ఇందులో భాగంగా జిల్లా, నియోజకవర్గ, మండలాల అభివృద్ధి విజన్ ప్లాన్‌పై ప్రతి ఒక్క నియోజకవర్గ స్పెషల్ అధికారులు, మండల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీరో పావర్టీ పీ4 పాలసీలను అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. మనం సమాజం ద్వారా అభివృద్ధి చెందుతున్నామని, ప్రతి ఒక్కరూ తిరిగి సమాజానికి ఎంతో కొంత సేవలు అందించాలన్నదే పీ4 పాలసీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలోని వనరులను వినియోగించుకుని అభివృద్ధి దిశగా జిల్లాను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పేదరిక నిర్మూలన కోసం జిల్లా, నియోజకవర్గ విజన్ ప్లాన్ అమలులో భాగంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించాలన్నారు. మండలస్థాయి అధికారులు మండల విజన్ డాక్యుమెంట్స్ రూపొందించి ప్రజెంటేషన్ ఇవ్వాలన్నారు. కార్యక్ర మంలో సీపీవో హజరతయ్య, ఇన్‌చార్జ్ డీఆర్వో వెంకటపతి, డీఆర్ డీఏ పీడీ రాజ్యలక్ష్మి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, బద్వేలు ఆర్డీవో చంద్ర మోహన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అదుపు తప్పి కారు బోల్తా... యువకుడు మృతి

ప్రభాకర్ మృతదేహం

ముద్దనూరు జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని శెట్టివారిపల్లె నూతన సచివాలయం సమీపంలో కడప-తాడిపత్రి హైవేపై బుధవారం కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రభాకర్ (29) అనే యువకుడు మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు వివరాలిలా.. అనంతపురం జిల్లా తాడిపత్రి టౌన్‌కు చెందిన ప్రభాకర్ ఫ్లెక్సీల దుకాణం నడుపుతున్నాడు. పని నిమిత్తం కారులో కడపకు వెళ్లాడు. పని ముగించుకొని తాడిపత్రికి కారులో తిరుగు ప్రయాణమయ్యారు. శెట్టివారిపల్లె సమీపంలోకి రాగానే కారు అదుపు తప్పి రోడ్డు పక్కగా బోల్తా పడింది. దీంతో కారు నుజునుజ్జు అయ్యింది. అందులో ప్రయాణిస్తున్న ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తేజేశ్వర్‌కు స్వల్పగాయాలయ్యాయి.

భార్య ఫిర్యాదుతో రీపోస్టుమార్టం

ఖాజీపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అప్పనపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాస్‌యాదవ్ (50) గత నెల 11వ తేదీ మృతి చెందాడు. ఆయన మృతదేహానికి బుధవారం రీ పోస్టుమార్టం నిర్వహించినట్లు సీఐ మోహన్ తెలి పారు. శ్రీనివాస్‌యాదవ్ ఇద్దరు భార్యలు. మొదటి భార్య లక్ష్మిదేవి, రెండవ భార్య సునీల. అయితే గత నెల 11వ తేదీ శ్రీనివాస్‌యాదవ్ మృతి చెందా డు. ఈ సమాచారం లక్ష్మిదేవికి తెలియజేయకపోవడంతో ఆమె స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శ్రీనివాస్ యాదవ్ మృతదేహానికి బుధవారం రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఏవీ రమణమ్మ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

450 బస్తాల రేషన్ బియ్యం సీజ్

రేషన్ బియ్యం బస్తాలను చూపుతున్న విజిలెన్స్ అధికారులు

సింహాద్రిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నంద్యాలంపల్లెలో ఓ మహిళ అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని బుధవారం విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని ఓ తోట వద్ద అక్రమంగా బియ్యం నిల్వ చేసినట్లు సమాచారం రావడంతో తనిఖీలు చేసి సమారు 450 బస్తాలు బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బియ్యం నిల్వ చేసిన మహిళపై సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ సుధీర్, తహసీల్దార్ సాయినాథ రెడ్డిలు తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

పులివెందుల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ లీలాధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్ సీఎస్‌ఈ-ఐటి, ఎంసీఏ, ఎంఎస్సీ కంప్యూ టర్ సైన్స్ పూర్తిచేసిన వారు అర్హులన్నారు. ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాల కోసం 8985061341 నెంబర్‌కు ఫోన్ చేస్తే పూర్తి వివరాలు అందిస్తామన్నారు.

కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

కడప క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కడప ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఉత్తమకుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుపతికి చెందిన మహిళ ఆర్కెస్ట్రాలో పనిచేస్తుండేది. ఇటీవల కడపలో ఈవెంట్‌కు హాజరు కాగా ఏఆర్ కానిస్టేబుల్ ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ సంఘటనపై ఆమె ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ తప్పు చేశాడని విచారణలో రుజువు కావడంతో సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఇద్దరు ఎంఈఓలకు షోకాజ్ నోటీసులు

కడప ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీటీ బదిలీల మాన్యువల్ కౌన్సెలింగ్‌లో ప్రిఫరెన్షియల్ కేటగిరీలో బదిలీల చట్టం 2025 ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై కడప ఎంఈఓ గంగిరెడ్డి, ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రమ్మలకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు డీఈఓ షంషుద్దీన్ తెలిపారు. ప్రిఫ రెన్షియల్ కేటగిరీలో కేటాయించిన స్థానాలకంటే అధికంగా కేటాయించారని.. దీనిద్వారా ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని యూటీఎఫ్ ప్రతినిధులు ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. అలాగే విధుల పట్ల అలసత్వంగా వ్యవహరించినందుకు ఉపాధ్యాయుడు శివారెడ్డికి కూడా షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు.

డ్రిప్, స్ప్రింక్లర్లను సద్వినియోగం చేసుకోండి

పులివెందుల,జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తొండూరు, సింహాద్రిపురం మండలాల్లో జైన్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సబ్సిడీపై అందించిన స్ప్రింక్లర్ సిస్టం యూనిట్లను ఆయన పరిశీలించారు. వీటి ఏర్పాటుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, 2025-26కు సంబంధించి ప్రభుత్వం సబ్సిడీ వివరాలను ప్రిపేర్ చేసిందన్నారు. పది ఎకరాల్లోపు ఉన్న ఓసి, బీసీ రైతులకు 90శాతం సబ్సిడీ, అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు 5 ఎకరాల వరకు వందశాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందిస్తామన్నారు. జైన్ ప్రతినిధి వెంకటరామిరెడ్డి, తొండూరు ఎంఐఓ మధుసూదన్‌నాథ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ మృతి

దువ్వూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని క్రిష్ణంపల్లె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శీలం వెంకటేశ్వరరెడ్డి (57) మృతి చెందాడు. అనారోగ్య కారణాల వలన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వీరి బంధువులు తెలిపారు.

డ్రాగా ముగిసిన కడప-నెల్లూరు మ్యాచ్

కారుణ్యప్రసాద్

కడప స్పోర్ట్స్, జులై 2 (ఆంధ్రజ్యోతి):కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్-19 మెన్స్ మల్టీడే (మూడు రోజుల) క్రికెట్ పోటీలలో భాగంగా కడప-నెల్లూరు జట్ల మధ్య సాగుతున్న మ్యాచ్ బుధవారం డ్రాగా ముగిసింది. వివరాలిలా......

మొదటి రోజైన సోమవారం తొలుత బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 69.3 ఓవర్లలో 232 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. ఇందుకు ప్రతిగా బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు మొదటి, రెండవ రోజు కలిపి మొత్తంగా 67.3 ఓవర్లలో 303 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దీంతో కడప జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 71 పరుగుల ఆధిక్యత లభించింది. దీంతో రెండవ ఇన్నింగ్స్‌కు దిగిన నెల్లూరు జట్టు మూడవరోజైన బుధవారం 114 ఓవ ర్లలో 8 వికెట్ల నష్టానికి 419 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఇందులో రోహిత్ 73 పరుగుల వద్ద ఔట్ కాగా కారుణ్య ప్రసాద్ 103, ఎస్.ఎస్. హుస్సేన్ 80 పరుగులు చేశారు. దీంతో నెల్లూరు జట్టుకు రెండు ఇన్నింగ్స్‌లకు కలిపి 275 పరుగుల ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన కడప జట్టు ఆట ముగిసే సమయానికి 13 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్‌ను నిర్వాహకులు డ్రాగా ముగిసినట్లు వెల్లడించారు.

గండిలో టెండర్లు

చక్రాయపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసోత్సవాల సందర్భంగా గండి క్షేత్రంలో జరిగే ఉత్సవాలకు నిర్వహించిన టెండర్లు కొన్ని పూర్తయినట్లు ఆలయ సహాయ కమీషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, చలువపందిళ్లు, బారికేడ్లు, ఫోటోలు, వీడియోలు రికార్డింగ్, స్వాగత ఆర్చ్‌లు, ప్రత్యేక భజంత్రీల ఏర్పాటు సీల్డ్ టెండర్లు నిర్వహించారు. వీటిలో పందిర్లు, బారికేడ్లకు ఇద్దరు ఒకే రేట్‌కోట్ చేసినందుకు, ప్రత్యేక పూల అలంకరణకు ఎవరు సీల్డ్ టెండర్లు దాఖలు చేయనందున వీటిని రద్దుచేశామన్నారు. టెండర్ల పర్యవేక్షణ అధికారిగా రమణమ్మ, జిల్లా ఎండోమెంట్ అధికారి, ఆలయ ఛైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ ప్రధాన అర్చకులు ,సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

రోడ్డుపై ధర్నా చేస్తున్న మృతుని బంధువులు

బ్రహ్మంగారిమఠం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలంటూ బుధవారం అతని బంధువులు ఆందోళనకు దిగారు. ఇందుకు సంబంధించి వివరాలిలా.. మైదుకూరు మండలం సర్వాయపల్లె వద్ద నిర్మాణంలో ఉన్న బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బి.కోడూరు మండలం గుంతపల్లెకు చెంది న జయరామిరెడ్డి (42), ఖాజీపేట మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన కొండా వెంకటరమణారెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిద్దరిని మైదుకూరు-పోరుమామిళ్ల రోడ్డు పనులు చేపడుతున్న ఓ కంపెనీకి చెందిన కాంక్రీటు మిల్లర్ ఢీకొట్టడంతో ప్రమాదానికి గురయ్యారు. వీరిలో జయరామిరెడ్డి మంగళవారం చికిత్స పొందుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మరణించారు. దీంతో అతని బంధువులు బుధవారం రోడ్డు ప్రమాదానికి కారణమైన బ్రహ్మంగారిమఠం మండలంలోని డి.అగ్రహారం గ్రామ సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు కన్‌స్ట్రక్షన్ కంపెనీ వద్ద ధర్నాకు దిగారు. జయరామిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలంటూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 వరకు ధర్నా చేపట్టారు. వాహనాలు రాక పోకలు ఆగిపోడంతో సంఘటనా స్థలానికి మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్‌యాదవ్, బి.మఠం ఎస్‌ఐ శివప్రసాద్‌లు చేరుకుని అక్కడ శాంతిభద్రతలు పర్యవేక్షిస్తున్నారు. కంపెనీ వారు స్పందించకపోవడంతో రాత్రి అయినా ధర్నా కొనసాగుతూనే ఉంది.

ఒకే సం.లో టెన్త్, ఇంటర్
ఒకే సంవత్సరంలో టెన్త్, ఇంటర్ పాస్ (APOSS 100%) ఓపెన్ ఇంటర్‌తో పాటు రెగ్యులర్ ఇంటర్ M.P.H.W., M.L.T., C.S.E. కి అడ్మిషన్స్ జరుగుచున్నవి. సెల్ : 62815 10785
Ajc-245153

WANTED TEACHERS
కడప నగరంలో ప్రముఖ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు 8 to 10 తరగతులకు హిందీ (Salary: 25 to 27K), సోషియల్ (30 to 35K), ఫిజిక్స్ (30 to 35K), P.E.T. (male & female : 18 to 20K) టీచర్స్ కావలెను.
Contact : 92926 07689, 90591 19922
Ajc-233210

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్,షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 237881

ముస్లిం వివాహ సంబంధాలు
బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో**, నంద్యాల జిల్లా. సెల్: 87908 44959 (2వ సంబంధాలు కలవు)
AJL-236636

CHANGE OF NAME
I SHAIK MAHAMMAD ARIFULLA [OLD NAME] S/o SHAIK MAHABOOB BASHA, D.No. 7/4012-C, SRI NIVASA NAGAR, PRODDATUR - 516360 HAVE CHANGES MY NAME FROM SHAIK MAHAMMAD ARIFULLA [OLD NAME] TO SHAIK ARIFULLA [NEW NAME]. HENCE FORTH I MAY CALLED AS SHAIK ARIFULLA FOR ALL PURPOSES.
AJC-245028

MISSING
శ్రీ సత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లె గ్రామానికి చెందిన అన్నం నవీన్ కుమార్ తండ్రి శంకరయ్య అను నాకు సంబందించిన టెన్త్ (హాల్ టికెట్ నెంబర్ **2222127148**), ఇంటర్మీడియట్ (హాల్ టికెట్ నెంబర్ **2424212745**), సర్టిఫికెట్స్ మరియు ఇంటర్మీడియట్ **T.C.** పోయినది. చక్రాయపేట నుండి బస్సులో రాయచోటికి వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి. ఈ సర్టిఫికెట్స్ దొరికినవారు అందజేయగలరు. **Cell : 81437 50128**
Ajc-233273

మార్క్స్ జాబితా పోయినది
కొండా స్నేహ తండ్రి కొండా చంద్రయ్య, తల్లి కొండా సుగుణమ్మ చెన్నరాజుపొడు హరిజనవాడ, కొర్లకుంట పోస్ట్, ఓబులవారిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్., అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, **KGBV Jr College** లో చదివిన **SSC** మార్క్స్ జాబితా **నెం. 2222613432/July 2022**, జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి కోదూరుకు బైక్ లో వెళ్తుండగా పోయినది. దొరికినవారు అందజేయగలరు.
Ajc-000

మార్క్స్ జాబితా పోయినది
అవుల కావేరి తండ్రి అవుల గంగయ్య, తల్లి అవుల సావిత్రి, D.NO.9/99, కొత్తపల్లి విలేజ్, ఓబనపల్లి పోస్ట్, రైల్వే కోడూరు మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్., అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు టౌన్, **ZP High School (Girls)** లో చదివిన **SSC** మార్క్స్ జాబితా **నెం. 2222613990/July 2022**, జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి కోదూరు బస్టాండ్ బైక్ లో వెళ్తుండగా పోయినది. దొరికినవారు అందజేయగలరు.
Ajc-000

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఐదు రూపాయలకే రుచికరమైన భోజనం

●ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి, పుత్తానరసింహారెడ్డి

కమలాపురం రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదలకు ఐదు రూపాయలకే రుచికరమైన భోజనం అందించి ఆకలి తీర్చేందుకే అన్నక్యాంటీన్ ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి అన్నారు. బుధవారం నగర పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయ ఆవరణంలో రూ.61లక్షలతో నిర్మించనున్న అన్నక్యాంటిన్ కేంద్రానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలకే అన్న క్యాంటీన్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శివరాంరెడ్డి, ఈఈ రమణమూర్తి, డీఈ కావ్య, నగర పంచాయతీ అసిస్టెంటు ఇంజనీరు తిరువెంగళప్ప, కాంట్రాక్టర్ రామక్రిష్ణ, టీడీపీ నాయకులు రాఘవరెడ్డి, ఖాదర్‌బాషా, జంపాల నరసింహారెడ్డి, పాలగిరి సుబ్బారెడ్డి, ప్రసాదరెడ్డి, మల్లేష్‌రాయల్, గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

కడప, ప్రొద్దుటూరు ఎంఈఓలపై చర్యలు తీసుకోవాలి

డీఈఓకు యూటీఎఫ్ వినతి

కడప ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విద్యాశాఖచేపట్టిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ బదిలీల మ్యానువల్ కౌన్సెలింగ్‌లో ప్రిఫరెన్షియల్ కేటగిరీలో కేటాయించాల్సిన స్థానాలకంటే అధికంగా కేటాయించి, బదిలీల చట్టం-2025ను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు డి.గంగిరెడ్డి, సావిత్రమ్మపై చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్‌బాబు డిమాండ్ చేశారు. వారిపై తక్షణం చర్యలు తీసుకోకపోతే జూలై 9న కడప డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. బుధవారం కడప డీఈఓ కార్యాలయంలో డీఈఓ షంషుద్దీన్‌కు వారు వినతిపత్రం సమర్పించారు.

'పథకాలు ఏవి అందకున్నా ఎమ్మెల్యే దృష్టికి తెండి'

చెన్నూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుంటే వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావచ్చని జిల్లా తెలుగు యువత కార్యదర్శి ఆవుల పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. చెన్నూరులో బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం మండలంలోని రామనపల్లె గ్రామంలో ఎమ్మెల్యే పుత్తాక్రిష్ణచైతన్యరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. అక్కడ ప్రజలు తమ సమస్యలు తెలుపవచ్చున్నారు. అలాగే ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ తిరిగి వారి సమస్యలు వింటారని తెలిపారు.

టెండర్ వేసిన వారికే గదులు కేటాయించాలి

కడప మారుతీనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కడప ఆర్టీసీ బస్టాండ్‌లో 6 నెలల క్రితం గదుల కోసం టెండర్లయితే వేశారు కానీ, ఆ టెండర్లలో గదులు పొందిన వారికి ఇంత వరకు చూపకుండా కాలయాపన చేయడం సబబుగా లేదని, తక్షణమే అధికారులు స్పందించి టెండర్లలో గదులు దక్కించుకున్న వారికి గదుల కేటాయించేలా చూడాలని సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్ డిమాండ్ చేశారు. ఆ మేరకు బుధవారం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఈడీ చంద్ర శేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. క్రింది స్థాయి అధికారులు స్పందించి తగు న్యాయం జరిగేలా చూడాలన్నారు. లేని పక్షంలో బాధితులతో కలిసి ఆందోళన చేపడతామని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దస్తగిరిరెడ్డి, నరసింహా, గోవిందు, బాధితులు స్రవంతి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ డివిజన్ ఇన్‌చార్జి పదవులకు దరఖాస్తుల ఆహ్వానం

కడప, కలెక్టరేట్, జూలై 2, (ఆంధ్రజ్యోతి): కడప నగర కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్ల ఇన్‌చార్జీల పదవుల కోసం కాంగ్రెస్ సిద్ధాంతాలు, పార్టీ బలోపేతం చేసే ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026 కార్పొరేషన్ ఎన్నికల నాటికి పార్టీలో క్రియాశీలకంగా పని చేయదలచిన వారు ఈ నెల 5 వ తేదీలోగా దరఖాస్తులను జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో సమర్పించాలని ఆమె పేర్కొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవితం

భక్తిగానం ఆలపిస్తున్న గాయకులు

కడప కల్చరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికతతో కూడిన జీవితం ప్రశాంతంగా సాగిపోతుందని అఖిలభారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి వ్యవస్థాపకుడు రాజ్‌దేశ్‌పాండే, జిల్లా ప్రతినిధులు దేవతి శంకరయ్య, వెంకటరెడ్డి, పోతుల వెంకట్రామిరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి అన్నారు. సనాతన ధర్మం మార్గంలో పయనింపచేయాలనే ఏకైక లక్ష్యంతో తమ సమితి ఆధ్వర్యంలో నీ గానమే నా ప్రాణం పేరుతో భక్తి రస కార్యక్రమాన్ని వీనుల విందుగా ఏర్పాటుచేశామన్నారు. అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి (ఏబీఏడీపీఎస్) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆలంఖాన్‌పల్లె ఇర్కాన్‌సర్కిల్- తిరుపతి బైపాస్ బచ్చుంపల్లె సమీప డీఎస్ఆర్ ఫంక్షన్‌హాలులో 51వ నీ గానమే నా ప్రాణం అనే అయ్యప్పస్వామి భక్తి గీతాల అఖండ భజన ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు ఈశ్వరయ్య, సిద్దు, గురుస్వాములు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

పులివెందుల.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బీటెక్ రవి,కడపలో టీడీపీ నేతలు శివకొండారెడ్డి, గన్నెపాటి మల్లేష్

కడప ఎర్రముక్కపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి తెలిపారు. బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కడప నగరం 10 డివిజన్ ఎన్‌జీఓ కాలనీ ఉరిమి సావిత్రమ్మ ఆసుపత్రి నుంచి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మా ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి స్థానికనాయకులు పాల్గొన్నారు.

కమలాపురం రూరల్..: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధి లోని గంగవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాఘవరెడ్డి, కంకర సుబ్బారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఖాదర్‌బాషా, జంపాల నరసింహారెడ్డి, దాది రామయ్య, మల్లేశ్, రాయల్, రామసుబ్బారెడ్డి, గోపాల్‌యాదవ్, ప్రభాకర్ రెడ్డి, శంకర్‌యాదవ్,నాయకులు పాల్గొన్నారు.

పులివెందుల..: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాదిగా సుపరిపాలన సాగిస్తోందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్‌రవి) పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనివాస థియేటర్ వెనుక వైపునున్న ఏరియాలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారం భించారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఈ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష, వేంపల్లె మండల పరిశీలకుడు రఘు నాథరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి,టీడీపీ నాయకులు రామగంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడప ఎర్రముక్కపల్లె..: ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ వారిలో ఏమైన సమస్యలుంటే పరిష్కరిం చేందుకు చర్యలు చేపడుతున్నట్లు టీడీపీ కడప నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివకొండారెడ్డి తెలిపారు. బుధవారం కడప నగరం చిన్నచౌక్ 12వ డివిజన్ 121 బూత్ పరిధిలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గన్నెపాటి మల్లేశు, రాష్ట్ర వాణిజ్య సెల్ ప్రధాన కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నక్కల శివరామ్, జిల్లా క్రిస్టియన్స్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య, నాయీ బ్రాహ్మణ మాజీ డైరెక్టర్ ద్వారకనాథ్, డివిజన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి,మహిళలు పాల్గొన్నారు.

కడప 21వ డివిజన్‌లో సమస్యలు తెలుసుకుంటున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి

పుస్తకాల వితరణ

కడప కల్చరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరానికి చెందిన దూరదర్శన్ అదనపు విశ్రాంత డైరెక్టర్ జనరల్ రేవూరి అనంత పద్మనాభరావు, విశ్రాంత విద్యుత్ శాఖ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ కోడూరు పుల్లారెడ్డి బుధవారం తమ నివాస గృహంలో సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకుడు జి. హరిభూషణరావు, సిబ్బంది నీలకంఠేశ్వర్, హరికృష్ణకు 500 పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ కేంద్రం సంచాలకురాలు ఆచార్య జి. పార్వతి పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

లింగాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉన్న పోలింగ్ బూత్‌లను బుధవారం తహసీల్దార్ ఈశ్వరయ్య పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో ఉన్న 33 పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. వాటిమౌలిక వసతులపై అధికారులకు నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్‌యాదవ్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

కడప ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధి కూట మి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తెలి పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగు తోందన్నారు. ఏడాదిపాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు తెలియజేసేందుకే ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. బుధవారం కడపనగరం ద్వారకానగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరులతో మట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా ఇచ్చిన ప్రతి హామీలను అమలుచేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని తెలియ జేయాలన్న ఉద్దేశ్యంతోనే సుపరిపాలనో తొలిఅడుగు కార్యక్రమం రూపకల్పన చేయడం జరిగిందన్నారు. అనంతరం ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం కరపత్రాన్ని విడుదల చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

సీకేదిన్నె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ముందుండి అన్ని రంగాల్లో రాణించాలని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం వెలుగు కార్యాలయంలో బుధవారం డ్వాక్రా మహిళలకు రూ.1.65 కోట్లు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు మహిళలకు పరిచయం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదన్నారు. డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తోదన్నారు.

కార్యక్రమంలో ఏపీఎం రాజు, ఎంపీడీవో కుళాయిబాబు, టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి, మోహన్‌బాబు, మహేశ్వర్‌రెడ్డి, పీరూప్రసాద్, నజీర్, నాగేంద్ర, శంకర్‌రెడ్డి, రాజా తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చైతన్యరెడ్డి

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

వేముల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో సాగుచేసిన ఉల్లి, అరటితదితర పంటల్లో సస్యరక్షణలో భాగంగా తక్కువ పెట్టుబడతో నాణ్యమైన అధిక ఉత్పత్తులు సాధించాలని ఏవో ఓబులేసు తెలిపారు. బుధవారం మండలంలోని వేల్పుల, బెస్తవారిపల్లె గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈఓ సురేష్, వీహెచ్ఏ ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

వేల్పులలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏఓ ఓబులేసు

చక్రాయపేట..: వరిలో సస్యరక్షణ గురించి బుధవారం మండలంలోన కుప్పం గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్‌రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి ఫసల్ బీమా గురించి రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారు చేసే కషాయాలు, ద్రావణాలు, మోడల్స్ తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

లింగాలలో ద్రవజీవామృతం తయారుచేస్తున్న దృశ్యం

లింగాల..: ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకొని, భావి తరాలకు మంచినేల, నాణ్యమైన ఆహారం అందివ్వాలని వ్యవసాయాధికారి రమేష్ అన్నారు.లింగాల మండలం దొండ్లవాగు గ్రామంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందిపాల్గొన్నారు.

గండి శ్రావణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న చైర్మన్ కృష్ణతేజ

చక్రాయపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గండి క్షేత్రంలో ఈ ఏడాది శ్రావణమాస మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని పాలక మండలి సభ్యులు ఏకగ్రీవంగా నిర్వహించారు. బుధవారం దేవస్థాన సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య అధ్యక్షతన చైర్మన్ కావలి కృష్ణతేజ ఆధ్వర్యంలో పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరగనున్న శ్రావణమాస ఉత్సవాలలో భక్తులకు సౌకర్యాలు ఎలా కల్పించాలి ఎలా నిర్వహించాలి అనే దానిపై తీర్మానం చేశారు. తొలుత గండి దేవస్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ హోటల్స్ నిర్వహించే విషయమై చర్చించారు. భక్తులకు గదులు ఇతర ఏర్పాట్లపై చర్చించారు. వెహికల్ పార్కింగ్‌లో క్లీనింగ్‌పై చర్చించారు. అలాగే గండికి వచ్చే భక్తులకు క్యూలైన్లు తాగునీరు చలువపందిళ్లు, డెకరేషన్స్ వాటిపై చర్చించారు. భక్తులకు పాపాఘ్నిలో స్నానపుఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు వాటిపై దృష్టిసారించారు. గండికి వచ్చే వీఐపీలు,పాస్‌లు గురించి కూడా చర్చించారు. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సహకారం కూడా కావాలని కోరారు. ప్రధాన అర్చకులు కేసరి, ఉప్రపధాన అర్చకులు రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

'పార్టీ బలోపేతానికి కృషిచేయండి'

వేంపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గ్రామస్థాయి నుంచి బీజేపీ పటిష్టతకు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాదవ్ సూచించారు. విజయవాడ బీజేపీ కార్యాలయంలో ఉన్న మాదవ్‌ను వేంపల్లెకు చెందిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కె.రామచంద్రారెడ్డి కలిసి శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వైవీయూ గురుకులంలో డైనింగ్ హాల్ ప్రారంభం

కడప ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైవీయూ గురుకులం విభాగంలో విద్యార్థినిల కోసం ప్రత్యేకంగా డైనింగ్ హాల్ ఏర్పాటు చేసినట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వైవీయూలో డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగడీన్ ప్రొఫెసర్ వై.సుబ్బరాయుడు, కామర్స్ విభాగ అధిపతి ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి, ఎంబీఏ విభాగ అధిపతి డాక్టర్ పి.సరిత, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసరావు, ఆచార్య విజయభారతి, డాక్టర్ రెడ్డయ్య పాల్గొన్నారు.

'బనకచర్ల ఆలోచనను ఇప్పటికైనా విరమించుకోండి'

వేంపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర పర్యావరణ శాఖ అనుమతిని నిరాకరించిన నేపథ్యంలో ఇప్పటికైనా పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. బనకచర్ల ఆచరణ సాధ్యం కాదని ఆయన మరోమారు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఇప్పటికే వైసీపీ, టీడీపీ ప్రభుత్వాల వల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని రూ.81వేలకోట్ల అంచనాతో ప్రస్తుతం చేపట్టడం అసాధ్యమన్నారు. ప్రస్తుతం ఆచరణలో ఉన్న తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ తదితర ప్రాజెక్టులను పూర్తిచేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

యూనివర్సిటీ విద్యార్థులకు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ పర్మిషన్ ఇప్పించాలి

కడప ఎడ్యుకేషన్,జూలై 2 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ వైఎస్సార్ అండ్ ఫైనాన్స్ విద్యార్థులకు సీఓఏ పర్మిషన్ మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ అండ్ ఆర్కిటెక్ యూనివర్సిటీపై కపటప్రేమ మానుకోవాలని హంగర్ స్ట్రైక్ చేపట్టారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు జీవనభృతి కల్పించాలి

కడప మారుతీనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ రిటైర్డ్ కాబడినఉద్యోగులకు జీవనభృతి కల్పించేలా పెన్షన్‌గా 5 వేల రూపాయలను అందించి ఆదుకోవాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు రఘునాథరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు జీవనభృతి కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమావేశంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగింపు

సీకేదిన్నె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చింతకొమ్మదిన్నె మండలం మామిళ్లపల్లెలో సర్వే నంబరు 39లో అక్రమ నిర్మాణాలను తొలగించారు. 'ఆంధ్రజ్యోతి'లో అక్రమ నిర్మాణాలపై కథనం రావడంతో తహసీల్దారు నాగేశ్వరరావు ఘటనా స్థలాన్ని పరిశీలించి అక్రమ నిర్మాణాలను తొలగించారు. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వీఆర్వో అబ్బాస్ పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

సింహాద్రిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కోవరంగుట్టపల్లి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర విద్యార్థులందరికీ విద్యా సామగ్రిని వితరణగా అందజేశారు. అంతకంటే ముందు పాఠశాల నుంచి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, అంగడి నాగేంద్రను ఉపాధ్యాయులు ప్రశాంతి, లక్ష్మీగౌరి, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివి నూజివీడు ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించిన విద్యార్థి పి. లాస్యను అభినందిస్తూ బలపనూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ సమావేశంలో రూ.5వేలు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్‌పర్సన్ శివకుమార్, పావని, సీఆర్పీ సురేంద్రనాథరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రూరల్ కార్యాలయంలో రికార్డుల తనిఖీ

కడప కలెక్టరేట్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కడప రూరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్ట్రార్ పీవీఎన్ బాబు మంగళవారం అకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలో ఇంత వరకు జరిగిన రిజిస్ట్రేషన్లు, ఇతరత్రా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రయ విక్రయదారులకు సకాలంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రికార్డుల మెయింటెనెన్స్ పక్కాగా ఉండాలన్నారు. ఎక్కడా ఫిర్యాదులకు తావు లేకుండా స్లాట్ బుకింగ్ పద్ధతిని పక్కాగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సబ్ రిజిస్ట్రార్ షేక్ నాసీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కడప - C.O.: 99854 04960

పులివెందుల - S.R.: 95812 61647

D.C.M.: 99854 11184

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

● 'సుపరిపాలనలో తొలి అడుగు'తో ఇంటింటికి నాయకులు ●ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరణ

మైదుకూరులో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్

మైదుకూరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. స్థానిక నంద్యాల రోడ్డులోని రాజీవ్‌గాంధీ నగర్‌లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. వార్డులో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చంద్రబాబు చేపట్టిన సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకొన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, టీడీపీ పట్టణ అధ్య క్షుడు దాసరిబాబు, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ధనపాల జగన్, కటారి క్రిష్ణ, ఆర్.శ్రీనివాసులు, బీఎన్ శ్రీనివాసులు, రమణ, బండి అమర్‌నాథ్, కిరణ్, నరసింహులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

జమ్మలమడుగు, జూలై 2(ఆంధ్రజ్యోతి): అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని, ఆ దిశగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తుందని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి దేవగుడి భూపేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలో, జమ్మలమడుగు మున్సిపాలిటీలోని 20వ వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలపై ఆరా తీశారు. గూడెం చెరువులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు భవనాల కొరత ఉందని ఉపాధ్యాయులు భూపేశ్‌రెడ్డికి తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పొన్నతోట శ్రీనివాసులు, మల్లికార్జున, మాజీ సర్పంచ్ సురేష్, బాలు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిగా రాష్ట్రంలో సుపరిపాలన

బద్వేలు రూరల్/బద్వేలుటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితీష్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, బొజ్జ రోశన్న అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని రాజుపాలెం, మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు రఘునాథపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తల్లికి వందనం, దీపం పథకం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, పెన్షన్ల పెంపు, యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం గురించి వివరించారు. అనంతరం అప్పరాజుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజుపాలెం పంచాయతీ పరిధిలోని అర్హులైన 96మంది లబ్ధిదారులకు ఇంటిపట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మన్యం రామిరెడ్డి బైసాని రామచంద్రారెడ్డి, అంకన వెంకట సుబ్బారెడ్డి, బద్వేలు మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, మిత్తికాయల రమణ, నరసింహానాయుడు, చెన్నయ్య, శివక్రిష్ణ, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం

పోరుమామిళ్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా పోరుమామిళ్ల మేజరు పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ బుధవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై వివరించారు. ఈనెలలో అన్నదాత సుఖీభవ అమలు చేస్తారని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. సూపర్‌సిక్స్ పథకాలపై ప్రణాళికాబద్ధంగా ఒకొక్కటి అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నారన్నారు. కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షులు వెంకటయ్య, చెన్ను రమణ పాల్గొన్నారు.

ఇంటింటికీ సుపరిపాలన

అట్లూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామంలో బుధవారం కూటమి ప్రభుత్వం సుపరిపాలనపై బద్వేలు టీడీపీ సమన్వయ కర్త రితీష్‌కుమార్‌రెడ్డి, డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరి సూర్యనారాయణరెడ్డి ఇంటింటికీ వెళ్లి వివరించారు. పెన్షన్ల పంపిణీ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి, అరవ శ్రీనివాసులరెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య, పాటూరు రాధాక్రిష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు గూడెం చెరువులో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు అందించి మాట్లాడుతున్న భూపేశ్‌రెడ్డి, సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి

బద్వేలు అప్పరాజుపేటలో నిర్వహించిన సమావేశంలో లబ్ధిదారులకు ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న రితీష్‌రెడ్డి, విజయమ్మ

పోరుమామిళ్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ యనమల సుధాకర్

ఎర్రచెరువుకు నీరు విడుదల

మైదుకూరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ ఆదేశాల మేరకు తెలుగుగంగ సబ్సిడరీ రిజర్వాయర్-2 నుంచి మైదుకూరు ఎర్రచెరువుకు బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర నీటిని విడుదల చేశారు. ఈ ఏడాదిలోనే చెరువులకు నీటిని విడుదల చేయడం ఇది మూడోసారి అని తెలిపారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, మేకల బాబు, కొండపల్లి ఉమాకాంత్, జాకీర్, బండి అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

పోరుమామిళ్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ సౌత్ ఇండియా ప్రెసిడెంట్ అన్వర్‌బాషా, జిల్లా ప్రెసిడెంటు నూర్ మహ్మద్ అన్నారు. బుధవారం సాయంత్రం పోరుమామిళ్లలోని జూనియర్ కళాశాల మైదానంలో డ్రైవర్ల జూడోయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన డ్రైవర్ల కుటుంబాలకు రూ.20లక్షల ఆర్థిక సాయం అందించడంతో పాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. డ్రైవర్లకు డ్రైవర్ల కాలనీ ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాలో డ్రైవర్ల సంఘ కార్యాలయాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, డ్రైవర్లు ప్రమాదవశాత్తు ఇతర రాష్ట్రాల్లో మృతి చెందితే వారి మృతదేహాన్ని తరలించేందుకు ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. 50 ఏళ్లు పూర్తయి సేవలందిస్తున్న డ్రైవర్లకు పింఛను మంజూరు చేయాలని, జీవిత బీమా, ఇన్సూరెన్స్ పాలసీ తదితర 18 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో శివకేశవరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, బసిరెడ్డి, కుప్పాల తేజ, కుప్పాల సూర్యబాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు, ఉద్యోగులు సమష్టిగా పని చేయాలి

● 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం'పై సమావేశం

ఆర్టీసీ కార్మికులతో మాట్లాడుతున్న డిపో మేనేజర్ ప్రవీణ్

జమ్మలమడుగు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గ్యారేజీ కార్మికులు, ఉద్యోగులు సమష్టిగా పని చేయాలని జమ్మలమడుగు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ్ కోరారు. బుధవారం ఆయన స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజీలో ఆర్టీసీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ఆగస్టు 15నుంచి ప్రవేశపెట్టనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ కార్మికులతో చర్చించారు. బస్సుల నిర్వహణ మరింత బలోపేతం చేయడానికి గ్యారేజీ ఉద్యోగులు తమ సూచనలను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్యారేజీ ఏఎంఎఫ్ కంబగిరిస్వామి, సూపర్‌వైజర్లు నారాయణ, గ్యారేజీ వల్లి, కండక్టర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల తనిఖీ

జమ్మలమడుగు, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జమ్మలమడుగు అర్బన్ సీఐ లింగప్ప, ఎస్ఐలు రామకృష్ణ, హైమావతి బుధవారం పరిశీలించారు. అలాగే మోరగుడిలోని మూడు రోడ్ల కూడలి నారాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం చుట్టుపక్కల, ఎంపీడీవో కార్యాలయం, తదితర ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. పని చేయని సీసీ కెమెరాలకు మరమ్మతు చర్యలు చేపట్టారు. పది రోజుల క్రితం రైల్వేస్టేషన్ వద్ద ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయని, అలాగే అన్నాక్యాంటీన్ వద్ద వారం రోజుల క్రితం ఆరు తులాల బంగారు ఆభరణాలు బస్సు ఎక్కుతుండగా చోరీ చేశారని ఫిర్యాదులు చేశారు. ఇటీవల చోరీలు పెరిగిపోతున్న నేపథ్యంలో వసతి గృహాల వద్ద, ప్రధాన రోడ్లలో సీసీ కెమెరాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ దాసు, ఐడీ పార్టీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు సహకరించాలి

బద్వేలు/పోరుమామిళ్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఈనెల 9వ తేదీన చేపట్టబోయే సార్వత్రిక సమ్మెకు సహకరించాలని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి నాగేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక మున్సిపాల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ నరసింహారెడ్డికి వినతిపత్రం అందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపడుతున్నామని, మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాలుగు కోడ్‌లు అమలు చేస్తే కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం లేదన్నారు. ఈ చర్యలను నిరసిస్తూ సమ్మెను చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే పోరుమామిళ్ల మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె పోస్టర్లను వ్యవసాయ కార్మిక సంఘం వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి వెంకటేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

ఆధార్ సెంటర్ పనిచేయక ఇబ్బందులు

కొండాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కొండాపురం గ్రామంలో ఆధార్ సెంటర్ పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదివరకు కొండాపురం సచివాలయంలో ఆధార్ సేవలు ఉండేవి. అయితే ఐదారు నెలల నుంచి ఇక్కడ ఆధార్‌కు సంబంధించిన సేవలు ఎత్తివేశారు. ఇదివరకు లావనూరు సచివాలయంలో ఈ సేవలు ఉండేవని, ప్రస్తుతం అక్కడ ఉన్న సిబ్బంది బదిలీ కావడంతో అక్కడ కూడా సేవలు నిలిపివేశారని స్థానికులు అంటున్నారు. దీంతో ఆధార్‌లో మార్పులు, చేర్పుల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ సేవల కోసం ముద్దనూరు, సింహాద్రిపురం గాని వెళ్లాల్సివస్తోందని వాపోతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో నాగప్రసాద్‌ను వివరణ కోరగా సచివాలయ సిబ్బంది బదిలీల వల్ల తాత్కాలికంగా ఆధార్ సేవలు నిలిచిపోయాయని, కొత్త సిబ్బంది వచ్చిన వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషికం

● పాఠశాలకు రూ.10లక్షలు వితరణ

ముద్దనూరు జూలై2(ఆంధ్రజ్యోతి): బాలుర ఉన్నత పాఠశాలలో పదవ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి ఏడాది పారితోషకం అందించేందుకు ముద్దనూరు చెందిన ప్రవాస భారతీయుడు గజ్జల ప్రభాకర్‌రెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.10లక్షలు వితరణ చేశారు. రూ.10లక్షలు బ్యాంక్‌లో డిపాజిట్ చేసి వచ్చిన వడ్డీతో ప్రతి ఏటా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషకం అందించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు ఓబులేసు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం మాజీ ఎంపీపీ కుడుముల మునిరాజారెడ్డి ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.15వేలు, ఏడుగురు విద్యార్థులకు రూ.5,500 చొప్పున లక్షరూపాల నగదు పారితోషకం అందించారు. కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వరనాయక్, పీడీ మాధవరెడ్డి, వైసీపీ నాయకులు గుర్రప్ప, నవజ్యోత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఖదీర్, రమేష్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పారితోషకం అందిస్తున్న మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి

తపాలా జీవిత బీమా ఏజంట్ల కోసం
దరఖాస్తు చేసుకోండి

ప్రొద్దుటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): తపాలా శాఖలో భాగమైన తపాలా జీవిత బీమా (పీఎల్ఐ), గ్రామీణ తపాలా జీవిత బీమా (ఆర్‌పీఎల్ఐ)లకు డైరెక్టు ఏజంట్లుగా నియామకం కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు తపాలా శాఖ సూపరింటెండెంట్ కిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల ప్రాంతాలలో పనిచేయుటకు ఏజంట్ల నియామకం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 వతరగతి పాసై, 18 నుండి 50 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. పదవ తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, పాన్‌కార్డు, రెండు పాసుపోర్టు ఫోటోలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన బద్వేలు ప్రిన్సిపల్ జూనియర్‌సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 809/2023 O.S.No. 235/2023
1) చెన్నుబోయిన పెద్ద వెంకటయ్య తండ్రి వెంకటయ్య వ. 80 సం.రాలు, నాగలకుంట్ల గ్రామం, పోరుమామిళ్ళ మం., కడపజిల్లా, 2) చెన్నుబోయిన శ్రీనివాసులు తండ్రి పెద్ద వెంకటయ్య వ. 45 సం.రాలు, నాగలకుంట్ల గ్రామం, పోరుమా మిళ్ళ మం., కడపజిల్లా. - పిటిషనర్లు/వాదులు
V/s
1) మూరబోయిన వెంకటలక్షుమ్మ భర్త చిన్న అంకయ్య, వ. 45 సం.రాలు, నాగలకుంట్ల గ్రామం, పోరుమామిళ్ళ మం., కడపజిల్లా, 2) మూరబోయిన పెద్ద అంకయ్య తండ్రి అంకయ్య, వ. 60 సం.రాలు నాగలకుంట్ల గ్రామం, పోరుమామిళ్ళ మం., కడపజిల్లా. - రెస్పాండెంట్లు/ప్రతివాదులు
పై నెంబరు దావాను షెడ్యూలు దాఖలా అసిస్టైన పర్మినెంట్ ఇంజక్షన్ మరియు ఐ.ఏ.నెం. 809/2023 పిటిషన్‌ను టెంపర్‌వరి ఇంజక్షన్ కోరుతూ దావా దాఖలు చేసినారు. 1,2 ప్రతివాదులు, రెస్పాండెంట్లు అయిన మీకు పై నెంబరు దావాలో మరియు పిటిషన్‌లో ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 11-07-2025వ తేదిన రాజశ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకోవలసినది లేనంతట ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును. షెడ్యూలు : కడప జి. బద్వేలు సబ్. పోరుమామిళ్ళ మం. అక్కల్‌రెడ్డిపల్లె రెవిన్యూ విలేజ్ ఫీల్డ్ ఐటమ్ నెం.1 సర్వేనెంబరు 1706 ఎక్స్‌టెంట్ య. 0.18 సెంట్స్, ఐటమ్ నెం.2 : సర్వేనెంబర్ 1707 ఎక్స్‌టెంట్ య. 0.29 సెంట్స్, As both the above extents of Land or in one compact block the common boundaries are : East: Road, West : Land of Muraboyina Ankaiah and ors, North : Rastha, South : Land of Machugari Pedda Venkataiah
వాదుల తరపు అడ్వకేట్
గంగనపల్లి చంద్రశేఖర్, M.A., B.L. అడ్వకేట్, బద్వేలు

మౌలిక వసతులు తప్పనిసరి : డీఈవో

బ్రహ్మంగారిమఠం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కచ్చితంగా కల్పించాలని డీఈవో షంషుద్దీన్ తెలిపారు. బుధవారం బి.మఠం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్యను బోధించాలని యాజమాన్యానికి సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

అనుమతుల్లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

బద్వేలు, జూలై2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలని అఖిల భారత విద్యార్థి అసోసియేషన్ జిల్లా కన్వీనర్ అనిల్ అన్నారు. ఈ మేరకు ఆయన ఎంఈవో ప్రమీలకు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలలో నర్సరీ , ఎల్‌కేజీ నుంచే ఐఐటీ చదువులంటూ తల్లిదండ్రులను మభ్యపెడుతూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, కనీసం బాత్రూమ్ వసతి లేని విద్యాసంస్థలు అనేకం ఉన్నాయని, అలాంటివాటిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బద్వేలు ఏరియా నాయకులు శంకర్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా కత్తెరగండ్ల గ్రామసభ

● నిధుల దుర్వినియోగం అంటూ గ్రామస్థుల ఆరోపణ

కాశినాయన, జూలై 2(ఆంధ్రజ్యోతి): కత్తెరగండ్ల పంచాయతీలోని చెన్నవరం గ్రామంలో బుధవారం స్థానిక సర్పంచ్ చెన్నుపల్లె సుభద్రమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామసభ రసాభాసగా సాగింది. పంచాయతీ నిధులను గ్రావెల్ రోడ్డు, డంపింగ్ యార్డుకు కంచె, హరిత రాయబారుల జీతాలు, కల్వర్టుల నిర్మాణం అంటూ సాకుగా చూపి డ్రా చేసుకున్నారని కొంతమంది యువకులు సభ దృష్టికి తెచ్చారు. దీంతో సభలో కొంతసేపు గందరగోళ పరిస్థితులు తలెత్తాయి. ఈ విషయంపై ఈవోపీఆర్డీని వివరణ కోరగా కత్తెరగండ్ల పంచాయతీలో చేపట్టిన ప్రతి పనికీ రికార్డులు, ఎం.బుక్కులు ఉన్నాయని నిధుల దుర్వినియోగం అన్నది నిరాధారమైన ఆరోపణ అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సభలో అధికారులతో వాదనకు దిగిన గ్రామస్థులు

సంక్షేమంపై ప్రజల్లో సంతృప్తి

ప్రొద్దుటూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందిస్తున్న ప్రజాసంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో సంతృప్తి ఉందని టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి అన్నారు. బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని స్థానిక 1వ వార్డు బొల్లవరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రం ద్వారా ప్రజలకు వివరించారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ. 20,000 అందజేయనుందన్నారని, అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు నుండి అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి, టౌన్ బ్యాంకు చైర్మన్ సుబ్బారెడ్డి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జాకీర్, వంగనూరు మురళీధర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తాళ్లమాపురం మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

బొల్లవరంలో సుపరిపాలనలో తొలిఅడుగు కరపత్రాలను అందిస్తున్న మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి

మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలం

బద్వేలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మడకలవారిపల్లె అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెద్దుల్లపల్లి ప్రభాకర్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై డీసీవోకు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రదీప్, మధు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా వర్షం

పోరుమామిళ్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలో బుధవారం సాయంత్రం జోరుగా వర్షం కురిసింది. రోడ్లపైన ఉన్న గుంతల్లో వర్షపునీరు చేరి ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడ్డారు. రైతులు మాత్రం పదునైన వర్షం కురిసి కుంటలు, చెరువులకు నీరు వస్తే పైర్లు వేసుకోవచ్చని ఆశిస్తున్నారు. దాదాపు గంట సేపు వర్షం కురిసింది.

వెంచర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కొనుగోలు చేసిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడానికి ముందుకురాని పృధ్వీరాజ్ డెవలపర్స్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కె.శ్రీనివాసులుయాదవ్, అనిత అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గోపవరం పంచాయతీలోని డంప్ యార్డు వద్ద ఉన్న పృధ్వీరాజ్ డెవలపర్స్‌కు చెందిన పంచముఖి-3 వెంచర్‌లో ప్లాట్ నంబరు 124, 125లను కొనుగోలు చేశామని, దీనికి సంబంధించి మే నెలలో పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించామన్నారు. స్థలం రిజిస్ట్రేషన్ చేయించాలని కోరుతున్నా వెంచర్ నిర్వాహకులు సుముఖత చూపడంలేదని, తమ కార్యాలయంలోనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని బెదిరిస్తున్నారని వాపోయారు. వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

మీ గ్రామంలోనే మీ పిల్లల చదువు

● అదనపు ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేస్తాం : డీఈవో

విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఈవో షంషుద్దీన్

కాశినాయన, జూలై 2(ఆంధ్రజ్యోతి): మిద్దెల గ్రామంలో ఉన్న ఎస్సీకాలనీలోని పిల్లలకు అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే 1నుండి 5 తరగతి వరకు చదువు చెప్పించే ఏర్పాట్లు చేస్తానని డీఈవో శంషుద్దీన్ పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న 3, 4, 5 తరగతుల విద్యార్థులను నర్సాపురంలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ పాఠశాలకు అధికారులు అటాచ్ చేశారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పక్క గ్రామంలోని పాఠశాలకు ఆటోల్లో పంపలేమని, తమ గ్రామంలోని పాఠశాలలోనే చదివించుకుంటామని, అధికారులు సహకరించి తగు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై బుధవారం ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన డీఈవో బుధవారం సాయంత్రం పాఠశాలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.5కి.మీ దూరంలో ఉన్న నర్సాపురం స్కూలుకు రోజు ఆటోల్లో 23 మంది విద్యార్థులను పంపడం కష్టతరంగా ఉంటుందని అడుగుతున్నారు కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి న్యాయం జరిగేలా చూస్తానన్నారు. అప్పటివరకు విద్యార్థులకు అడ్మిషన్‌లపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు కాలనీలోని పాఠశాలకు ప్రత్యేకంగా మరో ఉపాధ్యాయుడిని పంపించి చదువులు చెప్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నిర్మల, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో సుపరిపాలనపై కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

తొలిరోజు.. 'తొలి అడుగు'

» 'సుపరిపాలన'పై ఎమ్మెల్యేల ఇంటింటి ప్రచారం

» టీడీపీ శ్రేణులతో కలిసి ప్రజలతో మమేకం

జిల్లాలో తొలిరోజు సుపరిపాలనలో తొలి అడుగు ఘనంగా పడింది. ఎమ్మెల్యేలంతా ఇంటింటికీ వెళ్లి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప, ఎంపీ సానా సతీష్, టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తదితరులు పెద్దాపురం నియోజకవర్గంలోని తిరుపతి గ్రామంలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించారు. నేతలంతా ఇంటింటికీ వెళ్లి పార్టీ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సీతారాంపురంలో తొలి అడుగు ప్రారంభించారు. తుని నియోజకవర్గంలో ఎమ్మెల్యే దివ్య తుని, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు నగరంలోని 6వ, 24వవార్డుల్లో తొలి అడుగు నిర్వహించారు. ప్రత్తిపాడులో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వర్మ, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ కుమార్‌తో కలిసి గొల్లప్రోలులో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

జగ్గంపేట మండలం సీతానగరంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ఓ చిన్నారిని ఎత్తుకుని ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కరపత్రాలను పంచుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప, ఎంపీ సతీష్‌బాబు, జ్యోతుల నవీన్

'సుఖీభవ'కు సంసిద్ధం!

» ఉమ్మడి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం అమలుకు కసరత్తు పూర్తి

» ఎట్టకేలకు సిద్ధమైన అర్హుల జాబితా

» 3.97,938 లక్షల మంది రైతుల ఈకేవైసీలు ఖరారు

» ఈనెల మొదటివారంలోనే కేంద్రం ఇచ్చే డబ్బులతో కలిపి అన్నదాతల ఖాతాల్లో జమ

» పథకం వర్తించని రైతులు దరఖాస్తు చేసుకునేందుకు నిన్నటి నుంచి అవకాశం

» తద్వారా అర్హుల జాబితాకు అదనంగా మరో 4 వేల మంది జతవుతారని అంచనా

» పథకం అమలుకు ఉమ్మడి జిల్లాకు రూ.636 కోట్ల వరకు నిధులు అవసరం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం అమలుకు సర్వం సిద్ధమవుతోంది. ఎట్టకేలకు అనేక వడపోతల అనంతరం వ్యవసాయశాఖ అధికారులు అర్హులైన అన్నదాతల జాబితా సిద్ధంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన రైతుల జాబితాలను గ్రామ స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన రైతుల ఈకేవైసీలు పూర్తిచేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఐటీ చెల్లింపులు చేస్తున్నవారు, భూస్వాముల పేర్లపై పూర్తిగా వడపోత ద్వారా తుది జాబితా ఖరారు చేశారు. అందులోభాగంగా ఉమ్మడి జిల్లాలో 3.97,938 లక్షల మంది రైతులు పథకం పరిధిలోకి వస్తున్నట్టు గుర్తించారు. వీరందరి ఈకేవైసీలు పూర్తిచేసి సుఖీభవ పథకం డబ్బులు జమ చేయడానికి వీలుగా జాబితా తయారు చేశారు. పథకం అమలుకు ఉమ్మడి జిల్లాకు రూ.636 కోట్ల వరకు అవసరం కానుంది. ఈనెల తొలి వారంలోనే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒకేసారి రైతుల ఖాతాల్లో డబ్బుల జమచేయనుంది.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీడీపీ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని మేనిఫెస్టోలో ప్రకటించింది. అందులో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం దగాతో మోసపోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో గతనెల్లో ప్రభుత్వం జిల్లాల వారీగా రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులకు పంపింది. జాబితా ప్రకారం రైతుల్లో అర్హులు ఎందరు? అనర్హులు ఎందరో తేల్చాలని ఆదేశించింది. దీంతో దాదాపు మూడు వారాలు జిల్లాల వారీగా అధికారులు గ్రామస్థాయిలో రైతుల వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారు, భూస్వాములు, ఆదాయపు పన్ను పరిధిలో ఉన్న వారి వివరాలను స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా పరిశీలించారు. వీటిని పరిశీలించి అర్హులైన రైతులను గుర్తించారు. ఆతర్వాత వీరి ఈకేవైసీ కూడా పూర్తిచేశారు. ఇలా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పథకానికి 3,97,938 మంది రైతులు అర్హులుగా లెక్క తేల్చారు. వీరందరి ఈకేవైసీలు అన్నీ పక్కాగా నిర్ధారించి డబ్బులు జమ చేయడానికి వీలుగా జాబితా ఖరారు చేశారు. ఇందులో కాకినాడ 1.49,764 మంది రైతులు పథకానికి అర్హత సాధించారు. అయితే ఇదివరకు ప్రభుత్వం పంపిన జాబితాను క్షుణ్ణంగా పరిశీలించగా 21వేల మంది అనర్హులుగా తేలారు. వీటిని మినహాయించి మిగిలిన రైతుల వివరాలను పరిశీలించి అర్హులుగా ఖరారు చేశారు. కోనసీమ జిల్లాలో 1,34,797 మంది రైతులు అర్హులుగా నిర్ధారణ అయ్యారు. అత్యధికంగా లబ్ధిదారులు ఐ.పోలవరం మండలంలో 6,140 మంది ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 1,13,377మంది అర్హులుగా తేలారు. 1,962మంది వివిధ కారణాలతో అనర్హులుగా అధికారులు గుర్తించారు. అయితే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 98 శాతానికి పైగా రైతుల వివరాలు ఈకేవైసీ పూర్తి అయింది. మరోపక్క పథకానికి ఇంకా కొందరు అనర్హులుగా ఉన్న నేపథ్యంలో వీరి నుంచి అర్జీలు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మ్యుటేషన్లు ఇంకా పూర్తికాని రైతులు, ఈనాం భూములు, ఆధార్ సీడింగ్ జరగని రైతులు వేగంగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. వీరి కోసం మంగళవారం నుంచి ప్రభుత్వం ఆన్‌లైన్‌లో అర్హుల పేర్లను పంపేలా వ్యవసాయ శాఖకు లాగిన్‌లో అవకాశం కల్పించింది. దీంతో స్థానిక రైతు సేవా కేంద్రాల్లో అర్జీలు స్వీకరించి పరిశీలన అనంతరం అర్హుల జాబితాలోకి చేర్చనున్నారు. అయితే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం ఖరారైన జాబితాకు అదనంగా నాలుగు వేల మంది వరకు జతయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కాగా ఉమ్మడి జిల్లాలో పథకం అమలుకు కేంద్రం ఇచ్చే డబ్బులు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ.636 కోట్ల వరకు నిధులు వెచ్చించాల్సి ఉంది.

గతంలో మాదిరి కాకుండా..

వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా పేరుతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచింది. కేవలం కేంద్ర వాటాతో కలిపి రూ.13,500 ఇచ్చి చేతులు దులిపేసుకుంది. పైగా అప్పట్లో రైతు భరోసా పేరుతో ఇచ్చిన డబ్బులు కూడా వాయిదాలపై వాయిదా వేస్తూ సకాలంలో డబ్బులు ఇవ్వకుండా అన్నదాతలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. కొందరికే డబ్బులు ఇచ్చి మిగిలిన వారికి నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయకుండా ఉసురుపోసుకుంది. నిధుల భారంతో అర్హులైన రైతులను పథకం నుంచి తప్పించేసి తూతూమంత్రంగా పథకాన్ని అమలు చేసింది. దీంతో అన్నదాతలు వైసీపీ ప్రభుత్వం తీరుపై అప్పట్లో ఎక్కడికక్కడ నిలదీసిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రైతులకు అండగా ఉండడానికి చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించారు. అర్హులైన ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 6,300 కోట్లు కేటాయించారు. అటు పథకం కూడా అర్హులైన రైతులు ఎంతమంది ఉంటే అంతమందికీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ సాకుతో కోతలు వేయకుండా అర్హులందరినీ పథకంలోకి చేర్చాలని వ్యవసాయశాఖను ఆదేశించింది. అయితే పథకం అమలు ఎప్పుడెప్పుడా అని రైతులు ఎదురుచూస్తోన్న తరుణంలో మంగళవారం కొవ్వూరులో పర్యటించిన సీఎం చంద్రబాబు రైతులకు తీపికబురు అందించారు. కేంద్రం త్వరలో ఇచ్చే డబ్బులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. దీంతో రైతుల్లో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది.

అటు సిట్టింగ్.. ఇటు ఇన్‌కం

పర్మిట్ రూం (ఫైల్)

» త్వరలో పర్మిట్ రూములు

» ఉమ్మడి జిల్లాలో 452 షాపులు

» 200 రకాల బ్రాండ్లు అందుబాటులో..

» ఆదాయం అంతంత మాత్రమే

» పర్మిట్ రూంలు లేకపోవడమే కారణం

» ప్రతిపాదనల స్థాయిలో కసరత్తు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం వచ్చి కొత్త మద్యం పాలసీ తెచ్చినా.. నాణ్యమైన సరుకు డిపోల నిండా ఉన్నా మద్యం అమ్మకాల్లో ఆదాయం మాత్రం మగతగానే ఉంది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది. దీంతో ఆదాయం ఆశాజనకంగా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్‌రూంలు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడనట్టు వదిలేస్తున్నా.. ఆదాయంలో మెరుగుపడడం లేదు. దీంతో త్వరలో పర్మిట్‌రూంలు ఇవ్వడానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. జగన్ హయాంలో ఎన్నికలు ఉంటాయని తెలిసినా.. రెండేళ్లకు బార్‌లకు లైసెన్సు ఫీజును కట్టించుకున్నారు. వీళ్లకు సెప్టెంబరు దాకా గడువుంది. దీంతో కూటమి ప్రభుత్వం ఏడాది ఆదాయం కోల్పోయింది.

బీర్లు 40 శాతం పెరిగినా..

వైసీపీ ప్రభుత్వంలో బ్రాండెడ్ మందు కావాలంటే గొంతెండిపోయేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్యం పాలసీని ఆసాంతం మార్చేసింది. దీంతో జగన్ జమానాలో పారిపోయిన అంతర్జాతీయ కంపెనీలు మళ్లీ అడుగుపెట్టాయి. లోకల్ తయారీకి స్వస్తి చెప్పి ఆయా కంపెనీల ఒరిజినల్ డిస్టిలరీల్లో తయారైన మద్యాన్ని అందుబాటులో ఉంచుతున్నారు. దరిమిలా నాణ్యమైన మద్యం అన్ని షాపుల్లోనూ దొరుకుతోంది. పైగా అధిక ధరలకూ కళ్లెం పడింది. మద్యం వ్యాపారులకు ప్రభుత్వం కమిషనూ పెంచింది. కానీ ఖజానాకు జమ అవుతున్న సొమ్ములో మాత్రం పెరుగుదల కనిపించడం లేదు. ఉదాహరణకు జిల్లాలోని రాజమహేంద్రవరం డిపోకు సంబంధించి వైసీపీ ప్రభుత్వంలోనూ, కూటమి సర్కారులోనూ అంతే ఆదాయం వస్తోంది. వేసవిలో సాధారణంగా బీర్ల అమ్మకాలు ఏరులై పారతాయి. కానీ ఈసారి ఓ 40 శాతం మేర బీర్ల అమ్మకాల్లో పెరుగుదల కనిపించినా.. ఆ మేరకు మిగతా బ్రాండ్ల మద్యం అమ్మకాల్లో తరుగుదల నమోదు కావడంతో రాబడి లెక్కల్లో మార్పు లేకుండా పోయింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి నడుస్తోంది. ఇప్పుడు పర్మిట్‌రూమ్‌లిస్తే ఆదాయం పెరగొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్నట్టే ఇప్పుడూ నమోదవుతూ ఉంది. వైసీపీ ప్రభుత్వంలో నాసిరకం మద్యం రోజుకు ఉమ్మడి తూర్పులో రూ. 10 కోట్ల మేర అమ్మకాలు ఉంటే.. ఇప్పుడు నాణ్యమైన సరుకు.. 200 రకాల బ్రాండ్లు అందుబాటులో ఉన్నా అంతే విక్రయాలు ఉండడం గమనార్హం. దీంతో మద్యం అమ్మకాల ద్వారా ఆదాయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది.

పర్మిట్ రూంలు ఇస్తే..

బార్‌లలో అదనపు ధరలు వసూలు చేస్తుండడం, పరిశుభ్రత పట్టించుకోకపోవడం వంటి కారణాలతో మద్యం షాపుల వద్ద తాగేసి వెళ్లడానికి మందుబాబులు మొగ్గు చూపుతున్నారు. అయితే పర్మిట్‌రూంలు లేకపోవడంతో సిట్టింగ్‌కి ఇబ్బందిపడుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో బార్‌లకు లైసెన్సు ఫీజును రెండేళ్లకు జమ చేసుకొంది. వాళ్లకు ఈ సెప్టెంబరు వరకూ సమయం ఉంది. దీంతో కూటమి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చినా రాబడిలో పెద్దగా ఫలితం కనిపించడం లేదు. దీంతో ఈ సెప్టెంబరు నుంచి పర్మిట్ రూంలు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్తగా బార్ పాలసీ కూడా రానుంది. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త బార్ పాలసీలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నారు. అంటే ఆ మండలానికి కేటాయించిన షాపులు మండల పరిధిలో ఎక్కడైనా పెట్టుకోవచ్చు. మండల కేంద్రాల్లో జన సంచారం ఎక్కువగా ఉంటుందని అక్కడే షాపులు పెట్టారు. దీంతో కాస్త పెద్ద గ్రామాల్లో సైతం మద్యం దుకాణం అందుబాటులోకి రాలేదు. ఇది కూడా రాబడిపై ప్రతికూల ప్రభావం చూపింది. ఇప్పుడు పర్మిట్‌రూంలు ఇవ్వడంతోపాటు మినీ మద్యం షాపులను ఏర్పాటుచేసే యోచన ఉంది.

● సరుకు ఫుల్..

వైసీపీ హయాంలో జగన్ పిచ్చి మందు అందుబాటులో ఉండేది. చీప్‌లిక్కరుకు కూడా రూ. 150 లాగేయడం జరిగేది. పైగా ఏరోజు ఏ చిత్రమైన పేరుతో అందుబాటులో ఉంటుందో తెలియని పరిస్థితి ఉండేది. డిపోల్లో కూడా నాసిరకం మద్యం మాత్రమే ఉండేది. అది కూడా రేషన్ విధానంలో షాపులకు ఇచ్చేవారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం పాలసీపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయించారు. జగన్ జమానాలో రాష్ట్రం నుంచి పరుగు పెట్టిన ఎంసీ, సియాగ్రమ్స్ వంటి అంతర్జాతీయ కంపెనీలను రప్పించారు. ఇప్పుడు టిన్ బీర్లతోసహా దాదాపు 200 రకాల బ్రాండ్ల సరుకు వస్తోంది. ఏపీఎస్‌బీసీఎల్ డిపోల నిండా మద్యం ఉంది. కానీ విక్రయాల రాబడి మాత్రం

● ఉమ్మడి జిల్లాలో 452 దుకాణాలు

తూర్పుగోదావరిలో 135, 20 బార్లు.. కాకినాడ జిల్లాలో 171, 13 బార్లు.. కోనసీమ జిల్లాలో 146 మద్యం దుకాణాలు 10 బార్లు ఉన్నాయి. మొత్తంగా 452 మద్యం షాపులు 43 బార్లు ఉన్నాయి. ప్రభుత్వం బార్లకు మినహా అన్ని షాపులకూ పర్మిట్‌రూంలు ఇవ్వాలని యోచిస్తోంది. 2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ. 5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. ఉమ్మడి తూర్పులో కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు.. మిగతావి మునిసిపాలిటీలు, పంచాయతీలున్నాయి. పర్మిట్‌రూంల ద్వారా ఏడాదికి ప్రభుత్వానికి రూ.30 కోట్ల వరకూ జమకానుంది.

గరం.. గరంగా..

జడ్పీ సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ వేణుగోపాల్, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్

» కాకినాడలో జడ్పీ సమావేశం.. హాజరైన ప్రజాప్రతినిధులు

» ఉమ్మడి జిల్లాలోని పలు సమస్యలపై అధికారుల నిలదీత

» వాకౌట్ పేరుతో వైసీపీ జడ్పీటీసీ సభ్యుల హంగామా

» సాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణపై చర్చ

» తమ వాణి వినిపించిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు 7

» డ్రైనేజీ బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ తీర్మానం

నిబంధనలు పాటించని స్కూలు బస్సులపై 34 కేసులు 7

అంగన్‌వాడీ సిబ్బంది తీరుపై ఫుడ్ కమిషన్ సభ్యుల ఆగ్రహం 7

వరద కారణంగా పాపికొండలు యాత్ర బోట్ల నిలిపివేత 7

అలలపై గుట్టలు గుట్టలుగా కొబ్బరికాయలు 6

రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్ (కాకినాడ), జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈనెల 4న కాకినాడ జేఎన్‌టీయూ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవానికి విచ్చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో బుధవారం గవర్నర్ పర్యటన సందర్భంగా కాకినాడ కమిషనర్ భావన, జిల్లా జేసీ రాహుల్‌మీనాతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ జేఎన్‌టీయూ 11వ స్నాతకోత్సవాన్ని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నరన్నారు. ఈనెల 4న మధ్యాహ్నం 12.30 గంటలకు జేఎన్‌టీయూ అతిథి గృహానికి చేరుకుంటారన్నారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని మధ్యాహ్నం 3గంటలకు స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొంటారన్నారు. ఏ లోటుపాట్లు లేకుండా అన్నిజాగ్రత్తలు తీసుకుని నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర గవర్నర్ కాకినాడ పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. డీఆర్వో వెంకట్రావు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ అంశాల పరిష్కారంపై..

ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి: జేసీ

సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

కలెక్టరేట్(కాకినాడ),జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెవెన్యూ అంశాల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో ఆయన బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావుతో కలిసి అన్ని మండలాల తహసీల్దార్లు, సర్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఎక్కువ దరఖాస్తులు రెవెన్యూ అంశాలకు సంబంధించినవి ఉంటున్నాయన్నారు. ఈ అర్జీల పరిష్కారానికి క్షేత్రస్థాయి అధికారులు దృష్టిపెట్టాలన్నారు. సక్రమంగా ఉన్న, అభ్యంతరం లేని భూముల క్రమబద్ధీకరణను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా రీసర్వే, జాయింట్ ఎల్పీలపై వచ్చిన దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలన్నారు. న్యాయస్థానాలకు, జాతీయ రహదారులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో బీఎల్వోలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నీటి తీరువా వసూళ్లు నూరుశాతం పూర్తి చేయాలన్నారు. పీజీఆర్ఎస్‌లో అర్జీల పరిష్కారం, హౌస్‌సైట్స్ వెరిఫికేషన్, రీసర్వే జాయింట్ ఎల్పీ, పట్టా సబ్ డివిజన్స్, కుల ధ్రువీకరణ పత్రాలు, ఫ్రీహోల్డ్ భూములు, నీటి తీరువా పన్నులు, పోలింగ్ కేంద్రాలు, పీ4 వంటి అంశాలపై సమీక్షించారు. సమావేశంలో కేఆర్ఆర్సీ డిప్యూటీ కలెక్టర్ రత్నకుమారి, ఏడీ సర్వేశాఖ శ్రీనివాస్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు మల్లిబాబు, శ్రీరమణి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని.. తరిమికొడదాం

రాజమహేంద్రవరంలోని గోదావరి తీరంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు(ఫైల్‌ఫొటో)

భూకాలుష్యానికి ప్రధాన కారణంగా నిలుస్తోన్న ప్లాస్టిక్ సంచులు మానవాళికి పెను సవాల్ విసురుతున్నాయి. మూగజీవాల ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. వీటి మితిమీరిన వాడకంతో పర్యావరణం ప్రశ్నార్థకంగా మారింది. ఇదే కొనసాగితే రానున్న భవిష్యత్ తరాలు అనారోగ్య సమాజంలో జీవించాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గోనె(జూట్) సంచుల వాడకం ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. ఇందులో ప్రభుత్వాల పాత్ర కన్నా ప్రజల భాగస్వామ్యం ముఖ్యం. ఇంటినుంచి బయలుదేరే ముందే గోనె సంచి పట్టుకోవడం.. రానున్న ఆరోగ్యకర సమాజానికి నాంది. నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినం సందర్భంగా బాధ్యత కలిగిన పౌరుడిగా ప్రతిజ్ఞకు పూనుదాం.

- పర్యావరణ పరిరక్షణకు నడుం బిగిద్దాం
- ప్రత్యామ్నాయంగా జూట్ లేదా గోనె సంచులు వాడదాం
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా భారీగా ప్లాస్లిక్ కవర్ల వినియోగం
- సముద్ర తీరం, గోదావరి ఒడ్డు, దేవాలయాలు ప్లాస్టిక్ మయం
- వాడకం తగ్గించాలంటున్న పర్యావరణవేత్తలు
- నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినం

ఆంధ్రజ్యోతి, కార్పొరేషన్(కాకినాడ):

ఉమ్మడి జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లతోపాటు ఇతర మున్సిపాల్టీల్లోను ప్లాస్టిక్ వాడకంపై నిషేధం ఉంది. కానీ, క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదు. సమాజంలో ప్లాస్టిక్ వాడకం సర్వసాధారణమైంది. దీనివల్ల కలిగే అనర్థాలు కళ్ల ముందు కనిపిస్తున్నా పట్టించుకోని బాధ్యతారాహిత్యం అందరిలోను కనిపిస్తోంది. ఇంటికి వెళ్లేటప్పుడు వస్తువులను సగటు వ్యక్తి ప్లాస్టిక్ సంచుల్లోనే తీసుకెళ్తున్నారు. ఇవి పర్యావరణానికి పెను ముప్పని తెలిసినా తప్పని పరిస్థితి. భూమిలో వందేళ్లయినా ప్లాస్టిక్ కవరు అలాగే ఉండిపోతోంది. అంటే దీనివల్ల ఏర్పడే నేల కాలుష్యం ఎంత ప్రమాదకరమో అర్థమవుతోంది. మనం తీసుకునే అనేక రకాల ఆహార పదార్థాల ద్వారా ప్రమాదకర రసాయనాలు కడుపులోకి వెళ్లి అనర్థాలకు దారి తీస్తున్నాయి. మనిషి నిత్య జీవితంలో ప్లాస్టిక్ సంచుల వాడకం ఓ భాగమైంది. వీటివల్ల ఎన్ని అనర్థాలున్నాయో నిపుణులు, విశ్లేషకులు, పలు అధ్యయన సంస్థలు ఎప్పటికప్పుడు వెల్లడిస్తున్నా ప్రజల్లో అవగాహన పెరగకపోగా కనీస చైతన్యం రాకపోవడం భవిష్యత్ తరాలకు ఆందోళనకర సంకేతాలు చూపుతున్నాయి. ఇదే తీరు కొనసాగితే రానున్న అతికొద్ది సంవత్సరాల్లో నేల, నీరు, నింగి కాలుష్యంగా మారి అనారోగ్య సమాజంలో జీవించాల్సి దుస్థితి ఏర్పడుతుంది.

జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం

ప్రతి మనిషికి రోజుకు 0.12 కిలోగ్రాములు వ్యర్థం వస్తుందని నిపుణుల అంచనా. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జనాభా 55లక్షలు మందికిగాను ఏడాదికి ప్లాస్టిక్ వ్యర్థం 2.3 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈస్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అయితే మనుగడ ప్రమాదకరంగా మారేలా ఉందని నిపుణులు భయపడుతున్నారు. కాకినాడ బీచ్, రాజమహేంద్రవరం గోదావరి తీరం, ఏజెన్సీ ప్రాంతం ప్లాస్టిక్ భూతానికి నిలువెత్తు నిదర్శనాలు.. ప్లాస్టిక్ వినియోగంపై పర్యాటకులకు సైతం సరైన అవగాహన లేక పర్యాటక ప్రాంతాల్లో వాటిని ఇష్టనుసారం పాడేయడంతో అందమైన ప్రదేశాలు కాస్తా.. కాలుష్య కాసారాలుగా మారుతున్నాయి. నగరాల్లో డ్రైనేజీలు సైతం ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా మురుగు ముందుకు పారక.. పూడికలు ఏర్పడి ప్రజారోగ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

మనం ఏం చేయాలంటే..

- ప్లాస్టిక్ సంచులకు బదులుగా జూట్, క్లాత్, పేపర్ బ్యాగ్స్ వాడాలి.
- ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా తాము తీసుకునే సంచులను మళ్లీ వాడతానని ప్రతిజ్ఞ చేయాలి.
- స్థానిక సంస్థలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి కార్యక్రమాలు నిర్వహించి సామూహిక చైతన్యం కల్పించాలి.

తయారీ సంస్థలకు ప్రోత్సహకాలేవి?

నార సంచులను పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ(ఫైల్)

ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గోనె, గుడ్డ సంచులతో అనేక పరిశ్రమలు ఏర్పడుతున్నాయి. వాటికి సరైన ప్రోత్సాహకాలు లేకపోవడంతో అవి అంతంతమాత్రంగానే పనిచేస్తున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాలో అనేక మంది జూట్ బ్యాగులను తయారుచేస్తున్నారు. ఆశించిన స్థాయిలో ఆదరణ కరువై బహిరంగ మార్కెట్‌లోకి రాలేకపోతున్నారు. తయారైన సంచులను రైతు బజార్లు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర వాణిజ్య సముదాయాల్లో అవకాశాలు కల్పిస్తే అందుబాటులో ఉంటాయి.

ప్రతి వ్యక్తి చైతన్యం పెంచుకోవాలి

ప్లాస్టిక్ సంచులను వాడితే కలిగే అనర్థాలపై ప్రతి వ్యక్తి చైతన్యం పెంచుకోవాలి.అప్పుడే వాటి నిషేధం పూర్తిగా జరుగుతుంది. ఇప్పటినుంచే ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా వాడకపోతే భవిష్యత్తు తరాలకు పెను ముప్పుతప్పదు. మన పిల్లలకు ఆరోగ్యకర పర్యావరణం అందించాలంటే మార్పు ఈరోజు మొదలవ్వాలి.

-భావన, కమిషనర్, కాకినాడ కార్పొరేషన్

ఇంటినుంచే సంచి తీసుకెళ్లాలి

ప్రతి వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు గోనె, గుడ్డ సంచిని తీసుకెళ్లడం నేర్చుకోవాలి. దీనివల్ల ప్లాస్టిక్ వినియోగం తగ్గించవచ్చు. ప్లాస్టిక్ కవర్లు రోడ్లపై వేయడంవల్ల మూగజీవాలు వాటిని తిని జీర్ణవ్యవస్థ పనిచేయక మరణిస్తున్నాయి.

-డాక్టర్ డి.పృథ్వీచరణ్, హెల్త్ ఆఫీసర్, మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ

అవగాహన కల్పిస్తున్నాం..

మా స్వచ్ఛంద సంస్థ తరఫున ప్లాస్టిక్ భూతాన్ని అంత మొందించ డానికి కృషిచేస్తున్నాం. పాఠశాలలు, కళాశాలలు, వివిధ ఆఫీసుల్లో, మార్కెట్లలో సదస్సులు నిర్వహిస్తూ అవగాహన కల్పించి ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్నాం.

-చెక్కా సుశీ, మైత్రేయి ఉమెన్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు

ఆర్టీసీ రైతుబజారులో ఏటీబీ మిషన్ నిరుపయోగం

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు 2024, జనవరిలో ఆర్టీసీ రైతు బజారులో ఏటీబీ(ఎనీ టైం బ్యాగ్) యంత్రాన్ని ఏర్పాటు చేశారు. యంత్రంలో పదిరూపాయిలు నోట్ పెడితే ఒక గుడ్డ సంచి బయటకు వస్తుంది. రైతు బజారుకి వచ్చే వినియోగదారులు ప్లాస్టిక్ బదులు గుడ్డ సంచులు వాడాలన్న ఆలోచన మంచిదే కాని అధికారులు మాత్రం మమ అనిపించి చేతులు దులుపుకున్నారు. దీంతో ఆ యంత్రం ఏర్పాటు చేసేందుకు సరైన స్థలం లేకపోవడంతో రైతు బజారు ఆఫీసు గదిలో ఉంచారు. దీంతో మార్కెట్‌కి వచ్చే వినియోగదారులకు ఈ యంత్రం కనిపించే పరిస్థితులు లేవు. అటు పొల్యూషన్ బోర్డు కానీ, ఇటు రైతు బజారు ఎస్టేట్ ఆఫీసర్లు కానీ పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది.

కాకినాడ రైతుబజారులో నిరుపయోగంగా జ్యూట్ బ్యాగ్స్ యంత్రం

మరిచారా..!

కింద పడి ఉన్న ఎస్వీఆర్ విగ్రహం.. ముసుగులో..

ధవళేశ్వరంలో కిందపడిన విగ్రహం

నేడు జయంతి

విశ్వనట చక్రవర్తి దివంగత ఎస్వీ రంగారావు గురించి తెలియని వారుండరు. ఆయన 107వ జయంతి నేడు. గతంలో ఎస్వీ రంగారావు విగ్రహాన్ని ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ వద్ద నెలకొల్పారు. దీన్ని స్వయంగా ప్రస్తుత మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. కొంతకాలానికి ఈ విగ్రహం ఒరిగిపోయి కింద పడిపోయింది. దాన్ని స్తంభానికి కట్టి వదిలేశారు. ప్రస్తుతం ముసుగు కప్పి ఉంచారు. కళలకు సాంస్కృతిక రాజధానిగా నిలిచిన రాజమహేంద్రవరంలో భాగమైన ఎస్వీఆర్ స్వగ్రామం ధవళేశ్వరంలో ఇలా వదిలేయడం చర్చనీయాంశమైంది. పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న దుర్గేష్ అయినా ఈ విగ్రహానికి పూర్వవైభవం తెచ్చేలా చూడాలని కళాభిమానులు, ఎస్వీఆర్ అభిమానులు కోరుతున్నారు. - స్టాఫ్ ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం

ఉప్పాడ తీరానికి కొట్టుకొచ్చిన కొబ్బరికాయలు

కాకినాడ జిల్లా ఉప్పాడ తీరానికి కొట్టుకొచ్చిన కొబ్బరికాయలు

అలలపై గుట్టలు గుట్టలుగా...

కొత్తపల్లి, జూలై2 (ఆంధ్రజ్యోతి): తుఫాన్లు, అల్పపీడనాలు ఏర్పడినప్పుడు సముద్రంలో వివిధ రకాల వస్తువులు కొట్టుకురావడం సర్వసాధారణం. సముద్రం అల్లకల్లోలంగా మారి అలలు ఎగసిపడే సమయాల్లో ఒడ్డుకు బంగారు రజను కొట్టుకురావడం పరిపాటి. అయితే కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంలో ఇందుకు విభిన్నమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సముద్రంలో అలల ఉధృతి కొనసాగుతోంది. సముద్ర అలలపై కొబ్బరికాయలు తేలియాడటాన్ని చూసిన ప్రయాణికులు తొలుత ఏదైనా సినిమా షూటింగేమో అని ఊహించారు. కానీ గుట్టలుగుట్టలుగా కొట్టుకురావడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. బీచ్ రోడ్డులో శిథిలమైన వంతెన కింద నుంచి కొబ్బరికాయలు రావడాన్ని గుర్తించారు. కొందరైతే ఆ కొబ్బరికాయలను ఉప్పాడ బీచ్ రోడ్డులో రాళ్లకేసి కొట్టి మరీ పరిశీలించడంతోపాటు ఆసక్తిగా గమనించారు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కృష్ణయ్యతో చర్చిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బలభద్రపురంలో క్యాన్సర్ వ్యాప్తిపై

సమగ్ర విచారణ జరిపిస్తాం

ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కృష్ణయ్య

అనపర్తి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో క్యాన్సర్ వ్యాప్తిపై ఎన్ఈఈఆర్ఐ సహకారంతో సమగ్ర విచారణ జరిపించి చర్యలు చేపడతామని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిక్కవోలు మండలం బలభద్రపురం, రంగంపేట మండలం నల్లమిల్లి గ్రామాల్లో కేవీఆర్ ఫెర్టిలైజర్స్, బలభద్రపురంలోని గ్రాసిమ్ ఇండస్ట్రీ, పలు పౌల్ట్రీలు, రైస్‌మిల్లుల ద్వారా వస్తున్న కాలుష్య వివరాలను చైర్మన్‌కు వివరించారు. ఏపీ పేపర్ మిల్ ద్వారా గోదావరిలోకి వదిలే వ్యర్థాలు, తుల్యభాగ నదిలో కలుస్తున్న వ్యర్థాలపైనా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాలుష్యం వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమలపై చర్యలు చేపడతామన్నారు. బలభద్రపురంలో క్యాన్సర్ వ్యాప్తికి పరిశ్రమల ప్రమేయంపై వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలన చేస్తున్నామని, త్వరలో నివేదికలు రూపొందిస్తామని చెప్పారు.


జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో వినతిపత్రం నకలు చూపిస్తున్న జడ్పీ కాంట్రాక్టర్లు

రూ.6 కోట్ల బకాయిలు చెల్లించి ఆదుకోవాలి

- జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు జిల్లా పరిషత్ కాంట్రాక్టర్ల వినతి

కాకినాడ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కోనసీమ ప్రాంతంలో జిల్లా పరిషత్ గ్రాంట్లతో రూ.6కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసినా తమకు మూడు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందిపడుతున్నామని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డివిజన్ జడ్పీ కాంట్రాక్టర్లు వాపోయారు. బుధవారం వారు ఈ మేరకు కాకినాడ జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సంతకాలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. అమలాపురం డివిజన్ జడ్పీ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్లాడి వెంకటరమణ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇస్తే ఆర్థిక ప్రోత్సాహం

- యజమానికి, ఉద్యోగికీ లబ్ధి
- కొలువుల కల్పనే ధ్యేయంగా కొత్త పథకం
- పీఎఫ్ రీజనల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

రాజమహేంద్రవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొలువుల కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పథకాన్ని అమలు చేస్తోందని పీఎఫ్ రీజనల్ కమిషనర్-2 కె.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఈ పథకానికి సంబంధించి పలు వివరాలు వెల్లడించారు. 'ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఈఎల్ఐ)ం' పేరుతో అమలు చేసే ఈ కొత్త పథకానికి సంబంధించి ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించిందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అటు యజమానులకు, ఇటు ఉద్యోగులకు కూడా ఆర్థికంగా మేలు చేకూరుతుందని చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య కొత్తగా ఉద్యోగులను నియమించుకుంటే యజమానులకు నెలకు రూ.3వేలు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. ఇలా రెండేళ్లు ఇస్తారని, తయారీ రంగానికైతే నాలుగేళ్లపాటు ఈ ప్రోత్సాహం ఇస్తారన్నారు. ఉద్యోగులకు ఆరు నెలలకు రూ.7,500, ఏడాది గడిచాక రూ.7,500 డీబీటీ విధానంలో నేరుగా వారి బ్యాంకు ఖాతాకే జమ అవుతుందన్నారు. అయితే తప్పనిసరిగా ఈపీఎఫ్‌లో ఎన్‌రోల్‌మెంట్ చేయించుకోవాలని చెప్పారు. ఆయా ఉద్యోగులు అంతకు ముందు వేరొకచోట ఉద్యోగిగా పనిచేసి ఉండకూడదన్నారు. టర్నోవర్‌తో సంబంధం లేకుండా ఆయా కంపెనీలకు ఈ ఆర్థిక చేయూత అందుతుందని తెలిపారు. ఉద్యోగికి జీతంగా నెలకు రూ.10వేల వరకు ఇస్తే రూ.వెయ్యి, రూ.10వేల నుంచి రూ.20వేల వరకు ఇస్తే రూ.2వేలు, ఆపైబడి రూ.లక్ష వరకు జీతం ఇస్తే రూ.3వేలు ఆయా యాజమాన్యాలకు జమ అవుతుందని వివరించారు. తమ పరిధిలోకి వచ్చే ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, యానాంలోని ఔత్సాహికులు, వ్యాపారులు, యాజమాన్యాలు ఉద్యోగ కల్పనకు చొరవ చూపడం ద్వారా లబ్ధి పొందాలని కోరారు. కొత్త వ్యాపారం/సంస్థ ఏర్పాటు చేసినా ఉద్యోగాలు కల్పిస్తే ఈ పథకం వర్తిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు పీఎఫ్ కార్యాలయాల్లో సంప్రదించాలని వెంకటేశ్వర్లు సూచించారు.

తలుపులమ్మ అమ్మవారికి సారె సమర్పణ

తుని రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లోవ దేవస్థానంలో ఆషాఢ మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ద్రాక్షారామ శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి దేవస్థానం నుంచి ఆలయ సహాయ కమిషనరు దుర్గాభవాని అమ్మవారికి చీర, సారె సమర్పించారు. ఆమెకు లోవ దేవస్థానంలో అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో దుర్గాభవానీకి పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి శేష వస్త్రాలతో సత్కరించారు.

తలుపులమ్మ అమ్మవారికి సారె సమర్పిస్తున్న ద్రాక్షారామ భీమేశ్వరాలయ సహాయ కమిషనరు దుర్గాభవాని

అరట్లకట్టలో డోర్ నెంబర్ల ఏర్పాటుపై రగడ

కరప, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం అరట్లకట్ట పంచాయతీ పరిధిలో బుధవారం కొంతమంది వ్యక్తులు ఇంటింటికీ డోర్ నెంబర్లు ఏర్పాటుచేస్తామంటూ ప్రజల నుంచి రూ.50 చొప్పున వసూలుచేయడం వివాదాస్పదమైంది. క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ బోర్డులు ఏర్పాటుచేస్తామని నమ్మబలికి తీరా సాధారణ రేకు బోర్డులను తగిలించి వాటిపై మార్కర్ పెన్‌తో నెంబర్లు వేయడాన్ని పలువురు వ్యతిరేకించారు. దీనిపై సంబంధిత వ్యక్తులను నిలదీయగా కాజులూరు మండలానికి సంబంధించిన ఒక ఆర్డర్ కాపీని చూపించారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు కరప మండలానికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు ఏమైనా ఉంటే చూపించాలని ప్రశ్నించగా వారు తెల్లముఖం వేశారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావును వివరణ కోరగా... ఇళ్లకు డోర్ నెంబర్ల ఏర్పాటుకు ఒక వ్యక్తి జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆర్డర్ పొందాడన్నారు. బలవంతమేమీ లేదని, ప్రజల ఇష్టంమేరకే ఇళ్లకు డోర్ నెంబర్లు వేస్తామన్నారు. మార్కర్ పెన్‌తో నెంబర్లు వేయడం కరెక్ట్ కాదని, విచారించి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

అవకతవకలకు పాల్పడిన అధికారులపై విచారణకు ఆదేశం

కాకినాడ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరంగిలోని సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర హాస్టల్ నెం.3లో 2019 లో ఏసీబీ గుర్తించిన పలు అవకతవకలపై ప్రభుత్వం విచారణాధికారిని నియమించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణాధికారిగా అమరావతిలోని సాంఘిక సంక్షేమ శాఖ డీడీగా పని చేస్తున్న జీవపుత్ర కుమార్‌ను నియమించింది. అప్పట్లో ఇక్కడ ఏసీబీ జరిపిన విచారణలో అవకతవకలకు బాధ్యులుగా పలువురు అధికారులను గుర్తించింది.

మత్స్య శాఖ కాకినాడ జాయింట్ డైరెక్టర్‌గా ఎఫ్ఏసీ హోదాలో పనిచేసి రిటైరైన పీవీవీ సత్యనారాయణపై విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఈయన ఇన్‌చార్జి జేడీగా పనిచేసిన సమయంలో క్యాష్ బుక్‌ల నిర్వహణలో విఫలమయ్యారు. ఈ అక్రమాలపై విచారణకు అమరావతి లైవ్‌స్టాక్ డవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈవో శ్రీనివాసరావును విచారణాధికారిగా నియమించారు.

పశుసంవర్థక డిప్లొమా

దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

తిరుపతి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా నడిచే ఎస్వీ వెటర్నరీ వర్సిటీ పరిధిలోని యానిమల్ హజ్బెండరీ పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 7వ తేదీ వరకు పొడిగించినట్టు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవికుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ, అనుబంధ కళాశాలలో రెండేళ్ల కాలవ్యవధితో ఆంగ్ల మాధ్యమంలో ఆఫర్ చేసే ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఇతర వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ 'ఎస్వీవీయూ.ఈడీయూ.ఇన్'ని సంప్రదించాలని కోరారు.

నేడు మరిడమ్మ అమ్మవారికి కుంభం

పెద్దాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురంలో మరిడమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి అమ్మవారికి కుంభం వేయనున్నట్టు దేవస్థానం సహాయ కమిషనరు కురం విజయలక్ష్మి తెలిపారు. కుంభం మహా నివేదన సందర్భంగా ఆ రోజు అమ్మవారి దర్శనం ఉండదని, సంప్రోక్షణ అనంతరం ఈ నెల 5న దర్శనం ఉంటుందని చెప్పారు.

ఆగ్రహా'వేశాలు'

- వాకౌట్ పేరుతో వైసీపీ జడ్పీటీసీల హంగామా
- ఐదు నిమిషాల్లోనే తిరిగి సమావేశానికి హాజరు
- వైసీపీ జెడ్పీటీసీల మధ్య బయటపడిన విభేదాలు
- వైస్ చైర్మన్ అనుబాబుతో సొంత పార్టీ జడ్పీటీసీల వాగ్వాదం
- జడ్పీ సమావేశంలో సమస్యల వాణి వినిపించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- సాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణపై చర్చ
- డ్రైనేజీ బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ తీర్మానం
- ఉమ్మడి జిల్లాలోని పలు సమస్యలపై అధికారుల నిలదీత

ఉమ్మడి జిల్లా జడ్పీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు

కాకినాడ/కాకినాడ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వరదాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా జడ్పీ సమావేశంలో సాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణపై ప్రధానంగా చర్చ సాగింది. డ్రైనేజీ బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ తీర్మానం చేశారు. రైతులకు ధాన్యం సొమ్ము చెల్లించాలంటూ సభ్యులు కొద్దిసేపు వాకౌట్ చేశారు. కాకినాడ జడ్పీ కార్యాలయంలోని జీఎంసీ బాలయోగి సమావేశ మందిరంలో బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ విచ్చేశారు.

పరిశ్రమల కాలుష్యంపై..

రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్ర బోస్, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కుడుపూడి సూర్యనారాయణ, తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. జడ్పీ సమావేశంలో పలు అంశాలపై ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు వాణి వినిపించారు. పరిశ్రమల కాలుష్యంతో తుల్యభాగ నీరు విషతుల్యమవుతుందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వీర్రాజు మండిపడ్డారు. పరిశ్రమల కాలుష్య నివారణ చర్యలు కచ్చితంగా ఆ మలు చేయాలని పట్టుబట్టారు. దీనిపై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాం తి మాట్లాడుతూ తుల్యభాగ కాలుష్య సమస్యపై పొల్యూషన్ బోర్డు పరిశీలి స్తోందని, కాలుష్య నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. కూనవరం డ్రెయిన్ చల్లపల్లి- చింతలపూడి లాకుల వరకూ ఉప్పునీరు వెనుకకు తన్నుకురావడం వల్ల పంటలకు ఏటా ఎకరాల్లో నష్టం దెబ్బతింటోందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పిం చాలని కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ ఆ జిల్లా అధికారులను సూచించారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కా లువలు, డ్రైన్ల ఆధునీకరణ, డ్రైనేజీ బోర్డు అవసరమని పలు వురు సభ్యులు ప్రస్తావించగా ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరదామని జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వ సభ్య సమావేశం ఏ క గ్రీ వ ంగా ఆమోదించింది.

నీటి విడుదలపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిలదీత..



మాట్లాడుతున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోదావరి డెల్టాలకు విడుదల చేసినట్టే మెట్ట ప్రాంతంలోని ఏలేరు, భూపతిపాలెం, ముసురుమిల్లి ప్రాజెక్టులు, పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్ట్‌ల కింద ఉన్న రెండు లక్షల ఆయకట్టుకు జూన్ ఒకటో తేదీ నుంచి ఎందుకు నీరు విడుదల చేయలేదని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులను నిలదీశారు. ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయం లేక రైతులు ఇబ్బం దులు పడుతున్నారని, దీనికి పరిష్కారంగా మెట్టప్రాంతంలో ప్రత్యేక ఇరిగేషన్ డివిజన్ ఏర్పాటు అవసరమన్నారు. కాలువలో మానవ విసర్జితాలను వదులుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని కుడుపూడి సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ వివరణ ఇస్తూ జూన్ ఒకటో తేదీ నాటికి పురుషోత్త పట్నం వద్ద కనీస నీటిమట్టం స్థాయి 14 అడుగులకు దిగువన ఉన్నందున ఎత్తిపోతల ద్వారా మెట్టప్రాంతానికి నీటి విడుదల సాధ్యపడలేదని, ప్రస్తుతం 14.5 స్థాయికి జలాలు ఉన్నందున పుష్కర ద్వారా రేపటి నుంచి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. అలా గే మిగిలిన ప్రాజెక్టుల నుంచి జూలై 15 నుంచి నీరు విడుదల చేస్తా్మన్నారు. ఇరిగేషన్, పంచాయతీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కాలువలో మానవ విసర్జితాలు కలవకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

వాకౌట్ అంటూ వెళ్లి.. వెంటనే తిరిగొచ్చి..

సభ ప్రారంభంలోనే ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రైతులకు ధాన్యానికి సంబంధించిన సొమ్ములు అందలేదని, దానికి నిరసనగా సభ్యులందరూ వాకౌట్ చేస్తున్నామని చెప్పారు. దీంతో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్.. ముందు సమస్యలపై చర్చిద్దామని చెప్పినా.. సభ్యులు వినిపించుకోకుండా వాకౌట్ చేశారు. దీంతో చేసేదేమీ లేక ఎంపీ బోస్ కూడా వారిని అనుసరించాల్సి వచ్చింది. ఆదే కొంతసేపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసినా.. ఎవరూ పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక తిరిగి సమావేశానికి హాజరై వారి సీట్లలో ఆసీనులయ్యారు. ఈ సమయంలోనే వైసీపీ జడ్పీటీసీలు, జడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు మధ్య వాగ్వాదం జరిగింది. సొంత పార్టీ సభ్యులు వాకౌట్ చేస్తున్నా ఆయన పట్టించుకోకుండా సభలో ఉండిపోవడంపై కొంతమంది జడ్పీటీసీలు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై వైసీపీ అధిష్ఠానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న రాజ్యసభ ఎంపీ బోస్

పలు సమస్యల ప్రస్తావన

ఉమ్మడి జిల్లాలోని సాగునీటికాలువలు, డ్రైన్ల ఆధునీకరణ, డ్రైనేజీ బోర్డు అవసరమని పలువురు ప్రస్తావించగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరదామని జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇటీ ఆధార్ నం బరుతో 9 కరెంటు మీటర్లు ఉండడం వల్ల కొంతమందికి తల్లికి వందనం మంజూరు కావడం లేదని, పంచాయతీ లకు 2023 నుంచి స్టాంపు డ్యూటీ జమకాక జనరల్ ఫం డ్ ఉండడం లేదని, రైతులకు ధాన్యం సొమ్ము సత్వరం చెల్లించాలని, గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణతో సీజనల్ వ్యాధులను నివారించాలని, మండలాల్లో చేపట్టే వివిధ పనులకు చెల్లింపులు జరపాలని జడ్పీటీసీలు కోరారు. రౌతులపూడి మండలంలోని గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్యపరిరక్షణకు రెండువారాలు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కాకినాడ కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాఖాధికారులు పాల్గొన్నారు. తొలుత రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలుపుతూ 2నిమిషాలు మౌనంపాటించారు.

పోశమ్మ గండి బోట్ పాయింట్ వద్ద నిలిచిన పర్యాటక బోట్లు

పాపికొండలు యాత్ర బోట్ల నిలిపివేత

దేవీపట్నం/ వీఆర్‌పురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గోదావరి నదికి వరద నీరు పెరుగుతున్న నేపథ్యంలో అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో పోశమ్మ గండి బోట్ పాయింట్ నుంచి పాపికొండలు విహార యాత్రకు వెళ్లే పర్యాటక బోట్లను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. వర్షంతోపాటు గోదావరి నీటిమట్టం పెరుగుతున్న కారణంగా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నామని, త్వరలో తదుపరి తేదీని వెల్లడిస్తామన్నారు. బుధవారం పాపికొండలు విహార యాత్రకు వెళ్లేందుకు ముందుగా టిక్కెట్లను రిజర్వేషన్ చేసుకున్నవారు వెనుతిరగక తప్పలేదు. పాపికొండలు పేరంటాలపల్లి విహారయాత్ర కూడా తాత్కాలికంగా ఆపేశారు.

గోదావరికి చేరుతున్న వరదనీరు

దేవీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాలైన మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో గత కొన్ని రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వరదనీరు పోటెత్తి ప్రవహించడంతో గోదావరి నదికి వరదనీరు చేరింది. దీంతో అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో గోదావరి పరివాహక ముంపు ప్రాంతాలైన కొండ మొదలు, న డిపూడి, తెలిపేరు, గొందూరు, కచ్చులూరు, సద్ద కొండ, మంటూరు, మాడిపల్లి, మూలపాడు, అ గ్రహారం, దేవీపట్నం, తొయ్యేరు, పూడిపల్లి, పోశ మ్మగండి తదితర గ్రామాలను ఆనుకుని వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. పోశమ్మగండి అమ్మవారి ఆలయం వద్ద వరద నీరు చేరింది. గురువారం ఆలయంలోకి చేరే అవకాశం ఉంది.

దూసుకొచ్చిన విద్యుత్ వైర్లు.. తప్పించుకున్న యువకులు..

సీసీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యం

విద్యుత్‌వైర్లతో రోడ్డుపై పడ్డ కొబ్బరిచెట్టు

ఆలమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి వద్ద బిలకల పాడు-చుళ్ల రోడ్డులో బుధవారం పెద్ద ప్రమాదం తప్పింది. ఈ రోడ్డులో ఇద్దరు యువకులు మాట్లాడుకుంటుండగా రోడ్డు పక్కనే ఉన్న కొబ్బరిచెట్టు ఒక్కసారిగా కూలి 11 కేవీ విద్యుత్ వైర్లపై పడింది. ఆ వైర్లు తమ మీదకు దూసుకురావడం గు ర్తించిన యువ కు లు క్షణా ల్లో త ప్పి ంచుకున్నారు. ఈ దృశ్యం అక్కడ ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయింది. అలా పెద్ద ప్రమాదం తప్పింది. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్‌లైను సరిచేశారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE

గవర్నమెంట్ రిజిస్టర్ పెన్షనర్లకు (కేంద్ర/రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగులకు (కేంద్ర/రాష్ట్ర) సులభ వాయిదా పద్ధతిలో మెరుగైన ఫైనాన్స్ చేయబడును. మెరుగైన ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. Cell: 9550648668

AJD:207846

వధువు కావలెను

37 సంగాల ఆర్థికంగా బాగా స్థిరపడిన వైశ్యర్ (రెడ్డి) వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు వున్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు నో డౌరీ సెల్: 6301943220, 8008440189

AJD:

కావలెను

కాకినాడ మెయిన్ రోడ్డులో Jewelry & Textiles షోరూంలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. Qly: Inter Salary 16 వేలు, డ్రైవర్ 18వేలు, ఏజెంట్ సెల్స్ ఎక్సిక్యూటివ్‌గా అనుభవం కలవారు కావలెను. కాలేజీ రూ.22,000/- మరియు కాకినాడలో ఒక ఇంట్లో వంట మనిషి ఇంటిలో పనులు చేయుటకు 35 సంగాల లోపు ఆడ వంట మనిషి కావలెను. జీతం రూ.20వేలు కాకినాడ వారికి ప్రాధాన్యత ప్రభుత్వ ఉద్యోగం. సెల్: 6301943220, 8008440189

AJD:

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

షాహీన్ (ఫైల్)

కాకినాడ క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు యువకులు వివిధ కారణాలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. కాకినాడ గాంధీన గర్ ఎల్ఐసీ కాలనీకి చెందిన షాహీన్ (22) ఓ యువతిని ప్రేమించాడు. అయితే ఆమె గత కొన్నిరోజులుగా షాహీన్‌తో మా ట్లాడటం మానేసింది. ఈ క్రమంలో ఆ యువకుడు గత వారం రోజులుగా అన్యమనస్కంగా ఉంటున్నాడు. అ యితే బుధవారం తల్లి శాంతకుమారి బయటకు వెళ్లిన సమయంలో షాహీన్ ఇంటి తలుపు గడియ పెట్టుకుని ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

మనస్తాపంతో మరొకరు...

రాజు (ఫైల్)

కాకినాడ ప్రతాప్‌నగర్ అమ్మతాపురం గేటు సమీపంలో నివసిస్తున్న నల్లా రాజు (29)కు భార్య అనిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే అతడు చేసిన అప్పులు తీర్చలేక అప్పులిచ్చిన వారి ఒత్తిళ్ల తట్టుకోలేక తీవ్ర మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యంలో బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో దుప్ప టితో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించారు. టూటౌన్ సీఐ మజ్జి అప్పలనాయుడు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలు పాటించని స్కూలు బస్సులపై 34 కేసులు

రూ.1.58 లక్షలు జరిమానా

కాకినాడలో స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారులు, పోలీసులు

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యాసంస్థలు ప్రారంభంకావడంతో కాకినాడ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులపై రవాణా శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. ఇప్పటికే పలు బస్సులకు ఫిట్నెస్ పూర్తి చేసుకోగా, మిగిలిన బస్సులు ఫిట్నెస్ పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆర్టీవో శివారెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా తనిఖీలు నిర్వహించి పలు కేసులు నమోదు చేశారు. కాకినాడ అన్నమ్మ ఘాటీ సెంటర్, అచ్చంపేట జంక్షన్, పెద్దాపురం, కత్తిపూడి, జగ్గంపేట వంటి పలు ప్రాంతాల్లో ప్రైవేటు స్కూల్ బస్సులను ఆపి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. 2రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో ఎటువంటి నిబంధనలు పాటించని వివిధ పాఠశాలల బస్సులపై 34 కేసులు నమోదు చేసి రూ.1.58 లక్షలు జరిమానా విధించామని డీటీసీ శ్రీధర్ తెలిపారు. అవసరమైతే ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అందరూ వాహనాల సర్టిఫికెట్లను లైసెన్సులను పరివాహన యాప్ లేదా డీజీ లాకర్ యాప్‌లు డౌన్లోడ్ చేసుకుని వాటిలో భద్రపరుచుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు ప్రస్తావ్రాలను అడిగినప్పుడు వాటిని చూపిస్తే సరిపోతుందని ఆ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. వాహనాలు తనిఖీచేసే పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తనిఖీల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి.వి.మురళీకృష్ణ, ఎస్.సవిత, బి.శ్రీనివాస్, కే.ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్.గౌరీ శంకర్, ఎం.కళాజ్యోతి, కెవి.నాగేంద్ర పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది తీరుపై ఫుడ్ కమిషన్ సభ్యుల ఆగ్రహం

షోకాజ్ నోటీసుల జారీకి ఆదేశం

కొరుపల్లి అంగన్‌వాడీలో నిల్వ గుడ్ల వినియోగంపై సిబ్బందిని నిలదీస్తున్న సభ్యులు

కరప, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం కొరుపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ.లక్ష్మీరెడ్డి, జె.క్రిష్ణకిరణ్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కేంద్రంలో చిన్నారులకు నిల్వ గుడ్లను పెట్టడాన్ని గుర్తించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రంలో ఇన్‌టెన్ ఇండెంట్ ఉండదం, హాజరుశాతం తక్కువగా ఉండడం, ఏదారి గా రికార్డులను నిర్వహించకుండా ఫీల్డ్ లోకి పంపకుండా అధికారుల పర్యవేక్షణ లోపించడంతో తదితర లోపాలను గుర్తించి సిబ్బందిని నిలదీశారు. కేంద్ర నిర్వహణను గాలికొదిలేశారని, నిల్వ గుడ్లను పెడుతూ చిన్నారుల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారని, పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్ పత్తాలేకుండా పోయారని సభ్యులు పేర్కొన్నారు. దీనికి బాధ్యులైన సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తకు షోకాజ్ నోటీసులు జారీచేయమని ఆదేశించారు. కొరుపల్లి రేషన్ దుకాణాన్ని సందర్శించి స్టాక్ రిజిష్టర్, సరుకు నాణ్యతను పరిశీలించారు. అనంతరం వాకాడ, కూరాడ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి సరుకు నాణ్యతపై సంతృప్తి వ్యక్తంచేశారు. కూరాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సన్నబియ్యం ఉండి కూడా పోర్టిఫైడ్ రైస్‌ను వండి వడ్డించడంపై ఆగ్రహించిన కమిషన్ సభ్యులు సంబంధిత హెచ్ఎంకు షోకాజ్‌నోటీసు జారీచేశారు. ఈ తనంతరం వేగంగా ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి రికార్డులను, అందులో స్టాక్‌ను పరిశీలించారు. బియ్యం బస్తాల్లో తరుగు ఉండడాన్ని గుర్తించి దానికి గల కారణాలపై ఆరాతీశారు. ఐసీడీఎస్ సీడీపీవో యాసరపు లక్ష్మి, పౌరసరఫరాల డీఎస్‌వో నాయుడు వెంకటేశ్వరావు, ఎంఈవో కొప్పల బులిక్రిష్ణవేణి, సివిల్ సప్లయిస్ డీటీ జి.వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

హామీలను గాలికొదిలేసిన ప్రభుత్వం

ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త బొత్స సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న బొత్స

అమలాపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేందుకు ప్రతీ నాయకుడు, కార్యకర్త ఇంటింటికీ వెళ్లాలని ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. హామీల అమలుకై ప్రభుత్వాన్ని నిలదీయడమే ప్రతిపక్ష లక్ష్యమని గు ర్తించాలన్నారు. ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఈదరపల్లి ఎన్‌ఆర్ ఫంక్షన్ హాలులో బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ పేరిట బుధవారం వైసీపీ జిల్లాస్థాయి విస్తృత సమావేశం జిల్లాశాఖ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా బొత్స మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కలిసి బాండ్ పేపర్లపై సంతకం పెట్టి మరీ సూపర్-6 పథకాలపై హామీఇచ్చి ప్రజలను నిలువునా మోసం చేశారని విమర్శించారు. తల్లికి వందనం కోసం ఎన్నికల ముందు వైసీపీ పోరాటం చేస్తే ఇప్పటి వరకు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. హామీల అమలు చేయకపోతే మెడలు వంచి మీతో చేయిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్ సూచన మేరకు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ పై నియోజకవర్గ, మండలస్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసి నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, మాజీ మంత్రులు పినిపే విశ్వరూప్, గొల్లపల్లి సూర్యారావు, చెల్లుబోయిన వేణు, కోఆర్డినేటర్లు తోట త్రిమూర్తులు పిల్లి సూర్యప్రకాష్, పొన్నాడ సతీష్‌కుమార్, గన్నవరపు శ్రీను, పినిపే శ్రీకాంత్, మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, జక్కంపూడి రాజా, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, వీకే రావు, జక్కంపూడి గణేష్, పితాని బాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి తదితరులుపాల్గొన్నారు.

ఏపీ అటవీశాఖ ఐటీ సలహాదారుడిగా నాగబాబు

డిప్యూటీ సీఎం పవన్‌తో నాగబాబు

పి.గన్నవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వ అటవీశాఖ ఐటీ సలహాదారుడిగా అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఉడిమూడి గ్రామానికి చెందిన పెన్మమత్స నాగబాబు నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంగళవారం రాత్రి ఉత్తర్వులు అందినట్టు నాగబాబు తెలిపారు. నాగబాబు జనసేన ఆవిర్భావం నుంచి ఐటీ విభాగంలో కీలకపాత్ర పోషిస్తు పార్టీకి విశేష సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వంలో కీలక పదవి రావడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పాటు రాజోలు, పి.గన్నవరం ఎమ్మెల్యేలు దేవ వరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ, మంత్రి కందుల దుర్గేష్, జనసేన ఎమ్మెల్యేల తో పాటు స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్య నారాయణకు నాగబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల జనసేన నాయకులు ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, వాసంశెట్టి కుమార్, యడ్ల ఏసుబాబు రావు, యల్లమిల్లి కృష్ణవేణి, తాటికాయల శ్రీనివాస రావు, షేక్ దొరబాబు, సూరయ్యకూసు, సాయిబాబు, రాజేంద్రప్రసాద్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

పోక్సో కేసులో నిందితుడికి రిమాండ్

కరప, జూలై 2(ఆంధ్రజ్యోతి): పోక్సో కేసులో నిందితుడిని బుధవారం అరెస్ట్ చేసి కాకినాడ స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఫర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టులో హాజరుపరచగా కోర్టు 14రోజుల రిమాండ్ విధించిందని కరప ఎస్ఐ తోట సునీత తెలిపారు. కాకినాడ జిల్లా కరపలో ఉంటున్న రాజస్థాన్‌కు చెందిన కుటుంబంలోని బాలికను ఇదే గ్రామానికి చెందిన బుద్ధాల మణికంఠ అనే యువకుడు మాయమాటలు చెప్పి గత నెల 8న అపహరించుకుపోయాడు. దీనిపై తొలుత బాలిక అదృశ్యం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని ఎస్ఐ చెప్పారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక పోలీస్ టీమ్ అనంతపురం జిల్లా హిందూపూర్‌లో ఉన్న సదరు బాలికను కనుక్కొని తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. బాలిక స్టేట్మెంట్ ఆధారంగా నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశామన్నారు. కాకినాడ సబ్‌డివిజన్ ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ దేవరాజ్‌మనీష్ సమక్షంలో నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు.

వైసీపీ అధికార ప్రతినిధిపై కేసు

కాకినాడ రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని గైగోలుపాడుకు చెందిన అనసూరి వెంకటరమణ, కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు 49వ డివిజన్ గైగోలుపాడులో ఇల్లు నిర్మించగా.. ఆ ఇంటి నిర్మాణంపై ఈ ఏడాది ఏప్రిల్ 28న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి సహకారంతో నకిలీ పత్రాలు సృష్టించి సుంకర విద్యాసాగర్, మాధవకృష్ణ సహకారంతో కొంతభూమిని తనపేరిట నకిలీ రిజిస్ట్రేషన్ చేశారని 2025 ఏప్రిల్ 28న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్డీవో విచారణ చేసి మే24న కలెక్టర్‌కు సమర్పించిన నివేదికలో నకిలీవని నిర్ధారించారు. 162/1,2,3 163/1,2,లలో సుమారు 1 ఎకరం 50సెంట్ల వారసత్వభూమి ఉండగా నకిలీ దరఖాస్తులో పేర్కొన్నారు. కాకినాడ మాజీ మేయర్ భర్త, వైసీపీ అధికార ప్రతినిధి సుం కర విద్యాసాగర్, ఆతడి సోదరుడు మాధవకృష్ణపై సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో పోర్జరీ, చీటింగ్, భూఆక్రమణ కింద కేసు నమోదైంది.

కారు ఢీకొని వ్యక్తి మృతి

చంద్రశేఖర్ (ఫైల్‌ఫొటో)

ఏలేశ్వరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించాడు. ఏలేశ్వరం పట్టణానికి చెందిన చెప్పుల షాపు యజమాని గూడ పాటి నాగ సత్యచంద్రశేఖర్ (44) షాపు నిర్మాణం నిమిత్తం తెల్లవారుజామున నల్లమెట్ల లోడు రావడంతో రోడ్డుపై వెళ్తుండగా యర్రవరం నుంచి నర్సీపట్నం వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో మృతి చెందాడని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు చేరుకుని మృతదేహాన్ని ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామలింగేశ్వరరావు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు

పిఠాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలో జరిగిన చోరీ కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ పిఠాపురం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎం. విజయాపద్మశ్రీ బుధవారం తీర్పు చెప్పారు. పిఠాపురం రైల్వేస్టేషన్ సమీపంలో గల కనకదుర్గమ్మ ఆలయంలో 2024 జూన్ 22న 16 గ్రాముల బంగారు నగలు చోరీకి గురయ్యాయి. దీనిపై ఆలయ ఈవో మూరామోహన్ కేసు నమోదు చేసిన పోలీసులు చోరీకి పాల్పడిన కిర్లంపూడి మండలం భూపాలపట్టణానికి చెందిన తలిసెట్టి శ్రీనును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో 2 సెక్షన్ల కింద రెండేళ్ల చొప్పున జైలుశిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు చెప్పారు. ఏకకాలంలో జైలుశిక్ష అనుభవించే వెసులుబాటు కల్పించారు. రూ.1000 జరిమానా చెల్లించలేని, రేకుంటే 15 రోజుల జైలు శిక్ష విధిస్తామని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీలు ఎలిజాలా రోజా, జగదీష్ వాద నలు వినిపించగా సాక్షులను కోర్టు కానిస్టేబుల్ ఎండీ ఖరీం, పట్టణ ఎస్ఐ మణికుమార్ కోర్టులో ప్రవేశపెట్టారు. కేసును దర్యాప్తు చేసిన సీఐ శ్రీనివాస్, ఏపీపీలను కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు.

గొల్లప్రోలు చోరీ ఘటనపై పోలీసుల దర్యాప్తు

గొల్లప్రోలు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎలక్ట్రికల్ షాపులో యజమాని సామాన్ల కోసం ఆఫీ లోపలకు వెళ్లగానే క్యాష్ బాక్స్‌లో నగదు తీసుకుని గుర్తు తెలియని ఆగంతుకుడు పరారైన ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలు ఆధారంగా ఈ దర్యాప్తు చేపట్టారు. పిఠాపురం, సామర్లకోట, తాళ్లరేవు, తుని తదితర ప్రాంతాల్లో జరిగిన దొంగతనాలతో పోలిస్తే తేడా ఉందని ఇటీవల కాలంలో జరిగిన చోరీల కోణంలోనూ కూడా దర్యాప్తు చేయనున్నారు. అక్కడ సీసీ పుటేజీలు ఉంటే వాటిని కూడా పరిశీలించాలని పోలీసులు భావిస్తున్నారు. ఇంకా ఎక్కడెనా జరిగినవాటిని ఆ కారణంగా చేశారా.. ఇతరత్రా ఎవరైనా ఉన్నారా తదితర అంశాలను పరిశీలిస్తున్నారు.

శంఖవరంలో డెంగ్యూ

శంఖవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా శంఖవరం దలితవాడకు చెందిన మహిళకు డెంగ్యూ ఎన్ఎస్1 పాజిటివ్ రావడంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. 4 రోజులుగా జ్వరంతో ఇబ్బంది పడుతున్న మహిళకు రౌతులపూడి ఆసుపత్రిలో పరీక్షలు చేయగా పాజిటివ్ వచ్చిందని వైద్యుడు రాజీవ్ తెలిపారు. గ్రామంలో పాగింగ్‌ చేసి పా ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్నామన్నారు.

శంఖవరంలో పారిశుధ్య పనులు

కాకినాడ

నేడు ఉచిత వైద్య శిబిరం

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ క్రిస్టియన్స్ డే సందర్భంగా కోస్టల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి నగరంలోని దుమ్ములపేట శ్రీరామ్ సెంటర్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఫెలోషిప్ నాయకుడు రెవరెండ్ డి.చార్లెస్ తెలిపారు. గుండె, దంత, నేత్ర సంబంధిత పరీక్షలతో పాటు జనరల్ చెకప్ కూడా చేస్తారని ఆయన చెప్పారు.

తాళ్లరేవు మండలం గాడిమొగలో పథకాల కరపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే సుబ్బరాజు

కాకినాడ రూరల్ ఇంద్రపాలెంలో పాల్గొన్న శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, ఇంద్రపాలెంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు సతీష్‌బాబు

సుపరిపాలనలో తొలి అడుగు...

తొలి రోజు విజయవంతం

ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన టీడీపీ నేతలు

పెద్దాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇంటింటా సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని తిరుపతి గ్రామంలో బుధవారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌తో కలిసి పాల్గొన్నారు. తొలుత శృంగార వల్లభస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలో భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే తనయుడు నిమ్మకాయల రంగనాగ్, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు మొయిళ్ల కృష్ణమూర్తి, నియోజకవర్గ పరిశీలకుడు బోళ్ల వెంకటరమణ, నూనే రామారావు, అడబాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ సిటీ (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సమర్థవంతంగా నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన 6, 24 డివిజన్లలో పర్యటించారు. నాయకులు గదుల సాయిబాబు, ఎంఏ తాజుద్దీన్, వొమ్మి బాలాజీ, పలివెల అనంతకుమార్, పాలిక నాని, పోలిపల్లి జగన్, కేవీఎస్ మూర్తి, పెదపూడి కుమార్, బుంగా నాగరాజు, పిల్లి శివ, బత్తుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం తొలిరోజు విజయవంతమైంది. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. జగన్ అయిదేళ్ల పాలనలో చేసిన అరాచకాలతో రాష్ట్రం నష్టపోయిందని, అయినా అనేక సంక్షేమ కార్యక్రమాలను సీఎం చంద్రబాబు అమలు చేసి చూపిస్తున్నారని వివరించారు. పథకాలు ఎలా అమలవుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

గొల్లప్రోలులో సంక్షేమ కరపత్రం అందజేస్తున్న పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

కాకినాడ రూరల్ (ఆంధ్రజ్యోతి): టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు వలసపాకలలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, కార్యదర్శి శ్రీనివాస్‌బాబా, మాసుమేను గంగయ్య, బోళ్ల కృష్ణమోహన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం, కాకినాడ 47వ డివిజన్‌లో టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెంకే శ్రీనివాసబాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు, ప్రకాషగౌడ్, చలపతి, సీతయ్యదొర, వెంకన్న, గంగయ్య, నెహ్రూ, గురుమూర్తి, నాగమణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు (ఆంధ్రజ్యోతి): పిఠాపురం నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గొల్లప్రోలులో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రారంభించారు. తహసీల్దారు కార్యాలయం సమీపంలో ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో చేసిన కార్యక్రమాలను వివరించారు. నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్‌కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, నాయకులు ఉలవకాయల దేవేంద్రుడు, శీరం మాణిక్యం, గుళ్ల సుబ్బారావు, బస్వా సత్యనారాయణ, దువ్వా తాతాజీ, మడికి ప్రసాద్, బర్ల అప్పారావు, సకుమళ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా గాడిమొగలో ఇంటింటా ప్రచారాన్ని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు కామాడి గోవలక్ష్మి, టిల్లపూడి నాగేశ్వరరావు, మత్స్యకార నేతలు వనమాడి నూకరాజు, వాడ్రేవు వీరబాబు, సీతారామరాజు, కామేశ్వరరావు, సంగాడి అన్నవరం, వేగేశ్న భాస్కరరాజు, మందాల గంగసూర్యనారాయణ పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్, 33/11కేవీ కోనపాపపేట సబ్ స్టేషన్ పరిధిల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈపీడీసీఎల్ పెద్దాపురం ఈఈ ఏవీ ప్రభాకర్ పేర్కొన్నారు. 11కేవీ కోనపాపపేట ఫీడర్, 11కేవీ శ్రీరాంపురం ఫీడర్, 11కేవీ హేచరీలు, ఇండస్ట్రియల్ ఫీడర్లపై ఉన్న గ్రామాలకు ఉదయం ఎనిమిది నుంచి పది గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.

అంగన్వాడీ భవనం ప్రారంభం

తాళ్లరేవు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గాడిమొగ రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఎస్ఆర్ నిధులు రూ.21లక్షలతో గాడిమొగలో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కామాడి గోవలక్ష్మి, పొన్నమండ రామలక్ష్మి, మందాల గంగసూర్యనారాయణ, వాడ్రేవు వీరబాబు, నడింపల్లి వినోద్, సంగాడి కామేశ్వరరావు, మల్లాడి సీతారామరాజు, నాగేశ్వరరావు, సంగాడి అగ్గిరాముడు, కామాడి మాతరాజు, కొప్పాడి ధర్మారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల ఉచిత పంపిణీ

తాళ్లరేవు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జార్జిపేట ఎంపీటీసీ మందపల్లి నాగమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు, టీడీపీ నాయకుడు మందపల్లి రాంబాబు స్థానిక ఎంఎల్‌కే నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు సమకూర్చారు. బుధవారం వాటిని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పంపిణీ చేశారు. టీడీపీ నేతలు కూనపురెడ్డి కామేశ్వరరావు, గుత్తుల సూరిబాబు, కడలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

సామర్లకోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన ఎవర్న సూరిబాబుకు వైద్యం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.40,400 మంజూరైంది. ఈ మొత్తాన్ని అతడికి చెక్కు రూపంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అచ్చంపేటలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారంసాయంత్రం అందజేశారు.

శ్రీనివాస్ కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

సామర్లకోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యూటీఎఫ్ సామర్లకోట పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ కుటుంబాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బుర్రా గోపీమూర్తి బుధవారం సాయంత్రం పరామర్శించి కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యాన్నిచ్చారు. శ్రీనివాస్ చిత్రపటం ముందు పుష్పాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. యూటీఎఫ్ నాయకులు టి.సీతారామయ్య, పి.గిరిధర గోపాలరావు, కేవీవీ సత్యనారాయణ, డి.వీరన్న పాల్గొన్నారు.

వారాహి అమ్మవారికి పూజలు

పిఠాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శృంగేరి శంకరమఠం నిర్వహణలో పట్టణంలోని పెద్దబజారులో కొలువైన మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వారాహి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం వారాహి అమ్మవారికి అభిషేకాలు జరిపి కుంకుమ పూజలు చేశారు. ఆలయంలో అమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వ్యాసరచన పోటీ

పెద్దాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బుద్ధా శ్రీనివాస్, కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపు ప్రారంభం

తాళ్లరేవు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): లచ్చిపాలెం పంచాయతీ తంగేటిపంపులో డ్వాక్రా సంఘానికి కేటాయించిన నూతన రేషన్ షాపును ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు బుధవారం ప్రారంభించారు. టీడీపీ నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, వేగేశ్న భాస్కరరాజు, నడింపల్లి వినోద్, గుత్తాల మహాలక్ష్మి, చిట్టిబాబు, నీలం లోవరాజు, మేడిశెట్టి లక్ష్మణస్వామి, డీలరు కాజా భవానీ పాల్గొన్నారు.

దుర్గాడలో పశు వైద్య శిబిరం

గొల్లప్రోలు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దుర్గాడ పశువైద్యశాల వద్ద బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. వెయ్యికి పైగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. పశు వైద్యాధికారి డాక్టర్ డి.శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థి నందితకు ఆర్థిక సాయం అందజేస్తున్న డాక్టర్ వరప్రసాద్-సురేఖ దంపతులు

మెరిట్ విద్యార్థికి రూ.25వేలు ఆర్థిక సాయం

కాకినాడ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ వి.వరప్రసాద్-డాక్టర్ సురేఖ దంపతులు తమ కుమారుడు కష్విన్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం శ్రీయువసేన బ్లడ్ బ్యాంక్‌కు విచ్చేశారు. ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న మెరిట్ విద్యార్థి నందితకు చదువు నిమిత్తం రూ.25 వేలు అందజేశారు. శ్రీయువసేన స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షుడు బొల్లం సతీష్, దుర్గా సోముప్రసాద్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు సోము స్వాతి, రాజ్‌కుమార్, పెరల్స్ అధినేత సానం హరీష్, దీపిక, కర్రి శ్రీనివాస్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

కలెక్టరేట్ (కాకినాడ), జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మె పోస్టర్లను ఆంధ్రప్రదేశ్ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీఎంఎస్ ఆర్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రావు, కోశాధికారి దుంపల ప్రసాద్ మాట్లాడుతూ మందులు, వైద్య పరికరాలపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో సేల్స్ రిప్రజెంటేటివ్స్‌కి ప్రవేశం నిలుపుదల చేయడం చాలా దారుణమని, తక్షణం ఆ నిబంధనను ఎత్తివేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు అప్పలస్వామి, అప్పారావు, చరణ్, దుర్గాప్రసాద్, వెంకటేష్, అయ్యప్ప, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

'లైసెన్స్డ్ దుకాణాల నుంచే మద్యం కొనుగోలు చేయాలి'

కాకినాడ క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి ఎం.కృష్ణ కుమారి గురువారం ఒక ప్రకటనలో కోరారు. వివాహాలు, పార్టీలు, ఇతర సామూహిక వేడుకల సందర్భంలో మద్యాన్ని తగ్గింపు ధరలకు సరఫరా చేస్తామని చెప్పేవారి పట్ల మోసపోవద్దని హెచ్చరించారు. వారు సరఫరా చేసే నకిలీ మద్యం ఆరోగ్యానికి తీవ్ర హాని కలుగజేయడమే కాకుండా కొన్ని సందర్భాల్లో మరణానికి దారితీయవచ్చన్నారు. అటువంటి అనుమానిత వ్యక్తుల వివరాలను ఎక్సైజ్ శాఖకు తెలియపర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టోల్‌ఫ్రీ నెంబర్ 14405 లేదా 9440902400 నెంబర్లకు తెలియపర్చాలన్నారు. సమాచారం ఇచ్చేవారి పేర్లు గోప్యంగా ఉంచబడడమే కాకుండా వారు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడతారన్నారు.

'సుపరిపాలనలో తొలి అడుగు'ను విజయవంతం చేయాలి

తాళ్లరేవు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వివరించి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ పరిశీలకుడు, మాజీఎమ్మెల్యే చెల్లి వివేకానంద కోరారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి కట్టా త్రిమూర్తులు అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. క్లస్టర్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ సహ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కో-కన్వీనర్లు, గ్రామ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, ఐ-టీడీపీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రకాష్‌ను అభినందిస్తున్న కార్యదర్శులు

డిప్యూటీ ఎంపీడీవోగా ప్రకాష్ బాధ్యతల స్వీకారం

తాళ్లరేవు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తాళ్లరేవు డిప్యూటీ ఎంపీడీవోగా సీహెచ్ఎన్ఎం ప్రకాష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అమలాపురం డీపీవో ఆఫీసు నుంచి బదిలీపై వచ్చిన ఆయనకు 17 గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు.

ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జీజీహెచ్ (కాకినాడ), జూలై 2 (ఆంధ్రజ్యోతి) జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల ఉద్యోగాల భర్తీకి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 29 పోస్టులు, పట్టణ ప్రాంతాల్లో 13 పోస్టులు ఖాళీగా వున్నాయన్నారు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై 25 నుంచి 45 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలన్నారు. గౌరవ వేతనం రూ.10 వేలు ఉంటుందన్నారు. పూర్తి వివరాలు https://kakinada.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉన్నాయన్నారు. దరఖాస్తు డౌన్లోడ్ చేసుకుని పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు అవసరమైన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో ఈ నెల 7, 8, 9 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పట్టణ ప్రాంతం వారు సంబంధిత వార్డు సచివాలయ పరిధిలోని యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కు, గ్రామీణ ప్రాంతాల వారు సంబంధిత పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కు అందజేయాలన్నారు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. సంబంధిత వార్డులకు చెందిన కోడలు అయి ఉంటేనే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ (డీహెచ్ఎస్) ఆధ్వర్యంలో నియామకాలు చేపడతామన్నారు.

జిల్లా కోర్టు ఏపీపీగా లక్ష్మణదొర

పిఠాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పిఠాపురంలోని 12వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పట్టణానికి చెందిన న్యాయవాది బత్తిన లక్ష్మణదొర నియమితులయ్యారు. ఈయన మూడేళ్లపాటు ఏపీపీగా ఉంటారని హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ బుధవారం జారీ చేసిన జీవోలో పేర్కొన్నారు. ఈయన 34 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. లక్ష్మణదొరను పలువురు న్యాయవాదులు అభినందించారు.

'భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి'

పెద్దాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి చేసింది. బుధవారం యాసలపు సూర్యారావు భవనంలో సంఘ అధ్యక్షుడు తాడిశెట్టి గంగ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో గౌరవాధ్యక్షుడు చింతల సత్యనారాయణ మాట్లాడారు. బుడతా సుధాకర్, జోకా సూర్యనారాయణ, కాకి దుర్గ, షేక్ బాషా, రమేష్, నాగేంద్ర, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గురుగ్రామ్ సదస్సుకు సామర్లకోట మున్సిపల్ చైర్‌పర్సన్

సామర్లకోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): 'ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, దేశ నిర్మాణంలో పట్టణ, స్థానిక సంస్థల పాత్ర' అంశంపై కేంద్ర ప్రభుత్వం హరియాణా రాష్ట్రంలోని గురుగ్రామ్‌లో ఈ నెల 3, 4 తేదీల్లో సదస్సు నిర్వహించనుంది. ఇందులో పాల్గొనాలంటూ సామర్లకోట మున్సిపల్ చైర్‌పర్సన్ జి.అరుణకు ప్రభుత్వం నుంచి లేఖ అందింది. కేంద్రం ద్వారా పట్టణ ప్రాంతాల అభివృద్ధికి మంజూరు చేయనున్న నిధుల వినియోగం, అభివృద్ధికి ప్రణాళికలు అనే అంశాలపై ఈ సదస్సులో ప్రముఖులు చర్చించనున్నారు.

మరిడమ్మ జాతరలో మద్యం షాపులు మూసివేయాలి

పెద్దాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మరిడమ్మ జాతర సందర్భంగా సంబరాలు జరిగే రోజు మద్యం షాపులను మూసివేయాలని సీపీఎం నాయకులు నీలపాల సూరిబాబు, గడిగట్ల సత్తిబాబు డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మరిడమ్మ సంబరాల్లో మద్యం ఏరులై పారుతోందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

రోహిణిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

'ఆదర్శ ఉపాధ్యాయిని రోహిణి'

కాకినాడ రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితురాలిగా పనిచేసిన కేకేడీకే రోహిణి ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సత్కార సభలో హెచ్ఎం ఎ.ఇస్సాక్ మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆదర్శ ఉపాధ్యాయిని రోహిణి అన్నారు. ఎస్ఎంసీ కమిటీ ఆధ్వర్యంలో ఆమెను ఉపాధ్యాయులు, సిబ్బంది, మిత్రులు, బంధువులు సత్కరించారు. యూటీఎఫ్ జిల్లా పత్రిక కన్వీనర్ పి.గిరిధరగోపాలరావు పాల్గొన్నారు.

హెవీ మోటారు శిక్షణ తరగతులు

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ ఆర్టీసీ డిపోలో బుధవారం హెవీ మోటారు శిక్షణ తరగతులు 20వ బ్యాచ్ ప్రారంభమైంది. అసిస్టెంట్ మేనేజరు బాలకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా డిపో మేనేజరు మనోహర్, జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీకాంత్‌బాబు విచ్చేశారు. శిక్షణ తీసుకునే డ్రైవర్లకు మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఎంవీఐ శ్రీకాంత్ డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల నివారణ అంశాలను శిక్షణార్థులకు వివరించారు. డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్, కేడియం రాజు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్రైవర్‌కు మెటీరియల్ అందజేస్తున్న జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాసరావు

కరప తహసీల్దారుగా దుర్గాప్రసాద్ బాధ్యతల స్వీకారం

కరప, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కరప తహసీల్దారు (ఎఫ్ఏసీ)గా తుమ్మల దుర్గాప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండలంలో రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతులు నీటితీరువా పన్నులను సకాలంలో చెల్లించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దుర్గాప్రసాద్‌ను ఆర్ఐ సీహెచ్ పవన్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దారు ఎం.దుర్గాప్రసాద్, మండల సర్వేయర్ శృంగారపు రూప, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

చదువుపైనే మనసు ఉంచండి: సీఐ శ్రీనివాస్

పిఠాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చదువుపైనే మనసు ఉంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, చెడు అలవాట్ల ప్రభావానికి గురై భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని బాదం మాధవరావు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్లస్ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు బుధవారం సాయంత్రం యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్, పోక్సో యాక్ట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సెల్ మాయాజాలంలో ఇరుక్కోవద్దని.... జీవితంలో, చదువులో ఇది కీలకమైన దశ అని గుర్తించాలన్నారు. పట్టణ ఎస్ఐ మణికుమార్, పిఠాపురం ఎంఈవో శ్యాంబాబు పాల్గొన్నారు.

'అనంతరావు సేవలు ప్రశంసనీయం'

పెద్దాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జేవీవీ నాయకుడు, యూటీఎఫ్ సీనియర్ కార్యకర్త బి.అనంతరావు ఉద్యోగ విరమణ సభ స్థానిక అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి, జేవీవీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చెలికాని స్టాలిన్... అనంతరావు సేవలను ప్రశంసించి పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. యూటీఎఫ్ నాయకుడు ప్రభాకరవర్మ, జేవీవీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, రవివర్మ, సూరిబాబు, నగేష్, శివశంకర్, శివ, సీతారామారావు, సత్తిరాజు, మూర్తి, నీలపాల సూరిబాబు, దాడి బేబీ తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

ఉచితంగా నేత్ర పరీక్షలు

ఏలేశ్వరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక తనూజ నాయుడు పిజి యోతెరపీ ఆసుపత్రి నందు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రి వైద్యులు నకెత్, ఇందు, ప్రియ ముత్యాలు సుమారు 110 మందికి పరీక్షలు చేసి కళ్ల జోళ్లు, డ్రాప్స్ అందజేశారు. 35 మందిని ఆపరేషన్ నిమిత్తం జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలి

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీషదేవి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషదేవి

రంపచోడవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా చేపడుతోన్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌పీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన టీడీపీ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జిల శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన యాప్ ఎలా వినియోగించాలి, ఫోటోలను ఎలా అప్‌లోడ్ చేయాలో ట్రైనర్ బాచినేని శ్రీకాంత్ వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్, జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, 11మండలాల బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

శరభవరంలో..

రాజవొమ్మంగి జూలై 2(ఆంధ్రజ్యోతి): శరభవరం పంచాయతీలో బుధవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. శరభవరం, వనకరాయి, అప్పనపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబురమేష్, జి.పెద్దిరాజు ఉన్నారు.

జనసేనలో 60 కుటుంబాలు చేరిక

చింతూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):పేగ గ్రామపంచాయతీ పరిధిలోని అల్లిగూడెం, నర్సింగపేటకు చెందిన 60కుటుంబాలు బుధవారం జనసేన పార్టీలో చేరాయి. చేరిన కుటుంబాలకు ఆ పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు మడివి రాజు, తీగల రవి తెలిపారు. జనసేన వీర మహిళ తీగల కవిత నేతృత్వంలో ఆయా కుటుంబాలు చేరాయి. రాష్ట్ర అభివృద్ధి కోసం పవన్ కల్యాణ్ చేస్తున్న కృషి, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు మడివి రాజు, తీగల రవి తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్టు కుర్ల రాజశేఖరరెడ్డి, లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడు కాకి స్వామి, రంపచోడవరం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులుపోలేలు సీత్తు, రాగాల సురేష్, నాయకులు పాల్గొన్నారు.

బీసీ వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి

చింతూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): చింతూరులో బీసీ బాలికల వసతి గృహాన్ని పునః ప్రారంభించాలని ఎటపాక మండలం బండిరేవుకు చెందిన విద్యార్థినుల తల్లిదండ్రులు కోరారు. బుధవారం ఐటీడీఏలో జరిగిన గ్రీవెన్స్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ వసతిగృహానికి వార్డెన్‌ను నియమించలేదన్నారు.

మన్యంలో భారీ వర్షం

మోతుగూడెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మోతుగూడెంలో నాలుగు రోజులుగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. చలుగాలులు మన్యం వాసులను వణికిస్తున్నాయి. మంగళవారం ఉదయం నుంచి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో జనజీవనం స్తంభించిపోయింది. మోతుగూడెం ఫోర్ బై రహదారిలో భారీ వృక్షాలు పడిపోయాయి.

సైబర్ నేరాలపై అవగాహన

మోతుగూడెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): డొంకరాయిలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు డొంకరాయి ఎస్ఐ అవగాహన కల్పించారు. సైబర్ నేరాల ద్వారా డబ్బులు పోగొట్టుకుంటే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కి కాల్ చేయాలని తెలియజేశారు.

గండిపోశమ్మ ఆదాయం లెక్కింపు

దేవీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గొందూరు గ్రామఆదపడుచు మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారికి హుండీల 40రోజులకు రూ.1,02,490 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఈదురుగాలులతో భారీ వర్షం

అడ్డతీగల, జూలై 2(ఆంధ్రజ్యోతి): మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అనంతరం సరఫరాను పునరుద్ధరించారు.అడ్డతీగల,వై.రామవరం ప్రధానరహదారి మల్లవరం మామిళ్ల సమీపంలో భారీ వృక్షం రోడ్డుపై పడిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బుధవారం ఉదయం సిబ్బంది, గ్రామస్థులు చెట్టును తొలగించారు.

కూనవరంలో 99 మిల్లీమీటర్ల వర్షపాతం

కూనవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో గడిచిన 24గంటల్లో 99 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉదయం నుంచి కొంతమేర వర్షం కురుస్తూనే ఉంది. మంగళవారం రాత్రి 89.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా బుధవారం ఉదయం 9.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఇంటి నిర్మాణ సామగ్రి అందజేత

ఎటపాక, జూలై 2(ఆంధ్రజ్యోతి): కృష్ణవరం పంచాయతీ పరిధి జిన్నగట్టులో అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి బుధవారం జేకేసీటీ ట్రస్ట్ చైర్మన్ ఎండీ జమాల్‌ఖాన్ ఇంటి నిర్మాణ సామగ్రిని అందజేశారు. ఐదు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో చిన్నరి జనార్దన్, చిర్మరి మహేష్‌లకు చెందిన తాటాకిళ్లు దగ్ధమయ్యాయి.ట్రస్ట్ తరఫున ఒక్కో కుటుంబానికి రూ.20వేల విలువైన సిమెంట్ రేకులు, ఇనుపపైపులు అందించారు.

రైతులకు వరి విత్తనాల పంపిణీ

కూనవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కోతులగుట్టలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఎంటియూ 1121, బీపీటీ 5204 రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

రంపచోడవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలంను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పార్టీ ప్రాంతీయ కన్వీనర్ మట్ల వాణిశ్రీ, కంభం శాంతిరాజు మాట్లాడుతూ చిన్నారిగండి, మూలపాడు కాలనీ, తాళ్ళూరు, మడిపల్లి, కట్టువారం, కొండమొదలు, తెలిపేరు, చెట్టుగూడెం గ్రామాల్లో మంచినీరు, అంగన్వాడీ, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్, గుడి, సీసీ రోడ్లను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు.

అన్నవరం వాగు పై నుంచి వర్షం నీరు ప్రవాహం

వీఆర్‌పురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు బుధవారం ఉదయం నుంచి అన్నవరం వాగుపై నుంచి వర్షం నీరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో మండల కేంద్రం నుంచి రాజముండ్రి వెళ్లే బస్సులు కూనవరం మీదుగా వెళ్లాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం 10గంటల వరకు వచ్చా పైనుంచి నీరు ప్రవహించడంతో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. వచ్చా పైనుంచి ప్రజలు వెళ్లకుండా వీఆర్‌పురం పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు.

'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రారంభం

ఇంటింటా పర్యటించిన ఎమ్మెల్యేలు

ప్రత్తిపాడు తోట వీధిలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే సత్యప్రభ, నాయకులు

జగ్గంపేట రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతానగరం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించి కరపత్రాన్ని అందించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి వెళ్తున్న సందర్భంలో కూటమి పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామంలో పారిశుధ్యం, హెల్త్ సంబంధించిన విషయాలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్‌బాబు, ఎస్సీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్‌రావు, కొత్త కొండబాబు, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, కార్ల కృష్ణాజీ, తాతిన నాగశ్వరరావు, గుడపాటి పెద్ద, పిండి రెడ్డమ్మ, ఈర్పన శ్రీను, దాపర్తి సీతారామయ్య, ఆత్మకూరి వెంకటకృష్ణ తదితరులున్నారు.

అన్ని వర్గాలకు మేలు

తుని రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తుని వీరవరపు పేటలో పర్యటించి ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగతి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చింతమనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, మళ్ల గణేష్‌కుమార్, దంతులూరి శ్రీనివాసరాజు తదితరులున్నారు.

కోటనందూరు: కూటమి ప్రభుత్వ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. మండలంలోని కెఓఅగ్రహారం గ్రామంలో ఇంటింటా పర్యటించిన ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హ మీలను తూచతప్పకుండా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. టీడీపీ సీనియర్ నేత గాది రాజుబాబు, యనమల రాజేష్, మార్కెట్‌కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, పెంటకోట బాస్కరసత్యనారాయణ, టీడీపీ మండలాధ్యక్షుడు పోతల సూరిబాబు, గొర్లి అచ్చియానాయుడు, డి.చిరంజీవిరాజు, పేకేటి సత్యనారాయణ, చిట్టిమూరి శివబంగారు అప్పలనాయుడు పాల్గొన్నారు.

తొండంగి: వేమవరం గ్రామంలో ఎమ్మెల్యే యనమల దివ్య ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని గ్రామస్థులను ఆరా తీశారు. కార్యక్రమంలో యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చొక్కా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో అభివృద్ధి

ప్రత్తిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని హైస్కూల్ సమీపంలోని తోటవీధిలో బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కూటమి అధికారంలోకి వచ్చిన స్వల్ప వ్యవధిలోనే రాష్ట్రంలోని రోడ్లకు మహర్దశపట్టి అభివృద్ధి చెందాయన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు నిరుద్యోగ భృతి, రైతులకు అన్నదాత సుఖీభవవంటి పథకాలకుశ్రీకారం చుట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు మెట్లరమణబాబు, నాయకులు కొమ్ముల కన్నబాబు, ఇతంశెట్టి భాస్కరబాబు, యాళ్ల విశ్వేశ్వరరావు, యాళ్ల జగదీష్, వెన్నా శివ, బొదిరెడ్డి గోపి, అల్లాల త్రిమూర్తులు, తటవర్తి సుబ్బారావు, పల్లా గోపి, పోలిశెట్టి శ్రీను, మదినే స్వామి, ఎం. నాగుబాబు, రాపూరి తాతాజీ, కృష్ణ పాల్గొన్నారు.

తొండంగి మండలం వేమవరంలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దివ్య

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

శంఖవరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

శంఖవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రౌతులపూడి నుంచి శంఖవరం మీదుగా కాకినాడ వంటి పట్టణాలకు తరలిపోతున్న లారీల తో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా లోడుతో వేగనియంత్రణ లేకుండా వెళ్తున్న లారీలు రోజుకొక ప్రమాదానికి గురవుతూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నాయి. తాజాగా బుధవారం శంఖవరంలోని రోడ్డుమీదే ఉన్న లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. సుమారు నాలుగు గంటల పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు గ్రామంలో విద్యుత్ నిలిచిపోయింది. అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదంటూ గ్రామ స్థులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

'సీజనల్ వ్యాధులతో అప్రమత్తం'

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజబాబు

శంఖవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ పర్వత రాజబాబు పేర్కొన్నారు. బుధవారం ఆయన అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్యసమావేశం నిర్వహించారు. పలు శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పారిశుధ్య పనుల నిర్వహణపై తగు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఈగల లచ్చమ్మ, రమణ, వైద్యులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యామిత్ర కిట్ల పంపిణీ

ప్రత్తిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గజ్జనపూడి హైస్కూల్, ఎలిమెంటరీ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి పరిచి విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించేందుకు విద్యామిత్ర పథకానికి సర్వేపల్లి రాధాకృష్ణ పేరును పెట్టి రాజకీయాలకు అతీతంగా దేశ నాయకులను గౌరవించే చర్యలు చేపట్టిందని వలువురు తెలిపారు. సర్పంచ్ గొంగాల అప్పలరాజు, విద్యాకమిటీ చైర్మన్‌లు గింజాల అప్పారావు, బర్ల అప్పలరాజు, కూటమి నాయకులు వల్లా గోపి, దాకారపు కృష్ణ, జక్కం సత్తిబాబు, హెచ్ఎంలు టి.విశాలక్ష్మి, జింకల ఫకీర్, తూము కొండబాబు, పోల్నాటి భవాని, హైస్కూల్ చైర్మన్ గముల మంగ, ఉపసర్పంచ్ ఒబ్బు అప్పలరాజు, హైస్కూల్ హెచ్ఎం జి.లలితాంబ తదితరులు పాల్గొన్నారు.

ముసురు వాతావరణం

ప్రత్తిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మెట్టప్రాంతంలో వాతావరణం రెండు రోజులుగా ముసురుపట్టింది. మంగళ, బుధవారాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు చిరుజల్లుతో కూడిన వర్షం పడింది. దీంతో రైతులు ఖరీఫ్ వ్యవసాయపనులు ప్రారంభించారు.

ఏ ఇబ్బందులు లేకుండా సాగునీరందిస్తాం

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కిర్లంపూడి, జూలై 2(ఆంధ్రజ్యోతి): 10500 ఎకరాల పంటకు ఏ ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం ఆయన ముక్కోలు ఏలేరు కాలువ వద్ద గల బెడ్ రెగ్యులేటర్ పేరంటాలయ్య కాలువలను పరిశీలించారు. గత వరదల సమయంలో ఈ కాలువ గట్లు కొట్టుకుపోవడంతో వాటిని ఇసుక బస్తాలతో అడకట్ట వేయగా వర్షాలకు అవి బలహీనపడ్డాయన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుగా అవి పటిష్టపరచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. పెద్దాపురం ఈఈ జీశేషగిరిరావు, సామర్లకోట డీఈ రవికుమార్, ఏఈ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. 200 వందల మీటర్ల రివిట్మెంట్ వాల్ నిర్మాణం బెడ్ రెగ్యులేటర్ పనులు చేపట్టాలని తెలిపారు. తాత్కాలిక పనులు చేయాలని, శాశ్వతంగా పరిష్కరించాలంటే సుమారు రూ.కోటి అవసరం అవుతాయని, రైతులకు ఇబ్బంది లేకుండా సాగు నీరందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ముక్కోలు గ్రామ సర్పంచ్ జ్యోతుల రాంబాబు, కర్రి రాజా, మాజీ ఎంపీటీసీ బ్రహ్మానందం, మాజీ గండం ఈశ్వరరావు మాజీ ఎంపీటీసీ గొడె దొరబాబు ఉన్నారు.

శిథిలావస్థకు చేరుకున్న ముక్కోలు బెడ్ రెగ్యులేటర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు శిక్షణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు టీడీపీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్ల శిక్షణ తరగతులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రారంభించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వారికి వివరిస్తూ ఇప్పటి వరకు అమలు చేసిన పథకాలు అందరికీ అందుతున్నాయా లేదో తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు మెట్ల రమణబాబు, ట్రైనర్ శివశంకర్, 4 మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు రోజులుగా వర్షాలు.. నిండిన చెరువులు

జగ్గంపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నియోజకవర్గంలోని కాట్రావులపల్లి, రాజపూడి, బూరుగుపూడి, గొల్లలగుంటలో చెరువులు నీటితో నిండు కుండల్లా దర్శనమిస్తున్నాయి. దీని వల్ల వరి పొలాలకు నీటి ఎద్దడి ఉండదని రైతులు తెలుపుతున్నారు. పొలాలను దమ్ము చేయడానికి, వరి నాట్లకు సిద్ధం చేస్తున్నారు.

వర్షం నీరు చేరడంతో జగ్గంపేటలో నిండుకుండలా ఉన్న చెరువు

శాకంబరిగా అమ్మవార్లు

లింగంపర్తిలో శాకంబరిగా దర్శనమిస్తున్న వసంతాలమ్మ తల్లి

ఏలేశ్వరం, జూలై2(ఆంధ్రజ్యోతి):మండలంలోని లింగంపర్తిలో గ్రామదేవతలకు బుధవారం సారె సమర్పించారు. పవిత్ర ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని లలితాంగ సత్యంగు మాత్యమూర్తుల నేతృత్వంలో శ్రీమహాలమ్మ తల్లి, వసంతాలమ్మతల్లి అమ్మవార్లకు కూరగాయలు, గాజులు, పండ్లతో విశేష అలంకరణ చేశారు. మహిళలు ఊరేగింపుగా వివిధ రకాల స్వీట్లు తెచ్చి సారె సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు అలమండ దుర్గా వెంకట ప్రసాద్, పాబోలు దేవి, తూరోతు గురవయ్య, ఉడతల రమణారావు తదితరులు ఉన్నారు.

4600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

తొండంగి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో విస్తృతంగా దాడులు జరిపి అన్నయ్యపేటలో 4600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు తుని ఎక్సైజ్ ఇన్ ఛార్జి సీఐ శివప్రసాద్ తెలిపారు. బుధవారం సిబ్బందితో దాడులు జరుపగా కొన అటవీ ప్రాంతంలో సారా తయారీకి వినియోగించేందుకు సిద్ధంగా ఉంచిన బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశామన్నారు. సారా తయారీ, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చింతలూరులో..

ప్రత్తిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చింతలూరులో బుధవారం ఎక్సైజ్ సిబ్బంది సారా స్థావరాలపై దాడులు చేసి 1600లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేశారు. ధారా వెంకన్న అనే వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేసినట్టు సీఐ శివప్రసాద్, ఎస్ఐ వంశీరామ్ తెలిపారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రత్తిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అవార్డు గ్రహీత రాయుడు దొరబాబును ధర్మవరం శివాలయంలో బుధవారం గ్రామస్థులు పౌరసన్మానం చేశారు. తమిళనాడుకు చెందిన ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ రాయుడు దొరబాబుకు ఇటీవల సేవారత్న అవార్డును ప్రదానం చేసింది. గ్రామపెద్దలు, ప్రముఖులు శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఎంపీటీసీ జువ్వల సుజాతబాబులు, అన్నమయ్య కళాక్షేత్రం ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ సానా నూకరాజు నాయుడు, అయ్యప్ప సేవా సంఘం నిర్వాహకులు బొల్లు గంగాధర్, దాడి వుత్తయ్య, నానాజీ, ప్రత్తిపాడు సర్కిల్ ఈవెంట్స్ యాజమాన్యం సంఘం ఉపాధ్యక్షుడు కేతినీడి రాంబాబు, శ్రీనివాసరావు, కూరికలు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం

కిర్లంపూడి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వీరవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఫార్మసిస్ట్ కె.తాతారావు, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్‌గా వెళ్తున్న డాక్టర్ అరుణకు బుధవారం సన్మానం నిర్వహించారు. ఎంపీపీ తోట రవి, జడ్పీటీసీ తోట గాంధీ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తాతారావు, అరుణకు శాలువ కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. వారు చేసిన సేవలను కొనియాడారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జగ్గంపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): 11కేవీ మల్లిశాల ఫీడర్, కాట్రావులపల్లి లోకల్ ఫీడర్ నందు మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ వీరభద్రరావు తెలిపారు. గోకవరం రోడ్డు, టీచర్స్ కాలనీ, ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్, పోలీస్‌స్టేషన్, నీలాద్రిరావుపేట, నెహ్రూ కాలనీ, సంజీవ్‌నగర్, శ్రీరామ్‌నగర్, బ్రహ్మల కాలనీ, కాట్రావులపల్లి, ఆక్వావర్సీలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

తడి, పొడి చెత్త సేకరణ పరిశీలన

గండేపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగరంపాలెం, రామయ్యపాలెం, గండేపల్లి గ్రామపంచాయతీలో డ్రైన్ క్లీనింగ్ పని, డోర్ టు డోర్ చెత్త సేకరణ, వాటర్ ట్యాంక్ ఇన్ లైన్ క్లోరినేషన్ నిర్వహణను బుధవారం ఎంపీడీవో ఔ.చంద్రరావు పరిశీలించారు. సిబ్బందికి సూచనలిచ్చారు. డిప్యూటీ ఎంపీడీవో ఐఎన్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశీలన చేస్తున్న ఎంపీడీవో



తొలిరోజు.. 'తొలి అడుగు'

- 'సుపరిపాలన'పై ఎమ్మెల్యేల ఇంటింటి ప్రచారం
- టీడీపీ శ్రేణులతో కలిసి ప్రజలతో మమేకం

జిల్లాలో తొలిరోజు సుపరిపాలనలో తొలి అడుగు ఘనంగా పడింది. ఎమ్మెల్యేలంతా ఇంటింటికీ వెళ్లి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వైసీపీ హయాంలో అరాచకాలు, అక్రమాలతో నష్టపోయిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు ఏవిధంగా బాగు చేస్తున్నారో వివరించారు. రామచంద్రపురం పట్టణంలో మంత్రి సుభాష్ ఉదయం, సాయంత్రం ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అంబాజీపేట మండలంలోని పసుపల్లి గ్రామంలో నిర్వహించారు. అమలాపురం నియోజకవర్గంలోని ఉప్పలగుప్తం మండలంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ముమ్మిడివరం నియోజకవర్గంలో ఐ.పోలవరం, తాళ్లరేవు మండలాల్లో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం మండలంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అంతర్వేదిలో ఎంపీ హరీష్ మాధుర్‌తోపాటు పి.గన్నవరంలో చిక్కాల రామచంద్రరావు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సఖినేటిపల్లి మండలం వీవీ మెరక గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాన్ని వృద్ధుడికి అందిస్తున్న ఎంపీ హరీష్, ఎమ్మెల్సీ రాజశేఖరం

అంబాజీపేట మండలం పసుపల్లిలో కరపత్రం అందజేస్తున్న రెడ్డి అనంతకుమారి

రామచంద్రపురంలో సుపరిపాలన కరపత్రం అందచేస్తున్న మంత్రి సుభాష్

'సుఖీభవ'కు సంసిద్ధం!

- ఉమ్మడి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం అమలుకు కసరత్తు పూర్తి
- ఎట్టకేలకు సిద్ధమైన అర్హుల జాబితా
- 3.97,938 లక్షల మంది రైతుల ఈకేవైసీలు ఖరారు
- ఈనెల మొదటివారంలోనే కేంద్రం ఇచ్చే డబ్బులతో కలిపి అన్నదాతల ఖాతాల్లో జమ
- పథకం వర్తించని రైతులు దరఖాస్తు చేసుకునేందుకు నిన్నటి నుంచి అవకాశం
- తద్వారా అర్హుల జాబితాకు అదనంగా మరో 4 వేల మంది జతవుతారని అంచనా
- పథకం అమలుకు ఉమ్మడి జిల్లాకు రూ.636 కోట్ల వరకు నిధులు అవసరం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం అమలుకు సర్వం సిద్ధమవుతోంది. ఎట్టకేలకు అనేక వడపోతల అనంతరం వ్యవసాయశాఖ అధికారులు అర్హులైన అన్నదాతల జాబితా సిద్ధంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన రైతుల జాబితాలను గ్రామ స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన రైతుల ఈకేవైసీలు పూర్తిచేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఐటీ చెల్లింపులు చేస్తున్నవారు, భూస్వాముల పేర్లపై పూర్తిగా వడపోత ద్వారా తుది జాబితా ఖరారు చేశారు. అందులోభాగంగా ఉమ్మడి జిల్లాలో 3.97,938 లక్షల మంది రైతులు పథకం పరిధిలోకి వస్తున్నట్టు గుర్తించారు. వీరందరి ఈకేవైసీలు పూర్తిచేసి సుఖీభవ పథకం డబ్బులు జమ చేయడానికి వీలుగా జాబితా తయారు చేశారు. పథకం అమలుకు ఉమ్మడి జిల్లాకు రూ.636 కోట్ల వరకు అవసరం కానుంది. ఈనెల తొలి వారంలోనే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒకేసారి రైతుల ఖాతాల్లో డబ్బుల జమచేయనుంది.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీడీపీ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని మేనిఫెస్టోలో ప్రకటించింది. అందులో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం ధగాతో మోసపోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో గతనెల్లో ప్రభుత్వం జిల్లాల వారీగా రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులకు పంపింది. జాబితా ప్రకారం రైతుల్లో అర్హులు ఎందరు? అనర్హులు ఎందరో తేల్చాలని ఆదేశించింది. దీంతో దాదాపు మూడు వారాలు జిల్లాల వారీగా అధికారులు గ్రామస్థాయిలో రైతుల వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారు, భూస్వాములు, ఆదాయపు పన్ను పరిధిలో ఉన్న వారి వివరాలను స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా పరిశీలించారు. వీటిని పరిశీలించి అర్హులైన రైతులను గుర్తించారు. ఆతర్వాత వీరి ఈకేవైసీ కూడా పూర్తిచేశారు. ఇలా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పథకానికి 3,97,938 మంది రైతులు అర్హులుగా లెక్క తేల్చారు. వీరందరి ఈకేవైసీలు అన్నీ పక్కాగా నిర్ధారించి డబ్బులు జమ చేయడానికి వీలుగా జాబితా ఖరారు చేశారు. ఇందులో కాకినాడ 1.49,764 మంది రైతులు పథకానికి అర్హత సాధించారు. అయితే ఇదివరకు ప్రభుత్వం పంపిన జాబితాను క్షుణ్ణంగా పరిశీలించగా 21వేల మంది అనర్హులుగా తేలారు. వీటిని మినహాయించి మిగిలిన రైతుల వివరాలను పరిశీలించి అర్హులుగా ఖరారు చేశారు. కోనసీమ జిల్లాలో 1,34,797 మంది రైతులు అర్హులుగా నిర్ధారణ అయ్యారు. అత్యధికంగా లబ్ధిదారులు ఐ.పోలవరం మండలంలో 6,140 మంది ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 1,13,377మంది అర్హులుగా తేలారు. 1,962మంది వివిధ కారణాలతో అనర్హులుగా అధికారులు గుర్తించారు. అయితే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 98 శాతానికి పైగా రైతుల వివరాలు ఈకేవైసీ పూర్తి అయింది. మరోపక్క పథకానికి ఇంకా కొందరు అనర్హులుగా ఉన్న నేపథ్యంలో వీరి నుంచి అర్జీలు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మ్యుటేషన్లు ఇంకా పూర్తికాని రైతులు, ఈనాం భూములు, ఆధార్ సీడింగ్ జరగని రైతులు వేగంగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. వీరి కోసం మంగళవారం నుంచి ప్రభుత్వం ఆన్‌లైన్‌లో అర్హుల పేర్లను పంపేలా వ్యవసాయ శాఖకు లాగిన్‌లో అవకాశం కల్పించింది. దీంతో స్థానిక రైతు సేవా కేంద్రాల్లో అర్జీలు స్వీకరించి పరిశీలన అనంతరం అర్హుల జాబితాలోకి చేర్చనున్నారు. అయితే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం ఖరారైన జాబితాకు అదనంగా నాలుగు వేల మంది వరకు జతయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కాగా ఉమ్మడి జిల్లాలో పథకం అమలుకు కేంద్రం ఇచ్చే డబ్బులు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ.636 కోట్ల వరకు నిధులు వెచ్చించాల్సి ఉంది.

గతంలో మాదిరి కాకుండా..

వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా పేరుతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచింది. కేవలం కేంద్ర వాటాతో కలిపి రూ.13,500 ఇచ్చి చేతులు దులిపేసుకుంది. పైగా అప్పట్లో రైతు భరోసా పేరుతో ఇచ్చిన డబ్బులు కూడా వాయిదాలపై వాయిదా వేస్తూ సకాలంలో డబ్బులు ఇవ్వకుండా అన్నదాతలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. కొందరికే డబ్బులు ఇచ్చి మిగిలిన వారికి నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయకుండా ఉసురుపోసుకుంది. నిధుల భారంతో అర్హులైన రైతులను పథకం నుంచి తప్పించేసి తూతూమంత్రంగా పథకాన్ని అమలు చేసింది. దీంతో అన్నదాతలు వైసీపీ ప్రభుత్వం తీరుపై అప్పట్లో ఎక్కడికక్కడ నిలదీసిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రైతులకు అండగా ఉండడానికి చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించారు. అర్హులైన ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 6,300 కోట్లు కేటాయించారు. అటు పథకం కూడా అర్హులైన రైతులు ఎంతమంది ఉంటే అంతమందికీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ సాకుతో కోతలు వేయకుండా అర్హులందరినీ పథకంలోకి చేర్చాలని వ్యవసాయశాఖను ఆదేశించింది. అయితే పథకం అమలు ఎప్పుడెప్పుడా అని రైతులు ఎదురుచూస్తోన్న తరుణంలో మంగళవారం కొవ్వూరులో పర్యటించిన సీఎం చంద్రబాబు రైతులకు తీపికబురు అందించారు. కేంద్రం త్వరలో ఇచ్చే డబ్బులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. దీంతో రైతుల్లో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది.

అటు సిట్టింగ్.. ఇటు ఇన్‌కం

- త్వరలో పర్మిట్ రూమ్‌లు
- ఉమ్మడి జిల్లాలో 452 షాపులు
- 200 రకాల బ్రాండ్లు అందుబాటులో..
- ఆదాయం అంతంత మాత్రమే
- పర్మిట్ రూంలు లేకపోవడమే కారణం
- ప్రతిపాదనల స్థాయిలో కసరత్తు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం వచ్చి కొత్త మద్యం పాలసీ తెచ్చినా.. నాణ్యమైన సరుకు డిపోల నిండా ఉన్నా మద్యం అమ్మకాల్లో ఆదాయం మాత్రం మగతగానే ఉంది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది. దీంతో ఆదాయం ఆశాజనకంగా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్‌రూంలు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడనట్టు వదిలేస్తున్నా.. ఆదాయంలో మెరుగుపడడం లేదు. దీంతో త్వరలో పర్మిట్‌రూంలు ఇవ్వడానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. జగన్ హయాంలో ఎన్నికలు ఉంటాయని తెలిసినా.. రెండేళ్లకు బార్‌లకు లైసెన్సు ఫీజును కట్టించుకున్నారు. వీళ్లకు సెప్టెంబరు దాకా గడువుంది. దీంతో కూటమి ప్రభుత్వం ఏడాది ఆదాయం కోల్పోయింది.

బీర్లు 40 శాతం పెరిగినా..

వైసీపీ ప్రభుత్వంలో బ్రాండెడ్ మందు కావాలంటే గొంతెండిపోయేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్యం పాలసీని ఆసాంతం మార్చేసింది. దీంతో జగన్ జమానాలో పారిపోయిన అంతర్జాతీయ కంపెనీలు మళ్లీ అడుగు పెట్టాయి. లోకల్ తయారీకి స్వస్తి చెప్పి ఆయా కంపెనీల ఒరిజినల్ డిస్టిలరీల్లో తయారైన మద్యాన్ని అందుబాటులో ఉంచుతున్నారు. దరిమిలా నాణ్యమైన మద్యం అన్ని షాపుల్లోనూ దొరుకుతోంది. పైగా అధిక ధరలకూ కళ్లెం పడింది. మద్యం వ్యాపారులకు ప్రభుత్వం కమిషనూ పెంచింది. కానీ ఖజానాకు జమ అవుతున్న సొమ్ములో మాత్రం పెరుగుదల కనిపించడం లేదు. ఉదాహరణకు జిల్లాలోని రాజమహేంద్రవరం డిపోకు సంబంధించి వైసీపీ ప్రభుత్వంలోనూ, కూటమి సర్కారులోనూ అంతే ఆదాయం వస్తోంది. వేసవిలో సాధారణంగా బీర్ల అమ్మకాలు ఏరులై పారతాయి. కానీ ఈసారి ఓ 40 శాతం మేర బీర్ల అమ్మకాల్లో పెరుగుదల కనిపించినా.. ఆ మేరకు మిగతా బ్రాండ్ల మద్యం అమ్మకాల్లో తరుగుదల నమోదు కావడంతో రాబడి లెక్కల్లో మార్పు లేకుండా పోయింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి నడుస్తోంది. ఇప్పుడు పర్మిట్‌రూమ్‌లిస్తే ఆదాయం పెరగొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్నట్టే ఇప్పుడూ నమోదవుతూ ఉంది. వైసీపీ ప్రభుత్వంలో నాసిరకం మద్యం రోజుకు ఉమ్మడి తూర్పులో రూ. 10 కోట్ల మేర అమ్మకాలు ఉంటే.. ఇప్పుడు నాణ్యమైన సరుకు.. 200 రకాల బ్రాండ్లు అందుబాటులో ఉన్నా అంతే విక్రయాలు ఉండడం గమనార్హం. దీంతో మద్యం అమ్మకాల ద్వారా ఆదాయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది.

పర్మిట్ రూంలు ఇస్తే..

బార్‌లలో అదనపు ధరలు వసూలు చేస్తుండడం, పరిశుభ్రత పట్టించుకోకపోవడం వంటి కారణాలతో మద్యం షాపుల వద్ద తాగేసి వెళ్లడానికి మందుబాబులు మొగ్గు చూపుతున్నారు. అయితే పర్మిట్‌రూంలు లేకపోవడంతో సిట్టింగ్‌కి ఇబ్బందిపడుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో బార్‌లకు లైసెన్సు ఫీజును రెండేళ్లకు జమ చేసుకొంది. వాళ్లకు ఈ సెప్టెంబరు వరకూ సమయం ఉంది. దీంతో కూటమి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చినా రాబడిలో పెద్దగా ఫలితం కనిపించడం లేదు. దీంతో ఈ సెప్టెంబరు నుంచి పర్మిట్ రూంలు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్తగా బార్ పాలసీ కూడా రానుంది. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త బార్ పాలసీలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నారు. అంటే ఆ మండలానికి కేటాయించిన షాపులు మండల పరిధిలో ఎక్కడైనా పెట్టుకోవచ్చు. మండల కేంద్రాల్లో జన సంచారం ఎక్కువగా ఉంటుందని అక్కడే షాపులు పెట్టారు. దీంతో కాస్త పెద్ద గ్రామాల్లో సైతం మద్యం దుకాణం అందుబాటులోకి రాలేదు. ఇది కూడా రాబడిపై ప్రతికూల ప్రభావం చూపింది. ఇప్పుడు పర్మిట్‌రూంలు ఇవ్వడంతోపాటు మినీ మద్యం షాపులను ఏర్పాటుచేసే యోచన ఉంది.

● సరుకు ఫుల్..

వైసీపీ హయాంలో జగన్ పిచ్చి మందు అందుబాటులో ఉండేది. చీప్‌లిక్కరుకు కూడా రూ. 150 లాగేయడం జరిగేది. పైగా ఏరోజు ఏ చిత్రమైన పేరుతో అందుబాటులో ఉంటుందో తెలియని పరిస్థితి ఉండేది. డిపోల్లో కూడా నాసిరకం మద్యం మాత్రమే ఉండేది. అది కూడా రేషన్ విధానంలో షాపులకు ఇచ్చేవారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం పాలసీపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయించారు. జగన్ జమానాలో రాష్ట్రం నుంచి పరుగు పెట్టిన ఎంసీ, సియాగ్రమ్స్ వంటి అంతర్జాతీయ కంపెనీలను రప్పించారు. ఇప్పుడు టిన్ బీర్లతోసహా దాదాపు 200 రకాల బ్రాండ్ల సరుకు వస్తోంది. ఏపీఎస్‌బీసీఎల్ డిపోల నిండా మద్యం ఉంది. కానీ విక్రయాల రాబడి మాత్రం

● ఉమ్మడి జిల్లాలో 452 దుకాణాలు

తూర్పుగోదావరిలో 135, 20 బార్లు.. కాకినాడ జిల్లాలో 171, 13 బార్లు.. కోనసీమ జిల్లాలో 146 మద్యం దుకాణాలు 10 బార్లు ఉన్నాయి. మొత్తంగా 452 మద్యం షాపులు 43 బార్లు ఉన్నాయి. ప్రభుత్వం బార్లకు మినహా అన్ని షాపులకూ పర్మిట్‌రూంలు ఇవ్వాలని యోచిస్తోంది. 2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ. 5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. ఉమ్మడి తూర్పులో కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు.. మిగతావి మునిసిపాలిటీలు, పంచాయతీలున్నాయి. పర్మిట్‌రూంల ద్వారా ఏడాదికి ప్రభుత్వానికి రూ.30 కోట్ల వరకూ జమకానుంది.

గరం.. గరంగా..



జడ్పీ సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ వేణుగోపాల్, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్

- కాకినాడలో జడ్పీ సమావేశం.. హాజరైన ప్రజాప్రతినిధులు
- ఉమ్మడి జిల్లాలోని పలు సమస్యలపై అధికారుల నిలదీత
- వాకౌట్ పేరుతో వైసీపీ జడ్పీటీసీ సభ్యుల హంగామా
- సాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణపై చర్చ
- తమ వాణి వినిపించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు
- డ్రైనేజీ బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ తీర్మానం

7

ఇంటర్‌లో చేరేందుకు 31వరకు గడువు పొడిగింపు

అమలాపురం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రెండేళ్ల ఇంటర్మీడియట్ కోర్సుతో నడుస్తున్న జూనియర్ కళాశాలలు, హైస్కూలు ప్లస్ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థుల కోసం ఈ నెల 31వరకు ఇంటర్మీడియట్ విద్యామండలి గడువును పొడిగించినట్టు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వనుము సోమశేఖరరావు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్, ఒకేషనల్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు గడువు పొడిగింపు దోహదపడుతుందన్నారు.

ఇటు నుంచి అటు

- చిర్రయానం నుంచి తూర్పుపాలేనికి తరలుతున్న పీతల హేచరీ?
- ప్రభుత్వం కేటాయించిన స్థలం ఫ్లూటస్ హేచరీకి కేటాయింపు
- సీడు ఉత్పత్తికి ముందుకు వచ్చిన సంస్థ ప్రతినిధులు
- తూర్పుపాలెంలో ఐదెకరాల ఎంపిక

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

కాట్రేనికోన మండలం చిర్రయానం గ్రామంలో కొన్ని నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం మత్స్య పరిశ్రమల అభివృద్ధిలో భాగంగా పీతల హేచరీ నెలకొల్పడానికి స్థలం కేటాయిస్తూ రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. అది సీఆర్ జెడ్-ఏ పరిధిలో ఉండడంలో ఆ పరిశ్రమను మలికిపురం మండలం తూర్పుపాలెంలో ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం పీతల హేచరీ నెలకొల్పడం ద్వారా వాటినుంచి ఉత్పత్తి అయ్యే పీతపిల్లలను జిల్లావ్యాప్తంగా 3వేల ఎకరాల్లో పీతల చెరువుల పెంపకానికి ఉపయోగపడనున్నాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రతిపాదనలు దృష్టిలో పెట్టుకుని తూర్పుపాలెంలో మత్స్యశాఖ సూచించిన ఐదెకరాల భూమిలో పీతల హేచరీకి స్థలం కేటాయించాలని కోరుతూ ఆ శాఖ అధికారులు కలెక్టర్‌కు తాజా ప్రతిపాదనలు పంపించారు.

జిల్లాలో 3వేల ఎకరాల్లో పీతల చెరువులు సాగవుతున్నట్టు మత్స్యశాఖ అధికారుల అంచనా. వీటిలో సాగుకు అవసరమైన పీతల సీడును చెన్నైతోపాటు దూరప్రాంతాలనుంచి దళారీల ద్వారా కొనుగోలు చేయడం వారు చేస్తున్న మోసాలతో పీతలు ఉత్పత్తి చేసే రైతులకు తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయి. దళారులు పీతలసీడును సరఫరా చేస్తామని సాగు రైతులను నమ్మించి వారికి నాణ్యతలేని మండపీతలను సరఫరా చేయడంవల్ల ఆ సాగు చేసే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో మత్స్యకారుల విజ్ఞప్తితో ప్రభుత్వం కొన్నినెలల క్రితం చిర్రయానంలో పీతల హేచరీ నెలకొల్పి ఆ సీడును సరఫరా చేయడం ద్వారా జిల్లావ్యాప్తంగా పీతల పరిశ్రమను ప్రోత్సహించేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. అవి సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతోపాటు గతంలోనే ఆ భూమిని ఫ్లూటస్ హేచరీకి కేటాయించడంతో సమస్య ఏర్పడింది. దీంతో తిరిగి తమకు కేటాయించిన భూమిలో తామే పీతల హేచరీని పెడతామని వారు ముందుకు రావడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించింది. చివరకు మలికిపురం మండలం తూర్పుపాలెంలో ఐదెకరాల భూమిని ఎంపిక చేశారు. సీఆర్‌జెడ్ నిబంధనలను అనుసరించి స్థలాన్ని ఎంపిక చేశారు. రాజీవ్‌గాంధీ సెంటర్ ఫర్ ఆక్వాకల్చర్ విశ్రాంత శాస్త్రవేత్త ఎం.పాండ్యరాజన్ హేచరీ స్థలాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. దీంతో ఈ ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌కు పంపించినట్టు మత్స్యశాఖ జేడీ పీవీ శ్రీనివాస్ చెప్పారు. త్వరలోనే దీనికి ఆమోద ముద్రపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ హేచరీని ఇక్కడ నెలకొల్పితే జిల్లాలో 3వేలఎకరాల్లో పీతల పెంపకానికి మార్గం సుమగం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో పచ్చపీతల సీడుకు బదులు మండపీతల సీడును సరఫరా చేయడంవల్ల నష్టపోతున్నామని, గతంలో కొంతమందిమి కలిసి 60వేల పీతల పిల్లలను రూ.14లక్షలకు దళారులకు చెల్లించి కొనుగోలు చేస్తే తీవ్రంగా మోసపోయామని కొందరు రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం పీతల హేచరీస్‌ని ప్రోత్సహించి సాగు రైతులకు వాటిని సరసమైన ధరలకు సరఫరా చేసి పీతల పరిశ్రమను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని వారు మత్స్యశాఖ జేడీ శ్రీనివాస్‌ను కోరుతున్నారు. సాధ్యమైనంత త్వరలో ఈ ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడేలా చర్యలు తీసుకోవాలని కోనసీమకు చెందిన తీరప్రాంత మత్స్యకారులు కోరుతున్నారు.


చిర్రయానంలో పీతల హేచరీ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్(ఫైల్)

నేడు ప్రైవేటు పాఠశాలల బంద్

అమలాపురం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర పిలుపు మేరకు అమలాపురం డివిజన్‌లోని అన్ని ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలలు గురువారం బంద్ పాటిస్తున్నట్టు అసోసియేషన్ ప్రతినిధి నెల్లి రమేష్ తెలిపారు. అధికారులు తీసుకుంటున్న ఏకపక్ష చర్యలను వ్యతిరేకిస్తూ బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. డివిజన్‌లోని అన్ని ప్రైవేట్‌పాఠశాలలు బంద్ పాటించాలన్నారు.

రైల్వేలైన్ భూసేకరణకు తొలగిన అడ్డంకులు

- స్టే ఉత్తర్వులు తొలగింపు: ఎంపీ

అమలాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ మార్గం పనులు చేపట్టడానికి ఉన్న అడ్డంకులు ఒక్కొక్కటిగా తొలుగుతున్నాయని అమలాపురం ఎంపీ హరీష్ అన్నారు. భూసేకరణ ప్రక్రియపై గతంలో హైకోర్టు విధించిన స్టే ఉత్తర్వులను తొలగించడంతో రైల్వేలైన్ మార్గం సుగమం కానుందన్నారు. భూసేకరణ ప్రక్రియను సవాల్‌చేస్తూ దాఖలైన కేసుల్లో హైకోర్టు బుధవారం ఉత్తర్వులు విడుదల చేసిందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియను నిలిపివేయాలని దాఖలు చేసిన కేసులపై ప్రభుత్వం సమర్పించిన వాదనలు పరిగణలోనికి తీసుకున్న ధర్మాసనం భూసేకరణ ప్రక్రియపై ఉన్న స్టే ఉత్తర్వులను ఎత్తివేసిందన్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని.. తరిమికొడదాం

రాజమహేంద్రవరంలోని గోదావరి తీరంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు(ఫైల్‌ఫొటో)

భూకాలుష్యానికి ప్రధాన కారణంగా నిలుస్తోన్న ప్లాస్టిక్ సంచులు మానవాళికి పెను సవాల్ విసురుతున్నాయి. మూగజీవాల ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. వీటి మితిమీరిన వాడకంతో పర్యావరణం ప్రశ్నార్థకంగా మారింది. ఇదే కొనసాగితే రానున్న భవిష్యత్ తరాలు అనారోగ్య సమాజంలో జీవించాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గోనె(జూట్) సంచుల వాడకం ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. ఇందులో ప్రభుత్వాల పాత్ర కన్నా ప్రజల భాగస్వామ్యం ముఖ్యం. ఇంటినుంచి బయలుదేరే ముందే గోనె సంచి పట్టుకోవడం.. రానున్న ఆరోగ్యకర సమాజానికి నాంది. నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినం సందర్భంగా బాధ్యత కలిగిన పౌరుడిగా ప్రతిజ్ఞకు పూనుదాం.

- పర్యావరణ పరిరక్షణకు నడుం బిగిద్దాం
- ప్రత్యామ్నాయంగా జూట్ లేదా గోనె సంచులు వాడదాం
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా భారీగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం
- సముద్ర తీరం, గోదావరి ఒడ్డు, దేవాలయాలు ప్లాస్టిక్ మయం
- వాడకం తగ్గించాలంటున్న పర్యావరణవేత్తలు
- నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినం

ఆంధ్రజ్యోతి, కార్పొరేషన్(కాకినాడ):

ఉమ్మడి జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లతోపాటు ఇతర మున్సిపాల్టీల్లోను ప్లాస్టిక్ వాడకంపై నిషేధం ఉంది. కానీ, క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదు. సమాజంలో ప్లాస్టిక్ వాడకం సర్వసాధారణమైంది. దీనివల్ల కలిగే అనర్థాలు కళ్ల ముందు కనిపిస్తున్నా పట్టించుకోని బాధ్యతారాహిత్యం అందరిలోను కనిపిస్తోంది. ఇంటికి వెళ్లేటప్పుడు వస్తువులను సగటు వ్యక్తి ప్లాస్టిక్ సంచుల్లోనే తీసుకెళ్తున్నారు. ఇవి పర్యావరణానికి పెను ముప్పని తెలిసినా తప్పని పరిస్థితి. భూమిలో వందేళ్లయినా ప్లాస్టిక్ కవరు అలాగే ఉండిపోతోంది. అంటే దీనివల్ల ఏర్పడే నేల కాలుష్యం ఎంత ప్రమాదకరమో అర్థమవుతోంది. మనం తీసుకునే అనేక రకాల ఆహార పదార్థాల ద్వారా ప్రమాదకర రసాయనాలు కడుపులోకి వెళ్లి అనర్థాలకు దారి తీస్తున్నాయి. మనిషి నిత్య జీవితంలో ప్లాస్టిక్ సంచుల వాడకం ఓ భాగమైంది. వీటివల్ల ఎన్ని అనర్థాలున్నాయో నిపుణులు, విశ్లేషకులు, పలు అధ్యయన సంస్థలు ఎప్పటికప్పుడు వెల్లడిస్తున్నా ప్రజల్లో అవగాహన పెరగకపోగా కనీస చైతన్యం రాకపోవడం భవిష్యత్ తరాలకు ఆందోళనకర సంకేతాలు చూపుతున్నాయి. ఇదే తీరు కొనసాగితే రానున్న అతికొద్ది సంవత్సరాల్లో నేల, నీరు, నింగి కాలుష్యంగా మారి అనారోగ్య సమాజంలో జీవించాల్సి దుస్థితి ఏర్పడుతుంది.

జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం

ప్రతి మనిషికి రోజుకు 0.12 కిలోగ్రాములు వ్యర్థం వస్తుందని నిపుణుల అంచనా. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జనాభా 55లక్షలు మందికిగాను ఏడాదికి ప్లాస్టిక్ వ్యర్థం 2.3 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈస్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అయితే మనుగడ ప్రమాదకరంగా మారేలా ఉందని నిపుణులు భయపడుతున్నారు. కాకినాడ బీచ్, రాజమహేంద్రవరం గోదావరి తీరం, ఏజెన్సీ ప్రాంతం ప్లాస్టిక్ భూతానికి నిలువెత్తు నిదర్శనాలు.. ప్లాస్టిక్ వినియోగంపై పర్యాటకులకు సైతం సరైన అవగాహన లేక పర్యాటక ప్రాంతాల్లో వాటిని ఇష్టనుసారం పాడేయడంతో అందమైన ప్రదేశాలు కాస్తా.. కాలుష్య కాసారాలుగా మారుతున్నాయి. నగరాల్లో డ్రైనేజీలు సైతం ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా మురుగు ముందుకు పారక.. పూడికలు ఏర్పడి ప్రజారోగ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

మనం ఏం చేయాలంటే..

- ప్లాస్టిక్ సంచులకు బదులుగా జూట్, క్లాత్, పేపర్ బ్యాగ్స్ వాడాలి.
- ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా తాము తీసుకునే సంచులను మళ్లీ వాడతానని ప్రతిజ్ఞ చేయాలి.
- స్థానిక సంస్థలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి కార్యక్రమాలు నిర్వహించి సామూహిక చైతన్యం కల్పించాలి.

తయారీ సంస్థలకు ప్రోత్సహకాలేవి?

నార సంచులను పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ(ఫైల్)

ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గోనె, గుడ్డ సంచులతో అనేక పరిశ్రమలు ఏర్పడుతున్నాయి. వాటికి సరైన ప్రోత్సాహకాలు లేకపోవడంతో అవి అంతంతమాత్రంగానే పనిచేస్తున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాలో అనేక మంది జూట్ బ్యాగులను తయారుచేస్తున్నారు. ఆశించిన స్థాయిలో ఆదరణ కరువై బహిరంగ మార్కెట్‌లోకి రాలేకపోతున్నారు. తయారైన సంచులను రైతు బజార్లు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర వాణిజ్య సముదాయాల్లో అవకాశాలు కల్పిస్తే అందుబాటులో ఉంటాయి.

ప్రతి వ్యక్తి చైతన్యం పెంచుకోవాలి

ప్లాస్టిక్ సంచులను వాడితే కలిగే అనర్థాలపై ప్రతి వ్యక్తి చైతన్యం పెంచుకోవాలి.అప్పుడే వాటి నిషేధం పూర్తిగా జరుగుతుంది. ఇప్పటినుంచే ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా వాడకపోతే భవిష్యత్తు తరాలకు పెను ముప్పుతప్పదు. మన పిల్లలకు ఆరోగ్యకర పర్యావరణం అందించాలంటే మార్పు ఈరోజు మొదలవ్వాలి.

-భావన, కమిషనర్, కాకినాడ కార్పొరేషన్

ఇంటినుంచే సంచి తీసుకెళ్లాలి

ప్రతి వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు గోనె, గుడ్డ సంచిని తీసుకెళ్లడం నేర్చుకోవాలి. దీనివల్ల ప్లాస్టిక్ వినియోగం తగ్గించవచ్చు. ప్లాస్టిక్ కవర్లు రోడ్లపై వేయడంవల్ల మూగజీవాలు వాటిని తిని జీర్ణవ్యవస్థ పనిచేయక మరణిస్తున్నాయి.

-డాక్టర్ డి.పృథ్వీచరణ్, హెల్త్ ఆఫీసర్, మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ

అవగాహన కల్పిస్తున్నాం..

మా స్వచ్ఛంద సంస్థ తరఫున ప్లాస్టిక్ భూతాన్ని అంత మొందించ డానికి కృషిచేస్తున్నాం. పాఠశాలలు, కళాశాలలు, వివిధ ఆఫీసుల్లో, మార్కెట్లలో సదస్సులు నిర్వహిస్తూ అవగాహన కల్పించి ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్నాం.

-చెక్కా సుశీ, మైత్రేయి ఉమెన్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు

ఆర్టీసీ రైతుబజారులో ఏటీబీ మిషన్ నిరుపయోగం

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు 2024, జనవరిలో ఆర్టీసీ రైతు బజారులో ఏటీబీ(ఎనీ టైం బ్యాగ్) యంత్రాన్ని ఏర్పాటు చేశారు. యంత్రంలో పదిరూపాయిలు నోట్ పెడితే ఒక గుడ్డ సంచి బయటకు వస్తుంది. రైతు బజారుకి వచ్చే వినియోగదారులు ప్లాస్టిక్ బదులు గుడ్డ సంచులు వాడాలన్న ఆలోచన మంచిదే కాని అధికారులు మాత్రం మమ అనిపించి చేతులు దులుపుకున్నారు. దీంతో ఆ యంత్రం ఏర్పాటు చేసేందుకు సరైన స్థలం లేకపోవడంతో రైతు బజారు ఆఫీసు గదిలో ఉంచారు. దీంతో మార్కెట్‌కి వచ్చే వినియోగదారులకు ఈ యంత్రం కనిపించే పరిస్థితులు లేవు. అటు పొల్యూషన్ బోర్డు కానీ, ఇటు రైతు బజారు ఎస్టేట్ ఆఫీసర్లు కానీ పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది.

కాకినాడ రైతుబజారులో నిరుపయోగంగా జ్యూట్ బ్యాగ్స్ యంత్రం

కింద పడి ఉన్న ఎస్వీఆర్ విగ్రహం.. ముసుగులో..

మరిచారా..!

ధవళేశ్వరంలో కిందపడిన విగ్రహం

నేడు జయంతి

విశ్వనట చక్రవర్తి దివంగత ఎస్వీ రంగారావు గురించి తెలియని వారుండరు. ఆయన 107వ జయంతి నేడు. గతంలో ఎస్వీ రంగారావు విగ్రహాన్ని ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ వద్ద నెలకొల్పారు. దీన్ని స్వయంగా ప్రస్తుత మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. కొంతకాలానికి ఈ విగ్రహం ఒరిగిపోయి కింద పడిపోయింది. దాన్ని స్తంభానికి కట్టి వదిలేశారు. ప్రస్తుతం ముసుగు కప్పి ఉంచారు. కళలకు సాంస్కృతిక రాజధానిగా నిలిచిన రాజమహేంద్రవరంలో భాగమైన ఎస్వీఆర్ స్వగ్రామం ధవళేశ్వరంలో ఇలా వదిలేయడం చర్చనీయాంశమైంది. పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న దుర్గేష్ అయినా ఈ విగ్రహానికి పూర్వవైభవం తెచ్చేలా చూడాలని కళాభిమానులు, ఎస్వీఆర్ అభిమానులు కోరుతున్నారు. **- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం**

ఉప్పాడ తీరానికి కొట్టుకొచ్చిన కొబ్బరికాయలు

అలలపై గుట్టలు గుట్టలుగా...

కాకినాడ జిల్లా ఉప్పాడ తీరానికి కొట్టుకొచ్చిన కొబ్బరికాయలు

కొత్తపల్లి, జూలై2 (ఆంధ్రజ్యోతి): తుపాన్లు, అల్పపీడనాలు ఏర్పడినప్పుడు సముద్రంలో వివిధ రకాల వస్తువులు కొట్టుకురావడం సర్వసాధారణం. సముద్రం అల్లకల్లోలంగా మారి అలలు ఎగసిపడే సమయాల్లో ఒడ్డుకు బంగారు రజను కొట్టుకురావడం పరిపాటి. అయితే కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంలో ఇందుకు విభిన్నమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సముద్రంలో అలల ఉధృతి కొనసాగుతోంది. సముద్ర అలలపై కొబ్బరికాయలు తేలియాడటాన్ని చూసిన ప్రయాణికులు తొలుత ఏదైనా సినిమా షూటింగేమో అని ఊహించారు. కానీ గుట్టలుగుట్టలుగా కొట్టుకురావడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. బీచ్ రోడ్డులో శిథిలమైన వంతెన కింద నుంచి కొబ్బరికాయలు రావడాన్ని గుర్తించారు. కొందరైతే ఆ కొబ్బరికాయలను ఉప్పాడ బీచ్ రోడ్డులో రాళ్లకేసి కొట్టి మరీ పరిశీలించడంతోపాటు ఆసక్తిగా గమనించారు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కృష్ణయ్యతో చర్చిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బలభద్రపురంలో క్యాన్సర్ వ్యాప్తిపై

సమగ్ర విచారణ జరిపిస్తాం

ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కృష్ణయ్య

అనపర్తి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో క్యాన్సర్ వ్యాప్తిపై ఎన్‌ఈఈఆర్ఐ సహకారంతో సమగ్ర విచారణ జరిపించి చర్యలు చేపడతామని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిక్కవోలు మండలం బలభద్రపురం, రంగంపేట మండలం నల్లమిల్లి గ్రామాల్లో కెపీఆర్ ఫెర్టిలైజర్స్, బలభద్రపురంలోని గ్రాసిమ్ ఇండస్ట్రీ, పలు పౌల్ట్రీలు, రైస్‌మిల్లుల ద్వారా వస్తున్న కాలుష్య వివరాలను చైర్మన్‌కు వివరించారు. ఏపీ పేపర్ మిల్ ద్వారా గోదావరిలోకి వదిలే వ్యర్థాలు, తుల్యభాగ నదిలో కలుస్తున్న వ్యర్థాలపైనా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాలుష్యం వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమలపై చర్యలు చేపడతామన్నారు. బలభద్రపురంలో క్యాన్సర్ వ్యాప్తికి పరిశ్రమల ప్రమేయంపై వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలన చేస్తున్నామని, త్వరలో నివేదికలు రూపొందిస్తామని చెప్పారు.



జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో వినతిపత్రం నకలు చూపిస్తున్న జడ్పీ కాంట్రాక్టర్లు

రూ.6 కోట్ల బకాయిలు చెల్లించి ఆదుకోవాలి

- జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు జిల్లా పరిషత్ కాంట్రాక్టర్ల వినతి

కాకినాడ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కోనసీమ ప్రాంతంలో జిల్లా పరిషత్ గ్రాంట్లతో రూ.6కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసినా తమకు మూడు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందిపడుతున్నామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డివిజన్ జడ్పీ కాంట్రాక్టర్లు వాపోయారు. బుధవారం వారు ఈ మేరకు కాకినాడ జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సంతకాలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. అమలాపురం డివిజన్ జడ్పీ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్లాడి వెంకటరమణ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇస్తే ఆర్థిక ప్రోత్సాహం

- యజమానికి, ఉద్యోగికీ లబ్ధి
- కొలువుల కల్పనే ధ్యేయంగా కొత్త పథకం
- పీఎఫ్ రీజనల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

రాజమహేంద్రవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొలువుల కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పథకాన్ని అమలు చేస్తోందని పీఎఫ్ రీజనల్ కమిషనర్-2 కె.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఈ పథకానికి సంబంధించి పలు వివరాలు వెల్లడించారు. 'ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఈఎల్ఐ)ం' పేరుతో అమలు చేసే ఈ కొత్త పథకానికి సంబంధించి ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో అమోదం లభించిందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అటు యజమానులకు, ఇటు ఉద్యోగులకు కూడా ఆర్థికంగా మేలు చేకూరుతుందని చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య కొత్తగా ఉద్యోగులను నియమించుకుంటే యజమానులకు నెలకు రూ.3వేలు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. ఇలా రెండేళ్లు ఇస్తారని, తయారీ రంగానికైతే నాలుగేళ్లపాటు ఈ ప్రోత్సాహం ఇస్తారన్నారు. ఉద్యోగులకు ఆరు నెలలకు రూ.7,500, ఏడాది గడిచాక రూ.7,500 డీబీటీ విధానంలో నేరుగా వారి బ్యాంకు ఖాతాకే జమ అవుతుందన్నారు. అయితే తప్పనిసరిగా ఈపీఎఫ్‌లో ఎన్‌రోల్‌మెంట్ చేయించుకోవాలని చెప్పారు. ఆయా ఉద్యోగులు అంతకు ముందు వేరొకచోట ఉద్యోగిగా పనిచేసి ఉండకూడదన్నారు. టర్నోవర్‌తో సంబంధం లేకుండా ఆయా కంపెనీలకు ఈ ఆర్థిక చేయూత అందుతుందని తెలిపారు. ఉద్యోగికి జీతంగా నెలకు రూ.10వేల వరకు ఇస్తే రూ.వెయ్యి, రూ.10వేల నుంచి రూ.20వేల వరకు ఇస్తే రూ.2వేలు, ఆపైబడి రూ.లక్ష వరకు జీతం ఇస్తే రూ.3వేలు ఆయా యాజమాన్యాలకు జమ అవుతుందని వివరించారు. తమ పరిధిలోకి వచ్చే ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, యానాంలోని ఔత్సాహికులు, వ్యాపారులు, యాజమాన్యాలు ఉద్యోగ కల్పనకు చొరవ చూపడం ద్వారా లబ్ధి పొందాలని కోరారు. కొత్త వ్యాపారం/సంస్థ ఏర్పాటు చేసినా ఉద్యోగాలు కల్పిస్తే ఈ పథకం వర్తిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు పీఎఫ్ కార్యాలయాల్లో సంప్రదించాలని వెంకటేశ్వర్లు సూచించారు.

తలుపులమ్మ అమ్మవారికి సారె సమర్పణ

తుని రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లోవ దేవస్థానంలో ఆషాఢ మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ద్రాక్షారామ శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి దేవస్థానం నుంచి ఆలయ సహాయ కమిషనరు దుర్గాభవాని అమ్మవారికి చీర, సారె సమర్పించారు. ఆమెకు లోవ దేవస్థానంలో అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో దుర్గాభవానీకి పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి శేష వస్త్రాలతో సత్కరించారు.

తలుపులమ్మ అమ్మవారికి సారె సమర్పిస్తున్న ద్రాక్షారామ భీమేశ్వరాలయ సహాయ కమిషనరు దుర్గాభవాని

అరట్లకట్టలో డోర్ నెంబర్ల ఏర్పాటుపై రగడ

కరప, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం అరట్లకట్ట పంచాయతీ పరిధిలో బుధవారం కొంతమంది వ్యక్తులు ఇంటింటికీ డోర్ నెంబర్లు ఏర్పాటుచేస్తామంటూ ప్రజల నుంచి రూ.50 చొప్పున వసూలుచేయడం వివాదాస్పదమైంది. క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ బోర్డులు ఏర్పాటుచేస్తామని నమ్మబలికి తీరా సాధారణ రేకు బోర్డులను తగిలించి వాటిపై మార్కర్ పెన్‌తో నెంబర్లు వేయడాన్ని పలువురు వ్యతిరేకించారు. దీనిపై సంబంధిత వ్యక్తులను నిలదీయగా కాజులూరు మండలానికి సంబంధించిన ఒక ఆర్డర్ కాపీని చూపించారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు కరప మండలానికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు ఏమైనా ఉంటే చూపించాలని ప్రశ్నించగా వారు తెల్లముఖం వేశారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావును వివరణ కోరగా... ఇళ్లకు డోర్ నెంబర్ల ఏర్పాటుకు ఒక వ్యక్తి జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆర్డర్ పొందాడన్నారు. బలవంతమేమీ లేదని, ప్రజల ఇష్టంమేరకే ఇళ్లకు డోర్ నెంబర్లు వేస్తామన్నారు. మార్కర్ పెన్‌తో నెంబర్లు వేయడం కరెక్ట్ కాదని, విచారించి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

అవకతవకలకు పాల్పడిన అధికారులపై విచారణకు ఆదేశం

కాకినాడ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరంగిలోని సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర హాస్టల్ నెం.3లో 2019లో ఏసీబీ గుర్తించిన పలు అవకతవకలపై ప్రభుత్వం విచారణాధికారిని నియమించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణాధికారిగా అమరావతిలోని సాంఘిక సంక్షేమ శాఖ డీడీగా పని చేస్తున్న జీవపుత్ర కుమార్‌ను నియమించింది. అప్పట్లో ఇక్కడ ఏసీబీ జరిపిన విచారణలో అవకతవకలకు బాధ్యులుగా పలువురు అధికారులను గుర్తించింది.

మత్స్య శాఖ కాకినాడ జాయింట్ డైరెక్టర్‌గా ఎఫ్ఏసీ హోదాలో పనిచేసి రిటైరైన పీవీవీ సత్యనారాయణపై విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఈయన ఇన్‌చార్జి జేడీగా పనిచేసిన సమయంలో క్యాష్ బుక్‌ల నిర్వహణలో విఫలమయ్యారు. ఈ అక్రమాలపై విచారణకు అమరావతి లైవ్‌స్టాక్ డవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈవో శ్రీనివాసరావును విచారణాధికారిగా నియమించారు.

పశుసంవర్ధక డిప్లొమా

దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

తిరుపతి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా నడిచే ఎస్వీ వెటర్నరీ వర్సిటీ పరిధిలోని యానిమల్ హజబెండరీ పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 7వ తేదీ వరకు పొడిగించినట్టు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవికుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ, అనుబంధ కళాశాలలో రెండేళ్ల కాల వ్యవధితో ఆంగ్ల మాధ్యమంలో ఆఫర్ చేసే ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఇతర వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ 'ఎస్వీవీయూ.ఈడీయూ.ఇన్'ని సంప్రదించాలని కోరారు.

నేడు మరిడమ్మ అమ్మవారికి కుంభం

పెద్దాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురంలో మరిడమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి అమ్మవారికి కుంభం వేయనున్నట్టు దేవస్థానం సహాయ కమిషనరు కుర్రం విజయలక్ష్మి తెలిపారు. కుంభం మహా నివేదన సందర్భంగా ఆ రోజు అమ్మవారి దర్శనం ఉండదని, సంప్రోక్షణ అనంతరం ఈ నెల 5న దర్శనం ఉంటుందని చెప్పారు.

ఆగ్రహా'వేశాలు'

- వాకౌట్ పేరుతో వైసీపీ జడ్పీటీసీల హంగామా
- ఐదు నిమిషాల్లోనే తిరిగి సమావేశానికి హాజరు
- వైసీపీ జెడ్పీటీసీల మధ్య బయటపడిన విభేదాలు
- వైస్ చైర్మన్ అనుబాబుతో సొంత పార్టీ జడ్పీటీసీల వాగ్వాదం
- జడ్పీ సమావేశంలో సమస్యల వాణి వినిపించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- సాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణపై చర్చ
- డ్రైనేజీ బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ తీర్మానం
- ఉమ్మడి జిల్లాలోని పలు సమస్యలపై అధికారుల నిలదీత

ఉమ్మడి జిల్లా జడ్పీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు

కాకినాడ/కాకినాడ సిటీ, జులై 2 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా జడ్పీ సమావేశంలో సాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణపై ప్రధానంగా చర్చ సాగింది. డ్రైనేజీ బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ తీర్మానం చేశారు. రైతులకు ధాన్యం సొమ్ము చెల్లించాలంటూ సభ్యులు కొద్దిసేపు వాకౌట్ చేశారు. కాకినాడ జడ్పీ కార్యాలయంలోని జీఎంసీ బాలయోగి సమావేశ మందిరంలో బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ విచ్చేశారు.

పరిశ్రమల కాలుష్యంపై..

రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కుడుపూడి సూర్యనారాయణ, తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. జడ్పీ సమావేశంలో పలు అంశాలపై ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల వాణి వినిపించారు. పరిశ్రమల కాలుష్యాలతో తుల్యభాగ నీరు విషతుల్యమవుతుందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వీర్రాజు మండిపడ్డారు. పరిశ్రమల కాలుష్య నివారణ చర్యలు కచ్చితంగా అమలు చేయాలని పట్టుబట్టారు. దీనిపై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ తుల్యభాగ కాలుష్యం సమస్యపై పొల్యూషన్ బోర్డు పరిశీలిస్తోందని, కాలుష్య నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. కూనవరం డ్రెయిన్లో చల్లపల్లి- చింతలపూడి లాకుల వరకూ ఉప్పునీరు వెనుకకు తన్నుకురావడం వల్ల వందలాది ఎకరాల్లో సేద్యం దెబ్బతింటోందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పించాలని కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ ఆ జిల్లా అధికారులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలు, డ్రైన్ల ఆధునీకరణ, డ్రైనేజీ బోర్డు అవసరమని పలువురు సభ్యులు ప్రస్తావించగా ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరదామని జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

నీటి విడుదలపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిలదీత..



మాట్లాడుతున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోదావరి డెల్టాలకు విడుదల చేసినట్టే మెట్ట ప్రాంతంలోని ఏలేరు, భూపతిపాలెం, ముసురుమిల్లి ప్రాజెక్టులు, పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్టుల కింద ఉన్న రెండు లక్షల ఆయకట్టుకు జూన్ ఒకటో తేదీ నుంచి ఎందుకు నీరు విడుదల చేయలేదని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులను నిలదీశారు. ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దీనికి పరిష్కారంగా మెట్టప్రాంతంలో ప్రత్యేక ఇరిగేషన్ డివిజన్ ఏర్పాటు అవసరమన్నారు. కాలువలో మానవ విసర్జితాలను వదులుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని కుడుపూడి సూర్యానారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ వివరణ ఇస్తూ జూన్ ఒకటో తేదీ నాటికి పురుషోత్తపట్నం వద్ద కనీస నీటిమట్టం స్థాయి 14 అడుగులకు దిగువన ఉన్నందున ఎత్తిపోతల ద్వారా మెట్టప్రాంతానికి నీటి విడుదల సాధ్యపడలేదని, ప్రస్తుతం 14.5 స్థాయికి జలాలు ఉన్నందున పుష్కర ద్వారా రేపటి నుంచి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. అలాగే మిగిలిన ప్రాజెక్టుల నుంచి జూలై 15 నుంచి నీరు విడుదల చేస్తారన్నారు. ఇరిగేషన్, పంచాయతీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కాలువలో మానవ విసర్జితాలు కలవకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

వాకౌట్ అంటూ వెళ్లి.. వెంటనే తిరిగొచ్చి..

సభ ప్రారంభంలోనే ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రైతులకు ధాన్యానికి సంబంధించిన సొమ్ములు అందలేదని, దానికి నిరసనగా సభ్యులందరూ వాకౌట్ చేస్తున్నామని చెప్పారు. దీంతో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్.. ముందు సమస్యలపై చర్చిద్దామని చెప్పినా.. సభ్యులు వినిపించుకోకుండా వాకౌట్ చేశారు. దీంతో చేసేదేమీ లేక ఎంపీ బోస్ కూడా వారిని అనుసరించాల్సి వచ్చింది. అదే కొంతసేపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసినా.. ఎవరూ పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక తిరిగి సమావేశానికి హాజరై వారి సీట్లలో ఆశీనులయ్యారు. ఈ సమయంలోనే వైసీపీ జడ్పీటీసీలు, జడ్పీ వైఎస్ చైర్మన్ బుర్రా అనుబాబు మధ్య వాగ్వాదం జరిగింది. సొంత పార్టీ సభ్యులు వాకౌట్ చేస్తున్నా. ఆయన పట్టించుకోకుండా సభలో ఉండిపోవడంపై కొంతమంది జడ్పీటీసీలు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై వైసీపీ అధిష్టానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న రాజ్యసభ ఎంపీ బోసు

పలు సమస్యల ప్రస్తావన

ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలు, డ్రైన్ల ఆధునీకరణ, డ్రైనేజీ బోర్డు అవసరమని పలువురు ప్రస్తావించగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరదామని జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఒకే ఆధార్ నంబరుతో 3 కరెంటు మీటర్లు ఉండడం వల్ల కొంతమందికి తల్లికి వందనం మంజూరు కావడం లేదని, పంచాయతీలకు 2023 నుంచి స్టాంపు డ్యూటీ జమకాక జనరల్ ఫండ్ ఉండడం లేదని, రైతులకు ధాన్యం సొమ్ము సత్వరం చెల్లించాలని, గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణతో సీజనల్ వ్యాధులను నివారించాలని, మండలాల్లో చేసిన వివిధ పనులకు చెల్లింపులు జరపాలని జడ్పీటీసీలు కోరారు. రౌతులపూడి మండలంలోని గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్యపరిరక్షణకు రెండువారాలు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కాకినాడ కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాఖాధికారులు పాల్గొన్నారు. తొలుత రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలుపుతూ 2నిమిషాలు మౌనంపాటించారు.

పోశమ్మ గండి బోట్ పాయింట్ వద్ద నిలిచిన పర్యాటక బోట్లు

పాపికొండలు యాత్ర బోట్ల నిలిపివేత

దేవీపట్నం/ వీఆర్‌పురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గోదావరి నదికి వరద నీరు పెరుగుతున్న నేపథ్యంలో అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో పోశమ్మ గండి బోట్ పాయింట్ నుంచి పాపికొండలు విహార యాత్రకు వెళ్లే పర్యాటక బోట్లను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. వర్షంతోపాటు గోదావరి నీటిమట్టం పెరుగుతున్న కారణంగా ముందుస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నామని, త్వరలో తదుపరి తేదీని వెల్లడిస్తామన్నారు. బుధవారం పాపికొండలు విహార యాత్రకు వెళ్లేందుకు ముందుగా టిక్కెట్లను రిజర్వేషన్ చేసుకున్నవారు వెనుతిరగక తప్పలేదు. పాపికొండలు పేరంటాలపల్లి విహారయాత్ర కూడా తాత్కాలికంగా ఆపేశారు.

గోదావరికి చేరుతున్న వరదనీరు

దేవీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాలైన మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో గత కొన్ని రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలకు ఉపనదులు పొంగి ప్రవహించడంతో గోదావరి నదికి వరదనీరు చేరింది. దీంతో అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో గోదావరి పరివాహక ముంపు ప్రాంతాలైన కొండ మెదలు, నడిపూడి, తెలిపేరు, గొందూరు, కచ్చులూరు, సద్దకొండ, మంటూరు, మాడిపల్లి, మూలపాడు, అగ్రహారం, దేవీపట్నం, తొయ్యేరు, పూడిపల్లి, పోశమ్మగండి తదితర గ్రామాలను ఆనుకుని వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. పోశమ్మగండి అమ్మవారి ఆలయం వద్ద వరద నీరు చేరింది. గురువారం ఆలయంలోకి చేరే అవకాశం ఉంది.

దూసుకొచ్చిన విద్యుత్ వైర్లు.. తప్పించుకున్న యువకులు..

ఆలమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి వద్ద చిలకలపాడు-దుళ్ల రోడ్డులో బుధవారం పెద్ద ప్రమాదం తప్పింది. ఈ రోడ్డులో ఇద్దరు యువకులు మాట్లాడుకుంటుండగా రోడ్డు పక్కనే ఉన్న కొబ్బరిచెట్టు ఒక్కసారిగా కూలీ 11 కేవీ విద్యుత్‌వైర్లపై పడింది. ఆ వైర్లు తమ మీదకు దూసుకురావడం గుర్తించిన యువకులు క్షణాల్లో తప్పించుకున్నారు. ఈ దృశ్యం అక్కడ ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయింది. అలా పెద్ద ప్రమాదం తప్పింది. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్‌లైన్‌ను సరిచేశారు.

సీసీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యం

విద్యుత్‌వైర్లతో రోడ్డుపై పడ్డ కొబ్బరిచెట్టు

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. Cell: 9550648668

AJD:207846

వధువు కావలెను

37 సం॥ల ఆర్థికంగా బాగా స్థిరపడిన డైవర్స్ (రెడ్డి) వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు వున్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు నో డౌరీ సెల్: 6301943220, 8008440189

AJD:

కావలెను

కాకినాడ మెయిన్ రోడ్డులో Jewelary & Textiles షోరూంలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. Qly. Inter Salary 16 వేలు, డిగ్రీ 18వేలు, డేటా ఎంట్రీ సిస్టమ్ ఆపరేటింగ్‌లో అనుభవం కలవారు కావలెను. శాలరీ రూ.22,000/- మరియు కాకినాడలో ఒక ఇంట్లో వంట మరియు ఇంటిలో పనులు చేయుటకు 35 సం॥ల లోపు ఆడ వంట మనిషి కావలెను. జీతం రూ.20వేలు కాకినాడ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్: 6301943220, 8008440189

AJD:

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

షాహీన్ (ఫైల్)

కాకినాడ క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు యువకులు వివిధ కారణాలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. కాకినాడ గాంధీనగర్ ఎల్విన్‌పేటకు చెందిన దండే షాహీన్ (22) ఓ యువతిని ప్రేమించాడు. అయితే ఆమె గత కొన్నిరోజులుగా షాహీన్‌తో మాట్లాడడం మానేసింది. ఈ క్రమంలో ఆ యువకుడు గత వారం రోజులుగా అన్నపానీయాలు ముట్టడం లేదు. అయితే బుధవారం తల్లి శాంతకుమారి బయటకు వెళ్లిన సమయంలో షాహీన్ ఇంటి తలుపు గడియ పెట్టుకుని ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

మనస్తాపంతో మరొకరు...

రాజు (ఫైల్)

కాకినాడ ప్రతాప్‌నగర్ అచ్యుతాపురం గేటు సమీపంలో నివసిస్తున్న నల్లా రాజు (29)కు భార్య అనిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే అతడు చేసిన అప్పులు తీర్చలేక అప్పులిచ్చిన వారి ఒత్తిళ్లు తట్టుకో లేక తీవ్ర మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యంలో బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో దుప్పటితో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించారు. టూటౌన్ సీఐ మజ్జి అప్పలనాయుడు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలు పాటించని స్కూలు బస్సులపై 34 కేసులు

రూ.1.58 లక్షలు జరిమానా

కాకినాడలో స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారులు, పోలీసులు

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యాసంస్థలు ప్రారంభంకావడంతో కాకినాడ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులపై రవాణా శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. ఇప్పటికే పలు బస్సులు ఫిట్నెస్ పూర్తి చేసుకోగా, మిగిలిన బస్సులు ఫిట్నెస్ పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆర్టీవో శివారెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా తనిఖీలు నిర్వహించి పలు కేసులు నమోదు చేశారు. కాకినాడ అన్నమ్మ ఘాటీ సెంటర్, అచ్చంపేట జంక్షన్, పెద్దాపురం, కత్తిపూడి, జగ్గంపేట వంటి పలు ప్రాంతాల్లో ప్రైవేటు స్కూల్ బస్సులను ఆపి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌లు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. 2రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో ఎటువంటి నిబంధనలు పాటించని వివిధ పాఠశాలల బస్సులపై 34 కేసులు నమోదు చేసి రూ.1.58 లక్షలు జరిమానా విధించామని డీటీసీ శ్రీధర్ తెలిపారు. అవసరమైతే ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అందరూ వాహనాల సర్టిఫికెట్లను లైసెన్సులను పరివాహన యాప్ లేదా డీజీ లాకర్ యాప్‌లు డౌన్లోడ్ చేసుకుని వాటిలో భద్రపరుచుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు ధ్రువపత్రాలను అడిగినప్పుడు వాటిని చూపిస్తే సరిపోతుందని ఆ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. వాహనాలు తనిఖీచేసే పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తనిఖీల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి.వి.మురళీకృష్ణ, ఎన్.సబిత, బి.శ్రీనివాస్, కే.ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్.గౌరీ శంకర్, ఎం.కళాజ్యోతి, కెవి.నాగేంద్ర పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది తీరుపై ఫుడ్ కమిషన్ సభ్యుల ఆగ్రహం

కొరుపల్లి అంగన్‌వాడీలో నిల్వ గుడ్ల వినియోగంపై సిబ్బందిని నిలదీస్తున్న సభ్యులు

షోకాజ్ నోటీసుల జారీకి ఆదేశం

కరప, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం కొరుపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ.లక్ష్మీరెడ్డి, జె.కృష్ణకిరణ్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కేంద్రంలో చిన్నారులకు నిల్వ గుడ్లను పెట్టడాన్ని గుర్తించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రంలో ఎక్సెస్ ఇండెంట్ ఉండడం, హాజరుశాతం తక్కువగా ఉండడం, ఏడాదిగా కేంద్రాన్ని సంబంధిత అధికారులు తనిఖీచేయకపోవడం తదితర లోపాలను గుర్తించి సిబ్బందిని నిలదీశారు. కేంద్ర నిర్వహణను గాలికొదిలేశారని, నిల్వ గుడ్లను పెడుతూ చిన్నారుల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారని, పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్ పత్తాలేకుండా పోయారని సభ్యులు పేర్కొన్నారు. దీనికి బాధ్యులైన సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తకు షోకాజ్ నోటీసులు జారీచేయమని ఆదేశించారు. కొరుపల్లి రేషన్ దుకాణాన్ని సందర్శించి స్టాక్ రిజిష్టర్, సరుకు నాణ్యతను పరిశీలించారు. అనంతరం వాకాడ, కూరాడ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. కూరాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సన్న బియ్యం ఉండి కూడా పోర్టిఫైడ్ రైస్‌ను వండి వడ్డించడంపై ఆగ్రహించిన కమిషన్ సభ్యులు సంబంధిత హెచ్ఎంకు షోకాజ్‌నోటీసు జారీచేశారు. తద నంతరం వేళంగి ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి రికార్డులను, అందులో స్టాక్‌ను పరిశీలించారు. బియ్యం బస్తాల్లో తరుగు ఉండడాన్ని గుర్తించి దానికి గల కారణాలపై ఆరాదీశారు. ఐసీడీఎస్ సీడీపీవో యాసరపు లక్ష్మి, కాకినాడ డీవైఈవో నాయుడు వెంకటేశ్వరరావు, ఎంఈవో కొప్పుల బులికృష్ణవేణి, సివిల్ సప్లయిస్ డీటీ జి.వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

హామీలను గాలికొదిలేసిన ప్రభుత్వం

ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త బొత్స సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న బొత్స

అమలాపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేందుకు ప్రతీ నాయకుడు, కార్యకర్త ఇంటింటికీ వెళ్లాలని ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. హామీల అమలుకై ప్రభుత్వాన్ని నిలదీయడమే ప్రతిపక్షం లక్ష్యమని గుర్తించాలన్నారు. ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం ఇందుపల్లి ఏ1 కన్వెన్షన్ హాలులో బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ పేరిట బుధవారం వైసీపీ జిల్లాస్థాయి విస్తృత సమావేశం జిల్లాశాఖ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా బొత్స మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కలిసి బాండ్ పేపరుపై సంతకం పెట్టి మరీ సూపర్-6 పథకాలపై హామీఇచ్చి ప్రజలను నిలువునా మోసం చేశారని విమర్శించారు. తల్లికి వందనం కోసం వైసీపీ పోరాటం చేస్తే ఇప్పటి వరకు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. హామీలు అమలు చేయకపోతే మెడలు వంచి మీతో చేయిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్ సూచనల మేరకు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీపై నియోజకవర్గ, మండలస్థాయిల్లో సమావేశాలు ఏవిధంగా నిర్వహించాలో దిశానిర్దేశం చేశారు. జిల్లా పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, మాజీ మంత్రులు పినిపే విశ్వరూప్, గొల్లపల్లి సూర్యారావు, చెల్లుబోయిన వేణు, కోఆర్డినేటర్లు తోట త్రిమూర్తులు పిల్లి సూర్యప్రకాష్, పొన్నాడ సతీష్‌కుమార్, గన్నవరపు శ్రీను, పినిపే శ్రీకాంత్, మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, జక్కంపూడి రాజా, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, పీకే రావు, జక్కంపూడి గణేష్, పితాని బాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి తదితరులుపాల్గొన్నారు.

ఏపీ అటవీశాఖ ఐటీ సలహాదారుడిగా నాగబాబు

డిప్యూటీ సీఎం పవన్‌తో నాగబాబు

పి.గన్నవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వ అటవీశాఖ ఐటీ సలహాదారుడిగా అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఉడిమూడి గ్రామానికి చెందిన పెన్నమరెడ్డి నాగబాబు నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంగళవారం రాత్రి ఉత్తర్వులు అందినట్టు నాగబాబు తెలిపారు. నాగబాబు జనసేన ఆవిర్భావం నుంచి ఐటీ విభాగంలో కీలకపాత్ర పోషిస్తు పార్టీకి విశేష సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వంలో కీలక పదవి రావడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, జనసేన ఎమ్మెల్యేలతో పాటు స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు నాగబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల జనసేన నాయకులు ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, వాసంశెట్టి కుమార్, యడ్ల ఏసుభాస్కర రావు, యల్లమిల్లి కృష్ణవేణి, తాటికాయల శ్రీనివాస రావు, షేక్ దొరబాబు, సూరయ్యకాపు, సాయిబాబు, రాజేంద్రప్రసాద్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

పోక్సో కేసులో నిందితుడికి రిమాండ్

కరప, జూలై 2(ఆంధ్రజ్యోతి): పోక్సో కేసులో నిందితుడిని బుధవారం అరెస్ట్ చేసి కాకినాడ స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఫర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టులో హాజరుపరచగా కోర్టు 14రోజుల రిమాండ్ విధించినట్టు కరప ఎస్ఐ తోట సునీత తెలిపారు. కాకినాడ జిల్లా కరపలో ఉంటున్న రాజస్థాన్‌కు చెందిన కుటుంబంలోని బాలికను అదే గ్రామానికి చెందిన బుద్దాల మణికంఠ అనే యువకుడు మాయమాటలు చెప్పి గత నెల 8న అపహరించుకుపోయాడు. దీనిపై తొలుత బాలిక అదృశ్యం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని ఎస్ఐ చెప్పారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక పోలీస్ టీమ్ అనంతపురం జిల్లా హిందూపూర్‌లో ఉన్న సదరు బాలికను తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. బాలిక స్టేట్మెంట్ ఆధారంగా నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశామన్నారు. కాకినాడ సబ్‌డివిజన్ ఏఎస్పీ పాటిల్ దేవరాజ్‌మానిష్ సమక్షంలో నిందితుడిని అరెస్ట్ చూపి కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు.

వైసీపీ అధికార ప్రతినిధిపై కేసు

కాకినాడ రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని గైగోలుపాడుకు చెందిన అనసూరి వెంకటరమణ, కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు 49వ డివిజన్ గైగోలుపాడులో గల తమ భూమిని వారి సోదరుడు అనసూరి సుబ్రహ్మణ్యం మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి సహకారంతో నకిలీ పత్రాలు సృష్టించి సుంకర విద్యాసాగర్, మాధవకృష్ణ సహకారంతో కొంతభూమిని తనపేరిట నకిలీ రిజిస్ట్రేషన్ చేశారని 2025 ఏప్రిల్ 28న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్డీవో విచారణ చేసి మే24న కలెక్టర్‌కు సమర్పించిన నివేదికలో నకిలీవని నిర్ధారించారు. కాకినాడ గైగోలుపాడులో సర్వేనెంబరు 162/1,2,3 163/1,2,3లలో సుమారు 1 ఎకరం 50సెంట్లు వారసత్వభూమి ఉందని దరఖాస్తులో పేర్కొన్నారు. కాకినాడ మాజీ మేయర్ భర్త, వైసీపీ అధికార ప్రతినిధి సుంకర విద్యాసాగర్, అతడి సోదరుడు మాధవకృష్ణపై మంగళవారం సర్పవరం పోలీస్‌స్టేషనలో పోర్జరీ, ఛీటింగ్, భూఆక్రమణ కింద కేసు నమోదైంది.

కారు ఢీకొని వ్యక్తి మృతి

చంద్రశేఖర్ (ఫైల్‌ఫొటో)

ఏలేశ్వరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించాడు. ఏలేశ్వరం పట్టణానికి చెందిన చెప్పుల షాపు యాజమాని గూడపాటి నాగ సత్యచంద్రశేఖర్ (44) షాపు నిర్మాణం నిమిత్తం తెల్లవారుజామున నల్లమెట్ల లోడు రావడంతో రోడ్డుపై వెళ్తుండగా యర్రవరం నుంచి నర్శీపట్నం వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో మృతి చెందాడని స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామలింగేశ్వరరావు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు

పిఠాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలో జరిగిన చోరీ కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ పిఠాపురం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.విజయరామేశ్వరి బుధవారం తీర్పు చెప్పారు. పిఠాపురం రైల్వేస్టేషన్ సమీపంలో గల కనక దుర్గమ్మ ఆలయంలో 2024 జూలై 22న 16 గ్రాముల బంగారు నగలు చోరీకి గురయ్యాయి. దీనిపై అప్పటి ఎస్ఐ మురళీమోహన్ కేసు నమోదు చేసి చోరీకి పాల్పడిన కిర్లంపూడి మండలం భూపాలపట్టణానికి చెందిన తబిరిశెట్టి శ్రీనును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో 2 సెక్షన్ల కింద రెండేళ్ల వంతున జైలుశిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు చెప్పారు. ఏకకాలంలో జైలుశిక్ష అనుభవించే వెసులుబాటు కల్పించారు. రూ.1000 జరిమానా చెల్లించాలని, లేకుంటే 15 రోజుల జైలు శిక్ష విధిస్తామని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున ఎ.లీలానాగ రోజా, జగదీష్ వాదనలు వినిపించగా సాక్షులను కోర్టు కానిస్టేబుల్ ఎండీ ఖరీం, పట్టణ ఎస్ఐ మణికుమార్‌లో కోర్టులో ప్రవేశపెట్టారు. కేసును పర్యవేక్షించిన సీఐ శ్రీనివాస్, ఏపీపీలను కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు.

గొల్లప్రోలు చోరీ ఘటనపై పోలీసుల దర్యాప్తు

గొల్లప్రోలు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎలక్ట్రికల్ షాపులో యజమానిని సామాన్ల కోసం అడిగి లోపలకు వెళ్లగానే క్యాష్ బాక్స్‌లో నగదు తీసుకుని గుర్తు తెలియని అగంతకుడు పరారైన ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా విచారణ చేపట్టారు. పిఠాపురం, సామర్లకోట, తాళ్లరేవు, తుని తదితర ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో ఇదే తరహాలో చోరీలు జరిగాయి. అక్కడ సీసీ పుటేజీలు ఉంటే వాటిని కూడా పరిశీలించాలని పోలీసులు భావిస్తున్నారు. ఇంకా ఎక్కడైనా ఇటువంటి వాటిని ఆ అగంతకుడే చేశాడా... ఇతడొక్కడేనా, ఇంకా ఎవరైనా ఉన్నారా తదితర అంశాలను పరిశీలిస్తున్నారు.

శంఖవరంలో డెంగ్యూ

శంఖవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా శంఖవరం దళితవాడకు చెందిన మహిళకు డెంగ్యూ ఎన్ఎస్1 పాజిటివ్ రావవతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. 4 రోజులుగా జ్వరంతో ఇబ్బంది పడుతున్న మహిళకు రౌతులపూడి ఆసుపత్రిలో పరీక్షలు చేయగా పాజిటివ్ వచ్చిందని వైద్యుడు రాజీవ్ తెలిపారు. గ్రామంలో ఫాగింగ్‌తో పాటు ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్నామన్నారు.

శంఖవరంలో పారిశుధ్య పనులు

వెంకన్న ఆదాయం రూ.3.85లక్షలు

ఆత్రేయపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. నోము ఆచరించిన అష్టోత్తర పూజలు, నిత్యకళ్యాణాలు నిర్వహించుకున్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.3,85,644 లభించినట్టు ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

- ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభం

అంతర్వేది: సుపరిపాలన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ హరీష్, ఎమ్మెల్సీ రాజశేఖరం,ఐ.పోలవరం: సంక్షేమ పథకాల కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు ఉప్పలగుప్తం: ఎన్.కొత్తపల్లిలో సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

అంతర్వేది, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అన్నారు. బుధవారం సఖినేటిపల్లి మండలం వీవీ మెరకలోని వీవర్స్ కాలనీలో ఏర్పాటుచేసిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎంపీ హరీష్, ఎమ్మెల్యే రాజశేఖరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ముందుగా కమ్యూనిటీ హాలులో కార్యకర్తలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో చేసిన ప్రతీ సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే సదుద్దేశంతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం, దీపం పథకం, మత్స్యకార భృతి, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తూ త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం, 16వేలకుపైగా యువతకు ఉద్యోగాల కల్పన వంటి వాటిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇంటింటికీ తిరిగి చేసిన, చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నామన్నారు. గ్రామాల్లో పర్యటిస్తుంటే ప్రతీ ఒక్కరూ సాదరంగా ఆహ్వానం పలుకుతూ చేసిన మంచి ప్రభుత్వ పనులను గుర్తు చేస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు చిటికెల రామ్మోహనరావు, డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, మండలాధ్యక్షుడు ముప్పర్తి నాని, కార్యదర్శి తాడి సత్యనారాయణ, చాగంటి స్వామి, తిరుమాని ఆచార్యులు, ముప్పర్తి సుబ్బారావు, మంగెన భూదేవి, బందెల పద్మ, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పథకాలు అమలు

ఉప్పలగుప్తం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నట్టు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం ఎన్.కొత్తపల్లిలో ఆయన ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ధి అందుతోందా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. వృద్ధులు, యువకులు, మహిళలతో మాట్లాడి చంద్రబాబు సుపరిపాలనపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం, ఉచిత వంట గ్యాస్, పెన్షన్ల సొమ్ము పెంపుపై గ్రామస్తులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే అమలు చేయనున్న మహిళలకు ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ పథకాలపై ఆయన వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, గ్రామకమిటీ అధ్యక్షుడు లంకే శ్రీనివాస్, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, వాటర్ డీసీ వైస్ చైర్మన్ గుత్తుల శ్రీనివాస్, టీడీపీ నాయకులు ఈదరపల్లి శ్రీనివాసరాజు, కుచ్చెర్లపాటి పెద్దిరాజు, అధికారి జయలక్ష్మి, మల్లాడి వెంకటరమణ, నల్లా బాబండి, ఈదరపల్లి సూర్యనారాయణరాజు, నడింపల్లి సూరిబాబురాజు, పెన్మెత్స గోపాలకృష్ణంరాజు, పండు వెంకటేశ్వరరావు, రవణం మధు, నల్లా బాబండి, పొలమూరి ధర్మపాల్, రుద్రరాజు కొండరాజు, రుద్రరాజు వెంకట్రాజు, బొర్రా ఈశ్వరరావు, పెయ్యల దుర్గారావు, చిక్కం పెద్దబ్బులు, చీకట్ల ఏసు, నల్లా వెంకన్నబాబు, అర్దాని శ్రీను, మల్లాడి ఏడుకొండలు, దోనిపాటి బ్రదర్స్, అరదాని ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

అంబాజీపేట, జూలై2(ఆంధ్రజ్యోతి): పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని పసుపల్లి గ్రామంలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల వివరాలతో ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. కార్యక్రమంలో నియోజకర్గ కోకన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు షేక్ సుభాన్, చిన్నం బాలవిజయరావు, గుడాల ఫణి, రవణం రాము, కాసా నాగమల్లేశ్వరరావు, మందా రాజేష్, గంగుమళ్ల వీరభద్రరావు, కోట మురళీ, దాసరి శ్రీనివాసరావు, మట్టపర్తి జలంధర్ పాల్గొన్నారు.

కూటమితో సుపరిపాలన

ముమ్మిడివరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చరిత్రలో నిలిచిపోయేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. పరిపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని అనాతవరంలో ఎమ్మెల్యే దాట్ల బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయా లేదా మీకు కావాల్సిన అవసరాలు ఇంకా ఏమైనా ఉన్నాయా ప్రతీ ఇంటికీ వెళ్లి వారి సమస్య తెలుసుకుని యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఆగస్టు నెల నుంచి ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ ద్వారా సంవత్సరానికి రూ.20వేలు త్వరలోనే అమలు చేయనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, చెల్లి అశోక్, పొద్దోకు నారాయణరావు, అర్ధాని శ్రీనివాసరావు, చిక్కాల అంజిబాబు, దొమ్మేటి రమణకుమార్, దంగేటి శ్రీనివాస్, గొల్లపల్లి గోపి, కురసాల శివబాబు, మిమ్మితి చిరంజీవి, శీలం వెంకటేశ్వరరావు, గుబ్బల తాతబ్బాయి, కుంచే శ్రీను, అందే శ్రీను, పేరిచర్ల సురేష్‌రాజు, పెయ్యల వెంకటరమణ, విళ్ల శ్రీను, కర్రి రాజేష్ పాల్గొన్నారు.

పి.గన్నవరం శివారు భవానీకాలనీలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న చిక్కాల, నామన తదితరులు

అయినవిల్లి: తొత్తరమూడిలో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

సంక్షేమమే పరమావధిగా పరిపాలన

మామిడికుదురు, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంక్షేమమే పరమావధిగా రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని టీడీపీ మండల అధ్యక్షుడు బోనం బాబు, మాజీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదుర్రు, అప్పనపల్లి, పాశర్లపూడి గ్రామాల్లో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఆదుర్రు, అప్పనపల్లిలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వారు తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ తిరిగి పంచారు. మాజీ సర్పంచ్ బొంతు భాస్కరరావు, తులా శ్రీనివాస్, పడమటి శ్రీధర్, కోలా రాంబాబు, సర్పంచ్ బళ్ల శ్రీనివాస్, చుట్టుగుళ్ల కిశోర్, మల్లాడి విష్ణు, గంధం భాస్కర్, మల్లాడి గంగరాజు, తోట పెద్దబ్బులు పాల్గొన్నారు.

సుపరిపాలనతో రాష్ట్రాభివృద్ధి

ఐ.పోలవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తోందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. బుధవారం ఐ.పోలవరంలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి పథకాల అమలు తీరుపై లబ్ధిదారులతో ముఖాముఖీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల పరిశీలకుడు నాగిడి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జి సాగిరాజు సూరిబాబురాజు, తెలుగు యువత అధ్యక్షుడు కాకర్లపూడి రాజేష్, నీటి సంఘాల అధ్యక్షులు చిలుకూరి సుబ్బరాజు, రాయపురెడ్డి స్వామినాయుడు, గ్రామకమిటీ అధ్యక్షుడు పిన్నమరాజు శివ, దేవు రాంబాబు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చిన ఘనత కూటమికే

పి.గన్నవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ మంత్రి, సంస్థాగత ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామచంద్రరావు అన్నారు. రూ.4వేలు పింఛన్ అంత మొత్తంలో ఏరాష్ట్రంలో అందించడంలేదన్నారు. పి.గన్నవరం శివారు భవానీకాలనీలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభి వృద్ధి, సంక్షేమ పథకాలు గురించి వివరించారు. స్థానికుల సమస్యలను టీడీపీ యాప్ ద్వారా నమోదు చేసుకున్నారు. నియోజకవర్గ టీడీపీ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ నామన రాంబాబు, టీడీపీ రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, నియోజకవర్గ పరిశీలకుడు షేక్ సుభాన్, మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి, సంసాని పెద్దిరాజు, నక్కా సత్యనారాయణ, గుత్తుల రామకృష్ణ, బొండాడ నాగమణి, పులపర్తి చిన వెంకటలక్ష్మి, తవిటికి బుజ్జి, లంకే చిరంజీవి, సుంకర వెంకటకృష్ణ, పితాని రాంబాబు, పెచ్చెట్టి ఈశ్వర్, ఇంగువ కొండయ్య పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలిఅడుగు

అమలాపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రెడ్డిపల్లిలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను టీడీపీ యాప్‌లో ఎమ్మెల్యే స్వయంగా నమోదు చేయించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ సోంబాబు, మాజీ జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, దంతులూరి వాసురాజు, రాజులపూడి భీముడు, కామన రాజు, కాట్రు కృష్ణ, మంద గెద్దయ్య, పొలమూరి ధర్మపాల్, నడింపల్లి ఉదయబాబు, సర్పంచ్ కరాటం రత్నప్రసన్న, కొలిశెట్టి ప్రకాష్, కరాటం ప్రవీణ్ పాల్గొన్నారు.

అయినవిల్లిలో...

అయినవిల్లి మండలం తొత్తరమూడిలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యపురాజు సత్తిబాబురాజు, ఏఎంసీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, బిక్కిన బాబి, నేదునూరి వీర్రాజు, పెండ్ర రమేష్, బొబ్బా ప్రభాత్, మద్దాల రాజా, సలాది పుల్లయ్యనాయుడు, నిమ్మకాయల సత్యనారాయణ, గుమ్మిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

- ఆహార భద్రతా కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి, కృష్ణకిరణ్

కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించిన ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి, కృష్ణకిరణ్, డీఎస్వో ఉదయభాస్కర్

అమలాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పోషక విలువలతో కూడిన ఆహారాన్ని వసతిగృహాలకు అందించాలని ఆహార భద్రతా కమిషన్ సభ్యుడు ఇ.లక్ష్మీరెడ్డి తెలిపారు. అమలాపురంలోని కలెక్టరేట్‌లో బుధవారం సాయంత్రం జిల్లా సంక్షేమ వసతిగృహాల అధికారులు, తూనికలు, కొలతలు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో ఆహార భద్రత కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి, మరో సభ్యుడు జక్కంపూడి కృష్ణకిరణ్ సమావేశం నిర్వహించారు. నాణ్యమైన పోషకాహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థులకు ఆహార భద్రత కోసం పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ఈసంస్థను ఏర్పాటు చేసిందని వారు పేర్కొన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం నిబంధనల మేరకే కమిషన్ చట్టబద్ధంగా పని చేస్తుందన్నారు. ఈబృంద సభ్యులు తనిఖీలు చేయడం, ఆహార భద్రతా ప్రమాణాలు, పోషకాహారాలు విద్యార్థులకు అందుతున్నాయా లేదా అని పరిశీలిస్తుందన్నారు. రేషన్ దుకాణాలు, పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటి ప్రదేశాల్లో పంపిణీ చేపడుతున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు బియ్యం, పప్పులు, గుడ్లు, వంటనూనె వంటి నిత్యావసరాల నాణ్యతను పరిశీలిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందాల్సిన ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా అనేది ఆకస్మిక తనిఖీల ద్వారా గుర్తిస్తామన్నారు. ఈకమిషన్ సభ్యులకు సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, లోపాలను గుర్తించినప్పుడు పూర్తి స్థాయిలో విచారణ చేస్తారని పేర్కొన్నారు. అధికారులు తమకు నిర్దేశించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలో లక్ష్యత వర్గాల వారికి పోషకాహార స్థాయిలను మెరుగు పరచాలని కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణకిరణ్ పేర్కొన్నారు. సమావేశంలో పౌరసరఫరాలశాఖ అధికారి అడపా ఉదయభాస్కర్, ఎస్సీ, బీసీ సంక్షేమ వసతిగృహాల అధికారులు, ఐసీడీఎస్ పీడీ శాంతకుమారి, సీడీపీవోలు, బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్, అసిస్టెంట్ సప్లయి అధికారి శరత్, బాలాజీతో పాటు వివిధ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు

కె.ఏనుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యామిత్ర కిట్లు అందించిన ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం, జూలై2(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠ శాలల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. బుధవారం కె.ఏనుగుపల్లి హైస్కూల్లో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను ఆయన పంపిణీ చేశారు. పాఠశాలల్లో ప్రభుత్వం అందించే సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేను గ్రామస్తులు, ఉపాధ్యాయులు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ తోలేటి బంగారునాయుడు, ఎంఈవో కె.హెలీనా, వాసంశెట్టి కుమార్, గుడాల సంపదరావు, శేరు శ్రీనుబాబు, తోలేటి సత్తిబాబు, తాటికాయల శ్రీనివాసరావు, బొరుసు సత్యనారాయణ, తెలగాని కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

అమలాపురం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బలరామ్

అమలాపురం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై అమలాపురం ప్రెస్‌క్లబ్‌లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. సదస్సుకు గుదే దుర్గాప్రసాద్, వాసంశెట్టి సత్తిరాజు అధ్యక్షత వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరామ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కొప్పుల సత్తిబాబు, యూటీఎఫ్ సీనియర్ నాయకుడు ఎం.వెంకటేశ్వరరావు, కౌలురైతు సంఘ జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వి.మోహనరావు, మిడ్‌డే మీల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సత్యవేణిలు పాల్గొని మాట్లాడారు. ఈనెల9న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్‌కోడ్‌లను కేంద్రం రద్దు చేయడంతో పాటు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, అధిక గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్లకు వ్యతిరేకంగా చేపట్టిన సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని కోరారు. నాయకులు నిమ్మకాయల వెంకటేష్, త్రివేణి, పార్వతి, విజయలక్ష్మి, తాడి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ వేధింపులు మానుకోవాలి..

అమలాపురం సీఐటీయూ కార్యాలయంలో మధ్యాహ్న భోజన అమలు నిర్వహణ కార్మికుల జిల్లా కమిటీ సమావేశం త్రివేణి అధ్యక్షతన జరిగింది. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సత్యవేణి మండలాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికులపై జరుగుతున్న రాజకీయ వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కూటమి కార్యకర్తలను కార్మికులుగా నియమించుకునే విషయాన్ని జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకువెళ్లేందుకు నిర్ణయించారు. జూలై 9న జరిగే సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అమరావతి, ఎం.భానుమతి, సుశీల, బొంతు పార్వతి, విజయలక్ష్మి, రెడ్డి పద్మావతి, సుజాత పాల్గొన్నారు.

విద్యామిత్ర స్టాక్ పాయింట్ పరిశీలన

విద్యామిత్ర స్టాకు పాయింట్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు అబ్దుల్ ఖలీల్

రాజోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): శివకోడు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర స్టాకు పాయింట్‌ను రాష్ట్ర పరిశీలకుడు అబ్దుల్ ఖలీల్ బుధవారం తనిఖీ చేశారు. స్టాకు పాయింట్‌లో ఉన్న విద్యార్థుల ఏకరూపు దుస్తులు, బూట్లు, పాఠశాల పాయింట్లకు త్వరితగతిన అందజేయాలని ఎంఈవో ఎన్.మనోహరానికి సూచించారు. సీఆర్‌ఎంపీలకు విద్యార్థులకు ఇచ్చే బూట్లను సైజుల వారీగా ఎలా అందజేయాలో ప్రదర్శనచేసి చూపించారు. ఎంఈవో-2 టీఎస్కేడీ ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్వర లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి

మామిడికుదురు, జూలై 2(ఆంధ్రజ్యోతి): జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని హెల్త్ అసిస్టెంట్ కె.ఉమామహేశ్వరరావు సూచించారు. డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఈదరాడ గ్రామంలో ర్యాలీ నిర్వహించి డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శాంతకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అంబాజీపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): నివాస ప్రాంతాల మధ్య మురుగునీరు, నీటినిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి కేవన్ శ్రీనివాస్ సూచించారు. మాచవరం జయంతినగర్‌లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. సీహెచ్‌వో బి.అప్పారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

అమలాపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇందుపల్లిలో పశు వైద్యాధికారి డాక్టర్ మాధురి ఆధ్వర్యంలో బుధవారం సామూహిక నట్టల నివారణ కార్యక్రమం చేపట్టారు. గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను ముఖ్య అతిథిగాహాజరైన పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ ఎల్.విజయారెడ్డి పంపిణీచేసి ప్రారంభించారు. ఈనెల10వ తేదీ వరకు ప్రతీ గ్రామంలో నట్టల నివారణ మందులు వేస్తామన్నారు. మండల పరిధిలో 1880 జీవాలు ఉన్నాయని, వీటన్నింటికీ మందులు వేస్తామన్నారు. పశువైద్య సహాయకులు కిరణ్, విజయ్, రాజు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి రూ.1.70లక్షల విరాళం

మలికిపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మలికిపురం ఎత్తు వంతెన వద్ద నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయానికి టేకిశెట్టిపాలేనికి చెందిన పులపర్తి సుబ్బారావు కుటుంబ సభ్యులు రూ.1.70లక్షల విరాళం అందజేశారు. బుధవారం ఆలయం వద్ద ప్రత్యేక పూజల అనంతరం దాతలను దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గుండుబోగుల పెద్దకాపు, దెందుకూరి రాంబాబురాజు, కటికిరెడ్డి మహేష్, బొక్కా గోవిందు, అంతర్వేది పుల్లయ్య, పిండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం

ముమ్మిడివరం ఎమ్మెల్యే బుచ్చిబాబును సత్కరిస్తున్న మహిళలు

ముమ్మిడివరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): అమరావతి ట్రైబల్ అండ్ చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో బుధవారం కంప్యూటర్ శిక్షణ తరగతులను ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ముమ్మిడివరం గోవింద్ కాంప్లెక్సులో కంప్యూటర్ శిక్షణతో పాటు కుట్టుమిషన్ శిక్షణను అందిస్తామని సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఎమ్మెల్యే సుబ్బరాజును సంస్థ తరపున సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, ట్రస్టు చైర్మన్ ఐ.డేవిడ్‌రాజు, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎన్.కోయరాజు, నేషనల్ ఇన్‌చార్జి లోవకుమారి, రూత్‌రోజెల్, కె.కృష్ణవేణి, దుర్గాభవానీ, ఎస్.అశ్వినీ, ఏపీ ప్రాజెక్టు డైరెక్టర్ తులసీముని తదితరులు పాల్గొన్నారు. అనంతరం వితంతువులు, పేదలకు చీరలు పంపిణీ చేశారు.

విద్యామిత్ర కిట్ల పంపిణీ

మలికిపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): గూడపల్లి కొప్పిడివారిమెరక హైస్కూలులో బుధవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు సర్పంచ్ పెదపాటి సత్యనారాయణ అందజేశారు. దూరప్రాంతం నుంచి హైస్కూలుకు వచ్చే విద్యార్థికి యండమూరి సూరజ్ తన తల్లి జ్ఞాపకార్థం రూ.7వేలు విలువైన సైకిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో కానూరి వెంకట్రావు, సుందర బ్రహ్మయ్య, జీవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీలో నూతన పదవులపై హర్షం

అంతర్వేది, జూలై 2(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్‌గా మాజీ ఎమ్మెల్యే అయ్యాజీవేమాను ఏకగ్రీవంగా ఎంపిక చేయడంపట్ల బీజేపీ సఖినేటిపల్లి మండల కమిటీ హర్షం వ్యక్తం చేసింది. దీంతో రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు పోతురాజు సురేష్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మాలే శ్రీనివాసనగేష్, రాష్ట్ర బీజేపీ కిసాన్‌మోర్చా డ్రైనేజీ సెల్ కన్వీనర్ చెంపాటి శివరామకృష్ణంరాజు, బోనం నాయుడు, ఇందుకూరి సుబ్బరాజు, పోతురాజు నాగరాజు, బొమ్మిడి స్వామి, కొల్లాబత్తుల నాగభూషణం, యెనుముల సుబ్బారావు హర్షం వ్యక్తంచేశారు.

నేడు ప్రైవేటు పాఠశాలల మూసివేత

ఎంఈవోకు వినతిపత్రం అందిస్తున్న ప్రైవేటు స్కూళ్ల కరస్పాండెంట్లు

ఐ.పోలవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ప్రైవేట్ పాఠశాలలు మూసివేసేందుకు యాజమాన్యాలు నిర్ణయించాయి. కొంత మంది అధికారులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై అతిగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రిసభ్య కమిటీలు వేసి పాఠశాలల్లో తరచూ తనిఖీలు చేయించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల గుర్తింపును 8నుంచి పదేళ్లకు పెంచడం, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కూడా ప్రతిభా అవార్డులు ఇవ్వడం, తల్లికి వందనం వర్తింప చేయడంపై ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈమేరకు బుధవారం ఎంఈవోకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సలాది శ్రీనివాసరావు, రామేశ్వరపు శేషగిరి, శీలం ప్రకాష్, వనచర్ల నాగేశ్వరరావు, చింతలపూడి చక్రపాణి, వనచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జిగా భీమారావ్



కాట్రేనికోన, జూలై 2(ఆంధ్రజ్యోతి): బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకపల్లి భీమారావ్‌ను జిల్లా ఇన్‌చార్జిగా నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతంకుమార్ ఉత్తర్వులు జారీచేశారు. దొంతికుర్రుకు చెందిన భీమారావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 ఎన్నికల్లో ముమ్మిడివరం నుంచి పోటీచేసిన ఆయన ఫలితాల్లో మూడవ స్థానంలో నిలిచారు. ప్రస్తుతం భీమారావ్‌కు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలను కూడా అప్పగించారు. ఆయన నియామకంపై పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బడుగు భీమేశ్వరరావు, కన్వీనర్లు కుసుమ శ్రీనివాస్, కమిడి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి మరిడేష్, ప్రధాన కార్యదర్శి పరమట వెంకటేశ్వరరావు, కార్యదర్శి విప్పర్తి శ్రీనివాస్, ట్రెజరర్ నందికి క్రాంతికుమార్, కాట్రేనికోన మండల అధ్యక్షుడు కె.నరసింహమూర్తి, తాళ్లరేవు మండల అధ్యక్షుడు మోకా మధు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

వారాహి నవరాత్రి ఉత్సవాలు

ఉప్పలగుప్తం, జూలై 2(ఆంధ్రజ్యోతి): విలసవిల్లి బసవయ్యఅగ్రహారం శ్రీరామాలయంలో వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ఏడో రోజు నవరాత్రి ఉత్సవ పూజలు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. మున్నంగి రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో జరుగుతోన్న నవరాత్రి పూజా కార్యక్రమాల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొంటున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ముమ్మిడివరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఠాణేలంక గ్రామానికి చెందిన పేరూరి సూర్యనారాయణ(65) గతనెల28న గ్యాస్ స్టౌపై టీ తయారు చేస్తుండగా గ్యాస్‌లీకై మంటలు వ్యాపించి శరీరం కాలిపోయింది. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. అతడికి భార్య సీతామహాలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. హెచ్‌సీ నాగేశ్వరరావు కేసు దర్యాప్తు చేపట్టారు.

సీతారామచంద్రమూర్తి ఆలయ నిర్మాణానికి విరాళం

అమలాపురం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): అమలాపురం భూపయ్య అగ్రహారంలోని శ్రీసీతారామచంద్రమూర్తి స్వామివారి ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన విశ్రాంత ఎల్ఐసీ అధికారి జీవీఎంఎం ట్రస్టు చైర్మన్ గుళ్లపల్లి సత్యనారాయణ, కుమారులు వెంకటరామ్‌లు రూ.1,01,116 విరాళాన్ని సమర్పించారు. దేవదాయశాఖ ఆధ్వర్యంలో రూ.2కోట్ల అంచనా వ్యయంతో స్వామివారి ఆలయ నిర్మాణం చేపట్టారు. దీనిలో భాగంగా గుళ్లపల్లి వేంకటరామయ్య, మహాలక్ష్మి, కామేశ్వరిల జ్ఞాపకార్థం స్వామివారి ఆలయ నిర్మాణానికి విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వాడపల్లి నారాయణాచార్యులు, జిల్లెల్ల గోపాల్, విస్సాప్రగడ చిన్నా, మండలీక నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కేతా కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

రాజోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): తాటిపాకలో ఎంపీపీ కేతా శ్రీను కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పరామర్శించారు. కేతా చిత్రపటానికి ఆయన పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల మాట్లాడుతూ శ్రీను ఆకస్మిక మృతి బాధాకరమని, పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం శ్రీను భార్య వెంకటలక్ష్మిని పరామర్శించారు. గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, నల్లా పరంకుశరావు, కట్టా సూరిబాబు, కడలి మోహన్, చిట్టూరి సంతోష్, గుబ్బల విక్కీ, కాండ్రేగుల మణిబాబు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు ఐ.డి.బి.ఐ.బ్యాంక్, అమలాపురం బ్రాంచ్ మేనేజర్ గారు నాకు ఇచ్చిన సెంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామ కాపురస్తులు బందారు నాగభూషణం గారి కుమారుడు వెంకట దుర్గారావు, అతని సోదరుడు బందారు సత్యసాయి ఆది నారాయణ, సోదరీమణులు గుద్దటి సత్యవతి, గుద్దటి వెంకటలక్ష్మి, కాకిలేటి నాగలక్ష్మిలకు తమ తండ్రి బందారు నాగభూషణం గారి మరణ నంతరం తమకు సంక్రమించిన ఆసులను ది.19-06-2013వ తేదిన అమలాపురం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం.3700/2013రుగా రిజిస్టర్ కాబడిన పార్టిషన్ దస్తావేజు రీత్యా పంచుకొనగా సదరు పంపకంలో బందారు వెంకట దుర్గారావుకు బి మార్కు వాటాగా విలసవిల్లి గ్రామంకు చెందిన రి.స.నెం.134/1లోయ.1.03ట్లు మరియు రి.స.నెం.134/2లో య.2.54ట్లు, వెరశి మొత్తం య.3.57ట్లు భూమి తన వాటాకు వచ్చినట్లు సదరు ఆస్తిని తనఖా పెట్టి బ్యాంకు వారి వద్ద నుండి ఋణము పొందుటకు దరఖాస్తు చేసియున్నారు మరియు సదరు ఆస్తికి సంబంధించిన తన తండ్రి బందారు నాగభూషణం గారి పేరున 1.ది.10-6-1969వ సం. తేదిన ద.నెం. 1836/1969 రుగా 2. ది.20-07-1972వ సం. తేదిన ద.నెం.3428/1972 రుగా మరియు 3. ది.20-07-1972వ సం.తేదిన ద.నెం. 3429/1972రుగా అమలాపురం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ క్రయ దస్తావేజులు 1981వ సం.రంలో చెదలవల్ల పాడైపోయినందున సదరు ఒరిజినల్ లింకు దస్తావేజులు అందుబాటులో లేవని బ్యాంకు వారికి తెలియపర్చినారు. కావున సదరు దస్తావేజుల రీత్యా పైన తెలిపిన భూమిపై ఎవరికైనను ఏవిధమైన హక్కులు ఉన్ననూ వారం రోజులలో నాకు గాని, బ్యాంకు వారికి గాని తెలియజేయవలెను. లేనియెడల పై తెలిపిన ఆస్తి నిర్వివాద, నిష్పేచి అయిన ఆస్తిగా భావించి సదరు ఆస్తిని హామీగా తీసుకొని బందారు వెంకట దుర్గారావుకు బ్యాంకు వారు ఋణము మంజూరు చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అమలాపురం
02-07-2025

తిక్కా వెంకట ప్రసాదరావు, అడ్వకేట్
హైస్కూలు రోడ్, అమలాపురం
సెల్: 9440063075

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం

వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.3.85 లక్షలు

ఆత్రేయపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి బుధవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.3,85,644 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి విశాఖకు చెందిన శ్రీసాయివైష్ణవి ఇన్‌ఫ్రా సర్వీసెస్ ఎన్.అప్పలరాజు, సంతోషి దంపతులు రూ.50,001 విరాళం ఇచ్చారు. దాతలకు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ఆత్రేయపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం ఆత్రేయపురం సబ్‌స్టేషన్ వద్ద చేపట్టిన ఆర్‌డీఎస్ఎస్ స్కీమ్‌ను ఆయన ప్రారంభించారు. లొల్ల, వాడపల్లి, మెర్లపాలెం గ్రామాల్లో 24 గంటలు 3ఫేస్ విద్యుత్ సరఫరా చేసేందుకు ఆర్‌డీఎస్ఎస్‌ను ప్రారంభించామన్నారు. ఆత్రేయపురం సబ్‌స్టేషన్‌లో 11కేవీ బ్రేకర్ ఏర్పాటు చేసి లోవోల్టేజీ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకుల కోసం నిర్మించిన క్వార్టర్స్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అన్నదాన నిర్మాణ పనులు తిరువీధులు, ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావుతో కలిసి పరిశీలించారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. తహశీల్దారు రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరామన్, ఎస్ఐ రాము, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

'మెడికల్ సీటు వ్యవహారంలో నిజాయితీ నిరూపించుకోవాలి'

రావులపాలెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఒక మెడికల్ కళాశాలలో సీటుకు సంబంధించి వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి సంబంధించి తన పాత్ర ఉందో లేదో ఆయన నిరూపించుకోవాలని టీడీపీ నాయకులు అన్నారు. రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు గుత్తుల పట్టాభిరామారావు, ముత్యాల బాబ్జి, పల్లి ఏసు, కాసా విజయసాగర్, గనిశెట్టి వీరేష్, సాధనాల శ్రీనివాస్, బొంతు రాంబాబు, పసుపులేటి రాధాకృష్ణ మాట్లాడారు. మెడికల్ సీటు వ్యవహారంలో సంబంధం ఉందంటున్న అడపా ప్రేమచంద్ వాడపాలెం గ్రామానికి చెందిన అడపా ప్రసాద్ అనే మత బోధకుడు కుమారుడు అన్నారు. కొన్నేళ్ల క్రితం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సత్యానందరావు ఫొటోలు చూపి మతబోధకులు ఆయన అనుచరులనడం మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికే చెల్లిందన్నారు. ఇప్పటికైనా అవాస్తవాలు చెప్పడం మానుకోవాలని వారు హితవుపలికారు.

మండపేటలో కూటమి ఏడాది సుపరిపాలనపై ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

ఆత్రేయపురం మండలం వాడపల్లిలో ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయం తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సత్యానందరావు

కె.గంగవరం మండలం పాణింగపల్లిలో సుపరిపాలన కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

కేశవరం రైల్వేగేటు 3రోజులపాటు మూసివేత

మండపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): కేశవరంలో వున్న రైల్వేగేటు మర్మమ్మతుల కోసం నేటి నుంచి 6వ తేదీ వరకు మూసివేస్తున్నామని రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు దీన్ని గమనించాలని, తిరిగి 7న గేటు తెరుస్తామన్నారు.

సుపరిపాలన విజయం ప్రజలకే అంకితం

• ప్రజా సంక్షేమమే ధ్యేయంగా భవిష్యత్ పాలన • తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్, ఎమ్మెల్యేలు వేగుళ్ల, బండారు

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలిఅడుగు విజయం ప్రజలకే అంకితమని మంత్రి సుభాష్ అన్నారు. బుధవారం రామచంద్రపురంలో తొలిఅడుగు ఇంటింట ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. పట్టణంలో ఉదయం 1, 2, 3 వార్డులు, సాయంత్రం 15, 16 వార్డుల్లో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు కరపత్రాలు అందచేస్తూ వివరించారు. పాలనపై ప్రజల అభిప్రాయాలు సేకరించి మై టీడీపీ యాప్‌లో పొందుపరిచారు. వైసీపీ హయాంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందన్నారు. సూపర్ సిక్స్ హామీలను దఫదఫాలుగా అమలు చేస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేని వైసీపీ, కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు కాకినాడ రామారావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కల రిష్వంత్‌రాయ్, కంచుమర్తి బాబూరావు, గుణ్ణం వినోద్‌కుమార్ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మంత్రి సుభాష్ పించన్లు పంపిణీ చేశారు.

కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

ఎమ్మెల్యే వేగుళ్ల

రాయవరం, (ఆంధ్రజ్యోతి): వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలన నడుస్తున్నదని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. బుధవరం రాయవరం మండలం నదురుబాద, వి.సావరం గ్రామాల్లో ఎమ్మెల్యే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం దఫదఫాలుగా అమలు చేస్తుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి వస్తుందన్నారు. నియోజకవర్గంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. తొలుత నదురుబాద, అనంతరం వి.సావరం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకుని, సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఆయా గ్రామాల్లో మహిళలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. నదురుబాదలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ ఉండవిల్లి సుబ్బారాయుడు, ఉప్పలపాటి చంద్రం, పోతుల గంగాధరప్రసాద్, టి.శోభన్‌బాబు, వి.సావరంలో మాజీ ఎంపీటీసీ పిల్లి గణేష్, రాయుడు ప్రసాద్, వెలగల వీర్రెడ్డి తదితరులతో పాటు, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అంతా విధ్వంసమే

మండపేట, (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత తమదేనని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. వైసీపీ పాలనలో విధ్వంసం తప్ప చేసిందేమీలేదని ఆయన ఆరోపించారు. పట్టణంలో బుధవారం 11వ వార్డులో జరిగిన సుపరిపాలన ప్రచారంలో ఆయన ప్రభుత్వం సాధించిన విజయాలు వివరించారు. ఏడాదిలో సాధించిన విజయాలు చెప్పడంతోపాటు ప్రజలు సమస్యలు, పాలనపై తెలుసుకున్నారు. ఆయా వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యేకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, కౌన్సిలర్ శిరంగుజ్యోతి, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు మచ్చా నాగు, మల్లిపూడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): కూటమి ఏడాది పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం వాడపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ హయాంలో ధ్వంసమైన వ్యవస్థను సరిచేస్తూ ప్రజలకు ఉత్తమపాలన అందిస్తున్నామన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు, ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం, పార్టీ గ్రామ అధ్యక్షుడు యెరుబండి రాజు, యేపుగంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాణింగపల్లిలో సుపరిపాలన తొలి అడుగు

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు విజయాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు పాణింగపల్లి గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రవికుమార్, యర్రపోతవరం నీటి సంఘం అధ్యక్షులు నిడదవోలు సుబ్రహ్మణ్యం, బలుసు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. కోటిపల్లిలో వెంటూరు వీర్రాఘవులు చౌదరి, గొడవర్తి రామకృష్ణ, కుందూరులో జగతా రమణ, సలాది రమేష్ సుపరిపాలన తొలిఅడుగు విజయంపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

కపిలేశ్వరపురం మండలం అంగర అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంపీహెచ్ఈవో మల్లిఖార్జునుడు

ఆలమూరు మండలం పెదపళ్ల పీహెచ్‌సీ వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన

కపిలేశ్వరపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): అంగర పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవంలో భాగంగా సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో జె.మల్లిఖార్జునుడు డెంగ్యూ లక్షణాలు, నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యర్రా వీరన్నబాబు, ఎంపీటీసీలు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, గ్రామ కార్యదర్శి ఆర్.మోహన్ తదితరులతో పాటు, సచివాలయ ఉద్యోగులు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూను నివారించవచ్చునని పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డి.సాయికిషోర్ సూచించారు. పెదపళ్ల పీహెచ్‌సీ వైద్య సిబ్బంది అధ్వర్యంలో బుధవారం డెంగ్యూ నివారణ మాసోత్సవాల ర్యాలీ జరిపారు. డెంగ్యూ దోమలను నివారించడానికి నీరు నిల్వ లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూను ఎలా ఎదుర్కోవచ్చో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది రాజా అక్కుల, ఎంఎస్ఎన్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఆర్‌జెఏ జిల్లా ప్రతినిధిగా రాజు

ఆలమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ జిల్లా కార్యవర్గ ఎన్నిక రామచంద్రపురంలో బుధవారం నిర్వహించారు. నూతన కార్యవర్గంలో పినపళ్ల గ్రామానికి చెందిన జీవీ రాజును మీడియా ప్రతినిధిగా నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ పేదలకు న్యాయం జరిగేలా పనిచేస్తానని చెప్పారు. ఆయన్ను పలువురు అభినందించారు.

సోషల్ మీడియాపట్ల జాగ్రత్తలు తప్పనిసరి

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, మహిళలు సోషల్ మీడియా వినియోగంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సీఐ ఎం.వెంకట నారాయణ కోరారు. బుధవారం రామచంద్రపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సోషల్ మీడియా వినియోగంపై అవగాహన సదస్సులో సిఐ మాట్లాడారు. మొబైల్‌ను సక్రమంగా వాడకపోతే పలు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరితగతిన వరినాట్లు పూర్తి చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో నాగరాజు

కె.గంగవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. బుధవారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు వాతావారణం అనుకులంగా ఉందని, రైతులు వేగంగా వరినాట్లు చేసుకోవాలన్నారు. వారికి కావల్సిన విత్తనాలు, ఎరువులు వ్యవసాయశాఖ అధికారులు సిద్ధం చేయాలని సూచించారు. వైస్ ఎంపీపీ దూడల నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ గ్రామంలో అదనపు విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీడీవో ఎన్.శ్రీనివాసు మాట్లాడుతూ కెనరా బ్యాంకు 120 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా భట్లపాలిక ఉన్నత పాఠశాలలో బాలికలకు మరుగుదొడ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. సమావేశంలో వ్యవసాయశాఖ ఏవో సద్గురుమూర్తి మాట్లాడుతూ నెలాఖరు నాటికి వరినాట్లను రైతులు పూర్తి చేసుకోవాలని, ఎరువులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల ప్రగతిని వివరించారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం మండలం లొల్ల వద్ద ముంపుబారిన పడిన వరిపొలాలు

వర్షాలకు ముంపులోనే ఆకుమడులు

ఎమ్మెల్యే బండారుకు రైతుల వినతి

ఆత్రేయపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు ముంపుబారినపడి చెరువులను తలపిస్తున్నాయి. ఖరీఫ్ సాగుకు సమాయత్తమైన రైతులు ఆకు మడులు వేసుకుని వరినాట్లు పూర్తి చేసుకున్న క్రమంలో ముంపునీరు వెళ్లే మార్గంలేక నీటమునిగాయి. లొల్ల వద్ద సైఫాన్ నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆత్రేయపురం, మెర్లపాలెం, లొల్ల గ్రామాల్లో పంటపొలాలు నీటమునిగాయి. సైఫాన్ నిర్మాణ పనులు పూర్తి కాగా వెల్ సైఫాన్ నిర్మాణ పనులు పూర్తికాలేదు. ముక్తేశ్వరం బ్యాంకు కెనాల్ కాలువకు నీటిమట్టం తగ్గించి ముంపునీరును కాలువలోకి మళ్లించాల్సి ఉంటుంది. శివారు ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు బ్యాంక్ కెనాల్ నీటి మట్టాన్ని పెంచడంతో ముంపునీరు బయటకు వెళ్లే మార్గంలేక ఆకుమడులు ముంపుబారిన పడ్డాయి. ముంపునీరు బయటకు పోవాలంటే వెల్‌సైఫాన్ నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలి ఉంటుంది. ప్రస్తుతం ముంపుబారిన పడకుండా ఉండాలంటే బ్యాంకు కెనాల్ నీటిమట్టాన్ని తగ్గించాలంటూ బుధవారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు రైతులు వినతిపత్రాన్ని అందించారు. వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వెల్‌సైఫాన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

ముమ్మరంగా ఖరీఫ్ పనులు

కె.గంగవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. సకాలంలో కాలువలకు సాగునీరు విడుదల చేయడం, వాతావరణం అనుకూలించడంతో పనులు జోరందుకున్నాయి. ఇటీవల కురుస్తున్న వానలతో పొలాల్లో సాగునీరు పారుతోంది. దీంతో రైతులు వ్యవసాయ పనులు ముమ్మరంగా చేస్తున్నారు. మండలంలో సుమారు 16 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేస్తారు. ప్రస్తుతం వరి నారుమడులు వేస్తున్నారు. కొందరు రైతులు ఎదజల్లే విధానంలో సాగు చేస్తున్నారు. బోరులపై ఆకుమడులు వేసిన రైతులు వాటి పనులు ప్రారంభించారు. ఇప్పటి వరకూ 211 ఎకరాల్లో నారుమడులు చేశారు. వంద ఎకరాల్లో ఎదజల్లే విధానంలో వరి పంటను సాగు చేశారు. 90 శాతం స్వర్ణ రకం సాగు చేస్తున్నట్లు ఏవో సద్గురుమూర్తి తెలిపారు. జూలై నెలాఖరు నాటికి వరినాట్లు ప్రక్రియ పూర్తవుతుందని ఆయన తెలిపారు.

ఉద్యోగంలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

కొత్తపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉద్యోగంలో చేసిన సేవలే గుర్తింపుతెస్తాయని డీఎల్‌డీవో టీవీ రాజేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ ప్రాంగణంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేసిన బి.సుబ్బారావు ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సుబ్బారావు దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో డీఎల్పీవో రాజు, ఎంపీపీ మార్గాని గంగాధరరావు, ఎంపీడీవో నరేష్, సర్పంచ్‌లు బూసి జయలక్ష్మి, పల్లి భీమరావు, సాగి బంగార్రాజు, రెడ్డి చంటి, సాదే లక్ష్మి, త్సామా బాబు, దూళి సూరిబాబు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

రైతులకు ధాన్యం సొమ్ములు వెంటనే చెల్లించాలి

కొత్తపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): రబీలో రైతులు అమ్మిన ధాన్యం పంట డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం కోరారు. బుధవారం కొత్తపేటలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల రైతులు నారుమడి పనుల్లో నిమగ్నమయ్యారని పెట్టుబడికి డబ్బుల్లేక అప్పుల కోసం తిరుగుతున్నారన్నారు. నేటికి రబీలో అమ్మిన ధాన్యానికి డబ్బులు చెల్లించక ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు.

రైతులకు సూచనలు ఇస్తున్న ఏడీఏ నాగకుమార్

దమ్ములోనే పొటాష్ ఎరువులు వేసుకోవాలి

కె.గంగవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): దమ్ములోనే పొటాష్ ఎరువు వేసుకోవడం ద్వారా వరి ఏపుగా పెరుగుతుందని రామచంద్రపురం వ్యవసాయశాఖ ఏడీఏ బి.నాగకుమార్ అన్నారు. బుధవారం కూళ్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఏవో సద్గురు మూర్తి మాట్లాడుతూ బెంగాల్ కూలీలు వేసేలా వరినాట్లు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిల్లే నాగేశ్వరరావు, నీటి సంఘం ఉపాధ్యక్షులు చిట్టూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ముమ్మిడివరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ ఒకవ్యక్తి మృతి చెందాడు. ఠాణేలంక గ్రామానికి చెందిన పేరూరి సూర్యనారాయణ(65) గతనెల 28న గ్యాస్ స్టౌపై టీ చేస్తుండగా గ్యాస్‌లీకై మంటలు వ్యాపించి శరీరం కాలిపోయింది. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.

ద్రాక్షారామలో సమ్మె పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీవోఏలు

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

ద్రాక్షారామ, జూలై 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈ నెల 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని యానిమేటర్ల జిల్లా సంఘం పిలుపునిచ్చింది. బుధవారం ద్రాక్షారామలో జరిగిన డ్వాక్రా యానిమేటర్స్ జిల్లా సంఘం సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడారు. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే కార్మికులకు చట్టాలు వర్తించవన్నారు. కేంద్ర ప్రభుత్వం పలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణకు యత్నిస్తున్నదన్నారు. కార్యక్రమంలో సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరామ్, మండల కన్వీనర్ మేడిశెట్టి దుర్గమ్మ, వీవోఏలు పాల్గొన్నారు.

చెత్త సేకరణపై ఇంటింటా ప్రచారం

రావులపాలెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇంటింటా చెత్త సేకరణ అంశంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రావులపాలెం పంచాయతీ పరిధిలో తడిపొడి చెత్త సేకరణకు సంబంధించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు స్వచ్ఛ రావులపాలెం నిర్వహిస్తూ కరపత్రాలను పంచుతూ గోడలకు స్టిక్కర్లను అతికించారు. ఉపసర్పంచ్ గొలుగూరి బుల్లిరెడ్డి, కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్, వార్డు సభ్యులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

చెత్త సేకరణపై ఇంటింటా ప్రచారం చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

రావులపాలెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాలో వినియోగదారులకు ఎటువంటి వోల్టేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం రావులపాడులో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా సత్యాదేవి, నాయకులు నెక్కంటి వెంకన్న, నెక్కంటి మనోహరరావు, నాగార్జున, కాసా సాగర్, ఏఈ కె.రాంబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ర్యాలికి చెందిన ఫిజియోథెరపిస్టు మోహిత్‌ను సత్కరిస్తున్న దృశ్యం

డాక్టర్ మోహిత్‌కు సత్కారం

ఆత్రేయపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ర్యాలికి చెందిన లండన్ ఫిజియోథెరపిస్టు డాక్టర్ మోహిత్‌ను సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో సత్కరించారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వైద్యుల దినోత్సవం సందర్భంగా మోహిత్ సేవలను ప్రశంసిస్తూ సత్కరించారు. సత్యసాయి సంస్థల కన్వీనర్ మన్యం వర్ధనరావు, మాతంశెట్టి రామలింగేశ్వరరావు, శ్రీనివాస్, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



షాహజాదే ఖాసింకు నివాళి

ద్రాక్షారామ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామలో మొహర్రం సంతాప దినాల్లో ఏడవ రోజు బుధవారం ముస్లింలు ఇమాం హుస్సేన్ తనయుడు షాహజాదేఖాసింకు నివాళులర్పించారు. నిండుశోకంతో ఇమాం హుస్సేన్ పరివారానికి సంతాపం తెలుపుతూ మాతం నిర్వహించారు. మధ్యాహ్నం బిబి సకీనా పంజాలో మజలిస్ అనంతరం నక్షా, బిబిసకీనా, షాహజాదే ఖాసిం పంజాల నుంచి పీర్లను గుర్రాలపై ఊరేగించారు. మాతం నిర్వహిస్తూ ఆగావారిపంజాకు చేరి ఇమాం హుస్సేన్ తనయుడు షాహజాదే ఖాసింకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో ద్రాక్షారామ పరిసర ప్రాంతాల ముస్లింలు పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

మంత్రి కొల్లు రవీంద్ర

జిల్లావ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభం

బందరు మండలం సుల్తానగరంలో కరపత్రం అందజేస్తున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జిల్లావ్యాప్తంగా బుధవారం ప్రారంభమైంది. మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం నియోజకవర్గంలోని సుల్తానగరం ఆంజనేయస్వామి గుడిలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలసి పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రెయిన్‌లు లేక మురుగు గృహాల ముందే నిలిచిపోతోందని స్థానికులు మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. మచిలీపట్నంలోని 48వ డివిజన్‌లో మంత్రి పర్యటించిన సమయంలో అర్హులైన పేదలకు టిడ్కో గృహాలు ఇవ్వాలని ప్రజలు కోరారు.

● పామర్రు నియోజకవర్గంలోని కొబ్బరితోట, యలకుర్రు, అరండల్‌పేటలో ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పర్యటించి ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం త్వరలో అనుమతులు ఇస్తుందని తెలిపారు.

● పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో రోడ్లు వేయించాలని, ఇళ్ల పట్టాలు ఇప్పించాలని, తాగునీటిని అందించాలని గ్రామస్థులు కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ మిగతా 6లో..

నిధులు గోల్‌మాల్!

గుడ్లవల్లేరు పంచాయతీలో నాలుగేళ్లుగా అవినీతి!

ఇంటి పన్నుల రూపంలో ఏడాదికి రూ.80 లక్షలపైనే ఆదాయం

- పాలకవర్గం లేకపోవడంతో ఈవోలు, బిల్ కలెక్టర్‌ల ఇష్టారాజ్యం
- ఎంపీడీవో ప్రత్యేక అధికారిగా ఉన్నా పట్టించుకోని వైనం
- గ్రామపెద్దలు ఆరా తీయడంతో విషయం వెలుగులోకి..
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న గ్రామస్థులు

ప్రత్యేక అధికారుల పాలనలోని గుడ్లవల్లేరు పంచాయతీలో నాలుగేళ్లుగా అవినీతి వ్యవహారం నడుస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. ఇంటి పన్నుల రూపంలో ఏడాదికి రూ.80 లక్షలపైనే ఆదాయం వచ్చే గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంపై గ్రామ పెద్దలు ఆరా తీయగా, ఈవోలు, బిల్ కలెక్టర్లు నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్టు తెలిసింది. గోల్‌మాల్ అయిన నిధులు రూ.30 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ఉంటాయని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలం గుడ్లవల్లేరు పంచాయతీ సమీపంలోని కూరాడ, కౌతవరం పంచాయతీల్లోని రెండేసి వార్డులను గుడ్లవల్లేరు పంచాయతీలో విలీనం చేయాలని గత వైసీపీ ప్రభుత్వంలో ప్రతిపాదన పెట్టారు. ఈ విషయం పెండింగ్‌లో ఉండటంతో గుడ్లవల్లేరు పంచాయతీకి జిల్లాలోని అన్ని పంచాయతీలతో పాటు ఎన్నికలు జరపలేదు. పాలకవర్గం ఏర్పడలేదు. ఈ నేపథ్యంలో గత నాలుగు సంవత్సరాలుగా ఈ పంచాయతీ ప్రత్యేక అధికారుల పాలనలోనే కొనసాగుతోంది. ఏడాదికి ఇంటి పన్నులు, ఇతరత్రా పన్నుల రూపంలో రూ.80 లక్షలు వసూలు అవుతాయని పంచాయతీలో పనిచేసే సిబ్బంది చెబుతున్నారు. ఇంత ఆదాయం ఉన్నా పంచాయతీలో అభివృద్ధి పనులు చేయడంలేదు. కనీసం పారిశుధ్య పనులు కూడా జరగడం లేదు. గతంలో ఈ పంచాయతీలో బిల్ కలెక్టర్‌గా పనిచేసిన ఉద్యోగి వేరే పంచాయతీకి బదిలీ అయ్యాడు. బదిలీపై వెళ్లిన సదరు ఉద్యోగి రికార్డులు అప్పగించలేదు. అయినా అతన్ని పంచాయతీ ఈవో రిలీవ్ చేయడం గమనార్హం. పాలకవర్గం లేని పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో వ్యవహరిస్తున్నారు. పంచాయతీకి వచ్చే రాబడి, ఖర్చులు, బిల్లులు, చెల్లింపులు తదితర వ్యవహారాలన్నీ ఎంపీడీవోనే పర్యవేక్షించాలి. కానీ ప్రత్యేక అధికారి ఈ పంచాయతీలో జరుగుతున్న అక్రమాలను పట్టించుకోకపోవడంతో ఇక్కడ పనిచేసే ఉద్యోగులు తమ చిత్తానుసారంగా నిధులను పక్కదారి పట్టించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గడచిన నాలుగు సంవత్సరాల్లో ఇద్దరు ఎంపీడీవోలు, ఇద్దరు పంచాయతీ ఈవోలు మారారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఈవో వచ్చి

గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం

ఏడాది అవుతోంది. నాలుగేళ్లుగా పంచాయతీలో జరిగిన అక్రమాలను బయటపెట్టకపోవడం, ఉన్నతాధికారులకు తెలియజేయకపోవడం వెనుక కారణాలు ఏమై ఉంటాయనే అంశంపైనా గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగితో ప్రాథమిక దర్యాప్తు

పంచాయతీలో ఇంటి పన్నుల రూపంలో వసూలు చేసిన నగదు పక్కదారి పట్టిన విషయం బయటకు పొక్కడంతో గ్రామంలోని పెద్దలు ఈ అంశంపై నిజాలు నిగ్గుతేల్చేందుకు ముందుకు వచ్చారు. పంచాయతీరాజ్ విభాగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఒక ఉద్యోగితో నగదు దుర్వినియోగంపై ప్రాథమికంగా లెక్కలు తేల్చే పనిని గతకొన్ని రోజులుగా గుట్టుచప్పుడు కాకుండా చేయిస్తున్నారు. పంచాయతీలో సంవత్సరానికి ఎంతమేర పన్నులు వసూలు మిగతా 6లో..

పక్కదారి పట్టిన నగదు రూ.30 లక్షలపైనే..

గుడ్లవల్లేరు పంచాయతీలో ఇంటి పన్నులు, ఇతరత్రా పన్నుల రూపంలో వసూలు చేసి, పంచాయతీ ఖాతాలో జమకాని నగదు కనీసంగా రూ.30లక్షలు, గరిష్ఠంగా రూ.45 లక్షల వరకు ఉండవచ్చని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. పంచాయతీలో పనిచేసిన ఈవోలు, బిల్ కలెక్టర్‌లు కూడబలుక్కుని నగదును పక్కదారి పట్టించారని, ఇన్నాళ్లకు ఈ విషయం బయటపడిందని అంటున్నారు. జిల్లా అధికారులు విచారణ చేస్తే మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.

రైల్వే చార్జీల పెంపు

విజయవాడ డివిజన్‌లో అమల్లోకి వచ్చిన కొత్త చార్జీలు

కనిష్ఠంగా రూ.5 నుంచి గరిష్ఠంగా రూ.40 వరకూ..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : పెంచిన రైల్వే చార్జీలు అమల్లోకి వచ్చాయి. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ రూట్లలో కనిష్ఠంగా రూ.5 నుంచి గరిష్ఠంగా రూ.40 మేర చార్జీలు పెరిగాయి. స్లీపర్ క్లాస్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో రూ.5, సుదూర రాష్ట్రాలైన మహారాష్ట్ర, జైపూర్, పశ్చిమ బెంగాల్ వెళ్లే స్లీపర్ క్లాస్ రైళ్లలో కూడా రూ.10 మేర చార్జీ పెంచారు. థర్డ్ ఏసీలో కనిష్ఠంగా రూ.5, గరిష్ఠంగా రూ.25, టూ ఏసీలో కనిష్ఠంగా రూ.10, గరిష్ఠంగా రూ.25లు చార్జీ పెంపు జరిగింది. విజయవాడ డివిజన్ పరిధిలో నిత్యం 200కు పైగా రైళ్ల రాకపోకలు సాగిస్తాయి. వీటిలో పాసింగ్ త్రూ (ఇతర రాష్ట్రాల నుంచి రాకపోకలు సాగించే)వి కాగా, డివిజన్ పరిధిలోనివి 25 వరకు ఉన్నాయి. విజయవాడ నుంచి రోజూ సగటున 2 లక్షల మంది రాకపోకలు సాగిస్తుండగా, చార్జీల పెంపు భారం వీరందరిపై పడనుంది.

ప్రాంతీయ రైళ్లలో పెద్దగా మార్పు లేదు

రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో ప్రాంతీయంగా నడిచే రైళ్లలో చార్జీలు పెద్దగా పెరగలేదు. నిర్దిష్టంగా కొన్నింటికి మాత్రమే పెంచారు. విజయవాడ నుంచి చూస్తే.. రాజమండ్రి రూ.65 (పెరగలేదు), విశాఖపట్నం రూ.125 (పెరగలేదు), విజయనగరం రూ.145 (రూ.5 పెరిగింది), ఒంగోలు రూ.65 (పెరగలేదు), నెల్లూరు రూ.100 (రూ.5 పెరిగింది), తిరుపతి రూ.140 (రూ.5 పెరిగింది), వరంగల్ రూ.85 (రూ.5 పెరిగింది), గుడివాడ రూ.30 (పెరగలేదు), భీమవరం రూ.55 (పెరగలేదు), నర్సాపూర్ రూ.65 (పెరగలేదు).

అయోధ్యలో అక్రమాలు

గన్నవరం చంద్రిక అయోధ్య అపార్టుమెంట్లలో వంశీ అనుయాయుడి దందా

సాధారణంగా ఒక ఫ్లాట్ నచ్చి, డబ్బు మొత్తం చెల్లించి, రిజిస్ట్రేషన్ కూడా జరిగాక.. ఆ ఫ్లాట్ ఆ యజమానికి కాకుండా మరొకరి ఆధీనంలోకి వెళితే ఎలా ఉంటుంది? గన్నవరంలోని చంద్రిక అయోధ్య గ్రూప్ అపార్టుమెంట్లలో ఫ్లాట్లు కొన్నవారి పరిస్థితి ఇలాగే ఉంది. ఓ సంస్థను నమ్మి, ఆ సంస్థకు మొత్తం డబ్బు చెల్లించి, రిజిస్ట్రేషన్ కూడా జరిగాక.. సదరు సంస్థ మాయమై, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అనుయాయుడు గుర్రం నాని రంగంలోకి దిగడం, యాజమానిని తానే అని చెబుతూ డబ్బు డిమాండ్ చేస్తుండటం వివాదాస్పదంగా మారింది. దీనిపై ఓ ఫ్లాట్ కొనుగోలుదారుడు బుధవారం మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేయడంతో బాధితుల జాబితా బయటపడుతోంది.

- అసలు సంస్థ రాకీ అవెన్యూస్ మాయం
- రూ.లక్షలు పెట్టి ఫ్లాట్లు కొన్నవారు లబోదిబో
- మాయమైన సంస్థ స్థానంలో వైసీపీ నేత గుర్రం నాని
- తానే యజమానినని చెప్పుకొంటూ డబ్బు వసూలు
- యాజమానులకు ఫ్లాట్లు ఇవ్వకుండా ఇబ్బందులు
- రెరాలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- మంత్రి నారా లోకేశ్ ఫిర్యాదు చేసిన ఓ సైనికోద్యోగి

వంశీ అనుచరుడు గుర్రం నాని ఆధీనంలో ఉన్న 'చంద్రిక అయోధ్య' అపార్టుమెంట్లు

గుర్రం నాని ఎవరు?

గతంలో టీడీపీ నాయకుడు కాసన్నేని రాజాపై దాడి కేసులో గుర్రం నాని నిందితుడిగా ఉన్నాడు. ప్రస్తుతం బెయిల్‌పై తిరుగుతున్నాడు. ఇలాంటి నాని చేతికి ఇంత పెద్ద బహుళ అంతస్థుల భవనాల సముదాయం ఎలా వచ్చిందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గన్నవరంలో రాకీ అవెన్యూస్ అనే సంస్థ 'చంద్రిక అయోధ్య' పేరుతో గ్రూప్ అపార్ట్‌మెంట్ల నిర్మాణాన్ని తలపెట్టింది. మొత్తం 670 ఫ్లాట్లతో కూడుకున్న ఈ అపార్ట్‌మెంట్లు పూర్తయ్యాక రాకీ అవెన్యూస్ సంస్థ కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ చేసింది. ఫ్లాట్ పొజిషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చి తాళం ఇవ్వాల్సిన తరుణంలో సదరు సంస్థ అదృశ్యమైంది. సంస్థ కార్యాలయం కూడా ఖాళీ అయ్యింది. దీంతో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు ఆందోళన చెందారు. కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఫ్లాట్లను తమ స్వాధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఇంతలో 'చంద్రిక అయోధ్య'లో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అనుయాయుడైన గుర్రం నాని ప్రత్యక్షమయ్యాడు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సదరు రాకీ అవెన్యూస్‌ను బెదిరించి పంపించేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ అనుమానాలను నిజంచేస్తూ గుర్రం నాని మిగతా 6లో..

వంశీ అనుయాయుడి నుంచి కాపాడండి

మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు

బిల్డర్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని కాదని, వల్లభనేని వంశీ అనుయాయుడు గుర్రం నాని తమను ఇబ్బందుల పాలు చేస్తున్నాడని, అతని బారి నుంచి రక్షించాలంటూ సైనికోద్యోగి కాజా రవికిరణ్ బుధవారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. ఆఫీసు ఏర్పాటు చేసుకుని కొనుగోలుదారులను ఇబ్బందులు పెడుతున్నాడని పేర్కొన్నారు. తాను 2018లో ట్రిబుల్ బెడ్‌రూమ్ కొన్నానని, రూ.48 లక్షలు చెల్లించానని, ఆ తర్వాత రాకీ అవెన్యూస్ తనకు ఫ్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేసిందని పత్రాలు చూపారు. ఫ్లాట్ పొజిషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చేలోపు రాకీ అవెన్యూస్ అదృశ్యమైందని, ఫ్లాట్ పొజిషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వటం బిల్డర్ బాధ్యత అని, ప్రస్తుతం బిల్డర్ స్థానంలో ఉన్న గుర్రం నాని తమకు స్వాధీనం చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌తో సంబంధం లేకుండా రూ.3 లక్షలు చెల్లిస్తేనే తాళం ఇస్తానని అంటున్నాడని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఉండగా, మా అమ్మ ఫోన్‌చేసి ఆందోళన చెందటంతో గన్నవరం వచ్చానని, గుర్రం నానీని కలవగా, గతంలో ఏం జరిగిందో మాకు తెలియదని, రూ.3 లక్షలు చెల్లించాల్సిందేనని పట్టుబడుతున్నాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటి వరకు చంద్రిక అయోధ్యలో ఏడుశాతం మంది ఆక్యుపెన్సీ అయ్యారని, అందులో చాలావరకు నానీకి సంబంధించిన వారే ఉంటున్నారని తెలిపారు. కొంతమంది డబ్బు చెల్లించి ఫ్లాట్లు స్వాధీనం చేసుకున్నా.. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వలేదన్నారు. ఇంటీరియర్ పనులు చేయించుకోవటానికి బయటి వారిని అనుమతించట్లేదని, తమవారే చేస్తారని బలవంతం చేస్తున్నారని, ఒకవేళ కాదంటే రూ.2 లక్షలు చెల్లించి బయటి వారితో చేయించుకోండి అంటున్నారని రవికిరణ్ మిగతా 6లో..

బుడమేరు రక్షణ గోడ పూర్తి

అవరోధాలను అధిగమించి పూర్తిచేసిన ప్రభుత్వం

- భారీ వర్షాలను సైతం తట్టుకుని సాగిన పనులు
- వెలగలేరు వద్ద నుంచి 365 మీటర్ల వరకు వాల్
- బుడమేరు నుంచి బెజవాడకు వరద రాకుండా చెక్
- ఇతర ప్రక్షాళన పనులు కూడా వేగవంతం

(ఆంధ్రజ్యోతి, ఇబ్రహీంపట్నం) : బుడమేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. బుడమేరు వరద మళ్లింపు కాల్వ (బీడీసీ) ఎడమ కాల్వకట్టపై వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుంచి 3.85 కిలోమీటర్ల నుంచి 4.2 కిలోమీటర్ల వరకు సుమారు 365 మీటర్ల మేర ఈ వాల్ నిర్మాణాన్ని ప్రారంభించిన రెండు నెలల్లో పూర్తిచేసి రికార్డు సృష్టించారు. వర్షాలు కురుస్తున్నప్పటికీ అనేక అవరోధాలను అధిగమిస్తూ ఎట్టకేలకు పూర్తిచేశారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అనుక్షణం పనులపై శ్రద్ధచూపి త్వరగా పూర్తయ్యేలా చూశారు.

యుద్ధప్రాతిపదికన..

గత ఏడాది సెప్టెంబరులో బుడమేరుకు వచ్చిన వరదలకు బీడీసీపై 3.9 కిలోమీటర్ వద్ద 200 మీటర్ల మేర మూడు భారీగండ్లు పడ్డాయి. దీంతో బెజవాడ పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆ గండ్లను యుద్ధప్రాతిపదికన వారంలో తాత్కాలికంగా పూడ్చించారు. అయితే, ఈ గండ్ల పూడికకు పెద్దపెద్ద బండలు వాడటం వల్ల కాల్వలో నుంచి సీపేజ్ కట్టడి కాలేదు. దీంతో శాశ్వతంగా గోడ నిర్మించడమే పరిష్కారమనుకుని ప్రభుత్వం రూ.23 కోట్ల నిధులు మంజూరుచేసింది. ఈ నిధులతో 550 మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని మే 5న ప్రారంభించారు. తొలిదశగా 365 మీటర్ల రిటైనింగ్ వాల్‌ను పూర్తిచేశారు. 8.65 మీటర్ల ఎత్తు, 1.8 మీటర్ల వెడల్పుతో ఈ గోడ నిర్మితమైంది. అలాగే, శాంతినగర్ వంతెన నుంచి ఈలప్రోలు వంతెన వరకు లెఫ్ బండ్‌ను గ్రావెల్ రహదారిగా అభివృద్ధి చేయనున్నారు. శాంతినగర్-కవులూరు మధ్య శిథిలావస్థలో ఉన్న పాత వంతెనను తొలగించే పనులు ప్రారంభించారు. ఇప్పటికే రూ.1.8 కోట్లతో వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ ఆధునికీకరణ పనులు చేయించారు. రెగ్యులేటర్‌కు ఉన్న 12 గేట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. వరదల సమయంలో సులువుగా గేట్లు తెరుచుకునేలా ఈ పనులు జరిగాయి.

పూర్తయిన రక్షణ గోడ

ప్రక్షాళన పనులు చకచకా..

రిటైనింగ్ వాల్ పూర్తితో పాటు రెగ్యులేటర్ దిగువ భాగం నుంచి వరదను కొల్లేటికి సులువుగా తరలించే పనులు చేపట్టారు. రెగ్యులేటర్ దిగువ భాగంలో ఉన్న కాల్వ నుంచి వరదను ఎనికేపాడు యూటీ వద్దకు తరలించి, ఇప్పుడున్న 4 వేల క్యూసెక్కుల సామర్థ్యాన్ని 20 వేల క్యూసెక్కులకు పెంచేలా ప్రతిపాదనలు సిద్ధంచేశారు. పనులు ప్రారంభించేందుకు చర్యలు కూడా చేపట్టారు. ఎనికేపాడు నుంచి కొల్లేరు వరకు 57 కిలోమీటర్ల పొడవున బుడమేరు డ్రెయిన్‌లో పూడిక పనులు చేపట్టారు. కొల్లేరు నుంచి ఉప్పుటేరు మీదుగా బుడమేరు డ్రెయిన్ నీరు సముద్రంలోకి వెళ్లేలా.. రూ.9 కోట్లతో డీ సిల్టింట్ పనులు చేస్తున్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తికావడంతో ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గండ్ల సమయంలో రైతుల పొలాల్లో మేట వేసిన పూడికను తొలగించడంతో పాటు పొలాల్లోకి కావాల్సిన మట్టిని తోలించారు. ఇకపై గండ్లుపడే అవకాశం లేకుండా చేయడంతో వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



వల్లూరుపాలెంలో వరి నాట్లు వేస్తున్న కూలీలు

ఖరీఫ్ కళకళలు

తోట్లవల్లూరు మండలంలో ఖరీఫ్ వరి నాట్లు ముమ్మరం అయ్యాయి. రొయ్యూరు, వల్లూరుపాలెం, చినపులిపాక, తోట్లవల్లూరు, దేవరపల్లి, పెనమకూరు తదితర గ్రామాల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. జల్లులు పడటం, కాలువల నీరు, బోర్ల నీటి ద్వారా పొలాలను దమ్ము చేసి వరినాట్లు వేస్తున్నారు. -ఆంధ్రజ్యోతి-తోట్లవల్లూరు

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకోండి 6లో

ముగిసిన డబ్ల్యూబీ, ఏడీబీ బృందాల రాజధాని పర్యటన 8

ఎన్‌సీసీ విద్యార్థులకు ఫ్లయింగ్ ట్రైనింగ్

ఖాతాలకు లాక్!

- అద్విక కేసులో పోలీసుల నిర్ణయం
- ఇప్పటికే ఆదిత్య ఖాతాలను ఫ్రిజ్ చేసిన కాప్స్
- ఇక ఏజెంట్ల వంతు

దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పిస్తున్న భక్తబృందాలు

ఆషాఢ సారె సంభారాలతో
శోభిల్లుతున్న ఇంద్రకీలాద్రి

ఇంద్రకీలాద్రి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు ఆషాఢమాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తబృందాలు సారె సమర్పిస్తున్నారు. సకల శుభాలను చేకూర్చే అమ్మకు భక్తి ప్రపత్తులతో కీర్తిస్తున్నారు. నాట్య, గాన, వినోదిని అయిన దుర్గమ్మకు నీరాజనాలు పడుతున్నారు. ఈ సందర్భంగా మేళతాళాలతో సారె సంభారాలు, సుగంధ పరిమళ ద్రవ్యాలు, పట్టుచీరెలు, పసుపు, కుంకుమలు, పండ్లు, పూలు, తదితరాలను ముత్తయిదవులు తీసుకువచ్చే సుందర దృశ్యాలతో ఇంద్రకీలాద్రి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. బుధవారం 300 మందికి పైగా సభ్యుల బృందాలు విశేషరీతిలో అమ్మవారికి సారె సమర్పించారు. అమ్మవారికి సారె సమర్పించిన అనంతరం భక్తులకు సామూహిక ఆశీర్వచనం, ఉచిత ప్రసాదం అందజేశారు. అధికారులు వారికి తగిన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వారాహి గుప్తనవరాత్రుల పూజలు గురువారానికి 8వ రోజుకు చేరుకుంది. శుక్రవారం పూర్ణాహుతితో పూజలు ముగియనున్నాయి.

అన్నదాన విభాగంలో భక్తులతో మాట్లాడుతున్న ఈవో

ఇంద్రకీలాద్రిపై ప్రతి అడుగు స్థలమూ అమ్మ భక్తుల సేవకే.. : ఈవో

ఇంద్రకీలాద్రి : అమ్మవారి సొమ్ము వెచ్చించిన గత అధికారుల కృషి, ఎందరో త్యాగఫలంతో మహామండపం, కనకదుర్గానగర్ ప్రాంతాలు దేవస్థానం అధీనంలోకి వచ్చాయని, ప్రతీ అడుగు నేల అమ్మవారి భక్తులకు ఉపయోగపడేలా సిబ్బంది చూడాలని ఈవో శీనా నాయక్ అన్నారు. మహామండపం 1, 2, 3వ అంతస్తుల్లో వినియోగంలో లేని గదులు, ముక్క చీరల స్టాకును గమనించిన ఈవో వాటిని క్లియర్ చేయాలని ఆదేశించారు. విలువైన స్థలాన్ని భక్తుల వసతి నిమిత్తం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఈఈ రాంబాబును ఆదేశించారు. అనంతరం వివాహాలు జరిగే ప్రదేశాన్ని పరిశీంచారు. ఖాళీ ప్రదేశాలు ఉండకూడదని, మహామండపం పూర్తిస్థాయిలో భక్తుల సేవలో వినియోగించబడాలని ఈవో ఆదేశించారు.

● ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరస్వామి సన్నిధిలో భక్తుల సదుపాయాలపై ఈవో వీకే శీనానాయక్ బుధవారం మహామండపం 7వ అంతస్తు నుంచి మెట్లమార్గంలో అన్నప్రసాదశాలకు చేరుకొని భోజనం చేస్తున్న భక్తులతో మాట్లాడారు. అరిటాకు భోజనం సంతృప్తిగా ఉందని భక్తులు పేర్కొన్నారు. ప్రతిరోజు అన్నప్రసాదం విభాగం ఏఈవో, సూపరింటెండెంట్‌లు భక్తులతో కలిసి భోజనం చేయాలని, పదార్థాల రుచి గురించి భోజనాలు పూర్తి అయ్యేలోగా నివేదిక ఇవ్వాలని ఈవో ఆదేశించారు.

మార్కెట్‌లో వ్యాపారులకు కరపత్రాన్ని ఇస్తున్న దుర్గగుడి ఉద్యోగులు

శాకంబరీ ఉత్సవాలకు
విరివిగా కూరగాయలివ్వండి

ఇంద్రకీలాద్రి : దుర్గగుడిలో ఈనెల 8, 9, 10 తేదీల్లో జరగనున్న శాకంబరీ ఉత్సవాలకు కూరగాయలను విరాళంగా ఇవ్వాలని దుర్గగుడి ఉద్యోగ ప్రతినిధి బృందం వివిధ ప్రాంతాల్లోని రైతులు, వ్యాపారులను కోరింది. ఈ క్రమంలో బుధవారం నూజివీడు, పెద్ద ఓగిరాల, చిన్న ఓగిరాల ప్రాంతాల మార్కెట్లలోని రైతులు, వ్యాపారులను కూరగాయల ప్రాధాన్యత, శాకంబరీ ఉత్సవాల గురించి ఉద్యోగ బృందం వివరించింది. మూడు రోజుల్లో సుమారు 130 టన్నుల కూరగాయలు, నిమ్మకాయలు, ఆకుకూరలు, రెండు టన్నుల లోపు పండ్లను ఇచ్చేందుకు అంగీకరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

టీటీడీని అంతర్జాతీయ
ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలి

గాంధీనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలని శ్రీనివాస సరస్వతీ స్వామీజీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్ కోరారు. జాతీయ హిందూ ధార్మిక సదస్సు గాంధీనగర్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో బుధవారం జరిగింది. మోదీ నాయకత్వంలో ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ద్వారా భారతీయ ఆధ్యాత్మిక విలువలు ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. భారతదేశం విశ్వగురు అయ్యేరోజు దగ్గరలోనే ఉందన్నారు. దేవాలయాలపై ఇచ్చిన వివాదాస్పద జీవోను తక్షణమే రద్దు చేయాలని, దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో ధార్మికులను మాత్రమే నియమించాలని, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా ప్రకటించి మద్యం, మాంసం రహితంగా చేయాలని సమావేశంలో తీర్మానించారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, ప్రతీ ఆలయ అర్చకులకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, ఆలయ భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని, దేవదాయ శాఖ అధ్వర్యంలోని ప్రతీ దేవాలయం ఆదాయం, వ్యయం, అభరణ వివరాలు, భూములు, ఆస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్ గౌరవాధ్యక్షుడు అట్లూరి నారాయణ రావు, అధికార ప్రతినిధి తురగా శ్రీరాం, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రవి, పలువురు సాధువులు పాల్గొన్నారు.

జెట్ స్పీడులో సూపర్ సిక్స్ పథకాలు

'సుపరిపాలనలో తొలి అడుగు'లో కూటమి నేతలు

- గడప గడపకు అభివృద్ధి, సంక్షేమం
- ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నాం
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

వన్‌టౌన్/చిట్టినగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్‌లో అమలు చేస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50, 55 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి

డివిజన్‌లో పర్యటిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్, బుద్దా వెంకన్న, నాగుల్ మీరా తదితరులు

అడుగు' కార్యక్రమాన్ని ఎంపీ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, మంతెన వెంకట సత్యనారాయణ రాజులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం ఒకటి, రెండు కుటుంబాలకు పడలేదనే విషయం ఎంపీ దృష్టికి తెచ్చారు. అదే విధంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా, ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిని, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వివరించామన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం పనితీరు, అందిస్తున్న పథకాలపై వారి అభిప్రాయాలు తెలుసుకోవటంతో పాటు ప్రజల సమస్యలు, ఇబ్బందులు తెలుసుకుంటూ వాటిని అధికారుల సహకారంతో అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని, ఇందువల్ల ఆటో డ్రైవర్లు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఆగస్టు 14న రూ.15వేలు అందించనున్నట్టు తెలిపారు. నిరుద్యోగ భృతి అందించేందుకు డేటా సేకరణ పూర్తయిందని, మరో మూడు నెలల్లో భృతి అందించటానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. పీ4 లింక్ ద్వారా ప్రతి నెలా మహిళలకు ప్రతినెల రూ.1500 భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రైతు సంక్షేమం కోసం ఈనెలాఖరులో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20వేలు అందించనున్నట్టు తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తారని, వైసీపీ నాయకుల్లా ఇంట్లో కూర్చొని బూటకపు మాటలు చెప్పరన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, పశ్చిమ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరిముల్లా, పశ్చిమ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, 55వ డివిజన్ అధ్యక్షుడు ఎండీ జహీర్, అధ్యక్షురాలు కొప్పుల గంగ అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో బందరు పోర్టు పూర్తిచేస్తాం

సుల్తానగరంలో బడి పిల్లలతో ముచ్చటిస్తున్న రవీంద్ర

- పోర్టు ఆధారిత పరిశ్రలతో యువతకు ఉద్యోగ అవకాశాలు : మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ప్రజలకిచ్చిన సూపర్‌సిక్స్ వాగ్దానాలతో పాటు బందరు పోర్టు పూర్తిచేసి పోర్టు ఆధారిత పరిశ్రమలను తీసుకుని వస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం సుల్తానగరంలో మంత్రి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. తల్లికి వందనం, పింఛన్ల పంపిణీ కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, రైతు సంక్షేమ కార్యక్రమాలు, పోలవరం పురోగతి, అమరావతి అభివృద్ధి, విజయవాడ మెట్రోతోపాటు బందరు, రామాయపట్నం పోర్టుల అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గుంతలులేని రోడ్ల సంకల్పంతో విజయవంతమయ్యామని, రానున్న కాలంలో గ్రామాల్లో డ్రెయిన్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామన్నారు. బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేసి పోర్టు ఆధారిత పరిశ్రమలను తీసుకుని వస్తున్నామన్నారు. కార్పొరేట్ కంపెనీలు బందరు రానున్నాయన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. సుల్తానగరంలోని పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, గ్రామ సచివాలయాన్ని మంత్రి సందర్శించారు. సచివాలయాల్లో ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం కోసం పనిచేయాని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, తహసీల్దార్ మధుసూధనరావు, గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ, కాగిత వెంకటేశ్వరరావు, కుంచే నాని, కాటం మధు, తలారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు నీరెలా..?

- బుడమేరు వరదలతో గొల్లపూడి కాల్వకు భారీగా గండ్లు
- గుర్రపుడెక్కతో అస్తవ్యస్తం
- 4వేల ఎకరాలకు సాగునీరు కష్టమే
- తొమ్మిది గ్రామాలకు ఈ నీరే ఆధారం
- నున్న గ్రామాల ప్రజలకు తాగునీరు
- రూ.17 లక్షలతో పనులకు అంచనాలు
- అమలుకు నోచుకోక రైతుల్లో ఆందోళన

(ఆంధ్రజ్యోతి, విజయవాడరూరల్)

గుర్రపుడెక్కతో పూడిపోయిన గొల్లపూడి పంట కాల్వ

నున్న గ్రామ తాగునీటి పంపింగ్ స్టేషన్

తొలకరి పలకరింపుతో రైతులు నారు పోసుకుని పంటలు వేసేందుకు సిద్ధమయ్యారు. పంట పొలాలకు పుష్కలంగా నీరందించడమే తరువాయి.. ఈ పరిస్థితిలో విజయవాడ రూరల్ మండల పరిధిలోని పలుగ్రామాలకు దిక్కు అయిన గొల్లపూడి కాలువ అస్తవ్యస్తంగా తయారైంది. గత ఏడాది బుడమేరు వరదల కారణంగా పది కిలోమీటర్ల మేర గండ్లు పడ్డాయి. దీనికి తోడు కాలువలో గుర్రపుడెక్క విపరీతంగా పేరుకుపోయింది. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌కు సాగునీరు పూర్తిస్థాయిలో అందే పరిస్థితి కనిపించడం లేదు. అధికారుల నిర్వహణ లోపం కారణంగా రైతుల్లో ఆందోళన నెలకొంది.

బుడమేరు వరదలకు దెబ్బతిన్న కాలువ

రూరల్ మండల పరిధిలోని పలుగ్రామాలకు సాగునీరు అందించేందుకుగాను 1972లో గొల్లపూడి నుంచి ముస్తాబాద వరకు అప్పటి ప్రభుత్వం కాలువ ఏర్పాటు చేసింది. గొల్లపూడి కాలువ ద్వారా నున్న, పాతపాడు, పి.నైనవరం, అంబాపురం, మంగళాపురం, అప్పారావుపేట, జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లి తదితర గ్రామాలకు సాగునీరు అందుతోంది. అయితే గతేడాది బుడమేరుకు వచ్చిన భారీ వరదల కారణంగా సుమారు 17 కిలోమీటర్ల మేర కాలువకు పలుచోట్ల గండ్లు పడి గట్లు చాలావరకు దెబ్బతిన్నాయి. దీనికి తోడు గుర్రపుడెక్క విపరీతంగా పేరుకుపోవడంతో సాగునీటి ప్రవాహానికి ఆటంకంగా మారింది.

నాలుగువేల ఎకరాలకు ఈ కాలువే ఆధారం

రూరల్ పరిధిలోని తొమ్మిది గ్రామాల వ్యవసాయ భూములకు గొల్లపూడి కాలువే ఆధారం. కాలువ పరిధిలో సుమారు నాలుగువేల ఎకరాల వ్యవసాయ భూములు ఈ కాలువ నీటితోనే సాగవుతున్నాయి. అయితే కాలువగట్ల పటిష్టత దెబ్బతిని గుర్రపుడెక్క పేరుకుపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.

నున్న గ్రామానికి తాగునీటి కాలువ..

నున్న గ్రామం తాగునీటికి కూడా గొల్లపూడి కాలువే ప్రధాన ఆధారం. కాలువ నుంచి వచ్చే నీటిని శుద్ధిచేసి పైపులైన్ల ద్వారా ప్రజలకు అందిస్తుంటారు. కాలువ ప్రవాహం లేకపోవడంతో నీటి ఎద్దడి తప్పడంలేదు.

నిర్వహణకు రూ. 17 లక్షలతో అంచనాలు

కాలువ గట్ల పటిష్టత, గుర్రపుడెక్క తొలగింపు, నిర్వహణ పనులకుగాను ఆరునెలల క్రితం ఇరిగేషన్ శాఖ(ఐడీసీ) అధికారులు అంచనాలు రూపొందించారు. అయితే నేటికీ పనులను చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. ఖరీఫ్‌కు ముందే పనులు చేపడితే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాలువ గట్లను పటిష్ట పరచడంతో పాటు గండ్లు పూడ్చి, గుర్రపుడెక్క తొలగించి సాగునీరు అందించాలని కోరుతున్నారు.

చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

\- భీమవరపు అప్పిరెడ్డి, రైతు

గొల్లపూడి కాల్వ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆరునెలలుగా పనులు చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు చేపట్టి సమస్య పరిష్కరించాలి.

అంచనాలు వేసినా పనులు ప్రారంభం కాలేదు

\- మర్రెడ్డి శ్రీనివాస్, రైతు

కాల్వ నిర్వహణ పనులకు రూ.17లక్షలతో అంచనాలు వేశామన్నారు. నేటికీ మరమ్మతులకు నోచుకోలేదు. ప్రతీఏడాది స్థానిక రైతులే స్వంత ఖర్చులతో కాలువను బాగుచేసుకుంటున్నారు. ఈ ఏడాదైనా నిధులు విడుదలచేసి పనులు చేపట్టాలి.

నరసాపూర్-తిరుపతి ప్రత్యేక రైలు పొడిగింపు

రైల్వేస్టేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి-నరసాపూర్ 07131 రైలును ప్రతి ఆదివారం ఆగస్టు 3 నుంచి 2026 మార్చి 29 వరకు పొడిగించారు. తిరుగు ప్రయాణంలో 07132తో ప్రతి సోమవారం నడుస్తుంది. ఈ రైలును ఆగస్టు 4 నుంచి మార్చి 30 వరకు పొడిగించారు. ఈ మేరకు డివిజనల్ రైల్వే పీఆర్వో నుస్రత్ ఎం మండ్రూపకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్పెషల్ మిడియేషన్ డ్రైవ్

మచిలీపట్నం టౌన్: జిల్లాలోని వివిధ కోర్టుల్లో జులై 1 నుంచి 90 రోజుల పాటు మిడియేషన్ ఫర్ ది నేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు జి.గోపి తెలిపారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులు మిడియేషన్‌కు పంపుతారన్నారు. ఇరువర్గాల వారిని పిలిపించి ట్రైన్డ్ మీడియేటర్స్‌తో కేసులను సామరస్యంగా పరిష్కరిస్తామన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకోండి

మచిలీపట్నం టౌన్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి అవార్డుల ప్రదానోత్సవానికి అర్హత, అనుభవం, ప్రతిభ గల ఉపాధ్యాయులు ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో పీవీజే రామారావు తెలిపారు. డీవైఈవో, ఎంఈవోల సిఫార్సులతో నేరుగా డీఈవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. మెయిల్ ద్వారా దరఖాస్తులను పంపవచ్చన్నారు. డీవైఈవో, ఎంఈవోల సిఫార్సులు లేని దరఖాస్తులను పరిగణలోకి తీసుకోబోమన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

(5వ పేజీ తరువాయి)

అందుతాయన్నారు.

● అవనిగడ్డ నియోజకవర్గంలోని కోడూరు మండలం విశ్వనాథపల్లిలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు ఇప్పించాలని, గృహాల మధ్య డ్రెయిన్‌లు సక్రమంగా లేవని, వాటిని పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరారు.

● గన్నవరంలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. పింఛన్లు, బియ్యం కార్డులు ఇప్పించాలని, రోడ్లు వేయించాలని, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడేవారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం చేయాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. రహదారుల అభివృద్ధికి అంచనాలు తయారు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే యార్లగడ్డ సూచించారు.

● గుడివాడ పట్టణం 3వ వార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి పర్యటించారు. గ్రామాల్లో, వార్డుల్లో డ్రెయిన్‌ల సమస్యను పరిష్కరిస్తామన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాగా, జిల్లా వ్యాప్తంగా జరిగిన తొలి అడుగు కార్యక్రమం దృష్టికి పింఛన్లు, వంట గ్యాస్ సిలిండర్లకు సబ్సిడీ నగదు జమ కావడం లేదని, ఇళ్లస్థలాల సమస్యలను తెచ్చారు. అన్ని ప్రాంతాల్లో టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు.

వంశీ అనుయాయుడి నుంచి కాపాడండి

(5వ పేజీ తరువాయి)

ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఆయన కొద్దిరోజుల కిందట రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా)కి కూడా ఫిర్యాదు చేశారు. వారు.. రాకీ అవెన్యూస్‌కు నోటీసులు ఇచ్చారు. అయినా సమాధానం లేకపోవడంతో రెరాలో విచారణ సాగుతోంది. వినియోగదారుల కోర్టులో కూడా రవికిరణ్ కేసు వేయటంతో రాకీ అవెన్యూస్ యాజమాన్యానికి నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వంశీ అనుయాయుల నుంచి తమను కాపాడి కొనుగోలుదారులకు ఫ్లాట్లు ఇప్పించాల్సిందిగా మంత్రి లోకేశ్‌ను రవికిరణ్ కోరారు.

గృహ నిర్మాణ వ్యయం పెంచాలి

- కేంద్ర గ్రామీణాభివృద్ధి బృందానికి కలెక్టర్ సూచన

మచిలీపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాజిల్లాలో నేల స్వభావాన్ని బట్టి పేదల గృహాలకు పునాదులు పటిష్టంగా నిర్మాణం చేయాల్సి వస్తోందని, దీంతో అధికమొత్తంలో ఖర్చవుతోందని, పేదల గృహనిర్మాణానికి ఇచ్చే నగదును మరికొంత పెంచాలని కలెక్టర్ బాలాజీ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, స్వచ్ఛసర్వేక్షణ్ బృందానికి సూచించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ డైరెక్టర్ రాజ్ ప్రియసింగ్ బృందం సభ్యులు జిల్లాలో స్వచ్ఛసర్వేక్షణ్ గ్రామీణ సర్వే నిమిత్తం బుధవారం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్‌ను ఆయన చాంబర్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయం, మత్స్యసాగు అధికంగా ఉందన్నారు. కలంకారీ, రోల్డ్‌గోల్డ్ నగల తయారీ, కూచిపూడి నాట్యానికి ప్రసిద్ధి చెందినదన్నారు. గతేడాది జిల్లాలో ఉపాధి పనులకు బిల్లులు మంజూరు కాలేదని, బిల్లుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో గ్రామీణప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, ఇంటింటికీ తాగునీరు, మరుగుదొడ్లు, తడి, పొడిచెత్త నిర్వహణ, కంపోస్టు ఎరువుల తయారీ తదితర అంశాలను పరిశీలించి ప్రత్యేక ఫార్మాట్‌లో వివరాలు నమోదు చేస్తున్నామని కేంద్ర బృందం సభ్యులు తెలిపారు. సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అధికారి కేశవ్ రోజ్, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిధులు గోల్‌మాల్!

(5వ పేజీ తరువాయి)

చేశారు, ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులు ఎంత, ఎంత మేర నగదును పంచాయతీ ఖాతాలో జమచేసినట్లుగా చూపారు, పంచాయతీలో ఏ పనులకు ఎంతమేర ఖర్చులు చూపించారు, ఏ సంవత్సరంలో ఎంతమేర నగదు పక్కదారి పట్టిందనే అంశంపై లోతుగా లెక్కలు చూస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలకు సంబంధించిన లెక్కలు సరిచూస్తుండగా, ఈ పని మూడు, నాలుగు రోజుల్లో పూర్తవుతుందని గ్రామపెద్దలు చెబుతున్నారు. ఇంటి పన్నులు, ఇతర రకాల పన్నులు వసూలు చేసిన సంబంధిత నగదును పంచాయతీ ఖాతాకు ఉద్యోగులు జమచేయలేదని తమ ప్రాథమిక విచారణలో తేలిందని గ్రామస్తులు, పెద్దలు పేర్కొంటున్నారు. అన్ని లెక్కలు సరిచూసిన తర్వాత ఈ పంచాయతీలో జరిగిన అక్రమాలపై పూర్తిస్థాయి వివరాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెబుతున్నారు.

'అయోధ్య'లో అక్రమాలు!

(5వ పేజీ తరువాయి)

దీనిని టేకోవర్ చేసుకున్న విషయం బయటపడింది. తాము డబ్బు చెల్లించినా ఫ్లాట్లు అప్పగించట్లేదని కాజ రవికిరణ్ అనే సైనికోద్యోగి బుధవారం మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేయటంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తనతో పాటు అనేక మంది బాధితులు ఉన్నారని రవికిరణ్ చెబుతున్నారు.

రాకీ అవెన్యూస్ ఏమైంది?

రాకీ అవెన్యూస్ అనే సంస్థ కొనుగోలుదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అదృశ్యం కావటం వెనుక అనేక అనుమానాలు కలుగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 'చంద్రిక అయోధ్య' గుర్రం నాని చేతిలోకి వెళ్లిందని తెలుస్తోంది. అసలు గుర్రం నాని.. రాకీ అవెన్యూస్ దగ్గర ఎంతకు కొన్నారు? ఏ ప్రాతిపదికన కొన్నారన్న దానికి సమాధానం లేదు. ఒకవేళ రాకీ అవెన్యూస్ సంస్థ ఎవరికైనా టేకోవర్ చేయాలంటే.. నిబంధనల ప్రకారం డీడ్ రాసుకోవాలి. ఆ తర్వాతే టేకోవర్ చేయాలి. ఈ విషయాన్ని కొనుగోలుదారులకు చెప్పాలి. కొత్త సంస్థను కొనుగోలుదారులకు పరిచయం చేయాలి. అప్పటి వరకు కొనుగోలుదారులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం తాము చేసినవి ఏమిటి? చేయాల్సినవి ఏమిటి? తెలిపాలి. కానీ, ఇవేమీ జరగకుండానే చేతులు మారిపోవటం వెనుక అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

తానే యజమానినంటున్న గుర్రం నాని

రాకీ అవెన్యూస్ నుంచి తాము ఫ్లాట్లు కొనుగోలు చేసినట్టుగా గుర్రం నాని చెప్పినట్టు తెలుస్తోంది. మెయింటినెన్స్ చూడటానికి రాకీ అవెన్యూస్, తమకు మధ్య ఒప్పందం జరిగిందని, తమకు దీనిపై అన్ని హక్కులు ఉన్నాయని చెప్పినట్టు సమాచారం. అన్ని లెక్కలు పక్కాగా ఉన్నాయని ఆయన కొనుగోలుదారుల దగ్గర ప్రస్తావించినట్టు తెలుస్తోంది.

కొనుగోలుదారుల గగ్గోలు

చంద్రిక అయోధ్య ఫ్లాట్ ఓనర్స్ గ్రూప్ పేరుతో కొనుగోలుదారులంతా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తాజాగా వీరంతా గూగుల్ మీట్ పెట్టుకున్నారు. నాలుగు అంశాల అజెండాతో జరిగింది. ఈ మీట్‌లో కొనుగోలుదారులంతా అనేక అంశాలను ప్రస్తావించారు. పూర్తి డబ్బు చెల్లించినా.. రాకీ అవెన్యూస్ అగ్రిమెంట్ ప్రకారం అరకొర పనులే చేసిందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు తమదే అని చెప్పుకొంటున్న సంస్థ కూడా ఈ విషయంలో బాధ్యత తీసుకోవట్లేదని, చట్టబద్ధమైన పోరాటం జరపాలని, సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.

బ్రాయిలర్ ధరలు
అమరావతి (రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్ 100, 108, 119
చికెన్ విత్ స్కిన్ 190
చికెన్ స్కిన్‌లెస్ 200
నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన ఉండాలి

ఉయ్యూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్‌పై అవగాహన పెంచుకుని ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఏపీసీపీడీసీ ఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ డి.కృష్ణనాయక్ అన్నారు. జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం ఉయ్యూరులో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసు కోవాలిసిన జాగ్రత్తలపై ఈఈ కార్యాలయం నుంచి ప్రధాన సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కృష్ణనాయక్ మాట్లాడుతూ, వర్షాకాలంలో విద్యుదాఘా తాలకు గురయ్యే ప్రమాదం ఉందని, గృహాల్లో విద్యుత్ పరికరాలు వాడేప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. సౌర విద్యుత్ ఏర్పా టుచే సుకునేందుకు ప్రభుత్వం పలు సౌక ర్యాలు కల్పిస్తుందని, సౌర విద్యుత్‌తో డబ్బు ఆదా అవడంతో పాటు దేశప్రగతికి దోహద పడినవారవుతారని వివరించారు. ఏఈఈ హేమకుమార్, ఏఈ బసవశాస్త్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కూటమి లక్ష్యం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ఉయ్యూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ఐదేళ్ల పాలనలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పయనించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం కలవపాములలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యా లయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సంవ త్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడి వర్గాల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభి వృద్ధికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎంపీపీ చీలి కల్పన, సర్పంచ్ సుబ్రమణ్యేశ్వరరావు, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీ డీవో శేషగిరిరావు, కొండా ప్రవీణ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కలవపాములలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్..

పాత గన్నవరంలో యార్లగడ్డను సన్మానిస్తున్న స్థానిక నాయకులు

కరపత్రాల పంపిణీలో టీడీపీ నాయకులు

పెనమలూరు : రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృ ద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ పెనమలూరు మండలాధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్, క్లస్టరు ఇన్‌చార్జి మారుపూడి ధనకోటేశ్వరరావులు పేర్కొ న్నారు. బుధవారం మండలంలోని గంగూరులో జరి గిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో వారు గ్రామంలోని ఇంటింటికీ తిరిగి టీడీపీ కూటమి పాల నలో జరిగిన అభివృద్ధిని తెలిపే కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామాధ్యక్షులు పర్వీన్ సుల్తానా, అబ్దుల్ సలాం, నందేటి కోటయ్య, లామ్ సతీష్, ఖాన్ అహ్మద్ ఖాన్, ముదిగొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తాడిగడపలో..

●తాడిగడపలో టీడీపీ మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్రల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఇంటింటికీ తిరిగి అభివృద్ధిని వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యార్లగడ్డ రూప్‌కుమార్, తుమ్మల రాంకుమార్, శరత్, రవికిరణ్, పీతా గోపీచంద్ తది తరులు పాల్గొన్నారు.

కానూరు సనత్‌నగర్ రామాలయం ప్రాంతంలో..

కానూరు: సుపరిపాలన తొలిఅడుగు కార్యక్ర మంలో భాగంగా బుధవారం కానూరులోని సనత్‌న గర్ రామాలయం ప్రాంతంలో టీడీపీ శ్రేణులు ఏడాది టీడీపీ పాలనలో సాధించిన విజయాలపై ప్ర చారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నియో జకవర్గం పరిశీలకులు జువ్వాది రాంబాబు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు, మత్స్యకార సంఘం డైరెక్టర్ గోపీచంద్, పార్టీ తాడిగ డప మున్సిపాలిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనుమోలు ప్రభాకర్, షేక్ బుజ్జితోపాటు పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

కంకిపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ సీనియర్ నాయ కులు తుమ్మలపల్లి హరికృష్ణ అన్నారు. స్థానిక తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వ హించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో కన్వీనర్ పులి శ్రీనివాసరావు, అధ్యక్షులు చిట్టూరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొండా నాగేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ గోగినేని వెంకటరమణ, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తుమ్మలపల్లి హరికృష్ణ

గన్నవరం : సమగ్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా బుధవారం గన్నవరం గౌడపేటలో ఇంటింటికి వెళ్లి చేసిన ప్రగతిని వివరిస్తూ కరపత్రా లను పంపిణీ చేశారు. తొలుత లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో పూజలు చేయగా టీడీపీ టౌన్ అధ్య క్షులు జాస్తి శ్రీధర్ పూలమాల వేసి సత్కరించారు.

తొలిరోజు తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఇంటింటికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షులు గూడపాటి తులసీమోహన్, ప్రధాన కార్యదర్శి బోడపాటి రవికుమార్, టౌన్ అధ్యక్షులు జాస్తి శ్రీధర్, ఎంపీటీసీ పడమట రంగారావు, మోదుగుమూడి వేణు, పలగాని కోటి, మోదుగుమూడి సత్యనా రాయణ, కోటగిరి వరప్రసాద్, బోయపాటి మురళీకృష్ణ, మేడేపల్లి రమా, తుల్లిమిల్లి రూన్సీ, ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, యనమల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభు త్వంతోనే సాధ్యమని మండల అధ్యక్షుడు ద యాల రాజేశ్వరరావు, తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షు డు మొవ్వా వెంకటేశ్వరరావు వేర్వేరు కార్యక్రమాల్లో తెలిపారు. కొత్తపల్లి, బిళ్లనపల్లి, తిప్పనగుంట గ్రామా ల్లో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎల్సీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, పుట్టా సురేష్, మూల్పూరి సాయికళ్యాణి, గుండపనేని ఉమావర ప్రసాద్, వేగిరెడ్డి పాపారావు, వల్లూరిపల్లి నాని, అక్కినేని రవికుమార్, కొమ్మరెడ్డి కిషోర్, చిన్నా, అక్కినేని గోకుల్ తదితరులు పాల్గొన్నారు. తిప్పన గుంటలో అధ్యక్షుడు సాయిల నాగేశ్వరరావు, మొవ్వా రఘునాథ్‌బాబు, గ్యాలంకి రాకేష్ పాల్గొన్నారు.

కొత్తపల్లిలో..

విమానాశ్రయం వద్ద సెంట్రల్ లైటింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ

విమానాశ్రయ పరిసరాలు

పరిశుభ్రంగా ఉంచాలి: కలెక్టర్

గన్నవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : విమానాశ్రయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఆయా గ్రామాల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. గన్నవరం విమానాశ్రయంలో పలు శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విమా నాశ్రయం పరిధిలో వ్యర్థాలు వేయటం వల్ల పెద్ద పక్షులు వస్తాయని, అవి విమా నాలు వచ్చే సమయంలో ఇబ్బందులు కలిగిస్తాయని వివరించారు. గన్నవరం పాటి గోతులు నుంచి కేసరపల్లి వరకూ పరిశీలించి పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో విమానాశ్రయం ప్రహరీ వెంబడి కానీ ఆ దరిదాపులో కాని చెత్త, ఇతర వ ర్థాలు లేకుండా చూడాలన్నారు. విమానాశ్రయం సమీపంలో సెంట్రల్ లైటింగ్ పరి శీలించగా వెలగకపోవడాన్ని గుర్తించారు. వెంటనే అధికారులతో మాట్లాడి కొత్త లైట్లు వేయాలని ఆదేశించారు. డీపీవో డాక్టర్ అరుణ, పీఆర్ ఎస్ఈ టీవీ రమణారావు, నేషనల్ హైవే పీడీ విద్యాసాగర్, తహసీల్దార్ కేవీ శివయ్య, ఎంపీడీవో టి.స్వర్ణలత, విద్యుత్ శాఖ ఏఈ వెంకటరాజు, పీఆర్ ఏఈ దాసు, ఈవోపీఆర్డీ భారతి, పంచాయితీ కార్యదర్శులు ప్రసాద్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరు : కలెక్టర్ డీకే బాలాజీ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి బుధ వారం తాడిగడపలో పర్యటించారు. ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికా రులతో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సమీపంలో బందరు కాల్వపై వంతెన నిర్మాణం గురించి స్థల పరిశీలన చేశారు. తొలుత తాడిగడప సెంటర్లోని వంతెన పరిశీలించి అక్కడ నుంచి ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి కాల్వ గట్టు రహదారి వెంబడి ఇరువై పులా ఉన్న అక్రమణలను పరిశీలించారు. వంతెన నిర్మాణానికి సంబంధించిన ప్ర తిపాదనలపై మ్యాపులను పరిశీలించారు. ఉయూరు ఆర్డీవో హేలా షారోన్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్‌రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ భాస్కరరావు, మునిసిపల్ కమిషన ర్ షేక్ నజీర్, తహసీల్దారు గోపాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు

హనుమాన్‌జంక్షన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జీవాలకు నట్టల వ్యాధి సోకకుండా నివారణ మం దును వేయించి వాటి ఆరోగ్య సంరక్షణపై పెంప కందారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పశసంవర్ధక శాఖ బాపులపాడు మండల ఏడీ ప్రమీలరాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వరకు నట్టల మందు ఇవ్వడం జరుగుతుందని, మండలంలో 22వేలు జీవాలు ఉండగా ఇప్పటి వరకు 8వేలు గొర్రెలు, మేకలకు నట్టల మందు పశువైద్య సిబ్బంది ఇవ్వడం జరిగిందని , ప్రతి పెంపకందారుడు తమ జీవాలకు నట్టల ముందు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు తేజోన్మయి

గన్నవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి ఫెన్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు కోట తేజోన్మయి ఎంపికైనట్లు శిక్షకులు ధనియాల నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గన్నవరం చైతన్య స్పోర్ట్స్ క్లబ్‌కు చెందిన తేజోన్మయి విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన అంతర్ జిల్లాల అండర్-12 ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో చక్కటి ప్రతిభ చూపిందని, ఈ నెల 5 నుంచి మహారాష్ట్రలోని నాసిక్‌లో జరగబోయే జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో రాష్ట్ర జట్టు నుంచి ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు.

ప్రైవేటు పాఠశాలల బంద్ నేడు

కంకిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేటు పాఠశాలలపై తీసుకుంటున్న ఏకపక్ష చర్యలకు నిరసనగా ఈ నెల 3వ తేదీన ప్రైవేటు పాఠశాలల బంద్‌కు తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్కరూ సహ కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ కన్వీనర్ విజయ బాబు అన్నారు. స్థానిక విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ, పలువురు ఉన్నతాధికారులు అత్యుత్సాహం చూపిస్తూ తీవ్ర ఒత్తిళ్లకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌టీఈ 12.1 సీ దరఖాస్తుదారులను తగిన ధ్రువీకరణ పత్రాలు లేకుండా చేర్చుకోవాలని బలవంతం చేస్తున్నారని, లేని పక్షంలో గుర్తింపు రద్దు చేస్తామని బెదిరిం చటం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ బంద్‌కు సహక రించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉయ్యూరు బార్ అసోసియేషన్‌కు బార్ కౌన్సిల్ గుర్తింపు

ఉయ్యూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరు బార్ కౌన్సిల్‌కు ది బార్ కౌన్సిల్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గుర్తింపు ఉన్నట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపీచంద్ తెలి పారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఉయ్యూరు బార్ అసోసియేషన్‌కు చెందిన కొంత మంది అడ్వకేట్లు ఉయ్యూరు బార్ అసోసియేషన్ (ప్రాక్టీసింగ్ అడ్వకేట్స్) పేరుతో కొత్త సంఘాన్ని ఏర్పాటు చేసి ఏపీ అడ్వకేట్స్ వేల్ఫేర్ ఫండ్ నుం చి బార్ కౌన్సిల్ జారీ చేసిన 232/2013 నంబర్ రిజిస్ట్రేషన్‌ను దుర్వినియోగం చేస్తున్నారని బార్ కౌన్సిల్‌కు చేసిన ఫిర్యాదు మేరకు తమ అసోసియే న్‌కే గుర్తింపు ఉన్నట్టు బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్ర దేశ్ సెక్రటరీ బి.పద్మలత ప్రకటించారని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

గన్నవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మెట్లపల్లి గ్రామ శివారు బ్రహ్మలింగం చెరువు గట్టుపై సుమారు 30 సంవత్సరాలు వయసుగల యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండడాన్ని గమనించిన స్థానికులు ఆత్కూరు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఎస్సై చావా సురేష్ బుధవారం సంఘటన స్థలం వద్దకు చేరుకొని పరిశీలించారు. మృతుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్టుగా గుర్తించారు. మృతుడు గోపవరపుగూడెంకు చెందిన కనికంటి హరినాథ్‌గా తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడు నడిపే పురుగు మందుల వ్యాపా రంలో నష్టాలు రావడంతో అప్పుల పాలై మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్ప డి ఉండవచ్చునని భావిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి రాంప్రసాద్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పారిశుధ్య సిబ్బంది హాజరును పరిశీలిస్తున్న కమిషనర్ షేక్ నజీర్

కానూరులో కమిషనర్ పర్యటన

కానూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : తాడిగడప మున్సిపల్ కమిషనర్ షేక్ నజీర్ బుధవారం ఉదయం కానూరులోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. సచివాలయం-3 పరిధిలోని చలసానినగర్ అన్నపూర్ణ కాలనీలో పర్యటించి ము నిసిపల్ పారిశుధ్య సిబ్బంది హాజరును పరిశీలించారు. తులసీనగర్ పాము వెంకయ్య వీధిలోని డ్రెయినేజీలో ఉన్న నీటి పైపు లైన్‌ను పరిశీలించారు. ఓపెన్ డ్రెయినేజీ నీరు తాగునీటిలో కలుస్తోందని ఫిర్యాదు అందడంతో దానిని పరిశీ లించారు. దీనిపై ఆయన స్పందిస్తూ వెంటనే డ్రెయినేజీ నిర్మాణం యుద్ధప్రాతి పదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మురళీ నగర్, మణిదీపం వీధిలో పర్యటించి శానిటేషన్, డ్రెయినేజ్‌ని పరిశీలించారు.

సిద్ధార్థలో పునఃశ్చరణ తరగతులు 5 నుంచి

కానూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ యూని వర్సిటీలో పీజీ కోర్సులైన ఎంబీఏ, ఎంసీఏ మొదటి సంవత్సంలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఈ నెల 5నుంచి మూడు వారాల పాటు పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. రవిచంద్ చెప్పారు. బుధవారం వర్సిటీలోని తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ, నూతనంగా చేరిన విద్యార్థుల్లో తమ కోర్సుల పట్ల సరైన అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంబీఏ ఫ్యాకల్టీ సభ్యులు శ్రీరాములు, రఘువీర్‌లు పాల్గొన్నారు.

ఉప్పాడ త్రిమూర్తులుకు ఘననివాళి

పెనమలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పెనమలూరు మండల కేంద్రం లో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కామ్రేడ్ ఉప్పాడ త్రిమూర్తులు సంస్మ రణ సభను ఘనంగా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి కాసిం అధ్యక్ష తన జరిగిన ఈ సభలో సీఐటీయూ నాయకులు, మునిసిపల్ కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు భారీగా తరలివచ్చి త్రిమూ ర్తులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, త్రిమూర్తులు మరణం సమయంలో తాను ఆస్ట్రేలియాలో ఉన్నానని, ఆయన మరణవార్త తనను షాక్‌కు గురిచేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, సీపీం నాయకులు వై వెంకటేశ్వరరావు, ఎం హరిబాబు, నరసింహరావు, మాదాల వెంకటేశ్వరరావు, కాంగ్రెసు నాయకులు వెలిసెల సుబ్రహ్మణ్యం, విజ్ఞాన్ భారత్ పాఠశాల డైరెక్టర్ శేషాద్రిరావు, పురుషోత్తం రాజు, రంగారావు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

సీఐటీయూ నాయకులు

హనుమాన్‌జంక్షన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయడానికి అన్ని కార్మిక సంఘాలు కృషి చేయాలని సీఐటీయూ బాపులపాడు మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బాపులపాడు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చందు నరసయ్య, బేతాళ ప్రసాద్,రాజనాల సురేష్, తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** జాతీయ కార్మికసంఘాలు జరుపతలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచే స్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ పాల్గొంటు న్నట్లు ఆ సంఘం మండల కార్యదర్శి షేక్ మహబూబీ అన్నారు. ఈమేరకు బుధ వారం ఎంఈవో కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్ధగిరి శ్రీనివాస్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సీహెచ్ లక్ష్మి, చంటి, అన్నపూర్ణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 9న చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయా లని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు అన్నారు. స్థానిక మండేపూడి నాగభూషణ్‌రెడ్డి భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడం లేదన్నారు. సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, మరీదు సురేష్‌బాబు, షేక్ సలీం పాల్గొన్నారు.

ఎంఈవో కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

ప్రొద్దుటూరులో పొలం పిలుపిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి

కంకిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రసాయన ఎరువుల వినియోగాన్ని రైతులు తగ్గించాలని జిల్లా వనరుల కేంద్రం డీడీఏ జ్యోతి రమణి అన్నారు. మండలంలోని దావులూరు, ప్రొద్దుటూరు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక దిగుబడి కోసం రైతులు రసాయన ఎరువులు వినియో గిస్తున్నారన్నారు. ఈ పద్దతి ద్వారా పొలంలో సారం తగ్గిపోతుందన్నారు. ఏడీఏ కె. శ్రీని వాసరావు, ఏవో వి. ఉషారాణి, పద్మజ, వీహెచ్ఏలు పాల్గొన్నారు.

యోగా వైద్యుడు మాకాలకు అవార్డు

పెనమలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జాతీయ వైద్యుల దినోత్సవం సం దర్భంగా ప్రముఖ వైద్యుడు డాక్టర్ మాకాల సత్యనారాయణకు ఉత్తమ సహజ వైద్యుడిగా అవార్డు లభించింది. లయన్స్‌క్లబ్ ఆఫ్ చెన్నై ఆయుష్ ఆధ్వర్యంలో చెన్నైలోని విజయ పార్క్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మాకాలను ఉత్తమ సహజ వైద్యుడిగా ఎంపిక చేసి లయన్ రాజేష్ ఎం జోషి డిస్ట్రిక్ట్ ఫస్ట్ గవర్నర్ చేతుల మీదుగా అవార్డును అందించారు. ఆయుష్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ లయన్ డాక్టర్ ఎంపీ అగత్యార్ మాట్లాడుతూ, డాక్టర్ మాకాల వై ద్య రంగానికే తలమానికమని వ్యాఖ్యానించారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్)
కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
© 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
© సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235544

WANTED
ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు సీనియర్ సిటిజెన్ లేదా గృహిణులు మరియు రిటైర్డ్ అయిన వారికి Fixed Income / PF / ESIC పెన్షన్ ఇన్కమ్ Opportunity కలదు. అర్హత : 10th ఆపైన. విజయవాడ పరిసర ప్రాంతం వారికే సంప్ర. సెల్ : 77023 96675
AJB -235373

క్లాస్ ఇన్‌ఛార్జెస్ (M) జీ: 12K, హాస్టల్ వార్డెన్స్ (M), జీ:10K వ: 25-45, అనుభవంగలవారు కావలెను. గౌతం డిగ్రీ కాలేజి, మోడ్రన్ సూ.మార్కెట్ ఎదురు, బెంజ్‌సర్కిల్ © 88971 72345
AJB -148

PLOT FOR SALE
ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689
AJB - 142

కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349
AJB - 143

WANTED TEACHERS
TEACHERS (Ladies) with U.G or P.G Qualification and good English. And Teacher for Science in High School. COASTS HIGH SCHOOL, VJA-I. Cont: 81799 90508, 92913 98877
AJB - 235543

వధువు కావలెను
పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517
AJB- 235601

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 290/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 40/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777,
వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

సిబ్బందితో ఎయిర్‌ఫోర్స్ డీడీజీ కమాండెంట్ నరసింగ్ సైని

ఎన్‌సీసీ విద్యార్థులకు ఫ్లయింగ్ ట్రైనింగ్

● ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ ఎయిర్‌ఫోర్స్ డీడీజీ కమాండెంట్ నరసింగ్ సైని

గన్నవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీసీ విద్యార్థులకు ఫ్లయింగ్ ట్రైనింగ్ ఇస్తున్నట్లు ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ ఎయిర్‌ఫోర్స్ డీడీజీ కమాండెంట్ నరసింగ్ సైని అన్నారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఎన్‌సీసీ క్యాండెట్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించి, ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని గన్నవరం విమానాశ్రయాన్ని తొలిసారిగా సందర్శించినట్టు చెప్పారు. ఎయిర్‌ఫోర్స్ ఎన్‌సీసీ క్యాండెట్ల ట్రైనింగ్ అద్భుతంగా జరుగుతుందన్నారు. ఎన్‌సీసీలో శిక్షణ పొందిన విద్యార్థులు ఎక్కడైనా రాణిస్తారన్నారు. ఫ్లయింగ్ శిక్షణకు విద్యార్థులు ఎంతో ఆసక్తి చూపుతూ రావటం మంచి విషయమన్నారు. అధికారులు అంకిత భావంతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారన్నారు. ఎయిర్‌ఫోర్స్ ఎన్‌సీసీ అధికారులు రితిన్ మోహన్ అగర్వాల్, సీకే నాయక్, అజిత్ సింగ్ రాతీ పాల్గొన్నారు.

మున్సిపల్ డైరెక్టర్‌కు నోటీసులిస్తున్న రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆసుల రంగనాయకులు

ప్రభుత్వ రంగంలో ఇంత అలసత్వమా?

● మున్సిపల్ డైరెక్టర్‌కు వర్కర్స్ యూనియన్ నోటీసులు

విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంస్థలోనే వేతనాలు అందకపోతే ప్రైవేటు సంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన చట్టాలు ఎలా అమలవుతాయని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆసుల రంగనాయకులు, పోరుమామిళ్ల సుబ్బరాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర మున్సిపల్ కార్యాలయంలో డైరెక్టర్‌కు బుధవారం ఆందోళన నోటీసులు ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ, జీవో 36 ప్రకారం ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 3 నుంచి 14 వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి జూలై 15న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిలో చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట మల్యాద్రి, సమితి సభ్యులు ముబారక్, తిరుమలబాబు పాల్గొన్నారు.

టెంట్స్ వేసుకుని నిరసన దీక్ష చేపట్టిన రైతు, రైతు కూలీలు

వైసీపీ నేత బినామీల క్వారీ నుంచి

మా భూములు కాపాడండి..!

● రాతి క్వారీ రోడ్డుపై టెంట్‌లు వేసి నిరసన దీక్ష చేపట్టిన రైతులు
● క్వారీ వాహనాల అడ్డగింత ● స్తంభించిన రాకపోకలు

కంచికచర్ల రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేత, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి బినామీలు నిర్వహించే క్వారీ నుంచి తమ భూములను కాపాడాలంటూ కంచికచర్ల మండలం పరిటాల రైతులు రాతి క్వారీరోడ్డులో రాకపోకలను స్తంభింపజేశారు. మంగళవారం సాయంత్రం నుంచి తమ ఆందోళనను చేపట్టి బుధవారానికి ఉధృతం చేశారు. రోడ్డుపైనే టెంట్ వేసి తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నిరసన ప్రదర్శన చేపట్టారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు తమ సమస్యలను కోరుతూ దీక్షకు దిగారు. తమను ఇబ్బంది పెడుతున్న క్వారీ యజమానులపై తక్షణం చర్యలు చేపట్టాలని రైతులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని కాజేటి, సాగర్ కాలువలను పున:రుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆక్రమించుకున్న కాజేటివాడు, సాగర్ కాలువపై అక్రమ నిర్మాణాలను తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు నిరసన దీక్ష విరమించేది లేదన్నారు. ముఖ్యంగా కాలుష్యం నుంచి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. రైతు రాజ్యం అని చెప్పే ప్రభుత్వాలు రైతుల ఇబ్బందులను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. రైతులు ఆకుల నరసింహారావు, బోడేపూడి రామారావు, ఆకుల కుటుంబరావు, పకీరయ్య, జమ్ముల దుర్గా, బండ్ల నాగేశ్వరరావు, మార్త సాంబయ్య, కర్ల వెంకటేశ్వరరావు, బండ్ల నాగేశ్వరరావు, బండ్ల ఓంకారబాబు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తరలింపును అడ్డుకున్న విజిలెన్స్

గూడూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తరకటూరు పాలెం గ్రామంలోని గోమతి రైసుమిల్లుపై బుధవారం విజిలెన్స్ ఎస్ఐ కృష్ణసాయి ఆకస్మిక దాడులు జరిపారు. మిల్లు ఆవరణలోని మూడు వ్యాన్లలో 221 బస్తాలకు గాను 11,050 కిలోల రేషన్ బియ్యం, సదరు రైసుమిల్లులో 55 బస్తాలకు గాను 2750 కిలోల రేషన్ బియ్యం నిల్వలున్నట్టు రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. మొత్తం 13,800 కిలోల రేషన్ బియ్యాన్ని గుర్తించి రూ.6,21,000 ఉన్నట్టు గుర్తించారు. తహసీల్దార్ డీ రాజ్యలక్ష్మి గోమతి రైసుమిల్లుకు చేరుకుని మిల్లులో అక్రమంగా నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని, ఆవరణలో రేషన్ బియ్యంతో ఉన్న వాహనాలను తనిఖీ చేసి సీజ్ చేశారు. రేషన్ బియ్యాన్ని రీ ప్యాకింగ్ చేసేందుకు సిద్ధంగా ఉంచిన ఖాళీ గోనె సంచులు, రవాణా కోసం వినియోగిస్తున్న 3 బొలెరో వాహనాలను గూడూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ ముద్రలతో ఉన్న రేషన్ బియ్యాన్ని మళ్లీ ప్రాసెస్ చేసి బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విక్రయించేందుకు రైసుమిల్లులు ప్రయత్నించినట్టు అధికారులు వెల్లడించారు.

కన్నీటి పర్యంతమైన ఎమ్మెల్యే

విస్సన్నపేట: హైదరాబాద్ ఫార్మా కంపెనీ ప్రమాదంలో పుట్రేల దక్షిణ మాలపల్లికి చెందిన రామాల శ్రీరమ్య మృతి చెందింది. బుధవారం అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శ్రీరమ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ కంటతడి పెట్టుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.

శిథిలావస్థకు వేదాద్రి ఎత్తిపోతల పథకం

● వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఐదేళ్లుగా మూతపడిన వైనం ● కూటమి ప్రభుత్వం వచ్చాక అంచనాలు పంపిన అధికారులు
● పథకాన్ని రైతులతో కలిసి పరిశీలించిన మాజీ మంత్రి ఉమా ● నిధుల కోసం సీఎంను కలుస్తానని రైతులకు ఓదార్పు

నందిగామ, జూలై 2(ఆంధ్రజ్యోతి): అత్యాధునిక సాంకేతికత, శక్తివంతమైన మోటార్లతో వేలాది ఎకరాలకు సాగునీరు అందించిన వేదాద్రి ఎత్తిపోతల పథకం శిథిలమైంది. రెండు దశాబ్దాల క్రితం తెలుగుదేశం ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్మించింది. ఈ తరహా పథకం రాష్ట్రంలో ఎక్కడా లేదు. మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ ఆలోచనతో ఈ పథకం రూపొందగా, నందిగామ ఎమ్మెల్యేగా గెలిచిన దేవినేని ఉమామహేశ్వరరావు పట్టుదలతో దీనిని సాకారం చేశారు. రూ.14 కోట్ల వ్యయంతో 8500 ఎకరాలకు సాగునీరు అందించేలా రూపొందించారు. కొండలు, అడవుల మధ్య నిర్మించడం అసాధ్యమని అధికారులు, సొంత పార్టీ నేతలు సైతం సందేహించారు. అయినా, ఉమా ఈ పథకాన్ని యజ్ఞంలా చేపట్టి, విదేశీ సాంకేతికతతో 2300 అశ్వశక్తి గల రెండు మోటార్లను ఏర్పాటు చేశారు. ఈ మోటార్ల ద్వారా కృష్ణానది నుంచి 125 మీటర్ల ఎత్తుకు నీటిని తోడి, 420 మీటర్ల పైప్‌లైన్ ద్వారా ఎన్ఎస్‌పీ కాలువలోకి పంపి, అక్కడి నుంచి ఆయకట్టుకు చేరేలా చేశారు. మొదటి దశ పనులు జరుగుతుండగానే రెండో దశకు కూడా ఉమా అనుమతులు తెచ్చారు. 2004 ఎన్నికల్లో అధికారం మారినా, ఉమా అసెంబ్లీలో వేదాద్రి ప్రస్తావనతో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.16 కోట్ల నిధులు మంజూరు చేశారు. రాజశేఖరరెడ్డి సైతం పథకాన్ని చూసి ఆశ్చర్యపడి, ఇలాంటి పథకాలు రైతులకు మేలు చేస్తాయని, అవకాశం ఉన్న చోట నిర్మిస్తామని ప్రకటించారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ పథకం 17వేల ఎకరాలకు సాగు నీరు అందించి, రైతులను ఆర్థికంగా స్థిరపరిచింది. కానీ, కాంగ్రెస్ పాలనలో నిర్వహణ లోపాలతో పథకం క్షీణించి, నీరు అందించలేని స్థితికి చేరింది. టీడీపీ అధికారంలోకి వచ్చి, జలవనరుల మంత్రిగా ఉమా రూ.5.5 కోట్లతో మరమ్మతులు చేయించి, పథకాన్ని పూర్తి సామర్థ్యంతో నడిపించారు. అయితే, వైసీపీ అధికారంలోకి వచ్చాక, నిర్వహణకు ఒక్క రూపాయి ఇవ్వకపోవడంతో 2020 నుంచి పథకం నీరు విడుదల చేయలేకపోయింది. 4 మోటార్లు ధ్వంసమై, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంప చెట్లు నిండిపోయాయి. దీంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటలతో కళకళలాడిన ప్రాంతం సాగునీరు లేక వెలవెలబోతోంది. కూటమి అధికారంలోకి వచ్చాక, నందిగామ, జగ్గయ్యపేట ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ నిధుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ఏప్రిల్ 5న చంద్రబాబు రూ.15 కోట్ల నిధులు ప్రకటించారు. అధికారులు అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపగా, పొరపాట్ల వల్ల జాప్యం జరిగింది. 15 రోజుల క్రితం 12.50 కోట్ల అంచనాలతో ఫైలు చేరింది. 2300 అశ్వశక్తి మోటార్ల తయారీకి ఆర్డర్ ఇస్తే, కనీసం 5 నెలలు పడుతుంది. రైతులు నిధుల జాప్యంపై అసహనంతో, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. కొందరు రైతులు ఉమాను కలిసి, పథకం పరిస్థితిని ముఖ్యమంత్రికి తెలియజేయమని కోరారు. బుధవారం ఉమా రైతులతో కలిసి పథకాన్ని పరిశీలించి, దాని దుస్థితి చూసి ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది ఎకరాలకు నీరందించిన ఈ పథకం పాత సామాన్ల దుకాణంలా మారడంతో రైతులు ఆవేదన చెందారు. నిధులు ఇస్తే, ఈ ఖరీఫ్ చివరిలోనైనా నీరందించే అవకాశం ఉందని, 17వేల ఎకరాల రైతుల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు.

మరమ్మతులకు గురైన మోటార్లు, కంప చెట్లతో నిండిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

నిధులొస్తాయి.. పనులు ప్రారంభించండి!

● అధికారులను కోరిన మాజీ మంత్రి ఉమా

ఇచ్చిన మాట ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకుంటారని, ధైర్యంగా పనులు ప్రారంభించాలని ఎన్ఎస్‌పీ, ఐడీసీ అధికారులను మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. ఆయకట్టు రైతుల ఆహ్వానం మేరకు బుధవారం ఆయన వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. ఆయకట్టులోని వందలాది మంది రైతులతో కలిసి పథకాన్ని సందర్శించిన ఆయన మూతబడి ఉన్న స్కీము తాళాలు తీయించారు. మోటార్లను, విద్యుత్ ప్యానల్ బోర్డులను పరిశీలించి వాటి స్థితిగతులపై ఆరా తీశారు. ఖరీఫ్ ప్రారంభమౌతున్న నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని అధికారులకు సూచించారు. అక్కడ నుంచే జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడిన ఆయన నిధుల కేటాయింపు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఉమాకు తమ ఇబ్బందులు చెప్పుకున్నారు. రైతుల ఆందోళన, పథకం ఉన్న స్థితికి చలించిన ఉమా తక్షణమే పనులు చేపట్టాలని అధికారులను కోరారు. త్వరలోనే తాను సీఎం చంద్రబాబుని, మంత్రులను కలిసి నిధుల సమీకరణకు కృషి చేస్తానన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకూ అక్కడే ఉండి చేపట్టబోయే మరమ్మతు పనులకు ఆటకం లేకుండా చేశారు. ఐడీసీ ఎస్‌ఈ సుకుమార్, ఎన్ఎస్‌పీ ఈఈ కిషోర్‌తో చర్యలు జరిపి పాక్షికంగానైనా పని చేయించాలని కోరారు. ఎన్ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, నందిగామ డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, మునిసిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, టీడీపీ సీనియర్ నేత ఉన్నం నరసింహారావు రైతు నేతలు నెలకుదిటి నాగేశ్వరరావు, చిరుమామిళ్ల సుబ్బారావు, ఇంటూరి సీతారామయ్య, మేకల సుధాకర్‌బాబు, గుత్తికొండ రాంబాబు, చుండు పూర్ణయ్య, ఏచూరి రాము పాల్గొన్నారు.

అబద్ధపు మాటలతో గద్దెనెక్కిన చంద్రబాబు

● కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల వైసీపీ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి

విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు అబద్ధపు మాటలతో గద్దెనెక్కారని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల వైసీపీ కో-ఆర్డినేటర్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని ఉమ్మడి కృష్ణా జిల్లా వైసీపీ ముఖ్యనేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. 2024లో చంద్రబాబును ఎవరూ నమ్మరనే ఉద్దేశంతో ప్రజలకు బాండ్ పేపర్లు ఇచ్చి మరీ నమ్మించారని ఎద్దేవా చేశారు. ఏడాది కాలంలోనే చంద్రబాబు మోసాలను ప్రజలు గ్రహించారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ విజయాన్ని ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.

బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి పాతూరికి తానా అవార్డు

విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణానికి అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మక తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) అందించే విశిష్ట పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు. జూలై 3న జరిగే తానా 24వ మహాసభల్లో ఈ అవార్డు తీసుకోనున్నారు. ఆయన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించినట్టు తానా సభ్యులు తెలిపారు.

బదిలీల్లో అన్యాయం

● జేఏసీ చైర్మన్ గంటయ్య

విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న తమను అన్ని శాఖల్లో తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎండీఏ కమిషనర్ సంపత్, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపీ వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ (డబ్ల్యూఈడీఎస్) జేఏసీ చైర్మన్ బీ గంటయ్య కోరారు. బుధవారం కమిషనర్‌ను కలిసిన జేఏసీ సభ్యులు ప్రమోషన్ చానల్ విషయంలో తమకు అన్యాయం జరుగుతోందని వివరించారు. తప్పకుండా న్యాయం చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారన్నారు. కన్వీనర్ యశ్వంత్, కో-కన్వీనర్ శ్రీకాంత్, రాజశేఖర్, మాధురి, గాయత్రి పాల్గొన్నారు.

అమరావతి పనుల్లో పురోగతి పెంచాలి: ఏడీసీ చైర్‌పర్సన్

కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో రహదారుల నిర్మాణాల్లో పురోగతిని పెంచి లక్ష్యాలను అధిగమించాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) చైర్ పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డీ లక్ష్మీ పార్థసారథి అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఎన్-9, ఈ-12, ఈ-5, ఈ-7 రహదార్లను బుధవారం ఆమె పరిశీలించారు. నూరు శాతం లక్ష్యాలను అధిగమించాలన్నారు. రహదార్ల వెంబడి జరుగుతున్న మురుగునీటి కాలువలు, వరద నీటి కాలువలు, వాటర్‌లైన్లు, ఐసీటీ, పవర్ డక్టుల పనుల్లో నాణ్యతను పరిశీలించారు. ఏడీసీ ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థలు, పీఎంసీల సమన్వయంతో నిర్మాణ పనుల్లో అవాంతరాలు జరగకుండా పనుల్లో వేగాన్ని పెంచాలన్నారు. అలాగే పాలవాగు, గ్రావిటీ కెనాల్ అభివృద్ధి పనులను సైతం పరిశీలించారు. ఏడీసీ చీఫ్ ఇంజినీర్ ఎస్ఈలు వై నర్సింహారావు, వీ శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంతలోనే.. తీరని వేదన!

● పుట్టినరోజు వేడుక అయి రెండు రోజులు అవలేదు
● అంతలోనే రోడ్డుప్రమాదంలో కుమారుడు మృతి
● జగ్గయ్యపేట గౌరవరం దగ్గర అంతులేని విషాదం

జగ్గయ్యపేట రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొడుకు పుట్టినరోజు వేడుకల కోసమని దుబాయ్ నుంచి తండ్రి వచ్చాడు. వేడుక పూర్తయ్యాక దుబాయ్ వెళ్లాడు. అంతలోనే విషాదం! ఇద్దరి పిల్లలతో కలిసి కారులో విజయవాడ వస్తుండగా మార్గమధ్యంలో టైరు పేలి జరిగిన ప్రమాదంలో కుమారుడు మృతి చెందాడు. పాపం ఆ కుటుంబం కల చెదిరింది.

కుమారుడి మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి, ఇన్‌సెట్లో సాయి సాత్విక్ రెడ్డి (ఫైల్)

పుట్టినరోజు వేడుక పూర్తయి రెండు రోజులు గడవక ముందే ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కళ్లెదుటే కన్న కొడుకు విగతజీవిగా పడి ఉన్నా గుర్తించని తల్లి నా కుమారుడిని కాపాడండంటూ కన్నీరుమున్నీరైన విషాదకర ఘటన మండలంలోని గౌరవరం గ్రామం వద్ద బుధవారం జరిగింది.

హైదరాబాద్ గురునానక్ నగర్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్న జనుంపల్లి శశికళ తన ఇద్దరు పిల్లలు సాయి సాత్విక్‌రెడ్డి, సాయిశ్రీజతో కలిసి స్వయంగా కారు నడుపుకుంటూ విజయవాడ వస్తుండగా గౌరవరం గ్రామానికి వచ్చేసరికి టైర్ పగిలి అదుపు తప్పి డివైడర్ ఢీకొని పల్టీ కొట్టింది. తల్లి పక్కనే కూర్చున్న సాయి సాత్విక్ రెడ్డి (17) అక్కడికక్కడే మృతి చెందగా కుమార్తె, తల్లికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను, మృతదేహాన్ని పోలీసులు జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెదిరిన కల..!

శశికళ, శ్రీనివాసరెడ్డి దంపతులకు ఇద్దరు సంతానం. భర్తతో కలిసి దుబాయ్‌లో ఉండేవారు. పిల్లలకు ఉన్నత విద్యనందించాలనే పిల్లలతో కలిసి ఆమె ఇండియాకు వచ్చి హైదరాబాద్‌లో ప్రైవేట్ లెక్చరర్‌గా పని చేస్తూ చదివిస్తున్నారు. ఇటీవల టెన్త్ పూర్తి చేసుకున్న సాత్విక్ రెడ్డి ఇంటర్‌లో చేరగా కుమార్తె ఇంటర్ పూర్తి చేసుకుని ఇంజనీరింగ్ సీటు కోసం ప్రయత్నిస్తున్నారు. జూన్ 29న సాత్విక్ రెడ్డి జన్మదినం సందర్భంగా తండ్రి వచ్చి వెళ్లాడు. శశికళ పని మీద విజయవాడ వస్తూ ఇద్దరినీ ఇంటి వద్ద వదిలి రావటం ఇష్టం లేక తనతో పాటే తీసుకువస్తూ ప్రమాదంలో కుమారుడిని కోల్పోవటం బాధాకరమని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.

స్వర్ణాంధ్ర సాధనకు అడుగులేయాలి

● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలోని ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలని, ఆయా నియోజకవర్గాల బలాలు, బలహీనతల విశ్లేషణ ద్వారా, వృద్ధికి అవకాశమున్న అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ, నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు, వారి బృంద సభ్యులకు సూచించారు. జిల్లా, నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళికలపై కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులు, ప్రణాళికల రూపకల్పన బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలు దోహదం చేస్తాయన్నారు. ప్రస్తుతమున్న రూ.3.52 లక్షల జిల్లా తలసరి ఆదాయాన్ని 2047 నాటికి రూ.55 లక్షలకు చేర్చాలన్నది లక్ష్యమని, ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే స్పష్టమైన ప్రణాళికలతో పాటు వాటి అమలుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు.

బంగారు కుటుంబానికి ఉన్నత భవిష్యత్తు

రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఎక్కడా లేని విధంగా వినూత్నంగా పీ 4 విధానాన్ని అమలుచేస్తోందని, దీన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు కృషిచేయాలని సూచించారు. తాజాగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనేందుకు రోటరీ క్లబ్ సభ్యులు ముందుకొచ్చారని, ఇదే స్ఫూర్తితో మిగిలిన వారు ఓ మంచి చొరవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. సీపీవో వై.శ్రీలత, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జీ జ్యోతి, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ, గన్నవరం విమానాశ్రయం రోడ్డును అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీ

రహదారులపై ప్రత్యేక దృష్టి

విజయవాడ: నగరంలోని రహదారులతో పాటు గన్నవరం విమానాశ్రయం వరకున్న రహదారిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. బుధవారం కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి గన్నవరం విమానాశ్రయం వరకు రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్‌హెచ్ఏఐ అధికారులతో మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో డ్రెయిన్లలో మురుగునీరు రహదారులపై పొంగిపొర్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలుంటే యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. రాత్రిపూట పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలన్నారు. ఎక్కడా ట్రాఫిక్ సమస్య అనేది లేకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఎన్‌హెచ్‌పీడీ ఎం విద్యాసాగర్, డీపీవో పీ లావణ్య కుమారి పాల్గొన్నారు.

ముగిసిన డబ్ల్యూబీ, ఏడీబీ బృందాల రాజధాని పర్యటన

వివరాలు తెలిపిన సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు

విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృందం వరుసగా మూడో రోజు విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. వివిధ దేశాల్లో అర్బన్ గవర్నెన్స్ ప్రక్రియలో అమలవుతున్న విధానాల గురించి, ఆయా ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు పాటిస్తున్న చర్యల గురించి బ్యాంకుల బృందాల సభ్యులు సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులతో చర్చించారు. అమరావతి నిర్మాణంలో ఆయా ప్రాజెక్టుల పురోగతి గురించి డబ్ల్యూబీ, ఏడీబీ బృందానికి వివరించారు. రాజధానిలో ల్యాండ్ మోనిటైజేషన్ అంశాల గురించి వర్క్‌షాపులో జరిగిన చర్చలో సీఆర్డీఏ కమిషనర్ వివరించారు. రాజధాని నిర్మాణంలో సీఆర్డీయే ప్రాతినిధ్యం, విపత్తు నిర్వహణ కార్యకలాపాలు గురించి అడిషనల్ కమిషనర్లు జి.సూర్యసాయి, ప్రవీణ్‌చంద్, మల్లారపు నవీన్ వివరించారు. బ్యాంకుల బృందాల పర్యటన బుధవారంతో ముగియడంతో బృందంలోని సభ్యులు రాజధాని అమరావతి పనుల పురోగతిపై చర్చించారు. రాజధాని ప్రాంత నివాసితులకు అమలవుతున్న సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణకు చేపడుతున్న కార్యకలాపాలు, కార్మికులు, మహిళల భద్రతకు అమలవుతున్న చర్యలపై బ్యాంకుల బృందాలు సంతృప్తి వ్యక్తం చేసినట్టు కమిషనర్ కన్నబాబు తెలిపారు.

ఖాతాలకు లాక్.. పోలీసుల నిర్ణయం!

● అద్విక కేసులో ఇప్పటికే ఆదిత్య ఖాతాలను ఫ్రీజ్ చేసిన కాప్స్
● ఇక ఏజెంట్ల వంతు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: వందలాది మంది నుంచి కోట్లాది రూపాయల పెట్టుబడులను వసూలు చేసి బోర్డు తిప్పేసిన అద్విక ట్రేడింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఏజెంట్లుగా వ్యవహరించిన వారి ఖాతాలను స్తంభింపజేయాలని పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన విచారణలో ఏజెంట్ల లెక్కలను తేల్చిన పోలీసులు ఎవరెవరు ఎంతెంత మొత్తంలో కమీషన్లు తీసుకున్నారన్న లెక్కలను బయటకు తీస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 42 మంది ఏజెంట్లు పెట్టుబడులు పెట్టించారు. కొంతమంది ఏజెంట్లు పెట్టుబడులను స్వీకరించి అద్వికలో మాత్రం తమ పేరున ఎంవోయూ కుదుర్చుకున్నారు.

ఇలా భారీ కమీషన్లు పొందారు. ఈ కేటగిరి ఏజెంట్ల ఖాతాలను స్తంభింపజేయాలని పోలీసులు ఒక నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే కంపెనీ ఎండీ తాడేపల్లి శ్రీవెంకట ఆదిత్యకు చెందిన ఏడు బ్యాంకు ఖాతాలను పోలీసులు స్తంభింపజేశారు. కొద్దిరోజుల క్రితం వరకు కోట్లలో ఉన్న నగదు నిల్వలు ఆదిత్యను అదుపులోకి తీసుకున్నాక వేలల్లోకి పడిపోయాయి. ఒక్కో ఖాతాలో రూ.5వేలకు మించి నిల్వలేదని గుర్తించినట్టు సమాచారం.

అధిక కమీషన్ తీసుకున్న వారికి ఝలక్

అద్విక ట్రేడింగ్ కంపెనీకి ఏజెంట్లుగా వ్యవహరించిన వారందరినీ పోలీసులు ఎన్టీఆర్ కాలనీలోని ఈఎస్ఐ రోడ్‌లో ఉన్న అద్విక కార్యాలయానికి పిలిపించి విచారిస్తున్నారు. వారి నుంచే మొత్తం ఖాతాదారులు, పెట్టిన మొత్తాల గురించి కూపీ లాగుతున్నారు. మొదట్లో అద్విక వద్దకు బైకులపై వచ్చిన ఏజెంట్లు ఆనతి కాలంలోనే ఖరీదైన కారులను కొనుగోలు చేశారన్నారు.

అసలు వారు ఎంత మొత్తంలో పెట్టుబడి పెట్టారు ఎంత కమీషన్ తీసుకున్నారని రికార్డును తయారు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఏజెంట్లకు ముట్టింది ఎంత, ఖాతాదారులకు చెల్లింది ఎంతన్న వివరాలను రూపొందిస్తున్నారు. ఇవన్నీ క్రోడీకరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసులు భావిస్తున్నారు. అప్పటి వరకు ఈ ఖాతాల నుంచి రూపాయి బయటకు వెళ్లకుండా స్తంభింపజేసి నగదు నిల్వలను యథాతథంగా ఉంచాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ఆయా బ్యాంకుల యాజమాన్యాలకు లేఖలు సిద్ధం చేస్తున్నారు.

లొంగిపోయిన వ్యాపారి వినోద్

వన్‌టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు బంగారు ఆభరణాలు చూపిస్తానని వ్యాపారుల వద్ద బంగారు ఆభరణాలు తీసుకుని ఉడాయించిన వ్యాపారి ఏనుగుల వినోద్ బుధవారం ఓ లాయర్‌తో కలిసి వన్‌టౌన్ పోలీసులకు లొంగిపోయినట్టు తెలిసింది. కృష్ణలంకకు చెందిన వేణుగోపాల్ వన్‌టౌన్ శివాలయం వీధిలో జోషిత్ జ్యూయలరీ షాపు నిర్వహిస్తున్నాడు. అతడికి అదేవీధిలో బంగారం వ్యాపారం చేస్తున్న ఏనుగుల వినోద్ పరిచయం ఉండటంతో అప్పుడప్పుడు కస్టమర్లకు చూపించేందుకు బంగారు ఆభరణాలు వినోద్ తీసుకుని వెళుతుంటాడు. ఈ క్రమంలో గత నెల 6న వినోద్ తన వద్ద పని చేసే యువకుడిని వేణుగోపాల్ షాపు వద్దకు పంపి కస్టమర్లకు బంగారు ఆభరణాలు చూపించటానికి సుమారు 655.900 మిల్లీ గ్రాముల బంగారు ఆభరణాలను తీసుకున్నాడు.

ఆరోజు, మరుసటి రోజు వినోద్ బంగారు ఆభరణాలు ఇవ్వకపోవటంతో ఆరా తీయగా అతడు షాపునకు తాళాలు వేసి ఉడాయించినట్టు గుర్తించాడు. దీంతో బాధితుడు జూన్ 20న వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వినోద్‌పై కేసు నమోదు చేశారు. అయితే వేణుగోపాల్‌తో పాటు మరికొందరి వద్ద కూడా వినోద్ బంగారు ఆభరణాలు తీసుకున్నట్టు వ్యాపారస్థులు ఆరోపిస్తున్నారు. అయితే కొందరు వ్యాపారులు నెంబరు టూ వ్యాపారం చేయటం వల్ల పోలీసులకు ఫిర్యాదు చేయలేదంటున్నారు. ఈ క్రమంలో వినోద్ కొందరు వ్యాపారస్థులకు ఐపీ నోటీసులు పంపించి ఓ లాయర్ సాయంతో పోలీసులకు లొంగిపోయినట్టు సమాచారం. పోలీసులు అతడిని విచారిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న బాధితులు ఒక్కొక్కరుగా పోలీసు స్టేషన్‌కు వెళుతున్నట్టు తెలిసింది.

గుడివాడ
● గుడివాడ ● పామర్రు

బ్రాయిలర్ ధరలు
అమరావతి (రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్ 100, 108, 119
చికెన్ విత్ స్కిన్ 190
చికెన్ స్కిన్‌లెస్ 200
నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

ముగిసిన మహిళా సర్పంచ్‌లకు శిక్షణ

గుడివాడ రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శిక్షణలో నేర్చుకున్న అన్ని అంశాలను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని ఇంచార్జ్ ఎంపీడీవో జీజీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గుడివాడ, నందివాడ, పెదపారుపూడి, గుడ్లవల్లేరు, పామర్రు మండలాల మహిళా సర్పంచ్‌లకు మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ మహిళా సర్పంచ్ తమ సమయాన్ని పంచాయతీ కార్యాలయాల్లో ఉండి వారి సమస్యలు పరిష్కరించటానికి కృషి చేయాలన్నారు.

ముగింపు సమావేశంలో పాల్గొన్న మహిళా సర్పంచులు

బాలాజీని కలిసిన గుడ్లవల్లేరు ఎంపీడీవో ఇమ్రాన్

కలెక్టర్‌ను కలిసిన గుడ్లవల్లేరు ఎంపీడీవో

గుడ్లవల్లేరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరు మండల పరిషత్‌కు పూర్తి అదనపు బాధ్యతలతో ఎంపీడీవోగా నియమితులైన ఎండి ఇమ్రాన్ బుధవారం మచిలీపట్నంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మర్యాదపూర్వకంగా కలిశారు. మండలాభివృద్ధికి అందరినీ కలుపుకొనిపోయి విధులు నిర్వహించాలని కలెక్టర్ బాలాజీ ఇమ్రాన్‌కు సూచించి, అభినందించారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

గుడివాడ రూరల్ : గుడివాడ వ్యవసాయ డివిజన్‌లో రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గుడివాడ వ్యవసాయశాఖ ఏడీఏ ఎస్‌కవిత అన్నారు. బుధవారం ఏడీఏ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీలు రైతులకు అందేవిధంగా చూస్తానని తెలిపారు. గుడివాడ, నందివాడ, పెదపారుపూడి మండలాల రైతులు ఆర్‌ఎస్‌కేల ద్వారా రైతులకు సహాయ, సహకారాలు అందించటానికి ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు. వాతావరణ మార్పుల వల్ల వరి నారుమడుల్లో ఏమైనా తెగుళ్ల ఆశించినట్లైతే వెంటనే సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మూడు మండలాల వ్యవసాయాధికారులు చక్కగా పని చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

మంచిని ఇంటింటికీ తీసుకు వెళదాం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రాక్షస వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాకతో తిరిగి ప్రగతిబాట పట్టిందని, చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ తీసుకువెళదామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం పట్టణంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని 3వ వార్డులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమం, చేసిన అభివృద్ధిని నియోజకవర్గవ్యాప్తంగా నేరుగాప్రజలకు ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో, వార్డుల్లో ప్రతిఇంటికి, తాగునీటి సమస్యను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోకరప సునీల్, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మార్కెట్ యార్డు చైర్మన్లు చాట్రగడ్డ రవి, పొట్లూరి రవి, టీడీపీ నాయకులు రాంబాబు, మురళీ, దానేటి సన్యాసిరావు, యార్లగడ్డ సుధారాణి, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహనరావు, అడుసుమిల్లి శ్రీనివాసరావు, పంద్రాజు సాంబశివరావు, పోలాసి ఉమా, సిరిపురపు తులసీరాణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల, రావి వెంకటేశ్వరరావు, తదితరులు

సంక్షేమ పథకాల కరపత్రాలతో వివరిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

పామర్రు : కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమపథకాలను ప్రజలకు వివరించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. పామర్రులోని కొబ్బరితోట, అరండల్‌పేట, ఎలకుర్రులో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కూటమి శ్రేణులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకందిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏడాదిపాలనలో అన్ని వర్గాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమల్జేసుకుంటూ వస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా 65లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం రూ.15వేలు చొప్పున ఎంతమంది పిల్లలున్నా నిధులు మంజూరు చేశామన్నారు. దీంతోపాటుగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, డీఎస్సీద్వారా 16,347 పోస్టుల భర్తీ మొదలైన సాహసోపేతమైన కార్యక్రమాలను ఏడాది కాలంలోనే అమలుచేసిన ఘనత కూటమిదేనన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మీదాస్, కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, టీడీపీ మండల అధ్యక్షకార్యదర్శులుప్రవీణ్‌చంద్ర, నాని, సుబ్రహ్మణ్యం, రామాంజనేయులు, వీరంకి మోహనరావు, వెంకటేశ్వరరావు, వెలమ సంక్షేమ నాయకులు రమేష్, సత్యనారాయణ, శ్రీహరి, రత్నకుమారి పాల్గొన్నారు.

నందివాడ: వృద్ధులకు, మహిళలకు చంద్రబాబు అండగా ఉంటారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండలంలోని చిన్నలింగాల, పెదలింగాల గ్రామాల్లో మండల టీడీపీ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు రామారావు, నీటి సంఘం అధ్యక్షులు కుంటం రాజు, వీరయ్య చౌదరి, చాట్రగడ్డ రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎంఈవో బాలాజీ

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

గుడివాడ రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను ఆదుకోవడం మంచి విషయమని గుడివాడ ఎంఈవో బాలాజీ అన్నారు. పర్నాస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గోళ్ల వీర్రాజు - లక్ష్మీ తులసీ దంపతులు ఉచితంగా సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు. ఎంఈవో విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఇక్కడ పుట్టి హైదరాబాద్‌లో స్థిరపడిన వ్యాపార వేత్త వీర్రాజు పర్నాస ఉన్నత పాఠశాలకు సైకిళ్లు అందించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గంటా కిషోర్, హెచ్‌ఎం అట్లూరి ఉషారాణి, గోళ్ల శివకుమార్, శివకుమారి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

పామర్రు : వివాహిత మహిళ అదృశ్యంపై పామర్రు పోలీసులకు ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక ప్రతాప్ కళాశాల వీధిలో నివాసముండే యలమంచిలి నాగ వెంకట లక్ష్మి ప్రసన్న(29) అనే వివాహిత గత నెల 30వతేదీ మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు బంధువుల, ఇతర తెలిసిన పొరుగు వారిని వాకబు చేసిన అచూకి తెలియక పోవడంతో బుధవారం కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు చెప్పారు.

హాస్టల్ నుంచి పారిపోయిన చిన్నారుల ఆచూకీ లభ్యం

బెంజ్‌సర్కిల్ : తోట్లవల్లూరులోని రెహబత్ వాలంటరీ హాస్టల్ నుంచి పరారైన కందుకూరి సూర్యప్రకాష్(13), కతిపోగు రాజ్‌కుమార్(15)లను వారి తల్లీదండ్రులకు సీఐ వల్లభనేని పవన్ కిషోర్ బుధవారం అప్పగించారు. ఏకమురులోని రెహబత్ వాలంటరీ హస్టల్ నుంచి బుధవారం ఉదయం ఇద్దరు పిల్లలు మిస్ అయినట్టు తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. ఈ క్రమంలో విద్యార్థుల ఫొటోలను అన్నీ పోలీస్‌స్టేషన్‌లకు పంపించారు. బుధవారం ఆటోనగర్ ప్రాంతంలో సంచరిస్తున్న పిల్లల్ని పటమట పోలీసులు గుర్తించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. హాస్టల్‌లో ఉండి చదువుకోవడం ఇష్టం లేక పారిపోయినట్టు పిల్లలు తెలిపారు. బుద్ధిగా చదువుకుని ప్రయోజకులవాలని పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిల్లల ఆచూకీ లభ్యమైనట్టు వెల్లడించారు.

యువతకు పెట్టుబడి రంగంపై అవగాహన తప్పనిసరి

● ట్రైనర్ శ్రీనివాసరావు

గుడివాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నేటి యువత పెట్టుబడి రంగం ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలని నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ట్రైనర్ డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో బుధవారం పెట్టుబడుల అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తెలివైన పెట్టుబడిదారులు ఏ ఏ రంగాల్లో పెట్టుబడి పెట్టాలో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ అదాయాన్ని ఎలా పొందాలో అవగాహన పెంచుకోవాలన్నారు.నేటి యుగంలో పెట్టుబడితో పాటు వ్యాపారం చేయడం చాలా సులభతరమన్నారు. సృజన్మాతకత, ఆవిష్కరణ ఆలోచనలు ఉన్నవారికి పెట్టుబడి, వ్యాపారం ప్రారంభించడానికి రాష్ట్ర స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, జిల్లా ఇండస్ట్రీ కార్పొరేషన్. నేషనల్ బ్యాంకు ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నాబార్డు)లతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఆర్థిక సహాయం అందిస్తాయన్నారు. అనంతరం డాక్టర్ శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ఆర్‌కే ప్రసాద్, కె.ఎస్ అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్ పద్మజ, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ సువర్చల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ట్రైనర్ శ్రీనివాసరావు

ఇళ్లకు స్మార్ట్‌మీటర్లు బిగించడం ఆపాలి

● టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి అరుణ

గుడివాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : గుడివాడలో ఇళ్లకు విద్యుత్ స్మార్ట్‌మీటర్లు బిగించొద్దని టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ తెలిపారు. స్థానిక శ్రీసత్యశ్రీధర్ కల్యాణ మండపంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమలం ఝాన్సీరాణి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల గురించి తీవ్రంగా విమర్శించిన కూటమి ప్రభుత్వం నేడు అధికారంలోకి వచ్చాక దూకుడుగా స్మార్ట్‌మీటర్‌లను బిగిస్తుందన్నారు. జూలై 9వ తేదీన జరుగు గుడివాడ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. కార్పెంటర్స్ యూనియన్ కార్యదర్శి దగాని అశోక్ మాట్లాడుతూ కార్మిక సంఘాలు, ప్రజలు ఏకమై స్మార్ట్‌మీటర్లను తిప్పికొట్టాలన్నారు. ముస్లిం జేఏసీ నాయకులు తాజుద్దీన్ , బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ముప్పూరి మరియబాబు, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు అర్జా ప్రసాద్, శ్రీకాళహస్తి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రమణ, కార్యదర్శి లక్ష్మీ, మందపాడు కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కాకర్ల వెంకటరమణ, కళాకారుల సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, కృష్ణబలిజ సంఘం పట్టణ కార్యదర్శి నాగేశ్వరరావు, కౌలురైతు సంఘం మండల కార్యదర్శి రాంబాబు, నందివాడ రైతు నాయకులు నాగేశ్వరరావు, గుడ్లవల్లేరు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షురాలు రమాదేవి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అరుణ

'సుపరిపాలనకు తొలి అడుగు' విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని అందరూ సమష్టిగా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రజావేదికలో నందివాడ, గుడివాడ రూరల్ మండల టీడీపీ నాయకులతో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'మై టీడీపీ యాప్' ద్వారా చేసిన పనులు నాయకత్వానికి తెలపాలన్నారు. టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పనులను తెలపాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, నాయకులు రాంబాబు, మురళీ, లింగం ప్రసాద్, సాంబయ్య, సుధాకర్, సుధారాణి, రమ్య, సునీత పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

గృహనిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

● ఎంపీడీవో జె.విమాదేవి

పెదపారుపూడి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పెదపారుపూడిలో ప్రభుత్వ సహాయంతో గృహ నిర్మాణాలు చేపట్టి రూఫ్ లెవల్ వరకు నిర్మించుకున్న లబ్ధిదారులు మిగిలిన పనులు సైతం పూర్తి చేసి ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు పొందవచ్చునని ఎంపీడీవో జె.విమాదేవి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వెంట్రప్రగడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో గృహనిర్మాణాలు మధ్యలో కొన్ని ఆగిపోయాయని, వాటిని పూర్తి చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించినందున తమ ఇళ్లను పూర్తిస్థాయిలో నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్, కార్యదర్శి సాగర్ రాణి, హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ మణికుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు మహేష్, సృజన , గృహనిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విమాదేవి

బాధ్యతలు స్వీకరిస్తున్న హనుమ కుమార్

సమాజ సేవలో రోటరీ సంస్థది ప్రత్యేక స్థానం

కూచిపూడి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సమాజ సేవా కార్యక్రమాల్లో కూచిపూడి రోటరీక్లబ్ సంస్థ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని ప్రతి ఏటా అవార్డులు సొంతం చేసుకోవటం ఎంతైనా అభినందనీయమని తహసీల్దార్ కె.మస్తాన్, జిల్లా అసిస్టెంట్ గవర్నర్ ఎం.రమణమూర్తిలు పేర్కొన్నారు. కూచిపూడి రోటరీ క్లబ్ 2025-26 నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బుధవారం కూచిపూడిలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా జొన్నలగడ్డ హనుమకుమార్, భట్లపెనుమర్తి రామశేష సాయిలతోపాటు కోశాధికారిగా బెల్లంకొండ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కొండవీటి అమల బాలేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా కె.రామాంజనేయులుతోపాటు పలువురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. గ్రామసర్పంచ్ కె.విజయలక్ష్మి, మొవ్వ ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న పూర్ణచంద్రా రెడ్డి

ఏఎన్ఎం విద్యార్థిని ప్రతిభ

పామర్రు: అంతర్జాతీయ మ్యూజిక్, డ్యాన్స్ కంపిటీషన్‌లో పామర్రులోని ఏఎన్ఎం హైస్కూల్ విద్యార్థిని షహిదున్నిసా అత్యంత ప్రతిభ కనబరిచి తృతీయ స్థానంలో నిలిచినట్టు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శామ్యూల్ అన్నారు. రాజమండ్రి శ్రీరాధాకృష్ణ కళాక్షేత్రం వారు నిర్వహించిన ఆపోటీల్లో పాల్గొని తృతీయ స్థానంలో విజేతగా నిలిచిన విద్యార్థిని షహిదున్నిసాను బుధవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత వైద్యశిబిరం

గుడ్లవల్లేరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల కట్టుడు పళ్ల విభాగం నిర్వహణలో గత రెండు రోజులుగా సింగలూరులో భాగ్యవిధాతా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కట్టుడు పళ్ల ఉచిత వైద్య శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ శిబిరంలో 60 మందిని పరీక్షించి వారిలో పూర్తిగా తీసి పెట్టుకొనే కట్టుడు పళ్లసెట్‌లను 20 మందికి ఉచితంగా అందచేశామని డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ తెలిపారు. రూ. 6 లక్షల విలువైన 20 సెట్లను దంత వైద్యకళాశాల వారిచే ఉచితంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మారుమూల కుగ్రామానికి వచ్చి రెండురోజుల పాటు గ్రామంలోనే ఉండి ఇంత ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందచేసిన సిబార్ దంత వైద్య కళాశాల డాక్టర్ల బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో దంత వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మన్నే ప్రకాష్, కట్టుడు పళ్ల విభాగం హెచ్‌వోడీ డాక్టర్ కడియాల కృష్ణ కుమార్, 16 మంది వైద్యులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో డాక్టర్ బండారు శ్యామ్, తదితరులు

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

గుడ్లవల్లేరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ తెలిపారు. శేరిదగ్గుమిల్లిలో ఆయన బుధవారం పర్యటించారు. ఉదయం గ్రామంలోని సురక్ష గ్రామీణ్ పనులను తడిచెత్త, పొడి చెత్త సేకరించే విధానాలను ఆయన పరిశీలించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో ఆయన మాట్లాడారు. పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితిని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనపథకాన్ని పరిశీలించి విద్యార్థులతో భోజనం రుచి, సుచి గురించి అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో దగ్గుమిల్లి సర్పంచ్ జన్ను లక్ష్మీరాణి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

యువతకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ ధీరజ్ వినీల్

గుడివాడ, జూలై 2(ఆంధ్రజ్యోతి) : మైనర్‌లకు ద్విచక్రవాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ వి.ధీరజ్ వినీల్ హెచ్చరించారు. బుధవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ద్విచక్రవాహనాలు నడుపుతున్న 22 మైనర్లు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మైనర్‌లకు వాహనాలు ఇస్తే రూ.10వేలు జరిమానాతో పాటు తల్లిదండ్రులకు 5రోజులు జైలుశిక్ష తప్పదన్నారు. ట్రాఫిక్ ఎస్సై నాగరాజు పాల్గొన్నారు.

కూచిపూడి పంచాయతీ కార్యదర్శిగా సోమేశ్వరరావు

కూచిపూడి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూచిపూడి గ్రామపంచాయతీ కార్యదర్శిగా మొవ్వ పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శి కేవీ సోమేశ్వరరావు (పూర్తి అదనపు బాధ్యతలు)ను నియమిస్తూ ఎంపీడీవో డి.సుహాసిని బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కూచిపూడి కార్యదర్శిగా పని చేస్తున్న కె.పుష్పనాథం జూన్ 30వ తేదీన పదవీ విరమణ చేయటంతో ఈయన్ని నియమించినట్టు ఆమెఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వృద్ధుల ఇంటి వద్దకే రేషన్

పామర్రు : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి పామర్రు పరిధిలోని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ వినియోగదారులైన వృద్ధులకు, వికలాంగులకు వారి ఇంటివద్దకే రేషన్ సరుకులను తీసుకు వచ్చి అందిస్తున్నారు. బుధవారం పామర్రులో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పౌరసరఫరాలశాఖ డిప్యూటీ తహసీల్దార్ బి.రంగారావు పరిశీలించారు. రేషన్ సరఫరాలో ఎమైన అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని డీలర్లను హెచ్చరించారు.

వైద్యులకు సత్కారం

గుడివాడ : అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు మాగంటి శ్రీనివాస్, సత్యనారాయణ, పిన్నమనేని రామకృష్ణప్రసాద్, యలమంచిలి రోజ, సి.హెచ్ రాజ్‌కుమార్‌లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో సమితి అధ్యక్షులు ఉరిటి రామారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పులవర్తి ఉమానాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సింగవరపు ప్రభాకర్, శివకుమార్, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235544

PLOT FOR SALE
» ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689
AJB - 142

» కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349
AJB - 143

వధువు కావలెను
» పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517
AJB- 235601

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు. చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 220/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 45/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.

పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు
అమరావతి (రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్ 100, 108, 119
చికెన్ విత్ స్కిన్ 190
చికెన్ స్కిన్‌లెస్ 200
నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

31న రెడ్‌క్రాస్ సమావేశం

మచిలీపట్నం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రెడ్‌క్రాస్ జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 31న ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ప్రాంగణంలో నిర్వహిస్తామని రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి శంకరనాథ్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమంలో అసోసియేట్ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు.

తీర ప్రాంతవాసులకు తాగునీటి సరఫరా

నాగాయలంక, జూలై 2(ఆంధ్రజ్యోతి): నంగమేశ్వరం శివారు పాత ఉపకాల గ్రామస్థులకు బుధవారం మండలి ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ నాయకుడు మండలి వెంకట్రామ్ తాగునీటిని సరఫరా చేశారు. 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్‌ను గ్రామానికి తీసుకొచ్చి నీరందించారు.

మల్లాయి చిట్టూరులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

రూ.2.40 కోట్లతో రోడ్ల నిర్మాణం

● శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ఘంటసాల, జూలై 2(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనతో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం ఆశాకిరణంగా ఉందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.2.40 కోట్లతో పూషడం, మల్లాయిచిట్టూరు గ్రామాల్లో నిర్మిస్తున్న రెండు తారు రోడ్లకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. జాతీయ రహదారి నుంచి పూషడం వరకు రూ.1.40 కోట్లు, పూషడం నుంచి మల్లాయిచిట్టూరు వరకు రూ.కోటితో రోడ్ల నిర్మాణం చేస్తున్నామన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో రూ.32.24 కోట్లతో 56 కిలోమీటర్ల మేర అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేశామన్నారు. మండలి వెంకట్రామ్, సర్పంచ్‌లు అంకం మారుతీరావు, ఆవుల రేవతి, పట్టాభి రామారావు, ఎంపీటీసీ సభ్యులు సిద్ధినేని కుమార్ రాజా, తాడికొండ వెంకటేశ్వరరావు(చిన్నా), ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, టీడీపీ మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు పాల్గొన్నారు.

రూ.27.27 లక్షలతో
గుండేరులో గుర్రపుడెక్క తూటుకాడ నిర్మూలన

చల్లపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): లక్ష్మీపురం వద్ద గుండేరు మేజర్ డ్రెయిన్‌లో గుర్రపుడెక్క, తూటుకాడ నిర్మూలనకు డ్రోన్ ద్వారా మందు పిచికారీ పనులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. గుండేరులో ఫతేలంక నుంచి మాజేరు వరకు 42.50 కిలోమీటర్ల పరిధిలో ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ నిధులు రూ.27.27 లక్షలతో పనులు చేపట్టామన్నారు. మండలి వెంకట్రామ్, అయినంపూడి భానుప్రకాష్, తుమ్మల చౌదరిబాబు, డ్రెయినేజీ డీఈ జె.బాబూనాయక్ పాల్గొన్నారు.

వాసవీమాత ఆలయ పనుల పరిశీలన

అవనిగడ్డ, జూలై 2(ఆంధ్రజ్యోతి): వాసవీ మాతకు సుందరమైన ఆలయం నిర్మించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. బుధవారం వాసవీ కన్యకా పరమేశ్వరీ నూతన ఆలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మంటసాల రాజామోహనరావు(కన్నయ్య), కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

నాగాయలంక, జూలై 2(ఆంధ్రజ్యోతి): సంగగడ్డలో టీడీపీ జెండా సమీపంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు, గ్రామ అధ్యక్షుడు తాడేపల్లి వెంకట పాపారావు తెలిపారు. బుధవారం మండలానికి వచ్చిన నేతలు కొనకళ్ల నారాయణ, కనపర్తి శ్రీనివాసరావుతో కలిసి వారు స్థల పరిశీలన చేశారు. ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

చోడవరంలో మహిళలతో మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, పార్టీ నేత బొబ్బా గోవర్ధన్

ఇంతేరులో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి

సుపరిపాలనలో తొలి అడుగులో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

కోడూరు/నాగాయలంక/మోపిదేవి/కృత్తివెన్ను, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాది నుంచి సుపరిపాలన అందిస్తోందని, దీనిపై ప్రజలు సంతృప్తి, సంతోషం వ్యక్తం చేస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. బుధవారం కోడూరు మండలం విశ్వనాథపల్లి, నాగాయలంక మండలం చోడవరం గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ కోడూరు మండల అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, తోట సాంబశివరావు, పార్టీ నాగాయలంక మండల అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు, ఏఎంసీ మాజీచైర్మన్ మండవ బాలవర్ధిరావు తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి దళితవాడలో..

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు నడకుదుటి జనార్దనరావు, ఎంపీపీ రావి దుర్గా వాణి, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు, నాయకులు రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి పాల్గొన్నారు.

ఇంతేరులో..

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఇంతేరులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఏడాదిలోనే అమరావతి, పోలవరం వంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిందని, పింఛన్లను పెంచిందని, దీపం పథకం, తల్లికి వందనం అమలు చేసిందని వివరించారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సుతో పాటు అన్ని హామీలు నెరవేరుస్తామన్నారు. సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న రోడ్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, పట్టాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆయన ఆదేశాలిచ్చారు. మార్కెట్ యార్డు చైర్మన్ ఒడుగు తులసీరావు, పార్టీ కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య పాల్గొన్నారు.

సుందర బందరుగా తీర్చిదిద్దుతాం

● మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్: నగరాన్ని సుందర బందరుగా తీర్చిదిద్దుతామని, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రణాళిక రూపొందించామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి 48వ డివిజన్‌లోని బలరామునిపేటలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. తమకు టిడ్కో ఇళ్లు ఇప్పించాలని కొందరు మంత్రిని కోరారు. మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, నగర టీడీపీ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, పార్టీ 48వ డివిజన్ ఇన్‌చార్జి విన్నకోట శ్రీను పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించే ముందు మంత్రి కొల్లు రవీంద్ర సుల్తానగరం ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభానికి ముందు సుల్తానగరం ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

సుబ్బారాయుడి సేవలో సుందర మహారాజ్ స్వామీజీ

మోపిదేవి, జూలై 2(ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి విజయనగరం జిల్లా గొర్లేపేటకు చెందిన సమర్థ గురుసాయి సుందర మహారాజ్ స్వామీజీ బుధవారం విచ్చేశారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని, పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ పర్యవేక్షకుడు మధుసూదనరావు స్వామీజీకి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.

స్వామీజీకి స్వామి చిత్రపటం, అందిస్తున్న ఆలయ పర్యవేక్షకుడు

శ్వేత వారాహిగా దుర్గమ్మ

మోపిదేవి, జూలై 2(ఆంధ్రజ్యోతి): వారాహి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కె.కొత్తపాలెంలోని దుర్గా కోటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు శ్వేత వారాహిగా విశేష పూజలందుకున్నారు. పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు.

నందమూరు, మడకలో కేంద్ర బృందం పర్యటన

పెడన, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ డైరెక్టర్ రాజ్‌ప్రియసింగ్ తన బృందంతో మండలంలోని నందమూరు, మడక, పుల్లపాడు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. మడక ఎస్సీ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును పరిశీలించారు. డ్వాక్రా గ్రూపు మహిళలతో మాట్లాడారు. రుణాలు సక్రమంగా కడుతున్నదీ లేనిదీ, ఏఏ గ్రూపులు ఎంత రుణం తీసుకున్నదీ, వాటితో జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోడానికి ఎటువంటి వ్యాపారాలు చేస్తున్నదీ డీఆర్డీయే పీడీ హరిహరనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. అటవీశాఖకు చెందిన నర్సరీని ప్రారంభించారు. నందమూరులోని హార్టికల్చర్‌ను, పుల్లపాడులో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఇంటిని రాజ్‌ప్రియసింగ్ పరిశీలించారు. డ్వామా పీడీ శివప్రసాద్, ఎండీవో అరుణకుమారి, మడక, నందమూరు సర్పంచ్‌లు జోగి వెంకటలక్ష్మి, పరసా నరసింహారావు, హౌసింగ్ డీఈ పిచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

నందమూరులో హార్టికల్చర్ యూనిట్‌ను పరిశీలిస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ డైరెక్టర్ రాజ్‌ప్రియసింగ్

11న పాత్రికేయులకు శిక్షణ

మచిలీపట్నం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఈనెల 11న మచిలీపట్నంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్‌చంద్ర తెలిపారు. బుధవారం సుల్తానగరంలో మంత్రి కొల్లు రవీంద్రను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆ కార్యక్రమాలకు హాజరు కావాలని మంత్రిని కోరారు.

కార్యక్రమానికి మంత్రి కొల్లు రవీంద్రను ఆహ్వానిస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్‌చంద్ర

ఏఎంసీ నూతన పాలకవర్గం

మచిలీపట్నం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మార్కెట్ యార్డు నూతన కార్యవర్గాన్ని బుధవారం ప్రభుత్వం ప్రకటించింది. మార్కెట్ యార్డు చైర్మన్‌గా కుంచే నానితో పాటు 15 మంది పాలకవర్గ సభ్యుల పేర్లను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గ సభ్యులుగా చలమలశెట్టి పిచ్చేశ్వరరావు(నెలకుర్రు), పినిశెట్టి కుమారి(మచిలీపట్నం), కొడాలి నాని (శారదానగర్), కొక్కు ప్రభావతి(బుద్దాలపాలెం), జొన్నల శాంతి(తాళ్లపాలెం), మద్దాల బాబూరావు(తాళ్లపాలెం), కోమటి సీతారావమ్మ(కోన), చోడవరపు నాగలక్ష్మీప్రసన్న(కరగ్రహారం), దావు శ్రీనివాసరావు(భోగిరెడ్డిపల్లి), గొరిపర్తి సుబ్రహ్మణ్యం(గుండుపాలెం), తుపాకుల రమణకుమారి(చిన్నాపురం), కంచర్లపల్లి రామారావు (యాదర), తాడేపల్లి వీర వెంకట నాగగోవిందకుమార్ (మచిలీపట్నం), వీరమాచనేని రాజేశ్వరి (గుండుపాలెం)ని ప్రకటించింది. వచ్చే వారం చైర్మన్ కుంచే నానితో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

హెడ్ కానిస్టేబుల్‌పై దాడి

మచిలీపట్నం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ట్రాఫిక్ విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బుజ్జిబాబుపై నవీన్‌కుమార్ అనే వ్యక్తి బుధవారం రాత్రి దాడికి దిగాడు. మహిళా సంరక్షణ కార్యదర్శుల బదిలీలు జరుగుతున్న సందర్భంలో ఈ దాడి జరిగింది. దీనిపై చిలకలపూడి పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

పులిగడ్డలో కార్డన్ సెర్చ్

కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న డీఎస్పీ విద్యశ్రీ, సీఐలు

అవనిగడ్డ రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పులిగడ్డలో బుధవారం తెల్లవారుజామున డీఎస్పీ టి.విద్యశ్రీ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. 197 ఇళ్లలో సోదాలు చేశారు. ధ్రువీకరణ పత్రాలు లేని 27 మోటారు సైకిళ్లు, ఒక ఆటోను సీజ్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. అవనిగడ్డ, చల్లపల్లి సీఐలు యువకుమార్, ఈశ్వరరావు, ఆరు మండలాలకు చెందిన ఎస్సైలు, 75 మంది పోలీసులు పాల్గొన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నా, నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నా, శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నా ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

సాగునీరు విడుదల

ఘంటసాల, జూలై 2(ఆంధ్రజ్యోతి): పాపవినాశనం గ్రామం వద్ద కేఈబీ కెనాల్ నుంచి 3/2 చానల్‌కు సాగునీటిని బుధవారం టీడీపీ మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్ విడుదల చేశారు. చివరి భూములకూ సాగునీటిని పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు. డీసీ వైస్ చైర్మన్ సుగ్గన రాంబాబు, పాపవినాశనం నీటి సంఘం అధ్యక్షుడు బోయిన మణి, కృష్ణా మిల్క్ యూనియన్ కార్యవర్గ సభ్యుడు వేమూరి సాయి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు(చిన్నా), ఇరిగేషన్ ఏఈ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు దోనేపూడి నాగేశ్వరరావు

● నిమ్రా మెడికల్ కళాశాలకు శరీరం, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి నేత్రాలు దానం

చల్లపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నేత్ర, శరీరదానం చేసి వక్కలగడ్డ గ్రామానికి చెందిన రైతు ప్రముఖుడు దోనేపూడి నాగేశ్వరరావు (79) ఆదర్శప్రాయుడిగా నిలిచారు. వృద్ధాప్యం కారణంగా అనారోగ్యంతో మంగళవారం రాత్రి ఆయన మృతి చెందగా, భౌతికకాయాన్ని ఇబ్రహీంపట్నంలోని నిమ్రా మెడికల్ కళాశాలకు, నేత్రాలను విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి కుటుంబసభ్యులు దానం చేశారు. నేత్రాలు, మృతశరీరం మరొకరికి ఉపయోగపడాలనే కోరికను జీవించి ఉన్నప్పుడే తమకు తెలిపారని భార్య నిర్మలాదేవి, కుమారుడు మహేశ్వరరావు, కుమార్తె రాధిక తెలిపారు. నాగాయలంకకు చెందిన సుదర్శి మానవతా సేవాసంస్థ ద్వారా నేత్రదానం, శరీరదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

నిమ్మగడ్డ, మోపిదేవిలో పొలం పిలుస్తోంది

చల్లపల్లి/మోపిదేవి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మోపిదేవి, చల్లపల్లి మండల పరిధిలోని నిమ్మగడ్డ, ఆముదార్లంక, గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. రైతులతో క్షేత్ర సందర్శన చేపట్టి, సమావేశాలు నిర్వహించారు. వరి నారుమడులకు ఎలుకల కారణంగా నష్టం చేకూరే అవకాశం ఉందని, విషపు ఎరలు ద్వారా సామూహికంగా ఎలుకలను నివారించాలని రైతులకు ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్ర ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధారాణి సూచించారు. చల్లపల్లి మండలంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వ్యవసాయశాఖ అధికారి కె.మురళీకృష్ణ, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రేవతి పాల్గొన్నారు.

గాంధీబొమ్మ శివాలయానికి సారె తీసుకొస్తున్న మహిళలు

అమ్మవార్లకు ఆషాఢ సారె

మచిలీపట్నం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు దేవాలయాల్లో అమ్మవార్లకు బుధవారం మహిళలు ఆషాఢ సారె సమర్పించారు. చీరలు, పండ్లు, పూలు, పిండివంటలతో సారె సమర్పించారు. గాంధీబొమ్మ సెంటర్‌లోని శివాలయంలో 300 మంది సువాసినులు మహిషాసుర మర్దిని అమ్మవారికి సారె సమర్పించారు. ప్రధాన అర్చకుడు చేబ్రోలు సాయిచరణ్ శర్మ, అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. ఆలయ చైర్మన్ తమ్మన రాధాకృష్ణమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీఎంకు సమ్మె నోటీసు అందజేత

చల్లపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఈనెల 9వ తేదీన నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెలో తాము పాల్గొంటున్నామని డీఆర్డీయేలో పనిచేస్తున్న వీవోఏలు బుధవారం వెలుగు కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాసరావుకు సమ్మె నోటీసు అందించారు. మహిళలతో వచ్చిన సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా మాట్లాడారు. రాష్ట్రంలో 28వేల పొదుపు సంఘాల మహిళలకు దీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న వీవోఏల ఉపాధిని దెబ్బతీసే మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని, పదోన్నతులు, హెచ్ఆర్ పాలసీ, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. వీవోఏల సంఘ నేతలు ఎండీ షమ్మ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా ఆర్పీలకు ట్యాబ్‌ల పంపిణీ

మచిలీపట్నం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): డ్వాక్రా మహిళలకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగా రిసోర్సు పర్సన్లకు(ఆర్పీలు) ట్యాబ్‌లు పంపిణీ చేస్తోందని టీడీపీ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. 45వ డివిజన్‌లో బుధవారం రాత్రి డ్వాక్రా ఆర్పీ ప్రభావతికి ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. టీడీపీ 45వ డివిజన్ ఇన్‌చార్జి పి.వి.ఫణికుమార్, వంకా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్పీకి ట్యాబ్ పంపిణీ చేస్తున్న టీడీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపీచంద్

పట్టాభి స్మారక భవనంపై
హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి

మచిలీపట్నం టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణంపై నగర పాలక సంస్థకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను మేయర్, కమిషనర్ అమలు చేయాలని టీడీపీ లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పుప్పాల ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో మేయర్‌ను 5వ రెస్పాండ్‌గా పేర్కొన్నారన్నారు. కౌన్సిల్‌లో భవన నిర్మాణానికి ఎన్వోసీ ఇచ్చేందుకు కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలు

పెడన, జూలై 2(ఆంధ్రజ్యోతి): వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు వాసవీ క్లబ్ పెడన శాఖ అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో డాన్ టూ డస్క్ పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొంకేపూడికి చెందిన ఆదర్శరైతు కాగిత వీరయ్యను సన్మానించి అతనికి పార, కొడవలి, నూతన వస్త్రాలు అందజేశారు. చెప్పులు కుట్టే వారికి నీడ కోసం గొడుగులు అందించారు. బంగ్లా స్కూల్‌లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. గుడివాడ రోడ్డులోని పీహెచ్‌సీ వద్ద నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు వాటర్ ట్యాంకు అందజేశారు. గోశాలకు గోవులకు ఉపయోగపడే గరిక స్తంభాన్ని బహూకరించారు. కార్యక్రమాలను ఆప్స్ వ్యవస్థాపకుడు కొల్లూరి చిన్నా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విజయదుర్గను అభినందించి, సత్కరించారు. కజ్జాయం విజయలక్ష్మి, శ్రీకాకుళపు రేణుకారాణి, వేములు శిరీష, అన్నం అశోక్, మాధవి పాల్గొన్నారు.

ఆదర్శరైతు వీరయ్యను సన్మానిస్తున్న క్లబ్ ప్రతినిధులు

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

▸ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235544

వధువు కావలెను

▸ పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517
AJB- 235601

PLOT FOR SALE

▸ ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689
AJB - 142

▸ కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349
AJB - 143

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ.220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం: 99854 11610, గుడివాడ: 99854 09737, చల్లపల్లి: 99854 11331, మైలవరం: 99854 00421, నందిగామ: 99854 11620, నూజివీడు: 99854 02464, తిరువూరు: 99854 09207, ఉయ్యూరు, పామర్రు: 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతి ని సంప్రదించండి.
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
AJ క్లాసిఫైడ్స్
పూర్తి వివరాలకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
మచిలీపట్నం, పెడన: 99854 11610,
చల్లపల్లి: 99854 11331, గుడివాడ: 99854 09737,
ఉయ్యూరు, పామర్రు: 99854 09737

అమృతమూర్తికి అశ్రునివాళి
మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి మీరు.. ఎంతో మంది భవిష్యత్తు కోసం ఉదారంగా సహాయ సహకారం అందించిన నిష్కళంక సేవామూర్తి మీరు.. మీ హఠాత్ మరణం మాకు పెనుశాపం.. భువి నుండి దివి కేగిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... కన్నీటితో...
జననం: 16-12-1977
మరణం: 21-06-2025
కీ.శే. వేములపల్లి రంగనాథ్ గారు
S/O వేములపల్లి (లేటు) రామమోహనరావు (బుజ్జి) గారు
శివరామపురం (కొత్తూరు)
భార్య : వేములపల్లి నాగ వెంకటలక్ష్మి
అమ్మ : వేములపల్లి శ్రీలక్ష్మి
కుమారుడు : వేములపల్లి లిఖిత్ సాయి
తమ్ముడు-మరదలు : వేములపల్లి రఘునాథ్ - శ్రీదేవి
తమ్ముని కుమారుడు : వేములపల్లి సహార్స్
తమ్ముని కుమార్తె : వేములపల్లి నిధి
పెదకర్మ : ది. 03-07-2025 గురువారం చల్లపల్లి NH-216 ప్రక్కన గల "SARADA GRANDUER" లో జరుగును.



యాపర్లపాడు సర్వే నంబరు 238/ఏలో డి-పట్టా పొందిన భూముల్లో సాగు చేసిన టమోటా పంట

మైనింగ్ గద్దలు..!

- పేదల భూములపై దౌర్జన్యం

రైతులు అడ్డుకోవడంతో ఆపేసిన ఎక్స్‌కవేటర్

అప్పులు చేసి బోరుబావులు తవ్వుకున్నారు.. పాతాళ గంగమ్మ కరుణించింది.. మిరప, పత్తి, మొక్కజొన్న, టమోటా, ఉల్లి వంటి పంటలు సాగుచేస్తున్నారు. పచ్చని పైర్లతో కళకళలాడుతున్న పంట చేలల్లో మైనింగ్ పెద్దలు వాలిపోయారు. తాతల కాలం నుంచి ఈ భూము ల్నే నమ్ముకొని జీవనం సాగిస్తున్నాం.. ఇప్పుడు మైనింగ్ లీజులు అంటూ ఎవరో వచ్చి పంట పొలాల నుంచి వెళ్లిపొమ్మంటే ఎక్కడి పోతాం..? సాగులో ఉన్న భూములను వదులుకునే ప్రసక్తే లేదని అంటున్నారు. 2009లో కర్నూలుకి చెందిన 'కిరణ్ ఇండస్ట్రిస్'కు యాపర్లపాడు రెవెన్యూ గ్రామం పరిధిలో సర్వే నంబరు 238/ఏలో ఐరన్ ఓర్ తవ్వకాల కోసం 180 ఎకరాలు (72 హెక్టార్లు) ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. 16 ఏళ్ల తరువాత ఆ సంస్థ యజమాని వీవీ సీతారామయ్య వచ్చి ఈ భూములు మైనింగ్ లీజు ఉందని.. ఖాళీ చేసి వెళ్లిపోవాలనడంతో పుల్లగుమ్మి గ్రామ పేద రైతులు కన్నీరు పెడుతున్నారు. మైనింగ్ లీజుకు ఇచ్చిన భూమెంత..? అసైన్‌మెంట్ చేసిన భూమి ఎంత..? రెవెన్యూ అధికారులు అక్రమంగా పట్టాలు జారీ చేసిందెంత..? వంటి వివరాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

- యాపర్లపాడులో 131 ఎకరాలు పేదలకు పంపిణీ
- బోరుబావులు తవ్వి పంటలు సాగు
- ఆ భూములే జీవనాధారం అంటున్న పేదలు
- అక్కడే కిరణ్ ఇండస్ట్రీస్‌కు 180 ఎకరాలు మైనింగ్ లీజ్
- 16 ఏళ్ల తరువాత వచ్చిన లీజుదారుడు
- అన్యాయమైపోతాం అంటున్న సామాన్య రైతులు

కర్నూలు/వెల్దురి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండలం యాపర్లపాడు గ్రామంలో ఆర్ఎస్ఆర్ రెవెన్యూ రికార్డులు ప్రకారం సర్వే నంబరు 238/ఏలో 724.84 ఎకరాలు ప్రభుత్వం భూమి ఉంది. కొంత భాగంగా సాగుకు అనుకూలమైతే మరికొంత భూభాగం ఐరన్‌ఓర్ మైనింగ్‌కు అనుకూలంగా ఉందని అధికారులు పేర్కొంటు న్నారు. 1971లో ప్రభుత్వం రైట్ ఆఫ్ రికార్డ్స్ (ఆర్ఓఆర్) తీసుకొచ్చింది. సాగు భూములను రైతుల పేరిట రెవెన్యూ రికార్డులో నమోదు చేశారు. అంతకు పూర్వం నుంచే సమీపంలోని వెల్దుర్తి మం డలం పుల్లగుమ్మికి చెందిన పేదలు ప్రభుత్వం భూములను సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న 41 మంది రైతులను గుర్తించి ఆర్ఓఆర్ రికార్డుల్లో నమోదుచేశారు. మరో 83మంది పేదలు అర్థ ఎకర, ఎకరం, రెండెకరాలు చొప్పున 131.25 ఎకరాలు సాగు చేసుకుంటున్నా రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాలేదు. 2005లో ఆనాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వంలో 131 ఎకరాల ప్రభుత్వ భూమిని అసైన్‌మెంట్ చేసి 2005 జనవరి 19న పేజ్-1 కింద 49 మంది పేదలకు 74.80 ఎకరాలు, అదే ఏడాది పేజ్-2 కింద 22 మందికి 39.35 ఎకరాలు, 2006 అక్టోబరు 24న నాలుగో విడత భూ పంపిణీలో 12 మంది కూలీలకు 17.10 ఎకరాలు డి-పట్టా ఇచ్చారు. అంటే.. ప్రభుత్వం అసైన్మెంట్ చేసి 131.25 ఎకరాలు పేదలకు భూయాజమాన్యం హక్కు కల్పించింది. ఆ భూముల్లో బోరుబావులు తవ్వుకొని, మిరప, పత్తి, ఉల్లి, మొక్కజొన్న, టమోటా.. వంటి పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం ఆ భూములు పచ్చని పైర్లతో కళకళలాడు తున్నాయి.

వాలిపోయిన మైనింగ్ పెద్దలు

యాపర్లపాడు రెవెన్యూ గ్రామం సర్వే నంబరు 238/ఏలో ఐరన్‌ఓర్ మైనింగ్ లీజు కోసం కర్నూలు నగరం విఠల్‌నగర్‌కు చెందిన కిరణ్ ఇండస్ట్రిస్ యజమాని వీవీ సీతారామయ్య 2004లో గనులు భూగర్భ వనరుల శాఖకు దరఖాస్తు చేశారు. అదే ఏడాది రెవెన్యూ అధికారులు, 2005లో అటవీ శాఖ అధికారులు ఎన్ఓసీ ఇచ్చారు. ఆ తరువాత పర్యావరణం(ఈసీ), ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ విభాగం అనుమతులు వచ్చాక 2009 లో మైనింగ్ శాఖ అధికారులు ఐరన్ ఓర్ తవ్వకాల కోసం 180ఎకరాలు (72 హెక్టార్లు) లీజు ఇచ్చారు. హెక్టారుకు రూ.6వేలు చొప్పున ఏటా దాదాపు రూ.5లక్షలు లీజు అమౌంట్ చెల్లిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. 2009 నుంచి 2025-26 వరకు 9,200 మెట్రిక్ టన్నులు ఐరన్‌ఓర్ తవ్వకాలకు పర్మిషన్ తీసుకున్నారు. మొదట్లో ఐరన్‌ఓర్ తవ్వకాలు చేపట్టిన కంపెనీ తరువాత ఆపేసింది. దాదాపు 15ఏళ్ల తరువాత ఇప్పుడొచ్చి ఈభూముల్లో మైనింగ్ లీజు ఉంది.. వెళ్లిపొమ్మని కిరణ్ ఇండస్ట్రిస్ యజమాని వీవీ సీతారామయ్య అంటున్నారు. సాగులో ఉన్న పేద రైతులకు ఏ మాత్రం చెప్పకుండా ఏకంగా ఎక్స్‌క వేటర్‌తో రహదారి పనులు చేపట్టడంతో రైతులు ఆందోళనకు దిగారు. ఎక్కడి పనులు అక్కడే ఆపేశారు. మా భూములను మైనింగ్ పెద్దల నుంచి కాపాడండి అంటూ ఏకరువు పెడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో

మిగతా 6లో..

'ఇన్‌స్పైర్'కు దరఖాస్తుల స్వీకరణ

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యాసంవత్సరానికి గానూ కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇన్‌స్పైర్ మనక్ అవార్డులకు విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు డీఈవో శామ్యూల్ పాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని యాజ మాన్య పాఠశాలలో 6నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులు ప్రతి పాఠ శాల నుంచి కనీసం ఐదు ప్రాజెక్టులను సంబంధిత వెబ్‌సైట్‌కు పంపాలని పేర్కొన్నారు. ఎంపికైన ప్రతి ప్రాజెక్టుకు రూ.10వేల నగదు, విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని సూచించారు. రాష్ట్రస్థాయికి రూ.25వేలు, జాతీయ స్థాయికి ఎంపికైతే రూ.50వేలు అందజేస్తారని, ప్రతిఒక్కరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారిణి రంగమ్మ సెల్ నెంబర్‌కు 8790111337ను సంప్రదించాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుల కోసం దరఖాస్తులు

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కోసం ఈనెల 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో శామ్యూల్‌పాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపిక కమిటీని కేంద్ర ప్రభుత్వం ఈనెలలో ఏర్పాటు చేస్తుందని, రాష్ట్ర కమిటి ఎంపిక చేసిన జాబితాను జాతీయస్థాయిలోని జ్యూరీకి ఆగస్టు 4వ తేదీలోపు పంపుతారని పేర్కొన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థులతో జ్యూరీ ఆగస్టు 5నుంచి 12వ తేదీ వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తుందని సూచించారు. అదే నెల 13వ తేదీన తుది జాబితా ఎంపిక చేస్తారని వివరించారు.

ఎన్నికల శిక్షణ కార్యక్రమం

కర్నూలు కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఢిల్లీలో గురు, శుక్రవారాల్లో ఎన్నికల శిక్షణ కార్యక్రమం జరగనున్నది. ఈకార్యక్రమానికి కలెక్టర్ రంజిత్‌బాషా హాజరు కానున్నారు. జిల్లాలో ఆలూరు చెందిన ఈఆర్వో అజయ్‌తో పాటు నియోజకవర్గానికి ఒకరు చొప్పున 8 మంది బీఎల్‌వోలు ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

ముగిసిన డీఎస్సీ పరీక్ష

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ పరీక్ష బుధవారం ముగిసింది. గత నెల 6వ తేదీ నుంచి జూలై 2వ తేదీ వరకు మెగా డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. కర్నూలు జిల్లాలో ఎనిమిది, హైదరాబాద్‌లో పది పరీక్షా కేంద్రాలు మొత్తం కలిపి 18 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు 56115 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 51,510 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా 4,605మంది అభ్యర్థులు గైర్హాజర య్యారు. జిల్లాలో ప్రశాంతంగా డీఎస్సీ పరీక్ష జరగడంపై డీఈవో శామ్యూల్ పాల్ పరీక్ష నిర్వాహకులను, విద్యాశాఖ అధికారులను అభినందించారు.

ప్రజాపాలనపై తొలిఅడుగు

- ఇంటింటికి వెళ్లిన ప్రజాప్రతినిధులు
- ప్రభుత్వ విజయాలను వివరించిన నేతలు

నందవరం మండలంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి

కర్నూలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఏడాది పాలనలో సాధించిన విజయాలపై చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బుధవారం నుంచి శ్రీకారం చుట్టింది. నెలరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఇంటింటికీ వెళ్లారు. వైసీపీకి 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పినా ఏడాది తిరగకముందే కూటమి ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని నేతలు ఎండగట్టారు. పింఛన్ల పెంపు, తల్లికి వందనం, దీపం-2 కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు... ఇలా ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటినీ అమలు చేస్తున్నామని ప్రజలకు వివరించారు. కోడుమూరు నియోజకవర్గానికి సంబంధించి గూడూరు మండలంలోని కే. నాగులాపురంలో 'సుపరిపాలన తొలి అడుగు' నిర్వహించారు. పత్తికొండలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పాల్గొన్నారు. ఆదోని నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి నందవరం, కౌతాళం మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. మంత్రాలయం మండలంలోని చెట్నిహళ్లి గ్రామంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఆలూరు నియోజకవర్గంలో టీడీపీలో వర్గ విభేదాల నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించలేదు. కర్నూలు నియోజకవర్గంలో కూడా ఈ కార్యక్రమం చేపట్టలేదు. మొత్తంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం కర్నూలు జిల్లా వ్యాప్తంగా కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని ఇచ్చింది.

సుపరిపాలనలో తొలి అడుగు పోస్టర్లను విడుదల చేస్తున్న తిక్కారెడ్డి, కేఈ శ్యాంబాబు

గూడూరు మండలంలో కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి

సమ్మె విరమించమంటే ఆత్మాహుతికి పాల్పడతాం

- ఇంజనీరింగ్ కార్మికుల ఆగ్రహం

సమ్మెలో కూర్చుని పెట్రోలు బాటిళ్లను చూపిస్తున్న కార్మికులు

కర్నూలు న్యూసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): వేతనాలు పెంచాలని కోరుతూ గత 50 రోజులుగా కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నగర పాలక పరిధిలోని ఇంజనీరింగ్ కార్మికులు.. సమ్మె విరమించి టెంట్ ఎత్తేయాలని ఒత్తిడి తెస్తే పెట్రోలు పోసుకొని ఆత్మాహుతికి పా ల్పడతామని హెచ్చరించారు. బుధవారం ఎంఈ లీలావెంకటప్రసాద్, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్ కార్మికుల వద్దకు వెళ్లి సీడీఎంఏ వేతనాలు పెంచేందుకు ఒప్పుకున్నారని, తక్షణమే టెంటును తొలగించాలని ఆదేశిం చారు. అయితే తమకు సీడీఎంఏ నుంచి వచ్చిన అంగీకారపత్రాలు చూ పించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎలాగైనా టెంటు తొలగించకపోతే బలవంతంగా తొలగిస్తామని అధికారులు హెచ్చరించారు. దీంతో కార్మికులు తమ వెంట తెచ్చుకున్న పెట్రోలు బాటిళ్లను అధికారులకు చూపిస్తూ టెంట్ ఎత్తేయాలని బలవంతం చేస్తే పెట్రోలు మీద వేసుకుని ఆత్మహత్య చేసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మనోహర్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె విరమించేది లేదన్నారు.

నెరవేరిన కర్నూలు జిల్లా వాసుల కల

7

విజయవాడ- కర్నూలు విమాన సర్వీసు ప్రారంభం

పులకించిన నేల తల్లి

- చురుగ్గా నైరుతి రుతు పవనాలు
- ఊపందుకున్న వానలు
- రైతన్నలు బిజీ బిజీ
- వాడిన పైర్లు పచ్చగా

కర్నూలు అగ్రికల్చర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వానలు ఊపందుకున్నాయి. మే నెలలో కురిసిన ముందస్తు వర్షాలకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు లక్ష హెక్టార్లలో వేరుశనగ, మొక్కజొన్న, కంది, ఉల్లి, మిరప, పత్తి తదితర పంటలను రైతులు సాగు చేశారు. ఆ తర్వాత జూన్ నెలలో వర్షాలు మొండికేశాయి. దీంతో పొలంలో వేసిన విత్తనాలు మొలకెత్తకపోడంతో రైతలు నష్టపోయారు. ముందస్తు వర్షాల వల్ల పంటలు తొందరగా సాగు చేస్తే అధిక దిగుబడి చేతికి అందుతుందని తెగుళ్లు, కీటకాలు ఆశించవని, పెట్టుబడి ఖర్చులు తగ్గిపోతాయని రైతులు ఎంతో ఆనందించారు. అయితే జూన్ నెల వర్షాలు కురవలేదు. జూలై నెల ప్రారంభంలోనే నైరుతి రుతుపవనాలు చురుగ్గా పని చేయడం మొదలైంది. ఈ నెల ఉమ్మడి జిల్లాలో 99 ఎంఎం వర్షం నమోదు కావాల్సి ఉంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా సగటు 20ఎంఎం దాకా నమోదు కావడంతో రైతులు పొలం పనుల్లో బిజీ బిజీగా గడుపుతున్నారు. విత్తనాల కోసం రైతులు డీలర్ల దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల కోసం పరుగులు పెడుతున్నారు. యూరియాకు ఎక్కువ డిమాండ్ వస్తుండటంతో రైతుల విజ్ఞప్తి మేరకు సరిపడ యూరియాను అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సంవత్సరం ఉమ్మడి జిల్లాలో పత్తి 2.54లక్షల హెక్టార్లలో సాగవుతుందని అధికారుల అంచనా. వేరుశనగ ఒకటిన్నర లక్షల హెక్టార్లు, కంది లక్ష హెక్టార్లు, మొక్కజొన్న 50వేల హెక్టార్లు, కొర్ర 5వేల హెక్టార్లు, కూరగాయలు 35వేల హెక్టార్లు తదితర పంటలన్నీ కలిపి ఆరున్నర లక్షల హెక్టార్లలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు కానున్నాయి. జూలై నెలలో నైరుతి రుతుపవనాలు పూర్తి స్థాయిలో ప్రభావం చూపడం వల్ల సగటు వర్షపాతం కంటే ఎక్కువే వర్షాలు నమోదవుతాయని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు.

పచ్చగా ఉన్న మిరప పంట

సమస్యలన్నీ పరిష్కరిస్తా

- ఏబీఎన్- ఆంధ్రజ్యోతి ఎప్పటికీ ప్రజాపక్షమే
- ప్రజా సమస్యలను గుర్తించి నా దృష్టికి తెచ్చారు
- రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్
- నంద్యాలలో 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా..' సక్సెస్ మీట్

'అక్షరమే అండగా.. పరిష్కారమే అజెండాగా..' కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

నంద్యాల, జూలై 2(ఆంధ్రజ్యోతి): 'నా దృష్టికి వచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తా.. నా సొంత నియోజకవర్గంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి చక్కని వేదికను ఏర్పాటు చేసి ప్రజల పక్షాన నిలవడం ఆనందంగా ఉంది. ప్రజల కోసం ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి నంద్యాలను ప్రగతిపథంలో నిలుపుతా..' అని రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడించారు. ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఓ బృహత్తర కార్యక్రమానికి ఇటీవల శ్రీకారం చుట్టింది. 'అక్షరమే అండగా.. పరిష్కారమే అజెండాగా..' పేరుతో ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కరించే కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా జనవరి నెలలో ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నంద్యాలలోని 37,38 వార్డుల పరిధి నందమూరినగర్, వైఎస్సార్ నగర్‌లలో సమస్యలను గుర్తించి అక్కడ ప్రజలతో ప్రజా వేదికను నిర్వహించింది. ఈ సందర్భంగా అప్పట్లో ప్రజాప్రతినిధులు, అధికారులను రప్పించి ప్రజల ఎదుటే సమస్యలను పరిష్కారం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 38వ వార్డు పరిధి నందమూరి నగర్, వైఎస్సార్ నగర్‌లలో రూ.3కోట్ల వ్యయంతో సమస్యలు పరిష్కారమయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో

మిగతా 6వ పేజీలో

హెల్త్ సెంటర్‌లో సిబ్బంది కొరత

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి తలపెట్టిన అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా కార్యక్రమంలో పేద ప్రజలకు ఎంతో దోహదపడింది. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్యలు పరిష్కారమయ్యాయి. వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సిబ్బంది కొరత ఉంది.. పరిష్కరించాలి. - విజయగౌరి

● పేద విద్యార్థులకు అండగా

కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో పేద విద్యార్థులకు ఎంతో అండగా ఉంది. పేద తల్లిదండ్రులు సైతం ఎంతో సంతోషిస్తున్నారు. ఇదే తరహాలో పేద ప్రజల సమస్య పరిష్కారం కోసం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కూడా తమ వంతు సాయంగా కార్యక్రమాలు చేయడం అభినందనీయం.

- ఉషారాణి

● ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం

సీఎం చంద్రబాబు అందించిన తల్లికి వందనంతో మా ముగ్గురు పిల్లలకు రూ.39 వేలు పడింది. కూటమి ప్రభుత్వానికి ఎప్పటికి మా కుటుంబం రుణపడి ఉంటుంది. పేద పిల్లల చదువుకు ఎంతో ఉపయోగకరం. - పద్మ

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి

మంత్రితో ఆంధ్రజ్యోతి సిబ్బంది

మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్

సమస్యలన్నీ పరిష్కరిస్తా: మంత్రి

5వ పేజీ తరువాయి

విజయోత్సవ సభ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రితో పాటు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, నగర కమిషనర్ శేషన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జనవరిలో 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా..' కార్యక్రమం నిర్వహించి ఈ రెండు కాలనీల్లో పలు సమస్యలను వెలుగులోకి తెచ్చిందన్నారు. వచ్చిన సమస్యలను నగర పాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సుమారు రూ.3 కోట్లతో నందమూరినగర్, వైఎస్సార్ నగర్ పరిధిలోని రోడ్లు, 25 డ్రైనేజీలను నిర్మించామన్నారు. భవిష్యత్‌లో రూ.3 కోట్లతో కుందునది బ్రిడ్జి నిర్మాణం చేస్తామన్నారు. అదేవిధంగా నందమూరినగర్‌లో రూ.90 లక్షలతో సీసీ రోడ్డు, వైఎస్సార్‌నగర్‌లో రూ. 60 లక్షలతో సీసీ రోడ్డును కూడా వేయడం జరుగుతుందన్నారు. రూ.9 లక్షలతో శ్మశాన వాటిక పనులకు టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ పార్కు సదుపాయం కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటి పన్నులు రశీదులు ఇస్తామన్నారు. ప్రధానంగా ఈ రెండు కాలనీల్లో ప్రజలకు రక్షణగా 4వ పట్టణ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ కాలనీల్లో సమస్యలను విడతల వారిగా పరిష్కారిస్తామన్నారు. సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రతి వార్డు, గల్లీలోను రోడ్డు, డ్రైనేజీలు వేస్తామన్నారు. వచ్చే ఆరు నెలల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసి వార్డులో సమస్యలు లేకుండా చేస్తామన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించే ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ వార్తలే కాదు.. ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఇప్పటికే గుర్తించిన పలు సమస్యలను పరిష్కారించామన్నారు. అనంతరం కాలనీ ప్రజలు తెలియజేసిన ఫిర్యాదులను మంత్రి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, ఆంధ్రజ్యోతి మేనేజర్ ఆకుల లక్ష్మణ్, ఎడిషన్ ఇన్‌చార్జి చల్లా నవీన్ కుమార్ నాయుడు, డీసీఎం సోమశేఖర్ రెడ్డి, ఏడీవీటీ ఇన్‌చార్జి గోపాల్, ఏబీఎన్ సుంకన్న, నంద్యాల స్టాఫ్ రిపోర్టర్ చదువుల గోపాలకృష్ణ, వార్డు ఇన్‌చార్జిలు బుగ్గరాముడు, శివనాగిరెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు ఖలీల్, సీనియర్ న్యాయవాది బాబురావు, మహిళా అధ్యక్షురాలు విజయగౌరి, ఉషారాణి, యువనాయకుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

● కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలి

వైఎస్సార్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలి. వైఎస్సార్‌నగర్ మెయిన్‌రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. దొంగతనాలు జరగకుండా పోలీసు నిఘా పెంచాలి. వీధిలైట్లు ఏర్పాటు చేయాలి. క్రైస్తవులు కూటిమి ప్రభుత్వం కోసం ప్రార్థనలు చేశాం.

- సురేష్‌కుమార్, ఫాస్టర్

● సమస్యల పరిష్కార వేదిక : ఖలీల్

ప్రజలకు.. ప్రభుత్వానికి వారదిగా ఉండటంతో పాటు సమస్యలను గుర్తించి.. వాటి పరిష్కారం కోసం నడుంబిగించి ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు. పేదల సమస్యలను తీర్చడం కోసం ఏర్పాటు చేసిన చక్కని వేదిక ఇది. వైఎస్సార్‌నగర్, నందమూరి నగర్‌లో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలు కూడా పరిష్కారం కావడం సంతోషంగా ఉంది.

● పింఛన్ ఇప్పించండి సార్ : హుస్సేన్ బీ

నా భర్త చనిపోయి ఏడాది కావస్తోంది. ఇప్పటి వరకు పింఛన్ రాలేదు. మాపై దయవుంచి నాకు పింఛన్ వచ్చేలా చూడాలని మంత్రిని కోరారు. దీంతో మంత్రి స్పందించి సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కారించాలని ఆదేశించారు.

తల్లికి వందనం కోల్పోయాను: శివ

నా పేరు మీద నా ఇంటికి మూడు పన్నులు వేయడంతో నా పిల్లలకు తల్లికి వందనం కింద నగదు జమ కాలేదు. అధికారులు చేసిన తప్పునకు మాకు తల్లి వందనం రాకుండా పోయింది. కాబట్టి మా సమస్యను పరిష్కారించాలని మంత్రిని కోరారు.

ఇది ఏం ఫోన్.. బాగుంది..!

సెల్‌ఫోన్‌పై మంత్రి ఫరూక్ ఆసక్తి

నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్‌లో ప్రజల నుంచి రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ బుధవారం సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఓ మహిళ వినియోగిస్తున్న సెల్‌ఫోన్‌పై ఆసక్తి కనబరిచారు. పసుపు కలర్‌లో ఉన్న ఆ ఫోన్ సాధారణంగా మనం వాడే స్మార్ట్‌ఫోన్ కన్నా విభిన్నంగా ఉంది. మహిళ చేతిలోని ఫోన్‌ను మంత్రి ఫరూక్ అడిగి తీసుకుని మరీ పరిశీలించారు. 'ఏం ఫోన్ అమ్మా ఇది. చాలా బాగుందే. ఎక్కడ కొన్నావ్..' అంటూ ఆ ఫోన్‌పై ఆరా తీశారు. దీంతో ఆమె 'ఇది చైనా ఫోన్ సార్.. వెయ్యి రూపాయలు' అనగానే మంత్రి కాసేపు అవాక్కయ్యారు. 'బాగుందమ్మా.. సెల్‌ఫోన్ సూపర్' అంటూ ప్రశంసించారు.

- నంద్యాల హాస్పిటల్ (ఆంధ్రజ్యోతి)

పార్కుల అభివృద్ధికి చర్యలు

● రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం శాఖ మంత్రి టీజీ భరత్

ఉద్యానవనాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఎంపీ బి. నాగరాజు

కర్నూలు న్యూసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని పార్కుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం 16వ వార్డు బుధవారపేటలోని దామోదరం సంజీవయ్య మైదానంలో నడకబాట, ఓపెన్ జిమ్, కిడ్స్‌ప్లే, పచ్చదనం, సుందరీకరణ పనులను మంత్రి టీజీ భరత్, ఎంపీ నాగరాజు, నగరపాలక కమిషనర్ రవీంద్ర బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ బుధవారపేట ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ సేద తీరేందుకు ఒక్క ఆహ్లాదకరమైన ప్రదేశం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచు కుని చేపల గుంత మైదానంలో రూ.3.14 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నగర పరిధిలో పచ్చదనం పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, ఈవర్షా కాలంలో 4800 మొక్కలు కార్పొరేషన్ ద్వారా నాటించినట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎస్.శివమ్మ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డా.కే.విశ్వేశ్వరరెడ్డి, డీఈఈ మనోహర్‌రెడ్డి, ట్రైనీ ఏఈ రామ్మోహన్ పాల్గొన్నారు.

6న అండర్-14 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక

కర్నూలు న్యూసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరిగే సౌత్‌జోన్ అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంటులో పాల్గొనే అండర్-14 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక 6వ తేదీన నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి దేవేందర్‌గౌడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు డీఎస్ఏ స్టేడియంలోని కర్నూలు క్రికెట్ అసోసియేషన్ నెట్స్‌లో ఎంపిక నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. 1-9-2011తరువాత జన్మించిన వారు ఎంపికకు అర్హులని, ఒరిజినల్ జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డుతో రావాలని సూచించారు. ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు ప్రైవేటు పాఠశాలలు బంద్

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు గురువారం బంద్‌కు పిలుపు నిచ్చా యి. ఆర్‌టీఈ 12(1) చట్టం సీట్ల కేటాయింపులు అసంబద్ధంగా ఉన్నాయంటూ ఫెడరేషన్ ఆఫ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా ఆపుస్మా రాష్ట్ర ప్రతినిధి ఎస్. శ్రీనివాస రెడ్డి, ఆపుస్మా జిల్లా అధ్యక్షుడు బి. వాసుదేవయ్య మాట్లాడుతూ ఆర్‌టీఈ చట్టంకు ప్రైవేటు పాఠశాలలు వ్యతి రేకం కాదని, దీనిన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలలో సీట్లు పొందిన విద్యార్థులు ఫీజు బకాయిలు మూడేళ్ల నుంచి పెండింగ్ ఉన్నాయని, వాటిని ఎప్పుడు చెల్లిస్తారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. ఈచట్టం కింద సీట్లు అలాట్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులు ఫేక్ సర్టిఫికెట్లను తీసుకు వస్తున్నారని వివరించారు. ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ధర్నాలు, రాస్తారోకోలు లేకుండా శాంతియుతంగా స్కూళ్ల బంద్ చేసి విద్యాశాఖాధికారులకు, కలెక్టర్‌కు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందిస్తామని వారు వివరించారు.

మైనింగ్ గద్దలు..!

5వ పేజీ తరువాయి

జాయింట్ కలెక్టర్ బి.నవ్యకు ఫిర్యాదు చేశారు. మైనింగ్ లీజ్ యాక్ట్ ప్రకారం రైతువారి పట్టా భూములైనా, డి-పట్టా భూముల్లోనైనా మైనింగ్ లీజు తీసుకుంటే ఆ రైతులను సంప్రదించి భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించి మైనింగ్ చేసుకోవచ్చని మైనింగ్ అధికారులు అంటున్నారు. లేదంటే రెవెన్యూ అధికారుల ద్వారా భూ సేకరణ చేయించి ఆ తరువాతే మైనింగ్ కార్యకలాపాలు చేయాల్సి ఉంది. ఇందుకు విరుద్ధంగా ఎక్స్‌కవేటర్లు పొలాల్లో దింపడంతో ఎక్కడ మా భూములు పోతాయోనని ఆందోళన చెందుతున్నారు. మైనింగ్ పెద్దల నుంచి మా భూములు కాపాడాలని వేడుకుంటున్నారు.

అక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు

ఖాళీ భూమే కాదని కన్నేశారు.. రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కొందరు అక్రమంగా తమ పేరిట ఆన్‌లైన్లో నమోదు చేసుకున్నారు. 2010-13 మధ్యలో 15 మంది 40-45 ఎకరాలకు డి-నమూనా పట్టాలు తీసుకుంటే.. మరో పది మందికిపైగా ఎలాంటి పట్టాలు లేకుండా రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై సుమారుగా 35ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌లైన్‌లో తమ పేరిట నమోదు చేయించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

సాగు చేసిన ఉల్లి పంట

పొలాలు వదలం..

మాకు 2.70 ఎకరాలు ఉంది. బోరుబావి తవ్వుకొని టమోటా, మిరప పంటలు సాగు చేసి జీవిస్తున్నాం. ముత్తాతల కాలం నుంచి వచ్చిన భూమి ఇది. ఎకరం రూ.15 లక్షలు పలుకుతుంది. ఇప్పుడొచ్చి మైనింగ్ లీజు ఉందంటే ఎక్కడి పోతాం. పొలాలు వదిలివెళ్లే ప్రసక్తే లేదు.

● బి.రాముడు, పుల్లగుమ్మి గ్రామం, వెల్దుర్తి మండలం

ఆత్మహత్యలే శరణ్యం

మాకున్నది 2.11 ఎకరాల భూమే. మూడు తరాలుగా మావంశీయుల ఆధీనంలో ఉంది. బోరుబావులు తవ్వుకొని పత్తి, మిరప, కంది సాగుచేస్తున్నాం. కుటుంబం మొత్తం ఈ పొలంలో పనిచేసి జీవిస్తున్నాం. మైనింగ్ అంటూ మా పొట్టకొడితే ఆత్మహత్యలే శరణ్యం.

● తలారి నాగరాజు, పుల్లగుమ్మి

సాగు చేసిన పత్తి పంట

విచారణ చేస్తున్నాం

కల్లూరు మండలం యాపర్లపాడు రెవిన్యూ గ్రామం సర్వే నంబరు 238/ఏలో 724.84 ఎకరాలు ఉంటే.. అందులో 131.25 ఎకరాలు అసైన్మెంట్ చేసి 2005, 2006లో మూడు విడతల్లో 83 మంది పేదలకు డి-పట్టా జారీ చేశారు. 1971కి ముందే మరో 41 మంది రైతులు సాగులో ఉన్నట్లు ఆర్ఓఆర్‌లో నమోదు చేశారు. అదే సర్వే నంబరులో 72 హెక్టార్లు కిరణ్ ఇండస్ట్రీస్‌కు లీజుకు ఇచ్చారు. అసైన్‌మెంట్ చేసిన భూములు, మైనింగ్ లీజుకు ఇచ్చిన భూములు ఒకటేనా? వేరు వేరు ప్రాంతాల్లో ఉన్నాయా? క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా అధికారులకు నివేదిక ఇస్తాం. డి-పట్టా పొందిన రైతులకు న్యాయం చేస్తాం.

● నాగరాజు, తహసీల్దారు, కల్లూరు

72 హెక్టార్లకు మైనింగ్ లీజ్ ఉంది

యాపర్లపాడు రెవెన్యూ గ్రామం పరిధిలో సర్వే నంబరు 238/ఏలో 72 హెక్టార్లు కిరణ్ ఇండస్ట్రీస్ సంస్థకు ఐరన్ ఓర్ మైనింగ్ లీజుకు తీసుకున్నారు. 2004లో దరఖాస్తు చేస్తే. 2009లో లీజు అనుమతులొచ్చాయి. ఆ రోజు నుంచి క్రమం తప్పక లీజు అమౌంట్ చెల్లిస్తున్నారు. 2015లో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు 2059 వరకు లీజు ఉంది. ప్రైవేటు, ప్రభుత్వ డి-పట్టా భూముల్లో మైనింగ్ లీజు ఇవ్వవచ్చు. లీజు సంస్థ సంబంధిత భూ యజమానితో చర్చించి ప్రభుత్వ నిబంధనలు మేరకు భూ నష్టపరిహారం చెల్లించి మైనింగ్ చేసుకోవచ్చు.

● రవిచంద్ర, డీడీ, గనులు భూగర్భ వనరుల శాఖ, కర్నూలు

లా సెమిస్టర్ ఫలితాలు విడుదల

కర్నూలు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాయలసీమ యూనివ ర్సిటీ పరిధిలో జూన్‌లో నిర్వహించిన లా 3, 5వ సంవత్సరం 6, 5, 10 రెగ్యులర్, సప్లమెంటరీ సెమిస్టర్ల ఫలితాలను ఉపకులపతి వి. వెంకట బసవరావు విడుదల చేశారు. రెగ్యులర్ 6వ సెమిస్టర్లో 204కు 193, 10వ సెమిస్టర్లో 29కి 26 మంది, సప్లిమెంటరీ విభాగంలో 6వ సెమిస్టర్లో 30 మంది పరీక్షలు రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించారు. 10వ సెమిస్టర్లో ఇద్దరు హాజరు కాగా ఉత్తీర్ణత సాధించలేకపోయారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 9, బైపీసీలో 10, సీఈసీ విభాగంలో 20 సీట్లు ఖాళీలున్నాయని, మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి గల మైనార్టీ విద్యార్థులు నేరుగా కళాశాలకు వచ్చి సంప్రదించాలన్నారు.

మద్యం అమ్మకాల్లో టాప్

● నవోదయంతో సారా అంతం చేస్తాం
● పక్క రాష్ట్రాల మద్యంతో ఇబ్బందేమీ లేదు
● ఎక్సైజ్ సూపరింటెండెంట్ మచ్చా సుధీర్‌బాబు

కర్నూలు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 26జిల్లాలో మద్యం అమ్మకాల్లో కర్నూలు మొదటి స్థానంలో ఉందని ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మచ్చా సుధీర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 18 శాతం అమ్మకాలు పెరగ్గా ఒక్క కర్నూలు జిల్లాలోనే అమ్మకాలు పెరుగుదలపై తీసుకుంటున్న చర్యలతో పాటు జిల్లాలో ఎక్సైజ్ శాఖ చేపడుతున్న పలు అంశాలను 'ఆంధ్రజ్యోతి'తో వెల్లడించారు.

ప్రశ్న: మద్యం అమ్మకాలపై ఏమైనా టార్గెట్ పెట్టారా?

జవాబు: నాణ్యమైన మద్యం, రెండు రాష్ట్రాలకు సరిహద్దు జిల్లా కావడంతో వ్యాపా రం బాగానే ఉంది. గత ఏడాది జూన్‌లో రూ.56.76 కోట్లు జరగ్గా, ఈ ఏడాది అదే నెలలో రూ.97.78కోట్ల అమ్మకాలతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచాం.

ప్రశ్న: 'నవోదయం' అమలు ఎలా ఉంది?

జవాబు : సారా తయారీ, అమ్మకాలకు దూరంగా ఉంటున్న 246 మందిని గుర్తిం చగా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ డీఆర్‌డీఏ, డ్వామా అధికా రులను ఆదేశించారు. జిల్లాలో 110 సారా ప్రభావిత గ్రామాలుండగా 72 నాటు సారా రహిత గ్రామాలుగా కలెక్టర్ ప్రకటించారు. సారా తయారీచేసే తండాలు, ప్రభావిత ప్రాంతాలపై నిరంతరం పర్యవేక్షణ, దాడులతో పాటు పీడీ యాక్టులు నమోదు చేసి సారాపై ఉక్కుపాదం మోపుతున్నాం.

ప్రశ్న: ఎక్సైజ్ ఐ యాప్ ఎలా పనిచేస్తుంది?

జవాబు : ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా మద్యం దుకాణాలపై నియంత్రణ, నిత్యం పర్యవేక్షణ ఉంటుంది. సిబ్బంది నిత్యం వాటిపై నిఘా ఉంచుతారు. సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి రాష్ట్రస్థాయి కమిషనర్ కార్యాలయంతో అనుసంధానం ఉంటుంది. అక్కడి నుంచి పర్యవేక్షిస్తూ పారదర్శకంగా ముందుకు వెళ్తారు.

ప్రశ్న: పక్క రాష్ట్రాల మద్యం జిల్లాపై ప్రభావం ఉందా?

జవాబు: సరిహద్దు నియోజకవర్గాల్లో అక్రమ మద్యం ప్రభావం కాస్త ఉన్నప్పటికి.. పక్కరాష్ట్రాల్లో మద్యం అమ్మకాల ధరలు ఎక్కువగా ఉండటం.. పైగా రాష్ట్రంలో నాణ్యమైన మద్యం అందుబాటులోకి ప్రభుత్వం తీసుకురావడంతో అక్రమ రవాణా దాదాపుగా తగ్గిందనే చెప్పాలి.

సీమ ప్రాజెక్టుపై వివక్ష తగదు!

● కాలువలకు తక్షణమే సాగునీరు ఇవ్వాలి
● కర్నూలు సీఈ కార్యాలయం ముట్టడిలో బొజ్జా దశరథరామిరెడ్డి

ఎస్ఈ బాలచంద్రరెడ్డికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

కర్నూలు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వానికి రాయలసీమ ప్రాజెక్టులపై వివక్ష తగదని, తక్షణమే కాలువలకు సాగునీరు విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలులోని జలవనరుల శాఖ సీఈ కార్యాలయాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రైతులు ముట్టడించారు. సాగునీటి కోసం గళమెత్తారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ కరువు సీమ మెట్ట పొలాలను ఎండబెట్టి విద్యుత్ ఉత్పత్తి పేరిట దిగువకు నీరు తరలిస్తున్నారని విమర్శించారు. శ్రీశైలం జలాశయానికి వరద భారీగా ఉందని, 875.60 అడుగుల్లో 166.31 టీఎంసీలు వరద చేరడమే కాకుండా 64 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంటే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా తెలుగుగంగ, గాలేరు-నగరి, ఎస్సార్బీసీ కాలువలకు, మాల్యాల లిఫ్ట్ ద్వారా హంద్రీనీవా కాలువకు సాగునీరు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం 854 అడుగుల లెవల్ దాటిన తర్వాత వరద జలాలను పోతిరెడ్డిపాడు నుంచి తీసుకునే అకాశం ఉన్నా ఎందుకు సీమ ప్రాజెక్టులకు ఇవ్వడం లేదని అడిగారు. తుంగభద్ర డ్యాం గేట్లు ఎత్తి నదికి నీరు వదిలేస్తున్నా కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎల్లెల్సీ, హెచ్చెల్సీ ద్వారా ఇవ్వకపోవడం కంటే అన్యాయం ఏముంటుందని అన్నారు. వర్షాభావం దృష్ట్యా ముందుగానే తుంగభద్ర డ్యాం నుంచి ఎల్లెల్సీ, హెచ్చెల్సీ కాలువలకు, శ్రీశైలం ఎగువన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సీమ కాలువలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాస్తే ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా, తుంగభద్ర జలాలు సముద్రం పాలు చేస్తూ కరువుసీమకు ఇవ్వాల్సిన నీరు ఇవ్వడం లేదని అన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మతులు చేసి కాపాడాలని డిమాండ్ చేశారు. సీపీఐ చేతివృత్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. రామాంజనేయులు ప్రభుత్వం కాలువకు సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకుడు మహ్మద్ మియా, రామ్మోహన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వైఎన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎస్ఈ బాలచంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ఫ్యాకల్టీ నియామకాలు లేని కళాశాలలు

కాంట్రాక్ట్, గెస్ట్ లెక్చరర్లతోనే బోధన

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేసిందేగాని, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించలేదు. గత 16 సంవత్సరాల నుంచి అధ్యాపకులను నియమించడంలో ప్రభుత్వం విస్మరించిందనే విమర్శలు ఉన్నాయి. సంయుక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్న సమయంలో 2009- 2010 సంవత్సరంలో అస్పరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైంది. ఈ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యార్థులు 148 మంది చదువుకుంటున్నారు. అలాగే, 2014-2015 సంవత్సరంలో కర్నూలు నగరంలో ప్రభుత్వ మైనార్టీ(ఉర్దూ) జూనియర్ కళాశాల మంజూరైంది. ఈ కళాశాలలో 171 మంది విద్యార్థులు ఉన్నారు. 2019-2020 సంవత్సరంలో నందవరం మండలం నాగలదిన్నెలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేశారు. ఈ కళాశాలలో 120 విద్యార్థులు ఉన్నారు. ఈ ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులంతా పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే. ప్రభుత్వాలు మారుతున్నా ఈ కళాశాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. అస్పరి, నందవరం మండలాల్లో చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లతుంటారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కూడ వలసలకు తీసుకెళ్తుంటారు. దీంతో డ్రాపౌట్స్ అధికంగా ఉంటుంది. ఈ కళాశాలల్లో రెగ్యులర్ స్టాఫ్ ఉన్నట్లయితే, అడ్మిషన్ల సంఖ్య పెరుగుతుంది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఒక్కొక్క కళాశాలలో 12 మంది అధ్యాపకులు, నలుగురు నాన్ టీచింగ్ సిబ్బంది ఉండాలి. ఒక్క రెగ్యులర్ పోస్టును కూడ నియమించలేదు. అయితే, కాంట్రాక్ట్, గెస్టు ఫ్యాకల్టీ చేత విద్యార్థులకు క్లాసులను బోధిస్తున్నారు.

త్వరలో ఫ్యాకల్టీని నియమిస్తారు

రాష్ట్రప్రభుత్వం త్వరలో ఈ కళాశాలలకు ఫ్యాకల్టీని నియమించేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇటీవల పదోన్నతులు, అధ్యాపకుల బదిలీలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లోని అదనపు స్టాఫ్‌ను అవసరం ఉన్నచోటుకు సర్దుబాటు చేసేందుకు ఇంటర్మీడియట్ బోర్డు రాష్ట్రస్థాయి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఒక్కొక్క కళాశాలకు 12 మంది అధ్యాపకులు అవసరం ఉంది.

- కర్నూలు డీఐఈఓ సురేష్ బాబు

నెరవేరిన కర్నూలు జిల్లా వాసుల కల

విజయవాడ- కర్నూలు విమాన సర్వీసు ప్రారంభం

ఓర్వకల్లు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్ల నుంచి జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్న విజయవాడకు విమాన సర్వీసు కల ఎట్టకేలకు నెరవేరింది. బుధవారం విజయవాడ-కర్నూలు -విజయవాడ విమాన సర్వీసును ప్రజాప్రతినిధులు లాంచనంగా ప్రారంభించారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో కర్నూలు నుంచి విజయవాడకు విమాన సర్వీసులను పౌరవిమా నయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కర్నూలు ఎయిర్‌పోర్టు నుంచి పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీలు బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగ రాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్ బి.నవ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వర్చువల్ విధానంలో మాట్లాడుతూ కర్నూలు, విజయవాడకు కనెక్టివిటీ అవడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఇప్పుడు ఈ విమాన సౌకర్యం అనంతపురం జిల్లా ప్రజలకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం కర్నూలు నుంచి మూడు రోజులు విమానం నడిచేలా ప్రారంభించామని, త్వరలో ఏడు రోజులకు పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు- విజయవాడ ఫ్లైట్‌ను ప్రారంభించిన ఇండిగో సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. తాను నిర్మించిన ఎయిర్ పోర్టులో పాలుపంచు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు టూ విజయవాడ విమాన సర్వీసులు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కృషి వల్ల ఇది సాధ్యమైందన్నారు. ఈ సర్వీసులు ప్రారంభించడంపై అనంతపురం, కర్నూలు జిల్లాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చాలా మంది పారిశ్రామికవేత్తలు తరచుగా ప్రయాణించాల్సిన అవసరం ఉంటుందని, అందువల్ల ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో నైట్ ల్యాండింగ్ ఏర్పాటుకు కూడా కృషి చేయాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ కర్నూలు, విజయవాడ విమానసర్వీసులు ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఇదంతా సీఎం చంద్రబాబు కృషి అన్నారు. అనంతరం భీమప్ప పూజారి అనే ప్యాసింజర్‌కు మొదటి టికెట్‌ను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఇన్‌చార్జి కలెక్టర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, ఇండిగో కంపెనీ రీజనల్ హెడ్ ఆఫ్ సెక్యూరిటీ జిబ్జూన్, అసిస్టెంట్ మేనేజర్ కౌశల్, డివిజనల్ మేనేజర్ ప్రశాంత్, రీజనల్ మేనేజర్ శెట్టి, జాన్సన్ జార్జ్, తహసీల్దార్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ నుంచి కర్నూలు ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయిన విమానం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు బీసీ, భరత్, ఎంపీలు, ఎమ్మెల్యే, జేసీ

తొలిరోజు 40 మందితో..

విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి తొలి ఇండిగో విమాన సర్వీసు 40మంది ప్రయాణీకులతో సాయంత్రం 4:50 గంటలకు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు రన్‌వేపై విజయవంతంగా ల్యాండ్ అయింది. తొలి సర్వీసు విమానానికి ఎయిర్‌పోర్ట్‌లో రెండు అత్యాధునిక ఫైరింజన్ల వాటర్ క్యానన్స్‌తో ఘన స్వాగతం లభించింది. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రయాణీకుల చప్పట్లు, కేరింతలతో విమానాశ్రయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. తిరిగి 40 మంది ప్రయాణీకులతో సాయంత్రం 5:10 గంటలకు విజయవాడకు విమానం తిరుగు ప్రయాణమైంది.

సొంత మండలంలో విమానం దిగాను

విజయవాడ నుంచి సొంత మండలమైన ఓర్వకల్లుకు విమానంలో ప్రయాణించడం నా జీవితంలో మధురానుభూతిగా నిలిచిపోతుంది. కేంద్రంతో మాట్లాడి విమాన సర్వీసులకు కృషి చేసిన ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా. **- నర్ల మోహన్‌రెడ్డి, గుట్టపాడు సర్పంచు**

సుదూర ప్రయాణం సులువైంది

ఓర్వకల్లు నుంచి విజయవాడకు కొత్త విమాన సర్వీసులు ప్రారంభమవడంతో జిల్లావాసులు అతి తక్కువ సమయంలోనే ప్రయాణించే అవకాశం లభించింది. ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిలో భాగంగా ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక వేత్తల రాకపోకలకు ఈ కొత్త సర్వీసు ఎంతో ఉపయోగకరం. మొదటి ఫ్లైట్‌లో విజయవాడ నుంచి ఓర్వకల్లుకు ప్రయాణించడం ఆనందంగా ఉంది. **- శ్రీరాములు, విద్యార్థి సంఘం నాయకుడు**

50 నిమిషాల్లో ఓర్వకల్లుకు చేరుకున్నాం

విజయవాడ నుంచి ఓర్వకల్లు విమానాశ్రయానికి కేవలం 50 నిమిషాల్లోనే చేరుకున్నాం. ఇది వరకు బస్సు ప్రయాణం 8 గంటలు, రైలు ప్రయాణం 10 గంటలు సమయం పట్టేది. ఈ సర్వీసుతో గంట లోపే విజయవాడకు చేరుకునే అవకాశం లభించింది. **- అయ్యస్వాములు, టీడీపీ నాయకుడు**

కో-ఆపరేటివ్ సొసైటీలో..

రూ.2.42కోట్ల నిధులు స్వాహా

- డీసీవో వెంకటకృష్ణ

కర్నూలు అగ్రికల్చర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అర్బన్ కోఆపరేటివ్ సొసైటీలో గత వైసీపీ పాలనలో రూ.2.42 కోట్ల భారీగా స్వాహా పర్వం వెలుగులోకి వచ్చింది.

ఇటీవల అర్బన్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో జరుగుతున్న నిధుల స్వాహాపై ఫిర్యాదులు వెలు వెత్తడంతో జిల్లా ఆడిట్ అధికారి విచారణ చేపట్టారు. ఈ విచారణలో రూ.2.42 కోట్ల నిధులు పక్కదారి పట్టాయని, ఈ నిధుల దారి మళ్లిం పు 2021-22లో మొదలైందని, జిల్లా సహకార శాఖ అధికారి(డీసీవో) వెంకటకృష్ణ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. జిల్లా ఆడిట్ అధికారి జరిపిన విచారణలో పాత బకాయిలు వసూళ్లలో సీఈవోతో పాటు మిగిలిన సిబ్బంది నిర్లక్ష్యం, పాలకవర్గంతో చేతులు కలపడంతో దాదాపు రూ.56లక్షలు నిధులు దుర్వినియోగమైనట్లు తెలిపారు. ఇలా అనేక రూపాల్లో అన్నీ కలిపి అర్బన్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో రూ.2.42 కోట్ల దుర్వినియోగమయ్యాయన్నారు. అప్పటి చైర్మన్‌తో పాటు సీఈవోగా వ్యవహరించిన అధికారిపై చర్యలు తీసుకునేందుకు త్వరలోనే సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

ఉద్యోగమన్నారు.. ఖాతాను ఊడ్చేశారు.!

- సైబర్ నేరగాళ్ల ఉచ్చులో కైరవాడి యువకుడు
- విడతలవారీగా రూ.45వేలు నేరగాళ్ల ఖాతాలో జమ

గోనెగండ్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పంథాకు పునాదులు వేస్తున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఓ యువకుడి ఖాతాను ఖాళీ చేశారు. ఈ ఘటన మండలంలోని హెచ్. కైరవాడి గ్రామంలో రెండు రోజుల క్రితం జరగగా బాధితుడు కర్నూలు సైబర్ క్రైంలో ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాలు.. హెచ్ కైరవాడికి చెందిన కురువ వీరేష్ డిగ్రీ చదువుకున్నాడు. ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. జూన్ 26న పక్క లోకల్ అనే యాప్‌లో ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం ఒక లింక్‌ను క్లిక్ చేశాడు. దీంతో యాప్‌లో హీరోహోండా షోరూంలో ఉద్యోగాలు ఉన్నట్లు లింక్ ఓపెన్ అయింది. డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఇందులో లింక్ ఓపెన్ చేయగా అప్లికేషన్ పూర్తి చేయాలని వచ్చింది. ఇందుకుగాను అప్లికేషన్ కసం రూ.3000ను తాము చెప్పిన అకౌంట్‌కు పంపాలని వచ్చింది. దీంతో వీరేష్ రూ.3000ను సైబర్ నేరగాళ్ల అకౌంట్‌కు బదిలీ చేశాడు. 27వ తేదిన మళ్లీ ఉద్యోగం కంపెనీలో కావాలంటే కంపెనీ బాండ్ కోసం మరో రూ. 3000 అకౌంట్‌కు బదిలీ చేయాలని వచ్చింది. దీంతో మరో సారి డబ్బును ఆదే అకౌంట్‌కు బదిలీ చేశాడు. అలాగే 28న నీకు ఉద్యోగం కన్‌ఫామ్ అవుతుంది. నీపేరు మీద బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలి అందుకు గాను రూ.5000 పంపమ న్నారు. అలాగే బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్‌కార్డ నెంబర్ లింక్ చేయడం కోసం మరో రూ. 5000 పంపమన్నారు. దీంతో మొత్తం రూ. 10000 పంపాడు. మరుసటి రోజు(29వ తేది)ఎస్‌బీఐకు నీ అకౌంట్ లింక్‌చేయడం కోసం ప్రాసెస్ ఫీజ మరో రూ.5000 పంపమన్నారు. దీంతో వీరేష్ ఆ మొత్తాన్ని చెల్లించాడు. ఇంతకు ముందు మీరు చెల్లించిన మొత్తం మీఅకౌంట్‌లో జమ కావాలంటే మరో రూ.10వేలు అకౌంట్‌కు జమ చేయమనడంతో రూ.10వేలు జమ చేశాడు. ఇలా ఐదురోజుల పాటు సైబర్ నేరగాళ్ల అడిగిన విధంగా డబ్బులు చెల్లిస్తు వచ్చాడు. మొత్తం రూ. 45వేలు జమ చేశాడు. మళ్లీ అదేవిధంగా ఫోన్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు గోనెగండ్ల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. వారు పోలీసులు కర్నూలులోని సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలని చెప్పడంతో అక్కడ ఫిర్యాదు చేసినట్లు వీరేష్ తెలిపాడు.

బాధితుడు వీరేష్

కాలు నరికి.. ఊరంతా తిరిగి..

- కర్నూలు జిల్లాలో దారుణ హత్య
- తమ జోలికి వస్తే ఇదే గతి పడుతుందని బెదిరింపు..
- హత్యపై పోలీసుల నిర్లక్ష్యం
- చంపేస్తారయ్యా.. అని చెప్పినా పట్టించుకోని పోలీసులు
- వివాహేతర సంబంధంలో ఉన్నాడనే అనుమానంతోనే..

నరికిన కాలితో బైక్‌పై తిరుగుతున్న యువకులు

కర్నూలు క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మండలం సూదిరెడ్డిపల్లె గ్రామంలో బుధవారం దారుణ హత్య జరిగింది. కురువ శేషన్న(62)ను అదే గ్రామానికి చెందిన నలుగురు అన్నదమ్ములు హత్య చేశారు. వృద్ధుడి శరీరం నుంచి నరికిన కాలు తీసుకొని ఊరంతా స్వైర విహారం చేసి ఆపై పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. ఈ ఘటన బుధవారం జరిగింది. తెలంగాణ రాష్ట్రం గద్వాలకు చెందిన కురువ శేషన్న 20 ఏళ్ల కింద కుటుంబంతో వచ్చి సూదిరెడ్డిపల్లెలో స్థిరపడ్డాడు. ఈయనకు కొడుకు, ఐదుగురు కూతుళ్లు సంతానం. కొడుకు హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. అందరికీ పెళ్లిళ్లు చేశాడు. ఇదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు కురువ పరశురాముడు, గోవిందు, కుమార్, బీసన్నలకు శేషన్నతో ఆయనకు మనస్పర్థలు ఉన్నాయి. వీరి కుటుంబంలోని ఓ మహిళతో శేషన్నకు వివాహేతర సంబంధం ఉందని అనుమానం. ఈ క్రమంలో సోమవారం రాత్రి నలుగురు కలిసి శేషన్న ఇంటిపైన దాడి చేశారు. తలుపులు బద్దలు కొట్టి ఇంట్లోకి దూరి అదే శేషన్నపై దాడి చేశారు. ఈ ఘటనలో శేషన్న భార్య వెంకటేశ్వరమ్మకు కూడా గాయాలయ్యాయి తర్వాత నిందితులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు శేషన్నను, ఆయన భార్య వెంకటేశ్వరమ్మను ఆసుపత్రికి తరలించారు. ముందుగా వీరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆ తర్వాత మంగళవారం ఉదయం ఆసుపత్రి నుంచి వీరు డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్లిపోయారు. మంగళవారం రాత్రి మరోసారి శేషన్న ఇంటిపైన దాడికి దిగారు. రాజీ పడుదామని నమ్మించి... తమ పైన దాడి చేశారని శేషన్న, ఆయన భార్య వెంకటేశ్వరమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారన్న విషయం మాట్లాడటానికి నిందితులు మంగళవారం రాత్రి కురువ శేషన్న ఇంటికి వెళ్లారు. బెడ్‌రూములో ఉన్న శేషన్న మీద దాడిచేసి కాలు నరికారు. అక్కడే ఉన్న శేషన్న కూతురు శకుంతల గట్టిగా కేకలు వేసినా ఫలితం లేకుండా పోయింది. నిందితులు శేషన్న కాలు తీసుకుని బైక్‌పై ఊరంతా తిరిగారు. తమజోలికి వస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుందని గ్రామస్థులను తీవ్రంగా హెచ్చరించారు. ముగ్గురు నిందితులు బైక్‌పై వెళుతుండగా మరో నిందితుడు వీడియో తీశాడు. ఆ వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. తర్వాత నిందితులు కాలుని దూరంగా విసిరేసి పోలీస్ స్టేషన్‌లో లొంగి పోయారు. కాలు తెగిపోవడంతో అపస్మారక స్థితికి వెళ్లిన శేషన్నను బంధువులు ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

పట్టించుకోని పోలీసులు

సోమవారం రాత్రి తమపై దాడిచేసి కొట్టారని బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ముందుగా ఎంఎల్‌సీ చేయించుకురావాలని సలహా ఇచ్చి వెనక్కి పంపారు. ఆ తర్వాత మంగళవారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా సీఐలు, ఎస్‌ఐలు బిజీగా ఉన్నారనీ, మీరు ఇంటికి వెళ్లిపోవాలని చెప్పడంతో శేషన్న, భార్య ఇంటికి వెళ్లిపోయారు. మళ్లీ సాయంత్రం బాధితులు పోలీసులకు ఫోన్ చేశారు. 'అయ్యా.. మమ్మల్ని చంపేస్తారు. కాపాడండి సారూ..' అని బాధితుడు శేషన్న పోలీసులకు చెప్పాడు. 'మీరు స్టేషన్‌కు రానవసరం లేదు. మేము పిలిచినప్పుడే రండి. మీపై రేప్ కేసు పెట్టారు...' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. పోలీసులు తమ ఫిర్యాదును సీరియస్‌గా తీసుకుని ఉంటే ఇప్పుడు ఈ హత్య జరిగేది కాదంటూ శేషన్న బంధువులు ఆరోపిస్తున్నారు. పోలీసులు స్పందించి ఉంటే తమ తండ్రి బతికేవాడని శేషన్న కుమార్తెలు బోరున విలపించారు. ఇదిలా ఉండగా బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సమయంలో పోలీసులు ఓ ప్రైవేట్ పార్టీలో బిజీగా ఉండటంతోనే కేసును తేలిగ్గా తీసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

15 అడుగుల కొండ చిలువ ప్రత్యక్షం

- నల్లమలలో వదిలేసిన స్నేక్ క్యాచర్

కొండ చిలువను నల్లమలలో వదులుతున్న స్నేక్ క్యాచర్

మహానంది, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొల్లవరం సమీపంలోని పంట పొలాల్లో బుధవారం భారీ కొండచిలువ కనిపించింది. ఈ విషయాన్ని గమనించిన కూలీలు గ్రామ పెద్దల ద్వారా స్నేక్ క్యాచర్ మోహన్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆయన రంగంలోకి దిగి వరి పంటలో ఉన్న 15 అడుగుల కొండ చిలువను పట్టుకున్నారు. ప్రత్యేక వాహనంలో మహానంది తరలించారు. అక్కడ్నించి సమీపంలోని నల్లమలలో వదిలేశారు.

తల్లీబిడ్డల ఆచూకీ లభ్యం

- కర్ణాటక పోలీసులకు అప్పగింత

తల్లి, పిల్లలను కర్ణాటక పోలీసులకు అప్పగిస్తున్న ఎస్ఐ

మంత్రాలయం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలో అదృశ్యమైన తల్లీ కూతుళ్ల ఆచూకీ మంత్రాలయం పోలీసులు కనుగొని బుధవారం కర్ణాటక పోలీసులకు అప్పగించారు. జూన్ 30న రాయచూరు చెందిన భర్త బసవరాజుతో గొడవపడి భార్య శివమ్మ(27), వారి పిల్లలు నాగరాజు(7), వర్షిణి (6)లను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈమె భర్త రాయచూరు పోలీస్ స్టేషన్‌లో తన భార్య పిల్లలు అదృశ్యమైపోయారని ఫిర్యాదు చేయడంతో కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం మంత్రాలయంలో ఇద్దరు పిల్లలతో అనుమానంగా ఉన్నవారిని గుర్తించి వారి వివరాలను సేకరించి కర్ణాటక పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాయచూరు ఏఎస్ఐ, పోలీసు సిబ్బందికి శివమ్మతో పాటు ఇద్దరు పిల్లలను అప్పగించారు. కర్ణాటకలో అదృశ్యమై మంత్రాలయంలో ప్రత్యక్షం కావడంతో ఇటు భర్తతో పాటు రాయచూరు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

'వాత్సల్య' కింద వైద్య పరీక్షలు

- ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ డా. మహేశ్వర ప్రసాద్

కర్నూలు హాస్పిటల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మిషన్ వాత్సల్య కింద జిల్లాలో 85 మంది అనాథ బాలలకు వైద్యపరీక్షలు పూర్తి చేసినట్లు ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డా. మహేశ్వరప్రసాద్ వెల్లడించారు. బుధవారం ఆర్‌బీఎస్‌కే ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పత్తికొండ, పెద్దపాడు, కర్నూలులో ఉన్న చైల్డ్‌కేర్ ఇన్‌స్టిట్యూట్‌లో అనాథ బాలలు ఉన్నారని, వీరందరికీ వైద్యప రీక్షలు చేశామన్నారు. ఈ నెల 10వ తేదీ తర్వాత స్కూల్ హెల్త్ ప్రోగ్రాం కింద అన్ని పరీక్షలు డిసెంబరులోపు పూర్తి చేస్తామన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మహానంది, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన కోలా శేషాద్రి(19) అనే యువకుడు బుధవారం రాత్రి విద్యుదాఘా తంతో మృతి చెందాడు. వర్షం కురియడంతో తడవకుండా ఉండడానికి తన పెద్దనాన్న రేకుల షెడ్డు కిందకు వెళ్లాడు. అక్కడ ఉన్న ఇనుప స్తంభాన్ని పట్టుకున్నాడు. అప్పటికే స్తంభానికి విద్యుత్ సరఫరా అయి ఉండడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందు తూ మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని ట్రాన్స్‌కో ఏఈ ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నాయకుడు శ్యామల జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి మృతి

దేవనకొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఓ మద్యం దుకాణం సమీపంలో బుధవారం యువకుడు మృతిచెందాడు. వివరాల మేరకు.. పత్తికొండ మండలం కోతిరాళ్ల గ్రామానికి చెందిన శివ(24), మరో వ్యక్తితోపాటు వచ్చి మద్యం దుకాణం వద్ద కుప్ప కూలాడు. 108 అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందిన్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

విద్యార్థి అదృశ్యం

ఆలూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కురువల్లి గ్రామానికి చెందిన హనుమంతప్ప కుమారుడు విజేంద్ర అదృశ్యమయ్యారు. తల్లిదండ్రులు, పోలీసుల కథనం మేరకు.. ఆదివారం నుంచి తమ కుమారుడు కనిపించ లేదని బుధవారం తల్లిదండ్రులు ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విద్యార్థి ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతు న్నాడని, ఆచూకీ తెలిసిన వారు సెల్ 9121101158 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ మహబూబ్‌బాషా తెలిపారు.

విజేంద్ర(ఫైల్)

శ్రీమఠానికి విరాళాలు ఇచ్చే దాతలు మోసపోవద్దు

- 253 అడుగుల రాఘవేంద్రస్వామి విగ్రహం, హెలికాప్టర్ పేరుతో అక్రమ వసూళ్లు
- మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు

మంత్రాలయం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం అభివృద్ధికి సహకరించే భక్తులు అప్రమత్తంగా ఉండాలని కొంత మంది రాఘవేంద్రస్వామి మఠం పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ఇలాంటి పుకార్లను నమ్మి డబ్బులు ఇవ్వవద్దని మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బెంగుళూరు రాంనగర్‌కు చెందిన కే. సురేష్ అనే వ్యక్తి మైసూరు హైవే రోడ్డులో 253 అడుగుల ఎత్తులో రాఘవేంద్రస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని, రాఘవేంద్రస్వామి మఠానికి హెలికాప్టర్ ఇస్తానని భక్తులకు నమ్మబలికి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ఈ ప్రచారాలు నమ్మవద్దని భక్తులకు తెలిపారు. కొంత మంది కర్ణాటక భక్తులు రూ.1.15 లక్షలు మొత్తాన్ని ఈ వ్యక్తికి ఇచ్చినట్లు తెలుస్తోందని అన్నారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆదేశాల మేరకు ఈ ప్రకటన చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

4న విభిన్న ప్రతిభావంతులకు పరికరాల ఎంపిక శిబిరం

నంద్యాల టౌన్ జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈనెల 4వ తేదిన విభిన్న ప్రతిభావంతులకు సహాయ పరికరాలను అందజేసేందుకు ఎంపిక శిబిరం ఏర్పాటు చేసినట్లు డిజేబుల్ వెల్ఫేర్ ఏడీ పాతిమా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారికి చేతికర్రలు, చంక కర్రలు కృత్రిమ అవయవాలు, ట్రై సైకిళ్లు, బ్యాటరీ ఆపరేటర్ సైకిళ్లు వీల్ చైర్లు, చెవిటి మిషన్లు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందన్నారు. వచ్చే సమయంలో పత్రాలు జిరాక్స్ తీసుకుని రావాలని తెలిపారు.

WANTED

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో బ్రాంచ్ మేనేజర్ కావలెను. అర్హత: డిగ్రీ, P.G. 2 సంవత్సరాలు ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర. సెల్ నెంబర్: 99856 52221

AJL-236579

ముస్లీం వివాహ సంబంధాలు

బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో, నంద్యాల జిల్లా. సెల్: 87908 44959 (2వ సంబంధాలు కలవు)

AJL-236636

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.

AJA- 237881

వివాహ వేదిక

హిందూ, ముస్లిమ్, క్రిస్టియన్ అన్ని మతాల వారు కులాల వారు తగిన వివాహ సంబందాల కొరకు సంప్రదించండి. (2వ సంబందాలు కలవు) Contact & Whatsup your details. Cell: 9705820660

AJL-KNL

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్ల) కొరకు సంప్రదించండి.

99854 02121

ఆంధ్రజ్యోతి పత్రిక కోసం సంప్రదించండి.

99854 11364

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

గూడూరులో 'సుపరిపాలన తొలి అడుగు'లో పాల్గొన్న కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

కోడుమూరులో కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

గూడూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం గూడూరు మండలం కె నాగలాపురంలో మండల టీడీపీ అధ్యక్షుడు జె సురేష్ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరై మాట్లాడారు. స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాల్ రెడ్డి, తిరుపాల్, ఎంపీటీసీ మద్దిలేటి, చిన్న గిడ్డయ్య, యుగంధర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం: విష్ణు

చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమని కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం గూడూరులో పట్టణ టీడీపీ అధ్యక్షుడు కురుకుంద రామాంజనేయులు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడారు. టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తాగునీరు, వీధి దీపాల సమస్యను కాలనీ ప్రజలు విష్ణు దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేమట వెంకటేశ్వర్లు, సృజన్, దానమయ్య, పౌలు, కౌన్సిలర్లు రేమట సురేష్, బుడ్డం దలి, కోడుమూరు షేక్షావలి, నాగప్ప యాదవ్, చాంద్ బాషా, అక్కుల దేవి గిడ్డయ్య, హనుమంతు పాల్గొన్నారు.

ప్రజలకు సుపరిపాలన అందించడమే టీడీపీ ధ్యేయం

కోడుమూరు: వైసీపీ రాక్షస పాలనకు విసిగిపోయిన ప్రజలకు సుపరిపాలన అందించడమే టీడీపీ ధ్యేయమని మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కొండపేటలో ఇంటింటికి వెళ్లే ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బడెసాగౌడ్, గోపాల్‌నాయుడు, కేఈ రఘుబాబు, అయ్యప్ప, ఎల్లప్పనాయుడు, రవీంద్రగౌడ్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జడ్పీ సీఈవో నాసరరెడ్డి

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో నాసరరెడ్డి

సి.బెళగల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): 'స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ భారత్'పై పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జడ్పీ సీఈవో నాసరరెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ భారత్'ని ఎంపీడీవోలు పరిశీలించాలని ఆదేశించారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు ఉదయం 7గంటల నుంచి పరిశుభ్రత చేయించినట్లు జిల్లా పంచాయతీ అధికారులకు ఆన్‌లైన్ ద్వారా ఫొటోలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. పంచాయతీల్లో ఏర్పాటుచేసిన చెత్త సేకరణ కేంద్రాల్లో తడి, పొడి చెత్తను వేరుచేసి దాని నుంచి సేంద్రియ ఎరువులను తయారుచేసి రైతులకు ఉపయోగపడేలా చూడాల్సిన బాధ్యత మనందరిది ఉందన్నారు. వర్షాకాలం దృష్ట్యా రోడ్ల మీద నీరు నిలవకుండా, మురుగు కాలువలు శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో రాజెమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనెనాయక్, పీఆర్‌ఏఈ వెంకటప్రకాశ్ సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మాట్లాడుతున్న శక్తి టీం సీఐ విజయలక్ష్మి

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక బీ.క్యాంపులోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం శక్తి టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా శక్తి టీం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినులు ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు శక్తి యాప్ ద్వారా సమాచారాన్ని తెలియజేయాలన్నారు. మహిళలపై జరిగే నేరాలు, సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం ప్లాట్‌ఫాం ద్వారా జరిగే నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ మాట్లాడుతూ శక్తి టీం యాప్ ద్వారా బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాపింగ్, సోషల్ మీడియాపై ఎలా జాగ్రత్తగా ఉండాలో విశదీకరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, జబీన్ అక్తర్, లక్ష్మి, సుజాత, మహిళా పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిస్తా హౌస్ యజమానిపై దాడి

కర్నూలు క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగర శివారులో జోన్ జాతీయ రహదారిలో ఉన్న పిస్తా హౌస్ రెస్టారెంటు యజమాని ప్రియతమ్ సాయిపై దాడి చేశారు. మంగళవారం అర్ధరాత్రి రెస్టారెంటు ముందు కొంతమంది ఆటోలు అడ్డు పెట్టుకుని ఉండగా.. పార్కింగ్ ఇబ్బంది అవుతుందని హోటల్ సిబ్బంది వారికి సూచించారు. దీంతో ఆటోలో ఉన్న యువకులు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అంతలో యజమాని ప్రియతమ్‌రెడ్డి అక్కడకు వెళ్లి ఆటోలను తొలగించాలని చెప్పడంతో ప్రియతమ్‌రెడ్డిపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. ప్రియతమ్ సాయికి గాయపడటంతో ఆయన్ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బుధవారం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాడి చేసిన యువకులు శరీన్‌నగర్‌కు చెందిన అరున్‌రషీద్, ఫీరోజ్, జాకీర్‌లుగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాలుగో పట్టణ పోలీసులు తెలిపారు.

రాయలసీమ రైతులపై ప్రభుత్వం చిన్న చూపు

కర్నూలు న్యూసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాయలసీమ జిల్లాల రైతాంగం పంటలు ఎండిపోయాక ఖరీఫ్‌కు నీళ్లిస్తారా..? రాయలసీమ రైతులపై ప్రభుత్వం చిన్న చూపు ఎందుకు..? తెలంగాణ కోస్తాంధ్రల కోసం పనులు చేస్తున్నారా అంటూ జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 854 అడుగుల నీటి మట్టం ఉంటే పోతిరెడ్డిపాడుకు, 810 అడుగులు ఉంటే హంద్రీనీవాకు నీటిని విడుదల చేసి వాడుకోవచ్చని నిబంధనలు ఉన్నాయి.. ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయరు 875 అడుగుల నీటి మట్టం ఉందని, ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలు కర్నూలు, నంద్యాల జిల్లాలో వాడిపోయే పరిస్థితి నెలకొందన్నారు.

ఎక్స్‌రే నమోదు కేంద్రం వద్ద గందరగోళం

కర్నూలు హాస్పిటల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పాత రేడియాలజి విభాగంలోని ఎక్స్‌రే నమోదు కేంద్రం వద్ద బుధవారం రోగులు తాకిడి ఎక్కువైంది. రోగులు భారీగా రావడంతో ఇక్కడ ఇద్దరు విద్యార్థులను పెట్టి అధికారులు చేతులు దులుపుకున్నారు. విద్యార్థులు ఎక్స్‌రే నమోదును ఆలస్యంగా చేయడంతో కేంద్రం వద్ద రోగులు గంటల తరబడి పడిగాపులు కాశారు. 12 గంటలైనా నమోదు ప్రక్రియ జరగకపోవడంతో ఎక్స్‌రే నమోదు కేంద్రం అద్దాలను కొందరు పగులకొట్టడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది.

ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు చెల్లించండి

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను చెల్లించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,200 కోట్ల బకాయిలను విడుదల చేయాల్సి ఉందన్నారు. అలాగే పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో.నెం.77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, నాయకులు అస్లాం, వినోద్, ప్రమోద్, ధను పాల్గొన్నారు.

కృష్ణారెడ్డికి ఎమ్మెల్యే నివాళి

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

ఓర్వకల్లు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో నన్నూరు సొసైటీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి చిన్నాన్న కృష్ణారెడ్డి మృతి చెందడంతో బుధవారం మృతదేహానికి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆమె వెంట టీడీపీ నాయకులు విశ్వేశ్వరరెడ్డి, గ్రామ నాయకులు ఉన్నారు.

'సుపరిపాలన తొలి అడుగు'లో భగ్గుమన్న విభేదాలు

● టీడీపీలో గ్రూపు రాజకీయాలు

కమిటీ నాయకులను ప్రశ్నిస్తున్న టీడీపీ శ్రేణులు

కోడుమూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): 'సుపరిపాలన తొలి అడుగు'లో తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పట్టణంలోని ఇరిగేషన్ విశ్రాంతి భవనంలో బుధవారం 'సుపరిపాలన తొలి అడుగు' నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, పట్టణాధ్యక్షుడు గంగాధర్‌నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం కొనసాగింది. దీంతో టీడీపీలో గ్రూపు రాజకీయాలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. పార్టీలోని కొంత మంది సీనియర్ కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు చేస్తూ, వైసీపీ నాయకులకు పనులు చేస్తున్నారని టీడీపీకి చెందిన బలరాం ఆరోపించారు. పార్టీలో ఒక గ్రూపునకు మాత్రమే పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వం వచ్చి ఏడా ది గడిచినప్పటికి పట్టణంలో ఎక్కడి సమస్య అక్కడే ఉన్నాయని, ఈ సమయంలో తొలి అడుగు అని ప్రజల ఇళ్ల వద్దకు ఎలా వెళ్లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పార్టీ పెద్దలు డి.విష్ణువర్ధన్‌రెడ్డి చెప్పుకోవాలని ప్రయత్నిస్తే కొంతమంది అడ్డు పడుతు న్నారని తన బాధను వ్యక్త పరిచారు. వైసీపీకి చెందిన కొందరిని బూత్ ఇన్‌చార్జులుగా నియమించడం చాలా దారుణమని పార్టీ సీనియర్ కార్యకర్త గోపాల్‌నాయుడు ప్రశ్నించారు. దీంతో పార్టీలోని కొంతమంది గ్రూపులుగా విడిపోయి ప్రజలు చూస్తుండగానే ఒకరిపై ఒకరు ఆరోణలకు దిగారు. దీంతో సమావేశంలో కొంత ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకొంది. గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని మండల కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి ఇరు గ్రూపులను శాంతింపజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గోరంట్ల సర్పంచు బాలక్రిష్ణ, బడెసాగౌడ్, అయ్యప్ప, ఇంతియాజ్, కేఈ రఘుబాబు, ఎల్లప్పనాయుడు, చంద్రమౌళి, బ్రిటీష్ రాముడు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు రామచంద్రయ్య

మాట్లాడుతున్న రామచంద్రయ్య

కర్నూలు న్యూసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈ నెల 28, 29, 30 తేదీల్లో జరిగే సీపీఐ జిల్లా 24వ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అధ్యక్షతన జరిగిన ఆహ్వాన సంఘ సన్నాక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పనులు లేక ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధి కోట్లాది రూపాయాలు కేటాయిస్తున్నామని కేవలం మాటలు మాత్రమే చెబు తున్నారని విమర్శించారు. జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు, జిల్లా సమగ్రాభివృద్ధికి రావాల్సిన నిధులు, నియామకాలు, పరిశ్రమలు, విద్యా సంస్థలపై సమగ్రంగా చర్చించేందుక జిల్లా మహాసభలు వేదిక కానుం దన్నారు. సమావేశంలో జిల్లా మాజీ కార్యదర్శి పి.బీమలింగప్ప, రాష్ట్ర కార్యవర్గసభ్యులు లెనిన్‌బాబు, ఆవుల శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, కార్యవర్గసభ్యులు లలితమ్మ, నాగేంద్రమ్మ, భారతి పాల్గొన్నారు.

జగన్ అరాచకాలను ఎండగట్టాలి: ఆకెపోగు

కర్నూలు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో జగన్ అరాచకాలను ఎండగట్టాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం ఏర్పడిన తర్వాత వైఎస్ జగన్‌కు మతి భ్రమించి రాష్ట్రంలో అరాచక శక్తులను ఉసిగోల్పి. అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారన్నారు. టీడీపీ శ్రేణులు ఇంటింటికీ తిరిగి వైసీపీ అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు.

క్రిస్టియన్ అసెంబ్లీ ప్రార్థన మందిరం మూసివేత

కర్నూలు కల్చరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగరంలో క్రిష్టియన్ బాప్టిస్టు అసోసియేషన్ (సీబీఏ) ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్ష్మీనగర్‌లోని క్రిస్టియన్ అసెంబ్లీ ప్రార్థన మందిరాన్ని మూసివేస్తున్న ట్లు సీబీఏ ట్రస్టు సభ్యుడు రాంబాబు, ట్రస్టు ఛైర్మన్ ప్రభుదాస్ తెలి పారు. బుధవారం ట్రస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా సంఘ పెద్దలు గా చెలామణి అవుతున్న కొందరు చర్చిలో చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ట్రస్టు సభ్యులపై భౌతిక దాడులకు ప్రోత్సహిస్తున్నారని, వీరివల్ల మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ట్రస్టుకు ఉన్న అధికారాల మేరకు, తిరిగి చర్చిలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రార్థన మంది రాన్ని మూసివేసినట్లు వారు తెలిపారు. ఈ ప్రార్థన మందిరం చిర, చరాస్థులన్నీ సీబీఏ ట్రస్టు స్వాధీనంలో ఉన్నాయని, ఈ విషయాన్ని మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లోనూ తెలియజేశామని వారు తెలిపారు.

సమస్యలను పరిష్కరిస్తాం: టీడీపీ

మాట్లాడుతున్న గోవిందరెడ్డి

ఓర్వకల్లు, జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామసభలో ఏమైనా ప్రజల సమస్యలు తమ దృష్టికి తెస్తే సత్వరమే పరిష్కరిస్తామని టీడీపీ మం డల కన్వీనర్ గోవిందరెడ్డి అన్నారు. బుధవారం ఓర్వకల్లులోని సచివాల యంలోని గ్రామ పంచాయతీ గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి నాగరాజు అధ్యక్షత వహించారు. గ్రా మం లో వైన్‌షాపును తక్షణమే తొలగించాలని గ్రామస్థులు సభ దృష్టికి తెచ్చారు. గ్రామంలో నెల కొన్న డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చే యాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు లక్ష్మీకాంతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అల్లాబాబు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

ప్రైవేటుకు అప్పగించొద్దు

గ్రేటర్ కర్నూలు కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు

కర్నూలు న్యూసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగర పాలకకు సంబంధించి పనులు, బిల్లులను తనిఖీ చేసే క్వాలిటీ కంట్రోల్‌ను ప్రైవేటుకు ఇవ్వరాదని గ్రేటర్ కర్నూలు కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడు రంగయ్య అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ అసోసియేషన్ నాయకులు బుధవారం నగర పాలక కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. రంగయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఓ ప్రైవేటు ఏజెన్సీకి సంబంధించి క్యూసీ నివేదికలు వస్తున్నాయన్నారు. అయితే మంత్రి టీజీ భరత్ ఆ ఏజెన్సీకి కాకుండ ఇతర ప్రైవేటు వ్యక్తు లకు కట్టబెట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఏజెన్సీకి టెండరుతోపాటు ఇంకా అగ్రిమెంటు పూర్తి కాలేదన్నారు. ఒకవేళ ఇతరు లకు ఇవ్వాలనుకుంటే ఏజెన్సీ రద్దు చేసి ఇవ్వాలని లేని పక్షంలో ప్రభు త్వానికి సంబంధించిన క్వాలిటీ కంట్రోల్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మురళీ మోహన్‌రెడ్డి, సంయుక్త కార్య దర్శి ఈ.శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కె.రంగన్న, ఉపాధ్యక్షుడు టి.వెంక టే శ్వరరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తార్‌బాషా, శివరామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ఆలూరు టీడీపీ ప్రొగ్రామ్స్ కో-ఆర్డినేటర్ల నియామకం

కర్నూలు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రొగ్రామ్స్ కో ఆర్డినేటర్లుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, నియోజకవర్గం పరిశీలకులు పూల నాగరాజులను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆలూరులో జరిగే పార్టీ కార్యక్రమాలు వీరి ఆధ్వర్యంలో జరగనున్నాయి.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

ఓర్వకల్లు, జూలై 2(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు తెలిపారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు సచివాలయంలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. గ్రామంలో నీటి నిల్వలు ఉండకుండా చూడాలన్నారు. డాక్టర్ నాగరాజు, సామాజిక ఆరోగ్య అధికారి జానకి, ఆశా వర్కర్ వరలక్ష్మి, ప్రొజక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

నారికేళాలతో వారాహిదేవికి అలంకరణ

కర్నూలు కల్చరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పాతనగరంలో జమ్మిచెట్టు సమీపంలోని లలితా పీఠంలో వారాహిదేవి అమ్మవారి నవరాత్రి ఉత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఏడో రోజు బుధవారం అమ్మవారికి నారికేళాలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో వర్షాలు సుభిక్షంగా కురిసి, రైతులకు పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పీఠాధిపతి గురు మేడా సుబ్రహ్మణ్యం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

కుట్రలు చేస్తే సహించం

ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిర్రు ప్రతాప్‌రెడ్డి

జేసీకి వినతిపత్రం ఇస్తున్న ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

కర్నూలు కల్చరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా కొందరు కరపత్రాలతో ప్రచారం చేస్తున్నారని, ఈ కుట్రలను సహించబోమని ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిర్రు ప్రతాప్‌రెడ్డి స్పష్టం చేశారు. రెడ్డి సమాజంపై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలతో కూడిన దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్‌లో ఆ సంఘం నాయకులు జేసీ బి. నవ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో ఆర్‌ఎస్‌ఎస్ పేరును అనవసరంగా లాగడం, రెడ్డి సమాజాన్ని హిందూ విరుద్ధ శక్తిగా చిత్రీకరించడం, కుల విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆ కరపత్రంలో వ్యాఖ్యలు చేశారన్నారు. ఈ దుష్ప్రచారం వల్ల వారి మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జేసీతోపాటు కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్‌కు కూడా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తూ ముకుంట ప్రతాపరెడ్డి, ఇన్నెం రజనీకాంతరెడ్డి, రాధారెడ్డి, సింగం సోమశేఖర్‌రెడ్డి, హరినాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సురారెడ్డి, మధు సూదన్‌రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, వీనీష్‌రెడ్డి, చల్లా శేషరెడ్డి, కోట్ల తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

31 గంటలపాటు బదిలీల కౌన్సెలింగ్

కర్నూలు హాస్పిటల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏకధాటిగా 31 గంటలు సచివాలయం ఏఎన్ఎం గ్రేడ్- 3లకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించిన డీఎంహెచ్‌వో డాక్టర్ పి.శాంతికళకు అభినందన వెలువెత్తుతున్నాయి. ఉమ్మడి జిల్లాకు చెందిన 751 మంది ఏఎన్ఎం గ్రేడ్-3లకు రేయింబవళ్లు బదిలీల ప్రక్రి యను సజావుగా జరిపినందుకు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సం ఘం బుధవారం ఉదయం డీఎంహెచ్‌వోను కలిసి అభినందనలు తెలిపింది. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, మద్దూరు వెంకట స్వామి, వర్కింగ్ ప్రెసిడెంటు జీసీ రాముడు, డీఎంహెచ్‌వోను కలిసి బొకే ఇచ్చి అభినందించారు. కౌన్సెలింగ్‌లో డీఎంహెచ్‌వోకు సహకరించిన కార్యాలయ ఏవో కే.అరుణ, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్లు మధుసూదన్, సంపత్ కుమార్, గిరిధర్, లోక్ సాయిరాజ్, బ్రహ్మం, భూపాల్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బందిని వారు అభినందించారు.

13న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కర్నూలు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈనెల 13న ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1997-2000 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. క్లస్టర్ యూనివర్సిటీలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ ఇందిరా శాంతితో కలిసి ఆయన మాట్లాడారు. డిగ్రీ పూర్తి చేసుకుని 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న బీఎస్సీ, బీఏ, బీకాం, డిగ్రీ విద్యార్థులు హాజరు కావాలన్నారు. పూర్వ విద్యార్థుల సమన్వయ కర్తలు డాక్టర్ నాయకంటి మద్దయ్య, శ్రీరామ్, సురేష్‌లు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులంతా హాజరు కావాలని కోరారు.

బదిలీల కౌన్సెలింగ్‌లో అన్యాయం

కర్నూలు హాస్పిటల్/ కలెక్టరేట్, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలో జరిగిన గ్రేడ్-3 ఏఎన్ఎం బదిలీ కౌన్సెలింగ్‌లో అన్యాయం జరిగిందని కొందరు సచివాలయ ఏఎన్ ఎంలు బుధవారం డీఆర్వోకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్, జేసీ ఎవరూ అందుబాటులో లేకపోవడంతో వారు డీఆర్వోను కలిసి సమస్యను వివరించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు రేణుక, పద్మావతి, సుజాత, నాగమణి, కవిత, ఉషారాణి పాల్గొన్నారు.

ఆర్థిక భద్రతకు బీమా పథకాలు

కర్నూలు న్యూసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆర్థిక భద్రతను అందించడంలో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు ఎంతో ఉపయోగ పడతాయని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ పి.నరసింహారావు అన్నారు. ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజనా (పీఎంఎస్‌బీవై), ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై) పథకం కింద బీమా చేసుకున్న లబ్ధిదారులకు క్లైయిమ్ మొత్తాలను పంపిణీ చేశారు. కొత్తబస్టాండు వద్ద జరిగిన బ్రాంచులో బీమా పొందిన కే.పరమేష్, గీతా మహలక్ష్మి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున క్లైయిమ్‌లను చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఆర్.రజనీ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రసాయన ఎరువులు తగ్గించండి: ఏడీఏ

కోడుమూరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పంట సాగులో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించుకోవాలని జిల్లా ట్రైనింగ్ సెంటర్ ఏడీఏ వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. మండలంలోని వెంకటగిరి, ఎర్రదొడ్డి గ్రామాల్లో బుధవారం వ్యవసాయా ధికారి రవిప్రకాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. హాజరైన ఏడీఏ మాట్లాడుతూ మోతాదు మించి ఎరువులు, పురుగు మందులను వాడకుండా పెట్టుబడి తగ్గించుకోవాలని అన్నారు. అనంతరం రైతులతో కలిసి కంది, పత్తి పంటలు పరిశీలించారు.

నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవాలి: ఏవో

ఓర్వకల్లు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవాలని మండల వ్యవసాయాధికారి మధుమతి అన్నారు. మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు సాగు చేసిన పత్తి పంటను పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. విత్తనాలు కొనుగోలు చేసే టప్పుడు రైతులు బిల్లును తప్పనిసరిగా పొందాలన్నారు. ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

కర్నూలు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరని అర్‌అండ్‌బీ ఎస్‌ఈ మహేశ్వరరెడ్డి అన్నా రు. బుధవారం ఓ ఫంక్షన్ హాలులో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేస్తూ పదవీ విరమణ పొందిన ప్రసాదరెడ్డికి వీడ్కోలు సభ ఘ నంగా జరిగింది. రిటైర్డ్ ఎస్ఈ జయరామిరెడ్డి, చిత్తూరు ఎస్ఈ సురేష్‌బాబు, ఇంజనీర్లు సిద్దారెడ్డి, సునీల్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, ఏఈలు పాల్గొన్నారు.

వర్సిటీకి ఎన్నో సేవలందించిన బాలకృష్ణయ్య శెట్టి

కర్నూలు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): క్లస్టర్ వర్సిటీకి పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ ఆర్.బాలకృష్ణయ్యశెట్టి ఎన్నో సేవలందించాలని రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు అన్నారు. క్లస్టర్ వర్సిటీలో బాల కృష్ణయ్య శెట్టి పరీక్షల విభాగం కంట్రోలర్‌గా పనిచేస్తూ పదవీ విరమపొందారు. బుధవారం సిల్వర్ జూబ్లీ కళాశాలలో సన్మాన కార్యక్రమం డాక్టర్ జీ. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్సిటీకి అవసరమైతే ఆయన సేవల్ని మరో సారి ఉపయోగించుకుంటామన్నారు. డీన్ నాగరాజు శెట్టి, అధ్యాపకులు ఎల్లా కృష్ణ, కేవీఆర్, సిల్వర్‌జూబ్లీ డిగ్రీ కళాశాలల ఆధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు పింఛన్ పెంచాలి

కర్నూలు న్యూసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా డప్పు కళాకారులకు రూ.7వేలు పింఛన్ పెంచాలని ఏపీ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ఆనంద్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం కేకే భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాకారుల పరిష్కారం కోసం ఈ నెల 3 నుంచి 9 వరకు సచివాలయాల ఎదుట ఆందోళన, 10 నుంచి 20 వరకు మండల కార్యాలయాల ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా అధ్యక్షుడు జే.మద్దిలేటి, జిల్లా కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యక్షుడు గర్జి అంజి, బైరాపురం కృష్ణ, ముక్కు రన్న, సహాయ కార్యదర్శులు నాగరాజు, దస్తగిరి పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి: లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్ర దం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు పిలుపుని చ్చారు. బుధవారం కేకే భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా పీఎస్.రాధాకృష్ణ, సుధాకరప్ప, ప్రభాకర్, బి.రాధాకృష్ణ, జి.ఏసు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి ప్రజల ముందుకు వచ్చాం

● వైసీపీ పాలనలో అప్పులు, హింసలు తప్ప ఏమీ లేవు ● ఎమ్మెల్యే శ్యాంబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ● పత్తికొండ, ఆదోని నియోజవర్గాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు'

పులికొండలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్యాంబాబు

దిబ్బనకల్లులో ప్రజలకు కరపత్రాలు ఇస్తున్న మీనాక్షినాయుడు

పత్తికొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తాము అభివృద్ధి చేసి ప్రజల ముందుకు వచ్చామని ఎమ్మెల్యే శ్యాంబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పులికొండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమం, అభివృదిధని వివరించారు. పింఛన్లను పెంచామని, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం అమలు చేశామన్నారు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. హంద్రీ నీవా కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపామని, గ్రామాల్లో సీసీ రహదారులు, మురగు కాలువలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. సాంబశివారెడ్డి, ప్రమోద్ కుమార్ రెడ్డి, కడవల సుధాకర్, బత్తిన లోక్‌నాథ్, తిమ్మయ్య చౌదరి, చంద్ర, రంగస్వామితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడమే ధ్యేయం

ఆదోని: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే సీఎం చంద్రబాబు ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి మీనాక్షినాయుడు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దిబ్బనకల్లు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై కరపత్రాలను పంపిణీ చేశారు. కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, నాయకులు భాస్కర్‌రెడ్డి, బసవరాజ్, భూపాల్‌చౌదరి, రామస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణమ్మ, ఫకృద్దీన్, సర్పంచ్ లక్ష్మన్న, ఆరేకల్ రామకృష్ణ, బాబునాయుడు, రామచంద్ర, వలమన్న, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌చౌదరి పాల్గొన్నారు.

తుగ్గలి: రాంపురంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న టీడీపీ నాయకులు

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

తుగ్గలి: సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు అన్నారు. బుధవారం మండలంలోని రాంపురంలో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. ఈ కార్యక్రమం తిరుపాల్ నాయుడు, వెంకట్రాముడు చౌదరి, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ యాదవ్, శ్రీనివాసులుగౌడు, భీమలింగప్ప చౌదరి, మాజీ సర్పంచ్ చంద్రన్న, ఎర్రమల్లయ్య, మహ్మద్ రఫీ, ఇస్మాయిల్, అశోక్, మద్దిలేటి చౌదరి, సంఘాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కౌన్సిల్ సభ్యురాలిగా సావిత్రి

ఆదోని టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన బీజేపీ నాయకురాలు ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా ఎంపిక య్యారు. ఇదివరకే ఆమె రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా పనిచేస్తున్నారు. విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ కార్యకర్తగా ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ సభ్యురాలిగా పనిచేశారు. తనను అధినాయత్వానికి సావిత్రి కృతజ్ఞతలు తెలిపారు.

కార్మిక పథకాలను పునరుద్ధరించాలి

పత్తికొండటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అసంఘటితరంగ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని సీఐటీయూ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న వెంకటేశ్వరరెడ్డి

బుధవారం ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో భవన నిర్మాణ కార్మికుల సమావేశం రవిచంద్ర అధ్యక్షతన నిర్వహించారు. గత ప్రభుత్వంలో కార్మికులకు సంక్షేమ పథకాలు అందలేదని, ఈ ప్రభుత్వంలోనైనా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడిగా రవిచంద్ర, అధ్యక్షుడిగా భూమా, ఉపాధ్యక్షుడిగా కాశీం, కార్యదర్శిగా దుర్గ, సహాయ కార్యదర్శిగా రాజు, నాగేంద్ర, మంజుతో పాటు పలువురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

గడ్డివామి దగ్ధం

మద్దికెర, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివార్లలో గడ్డివామి దగ్ధమై, రూ.4లక్షల ఆస్తినష్టం సంభవించింది. బాధితుల కథనం మేరకు.. ఎస్సీ కాలనీకి చెందిన నల్లక్క, కుమారులు రఘు, మనోహర్ 20 గేదెలతో పాల వ్యాపారం చేస్తున్నారు. పశువుల మేత కోసం గడ్డిని నిల్వ ఉంచారు. అయితే బుధవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల ప్రాంతంలో పెద్దఎత్తున మంటలు చెలరేగి గడ్డివామి పూర్తిగా దగ్ధమైంది. మంటలను ఆర్పేందుకు గుంతకల్లు నుంచి ఫైరింజన్లు వచ్చినా ఫలితం లేకపోయిందని, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించలేదని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

దగ్ధమైన గడ్డివామి

రహదారి నిర్మించాలి

ఎంపీడీవో విజయలలితకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హొళగుంద, జూలై 2 (ఆంధ్రజ్యోతి): హొళగుంద- దణాపురం మార్గంలో బీటీ రోడ్డు నిర్మించాలని సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ నాయకులు రంగన్న, వెంకటేష్, సవరప్ప, హనుమంతు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీడీవో విజయలలితకు వినతి పత్రం అందించారు. రహదారిపై గుంతలు ఉండటంతో వాహనదారులకు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.

చెత్త నుంచి సంపద

మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో

హాలహర్వి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చెత్తను సేకరించి సంపద సృష్టిస్తే పంచా యతీకి ఆదాయం వస్తుందని డిప్యూటీ ఎంపీడీవో రామాంజనేయులు అన్నారు. బుధవారం బాపురం గ్రామంలో చెత్త సేకరణ నిర్వహించారు. వర్మికంపోస్టుతో రైతులకు మేలన్నారు. కార్యదర్శి నజీజ్ అహ్మద్ పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

ఆదోని అగ్రికల్చర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): న్యాక్, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు న్యాక్ ఇన్‌చార్జి వీరేష్ తెలిపారు. బుధవారం మాట్లాడుతూ 30 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి చూపుతామన్నారు. 90 రోజులపాటు ఇచ్చే శిక్షణ కాలంలో ప్రాక్టికల్స్, థియరీ, కమ్యూనికేషన్స్ స్కిల్స్‌తో పాటు సర్టిఫికేట్ అందిస్తామన్నారు. ఆర్ట్స్ కళాశాల రహదారిలోని ఎంపీయూపీ స్కూల్ ఆవరణలోని న్యాక్ కేంద్రంలో సంప్రదించాలని వివరాలకు 9397031486, రాజశేఖర్ 988581817 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ గుండాల్ నాయక్

మద్దికెర, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తహీసల్దార్ గుండాల్ నాయక్ తెలిపారు. బుధవారం ఎం.అగ్రహారం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక దరఖాస్తుల సమస్యలను పరిశీలించారు. రైతులు గొడవ పడకుండా సామరస్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. వీఆర్వోలు, సర్వేయర్లు రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వీఆర్వో స్వర్ణమ్మ, సర్వేయర్ నరేంద్ర, ఉన్నారు.

వైద్య విభాగాలను కలపకూడదు

ఆదోని టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అల్లోపతిలో ఇతర ఇతర వైద్య విభాగాలను కలపకూడదని ఐఎంఏ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు డా. గోపీనాథ్ కోరారు. ఐఎంఏ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మెట్రో ఫంక్షన్ హాల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. అధ్యక్షత వహించిన ఐఎంఏ ఆదోని బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణమూర్తి, వైద్యుల నూతన రిజిస్ట్రేషన్, రెన్యూవల్ కోసం గానీ కర్నూలుకు వేళ్లే అవసరం లేకుండా ఇక్కడి డిప్యూటీ డీఎండీ హెచ్‌వోకే అధికారం ఇవ్వాలని కోరారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న డా మధుసూదన్ మాట్లాడుతూ డాక్టర్ల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో డా. శ్రీనివాస్, డా ఆదిత్య కుమార్, డా హరీష్, డా మధుసూధన్ పాల్గొన్నారు.

కుంగిన ఎస్ఎస్ ట్యాంకు పలకలు

● మరమ్మతులకు అనుకూలించని వాతావరణం
● ట్యాంకును పూర్తిగా నింపుకునే అవకాశం లేనట్లే

కుంగిపోయిన బసాపురం ఎస్ఎస్ ట్యాంకు గట్టు సీసీ పలకలు

ఆదోని టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలకు తాగునీరు అందించే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ గట్టు కాంక్రీట్ పలకలు బుధవారం తెల్లవారుజామున వంద మీటర్ల మేర కుంగిపోయాయి. వారం రోజుల్లో ఎల్ఎల్‌సీ కాలుకు నీరు విడుదలయ్యే సమయంలో ఇలా కావడంతో అధికారులు బెంబేలెత్తిపోతున్నారు. విషయాన్ని కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఇప్పటికే 115 మీటర్ల మేర కుంగిపోయే భారీ వర్షాలు కురిస్తే మరింతగా దిగజారే ప్రమాదం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఇప్పటికే రెండు సార్లు..

బసాపురం ఎస్ఎస్ ట్యాంకును రూ.38 కోట్లతో నిర్మించగా 2007లో అందుబాటులోకి వచ్చింది. అయితే 2020లోనే గట్టుకు ఉన్న సీసీ పలకలు మొదటిసారి జారిపోయాయి. అనంతరం 2023లో రెండోసారి కూడా పలకలు జారిపోవడంతో తాత్కాలిక మరమ్మత్తులు చేశారు. ప్రస్తుతం మూడోసారి కూడా కుంగిపోవడంతో చెరువు గట్టు భద్రతపై ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతోంది.

ఎల్ఎల్‌సీ నీటి పంపింగ్ పై ఆందోళన

నాలుగైదు రోజుల్లో ఎల్ఎల్‌సీకి నీరు విడుదల చేసే అవకాశం ఉండంతో తాగునీటి విడుదల జరగనుంది. 3110 మిలియన్ లీటర్ల సామర్థ్యం ఉన్న ఈ చెరువును ఇప్పటి పరిస్థితిలో 30 శాతం మాత్రమే నింపుకొనే అవకాశం ఉందని అధికారుల తేల్చారు. ఈ నీరు 15 రోజులకు మాత్రమే సరిపోయే అవకాశం ఉండటంతో పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శాశ్వత మరమ్మతులకు ప్రతిపాదనలు

చెరువుకు శాశ్వత మరమ్మత్తుల కోసం రూ. 47 కోట్లతో ప్రతిపాదనలను పంపాం. పబ్లిక్ హెల్త్ ఎస్ఈ చెరువును పరిశీలించడానికి వస్తున్నారు. వారి సూచనల మేరకు చర్యలు తీసుకొంటాం. - కృష్ణ, మున్సిపల్ కమిషనర్

కూటమి ప్రభుత్వానికి ప్రజాదరణ

చెక్కులను పంపిణీ చేస్తున్న వీరభద్రగౌడ్

ఆలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజాదరణ వస్తోందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి కింద మంజూరైన 8 మందికి రూ.5,34,211ల చెక్కులను పంపిణీ చేశారు. ఇచ్చిన హామీలను విడతలవారీగా నెరవేరుస్తామని, ప్రధాని మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్, నరసప్ప, వన్నూర్, కిట్టు, రాముయాదవ్ పాల్గొన్నారు.

రాజకీయాలంటే సినిమా కాదు : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

ఆలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలు అంటే సినిమా కాదని, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ మంత్రిగా చేసిందేమీ లేదని ఎమ్మెల్యే బి.విరుపాక్షి విమర్శించారు. బుధవారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచులకు నిధులు ఇవ్వలేదని, ఎంపీటీసీ, జడ్పీటీసీలకు వేతనాలు ఇవ్వలేదన్నారు. సినిమా డైలాగులు చెప్పుడుతున్నారని అవి రాజకీయాల్లో కుదరదన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోయిందని ఆరోపించారు. ప్రజలు తిరిగి జగన్ పాలన కోరుకుంటున్నారన్నారు. మల్లికార్జున, అరికెర వెంకటేశ్వర్లు, భాస్కర్, గౌడప్ప, దానాల రాజు, వరుణ్, అరికెర వీరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను తెలియజేయాలి

వెల్దుర్తి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని ఆ పార్టీ నాయకుడు సుబ్బరాయుడు అన్నారు. బుదవారం మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నెరవేరుస్తన్నట్లు తెలిపారు. అన్నాక్యాంటీన్లు, డీఎస్సీ, దీపం పథకం, తల్లికి వందనం పథకాలను అమలు చేశారన్నారు. బలరామ్ గౌడ్, సుదాకర్‌గౌడ్, బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్, మద్దిలేటి, రామకృష్ణ ఆచారి, ఈదులవెంకటరాముడు పాల్గొన్నారు

30వ రోజుకు ఆందోళన

ఆదోని టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు బుధవారం కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. 30 రోజులుగా ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని కార్మిక సంఘం నాయకులు తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రభుత్వం కనీస వేతనాలకు ప్రకటిస్తూ జీవో జారీ చేయని పక్షంలో మున్సిపాలిటీ పరిధిలో తాగునీటిని స్తంభింప చేస్తామని రాష్ట్ర నాయకులు విజయవాడలో ప్రకటించారన్నారని, ఆ పరిస్థితి తలెత్తక ముందే ప్రభుత్వం స్పందించాలని అన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

పీర సాహెబ్, సోమన్న, కర్రెప్ప, అహమ్మద్, వీరేష్, ఫక్రుద్దీన్, వై రామాంజినేయులు, పీ ఈరన్న, జేసీబీ తిమ్మప్ప, కరీముల్లా, ముక్కన్న, కుమార్ పాల్గొన్నారు.

గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి

రికార్డులు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి రఘు

వెల్దుర్తి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు ప్రసవం అయ్యేదాకా జాగ్రత్తలు పాటించాలని ప్రత్యేక అధికారి రఘు సూచించారు. బుధవారం పీహెచ్‌సీలో సంచార చికిత్సను పరిశీలించారు. గ క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలని బీపీ అదుపులో ఉండేటా జగ్రత్తపడాలన్నారు, డాక్టర్ భువనతేజ, సామాజిక అరోగ్యఅధికారి హసీన, పర్యవేక్షలు మొహన్, తదితరలు ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

పత్తికొండ టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈనెల 12న నిర్వహించనున్న 14వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ కార్యదర్శి రామాంజనేయులు, గురుదాస్, తుగ్గలి కార్యదర్శి సుల్తాన్ పిలుపునిచ్చారు. బుధవారం సి.ఆర్. భవన్‌లో కరపత్రాలను విడుదల చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శివర్గ సభ్యుడు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య హాజరవుతారన్నారు.

మొహర్రంను ప్రశాంతంగా చేసుకోవాలి

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఆర్డీవో, డీఎస్పీ

దేవనకొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మొహర్రం వేడుకలను ప్రశాంతంగా చేసుకోవాలని పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్, డీఎస్పీ వెంకటరామయ్య సూచించారు. గ్రామానికి చెందిన రమేష్ అనే యువకుడు వేడుకలకు దళితులను రానివ్వడం లేదని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బుధవారం అధికారులు గుండ్లకొండ గ్రామానికి చేరుకొని పీర్లచావిడి వద్ద గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. కుల మతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో మొహర్రం వేడుకలను నిర్వహించుకోవాలని, చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటివారినైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గతంలోనే గ్రామంలో ఆలయాల్లో దళితులకు ప్రవేశం కల్పించినట్లు డీఎస్పీ గుర్తు చేశారు. అనంతరం దళిత కాలనీలో అధికారులు పర్యటించారు. తహసీల్దార్ రామాంజినేయులు, సీఐ వంశీనాథ్, ఆర్ఐ విజయభాస్కర్, వీఆర్వోలు సూరీడు, ఆనంద్ పాల్గొన్నారు.

సబ్ కెనాల్ ఏర్పాటు చేయాలి

దేవనకొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండ్లకొండ వద్ద హంద్రీనీవా కాలువకు సబ్ కెనాల్ ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు మద్దిలేటిశెట్టి, నర్సారావ్ డిమాండ్ చేశారు. కెనాల్ ఏర్పాటు చేస్తే గ్రామాలకు తాగునీరు, 20 వేల ఎకరాలకు సాగు నీరు అందే అవకాశం ఉందన్నారు. అనంతరం తహసీల్దార్ రామాం జినేయులుకు వినతిపత్రం ఇచ్చారు. బజారి, కోమేష్, భాస్కర్, ఉన్నారు.

5న మండల సమావేశం

ఆదోని రూరల్, జూలై 2ఆంధ్రజ్యోతి): ఈనెల 5న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయ శేఖర్ బుధవారం తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు నివేదికలతో హాజరుకావాలన్నారు.

మట్కా బీటర్ అరెస్ట్

ఆదోని, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మట్కార్‌గేరికి చెందిన మట్కాబీటర్‌ను బుధవారం అరెస్టు చేసినట్లుటూటౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. నిందితుని వద్ద రూ.32,600లతో పాటు మట్కా చీటీలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు.

ఎంఈవో-1గా భూపాల్ రెడ్డి

ఆదోని అగ్రికల్చర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల విద్యాశాఖ అధికారి-1గా భూపాల్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హులేబీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పని చేస్తున్న ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పజెపుతూ ఆర్జేడీ శామ్యూల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న రాజేంద్రప్రసాద్ కర్నూలు డిప్యూటీ ఈవోగా బదిలీ అయ్యారు. ఎంఈవో మాట్లాడుతూ పాఠశాలలను పర్యవేక్షించి, విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

అంతర పంటల సాగుతో దిగుబడులు

తుగ్గలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అంతర పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు సాధ్యమని ఏవో సురేష్ యాదవ్ అన్నారు. బుధవారం జొన్నగిరిలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. పొలాలకు వెళ్లి పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. పురుగులు, తెగుళ్ల నివారణకు వ్యవసాయాధికారులను సంప్రదించి వాడాలన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

హొళగుంద, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికే గ్రామసభఌ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. సర్పంచ్ చాలువాది రంగమ్మ అధ్యక్షతన బుధవారం హొళగుందలో గ్రామసభ నిర్వహించారు. అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

● పత్తికొండ ఏఎస్‌డబ్ల్యూవో బాబు



పత్తికొండ టౌన్, జూలై 2 (ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పత్తికొండ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.బాబు అన్నారు.

ప్రశ్న: పత్తికొండ పరిధిలో ఎన్ని వసతి గృహాలున్నాయి?

జవాబు: 10 ఎస్సీ హాస్టళ్లు ఉండగా, 7 బాలురవి, 3 బాలికల వసతిగృహాలు ఉన్నాయి.

ప్రశ్న: ఎంతమంది విద్యార్థులు వసతి పొందుతున్నారు?

జవాబు: ఒక్కో వసతిగృహంలో వంద మంది విద్యార్థులు ఉండగా, పత్తికొండ సమీకృత వసతిగృహంలో మాత్రం 400 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు.

ప్రశ్న: రిజర్వేషన్ అమలులో ఉందా?

జవాబు: ఎస్సీ వసతి గృహాల్లో 70 శాతం ఎస్సీలు, 9 శాతం బీసీలు, ఎస్టీలు 5 శాతం, ఓసీలకు 4 శాతం రిజర్వేషన్ ఉంటుంది.

ప్రశ్న: విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా?

జవాబు: ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం ఆకు కూరలతో పౌష్టికాహారం, రాత్రి పౌష్టికాహారంతో కూడిన భోజనంతో పాటు వారానికి రెండుసార్లు చికెన్, ఉడికించిన కోడిగుడ్లు ఇస్తున్నాం.

ప్రశ్న: విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇస్తున్నారా?

జవాబు: ప్రతినెలా పిల్లల లేదా తల్లిదండ్రుల ఖాతాల్లోకి బాలురకు రూ.200లు, బాలికలకు రూ.225ల చొప్పున కాస్మోటిక్ చార్జీలను అందజేస్తున్నాం. అలాగే పిల్లలకు ట్రంకు పెట్టె, గ్లాసు, ప్లేటు, బెడ్‌షీట్ అందజేస్తున్నాం.

ప్రశ్న: ఉత్తీర్ణతశాతం ఎలా ఉంది?

జవాబు: వసతిగృహ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మొదటగా 80 శాతం ఉత్తీర్ణత సాధించగా, సప్లిమెంటరీతో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పత్తికొండ ఎస్సీ బాలికల పాఠశాలలో వైష్ణవిబాయి 600 మార్కులకు 558 మార్కులు సాధించి జిల్లా వసతిగృహాల్లోనే టాపర్‌గా నిలిచింది.

ప్రశ్న: వసతిగృహాలపై పర్యవేక్షణ ఉందా?

జవాబు: తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలిస్తాం. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా తెసుకుంటాం. సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తాం.

బంగారు అంబారీపై ప్రహ్లాదరాయలు

బంగారు అంబారీపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు బంగారు అంబారీపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢమాసం సప్తమి శుభదినాన్ని పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆశీస్సులతో బుధవారం తెల్లవారు జాము నుంచే రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి, మంచాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛ రణాలు, మంగళ వాయిద్యాల మధ్య వెండి గజవాహనంపై స్వర్ణ అంబా రిలో ప్రహ్లాదరాయలను ఊరేగించారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ఎమ్మిగనూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ ఎర్రన్న హెచ్చరించారు. బుధవారం పట్టణంలో ఆయా ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లుకు నిబంధనలపై అవగాహన కల్పించారు. డ్రైవర్లకు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని, యూనిఫారం వేసుకోవాలని, మద్యం తాగి ఆటోలను నడపరాదని అన్నారు. మరీ ముఖ్యంగా పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ ఆటోలను, ఇతర వాహనాలను నిలపరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామన్నారు. అనంతరం పోస్టాఫీసు దగ్గర ఆటోలను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు రంగన్న, భీరప్ప, కరుణాకర్ రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

బదిలీ సహజమే: హెచ్ఎం

ఎమ్మిగనూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు బదిలీ సహజమేనని హెచ్ఎం కృష్ణమూర్తి అన్నారు. ఉపాధ్యాయుల సాధారణ బదిలీల్లో భాగంగా పట్టణంలోని మాచాని సోమప్ప జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పలువురు బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లుతో పాటు ఇతర ఉపాధ్యాయులను హెచ్ఎం కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

పార్టీ బలోపేతానికి కృషి

గోనెగండ్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో టీడీపీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని మండల కన్వీనర్‌గా ఎన్నికైన తిరుపతయ్యనాయుడు అన్నారు. బుధవారం గోనెగండ్లలోని తిరుపతయ్యనాయుడిని నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. కార్యక్రమంలో పలు గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు సహకరిస్తా

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి
● సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, జూలై 2(ఆంధ్రజ్యోతి): టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. బుధవారం మాధవరం గ్రామంలోని తన నివాసంలో కౌతాళం మండలం నదిచాగి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మల్లికార్జున గౌడు కూతురు కవితకు సీఎం సహాయనిధి నుంచి మంజూరు అయినా రూ.3 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్య గానీ, ఏమైనా కార్యకర్తలకు ఇబ్బందులు గానీ ఉంటే తమ కుటుంబం, టీడీపీ అండగా ఉంటుందన్నారు. అనంతరం మల్లికార్జున గౌడు, కుటుంబ సభ్యులు రాఘవేంద్రరెడ్డిని సన్మానించారు. రామకృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి, రాకేష్‌రెడ్డి ఫక్కీరయ్య, చంద్రశేఖర్ గౌడు, వలిబాషా, వంశీ పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాతమ్మ

మాట్లాడుతున్న ఏడీఏ ఖాద్రీ

గోనెగండ్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపడతే అధిక దిగుబడి వస్తుందని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త సుజాతమ్మ అన్నారు. బుధవారం గోనెగండ్లలోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి సాగులో పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ ఎరువులను వాడరాదన్నారు. ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో డ్రోన్‌లను సరఫరా చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏవో హైమలత, వ్యవసాయ విస్తరణ అధికారులు పులిరాజు, అరుణ, రైతు సేవాకేంద్ర సహాయకులు మహేంద్ర, షఫీ, రాజ్యలక్ష్మి, చైతన్య, రైతులు పాల్గొన్నారు.

అధిక సాంద్రతలో పత్తి సాగు అధిక దిగుబడి

పెద్దకడుబూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): అధిక సాంద్రతలో పత్తిని సాగు చేయడంతో 20-30శాతం అధిక దిగుబడి వస్తుందని బనవాసి కృషి విజ్ఞాన కోఆర్డినేటర్ డాక్టర్ రాఘవేంద్ర అన్నారు. బుధవారం తారాపురం గ్రామంలో ఏవో సుచరిత ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వీఏఏ జేబి వుల్లా, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే 'సూపర్ సిక్స్'

● ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి
● మిట్టసోమాపురంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

నందవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమం కోసమే సీఎం చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గురుజాల రామలింగేశ్వరస్వామిని ఎమ్మెల్యే బీవీ దర్శించుకున్నారు. అనంతరం మిట్టసోమాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. లేదా అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. గ్రామంలో రూ.10లక్షతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామానికి జలజీవన్ పథకం కింద రూ. 21 లక్షల నిధులు మంజూరైతే సర్పంచ్ పట్టించుకోకపోవడంతో టెండర్లు రద్దు అయ్యాయని తెలిపారు. గ్రామంలో తాగునీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి నేరుగా మిట్టసోమాపురానికి తాగునీరు అందించేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. కార్యక్రమంలో అబ్జర్వర్ శ్రీరాములు, నాయకులు నాగరాజుగౌడు, కాశీంవలి, ధర్మాపురం గోపాల్, సత్యారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రహిమాన్, భాస్కర్, లింగన్న, రామలింగడు, నదీకైరవాడి వీరేష్, మిట్టాసోమాపురం వీరేష్, డీఈ చంద్రశేఖర్, ఏఈ నరసింహులు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కామవరంలో ప్రజలకు అందజేస్తున్న కరపత్రాలను టీడీపీ నాయకులు

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం: రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం: రాష్ట్రంలో ఒక వైపు సంపద సృష్టిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డికి గ్రామంలో ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ మొదటి ఏడాదిలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం పథకం, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు వంటివి ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేశ్, ఎల్లెల్సీ కాలువ చైర్మన్ చంద్ర, వరదరాజులు, కంసాలి నరసింహ, చాపల నగేష్, మల్లేష్, లక్ష్మన్న, శివ, చిదానంద, రాఘవేంద్ర, రామదాసు, గుర్మింటి భీమిరెడ్డి, నాగరాజు, కేశన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌతాళం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలుగు యువత మండల నాయకుడు సతీష్ నాయుడు అన్నారు. 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గోతులదొడ్డిలో పార్టీ మండల అధ్యక్షుడు ఉలిగయ్య, తోవిలో సోమనాథ్, కామవరంలో సతీష్‌నాయుడు, చిన్న తిక్కయ్యల ఆధ్వర్యంలో పర్యటించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు జాకీర్, నబిసాబ్, రామలింగ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

మంత్రాలయంలో ప్రజలకు కరపత్రాలను అందజేస్తున్న రాఘవేంద్రరెడ్డి

ఇంకెన్నాళ్లకు పూర్తయ్యేనో..!

● పదేళ్లుగా నిలిచిపోయిన స్త్రీశక్తి భవన నిర్మాణ పనులు
● వైసీపీ ప్రభుత్వంలో బిల్లులు నిలిచిపోవడమే కారణం
● అద్దె భవనంలోనే కొసాగుతున్న స్త్రీశక్తి భవనం

గోనెగండ్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): పొదుపు మహిళల సౌలభ్యం కోసం పదేళ్ల క్రితం ప్రతి మండలంలో స్త్రీశక్తి భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులను కేటాయించింది. కొన్ని మండలాలలో పనులు పూర్తి అయ్యాయి. కాని కొన్ని మండలాల్లో పనులు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. మండల కేంద్రమైన గోనెగండ్లలో పదేళ్ల క్రితం స్త్రీశక్తి భవనం నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. అయితే నిధులు సక్రమంగా విడుదల కాక పోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. దాంతో భవనాలు శిథిలావస్థకు చేరే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భవన నిర్మాణం కోసం రూ. 33 లక్షలు

పదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం మండల కేంద్రమైన గోనెగండ్లలో స్త్రీశక్తి భవన నిర్మాణం కోసం రూ. 33 లక్షల నిధులకు విడుదల చేసింది. ఆ నిధులతో కాంట్రాక్టర్ భవన నిర్మాణ పనులు చేపట్టారు. అయితే ప్రభుత్వాలు మారడం వల్ల నిధుల విడుదలలో జాప్యం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వం భవన నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఈ కారణంగా కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే వదిలేశాడు. గదులలో బండపరుపు, విద్యుత్ సౌకర్యం, రంగులు వేసే పనులు చేపట్టాల్సి ఉంది. భవనం అసంపూర్తిగా ఉండటంతో స్త్రీశక్తి కార్యాలయం అద్దెభవనంలో కొనసాగుతోంది.

పొదుపు గ్రూపుల సమావేశాలకు ఇబ్బందులే:

గోనెగండ్ల మండల వ్యాప్తంగా 1621 పొదుపు గ్రూపులు ఉన్నాయి. పొదుపు గ్రూపుల సమావేశాలు ఇతర పనులుకు అద్దె భవనం సరిపోవడం లేదు. ఇరుగు గదుల్లో ఇబ్బందులు పడుతూ సమావేశాలు జరుపుకుంటున్నారు. కేవలం సంఘం తరపున అధ్యక్ష, కార్యదర్శులు మాత్రమే సమావేశాల నిర్వహణ జరుపుతున్నప్పటికీ స్థలాభావం ఏర్పడుతుంది. అధికారులు స్పందించి నూతనంగా నిధులను మంజూరు చేయించి భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని మండల పొదుపు సంఘాల మహిళలు కోరుతున్నారు.

గోనెగండ్లలో అసంపూర్తిగా స్త్రీ శక్తి భవనం

అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు

గతంలో మంజూరైన నిధులతో భవన నిర్మాణ పనులు చేపట్టారు. నిధులు నిలిచిపోవడంలో ఎక్కడి పనులు అక్కడే మిగిలిపోయాయి. భవనం పనులు పూర్తి కావడానికి అదనంగా మరో రూ. 10 లక్షల నిధుల కావాల్సి ఉంది. అందుకు గాను ప్రతిపాదనలు తయారు చేశాం. అయితే భవన నిర్మాణానికి మండల నిధులు, గోనెగండ్ల పంచాయతీ నిధులు మళ్లించనున్నాం. ఆ శాఖలకు నిధులు విడుదల అయిన వెంటనే పనులు చేపడుతాం.

● శివశంకర్, పీఆర్ఏఈ, గోనెగండ్ల

పంటల బీమా చేయించుకోవాలి: ఏవో

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శివశంకర్

ఎమ్మిగనూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన ప్రతిరైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా, వాతావరణ ఆధారిత బీమా చేయించుకోవాలని ఏవో శివశంకర్ సూచించారు. బుధవారం చెన్నాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటల సాగుకు సంబంధించిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈవోలు నరసింహుడు, వినోద్, రైతులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత తగ్గితే చర్యలు

గాజులదిన్నె ప్రాజెక్టులోని ఇన్‌టెక్ వెల్‌ను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ ఏఈ మహేశ్వరి

గోనెగండ్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తగ్గితే కఠిన చర్యలు తీసుకుంటామని క్వాలిటీ కంట్రోల్ ఏఈ మహేశ్వరి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ సమీపంలో ఎంవీఎస్ స్కీం రూ. 19.50 కోట్లతో నిర్మిస్తున్న ట్యాంక్‌లను, ఇన్‌టెక్ వెల్‌ను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించారా లేదా పరిశీలించారు. నిబంధనల ప్రకారం కొలతలు వేశారు. అలాగే గోనెగండ్లలో జలజీవన్ మిషన్ కింద రూ. 2.50 కోట్లుతో నిర్మిస్తున్న ఓహెచ్‌ఆర్ ట్యాంక్‌లను వారు పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని త్వరగా పూర్తి చేసి గ్రామానికి నీటిని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్ చంద్రశేఖర్, కాంట్రాక్టర్ రమాణారెడ్డి, బాబునాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వరదేంద్రతీర్థుల ఉత్సవాలు

మంత్రాలయం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠం పూర్వ పీఠాధిపతి వరదేంద్ర తీర్థుల ఉత్తరారాధన మహోత్సవాలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మహారాష్ట్ర లోని పూణేలో వెలసిన వరదేంద్ర తీర్థుల బృందావనానికి మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ప్రత్యేక పూజలు చేశారు. మూలరాములకు విశేషంగా బంగారు ఆభరణాలతో అభిషేకం చేశారు. భక్తులకు పీఠాధిపతి శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ద్వారపాలక అనంతస్వామి, ప్రకాష్‌ఆచార్, పవన్ ఆచార్, గోపాలకృష్ణస్వామి, వరధేంద్రాచార్ పాల్గొన్నారు.

వరదేంద్ర తీర్థుల బృందావనానికి పూజలు చేస్తున్న పీఠాధిపతి

దివ్యాంగులకు ట్రైసైకిళ్లు

పెద్దకడుబూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎమ్మార్సీ సెంటర్‌లో దివ్యాంగులకు ట్రైసైకిళ్లను ఎంఈవో సువర్ణల సునియం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రైసైకిల్స్, త్రీవిల్ చైర్స్, హియరింగ్ మిషన్స్, రోలేటర్స్, టీఎల్ఎం కిట్స్ వంటి పరికరాలు దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చదువుకోవాలన్నారు. దివ్యాంగులు తల్లిదండ్రులకు భారంగా కాకుండా జీవితాన్ని మలుచుకోవాలన్నారు. కార్యక్రమంలో మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీరేష్, ఉపాధ్యాయులు నరసింహులు, కేశవ, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్ చేస్తే చర్యలు తప్పవు

కోసిగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులపై ఎవరైనా ఆకతాయిలు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ చేస్తే వారిపైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హనుమంతరెడ్డి అన్నారు. బుధవారం కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ హనుమంతరెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ర్యాగింగ్ చేస్తే డయల్-100కు గానీ, పోలీసులకుగానీ సమాచారం ఇవ్వాలని అన్నారు. వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మిగనూరు టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు 57 వ రోజు సమ్మె చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట కూర్చొని ప్రజలకు నీరు మా కంట కన్నీరు అనే నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విడి రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చలు జరపాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, వెంకటేశులు, నరసింహులు, కేసన్న, రాజేంద్ర, నరసప్ప, విజయ్‌కుమార్, శీరాములు, పంపాపతి, సాయి, విజయ్, బాషా, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు తప్పనిసరి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి

వివరాలు అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి

కోసిగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): గర్భిణులకు వైద్య పరీక్షలు తప్పనిసరిగా ప్రతి నెలా నిర్వహించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి అన్నారు. బుధవారం కోసిగి ప్రభుత్వ వైద్యశాలను ఆమె తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో డాక్టర్లు రాజ్‌కిరీటీ, అభిరూప్, మౌనికలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా మండలంలోని గర్భిణులకు పరీక్షలు నిర్వహించాలని, సాధారణ కాన్పులు జరిగేలా చూడాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులున్నారు.

పుట్టపాశంలో సీఐ 'పల్లె నిద్ర'

గోనెగండ్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పుట్టపాశం గ్రామంలో బుధవారం రాత్రి సీఐ విజయభాస్కర్ పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. రాత్రి గ్రామ పాఠశాలలో గ్రామ పెద్దలు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ కోరారు. గ్రామ ప్రజలకు పోలీసు చట్టాలు, కోర్టు న్యాయం పట్ల అవగాహన కల్పించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో కొంతమంది ఘర్షణలకు పాల్పడేందుకు చూస్తుంటారని వారి మాటలు నమ్మరాదన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జరుగుతూ ఉంటే వాటిని మా దృష్టికి తీసుకురావాలని గ్రామస్థులకు సూచించారు. ద్విచక్రవాహనాలలో ప్రయాణించే సమయంలో తప్పక రోడ్డు జాగ్రత్తలను పాటించాలని కోరారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొహర్రంను ప్రశాంతంగా జరుపుకోవాలి

కోసిగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మొహర్రంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోసిగి సీఐ మంజునాథ్ అన్నారు. బుధవారం కోసిగి సర్కిల్ పోలీస్ స్టేషన్‌కు అనుమతులకు వచ్చిన ప్రజలతో సీఐ మాట్లాడుతూ ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అల్లర్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ హనుమంతరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మంత్రాలయం, జూలై 2(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ అన్నారు. బుధవారం మంత్రాలయం రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు అధ్యక్షతన సైబర్ నేరాలు, మహిళలు, చిన్న పిల్లలపై ఆఘాయిత్యాలు, చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటివి మానుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ లోన్ వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి

ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు వినతి పత్రం ఇస్తున్న జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎస్సీ కార్పొరేషన్ లోన్ వెబ్‌సైట్ ఓపెన్ చేసి నేషనలైజ్‌డ్ బ్యాంకుల్లో, ఎన్ఎస్ఎఫ్‌డీసీ స్కీమ్‌ల కింద లోన్‌లు మంజూరు చేయాలని జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఆయన వెంట జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు బుజ్జిబాబు, సత్యానందం, శాంతి రాజు, రాజబాబు పాల్గొన్నారు.

చూడి-కరణి వరకు రోడ్డు వేయాలి

సచివాలయం ఉద్యోగికి వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

కౌతాళం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని చూడి గ్రామం నుంచి కరణి గ్రామానికి రోడ్డు వేయించాలని సీపీఎం మండల కన్వీనర్ ఈరన్న, సీనియర్ నాయకుడు మల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి చూడి సచివాలయం వద్ద నిరసన తెలిపారు. అంతకుముందు వీధిల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలు సుకున్నారు. అనంతరం సచివాలయానికి చేరుకొని ఉద్యోగికి వినతి పత్రం అందజేశారు. సీపీఎం నాయకులు రామాంజనేయులు, ఉలిగయ్య, బసవరాజు, ప్రకాష్, వీరేష్ పాల్గొన్నారు.

మెగా ప్లాంటేషన్‌ను విజయవంతం చేయండి

కోసిగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈ నెల 8న హరిత మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ఈశ్వరయ్య స్వామి అన్నారు. బుధవారం కోసిగిలోని ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఏపీవో ఖాలిక్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

'అక్షరమే అండగా.. పరిష్కారమే అజెండాగా..' కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్

సమస్యలన్నీ పరిష్కరిస్తా

పాల్గొన్న కాలనీ వాసులు

- ఏబీఎన్- ఆంధ్రజ్యోతి ఎప్పటికీ ప్రజాపక్షమే
- ప్రజా సమస్యలను గుర్తించి నా దృష్టికి తెచ్చారు
- రూ.కోట్లతో సమస్యల పరిష్కారం
- రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్
- నంద్యాలలో 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా..' సక్సెస్ మీట్
- భారీగా తరలివచ్చిన నందమూరినగర్ వాసులు
- 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

నంద్యాల, జూలై 2(ఆంధ్రజ్యోతి): 'నా దృష్టికి వచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తా.. నా సొంత నియోజకవర్గంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి చక్కని వేదికను ఏర్పాటు చేసి ప్రజల పక్షాన నిలవడం ఆనందంగా ఉంది. ప్రజల కోసం ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి నంద్యాలను ప్రగతిపథంలో నిలుపుతా.' అని రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడించారు. ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఓ బృహత్తర కార్యక్రమానికి ఇటీవల శ్రీకారం చుట్టింది. 'అక్షరమే అండగా.. పరిష్కారమే అజెండాగా..'

పేదలతో ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కరించే కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా జనవరి నెలలో ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నంద్యాలలోని 37,38 వార్డుల పరిధి నందమూరినగర్, వైఎస్సార్ నగర్‌లలో సమస్యలను గుర్తించి అక్కడ ప్రజలతో ప్రజావేదికను నిర్వహించింది. ఈ సందర్భంగా అప్పట్లో ప్రజాప్రతినిధులు, అధికారులను రప్పించి ప్రజల ఎదుటే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 38వ వార్డు పరిధి నందమూరి నగర్, వైఎస్సార్ నగర్‌లలో రూ.3కోట్ల వ్యయంతో స్థానిక ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో ..

మిగతా 6లో...

మంత్రి ఫరూక్‌కు స్వాగతం పలుకుతున్న కాలనీ వాసులు

ఆంధ్రజ్యోతితో సమస్యలు పరిష్కారం

అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా కార్యక్రమం వైఎస్సార్ కాలనీలో గత జనవరిలో నిర్వహించి పలు సమస్యలను గుర్తించి వెలుగులోకి తీసుకురావడంతో పరిష్కారమయ్యాయి. రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి కాలనీవాసులకు ఇబ్బంది లేకుండా చేశారు. ఇంటి పన్ను సమస్య మాత్రమే ఉంది. వెంటనే పరిష్కరించి పేదలకు అండగా ఉండాలని మంత్రి ఫరూక్‌ను కోరారు. ప్రజల పక్షాన నిలిచిన ఆంధ్రజ్యోతికి, సమస్యలను పరిష్కరించిన మంత్రికి కృతజ్ఞతలు.

● బుగ్గరాముడు, టీడీపీ వార్డు ఇన్‌చార్జి, వైఎస్సార్ కాలనీ

అర్హులకు ఇంటి పన్ను కల్పించాలి

కాలనీలో నివాసం ఉండే అర్హులైన ప్రతిఒక్కరికీ ఇంటి పన్ను సదుపాయం కల్పించాలి. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో పలు సమస్యలు పరిష్కారమయ్యాయి. మంత్రి ఫరూక్, ఆయన కుమారుడు ఫిరోజ్ సహకారంతో మా కాలనీలు మరింత అభివృద్ధి చెందాలి.

● శివనాగిరెడ్డి, వార్డు ఇన్‌చార్జి

ఇంటికి పన్ను వేయించండి

వేరే వాళ్ల దగ్గర నుంచి ఇంటి పట్టాను కొనుగోలు చేశాను. నా పేరు ఇంటి పట్టాతో పాటు ఇంటి పన్ను వచ్చేలా చూడాలని మంత్రిని కోరాను. గతంలో పలు మార్లు అడిగినా పట్టించుకోలేదు. ఆదేవిధంగా కాలనీలో రాత్రి వేళల్లో వైద్యులు ఉండటం లేదు. రాత్రి వేళ కూడా వైద్యం అందించేలా చూడాలని మంత్రిని కోరాను. దీంతో స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు.

●సావిత్రి

పారదర్శకంగా విచారణ జరపాలి

- గత ఏడాది కంటే తగ్గిన నేరాలు
- నేర సమీక్షలో ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

మాట్లాడుతున్న ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల టౌన్ జూలై 52 (ఆంధ్రజ్యోతి): పోలీసులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా కేసుల విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అర్థ సంవత్సరం నేరాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాదితో పోల్చితే నేరాలు చాలా వరకు తగ్గాయని అన్నారు. ప్రతి కేసులో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నేర నియంత్రణకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దొంగతనం కేసుల్లో చాలా వరకు రికవరీ చేసినట్లు చెప్పారు. అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకుని వారి నుంచి నగదును, బంగారాన్ని కూడా రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. అలాగే గంజాయి కేసుల్లో కూడా గతేడాది 58 మందిని అరెస్టు చేసి 42.4 కేజీల, 2025లో 20మందిని అరెస్టు చేసి 15 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లోక్ ఆదాలత్‌లో 3696 కేసులు పరిష్కారం చేశామన్నారు. సైబర్ క్రైంలో వెంటనే స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మందా జావళి, డీఎస్పీలు ప్రమోద్‌కుమార్, రామాంజినాయక్, సీఐలు జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్సీకి 28 మంది గైర్హాజరు

నంద్యాల హాస్పిటల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మెగా డీఎస్సీకి బుధవారం 28 మంది గైర్హాజరైనట్లు డీఈవో జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సెషన్‌లో ఏడుగురు, రెండో సెషన్‌లో ఆరుగురు, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజిలో మొదటి సెషన్‌లో ఆరుగురు, రెండో సెషన్‌లో ముగ్గురు గైర్హాజరైనట్లు తెలిపారు. రామకృష్ణ డిగ్రీ కాలేజిలో మొదటి సెషన్‌లో ఒకరు, రెండో సెషన్‌లో ఒకరు, రామకృష్ణ పీజీ కాలేజీలో మొదటి సెషన్‌లో ఇద్దరు, రెండో సెషన్‌లో ఇద్దరు పరీక్షకు గైర్హాజరైనట్లు డీఈవో తెలిపారు. బుధవారం నిర్వహించిన పరీక్షలో మొదటి సెషన్‌లో 695 మందికిగా 679మంది, రెండో సెషన్‌లో 696 మందికి గాను 684మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. జూన్ 6నుంచి జూలై 2వ తేదీ వరకు నంద్యాల జిల్లాలో 5 పరీక్ష కేంద్రాల్లో డీఎస్సీ-2025 పరీక్షలు నిర్వహించామని చెప్పారు.

కోవెలకుంట్ల మండలం గుల్లదుర్తిలో 'సుపరిపాలన తొలి అడుగు' కరపత్రాలను అందజేస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

నంద్యాల పట్టణంలో పర్యటిస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్

ప్రజాపాలనపై తొలిఅడుగు

- ఇంటింటికి వెళ్లిన ప్రజాప్రతినిధులు
- ప్రభుత్వ విజయాలను వివరించిన నేతలు

నంద్యాల, జూలై2(ఆంధ్రజ్యోతి): ఏడాది పాలనలో సాధించిన విజయాలపై చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బుధవారం నుంచి శ్రీకారం చుట్టింది. నెలరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. జిల్లాలోని మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లారు. వైసీపీకి 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పినా ఏడాది తిరగకముందే కూటమి ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని నేతలు ఎండగట్టారు. పింఛన్ల పెంపు, తల్లికి వందనం, దీపం-2 కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు... ఇలా ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటినీ అమలు చేస్తున్నామని ప్రజలకు వివరించారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ నంద్యాల పట్టణంలోని 24వ వార్డులోని సాయిబాబానగర్‌లో ఇంటింటికి వెళ్లారు. ప్రజల సమస్యలను యాప్‌లో నమోదు చేసుకున్నారు. అంతటితో ఆగకుండా ఓ మహిళ తన ఇంటి ముందుకు చిన్నారికి స్నానం చేయిస్తుండగా.. మంత్రి సైతం సదరు చిన్నారికి స్నానం చేయించడం ఆకట్టుకుంది. రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని కోవెలకుంట్ల మండలం గుల్లదుర్తి గ్రామంలో ఇంటింటికి వెళ్లారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. అనంతరం రూ.40లక్షలతో నిర్మించిన తాగునీటి వాటర్‌ప్లాంట్‌తో పాటు సీసీ రోడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి డోన్ పట్టణ పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు కూటమి సంక్షేమాన్ని వివరించారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లిలో ఇంటింటికి వెళ్లి జరిగిన అభివృద్ధిని వివరించారు. ఎంపీ బైరెడ్డి శబరి, అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ కలిసి నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆహోబిళం లక్ష్మీ నరసింహా దర్శించుకుని 'సుపరిపాలనతో.. తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు మండలం ఇందిరేశ్వరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాలను వివరించారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని ఇచ్చింది.

నెరవేరిన కర్నూలు జిల్లా వాసుల కల

7

విజయవాడ- కర్నూలు విమాన సర్వీసు ప్రారంభం

కర్నూలులో ల్యాండ్ అవుతున్న విమానం

సమయపాలన పాటించకపోతే చర్యలు: డీఎంహెచ్‌వో

రేవనూరు పీహెచ్‌సీలో రికార్డును పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

నంద్యాల హాస్పిటల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య సిబ్బంది సమయపాలన తప్పని సరిగా పాటించాలని, లేకపోతే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ హెచ్చరించారు. రేవనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారంఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న రోగులకు అందే సేవల గురించి, చికిత్సల విషయంలో వైద్య సిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు? అని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐఈసీ మెటీరియల్ ప్రదర్శనను అవగాహన కోసం ప్రజలు, రోగులకు అందుబాటులో ఉండేలా ప్రదర్శించాలని ఆదేశించారు. మందుల గదిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎన్‌సీడీ-సీడీ సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసి సర్వే నిర్వహించడంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలుగొట్ల గ్రామంలో వీహెచ్‌సీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఏకకాలంలో ఏసీబీ దాడులు

- ఆళ్లగడ్డ విద్యుత్ డీఈ బంధువుల ఇళ్లల్లో సోదాలు
- విలువైన ఆస్తి పత్రాలు స్వాధీనం
- ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో రవికాంత్ చౌదరి అరెస్టు

విలువైన పత్రాలు తీసుకెళ్తున్న ఏసీబీ అధికారులు

నంద్యాల టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రుద్రవరం మండలంలోని చిన్నకంబలూరు చెందిన ఆచారి ఈనెల 16వ తేది ఫిర్యాదు చేయడంతో అదేరోజు ఆళ్లగడ్డ విద్యుత్ డీఈ రవికాంత్ చౌదరి లంచం తీసుకున్న కేసులో ఏసీబీ ట్రాప్ చేసి అరెస్టు చేశారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. ఇటీవలే రవికాంత్ చౌదరి భార్య బ్యాంకు లాకర్‌లో సుమారుగా 2.8 కేజీలు గ్రాముల బంగారు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే మళ్లీ బుధవారం ఏసీబీ డీఎస్పీ సోమన్న ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో బెంగళూరు, చిత్తూరు, నంద్యాల, ఆళ్లగడ్డ, శాంతినగర్, రైతునగర్‌లోని రవికాంత్ చౌదరి బంధువుల ఇళ్లల్లో సోదాలు చేశారు. విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ చెప్పారు. లంచం కేసులో రవికాంత్ చౌదరి బెయిల్‌పై ఉన్నారని, అయితే ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో బుధవారం మళ్లీ అరెస్టు చేశామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

మైనింగ్ గద్దలు..!

అప్పులు చేసి బోరుబావులు తవ్వుకున్నారు.. పాతాళ గంగమ్మ కరుణించింది.. మిరప, పత్తి, మొక్కజొన్న, టమోటా, ఉల్లి వంటి పంటలు సాగుచేస్తున్నారు. పచ్చని పైర్లతో కళకళలా డుతున్న పంట చేలల్లో మైనింగ్ పెద్దలు వాలిపోయారు. తాతల కాలం నుంచి ఈ భూముల్నే నమ్ముకొని జీవనం సాగిస్తున్నాం.. ఇప్పుడు మైనింగ్ లీజులు అంటూ ఎవరో వచ్చి పంట పొలాల నుంచి వెళ్లిపొమ్మంటే ఎక్కడి పోతాం..? మా భూములను వదులుకునే ప్రసక్తే లేదని రైతులు అంటున్నారు. 2009లో కర్నూలుకి చెందిన 'కిరణ్ ఇండస్ట్రిస్'కు యాపర్లపాడు రెవెన్యూ గ్రామం పరిధిలో సర్వే నంబరు 238/ఏలో ఐరన్ ఓర్ తవ్వకాల కోసం 180 ఎకరాలు (72 హెక్టార్లు) ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. 16 ఏళ్ల తరువా త ఆ సంస్థ యజమాని వీవీ సీతారామయ్య వచ్చి ఈ భూములు మైనింగ్ లీజు ఉందని.. ఖాళీ చేసి వెళ్లిపోవాలనడంతో పుల్లగుమ్మి గ్రామ రైతులు కన్నీరు పెడుతున్నారు. మైనింగ్ లీజుకు ఇచ్చిన భూమెంత..? అసైన్‌మెంట్ చేసిన భూమి ఎంత..? రెవెన్యూ అధికారులు అక్రమంగా పట్టాలు జారీ చేసిందెంత..? వంటి వివరాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

- యాపర్లపాడులో 131 ఎకరాలు పేదలకు పంపిణీ
- అక్కడే కిరణ్ ఇండస్ట్రిస్‌కు 180 ఎకరాలు మైనింగ్ లీజ్
- 16 ఏళ్ల తరువాత వచ్చిన లీజుదారుడు
- అన్యాయమైపోతాం అంటున్న సామాన్య రైతులు

కర్నూలు/వెల్దుర్తి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండలం యాపర్లపాడు గ్రామంలో ఆర్ఎస్ఆర్ రెవెన్యూ రికార్డులు ప్రకారం సర్వే నంబరు 238/ఏలో 724.84 ఎకరాలు ప్రభుత్వం భూమి ఉంది. కొంత భాగంగా సాగుకు అనుకూలమైతే మరికొంత భూభాగం ఐరన్‌ఓర్ మైనింగ్‌కు అనుకూలంగా ఉందని అధికారులు పేర్కొంటున్నారు. 1971లో ప్రభుత్వం రైట్ ఆఫ్ రికార్డ్స్ (ఆర్ఓఆర్) తీసుకొచ్చింది. సాగు భూములను రైతుల పేరిట రెవెన్యూ రికార్డులో నమోదు చేశారు. అంతకు పూర్వం నుంచే సమీపంలోని వెల్దుర్తి మండలం పుల్లగుమ్మికి చెందిన పేదలు ప్రభుత్వం భూములను సాగుచేసుకుంటున్న 41 మంది రైతులను గుర్తించి ఆర్ఓఆర్ రికార్డుల్లో నమోదుచేశారు. మరో 83మంది పేదలు అర్థ ఎకర, ఎకరం, రెండెకరాలు చొప్పున 131.25 ఎకరాలు సాగు చేసుకుంటున్నా రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాలేదు. 2005లో ఆనాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వంలో 131 ఎకరాల ప్రభుత్వ భూమిని అసైన్‌మెంట్ చేసి 2005 జనవరి 19న పేజ్-1 కింద 49 మంది పేదలకు 74.80 ఎకరాలు, అదే ఏడాది పేజ్-2 కింద 22 మందికి 39.35 ఎకరాలు, 2006 అక్టోబరు 24న నాలుగో విడత భూ పంపిణీలో 12 మంది కూలీలకు 17.10 ఎకరాలు డి-పట్టా ఇచ్చారు. అంటే.. ప్రభుత్వం అసైన్మెంట్ చేసి 131.25 ఎకరాలు పేదలకు భూయాజమాన్యం హక్కు కల్పించింది. ఆ భూముల్లో పచ్చని పైర్లు ఉన్నాయి.

సాగు చేసిన టమోటా పంట

వాలిపోయిన మైనింగ్ పెద్దలు

యాపర్లపాడు రెవెన్యూ గ్రామం సర్వే నంబరు 238/ఏలో ఐరన్‌ఓర్ మైనింగ్ లీజు కోసం కర్నూలు నగరం విఠల్‌నగర్‌కు చెందిన కిరణ్ ఇండస్ట్రీస్ యజమాని వీవీ సీతారామయ్య 2004లో గనులు భూగర్భ వనరుల శాఖకు దరఖాస్తు చేశారు. 2009లో మైనింగ్ శాఖ అధికారులు ఐరన్ ఓర్ తవ్వకాల కోసం 180ఎకరాలు (72 హెక్టార్లు) లీజు ఇచ్చారు. హెక్టారుకు రూ.6వేలు చొప్పున ఏటా దాదాపు రూ.5లక్షలు లీజు అమౌంట్ చెల్లిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. 2009 నుంచి 2025-26 వరకు 9,200 మెట్రిక్ టన్నులు ఐరన్‌ఓర్ తవ్వకాలకు పర్మిషన్ తీసుకున్నారు. మొదట్లో ఐరన్‌ఓర్ తవ్వకాలు చేపట్టిన కంపెనీ తరువాత ఆపేసింది. దాదాపు 15ఏళ్ల తరువాత ఇప్పుడొచ్చి ఈభూముల్లో మైనింగ్ లీజు ఉంది.. వెళ్లిపొమ్మని కిరణ్ ఇండస్ట్రిస్ యజమాని వీవీ సీతారామయ్య అంటున్నారు. సాగులో ఉన్న పేద రైతులకు ఏ మాత్రం చెప్పకుండా ఏకంగా ఎక్స్‌క వేటర్‌తో రహదారి పనులు చేపట్టడంతో రైతులు ఆందోళనకు దిగారు. ఎక్కడి పనులు అక్కడే ఆపేశారు. మా భూములను మైనింగ్ పెద్దల నుంచి కాపాడండి అంటూ ఏకరువు పెడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో

మిగతా 6లో...

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి

మంత్రితో ఆంధ్రజ్యోతి సిబ్బంది

మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్

సమస్యలన్నీ పరిష్కరిస్తా: మంత్రి

5వ పేజీ తరువాయి

విజయోత్సవ సభ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రితో పాటు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, నగర కమిషనర్ శేషన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జనవరిలో 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా..' కార్యక్రమం నిర్వహించి ఈ రెండు కాలనీల్లో పలు సమస్యలను వెలుగులోకి తెచ్చిందన్నారు. వచ్చిన సమస్యలను నగర పాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సుమారు రూ.3 కోట్లతో నందమూరినగర్, వైఎస్సార్ నగర్ పరిధిలోని రోడ్లు, 25 డ్రైనేజీలను నిర్మించామన్నారు. భవిష్యత్‌లో రూ.3 కోట్లతో కుందునది బ్రిడ్జి నిర్మాణం చేస్తామన్నారు. అదేవిధంగా నందమూరినగర్‌లో రూ.90 లక్షలతో సీసీ రోడ్డు, వైఎస్సార్‌నగర్‌లో రూ. 60 లక్షలతో సీసీ రోడ్డును కూడా వేయడం జరుగుతుందన్నారు. రూ.9 లక్షలతో శ్మశాన వాటిక పనులకు టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ పార్కు సదుపాయం కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటి పన్నులు రశీదులు ఇస్తామన్నారు. ప్రధానంగా ఈ రెండు కాలనీల్లో ప్రజలకు రక్షణగా 4వ పట్టణ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ కాలనీల్లో సమస్యలను విడతల వారిగా పరిష్కారిస్తామన్నారు. సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రతి వార్డు, గల్లీలోను రోడ్డు, డ్రైనేజీలు వేస్తామన్నారు. వచ్చే ఆరు నెలల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసి వార్డులో సమస్యలు లేకుండా చేస్తామన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించే ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ వార్తలే కాదు.. ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఇప్పటికే గుర్తించిన పలు సమస్యలను పరిష్కారించామన్నారు. అనంతరం కాలనీ ప్రజలు తెలియజేసిన ఫిర్యాదులను మంత్రి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, ఆంధ్రజ్యోతి మేనేజర్ ఆకుల లక్ష్మణ్, ఎడిషన్ ఇన్‌చార్జి చల్లా నవీన్ కుమార్ నాయుడు, డీసీఎం సోమశేఖర్ రెడ్డి, ఏడీవీటీ ఇన్‌చార్జి గోపాల్, ఏబీఎన్ సుంకన్న, నంద్యాల స్టాఫ్ రిపోర్టర్ చదువుల గోపాలకృష్ణ, వార్డు ఇన్‌చార్జిలు బుగ్గరాముడు, శివనాగిరెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు ఖలీల్, సీనియర్ న్యాయవాది బాబురావు, మహిళా అధ్యక్షురాలు విజయగౌరి, ఉషారాణి, యువనాయకుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌లో సిబ్బంది కొరత

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి తలపెట్టిన అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా కార్యక్రమంలో పేద ప్రజలకు ఎంతో దోహదపడింది. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్యలు పరిష్కారమయ్యాయి. వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సిబ్బంది కొరత ఉంది.. పరిష్కరించాలి. - విజయగౌరి

● పేద విద్యార్థులకు అండగా

కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో పేద విద్యార్థులకు ఎంతో అండగా ఉంది. పేద తల్లిదండ్రులు సైతం ఎంతో సంతోషిస్తున్నారు. ఇదే తరహాలో పేద ప్రజల సమస్య పరిష్కారం కోసం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కూడా తమ వంతు సాయంగా కార్యక్రమాలు చేయడం అభినందనీయం. - ఉషారాణి

● ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం

సీఎం చంద్రబాబు అందించిన తల్లికి వందనంతో మా ముగ్గురు పిల్లలకు రూ.39 వేలు పడింది. కూటమి ప్రభుత్వానికి ఎప్పటికి మా కుటుంబం రుణపడి ఉంటుంది. పేద పిల్లల చదువుకు ఎంతో ఉపయోగకరం. - పద్మ

● కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలి

వైఎస్సార్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలి. వైఎస్సార్‌నగర్ మెయిన్‌రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. దొంగతనాలు జరగకుండా పోలీసు నిఘా పెంచాలి. వీధిలైట్లు ఏర్పాటు చేయాలి. క్రైస్తవులు కూటమి ప్రభుత్వం కోసం ప్రార్థనలు చేశాం.
- సురేష్‌కుమార్, ఫాస్టర్

● సమస్యల పరిష్కార వేదిక : ఖలీల్

ప్రజలకు.. ప్రభుత్వానికి వారదిగా ఉండటంతో పాటు సమస్యలను గుర్తించి.. వాటి పరిష్కారం కోసం నడుంబిగించి ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు. పేదల సమస్యలను తీర్చడం కోసం ఏర్పాటు చేసిన చక్కని వేదిక ఇది. వైఎస్సార్‌నగర్, నందమూరి నగర్‌లో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలు కూడా పరిష్కారం కావడం సంతోషంగా ఉంది.

● పింఛన్ ఇప్పించండి సార్ : హుస్సేన్ బీ

నా భర్త చనిపోయి ఏడాది కావస్తోంది. ఇప్పటి వరకు పింఛన్ రాలేదు. మాపై దయవుంచి నాకు పింఛన్ వచ్చేలా చూడాలని మంత్రిని కోరారు. దీంతో మంత్రి స్పందించి సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కారించాలని ఆదేశించారు.

తల్లికి వందనం కోల్పోయాను: శివ

నా పేరు మీద నా ఇంటికి మూడు పన్నులు వేయడంతో నా పిల్లలకు తల్లికి వందనం కింద నగదు జమ కాలేదు. అధికారులు చేసిన తప్పునకు మాకు తల్లి వందనం రాకుండా పోయింది. కాబట్టి మా సమస్యను పరిష్కారించాలని మంత్రిని కోరారు.

ఇది ఏం ఫోన్.. బాగుంది..!

సెల్‌ఫోన్‌పై మంత్రి ఫరూక్ ఆసక్తి

నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్‌లో ప్రజల నుంచి రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ బుధవారం సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఓ మహిళ వినియోగిస్తున్న సెల్‌ఫోన్‌పై ఆసక్తి కనబరిచారు. పసుపు కలర్‌లో ఉన్న ఆ ఫోన్ సాధారణంగా మనం వాడే స్మార్ట్‌ఫోన్ కన్నా విభిన్నంగా ఉంది. మహిళ చేతిలోని ఫోన్‌ను మంత్రి ఫరూక్ అడిగి తీసుకుని మరీ పరిశీలించారు. 'ఏం ఫోన్ అమ్మా ఇది. చాలా బాగుందే. ఎక్కడ కొన్నావ్..' అంటూ ఆ ఫోన్‌పై ఆరా తీశారు. దీంతో ఆమె 'ఇది చైనా ఫోన్ సార్.. వెయ్యి రూపాయలు' అనగానే మంత్రి కాసేపు అవాక్కయ్యారు. 'బాగుందమ్మా.. సెల్‌ఫోన్ సూపర్' అంటూ ప్రశంసించారు.
- నంద్యాల హాస్పిటల్ (ఆంధ్రజ్యోతి)

పార్కుల అభివృద్ధికి చర్యలు

● రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం శాఖ మంత్రి టీజీ భరత్

ఉద్యానవనాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఎంపీ బి. నాగరాజు

కర్నూలు న్యూసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని పార్కుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం 16వ వార్డు బుధవారపేటలోని దామోదరం సంజీవయ్య మైదానంలో నడకబాట, ఓపెన్ జిమ్, కిడ్స్‌ప్లే, పచ్చదనం, సుందరీకరణ పనులను మంత్రి టీజీ భరత్, ఎంపీ నాగరాజు, నగరపాలక కమిషనర్ రవీంద్ర బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ బుధవారపేట ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ సేద తీరేందుకు ఒక్క ఆహ్లాదకరమైన ప్రదేశం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచు కుని చేపల గుంత మైదానంలో రూ.3.14 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నగర పరిధిలో పచ్చదనం పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, ఈవర్షా కాలంలో 4800 మొక్కలు కార్పొరేషన్ ద్వారా నాటించినట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎస్.శివమ్మ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డా.కే.విశ్వేశ్వరరెడ్డి, డీఈఈ మనోహర్‌రెడ్డి, ట్రైనీ ఏఈ రామ్మోహన్ పాల్గొన్నారు.

6న అండర్-14 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక

కర్నూలు న్యూసిటీ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరిగే సౌత్‌జోన్ అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంటులో పాల్గొనే అండర్-14 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక 6వ తేదీన నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి దేవేందర్‌గౌడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు డీఎస్ఏ స్టేడియంలోని కర్నూలు క్రికెట్ అసోసియేషన్ నెట్స్‌లో ఎంపిక నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. 1-9-2011తరువాత జన్మించిన వారు ఎంపికకు అర్హులని, ఒరిజినల్ జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డుతో రావాలని సూచించారు. ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు ప్రైవేటు పాఠశాలలు బంద్

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు గురువారం బంద్‌కు పిలుపు నిచ్చా యి. ఆర్‌టీఈ 12(1) చట్టం సీట్ల కేటాయింపులు అసంబద్ధంగా ఉన్నాయంటూ ఫెడరేషన్ ఆఫ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా ఆపుస్మా రాష్ట్ర ప్రతినిధి ఎస్. శ్రీనివాస రెడ్డి, ఆపుస్మా జిల్లా అధ్యక్షుడు బి. వాసుదేవయ్య మాట్లాడుతూ ఆర్‌టీఈ చట్టంకు ప్రైవేటు పాఠశాలలు వ్యతి రేకం కాదని, దీనిన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలలో సీట్లు పొందిన విద్యార్థులు ఫీజు బకాయిలు మూడేళ్ల నుంచి పెండింగ్ ఉన్నాయని, వాటిని ఎప్పుడు చెల్లిస్తారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. ఈచట్టం కింద సీట్లు అలాట్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులు ఫేక్ సర్టిఫికెట్లను తీసుకు వస్తున్నారని వివరించారు. ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ధర్నాలు, రాస్తారోకోలు లేకుండా శాంతియుతంగా స్కూళ్ల బంద్ చేసి విద్యాశాఖాధికారులకు, కలెక్టర్‌కు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందిస్తామని వారు వివరించారు.

మైనింగ్ గద్దలు..!

5వ పేజీ తరువాయి

జాయింట్ కలెక్టర్ బి.నవ్యకు ఫిర్యాదు చేశారు. మైనింగ్ లీజ్ యాక్ట్ ప్రకారం రైతువారి పట్టా భూములైనా, డి-పట్టా భూముల్లోనైనా మైనింగ్ లీజు తీసుకుంటే ఆ రైతులను సంప్రదించి భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించి మైనింగ్ చేసుకోవచ్చని మైనింగ్ అధికారులు అంటున్నారు. లేదంటే రెవెన్యూ అధికారుల ద్వారా భూ సేకరణ చేయించి ఆ తరువాతే మైనింగ్ కార్యకలాపాలు చేయాల్సి ఉంది. ఇందుకు విరుద్ధంగా ఎక్స్‌కవేటర్లు పొలాల్లో దింపడంతో ఎక్కడ మా భూములు పోతాయోనని ఆందోళన చెందుతున్నారు. మైనింగ్ పెద్దల నుంచి మా భూములు కాపాడాలని వేడుకుంటున్నారు.

అక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు

ఖాళీ భూమే కాదని కన్నేశారు.. రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కొందరు అక్రమంగా తమ పేరిట ఆన్‌లైన్లో నమోదు చేసుకున్నారు. 2010-13 మధ్యలో 15 మంది 40-45 ఎకరాలకు డి-నమూనా పట్టాలు తీసుకుంటే.. మరో పది మందికిపైగా ఎలాంటి పట్టాలు లేకుండా రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై సుమారుగా 35ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌లైన్‌లో తమ పేరిట నమోదు చేయించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

సాగు చేసిన ఉల్లి పంట

సాగు చేసిన పత్తి పంట

పొలాలు వదలం..

మాకు 2.70 ఎకరాలు ఉంది. బోరుబావి తవ్వకొని టమోటా, మిరప పంటలు సాగు చేసి జీవిస్తున్నాం. ముత్తాతల కాలం నుంచి వచ్చిన భూమి ఇది. ఎకరం రూ.15 లక్షలు పలుకుతుంది. ఇప్పుడొచ్చి మైనింగ్ లీజు ఉందంటే ఎక్కడి పోతాం. పొలాలు వదిలివెళ్లే ప్రసక్తే లేదు.
● బి.రాముడు, పుల్లగుమ్మి గ్రామం, వెల్దుర్తి మండలం

ఆత్మహత్యలే శరణ్యం

మాకున్నది 2.11 ఎకరాల భూమే. మూడు తరాలుగా మావంశీయుల ఆధీనంలో ఉంది. బోరుబావులు తవ్వకొని పత్తి, మిరప, కంది సాగుచేస్తున్నాం. కుటుంబం మొత్తం ఈ పొలంలో పనిచేసి జీవిస్తున్నాం. మైనింగ్ అంటూ మా పొట్టకొడితే ఆత్మహత్యలే శరణ్యం.
● తలారి నాగరాజు, పుల్లగుమ్మి

విచారణ చేస్తున్నాం

కల్లూరు మండలం యాపర్లపాడు రెవిన్యూ గ్రామం సర్వే నంబరు 238/ఏలో 724.84 ఎకరాలు ఉంటే.. అందులో 131.25 ఎకరాలు అసైన్మెంట్ చేసి 2005, 2006లో మూడు విడతల్లో 83 మంది పేదలకు డి-పట్టా జారీ చేశారు. 1971కి ముందే మరో 41 మంది రైతులు సాగులో ఉన్నట్లు ఆర్‌ఓఆర్‌లో నమోదు చేశారు. అదే సర్వే నంబరులో 72 హెక్టార్లు కిరణ్ ఇండస్ట్రీస్‌కు లీజుకు ఇచ్చారు. అసైన్‌మెంట్ చేసిన భూములు, మైనింగ్ లీజుకు ఇచ్చిన భూములు ఒకటేనా? వేరు వేరు ప్రాంతాల్లో ఉన్నాయా? క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా అధికారులకు నివేదిక ఇస్తాం. డి-పట్టా పొందిన రైతులకు న్యాయం చేస్తాం.
● నాగరాజు, తహసీల్దారు, కల్లూరు

72 హెక్టార్లకు మైనింగ్ లీజ్ ఉంది

యాపర్లపాడు రెవెన్యూ గ్రామం పరిధిలో సర్వే నంబరు 238/ఏలో 72 హెక్టార్లు కిరణ్ ఇండస్ట్రీస్ సంస్థకు ఐరన్ ఓర్ మైనింగ్ లీజుకు తీసుకున్నారు. 2004లో దరఖాస్తు చేస్తే. 2009లో లీజు అనుమతులొచ్చాయి. ఆ రోజు నుంచి క్రమం తప్పక లీజు అమౌంట్ చెల్లిస్తున్నారు. 2015లో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు 2059 వరకు లీజు ఉంది. ప్రైవేటు, ప్రభుత్వ డి-పట్టా భూముల్లో మైనింగ్ లీజు ఇవ్వవచ్చు. లీజు సంస్థ సంబంధిత భూ యజమానితో చర్చించి ప్రభుత్వ నిబంధనలు మేరకు భూ నష్టపరిహారం చెల్లించి మైనింగ్ చేసుకోవచ్చు.
● రవిచంద్ర, డీడీ, గనులు భూగర్భ వనరుల శాఖ, కర్నూలు

మద్యం అమ్మకాల్లో టాప్

● నవోదయంతో సారా అంతం చేస్తాం
● పక్క రాష్ట్రాల మద్యంతో ఇబ్బందేమీ లేదు
● ఎక్సైజ్ సూపరింటెండెంట్ మచ్చా సుధీర్‌బాబు

కర్నూలు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 26జిల్లాలో మద్యం అమ్మకాల్లో కర్నూలు మొదటి స్థానంలో ఉందని ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మచ్చా సుధీర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 18 శాతం అమ్మకాలు పెరగ్గా ఒక్క కర్నూలు జిల్లాలోనే అమ్మకాలు పెరుగుదలపై తీసుకుంటున్న చర్యలతో పాటు జిల్లాలో ఎక్సైజ్ శాఖ చేపడుతున్న పలు అంశాలను 'ఆంధ్రజ్యోతి'తో వెల్లడించారు.

ప్రశ్న: మద్యం అమ్మకాలపై ఏమైనా టార్గెట్ పెట్టారా?

జవాబు: నాణ్యమైన మద్యం, రెండు రాష్ట్రాలకు సరిహద్దు జిల్లా కావడంతో వ్యాపా రం బాగానే ఉంది. గత ఏడాది జూన్‌లో రూ.56.76 కోట్లు జరగ్గా, ఈ ఏడాది అదే నెలలో రూ.97.78కోట్ల అమ్మకాలతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచాం.

ప్రశ్న: 'నవోదయం' అమలు ఎలా ఉంది?

జవాబు : సారా తయారీ, అమ్మకాలకు దూరంగా ఉంటున్న 246 మందిని గుర్తిం చగా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ డీఆర్‌డీఏ, డ్వామా అధికా రులను ఆదేశించారు. జిల్లాలో 110 సారా ప్రభావిత గ్రామాలుండగా 72 నాటు సారా రహిత గ్రామాలుగా కలెక్టర్ ప్రకటించారు. సారా తయారీచేసే తండాలు, ప్రభావిత ప్రాంతాలపై నిరంతరం పర్యవేక్షణ, దాడులతో పాటు పీడీ యాక్టులు నమోదు చేసి సారాపై ఉక్కుపాదం మోపుతున్నాం.

ప్రశ్న: ఎక్సైజ్ ఐ యాప్ ఎలా పనిచేస్తుంది?

జవాబు : ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా మద్యం దుకాణాలపై నియంత్రణ, నిత్యం పర్యవేక్షణ ఉంటుంది. సిబ్బంది నిత్యం వాటిపై నిఘా ఉంచుతారు. సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి రాష్ట్రస్థాయి కమిషనర్ కార్యాలయంతో అనుసంధానం ఉంటుంది. అక్కడి నుంచి పర్యవేక్షిస్తూ పారదర్శకంగా ముందుకు వెళ్తారు.

ప్రశ్న: పక్క రాష్ట్రాల మద్యం జిల్లాపై ప్రభావం ఉందా?

జవాబు: సరిహద్దు నియోజకవర్గాల్లో అక్రమ మద్యం ప్రభావం కాస్త ఉన్నప్పటికి.. పక్కరాష్ట్రాల్లో మద్యం అమ్మకాల ధరలు ఎక్కువగా ఉండటం.. పైగా రాష్ట్రంలో నాణ్యమైన మద్యం అందుబాటులోకి ప్రభుత్వం తీసుకురావడంతో అక్రమ రవాణా దాదాపుగా తగ్గిందనే చెప్పాలి.

లా సెమిస్టర్ ఫలితాలు విడుదల

కర్నూలు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాయలసీమ యూనివ ర్సిటీ పరిధిలో జూన్‌లో నిర్వహించిన లా 3, 5వ సంవత్సరం 6, 5, 10 రెగ్యులర్, సప్లమెంటరీ సెమిస్టర్ల ఫలితాలను ఉపకులపతి వి. వెంకట బసవరావు విడుదల చేశారు. రెగ్యులర్ 6వ సెమిస్టర్లో 204కు 193, 10వ సెమిస్టర్లో 29కి 26 మంది, సప్లిమెంటరీ విభాగంలో 6వ సెమిస్టర్లో 30 మంది పరీక్షలు రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించారు. 10వ సెమిస్టర్లో ఇద్దరు హాజరు కాగా ఉత్తీర్ణత సాధించలేకపోయారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 9, బైపీసీలో 10, సీఈసీ విభాగంలో 20 సీట్లు ఖాళీలున్నాయని, మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి గల మైనార్టీ విద్యార్థులు నేరుగా కళాశాలకు వచ్చి సంప్రదించాలన్నారు.

సీమ ప్రాజెక్టుపై వివక్ష తగదు!

● కాలువలకు తక్షణమే సాగునీరు ఇవ్వాలి
● కర్నూలు సీఈ కార్యాలయం ముట్టడిలో బొజ్జా దశరథరామిరెడ్డి

ఎస్ఈ బాలచంద్రరెడ్డికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

కర్నూలు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వానికి రాయలసీమ ప్రాజెక్టులపై వివక్ష తగదని, తక్షణమే కాలువలకు సాగునీరు విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలులోని జలవనరుల శాఖ సీఈ కార్యాలయాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రైతులు ముట్టడించారు. సాగునీటి కోసం గళమెత్తారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ కరువు సీమ మెట్ట పొలాలను ఎండబెట్టి విద్యుత్ ఉత్పత్తి పేరిట దిగువకు నీరు తరలిస్తున్నారని విమర్శించారు. శ్రీశైలం జలాశయానికి వరద భారీగా ఉందని, 875.60 అడుగుల్లో 166.31 టీఎంసీలు వరద చేరడమే కాకుండా 64 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంటే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా తెలుగుగంగ, గాలేరు-నగరి, ఎస్సార్బీసీ కాలువలకు, మాల్యాల లిఫ్ట్ ద్వారా హంద్రీనీవా కాలువకు సాగునీరు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం 854 అడుగుల లెవల్ దాటిన తర్వాత వరద జలాలను పోతిరెడ్డిపాడు నుంచి తీసుకునే అకాశం ఉన్నా ఎందుకు సీమ ప్రాజెక్టులకు ఇవ్వడం లేదని అడిగారు. తుంగభద్ర డ్యాం గేట్లు ఎత్తి నదికి నీరు వదిలేస్తున్నా కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎల్లెల్సీ, హెచ్చెల్సీ ద్వారా ఇవ్వకపోవడం కంటే అన్యాయం ఏముంటుందని అన్నారు. వర్షాభావం దృష్ట్యా ముందుగానే తుంగభద్ర డ్యాం నుంచి ఎల్లెల్సీ, హెచ్చెల్సీ కాలువలకు, శ్రీశైలం ఎగువన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సీమ కాలువలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాస్తే ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా, తుంగభద్ర జలాలు సముద్రం పాలు చేస్తూ కరువుసీమకు ఇవ్వాల్సిన నీరు ఇవ్వడం లేదని అన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మతులు చేసి కాపాడాలని డిమాండ్ చేశారు. సీపీఐ చేతివృత్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. రామాంజనేయులు ప్రభుత్వం కాలువకు సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకుడు మహ్మద్ మియా, రామ్మోహన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వైఎన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎస్ఈ బాలచంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ఫ్యాకల్టీ నియామకాలు లేని కళాశాలలు

కాంట్రాక్ట్, గెస్ట్ లెక్చరర్లతోనే బోధన

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేసిందేగాని, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించలేదు. గత 16 సంవత్సరాల నుంచి అధ్యాపకులను నియమించడంలో ప్రభుత్వం విస్మరించిందనే విమర్శలు ఉన్నాయి. సంయుక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్న సమయంలో 2009- 2010 సంవత్సరంలో అస్పరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైంది. ఈ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యార్థులు 148 మంది చదువుకుంటున్నారు. అలాగే, 2014-2015 సంవత్సరంలో కర్నూలు నగరంలో ప్రభుత్వ మైనార్టీ(ఉర్దూ) జూనియర్ కళాశాల మంజూరైంది. ఈ కళాశాలలో 171 మంది విద్యార్థులు ఉన్నారు. 2019-2020 సంవత్సరంలో నందవరం మండలం నాగలదిన్నెలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేశారు. ఈ కళాశాలలో 120 విద్యార్థులు ఉన్నారు. ఈ ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులంతా పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే. ప్రభుత్వాలు మారుతున్నా ఈ కళాశాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. అస్పరి, నందవరం మండలాలల్లో చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లుతుంటారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కూడ వలసలకు తీసుకెళ్తుంటారు. దీంతో డ్రాపౌట్స్ అధికంగా ఉంటుంది. ఈ కళాశాలల్లో రెగ్యులర్ స్టాఫ్ ఉన్నట్లయితే, అడ్మిషన్ల సంఖ్య పెరుగుతుంది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఒక్కొక్క కళాశాలలో 12 మంది అధ్యాపకులు, నలుగురు నాన్ టీచింగ్ సిబ్బంది ఉండాలి. ఒక్క రెగ్యులర్ పోస్టును కూడ నియమించలేదు. అయితే, కాంట్రాక్ట్, గెస్టు ఫ్యాకల్టీ చేత విద్యార్థులకు క్లాసులను బోధిస్తున్నారు.

త్వరలో ఫ్యాకల్టీని నియమిస్తారు

రాష్ట్రప్రభుత్వం త్వరలో ఈ కళాశాలలకు ఫ్యాకల్టీని నియమించేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇటీవల పదోన్నతులు, అధ్యాపకుల బదిలీలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లోని అదనపు స్టాఫ్‌ను అవసరం ఉన్నచోటుకు సర్దుబాటు చేసేందుకు ఇంటర్మీడియట్ బోర్డు రాష్ట్రస్థాయి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఒక్కొక్క కళాశాలకు 12 మంది అధ్యాపకులు అవసరం ఉంది.
- కర్నూలు డీఐఈఓ సురేష్ బాబు

నెరవేరిన కర్నూలు జిల్లా వాసుల కల

విజయవాడ- కర్నూలు విమాన సర్వీసు ప్రారంభం

విజయవాడ నుంచి కర్నూలు ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయిన విమానం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు బీసీ, భరత్, ఎంపీలు, ఎమ్మెల్యే, జేసీ

ఓర్వకల్లు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్ల నుంచి జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్న విజయవాడకు విమాన సర్వీసు కల ఎట్టకేలకు నెరవేరింది. బుధవారం విజయవాడ-కర్నూలు -విజయవాడ విమాన సర్వీసును ప్రజాప్రతినిధులు లాంఛనంగా ప్రారంభించారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో కర్నూలు నుంచి విజయవాడకు విమాన సర్వీసులను పౌరవిమా నయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కర్నూలు ఎయిర్‌పోర్టు నుంచి పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీలు బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగ రాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్ బి.నవ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వర్చువల్ విధానంలో మాట్లాడుతూ కర్నూలు, విజయవాడకు కనెక్టివిటీ అవడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఇప్పుడు ఈ విమాన సౌకర్యం అనంతపురం జిల్లా ప్రజలకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం కర్నూలు నుంచి మూడు రోజులు విమానం నడిచేలా ప్రారంభించామని, త్వరలో ఏడు రోజులకు పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు- విజయవాడ ఫ్లైట్‌ను ప్రారంభించిన ఇండిగో సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. తాను నిర్మించిన ఎయిర్ పోర్టులో పాలుపంచు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు టూ విజయవాడ విమాన సర్వీసులు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కృషి వల్ల ఇది సాధ్యమైందన్నారు. ఈ సర్వీసులు ప్రారంభించడంపై అనంతపురం, కర్నూలు జిల్లాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చాలా మంది పారిశ్రామికవేత్తలు తరచుగా ప్రయాణించాల్సిన అవసరం ఉంటుందని, అందువల్ల ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో నైట్ ల్యాండింగ్ ఏర్పాటుకు కూడా కృషి చేయాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ కర్నూలు, విజయవాడ విమానసర్వీసులు ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఇదంతా సీఎం చంద్రబాబు కృషి అన్నారు. అనంతరం భీమప్ప పూజారి అనే ప్యాసింజర్‌కు మొదటి టికెట్‌ను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఇన్‌చార్జి కలెక్టర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, ఇండిగో కంపెనీ రీజనల్ హెడ్ ఆఫ్ సెక్యూరిటీ జిబ్బూన్, అసిస్టెంట్ మేనేజర్ కౌశల్, డివిజనల్ మేనేజర్ ప్రశాంత్, రీజనల్ మేనేజర్ శెట్టి, జాన్సన్ జార్జ్, తహసీల్దార్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు 40 మందితో..

విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి తొలి ఇండిగో విమాన సర్వీసు 40మంది ప్రయాణీకులతో సాయంత్రం 4:50 గంటలకు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు రన్‌వేపై విజయవంతంగా ల్యాండ్ అయింది. తొలి సర్వీసు విమానానికి ఎయిర్‌పోర్ట్‌లో రెండు అత్యాధునిక ఫైరింజన్ల వాటర్ క్యానన్స్‌తో ఘన స్వాగతం లభించింది. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రయాణికుల చప్పట్లు, కేరింతలతో విమానాశ్రయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. తిరిగి 40 మంది ప్రయాణీకులతో సాయంత్రం 5:10 గంటలకు విజయవాడకు విమానం తిరుగు ప్రయాణమైంది.

సొంత మండలంలో విమానం దిగాను

విజయవాడ నుంచి సొంత మండలమైన ఓర్వకల్లుకు విమానంలో ప్రయాణించడం నా జీవితంలో మధురానుభూతిగా నిలిచిపోతుంది. కేంద్రంతో మాట్లాడి విమాన సర్వీసులకు కృషి చేసిన ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా. **- నర్ల మోహన్‌రెడ్డి, గుట్టపాడు సర్పంచు**

50 నిమిషాల్లో ఓర్వకల్లుకు చేరుకున్నాం

విజయవాడ నుంచి ఓర్వకల్లు విమానాశ్రయానికి కేవలం 50 నిమిషాల్లోనే చేరుకున్నాం. ఇది వరకు బస్సు ప్రయాణం 8 గంటలు, రైలు ప్రయాణం 10 గంటలు సమయం పట్టేది. ఈ సర్వీసుతో గంట లోపే విజయవాడకు చేరుకునే అవకాశం లభించింది. **- అయ్యస్వాములు, టీడీపీ నాయకుడు**

సుదూర ప్రయాణం సులువైంది

ఓర్వకల్లు నుంచి విజయవాడకు కొత్త విమాన సర్వీసులు ప్రారంభమవడంతో జిల్లావాసులు అతి తక్కువ సమయంలోనే ప్రయాణించే అవకాశం లభించింది. ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిలో భాగంగా ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక వేత్తల రాకపోకలకు ఈ కొత్త సర్వీసు ఎంతో ఉపయోగకరం. మొదటి ఫ్లైట్‌లో విజయవాడ నుంచి ఓర్వకల్లుకు ప్రయాణించడం ఆనందంగా ఉంది. **- శ్రీరాములు, విద్యార్థి సంఘం నాయకుడు**

కో-ఆపరేటివ్ సొసైటీలో..

రూ.2.42కోట్ల నిధులు స్వాహా

- డీసీవో వెంకటకృష్ణ

కర్నూలు అగ్రికల్చర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అర్బన్ కోఆపరేటివ్ సొసైటీలో గత వైసీపీ పాలనలో రూ.2.42 కోట్ల భారీగా స్వాహా పర్వం వెలుగులోకి వచ్చింది. ఇటీవల అర్బన్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో జరుగుతున్న నిధుల స్వాహాపై ఫిర్యాదులు వెలు వెత్తడంతో జిల్లా ఆడిట్ అధికారి విచారణ చేపట్టారు. ఈ విచారణలో రూ.2.42 కోట్ల నిధులు పక్కదారి పట్టాయని, ఈ నిధుల దారి మళ్లిం పు 2021-22లో మొదలైందని, జిల్లా సహకార శాఖ అధికారి(డీసీవో) వెంకటకృష్ణ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. జిల్లా ఆడిట్ అధికారి జరిపిన విచారణలో పాత బకాయిలు వసూళ్లలో సీఈవోతో పాటు మిగిలిన సిబ్బంది నిర్లక్ష్యం, పాలకవర్గంతో చేతులు కలపడంతో దాదాపు రూ.56లక్షలు నిధులు దుర్వినియోగమైనట్లు తెలిపారు. ఇలా అనేక రూపాల్లో అన్నీ కలిపి అర్బన్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో రూ.2.42 కోట్ల దుర్వినియోగమయ్యాయన్నారు. అప్పటి చైర్మన్‌తో పాటు సీఈవోగా వ్యవహరించిన అధికారిపై చర్యలు తీసుకునేందుకు త్వరలోనే సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

ఉద్యోగమన్నారు.. ఖాతాను ఊడ్చేశారు.!

- సైబర్ నేరగాళ్ల ఉచ్చులో కైరవాడి యువకుడు
- విడతలవారీగా రూ.45వేలు నేరగాళ్ల ఖాతాలో జమ

బాధితుడు వీరేష్

గోనెగండ్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పంథాకు పునాదులు వేస్తున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఓ యువకుడి ఖాతాను ఖాళీ చేశారు. ఈ ఘటన మండలంలోని హెచ్. కైరవాడి గ్రామంలో రెండు రోజుల క్రితం జరగగా బాధితుడు కర్నూలు సైబర్ క్రైంలో ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాలు.. హెచ్ కైరవాడికి చెందిన కురువ వీరేష్ డిగ్రీ చదువుకున్నాడు. ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. జూన్ 26న పక్క లోకల్ అనే యాప్‌లో ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం ఒక లింక్‌ను క్లిక్ చేశాడు. దీంతో యాప్‌లో హీరోహోండా షోరూంలో ఉద్యోగాలు ఉన్నట్లు లింక్ ఓపెన్ అయింది. డేటా ఎంట్రీ అపరేటర్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఇందులో లింక్ ఓపెన్ చేయగా అప్లికేషన్ పూర్తి చేయాలని వచ్చింది. ఇందుకుగాను అప్లికేషన్ కసం రూ.3000ను తాము చెప్పిన అకౌంట్‌కు పంపాలని వచ్చింది. దీంతో వీరేష్ రూ.3000ను సైబర్ నేరగాళ్ల అకౌంట్‌కు బదిలీ చేశాడు. 27వ తేదిన మళ్లీ ఉద్యోగం కంపెనీలో కావాలంటే కంపెనీ బాండ్ కోసం మరో రూ. 3000 అకౌంట్‌కు బదిలీ చేయాలని వచ్చింది. దీంతో మరో సారి డబ్బును ఆదే అకౌంట్‌కు బదిలీ చేశాడు. అలాగే 28న నీకు ఉద్యోగం కన్‌ఫామ్ అవుతుంది. నీపేరు మీద బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలి అందుకు గాను రూ.5000 పంపమన్నారు. అలాగే బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్‌కార్డ నెంబర్ లింక్ చేయడం కోసం మరో రూ. 5000 పంపమన్నారు. దీంతో మొత్తం రూ. 10000 పంపాడు. మరుసటి రోజు(29వ తేది)ఎస్‌బీఐకు నీ అకౌంట్ లింక్‌చేయడం కోసం ప్రాసెస్ ఫీజ్ మరో రూ.5000 పంపమన్నారు. దీంతో వీరేష్ ఆ మొత్తాన్ని చెల్లించాడు. ఇంతకు ముందు మీరు చెల్లించిన మొత్తం మీఅకౌంట్‌లో జమ కావాలంటే మరో రూ.10వేలు అకౌంట్‌కు జమ చేయమనడంతో రూ.10వేలు జమ చేశాడు. ఇలా ఐదురోజుల పాటు సైబర్ నేరగాళ్ల అడిగిన విధంగా డబ్బులు చెల్లిస్తు వచ్చాడు. మొత్తం రూ. 45వేలు జమ చేశాడు. మళ్లీ అదేవిధంగా ఫోన్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు గోనెగండ్ల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. వారు పోలీసులు కర్నూలులోని సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలని చెప్పడంతో అక్కడ ఫిర్యాదు చేసినట్లు వీరేష్ తెలిపాడు.

తల్లీబిడ్డల ఆచూకీ లభ్యం

- కర్ణాటక పోలీసులకు అప్పగింత

తల్లి, పిల్లలను కర్ణాటక పోలీసులకు అప్పగిస్తున్న ఎస్ఐ

మంత్రాలయం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలో అదృశ్యమైన తల్లీ కూతుళ్ల ఆచూకీ మంత్రాలయం పోలీసులు కనుగొని బుధవారం కర్ణాటక పోలీసులకు అప్పగించారు. జూన్ 30న రాయచూరు చెందిన భర్త బసవరాజుతో గొడవపడి భార్య శివమ్మ(27), వారి పిల్లలు నాగరాజు(7), వర్షిణి (6)లను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈమె భర్త రాయచూరు పోలీస్ స్టేషన్‌లో తన భార్య పిల్లలు అదృశ్యమైపోయారని ఫిర్యాదు చేయడంతో కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం మంత్రాలయంలో ఇద్దరు పిల్లలతో అనుమానంగా ఉన్నవారిని గుర్తించి వారి వివరాలను సేకరించి కర్ణాటక పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాయచూరు ఏఎస్ఐ, పోలీసు సిబ్బందికి శివమ్మతో పాటు ఇద్దరు పిల్లలను అప్పగించారు. కర్ణాటకలో అదృశ్యమై మంత్రాలయంలో ప్రత్యక్షం కావడంతో ఇటు భర్తతో పాటు రాయచూరు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

'వాత్సల్య' కింద వైద్య పరీక్షలు

- ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ డా. మహేశ్వర ప్రసాద్

కర్నూలు హాస్పిటల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మిషన్ వాత్సల్య కింద జిల్లాలో 85 మంది అనాథ బాలలకు వైద్యపరీక్షలు పూర్తి చేసినట్లు ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డా. మహేశ్వరప్రసాద్ వెల్లడించారు. బుధవారం ఆర్‌బీఎస్‌కే ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పత్తికొండ, పెద్దపాడు, కర్నూలులో ఉన్న చైల్డ్‌కేర్ ఇన్‌స్టిట్యూట్‌లో అనాథ బాలలు ఉన్నారని, వీరందరికీ వైద్యప రీక్షలు చేశామన్నారు. ఈ నెల 10వ తేదీ తర్వాత స్కూల్ హెల్త్ ప్రోగ్రాం కింద అన్ని పరీక్షలు డిసెంబరులోపు పూర్తి చేస్తామన్నారు.

కాలు నరికి.. ఊరంతా తిరిగి..

నరికిన కాలితో బైక్‌పై తిరుగుతున్న యువకులు

- కర్నూలు జిల్లాలో దారుణ హత్య
- తమ జోలికి వస్తే ఇదే గతి పడుతుందని బెదిరింపు..
- హత్యపై పోలీసుల నిర్లక్ష్యం
- చంపేస్తారయ్యా.. అని చెప్పినా పట్టించుకోని పోలీసులు
- వివాహేతర సంబంధంలో ఉన్నాడనే అనుమానంతోనే..

కర్నూలు క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మండలం సూదిరెడ్డిపల్లె గ్రామంలో బుధవారం దారుణ హత్య జరిగింది. కురువ శేషన్న(62)ను అదే గ్రామానికి చెందిన నలుగురు అన్నదమ్ములు హత్య చేశారు. వృద్ధుడి శరీరం నుంచి నరికిన కాలు తీసుకొని ఊరంతా స్వైర విహారం చేసి ఆపై పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. ఈ ఘటన బుధవారం జరిగింది. తెలంగాణ రాష్ట్రం గద్వాలకు చెందిన కురువ శేషన్న 20 ఏళ్ల కింద కుటుంబంతో వచ్చి సూదిరెడ్డిపల్లెలో స్థిరపడ్డాడు. ఈయనకు కొడుకు, ఐదుగురు కూతుళ్ల సంతానం. కొడుకు హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. అందరికీ పెళ్లిళ్ల చేశాడు. ఇదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు కురువ పరశురాముడు, గోవిందు, కుమార్, బీసన్నలకు శేషన్నతో ఆయనకు మనస్పర్థలు ఉన్నాయి. వీరి కుటుంబంలోని ఓ మహిళతో శేషన్నకు వివాహేతర సంబంధం ఉందని అనుమానం. ఈ క్రమంలో సోమవారం రాత్రి నలుగురు కలిసి శేషన్న ఇంటిపైన దాడి చేశారు. తలుపులు బద్దలు కొట్టి ఇంట్లోకి దూరి అదే శేషన్నపై దాడి చేశారు. ఈ ఘటనలో శేషన్న భార్య వెంకటేశ్వరమ్మకు కూడా గాయాలయ్యాయి తర్వాత నిందితులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు శేషన్నను, ఆయన భార్య వెంకటేశ్వరమ్మను ఆసుపత్రికి తరలించారు. ముందుగా వీరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆ తర్వాత మంగళవారం ఉదయం ఆసుపత్రి నుంచి వీరు డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్లిపోయారు. మంగళవారం రాత్రి మరోసారి శేషన్న ఇంటిపైన దాడికి దిగారు. రాజీ పడుదామని నమ్మించి... తమ పైన దాడి చేశారని శేషన్న, ఆయన భార్య వెంకటేశ్వరమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారన్న విషయం మాట్లాడటానికి నిందితులు మంగళవారం రాత్రి కురువ శేషన్న ఇంటికి వెళ్లారు. బెడ్‌రూములో ఉన్న శేషన్న మీద దాడిచేసి కాలు నరికారు. అక్కడే ఉన్న శేషన్న కూతురు శకుంతల గట్టిగా కేకలు వేసినా ఫలితం లేకుండా పోయింది. నిందితులు శేషన్న కాలు తీసుకుని బైక్‌పై ఊరంతా తిరిగారు. తమజోలికి వస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుందని గ్రామస్థులను తీవ్రంగా హెచ్చరించారు. ముగ్గురు నిందితులు బైక్‌పై వెళుతుండగా మరో నిందితుడు వీడియో తీశాడు. ఆ వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. తర్వాత నిందితులు కాలుని దూరంగా విసిరేసి పోలీస్ స్టేషన్‌లో లొంగి పోయారు. కాలు తెగిపోవడంతో అపస్మారక స్థితికి వెళ్లిన శేషన్నను బంధువులు ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

పట్టించుకోని పోలీసులు

సోమవారం రాత్రి తమపై దాడిచేసి కొట్టారని బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ముందుగా ఎంఎల్‌సీ చేయించుకురావాలని సలహా ఇచ్చి వెనక్కి పంపారు. ఆ తర్వాత మంగళవారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా సీఐలు, ఎస్ఐలు బిజీగా ఉన్నారనీ, మీరు ఇంటికి వెళ్లిపోవాలని చెప్పడంతో శేషన్న, భార్య ఇంటికి వెళ్లిపోయారు. మళ్లీ సాయంత్రం బాధితులు పోలీసులకు ఫోన్ చేశారు. 'అయ్యా.. మమ్మల్ని చంపేస్తారు. కాపాడండి సారూ..' అని బాధితుడు శేషన్న పోలీసులకు చెప్పాడు. 'మీరు స్టేషన్‌కు రానవసరం లేదు. మేము పిలిచినప్పుడే రండి. మీపై రేప్ కేసు పెట్టారు...' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. పోలీసులు తమ ఫిర్యాదును సీరియస్‌గా తీసుకుని ఉంటే ఇప్పుడు ఈ హత్య జరిగేది కాదంటూ శేషన్న బంధువులు ఆరోపిస్తున్నారు. పోలీసులు స్పందించి ఉంటే తమ తండ్రి బతికేవాడని శేషన్న కుమార్తెలు బోరున విలపించారు. ఇదిలా ఉండగా బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సమయంలో పోలీసులు ఓ ప్రైవేట్ పార్టీలో బిజీగా ఉండటంతోనే కేసును తేలిగ్గా తీసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

---

15 అడుగుల కొండ చిలువ ప్రత్యక్షం

- నల్లమలలో వదిలేసిన స్నేక్ క్యాచర్

కొండ చిలువను నల్లమలలో వదులుతున్న స్నేక్ క్యాచర్

మహానంది, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొల్లవరం సమీపంలోని పంట పొలాల్లో బుధవారం భారీ కొండచిలువ కనిపించింది. ఈ విషయాన్ని గమనించిన కూలీలు గ్రామ పెద్దల ద్వారా స్నేక్ క్యాచర్ మోహన్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆయన రంగంలోకి దిగి వరి పంటలో ఉన్న 15 అడుగుల కొండ చిలువను పట్టుకున్నారు. ప్రత్యేక వాహనంలో మహానంది తరలించారు. అక్కడ్నుంచి సమీపంలోని నల్లమలలో వదిలేశారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మహానంది, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన కోలా శేషాద్రి(19) అనే యువకుడు బుధవారం రాత్రి విద్యుదాఘా తంతో మృతి చెందాడు. వర్షం కురియడంతో తడవకుండా ఉండడానికి తన పెద్దనాన్న రేకుల షెడ్డు కిందకు వెళ్లాడు. అక్కడ ఉన్న ఇనుప స్తంభాన్ని పట్టుకున్నాడు. అప్పటికే స్తంభానికి విద్యుత్ సరఫరా అయి ఉండడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందు తూ మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని ట్రాన్స్‌కో ఏఈ ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నాయకుడు శ్యామల జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి మృతి

దేవనకొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఓ మద్యం దుకాణం సమీపంలో బుధవారం యువకుడు మృతిచెందాడు. వివరాల మేరకు.. పత్తికొండ మండలం కోతిరాళ్ల గ్రామానికి చెందిన శివ(24), మరో వ్యక్తితోపాటు వచ్చి మద్యం దుకాణం వద్ద కుప్పకూలాడు. 108 అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందిన్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

విద్యార్థి అదృశ్యం

విజేంద్ర(ఫైల్)

ఆలూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కురువల్లి గ్రామానికి చెందిన హనుమంతప్ప కుమారుడు విజేంద్ర అదృశ్యమయ్యారు. తల్లిదండ్రులు, పోలీసుల కథనం మేరకు.. ఆదివారం నుంచి తమ కుమారుడు కనిపించ లేదని బుధవారం తల్లిదండ్రులు ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విద్యార్థి ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతు న్నాడని, ఆచూకీ తెలిసిన వారు సెల్ 9121101158 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ మహబూబ్‌బాషా తెలిపారు.

శ్రీమఠానికి విరాళాలు ఇచ్చే దాతలు మోసపోవద్దు

- 253 అడుగుల రాఘవేంద్రస్వామి విగ్రహం, హెలికాప్టర్ పేరుతో అక్రమ వసూళ్లు
- మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు

మంత్రాలయం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం అభివృద్ధికి సహకరించే భక్తులు అప్రమత్తంగా ఉండాలని కొంత మంది రాఘవేంద్రస్వామి మఠం పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ఇలాంటి పుకార్లను నమ్మి డబ్బులు ఇవ్వవద్దని మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బెంగుళూరు రాంనగర్‌కు చెందిన కే. సురేష్ అనే వ్యక్తి మైసూరు హైవే రోడ్డులో 253 అడుగుల ఎత్తులో రాఘవేంద్రస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని, రాఘవేంద్రస్వామి మఠానికి హెలికాప్టర్ ఇస్తానని భక్తులకు నమ్మబలికి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ఈ ప్రచారాలు నమ్మవద్దని భక్తులకు తెలిపారు. కొంత మంది కర్ణాటక భక్తులు రూ.1.15 లక్షలు మొత్తాన్ని ఈ వ్యక్తికి ఇచ్చినట్లు తెలుస్తోందని అన్నారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆదేశాల మేరకు ఈ ప్రకటన చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

4న విభిన్న ప్రతిభావంతులకు పరికరాల ఎంపిక శిబిరం

నంద్యాల టౌన్ జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈనెల 4వ తేదిన విభిన్న ప్రతిభావంతులకు సహాయ పరికరాలను అందజేసేందుకు ఎంపిక శిబిరం ఏర్పాటు చేసినట్లు డిజేబుల్ వెల్ఫేర్ ఏడీ పాతిమా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారికి చేతికర్రలు, చంక కర్రలు కృత్రిమ అవయవాలు, ట్రై సైకిళ్లు, బ్యాటరీ అపరేటర్ సైకిళ్లు వీల్ చైర్లు, చెవిటి మిషన్లు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందన్నారు. వచ్చే సమయంలో పత్రాలు జిరాక్స్ తీసుకుని రావాలని తెలిపారు.

ANDHRAJYOTHI CLASSIFIEDS
ప్రతిరోజు చిన్న ప్రకటన

WANTED
ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో బ్రాంచ్ మేనేజర్ కావలెను. అర్హత: డిగ్రీ, P.G. 2 సంవత్సరాలు ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేసిన వారికి ప్రాదన్యత ఇవ్వబడును. సంప్ర. సెల్ నెంబర్: 99856 52221
AJL-236579

ముస్లీం వివాహ సంబంధాలు
బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో, నంద్యాల జిల్లా. సెల్: 87908 44959 (2వ సంబంధాలు కలవు)
AJL-236636

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 237881

వివాహ వేదిక
హిందూ, ముస్లిమ్, క్రిస్టియన్ అన్ని మతాల వారు కులాల వారు తగిన వివాహ సంబందాల కొరకు సంప్రదించండి. (2వ సంబందాలు కలవు) Contact & Whatsup your details. Cell: 9705820660
AJL-KNL

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి.
99854 02121
ఆంధ్రజ్యోతి పత్రిక కోసం సంప్రదించండి.
99854 11364

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

అదును సమయానికి సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలి

● మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల వినతి

మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

పాణ్యం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అదును సమయానికి ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలని మండల పరిషత్ సభ్యులు కోరారు. బుధవారం పాణ్యం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఉశేన్ బీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. సరైన అదును సమయానికి ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు అందించాలని తొగర్చేడు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి కోరారు. మట్టి నమూనాల వివరాలు వచ్చేలోపు అదును తప్పిపోతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో కొన్నిసార్లు పంటలు చెడగొట్టుకొని మరోపంటలు వేసుకోవాల్సి వస్తుందన్నారు. రైతులకు సక్రమంగా యూరియా అందడం లేదని ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు చెప్పారు. కౌలూరులో వ్యవసాయ సిబ్బంది కొరత తీర్చాలని ఎంపీటీసీ భాస్కరరెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతులకు అవసరమైన కంది రకాలు ఇవ్వడం లేదని సర్పంచ్ రామచంద్రుడు చెప్పారు. మద్దూరు కంటి వైద్య నిపుణున్ని పాణ్యం సీహెచ్‌సీకి డిప్యుటేషన్‌పై బదిలీ చేయాలని సభ్యులు కోరారు. మండలంలో క్యాన్సర్ రోగులకు అవసరమైన వైద్య సలహాలు అందడం లేదని తమ్మరాజుపల్లె సర్పంచ్ అన్నారు. మండలంలోని ప్రహరీ లేని పాఠశాలలకు వెంటనే ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సభ్యులు కోరారు. దీనికి ఎంఈవో నిధుల కొరతతో పనులు జరగడం లేదన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తల్లికి వందనం వ ంటి పథకాలు ఇవ్వకూడదని సర్పంచ్ శ్రీనివాసరెడ్డి కోరారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, డీటీ శివశంకరరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు సరళమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రైతుల నుంచి పరిహార పత్రాలు స్వీకరణ

పరిహార పత్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో నాగజ్యోతి

పాములపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): నేషనల్ హైవే 340సి నిర్మాణంలో భాగంగా అదనపు భూ సేకరణ నిమిత్తం పాములపాడు తహసీల్దార్ కార్యాలయంలో రైతుల నుంచి ఆర్డీవో నాగజ్యోతి క్లెయిమ్ డాక్యుమెంట్స్ స్వీకరించారు. ఆర్డీవో మాట్లాడుతూ మండలంలోని జూటూరు గ్రామం వద్ద జరుగుతున్న హైవే పనులకు 3.805 ఎకరాల భూ సేకరణ కావాల్సి ఉందన్నారు. ఇందుకు గానూ ఈ భూమికి సంబంధించిన 38 మంది రైతులకు అవార్డు కాపీలను అందించామని చెప్పారు. వీరంతా తమ భూములకు సంబంధించి ఆధార్ తదితర 11 పత్రాలను పత్రాలను అందించినట్లు తెలిపారు. అలాగే జూపాడుబంగ్లా మండలంలో 1.07 ఎకరాలు భూ సేకరణ చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుభద్రమ్మ, సర్వేయర్ విజయ్‌భాస్కర్, ఆర్ఐ, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

'శ్మశాన స్థలాన్ని కాపాడాలి'

పాములపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎర్రగూడూరు గ్రామంలో దళితుల శ్మశానాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఆ ఆ స్థలాన్ని కాపాడాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ సుభద్రమ్మకు వినతిపత్రం అందించారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

నందికొట్కూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎంఎల్) నాయకులు పరిశీలించారు. కాలనీలో తాత్కాలికంగా గ్రావెల్ రోడ్లు వేయాలన్నారు. బోర్లు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. వీధిలైట్లు పగలు కూడా వెలుగుతూ ఉండడంతో విద్యుత్ వృథా అవుతోందన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు సుధాకర్, షేక్షావలి, మండ్ల స్వాములు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

'లైసెన్స్ దుకాణాల్లోనే మద్యం కొనాలి'

నంద్యాల టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే మద్యం కొనాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివాహాలు, పార్టీలు, ఎటువంటి శుభకార్యాలు ఉన్న ఉన్న ధర కంటే తక్కువకు మద్యం పంపిణీ చేస్తామంటే ఎవరు నమ్మవద్దని సూచించారు. అలా కొంటే అది నకిలీ మద్యం అయి ఉండి ప్రాణాలు పోయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎవరైనా అలా అమ్మకాలు జరిపితే తమకు తెలిపాలని కోరారు.

ఆత్మకూరు: ఏపీ ఎక్సైజ్‌శాఖ ద్వారా లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాల్లో మాత్రమే మద్యాన్ని కొనుగోలు చేయాలని ఎక్సైజ్ సీఐ మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వివాహాలు, పార్టీలు, ఇతర సామూహిక వేడుకల సందర్భాల్లో మద్యం తగ్గింపు ధరలకు సరఫరా చేస్తామని చెప్పే వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. అలాంటి వారు ఎవరైనా ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 14405, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఫోన్ నెంబర్ 8008828467కు సమాచారం ఇవ్వాలని కోరారు.

'పంటలకు నీరు వదలాలి'

నంద్యాల టౌన్ జూలై 2(ఆంధ్రజ్యోతి): పంటలకు నీరు వదలాలని భారత కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు తూము శివారెడ్డి కోరారు. బుధవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీశైలం జలాశంలో 854 అడుగుల ఎత్తు నీరు చే రితే పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తి గోరుకల్లు, వెలుగోడు, రిజార్వర్లు తెలుగు గంగా కూందూ, కేసీ కెనాల్ నీరు వదలాలని ఆయన కోరారు. ఇప్పటికే 872 అడుగులు చేరిన నీరు వదలడం లేదన్నారు. మొక్కజోన్న, పత్తి, మినుము వంటి పంటలు ఇప్పటికే వేశారని చెప్పారు. ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఉన్నారు.

విద్యుత్ కేబుల్ క్రమబద్ధీకరణ



విద్యుత్ కేబుల్‌ను క్రమబద్ధీకరించిన దృశ్యం

మహానంది, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రీనగరం సమీపంలోని అరటి తోటలో నేల వాలిన విద్యుత్ కేబుల్‌ను ట్రాన్స్‌కో ఏఈ ప్రభాకర‌రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది బుధవారం క్రమబద్ధీకరించారు. గత నెల 30 వ తేదిన 'తెగిన తీగలు' శీర్షికతో ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీనిపై ట్రాన్స్‌కో అధికారులు సీరియస్ గా తీసుకొన్నారు. ప్రమాదం జరుగక ముందే చర్యలు చేపట్టారు. ట్రాన్స్‌కో లైన్‌మెన్ భాస్కర్ సిబ్బంది సాయంతో వేలాడుతున్న విద్యుత్ కేబుల్‌ను పైకి లాగి క్రమబద్ధీకరించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రాష్ట్రంలో ప్రజారంజక పాలన

● అభివృద్ధిలో పరుగులు పెడుతున్న ఆంధ్రప్రదేశ్

● 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ప్రజాప్రతినిధులు

నంద్యాలలో పథకాల పోస్టరును ప్రదర్శిస్తున్న మంత్రి ఫరూక్

దామగట్లలో పాల్గొన్న ఎంపీ శబరి, మల్లెల రాజశేఖర్

పాణ్యంలో పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

నంద్యాల రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజా రంజక పాలన నడుస్తోందని, ఈ ప్రభుత్వంపై ప్రజలు సానుకూలంగా ఉన్నారని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ అన్నారు. పట్టణంలోని 24వ వార్డు సాయిబాబానగర్‌లో బుధవారం టీడీపీ ఇన్‌చార్జి సాయిరాంరాయల్, జ్యోతిరాయల్ ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదరికానికి ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటల భీమా, ఉచితబోర్లు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ వంటి సేవలను ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే తల్లికి వందనం, పాఠశాలల ఆధునీకరణ, మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రాసంఘాల బలోపేతం చేయడంలో విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డు చైర్మన్ హరిబాబు, క్లస్టర్ ఇన్‌చార్జి శివశంకర్, విజయగౌరి తదితరులు పాల్గొన్నారు.

గోస్పాడు: పసురపాడు గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి, పసురపాడు, శ్రీరామ్‌నగర్ గ్రామాల బూత్ ఇన్‌చార్జిలు ఈరా భాస్కర్, మన్నెం పేరయ్య చౌదరి, గ్రామ టీడీపీ ఉపాధ్యక్షుడు జాన్‌ఖాన్ ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్: రాష్ట్రంలో రౌడీ రాజకీయాలు చేస్తాం.. రోడ్లపై రౌడీలను వేసుకుని ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తామంటే చూస్తూ సహించేది లేదని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. మండలంలోని దామగట్ల గ్రామంలో బుధవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం ఎంపీ బైరెడ్డి శబరి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. వారు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంచుతూ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన ప్రజా సంక్షేమాన్ని వివరిస్తూ కార్యక్రమం చేపట్టారు. అనంతరం మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్క పరిశ్రమను స్థాపించక పోగా వచ్చిన పరిశ్రమలను కూడా వెళ్లగొట్టారని మండిపడ్డారు. నంది కొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకరెడ్డి, కాకరవాడ చిన్న వెంకట స్వామి, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, పోతుల రఘురామిరెడ్డి, కౌన్సిలర్ చాంద్‌బాషా, మురళీరెడ్డి, శైలజ, శేషన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

పాణ్యం: ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు 70 శాతం పూర్తి చేశామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. బుధవారం పాణ్యంలోని ఇందిరానగర్‌లో సుపరిపాలనలో తొలిఅడుగు కర్యక్రమంలో భాగంగా చెంచుల కుటుంబాలతో కలిసి కూటమి ప్రభుత్వంపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన హామీలలో మెగా డీఎస్సీ, ఉచిత గ్యాస్, పింఛన్ పెంపు తదితర హామీలు నెరవేర్చామన్నారు. వర్షంలోనూ ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ చెంచుల స్థితిగతులుతెలుసుకోవడంపై చెంచులు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ మండల కన్వీనర్ జయరామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గీత, ఎంపీటీసీ రంగరమేష్, సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఏఎస్ఐ రఫీక్, యార్డు డైరెక్టర్లు, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపల్లి: వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరిగిందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. మండలంలోని గువ్వలకుంట్ల, వీరాపురం గ్రామాల్లో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆయా శాఖలకు చెందిన మండల అధికారులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపీపీ సుంకన్న నేటికి పూరి గుడిసెలోనే కాలం వెల్లదీస్తున్న దీనస్థితిని చూసి చలించిపోయారు. తక్షణమే ఇల్లు, పింఛన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గువ్వలకుంట్ల, పాతమాడుగుల, వీరాపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఉదయం నుంచి జోరుగా వర్షం కురుస్తున్నా ఎమ్మెల్యే వర్షంలోనే ఇంటింటికి వెళ్లి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు సురేంద్రనాథ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నారపురెడ్డి, లింగస్వామి గౌడు, చంద్రశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, సహదేవుడు, జానకి రాముడు, పోత నారాయణ, రామకృష్ణారెడ్డి, వీరాపురం రామిరెడ్డి, శివారెడ్డి, సీలం లింగన్న, నాగేశ్వరరావు యాదవ్, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, సరస్వతమ్మ, స్వామిరెడ్డి, మశమ్మ, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని ఆత్మకూరు మండలంలోని ఇందిరేశ్వరం గ్రామంలో చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం ఎమ్మెల్యేయ బుడ్డా ఇంటింటికి పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇప్పటివరకు ప్రజలకు అందిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీశైల నియోజకవర్గంలో ఏడాదిలోనే రూ.150కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇంతలా అభివృద్ధి చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే శిల్పా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికీ ఆయన చేసిన అభివృద్ధి చర్చకు రావాలని సవాల్ విసిరారు. అంతకుముందు ఎమ్మెల్యే బుడ్డాకు టీడీపీ శ్రేణులు గ్రామంలో గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తిరుపమయ్య టీడీపీ మండల అధ్యక్షులు రవీంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నబిరసూల్, శ్రీనివాసులు, స్వామిరెడ్డి, జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు తదితరులు ఉన్నారు.

ఇందిరేశ్వరంలో ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

గువ్వలకుంట్లలో మాజీ ఎంపీపీ సుంకన్నతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య

బండిఆత్మకూరు: మండలంలోని నారాయణపురం, పార్నపల్లె, బండిఆత్మకూరు, పరమటూరు, వెంగళరెడ్డిపేట గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో నాయకులు రామచంద్రుడు, ఆంబ్రోస్, సాయాబాబారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శేఖర్, జాకీర్, మధురెడ్డి, లక్ష్మీరెడ్డి, శీను, శివయ్య, రామకృష్ణ, మురళిరెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

మహానంది: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని కెసీ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరి రామలింగారెడ్డి అన్నారు.అబ్బీపురం గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహానంది, మసీదుపురం గ్రామాల్లో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి చంద్రమౌళీశ్వరరెడ్డి పాల్గొన్నారు. మహానంది మండల కన్వీనర్ కంచర్ల శివయ్య చౌదరి, టీడీపీ నాయకులు బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి, పాణ్యం ప్రసాదరావు, దస్తగిరి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: నారాయణపురం గ్రామంలో..

గోస్పాడు: పసురపాడులో..

మహానంది: అబ్బీపురంలో ..

పేదలకు వరం సీఎం సహాయ నిధి: ఎమ్మెల్యే

వెలుగోడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరంలాంటిది అని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని 32 మంది లబ్ధిదారులకు రూ.34 లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కులను ఆయన బుధవారం తన స్వగ్రామమైన వేల్పనూరులో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే ఇటీవల ఆత్మకూరు మండలం క్రిష్ణాపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ముర్తుజావలి విద్యుదాఘాతంతో మృతి చెందారు. ముర్తుజావలికి టీడీపీ సభ్యత్వం ఉండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చొరవతో కార్యకర్తకు రూ.5 లక్షలు ప్రమాద బీమా మంజూరయింది. ఈ మేరకు మంజూరు అయిన నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పగిడ్యాలలో 56.4 మి.మీ. వర్షపాతం

పగిడ్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామంలో మంగళవారం రాత్రి నుంచి భారీ వర్షం కురిసింది. ఎడతెరపి లేకుండ కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో ప్రధాన రహదారుల వెంట వర్షపు నీరు నిలవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆయా గ్రామాల్లోని పొలాలో వర్షపు నీరు నిలిచింది. పగిడ్యాల మండలంలో 56.4 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నంద్యాల హాస్పిటల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): నంద్యాల జీజీహెచ్, మెడికల్ కాలేజిలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి ఎంవఓయూ ప్రకారం రూ.18,500 వేతనం ఇవ్వాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని బుధవారం నంద్యాల జీజీహెచ్ ముందు సెక్యూరిటీ సిబ్బంది ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలవెంకట్, ఉపాధ్యక్షుడు గౌస్, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకుడు రామరాజులు మాట్లాడుతూ జీజీహెచ్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి ఎంఓయూ ప్రకారం జీతాలు చెల్లించి క్యాజువల్ లీవ్ ఇవ్వాలని, ఆర్నెల్లకోసారి యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సెక్యూరిటీ గార్డు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నయ్య, నాగన్న, రమణ, సుబ్బరాయుడు, లక్ష్మి, హైమావతి, లోకేష్, పెద్దన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి వారానికి రెండు రోజులు యోగా శిక్షణ

● శ్రీశైల దేవస్థానం ఈవో శ్రీనివాసరావు

నంద్యాల టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం వారానికి రెండు రోజులు ఉచిత యోగా శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక చంద్రావతి కల్యాణ మండపంలో అర్చక సిబ్బందికి, ఆలయ సిబ్బందికి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. యోగా చేయడం వల్ల ప్రశాంతంగా ఉంటుందని ప్రతి రోజు చేయడం వల్ల ఒత్తిడిని తగ్గించవచ్చు అన్నారు. అలాగే జీవితంలో యోగా భాగం కావాలన్నారు. యోగా గురువు సుబ్రమణ్యం వారితో పలు ఆసనాలు చేయించి ఆసనం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

విద్యార్థులకు సన్మానం

పాములపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ ఐటీకి ఎన్నికైన నలుగురు విద్యార్థులను పాఠశాల హెచ్ఎం రఫీక్ అహమ్మద్ సన్మానించారు. వేంపెంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాపర్ గా నిలిచిన విద్యార్థిని లావణ్యకు పాఠశాల పూర్వ విద్యార్థి సత్యచంద్రప్రసాద్ రూ.10 వేల నగదును బహుమతిని అందించారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి రేణుక, రాణి, కేశవర్ధన్‌నాయక్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

మాట్లాడుతున్న ఎంపీపీ యశస్విని

మహానంది, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలసికట్టుగా పనిచేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని మహానంది మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని సూచించారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం మండల కేంద్రమైన ఎం.తిమ్మాపురంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈవోఆర్డీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దీని కోసం గ్రామాల్లో అపరిశుభ్రతను తొలగించాలని అధికారులకు సూచించారు. కెసీ కెనాల్ అధ్యక్షుడు బన్నూరి రామలింగారెడ్డి, ఎంఈవో రామసుబ్బయ్య, ట్రాన్స్‌కో ఏఈ ప్రభాకర‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, ఉద్యానవన అధికారి హరేంద్ర, ఏపీఎం తిరుపాల్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ షఫీవుల్లా, డీఆర్వో హైమావతి, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రంథాలయ స్థలంలో అక్రమ కట్టడాలు

● పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రంథాలయాధికారి

గ్రంథాలయ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం పాదులు తీసిన దృశ్యం

నందికొట్కూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నందికొట్కూరు పట్టణంలోని గ్రంథాలయ స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని బుధవారం గ్రంథాలయ అధికారి మురళీధర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మిద్తూరు రోడ్డులోని సర్వేనెం: 392లో 45 సెంట్లు భూమిని దాతలు గ్రంథాలయానికి దానం చేశారన్నారు. ఈ స్థలాన్ని పట్టణానికి చెందిన మద్దిలేటి ఆయన వారసులు ఆక్రమించుకుని ఇల్లు కట్టుకునేందుకు పాదులు తీశారన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే స్థలం తమదని దౌర్జన్యానికి దిగారన్నారు. గ్రంథాలయ స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పట్టణ సీఐ, ఆత్మకూరు డీఎస్పీ, జిల్లా ఎస్పీలకు ఫిర్యాదు చేశామని తెలిపారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి అక్రమకట్టడాలను అడ్డుకున్నారని ఆయన తెలిపారు.

నేడు ప్రైవేట్ పాఠశాలలు బంద్

నంద్యాల హాస్పిటల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలలపై కొంతమంది అధికారులు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై అన్ని ప్రైవేట్ పాఠశాలల తరపున నిరసన కార్యక్రమం చేస్తున్నట్లు ఏపీ ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి బుధవారం తెలిపారు. కొంతమంది అధికారులు ప్రైవేట్ పాఠశాలల యజమానులపై ఉద్దేశపూర్వకంగా త్రీమెన్ కమిటీలు, తనిఖీలను నిర్వహించడం చాలా దురదృష్టకరమన్నారు. తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా నోటీసులు జారీచేయడం, వెంటనే అమలుచేయడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. కొంతమంది అధికారులు తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలు ప్రైవేట్ పాఠశాలలను ఆర్‌టీఈ12.1.సీ దరఖాస్తుదారులను తగిన ధృవీకరణ లేకుండా చేర్చుకోవాలని బలవంతం చేయడం, పాఠశాలలను షోకాజ్‌నోటీసులతో వేధించడం, గుర్తింపు రద్దుచేస్తామని బెదిరించడంవంటి చర్యలకు నిరసనగా రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు గురువారం మూసివేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి భాస్కర్, ట్రెజరర్ ఉసేన్‌బాషా పాల్గొన్నారు.

ఆత్మకూరు: రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు సరికాదని ఏపీ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ఆత్మకూరు ప్రతినిధులు గంజిరాజశేఖర్, సాయి ప్రణీత్, క్రీస్తుదాసు పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారుల తీరుకు నిరసనగా గురువారం ప్రైవేట్ పాఠశాలలకు బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఎంఈవో బాలాజీ నాయక్‌కు నోటీసును అందజేశారు.

9న గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలి

నందికొట్కూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కోసం ఈనెల 9న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి పక్కీర్ సాహెబ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఓబులేసు, ఈశ్వరమ్మ, భగవాన్‌దాస్, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు బీమా చేసుకోవాలి

బండిఆత్మకూరు జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైతులు సాగు చేసిన పంటలకు తప్పక బీమా చేయాలని డీఆర్సీ ఏడీఏ చెన్నయ్య, ఏవో పవన్‌కుమార్ సూచించారు. మండలంలోని సంతజూటూరు, నారాయణపురం గ్రామాల్లో బుధవారం పంటల బీమా వారోత్సవాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 7వతేదీ వరకు గ్రామాల్లో పంటల బీమా సమావేశాలు జరుగుతాయని, రైతులు విధిగా పంటల బీమా చేయించాలని సూచించారు. కార్యక్రమాల్లో విస్తరణాధికారులు సింధూ, పార్థసారధి పాల్గొన్నారు.

పోతిరెడ్డిపాడు నుంచి నీరు విడుదల చేయాలి

ఆత్మకూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీశైలానికి ప్రస్తుతం 875 అడుగుల మేర నీటిమట్టం నమోదైందని, ఈ నేపథ్యంలో పోతిరెడ్డిపాడు, సుంకేసుల జలాశయం నుంచి కేసీ కెనాల్‌కు నీటి విడుదల చేపట్టాలని, లేనిపక్షంలో జూలై 4న చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమాన్ని చేపట్టి తామే నీటి విడుదల చేస్తామని హెచ్చరించారు. ఇందుకోసం జూలై 4న రైతులు జూపాడుబంగ్లా మండలంలోని బన్నూరు గ్రామానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు సుధాకర్, మాబాషా, వీరన్న తదితరులు ఉన్నారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

జగన్‌ను జనం నమ్మరు

- ఆయన అధికారంలోకి రావడం కలే
- కూటమి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- గుల్లదుర్తి గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

కోవెలకుంట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని జనం నమ్మే స్థితిలో లేరని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం కోవెలకుంట్ల మండలంలోని గుల్లదుర్తి గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీకి టీడీపీ నాయకులు, ప్రజలు, మహిళలు పూలతో అపూర్వ స్వాగతం పలికారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీకి రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన అండర్ డ్రైనేజీ, మినరల్ వాటర్ ప్లాంటును మంత్రి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో మంత్రి ఏడాదికాలంలో పేదలకందించిన సంక్షేమ పథకాలపై కరపత్రాలను ఇంటింటికీ తిరిగి మహిళలకు అందించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం అనేది కలే అని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం సుపరిపాలన అందించడంలో విఫలం కావడంతోనే కేవలం గత ఎన్నికల్లో 11 మంది ఎమ్మెల్యేలనే గెలిపించి పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేశారన్నారు. పంచాయతీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు, ఏఈ చెంచయ్య, ఎంపీడీవో వర ప్రసాద రావు, ఈవోఆర్‌డీ ప్రకాశ్‌నా యుడు, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సాయి, సీఐ హను మంతనాయక్, ఎస్ఐ మల్లికా ర్జునరెడ్డి, టీడీపీ నాయకులు గువ్వల సుబ్బారెడ్డి, కంపమల్ల సుబ్బారెడ్డి, సౌద రిదిన్నె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుల్లదుర్తిలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

టీడీపీతోనే సుపరిపాలన: ఎమ్మెల్యే కోట్ల

డోన్ టౌన్: టీడీపీతోనే సుపరిపాలన సాధ్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఇందిరానగర్‌లో సుపరిపాలన తొలి అడుగు-ఇంటింటికి కార్యక్రమం నిర్వహించి సీఎం చంద్రబాబు నాయుడు అందజేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన పథకాలను ఇప్పటికే అమలు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, టీడీపీ అధికార ప్రతినిధి విజయభట్టు, ఓబులాపురం శేషిరెడ్డి, బాస్కర్ నాయుడు, కేఈ శ్యాం, టీఈ రాఘవేంద్రగౌడు, ఆంజనేయులు గౌడు, వేణుగౌడు, టైలర్ మధు, దస్తగిరి, మధుశేఖర్, రామకృష్ణ, బాలుడు, సుధాకర్ పాల్గొన్నారు.

డోన్‌లో మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోట్ల

● వలసల గ్రామంలో :
మండలంలోని వలసల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.

నల్లమేకలపల్లిలో..
ప్యాపిలి: చంద్రబాబు పాలనలోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ నాయుడు అన్నారు. బుధవారం నల్లమేకలపల్లిలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

అహోబిలంలో 'సుపరిపాలన తొలి అడుగు'

ఆళ్లగడ్డ: ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహోబిలంలో బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. మొదట లక్ష్మీ నరసింహస్వామి ఆలయాకి చేరుకొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి కిడాంబి వేణుగోపాలన్ స్వామి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం టీడీపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గుడూరు సంజీవరాయుడు ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి తిరిగి తెలుగు దేశం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, కౌన్సిలర్ హుసేన్‌బాష, నాయకులు రమణ, అంజి, వీరభద్రుడు, బాచేపల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

అహోబిలంలో మహిళకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అఖిల ప్రియ

● అనంతరం ఎమ్మెల్యే విలేకర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తుంటే వైసీపీ నాయకులకు ఇవేమి కనిపించడం లేదని విమర్శించారు. స్థానిక వైసీపీ నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని, సాక్ష్యాధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడిపితే చర్యలు : ఆర్డీవో

డోన్ రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు బస్సులు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డోన్ ఆర్టీవో క్రాంతి కుమార్ హెచ్చరించారు. బుధవారం ఆర్టీవో క్రాంతి కుమార్ పట్టణంలోని ప్రధాన రోడ్లలో విస్తృత తనిఖీలు చేశారు. రెండు ప్రైవేటు స్కూళ్ల బస్సులకు ఇన్సూరెన్స్ గడువు దాటి ఎక్స్‌పైర్ అయినట్లు గుర్తించి కేసులు నమోదు చేశారు. అలాగే ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే మంటలు అదుపు చేయడానికి ఎలాంటి ఫైర్ పరికరాలు లేకపోవవం వల్ల వాటికి కూడా జరిమానా వేసినట్లు ఆర్టీవో తెలిపారు. ఆయన మాట్లాడుతూ డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లో తిరిగే ప్రైవేటు బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రైవేటు స్కూల్స్ బస్సు డ్రైవర్ వయస్సు 60 సంవత్సరాలు మించకూడదన్నారు.

బస్సు రికార్డులను తనిఖీ చేస్తున్న ఆర్టీవో క్రాంతి కుమార్

వేతనాలు పెంచకపోతే ఉద్యమిస్తాం

డోన్ రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య హెచ్చరించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న నిరసన దీక్షలకు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి మోటరాముడు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ప్రభాకర్ కలిసి ఆయన సంఘీభావం తెలిపారు. ఏళ్లుగా ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

బోయపేటలో రోడ్డు పరిశీలన

అధ్వానంగా ఉన్న రోడ్డును పరిశీలిస్తున్న చైర్మన్ చలంరెడ్డి

బేతంచెర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బోయపేట శివాలయం పక్కన రోడ్డును చైర్మన్ చలంరెడ్డి బుధవారం పరిశీలించారు. గతంలో ఇళ్ల మధ్య వేసిన బండల రోడ్డు గుంతలమయమై అధ్వానంగా మారడంతో ఇళ్లలోకి ఎలుకలు, పందికొక్కులు వస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చైర్మన్ పరిశీలించి రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు.

సీసీ రోడ్ల నిర్మాణం పనుల పరిశీలన

డోన్ టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో చేపట్టిన సీసీ రోడ్లు, నిర్మాణం పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ జాకీర్ హుశేన్ పరిశీలించారు. వారి వెంట 25వ వార్డు కౌన్సిలర్ మిట్ట ఉమామహేశ్వరి, పట్టణ ఉపాధ్యక్షుడు మిట్ట రవి, డీఈ రఘు, ఏఈ సురేష్ ఉన్నారు.

బెల్ట్‌షాపుపై దాడి- వ్యక్తి అరెస్టు

రుద్రవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగులవరం గ్రామంలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో బుధవారం తెల్లవారుజామున ఎస్ఐ మహ్మద్‌రఫీ దాడి చేశారు. గ్రామానికి చెందిన దూదేకుల దస్తగిరి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్యాల సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ లైన్ పనులు జరుగుతున్నందున మల్యాల, సీసం గుంతల గ్రామాలకు గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రూరల్ ఏఈ నాగేశ్వరరెడ్డి బుధవారం తెలిపారు. రైతులకు త్రీఫేస్ కరెంటు తెల్లవారుజామున సరఫరా చేస్తామన్నారు.

మహిళపై దాడి: కేసు నమోదు

బనగానపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందివర్గం గ్రామంలో కొమ్ము రమాదేవిపై ఆమె భర్త కొమ్ముశేఖర్, ఆయన సోదరుడు కొమ్ము మహేశ్ దాడి చేశారు. దాంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్ఐ వెంకటసుబ్బయ్య బుధవారం తెలిపారు.

చికిత్సపొందుతూ ఉపాధి కూలీ మృతి

బనగానపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఉపాధి కూలీ బొంతా వేదనాయకం (54)అనే ఉపాధి కూలీ నంద్యాల శాంతిరాం వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు నందివర్గం పోలీసులు తెలిపారు. గత నెల 17న ట్రాక్టర్ ఢీకొనడంతో వేదనా యకం గాయపడ్డాడు. శాంతిరాం వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

సొసైటీ చైర్మన్ ఎంపికపై వీడని ఉత్కంఠ

డోన్ టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డోన్ సొసైటీ చైర్మన్‌గా చిన్న పూజెర్ల ఎల్లగౌడు నియామకంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. బ్యాంకు నియమ నిబంధనల ప్రకారం చైర్మన్‌గా ఎన్నిక అయ్యే వ్యక్తి సదరు బ్యాంకు పరిధిలో వ్యవసాయ భూమి ఉండాలన్న నిబంధన ఎల్లగౌడు ఎంపికకు అడ్డుగా మారింది. దీంతో ఇతరుల పేర్లు తెరపైకి వస్తుండగా.. ఎవరిని నియమించాలో అనే విషయంపై అధినాయకులు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయమైన వర్గాల సమాచారం. ఏదీ ఏమైనప్పటికీ ఈ ఉత్కంఠకు తెరపడాలంటే అధికారికంగా ప్రకటన వచ్చే వరకు రెండు మూడు రోజుల వరకు వేచి చూడాల్సిందే.

పత్రికా ప్రకటన

కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ డోన్ శాఖ ఖాతాదారులకు విజ్ఞప్తి

డోన్ బ్రాంచి కార్యాలయమును ప్రస్తుత భవనము నుండి దిగువ కనబర్చిన నూతన భవనములోనికి అతి త్వరలో మార్చబడును. కావున ఖాతాదారులందరూ ఈ యొక్క బ్రాంచి కార్యాలయ భవన మార్పును గమనించమనవి.

నూతన కార్యాలయ భవన చిరునామా:
H.No:9-13-5, K.V.S Colony
శ్రీ సుధ జూనియర్ కళాశాల ప్రక్కన, డోన్

ఖాతాదారులకు అత్యున్నత సేవలు అందించుటలో డి.సి.సి బ్యాంకు నిరంతరము కృషీ చేయునని తెలియజేయడమైనది. కార్యాలయ భవన మార్పు వల్ల కలుగు తాత్కలిక అసౌకర్యానికి చింతిస్తున్నాము.

బ్రాంచ్ మేనేజరు, డి.సి.సి. బ్యాంకు లి॥ డోన్ బ్రాంచి
Cell: 9951616120

విద్యార్థులు సృజనాత్మకతపై అవగాహన పెంచుకోవాలి

బనగానపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సృజనాత్మకతపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లలిత అన్నారు. బుధవారం కళాశాలలో వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. యూత్‌ఫార్ సోషల్ ఇంప్యాక్ట్ అనే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ నూతన ఆలోచనలు ఎలా అభివృద్ధి చేయాలో, అవి పారిశ్రామికంగా ఎలా ఉపయోగ పడతాయో ఒక స్టార్టప్‌ను ఎలా ప్రారంభించాలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులకు పరిశోధన, ఆవిష్కరణ, తదితర అంశాలను వివరించారు. సమావేశంలో అధ్యాపకులు మహమ్మద్ గౌస్, ఉమామహేశ్వరరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డి, కౌసల్యాదేవి, బడే సాహెబ్ నీతమ్మ,రామకృష్ణ,నాగరాజారెడ్డి, రామన్న, వరలక్ష్మి, రవికుమార్, చంద్రకళ, ఆంజనేయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ లలిత

తాగునీటి సమస్యలపై అప్రమత్తంగా ఉన్నాం

కొలిమిగుండ్ల, జులై 2 (ఆంధ్రజ్యోతి): వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఏర్పడుతున్న తాగునీటి సమస్యలపై నిరంతరం అప్రమత్తంగానే ఉన్నామని జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మనోహర్ అన్నారు. బుధవారం మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడిన కాలనీల్లో పర్యటించి, మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడారు. సమస్యను అధిగమించి పూర్తి స్థాయిలో నీటి సరఫరా చేపట్టడానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. బోరు బావుల ద్వారా వచ్చే నీటితో పాటు, అవుకు రిజర్వాయర్ నీటిని పైప్‌లైన్‌కు మళ్లించి, నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు సమస్య తీవ్రతను బట్టి ప్రత్యేక ట్యాంకుల ద్వారా నిరంతరం నీరు సరఫరా చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న నీటి వనరులపై స్థానిక అధికారులతో ఈఈ మనోహర్, డీఈ మధుసూదన్ చర్చించారు. కార్యక్రమంలో ఏఈలు కరీముల్లా, సాయిక్రిష్ణ, ఎంపీడీవో ప్రసాదరెడ్డి, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న ఈఈ మనోహర్, అధికారులు

ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్రాల తనిఖీ

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

కోవెలకుంట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేసే వైద్య సిబ్బంది జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను వందశాతం విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఆదేశించారు. బుధవారం రేవనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కలుగొట్లలోని ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్యకేంద్రంలో పనిచేసే వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పని చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. వైఎస్ఆర్ ఎలక్ట్రానిక్ హెల్త్‌కార్డును నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ మహబూబ్ సుభాని, డాక్టర్ దివ్య, హెల్త్ సూపర్‌వైజర్లు ప్రభావతి, స్టాఫ్ నర్సు మరియమ్మ, చెన్నమ్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోదాము వద్ద పొగాకు రైతుల నిరీక్షణ

గోదాము వద్ద వాహనాలతో వేచి ఉన్న రైతులు

ఆళ్లగడ్డ, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగందిన్నెలోని వేర్‌హౌస్ గోదాము వద్ద గద్వాల జిల్లా రైతులు బుధవారం గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. గద్వాల జిల్లా నీలిపల్లి , గార్లపాడు, ఆరగిద్ద, పెంచుకలపాడు గ్రామాలకు చెందిన 50 మంది రైతులు ఐడీపీ కంపెనీకి చెందిన పొగాకును పండించారు. కంపెనీ అధికారి పొగాకు బేళ్లను లింగందిన్నె గోదాములో దించాలని బోడింగ్ పాయింట్ బిల్లులు వేసి పంపారు. అయితే గోదాములు ఖాళీ లేవని బేళ్లను దించుకోవడానికి నిరాకరించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాంతో రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు ప్రేమ్‌దాస్, రాముడు, హనుమంతు మాట్లాడుతూ మూడు నెలలుగా పంటను కొనుగోలు చేసుకుంటామని ఐడీపీ కంపెనీ వారు ఊరిస్తూ వచ్చారన్నారు. తీరా పంటను ఇక్కడికి తీసుకవస్తే ఎవరూ స్పందించడం లేదని రైతులు వాపోయారు. పంట వర్షానికి తడిసిపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులు పంటలను కాపాడుకోవాలి

నందవరంలో జామతోటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి

బనగానపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రైతులు తాము వేసిన పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి బుధవారం కోరారు. మండలంలోని టంగుటూరు, నందవరం గ్రామాల్లో రైతులతో గ్రామ సభ నిర్వహించారు. నందవరంలో రైతు వీవీ.కుమార్ రెడ్డి వేసిన జామ పంటను వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి రైతులతో మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌లో వేసిన మొక్కజొన్న, మినుము పంటలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పలు పథకాలను గురించి రైతులకు ఆయా గ్రామాల్లో వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

వెలగని వీధి లైట్లు.. ఇబ్బందుల్లో ప్రజలు

బస్టాండులో కమ్ముకున్న చీకటి

కొలిమిగుండ్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొలిమిగుండ్లలలో వీధి లైట్లు వెలగకపోవడంతో ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణ అనంతరం రామ్‌కో సిమెంట్ వారు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. దీంతో విద్యుత్ వెలుగు సంతరించుకున్నాయి. అయితే ఐదు రోజులుగా వీధి లైట్లకు సంబంధించిన ఎంసీబీలు మరమ్మతులకు గురి కావడంతో వీధిలైట్లు వెలగడం లేదు. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారి తేరు వద్ద నుంచి ఎస్‌బీఐ బ్యాంకు, పోలీస్ స్టేషన్ వరకు చీకటి నెలకొంది. మరోవైపు ఆర్టీసీ బస్టాండులో సైతం చీకటి నెలకొనడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణం మొత్తం అంధకారం నెలకొంది. త్వరితగతిన వీధి లైట్లు బాగుచేయాలని ప్రయాణికులు, వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో గీతా పారాయణం

కొలిమిగుండ్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం రాత్రి గీతా పారాయణం నిర్వహించారు.ప్రముఖ ఆధ్యాత్మిక వక్త వైవీఎస్ నారాయణరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

చాగలమర్రి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని జిల్లా రైతు వనరుల కేంద్రం ఏవో హేమసుందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని చాగలమర్రి, మద్దూరు గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులు విచక్షణా రహితంగా రసాయన ఎరువులు వాడటం వలన భూసారం తగ్గిపోవడంతో పాటు దిగుబడులపై ప్రభావం చూపుతుందన్నారు. గుర్తింపు పొందిన దుకాణాల్లోనే నాణ్యమైన విత్తనం కొనుగోలు చేయాలని అన్నారు. అనంతరం మొక్కజొన్న పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏవో రంగనేతాజీ, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల

చాగలమర్రి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల ఉంటుందని పశుసంవర్ధకశాఖ ఏడీ వరప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని పెద్దబోధనం గ్రామంలో గొర్రెలు, మేకల డివార్మింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 15 వేల గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాగించామని అన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

చాగలమర్రి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఈవోఆర్డీ తహీర్‌హుసేన్ తెలిపారు. బుధవారం చాగలమర్రి మేజర్ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ తులశమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభలు ఎంతగానో ఉపయోగడతాయని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

చాగలమర్రి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని గిరిజన కాలనీలోగల ప్రాథమిక పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలను ఎంఈవో న్యామతుల్ల బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, గ్రేడిగ్, విద్యామిత్ర కిట్ల పంపిణీ పరిశీలించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలో విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం జీవయ్య, పీడీ శ్రీనాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మినుము కిట్లు పంపిణీ

చాగలమర్రి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఖరీఫ్ సాగు కింద రైతులకు మినుము కిట్లను పంపిణీ చేసినట్లు ఏవో రంగనేతాజీ తెలిపారు. బుధవారం చాగలమర్రి వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతులకు 20 క్వింటాళ్ల మినుము కిట్లను పంపిణీ చేశామన్నారు. రైతులు మినుము సాగు చేసే సమయంలో జీయోట్యాగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో మంజుల, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

10న విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

చాగలమర్రి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఈనెల 10న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించాలని ఎంఈవో అనూరాధ తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ వర్కర్లు సమీపంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు పాల్గొన్నారు.

యాగంటిలో వేలం వాయిదా

బనగానపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యాగంటి క్షేత్రంలో ఆలయ ఈవో పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలాలు వాయిదా పడ్డాయి. బుధవారం ఆలయంలో నిర్వహించాల్సిన వేలం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు ఈవో తెలిపారు. మరోసారి వేలం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

బనగానపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నందవరం చౌడేశ్వరీమాత ఆలయ ప్రాంగణంలో దేవదాయశాఖ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకు కంచర్ల మారుతీ సత్రం, గట్టు వెంకటరాముడు సత్రాన్ని దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో తొలగించినట్లు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. దేవస్థానం యొక్క స్థలాలు ఆక్రమణలో ఉన్నాయని, అన్యాక్రాంతమైన వాటిని కూడా త్వరలో స్వాధీనం చేసుకుంటామని ఈవో తెలిపారు. దేవస్థానం స్థలాలు అక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బేతంచెర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పేదలకు సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్రనాయ్ అన్నారు. బుధవారం గోరుమానుకొండ తండా గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి శ్రీధర్‌బాబేఉ, బూత్ కో కన్వీనర్ పులి నాగేశ్వర రావు, నాయక్, వినాయక్, బూత్ ఇన్‌చార్జి ఆచారి పాల్గొన్నారు.

ఊపిరి పోసిన వర్షం

బనగానపల్లె, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం సాయంత్రం కురిసన వర్షం ఊపిరిపోసింది. సుమారు నాలుగు వేల హెక్టార్లలో సాగు చేసిన మొక్కజొన్న పంటకు ఎంతో మేలు చేసింది.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
1
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
గురువారం 3 జూలై 2025

'కండలేరు'లో చేపల వేట నిషేధం

రాపూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కండలేరు జలాశయంలో చేపల వేటను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జలాశయంలో చేపలు, రొయ్యలు సంతానోత్పత్తి కోసం ఆగస్టు 31వ తేదీ వరకు ఈ నిషేధం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ సమయంలో ఎవరైనా చేపల వేట సాగించినా, చేపలు అమ్మినా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

కలిగిరిలో తిరుణాళ్ల సంబరం
- కలిగిరమ్మకు విశేష పూజలు
- ఉత్సాహంగా బండలాగుడు పోటీలు
- నేటితో ముగియనున్న వేడుక

ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి అనుమతులు
- ఉమ్మడి జిల్లాలో 12,804 సీట్లకు ఆమోదం
- త్వరలోనే కౌన్సెలింగ్ తేదీల ఖరారు
- అందరి దృష్టి ఫీజుల ఖరారుపైనే!
- 7 నుంచి ఈసెట్ కౌన్సెలింగ్

భూసేకరణ చట్టవిరుద్ధం
- బాధిత రైతుల పక్షాన ఉద్యమిస్తాం
- రేపటి గ్రామసభలో భారీగా పాల్గొనాలి
- అన్నదాతను ఆదుకోకుంటే పోరాటమే
- కరేడులో పర్యటించిన వామపక్ష నాయకులు

రూ.374 కోట్లతో మంచినీటి ట్యాంకులు

పూర్తి వివరాలు 4లో..

గడప గడపకు..
తొలి అడుగు

- ప్రజలతో మమేకం అయిన ప్రజాప్రతినిధులు
- సంక్షేమ పథకాల పట్ల ప్రజల సంతృప్తి
- గ్రామాల్లో మౌలిక వసతుల కోసం విజ్ఞప్తులు

నెల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంతో జిల్లా అంతటా సందడి నెలకొంది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు తొలి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గడప గడప తొక్కి ప్రజలతో మమేకం అయ్యారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన గురించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు పడ్డాయా!? పింఛను ఒకటవ తారీఖునే అందుతోందా!? రూ.4వేల పింఛను సరిపోతోందా!?! ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయా!? అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో వ్యక్తం అవుతున్న సంతృప్తిని చూసి నేతలు సంతోషపడ్డారు. మరోవైపు పలు చోట్ల గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు ఎమ్మెల్యేలను కోరారు. తప్పకుండా త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని నేతలూ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో జిల్లాకు చెందిన మెజారిటీ ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

- నెల్లూరు నగరంలోని 13వ డివిజన్‌లో మంత్రి పొంగూరు నారాయణ ఇల్లిల్లు తిరిగారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఏడాది కాలంలో సిటీ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని వివరిస్తూ, ఎన్ని కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్న తీరును మంత్రి నారాయణ ప్రజలకు వివరించారు.
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు పట్టణంలోని ఒకటో వార్డులో ఇంటింటికి తిరిగారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ఏడాది పాలన పట్ల ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.
- నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విడవలూరు మండలం పొన్నపూడి పాతూరు, రామతీర్థం గ్రామాల్లో, బుచ్చిరెడ్డిపాళెంలో గడప గడప కార్యక్రమం నిర్వహించారు. బుచ్చిలో తల్లికి వందనం పథకం పట్ల పిల్లలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా తమకు బాగా చదువుకునే అవకాశం దక్కింది థాంక్యూ సీఎం సార్, థాంక్యూ ఎంపీ సార్, థాంకూ ఎమ్మెల్యే మేడం అంటూ పిల్లలు కేరింతలు కొట్టారు. కాగా, సంక్షేమ పథకాలు తమకు అందలేదని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 35వ డివిజన్‌లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇతర సమస్యలపైనా ఎమ్మెల్యే ఆరా తీశారు.
- ఎమ్మెల్యే సోమిరెడ్డిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆయన కుమారుడు రాజగోపాల్‌రెడ్డి, కోడలు శృతిరెడ్డిలు మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ఏడాది పాలన ఎలా ఉందో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులను ఎమ్మెల్యే సత్కరించారు. తల్లికి వందనం, సబ్సిడీ గ్యాస్ తమకు అందలేదని కొంత మంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణం వారికి ఆ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి అధికారులను ఆదేశించారు.
- ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కావలి పట్టణం మసునూరులో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇల్లిల్లు తిరిగారు. పాలన పట్ల, పథకాల అమలు పట్ల ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.
- ఉదయగిరిలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచల్‌బాబు యాదవ్ ఆధ్వర్యంలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇల్లులు తిరిగి కరపత్రాలు పంచిపెట్టారు. ఇలా జిల్లావ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇల్లూ తిరుగుతూ కరపత్రాలు అందజేశారు.

నెల్లూరులో కూరగాయల వ్యాపారికి కరపత్రం అందజేస్తున్న మంత్రి నారాయణ

బుచ్చిలో పిల్లలతో మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

అవ్వా.. సమస్యలేమైనా ఉన్నాయా!?

ఆత్మకూరు : ఏడాది పాలనలో సాధించిన విజయాలపై చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం ఆత్మకూరులోని ఒకటవ వార్డు పరిధిలోని టి ముస్తాపురంలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. టీడీపీ శ్రేణులతో కలిసి ఆయన 30 ఇళ్లకు వెళ్లి ఏడాదిలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందించి, కుటుంబసభ్యులు పొందిన ప్రభుత్వ పథకాల లబ్ధిని తెలుసుకుని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఆనం: అవ్వా.. నీ పేరేమి?
అవ్వ: బండి శేషమ్మ సారూ..
ఆనం: నీకు పింఛను వస్తోందా!?
శేషమ్మ: వస్తుంది. ప్రతి నెల ఇంటికి వచ్చి ఇచ్చిపోతున్నారు.
ఆనం: నీకెందరు సంతానం?
శేషమ్మ: ఇద్దరు కొడుకులయ్యా!
ఆనం: ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా?
శేషమ్మ: ఆ.. అందుతున్నాయి. నాకు రేషన్ కార్డు లేదు. నా రెండో కొడుకు కార్డులో నా పేరు ఉంది. అక్కడ నా పేరు తీసేసి, నాకు ఒక కార్డు ఇప్పించండి.
ఆనం: అలాగే.. ఇంకేమైనా సమస్యలున్నాయా?
శేషమ్మ: నా ఇద్దరు కొడుకులకు ఇళ్ల స్థలం ఉంది. అందులో వారు ఇళ్లు కట్టుకోవడానికి పక్కా ఇళ్లు మంజూరు చేయించండి.
ఆనం: సచివాలయ సిబ్బంది ఎక్కడ? ఈ సమస్యలను నమోదు చేసుకుని పరిష్కరించండి. అంటూ ప్రతి ఇంటికి వెళ్లి కార్యక్రమాన్ని కొనసాగించారు.

సోమశిలలో 31.357 టీఎంసీల నీరు



అనంతసాగరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం 270 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో జలాశయంలో 31.367 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు తెలిపారు. దిగువ డెల్టాకు 3,300, ఉత్తర కాలువకు 425, దక్షిణ కాలువకు 850 క్యూసెక్కుల చొప్పున సరఫరా చేస్తున్నారు.

షేర్స్‌లో పెట్టుబడి పేరుతో
రూ.30.4 లక్షలు మోసం

నెల్లూరు(క్రైం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : షేర్స్‌లో పెట్టుబడి పెడితే అధిక ఆదాయం పొందుతారని నమ్మించి రూ.లక్షలు మోసం చేసిన ఘటనపై నెల్లూరులోని చిన్నబజారు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు... నగరంలోని డైకాస్‌రోడ్డుకు చెందిన షేక్ మతీన్ ఫైజాన్ ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఈ సంవత్సరం మే 30వ తేదీన ఆయన ఫోన్ నెంబర్‌కు ఆన్‌లైన్ మార్కెటింగ్‌కు సంబంధించిన లింక్ రావడంతో దానిని క్లిక్ చేశాడు. వెంటనే పలు ఫోన్ నెంబర్లతో ఇషితా మెహతా అనే మహిళ వాట్సప్‌లో చాటింగ్ చేసింది. తాము ఆన్‌లైన్ మార్కెటింగ్‌కు సంబంధించిన సూచనలు, సలహాలు ఇచ్చి లాభాలు వచ్చే ట్లు చేస్తామని చెప్పి వాట్సప్ గ్రూప్‌లో మతీన్ నెంబర్‌ను యాడ్ చేసింది. వారు పంపిన లింక్‌ను ఓపెన్ చేసి ఆధార్‌కార్డు, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను మతీన్ అందజేశాడు. వారు చెప్పిన మాటలు వింటూ షేర్స్ కొనుగోలు చేయడం, అమ్మడం చేస్తూ రూ.1.25 లక్షలు ఆదాయం పొందాడు. పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడితే అధిక ఆదాయం వస్తుందని చెప్పడంతో భార్య బంగారు ఆభరణాలు కుదవపెట్టి, దాచుకున్న నగదు రూ.30.40 లక్షలను పలు దఫాలుగా మోసగాళ్ల అకౌంట్లకు వేశాడు. కొద్ది రోజులకే రూ2.29 కోట్లు నగదు తన అకౌంట్‌లో ఉన్నట్లుగా మెసేజ్ వచ్చింది. అయితే ఆ నగదును తీసేందుకు ప్రయత్నించగా అవి రాకపోవడంతో అనుమానం వచ్చింది. నగదు రావడం లేదని కంపెనీ వారికి ఫోన్ చేయగా విత్‌డ్రా కావాలంటే ముందుగా కొంత నగదు పంపాలని చెప్పడంతో మోసపోయానని గ్రహించి జూన్ 30వ తేదీ ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. బుధవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్ మినరల్స్‌కు గ్రీన్ సిగ్నల్
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు
- జిల్లాలో ఎక్కువగా రోడ్ మెటల్, గ్రావెల్
- భారీగా తగ్గించిన డెడ్ రెంటు ఫీజు

నెల్లూరు(వెంకటేశ్వరపురం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మైనర్ మినరల్స్ కు అనుమతులు ఇచ్చేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఏడాది కాలంగా మైనింగ్ చేయకుండా ఖాళీగా ఉన్న పలువురు మైనింగ్ వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన మైనింగ్ అవినీతిపై కూటమి ప్రభుత్వం విచారణ చేస్తుండటంతో ఇప్పటి వరకు అనుమతులు నిరాకరించింది. తాజాగా ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. జిల్లాలో ఎక్కువగా రోడ్ మెటల్, గ్రావెల్ లీజులు మైనర్ మినరల్స్‌గా ఉన్నాయి. జిల్లాలో సూమారు 50 వరకు మైనర్ మినరల్స్ ఉన్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వం లీజుకు డెడ్ రెంటు 10 రెట్లు అధికంగా కట్టాల్సి ఉండగా ప్రస్తుతం దానిని కూటమి ప్రభుత్వం 5 రెట్లకు తగ్గించింది. లీజుదారుడు ముందు 3 రెట్లు కట్టి, వాయిదాల పద్ధతిలో మిగతా 2 రెట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంపై మైనింగ్ మినరల్ వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పన్నుల 'కేసుల మాఫీ'
- 5న ప్రత్యేక లోక్‌అదాలత్
- సద్వినియోగం చేసుకోండి
- నగర కమిషనర్ నందన్

నెల్లూరు(సిటీ), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని భవన యజమానులకు కార్పొ రేషన్ ద్వారా ఎదుర్కొంటున్న పలు కేసుల్లో అపరాధ రుసుముతో పాటు పన్నులు చెల్లించి ఆయా కేసులను మాఫీ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ నందన్ సూచించారు. బుధవారం ఆయన చాంబరులో వివరాలు వెల్లడించారు. నగరంలో పన్ను ఎగవేతదారులు, అనధికార నిర్మాణదారులు, అను మతులను అతిక్రమించి అదనపు కట్టడాలు నిర్మించుకున్నవారిపై కార్పొరేష న్ నుంచి కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. 5వ తేదీన నెల్లూరులోని ప్రధాన న్యాయ స్థానంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తు న్నారని, అక్క డే పన్ను వసూళ్ల సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో పన్ను బకాయితో పాటు అప రాధ రుసుమును చెల్లించి కేసులను మాఫీ చేసుకోవాలని పిలుపునిచ్చారు. నగరంలోని కూరగాయల మార్కె ట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. నారా యణ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న నక్ష శిక్షణలో పాల్గొన్నారు.

మేమింతే...!
- తీరు మారని ఇరిగేషన్ శాఖ
- దోపిడీకి తెరలేపిన అధికారులు
- విజిలెన్స్ విచారణను హైకోర్టుకు చెప్పని వైనం
- కౌంటర్లు వేయకుండా తాత్సారం
- గత ప్రభుత్వంలోని పనులకు బిల్లులిచ్చే కుట్ర
- చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ఖజానాకు గండి

అరకొర పనులు చేయడం... పూర్తిస్థాయిలో ఎంబుక్‌లు రికార్డు చేసుకోవడం... వాటిని తీసుకెళ్లి హైకోర్టులో కేసు వేయడం... దీనికి కౌంటర్ వేయకుండా అధికారులు మౌనం దాల్చడం... ఆ తదుపరి హైకోర్టు నుంచి ధిక్కరణ నోటీసులు రావడం... హాజరుకావాలంటూ నేరుగా రాష్ట్ర ఉన్నతాధికారులకు తాఖీదులు అందడం... ఫలితంగా బిల్లులు విడుదల కావడం... ఆ ప్రజాధనాన్ని తలాకొంత పంచుకోవడం... ఇదీ ఇరిగేషన్ శాఖలో కొన్నేళ్లుగా జరుగుతున్న తీరు. అయితే ప్రభుత్వం మారినా ఆ శాఖలో మార్పు మాత్రం రావడం లేదు.

నెల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇరిగేషన్ శాఖలోని దోపిడీకి బ్రేకులు వేయాలని భావించిన కూటమి ప్రభుత్వం, వైసీపీ ప్రభుత్వంలో జరిగిన పనులపై గతేడాది విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. అయినా ఇరిగేషన్ అధికారుల్లో ఏ మాత్రం భయం గానీ, ఆందోళన గానీ కనిపించడం లేదు. తమ రూటే 'సెపరేటు' అన్నట్లు ఇప్పటికీ పాత పద్ధతినే అవలంబిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఓ వైపు విజిలెన్స్ విచారణ జరుగుతుంటే.. ఈలోపే ఆ పనులకు బిల్లులు చెల్లించేందుకు మాస్టర్ స్కెచ్ వేశారు. పనులు చేసిన కాంట్రాక్టర్లు హైకోర్టులో రిట్ పిటిషన్లు, కంటెంప్ట్‌లు దాఖలు చేస్తుండగా, వాటికి కౌంటర్ వేయకుండా అధికారులు పరోక్ష సహకారం అందిస్తున్నారు. తద్వారా రాష్ట్ర ఉన్నతాధికారులకు పర్సనల్ అప్పీయరెన్స్ వస్తున్నాయి. ఇలా అప్పీయరెన్స్ వచ్చిన వెంటనే ప్రభుత్వం నుంచి తప్పనిసరి పరిస్థితుల్లో బిల్లులు చెల్లించాల్సి వస్తోంది.

రికవరీ ఎలా...?

వైసీపీ ప్రభుత్వంలో ఓఅండ్‌ఎం, ఎఫ్‌డీఆర్, జనరల్ ఫండ్.. ఇలా అన్ని పనుల్లోనూ నాడు అవినీతి వ్యవహారాలు బయటపడ్డాయి. 2022లో ఏకంగా రూ.232 కోట్ల మేర ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్స్ (ఎఫ్‌డీఆర్) కింద అనుమతులు ఇచ్చారు. వీటిలో చాలా పనులు 2019లోనే చేసినవి కావడం గమనార్హం. అలానే ఓఅండ్‌ఎం కింద కూడా రూ.150 కోట్ల మేర పనులు జరిగినట్లు రికార్డు చేశారు. 2023లో ఓఅండ్‌ఎం వర్కులను మంజూరు చేయించి వాటిని ప్యాకేజీలుగా మార్చారు. ఒక్కో ప్యాకేజీలో పదుల సంఖ్యలో పనులు ఉన్నాయి. దీంతో ఏ పని మంజూరైంది..? ఏ పని పూర్తి చేశారు..? అన్న విషయాలు రైతులకు తెలియదు. అలానే కాంట్రాక్టర్ల మెయింటెన్స్ పీరియడ్‌ను కూడా తగ్గించేశారు. ఇక కొన్ని సీజన్లలో కాలువల్లో నీరు పారుతున్న సమయంలో ఓఅండ్‌ఎం పనులు జరిగినట్లు ఎంబుక్‌లు రికార్డు చేశారు. 2019-24 మధ్య కాలంలో నెల్లూరు సెంట్రల్ డివిజన్ పరిధిలో జరిగిన అన్నీ పనులపై ప్రస్తుతం విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఇప్పటికే కొన్ని పనుల్లో అవకతవకలు బయటపడ్డాయి. మరి విచారణ అంతా పూర్తయితే ఎన్ని రూ.కోట్లు రికవరీ వస్తుందో తెలియదు. అటువంటిది ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేస్తే రేపు ఎలా రికవరీ చేస్తారన్న ప్రశ్న తలెత్తుతోంది. గత నెల రోజుల్లో గత ప్రభుత్వంలో జరిగిన ఓఅండ్‌ఎం పనులకు సంబంధించి రూ.11 కోట్ల మేర సుమారు వంద బిల్లులకుపైగా అప్‌లోడ్ చేశారు. ఇంకా రూ.21 కోట్ల మేర మరో 200 బిల్లులు హైకోర్టులో కంటెంప్ట్ రావడంతో వాటిని కూడా అప్‌లోడ్ చేయక తప్పని పరిస్థితి నెలకొంది.

బాధ్యులెవరు!?

ప్రస్తుతం కంటెంప్ట్ కింద వచ్చిన కేసుల్లో చాలా వరకూ గతేడాది రిట్ పిటిషన్ దాఖలు చేసినవే ఉన్నాయి. ఈ రిట్ పిటిషన్ దాఖలైన సమయంలోనే విజిలెన్స్ విచారణ జరుగుతోందని

- మిగతా 3వ పేజీలో

ఇటు శక్తి టీమ్‌లు..
అటు వారియర్స్ !
- ఆడవారికి అండగా పోలీసుల ప్రత్యేక చర్యలు
- జిల్లా వ్యాప్తంగా ఏడు బృందాల ఏర్పాటు
- విద్యాసంస్థల్లో స్వీయ రక్షణపై శిక్షణ
- హాట్‌స్పాట్లు గుర్తించి నిఘా

నెల్లూరు(క్రైం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మహిళలు, విద్యార్థినుల రక్షణకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఏడు శక్తి టీమ్‌లను ఏర్పాటు చేశారు. నెల్లూరు నగరంలో 3, నెల్లూరు రూరల్ 1, కందుకూరు 1, ఆత్మకూరు1, కావలిలో ఒకటి చొప్పున ఈ బృందాలను నియమించారు. ప్రతీ టీమ్‌లో ఒక ఎస్‌ఐతో పాటు నలుగురు సిబ్బంది ఉంటారు. ప్రధానంగా విద్యార్థినుల రక్షణ కోసం ఈ టీంలు నిరంతరం కృషి చేస్తున్నాయి.

హాట్‌స్పాట్ల గుర్తింపు

మహిళలు, యువతులు, విద్యార్థినులతో ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తించడం, ఇబ్బందులకు గురిచేస్తున్న హాట్‌స్పాట్లను పోలీసులు జిల్లా వ్యాప్తంగా గుర్తించారు. సదరు హాట్‌స్పాట్లలో నిత్యం శక్తి టీమ్‌లతో నిఘా ఉంచుతూ అల్లరి మూకల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. నెల్లూరు నగరంలో 64, కావలిలో 10, ఆత్మకూరులో 14, కందుకూరులో 9 హాట్‌స్పాట్లు గుర్తించారు.

వందల్లో వారియర్ గ్రూప్‌లు

జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల్లో వందల సంఖ్యలో వారియర్స్ గ్రూపులను ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల ను వారే పరిష్కరించుకునేలా శక్తి టీమ్‌ల ఆధ్వర్యంలో ఈ బృందాలను సిద్ధం చేస్తున్నారు.

ప్రాంతం	విద్యాసంస్థలు	వారియర్స్ గ్రూప్‌లు
నెల్లూరు నగరం	93	196
నెల్లూరు రూరల్	124	414
కావలి	83	343
ఆత్మకూరు	58	217
కందుకూరు	28	79

స్వీయ రక్షణపై శిక్షణ

విద్యాసంస్థల్లో చదివే ప్రతీ విద్యార్థినికి ఆత్మరక్షణకు అవసరమైన శిక్షణను శక్తి టీమ్ పోలీసులు అందిస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో వారిని వారు రక్షించుకునేలా సెల్ఫ్ డిఫెన్స్‌లో తర్ఫీదు ఇస్తున్నారు. నెల్లూరు నగరంలో 11,294 మంది, నెల్లూరు రూరల్‌లో 13వేల మంది, కావలిలో 9,500 మంది, ఆత్మకూరులో 7,325 మంది, కందుకూరులో 4,080 మంది విద్యార్థినులు శిక్షణ పొందారు.

తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలి

వెంకటాచలం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రైతులంతా అన్నదాత సుఖీభవ పథకానికి తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయ మండల అధికారి హరికరుణాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కంటేపల్లిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులతో కలిసి వరిపైరును పరిశీలించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి రూ.20 వేలు మూడు విడతల్లో వారి బ్యాంకు ఖాతాలకు జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు అభిషేక్, కూటమి నేతలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9337
వెండి కిలో ధర	రూ. 108700
వెండి ఒక గ్రాము	రూ. 111.70

చెత్త సేకరణ నిర్వహణపై డీపీవో తనిఖీ

రేబాలలో సమస్యలు తెలుసుకుంటున్న డీపీవో శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీవో

బుచ్చిరెడ్డిపాళెం,జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేబాలలో బుధవారం డీపీవో ఎల్. శ్రీధర్‌రెడ్డి ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణపై తనిఖీ చేశారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన కల్పించే విషయంపై ప్రజలనడిగి సమస్యలు తెలుసుకున్నారు. డీపీవో తనిఖీ సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో ఎం. నారాయణరెడ్డి, ఉప మండల పరిషత్ అధికారి జీ. రాధాకృష్ణ రేబాలకు చేరుకున్నారు. డీపీవోతో కలిసి గ్రామంలో పలు ప్రాంతాల్లో పర్యటించి, చెత్తసేకరణ గురించి ప్రజలను అడిగి సమాచారం తెలుసుకున్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి ఎస్‌డీ. జలీల్, సిబ్బంది ఉన్నారు.

కౌలు రైతులు కార్డులు పొందాలి

కోవూరు : పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

కోవూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కౌలు రైతులంతా కౌలు రైతు కార్డులు పొందాలని మండల వ్యవసాయాధికారిణి టీ. రజని కోరారు. లేగుంటపాడు గ్రామ పొలాల్లో బుధవారం ఏర్పాటుచేసిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కౌలు రైతులు వీఆర్వోలను సంప్రదించి కౌలు రైతుల కార్డుల్ని పొందాలన్నారు. పంటబీమా, ఈ-క్రాఫ్ వల్ల రైతులకు చేకూరే ఉపయోగాల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు సుభాషిణి, శ్వేతలేఖ మాట్లాడారు.

● మనుబోలు, (ఆంధ్రజ్యోతి): మండలం లోని వెంకన్నపాళెం, మడమనూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం వ్యవసాయాధికారులు నిర్వహించారు. ఏవో వెంకటకృష్ణయ్య రెండు గ్రామాల్లో రైతులను సమావేశపరిచి వ్యవసాయంలో నీటియాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాళెం టీడీపీ నాయకులు శేఖర్‌నాయుడు, అడపాల శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల వసతిగృహం పరిశీలన

వసతిగృహం సిబ్బందితో మాట్లాడుతున్న వేపినాపి వైద్య ఆరోగ్య బృందం

రాపూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కండలేరులో ఉన్న గురుకుల పాఠశాలను వేపినాపి వైద్య ఆరోగ్య శాఖ బృందం బుధవారం పరిశీలించింది. ఈసందర్భంగా పిల్లల వసతిగృహాలు, అల్పాహారం చేసే డైనింగ్‌హాల్, తాగునీరు, వంటగది, మరుగుదొడ్లు తదితరాలను పరిశీలించారు. వంటగదిలో పనిచేస్తున్న ఉద్యోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యం బాగాలేని పిల్లలకు వైద్యం అందించారు. మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించాలని, పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 104 వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, వేపినాపి వైద్యారోగ్య శాఖ వైద్యులు, సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో తిరుమల శ్రీవారిని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులు దర్శించుకున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

పశుసంవర్థక డిప్లొమా దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

తిరుపతిరూరల్, జూలై2(ఆంధ్రజ్యోతి): తిరుపతి కేంద్రంగా నడిచే ఎస్వీవెటర్నరీ వర్సిటీ పరిధిలోని యానిమల్ హజబెండరీ పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 7వతేది వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవికుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ, అనుబంధ కళాశాలలో రెండేళ్ల కాలవ్యవధితో ఆంగ్లమాధ్యమంలో ఆఫర్ చేసే ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు. వివరాలకోసం వర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

‘నాడు-నేడు’కు ఏదీ మోక్షం ?

● కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించని గత వైసీపీ ప్రభుత్వం ● సార్వత్రిక ఎన్నికల ముందే ఆగిన పనులు
● ప్రభుత్వం మారినా లభించని మోక్షం ● నిధుల కోసం సమగ్ర శిక్ష అధికారుల ప్రతిపాదనలు

మనుబోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పనులు మండలంలో అసంపూర్తిగా మిగిలాయి. అప్పట్లో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. స్కూళ్లు తెరిచేనాటికల్లా అన్ని యాజమాన్యాల పరిధిలోని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యాశాఖ సమగ్రశిక్ష అధికారులను ఆదేశించింది. కూటమి అధికారంలోకి వచ్చాక గతంలో నిలిచిపోయిన నాడు-నేడు పనులకు నిధులు మంజూరుచేసి 2025-26విద్యా సంవత్సరం కల్లా పనులు పూర్తిచేస్తారని అంతా భావించారు. ఈ మేరకు విద్యాశాఖాధికారులు మండలంలో నాడు-నేడు కింద చేపట్టి, మధ్యలో వదిలేసిన పనుల వివరాలను ప్రభుత్వానికి నివేదించారు. కానీ నిధులు మాత్రం విడుదల కాలేదు. దీంతో ఏడాది నుంచి ఎక్కడ పనులు అక్కడే అన్న చందంగా ఉన్నాయి.

● పేరు మార్చినా జరగని పనులు

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ పాఠశాలలను బాగుచేయాలని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకానికి పేరు మార్చేసింది. మనబడి-మన భవిష్యత్తుగా నామకరణం చేసింది. అయితే దీని కింద ఆగిన పాఠశాలల నిర్మాణాలు మాత్రం ఏడాదైనా ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వకపోవడంతో మొండిగోడలు, తుప్పుపట్టిన సామగ్రి, దెబ్బతింటున్న సిమెంట్ ఎదురుచూస్తున్నాయి. మండలంలో నాడు-నేడు రెండో విడత కింద 29 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇందులో 9అంగన్ వాడీ కేంద్రాలు కాగా, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిపి 20 వరకు ఉన్నాయి. 2024సార్వత్రిక ఎన్నికలకు నాలుగునెలల ముందే ప్రభుత్వం నాడు-నేడు అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వడం నిలిపివేసింది. అప్పటివరకు 2 పాఠశాలల నిర్మాణాలు, 9అంగన్‌వాడీ కేంద్రాలకు మరమ్మతులు చేశారు. అంటే మండలంలో 18 పాఠశాలల్లో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. నిర్మాణాలన్నీ ఏడాదిగా ముందుకు కదలకపోవడంతో వాటికోసం తీసుకువచ్చిన సామగ్రి దెబ్బతింటోంది. మడమనూరు పాఠశాలలో వందల బస్తాల సిమెంట్ గడ్డకట్టిపోయింది. కమ్మీ తుప్పు పట్టింది. ఎండకు ఎండి, వానకు తడిసి నిర్మాణాలు నాణ్యత కోల్పోతున్నాయి. పిచ్చిమొక్కలు మొలిచి అధ్వానంగా, అపరిశుభ్రంగా తయారయ్యాయి.

మడమనూరులో ఆగిన అదనపు గదుల నిర్మాణం, గమళ్లపాళెంలో ఆగిన ప్రాథమిక పాఠశాల నిర్మాణం

బిల్లులు ఇస్తేనే పనులు

పాఠశాలలకు ఎంతమొత్తం నిధులు వేస్తారో, అంత మొత్తానికి పనులు చేయిస్తాం, మళ్లీ బిల్లులు వేస్తే మిగతా పనులు జరుగుతాయి. ప్రభుత్వం ఆదేశాలు రాగానే ఆగిన పనులను పూర్తిచేయిస్తాం. బిల్లులు రావాల్సిన పాఠశాలల వివరాలపై ప్రభుత్వానికి నివేదిక పంపాం.

- అహ్మద్‌బాషా, నాడు-నేడు పథకం ఏఈ

సూపర్ సిక్స్ పథకాలను తప్పక అమలు చేస్తాం : సోమిరెడ్డి

మనుబోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఏం పెద్దామి... రూ.4వేలు పింఛన్ వస్తుందా... ఏమ్మా మీ పాపకు తల్లికి వందనం డబ్బులు వచ్చాయా... గ్యాస్ సబ్సిడీ నగదు ఖాతాలో జమచేశారా... ఏం అయ్యా నీకు పొలం ఉందా... అయితే అన్నదాత సుఖీభవ పథ కం కింద రూ. 20వేలు ఇవ్వనున్నా రుకదా... అంటూ ప్రతి ఇంటా అం దరిని పలకరిస్తూ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముందుకుసాగారు. మండలంలోని కొమ్మలపూడిలో బుధ వారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహిం చారు. దళితవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మె ల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తప్పకుండా ప్రజ లకు చెప్పిన ప్రకారం సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తుందన్నారు. అక్కడక్కడా ప్రజలు పంచాయతీల్లో మౌ లిక వసతులపై సమస్యలు తెలియజేశారన్నారు. నెలపా టు పార్టీ కార్యకర్తలు ప్రతిఇంటా పథకాల అమలు, పరిపా లన విధానంపై ప్రజాభిప్రాయం తీసుకుంటారన్నారు. అం తకు మునుపు మినీ గోకులాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శృతిరెడ్డి, దంపతులు, ఏఎంసీ ఛైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, మన్నెమాల శ్రీనువాసులురెడ్డి, మన్నెమాల ఆదినారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ పెంచలయ్య, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో జలజాక్షి పాల్గొన్నారు.

మనుబోలు : కొమ్మలపూడిలో ప్రభుత్వ పథకాల గురించి మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

విడవలూరు : రామతీర్థంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కూటమి ప్రభుత్వంలో ప్రజారంజక పాలన

విడవలూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజా రంజక పాలన కొనసాగుతున్నదని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రామచంద్రాపురం పంచాయతీ పొన్నపూడి పాతూరు, రామతీర్థం గ్రామాల్లో బు ధవారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా... లేదా...? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమ పరిశీలకుడు పుల్లారెడ్డి, టీడీపీ నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఏటూరు హరిరెడ్డి, తాతా రమేష్, మాడా నరేంద్ర, ఆవుల రవిచంద్ర, చిన్నిబాబు, ఉప్పాల వెంకటరమణయ్య, నాటూరు వెంకటేశ్వర్లు, ఉప్పాల శీనయ్య, నాటూరు శీనయ్య, నాటూరు విజయకుమార్, అత్తిరాల సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే విడవలూరులో కూడా ఈస్ట్రన్ చానల్ డీసీ ఛైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాతూరు శ్రీనివాసులురెడ్డి, పూండ్ల అచ్యుత్‌రెడ్డి, సత్యవోలు సత్యంరెడ్డి, చెముకుల శ్రీనివాసులు, చలచర్ల కామేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలన బాగుంది... మళ్లీ మీరే!

బుచ్చిరెడ్డిపాళెం (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో పరిపాలన బాగుందని, సీఎంగా చంద్రబాబు, నెల్లూరు ఎంపీ, కోవూరు ఎమ్మెల్యేగా మళ్ళీ మీరేనంటూ బుచ్చి ప్రజలు వేమిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులకు భరోసా ఇచ్చారు. బుధవారం బుచ్చి నగర పంచాయతీలోని 6వవార్డు, 17వార్డులో వీపీఆర్ దంపతులు కూటమి నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. 17వ వార్డులో మంచానికే పరిమితమై దివ్యాంగురాలు గుంటూరు భవానీని పరామర్శించి, ఆమెకు సదరన్ సర్టిఫికెటు ఇప్పించి రూ. 15వేలు పింఛనుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 17వవార్డులో ఇంటి మిద్దెపైన ట్యూషన్‌లో ఉన్న బాలబాలికలు ఎంపీ, ఎమ్మెల్యేలకు తల్లికి వందనం అందిందంటూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి, వైస్ ఛైర్మన్ వై. శివకుమార్‌రెడ్డి, బుచ్చి అర్బన్, రూరల్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బెజవాడ జగదీష్‌కౌన్సిలర్లు, రహమత్, టీ. వైష్ణవి, మాజీ ఎంపీటీసీ పర్వీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు .కాగా కోవూరులో అభివృద్ధే జరగలేదని మాజీ ఎమ్మెల్యే ప్రసన్న విమర్శలపై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ‘అవినీతిలో పీజీ చేసిన ప్రసన్నేనా నన్ను విమర్శించేది. అవును వాస్తవమే... నేను రాజకీయ అజ్ఞానినే.. ఆయన ఎక్కడ చేయిపెడితే అక్కడ అవినీతే..’ అంటూ ఘాటుగా విమర్శించారు.

పింఛన్ రూ.15వేలకు పెంచి ఇవ్వాలని వినతి

ఇందుకూరుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తనకు ప్రస్తుతం వస్తున్న పింఛన్‌ను పెంచి ఇవ్వాలని మండలంలోని కుడితిపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు వలుమూడి చెన్నకేశవులు కోరారు. జన్మతః ఆయన దివ్యాంగుడు. ఆయన తన 9వఏటనే తల్లిదండ్రులను పోగొట్టుకున్నారు. ఆయనకి ఇద్దరు చెల్లెళ్లు కాగా, వారిని పెంచి పెద్ద చేసి వివాహం చేశాడు. తల్లిదండ్రులు లేనందున కుటుంబ భారం మొత్తం తనే మోయాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. తనకు ఎవరూ లేరని, ఒంటరి జీవితం అనుభవించాల్సిన వస్తుందని చెన్నకేశవులు వాపోయారు, ప్రస్తుతం తనకు రూ.6వేలు పింఛను వస్తున్నదని, స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మండల ఉన్నతాధికారులు చొరవ తీసుకుని పింఛన్‌ను రూ.15వేలకు పెంచి ఇచ్చేలా కృషి చేయాలని ఆయన కోరారు.

దివ్యాంగుడు చెన్నకేశవులు

నాలుగేళ్ల వరకు విద్యుత్ సమస్యలు ఉండవు : ఎస్ఈ విజయన్

కావలి, జూలై 2(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వెంగళరావునగర్ సబ్‌స్టేషన్ ఆధునికీకరణలో భాగంగా 5.0 కేఎంబీఏ ట్రాన్స్‌ఫారంను 8.0 కేఎంబీఏకి పెంచి నూతన ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసినందున మరో 4 ఏళ్ల వరకు ఆ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఉండవని విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్ తెలిపారు. ఆధునికీకరించిన సబ్‌స్టేషన్‌ను బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ పరిధిలో వేసవిలో 10 నుంచి 20 శాతం వరకు వినియోగం పెరుగుతున్నందున లోడ్ అధికమై విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు వచ్చేవన్నారు. ఈ విషయాన్ని కావలి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సబ్‌స్టేషన్ ఆధునికీకరణకు రూ.1.3 కోట్లు మంజూరు చేయించారని చెప్పారు. దీని పరిధిలో 100 కేవీ ట్రాన్స్‌ఫారంలు మరో 30 వరకు ఏర్పాటు చేసకునే సామర్థ్యం ఉందన్నారు. ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ వినయోగంకు తగినట్లుగా సబ్‌స్టేషన్ అధికసామర్థ్యంతో ఆధునికీకరించటంతో ఇక విద్యుత్ సమస్యలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఈఈ బెనర్జీ, డిప్యూటీ ఈఈ రవికుమార్‌రెడ్డి ఏఈలు వసంతరావు, నాగార్జున, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రాల్లో కానరాని అభివృద్ధి

● ప్రభుత్వం శ్రద్ధ పెడితే అదనపు ఆదాయం

వెంకటాచలం, జూలై 2(ఆంధ్రజ్యోతి): దేశంలోని కొన్ని రాష్ట్రాలు కేవలం పర్యాటక రంగమే ప్రధాన వనరుగా మనుగడ సాగిస్తున్నాయి. అయితే మన రాష్ట్రం మాత్రం ఉన్న పర్యాటక వనరులను వినియోగించుకోవడంలో విఫలమవుతోంది. వెంకటాచలం మండలంలోనూ పర్యాటకానికి అనువైన ప్రదేశాలు అనేకం ఉన్నాయి. అయితే వాటిని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు శ్రద్ధ చూపడం లేదు. మండలంలోని కసుమూరు, గొలగమూడి, సర్వేపల్లి రిజర్వాయరు, కనుపూరు చెరువు, సైన్స్ మ్యూజియం కేంద్రం, సాయిబాబా మందిరం, అడవిలోని శివాలయం, జైన్‌దేవాలయాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి అదనపు ఆదాయం లభించే అవకాశముంది. కసుమూరు ఆధ్యాత్మికంగా విరాజిల్లుతోంది. అయితే ఈ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

కసుమూరులోని మస్తాన్‌వలి దర్గా

మస్తాన్‌వలి బతికున్న రోజుల్లో కసుమూరు దర్గా సమీపంలో ఉన్న తిప్పపై తిరిగే వారని స్థల పురాణం చెబుతోంది. అయన పడుకున్న ప్రదేశం, కూర్చుని ధ్యానం చేసిన ప్రదేశాలు, ఆయన స్నానం చేసిన షాఫా బావి ప్రాంతాలను దర్గాకు వచ్చిన భక్తులు సందర్శిస్తుంటారు.

బోటు షికారు, పక్షుల రక్షిత కేంద్రానికి అవకాశం

అలాగే జాతీయ రహదారికి అనుకుని కనుపూరు రోడ్డుకు పక్కనే కనుపూరు చెరువు ఉంది. ఈ చెరువుకు నీటినందించడానికి కాలువ కూడా ఉంది. దీంతో ఏడాది పొడవునా నీటిని నిల్వ చేసే అవకాశముంది. ఇందువల్ల ఈ చెరువులో బోటు షికారు, కడప చెట్లను పెంచి పక్షుల రక్షిత కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అంతేకాక చెరువు మధ్యలో చిన్నపాటి దీవిని ఏర్పాటు చేసి ఏదో ఒక భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే జాతీయ రహదారి వెంట ప్రయాణించే వారికి కసుమూరుకు వెళ్లే భక్తులకు ఆకర్షణగా ఉంటుంది. కనుపూరు చెరువు కట్టను వెడల్పు చేసి చెట్లను పెంచి, బెంచీలను ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ఎంతో ఆహ్లాదం లభిస్తుంది. సర్వేపల్లి రిజర్వాయరు కూడా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండే అతి పెద్ద రిజర్వాయరు ఇది. ప్రముఖ యాత్రాస్థలమైన గొలగమూడికి, నెల్లూరు నగరానికి సమీపంలో ఈ రిజర్వాయరు ఉండడం వల్ల దీన్ని కూడా పర్యాటక పరంగా అభివృద్ధి చేయవచ్చు. అలాగే ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన గొలగమూడి కూడా భక్తులతో నిత్యం రద్దీగా ఉంటుంది. వెంకయ్య స్వామి సమాధి మందిరమే కాకుండా ఈ గ్రామంలో ఆలయాలు అధికంగా ఉన్నాయి. చెముడుగుంట వద్ద జిల్లా సైన్ మ్యూజియం కేంద్రం వుంది. ఈ కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేస్తే బాగుంటుంది. కాకుటూరు వద్ద ప్రసిద్ధి చెందిన మహావీర్ మందిరం ఉంది. గొలగమూడికి వెళ్లే మార్గంలో కంటేపల్లి వద్ద సాయిబాబా మందిరం ఉంది. గొలగమూడి క్రాస్ రోడ్డు సమీపంలో అడవిలోని శివాలయం ఉంది. అలాగే ఆ ప్రాంతంలోనే కొత్తగా నగరవనాన్ని నిర్మిస్తున్నారు. అదేరీతిలో మరిన్ని ఆలయాలను ఏర్పాటు చేసి అభివృద్ధి పరిస్తే ఆధ్యాత్మిక, పర్యాటక రంగాలకు మంచి ఆదరణ లభిస్తుంది. పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరిస్తే స్థానికులకు కూడా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. నిరుద్యోగ సమస్య కొంత వరకు తగ్గుతుంది. పర్యాటక ప్రదేశాలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి సర్వే జరపాలి. అధికారులు మండలంలో పర్యటిస్తే పర్యాటక ప్రదేశాలపై స్పష్టత వస్తుందని, అభివృద్ధి చేసేం దుకు బాగుంటుందని ప్రజలు అంటున్నారు. ఆదిశగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలి.

గొలగమూడిలోని వెంకయ్య స్వామి ఆలయం

C.R.I.M.E N.E.W.S

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వెంకటాచలం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.వారి కథనం మేరకు వివరాలు.. మండలంలోని జోసఫ్‌పేటకు చెందిన కాకి విన్సెంట్ (42) మోటర్ బైక్‌పై సర్వేపల్లి నుంచి మల్లుగుంట సంఘం మీదుగా జోసఫ్‌పేటకు వస్తున్నాడు. ఈ క్రమంలో మల్లుగుంట సంఘం మలుపు వద్దకు రాగానే అతివేగం, నిర్లక్ష్యం వల్ల అదుపుతప్పి బైక్ బోల్తాపడింది. ఈప్రమాదంలో విన్సెంట్‌కు తలకు తీవ్రగాయాలయ్యాయి. అసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గల్లంతైన వారి కోసం కొనసాగుతున్న గాలింపు

అనంతసాగరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దైవ దర్శనానికి వెళ్లి సోమశిల అటవీ ప్రాంతంలో గల్లంతైన ఇద్దరు వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మనుబోలు మండలం నాయుడుపల్లి గ్రామానికి చెందిన రత్నానాయుడు, సుబ్బారాయుడు అనే ఇద్దరు సోదరులు వారం క్రితం దైవదర్శనానికి సోమశిల అటవీ ప్రాంతంలో ఉన్న మల్లెకొండ శిలల వద్దకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు దారితప్పారు. వారి కోసం గడిచిన ఆరు రోజులుగా పోలీసులు, అటవీ శాఖాధికారులు, బంధువులు గాలింపు చర్యలు చేపడుతున్నా ఆచూకీ లభ్యం కాలేదు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సోమశిల ఎస్‌ఐ అనూష తెలిపారు.

పోలేరమ్మ ఆలయంలో హుండీ చోరీ

కొండాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొమ్మి పంచాయతీ రామానుజపురం గ్రామంలోని పోలేరమ్మ ఆలయం హుండీని మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పగులగొట్టారు. హుండీలో సుమారు రూ.12 వేల ఉండవచ్చని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక కొండాపురం, కొమ్మి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి గ్రామంలోపలికి వెళ్లే రోడ్డు పక్కనే ఊరికి దగ్గరలో ఈఆలయం ఉంది. దీనిని గమనించిన కొందరు వ్యక్తులు నగదు కొరకు హుండీకి వేసి ఉన్న తాళాన్ని పగులగొట్టారని కమిటీ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దొంగలు పగలగొట్టిన హుండీ

కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

ఉదయగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో గుర్తుతెలియని కారు ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. మండలంలోని కృష్ణంపల్లి గ్రామానికి చెందిన కంభాల సుబ్బారెడ్డి ఉదయగిరి కొట్టాలపల్లి సొసైటీ కార్యాలయంలో క్లర్కుగా విధులు నిర్వహిస్తున్నాడు. సాయంత్రం విధులు ముగించుకుని తన మోటార్ బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ తరుణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దకు రాగానే వెనుకవైపు నుంచి కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

అత్తామామల హత్యకేసులో అల్లుడి అరెస్టు

కావలి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు ఏసీ కాలనీలో అత్తమామలు చలంచర్ల కల్లయ్య, జయమ్మలను హత్య చేసిన కేసులో నిందితుడైన మృతుల అల్లుడు ఏలూరు వెంగయ్యను బుధవారం అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో హత్యకు గల కారణాలు, నిందితుడా వివరాలను విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. వెంగయ్యకు వెంకాయమ్మతో 13 ఏళ్ల క్రితం వివాహం కాగా వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. చేపల వేటతో పాటు చిల్లకర్ర కొట్టే పనికి వెళ్తూ జీవనం సాగిస్తుంటారు. అత్తమామలైన కల్లయ్య, జయమ్మలు కుమార్తె వెంకాయమ్మ ఇంటికి సమీపం లో ఉంటూ మేకలు మేపుకుని జీవనం సాగిస్తుంటారు. జూన్ 29వ తేదీన వెంగయ్య భార్యను అడవిలో పిట్టల వేటకు రమ్మని పిలవగా ఆమె నేను రాలేనని తిరస్కరించి వేరే వారితో చేపల వేటకు వెళ్లింది. పిట్టల వేటకు వెళ్లి వచ్చిన వెంగయ్యకు ఈ విషయం తెలవడంతో భార్యపై అనుమానం పెంచుకుని మద్యం సేవించి వచ్చి వెంకాయమ్మ తల్లిదండ్రుల ఇంటివద్ద ఉందని తెలుసుకుని ఆమెను మచ్చుకత్తితో వెళ్లి భార్య వీపుపై నరికాడు. దీంతో ఆమె పెద్దగా కేకలు వెయ్యడంతో అడ్డువచ్చిన అత్త మామలు కల్లయ్య, జయమ్మలను కత్తితో నరకగా వారు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం వెంగయ్య పరారు కాగా గాయపడిన వెంకాయమ్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో కలిగిరి సీఐ వెంకట్రావు, దుత్తలూరు, ఉదయగిరి ఎస్‌ఐలు ఆదిలక్ష్మి టీంలుగా ఏర్పడి పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టగా లక్ష్మీపురం శివారులోని మిద్దెలబోడు కొండరామస్వామి కుంట వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

దోపిడీ కేసులో ఇద్దరు నిందితులు..

ముత్తుకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కత్తితో చంపుతామని బెదిరించి డబ్బులు, సెల్‌ఫోన్‌లను లాక్కొనిపోయిన నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పోలీసులు కథనం మేరకు.. గత నెల 30న జెన్‌కో రోడ్‌లో మామిడి తోటల వద్ద మోటార్ సైకిల్‌పై వెళ్తున్న మేకల తిరుమలను నిందితులను అడ్డగించి, గొంతుపైన కత్తి పెట్టి చంపుతామని బెదిరించారు. అతడి వద్ద నుంచి సెల్‌ఫోన్, డబ్బులు బలవంతంగా లాక్కొనిపోయారు. కృష్ణపట్నం సీఐ రవినాయక్ పర్యవేక్షణలో ముత్తుకూరు ఎస్‌ఐ విశ్వనాథరెడ్డి విచారణ చేపట్టారు. సిబ్బందితో కలిసి తమకు వచ్చిన సమాచారంతో జెన్కో క్రాస్ రోడ్డు వద్ద నేరానికి పాల్పడ్డ మోమిడి గ్రామానికి చెందిన మీదూరు రామయ్య అలియాస్ సింహాద్రి, తొణుకుమాలకు చెందిన షేక్.ఆసిఫ్‌లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, స్కూటీ, నగదుతో సహా రూ.89,400 రికవరీ చేశారు. కేసును త్వరగా ఛేదించి దొంగిలించిన సొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ కనపరిచిన ముత్తుకూరు ఎస్‌ఐ విశ్వనాథరెడ్డి, సిబ్బంది రామ్‌మోహన్, పెంచలయ్య, సుమన్, వేణులను రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు అభినందించి రివార్డులు అందించారు.

రైలులో నుంచి పడి వ్యక్తి దుర్మరణం

మనుబోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): గూడూరు-మనుబోలు రైల్వేస్టేషన్ల మధ్యలో 139వ కి.మీ వద్ద డౌన్ లైన్‌లో 18-20 స్తంభాల మధ్యలో బుధవారం వేకువన ఓ వ్యక్తి పట్టాలపై మృతిచెంది ఉండడాన్ని విధుల్లో ఉన్న కీమన్ గుర్తించాడు. సమాచారాన్ని రైల్వేపోలీసులకు అందించారు. రైల్వే ఎస్ఐ. హరిచందన సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడి వివరాలు నమోదు చేసుకున్నారు. నీలంరంగు కలిగిన ఫుల్‌చొక్కా, గ్రే కలర్ ఫ్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి వయసు సుమారుగా 40-45మధ్య ఉండవచ్చునని ఆమె తెలిపారు. వేకువన 2గంటల ప్రాంతానికి ముందు వెళ్లిన రైలోంచి పడిచనిపోయి ఉండవచ్చునని భావిస్తున్నామన్నారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని నెల్లూరుకు తరలించారు. మృతుడికి సంబంధించి మిగతా ఆనవాళ్లు లభ్యం కాకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

రైలుపట్టాలపై పడిఉన్న మృతదేహం

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	116
స్కిన్ చికెన్	212
స్కిన్‌లెస్	234
కోడిగుడ్ల ధర (100):	590

లక్షలాది మంది భక్తులకు తగ్గట్టు ఏర్పాట్లు

● టీడీపీ నాయకుడు గిరిధర్‌రెడ్డి

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని రొట్టెల పండుగకు లక్షలాది మంది భక్తులు విచ్చేస్తారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. బారాషహీద్ దర్గాలో జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం రాత్రి ఆయన పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు సేవలు అందించేందుకు 8 క్లస్టర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. రిసెప్షన్ సెంటర్, మీడియా సెంటర్ పనులు వెంటనే పూర్తి కావాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో పండుగ కమిటీ చైర్మన్ ఖాదర్‌బాషా, ముస్లిం నాయకులు సయ్యద్ సమీ, సాబీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మినీబైపాస్‌కు మోక్షమెప్పుడు?

● అభివృద్ధికి టెండర్లు పిలిచి మూడు నెలలు ● నేటికీ పనులు ప్రారంభించని కాంట్రాక్టర్

● ఎత్తుపల్లాలుగా మారిపోతున్న రోడ్డు ● తమకేమీ పట్టదన్నట్లు ఎన్‌హెచ్ అధికారులు

నెల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న సామెతలా మారింది నెల్లూరులోని మినీబైపాస్ పరిస్థితి. ఈ రోడ్డును బాగు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా కాంట్రాక్టర్ మాత్రం పనులు చేయడం లేదు. టెండర్లు జరిగి మూడు నెలలు గడిచినా ఇంతవరకూ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. వర్షాకాలంలోపు ఈ పనులు పూర్తి చేసేందుకు అవకాశం ఉన్నా నేషనల్ హైవే అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏకంగా 23.15 శాతం లెస్‌కు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్, ఇప్పుడు పనులు చేసేందుకు విముఖత చూపుతున్నారన్న ప్రచారం జరుగుతోంది.

నెల్లూరు నగరంలో మినీ బైపాస్ రోడ్డు చాలా చోట్ల దెబ్బతిన్నది. రోజు రోజుకూ ఈ రోడ్డుపై ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా ఈ రోడ్డును బాగు చేయాలని జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు నిర్ణయించారు. రెండు వైపులా కొత్త లేయర్ వేసేందుకు రూ.13.74 కోట్లతో ఈ ఏడాది మార్చిలో టెండర్లు ఆహ్వానించారు. ఇది ఎన్‌హెచ్ వర్కు కావడంతో త్వరగా బిల్లులు వస్తాయన్న ఉద్దేశంతో చాలా మంది కాంట్రాక్టర్లు టెండర్లు వేసేందుకు ఆసక్తి చూపారు. అయితే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వెళ్లిపోయే ఓ రాజకీయ నేత.. తన కుమారుడికి ఆ వర్కును ఇప్పించేందుకు పావులు కదిపారు. ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్లు టెండర్లు వేయకుండా తనకున్న పలుకుబడితో పరోక్ష బెదిరింపులు చేశారు. దీంతో కొంత మంది కాంట్రాక్టర్లు వెనక్కు తగ్గగా, చివరకు ఐదుగురు బడా కాంట్రాక్టర్లు మాత్రం టెండర్లు వేశారు. మార్చి 28న ప్రైస్ బిడ్‌ను ఓపెన్ చేయగా ఓ కాంట్రాక్టర్ ఏకంగా 23.15 శాతం లెస్‌కు కోట్ చేసి టెండర్ దక్కించుకోవడం గమనార్హం. అంటే రూ.13.74 కోట్ల వర్కును రూ.10.56 కోట్లకు చేస్తానని సదరు కాంట్రాక్టర్ ముందుకొచ్చారు. ఇంత ఎక్కువ లెస్‌కు దక్కించుకోవడం కూడా చర్చనీయాంశమైంది. మిగిలిన కాంట్రాక్టర్లు 3.49 శాతం, 1.86 శాతం, 0.01 శాతం లెస్‌కు కోట్ చేయగా మరో కాంట్రాక్టర్ 0.03 శాతం ఎక్సెస్‌కు కోట్ చేశారు.

మినీబైపాస్ రోడ్డులో ఏర్పడ్డ గుంతలు

● అత్యవసరమైన రోడ్డు

దినదినాభివృద్ధి చెందుతున్న నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. ట్రంకు రోడ్డుపై కనిపించే ట్రాఫిక్ ఇప్పుడు మినీబైపాస్ మీదు కూడా కనిపిస్తోంది. అయ్యప్ప గుడి సర్కిల్ నుంచి పెన్నా బ్రిడ్జి వరకూ దాదాపు పది కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డు ఇప్పుడు విద్య, వ్యాపార, నివాసాలకు కేరాఫ్‌గా మారిపోయింది. గతంలో వేసిన రోడ్డు చాలా చోట్ల కుంగిపోయింది. కొన్ని చోట్ల పెద్ద గుంతలు కనిపిస్తున్నాయి. చాలా వరకూ రోడ్డు ఎత్తు పల్లాలుగా దర్శనమిస్తోంది. నగర ప్రజలకు ఇది సమస్యగా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో నగరంలో మినీ బైపాస్‌ను బాగు చేయడం అత్యవసరంగా మారింది. కాగా దీనిపై ఆర్అండ్‌బీ-నేషనల్ హైవే డీఈఈ నాగిరెడ్డిని వివరణ కోరగా త్వరలోనే పనులు మొదలుపెట్టిస్తామని తెలిపారు.

న్యూస్ బాక్స్

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

నెల్లూరు(హరనాథపురం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని బాలాజీనగర్ సెక్టార్ పరిధిలోని రాంనగర్, సరస్వతినగర్, లక్కీబోర్డు సెంటర్, వీజీఎస్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లో చదువుతున్న పిల్లల బరువు, ప్రీస్కూల్ కార్యక్రమాలు, మెనూ, రిజిస్టర్‌లను పరిశీలించారు. గీతామయి ఫౌండేషన్ వారు అంగన్‌వాడీ పిల్లలకు బిస్కెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో సీడీపీవో అరుణ, సూపర్‌వైజర్ మంజుల, గీతామయి ఫౌండేషన్ సభ్యుడు పాండు తదితరులు పాల్గొన్నారు.

నేడు అసిస్టెంట్ ట్రెజరీ అధికారికి సన్మానం

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు డివిజన్ ట్రెజరీ కార్యాలయంలో అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అహ్మద్‌ను గురువారం సన్మానిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ఎం గౌస్, కార్యదర్శి ఎస్‌పీవీఎస్ మూర్తి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం భక్తవత్సలనగర్‌లోని పెన్షన్ భవనంలో ఉదయం 10గంటలకు జరుగుతుందని తెలిపారు.

వీఆర్ హైస్కూల్‌కు సచివాలయ కార్యదర్శులు

● బీఈడీ చేసిన 18 మందికి డిప్యుటేషన్

నెల్లూరు(సిటీ), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నగరంలో ఆధునీకరించిన వీఆర్ హైస్కూల్‌కు నగరంలోని పలు డివిజన్ సచివాలయాల్లో పని చేస్తున్న కార్యదర్శులను ఉపాధ్యాయులుగా నియమిస్తూ అధికారులు నిర్ణ యం తీసుకున్నారు. పది మంది శానిటేషన్ సెక్రటరీలు, ఎడ్యుకేషన్ సెక్రటరీలు ముగ్గురు, వెల్ఫేర్ సెక్రటరీలు ఇద్దరు, మహిళ పోలీసు, ప్లానింగ్, అడ్మిన్ సెక్రటరీలు ఒక్కొక్కరిని డిప్యుటేషన్‌పై వీఆర్ ఉన్నత పాఠశాలకు కేటాయించారు. వీరంతా బీఈడీ పూర్తి చేసిన వారు కావడంతో వారిని ఉపాధ్యాయులుగా నియమించినట్లు కార్పొరేషన్ అధికారి ఒకరు తెలిపారు. అయితే సచివాలయ ఉద్యోగుల కొరత ఉన్న ఈ సమయంలో 18 మందిని వీఆర్ హైస్కూల్‌కు పంపడం వల్ల సచివాలయ సేవలకు ఆటంకం కలుగుతుందని కొందరు అధికారులు అంటున్నారు.

వైద్యులకు సన్మానం

నెల్లూరు (వైద్యం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ది పీఎంపీ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్, డయాడాట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని నారాయణ మల్టీ సూపర్‌స్పెషాలిటీ క్లినిక్‌లో బుధవారం పలు వురు వైద్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా నారాయణ మెడికల్ గ్రూప్స్ ఏజీఎం చౌకిచర్ల భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ యువరాజు, డాక్టర్ తిలక్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ హరికృష్ణారెడ్డి, డాక్టర్ శ్వేత, డాక్టర్ కృష్ణతేజ, డాక్టర్ భావన, డాక్టర్ సురేఖను సత్కరించారు. పీహెచ్‌పీ గౌరవాధ్యక్షుడు జయప్రకాష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాప్‌లో బీఎంఆర్ పుట్టినరోజు

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని కొండాయపాళెం గేటు సమీపంలో ఉన్న చైల్డ్ అండ్ పోలీసు (క్యాప్) విద్యా లయంలో బుధవారం రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు పుట్టినరోజు వేడుకలు జరిగాయి. నూర్‌బాషా సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ సలీం ఆధ్వర్యంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు రఘురాం ముదిరాజ్, బీసీ సంఘం జిల్లా అధ్య క్షుడు పాలమాల శ్రీహరి, నూరుబాషా సంఘ నాయకులు షేక్ మహబూబ్‌బాషా, షేక్ మీరా సాహెబ్, షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతల ఆలోచనలే దుర్మార్గం

- ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : 'అప్పుడేమో భద్రత లేదన్నారు... ఇప్పుడేమో పోలీసులు అనుమతి ఇచ్చినా కోర్టుకెళ్లారు. వైసీపీ నేతల ఆలోచనలే దుర్మార్గం' అంటూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఓ ప్రకటనలో విమర్శించారు. మాజీ సీఎం జగన్ పరామర్శల పేరుతో ప్రదర్శనలు చేసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ధ్వజమెత్తారు. నెల్లూరులో జగన్‌రెడ్డి దిగడానికి హెలీప్యాడ్‌కి ముందుగానే అనుమతులు ఇచ్చినా హైకోర్టును ఆశ్రయించడం విచిత్రంగా ఉందన్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్లే పర్యటన వాయిదా వేసుకుని హైకోర్టును ఆశ్రయించడం విడ్డూరంగా ఉందన్నారు.

తొలి ఏడాది కూటమి పాలన అద్భుతం

● పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ● ఇంటింటికి వెళ్లి అబివృద్ధి వివరణ

నెల్లూరు (వైద్యం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ తొలి ఏడాది సుపరిపాలన అద్భుతంగా ఉందని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని 13వ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలియచేస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. మంత్రి నారా యణ మాట్లాడుతూ ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ప్రతి ఇంటికి మూడు నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహించారన్నారు. ఇళ్లు చుట్టు ముట్టడాలు, గోడలు దూకి అరెస్టులు చేసే పరిస్థితి ఇప్పుడు లేదని ప్రజలే అంటున్నారని తెలియచేశారు. అప్పుల ఊబి నుంచి ఇప్పుడిప్పుడే రాష్ట్రం బయటపడుతోందని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మూడు విడతల్లో రూ. 20వేలు ఇవ్వబోతున్నామని తెలియ చేశారు. పీ4 కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని, ప్రజలు ఓపిక పడితే అన్నీ పథకాలు అమలు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, విజేత రెడ్డి, కాయల తిరుపతి, ఊటుకూరు చంద్ర, కాయల ప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందిస్తున్న మంత్రి నారాయణ

జోడెద్దుల్లా అభివృద్ధి, సంక్షేమం

● 'తొలి అడుగు'లో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్, జూలై 2,(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం జోడెద్దుల్లా ముందుకెళ్తున్నాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం 35వ డివిజన్ లేక్‌వ్యూ కాలనీలోని 6వ వీధిలో ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ప్రతీ నెల 1వ తేదీనే క్రమం తప్పకుండా పింఛన్ ఇంటికి వచ్చి అందచేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా అనేక పేద కుటుంబాలలోని చిన్నారులకు ఆర్థిక చేయూతనందించినట్లు చెప్పారు. అనంతరం 31వ డివిజన్‌లో టీడీపీ నూతన కార్యాలయాన్ని నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. సుపరి పాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 25వ డివిజన్ బుజబుజ నెల్లూరులో గిరిధర్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందచేసి పార్టీ పనితీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరితో పాటు నాయకులు పాల్గొన్నారు. కాగా, ఎమ్మెల్యే కార్యాలయంలో 19వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకుడు కందికట్టు శరత్‌కుమార్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

● ఇంటింటికి సంక్షేమం

నెల్లూరు (వైద్యం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో ఇంటింటికి రెట్టింపు సంక్షేమం అందిందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్మవరం సుబ్బారావు అన్నారు. 47వ డివిజన్‌లో ఇంటింటి కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ గణేష్ కుమర్, కలవకుంట భాస్కర్, మునిశేఖర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

135 మందికి కంటి శస్త్రచికిత్సలు

● సౌత్‌మోపూరులో ముగిసిన శంకర్ నేత్రాలయ శిబిరం

నెల్లూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సౌత్‌మోపూరు గ్రామంలో గత నెల 26వ తేదీ నుంచి జరుగుతున్న శంకర్ నేత్రా లయ మెగా కంటి వైద్య శిబిరం బుధవారంతో ముగిసింది. ఇందులో 135 మందికి స్థానికంగానే కంటి శస్త్ర చికిత్సలు చేశారు. మరో 145 మందిని మెరుగైన చికిత్స నిమిత్తం చెన్నైలోని ప్రధాన ఆసుపత్రికి తరలించారు. 280 మందికి కంటి చికిత్సలు నిర్వహించి, ఉచితంగా మందులు అందచేసి నందుకు టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. శిబిరం ముగింపు సందర్భంగా చికిత్స చేయించుకున్నవారిని ఆయన పరామర్శిం చారు. చెన్నైకు తరలించాల్సిన వారిని తాము రూరల్లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న నారా లోకేష్ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ మెగా శిబిరానికి చేయూతనందించిన అమెరికాలోని కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, శోభారెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు పముజుల దశరథ రామయ్య, మాజీ మేయర్ భానుశ్రీ, టీడీపీ నాయకులు వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రాపూరు చంద్రశేఖర్, ప్రదీప్ పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధురాలితో మాట్లాడుతున్న గిరిధర్‌రెడ్డి

యువ వైద్యుల అరెస్టు దారుణం : పీడీఎస్‌యూ

నెల్లూరు (వైద్యం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : విజయవాడలో యువ వైద్యులను అరెస్టు చేయడం దారుణమని, వెంటనే వారిని విడుదల చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరికి వినతిపత్రం అందించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సునీల్ మాట్లాడుతూ విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకుని శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఆందోళన చేస్తున్న వైద్యులను అరెస్టు చేయటం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం వైద్యుల గోడును అర్థం చేసుకుని వెంటనే వారిని విడుదల చేసి రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయాలని కోరారు. లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశిర్, చరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం ఇస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఇష్టారాజ్యంగా ఉపాధ్యాయుల సర్దుబాటు : ఏపీటీఎఫ్

వింజమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కి మండలంలో ఈనెల 19వ తేదీన జరిగిన మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటును మండల విద్యాశాఖ అధికారి ఇష్టా రాజ్యంగా చేశారని ఏపీటీఎఫ్ 1938 జిల్లా గౌరవ అధ్యక్షుడు వి.శివకోటారెడ్డి, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జడ్ మోహన్‌రెడ్డి, పి.కొండారెడ్డిలు బుధవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నిబంధనల మేరకు సర్దుబాటులో మార్పులు చేయాలని వారు డిమాండ్ చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● ఎంపీడీవో శైలేంద్రకుమార్

నెల్లూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మహిళలు అన్నీ రంగాలలో రాణించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని నెల్లూరు రూరల్ ఎంపీడీవో శైలేంద్రకుమార్ అన్నారు. నెల్లూరు డివిజన్ పరిధిలోని మహిళా సర్పంచులకు మూడు రోజుల శిక్షణ తరగతులను బుధవారం ఆయన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ను ఇంటికే పరిమితం చేయకుండా వివిధ రంగాల్లో వారిని ప్రొత్సహిం చాలన్న ఉద్దేశంతోనే 33 శాతం ఉన్న రిజర్వేన్లను 50 శాతానికి పెంచినట్లు చెప్పారు. గ్రామ సర్పంచులుగా ఉన్న మహిళలు ఆ ఊరిలో మహిళా చైతన్యానికి చొరవ తీసుకోవాలని కోరారు.

శిక్షణ తరగతుల్లో అధికారులు

మేమింతే...!

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టుకు తెలియజేస్తే అక్కడితో ఆ వ్యవహారం ముగిసిపోతుంది. పోనీ ఆ తర్వాత కంటెప్ట్ అడ్మిషన్ స్టేజీలోనైనా విజిలెన్స్ విచారణ విషయాన్ని హైకోర్టుకు తెలియజేసేందుకు అధికారులకు అవకాశముంటుంది. కానీ సెంట్రల్ డివిజన్‌లో పనిచేస్తున్న అధికారులు ఈ పని చేయడం లేదు. హైకోర్టులో అసలు కౌంటర్లే వేయడం లేదు. కొన్ని కేసులు 2023లో రిట్ పిటిషన్లు దాఖలు కాగా, వాటికి 2024లో కంటెంప్ట్ వచ్చి ఉన్నాయి. అయితే ఇంకా వందల కేసులు రిట్ పిటిషన్, కంటెంప్ట్ అడ్మిషన్ దశల్లో ఉన్నాయి. వీటికి కూడా త్వరగా కౌంటర్ వేయకపోతే విజిలెన్స్ విచారణ పూర్తికాకముందే ఈ బిల్లులు కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ప్రభుత్వ ఖజానాకు భారీగా కన్నం పడడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి వ్యవహరిస్తున్న ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఈ పరంపర కొనసాగే ప్రమాదముందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా ఈ వ్యవహారంపై ఇరిగేషన్ ఎస్ఈ దేశానాయక్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులోకి రాలేదు.

ప్రైవేటు కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

● అనుమానాలున్నాయంటున్న తల్లిదండ్రులు

నెల్లూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు రూరల్లోని ధన లక్ష్మీపురం వద్ద ఓ ప్రైవేట్ కళాశాల హస్టల్లో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రూరల్ సీఐ గుంజి వేణు అందించిన వివరాల మేరకు... నెల్లూరులోని వేదాయపాళెం రామచంద్రారెడ్డినగర్ 3వ వీధికి చెందిన నాటకం సాయిరాం కుమారుడు సాయి రేవంత్ (18) ధనలక్ష్మీపురంలో ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం 7.30 గంటలకు రేవంత్ ఊరేసుకున్నట్లు విద్యాసంస్థ యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు తెలిపింది. విద్యార్థిని అపోలో ఆసుపత్రికి తరలించ గా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారని సీఐ వెల్లడించారు.

రేవంత్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అనుమానాలున్నాయి: తల్లిదండ్రులు

తమ బిడ్డ మరణంపై అనుమానాలున్నాయని రేవంత్ తల్లిదండ్రులు హాస్టల్ వద్ద ఆరోపించారు. లిఖిత పూర్వకంగా పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఎదురు గది విద్యార్థులు తనను బూతులు తిడుతున్నారని, ఈ విషయాన్ని హాస్టల్ నిర్వాహకులు, కళాశాల ప్రిన్సిపాల్‌కు చెప్పాలని మంగళవారం రేవంత్ ఫోన్‌లో చెప్పినట్లు అతని తండ్రి సాయిరాం తెలిపారు. వెంటనే ప్రిన్సిపాల్‌కు చెప్పానని, ఆయన వచ్చి రేవంత్‌ను ఓదార్చినట్లు వెల్లడించారు. ఉదయానికల్లా మీ బిడ్డ మరణించినట్లు తెలిపారని, దీనిఇపై తమకు అనుమానాలున్నాయని, పోలీసులు లోతైన దర్యాప్తు చేయాలని కోరారు.

ఆదరణ కోల్పోతున్న పాడి పరిశ్రమ

● కొరవడుతున్న ప్రభుత్వ ప్రోత్సాహం

● మినీ డెయిరీలతో యువతకు ఉపాధి

● చేయూతనిస్తే వేల మందికి జీవనాధారం

అల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఈ రోజుల్లో పాడి పరిశ్రమలకు గిరాకీ బాగానే ఉంది. అయితే రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహ మే కరువవుతోంది. ఎంత దూరమైనా వచ్చి పాలను సేకరించే ప్రైవేటు కంపెనీలు అధికమయ్యాయి. పాడి పరిశ్రమలో ఎంత కష్టపడితే అంత లాభాన్ని పొందవచ్చు. పల్లెల్లో అత్యధికంగా కనిపించే గేదెలు, ఆవులు ప్రస్తుతం పలుచబడిపోయాయి. గతంలో ప్రతీ ఇంటా కనిపించే పాడి గేదెలు, ఆవులు ప్రస్తుతం వీధికో ఇంటిలో దర్శనమిస్తున్నాయి. అయితే ప్రభుత్వం యువతను ప్రోత్సహించి, మినీ డెయిరీలను ఏర్పాటు చేయిస్తే, వేలాది కుటుంబాలు ఉపాధి పొందుతాయి.

● వ్యవసాయానికి అనుబంధం

జిల్లాలో డెల్టా ప్రాంతం అధికంగా ఉండడంతో పలువురు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అత్యధికంగా పంటలు పండించే ప్రాంతం కావడంతో ఇందుకు అనుబంధంగా పాడి పరిశ్రమ రైతులకు తోడవుతుంది. దీనికితోడు గేదెల సంక్షేమం పై అవగాహన కలిగిన ప్రజానీకం ఉండడం, ఈ జిల్లాకు అదనపు వనరుగా ఉంటోంది. జిల్లాలో పూర్వం పాడిపంటలపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవించేవి. అయితే కాలానుగుణంగా పాడిపంటలు కొద్దిప్రాంతాలకే పరిమితమవుతున్నాయి. దీంతో ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలని గతంలో అనేక ప్రభుత్వాలు తమవంతు సహకారాన్ని అందించి, పాడి పరిశ్రను అభివృద్ధి చేసేందుకు కృషి చేశాయి.

● నేడు ప్రోత్సాహం కరువు

చిన్నసన్నకారు రైతులు పాడిపై ఆధారపడి కుటుంబాలను పోషించుకునే సంప్రదాయం జిల్లాలో అధికంగా ఉండేది. అయితే దీనికి ప్రోత్సాహం కరువవడంతో పాల దిగుబడి తగ్గుముఖం పట్టింది. అత్యధికంగా యువత ఉద్యోగ ఉపాధిని వెతుక్కోవడంతో కేవలం రైతులు మాత్రమే పాడి పరిశ్రమను కొనసాగిస్తున్నారు.

● దిగుబడి తక్కువే..

పాల సేకరణ కేంద్రాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి తప్ప, పాడిపశువులను పెంచుకునే రైతులు మాత్రం తగ్గిపోతున్నారు. దీంతో పాల దిగుబడి తగ్గుతోంది. అనేకమంది పాడి పరిశ్రమను నిర్వహించేందుకు ముందుకు వచ్చినా, దానిపై సమగ్ర అవగాహన లేక నష్టాలపాలవుతున్నారు. గతంలో జిల్లాలో రోజుకు దాదాపు 3 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి ఉండగా, నేడు సగానికి తగ్గిందని రైతులు వాపోతున్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాలల మూసివేత : అపస్మా

ఆత్మకూరు, జూలై 2 (ఆంధ్ర జ్యోతి): కొందరు స్థానిక అధికారుల ఏకపక్ష చర్యలకు నిరసనగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు మూసివేయబడతాయని అపస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సీహెచ్‌వీ రమణారెడ్డి, జాయింట్ సెక్రటరీ జి ప్రభాకర్ తెలిపారు. బుధవారం స్థానిక అపస్మా నేతలతో కలిసి వారు కరపత్రాన్ని విడుదల చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలపై నిరంతర వేధింపులను ఆపాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత నిరసన తెలుపుతూ ప్రైవేట్ పాఠశాలల మూసివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అపస్మా జిల్లా సెక్రటరీ ఎస్ రామ్మోహన్‌రెడ్డి, ఆత్మ కూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ కోటేశ్వరరెడ్డి, గౌరవాధ్యక్షుడు టీసీ వెంకటసుబ్బయ్య, పలు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

నేడు చేజర్లలో మంత్రి ఆనం పర్యటన

చేజర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చేజర్లలో గురువారం రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేజర్లలో సుమారు కోటి 20 లక్షల రూపాయల నిధులతో గ్రామ కొలను ఆధునీకరణ పనులకు భూమిపూజతో పాటు, పిహెచ్‌సి ఆవరణ లో రూ.50 లక్షలతో నిర్మించిన నూతన ల్యాబ్ భవనాలు, దేవదాయ శాఖ పరిధిలోని చెన్నకేశవస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన షాపింగ్ కాంప్లెక్స్‌లను ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా చేజర్ల గ్రామంలో కూటమి ప్రభుత్వ సుపరిపాలన గురించి ఇం టింటికి వెళ్ళి వివరిస్తారన్నారు. ఈ కార్యక్ర మానికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

డాక్యుమెంట్ పోయినది

డాక్యుమెంట్ పోయినది నేం:891/1998 మనోజ్ కిరణ్ జూనేమని తండ్రి JG మురళి(RTD)D.NO:8-3-317/1 మారుతి హైట్స్ గణపతి నగర్ ఖైరతాబాద్ హైదరాబాద్ తెలంగాణ. ఒరిజినల్ డాక్యుమెంట్ రావూరు గ్రామం నుండి ఇందుకూరుపేట మండలం నెల్లూరు జిల్లాకు, ఇల్లు మారతుండగా పోయినవి దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ ఫోన్ చేయగలరు.
77029 99959

కనుల పండువగా సుభద్ర కళ్యాణం

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ద్రౌపదీ సమేత శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి ఆలయంలో బుధవారం రాత్రి సుభద్ర కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఆ ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు బుధవారం 8వరోజుకి చేరాయి. ఉదయం హోమాలు, విశేష పూజలు, భగవద్గీత పారాయణం, చప్పర ఉత్సవం జరిగాయి. భక్తులతో ఆలయం కళకళ లాడింది. సాయంత్రం మహాభారతం ప్రవచనం, హోమాలు, విశేష పూజలు జరిగాయి. రాత్రి సుభద్రార్జునుల కల్యాణం శాస్త్రోక్తంగా, నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కళ్లకు ఇంపు.. కలువల గుంపు !

కనుచూపు మేర తెల్లటి తామర పూలు. ఎటు చూసినా కాంతులు వెదజల్లే దీపాల్లాంటి కలువలు. వాటి చుట్టూ పరుచుకున్న పచ్చటి తామర ఆకులు. గాలి తెమ్మెరలకు నాట్యం చేస్తున్నట్లు తలలు ఊపే తామర విన్యాసం. నెల్లూరు నగర శివార్లలోని పొట్టేపాళెం వద్ద నెల్లూరు చెరువులోని ఈ దృశ్యం చూపరులను కనువిందు చేస్తోంది.

- ఫొటోలు : స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నెల్లూరు

ఏ మండలంలో ఎన్నెకరాలు..	
పొదలకూరు	700
సైదాపురంలో	350
కలువాయిలో	350
చేజర్లలో	250
రాపూరులో	400
కలిగిరిలో	200
ఉదయగిరిలో	150
కందుకూరులో	50
సీతారామపురంలో	100
మర్రిపాడులో	50
దుత్తలూరు	100
వరికుంటపాడు	100
ఉలవపాడులో	100
వింజమూరు	100
గుడ్లూరు	100
లింగసముద్రం	20
ఏఎస్‌పేట	25
కావలి	50
కొండాపురం	20
ఆత్మకూరులో	50
అనంతసాగరం	50
దగదర్తి	20
వెంకటాచలం	20
జలదంకిలో	20
వలేటివారిపాళెం	50
సంగం	10
విడవలూరు	5
నెల్లూరు రూరల్	10
బోగోలు	20
ఇందుకూరుపేట	10
మనుబోలు	20
మొత్తం	3500

ఉలవపాడులో డ్రాగన్ ఫ్రూట్ తోట (ఫైల్)

పేద రైతులకు అండగా..

- ఉద్యాన పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం
- వంద శాతం సబ్సిడీతో మొక్కలు
- మూడేళ్లు సంరక్షణకు సహకారం
- జిల్లాలో 3500 ఎకరాల్లో సాగు లక్ష్యం
- ఐదెకరాల్లోపు చిన్న, సన్నకారు రైతులకు వరం

నెల్లూరు (జడ్పీ), జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సన్న, చిన్నకారు రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తోంది. డ్వామా ఆధ్వర్యంలో జిల్లాలో ఈ ఏడాది 3500 ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ఐదు ఎకరాల్లోపు పొలాల్లో ఉద్యాన పంటలకు సబ్సిడీ అందించేందుకు డ్వామా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు రైతులను గుర్తించాలని మండల స్థాయి అధికారులను డ్వామా పీడీ గంగాభవాని ఆదేశించారు. ఈ క్రమంలో రైతుల గుర్తింపు ముమ్మరంగా జరుగుతోంది. నిమ్మ, మామిడి, డ్రాగన్‌ఫ్రూట్, సపోటీ, జామ వంటి పండ్ల తోటలను సబ్సిడీతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే 2082 ఎకరాలను గుర్తించారు. మరో 1453 ఎకరాలను గుర్తించాల్సి ఉంది. ఇందులో 784 ఎకరాలకు ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేసి కలెక్టర్‌కు పంపగా, అందులో 355 ఎకరాలకు అనుమతులు లభించాయి.

సబ్సిడీ ఇలా...

ఐదెకరాలలోపు భూమి కలిగిన రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి, ఆ భూమికి అనువైన పండ్ల మొక్కలను వంద శాతం సబ్సిడీతో అందిస్తారు. డ్వామా అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు అందిస్తారు. రైతు లు నేరుగా బయట ప్రాంతాల్లో మొక్కలు తీసుకుంటే తగిన నిధులను డ్వామా అధికారులు అందించను న్నారు. దీనితోపాటు మూడేళ్ల పంట సాగుకు ప్రభుత్వం సహకారం అందిస్తుంది. మొక్కల సంరక్షణ, పాదులు తీసేందుకు, నీళ్ల పట్టేందుకు, ఇతర పనులను రైతులు సొంతంగా చేసు కుంటే ఉపాధి హామీ పథకంలో ఏడాదికి వందరోజుల పనిదినాలను కల్పించనుంది. ఈ విధంగా మూడేళ్లలో 300 రోజులు డ్వామా ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను రైతులకు కల్పించి, పంటల సంరక్షణకు సహకరి స్తుంది. పొలాలు ఉండి, స్వంతంగా వ్యవసాయం చేసుకోలేని చిన్న, సన్నకారు రైతులకు ఈ పథకం వరంగా మారనుంది. జిల్లాలో అక్టోబరు వరకు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆలోపు 3500 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగును చేపట్టాలనే లక్ష్యాన్ని అధికారులు నిర్దేశించారు.

ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి అనుమతులు

- ఉమ్మడి జిల్లాలో 12,804 సీట్లకు ఆమోదం
- త్వరలోనే కౌన్సెలింగ్ తేదీల ఖరారు

నెల్లూరు(విద్య), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఏపీఈఏపీ సెట్-2025 ద్వారా ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 13 కళాశాలల్లో 12,804 సీట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ సీట్ల భర్తీ కోసం ఇంజనీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియను ఈనెల మూడో వారంలో ప్రారంభించి ఆగస్టులో తరగతులు ప్రారంభించేలా సాంకేతిక విద్యాశాఖ కసరత్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈ ఏడాది ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈసారి 15వేల మంది వరకు ఉత్తీర్ణత సాధించారు. గత విద్యాసంవత్సరం ఏపీఈఏపీ సెట్ కౌన్సెలింగ్ ముందుగా నిర్వహించడంతో అడ్మిషన్ల సంఖ్య పెరిగింది. ఈ ఏడాది కూడా ఉత్తీర్ణత శాతం పెరుగుతుందని కళాశాలల నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సీట్ల సంఖ్య కూడా పెరగడంతో అందరి దృష్టి అడ్మిషన్లపైనే ఉంది. ఏపీ ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థులు ఇంజనీరింగ్‌లో చేరడానికి సంసిద్ధంగా ఉన్నారు. మరోవైపు ఫీజులకు సంబంధించిన ప్రక్రియ మాత్రం ఇంకా ఖరారు కాలేదు. కళాశాలల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఫీజులను నిర్ణయించాల్సి ఉంది. అలాగే డిప్లొమో నుంచి నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో చేరే విద్యార్థుల కోసం ఈనెల 7న ఈసెట్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల కానుందన్నారు. 9 నుంచి 20వ తేదీ వరకు తొలి విడత, 30 నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తారన్నారు. జులై 24 నుంచి ద్వితీయ సంవత్సరం ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

సమస్యను తహసీల్దారుకు వివరిస్తున్న రైతులు

బీపీసీఎల్ పైపులైన్ మార్చాలని ఆందోళన

పనులను అడ్డుకున్న రైతులు

ముత్తుకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీపీసీఎల్ పైపులైన్ అలైన్‌మెంట్‌ను మార్చాలని ముత్తుకూరు, కృష్ణపట్నం పంచాయతీలకు చెందిన రైతులు బుధవారం ఆందోళన చేశారు. ముత్తుకూరు పంచాయతీ పరిధిలో జరుగుతున్న పైపులైన్ నిర్మాణం పనులను వారు అడ్డుకున్నారు. సమాచారం అందుకుని అక్కడకు చేరుకున్న బీపీసీఎల్ అధికారులపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు నష్టపోకుండా పైపులైన్ నిర్మాణాన్ని చేపట్టాలని తాము పలుమార్లు విన్నవించుకున్న బీపీసీఎల్ అధికారులు పట్టించుకోలేదన్నారు. కనీసం సంబంధిత భూములకు చెందిన రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇష్టారీతిన పైపులను నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న తహసీల్దారు స్వప్నకు రైతులు తమ సమస్యను వివరించారు. రూ. కోట్ల ఖరీదు చేసే తమ పొలాల్లో అడ్డదిడ్డంగా పైపులైన్ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. దీంతో తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్రంగా సర్వే చేసి సక్రమంగా అలైన్‌మెంట్‌ను నిర్ణయించాలని కోరారు. రైతులకు ఇబ్బందులు లేకుండా పైపులైను నిర్మాణం చేపట్టే వీలున్నా బీపీసీఎల్ అధికారులు లక్ష్య పెట్టకపోవడం దారుణమని పేర్కొన్నారు. రైతుల పట్ల కంపెనీ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అలైన్‌మెంట్‌ను మార్చి పనులు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో తమ పొలాల్లో పైపులైన్ నిర్మాణం పనులను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. రైతుల అభ్యంతరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, ఏకొల్లు కోదండయ్య, పగడాల సతీష్, ఈదూరు రామ్‌ప్రదీప్‌రెడ్డి, మామిడాల శ్రీనివాసులు, సుంకర శ్రీనివాసయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన కలిగిరమ్మ తిరుణాళ్ల సంబరం

- ఉత్సాహంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

కలిగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): కలిగిరమ్మ గ్రామదేవత తిరుణాళ్ల సంబరాలు నాలుగవ రోజు బుధవారం అంబరాన్నంటాయి. అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నర్రవాడ వెంగమాంబ తిరుణాళ్లకు దీటుగా కలిగిరమ్మ తిరుణాళ్లలో బండలాగుడు పోటీలు జరిగాయి. మొత్తం 13 జతల ఎడ్లు పోటీలో పాల్గొన్నాయి. ఆలయ నిర్వాహకులు 9 జతల ఎడ్లకు నగదు బహుమతులు అందజేసి, మిగిలిన నాలుగు జతల ఎడ్ల యజమానులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. స్థానికులే కాకుండా జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ఎడ్ల పందేలను తిలకించడానికి భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు. ఎడ్ల బండలాగుడు పందేలలో మొదటి బహుమతి పల్లిబోయిన కృష్ణారెడ్డి, తూర్పుగోగులపల్లి(అల్లూరు), ద్వితీయ, తృతీయ బహుమతులు, లెనిన్ ఎంటర్‌ప్రైజెస్, పొట్టేపాలెం(నెల్లూరు రూరల్), నాల్గొవ బహుమతి రొడ్డా మస్తాన్, వీరనకొల్లు(కలిగిరి), ఐదవ బహుమతి ఎం శ్రీనివాసులు రెడ్డి, గొల్ల పల్లి(ఆత్మకూరు), ఆరవ బహుమతి దారా వెంగళరావు, ఆదిమూర్తిపురం (కొండాపురం), ఏడవ బహుమతి కుంటా సురేందర్ రెడ్డి, తాడి పత్రి (పొదలకూరు), 8వ బహుమతి ఎం.ప్రమీల, జొన్నవాడ(బుచ్చి), 9వ బహుమతి వెంకటరమణయ్యకి చెందిన రెండు జతల ఎడ్లు, పొట్టేపాలెం(నెల్లూరు రూరల్) సాధించా యి. ఈ పందేలు సుజావుగా నిర్వహించడాకి సహకరించిన సీఐ వెంకటరమణ, ఎస్ఐ ఉమాశంకర్, పోలీసు సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

నేటితో ముగియనున్న ఉత్సవాలు

కలిగిరమ్మ తిరుణాళ్ల గురువారం ముగియనున్నాయి. ఆలయం వద్ద పొంగళ్లు, సాయత్రం ప్రభలు, సుడిమాను ఉత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

కలిగిరిలో జరుగుతున్న బండలాగుడు పోటీలు

మస్తానమ్మ కుటుంబం, మాజీ ఎంపీపీ రమణయ్యతో మంత్రి ఆనం

‘పీ-4’లో లబ్ధిదారులు ఆర్థిక ప్రమాణాలు పెంపొందించుకోవాలి : ఆర్డీవో

ఆత్మకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శి, బంగారు కుటుంబాలు దత్తతస్వీకర్తలు అందజేసిన ఆర్థిక సహాయంతో తమ జీవన ప్రమాణాలను పెంచుకోవాలని ఆర్డీవో బి పావని తెలిపారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మర్రిపాడు మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకుడు కటారి రమణయ్య తాను దత్తత తీసుకున్న పాగల మస్తానమ్మ కుటుంబానికి రూ.50వేల నగదును ఆర్డీవో సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మస్తానమ్మ కుమర్తె పాగల శ్రుతి చదువు కోసం ఈ నగదు అందజేసినట్లు తెలిపారు. అనంతరం టి ముస్తాపురంలో పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి ఈ విషయాన్ని ఆర్డీవో తీసుకెళ్లారు. దీంతో మస్తానమ్మ కుటుంబసభ్యులను, దాత కటారి రమణయ్యను పిలిపించుకుని అభినందించారు.

రేపు డీఆర్‌డీఏలో దిశా నిర్దేశన కార్యక్రమం

నెల్లూరు(హరనాథపురం), జూలై 2(ఆంధ్రజ్యోతి) : వివిధ పరిశ్రమల యూనిట్ల స్థాపనకు సంబంధించి దిశా నిర్దేశన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నామని డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు రూరల్‌లోని యువతకు సంబంధించి డీఆర్‌డీఏ-జాబ్స్-సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ ద్వారా ఈ కార్యక్రమాన్ని ఆరోజు ఉదయం 10 గంటలకు నగరంలోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఢిల్లీకి వెళ్లిన కలెక్టర్

నెల్లూరు(హరనాథపురం), జూలై 1(ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు సంబంధించిన రెండు రోజుల శిక్షణ కోసం కలెక్టర్ ఆనంద్ ఢిల్లీకి వెళ్లారు. గురు, శుక్రవారాల్లో ఆయన ఢిల్లీలో ఉంటారు. శనివారం నెల్లూరులో అందుబాటులో ఉంటారని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ మాధవి

సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపడుతున్న డాక్టర్ మాధవి

నెల్లూరు (వైద్యం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తాత్కాలిక సూపరింటెండెంట్‌గా డాక్టర్ కొండేటి మాధవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ సిద్దా నాయక్ గత నెల 30న ఉద్యోగ విరమణ పొంద డంతో ఆ స్థానంలో ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా ఉన్న మాధవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దా నాయక్, డాక్టర్ మస్తాన్‌బాషా, ఏడీ ఏడుకొండలు తదిదరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

బిజినెస్ కొరకు మంచి అవకాశం

కావలి ట్రంకురోడ్‌లో మంచి బిజినెస్ జరుగుతున్న షాపును షాపులో ఉన్న ఫర్నిచర్, మెటీరియల్‌తో సహ లీజ్‌కి ఇవ్వబడును. మెటీరియల్ ఉన్న వాల్యూలో 50% రాయితీ కూడా ఇవ్వబడును. సం.ప్ర. సెల్: 70322 02875, 96030 53676 AJR-211989

WANTED

Wanted Female Telecallers Educations Institute, Qualification, Any Degree. Salary + Incentives. cont: 91773 86631 AJR- 212096

TOLET

Tolet for commercial building 5000sft, G+2 fathekan peta cont: 98490 48316, 92999 90603 AJR- 212173

FOR RENT

Two bed room flat totally renovated for rent flat no 12 Raghava apartment tekkemitta with Pooja attached bath. Contact: Sreedhar, 97012 34748, 78935 10562 AJR- 212178

A/c స్లీపర్ బస్సు యాత్ర

5 జ్యోతిర్లింగాలు, బొంబాయి, షిర్డీ, కొల్హాపూర్, పండరిపూర్, అజంత 15-07-25 తేదీ 9 రోజులు (A/c స్లీపర్ బస్సు, భోజనం, రూం). కె. వాసు, నెల్లూరు. సెల్: 94913 40504 AJR-212093

స్థలము అమ్మబడును

నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కాలేజి సమీపంలో నేషనల్ హైవే ప్రక్కన, 285 అంకణముల స్థలం అమ్మబడును. వివరములకు సంప్రదించవలసిన నెంబర్: 91773 39107, 96183 51674 AJR-212095

శ్రీ దుర్గాభవాని జ్యోతిష్యాలయం

శ్రీ దుర్గాభవాని జ్యోతిష్యాలయము. కుటుంబ, చదువు, పెళ్లి, ప్రేమ, భార్యాభర్తల మధ్య సమస్యలు, నాగదోషం ఎలాంటి సమస్యలు ఉన్నా చెప్పబడును. శ్రీదుర్గ హోటల్ ఎదురుగా, స్టోన్‌హౌస్‌పేట సం.ప్ర. సెల్: 9704249338 AJR-240710

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

వైసీపీ రూ.10 లక్షల కోట్ల అప్పులతో

ఖాళీ ఖజానాను మిగిల్చింది!

మేం సుపరిపాలనను అందిస్తున్నాం ● కావలిలో రాష్ట్ర మంత్రి నారాయణ

మంత్రులు నారాయణ, రామానాయుడు, రంగా తనయుడు రాధాకృష్ణ, ఎమ్మెల్యే కృష్ణారెడ్డిలను గజమాలతో సత్కరిస్తున్న రంగా అభిమానులు

కావలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి ఖాళీ ఖజానాను మిగిల్చి వెళ్లిందని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. కావలిలో బుధవారం సాయంత్రం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలతోపాటు వంగవీటి మోహన్‌రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మం త్రులు నారాయణ, నిమ్మల రామానాయుడు, కావలి ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. తొలుత పుల్లారెడ్డి నగర్‌లో రూ.20 లక్షలతో ఆధునికీకరించిన మున్సిపల్ పార్కును వారు ప్రారంభించారు. అనంతరం ఐకాన్ సెల్ఫీ పాయింట్ వద్ద మంత్రులు, ఎమ్మెల్యే సెల్ఫీ తీసుకుని, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా మార్టులో ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం వెంగళరావునగర్‌లో ఉర్దూ ఘర్ షాదీఖానా భవనాన్ని ప్రారంభించి, ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. ఇందిరమ్మ కాలనీలకు వెళ్లేందుకు రూ.1.20 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డును, ట్రంకురోడ్డులో రూ.45 లక్షలతో నిర్మించే రైతు బజార్‌కు శంకుస్థాపన చేశారు. అక్కడే వంగవీటి మోహన్‌రంగా విగ్రహాన్ని డ్రోన్ సహాయంతో రంగా తనయుడు రాధాకృష్ణతో కలిసి మంత్రులు, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఆర్థికపరిస్థితి చిన్నాభిన్నమైన పరిస్థితులలో అభివృద్ధికి సంక్షేమాన్ని జోడించి సుపరిపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తోందని అన్నారు.

● రంగా తనయుడికి సముచిత స్థానం

మరో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రంగా తనయుడు రాధాకృష్ణకు త్వరలో సముచిత స్థానం కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం పది కాలాలపాటు కొనసాగే విధంగా రంగా అభిమానులతోపాటు కాపు సామాజికవర్గం అండగ నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో వివిధ శాఖల అధికారులు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

భూసేకరణ చట్టవిరుద్ధం

- రైతుల పక్షాన ఉద్యమిస్తాం
- కరేడులో పర్యటించిన వామపక్ష నాయకులు

ఉలవపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : ఇండో సోలార్ కంపెనీ నిర్మాణం కోసం తలపెట్టిన బలవంతపు భూసేకరణ చట్టవిరుద్ధమని, కరేడు రైతులకు అండగా వామపక్ష పార్టీలు పోరాడతాయని సీపీఐ, సీపీఎం, సీపీఎంల్ న్యూ డెమోక్రసీ, ఆర్ఎస్‌పీ తదితర పార్టీల నాయకులు పేర్కొన్నారు. బుధవారం కరేడు పంచాయతీలోని పలు గ్రామాల్లో పర్యటించి సోలార్ కంపెనీకి ప్రభుత్వం సేరించనున్న భూములను వారు పరిశీలించారు. కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనవాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కేవీవీ ప్రసాద్ విమర్శించారు. ప్రభు త్వాలు పేద రైతులకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యహరిస్తే రైతాంగాన్ని కూడగట్టి ఉద్యమాలు కొనసాగి స్తామన్నారు. ఈనెల 4వ తేదీన జరిగే గ్రామసభలో ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఇండో సోలార్ కంపెనీకి భూములు కట్టపెట్టడాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రజాభిప్రాయం పరిగణలోకి తీసుకోకుండా బలవంతంగా భూములు లాక్కోవా లని చూస్తే ప్రతిఘటన తప్పదన్నారు. అన్నం పెట్టే రైతులు తమ భూములు కాపాడుకోడానికి రోడ్డెక్కితే పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కరేడు పంచాయతీలో మూడు పంటలు పండే భూములు ఉన్నాయని, వాటిపై ఆధారపడి జీవించే రైతులు, రైతుకూలీలు, చేతివృత్తిదారులు, మత్స్యకారులు సైతం రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేదంటే కరేడు రైతులకు న్యాయం జరిగే వరకు బాధితులతో కలిసి పోరాటం చేయక తప్పదని వామపక్ష నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, జీ వెంకటేశ్వర్లు, పీ.మాల కొండయ్య, బీ సురేష్‌బాబు, వై ఆనంద మోహన్, ఆర్ మోహన్, జీవీబీ కుమార్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కరేడు భూసేకరణ బాధిత రైతులకు మద్దతు ప్రకటిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

రూ.374 కోట్లతో మంచినీటి ట్యాంకులు

- జిల్లా గ్రామీణ నీటిసరఫరా ఎస్ఈ రెడ్డయ్య

మనుబోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రూ.374కోట్లతో జల జీవన్ మిషన్ కింద మంచినీటి ట్యాంకుల కోసం 1,725 పనులు చేయిస్తున్నామని జిల్లా గ్రామీణ నీటిసరఫరా ఎస్ఈ రెడ్డయ్య తెలిపారు. ఆయన బుధవారం మనుబోలు, వెంకన్నపాళెం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న మంచినీటి ట్యాంకులను పరిశీలించారు. ఆయనతోపాటు నాణ్యతా నియంత్రణ అధికారులు ట్యాంకుల నిర్మాణాలను పరిశీలించి, కొలతలు తీసి జేఈకి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ వచ్చే మార్చి 26లోగా పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. అయితే ఇప్పటికే 1206పనులు పూర్తిచేశామన్నారు. 159పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇటీవల 212 పనులకు టెండర్లు పూర్తిచేశామన్నారు. రూ.30కోట్లు బిల్లులు పెండింగ్ ఉంటే ఇటీవల రూ.4కోట్లు ఇచ్చామన్నారు. మంచినీటి ట్యాంకుల నిర్మాణంలో అలసత్వం ప్రదర్శించవద్దని సిబ్బందికి, నాణ్యతప్రమాణాలు పాటించి చేయాలని ఇటు కాంట్రాక్టర్లను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ఐ. వెంకటేశ్వర్లు, నాణ్యతానియంత్రణ డీఈ. వెంకటేశ్వర్లు, జేఈ. శ్రీకాంత్, మనుబోలు ఏఈ. కసనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ నాణ్యతా నియంత్రణ డీఈ వెంకటేశ్వర్లు

డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఉదయగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఉదయగిరి మలేరియా సబ్‌యూనిట్ అధి కారి నౌషాద్‌బాబు సూచించారు. బుధవా రం పట్టణంలోని వీసీ అంగన్‌వాడీ కేం ద్రంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతిఒక్కరూ దోమలు కుట్టకుం డా, పుట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కరపత్రాలను పం పిణీ చేశారు.

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9337
వెండి కిలో ధర	రూ. 108700
వెండి ఒక గ్రాము	రూ. 111.70

న్యూస్ బాక్స్

ఘనంగా అంకాళమ్మకు పూజలు

అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెది రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న అంకాళమ్మ తల్లి మహోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం చేశారు. అనంతరం కొర్లబండి ఉత్సవాలను నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఎల్లమ్మతల్లికి...

● దుత్తలూరు(ఉదయగిరి) : మండలంలోని నర్రవాడ గ్రామంలో ఉన్న ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

దుత్తలూరు(ఉదయగిరి), జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతులు అందజేసే అర్జీలకు త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలని తహసీల్దారు వై నాగరాజు సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలన్నారు.

యూరియా వాడకం తగ్గించాలి

సీతారామపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సింగారెడ్డిపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి పి చెన్నారెడ్డి అధ్యక్షతన బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సాగులో ఉన్న మొక్కజొన్న పంటను పరిశీలించి కాండంతొలుచు పురుగు ఉన్నట్లు గుర్తించి నివారణ చర్యలను సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈవో సుధీ ర్, సాంబశివయ్య, వీఏఏ స్వప్న, నరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినికి సన్మానం

సంగం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక సత్రం సెంటర్‌లోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన మేరీ మంజులను బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా ఉపాధ్యాయుల సర్దుబాటు : ఏపీటీఎఫ్

వింజమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కి మండలంలో ఈనెల 19వ తేదీన జరిగిన మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటును మండల విద్యాశాఖ అధికారి ఇష్టారాజ్యంగా చేశారని ఏపీటీఎఫ్ 1938 జిల్లా గౌరవ అధ్యక్షుడు వి.శివకోటారెడ్డి, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జడ్ మోహన్‌రెడ్డి, పి.కొండారెడ్డిలు బుధవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నిబంధనల మేరకు సర్దుబాటులో మార్పులు చేయాలని వారు డిమాండ్ చేశారు.

హెల్త్ సెంటర్‌లో చోరీ

వింజమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సచివాలయం 5 హెల్త్‌సెంటర్‌లో చోరీ జరిగినట్లు ఎంఎల్‌హెచ్‌పీ విజయలక్ష్మీ పోలీసులకు ఫిర్యాదుచేశారు. శనివారం మధ్యాహ్నం హెల్త్ సెంటర్‌కు తాళం వేసి వెళ్లానని, సోమవారం ఉదయం వేరొక తాళం హెల్త్ సెంటర్‌కి వేసున్నారని, దీన్ని గమనించి పై అధికారులకు ఫిర్యాదు చేయగా బుధవారం పోలీసులతో హెల్త్ సెంటర్ తాళాన్ని పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా కంప్యూటర్ స్టాండ్ కుర్చీ చోరీకి గురైనట్లు తెలిపారు.

నేడు చేజర్లలో ఆనం పర్యటన

చేజర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చేజర్లలో గురువారం రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ సిరా జుద్దీన్ తెలిపారు. చేజర్లలో సుమారు కోటి 20 లక్షలతో గ్రామకొలను ఆధునీకరణ పనులకు భూమిపూజతోపాటు పిహెచ్‌సి ఆవరణలో రూ. 50 లక్షలతో నిర్మించిన నూతన ల్యాబ్ భవనాలు, చెన్నకేశవస్వామి దేవస్థానంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్‌లను ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ సుపరిపాలన గురించి ఇంటింటికి వెళ్ళి వివరిస్తారన్నారు.

మండల సభ వాయిదా

వింజమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. సభ్యులు హాజరుకాకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వచ్చిన అధికారులతో మండల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ కొండారెడ్డి, జడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఏఎస్ పేటలో డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న ఖాళీ స్థలం

పాడైపోయిన రిక్షాలు

శిథిలావస్థకు చేరిన తొట్టెలు

నిరుపయోగంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు

● శిథిలమైన రిక్షాలు, తొట్టెలు ● రోడ్ల పక్కనే చెత్త కుప్పలు ● నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

ఏఎస్ పేట, జూలై2 (ఆంధ్రజ్యోతి): చెత్త నుంచి సంపద తయారుచేయాలని గ్రామాలలో ఏర్పాటు చేసిన చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాలు వినియోగించకుండానే శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. ఏఎస్ పేట మండలంలో ఏఎస్‌పేటలో పాటు అనుమసముద్రం, హసనపురం, చిరమన, చౌటభీమవరం, రాజవోలు తదితర గ్రామాలలో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో పొడి, తడి చెత్తలను వేరు చేయడంతో పాటు వానపాముల ద్వారా సేంద్రీయ ఎరువులు తయారుచేసి వాటిద్వారా పంచాయతీలకు ఆదా యం వచ్చేలా చేయాలని ప్రతి పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటుచేశారు. దాదాపు అన్ని కేంద్రాలలోని తొట్టెలలో వానపాముల పెంపకం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఎరువులు తయారు చేశారు. కానీ ప్రభుత్వం మారడంతో వాటి నిర్వహణ సమస్యగా మారింది. దాంతో నిరుపయోగంగా మారాయి. మరలా వాటిని ఉపయోగించుకోవాలని లక్షల నిధులతో చెత్త కేం ద్రాలను

నిరుపయోగంగా ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం

ఆధునీకరించారు. కానీ వాటి నిర్వహణపై దృష్టి పెట్టకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

నిరుపయోగంగా చెత్తరిక్షాలు

గ్రామాలలో ఇంటింటా తిరిగి తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి వాటిని చెత్త సంపద కేంద్రాలకు తరలించాలన్న ఉద్దేశంతో ప్రతి పంచాయతీకి నాలుగు నుంచి ఆరు రిక్షాల వరకు అందించారు. కానీ చాలా పంచాయతీలలో వాటిని ఉపయోగించకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

శిథిలావస్థకు చేరిన తొట్టెలు

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలలో పొడి, తడి చెత్తలను వేరు చేయడానికి, వానపాముల పెంపకం కోసం ప్రత్యేకంగా తొట్టెలను ఏర్పాటు చేశారు. కాని వాటిని వినియోగించకుండా వదిలేయడంతో శిథిలావస్థకు చేరాయి.

రోడ్ల పక్కనే చెత్తతో ప్రజల అవస్థలు

గ్రామాలలో చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించేందుకు కేంద్రాలు ఏర్పాటుచేసినా అక్కడికి చెత్తను తరలించకుండా ఊరు దాటగానే రోడ్లకు ఇరువైపులా వేస్తున్నారు. దీంతో ఆమార్గంలో దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాగా, ఊరికి దూరంగా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఇవి ఉపయోగంలో లేకపోవడంతో ఆకతాయిలకు అడ్డాగా మారాయి. సాయంత్రం అయితే మందుబాబులు ఇక్కడే తిష్ట వేస్తున్నారు. దీంతో మహిళలు అటు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఉదయగిరిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మహిళలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న చెంచలబాబు

కలువాయిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు.

సీతారామపురంలో కరపత్రాలు విడుదల చేసిన మండల టీడీపీ నాయకులు

ప్రజలకు పారదర్శక పాలన అందించడమే లక్ష్యం

● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా ప్రతి ఇంటికి వెళ్లి, ఆ కుటుంబసభ్యులతో మమేకమై సమస్యలు తెలుసుకుంటామని రాష్ట్ర దేవదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం ఆత్మకూరులోని 1వ వార్డు పరిధిలోని టి ముస్తాపురంలో మంత్రి ఆనం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ 30 రోజులపాటు బూత్ స్థాయి కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ స్థాయి కన్వీనర్లు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగును విజయవంతంగా పూర్తి చేసుకుని రెండో ఏడాదిలో చేపట్టాల్సిన భవిష్యత్ కార్యచరణపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకెళుతుందన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీలు అమలు అవుతాయని తెలిపారు. ఆడబిడ్డ నిధి పథకాన్ని కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

●ఉదయగిరి: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపర్చడం, అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నె

టీ ముస్తాపురంలో కరపత్రాలను అందజేసి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మంత్రి ఆనం

బోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయగిరి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఏడాది పాలనలోనే ప్రజలకు ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశారన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రూ.150 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన ట్రస్టు ద్వారా వెయ్యి మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేయడంతోపాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తనవంతు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, టీడీపీ నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఉప్పుటూరి పెద వెంకటయ్య, ఖాన్‌సా, అక్కమ్మ, ఉడతా సుమన్‌యాదవ్, నాగయ్య, శ్రీహరి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

●సీతారామపురం: మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల క్లస్టర్ ఇన్‌చార్జి జాషువా, వెంగళశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. అనంతరం సీతారామపురం, గంగవరం, సోంపల్లి, పబ్బులేటిపల్లి, పొలంగారిపల్లి తదితర గ్రామాలలో నాయకులు తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కలివెల జ్యోతి, తమ్మిశెట్టి రమణయ్య, సర్పంచ్‌లు ముత్తుకూరు వెంకటసుబ్బయ్య, ఆదినారాయణ, కొడవటికంటి భాగ్యకుమారి, ఇజ్రాయిల్, తోట ఏడుకొండలు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

●కలువాయి: మండల కేంద్రమైన కలువాయిలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చల్లా రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ప్రారంభించారు. కలువాయిలో 15, 17, 23 బూత్‌ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో సాధించిన విజయాలను, చేసిన అభివృద్ధిని వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు చల్లా విజయభాస్కర్‌రెడ్డి, బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో భారీ వర్షం

● రోడ్లు జలమయం

ఉదయగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉదయగిరి, దుత్తలూరు మండలాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈవర్షంతో మురుగు కాలువలు ఉధృతంగా ప్రవహించాయి. చెత్తాచెదారం రోడ్లపై చేరడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పంచాయతీ బస్టాండ్ వర్షపు నీటితో చెరువును తలపించింది. గండిపాళెం మార్గంలో వర్షపు నీరు రోడ్డుపై నిల్వ చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. వర్షం కురిసి భూమి అదును కావడంతో రైతులు విత్తు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

గండిపాళెం రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

●సంగం : సంగంలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షంతో రోడ్లు జలమయం అయ్యాయి.

కంపకర్ర చెట్లకు వేలం

ఉదయగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గండిపాళెం జలాశయం లోతట్టు ప్రాంతంలోని కంపకర్ర చెట్లు నరికి తరలించుకునేందుకు స్థానిక జలవనరుల కార్యాలయంలో బుధవారం డీఈ చంద్రమౌళి వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జలాశయం లోతట్టు ప్రాంతంలోని గడ్డంవారిపల్లి, కొట్టాలపల్లి, జెట్టివారిపల్లి గ్రామ సమీపాల్లోని కంపకర్ర చెట్లను నరికి తరలించుకునేందుకు వేలంపాట నిర్వహించామన్నారు. ఈ వేలంపాటలో కావేటి వెంకటేశ్వర్లు రూ.90,600 హెచ్చుపాట పాడి దక్కించుకున్నారన్నారు. లోతట్టు ప్రాంతంలో ఏడాదిపాటు కర్ర కొట్టుకునే అవకాశం పాటదారుడికి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సురేష్, వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉదయగిరికి ఎంపీ, ఎమ్మెల్యేల రాక

ఉదయగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం ఉదయగిరి పట్టణం దిలావర్‌భాయ్ వీధిలో నిర్వహించే కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు ప్రైవేట్ పాఠశాలల మూసివేత : అపస్మా

ఆత్మకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొందరు స్థానిక అధికారుల ఏకపక్ష చర్యలకు నిరసనగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు మూసివేయబడతాయని అపస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సీహెచ్‌వీ రమణారెడ్డి, జాయింట్ సెక్రటరీ జి ప్రభాకర్ తెలిపారు. బుధవారం స్థానిక అపస్మా నేతలతో కలిసి వారు కరపత్రాన్ని విడు దల చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలపై నిరంతర వేధింపులను ఆపాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తం గా శాంతియుత నిరసన తెలుపుతూ ప్రైవేట్ పాఠశాలల మూసివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అపస్మా జిల్లా సెక్రటరీ ఎస్ రామ్మోహన్‌రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ కోటేశ్వరరెడ్డి, గౌరవాధ్యక్షుడు టీసీ వెంకటసుబ్బయ్య, పలు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

కరపత్రాలతో నిరసన వ్యక్తం చేస్తున్న అపస్మా నాయకులు

పూడికతీత పనులకు అంచనాలు రూపొందించాలి

● ఇన్‌చార్జి ఈఈ ఆదేశం

కలువాయి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కలువాయి చెరువు కింద పంట కాలువల్లో పూడికతీత పనులకు అంచనాలు రూపొందించాలని సోమశిల 6వ డివిజన్ ఇన్‌చార్జి ఈఈ శ్రీనివాసకుమార్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సోమశిల దక్షిణ కాలువ కింద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన కలువాయి చెరువును, పంట కాలువలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా పంట కాలువల్లో పూడిక కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలువాయి సాగునీటి సంఘం అధ్యక్షుడు చల్లా విజయభాస్కర్‌రెడ్డి ఆయన దృష్టికి తీసుకు పోయారు. దీంతో ఆయన స్పందించి వెంటనే అంచనాలు తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట డీఈ మస్తానయ్య, ఏఈ నారాయణరాజు తదితరులు ఉన్నారు.

కాలువ గేట్లు పరిశీలిస్తున్న ఈఈ శ్రీనివాసకుమార్

C.R.I.M.E N.E.W.S

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వెంకటాచలం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.వారి కథనం మేరకు వివరాలు.. మండలంలోని జోసఫ్‌పేటకు చెందిన కాకి విన్సెంట్ (42) మోటర్ బైక్‌పై సర్వేపల్లి నుంచి మల్లుగుంట సంఘం మీదుగా జోసఫ్‌పేటకు వస్తున్నాడు. ఈ క్రమంలో మల్లుగుంట సంఘం మలుపు వద్దకు రాగానే అతివేగం, నిర్లక్ష్యం వల్ల అదుపుతప్పి బైక్ బోల్తాపడింది. ఈప్రమాదంలో విన్సెంట్‌కు తలకు తీవ్రగాయాలయ్యాయి. అసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గల్లంతైన వారి కోసం కొనసాగుతున్న గాలింపు

అనంతసాగరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దైవ దర్శనానికి వెళ్లి సోమశిల అటవీ ప్రాంతంలో గల్లంతైన ఇద్దరు వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మనుబోలు మండలం నాయుడుపల్లి గ్రామానికి చెందిన రత్నానాయుడు, సుబ్బరాయుడు అనే ఇద్దరు సోదరులు వారం క్రితం దైవదర్శనానికి సోమశిల అటవీ ప్రాంతంలో ఉన్న మల్లెకొండ శిలల వద్దకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు దారితప్పారు. వారి కోసం గడిచిన ఆరు రోజులుగా పోలీసులు, అటవీ శాఖాధికారులు, బంధువులు గాలింపు చర్యలు చేపడుతున్నా అచూకీ లభ్యం కాలేదు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సోమశిల ఎస్‌ఐ అనూష తెలిపారు.

పోలేరమ్మ ఆలయంలో హుండీ చోరీ

కొండాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొమ్మి పంచాయతీ రామానుజపురం గ్రామంలోని పోలేరమ్మ ఆలయం హుండీని మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పగులగొట్టారు. హుండీలో సుమారు రూ.12 వేల ఉండవచ్చని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక కొండాపురం, కొమ్మి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి గ్రామంలోపలికి వెళ్లే రోడ్డు పక్కనే ఊరికి దగ్గరలో ఈఆలయం ఉంది. దీనిని గమనించిన కొందరు వ్యక్తులు నగదు కొరకు హుండీకి వేసి ఉన్న తాళాన్ని పగులగొట్టారని కమిటీ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దొంగలు పగలగొట్టిన హుండీ

కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

ఉదయగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో గుర్తుతెలియని కారు ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. మండలంలోని కృష్ణంపల్లి గ్రామానికి చెందిన కంభాల సుబ్బారెడ్డి ఉదయగిరి కొట్టాలపల్లి సొసైటీ కార్యాలయంలో క్లర్కుగా విధులు నిర్వహిస్తున్నాడు. సాయంత్రం విధులు ముగించుకుని తన మోటార్ బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ తరుణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దకు రాగానే వెనుకవైపు నుంచి కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

అత్తామామల హత్యకేసులో అల్లుడి అరెస్టు

కావలి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు ఏసీ కాలనీలో అత్తమామలు చలంచర్ల కల్లయ్య, జయమ్మలను హత్య చేసిన కేసులో నిందితుడైన మృతుల అల్లుడు ఏలూరు వెంగయ్యను బుధవారం అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో హత్యకు గల కారణాలు, నిందితుడా వివరాలను విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. వెంగయ్యకు వెంకాయమ్మతో 13 ఏళ్ల క్రితం వివాహం కాగా వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. చేపల వేటతో పాటు చిల్లకర్ర కొట్టే పనికి వెళ్తూ జీవనం సాగిస్తుంటారు. అత్తమామలైన కల్లయ్య, జయమ్మలు కుమార్తె వెంకాయమ్మ ఇంటికి సమీపం లో ఉంటూ మేకలు మేపుకుని జీవనం సాగిస్తుంటారు. జూన్ 29వ తేదీన వెంగయ్య భార్యను అడవిలో పిట్టల వేటకు రమ్మని పిలవగా ఆమె నేను రాలేనని తిరస్కరించి వేరే వారితో చేపల వేటకు వెళ్లింది. పిట్టల వేటకు వెళ్లి వచ్చిన వెంగయ్యకు ఈ విషయం తెలవడంతో భార్యపై అనుమానం పెంచుకుని మద్యం సేవించి వచ్చి వెంకాయమ్మ తల్లిదండ్రుల ఇంటివద్ద ఉందని తెలుసుకుని ఆమెను మచ్చుకత్తితో వెళ్లి భార్య వీపుపై నరికాడు. దీంతో ఆమె పెద్దగా కేకలు వెయ్యడంతో అడ్డువచ్చిన అత్త మామలు కల్లయ్య, జయమ్మలను కత్తితో నరకగా వారు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం వెంగయ్య పరారు కాగా గాయపడిన వెంకాయమ్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో కలిగిరి సీఐ వెంకట్రావు, దుత్తలూరు, ఉదయగిరి ఎస్‌ఐలు ఆదిలక్ష్మి టీంలుగా ఏర్పడి పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టగా లక్ష్మీపురం శివారులోని మిద్దెలబోడు కొండరామస్వామి కుంట వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

దోపిడీ కేసులో ఇద్దరు నిందితులు..

ముత్తుకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కత్తితో చంపుతామని బెదిరించి డబ్బులు, సెల్‌ఫోన్‌లను లాక్కొనిపోయిన నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పోలీసులు కథనం మేరకు.. గత నెల 30న జెన్‌కో రోడ్‌లో మామిడి తోటల వద్ద మోటార్ సైకిల్‌పై వెళ్తున్న మేకల తిరుమలను నిందితులను అడ్డగించి, గొంతుపైన కత్తి పెట్టి చంపుతామని బెదిరించారు. అతడి వద్ద నుంచి సెల్‌ఫోన్, డబ్బులు బలవంతంగా లాక్కొనిపోయారు. కృష్ణపట్నం సీఐ రవి నాయక్ పర్యవేక్షణలో ముత్తుకూరు ఎస్‌ఐ విశ్వనాథరెడ్డి విచారణ చేపట్టారు. సిబ్బందితో కలిసి తమకు వచ్చిన సమాచారంతో జెన్కో క్రాస్ రోడ్డు వద్ద నేరానికి పాల్పడ్డ మోమిడి గ్రామానికి చెందిన మీదూరు రామయ్య అలియాస్ సింహాద్రి, తొణుకుమాలకు చెందిన షేక్.ఆసిఫ్‌లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, స్కూటీ, నగదుతో సహా రూ.89,400 రికవరీ చేశారు. కేసును త్వరగా ఛేదించి దొంగిలించిన సొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ కనపరిచిన ముత్తుకూరు ఎస్‌ఐ విశ్వనాథరెడ్డి, సిబ్బంది రామ్‌మోహన్, పెంచలయ్య, సుమన్, వేణులను రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు అభినందించి రివార్డులు అందించారు.

రైలులో నుంచి పడి వ్యక్తి దుర్మరణం

మనుబోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): గూడూరు-మనుబోలు రైల్వేస్టేషన్ల మధ్యలో 139వ కి.మీ వద్ద డౌన్ లైన్‌లో 18-20 స్తంభాల మధ్యలో బుధవారం వేకువన ఓ వ్యక్తి పట్టాలపై మృతిచెంది ఉండడాన్ని విధుల్లో ఉన్న కీమన్ గుర్తించాడు. సమాచారాన్ని రైల్వేపోలీసులకు అందించారు. రైల్వే ఎస్‌ఐ. హరిచందన సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడి వివరాలు నమోదు చేసుకున్నారు. నీలంరంగు కలిగిన ఫుల్‌చొక్కా, గ్రే కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి వయసు సుమారుగా 40-45మధ్య ఉండవచ్చునని ఆమె తెలిపారు. వేకువన 2గంటల ప్రాంతానికి ముందు వెళ్లిన రైలులోంచి పడిచనిపోయి ఉండవచ్చునని భావిస్తున్నామన్నారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని నెల్లూరుకు తరలించారు. మృతుడికి సంబంధించి మిగతా ఆనవాళ్లు లభ్యం కాకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

రైలుపట్టాలపై పడిఉన్న మృతదేహం

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	116
స్కిన్ చికెన్	212
స్కిన్‌లెస్	234

కోడిగుడ్ల ధర (100) : 590

'పది'లో ప్రతిభచాటిన జ్యోత్స్నకు నగదు బహుమతి

కావలిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి) : పదవ తరగతిలో 592 మార్కులు సాధించిన సర్వాయపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఇన్నమూరి జ్యోత్స్నకు రత్నమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణ నగద, జ్ఞాపిక అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత అధ్యాపకుడు పీవీఎస్ ప్రసాదరావు, టీవీఎస్ ట్రస్ట్ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగు నీటి కాలువ ఆక్రమణ తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కావలి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డులో ఉన్న కొనదిన్నె గిరిజన కాలనీ సమీపంలో తాళ్లపాలెం చెరువు నీటి పారుదల ప్రధాన కాలువ ఆక్రమించి కట్టిన గోడను బుధవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కూల్చివేశారు. సాగునీటి కాలువ కబ్జా చేసి గోడ నిర్మాణం చేపడుతున్నారన్న వార్త జూన్ 28వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. దీంతో స్పందించిన తహసీల్దారు శ్రావణ్‌కుమార్, ఇరిగేషన్ ఏఈలు కిరణ్, హరీష్, సర్వేయర్ సురేష్‌లు అక్కడకు చేరుకుని గోడ నిర్మాణం చేపడుతున్న వ్యక్తికి అది చెరువు నీటి పారుదల కాలువ అని గోడ నిర్మాణం చేపట్టవద్దని ముందుగానే సూచించారు. అయినా వారి మాట లెక్కచెయ్యకుండా నా స్థలలో నేను కట్టుకుంటున్నానని గోడ నిర్మించారు. దీంతో ఆ నిర్మాణం కాలువ స్థలంలో ఉన్నట్లు సర్వేయర్ నిర్ధారించటంతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు అక్రమంగా నిర్మించిన గోడను ఎక్స్‌వేటర్‌తో కూల దోశారు. కాలువ స్థలం కబ్జా కాకుండా తొలగించటం పట్ల రైతులు అధికారులకు, ఆంధ్రజ్యోతికి అభినందనలు తెలిపారు.

కాలువ స్థలంలో నిర్మించిన గోడను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

నాలుగేళ్ల వరకు విద్యుత్ సమస్యలు ఉండవు

● ఎస్ఈ విజయన్ ● సబ్‌స్టేషన్ ప్రారంభం

ట్రాన్సఫార్మర్స్ ప్రారంభం కోసం పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, ఎస్ఈ విజయన్

కావలి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెంగళరావునగర్ సబ్‌స్టేషన్ ఆధునికీకరణలో భాగంగా 5.0 కేఎంబీఏ ట్రాన్స్‌ఫారంను 8.0 కేఎంబీఏకి పెంచి నూతన ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసినందున మరో 4 ఏళ్ల వరకు ఆ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఉండవని విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్ తెలిపారు. ఆధునికీకరించిన సబ్‌స్టేషన్‌ను బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ పరిధిలో వేసవిలో 10 నుంచి 20 శాతం వరకు వినియోగం పెరుగుతున్నందున లోడ్ అధికమై విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు వచ్చేవన్నారు. ఈ విషయాన్ని కావలి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సబ్‌స్టేషన్ ఆధునికీకరణకు రూ.1.3 కోట్లు మంజూరు చేయించారని చెప్పారు. దీని పరిధిలో 100 కేవీ ట్రాన్స్‌ఫారంలు మరో 30 వరకు ఏర్పాటు చేసకునే సామర్థ్యం ఉందన్నారు. ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ వినయోగంకు తగినట్లుగా సబ్‌స్టేషన్ అధికసామర్థ్యంతో ఆధునికీకరించటంతో ఇక విద్యుత్ సమస్యలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఈఈ బెనర్జీ, డిప్యూటీ ఈఈ రవికుమార్‌రెడ్డి ఏఈలు వసంతరావు, నాగార్జున, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ కోల్పోతున్న పాడి పరిశ్రమ

● కొరవడుతున్న ప్రభుత్వ ప్రోత్సాహం ● మినీ డెయిరీలతో యువతకు ఉపాధి

● చేయూతనందిస్తే వేల కుటుంబాలకు జీవనాధారం

పాల సేకరణ కేంద్రంలో పాలు పోస్తున్న రైతు

అల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఈ రోజుల్లో పాడి పరిశ్రమలకు గిరాకీ బాగానే ఉంది. అయితే రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహమే కరువవుతోంది. ఎంత దూర మైనా వచ్చి పాలను సేకరించే ప్రైవేటు కంపెనీలు అధికమయ్యాయి. పాడి పరిశ్రమలో ఎంత కష్టపడితే అంత లాభాన్ని పొందవచ్చు. పల్లెల్లో అత్యధికంగా కనిపించే గేదెలు, ఆవులు ప్రస్తుతం పలుచబడిపోయాయి. గతంలో ప్రతీ ఇంటా కనిపించే పాడి గేదెలు, ఆవులు ప్రస్తుతం వీధికో ఇంటిలో దర్శనమిస్తున్నాయి. అయితే ప్రభుత్వం యువతను ప్రోత్సహించి, మినీ డెయిరీలను ఏర్పాటు చేయిస్తే, వేలాది కుటుంబాలు ఉపాధి పొందుతాయి.

● వ్యవసాయానికి అనుబంధం

జిల్లాలో డెల్టా ప్రాంతం అధికంగా ఉండడంతో పలువురు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అత్యధికంగా పంటలు పండించే ప్రాంతం కావడంతో ఇందుకు అనుబంధంగా పాడి పరిశ్రమ రైతులకు తోడవుతుంది. దీనికితోడు గేదెల సంక్షేమంపై అవగాహన కలిగిన ప్రజానీకం ఉండడం, ఈ జిల్లాకు అదనపు వనరుగా ఉంటోంది. జిల్లాలో పూర్వం పాడిపంటలపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవించేవి. అయితే కాలానుగుణంగా పాడిపంటలు కొద్దిప్రాంతాలకే పరిమితమవు తున్నాయి. దీంతో ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలని గతంలో అనేక ప్రభుత్వాలు తమవంతు సహకారాన్ని అందించి, పాడి పరిశ్రను అభివృద్ధి చేసేందుకు కృషి చేశాయి.

షెడ్డులో ఉన్న పాడి గేదెలు

● నేడు ప్రోత్సాహం కరువు

చిన్నసన్నకారు రైతులు పాడిపై ఆధారపడి కుటుంబాలను పోషించుకునే సంప్రదాయం జిల్లాలో అధికంగా ఉండేది. అయితే దీనికి ప్రోత్సాహం కరువవడంతో పాల దిగుబడి తగ్గుముఖం పట్టింది. అత్యధికంగా యువత ఉద్యోగ ఉపాధిని వెతుక్కోవడంతో కేవలం రైతులు మాత్రమే పాడి పరిశ్రమను కొనసాగిస్తున్నారు.

● దిగుబడి తక్కువే..

పాల సేకరణ కేంద్రాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి తప్ప, పాడిపశువులను పెంచుకునే రైతులు మాత్రం తగ్గిపోతున్నారు. దీంతో పాల దిగుబడి తగ్గుతోంది. అనేకమంది పాడి పరిశ్రమను నిర్వహించేందుకు ముందుకు వచ్చినా, దానిపై సమగ్ర అవగాహన లేక నష్టాల పాలవుతున్నారు. గతంలో జిల్లాలో రోజుకు దాదాపు 3 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి ఉండగా, నేడు సగానికి తగ్గిందని రైతులు వాపోతున్నారు.

పాడిపశువులను పెంచుకుంటున్నాం

వ్యవసాయం మాకు అనాదిగా వస్తున్న వృత్తి, దీనికి తోడు పాడి పశువులను పెంచుకుంటాం. వీటి ద్వారా వచ్చే పాల ఉత్పత్తులను పాల సేకరణ కేంద్రానికి పోసుకొని నెలకు వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ కొనసాగిస్తున్నాం. ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత అభివృద్ధి చెందుతాం. ఆ దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని పాడి రైతులను ప్రోత్సహించాలి..

- గండవరపు వెంకట రమణయ్య, రైతు, అల్లూరు పేట

మినీ డెయిరీలు మంజూరు చేయాలి

కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ కు మద్దతు ఇస్తే పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. ఇంజనీరింగ్ చదివినా రాని ఆదాయం పాడి పరిశ్రమపై వస్తుందని నిపుణులు అంటున్నారు. ప్రభుత్వం సహకరించి యువతకు మినీ డెయిరీలను మంజూరు చేయాలి

- గండవరపు రమేష్, రైతు, అల్లూరుపేట సత్రం

రెవెన్యూ సమస్యల పరిష్కారాని కృషి

మాట్లాడుతున్న తహసీల్దారు లక్ష్మీనారాయణ

అల్లూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామని తహసీల్దారు లక్ష్మీనారాయణ అన్నారు. ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ అధ్యక్షతన బుధవారం జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూలో ఏర్పడిన సమస్యలపై తమతోపాటు తమ సిబ్బంది నిరంతరం కృషి చేస్తూనే ఉన్నామని తెలిపారు. అదేవిధంగా తాగు నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పురుషోత్తం తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో అవసరమైన తాగునీటి సమస్యలు పరిష్కరించామన్నారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను సభ ముందుంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుమ్మడి సురేంద్ర, ఎంపీడీవో రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ పీజీ సెట్‌లో 'టీఆర్‌ఆర్'కు ఉత్తమ ర్యాంకులు

కందుకూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదలైన ఏపీ పీజీసెట్‌లో కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఎం.రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోటనీలో రేణమాల ప్రియాంక 34, ఎస్కే ఉజ్మా 45, ఇంగ్లీష్‌లో కె.శాంసన్ 58, కె.భార్గవి 81, చరిత్రలో మోజెస్ 85, రాజనీతిశాస్త్రంలో ఎం.శివ 161, సాయి, వీరప్ప, సింధులు 279వ ర్యాంకులు సాధించారని తెలిపారు. అలాగే ఏపీ ఎడ్సెట్‌లో వై. స్నేహ 371, సీహెచ్ ఉదయ్ 423, బి. స్వీటీ 466వ ర్యాంకు సాధించారని తెలిపారు. మరో పదిమంది విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు సాధించి కళాశాల బోధనాస్థాయిని నిరూపించారని పేర్కొన్నారు. అలాగే కళాశాల పూర్వ విద్యార్థిని ఇట్ల సింధుజ సెంట్రల్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించి తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ ఇంగ్లీష్ విభాగంలో సీటు సంపాదించటం తమ కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. టీఆర్‌ఆర్‌లో అత్యున్నత విద్యాప్రమాణాలు ఉన్నందున గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

భూసేకరణపై నేడు గ్రామసభ

ఉలవపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : ఇండస్ట్రియల్ హబ్ స్థాపన కొరకు కరేడులో చేపట్టనున్న భూసేకరణకు సంబంధించి గ్రామసభ ఈనెల 4వ తేదీన సచివాలయం-1 వద్ద మధ్యాహ్నం 3 గంటలకు జరుగునుందని తహసీల్దారు శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామసభకు గ్రామ ప్రజలు, రైతులు, తదితరులు హాజరై వారి అభిప్రాయాలను తెలియపరచాలని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు, రైతులు తెలిపే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి గ్రామసభకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని తెలిపారు.

ఇంటింటా 'సుపరిపాలనలో తొలి అడుగు'

● ఏడాది పాలనపై ప్రజాభిప్రాయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే

కావలి : కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని ముసునూరు 15వ వార్డులో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నిర్వహించారు. ముందుగా మహాలక్ష్మమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏమ్మా.. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన ఎలా ఉంది.. మీకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. మీ సమస్యలు ఏమైనా ఉన్నాయా.. అని ఆరాతీస్తూ ప్రజాభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఏడాది పాలనపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ వారి వ్యక్తిగత సమస్యలతో పాటు స్థానిక సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కొందరు తమకు పింఛన్ రావటంలేదని, మరికొందరు ఇల్లు లేదని, ఈ ప్రాంతంలో రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఆ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలలో మంచి స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు తనతో పాటు జరుగుతుందన్నారు. తనతోపాటు టీడీపీ శ్రేణులు ఇంటింటికి తిరిగి పథకాల అమలు, సమస్యలు తెలుసుకుంటారన్నారు. ఈ ప్రభుత్వంలో ధైర్యంగా ఉంటున్నామని, వచ్చే పథకాలు నేరుగా అందుతున్నాయని ప్రజలు చెపుతున్నారన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమం అమలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ అందిస్తున్న పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబూరావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, మొగిలి కల్లయ్య, ఉప్పు వెంకటస్వామి, అమరా వేదగిరి, తిరువీధి ప్రసాద్, కన్నం శ్రీధర్, మాల్యాద్రి, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు : కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

సుపరిపాలన అందించడమే తెలుగుదేశం లక్ష్యం

గుడ్లూరు : సుపరిపాలన అందించడమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు అన్నారు. తెలుగుదేశం చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గుడ్లూరులో బుధవారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. గుడ్లూరు ఎస్టీ కాలనీలో ప్రారంభించి ఎస్సీ కాలనీ వరకు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, దామా వెంకటేశ్వర్లు, పువ్వాడి వేణు, గ్రామ సర్పంచు పాలకీర్తి శంకర్, జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాసులు, అన్నంగి చలపతి, బీజేపీ నేత ఈ.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అరులైన పత్రి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

లింగసముద్రం, జూలై 2(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని టీడీపీ మండల అధ్యక్షుడు పూరిమిట్ల గురునాథం చెప్పారు. బుధవారం మండలంలోని పెంట్రాల, లింగసముద్రం, యర్రారెడ్డిపాలెం, విశ్వనాథపురం గ్రామాల్లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, బుక్‌లెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కిలారి కొండయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, కిలారి కొండయ్య, ముత్తులూరి సుధాకర్, అడపా రంగయ్య, పూరిమిట్ల బాలకోటయ్య, నీలం బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు : ఇంటింటి ప్రచారం సాగిస్తున్న కూటమి నాయకులు

సుపరిపాలనపై ఇంటింటి ప్రచారం

ఉలవపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలపై బుధవారం మండలంలోనిడ ఉలవపాడు, కరేడు, తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానికంగా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సూచించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ ఇన్‌చార్జ్ పొడపాటి సుధాకర్, ఆయా గ్రామాల క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లింగసముద్రం : సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న నేతలు

బలవంతపు భూసేకరణ ఆపాలి

● కందుకూరు వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్

కందుకూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : కరేడులో కూటమి ప్రభుత్వం తలపెట్టిన బలవంతపు భూసేకరణ ఆపాలని కందుకూరు వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కరేడు ప్రజలకు, రైతులకు వైసీపీ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. గ్రామస్థులు, రైతుల కనీస అభిప్రాయాలు, వారి మనోభావాలు తెలుసుకోకుండా బలవంతంగా సారవంతమైన భూమిని ఇండోసోల్ కంపెనీకి కట్టబెట్టాలనుకోవడం తగదన్నారు. రైతులు మా భూములు ఇవ్వం.. వాటి జోలికి రావద్దంటూ నిరసనలు తెలుపుతుంటే స్థానిక ఎమ్మెల్యే నష్టపరిహారాల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉన్నపలంగా కరేడు గ్రామం లో 8500 ఎకరాలకు భూసేకరణ అంటు జీవో జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పోర్టు పరిసర ప్రాంతంలోని భూములు బీపీసీఎల్ కంపెనీకి అప్పచెప్పేందుకే ఇండోసోల్‌ను కరేడు ప్రాంతంకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కరేడు జడ్పీటీసీ చేవూరి శ్రీనివాసులు, ఎంపీటీసీలు పోకూరి వినయ్, వెంకట రమణమ్మ, కరేడు గ్రామ వైసీపీ అధ్యక్షుడు దగుమాటి సుబ్బరామిరెడ్డి, నాంచార్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బీద జన్మదిన వేడుకలు

కావలిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి) : రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు జన్మదిన వేడులకు బుధవారం ఘనంగా నిర్వహించారు. వెంగళరావునగర్‌లోని సంయుక్త కార్యాలయంలో, సర్వాయపాలెం, ఆనెమడుగు గ్రామాల్లో బీఎమ్మార్ అభిమాని గోళ్ల మురళి ఆధ్వర్యంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ మాజీ ఛైర్మన్ నగళ్ల శ్రీనివాస్ కిరణ్‌లు పాల్గొని కేక్ కట్ చేసి పేదలకు భోజనం అందజేశారు. కార్యక్రమంలో జేబీ కళాశాల సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ ఆర్ మాల్యాద్రి, డీ శ్రీనివాసులు, మద్దిబోయిన శేషు, స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షుడు ఖాదర్‌బాషా, సంయుక్త అధ్యక్షులు సురేంద్ర, ప్రసాదరావు, ఘనీబాషా, గాదంశెట్టి వేణు, పాదర్తి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

● **అల్లూరు** : రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు జన్మదినం సందర్భంగా మండలంలోని నార్తుఆములూరులోని చైల్డ్ ఆశ్రమంలో బాలల చేత భారీ కేక్‌ను కట్ చేయించారు. అనంతరం బాలలకు అన్నదానం చేశారు. దాసరి కరుణాకర్, గుంజి రుద్రయ్య, దాసరి ప్రభాకర్, పెయ్యల భాస్కర్, శీనయ్య, దళవారి మునిరాజా, గోళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● **బిట్రగుంట** : బోగోలు మండలం ముంగమూరులోని ఆదరణ కేంద్రంలో రాజ్యసభ సభ్యులు బీదామస్తాన్‌రావు పుట్టిన రోజు వేడుకలను ఎస్వీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎం.శేషాద్రియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పేద, అనాథ, అభాగ్యులచే కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కావలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాలసుబ్రహ్మణ్యం, దండు శ్రీనివాసులు, గురవయ్య, బీద ఆనంద్, మదన్, బలరామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిత

కావలిరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యతోనే బంగారు భవిష్యత్ లభిస్తోందని ఇన్‌చార్జి ఎమ్పీడీవో శ్రీదేవి పేర్కొన్నారు. మండలంలోని సర్వాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె సందర్శించి మధ్యాన్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరవచ్చన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తోడ్పాటు అందిస్తుందన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు

వలేటివారిపాలెం, జూలై 2(ఆంధ్రజ్యోతి) : గొర్రెలు, మేకల పెంపకందారులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ ఏడీ ఎంతోటి చెన్నకేశవులు తెలిపారు. మండలంలోని కూనిపాలెంలో బుధవారం పోకూరు పశువైద్యాధికారి సుదర్శన్ సుధాకర్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు నవ్వులూరి రాజారమేష్, పశువైద్య సిబ్బంది చౌడయ్య, రైతులు పాల్గొన్నారు.

దామిశెట్టికి వంగవీటి రాధాకృష్ణ నివాళి

దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వంగవీటి రాధాకృష్ణ

కావలిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): దామిశెట్టి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకుడు దివంగత దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుంటుంబ సభ్యులు దామిశెట్టి బాలసురేష్‌బాబు, సుధీర్‌నాయుడు, మల్లికార్జున్‌లను పరామర్శించారు. బుధవారం డీబీఎస్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీవీ రావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలిగిరిలో వర్షం

కలిగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): కలిగిరిలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మబ్బులు పట్టింది. కలిగిరి పరిసర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం దంచికొట్టింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షంతో వాతావరణం పూర్తిగా చల్లబడటంతో ప్రజలు సేదతీరారు.

కోవూరుపల్లిలో రీసర్వేపై గ్రామసభ

బిట్రగుంట, జూలై 2(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం కోవూరుపల్లిలో పూర్తైన భూముల రీ సర్వేపై బుధవారం తహసీల్దారు సానా శ్రీనివాసరెడ్డి గ్రామసభ నిర్వహించారు. రీ సర్వేలో రికార్డు చేసిన రైతుల పేర్లు, భూ వివరాలకు సంబంధించి ఏవైనా సమస్యలు, తప్పుల సవరణపై ఆరాతీశారు. మండలంలో ఇంకా అల్లిమడుగు, జువ్వలదిన్నె, బిట్రగుంట, బోగోలు మాత్రమే రీ సర్వే చేయాల్సి ఉందన్నారు. అధికారుల ఆదేశాల మేరకు వాటిని కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు భరత్‌కుమార్, మండల సర్వేరు వెంకటేశ్వర్లు, ఆర్ఐ రామకుమారి, వీఆర్వోలు. విలేజ్ సర్వేలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోవూరుపల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న తహసీల్దారు శ్రీనివాసరెడ్డి

విద్యా ఉపకరణాలు అందుకున్న పేద విద్యార్థులు, ట్రస్ట్ నిర్వాహకులతో టీడీపీ నేత పులిమి రామిరెడ్డి

విద్యార్థులకు విద్యా ఉపకరణాల పంపిణీ

కావలిరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బుడంగుంట నక్కలోళ్ల కాలనీలో ఉన్న నిర్మలహృదయ ఎడ్యుకేషన్ ట్రస్ట్‌లో చదువుతున్న విద్యార్థులకు బుధవారం స్థానిక 17వ వార్డు బుడంగుంట టీడీపీ కన్వీనర్ పులిమి రామిరెడ్డి విద్యా ఉపకరణాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనల మేరకు తమ వార్డులో పేద పిల్లలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకు లు, తదితరులు పాల్గొన్నారు.

మేమింతే...!

(1వ పేజీ తరువాయి)

హైకోర్టుకు తెలియజేస్తే అక్కడితో ఆ వ్యవహారం ముగిసిపోతుంది. పోనీ ఆ తర్వాత కంటెంప్ట్ అడ్మిషన్ స్టేజీలోనైనా విజిలెన్స్ విచారణ విషయాన్ని హైకోర్టుకు తెలియజేసేందుకు అధికారులకు అవకాశముంటుంది. కానీ సెంట్రల్ డివిజన్‌లో పనిచేస్తున్న అధికారులు ఈ పని చేయడం లేదు. హైకోర్టులో అసలు కౌంటర్లే వేయడం లేదు. కొన్ని కేసులు 2023లో రిట్ పిటిషన్లు దాఖలు కాగా, వాటికి 2024లో కంటెంప్ట్ వచ్చి ఉన్నాయి. అయితే ఇంకా వందల కేసులు రిట్ పిటిషన్, కంటెంప్ట్ అడ్మిషన్ దశల్లో ఉన్నాయి. వీటికి కూడా త్వరగా కౌంటర్ వేయకపోతే విజిలెన్స్ విచారణ పూర్తికాకముందే ఈ బిల్లులు కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ప్రభుత్వ ఖజానాకు భారీగా కన్నం పడడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి వ్యవహరిస్తున్న ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఈ పరంపర కొనసాగే ప్రమాదముందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా ఈ వ్యవహారంపై ఇరిగేషన్ ఎస్ఈ దేశానాయక్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులోకి రాలేదు.



ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్ళపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

- రెండు కుటుంబాలు దత్తత తీసుకుంటా
- విదేశీ విద్య పథకంలో లబ్ధిదారుడు సీఎంకు హామీ
- తిమ్మరాజుపల్లె 'తొలి అడుగు'లో చంద్రబాబుకు విశేష స్పందన



మీ రుణం తీర్చుకుంటా!

'ఏమయ్యా.. బాగున్నారా?'

'సార్, బాగున్నాం. మీరు అందించిన విదేశీ విద్య పథకం ద్వారా విదేశాలకు వెళ్లి, అక్కడే మంచిగా చదువుకుని, ఉద్యోగం కూడా అక్కడే సాధించా.'

'గుడ్, మరి మీ ఊరికి మీ వాళ్లకు ఏం చేస్తావ్?

'సార్, మీరు ఇంతకుముందు మీటింగులో చెప్పారు కదా, పీ ఫోర్ గురించి. నేను బాగా సెటిల్ అయ్యాను కాబట్టి, మా ఊరిలోని రెండు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటాను. వారి బాగోగులు చూసుకుంటాను.'

'వెరీ గుడ్. ఇలాగే కాస్త ఉన్నవారందరూ మీలాగా పేద కుటుంబాలను ఆదుకోవాలి. అప్పుడే పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుంది.'

శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ తిమ్మరాజుపల్లెలో అమెరికాలో ఉద్యోగం చేస్తున్న బాలసుబ్రమణ్యం అనే గ్రామస్తుడికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మధ్య జరిగిన సంభాషణ ఇది.

శాంతిపురం మండలం తుమ్మిశి మోడల్ స్కూలు సమీపంలో జరిగిన ప్రజా వేదికకు హాజరైన జనం

తిమ్మరాజుపల్లెలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

కుప్పం/శాంతిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తిమ్మరాజుపల్లెనుంచి ప్రారంభించారు. బుధవారం రాత్రి 8.15 గంటలకు తిమ్మరాజుపల్లె చేరుకున్న ఆయన, గ్రామంలోని 16 ఇళ్లు తిరిగి కుటుంబాలను పలుకరించారు. వారి కుటుంబ పరిస్థితులును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా సల్లాపురి అనే గ్రామస్థుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో అమెరికానుంచి గ్రామానికి వచ్చివున్న కుమారుడు బాలసుబ్రమణ్యాన్ని పలకరించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య పై సంభాషణ చోటు చేసుకుంది. తాను 2014-2019లో అమలు చేసిన విదేశీ విద్యా పథకం ఇటువంటి ఫలితాన్ని ఇవ్వడం చూసి మురిసిపోయారు. అలాగే షెడ్యూల్ సమయం మించిపోవడంతో ఆయన ముందుగా ఎంపిక చేసిన 26 గృహాలకు బదులుగా కేవలం 16 ఇళ్లకు మాత్రమే వెళ్లి, వారిని పలకరించారు. వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. అడిగిన వారికి అవులు పట్టిస్తామని, విద్యకు సాయం చేస్తామని, డ్వాక్రా మహిళలకు పశువుల మేతకోసం ఉపాధి పథకం కింద గడ్డి సాగు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని చెప్పారు. అలాగే నందీశ్ అనే విద్యార్థికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఉచిత విద్య అందిస్తామని, వారి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. చంద్రయ్య అనే గ్రామస్తుడు తాను రూ.13 లక్షలు అప్పున్నానని, సాయం చేయాలని విన్నవించగా, చూసి వీలైనంత సాయం చేస్తానన్నారు. ఆయన కుమారుడికి ఉచిత విద్య ఇస్తానని, నాలుగు ఆవులు పట్టించి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తానని భరోసా ఇచ్చారు. శివ, చిలకమ్మ అనే దంపతులకు వ్యవసాయ భూమి ఇప్పించడంతోపాటు, ఆవులను పట్టించి వారి పేదరికాన్ని పారదోలడానికి సాయం చేస్తానన్నారు. భర్త వదిలేసిన మునెమ్మకు పింఛను మంజూరు చేయిస్తానని, ఆవులకు బతుకు తెరువుకోసం పట్టిస్తానని, కుమార్తెకు ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. వెంకటస్వామి బిడ్డల చదువుకు సాయం చేస్తానని, ఆయన అడిగినట్లుగా 14 గ్రామాలకు కలిపి రామాలయం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇల్లిచ్చినా తిరస్కరించి గుడారంలో నివాసముంటున్న రాజు అనే వ్యక్తికి పక్కా గృహం నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. వెంకటమ్మ అనే మహిళకు ఇల్లిస్తానని, ఆమె కుటుంబానికి బతుకు తెరువు కోసం ఆటో తీసిస్తానని చంద్రబాబు భరోసా ఇచ్చారు.ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్ తదితరులు పాల్గొన్నారు.

అయినా అదే అభిమానం!

- పర్యటన ఆలస్యమైనా బాబుకు తగ్గని ఆదరణ

కుప్పం, జులై 2 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన యధావిధిగా ఆలస్యమైనా, అదే అభిమానంతో జనం ఎదురు చూశారు. ఆయన ప్రతి మాటకూ ఉత్సాహంగా ప్రతిస్పందించారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు, తుమ్మిశి వద్ద ఉన్న మోడల్ స్కూల్ వద్దకు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు చేరుకుని, 2.15 గంటలకు బహిరంగ సభలో పాల్గొనాల్సి ఉంది. అయితే ఆయన సుమారు 1.15 గంటల ఆలస్యంగా మధ్యాహ్నం 3.45కు చేరుకుని, 4 గంటలకు సభా వేదికపై ప్రసంగం ప్రారంభించారు. ఆయన ప్రసంగం గంటపాటు అనర్గళంగా సాగింది. అయినా సరే, అప్పటిదాకా ఓపిగ్గా వేచి ఉన్న మహిళలు, ఇతరులు ప్రసంగానికి ప్రతిస్పందిస్తూ చప్పట్లు కొట్టడం కనిపించింది. విమానాశ్రయం ఏర్పాటు గురించి ప్రస్తావించినప్పుడు హోరుమని శబ్దం చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ప్రసంగం తర్వాత కూడా వివిధ పథకాల పంపిణీలు, స్టాల్స్ సందర్శన, కంపెనీలతో ఎంఈవోలు కుదుర్చుకోవడం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ రాత్రి 7.45 గంటలదాకా ఇక్కడే ఉండిపోయారు. తిమ్మరాజుపల్లెలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి సాయంత్రం 4.35 గంటలకు హాజరు కావాల్సి ఉంది. ఈ కార్యక్రమం మరీ ఆలస్యమై పోయింది. సుమారు 3.45 గంటలు ఆలస్యంగా రాత్రి 8.15 గంటలకు ఆయన తిమ్మరాజుపల్లె చేరుకుని ఇంటింటినీ సందర్శించారు.ఈ కార్యక్రమం రాత్రి 11గంటల దాకా కొనసాగింది. తిమ్మరాజు పల్లెలో కార్యక్రమం ముగిశాక చంద్రబాబు రాత్రి 11.15గంటలకు కడపల్లె వద్ద గల స్వగృహం చేరుకుని బస చేశారు.

చిల్లకూరు మండలం తిక్కవరంలో సీసీరోడ్డును ప్రారంభిస్తున్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తదితరులు

ఉత్సాహంగా టీడీపీ తొలి అడుగు

- వెంకటగిరి, సత్యవేడు మినహా మిగిలిన చోట్ల మొదలు
- కృతజ్ఞత చాటిన లబ్ధిదారులు
- కలిసికట్టుగా సాగిన నేతలు, శ్రేణులు

తిరుపతి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం జిల్లాలో బుధవారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. వెంకటగిరి, సత్యవేడు మినహా మిగిలిన నియోజకవర్గాల్లో తొలి అడుగు పడింది. పార్టీ నేతల్లో విభేదాలు, అలకలు, అసంతృప్తులు కనిపించలేదు. కలిసికట్టుగా ముందుకు సాగారు. ప్రజల నుంచీ నిలదీతలూ ఎదురు కాలేదు.

సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, తిరుపతి:

సందడిగా ప్రారంభం

- సెంటిమెంటు ప్రకారం ఓజిలి మండలం కురుగొండ్లలో ఉదయం11 గంటలకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తొలి అడుగు ప్రారంభించారు. నియోజకవర్గవ్యాప్తంగా నేతలు, కార్యకర్తలు తరలి రావడంతో పండగ వాతావరణం నెలకొంది. ఈ గ్రామంతో పాటు మానమాలలోనూ ఇంటింటికీ వెళ్ళి ప్రజలను కలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం కూడా వున్నారు.
- తొట్టంబేడు మండలం చిన్న సింగమాలలో వీరభద్రస్వామికి పూజలు చేశాక శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు అందజేసి ప్రభుత్వ పథకాలను వివరించారు.

చంద్రగిరి, గూడూరు:

అభివృద్ధి పనులతో మొదలు

చంద్రగిరి, గూడూరు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలతో 'తొలి అడుగు' వేశారు. చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించి తిరుపతి అర్బన్ మండలం మంగళంలో రూ.27 లక్షలతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను ఎమ్మెల్యే పులివర్తి నానీ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఆపై ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. మంగళం ప్రజలకు తెలుగుగంగ నీటిని అందిస్తామని, ఏడాదిలోగా రూ.5.5 ప్రతి ఇంటికీ కొళాయి, పోలీస్ ఔట్ పోస్టు స్థానంలో పోలీసు స్టేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. గతంలో సర్వే అకాడమీకి కేటాయించిన భూముల్లో మంగళం పేదలకు టిడ్కో ఇళ్ళ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని వివరించారు.

- గూడూరు నియోజకవర్గానికి సంబంధించి చిల్లకూరు మండలం తిక్కవరంలో బుధవారం సాయంత్రం రూ.17 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించడం ద్వారా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తొలి అడుగు ఆరంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.

నగరి: లబ్ధిదారుల భావోద్వేగం

విజయపురం మండలం పన్నూరులో ఓ రైతుకు ప్రభుత్వ రాయితీతో డ్రోన్, డ్వాక్రా సంఘాలకు రుణంగా రూ.10 లక్షల చెక్కు పంపిణీ చేయడం ద్వారా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తొలి అడుగును ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ పథకాలను వివరించే క్రమంలో కొందరు లబ్ధిదారులు కృతజ్ఞత చాటారు. తన నలుగురు పిల్లలకూ తల్లికి వందనం కింద నగదు వచ్చిందంటూ దేవి భావోద్వేగంతో కంటతడి పెట్టుకున్నారు. ఓ ఇంటి వద్ద కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఏడేళ్ల సత్యను ఎమ్మెల్యే పలకరించారు. 'నా కొడుక్కి నెలకు రెండుసార్లు నగరి లేదా తిరుపతిలో డయాలసిస్ చేయిస్తున్నాం. ప్రభుత్వం నెలకు రూ.15 వేల పింఛను అందించకుంటే ఎప్పుడో చనిపోయి ఉండేవాడు' అంటూ అక్కడే వున్న మణికంఠ కృతజ్ఞత తెలిపారు. డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, పార్టీ పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- తిరుపతి నగరం 34వ డివిజన్ సుందరయ్యనగర్‌లో టీడీపీ జిల్లా అధ్యక్షుడు నరసింహయాదవ్, ఇంఛార్జి సుగుణమ్మ, పరిశీలకుడు ఆలపాటి రాజా, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, ముఖ్య నేతలు శ్రీధర్ వర్మ, కోడూరు బాలసుబ్రమణ్యం తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో శ్రేణులు పాల్గొన్నారు.

వెంకటగిరి, సత్యవేడుల్లో వాయిదా

- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విదేశీ పర్యటనకు వెళ్లడంతో బుధవారం తొలి అడుగు జరగలేదు. ఆయన బుధవారం రాత్రి లేదా గురువారం ఉదయం వెంకటగిరి చేరుకుంటారని, గురువారం లేదా శుక్రవారం నుంచీ తొలి అడుగు ప్రారంభమయ్యే అవకాశముందని పార్టీ వర్గాలు తెలిపాయి.
- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై పార్టీ సస్పెన్షన్ వేటు వేసిన క్రమంలో తొలుత పార్టీ సమన్వయకర్త శ్రీపతి బాబు, ఎన్నికలప్పటి పరిశీలకుడు చంద్రశేఖర్ నాయుడు తొలి అడుగు ప్రారంభించేందుకు సన్నాహాలు చేసుకున్నారు. అనూహ్యంగా అధిష్ఠానం కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత కూరపాటి శంకర్‌రెడ్డిని పార్టీ కార్యక్రమాల కో ఆర్డినేటర్‌గా బుధవారం నిమించింది. దీంతో తొలి అడుగు వాయిదా పడగా.. శంకర్‌రెడ్డి వచ్చాకే ప్రారంభం కానుంది.

తోతాపురి.. 1,823 టన్నుల కొనుగోళ్లు

తిరుపతి(కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మామిడి గుజ్జు పరిశ్రమలు బుధవారం 1,823 టన్నుల తోతాపురి రకం మామిడి కాయలను కొనుగోలు చేసినట్లు జిల్లా ఉద్యానశాఖాధికారి దశరథరామిరెడ్డి తెలిపారు. దీంతో ఇప్పటి వరకు 38,848 టన్నులు కొన్నట్లు చెప్పారు. ఇక, శ్రీదేవరాజుఆగ్రో ఫుడ్స్(కేవీబీపురం)లో 24గంటలు, టాసా ఫుడ్స్(నారాయణవనం), శ్రీవర్ష ఫుడ్స్(రేణిగుంట)లో 18గంటలు, లియాన్ ఫుడ్స్(పుత్తూరు) 15గంటలు, నవ క్వాలిటీ ఫుడ్స్(ఎర్రావారిపాళెం) 12గంటలు, రాసా ఫుడ్స్ (బీఎన్‌కండ్రిగ) 8గంటలు, సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ (పాకాల) గంట సమయం వాహనాలు వేచి ఉండే పరిస్థితి ఉందన్నారు. క్యాప్రికాన్(సత్యవేడు) 6 వాహనాలు ఉండగా, చాంబర్లు నిండుగా ఉన్నాయి.

ఈఎంఐ చెల్లింపు పేరుతో మోసం

రూ.50వేల టోకరా

నాయుడుపేట టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రుణానికి ఈఎంఐ చెల్లింపు పేరుతో రూ.50 వేలు టోకరా వేసిన నాయుడుపేటలో బుధవారం వెలుగుచూసింది. బాధితుడి కథనం మేరకు వివరాలు.... మండలంలోని పుదూరు గ్రామానికి చెందిన ప్రసాద్ మల్లాం జంక్షన్ కూడలిలో కొబ్బరికాయల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. వ్యాపార అవసరాల నిమిత్తం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ నుంచి రుణం తీసుకున్నాడు. మూడు నెలలుగా కంతులు(ఈఎంఐ) చెల్లించకపోవడంతో ఓ వ్యక్తి ఫోన్ చేసి అడిగాడు. ఇకపై నెలవారీ కంతులు ఫైనాన్స్ సంస్థ అకౌంటుకు కాకుండా తనకు ఫోన్‌పే చేయాలని చెప్పాడు. దీంతో రుణం తీసుకున్న ప్రసాద్ నాలుగు నెలలుగా దాదాపు రూ.50వేలు అతని అకౌంట్‌కు బదిలీ చేశాడు. ఇదిలా ఉండగా తీసుకున్న చెల్లించలేదంటూ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది ప్రసాద్‌ను ప్రశ్నించగా, తాను నెల నెలా ఫోన్‌పే ద్వారా చెల్లిస్తున్నానని చెప్పాడు. ఆ ఫోన్ నంబరు తమ ఉద్యోగులది కాదని ఫైనాన్స్ సంస్థ సిబ్బంది చెప్పడంతో మోసపోయానని గ్రహించిన ప్రసాద్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

రాత్రికిరాత్రే మట్టి తరలింపు

వెంకటగిరి టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు చెరువుల నుంచి రాత్రిపూట మట్టి తరలింపు జోరుగా సాగుతోంది. పట్టణ సమీపంలోని చెవిరెడ్డిపల్లి చెరువు, పూలరంగడుపల్లి చెరువు, టిడ్కో ఇళ్లకు ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలంలోని మట్టిని మున్సిపాలిటీలోని పలు లేఅవుట్‌లకు తరలిస్తున్నారు. బొగ్గులమిట్ట, మనులాలపేట, ఆనందపురం మార్గంలో రెండు రోజుల నుంచి రాత్రిపూట మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్ల రణగొణ ధ్వనులతో నిద్రలేకుండా పోతోందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రావెల్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

చంద్రబాబుతో శంకర్ రెడ్డి

సత్యవేడు టీడీపీలో మలుపు

- పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా శంకర్‌రెడ్డి

సత్యవేడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు నియోజకవర్గం టీడీపీలో రాజకీయం మరోసారి మలుపు తిరిగింది. ఆ పార్టీ నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా సత్యవేడు మండలానికి చెందిన పారిశ్రామికవేత్త కూరపాటి శంకర్‌రెడ్డిని నియమించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నియామక పత్రాన్ని విడుదల చేశారు. గతకొద్ది రోజులుగా టీడీపీలో అనిశ్చితి నెలకొన్న విషయం తెలిసిందే. దీంతో రాజకీయ పరిణామాలు రోజుకోరకంగా మారడంతో నాయకుల మధ్య సమన్వయం లోపించి శ్రేణులు ఇబ్బంది పడేవారు. అప్పటికీ పార్టీ అబ్జర్వర్లుగా ఇద్దరిని నియమించినా సమస్య కొలిక్కి రాలేదు. దీంతో ఇక్కడి పరిస్థితిని చక్కదిద్దేందుకు శంకర్‌రెడ్డిని పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమించినట్లు తెలిసింది. సత్యవేడు మండలం రేపల్లెవాడకు చెందిన శంకర్‌రెడ్డి కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ పేరిట రోడ్డు పనులు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదిగారు. మండలంలో బలమైన బంధువర్గంతో పాటూ ఆయన తల్లి కమలమ్మ రేపల్లెవాడ సర్పంచ్‌గా సేవలందించారు. ఈయన రాకతో సత్యవేడులో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారనున్నాయి. టీడీపీలోకి భారీగా చేరికలు ఉంటాయని తెలుస్తోంది.

గల్లంతైన తలకోన ఎగువ ఝరి

గల్లంతైన షహీల్

తలకోనలో మదనపల్లె యువకుడి గల్లంతు

ఎర్రావారిపాలెం, జూలై2 (ఆంధ్రజ్యోతి): తలకోన ఎగువన ఈతకు దిగి గల్లంతయ్యాడో యువకుడు. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా మదన పల్లెకు చెందిన రియాజ్ ఆటోడ్రైవర్ కుమారుడు షహీల్ (21) ఆరుగురు మిత్రులతో కలిసి బుధవారం తలకోనకు వచ్చాడు. తలకోన పైభాగంలోని ఎగువ ఝరి వరకు ఎక్కారు. అక్కడి ఎగువగుండంలో సరదాగా ఈతకు దూకారు. నీటి మడుగు నుంచి షహీల్ ఎంత సేపటికీ బయటకు రాకపోవడంతో తోటి స్నేహితులు డయల్ 100కు సమాచారమిచ్చారు. ఎస్ఐ బాలకృష్ణ వెంటనే పీలేరు ఫైర్ సర్వీస్‌కు తెలియజేసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు, ఫైర్, అటవీ సిబ్బంది ఎంత వెతికినా షహీల్ అచూకీ తెలియలేదు. చీకటిపడటంతో వారు వెనుదిరిగారు. శేషాచలంలో ఎత్తు నుంచి నీరు మడుగులోకి వస్తుంది. ఆ నీరు సొరంగాల ద్వారా కింది భాగంలోకి ప్రవహిస్తుంది. నీటి మడుగున సొరంగం ఉందని తెలియక పోవడం, సరిగా ఈత రాకపోవడంతో ఈ యువకుడు గల్లంతయ్యాడని భావిస్తున్నారు. సాధారణంగా జలపాతం దిగువన ఈతకు దిగుతారు. ఎగువ ఝరి ప్రమాదకరం. అంత ఎత్తుకు వెళ్లడానికి అనుమతి కూడా లేదు. ఇటీవల కొందరు యువకులు అధికారుల కళ్ళు కప్పి అక్కడికి చేరుకుని సెల్ఫీలు దిగుతున్నారు.

పశుసంవర్ధక డిప్లొమా దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

తిరుపతిరూరల్, జూలై2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా నడిచే ఎస్వీవెటర్నరీ వర్సిటీ పరిధిలోని యానిమల్ హజబెండరీ పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 7వతేది వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవికుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ, అనుబంధ కళాశాలలో రెండేళ్ల కాలవ్యవధితో ఆంగ్లమాధ్యమంలో ఆఫర్ చేసే ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఇతర వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ 'ఎస్వీవీయూ.ఈడీయూ.ఇన్'ని సంప్రదించాలని కోరారు.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 16 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 3 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

సోమవారం హుండీ ఆదాయం: రూ.3.97 కోట్లు

మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 76,126

తలనీలాలు సమర్పించినవారు: 24,720

కొండల్లా పేరుకుపోతున్న ప్లాస్టిక్ కవర్ల వ్యర్థాలు (కరకంబాడి రోడ్డులోని డంపింగ్ యార్డు)

ప్లాస్టిక్ కవర్లలో మిగిలిపోయిన తిండిని వెతుక్కుంటున్న పశువులు

తిండి కోసం ప్లాస్టిక్ కవర్లనే తినేస్తున్న పందులు, కుక్కలు

ప్లాస్టిక్ సిటీ

నేడు ప్లాస్టిక్ కవర్ల వ్యతిరేక దినోత్సవం

మళ్లీ తిరుపతి నగరాన్ని కమ్మేసిన భూతం

నిషేధాన్ని నీరుగార్చేశారు

ఏడేళ్ల కిందట అత్యంత సమర్థంగా ప్లాస్టిక్ నిషేధం అమలైన తిరుపతి నగరాన్ని మళ్లీ ప్లాస్టిక్ భూతం ఆక్రమించేసింది. నాయకుల పట్టనితనం, అధికారుల ఉదాశీనత వల్ల తిరుపతి ప్లాస్టిక్ సిటీగా మారిపోయింది. అందుకు సాక్ష్యమే ఈ చిత్రాలు...

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

వర్తమానం దారుణం

2025 జూలై 2: రాష్ట్రంలో అధికారం మారినా తిరుపతి నగరంలో ప్లాస్టిక్ తీరు మారలేదు. కూటమి నాయకులు ప్లాస్టిక్ భూతం జోలికి వెళ్లలేదు. అధికారులు కూడా మనకెందుకీ తలనొప్పి అని ఊరకుండిపోయారు. ఫలితంగా నగరం మొత్తం ప్లాస్టిక్ మయం అయిపోయింది. అత్యంత పలుచనైన కవర్లు సైతం విస్తృతంగా వినియోగంలోకి వచ్చేశాయి. ముంజులు మొదలు, సకల సరకులూ వాటిల్లోనే ఇస్తున్నారు. ఆఖరికి వేడివేడి టీ కూడా ప్లాస్టిక్ కవర్లలో పోసి పార్శిల్ ఇస్తున్నారు. కేన్సర్ కారకం అని ఎంత మొత్తుకున్నా ప్రజలు కూడా మారడం లేదు. కవర్లను మానడం లేదు. వాడేసిన ప్లాస్టిక్ కవర్లే చెత్తకుప్పల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయిన మురుగు కాలువల్లో పారుదల ఆగిపోతోంది. నగర వీధుల్లో తిరిగే పందులూ, పశువులు ఆఖరికి కుక్కలు కూడా ఆహార పదార్థాల వ్యర్థాలున్న కవర్లను తినేస్తున్నాయి. స్వచ్ఛసర్వేక్షణ్‌లో ప్లాస్టిక్ ఫ్రీ సిటీ అంటూ గొప్పలు చెప్పుకోవడమే కానీ, వాస్తవం మాత్రం దారుణంగానే ఉంది.

గతం ఘనం

2018 అక్టోబరు2: గాంధీ జయంతి సాక్షిగా తిరుపతి నగరంలో ప్లాస్టిక్ నిషేధం అమలులోకి వచ్చింది. అప్పటికే నగరంలో ప్రజలకు దీనిపై విస్తృతంగా అవగాహన కలిగించారు. అప్పటి కమిషనర్ విజయరామరాజు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సహా అనేక సంస్థలు భాగమయ్యాయి. పెద్ద దుకాణాల నుంచి బండ్ల వ్యాపారుల దాకా అందరూ సహకరించారు. తమ ఆరోగ్యం కోసమే అని ప్రజలు అర్థం చేసుకున్నారు. అన్ని రకాల ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు బంద్ అయ్యాయి. ప్రత్యామ్నాయంగా కాయితం పొట్లాలు వినియోగంలోకి వచ్చాయి. చికెన్ దుకాణాలకి ప్రజలు ఇంటి నుంచి స్టీలు డబ్బాలతో వెళ్లడం అలవాటు చేసుకున్నారు. డ్వాక్రా సంఘాలు, నిరుద్యోగులను ప్రత్యామ్నాయ వస్తువులు తయారుచేసేలా ప్రోత్సహించారు. విజయరామరాజు తర్వాత తిరుపతి కమిషనర్‌గా వచ్చిన గిరీష కూడా ఇదే స్ఫూర్తితో నిషేధం అమలును కొనసాగించారు. రెండేళ్లపాటు తిరుపతి నగరం ప్లాస్టిక్ రహితంగా కనిపించింది. 2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రెండేళ్లపాటూ ఇదే పరిస్థితి తిరుపతి నగరంలో కనిపించింది. ఆ తర్వాత వైసీపీ నేతలు నిదానంగా నీరుగార్చే పని మొదలు పెట్టారు. ప్లాస్టిక్ కవర్ల తయారీ యూనిట్లకూ వైసీపీ నేతలకూ ఒప్పందం కుదిరిందనే ప్రచారం జరిగింది. యదాతథంగా మొత్తం అన్ని రకాల ప్లాస్టిక్ కవర్లూ మళ్లీ వచ్చేశాయి. మూడేళ్ల శ్రమ వృధా అయిపోయింది. నేతలకు ముడుపులు ముట్టడంతోనే ఇందుకు తెగబడ్డారనే విమర్శలు వచ్చాయి. నిషేధం కోసం రోడ్ల మీదకు వచ్చి కష్టపడ్డ సంస్థలు కూడా వైసీపీ వారితో మనకెందుకులే అని మిన్నకుండిపోయారు. ప్లాస్టిక్ భూతం మళ్లీ తిరుపతి నగరాన్ని కమ్మేసింది.

కాలువ మూత తెరిస్తే ప్లాస్టిక్ భూతం ప్రత్యక్షం(మధురానగర్‌లో)

కార్పొరేషన్‌పై వ్యర్థాల భారం

నగరంలో నాన్ బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు నగరపాలక సంస్థకు మోయలేనంత ఆర్థిక భారం పడుతోంది. ప్లాస్టిక్‌తో నిండిపోయిన కాలువలు, డ్రైన్లను శుభ్రపరిచేందుకు రూ57.13 లక్షలను ఏటా వెచ్చిస్తోంది.

మంగళం రోడ్డులో

పాస్టిక్ కవర్లూ, వ్యర్థాలతో ప్రగతినగర్, కొరమేనుగుంట ప్రాంతాల్లో పేరుకుపోయిన మురుగు కాలువలు

● సప్తవర్ణ శోభితం

గోవిందుడి పుష్పయాగం

తిరుపతి అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గోవిందరాజస్వామి ఆలయంలో బుధవారం కన్నులపండువగా పుష్పయాగం జరిగింది. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం చేశారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం 4గంటల వరకు వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. మూడు టన్నుల మేర(12రకాల సంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల పత్రాలు) పత్ర, పుష్పాలతో ఉత్సవర్లను అభిషేకించారు. వీటిని ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాతలు సమకూర్చారు. సాయంత్రం ఉత్సవర్లు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీఈవో శాంతి, ఉద్యానవనాధికారి శ్రీనివాసులు, ఏఈవో గోపీనాథ్, అర్చకస్వాములు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్‌తో వరి పంటకు పిచికారి

పంటల సాగులో డ్రోన్ల వాడకం ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. బుధవారం బుచ్చినాయుడు కండ్రిగలో రైతు నాగేశ్వరనాయుడు డ్రోన్‌తో వరిపంటకు పురుగు మందులను పిచికారీ చేయించారు. ఎకరం పంటకు డ్రోన్‌తో ఐదు నిమిషాల్లో పిచికారీ చేసేశారు. దీనికి బాడుగ రూ.400 వసూలు చేశారు.

- బుచ్చినాయుడుకండ్రిగ, ఆంధ్రజ్యోతి

'తొక్కిసలాట' ఘటనపై తుదిదశకు న్యాయవిచారణ

● ఈనెలలో ప్రభుత్వానికి నివేదిక ● తిరుపతికి వచ్చిన జస్టిస్ సత్యనారాయణమూర్తి

తిరుపతి(కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): 'తిరుపతి' తొక్కిసలాట ఘటనలో న్యాయవిచారణ ముగింపుదశకు వచ్చింది. ఈ నెలలో తుదినివేదకను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి బుధవారం తిరుపతికి చేరుకున్నారు. శ్రీవారి వైకుంఠ ఏకాదశి ద్వార దర్శన టోకెన్ల పంపిణీకి సంబంధించి జనవరి 8న తిరుపతిలోని పద్మావతి పార్కు వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతిచెందగా, 44మంది తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. దీనిపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తిని ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ చైర్మన్‌గా నియమించింది. ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు బాధితులు, ఈ ఘటనలో సస్పెండైన అధికారులతో పాటు విధుల్లో ఉన్న వివిధ శాఖల అధికారులు.. ఇలా సుమారు వందమందిని వివిధ దశల్లో విచారించారు. సుమారు 2వేల పేజీల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు తెలిసింది. ఇక, భవిష్యత్తులో టీటీడీ ఆలయాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సలహాలు, చర్యలతో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక ఇవ్వడానికి శ్రీవారి ఆలయంతో పాటు క్యూలైన్లను జస్టిస్ సత్యనారాయణమూర్తి పరిశీలించారు. న్యాయవిచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు నెలల గడువు ముగింపునకు రావడంతో చివరిసారిగా బుధవారం రాత్రి జస్టిస్ సత్యనారాయణమూర్తి తిరుపతికి వచ్చారు. కాగా, గురువారం కలెక్టరేట్‌లో పర్యటన.. శ్రీవారిని దర్శించుకుని వెళ్లనున్నారు.

భక్తుల సేవలకు ఆటంకం కలిగిస్తే చర్యలు

● టీటీడీలో 'ఎస్మా' అమల్లో ఉంది ● ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు సిద్ధమంటూ ప్రకటన

తిరుపతి(వైద్యం), జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి భక్తులకు సేవలు అందించే కాంట్రాక్టు ఉద్యోగులు విధులను బహిష్కరించి నిరసనలకు దిగితే చర్యలు తప్పవని టీటీడీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. కాంట్రాక్టు ఉద్యోగులు వారి సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలని టీటీడీ పేర్కొంది. 'భక్తుల సేవలకు ఉద్యోగులు ఆటంకం కలిగించే చర్యలను నిషేధించే ముఖ్యమైన సేవల నిర్వహణ చట్టం(ఎస్మా) టీటీడీలో అమల్లో ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టు ఉద్యోగులు వారి విధులను బాధ్యతగా నిర్వర్తించాలి. ప్రపంచవ్యాప్త గుర్తింపున్న ఆధ్యాత్మిక సంస్థల్లో విధులను బహిష్కరించడం సరికాదు. నిబంధనలు ఉల్లంఘించి సమ్మెబాట పడితే ఎస్మా చట్టాన్ని అమలు చేస్తాం. ఎస్ఎల్ఎస్ఎంపీసీ సంస్థతోపాటు కాంట్రాక్టు, పలు సొసైటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు విధులను బహిష్కరిస్తే ఎస్మా చట్ట ప్రకారం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం. గతంలో ఇదే తరహాలో విధులను బహిష్కరిస్తే మళ్లీ విధుల్లోకి తీసుకున్నాం. ఈసారి తొలగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ విధుల్లోకి తీసుకునేది లేదు. ఉద్యోగుల విధులకు టీటీడీతో సంబంధం లేని బయట వ్యక్తులు ఆటంకం కలిగిస్తే క్రిమినల్ చర్యలకూ వెనకాడం' అని ఆ ప్రకటనలో హెచ్చరించింది.

స్విమ్స్‌లో వైద్య సేవలను బహిష్కరిస్తే చర్యలు

'స్విమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి శ్రీనివాస కార్పొరేషన్‌లోని కాంట్రాక్టు ఉద్యోగులు కొంత కాలంగా పలు రకాల కోర్కెలతో విధులను బహిష్కరించేందుకు సిద్ధపడుతున్నారు. స్విమ్స్‌లో ఎస్మా చట్టం అమల్లో ఉన్నందున సమ్మె నోటీస్ ఇవ్వడం చట్ట విరుద్ధమనే విషయాన్ని సిబ్బంది గుర్తుంచుకోవాలి' అని స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప విధులు బహిష్కరిస్తే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. విధులను బహిష్కరించిన వారిని ఒకసారి తొలగిస్తే మళ్లీ తీసుకునే అవకాశం లేదన్నారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సిబ్బంది తమ విధులను కొనసాగించాలని సూచించారు. స్విమ్స్‌తో సంబంధం లేని బయటి వ్యక్తుల ప్రమేయంతో నిరసనలకు దిగితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

ఎర్రచందనం సీజ్డ్ వెహికల్స్ వాడేస్తున్నారు!

రేణిగుంట రోడ్డులో ప్రమాదానికి గురైన టాస్క్‌ఫోర్సు అధికారి వాడిన కారు

మంగళం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎర్రచందనాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ వాహనాలను టాస్క్‌ఫోర్సు, అటవీ శాఖ అధికారులు వ్యక్తిగత అవసరాలకు వాడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సీజ్ చేసిన వాహనాలను సొంత అవసరాలకు వినియోగించడం చట్టరీత్యా నేరం. పట్టుబడ్డ వాహనాలలో కండిషన్‌లో ఉన్న వాటిని ప్రభుత్వ, అటవీ శాఖ ఉన్నతాధికారుల అనుమతితో డిపార్ట్‌మెంట్ అవసరాలకు కొంతకాలం వాడుకునే వెసులుబాటు ఉంది. దీన్ని ఆసరాగా తీసుకుని కొందరు అధికారులు డిపార్ట్‌మెంట్ పేరుతో కుటుంబ అవసరాలకు వాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే టాస్క్‌ఫోర్సుకు చెందిన సీఐ స్థాయి అధికారి తన కుటుంబ సభ్యులతో కలిసి సుదూర ప్రాంతానికివెళ్లి తిరిగి తిరుపతికి వస్తుండగా రేణిగుంట రోడ్డులో ఏపీ16 సీఆర్3299 నెంబరు కారు ప్రమాదానికి గురైంది. ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డ ఈ కారును నడిపిన డ్రైవర్ మరో కారును ఢీకొట్టాడు. పైగా దెబ్బతిన్న కారును మరమ్మతు చేయించాలని అవతలి వ్యక్తిపై బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఈ కేసు గురించి టాస్క్‌ఫోర్సు ఉన్నతాధికారులకు తెలియకపోవడం గమనార్హం.

సీజ్డ్ వాహనాలను కుటుంబ అవసరాలకు వాడటం నేరం

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డ వాహనాల్లో కండిషన్ బాగా ఉన్న వాటిని ప్రభుత్వ, పీసీసీఎఫ్ అనుమతితో శాఖాపరమైన అవసరాల కోసం వినియోగిస్తుంటాం. కుటుంబ అవసరాల కోసం వినియోగించకూడదు. నేను వచ్చిన తర్వాత సీజ్డ్ వాహనాలను వాడటంలేదు. మంగళవారం రేణిగుంట రోడ్డులో జరిగిన ప్రమాదం గురించి సమాచారంలేదు. అయితే వాహనానికి పీసీసీఎఫ్ అనుమతి ఉంది. దానిపై స్పష్టత రావాల్సి ఉంది. విచారణ జరుపుతాం.

- ఎస్పీ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్సు

ఇసుక డంప్ స్వాధీనం

సత్యవేడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు మండలం వానెల్లూరు పంచాయతీలో ఇసుక డంప్‌ను శ్రీసిటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడి రంగనాథపురంలోని ఓ మామిడి తోటలో ఇసుక నిల్వలు ఉన్నట్లు బుధవారం సోషల్ మీడియాలో స్థానికులు పోస్టులు పెట్టారు. ఇది వైరల్‌గా మారడంతో సత్యవేడు తహసీల్దార్ రాజశేఖర్, సీఐ మురళి, శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రామస్వామి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ఇసుక నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతం శ్రీసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండడంతో అక్కడి పోలీసులు ఇసుకను స్వాధీనం చేసుకుని, రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఈ ఇసుక నియోజకవర్గంలోని ఓ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిది అన్న ఆరోపణలున్నాయి.

సమష్టి కృషితోనే మండలాభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గోను రాజశేఖర్

డక్కిలి, జులై 2(ఆంధ్రజ్యోతి): మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ గోను రాజశేఖర్ అన్నారు. డక్కిలి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సామావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సమకారంతో డక్కిలి మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళదామని చెప్పారు. అనంతరం పలువురు సభ్యులు పలు అంశాలపై చర్చించారు. పాఠశాలల విలీనం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామస్తుల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోకుండా ఎంఈవో వెంకటేశ్వర్లు ప్రతిపాదనలు పంపారని వైస్‌ఎంపీపీ గడ్డం సుధీర్ రెడ్డి అన్నారు. దీనిపై కొంతమంది సభ్యులు ఎంఈవోను నిలదీశారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎంఈవో సమాధానం దాటవేస్తూ విద్యార్థులకు ట్రాన్సుపోర్టు చార్జీలు చెల్లిస్తామని చెప్పడంతో పిల్లలకు ఏదైనా జరిగితే ఎవరు జవాబుదారి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో దగ్గవోలు సర్పంచు కోలా చిన్నమ్మకు బదులుగా ఆయన కుమారుడు మస్తాన్ హాజరై తమ గ్రామానికి యూరియా అందలేదని, ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని అధికారులను ప్రశ్నించారు. వ్యవసాయశాఖ అధికారిణి శిరీషా స్పందిస్తూ సచివాలయాల వారీగా డీడీ రూపంలో డబ్బులు చెల్లించిన రైతులకు యూరియా పంపుతున్నామని చెప్పారు. కొత్తగా ఇల్లు పొందాలంటే పొజిషన్ సర్టిఫికెట్ తప్పనిసరని హౌసింగ్ అధికారులు తెలిపారు. గ్రామ కంఠంలో ఉన్న స్థలాలకు మాత్రమే పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వడం కుదురుతుందని తహసీల్దార్ శ్రీనివాసులు చెప్పారు. సిబ్బంది కొరత, వాచ్‌మెన్ లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో వైద్యసేవలను అందించలేకపోతున్నామని వైద్యాధికారిణి బిందుప్రియ అన్నారు. సమావేశంలో ఎంపీడీవో గుణశేఖరరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తరగతుల విలీనాన్ని ఆపండి

విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో మునిరత్నం

నాయుడుపేట టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తరగతుల విలీనాన్ని ఆపాలంటూ పట్టణంలోని చంద్రబాబుకాలనీలో ప్రాథమిక పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం నిరసన తెలిపారు. చంద్రబాబు కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతులను తుమ్మూరు మోడల్ పాఠశాలలో విలీనం చేశారని, కాలనీ సమీపంలో ఉన్న అండర్ బ్రిడ్జిలో వర్షాకాలంలో నీరు చేరుతుందని, పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుందన్నారు. సమాచారం తెలుసుకున్న ఎంఈవో-2 మునిరత్నం పాఠశాల వద్దకు చేరుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. తరగతుల విలీనం విషయాన్ని అధికారులకు తెలియజేశామని, వారి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

మా ఊర్లోనే బడి ఉండాలి

ఎంపీడీవో కార్యాలయం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రుల ధర్నా

తడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మా ఊర్లో బడి ఇక్కడ ఉండాలని, మరో చోటుకు మార్చవద్దంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ధర్నాకు దిగారు. తడ మండలం తడ దళితవాడ, అక్కంపేట ప్రాథమిక పాఠశాలను మరోక పాఠశాలలకు అనుసంధానం చేశారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు అర్జీలు అందజేసి తమ పాఠశాలను అక్కడే కొనసాగించాలని కోరారు. అయినా పాఠశాలల మార్పు జరిగిపోయేసరికి బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. ఈ విషయాన్ని ఎంపీడీవో శేఖర్‌నాయక్, ఎంఈవో మల్లికార్జునరావు డీఈవో దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా విరమించారు.

దేవుని వెల్లంపల్లి సమీపంలో సైదాపురంవాసి మృతి

డక్కిలి, జులై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవుని వెల్లంపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో తెలుగుగంగ కాలువ సమీపంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం వెలుగు చూసింది. పోలీసులు వెళ్లి పరిశీలించారు. మృతుడి ఫొటోలను పోలీసులు సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో సదరు వ్యక్తి సైదాపురం మండలం అనంరాసుపల్లి గ్రామానికి చెందిన కె.రాఘవేంద్ర రాజు(53)గా గుర్తించి బంధువులకు సమాచారం ఇచ్చారు. రాఘవేంద్ర రాజు నాలుగు రోజుల నుంచి కనిపించడం లేదని బంధువులు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివశంకర్ తెలిపారు.

షార్ రోడ్డులో ఆక్రమణల తొలగింపునకు చర్యలు

షార్ బస్టాండు వద్ద ఆక్రమణలను పరిశీలిస్తున్న డైరెక్టర్ గోపికృష్ణ, అధికారులు

సూళ్లూరుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణంలోని షార్ బస్టాండు నుంచి కేఆర్ పాలెం వరకు ఆక్రమణలకు బుధవారం షార్ అధికారులు పరిశీలించారు. పలువురు దుకాణదారులు రోడ్డు పైకి వచ్చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండడంతో కొందరు షార్ యజమాన్యానికి ఫిర్యాదు చేశారు. దీంతో షార్ ఎంఎస్ఏ డిప్యూటీ డైరెక్టర్ గోపికృష్ణ ఆధ్వర్యంలో అధికారులు ఆక్రమణకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. వాహనాల రాకపోకలకు, ప్రజలు ఇబ్బందులు లేకుండా రోడ్డుపై ఆక్రమణలు తొలగించేందుకు షార్ యాజమాన్యం చర్యలు తీసుకోనుంది.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

పెళ్లకూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపీడీవో ప్రమీలారాణి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి వాటర్ ట్యాంకల్లో క్లోరినేషన్ చేయడంతో పాటు మురుగునీటి కాలువలను శుభ్రపరిచి, వీధుల్లో చెత్తాచెదారాలను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో మొక్కలు నాటడం, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ఉండేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

వైద్యఖర్చులకు ఆర్థిక సాయం

చిల్లకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పారిచెర్లవారి పాళెం గ్రామానికి చెందిన యస్థాని కొద్దిరోజులుగా క్షయవ్యాధితో బాధపడుతున్నాడు. అతడి వైద్యఖర్చుల నిమిత్తం రాజనేని రామా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు ప్రజేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించారని జడ్పీటీసీ రామకృష్ణపై కేసు

వాకాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దుర్భాషలాడారని ఉపాధి ఏపీవో విజయమ్మ ఫిర్యాదు మేరకు వాకాడ జడ్పీటీసీ రౌతు రామకృష్ణతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు. ఏడాది క్రితం జరిగిన సాధారణ ఎన్నికల అనంతరం వాలమేడు గ్రామస్తులు రెండు వర్గాలుగా విడిపోయారు. అధికార కూటమి వైపు ఒక వర్గం... మరో వర్గం వైసీపీ వైపు ఉంది. ఈ నేపథ్యంలో తమ వర్గానికి ఉపాధి పనులు చూపడం లేదని వైసీపీ నేత, జడ్పీటీసీ రౌతు రామకృష్ణ మరో నలుగురితో కలిసి మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో అక్కడే ఉన్న ఏపీవోను దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించారని, ఈ మేరకు బాధితురాలు విజయమ్మ నుంచి ఫిర్యాదు అందడంతో జడ్పీటీసీ రామకృష్ణతో పాటు అతని అనుచరులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ చెప్పారు. రామకృష్ణ అనుచరుడైన ఆదిశేషయ్యను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో నెల్లూరు సబ్ జైలుకు తరలించామని, మిగిలిన నలుగురు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

బయటకొస్తే భౌమంటున్నాయి!

- దడపుట్టిస్తున్న వీధికుక్కలు
- రోడ్లపై తిరగాలంటే హడలిపోతున్న స్థానికులు

కుమ్మరవీధిలో గుంపుగా తిరుగుతున్న కుక్కలు

గూడూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధికుక్కలు స్థానికులకు దడ పుట్టిస్తున్నాయి. వీధికుక్కల నియంత్రణకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వాటి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. రాత్రి, వేకువ సమయాల్లో వీధుల్లో తిరగాలంటే స్థానికులు వీధికుక్కల బెడదతో హడలిపోతున్నారు. రాత్రి సమయాల్లో ఇంటికి వెళ్లే సమయంలో వీధికుక్కలు దాడులకు పాల్పడుతున్నాయని వాపోతున్నారు. చిన్నారులు వీధుల్లో ఆడుకునే సమయంలో, ట్యూషన్ల నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు వీధికుక్కలు తరుముతుండడంతో భయాందోళనలకు లోనవుతున్నారు. స్టేడియంలో వాకింగ్ చేసుకునేందుకు వెళ్లే వారు కుక్కల వల్ల ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల్లో వెళ్లే సమయంలో వీధికుక్కలు ఒక్కసారిగా తరుముకుంటూ పైకి వస్తుండడంతో ప్రమాదాలకు లోనవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో, వేకువ సమయంలో ప్రయాణాలు సాగించేవారు బ్యాగులతో రైల్వేస్టేషన్, బస్టాండుకు వెళ్లాలన్నా కుక్కలు వెంటబడి తరుముతున్నాయని చెబుతున్నారు. ప్రధానంగా కుమ్మరవీధి, రాజావీధి, పాత బస్టాండు, టవర్‌క్లాక్ సెంటర్, ఐసీఎస్ రోడ్డు, మసీదువీధి, అశోక్‌నగర్, మాళవ్యానగర్, గాంధీనగర్, చర్చివీధి తదితర ప్రాంతాలలో వీధికుక్కల బెడద అధికంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. గతంలో మసీదువీధికి చెందిన ఆరేళ్ల చిన్నారి శివాలయంవీధిలో ఆటలాడుకుని ఇంటికి వెళుతుండగా ఓ వీధికుక్క దాడి చేయడంతో గాయాలపాలైంది. స్టేడియంలో వాకింగ్ చేస్తున్న సమయంలో ఓ వ్యక్తిని కుక్క కరిచి గాయపరిచింది. ఇటీవల కుమ్మరవీధిలో ఓ కుక్క దాడి చేయడంతో ఇద్దరికి గాయాలయాయ్యాయి. ఇలా ఎన్నో సంఘటనలు రోజూ జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

హామీలను నెరవేర్చిన ఘనత కూటమిదే: పాశిం

కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

చిల్లకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇచ్చిన హామీలను నేరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని తిక్కవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతిపాలు చేసి అంధకారంలోకి నెట్టివేసిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేరుస్తూ భరోసా కల్పిస్తోందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో పెన్షన్‌ను రూ.4వేలకు పెంచి ప్రతినెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించడం జరుగుతోందన్నారు. అలాగే దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం అమలు చేస్తున్నామని చెప్పారు. త్వరలో మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, నిరుద్యోగభృతి ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, నెల్లటూరు చిరంజీవి, గుండాల లీలావతి, సతీష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, లింగారెడ్డి, త్రివిక్రమ్‌భూపతి, ప్రభాకర్, కుమార్, సుప్రజ, కీరవాణి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు రైళ్ల రద్దు

తడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చెన్నై - గూడూరు మార్గంలో గుమ్మిడిపూడి - కవర్‌పేట రైల్వే స్టేషన్ మధ్య ఇంజనీరింగ్ పనులు, సిగ్నల్ వ్యవస్థ మార్పు పనులు జరుగుతున్న నేపథ్యంలో గురువారం ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 3.15 వరకు పలు రైళ్లు రద్దు చేస్తున్నట్లు సదరన్ రైల్వే చెన్నై డివిజన్ అధికారులు ప్రకటించారు.

రద్దు అయిన రైళ్ల వివరాలు...

- సూళ్లూరుపేట నుంచి నెల్లూరుకు ఉదయం 7.50 నిమిషాలకు వెళ్లే మెమూ రైలు నెంబరు 66035, మధ్యాహ్నం 3.50 నిమిషాలకు బయలుదేరి వెళ్లే మెమూ రైలు రైలు నెంబరు 66037
- నెల్లూరు నుంచి సూళ్లూరుపేటకు ఉదయం 10.20కు వెళ్లే మెమూ రైలు నెంబరు 66036, 6.45 నిమిషాలకు బయలుదేరి వచ్చే మెమూ రైలు నెంబరు 66038
- చెన్నై మోర్‌మార్కెట్ కాంప్లెక్స్ నుంచి సూళ్లూరుపేటకు ఉదయం 5.50, 7.30, 8.35, 10.15, మధ్యాహ్నం 12.10, 1.05కు వెళ్లే ఈఎంయూ లోకల్ రైళ్లు,
- సూళ్లూరుపేట నుంచి చెన్నై మోర్‌మార్కెట్ కాంప్లెక్స్‌కు ఉదయం 10.00, 11.45, మధ్యాహ్నం 1.15, 3.10, రాత్రి 9.00కు వెళ్లే ఈఎంయూ లోకల్ రైళ్లు.
- చెన్నై నుంచి గుమ్మిడిపూడికి ఉదయం 6.50, 8.05, 9.00, 9.30, 9.40, 10.30, 11.35, మధ్యాహ్నం 12.40, 1.40, 2.40 ఈఎంయూ లోకల్ రైళ్లు.
- గుమ్మిడిపూడి నుంచి చెన్నైకు ఉదయం 8.50, 9.10, 9.55, 10.55, 11.25, మధ్యాహ్నం 12.00, 1.00, 2.30, 3.15, 3.45, 4.30కు బయలుదేరి వెళ్లే ఈఎంయూ లోకల్ రైళ్లు.
- ఆవడి నుంచి చెన్నై మోర్ మార్కెట్ కాంప్లెక్స్‌కు ఉదయం 4.25 కు వచ్చే మెమూ రైలు.

వీటితో పాటు చెంగల్‌పట్టు, గుమ్మిడిపూడి, తాంబ్రం మధ్య నడిచే ఈఎంయూ లోకల్ రైళ్లు పాక్షికంగా రద్దు కాగా... మరికొన్ని రైళ్లు చెన్నై మోర్‌మార్కెట్ కాంప్లెక్స్ నుంచి పొన్నేరి వరకు నడపనున్నారు.

చెప్పింది.. చేశాం.. మరింతగా చేస్తున్నాం: విజయశ్రీ

దళిత కాలనీలో ఎమ్మెల్యే విజయశ్రీ, ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యంకు స్వాగతం పలుకున్న గ్రామస్తులు

ఓజిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడమే కాకుండా ఏడాది కాలంలో ప్రజలకు ఎంతో మేలు చేశామని, మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఓజిలి మండలం కురుగొండ, మానమాల గ్రామాల్లో బుధవారం సుపరిపాలనలో 'తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈశాన్యం సెంటిమెంటుతో మొదట కురుగొండలో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి స్థానికులతో వారితో మమేకమై మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులున్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన అనుభవం, పాలనాదక్షతతో రాష్ట్రాభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ఏడాది కాలంలోనే సుపరిపాలనతో పారిశ్రామికవేత్తలను ఆకర్షించి రాష్ట్రంలో వివిధ కంపెనీలు స్థాపించేందుకు కృషిచేసిన తీరు దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందని కొనియాడారు. మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, దీపం పథకం, యువతకు ఉద్యోగ కల్పన, మహిళా సంక్షేమం, సురక్షిత ఆంధ్రప్రదేశ్ ఇలా అనేక కార్యక్రమాలతో తొలి అడుగు విజయవంతంగా పడిందని ఎమ్మెల్యే అన్నారు. కాగా, కురుగొండ, మానమాల గ్రామాల్లో ఎమ్మెల్యేతో పాటు టీడీపీ నాయకులకు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, పార్టీ పరిశీలకుడు శివప్రసాద్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దారు పద్మావతి, ఏవో వరప్రసాద్, ఏఈ రవివర్మ, ఏపీవో చిన్నయ్య, ఏపీఎం పద్మ, నాయకులు గున్నం మధుసూదన్‌రెడ్డి, ఎస్‌కె ఖలీల్, శ్రీనివాసులురెడ్డి, నిరంజన్, దారా అంకయ్య, ఈశ్వరరాజు, రఫీ, సుబ్రహ్మణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు త్వరితగతిన న్యాయం జరగాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో కిరణ్మయి, పక్కనే నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, కమిటీ సభ్యుడు పార్వతయ్య

సూళ్లూరుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలకు సంబంధించి తక్షణమే స్పందించి కేసు నమోదు చేసి, త్వరితగతిన విచారణ జరిపినప్పుడే సరైన న్యాయం అందించగలుగుతామని ఆర్డీవో కిరణ్మయి అన్నారు. బుధవారం సూళ్లూరుపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అత్యాచారం, దాడులకు గురైన బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందేలా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ కృషి చేయాలన్నారు. పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు వచ్చిన వెంటనే కేసు నమోదు చేయాలన్నారు. పోలీసుల పరిధిలో ఉంటే వెంటనే స్పందించాలని, భూములకు సంబంధించిన వ్యవహారాలు ఉంటే రెవెన్యూ, పోలీసులు సమన్వయంతో విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెళ్లకూరు మండలంలో ఓ గిరిజన కాలనీలో తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించామన్నారు. తడ మండలంలో భూ సమస్యపై కమిటీ దృష్టికి వచ్చినా ఇంకా బాధితులకు న్యాయం ఎందుకు జరగలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటి పక్కన గొడవలు, పొలాల సమస్యలు వంటి చిన్నచిన్న కేసుల్లో సాధ్యమైనంత వరకు మనస్పర్థలకుపోకుండా పరిష్కరించే దిశగా పోలీసులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పార్వతయ్య, నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, నాయుడుపేట తహసీల్దార్లు గోపినాథ రెడ్డి, శరత్‌బాబు, శైలాకుమారి, రాజేంద్ర ఎంపీడీవో మురళీకృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దారు బాధ్యతల స్వీకరణ

నరసింహారావు

వెంకటగిరి టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వెంకటగిరి తహసీల్దారుగా ఎస్‌వీ. నరసింహారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వెంకటగిరిలో ఎఫ్ఏసీ తహసీల్దారుగా ఉన్న రాంబాబు పదవీ విరమణ చేశారు. సూళ్లూరుపేటలో పనిచేస్తున్న నరసింహారావు వెంకటగిరికి బదిలీపై వచ్చారు. ముందుగా గ్రామశక్తి పోలేరమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు.

గుండెపోటుతో ట్రాన్స్‌కో ఏఈ మృతి

పోలయ్య (ఫైల్‌ఫొటో)

చిట్టమూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): చిట్టమూరు ట్రాన్స్‌కో ఏఈ పోలయ్య (56) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు... బుధవారం సాయంత్రం విధులు ముగించుకుని తన స్వగ్రామమైన కోట మండలం విద్యానగర్‌కు వెళ్లారు. ఇంట్లో ఉండగా చాతిలో నొప్పి రావడంతో కుప్పకూలిపోయారు. హుటాహుటిన కోట ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. పోలయ్యకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

వెంకటగిరి, జూన్ 2(ఆంధ్రజ్యోతి): కార్మిక వర్గానికి నష్టాన్ని కలిగించే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్న డిమాండ్‌తో ఈ నెల 9వ తేదీన చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమ్మె పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, జిల్లా కమిటీ సభ్యుడు వడ్డిపల్లి చెంగయ్య తదితరులు పాల్గొన్నారు

జాయింట్ ఎల్‌పీఎంలపై సమీక్ష

తడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో రీసర్వేలో పొందుపరచిన జాయింట్ ఎల్‌పీఎంలపై తహసీల్దారు శరత్‌బాబు, సర్వేయర్లతో జిల్లా సర్వేశాఖ జాయింట్ డైరెక్టర్ అరుణ్ కుమార్ బుధవారం సమీక్ష నిరహించారు. అనంతరం కొండూరు సర్వే నెంబరు 147/17 భూములను పరిశీలించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీరాములు, సర్వేయర్లు శ్రీను, శరత్, పెంచలయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం

నాయుడుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గెరిడీవీధిలో వెలసిన హజరత్ మౌలాలి పంజా ఆవరణలో బుధవారం మొహ్రం పండుగ సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో 786 సేవా సంఘం నాయకుడు షేక్ మజీద్, ఆర్యవైశ్య సంఘం నేత కనమర్లపూడి సుబ్రమణి తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

కోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిట్టేడులో ఉన్న ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి కోరారు. ఐటీఐలో రెండవ విడత ఆడ్మిషన్లకు ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ వరకు గడువు పొడిగించిందన్నారు. డ్రాఫ్ట్‌మెన్ సివిల్ 24, ఎలక్ట్రీషియన్ 12, ఫిట్టర్ 17, ఎలక్ట్రానిక్ మెకానిక్ 23, మెకానిక్ డీజల్ 47, వెల్డర్ 39 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు చిట్టేడులో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని ప్రిన్సిపాల్ కోరారు.

సంక్షేమం, అభివృద్ధే కూటమి ధ్యేయం

సంగవరం గ్రామంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

బాలయపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు అన్నారు. బుధవారం మండలంలోని సంగవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి, శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

గూడలికి ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా

కోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గూడలి పంచాయతీకి మంగళవారం ఉప సర్పంచు విజయసారధిరెడ్డి తాగునీటి సరఫరా చేస్తున్నారు. స్వర్ణముఖినదిలోని ట్యాంక్ నుంచి పైపులైన్ ద్వారా పది గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. మూడు రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఉప సర్పంచు విజయసారధిరెడ్డి గూడలి, రాజుపాళెం, ప్రకాశంకాలనీ, చంద్రశేఖరపురం గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు.



ట్యాంకరు వద్ద నీళ్లు పట్టుకుంటున్న గూడలివాసులు

అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వర్‌రెడ్డి

గూడూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు చేపడతామని ఎక్సైజ్‌శాఖ సూపర్నిండెంట్ నాగమల్లేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ సెమినార్‌హాలులో డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్‌శాఖ ద్వారా లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలన్నారు. అనధికార మద్యం విక్రయించే వారు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, నకిలీ మద్యం వల్ల అనారోగ్యం పాలవుతారన్నారు. సమావేశంలో ఏఈఎస్ ఊహాసిరి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేసుకోండి

తడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని ఎంపీడీవో శేఖర్‌నాయక్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నుంచి 7 సంవత్సరాలు, 15 నుంచి 17 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వ్యక్తులకు ఉచితంగా ఆధార్ అప్‌డేట్ చేస్తామన్నారు. మిగిలిన వారు రూ.100 చెల్లించి అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. దీనిపై గ్రామాల్లో ప్రజలకు వివరించి అందరూ అప్‌డేట్ చేసుకునేలా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఆదేశించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు శేషారావు, మస్తాన్, గాబ్రియల్, పద్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

● సీతాలు సింగారం

ప్రకృతిలోని పచ్చటి కొమ్మలకు రంగుల పూలు పూసినట్టు భలే ముచ్చట గొలుపుతున్నాయి కదూ ఈ సీతాకోకచిలుకమ్మలు. వాతావరణంలో మార్పులు, వర్షపు చినుకులకు మైమరచిపోయాయేమో రెక్కలు విప్పారుకుని చాలాసేపు నాట్యం చేశాయి. ప్రకృతి అందాల మకరందాన్ని కళ్ల ముందు ఆవిష్కరించినట్టుగా ఉన్న చూడచక్కని ఈ చిత్రాలు రామవరప్పాడు సమీపంలోని పొలాల్లో బుధవారం కనిపించి కనువిందు చేశాయి.

బుడమేరు రక్షణ గోడ పూర్తి

పూర్తయిన రక్షణ గోడ

అవరోధాలను అధిగమించి పూర్తిచేసిన ప్రభుత్వం

భారీ వర్షాలను సైతం తట్టుకుని సాగిన పనులు

వెలగలేరు వద్ద నుంచి 365 మీటర్ల వరకు వాల్

- బుడమేరు నుంచి బెజవాడకు వరద రాకుండా చెక్
- ఇతర ప్రక్షాళన పనులు కూడా వేగవంతం

(ఆంధ్రజ్యోతి, ఇబ్రహీంపట్నం) : బుడమేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. బుడమేరు వరద మళ్లింపు కాల్వ (బీడీసీ) ఎడమ కాల్వకట్టపై వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుంచి 3.85 కిలోమీటర్ల నుంచి 4.2 కిలోమీటర్ల వరకు సుమారు 365 మీటర్ల మేర ఈ వాల్ నిర్మాణాన్ని ప్రారంభించిన రెండు నెలల్లో పూర్తిచేసి రికార్డు సృష్టించారు. వర్షాలు కురుస్తున్నప్పటికీ అనేక అవరోధాలను అధిగమిస్తూ ఎట్టకేలకు పూర్తిచేశారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అనుక్షణం పనులపై శ్రద్ధచూపి త్వరగా పూర్తయ్యేలా చూశారు.

యుద్ధప్రాతిపదికన..

గత ఏడాది సెప్టెంబరులో బుడమేరుకు వచ్చిన వరదలకు బీడీసీపై 3.9 కిలోమీటర్ వద్ద 200 మీటర్ల మేర మూడు భారీగండ్లు పడ్డాయి. దీంతో బెజవాడ పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆ గండ్లను యుద్ధ ప్రాతిపదికన వారంలో తాత్కాలికంగా పూడ్చించారు. అయితే, **మిగతా 6లో..**

రైల్వే చార్జీల పెంపు

విజయవాడ డివిజన్‌లో అమల్లోకి వచ్చిన కొత్త చార్జీలు

కనిష్టంగా రూ.5 నుంచి గరిష్టంగా రూ.40 వరకూ..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : పెంచిన రైల్వే చార్జీలు అమల్లోకి వచ్చాయి. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ రూట్లలో కనిష్టంగా రూ.5 నుంచి గరిష్టంగా రూ.40 మేర చార్జీలు పెరిగాయి. స్లీపర్ క్లాస్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో రూ.5, సుదూర రాష్ట్రాలైన మహారాష్ట్ర, జైపూర్, పశ్చిమ బెంగాల్ వెళ్లే స్లీపర్ క్లాస్ రైళ్లలో కూడా రూ.10 మేర చార్జీ పెంచారు. థర్డ్ ఏసీలో కనిష్టంగా రూ.5, గరిష్టంగా రూ.25, టూ ఏసీలో కనిష్టంగా రూ.10, గరిష్టంగా రూ.25లు చార్జీ పెంపు జరిగింది. విజయవాడ డివిజన్ పరిధిలో నిత్యం 200కు పైగా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. వీటిలో పాసింగ్ త్రూ (ఇతర రాష్ట్రాల నుంచి రాకపోకలు సాగించే)వి కాగా, డివిజన్ పరిధిలోనివి 25 వరకు ఉన్నాయి. విజయవాడ నుంచి రోజూ సగటున 2 లక్షల మంది రాకపోకలు సాగిస్తుండగా, చార్జీల పెంపు భారం వీరందరిపై పడనుంది.

ప్రాంతీయ రైళ్లలో పెద్దగా మార్పు లేదు

రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో ప్రాంతీయంగా నడిచే రైళ్లలో చార్జీలు పెద్దగా పెరగలేదు. నిర్దిష్టంగా కొన్నింటికి మాత్రమే పెంచారు. విజయవాడ నుంచి చూస్తే.. రాజమండ్రి రూ.65 (పెరగలేదు), విశాఖపట్నం రూ.125 (పెరగలేదు), విజయనగరం రూ.145 (రూ.5 పెరిగింది), ఒంగోలు రూ.65 (పెరగలేదు), నెల్లూరు రూ.100 (రూ.5 పెరిగింది), తిరుపతి రూ.140 (రూ.5 పెరిగింది), వరంగల్ రూ.85 (రూ.5 పెరిగింది), గుడివాడ రూ.30 (పెరగలేదు), భీమవరం రూ.55 (పెరగలేదు), నర్సాపూర్ రూ.65 (పెరగలేదు).

అయోధ్యలో అక్రమాలు

చాటుగా వచ్చి.. చాకచక్యంగా కాజేసి..

గన్నవరం చంద్రిక అయోధ్య అపార్టుమెంట్లలో వంశీ అనుయాయుడి దందా

అసలు సంస్థ రాకీ అవెన్యూస్ మాయం

- రూ.లక్షలు పెట్టి ఫ్లాట్లు కొన్నవారు లబోదిబో
- **మాయమైన సంస్థ స్థానంలో వైసీపీ నేత గుర్రం నాని**
- తానే యజమానినని చెప్పుకొంటూ డబ్బు వసూలు
- యజమానులకు ఫ్లాట్లు ఇవ్వకుండా ఇబ్బందులు
- రెరాలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- **మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేసిన సైనికోద్యోగి**

సాధారణంగా ఒక ఫ్లాట్ నచ్చి, డబ్బు మొత్తం చెల్లించి, రిజిస్ట్రేషన్ కూడా జరిగాక.. ఆ ఫ్లాట్ ఆ యజమానికి కాకుండా మరొకరి ఆధీనంలోకి వెళితే ఎలా ఉంటుంది? గన్నవరంలోని చంద్రిక అయోధ్య గ్రూప్ అపార్టుమెంట్లలో ఫ్లాట్లు కొన్నవారి పరిస్థితి ఇలాగే ఉంది. ఓ సంస్థను నమ్మి, ఆ సంస్థకు మొత్తం డబ్బు చెల్లించి, రిజిస్ట్రేషన్ కూడా జరిగాక.. సదరు సంస్థ మాయమై, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అనుయాయుడు గుర్రం నాని రంగంలోకి దిగడం, యాజమానిని తానే అని చెబుతూ డబ్బు డిమాండ్ చేస్తుండటం వివాదాస్పదంగా మారింది. దీనిపై ఓ ఫ్లాట్ కొనుగోలుదారుడు బుధవారం మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేయడంతో బాధితుల జాబితా బయటపడుతోంది.

వంశీ అనుచరుడు గుర్రం నాని ఆధీనంలో ఉన్న 'చంద్రిక అయోధ్య' అపార్టుమెంట్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గన్నవరంలో రాకీ అవెన్యూస్ అనే సంస్థ 'చంద్రిక అయోధ్య' పేరుతో గ్రూప్ అపార్ట్‌మెంట్ల నిర్మాణాన్ని తలపెట్టింది. మొత్తం 670 ఫ్లాట్లతో కూడుకున్న ఈ అపార్ట్‌మెంట్లు పూర్తయ్యాక రాకీ అవెన్యూస్ సంస్థ కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ చేసింది. ఫ్లాట్ పొజిషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చి తాళం ఇవ్వాల్సిన తరుణంలో సదరు సంస్థ అదృశ్యమైంది. సంస్థ కార్యాలయం కూడా ఖాళీ అయ్యింది. దీంతో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు ఆందోళన చెందారు. కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఫ్లాట్లను తమ స్వాధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఇంతలో 'చంద్రిక అయోధ్య'లో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని **మిగతా 6లో..**

వంశీ అనుయాయుడి నుంచి కాపాడండి

మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు

బిల్డర్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని కాదని, వల్లభనేని వంశీ అనుయాయుడు గుర్రం నాని తమను ఇబ్బందుల పాలు చేస్తున్నాడని, అతని బారి నుంచి రక్షించాలంటూ సైనికోద్యోగి కాజా రవికిరణ్ బుధవారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. ఆఫీసు ఏర్పాటు చేసుకుని కొనుగోలుదారులను ఇబ్బందులు పెడుతున్నాడని పేర్కొన్నారు. తాను 2018లో ట్రిబుల్ బెడ్‌రూమ్ కొన్నానని, రూ.48 లక్షలు చెల్లించానని, ఆ తర్వాత రాకీ అవెన్యూస్ తనకు **మిగతా 6లో..**

సుపరిపాలనలో తొలి అడుగు

ఉమ్మడి కృష్ణాలో ఇంటింటికీ టీడీపీ ప్రారంభం

వన్‌టౌన్‌లో ఓ మహిళకు కరపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ కేశినేని చిన్ని

విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ సుపరిపాలనలో 'తొలి అడుగు' కార్యక్రమం ఉమ్మడి కృష్ణాజిల్లాలో బుధవారం ప్రారంభమైంది. ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ఏడాది విజయాలను, ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఎంపీ కేశినేని చిన్ని పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. మాజీ ఎమ్మెల్యే బుద్దా వెంకన్న, టీడీపీ నాయకుడు నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్, కృష్ణాజిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, కొనకళ్ల నారాయణరావు ఇప్పటికే షెడ్యూల్‌ను ప్రకటించారు. దీని ప్రకారమే ఆయా నియోజకవర్గాల పరిధిలోని బూత్‌లవారీగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులతో పాటు బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జులు, పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు కూడా పాల్గొంటారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశారో గడప గడపకూ తెలియజేస్తారు.

మై టీడీపీ యాప్

బూత్‌లవారీగా నిర్వహించే డోర్ టు డోర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గానూ మై టీడీపీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. సందర్శించిన ఇళ్ల వివరాలను ఈ యాప్‌లో నిక్షిప్తం చేస్తారు. ఇందుకోసం బూత్ కన్వీనర్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. విజిట్ చేసిన ఇంటి సభ్యులతో దిగిన ఫొటోను ఈ యాప్ ద్వారా పరిశీలిస్తారు. ఒక్కరోజులో 50 ఇళ్ల వివరాలను నమోదు చేయొచ్చు.

ఖాతాలకు లాక్..!

- అద్వికకేసులో పోలీసుల నిర్ణయం
- ఇప్పటికే ఆదిత్య ఖాతాలను ఫ్రీజ్ చేసిన కాప్స్
- ఇక ఏజెంట్ల వంతు

అద్విక ట్రేడింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఏజెంట్లుగా వ్యవహరించిన వారి ఖాతాలను స్తంభింపజేయాలని పోలీసులు భావిస్తున్నారు. ఏజెంట్ల లెక్కలను తేల్చిన పోలీసులు తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నారు. 8

పింఛన్‌దారులను పీడిస్తాడు..!

వీఎంసీలో సీనియర్ అసిస్టెంట్ లీలలు

- అడిగినంత ఇస్తేనే పింఛన్ బెనిఫిట్స్
- ఇంజనీరింగ్ విభాగంలో చక్రం తిప్పుతున్న వ్యక్తి
- సాధారణ, తత్కాల్ సేవల్లా పనికో రేటు
- ఎవరికి షోకాజ్ నోటీసులు, పనిష్మెంట్లు ఇచ్చినా..
- వివరణ ఈయన ఇవ్వాల్సిందే..
- అన్ని సేవలు అందుబాటులో.. ఒక్కో సేవకు ఒక్కో ధర

కార్పొరేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆయనో సీనియర్ అసిస్టెంట్. ఇంతకుముందు ప్రజారోగ్య విభాగంలో విధులు నిర్వహించాడు. అక్కడి నుంచి ఇంజనీరింగ్ విభాగానికి పదోన్నతిపై అంతర్గత బదిలీ అయ్యాడు. ఈయనకు అనుభవం ఉందంటూ పింఛన్‌దారులు, ఉద్యోగ విరమణ చేసినవారు తమ ప్రయోజనాల కోసం ఫైల్ ఇస్తున్నారు. ఫైల్ ఇతని వద్దకు వస్తేచాలు.. వారిని ముప్పుతిప్పలు పెట్టి రూ.లక్షలు లాగేస్తున్నాడు. అలాగే, అధికారులెవరైనా ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు, పనిష్మెంట్లు ఇచ్చినా.. వివరణ కూడా ఈయనే రాసివ్వడం గమనార్హం. ఒక్క పింఛనే **మిగతా 6లో..**

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : విజయవాడ-2

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/W 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **తేది.11-08-2025న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే"** ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	స్వాధీనం తేది & విధం	ఆస్తి వివరాలు (శ్రీమతి కాకర్ల శారద, భర్త : కాకర్ల అనిల్ కుమార్ గారికి చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. అక్షర ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న కరెస్పాండెంట్ : **అనిల్ కుమార్ కాకర్ల**, తండ్రి : బంగారు నాయుడు, డి.నెం.9-1/2, ధనేకుల కళ్యాణ మండపం ప్రక్కన, పటమట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. **2. కాకర్ల దామోదర్ నాయుడు,** తండ్రి : బంగారు నాయుడు, డి.నెం.1-44, కమ్మ కండ్రిగ, రామచంద్రాపురం, చిత్తూరు జిల్లా - 517561. **3. కాకర్ల శారద,** భర్త : అనిల్ కుమార్, డి.నెం. 401, తార టవర్, ఎన్‌సిబి నాయుడు కాలనీ, బెంజి సర్కిల్ దగ్గర, వెంకటేశ్వరపురం, విజయవాడ టౌన్, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. **4. ఎమ్. నారాయణ రావు,** తండ్రి : వెంకటేశ్వరరావు, భాగ్యనగర్, ఒంగోలు టౌన్ & జిల్లా - 523001. **5. అభిషేక్ చౌదరి కాకర్ల,** తండ్రి : కె. అనిల్ కుమార్, డి.నెం.401, తార టవర్స్, ఎన్‌సిబి నాయుడు కాలనీ, బెంజి సర్కిల్ దగ్గర, పటమట, వెంకటేశ్వరపురం, విజయవాడ టౌన్, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. **6. ఆకాష్ కాకర్ల,** తండ్రి : కె. అనిల్ కుమార్, డి.నెం.401, తార టవర్స్, ఎన్‌సిబి నాయుడు కాలనీ, బెంజి సర్కిల్ దగ్గర, పటమట, వెంకటేశ్వరపురం, విజయవాడ టౌన్, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. **7. కాకర్ల రోజా,** భర్త : కాకర్ల దామోదర్ నాయుడు, డి.నెం.1-44, కమ్మ కండ్రిగ, రామచంద్రాపురం, చిత్తూరు జిల్లా - 517561. **8. పి. శ్రీనివాసరావు,** తండ్రి : పి. ఆంజనేయులు, డి.నెం.74-31-16, రఘు గార్డెన్ వీధి, అశోక్ నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా -520007.	చెల్లించాల్సిన మొత్తం **రూ.1,05,01,917/-** (అక్షరాల ఒక కోటి ఐదు లక్షల ఒక వేయి తొమ్మిది వందల పదిహేడు రూపాయలు మాత్రమే) **(27.01.2023** వరకు వడ్డీ చార్జీ చేయబడింది) తో పాటు **రుణ ఒప్పందం నెం. VIJA9TF2001240002** ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు **డిమాండ్ నోటీసు తేది : 27-01-2023**	24-05-2025 భౌతిక స్వాధీనం ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు ఉద్దేశించిన అమ్మకం ప్రకటన తేది : **30.05.2025**	గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ డిస్ట్రిక్ట్, తాడేపల్లి మండలం, కుంచనపల్లి గ్రామ పంచాయితీ ఏరియా, కుంచనపల్లి గ్రామం, సర్వే నెం.111/6 మరియు తదుపరి సబ్ డివిజన్ ప్రకారం సర్వే నెం.111/6ఎ లోని ఎ.0.39 సెంట్లు లేదా 0.159 హెక్టార్లు లేదా 1887.6 చ॥గ॥ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమికి **హద్దులు: తూర్పు** : డొంక, **దక్షిణం** : డొంక, **పడమర:** కందకం, **ఉత్తరం** : తల్లపనేని స్వాతి మరియు వీరమాచినేని విజయలక్ష్మి గార్ల భూమి. **పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.39 సెంట్లు లేదా 0.159 హెక్టార్లు లేదా 1887.6 చ॥గ॥ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి మాత్రమే. (ఈ ఆస్తి ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ యొక్క డాక్యుమెంట్ నెం.4495/2017 ప్రకారం కలదు).** **రిజర్వు ధర మొత్తం : రూ.96,00,000/-** **ఇఎండి మొత్తం : రూ.9,60,000/-** బిడ్ పెంపుదల : **రూ.25,000/-** మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 09-08-2025, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు RTGS/ NEFT ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, ముంబయి (MH). ఖాతా నెం: 230010200005265, IFSC కోడ్ : UTIB0000230	11 ఆగస్టు, 2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	సిహెచ్. లక్ష్మి నారాయణ, 8367466865. కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 07-08-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు **తేది.11-08-2025**లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి అసద్ ఖాన్, మొబైల్ నెం.: 7128695102, శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ లక్ష్మి నారాయణచిరకాల, మొబైల్ నెం.8367466865** నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ (**https://eauctions.Samil.in/home**) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : విజయవాడ, తేది : 02-07-2025 — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆషాఢ సారెతో శోభిల్లుతున్న ఇంద్రకీలాద్రి

- భక్తుల రాకతో కిటకిట

6

ఖరీఫ్‌కు నీరెలా..?

- బుడమేరు వరదలతో గొల్లపూడి కాల్వకు గండ్లు, గుర్రపుడెక్కతో అస్తవ్యస్తం

దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పిస్తున్న భక్తబృందాలు

ఆషాఢ సారె సమర్పణలతో శోభిల్లుతున్న ఇంద్రకీలాద్రి

ఇంద్రకీలాద్రి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు ఆషాఢమాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తబృందాలు సారె సమర్పిస్తున్నారు. సకల శుభాలను చేకూర్చే అమ్మకు భక్తి ప్రపత్తులతో కీర్తిస్తున్నారు. నాట్య, గాన, వినోదిని అయిన దుర్గమ్మకు నీరాజనాలు పడుతున్నారు. ఈ సందర్భంగా మేళతాళాలతో సారె సంభారాలు, సుగంధ పరిమళ ద్రవ్యాలు, పట్టుచీరెలు, పసుపు, కుంకుమలు, పండ్లు, పూలు, తదితరాలను ముత్తయిదవులు తీసుకువచ్చే సుందర దృశ్యాలతో ఇంద్రకీలాద్రి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. బుధవారం 300 మందికి పైగా సభ్యుల బృందాలు విశేషరీతిలో అమ్మవారికి సారె సమర్పించారు. అమ్మవారికి సారె సమర్పించిన అనంతరం భక్తులకు సామూహిక ఆశీర్వచనం, ఉచిత ప్రసాదం అందజేశారు. అధికారులు వారికి తగిన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వారాహి గుప్తనవరాత్రుల పూజలు గురువారానికి 8వ రోజుకు చేరుకుంది. శుక్రవారం పూర్ణాహుతితో పూజలు ముగియనున్నాయి.

అన్నదాన విభాగంలో భక్తులతో మాట్లాడుతున్న ఈవో

ఇంద్రకీలాద్రిపై ప్రతి అడుగు స్థలమూ అమ్మ భక్తుల సేవకే.. : ఈవో

ఇంద్రకీలాద్రి : అమ్మవారి సొమ్ము వెచ్చించిన గత అధికారుల కృషి, ఎందరో త్యాగఫలంతో మహామండపం, కనకదుర్గానగర్ ప్రాంతాలు దేవస్థానం అధీనంలోకి వచ్చాయని, ప్రతీ అడుగు నేల అమ్మవారి భక్తులకు ఉపయోగపడేలా సిబ్బంది చూడాలని ఈవో శీనా నాయక్ అన్నారు. మహామండపం 1, 2, 3వ అంతస్తుల్లో వినియోగంలో లేని గదులు, ముక్క చీరల స్టాకును గమనించిన ఈవో వాటిని క్లియర్ చేయాలని ఆదేశించారు. విలువైన స్థలాన్ని భక్తుల వసతి నిమిత్తం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఈఈ రాంబాబును ఆదేశించారు. అనంతరం వివాహాలు జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఖాళీ ప్రదేశాలు ఉండకూడదని, మహామండపం పూర్తిస్థాయిలో భక్తుల సేవలో వినియోగించబడాలని ఈవో ఆదేశించారు.

● ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరస్వామి సన్నిధిలో భక్తుల సదుపాయాలపై ఈవో వీకే శీనానాయక్ బుధవారం మహామండపం 7వ అంతస్తు నుంచి మెట్లమార్గంలో అన్నప్రసాదశాలకు చేరుకొని భోజనం చేస్తున్న భక్తులతో మాట్లాడారు. అరిటాకు భోజనం సంతృప్తిగా ఉందని భక్తులు పేర్కొన్నారు. ప్రతిరోజు అన్నప్రసాదం విభాగం ఏఈవో, సూపరింటెండెంట్‌లు భక్తులతో కలిసి భోజనం చేయాలని, పదార్థాల రుచి గురించి భోజనాలు పూర్తి అయ్యేలోగా నివేదిక ఇవ్వాలని ఈవో ఆదేశించారు.

మార్కెట్‌లో వ్యాపారులకు కరపత్రాన్ని ఇస్తున్న దుర్గగుడి ఉద్యోగులు

శాకంబరీ ఉత్సవాలకు విరివిగా కూరగాయలివ్వండి

ఇంద్రకీలాద్రి : దుర్గగుడిలో ఈనెల 8, 9, 10 తేదీల్లో జరగనున్న శాకంబరీ ఉత్సవాలకు కూరగాయలను విరాళంగా ఇవ్వాలని దుర్గగుడి ఉద్యోగ ప్రతినిధి బృందం వివిధ ప్రాంతాల్లోని రైతులు, వ్యాపారులను కోరింది. ఈ క్రమంలో బుధవారం నూజివీడు, పెద్ద ఓగిరాల, చిన్న ఓగిరాల ప్రాంతాల మార్కెట్లలోని రైతులు, వ్యాపారులను కూరగాయల ప్రాధాన్యత, శాకంబరీ ఉత్సవాల గురించి ఉద్యోగ బృందం వివరించింది. మూడు రోజుల్లో సుమారు 130 టన్నుల కూరగాయలు, నిమ్మకాయలు, ఆకుకూరలు, రెండు టన్నుల లోపు పండ్లను ఇచ్చేందుకు అంగీకరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

టీటీడీని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలి

గాంధీనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలని శ్రీనివాస సరస్వతీ స్వామీజీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్ కోరారు. జాతీయ హిందూ ధార్మిక సదస్సు గాంధీనగర్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో బుధవారం జరిగింది. మోదీ నాయకత్వంలో ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ద్వారా భారతీయ ఆధ్యాత్మిక విలువలు ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. భారతదేశం విశ్వగురు అయ్యేరోజు దగ్గరలోనే ఉందన్నారు. దేవాలయాలపై ఇచ్చిన వివాదాస్పద జీవోను తక్షణమే రద్దు చేయాలని, దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో ధార్మికులను మాత్రమే నియమించాలని, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా ప్రకటించి మద్యం, మాంసం రహితంగా చేయాలని సమావేశంలో తీర్మానించారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, ప్రతీ ఆలయ అర్చకులకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, ఆలయ భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని, దేవదాయ శాఖ అధ్వర్యంలోని ప్రతీ దేవాలయం ఆదాయం, వ్యయం, అభరణ వివరాలు, భూములు, ఆస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్ గౌరవాధ్యక్షుడు అట్లూరి నారాయణ రావు, అధికార ప్రతినిధి తురగా శ్రీరాం, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రవి, పలువురు సాధువులు పాల్గొన్నారు.

జెట్ స్పీడులో సూపర్ సిక్స్ పథకాలు

'సుపరిపాలనలో తొలి అడుగు'లో కూటమి నేతలు

- గడప గడపకు అభివృద్ధి, సంక్షేమం
- ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నాం
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

వన్‌టౌన్/చిట్టినగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్‌లో అమలు చేస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50, 55 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ఎంపీ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, మంతెన వెంకట సత్యనారాయణ రాజులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం ఒకటి, రెండు కుటుంబాలకు పడలేదనే విషయం ఎంపీ దృష్టికి తెచ్చారు. అదే విధంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా, ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిని, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వివరించామన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం పనితీరు, అందిస్తున్న పథకాలపై వారి అభిప్రాయాలు తెలుసుకోవటంతో పాటు ప్రజల సమస్యలు, ఇబ్బందులు తెలుసుకుంటూ వాటిని అధికారుల సహకారంతో అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని, ఇందువల్ల ఆటో డ్రైవర్లు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఆగస్టు 14న రూ.15వేలు అందించనున్నట్టు తెలిపారు. నిరుద్యోగ భృతి అందించేందుకు డేటా సేకరణ పూర్తయిందని, మరో మూడు నెలల్లో భృతి అందించటానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. పీ4 లింక్ ద్వారా ప్రతి నెలా మహిళలకు ప్రతినెల రూ.1500 భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రైతు సంక్షేమం కోసం ఈనెలాఖరులో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20వేలు అందించనున్నట్టు తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తారని, వైసీపీ నాయకుల్లా ఇంట్లో కూర్చొని బూటకపు మాటలు చెప్పరన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆశా, పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరిముల్లా, పశ్చిమ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, 55వ డివిజన్ అధ్యక్షుడు ఎండీ జాహిద్, అధ్యక్షురాలు కొప్పుల గంగ అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో పర్యటిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్, బుద్దా వెంకన్న, నాగుల్ మీరా తదితరులు

త్వరలో బందరు పోర్టు పూర్తిచేస్తాం

- పోర్టు ఆధారిత పరిశ్రమలతో యువతకు ఉద్యోగ అవకాశాలు : మంత్రి కొల్లు రవీంద్ర

సుల్తానగరంలో బడి పిల్లలతో ముచ్చటిస్తున్న రవీంద్ర

మచిలీపట్నం టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ప్రజలకిచ్చిన సూపర్‌సిక్స్ వాగ్దానాలతో పాటు బందరు పోర్టు పూర్తిచేసి పోర్టు ఆధారిత పరిశ్రమలను తీసుకుని వస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం సుల్తానగరంలో మంత్రి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. తల్లికి వందనం, పింఛన్ల పంపిణీ కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, రైతు సంక్షేమ కార్యక్రమాలు, పోలవరం పురోగతి, అమరావతి అభివృద్ధి, విజయవాడ మెట్రోతోపాటు బందరు, రామాయపట్నం పోర్టుల అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గుంతలులేని రోడ్ల సంకల్పంతో విజయవంతమయ్యామని, రానున్న కాలంలో గ్రామాల్లో డ్రెయిన్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామన్నారు. బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేసి పోర్టు ఆధారిత పరిశ్రమలను తీసుకుని వస్తున్నామన్నారు. కార్పొరేట్ కంపెనీలు బందరు రానున్నాయన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. సుల్తానగరంలోని పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, గ్రామ సచివాలయాన్ని మంత్రి సందర్శించారు. సచివాలయాల్లో ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం కోసం పనిచేయాని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, తహసీల్దార్ మధుసూధనరావు, గొరిపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ, కాగిత వెంకటేశ్వరరావు, కుంచే నాని, కాటం మధు, తలారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు నీరెలా..?

- బుడమేరు వరదలతో గొల్లపూడి కాల్వకు భారీగా గండ్లు
- గుర్రపుడెక్కతో అస్తవ్యస్తం
- 4వేల ఎకరాలకు సాగునీరు కష్టమే
- తొమ్మిది గ్రామాలకు ఈ నీరే ఆధారం
- నున్న గ్రామాల ప్రజలకు తాగునీరు
- రూ.17 లక్షలతో పనులకు అంచనాలు
- అమలుకు నోచుకోక రైతుల్లో ఆందోళన

(ఆంధ్రజ్యోతి, విజయవాడరూరల్)

గుర్రపుడెక్కతో పూడిపోయిన గొల్లపూడి పంట కాల్వ

నున్న గ్రామ తాగునీటి పంపింగ్ స్టేషన్

తొలకరి పలకరింపుతో రైతులు నారు పోసుకుని పంటలు వేసేందుకు సిద్ధమయ్యారు. పంట పొలాలకు పుష్కలంగా నీరందించడమే తరువాయి.. ఈ పరిస్థితిలో విజయవాడ రూరల్ మండల పరిధిలోని పలుగ్రామాలకు దిక్కు అయిన గొల్లపూడి కాలువ అస్తవ్యస్తంగా తయారైంది. గత ఏడాది బుడమేరు వరదల కారణంగా పది కిలోమీటర్ల మేర గండ్లు పడ్డాయి. దీనికి తోడు కాలువలో గుర్రపుడెక్క విపరీతంగా పేరుకుపోయింది. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌కు సాగునీరు పూర్తిస్థాయిలో అందే పరిస్థితి కనిపించడం లేదు. అధికారుల నిర్వహణ లోపం కారణంగా రైతుల్లో ఆందోళన నెలకొంది.

బుడమేరు వరదలకు దెబ్బతిన్న కాలువ

రూరల్ మండల పరిధిలోని పలుగ్రామాలకు సాగునీరు అందించేందుకుగాను 1972లో గొల్లపూడి నుంచి ముస్తాబాద వరకు అప్పటి ప్రభుత్వం కాలువ ఏర్పాటు చేసింది. గొల్లపూడి కాలువ ద్వారా నున్న, పాతపాడు, పి.నైనవరం, అంబాపురం, మంగళాపురం, అప్పారావుపేట, జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లి తదితర గ్రామాలకు సాగునీరు అందుతోంది. అయితే గతేడాది బుడమేరుకు వచ్చిన భారీ వరదల కారణంగా సుమారు 17 కిలోమీటర్ల మేర కాలువకు పలుచోట్ల గండ్లు పడి గట్లు చాలావరకు దెబ్బతిన్నాయి. దీనికి తోడు గుర్రపుడెక్క విపరీతంగా పేరుకుపోవడంతో సాగు నీటి ప్రవాహానికి ఆటంకంగా మారింది.

నాలుగువేల ఎకరాలకు ఈ కాలువే ఆధారం

రూరల్ పరిధిలోని తొమ్మిది గ్రామాల వ్యవసాయ భూములకు గొల్లపూడి కాలువే ఆధారం. కాలువ పరిధిలో సుమారు నాలుగువేల ఎకరాల వ్యవసాయ భూములు ఈ కాలువ నీటితోనే సాగవుతున్నాయి. అయితే కాలువగట్ల పటిష్టత దెబ్బతిని గుర్రపుడెక్క పేరుకుపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.

నున్న గ్రామానికి తాగునీటి కాలువ..

నున్న గ్రామం తాగునీటికి కూడా గొల్లపూడి కాలువే ప్రధాన ఆధారం. కాలువ నుంచి వచ్చే నీటిని శుద్ధిచేసి పైపులైన్ల ద్వారా ప్రజలకు అందిస్తుంటారు. కాలువ ప్రవాహం లేకపోవడంతో నీటి ఎద్దడి తప్పడంలేదు.

నిర్వహణకు రూ. 17 లక్షలతో అంచనాలు

కాలువ గట్ల పటిష్టత, గుర్రపుడెక్క తొలగింపు, నిర్వహణ పనులకుగాను ఆరునెలల క్రితం ఇరిగేషన్ శాఖ(ఐడీసీ) అధికారులు అంచనాలు రూపొందించారు. అయితే నేటికీ పనులను చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. ఖరీఫ్‌కు ముందే పనులు చేపడితే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాలువ గట్లను పటిష్ట పరచడంతో పాటు గండ్లు పూడ్చి, గుర్రపుడెక్క తొలగించి సాగునీరు అందించాలని కోరుతున్నారు.

చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

- భీమవరపు అప్పిరెడ్డి, రైతు

గొల్లపూడి కాల్వ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆరునెలలుగా పనులు చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు చేపట్టి సమస్య పరిష్కరించాలి.

అంచనాలు వేసినా పనులు ప్రారంభం కాలేదు

- మర్రెడ్డి శ్రీనివాస్, రైతు

కాల్వ నిర్వహణ పనులకు రూ.17లక్షలతో అంచనాలు వేశామన్నారు. నేటికీ మరమ్మతులకు నోచుకోలేదు. ప్రతీఏడాది స్థానిక రైతులే స్వంత ఖర్చులతో కాలువను బాగుచేసుకుంటున్నారు. ఈ ఏడాదైనా నిధులు విడుదలచేసి పనులు చేపట్టాలి.

నరసాపూర్-తిరుపతి ప్రత్యేక రైలు పొడిగింపు

రైల్వేస్టేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి-నరసాపూర్ 07131 రైలును ప్రతి ఆదివారం ఆగస్టు 3 నుంచి 2026 మార్చి 29 వరకు పొడిగించారు. తిరుగు ప్రయాణంలో 07132తో ప్రతి సోమవారం నడుస్తుంది. ఈ రైలును ఆగస్టు 4 నుంచి మార్చి 30 వరకు పొడిగించారు. ఈ మేరకు డివిజనల్ రైల్వే పీఆర్వో నుస్రత్ ఎం మండ్రూపకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్పెషల్ మిడియేషన్ డ్రైవ్

మచిలీపట్నం టౌన్: జిల్లాలోని వివిధ కోర్టుల్లో జులై 1 నుంచి 90 రోజుల పాటు మిడియేషన్ ఫర్ ది నేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు జి.గోపి తెలిపారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులు మిడియేషన్‌కు పంపుతారన్నారు. ఇరువర్గాల వారిని పిలిపించి ట్రైన్డ్ మీడియేటర్స్‌తో కేసులను సామరస్యంగా పరిష్కరిస్తామన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకోండి

మచిలీపట్నం టౌన్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి అవార్డుల ప్రదానోత్సవానికి అర్హత, అనుభవం, ప్రతిభ గల ఉపాధ్యాయులు ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో పీవీజే రామారావు తెలిపారు. డీవైఈవో, ఎంఈవోల సిఫార్సులతో నేరుగా డీఈవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. మెయిల్ ద్వారా దరఖాస్తులను పంపవచ్చన్నారు. డీవైఈవో, ఎంఈవోల సిఫార్సులు లేని దరఖాస్తులను పరిగణలోకి తీసుకోబోమన్నారు.

బుడమేరు రక్షణ గోడ పూర్తి

(5వ పేజీ తరువాయి)

ఈ గండ్ల పూడికకు పెద్దపెద్ద బండలు వాడటం వల్ల కాల్వలో నుంచి సీపేజ్ కట్టడి కాలేదు. దీంతో శాశ్వతంగా గోడ నిర్మించడమే పరిష్కారమనుకుని ప్రభుత్వం రూ.23 కోట్ల నిధులు మంజూరుచేసింది. ఈ నిధులతో 550 మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని మే 5న ప్రారంభించారు. తొలిదశగా 365 మీటర్ల రిటైనింగ్ వాల్‌ను పూర్తిచేశారు. 8.65 మీటర్ల ఎత్తు, 1.8 మీటర్ల వెడల్పుతో ఈ గోడ నిర్మితమైంది. అలాగే, శాంతినగర్ వంతెన నుంచి ఈలప్రోలు వంతెన వరకు లెఫ్ బండ్‌ను గ్రావెల్ రహదారిగా అభివృద్ధి చేయనున్నారు. శాంతినగర్-కవులూరు మధ్య శిథిలావస్థలో ఉన్న పాత వంతెనను తొలగించే పనులు ప్రారంభించారు. ఇప్పటికే రూ.1.8 కోట్లతో వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ ఆధునికీకరణ పనులు చేయించారు. రెగ్యులేటర్‌కు ఉన్న 12 గేట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. వరదల సమయంలో సులువుగా గేట్లు తెరుచుకునేలా ఈ పనులు జరిగాయి.

ప్రక్షాళన పనులు చకచకా..

రిటైనింగ్ వాల్ పూర్తితో పాటు రెగ్యులేటర్ దిగువ భాగం నుంచి వరదను కొల్లేటికి సులువుగా తరలించే పనులు చేపట్టారు. రెగ్యులేటర్ దిగువ భాగంలో ఉన్న కాల్వ నుంచి వరదను ఎనికేపాడు యూటీ వద్దకు తరలించి, ఇప్పుడున్న 4 వేల క్యూసెక్కుల సామర్థ్యాన్ని 20 వేల క్యూసెక్కులకు పెంచేలా ప్రతిపాదనలు సిద్ధంచేశారు. పనులు ప్రారంభించేందుకు చర్యలు కూడా చేపట్టారు. ఎనికేపాడు నుంచి కొల్లేరు వరకు 57 కిలోమీటర్ల పొడవున బుడమేరు డ్రెయిన్‌లో పూడిక పనులు చేపట్టారు. కొల్లేరు నుంచి ఉప్పుటేరు మీదుగా బుడమేరు డ్రెయిన్ నీరు సముద్రంలోకి వెళ్లేలా.. రూ.9 కోట్లతో డీసిల్టింట్ పనులు చేస్తున్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తికావడంతో ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గండ్ల సమయంలో రైతుల పొలాల్లో మేట వేసిన పూడికను తొలగించడంతో పాటు పొలాల్లోకి కావాల్సిన మట్టిని తోలించారు. ఇకపై గండ్లుపడే అవకాశం లేకుండా చేయడంతో వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అయోధ్యలో..

(5వ పేజీ తరువాయి)

వంశీమోహన్ అనుయాయుడైన గుర్రం నాని ప్రత్యక్షమయ్యాడు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సదరు రాకీ అవెన్యూస్‌ను బెదిరించి పంపించేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ అనుమానాలను నిజంచేస్తూ గుర్రం నాని దీనిని టేకోవర్ చేసుకున్న విషయం బయటపడింది. తాము డబ్బు చెల్లించినా ఫ్లాట్లు అప్పగించట్లేదని కాజ రవికిరణ్ అనే సైనికోద్యోగి బుధవారం మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేయటంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

గతంలో టీడీపీ నాయకుడు కాసన్నేని రాజాపై దాడి కేసులో గుర్రం నాని నిందితుడిగా ఉన్నాడు. ప్రస్తుతం బెయిల్‌పై తిరుగుతున్నాడు.

రాకీ అవెన్యూస్ ఏమైంది?

రాకీ అవెన్యూస్ అనే సంస్థ కొనుగోలుదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అదృశ్యం కావటం వెనుక అనేక అనుమానాలు కలుగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 'చంద్రిక అయోధ్య' గుర్రం నాని చేతిలోకి వెళ్లిందని తెలుస్తోంది. అసలు గుర్రం నాని.. రాకీ అవెన్యూస్ దగ్గర ఎంతకు కొన్నారు? ఏ ప్రాతిపదికన కొన్నారన్న దానికి సమాధానం లేదు. ఒకవేళ రాకీ అవెన్యూస్ సంస్థ ఎవరికైనా టేకోవర్ చేయాలంటే.. నిబంధనల ప్రకారం డీడ్ రాసుకోవాలి. ఆ తర్వాతే టేకోవర్ చేయాలి. ఈ విషయాన్ని కొనుగోలుదారులకు చెప్పాలి. కొత్త సంస్థను కొనుగోలుదారులకు పరిచయం చేయాలి. అప్పటి వరకు కొనుగోలుదారులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం తాము చేసినవి ఏమిటి? చేయాల్సినవి ఏమిటి? తెలిపాలి. కానీ, ఇవేమీ జరగకుండానే చేతులు మారిపోవటం వెనుక అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

తానే యజమానినంటున్న గుర్రం నాని

రాకీ అవెన్యూస్ నుంచి తాము ఫ్లాట్లు కొనుగోలు చేసినట్టుగా గుర్రం నాని చెప్పినట్టు తెలుస్తోంది. మెయింటినెన్స్ చూడటానికి రాకీ అవెన్యూస్, తమకు మధ్య ఒప్పందం జరిగిందని, తమకు దీనిపై అన్ని హక్కులు ఉన్నాయని అన్ని లెక్కలు పక్కాగా ఉన్నాయని ఆయన కొనుగోలుదారుల దగ్గర ప్రస్తావించినట్టు సమాచారం.

పింఛన్‌దారులను పీడిస్తాడు..!

(5వ పేజీ తరువాయి)

కాదు.. ఆఫీస్ స్థాయిలో రిమార్కులకు సంబంధించిన ఏ ఫైల్ ముందుకెళ్లాలన్నా ఈయన వద్దకు రావాల్సిందే. వీఎంసీలో వివిధ కేటగిరీల్లో పనిచేసే కొందరికీ ఇప్పటికీ పని మీద అవగాహన లేకపోవడంతో ఇటువంటి వారి ఆటలు సాగుతున్నాయి. గత పుష్కరాల సమయంలో ప్రజారోగ్య విభాగంలో వివిధ పనులకు అడ్డగోలుగా ఫైల్ పెట్టి దోచుకున్నాడు. అప్పటి కమిషనర్ ఇతని తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ఒకానొక సమయంలో సస్పెండ్ చేసే వరకు పరిస్థితి వెళ్లింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పెన్షన్ బెన్‌ఫిట్స్ కోసం ఆశ్రయిస్తే చాలు.. వారి పని అయిపోయినట్టే. వచ్చినవాటిలో ఎంత చెబితే అంత ఇతనికి సమర్పించుకోవాల్సిందే. లేకుంటే చుక్కలు చూపిస్తాడు. ఇతని గురించి అధికారులకు పూర్తిస్థాయిలో తెలిసినప్పటికీ ఎందుకు మౌనంగా ఉంటున్నారో తెలియని పరిస్థితి. వచ్చిన సొమ్మును కింద నుంచి పైస్థాయి వరకు వాటాలిస్తూ పనులు చేయిస్తున్నాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. వీఎంసీలో ఒకరిద్దరు కాదు.. చాలామంది ఇతని బాధితుల లెక్కలో ఉన్నారు. శానిటరీ విభాగంలో పనిచేసిన ఎస్ఎస్ పదవీవిరమణ బెనిఫిట్స్ కోసం రూ.లక్ష వరకు ముట్టజెప్పినట్లు తెలిసింది. అలాగే, వీఎంసీలో పనిచేసే మరో మహిళా ఉద్యోగి తాలుకా బెనిఫిట్స్ పింఛన్‌కు సంబంధించి రూ.2 లక్షల వరకు ముట్టజెప్పారని, కొన్ని నెలల క్రితం ఓ పీహెచ్ వర్కర్ పదవీవిరమణ చేయగా, తనకు వచ్చే బెనిఫిట్స్ కోసం రూ.50 వేలు, ఇంకొకరు రూ.లక్ష ముట్టజెప్పినట్లు సమాచారం. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి సెక్షన్ల పనితీరుపై దృష్టిసారించి పదవీవిరమణ చేసిన వారి బెనిఫిట్లు, ఇతరాలు సక్రమంగా అందేలా చూడాలి.

వంశీ అనుయాయుడి నుంచి కాపాడండి

(5వ పేజీ తరువాయి)

ఫ్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేసిందని పత్రాలు చూపారు. ఫ్లాట్ పొజిషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చేలోపు రాకీ అవెన్యూస్ అదృశ్యమైందని, ఫ్లాట్ పొజిషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వటం బిల్డర్ బాధ్యత అని, ప్రస్తుతం బిల్డర్ స్థానంలో ఉన్న గుర్రం నాని తమకు స్వాధీనం చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌తో సంబంధం లేకుండా రూ.3 లక్షలు చెల్లిస్తేనే తాళం ఇస్తానని అంటున్నాడని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఉండగా, మా అమ్మ ఫోన్‌చేసి ఆందోళన చెందటంతో గన్నవరం వచ్చానని, గుర్రం నానీని కలవగా, గతంలో ఏం జరిగిందో మాకు తెలియదని, రూ.3 లక్షలు చెల్లించాల్సిందేని పట్టుబడుతున్నాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటి వరకు చంద్రిక అయోధ్యలో ఏడు శాతం మంది ఆక్యుపెన్సీ అయ్యారని, అందులో చాలావరకు నానీకి సంబంధించిన వారే ఉంటున్నారని తెలిపారు. కొంతమంది డబ్బు చెల్లించి ఫ్లాట్లు స్వాధీనం చేసుకున్నా.. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వలేదన్నారు. ఇంటీరియర్ పనులు చేయించుకోవటానికి బయటి వారిని అనుమతించట్లేదని, తమవారే చేస్తారని బలవంతం చేస్తున్నారని, ఒకవేళ కాదంటే రూ.2 లక్షలు చెల్లించి బయటి వారితో చేయించుకోండి అంటున్నారని రవికిరణ్ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఆయన కొద్దిరోజుల కిందట రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా)కి కూడా ఫిర్యాదు చేశారు. వారు.. రాకీ అవెన్యూస్‌కు నోటీసులు ఇచ్చారు. అయినా సమాధానం లేకపోవడంతో రెరాలో విచారణ సాగుతోంది. వినియోగదారుల కోర్టులో కూడా రవికిరణ్ కేసు వేయటంతో రాకీ అవెన్యూస్ యాజమాన్యానికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వంశీ అనుయాయుల నుంచి తమను కాపాడి కొనుగోలుదారులకు ఫ్లాట్లు ఇప్పించాల్సిందిగా రవికిరణ్.. మంత్రి లోకేశ్‌ను మెయిల్ ద్వారా కోరగా, చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	100,108, 119
చికెన్ విత్ స్కిన్	190
చికెన్ స్కిన్‌లెస్	200

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

హెచ్ఆర్ఏజే రాష్ట్ర అధ్యక్షుడిగా శివకుమార్

పటమట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్(హెచ్ఆర్ఏజే) రాష్ట్ర అధ్యక్షుడిగా డి.శివకుమార్, ఏపీ ఉమెన్ కోర్టు ప్రెసిడెంట్‌గా కాకర్ల సరస్వతీ, ఏపీ వైస్ ప్రెసిడెంట్ కరుణకుమార్‌లను నియమించినట్లు హెచ్ఆర్ఏజె జాతీయ అధ్యక్షుడు నందం నరసింహారావు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్‌లో ఏన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించానని, ఇంకా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈసంస్థను స్థాపించినట్లు పేర్కొన్నారు.వ నా అసోసియేషన్ కుల, మత రాజకీయాలకు అతీతంగా మీ సమస్య మా పరిష్కారం అనే నినాదంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు.

60 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

- ఇరువురు అరెస్టు, మరొకరు పరారీ
- వాహనం సీజ్

గుణదల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రేషన్ అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న ఇరువురిని మాచవరం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం పంరిపల్లి మల్లిఖార్జున, కురిటి దుర్గాప్రసాద్‌లు మొగల్రాజపురం వాటర్‌ట్యాంక్ వద్ద మంగళవారం రాత్రి 60 బస్తాల రేషన్ బియ్యం వాహనంలో లోడు చేస్తుండగా మాచవరం ఎస్ఐ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. బియ్యం బస్తాలపై ఏపీ ప్రభుత్వ లేబుల్ ఉండటంతో వాటిని రేషన్ బియ్యంగా గుర్తించి స్టేషన్‌కు తరలించారు. బియ్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. వాహనంలో ఉన్న మల్లిఖార్జున, దుర్గాప్రసాద్‌లను అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచారు. రేషన్ బియ్యం అందజేసిన మహిళ పరారీలో ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మాచవరం సీఐ ప్రకాష్ తెలిపారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను కలిసిన లారీ ఓనర్స్ సంఘ ప్రతినిధులు

మర్యాదపూర్వక కలయిక

బెంజిసర్కిల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఏ మాధవ్‌ను లారీ యజమానుల సంఘ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రవాణరంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు, కోశాధికారి నాదెళ్ల కృష్ణ, ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అల్లాడ సత్యనారాయణ, కార్యదర్శి రావి శరత్‌బాబు, మాజీ ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి వజీర్, కృష్ణా డిస్ట్రిక్ట్ ట్రక్కర్స్ ఓనర్స్ సంఘం కార్యదర్శి సూరపనేని సురేష్‌లు పాల్గొన్నారు.

హాస్టల్ నుంచి ఇద్దరు విద్యార్థులు పరారీ

- ఆటోనగర్‌లో పట్టుబడ్డ విద్యార్థులు
- తల్లిదండ్రులకు అప్పగించిన పటమట పోలీసులు

బెంజిసర్కిల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తోట్లవల్లూరు మండలంలోని రెహబత్ వలంటరీ హాస్టల్ నుంచి పరారైన కందుకూరి సూర్యప్రకాష్(13), కతిపోగు రాజ్‌కుమార్(15)లను సీఐ వల్లభనేని పవన్ కిషోర్ బుధవారం తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుల వివరాల ప్రకారం ఏకమూరులోని రెహబత్ వలంటరీ హాస్టల్ నుంచి బుధవారం ఉదయం ఇద్దరు పిల్లలు అదృశ్యమైనట్లు తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. ఈ క్రమంలో విద్యార్థుల ఫొటోలను అన్నీ పోలీస్‌స్టేషన్‌లకు పంపించారు. బుధవారం ఆటోనగర్ ప్రాంతంలో సంచరిస్తున్న పిల్లల్ని పటమట పోలీసులు గుర్తించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. హాస్టల్‌లో ఉండి చదువుకోవడం ఇష్టం లేక పారిపోయినట్లు పిల్లలు తెలిపారు. బుద్ధిగా చదువుకొని ప్రయోజకులవ్వాలని పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం తల్లిదండ్రులకు పిల్లలను అప్పగించారు.

శాతవాహన కళాశాల పునః ప్రారంభానికి కృషి చేయండి

- ఎమ్మెల్యే గద్దెకు బోధన సిబ్బంది వినతి

పటమట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శాతవాహన కళాశాల పునః ప్రారంభానికి కృషిచేయాలని కళాశాల పూర్వ విద్యార్థులు, బోధన సిబ్బంది ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌ను ఆయన కార్యాలయంలో బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. స్థల వివాదం న్యాయస్థానంలో ఉన్న నేపథ్యంలో ఎయిడెడ్ విధానంలో నడుస్తున్న కళాశాలను అధికారికంగా ప్రారంభించి తరగతుల నిర్వహణ, నూతన విద్యార్థులను చేర్చుకునే అవకాశం కల్పించాలని కోరారు. కమిటీ కన్వీనర్ ఉయ్యూరు సాంబిరెడ్డి, అరుణకుమార్, శ్రీనివాసరావు, రవికిరణ్, సైదుద్దిన్, అధ్యాపకులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

ధర్నా చేస్తున్న వైద్య విద్యార్థులు

వైద్య విద్యార్థులకు పీఆర్ ఇవ్వాలి

ధర్నాచౌక్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు పీఆర్ ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్ డిమాండ్ చేశారు. స్థానిక ధర్నాచౌక్‌లో వైద్య విద్యార్థులు బుధవారం నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. ఏడాదిన్నరగా విద్యార్థులు ఏపీఎంసీ చుట్టూ తిరుగుతూ వారి సమస్యలు పరిష్కరించాలని అడుగుతున్నా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా నిబంధనలు పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. రిజిస్ట్రార్ తన వ్యక్తిగత నిర్ణయాలను ఏపీఎంసీలో అమలు చేయడం ద్వారా ఎఫ్ఎంజీ జీవితాలు నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైసీపీ బీసీ విభాగం ఉపాధ్యక్ష పదవికి పొనుగుపాటి రాజీనామా

గాంధీనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్ష పదవికి పొనుగుపాటి శ్రీనివాసరావు రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ త్వరలో తన రాజీనామాకు కారణాలను తెలియజేస్తానన్నారు. ఆయన గతంలో బీసీ నగర విభాగం అధ్యక్షుడిగా, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా, ది గాంధీ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌గా పని చేశారు.

సుపరిపాలనలో పాల్గొన్న గద్దె దంపతులు, టీడీపీ నాయకులు, 6వ డివిజన్‌లో, 9వ డివిజన్‌లో పాల్గొన్న టీడీపీ నేతలు

సమస్య మీది పరిష్కారం మాది

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ దంపతులు

పటమట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ దంపతులు తెలిపారు. బుధవారం 12వ డివిజన్ పరిధిలోని రఘు గార్డెన్, కరివేపాకు తోట, అశోక్ నగర్ ఏరియాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధలు పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సుపరిపాలన సంవత్సర కాలం పూర్తి అయ్యిందని, ఏఏ సంక్షేమ పథకాలు అమలు అయ్యాయి, ఏఏ పథకాలు కాబోతున్నాయో కుటుంబ సాధికార సారథులు ఆయా కుటుంబాలకు తెలియజేయాలన్నారు. తెలియజేసిన సమస్యలను యాప్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఈ సమాచారం అంతా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వెళుతుందని, వీటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. గద్దె అనురాధ మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు, పరిశీలకులు వెలగపూడి శంకర్‌బాబు, ప్రసాద్, సాయన బుజ్జి, మహ్మద్ కాళీ, ఈశ్వర్, నారాయణ, శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.

6, 9 డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు

ప్రభుత్వాసుపత్రి: 6వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పడాల గంగాధర్, సప్ప శ్రీనివాస్, మోకర గురునాథం, సుబ్బారావు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు. ● 2వ డివిజన్‌లోని జమిందారు వీధిలో తొలి అడుగు కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. దాసరి గాబ్రియేలు, కృష్ణప్రసాద్, క్లస్టర్ ఇన్‌ఛార్జి దోమకొండ రవి, ఏఎంసీ డైరెక్టర్ రత్నశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర విజయంలో అమరావతి ఏరోబిక్స్ కీలకం

సర్టిఫికెట్ల ప్రదానంలో కలెక్టర్ జి.లక్ష్మీశ

లబ్బీపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): యోగాంధ్ర-2025 ద్వారా జిల్లాలో తొమ్మిది లక్షల మందికి యోగాను చేరువచేశామని, ఈ విజయంలో అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ కీలక భాగస్వామ్యం అందించిందని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. అమరావతి యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24నుంచి జూన్ 12వరకు నిర్వహించిన ఉచిత యోగా శిక్షణ శిబిరంలో పాల్గొన్న 108మందికి సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ స్టేడియంలోని అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ప్రత్యేక యోగా శిబిరాలు నిర్వహించడంలో అమరావతి యోగా కీలకపాత్ర పోషించిందని తెలిపారు. యోగాను ప్రజల్లోకి తీసుకెళ్తున్నందుకు అసోసియేషన్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మిరియాల వెంకటేశ్వరరావు, దాసరి కాశీవిశ్వనాథ్, రిటైర్డ్ డీసీపీ హరికృష్ణ, పీవీ రమణ, ఎ.లావణ్యకుమర్, అంకాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఊరేగింపుగా కనకదుర్గమ్మకు ఆషాఢ సారెను తీసుకెళ్తున్న మహిళలు

కనకదుర్గమ్మకు ఆషాఢ సారె

కృష్ణలంక, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : శ్రీ కనకదుర్గ లలితా పారాయణం బృందం వారిచే బుధవారం కనకదుర్గ అమ్మవారికి దాదాపు 250 మంది మహిళలు ఊరేగింపుగా వన్‌టౌన్‌లోని బ్రాహ్మణ వీధి నుంచి మేళతాళాల మధ్య ఆషాడ సారెను తీసుకెళ్లారు. ఆరు సంవత్సరాలుగా ఏటా అమ్మవారికి సారెను సమర్పిస్తున్నట్లు కమిటీ ప్రెసిడెంట్ గ్రంధి రాము, సెక్రటరీ గ్రంధి రాధికలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానాన్ని కర్తవ్యంగా స్వీకరించండి

రైల్వేస్టేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రక్తదానాన్ని కర్తవ్యంగా స్వీకరించాలని రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ ఎ.సీతారాం సూచించారు. సత్యనారాయణపురంలోని ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్‌లో బుధవారం బ్లడ్ గ్రూపింగ్, టైపింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజనల్ రైల్వే హాస్పటల్, రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఈ క్యాంప్‌ను నిర్వహించాయి. క్యాంపులో ఎ.సీతారాం మాట్లాడుతూ రక్తదానాన్ని పౌరులు తమ మానవీయ కోణంలో ఆలోచించి కర్తవ్యంగా స్వీకరించాలని కోరారు. రైల్వే ఆసుపత్రి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం విభాగం అదనపు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.జయదీప్ మాట్లాడుతూ ప్రాణాలను కాపాడే ఒక గొప్ప కార్యక్రమమే రక్తదానమన్నారు. సత్యనారాయణపురం హెల్త్ యూనిట్ సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ జి.ప్రసన్నలక్ష్మి రక్తాన్ని గ్రూపింగ్ చేసిన సర్టిఫికెట్లను అందజేశారు.

కృష్ణా కెనాల్ బ్రిడ్జి వద్ద వ్యక్తి ఆత్మహత్య

రైల్వేస్టేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కృష్ణాకెనాల్ బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు బుధవారం రైల్వే పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. ఎటువంటి ఆధారాలు లేకపోవటంతో మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి సుమారు 60 సంవత్సరాల లోపు వయస్సు ఉంటుందని పోలీసులు తెలిపారు.

వాహనాలకు పాత పద్ధతిలోనే ఫిట్‌నెస్ చేయాలి

గవర్నర్‌పేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆటో మోటారు వాహనాలకు పాత పద్ధతిలోనే ఫిట్‌నెస్ మాన్యువల్‌గా చేయాలని, ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా యూనియన్ సిటీ ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు, ఆర్టీవో ఆర్.ప్రవీణ్‌కు ఆటో మోటారు వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఫిట్‌నెస్ పద్ధతిని ప్రైవేట్ పరం చేయడంతో నెలలు తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. ఫిట్‌నెస్ కోసం వెళ్లిన ప్రతిసారి రూ.800 చలానా కట్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు బి. రూబెన్‌కుమార్, ఎం. హనుమంతరావు, డి. కోటయ్య, ఏవీ రెడ్డి, జి. శ్రీనివాసరావు, అనీల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న యూనియన్ నాయకులు, కార్మికులు

సంక్షేమ పథకాల్లో కోత అన్యాయం

సీఐటీయూ పశ్చిమ నగర గౌరవ అధ్యక్షుడు సత్యబాబు

చిట్టినగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సంక్షేమ పథకాల్లో కోత కోసి ప్రభుత్వ ఉద్యోగులుగా ఆన్‌లైన్‌లో చూపించి అన్యాయం చేసిందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ పశ్చిమ నగర గౌరవ అధ్యక్షుడు బి. సత్యబాబు విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం చిట్టినగర్ సర్కిల్-1 కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కార్మికులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు అమలు చేయడం లేదని, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్, పెన్షన్లు రేషన్ కార్డులు కూడా మంజూరు చేయడం లేదన్నారు. వీఎంసీ ఇంజనీరింగ్, పార్క్స్ సెక్షన్ మెకానిక్‌లు, స్ట్రీట్‌లైట్స్ సిబ్బంది వేతనాల పెంపుదల కోసం సమ్మెను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మి వీరమ్మ, విజయ కుమారి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సుందరీకరణకు తూట్లు

- మొక్కల మధ్య వాహనాల పార్కింగ్
- బెడిసికొడుతున్న అధికారుల ప్రయత్నాలు

రాణిగారితోట, ఆంధ్రజ్యోతి: పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే మున్సిపల్ కమిషనర్ లక్ష్యం కొందరి నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో గతంలో నాటిన మొక్కలు వాహనాల పార్కింతో కనుమరుగవగా ఈసారైనా ఇక్కడ పచ్చదనం వెల్లివిరిసేలా అధికారులు చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. కృష్ణలంక ఫీడర్ రోడ్డు అబివృద్ధి అయిన తరువాత జాతీయ రహదారి గోడ వెంబడి నాటిన మొక్కలు చక్కగా పెరుగుతున్నాయి. కొన్నిచోట్ల మొక్కలు కనుమరగయ్యాయి వాటి స్థానంలో మొక్కలు నాటాలని స్థానికులు కోరుతున్నారు.

మొక్కలపై నిలిపిన కాంక్రీట్ మిక్చర్ మిషన్లు

ఇదిలా ఉంటే రాణిగారితోట వైపు వారధి గుంటూరు బస్టాప్ నుంచి గుడ్ మార్నింగ్ టీస్టాల్ వరకు గోడ వెంబడి గతంలో అనేక సార్లు మొక్కలు నాటినా అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడంతో కనుమరుగయ్యాయి. పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో మొక్కలునాటి వాటికి ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేశారు. కానీ కొందరు మొక్కలు తొక్కుకుంటూ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. రాణిగారితోట వాటర్ ట్యాంక్ నుంచి గుడ్‌మార్నింగ్ టీ స్టాల్ వరకు ఉన్న మొక్కల మధ్య వాహనాలు పార్కింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వర్షంనీరు నిల్వకుండా చర్యలు తీసుకోండి

మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

వన్‌టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నగరంలో రోడ్లపై వర్షంనీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. బుధవారం నగర పర్యటనలో భాగంగా ఆయన వన్‌టౌన్ ప్రకాశం బ్యారేజీ నుంచి రామవరప్పాడు రింగ్ వరకు, ఏలూరు రోడ్డు, కృష్ణలంక, రాణిగారితోట, ఈఎస్ఐ హాస్పటల్ రోడ్డు, డెంటల్ కాలేజీ రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాణిగారితోట అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన ఆయన ఆహారం నాణ్యత విషయంలో రాజీపడకుండా చూడాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ కె.షమీ, ఇన్‌చార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఈఈ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీప్లానర్ మోహన్‌బాబు, బయోలజిస్టు కామేశ్వరరావు, ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

పూడికతీత పనులు పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర, ఈఈ , ఏసీపీ తదితరులు

డీసీటీఎం పవన్‌కుమార్‌కు అభినందనలు

బస్టేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (డీసీటీఎం)గా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్.పవన్‌కుమార్‌ను బుధవారం ఆర్టీసీ కార్మికపరిషత్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి సమష్టిగా పనిచేద్దామన్నారు. కార్మికపరిషత్ రీజనల్ కార్యదర్శి యార్లగడ్డ రమేష్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసేందుకు కార్మికపరిషత్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ డిపో కార్యదర్శి సగ్గుర్తి ప్రభాకర్ రావు, యూనిట్ కార్మికపరిషత్ అధ్యక్షుడు యార్లగడ్డ విష్ణు, కార్యదర్శి పి.ఎస్.రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

NAVRANG A/c
GRAND GALA RELEASE FROM TOMORROW
JURASSIC WORLD REBIRTH IN 3D (IN TELUGU)
COME SEE AND ENJOY THIS MOST COLOSSAL MOVIE
JURASSIC WORLD: REBIRTH (2025)
తెలుగు 3D -రోజూ 4 ఆటలు
11:45 AM, 3-00 PM
6:45 PM, 9-45 PM
Online Tickets Available in " BOOK MY SHOW"

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235544

WANTED

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు సీనియర్ సిటిజన్ లేదా గృహిణులు మరియు రిటైర్డ్ అయిన వారికి Fixed Income / PF / ESIC పెన్షన్ ఇన్కమ్ Opportunity కలదు. అర్హత : 10th ఆపైన. విజయవాడ పరిసర ప్రాంతం వారికే సంప్ర. సెల్ : 77023 96675
AJB -235373

క్లాస్ ఇన్‌ఛార్జెస్ (M) జీ: 12K, హాస్టల్ వార్డెన్స్ (M), జీ:10K వ: 25-45, అనుభవంగలవారు కావలెను. గౌతం డిగ్రీ కాలేజి, మోడ్రన్ సూ.మార్కెట్ ఎదురు, బెంజ్‌సర్కిల్ ✆ 88971 72345
AJB -148

PLOT FOR SALE

ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689
AJB - 142

కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349
AJB - 143

WANTED TEACHERS

TEACHERS (Ladies) with U.G or P.G Qualification and good English. And Teacher for Science in High School. COASTS HIGH SCHOOL, VJA-I. Cont: 81799 90508, 92913 98877
AJB - 235543

వధువు కావలెను

పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517
AJB- 235601

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 290/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 40/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777 మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733 గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11868, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604, డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

సిబ్బందితో ఎయిర్‌ఫోర్స్ డీడీజీ కమాండెంట్ నరసింగ్ సైలిని

ఎన్‌సీసీ విద్యార్థులకు ఫ్లయింగ్ ట్రైనింగ్

● ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ ఎయిర్‌ఫోర్స్ డీడీజీ కమాండెంట్ నరసింగ్ సైలిని

గన్నవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీసీ విద్యార్థులకు ఫ్లయింగ్ ట్రైనింగ్ ఇస్తున్నట్టు ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ ఎయిర్‌ఫోర్స్ డీడీజీ కమాండెంట్ నరసింగ్ సైలిని అన్నారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఎన్‌సీసీ క్యాండెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించి, ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని గన్నవరం విమానాశ్రయాన్ని తొలిసారిగా సందర్శించినట్టు చెప్పారు. ఎయిర్ ఫోర్స్ ఎన్‌సీసీ క్యాండెట్ల ట్రైనింగ్ అద్భుతంగా జరుగుతుందన్నారు. ఎన్‌సీసీలో శిక్షణ పొందిన విద్యార్థులు ఎక్కడైనా రాణిస్తారన్నారు. ఫ్లయింగ్ శిక్షణ విద్యార్థులు ఎంతో ఆసక్తి చూపుతూ రావటం మంచి విషయమన్నారు. అధికారులు అంకిత భావంతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారన్నారు. ఎయిర్‌ఫోర్స్ ఎన్‌సీసీ అధికారులు రితిన్ మోహన్ అగర్వాల్, సీకే నాయక్, అజిత్ సింగ్ రాణీ పాల్గొన్నారు.

మున్సిపల్ డైరెక్టర్‌కు నోటీసులిస్తున్న రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆసుల రంగనాయకులు

ప్రభుత్వ రంగంలో ఇంత అలసత్వమా?

● మున్సిపల్ డైరెక్టర్‌కు వర్కర్స్ యూనియన్ నోటీసులు

విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంస్థలోనే వేతనాలు అందకపోతే ప్రైవేటు సంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన చట్టాలు ఎలా అమలవుతాయని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆసుల రంగనాయకులు, పోరుమామిళ్ల సుబ్బరాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర మున్సిపల్ కార్యాలయంలో డైరెక్టర్‌కు బుధవారం ఆందోళన నోటీసులు ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ, జీవో 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 3 నుంచి 14 వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి జూలై 15న ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట మల్యాద్రి, సమితి సభ్యులు ముబారక్, తిరుమలబాబు పాల్గొన్నారు.

టెంట్లు వేసుకుని నిరసన దీక్ష చేపట్టిన రైతు, రైతు కూలీలు

వైసీపీ నేత బినామీల క్వారీ నుంచి

మా భూములు కాపాడండి..!

● రాతి క్వారీ రోడ్డుపై టెంట్లు వేసి నిరసన దీక్ష చేపట్టిన రైతులు

● క్వారీ వాహనాల అడ్డగింత ● స్తంభించిన రాకపోకలు

కంచికచర్ల రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేత, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి బినామీలు నిర్వహించే క్వారీ నుంచి తమ భూములను కాపాడాలంటూ కంచికచర్ల మండలం పరిటాల రైతులు రాతి క్వారీరోడ్డులో రాకపోకలను స్తంభింపజేశారు. మంగళవారం సాయంత్రం నుంచి తమ ఆందోళనను చేపట్టి బుధవారానికి ఉధృతం చేశారు. రోడ్డుపైనే టెంట్ వేసి తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నిరసన ప్రదర్శన చేపట్టారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు తమ సమస్యలను కోరుతూ దీక్షకు దిగారు. తమను ఇబ్బంది పెడుతున్న క్వారీ యజమానులపై తక్షణం చర్యలు చేపట్టాలని రైతులకు పెట్టిన కేసులను ఎత్తివేయాలని కాజీలీ, సాగర్ కాలువలను పునఃరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆక్రమించుకున్న కాజీవాడు, సాగర్ కాలువపై అక్రమ నిర్మాణాలను తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు నిరసన దీక్ష విరమించేది లేదన్నారు. ముఖ్యంగా కాలుష్యం నుంచి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. రైతు రాజ్యం అని చెప్పే ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. రైతులు ఆసుల నరసింహారావు, బోడేపూడి రామారావు, ఆకుల కుటుంబరావు, వడ్డీరయ్య జమ్ముల దుర్గ, బండ్ల నాగేశ్వరరావు, మర్ల సాంబయ్య, కర్ల వెంకటేశ్వరరావు, బండ్ల నాగేశ్వరరావు, బండ్ల ఓంకారరావు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తరలింపును అడ్డుకున్న విజిలెన్స్

గూడూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తరకటూరు పాలెం గ్రామంలోని గోమతి రైసుమిల్లుపై బుధవారం విజిలెన్స్ ఎస్ఐ కృష్ణసాయి ఆకస్మిక దాడులు జరిపారు. మిల్లు ఆవరణలోని మూడు వ్యాన్లలో 221 బస్తాలకు గాను 11,050 కిలోల రేషన్ బియ్యం, సదరు రైసుమిల్లులో 55 బస్తాలకు గాను 2750 కిలోల రేషన్ బియ్యం నిల్వలున్నట్టు రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. మొత్తం 13,800 కిలోల రేషన్ బియ్యాన్ని గుర్తించి రూ.6,21,000 ఉన్నట్టు గుర్తించారు. తహసీల్దార్ డీ రాజ్యలక్ష్మి గోమతి రైసుమిల్లుకు చేరుకుని మిల్లులో అక్రమంగా నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని, ఆవరణలో రేషన్ బియ్యంతో ఉన్న వాహనాలను తనిఖీ చేసి సీజ్ చేశారు. రేషన్ బియ్యాన్ని రీ ప్యాకింగ్ చేసేందుకు సిద్ధంగా ఉంచిన ఖాళీ గోనె సంచులు, రవాణా కోసం వినియోగిస్తున్న 3 బొలెరో వాహనాలను గూడూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ ముద్రలతో ఉన్న రేషన్ బియ్యాన్ని మళ్లీ ప్రాసెస్ చేసి బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విక్రయించేందుకు రైసుమిల్లులు ప్రయత్నించినట్టు అధికారులు వెల్లడించారు.

కన్నీటి పర్యంతమైన ఎమ్మెల్యే

విస్సన్నపేట: హైదరాబాద్ ఫార్మా కంపెనీ ప్రమాదంలో పుట్రేల దక్షిణ మాలపల్లికి చెందిన రామాల శ్రీరమ్య మృతి చెందింది. బుధవారం అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శ్రీరమ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ కంటతడి పెట్టుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.

శిథిలావస్థకు వేదాద్రి ఎత్తిపోతల పథకం

● వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఐదేళ్లుగా మూతపడిన వైనం ● కూటమి ప్రభుత్వం వచ్చాక అంచనాలు పంపిన అధికారులు

● పథకాన్ని రైతులతో కలిసి పరిశీలించిన మాజీ మంత్రి ఉమా ● నిధుల కోసం సీఎంను కలుస్తానని రైతులకు ఓదార్పు

మరమ్మతులకు గురైన మోటార్లు, కంప చెట్లతో నిండిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

నందిగామ, జూలై 2(ఆంధ్రజ్యోతి): అత్యాధునిక సాంకేతికత, శక్తివంతమైన మోటార్లతో వేలాది ఎకరాలకు సాగునీరు అందించిన వేదాద్రి ఎత్తిపోతల పథకం శిథిలమైంది. రెండు దశాబ్దాల క్రితం తెలుగుదేశం ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్మించింది. ఈ తరహా పథకం రాష్ట్రంలో ఎక్కడా లేదు. మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ ఆలోచనతో ఈ పథకం రూపొందగా, నందిగామ ఎమ్మెల్యేగా గెలిచిన దేవినేని ఉమామహేశ్వరావు పట్టుదలతో దీనిని సాకారం చేశారు. రూ.14 కోట్ల వ్యయంతో 8500 ఎకరాలకు సాగునీరు అందించేలా రూపొందించారు. కొండలు, అడవుల మధ్య నిర్మించడం అసాధ్యమని అధికారులు, సొంత పార్టీ నేతలు సైతం సందేహించారు. అయినా, ఉమా ఈ పథకాన్ని యజ్ఞంలా చేపట్టి, విదేశీ సాంకేతికతతో 2300 అశ్వశక్తి గల రెండు మోటార్లను ఏర్పాటు చేశారు. ఈ మోటార్ల ద్వారా కృష్ణానది నుంచి 125 మీటర్ల ఎత్తుకు నీటిని తోడి, 420 మీటర్ల పైప్‌లైన్ ద్వారా ఎన్ఎస్‌పీ కాలువలోకి పంపి, అక్కడి నుంచి ఆయకట్టుకు చేరేలా చేశారు. మొదటి దశ పనులు జరుగుతుండగానే రెండో దశకు కూడా ఉమా అనుమతులు తెచ్చారు. 2004 ఎన్నికల్లో అధికారం మారినా, ఉమా అసెంబ్లీలో వేదాద్రి ప్రస్తావనతో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.16 కోట్ల నిధులు మంజూరు చేశారు. రాజశేఖరరెడ్డి సైతం పథకాన్ని చూసి ఆశ్చర్యపడి, ఇలాంటి పథకాలు రైతులకు మేలు చేస్తాయని, అవకాశం ఉన్న చోట నిర్మిస్తామని ప్రకటించారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ పథకం 17వేల ఎకరాలకు సాగు నీరు అందించి, రైతులను ఆర్థికంగా స్థిర పరిచింది. కానీ, కాంగ్రెస్ పాలనలో నిర్వహణ లోపాలతో పథకం క్షీణించి, నీరు అందించలేని స్థితికి చేరింది. టీడీపీ అధికారంలోకి వచ్చి, జలవనరుల మంత్రిగా ఉమా రూ.5.5 కోట్లతో మరమ్మతులు చేయించి, పథకాన్ని పూర్తి సామర్థ్యంతో నడిపించారు. అయితే, వైసీపీ అధికారంలోకి వచ్చాక, నిర్వహణకు ఒక్క రూపాయి ఇవ్వకపోవడంతో 2020 నుంచి పథకం నీరు విడుదల చేయలేకపోయింది. 4 మోటార్లు ధ్వంసమై, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంప చెట్లు నిండిపోయాయి. దీంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటలతో కళకళలాడిన ప్రాంతం సాగునీరు లేక వెలవెలబోతోంది. కూటమి అధికారంలోకి వచ్చాక, నందిగామ, జగ్గయ్యపేట ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ నిధుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ఏప్రిల్ 5న చంద్రబాబు రూ.15 కోట్ల నిధులు ప్రకటించారు. అధికారులు అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపగా, పొరపాట్ల వల్ల జాప్యం జరిగింది. 15 రోజుల క్రితం 12.50 కోట్ల అంచనాలతో ఫైలు చేరింది. 2300 అశ్వశక్తి మోటార్ల తయారీకి ఆర్డర్ ఇస్తే, కనీసం 5 నెలలు పడుతుంది. రైతులు నిధుల జాప్యంపై అసహనంతో, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. కొందరు రైతులు ఉమాను కలిసి, పథకం పరిస్థితిని ముఖ్యమంత్రికి తెలియజేయమని కోరారు. బుధవారం ఉమా రైతులతో కలిసి పథకాన్ని పరిశీలించి, దాని దుస్థితి చూసి ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది ఎకరాలకు నీరందించిన ఈ పథకం పాత సామాన్ల దుకాణంలా మారడంతో రైతులు ఆవేదన చెందారు. నిధులు ఇస్తే, ఈ ఖరీఫ్ చివరిలోనైనా నీరందించే అవకాశం ఉందని, 17వేల ఎకరాల రైతుల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు.

నిధులొస్తాయి.. పనులు ప్రారంభించండి!

● అధికారులను కోరిన మాజీ మంత్రి ఉమా

ఇచ్చిన మాట ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకుంటారని, ధైర్యంగా పనులు ప్రారంభించాలని ఎన్ఎస్‌పీ, ఐడీసీ అధికారులను మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. ఆయకట్టు రైతుల ఆహ్వానం మేరకు బుధవారం ఆయన వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. ఆయకట్టులోని వందలాది మంది రైతులతో కలిసి పథకాన్ని సందర్శించిన ఆయన మూతబడి ఉన్న స్కీము తాళాలు తీయించారు. మోటార్లను, విద్యుత్ ప్యానల్ బోర్డులను పరిశీలించి వాటి స్థితిగతులపై ఆరా తీశారు. ఖరీఫ్ ప్రారంభమౌతున్న నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని అధికారులకు సూచించారు. అక్కడ నుంచే జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడిన ఆయన నిధుల కేటాయింపు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఉమాకు తమ ఇబ్బందులు చెప్పుకున్నారు. రైతుల ఆందోళన, పథకం ఉన్న స్థితికి చలించిన ఉమా తక్షణమే పనులు చేపట్టాలని అధికారులను కోరారు. త్వరలోనే తాను సీఎం చంద్రబాబుని, మంత్రులను కలిసి నిధుల సమీకరణకు కృషి చేస్తానన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకూ అక్కడే ఉండి చేపట్టబోయే మరమ్మతు పనులకు ఆటకం లేకుండా చేశారు. ఐడీసీ ఎస్‌సీ సుకుమార్, ఎన్ఎస్‌పీ ఈఈ కిషోర్‌తో చర్యలు జరిపి పాక్షికంగానైనా పని చేయించాలని కోరారు. ఎన్ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, నందిగామ డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, మునిసిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, టీడీపీ సీనియర్ నేత ఉన్నం నరసింహారావు రైతు నేతలు నెలకుదిటి నాగేశ్వరరావు, చిరుమామిళ్ల సుబ్బారావు, ఇంటూరి సీతారామయ్య, మేకల సుధాకర్‌బాబు, గుత్తికొండ రాంబాబు, చుండు పూర్ణయ్య, ఏచూరి రాము పాల్గొన్నారు.

అబద్ధపు మాటలతో గద్దెనెక్కిన చంద్రబాబు

● కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల వైసీపీ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి

విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు అబద్ధపు మాటలతో గద్దెనెక్కారని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల వైసీపీ కో-ఆర్డినేటర్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని ఉమ్మడి కృష్ణా జిల్లా వైసీపీ ముఖ్యనేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. 2024లో చంద్రబాబును ఎవరూ నమ్మరనే ఉద్దేశంతో ప్రజలకు బాండ్ పేపర్లు ఇచ్చి మరీ నమ్మించారని ఎద్దేవా చేశారు. ఏడాది కాలంలోనే చంద్రబాబు మోసాలను ప్రజలు గ్రహించారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ విజయాన్ని ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.

బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి పాతూరికి తానా అవార్డు

విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణానికి అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్ఠాత్మక తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) అందించే విశిష్ట పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు. జూలై 3న జరిగే తానా 24వ మహాసభల్లో ఈ అవార్డు తీసుకోనున్నారు. ఆయన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించినట్టు తానా సభ్యులు తెలిపారు.

బదిలీల్లో అన్యాయం

● జేఏసీ చైర్మన్ గంటయ్య

విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న తమను అన్ని శాఖల్లో తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎండీఏ కమిషనర్ సంపత్, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపీ వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ (డబ్ల్యూఈడీఎస్) జేఏసీ చైర్మన్ బీ గంటయ్య కోరారు. బుధవారం కమిషనర్‌ను కలిసిన జేఏసీ సభ్యులు ప్రమోషన్ చానల్ విషయంలో తమకు అన్యాయం జరుగుతోందని వివరించారు. తప్పకుండా న్యాయం చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారన్నారు. కన్వీనర్ యశ్వంత్, కో-కన్వీనర్ శ్రీకాంత్, రాజశేఖర్, మాధురి, గాయత్రి పాల్గొన్నారు.

అమరావతి పనుల్లో పురోగతి పెంచాలి: ఏడీసీ చైర్‌పర్సన్

కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో రహదారుల నిర్మాణాల్లో పురోగతిని పెంచి లక్ష్యాలను అధిగమించాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) చైర్ పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డీ లక్ష్మీ పార్థసారథి అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఎన్-9, ఈ-12, ఈ-5, ఈ-7 రహదార్లను బుధవారం ఆమె పరిశీలించారు. నూరు శాతం లక్ష్యాలను అధిగమించాలన్నారు. రహదార్ల వెంబడి జరుగుతున్న మురుగునీటి కాలువలు, వరద నీటి కాలువలు, వాటర్‌లైన్లు, ఐసీటీ, పవర్ డక్టుల పనుల్లో నాణ్యతను పరిశీలించారు. ఏడీసీ ఇంజనీర్లు, గుత్తేదారు సంస్థలు, పీఎంసీల సమన్వయంతో నిర్మాణ పనుల్లో అవాంతరాలు జరగకుండా పనుల్లో వేగాన్ని పెంచాలన్నారు. అలాగే పాలవాగు, గ్రావిటీ కెనాల్ అభివృద్ధి పనులను సైతం పరిశీలించారు. ఏడీసీ చీఫ్ ఇంజనీర్ ఎస్‌ఈలు వై నర్సింహారావు, వీ శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంతలోనే.. తీరని వేదన!

● పుట్టినరోజు వేడుక అయి రెండు రోజులు అవలేదు

● అంతలోనే రోడ్డుప్రమాదంలో కుమారుడు మృతి

● జగ్గయ్యపేట గౌరవరం దగ్గర అంతులేని విషాదం

కుమారుడి మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి, ఇన్‌సెట్లో సాయి సాత్విక్ రెడ్డి (ఫైల్)

జగ్గయ్యపేట రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొడుకు పుట్టినరోజు వేడుకల కోసమని దుబాయ్ నుంచి తండ్రి వచ్చాడు. వేడుక పూర్తయ్యాక దుబాయ్ వెళ్లాడు. అంతలోనే విషాదం! ఇద్దరి పిల్లలతో కలిసి కారులో విజయవాడ వస్తుండగా మార్గమధ్యంలో టైరు పేలి జరిగిన ప్రమాదంలో కుమారుడు మృతి చెందాడు. పాపం ఆ కుటుంబం కల చెదిరింది. పుట్టినరోజు వేడుక పూర్తయి రెండు రోజులు గడవక ముందే ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కళ్లెదుటే కన్న కొడుకు విగతజీవిగా పడి ఉన్నా గుర్తించని తల్లి నా కుమారుడిని కాపాడండంటూ కన్నీరుమున్నీరైన విషాదకర ఘటన మండలంలోని గౌరవరం గ్రామం వద్ద బుధవారం జరిగింది.

హైదరాబాద్ గురునానక్ నగర్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్న జనుంపల్లి శశికళ తన ఇద్దరు పిల్లలు సాయి సాత్విక్‌రెడ్డి, సాయిశ్రీజతో కలిసి స్వయంగా కారు నడుపుకుంటూ విజయవాడ వస్తుండగా గౌరవరం గ్రామానికి వచ్చేసరికి టైర్ పగిలి అదుపు తప్పి డివైడర్ ఢీకొని పల్టీ కొట్టింది. తల్లి పక్కనే కూర్చున్న సాయి సాత్విక్ రెడ్డి (17) అక్కడికక్కడే మృతి చెందగా కుమార్తె, తల్లికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను, మృతదేహాన్ని పోలీసులు జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెదిరిన కల..!

శశికళ, శ్రీనివాసరెడ్డి దంపతులకు ఇద్దరు సంతానం. భర్తతో కలిసి దుబాయ్‌లో ఉండేవారు. పిల్లలకు ఉన్నత విద్యనందించాలనే పిల్లలతో కలిసి ఆమె ఇండియాకు వచ్చి హైదరాబాద్‌లో ప్రైవేట్ లెక్చరర్‌గా పని చేస్తూ చదివిస్తున్నారు. ఇటీవల టెన్త్ పూర్తి చేసుకున్న సాత్విక్ రెడ్డి ఇంటర్‌లో చేరగా కుమార్తె ఇంటర్ పూర్తి చేసుకుని ఇంజనీరింగ్ సీటు కోసం ప్రయత్నిస్తున్నారు. జూన్ 29న సాత్విక్ రెడ్డి జన్మదినం సందర్భంగా తండ్రి వచ్చి వెళ్లాడు. శశికళ పని మీద విజయవాడ వస్తూ ఇద్దరినీ ఇంటి వద్ద వదిలి రావటం ఇష్టం లేక తనతో పాటే తీసుకువస్తూ ప్రమాదంలో కుమారుడిని కోల్పోవటం బాధాకరమని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.

స్వర్ణాంధ్ర సాధనకు అడుగులేయాలి

● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలోని ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలని, ఆయా నియోజకవర్గాల బలాలు, బలహీనతల విశ్లేషణ ద్వారా, వృద్ధికి అవకాశమున్న అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ, నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు, వారి బృంద సభ్యులకు సూచించారు. జిల్లా, నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళికలపై కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులు, ప్రణాళికల రూపకల్పన బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలు దోహదం చేస్తాయన్నారు. ప్రస్తుతమున్న రూ.3.52 లక్షల జిల్లా తలసరి ఆదాయాన్ని 2047 నాటికి రూ.55 లక్షలకు చేర్చాలన్నది లక్ష్యమని, ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే స్పష్టమైన ప్రణాళికలతో పాటు వాటి అమలుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు.

బంగారు కుటుంబానికి ఉన్నత భవిష్యత్తు

రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఎక్కడా లేని విధంగా వినూత్నంగా పీ 4 విధానాన్ని అమలుచేస్తోందని, దీన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు కృషిచేయాలని సూచించారు. తాజాగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనేందుకు రోటరీ క్లబ్ సభ్యులు ముందుకొచ్చారని, ఇదే స్ఫూర్తితో మిగిలిన వారు ఓ మంచి చొరవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. సీపీవో వై.శ్రీలత, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జీ జ్యోతి, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ, గన్నవరం విమానాశ్రయం రోడ్డును అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీ

రహదారులపై ప్రత్యేక దృష్టి

విజయవాడ: నగరంలోని రహదారులతో పాటు గన్నవరం విమానాశ్రయం వరకున్న రహదారిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. బుధవారం కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి గన్నవరం విమానాశ్రయం వరకు రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్‌హెచ్ఏఐ అధికారులతో మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో డ్రెయిన్లలో మురుగునీరు రహదారులపై పొంగిపొర్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలుంటే యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. రాత్రిపూట పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలన్నారు. ఎక్కడా ట్రాఫిక్ సమస్య అనేది లేకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఎన్‌హెచ్‌పీడీ ఎం విద్యాసాగర్, డీపీవో పీ లావణ్య కుమారి పాల్గొన్నారు.

ముగిసిన డబ్ల్యూబీ, ఏడీబీ బృందాల రాజధాని పర్యటన

వివరాలు తెలిపిన సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు



విజయవాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృందం వరుసగా మూడో రోజు విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. వివిధ దేశాల్లో అర్బన్ గవర్నెన్స్ ప్రక్రియలో అమలవుతున్న విధానాల గురించి, ఆయా ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు పాటిస్తున్న చర్యల గురించి బ్యాంకుల బృందాల సభ్యులు సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులతో చర్చించారు. అమరావతి నిర్మాణంలో ఆయా ప్రాజెక్టుల పురోగతి గురించి డబ్ల్యూబీ, ఏడీబీ బృందానికి వివరించారు. రాజధానిలో ల్యాండ్ మోనిటైజేషన్ అంశాల గురించి వర్క్‌షాపులో జరిగిన చర్చలో సీఆర్డీఏ కమిషనర్ వివరించారు. రాజధాని నిర్మాణంలో సీఆర్డీయే ప్రాతినిధ్యం, విపత్తు నిర్వహణ కార్యకలాపాలు గురించి అడిషనల్ కమిషనర్లు జి.సూర్యసాయి, ప్రవీణ్‌చంద్, మల్లారపు నవీన్ వివరించారు. బ్యాంకుల బృందాల పర్యటన బుధవారంతో ముగియడంతో బృందంలోని సభ్యులు రాజధాని అమరావతి పనుల పురోగతిపై చర్చించారు. రాజధాని ప్రాంత నివాసితులకు అమలవుతున్న సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణకు చేపడుతున్న కార్యకలాపాలు, కార్మికులు, మహిళల భద్రతకు అమలవుతున్న చర్యలపై బ్యాంకుల బృందాలు సంతృప్తి వ్యక్తం చేసినట్టు కమిషనర్ కన్నబాబు తెలిపారు.

లొంగిపోయిన వ్యాపారి వినోద్

వన్‌టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు బంగారు ఆభరణాలు చూపిస్తానని వ్యాపారుల వద్ద బంగారు ఆభరణాలు తీసుకుని ఉడాయించిన వ్యాపారి ఏనుగుల వినోద్ బుధవారం ఓ లాయర్‌తో కలిసి వన్‌టౌన్ పోలీసులకు లొంగిపోయినట్టు తెలిసింది. కృష్ణలంకకు చెందిన వేణుగోపాల్ వన్‌టౌన్ శివాలయం వీధిలో జోషిత్ జ్యూయలరీ షాపు నిర్వహిస్తున్నాడు. అతడికి అదేవీధిలో బంగారం వ్యాపారం చేస్తున్న ఏనుగుల వినోద్ పరిచయం ఉండటంతో అప్పుడప్పుడు కస్టమర్లకు చూపించేందుకు బంగారు ఆభరణాలు వినోద్ తీసుకుని వెళుతుంటాడు. ఈ క్రమంలో గత నెల 6న వినోద్ తన వద్ద పని చేసే యువకుడిని వేణుగోపాల్ షాపు వద్దకు పంపి కస్టమర్లకు బంగారు ఆభరణాలు చూపించటానికి సుమారు 655.900 మిల్లీగ్రాముల బంగారు ఆభరణాలను తీసుకున్నాడు.

ఆరోజు, మరుసటి రోజు వినోద్ బంగారు ఆభరణాలు ఇవ్వకపోవటంతో ఆరా తీయగా అతడు షాపునకు తాళాలు వేసి ఉడాయించినట్టు గుర్తించాడు. దీంతో బాధితుడు జూన్ 20న వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వినోద్‌పై కేసు నమోదు చేశారు. అయితే వేణుగోపాల్‌తో పాటు మరికొందరి వద్ద కూడా వినోద్ బంగారు ఆభరణాలు తీసుకున్నట్లు వ్యాపారస్థులు ఆరోపిస్తున్నారు. అయితే కొందరు వ్యాపారులు నెంబరు టూ వ్యాపారం చేయటం వల్ల పోలీసులకు ఫిర్యాదు చేయలేదంటున్నారు. ఈ క్రమంలో వినోద్ కొందరు వ్యాపారస్థులకు ఐపీ నోటీసులు పంపించి ఓ లాయర్ సాయంతో పోలీసులకు లొంగిపోయినట్టు సమాచారం. పోలీసులు అతడిని విచారిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న బాధితులు ఒక్కొక్కరుగా పోలీసు స్టేషన్‌కు వెళుతున్నట్టు తెలిసింది.

ఖాతాలకు లాక్.. పోలీసుల నిర్ణయం!

● అద్విక కేసులో ఇప్పటికే ఆదిత్య ఖాతాలను ఫ్రీజ్ చేసిన కాప్స్

● ఇక ఏజెంట్ల వంతు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: వందలాది మంది నుంచి కోట్లాది రూపాయల పెట్టుబడులను వసూలు చేసి బోర్డు తిప్పేసిన అద్విక ట్రేడింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఏజెంట్లుగా వ్యవహరించిన వారి ఖాతాలను స్తంభింపజేయాలని పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన విచారణలో ఏజెంట్ల లెక్కలను తేల్చిన పోలీసులు ఎవరెవరు ఎంతెంత మొత్తంలో కమీషన్లు తీసుకున్నారన్న లెక్కలను బయటకు తీస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 42 మంది ఏజెంట్లు పెట్టుబడులు పెట్టించారు. కొంతమంది ఏజెంట్లు పెట్టుబడులను స్వీకరించి అద్వికలో మాత్రం తమ పేరున ఎంవోయూ కుదుర్చుకున్నారు.

ఇలా భారీ కమీషన్లు పొందారు. ఈ కేటగిరి ఏజెంట్ల ఖాతాలను స్తంభింపజేయాలని పోలీసులు ఒక నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే కంపెనీ ఎండీ తాడేపల్లి శ్రీవెంకట ఆదిత్యకు చెందిన ఏడు బ్యాంకు ఖాతాలను పోలీసులు స్తంభింపజేశారు. కొద్దిరోజుల క్రితం వరకు కోట్లలో ఉన్న నగదు నిల్వలు ఆదిత్యను అదుపులోకి తీసుకున్నాక వేలల్లోకి పడిపోయాయి. ఒక్కో ఖాతాలో రూ.5వేలకు మించి నిల్వలేదని గుర్తించినట్టు సమాచారం.

అధిక కమీషన్ తీసుకున్న వారికి ఝలక్

అద్విక ట్రేడింగ్ కంపెనీకి ఏజెంట్లుగా వ్యవహరించిన వారందరినీ పోలీసులు ఎన్టీఆర్ కాలనీలోని ఈఎస్ఐ రోడ్‌లో ఉన్న అద్విక కార్యాలయానికి పిలిపించి విచారిస్తున్నారు. వారి నుంచే మొత్తం ఖాతాదారులు, పెట్టిన మొత్తాల గురించి కూపీ లాగుతున్నారు. మొదట్లో అద్విక వద్దకు బైకులపై వచ్చిన ఏజెంట్లు ఆనతి కాలంలోనే ఖరీదైన కారులను కొనుగోలు చేశారన్నారు.

అసలు వారు ఎంత మొత్తంలో పెట్టుబడి పెట్టారు ఎంత కమీషన్ తీసుకున్నారని రికార్డును తయారు చేస్తున్నారు. ఈ వ్యహారంలో ఏజెంట్లకు ముట్టింది ఎంత, ఖాతాదారులకు చెల్లింది ఎంతన్న వివరాలను రూపొందిస్తున్నారు. ఇవన్నీ క్రోడీకరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసులు భావిస్తున్నారు. అప్పటి వరకు ఈ ఖాతాల నుంచి రూపాయి బయటకు వెళ్లకుండా స్తంభింపజేసి నగదు నిల్వలను యథాతథంగా ఉంచాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ఆయా బ్యాంకుల యాజమాన్యాలకు లేఖలు సిద్ధం చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	100,108, 119
చికెన్ విత్ స్కిన్	190
చికెన్ స్కిన్‌లెస్	200

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

వైద్య విద్యార్థులకు పీఆర్ ఇవ్వాలి

ధర్నాచౌక్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు పీఆర్ ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్ డిమాండ్ చేశారు. ధర్నాచౌక్‌లో బుధవారం నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతూ ఏడాదికి పైగా వైద్య విద్యార్థులు ఏపీఎంసీ చుట్టూ తిరుగుతున్నా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆందోళనలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పీఆర్ కోసం ఆందోళన చేస్తున్న వైద్య విద్యార్థులు

యోగా శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్ లక్ష్మీశ

యోగాంధ్ర విజయంలో అమరావతి ఏరోబిక్స్ కీలకం

సర్టిఫికెట్ల ప్రదానోత్సవంలో కలెక్టర్ లక్ష్మీశ

లబ్బీపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): యోగాంధ్ర-2025 ద్వారా జిల్లాలో తొమ్మిది లక్షల మందికి యోగాను చేరువచేశామని, ఈ విజయంలో అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ కీలక భాగస్వామ్యం అందించిందని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. అమరావతి యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24నుంచి జూన్ 12వరకు నిర్వహించిన ఉచిత యోగా శిక్షణ శిబిరంలో పాల్గొన్న 108మందికి సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ స్టేడియంలోని అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ప్రత్యేక యోగా శిబిరాలు నిర్వహించడంలో అమరావతి యోగా కీలకపాత్ర పోషించిందని తెలిపారు. యోగాను ప్రజల్లోకి తీసుకెళ్తున్నందుకు అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మిరియాల వెంకటేశ్వరరావు, దాసరి కాశీవిశ్వనాథ్, రిటైర్డ్ డీసీపీ హరికృష్ణ, పివీ రమణ, ఎ.లావణ్యకుమర్, అంకాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఆటో వర్కర్స్ యూనియన్ నేతలు

పాతపద్ధతిలోనే ఫిట్‌నెస్ చేయాలి

సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ డిమాండ్

గవర్నర్‌పేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆటో మోటారు వాహనాలకు పాత పద్ధతిలోనే ఫిట్‌నెస్ మాన్యువల్‌గా చేయాలని, ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా యూనియన్ సిటీ ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు, ఆర్టీవో ఆర్.ప్రవీణ్‌కు ఆటో మోటారు వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఫిట్‌నెస్ పద్ధతిని ప్రైవేట్ పరం చేయడంతో నెలలు తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. రకరకాల కారణాలు చూపి కార్మికులను వేధిస్తున్నారని ఆరోపించారు. ఫిట్‌నెస్ కోసం వెళ్లిన ప్రతిసారి రూ.800 చలానా కట్టిస్తున్నారన్నారు. కిరాయిలు మానుకుని కార్యాలయాల వద్ద కాపలా కాయాల్సి వస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు బి. రూబెన్‌కుమార్, ఎం. హనుమంతరావు, డి. కోటయ్య, ఏవీ రెడ్డి, జి. శ్రీనివాసరావు, అనీల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

డీసీటీఎం పవన్‌కుమార్‌కు అభినందన

బస్‌స్టేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (డీసీటీఎం)గా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్.పవన్ కుమార్‌ను బుధవారం ఆర్టీసీ కార్మికపరిషత్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి సమష్టిగా పనిచేద్దామన్నారు. కార్మికపరిషత్ రీజనల్ కార్యదర్శి యార్లగడ్డ రమేష్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసేందుకు కార్మికపరిషత్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ డిపో కార్యదర్శి సగ్గుర్తి ప్రభాకర్‌రావు, యూనిట్ కార్మిక పరిషత్ అధ్యక్షుడు యార్లగడ్డ విష్ణు, కార్యదర్శి పి.ఎస్.రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి...

ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైఎస్ఆర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గవర్నరుపేటలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర నాయకులు, డిపోల సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

తొలి అడుగుకు విశేష స్పందన

సుపరిపాలనపై ఇంటింటికీ ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు

పాయకాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందించే అవకాశం లభించిందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 62, 63వ డివిజన్లలో బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, ఇతర సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసి వివరాలను 'మై టీడీపీ' యాప్‌లో పొందుపరిచారు. అనంతరం ఏడాది పాలనలో అన్న క్యాంటీన్లు, సామాజిక పింఛన్ల పెంపు, తల్లికి వందనం అమలును వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనకు, కూటమి సుపరిపాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పైడి శ్రీను, జలకం రాజారావు, పైడి తులసి, లబ్బా వైకుంఠం, కోలా శ్రీను, మోత్కూరి ఖాశీం, బత్తుల కొండ, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణపురం: వైసీపీ నేతలకు కూటమి ప్రభుత్వ హామీల గురించి అడిగే అర్హత లేదని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సుపరిపాలన తొలిఅడుగు 27వ డివిజన్ దుర్గాపురం రజక వీధిలో బుధవారం ప్రారంభించారు. స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. 27వ డివిజన్ ఇన్‌చార్జి నవనీతం సాంబశివరావు, నియోజకవర్గ పరిశీలకులు దేవతోటి నాగరాజు, ఘంటా కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి మల్లంపల్లి సురేష్ , రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్.. సక్సెస్ : ఎంపీ

పాతరాజరాజేశ్వరి పేట : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని 55వ డివిజన్ వించిపేటలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను స్థానికులకు వివరించారు. సుపరిపాలనలో తొలి అడుగుకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. తల్లి వందనం, అన్నదాత సుఖీభవ త్వర్లలో ఇస్తున్నట్టు తెలిపారు. నిరుద్యోగ భృతి ఈ సంవత్సరంలోనే అందేలా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఆగస్టు 15వ నుంచి మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం, ఆటో కార్మికులకు 15 వేల రూపాయలను అందిస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నాగల్ మీరా, సయ్యద్ రఫీ, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్ పాల్గొన్నారు.

55వ డివిజన్ వించిపేటలో ఎంపీ కేశినేని చిన్ని ప్రచారం

సెంట్రల్‌లో బొండా ఉమా తదితరులు

గవర్నర్‌పేట: సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా వీఎంసీ టీడీపీ ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి బుధవారం 23వ డివిజన్‌లోని సూర్యారావుపేటలో ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, సూపర్ సిక్స్ త్వరితగతిన అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోందని వివరించారు.

విద్యాధరపురం: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేయడానికి ఇంటింటికీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 39వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కె.శివశర్మ అన్నారు. కామకోటి నగర్‌లో స్థానిక నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సాంబశివయ్య, యూనిట్ ఇన్‌చార్జి ఆర్.రవికుమార్, డివిజన్ నాయకులు ఏలూరి వెంకన్న, నక్కా కృష్ణ తదితరలు పాల్గొన్నారు.

గుణదల,: 26వ డివిజన్ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి సంక్షేమ పథకాల గురించి తెలియజేయడానికి సుపరిపాలన తొలి అడుగు పేరుతో ఇంటింటికి పాదయాత్రగా బుధవారం వెళ్లారు. చుట్టుగుంట కాకాని నగర్‌నుంచి ప్రారంభించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తోట పాండు, డివిజన్ ఇన్‌చార్జి వల్లభనేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పార్కులు అభివృద్ధి చేయాలి

● ఎమ్మెల్యే బొండా ఉమా

పాయకాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు ఆహ్లాదం పెంచేలా పార్కులను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అధికారులకు సూచించారు. రూ.42 లక్షలతో 62వ డివిజన్ ఎల్‌బీఎస్ నగర్‌లోని పార్కు, రూ. 10 లక్షలతో 63వ డివిజన్‌లోని తెలుగుతల్లి పార్కు గోడల నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు లబ్బా దుర్గ, పైడి తులసి, లబ్బా వైకుంఠం, పైడి శ్రీను, కోలా శ్రీను, బత్తుల కొండ, మోత్కూరి ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు రాజీనామా

గాంధీనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్ష పదవికి పొనుగుపాటి శ్రీనివాసరావు రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ త్వరలో తన రాజీనామాకు కారణాలను తెలియజేస్తానన్నారు. ఆయన గతంలో బీసీ నగర విభాగం అధ్యక్షుడిగా, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా, ది గాంధీ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌గా పని చేశారు.

NAVRANG A/c
GRAND GALA RELEASE FROM TOMORROW
JURASSIC WORLD REBIRTH IN 3D (IN TELUGU)
COME SEE AND ENJOY THIS MOST COLOSSAL MOVIE

తెలుగు 3D -రోజూ 4 ఆటలు
11:45 AM, 3-00 PM
6:45 PM, 9-45 PM
Online Tickets Available in " BOOK MY SHOW"

రోడ్లపై వర్షపు నీరు నిలబడనీయొద్దు

అధికారులకు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

వన్‌టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నగరంలో రోడ్లపై వర్షంనీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం నగర పర్యటనలో భాగంగా వన్‌టౌన్ ప్రకాశం బ్యారేజీ నుంచి రామవరప్పాడు రింగ్ వరకు, ఏలూరు రోడ్డు, కృష్ణలంక, రాణిగారి తోట, ఈఎస్ఐ హాస్పటల్ రోడ్డు, డెంటల్ కాలేజీ రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాణిగారితోట అన్నక్యాంటీన్‌ను పరిశీలించిన ఆయన ఆహారం నాణ్యత విషయంలో రాజీపడకుండా చూడాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ఉండాలని అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ కె.షమీ, ఇన్‌చార్జి మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల కృష్ణనాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, బయోలజిస్టు కామేశ్వరరావు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రెయిన్‌లో పూడికతీత పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

సంక్షేమ పథకాల్లో కోత అన్యాయం

సీఐటీయూ ఆధ్వర్యంలో చిట్టినగర్ సర్కిల్-1 కార్యాలయం ఎదుట నిరసన

మున్సిపల్ కార్మికుల ఆందోళన

చిట్టినగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సంక్షేమ పథకాల్లో కోత కోసి ప్రభుత్వ ఉద్యోగులుగా ఆన్‌లైన్‌లో చూపించి అన్యాయం చేసిందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ పశ్చిమ నగర గౌరవ అధ్యక్షులు బి. సత్యబాబు అన్నారు. ఆన్‌లైన్ ఆధారంగా ఉద్యోగాలు పర్మినెంట్ చేసి ప్రభుత్వ పథకాలు నిలుపుదల చేసినా అభ్యంతరం లేదన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం చిట్టినగర్ సర్కిల్-1 కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనమ్మైన అమలు చేసి రాజ్యాంగబద్ధమైన పరిపాలనగా నిరూపించుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ ఎస్టీ కార్మికులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు అమలు చేయడం లేదని, తల్లికి వందనం, ఫీజు రియంబర్స్మెంట్, పెన్షన్లు రేషన్ కార్డులు వంటివి కూడా మంజూరు చేయడం లేదన్నారు. వీఎంసీఇంజనీరింగ్ ,పార్క్స్ సెక్షన్ మెకానికులు స్ట్రీట్ లైట్స్ సిబ్బంది చేస్తున్న వేతనాల పెంపుదల కోసం సమ్మెను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మి వీరమ్మ, విజయ కుమారి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

పాయకాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఉరివేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై నున్న రూరల్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వాంబేకాలనీ ప్రాంతానికి చెందిన గుంజా వీర నాగేశ్వరరావు(30) కూలి పనులు చేస్తుంటాడు. బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. నాగేశ్వరరావు మృతికి కుటుంబ కలహాలు కారణమా ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణాకెనాల్ బ్రిడ్జి వద్ద..

రైల్వేస్టేషన్: కృష్ణాకెనాల్ బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు బుధవారం రైల్వే పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవటంతో మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి సుమారు 60 సంవత్సరాల లోపు వయస్సు ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ ముగ్గురికి గాయాలు

వన్‌టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ఆర్టీసీ డిపో నుంచి 15 మంది ప్రయాణికులతో బస్సు విజయవాడ బస్‌స్టేషన్‌కు బయలుదేరింది. కృష్ణలంక సత్యంగారి హోటల్ సమీపంలోకి వచ్చేసరికి వారధి వైపు నుంచి బస్‌స్టేషన్ వైపు వెళుతున్న 10 చక్రాల లారీ డ్రైవర్ అతివేగంగా ఆర్టీసీ బస్సు వెనుక ఢీకొన్నాడు. అక్కడి ఆగకుండా డివైడర్‌పైకి ఎక్కడంతో అదేసమయంలో బస్టాండ్ నుంచి వారధివైపు వెళుతున్న మినీ వ్యాన్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో మినీ వ్యాన్ డ్రైవర్ అరిమెల్లి వెంకటేశ్వర్లు, క్లీనర్ గొల్ల వంశీకృష్ణ, 10 చక్రాల లారీ క్లీనర్ గుడిపూడి వెంకటేశ్వర్లు గాయపడ్డారు. స్థానికులు బాధితులను 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకుని ప్రమాదానికి కారణమైన లారీ, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆర్టీసీ డ్రైవర్ మానుకొండ శ్రీనివాసన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రక్తదానం.. ప్రాణాలు కాపాడే గొప్ప కార్యక్రమం

రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్ టైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ సీతారాం

రైల్వేస్టేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రక్తదానాన్ని కర్తవ్యంగా స్వీకరించాలని రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్ టైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ ఎ.సీతారాం సూచించారు. సత్యనారాయణపురంలోని ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్‌లో బుధవారం బ్లడ్ గ్రూపింగ్, టైపింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజనల్ రైల్వే హాస్పటల్, రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఈ క్యాంప్‌ను నిర్వహించాయి. క్యాంపులో ఎ.సీతారాం మాట్లాడుతూ రక్తదానాన్ని పౌరులు తమ మానవీయ కోణంలో ఆలోచించి కర్తవ్యంగా స్వీకరించాలని కోరారు. రక్తదానం ఒక గొప్ప మార్పునకు నాంది అవుతుందన్నారు. రైల్వే ఆసుపత్రి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం విభాగం అదనపు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.జయదీప్ మాట్లాడుతూ రక్తదానానికి సరిహద్దులు లేవని, ప్రత్యక్షంగా ప్రాణాలను కాపాడే ఒక గొప్ప కార్యక్రమమే రక్తదానమన్నారు. సత్యనారాయణపురం హెల్త్ యూనిట్ సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ జి.ప్రసన్నలక్ష్మి రక్తాన్ని గ్రూపింగ్ చేసిన సర్టిఫికెట్లను అందజేశారు.

బ్లడ్ గ్రూప్ టెస్టింగ్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన లారీ యజమానుల సంఘ నేతలు

బెంజిసర్కిల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఏ మాధవ్‌ను లారీ యజమానుల సంఘ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రవాణరంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు, కోశాధికారి నాదెళ్ల కృష్ణ, ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అల్లాడ సత్యనారాయణ, కార్యదర్శి రావి శరత్‌బాబు, మాజీ ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి వజీర్, కృష్ణా డిస్ట్రిక్ట్ ట్రక్కర్స్ ఓనర్స్ సంఘం కార్యదర్శి సూరపనేని సురేష్‌లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999 AJB-235544

WANTED

» ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు సీనియర్ సిటిజెన్ లేదా గృహిణులు మరియు రిటైర్డ్ అయిన వారికి Fixed Income / PF / ESIC పెన్షన్ ఇన్కమ్ Opportunity కలదు. అర్హత : 10th ఆపైన. విజయవాడ పరిసర ప్రాంతం వారికే సంప్ర. సెల్ : 77023 96675 AJB -235373

» క్లాస్ ఇన్‌ఛార్జెస్ (M) జీ: 12K, హాస్టల్ వార్డెన్స్ (M), జీ:10K వ: 25-45, అనుభవంగలవారు కావలెను. గౌతం డిగ్రీ కాలేజ్, మోడ్రన్ సూ.మార్కెట్ ఎదురు, బెంజ్‌సర్కిల్ ✆ 88971 72345 AJB -148

PLOT FOR SALE

» ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689 AJB - 142

» కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349 AJB - 143

WANTED TEACHERS

» TEACHERS (Ladies) with U.G or P.G Qualification and good English. And Teacher for Science in High School. COASTS HIGH SCHOOL, VJA-I. Cont: 81799 90508, 92913 98877 AJB - 235543

వధువు కావలెను

» పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517 AJB- 235601

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

GST 5% Extra

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 290/- ప్రతి అదనపు లైనుకు రూ॥40/- కలర్ 30% EXTRA

1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777 మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.

పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609

పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733 గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు

✆ పశ్చిమ: 99854 09286, సెంట్రల్: 99854 11733, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు

✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604, డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు
అమరావతి (రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్ 100, 108, 119
చికెన్ విత్ స్కిన్ 190
చికెన్ స్కిన్‌లెస్ 200
నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 590

టీబీ రహిత భారత్ నిర్మాణానికి కృషి చేద్దాం

జగ్గయ్యపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): టీబీ రహిత భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తోడ్పాడాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కోరారు. పట్టణంలో టీబీపై ఆయన బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ టీబీ లక్షణాలు కనబడితే టీబీ యూనిట్‌కు వచ్చి ఉచితంగా మందులు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో టీబీ యూనిట్ అధికారి డాక్టర్ నాగరాణి, సూపర్‌వైజర్ నాగరాజు, ఏఎన్ఎంలు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, మైనేని రాధా, తాళ్లూరి సోమయ్య, కట్టా నరసింహారావు, కొఠారు సత్యనారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో సుపరిపాలన కరపత్రాలను అందజేస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. తిరుమలగిరిలో నెట్టెం రఘురామ్, శ్రీరాం తాతయ్య.. మైలవరంలో..

కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సుపరిపాలన అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీరాం తాత య్య అన్నారు. పట్టణంలో 3వ వార్డు పుట్టబజార్‌లో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్‌పై అభిప్రాయాలు తెలుసుకుని, ఏడాది పాలనపై ప్రజాభిప్రాయాలు సేకరించారు. స్థానిక సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి రానుందని తెలిపారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. అంతకుముందు ఎస్వీవీఎస్ కల్యాణ మండపంలో మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా నరసింహారావు అధ్యక్షతన క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్, కో-కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుల సమావేశంలో తాతయ్య పాల్గొని ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సమావేశంలో ముల్లంగి రామ కృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణప్రసాద్, కన్నెబోయిన రామలక్ష్మి, కటికల అనిల్, అన్వర్, అమ్మనబోయిన రాణి, గద్దె రాజ్యలక్ష్మి, కె.సూర్యప్ర కాశ్, జి.నాగేశ్వరరావు, ఖాజా పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ బుధవారం రాత్రి ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

కోకిలంపాడు(తిరువూరు) : కూటమి ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం కోకిలంపాడు గ్రామంలో కూటమి నాయకులతో కలిసి పర్యటించారు. ప్రతిఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించారు. ఆయా కుటుంబాలకు అందుతున్న పథకాలు తెలుసుకోవడంతో పాటుగా, పథకాలు అందని వారి వివరాలను, నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. నాయకులు శీలపురెడ్డి రామిరెడ్డి, కొమటి వెంకటరామారావు, తాళ్ళూరి రామారావు, ఏఎంసీ డైరెక్టర్ చెడుగొండి సరస్వతి పాల్గొన్నారు. పట్టణంలోని 19, 16 వార్డుల్లోకూటమి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

పుట్టబజార్‌లో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య.. కోకిలంపాడులో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొలికపూడి

విస్సన్నపేట : కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం అమలవుతుందని టీడీపీ రాష్ట్ర నేత నెక్కళపు వెంకటేశ్వరరావు (బద్దె) అన్నారు. విస్సన్న పేట, తెల్లదేవరపల్లి గ్రామాల్లో బుధవారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. రాయల సుబ్బారావు, రాయల రాజ, పల్లెపాం రాంబాబు, అబ్బినేని బాబు, కొంగల శ్రీనివాసరావు, అనుమోలు శివబాజి, కంభంపాటి బదిరీనాథ్, ముత్తంశెట్టి వంశీ, జమ్మిశెట్టి మధు, మేసపాం సుధాకర్, కమతం సురేష్ పాల్గొన్నారు.

గంపలగూడెం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులు వివరించేందుకు టీడీపీ, బీజేపీ ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిరువూరు ఏఎంసీ చైర్మన్ రేగళ్ల లక్ష్మి అనిత, కోట పుల్లమ్మ, చెరుకూరి రాజేశ్వరరావు, రేగళ్ల వీరా రెడ్డి, కాజ రవికుమార్, డి.వి.కృష్ణారావు, కావూరి శ్రీనివాసరావు, బుచ్చిరామయ్య, బీజేపీ నాయకులు కె.ఎం.గోపాల కృష్ణ, నేరెళ్ల యుగంధర్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

గొల్లపూడి : రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడిలో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా బుధ వారం స్థానిక నేతలతో కలిసి కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు వివరించేలా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. చేసిన మేలు చేయబోయే పనులు ప్రజలకు వివరించి ప్రజా విశ్వాసం పొందేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలన నుంచి కూటమి ప్రభుత్వం వచ్చాక వికాసం వైపు ఏపీ పయనిస్తుందన్నారు. తొలి ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిందన్నారు.

నందిగామ : కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తుందని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. బుధవారం సుపరిపాలన తొలి అడుగులో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కృష్ణా మిల్క్ యూనియర్ డైరెక్టర్ నెలకుదిటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మైలవరం : సుపరిపాలన తొలి అడుగులో భాగంగా మైలవరంలోని చంద్రబాబు నగర్‌లో టీడీపీ నేతలు ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేసి వారి సమస్యలను అడిగి తెలుకున్నారు. కార్యక్రమంలో తెలుగు యువత లంక లితీష్, సర్పంచ్ మంజు భార్గవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లెల రాధాకృష్ణ, దూరు బాలకృష్ణ, ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్, షహనా బేగం, మద్దినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట రూరల్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు వెళ్తుందని కేడీసీసీ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం అన్నారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి బుధవారం తిరుమలగిరిలో పాదయాత్ర నిర్వహించారు. ముందుగా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెట్టెం మాట్లాడుతూ ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించటం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కట్టా నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

వికాస్ విద్యార్థికి బంగారు పతకం

విస్సన్నపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కృష్ణా యూనివర్సిటీ మచిలీపట్నంలో జరిగిన స్నాతకోత్సవంలో విస్సన్నపేట వికాస్ పీజీ కళాశాలకు చెందిన పోతురాజు నాగరాణి అనే విద్యార్థిని ఎం.ఎ తెలుగు విభాగంలో 2021-23 విద్యా సంవత్సరానికి బంగారు పతకాన్ని అందుకున్నట్లు వికాస్ విద్యా సంస్థల చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా విద్యార్థిని అందుకుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చాల్లా సుధీర్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థినిని అభినందించారు.

ఆకస్మిక తనిఖీలు

రెడ్డిగూడెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రెడ్డిగూడెంలోని పెట్రోల్ పంపులను, రేషన్ దుకాణాలను తహసీల్దార్ జె.సుశీలాదేవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్ డీటీ శివ నాగరాజు, ఆర్ఐ గంధం పుల్లయ్య, వీఆర్వో జానీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

NAVRANG A/c
GRAND GALA RELEASE FROM TOMORROW
JURASSIC WORLD REBIRTH IN 3D (IN TELUGU)
COME SEE AND ENJOY THIS MOST COLOSSAL MOVIE
JURASSIC WORLD: REBIRTH (2025)
తెలుగు 3D -రోజు 4 ఆటలు
11:45 AM, 3-00 PM
6:45 PM, 9-45 PM
Online Tickets Available in " BOOK MY SHOW"

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తిరువూరు : వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.మనోజ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెత్త, ఇతర వ్యర్థాలు రోడ్డుపై వేయకుండా చెత్త సేకరించే పారిశుధ్యం కార్మికులకు అందించాలన్నారు. మన పరిసరాల్లో చెత్త ఉంటే దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుందన్నారు. వార్డుల్లో డ్రెయిన్ సమస్యఉంటే కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు.

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

కీ.శే. డా|| డోలా దేవానందం గారు
M.Sc., M.Ed., M.Phil., Ph.D.,
Lecturer in Mathematics, Govt. Degree College, Chinatalapudi
మీ మరణం మాకు తీరనిలోటు.. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తూ..
డా|| పి. విజయ్ యం.డి. విజయ హాస్పిటల్
టి. నాగేశ్వరరావు రిటైర్డ్ టీచర్
ఎస్. సూరిరాజు రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్‌హెచ్‌యం
అప్పికట్ల కుమార్ కుమార్ కోచింగ్ సెంటర్
కట్టా రవిబాబు టీచర్
డా. జె.రాముడు డిగ్రీ లెక్చరర్
పల్లెపాం ప్రవీణ్ లెక్చరర్ (వికాస్)
కొప్పుల రవికుమార్ 10టీవి రిపోర్టర్
బి. శ్రీనివాసరావు బిల్డర్
ఆర్. నరసింహారావు తెలుగు టీచర్
జె. జాషువా తెలుగు టీచర్
కలపాల విజయబాబు హిందీ టీచర్
టీచర్స్ కాలనీ షటిల్ గ్రూప్ అసోసియేషన్
ఆడిమెల్లి మల్లయ్యస్వామి అమ్మ ఎక్స్-రే లేబరేటరీ

అనధికార వ్యక్తుల వద్ద మద్యం కొనొద్దు

జగ్గయ్యపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ లైసెన్స్ పొంది రిటైల్‌గా దుకాణాల్లోనే మద్యం కొనుగోలు చేయాలని ఎక్సైజ్ సీఐ గురవయ్య కోరారు.బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ కొందరు బయట వ్యక్తులు తక్కువ ధరకు మద్యం ఇస్తామని, డిస్కౌంట్లు అని మాయ మాటలు చెప్పి నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్నారన్నారు. కల్తీ మద్యం తాగటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. తక్కువకు మద్యం అమ్మేవారు, అనుమానితుల సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబరు 14405కు లేదా 9440902452 తెలియజేయాలని కోరారు.

మైలవరం : లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. వివాహాలు, పార్టీలు, ఇతర సామూహిక సందర్భాల్లో మద్యం తగ్గించి సరఫరా చేస్తామంటే మిమ్మల్ని మోసం చేసే అవకాశం ఉందన్నారు. తక్కువ ధరలకు మద్యం విక్రయించే వ్యక్తులు నకిలీ మద్యం అమ్మవచ్చని దానివల్ల మనిషి ప్రాణహానికి దారితీస్తుందన్నారు.

కుంటముక్కల గురుకుల విద్యార్థులతో ఆస్ట్రోనాట్ జాహ్నవి

పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

జి.కొండూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టుదలతో లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థితికి రావాలని కుంటముక్కలలోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాల బాలికలకు అస్ట్రోనాట్ అభ్యాసకురాలు దంగేటి జాహ్నవి అన్నారు. బుధవారం కుంట ముక్కల గ్రామంలోని గురుకుల విద్యార్థునులతో తన అనుభావాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఏఎంవో అశోక్‌బాబు, డీసీవో మురళీకృష్ణ, సర్పంచ్ వంగూరు కుమారి, ప్రిన్సిపల్ కె.బూల్యా తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

గంపలగూడెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చెన్నవరం, చింతలనర్వలో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఏవో వల్లభనేని హరీష్‌కుమార్ వరి నారుమడులను పత్తి పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వరిలో ఇనుపధాతు లోపం నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తిలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. మల్టీకే లీటర్‌కు 5 గ్రాములు పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పున్నయ్య, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

చిట్యాల(తిరువూరు), జూలై 2(ఆంధ్రజ్యోతి): చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంను సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు అందజేశారు.స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకంలో ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను అందజేశారు. పట్టణంలోని జగన్నాథపురం కాలనీ ఎంపీయూపీ స్కూల్‌లో విద్యార్థులకు 16వ వార్డు కౌన్సిలర్ జీడిమళ్ళ సత్యవతి స్కూల్ యూనిఫాం అందించారు.

ఆశా వర్కర్ల సమ్మె నోటీసు

తిరువూరు : మండలంలోని చౌటపల్లి, రాజుగూడెం పీహెచ్‌సీల్లో విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు బుధవారం ఆయా కేంద్రాల్లో సమ్మె నోటీసు అందించారు. ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తాము సమ్మెల్లో పాల్గొంటున్నట్లు ప్రకటించడంతో పాటు, ఆరోగ్యకేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లకు తమ నోటీసులు అందించారు.

పోషక తోటలపై అవగాహన

జగ్గయ్యపేట రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గరికపాడు కేవీకేలో బుధవారం పోషక తోటల పెంపకంపై షెడ్యూల్ కులాల వారికి అవగాహన కల్గించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ అచ్యుతరాజు వివిధ రకాల తీగ, మొక్క జాతి కూరగాయలు, ఆకుకూరలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

గజలక్ష్మి అమ్మవారికి సారె

గంపలగూడెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆషాఢం మాసం సందర్భంగా తెలంగాణలోని మధిర, మర్లపాడు, ఇనగాలి గ్రామాల్లోని శ్రీనివాస భక్త బృందం బుధవారం మండలంలోని మెట్టగుట్టలోని గజలక్ష్మి అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పంది వెంకట్రావ్, వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట రూరల్ : వేదాద్రి గ్రామంలోని యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినం ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి స్వామి, అమ్మవారి వస్త్రాలను బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు ఆసక్తి కలిగిన వారు పాల్గొనాలని ఈవో సురేష్‌బాబు తెలిపారు.

నాణ్యమైన విద్యనందించాలి

జగ్గయ్యపేట రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గౌరవరంలోని జడ్పీ పాఠశాలను నందిగామ డీవైఈవో సాంబశివరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తదితర వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని సూచించారు. హెచ్ఎం సూర్యకుమారి పాల్గొన్నారు.

వైభవంగా వారాహి వారోత్సవాలు

నందిగామ రూరల్ : అనాసాగరం శివారులోని కాదంబరి శ్యామక ఆశ్రమంలో ఆషాఢమాసం సందర్భంగా వారాహి అమ్మవారి వారోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం ఆశ్రమ మాతాజీశ్రీదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, మూలమంత్ర హోమాది క్రతువులు, పంచ హారతులు నిర్వహించారు.

సుశీల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి

కుక్కడపు సుశీలకు ఘన నివాళి

విస్సన్నపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైభవ్ జ్యూయలరీ మార్ట్ అధినేత కుక్కడపు మోహన్‌రావు ధర్మపత్ని, తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు మాతృమూర్తి కుక్కడపు సుశీల ఇష్టబంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెనుగొండ రామచంద్రరావు, నెక్కళపు వెంకటేశ్వరరావు, పల్లెపాం రాంబాబు, మురుగుల ప్రసాద్, గరిమెళ్ల లోకేశ్వరరావు, కంభంపాటి బదిరీనాథ్ పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో ర్యాలీలో పాల్గొన్న ముప్పిడి నాగేశ్వర రెడ్డి

రెడ్డిగూడెంలో ఉపాధి హామీ అవగాహన ర్యాలీ

రెడ్డిగూడెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రెడ్డిగూడెంలో ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ అవగాహన ర్యాలీని బుధవారం పుర వీధుల్లో నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, ఎస్ఆర్‌పి.వి.కనకారావు, కనకపూడి ఇజ్రాయల్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఛత్రపతి విగ్రహావిష్కరణపై ఫిర్యాదు

జగ్గయ్యపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జరిగిన ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని పట్టణానికి చెందిన సోషల్ ఇంజనీర్ డి.జాన్‌పాల్ మండల లీగల్ సర్వీసెస్ అథారిటీలో బుధవారం ఫిర్యాదు చేశారు. విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రజాప్రతినిధు లు, విగ్రహ ఆవిష్కరణ కమిటీ, మునిసిపల్, ఆర్ అండ్ బీ, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ 5వ తేదీకి వేసినట్టు పిటిషనర్ తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

జగ్గయ్యపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): లేబర్‌కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న చేపట్టిన సమ్మెను కార్మికులు అంతా పాల్గొనాలని జిల్లా సీఐటీయూ కార్యదర్శి కమల పిలుపునిచ్చారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో జరిగిన సమా వేశంలో మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు పి.శారధ, హుస్సేన్,పద్మ, మదార్‌బీ, రాజ్యలక్ష్మి, ఎల్.లక్ష్మి, పి.ఎలకమ్మ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235544

PLOT FOR SALE
» ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ప్లాట్స్ 'తక్కువ' ధరలో నందిగామ దగ్గరలో, ఇళ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు & కంచికచర్ల దగ్గర ఔటర్ రింగ్ రోడ్‌కు, హైవేకి దగ్గరలో CRDA ప్లాట్స్. సెల్: 88018 03689
AJB - 142
» కంచికచర్ల - పేరకలపాడు, HYD హైవేకి & అమరావతి ORR కి దగ్గర, తారురోడ్డు ఫేస్‌తో, CRDA & పంచాయతీ ప్లాట్లు. సెల్ నెం. : 73372 04349
AJB - 143

వధువు కావలెను
» పద్మశాలి-47 సం.లు/Govt/1L/గుంటూరు, పద్మశాలి-38 సం.లు/బిజినెస్/1L/గుంటూరు, రజక-40 సం.లు/SWE/1.50/హైదరాబాద్ లేట్ వరులకు అందమైన వధువులు కావలెను. కుల పట్టింపు లేదు. వాట్సాప్: 76739 26517
AJB- 235601

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ|| 220/- ప్రతి అదనపు లైనుకు రూ|| 45/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతి ని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్థంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
మైలవరం : 99854 85777, 99854 09286
నూజివీడు : 99854 02464, నందిగామ : 99854 11620
తిరువూరు : 98498 25565, జగ్గయ్యపేట : 8919466168

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 85777, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

మద్యం అక్కడే కొనుగోలు చేయాలి: సూపరింటెండెంట్

విజయనగరం క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ శాఖ లైసెన్సు పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ బి.శ్రీనాథుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ లేని అనధికార వ్యక్తుల నుంచి మద్యం కొనుగోలు చేస్తే ప్రమాదకరమన్నారు. నకిలీ మద్యం ఆరోగ్యానికి హాని కలిగిస్తుందన్నారు. మరికొందరు మద్యం ధర తగ్గిస్తామని మోసంచేసే అవకాశం ఉందని తెలిపారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులను గుర్తిస్తే వారి వివరాలను టోల్ ఫ్రీ నెంబరు 14405 లేదా 94409 02360కు సమాచారం అందించాలన్నారు.

- ఆ దిశగానే ప్రభుత్వ పాలన
- మంత్రి సంధ్యారాణి
- శివరాంపురంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'
- ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన
- ఏడాదిలో చేపట్టిన పనులపై ప్రచారం
- ప్రజా సమస్యలపై ఆరా

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

సాలూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు బుధవారం శివరాంపురం గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులిచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ముందుగా మంత్రి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జోరు వానను సైతం లెక్క చేయకుండా ఇంటింటికీ వెళ్లారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ' గత వైసీపీ ప్రభుత్వ తీరుతో నిర్వీర్యమైన అన్ని వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిన పెడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తూ.. పరిశ్రమలు స్థాపించేందుకు శ్రమిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టింది. మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది. మారుమూల గ్రామాల్లో రహదారులు, ఇతర మౌలిక వసతులకు పెద్దపీట వేస్తోంది.' అని తెలిపారు. సర్పంచ్‌లు పంచాయతీ తీర్మానం ఇవ్వక పోవడం వల్ల శివరాంపురంలో రహదారులు, కాలువల నిర్మాణం జరగలేదన్నారు. ఈ గ్రామంలో వంతెన నిర్మాణానికి తనవంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

తేడా వస్తే సస్పెండే...

శివరాంపురం సచివాలయాన్ని (మిగతా 8వ పేజీలో...)

సాలూరు మండలం శివరాంపురంలో మంత్రి సంధ్యారాణికి హారతిస్తున్న మహిళలు

సెంటిమెంట్‌గా అదే గ్రామం నుంచి శ్రీకారం

సాలూరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సాలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు శివరాంపురం నుంచే ప్రచారం ప్రారంభిస్తారు. గతేడాది మార్చి 16న ప్రస్తుత మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సైతం అసెంబ్లీ ఎన్నికలకు ఇక్కడి నుంచే సెంటిమెంట్‌గా ప్రచార శంఖారావం పూరించారు. తాజాగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని కూడా ఆమె అదే గ్రామం నుంచి శ్రీకారం చుట్టడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

రక్తహీనత నివారణకు కార్యాచరణ

- డీఎంహెచ్‌వో భాస్కరరావు

పార్వతీపురం రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రక్తహీనత నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డీఎంహెచ్‌వో ఎస్.భాస్కరరావు ఆదేశించారు. బుధవారం తాళ్లబురిడి, పెదబొండపల్లిలో ఎనీమియా యాక్షన్ కమిటీల పనితీరును పర్యవేక్షించారు. రక్తహీనత నివారణకు ఏ విధమైన కార్యాచరణ చేపడుతున్నారు.. కమిటీ తీర్మానం, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతల వివరాలపై ఆరా తీశారు. ఏఎసీ రికార్డును పరిశీలించారు. నివేదికల్లో పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా ప్రోగ్రాం అధికారి టి.జగన్మోహన్‌రావు, డీపీఎంవో రఘుకుమార్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోరపాడు జీడితోటల్లో ఏనుగులు

7లో

వామనుడిగా జగన్నాథుడు

6లో

కబళిస్తున్న క్యాన్సర్

గంగిరేగువలస గ్రామం

- భయం గుప్పిట్లో గంగిరేగువలస, రాజ్యలక్ష్మీపురం
- ఇంతవరకు 12 మంది మృత్యువాత
- చికిత్స పొందుతున్న మరో 14 మంది
- పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేస్తే.. మరింత పెరగనున్న బాధితుల సంఖ్య
- వ్యాధి ప్రబలడానికి కారణాలేమిటో తెలియని వైనం
- ఆందోళనలో గ్రామస్థులు
- ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని విన్నపం

జియ్యమ్మవలస, జూలై2 (ఆంధ్రజ్యోతి)

జిల్లాలో కొమరాడ మండలంలోని గంగిరేగువలస, రాజ్యలక్ష్మీపురం పంచాయతీలను క్యాన్సర్ కబళిస్తోంది. రోజు రోజుకూ బాధితుల సంఖ్య పెరుగుతుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటివరకు 12 మంది మృత్యువాత పడ్డారు. మరో 14 మంది చికిత్స పొం దుతున్నారు. పూర్తిస్థాయిలో వైద్య (మిగతా 8వ పేజీలో..)

బాధిత కుటుంబాల నుంచి వివరాలు సేకరిస్తున్న వైద్యాధికారులు (ఫైల్)

కారణాలు ఏమిటో తేల్చాలి..

కొమరాడ మండలంలో గంగిరేగువలస, రాజ్యలక్ష్మీపురంలో క్యాన్సర్ ప్రబలుతుండడం ఆందోళన కలిగించే విషయం. స్పెషలిస్టుల బృందం గ్రామాలకు వచ్చి క్యాన్సర్ ప్రబలడానికి గల కారణాలేమిటో నిగ్గు తేల్చాలి.

-నంగిరెడ్డి మధుసూదనరావు, టీడీపీ నాయకుడు, రాజ్యలక్ష్మీపురం

విచారణ జరపాలి..

మా గ్రామాల్లో క్యాన్సర్ వ్యాప్తి చెందడానికి కారణం ఓ ఫ్యాక్టరీయే అని భావిస్తున్నాం. దీనిపై విచారణ చేసి వాస్తవాలు బయటకు తేవాలి.

-జి.వెంకటనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు, గంగిరేగువలస

పరిహారమివ్వాలి..

క్యాన్సర్‌తో మరణించి వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఎటువంటి ఆధారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 25లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి.

-కె.సాంబమూర్తి, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు

పర్యవేక్షిస్తున్నాం..

కొమరాడ మండల పరిధిలో గంగిరేగువలస, చినగంగిరేగువలస, స్వామినాయుడువలస, రాజ్యలక్ష్మీపురం గ్రామాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం. క్యాన్సర్ బాధితులకు చికిత్స అందిస్తున్నాం.

-టి.జగన్మోహనరావు, జిల్లా సమన్వయకర్త, ఎన్‌సీడీ అండ్ ఆర్‌బీఎస్‌కే విభాగం

ఆశావర్కర్‌ను డోలీలో ఎగువ కాషాయవలస నుంచి కొండ దించుతున్న బంధువులు

డోలీ కట్టి..
5 కిలోమీటర్లు నడిచి..

- ఆశావర్కర్‌కు అస్వస్థత
- కొండలు, రాళ్లు రప్పలు దాటి ఆస్పత్రికి చేరిన వైనం

సాలూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గిరిశిఖర గ్రామస్థులకు డోలీ మోతలు తప్పడం లేదు. అత్యవసర వేళల్లో వైద్య సేవలు పొందేందుకు కొండలు, రాళ్ల రప్పలు దాటి ఆసుపత్రికి చేరుకోవాల్సి వస్తోంది. కొన్ని గ్రామాలకు రహదారులు, పీహెచ్‌సీలు అందుబాటులో లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. సాలూరు మండలంలో గిరిశిఖర గ్రామం ఎగువ కాషాయవలసకు చెందిన ఆశా వర్కర్ కూనేటి శ్యామల జ్వరం, వాంతులు, విరేచనాలతో బుధవారం తీవ్ర అస్వస్థతకు గురైంది. మధ్యాహ్నం తర్వాత అపస్మారక స్థితికి వెళ్లిపోయింది. దీంతో ఆందోళన చెందిన బంధువులు డోలీ కట్టారు. ఆమెను అందులో కూర్చొబెట్టి.. కొండలు కోనల్ని దాటి.. ఐదు కిలోమీటర్లు నడిచి కురుకూటికి వెళ్లారు. అక్కడ నుంచి జీపును అద్దెకు (మిగతా 8వ పేజీలో...)

ప్లాస్టిక్ భూతం ప్రమాదకరం

- వినియోగానికి దూరంగా ఉంటేనే ప్రయోజనం
- లేకుంటే ప్రజారోగ్యానికి భంగం
- నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం

6లో

లక్షల వ్యయం.. లక్ష్యం దూరం

- దోమతెరల వినియోగంపై అవగాహన కరువు

8లో

సీతంపేట ఐటీడీఏకు చేరిన గిరిబజార్ వాహనం

ప్రగతి లేకుంటే
చర్యలు తప్పవ్

- గృహ నిర్మాణాలపై కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

పార్వతీపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పీఎం జన్‌మన్, ఇతర పథకాల కింద మంజూరైన గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. వారంలోగా ప్రగతి కనిపించకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. అధికారు లందరూ సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం పనికిరాదని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెలలో 300 పైగా సూర్యఘర్ యూనిట్లు స్థాపించాలని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, ఎల్‌డీఎం ఎన్.విజయ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌టీ వసూలుపై దృష్టి

జిల్లాలో జీఎస్‌టీ వసూలుపై దృష్టిసారించాలని కలెక్టర్ ఆదేశించారు. వాణిజ్య, వాణిజ్యేతర సంస్థల నుంచి శతశాతం వసూలు చేయాలన్నారు. దీనిపై డీడీవోలకు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. పలు శాఖల అధికారుల వద్ద ఉన్న జాబితాలను వాణిజ్య పన్నులశాఖకు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల నుంచి వృత్తి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. వాణిజ్య పన్నులశాఖ జాయింట్ కమిషనర్ నాగార్జున మాట్లాడుతూ.. జిల్లాలో జీఎస్‌టీ వసూళ్లు తక్కువగా ఉన్నాయని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

విద్యాలయాల నిర్వహణకు
నిధులొచ్చాయ్..

- త్వరలో హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్ల ఖాతాల్లో జమ
- ఐదేళ్లు నిర్లక్ష్యం చేసిన వైసీపీ

రాజాం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల వైసీపీ నిర్లక్ష్యానికి గురైన విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఒక్కో అడుగు వేస్తోంది. తాజాగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల నిర్వహణకు అవసరమైన నిధుల్ని విడుదల చేసింది. మరో వారం రోజుల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్ల ఖాతాల్లో జమ చేసేందుకు సమగ్రశిక్ష అభియాన్ అధికారుల ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యాలయాల్లో నెలకొన్న కష్టాలు త్వరలో తీరనుండడంతో గురువులు ఊరట చెందుతున్నారు.

పీఎంశ్రీ పాఠశాలలు మినహా..

ఉమ్మడి జిల్లాలోని పీఎంశ్రీ పాఠశాలలు మినహా పాఠశాలలు, కళాశాలల నిర్వహణకు తొలివిడతగా కాంపోజిట్ నిధుల్ని ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు కళాశాలల నిర్వహణకు ఈ మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని తొలివిడతగా 50 శాతం నిధుల్ని మంజూరు చేసింది. ఇప్పటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారాలు, బూట్లు తదితర మెటీరియల్‌తో కూడిన విద్యామిత్ర కిట్లు అందజేసింది. తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.13 వేలు వంతున నిధుల్ని జమచేసింది.

వైసీపీ హయాంలో నిర్లక్ష్యం

ఐదేళ్ల వైసీపీ పాలనలో సుద్దముక్కలు, చీపుర్లు, రసాయనాలు కొనుగోలు చేయాలంటే ఉపాధ్యాయవర్గాలు దిక్కులు చూడాల్సి వచ్చేది. అదిగో పద్దు.. ఇదిగో పద్దు....నిధులొచ్చాయి.. తీసుకోండంటూ ఉపాధ్యాయుల్ని ఊరిస్తూ, ఊదరగొడుతూ వైసీపీ హయాంలో కాలక్షేపం చేశారు. నిధులు మంజూరు చేశామంటూ ప్రకటించి సకాలంలో ఆర్థిక అనుమతులు రాక నిధుల్ని హెచ్‌ఎంల ఖాతాల్లోకి జమచేయని సందర్భాలూ లేకపోలేదు. దీంతో పాఠశాలల నిర్వహణకు అయ్యే ఖర్చులు ప్రధానోపాధ్యాయులు జేబులో నుంచి పెట్టుకున్న దుస్థితి గతంలో చోటుచేసుకుంది.

మార్గదర్శకాలివీ...

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కాంపోజిట్ గ్రాంట్ వినియోగంపై సమగ్రశిక్ష రాష్ట్ర ఉన్నతాధికారులు మార్గదర్శకాలు విడుదల చేశారు. ఆయా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా విడుదలైన నిధుల్ని కాస్త అటు ఇటుగా ఖర్చు చేయాల్సిన విధానాన్ని స్పష్టం చేశారు. సుద్దముక్కలు, తెల్లకాగితాలు, రిజిష్టర్లు, పరీక్షల నిర్వహణకు రూ.5 వేలు, ఆగస్టు 15, రిపబ్లిక్ డే నిర్వహణకు రూ.2 వేలు, విద్యుత్ బిల్లుల చెల్లింపునకు రూ.3,500, ఇంటర్నెట్ కోసం రూ.2 వేలు, జిరాక్స్‌కు రూ.2 వేలు, శానిటైజర్, ఫినాయిల్ తదితర ఖర్చుల కోసం రూ.2,500, తాగునీటికి రూ.2,500, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్వహణకు రూ.2,500 ఖర్చు చేసే వెసులుబాటు కల్పించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల నిర్వహణకు ఇచ్చిన నిధుల్లో 20 శాతం ఖర్చు చేయవచ్చు. ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలకు సంబంధించి చిన్నచిన్న మరమ్మతులు సైతం చేసుకునే వీలుంది.

సంక్షేమం.. అభివృద్ధికి సమ ప్రాధాన్యం

● విప్ జగదీశ్వరి

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న విప్ తోయక జగదీశ్వరి

కురుపాం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేసిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. కురుపాంలో గల గాంధీనగర్, నెయ్యిలవీధి, నాయుడు వీధి తదితర ప్రాంతాలలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి.. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలు తెలుసుకుని.. పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో మిగిలిన వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

రాజానగర్ కాలనీలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బేబీనాయన

వర్షంలోనూ 'తొలిఅడుగు'..

బొబ్బిలి/బొబ్బిలి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి 8వ వార్డు రాజానగర్ కాలనీలో ఎమ్మెల్యే బేబీనాయన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓ పక్క వర్షం కురుస్తున్నప్పటికీ.. ఆయన ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను వివరించారు. తల్లికివందనం కార్యక్రమం కింద ఎంతమంది బడిపిల్లలు ఉంటే అంతమందికీ రూ.15 వేలు చొప్పున చెల్లించారని తెలిపారు. అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరించామని చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనా తీరును వివరించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, నాయకులు బొత్స అప్పలు, వెలగాడ వాసు, కింతలి బంగార్రాజు, డిబ్బ గోపి, కాకల వెంకటరావు, బొబ్బాది తవిటినాయుడు, రాయపరెడ్డి భాను, వింతాడ రవి తదితరులు పాల్గొన్నారు. బొబ్బిలి మండలం [illegible] గ్రామంలోనూ సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బేబీనాయన, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అల్లాడ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు

రాష్ట్ర అభివృద్ధే సీఎం లక్ష్యం..

పార్వతీపురం రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెట్టుకున్నారని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బుధవారం బంటువానివలస గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కరపత్రాలను ప్రజలకు ఎమ్మెల్యే అందించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రతినెలా ఒకటో తేదీన తెల్లవారుజామునే ఇంటింటికీ పింఛను పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ.1000 పింఛను పెంచడానికి ఐదేళ్లు కాలయాపన చేసిందన్నారు. ఉచిత గ్యాస్ పంపిణీ, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బోను దేవిచంద్ర మౌళి, అఖిల శివ, డాక్టర్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

కొండకరకాంలో...

విజయనగరం రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విజయనగరం నియోజకవర్గంలోని కొండకరకాంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. సామాజిక పింఛన్ల పెంపు, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు ఇప్పటికే అమలయ్యాయన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అదే అన్నదాతా సుఖీభవ పథకం అమలు చేయనున్నట్టు సీఎం చంద్రబాబు ప్రకటించారన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన, ఉద్యోగ అవకాశాలు నిరంతర ప్రక్రియని అన్నారు. విజయనగరం నియోజకవర్గ పరిశీలకుడు వీరేష్ చంద్రదేవ్, టీడీపీ మండల నాయకులు బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, వేచలపు శ్రీనివాసరావు, రాజేష్‌వర్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి..

చీపురుపల్లి, జులై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. గుణిదాంలో బుధవారం సాయంత్రం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గడచిన ఏడాది కాలంలో ప్రజల కోసం అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ నిర్వహించామన్నారు. పదవులు పోతే తప్ప వైసీపీ నాయకులకు ఉత్తరాంధ్ర ప్రజలు గుర్తుకు రారని ఎద్దేవా చేశారు. కల్తీ మద్యాన్ని నిలిపివేశామని, హక్కుదారులకు నష్టం కలిగించే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల్ని ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, మొగసాల రమేష్, మహంతి అప్పలనాయుడు, కలిశెట్టి సత్యనారాయణ, తమ్మిన అమ్మారావు, దంతులూరి వర్మరాజు, బైరెడ్డి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఉత్తమ పాలన..

నెల్లిమర్ల/పూసపాటిరేగ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉత్తమ పాలన అందిస్తోందని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ 6వ వార్డు, పూసపాటిరేగ మండలం కనిమెళ్ల గ్రామంలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు అమలు చేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15న ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లంక అప్పలనాయుడు, బైరెడ్డి నాగేశ్వరరావు, విసనగిరి అప్పారావు, బైరెడ్డి కల్యాణ చక్రవర్తి, రాజగిరి వాసు, పూసపాటిరేగ మండల టీడీపీ అధ్యక్షుడు మహంతి శంకరరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు, చందక ఆనంద్, మహంతి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న బంగార్రాజు, రవిశేఖర్

అభివృద్ధికి ప్రభుత్వ కృషి..

రాజాం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పొనుగుటి వలసలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి.. వెళ్లి ఏడాది పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆ వివరాలను ఐటీడీపీ యాప్‌లో నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్థికంగా లోటుపాట్లను సవరించడమే కాకుండా ప్రజా సంక్షేమం వైపు వేగంగా అడుగులు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నంది సూర్యప్రకాశరావు, శాసపు రమేష్‌కుమార్, పిల్లా సత్యంనాయుడు, గార గున్నంనాయుడు, జీటీ నాయుడు. గురవాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, శాసపు రాజేష్‌కుమార్, బట్న సూర్యనారాయణ పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

సమ్మె విరమించాలని నోటీసు అందజేస్తున్న కమిషనర్

సమ్మె విరమించండి

● లేకుంటే చర్యలు తప్పవు

● ఇంజనీరింగ్ సిబ్బందికి నోటీసులు

రాజాం రూరల్, జులై 2 (ఆంధ్రజ్యోతి): 'ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే సమ్మె విరమించుకొని... విధుల్లో చేరండి. లేకపోతే తదుపరి చర్యలు తప్పవని' జిల్లాలోని విజయనగరం, రాజాం, బొబ్బిలి, నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్లు సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి స్పష్టం చేశారు. ఈనెల 1న శిబిరాల వద్దకు వెళ్లి సమ్మె విరమించుకోవాలని, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సున్నితంగా చెప్పిన కమిషనర్లు బుధవారం సమ్మెలో పాల్గొన్న సిబ్బందిని పిలిపించి.. ఒకటో నెంబర్ నోటీసులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమ్మె విరమించుకోకపోతే తదుపరి చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని కార్పొరేషన్‌తో పాటు రెండు మున్సిపాలిటీలు, నెల్లిమర్ల నగర పంచాయతీలో సుమారు 300 మంది సిబ్బంది సమ్మెబాట పట్టారు. ఫలితంగా అత్యవసర సేవలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. తాగునీటి సరఫరా పూర్తిస్థాయిలో జరగడం లేదు. వీధిలైట్ల నిర్వహణ అధ్వానంగా మారింది. ఫలితంగా మున్సిపల్ కమిషనర్లపై ఒత్తిడి పెరిగింది. దీంతో సమ్మె విరమింపజేసేందుకు కమిషనర్లు ప్రయత్నాలు ప్రారంభించారు. మున్సిపల్ టెక్నికల్, నాన్ టెక్నికల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది డిమాండ్లు పరిష్కరించే దిశగా మంత్రులు చర్యలు ప్రారంభించారని కమిషనర్లు చెబుతున్నారు. ప్రజల ఇక్కట్లను దృష్టిలో ఉంచుకుని సమ్మె విరమించాలని కోరుతున్నారు.

నోటీసులకు భయపడేది లేదు..

మున్సిపల్ ఇంజినీరింగ్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం దొడ్డిదారిన కమిషనర్లతో నోటీసులు ఇప్పించడం దురదృష్టకరం. కమిషనర్లు నోటీసులు ఇచ్చినంత మాత్రాన భయపడేది లేదు. అధికారులను అడ్డం పెట్టుకుని వెనక్కి రపించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే... సమ్మెను మరింత తీవ్రతరం చేస్తాం.

-రామ్మూర్తినాయుడు, గౌరవ అధ్యక్షుడు, ఐక్యసంఘాల వేదిక

ప్లాస్టిక్ భూతం.. ప్రమాదకరం

● వినియోగానికి దూరంగా ఉంటేనే ప్రయోజనం ● లేకుంటే ప్రజారోగ్యానికి భంగం

● నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం

రాజాం, జూలై 2 (ఆంధ్రజ్యోతి)

ప్లాస్టిక్.. ఇప్పుడు ప్రతి వస్తువులోనూ ఇమిడిపోయింది. మన నిత్యవసర వస్తువుగా మారిపోయింది. కానీ అదే మన మనుగడకు పెనుముప్పుగా పరిణమిస్తోంది. వివిధ రకాల క్యాన్సర్లకు, ఇతర వ్యాధులకు కారణమవుతుందని తెలిసినా ప్లాస్టిక్‌ను నియంత్రించడంలో విఫమలవుతున్నాం. దీని వాడకంతో వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. పట్టణాల నుంచి పల్లెల వరకు దీని ప్రభావం ఉంటోంది. అక్షరాస్యులు అధికంగా ఉండే నగరాలు, పట్టణాల్లో సైతం ప్లాస్టిక్‌ను అధికంగా వాడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం సందర్భంగా దీని వల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం.

పరిమితికి మించి వినియోగం..

ఉమ్మడి జిల్లాలో విపరీతంగా ప్లాస్టిక్ వినియోగం పెరిగింది. కూరగాయల మార్కెట్లు, కిరాణా దుకాణాలు, చిరు వ్యాపారులు, పండ్ల దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లు తదితర చోట్ల విచ్చల విడిగా ప్లాస్టిక్ సంచులను వాడుతున్నారు. వ్యాపారులు సైతం వాటిని యథేచ్ఛగా ఇస్తున్నారు. జిల్లాలో విజయనగరం నగర పాలక సంస్థ, బొబ్బిలి, రాజాం, సాలూరు, పార్వతీపురం మునిసిపాల్టీలు, పాలకొండ, నెల్లిమర్ల నగర పంచాయతీల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు కొంతకాలం పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆ తరువాత మరచిపోయారు.

విజయనగరం జిల్లాలోని 4 ప్రధాన పట్టణాల్లో రోజుకు 99,183 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతోంది. అందులో 175 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉంటోంది. పార్వతీపురం మన్యం జిల్లాలోని మూడు పట్టణాల్లో 32,412 మెట్రిక్ టన్నుల చెత్త, 55 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉంటోంది.

మూడేళ్ల కిందటి నుంచి నిషేధం..

కేంద్ర అటవీ, పర్యావరణశాఖ ఆదేశాల మేరకు 2022 జూలై 1 నుంచి ప్లాస్టిక్ వినియో గాన్ని నిషేధించారు. 120 మైక్రాన్ల కవర్లు, ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, అమ్మకం, వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది. ప్లాస్టిక్‌తో తయారుచేసే స్టిక్స్, ఇయర్ బడ్స్, జెండాలు, ఐస్‌క్రీం పుల్లలు, క్యారీ బ్యాగ్స్, సిగరెట్ ప్యాకెట్లు, చెంచాలు, 100 మైక్రాన్ల కంటే తక్కువ కలిగిన పీవీసీ బ్యానర్ల వంటివి వాడకూడదు. కానీ ఇదెక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. వాడి పాడేసిన ప్లాస్టిక్ సంచులు, థర్మాకోల్, ప్లాస్టిక్ సీసాలతో మురుగు కాలువలు, డంపింగ్ యార్డులు నిండిపోతున్నాయి. మురుగునిలిచి.. దోమలకు ఆవాసంగా మారుతోంది.

పాలిథిన్‌తో ప్రమాదం..

పాలిథిన్ వెయ్యి సంవత్సరాలైనా మట్టిలో కలవదని సంబంధిత నిపుణులు చెబుతారు. కూరగాయలు 5 నుంచి నెల రోజుల్లో కలిసిపోతాయి. అరటి తొక్క 24 రోజుల్లో, చెరకు పిప్పి 30 నుంచి 60 రోజుల్లో మట్టిలో కలిసిపోతుంది. కాగితపు కవర్ 20 రోజుల నుంచి ఐదు నెలలలోపు..దూది నెల రోజుల నుంచి ఐదు నెలలలోపు కలుస్తుంది. దారం 3 నుంచి 14 నెలలు, కమలాపండు తొక్క ఆరు నెలలు, ఆకులు ఏడాది, సిగరెట్ పీక ఏడాది నుంచి 12 ఏళ్లు, లెదర్ షూ 25 నుంచి 45 ఏళ్లు, నైలాన్ గుడ్డ 30 నుంచి 40 సంవత్సరాలు, అల్యూమినియం డబ్బాలు 80 నుంచి 100 సంవత్సరాల్లో మట్టిలో కలుస్తాయి. పాలిథిన్ మాత్రం 1000 సంవత్సరాలు పడుతుంది. ఇది పర్యావరణానికి అత్యంత ముప్పు కలిగిస్తుందని అంటున్నారు.

ప్రతి ఒక్కరి బాధ్యత..

ప్లాస్టిక్ అనేది ఒక మహమ్మారి. ప్రతి మనిషి జీవితంలో ప్రవేశించింది. దీనిని పారదోలడం అందరి బాధ్యత. లేకుంటే మనిషికి భవిష్యత్ ఉండదు. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించి ప్లాస్టిక్‌ను మనకు మనమే నిషేధించాలి. వస్త్ర ఉత్పత్తులు, గుడ్డ సంచులు, జ్యూట్ ఉత్పత్తులను ఉపయోగించుకుంటే చాలా మంచిది.

-ఆర్వీజే నాయుడు, పర్యావరణ ప్రేమికుడు, రాజాం

వామనుడిగా జగన్నాథుడు

జగన్నాథ రథోత్సవాలలో భాగంగా స్వామి వారు వివిధ అవతారాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. బుధవారం వివిధ ప్రాంతాలలో వామనావతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో జగన్నాథుని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు చేశారు.

-ఆంధ్రజ్యోతి బృందం

పాలకొండలో వామనావతారంలో జగన్నాథుడు



జియ్యమ్మవలస: చినమేరంగిలో..

పార్వతీపురం టౌన్: పార్వతీపురంలో..

సాలూరులో..

పూర్తయ్యేదెప్పుడు?

- రెండేళ్లుగా సాగని అదనపు భవన నిర్మాణం
- విద్యార్థులకు తప్పని ఇక్కట్లు
- ఇదీ.. గరికివలస ఉన్నత పాఠశాల దుస్థితి

గుర్ల, జూలై2 (ఆంధ్రజ్యోతి): గరికివలస జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అదనపు భవన నిర్మాణానికి అతీగతి లేకుంది. రెండేళ్లుగా అటు చూసే నాథుడే కరువయ్యారు. పాఠశాలలో వసతి సమస్య నేపథ్యంలో గరికివలస-కింగువ సరిహద్దు ప్రాంతంలో సుమారు 2 ఎకరాల్లో భవన నిర్మాణాలకు మూడేళ్ల కిందట ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.49 లక్షల అంచనా వ్యయతో ఇక్కడ నాలుగు గదుల భవన నిర్మాణానికి అప్పటి పాలకులు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఎన్నికలు సమీపించడం, రాజకీయ పరిణామాలు మారిపోవడంతో భవన నిర్మాణం నిలిచింది. ఎక్కడికక్కడే భవన నిర్మాణ సామగ్రిని సైతం వదిలేశారు. చాన్నాళ్లుగా భవనం అసంపూర్తిగా వదిలేయడంతో రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి.వాస్తవంగా గరికివలసలో ఉన్నత పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి తగ్గట్టు వసతి లేదు. ఈ సమస్యను స్థానికులు పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించారు. అయితే ప్రస్తుతం పాఠశాల కొనసాగుతున్న చోట అదనపు భవన నిర్మాణాలకు అవకాశం లేకపోవడంతో గరికివలస-కింగువ సరిహద్దు ప్రాంతంలో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అయితే నేటికీ ఆ భవనాలు పూర్తికాలేదు. అవి ఎప్పుడు పూర్తవుతాయో తెలియని దుస్థితి నెలకొంది. ఇకనైనా పాఠశాల అదనపు భవన నిర్మాణాలు పూర్తి చేయాలని స్థానికులు కోరారు.

తుప్పుపట్టిన ఇనుప గజాలు

అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణం

అధికారులకు నివేదించాం..

గరికివలస జడ్పీ ఉన్నత పాఠశాల అదనపు భవనం అసంపూఇర్త నిలిచిన విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లాం. మరోమారు ఈ విషయాన్ని తెలియజేసి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపడతాం.

-భానుప్రకాశ్, ఎంఈవో, గుర్ల

కళాతో ఎమ్మెల్యే లలితకుమారి

కళాకు శుభాకాంక్షలు

శృంగవరపుకోట రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): చీపురుపల్లి ఎమ్మెల్యే కళావెంకటరావుకు ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాంప్రసాద్ దంపతులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రాజాంలోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.

నేడు హోం మంత్రి రాక

పూసపాటిరేగ, జూలై2 (ఆంధ్రజ్యోతి): మండలంలో కొప్పెర్ల పంచాయితీలో కోనాడ జంక్షన్ వద్ద గురువారం నిర్వహించనున్న అగ్నిమాపక కేంద్రం శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర హోం శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత హాజరు కానున్నారని ఎంపీడీవో రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. ఆమెతో పాటు జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే లోకం నాగమాధవి హాజరవుతారని పేర్కొన్నారు.

మండల పరిషత్‌లో తనిఖీ

వేపాడ, జూలై2 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటరామన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు పనితీరు, కార్యాలయ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుపై పరిశీలనకు వచ్చినట్టు తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆదేశించామన్నారు.

డెంగ్యూపై అవగాహన ర్యాలీ

కొత్తవలస, జూలై2 (ఆంధ్రజ్యోతి): డెంగీ మాసోత్సవాల సందర్భంగా వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలోని తుమ్మికాపల్లిలో బుధవారం వైద్యాధికారి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సీజన్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎల్.సత్యారావు, కామేశ్వరి, జ్యోతి, వెంకటలక్ష్మి, జగదీశ్వరి, విజయలక్ష్మి, దత్తి లక్ష్మి, 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జునోసిస్ దినోత్సవం

గరివిడి, జూలై2 (ఆంధ్రజ్యోతి): గరివిడి పశు వైద్య కళాశాలలో బుధవారం జునోసిస్ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల డీన్ ఎం.శ్రీను ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రొఫెసర్ నాగమల్లిక, అని సుప్రియ, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పరుగులు

రేగిడి, జూలై2 (ఆంధ్రజ్యోతి): టీడీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు గురువాన ధనంజయ్, క్లస్టర్ ఇన్‌చార్జి చల్ల భుజంగరావు అన్నారు. బుధవారం సంకిలి, ఉంగరాడ గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కర్రి రమణ, గంగు కృష్ణారావు, నారు జనార్దనరావు, బింగి శ్రీరామ్మూర్తి, బైరి వెంకట్రావు పాల్గొన్నారు.

కూటమితో అభివృద్ధి

దత్తిరాజేరు, జూలై2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మండలంలోని విజయరాంపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు మిత్తిరెడ్డి ఈశ్వరరావు, బోడసింగి సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లూరి సత్యారావు, సీనియర్ నాయకులు మంత్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

గోరపాడు జీడితోటల్లో ఏనుగులు

సీతంపేట రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోరపాడు సమీపంలో గజ రాజులు సంచరిస్తున్నాయి. బుధవారం గ్రామ సమీపంలో ఉన్న జీడితోటల్లో ఏనుగుల గుంపు సంచరించినట్టు స్థానికులు తెలిపారు. పెద్దపెద్ద ఘీంకారాలు చేస్తూ... జీడిచెట్లను నాశనం చేశాయని వాపోయారు. ఏనుగుల గమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అటవీ శాఖ బీట్ అధికారి దాలినాయుడు తెలిపారు. ఏనుగులు సంచరిస్తున్న గోరపాడు, చినబగ్గ, మోహన కాలనీ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని వివరించారు.

జీడితోటల్లో సంచరిస్తున్న గజరాజు

మెరుగైన సేవలు అందించండి

విజయనగరం రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): ఖాతాదారులు, రైతులకు మెరుగైన సేవలు అందించాలని విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున సూచించారు. బుధవారం స్థానిక వీటీ అగ్రహారంలోని డీసీసీబీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. బ్యాంకు ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీశారు. బ్రాంచ్ పరిసరాలు అధ్వానంగా ఉన్నాయని, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. రైతులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థిక సేవలు అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. డిపాజిట్లను పెంచాలన్నారు. ఇతర బ్యాంకులకు దీటుగా సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో జీఎం వాసు, డీజీఎం ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న చైర్మన్ నాగార్జున

రాజధానికి జిందాల్ నిర్వాసితులు

శృంగవరపుకోట రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): జిందాల్ నిర్వాసితులు బుధవారం అమరావతిలోని ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ను కలిశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. భూములు ఇచ్చి సర్వం కోల్పోయి రోడ్డున పడ్డామని వివరించారు. ఇప్పుడు జిందాల్ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి తమకు రావాల్సిన ప్రయోజనాలు ఇవ్వకుండా పనులు చేయడం బాధ కలిగిస్తోందన్నారు. తాము పరిశ్రమలను వ్యతిరేకించలేదని, తమకు దక్కాల్సిన ప్రయోజనాల కోసం అడిగితే తమపై పోలీసులు జులుం ప్రదర్శిస్తున్నారన్నారు. దాడులు కూడా చేస్తున్నారని వాపోయారు. తమకు రాజ్యాంగం కల్పించిన ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ వద్దకు వెళ్లి భూములను వెనక్కి ఇప్పించాలని కోరారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న జిందాల్ నిర్వాసితులు

అందరికీ వైద్య పరీక్షలు

విజయనగరం రింగురోడ్డు, జూలై2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వజనాసుపత్రిలోని చర్మవ్యాధుల విభాగంలో రోగులు అందరికీ వైద్యం అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ అప్పలనాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'అక్కడ వైద్యం దూరం' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. వ్యాధి తీవ్రతను అనుసరించి రెండు మీటర్ల దూరంలో కూర్చోబెట్టాల్సి వస్తుందన్నారు. రోగుల చర్మం నుంచి చీము, స్రావాలు వస్తాయన్నారు. ప్రతిరోజు 50 నుంచి 120 మంది రోగులు చర్మవ్యాధి విభాగానికి వస్తున్నారని, వీరందరికీ చికిత్స చేసి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నామన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తున్నామన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మంచి పనులు గుర్తించుకోండి

గజపతినగరం, జూలై2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన మంచి పనులను ప్రజలు గుర్తించుకోవాలని ఏఎంసీ చైర్మన్ పి.వి.వి.గోపాల రాజు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం కొత్తశ్రీరంగరాజపురంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు మక్కువ శ్రీధర్, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, పార్టీ నాయకులు శీరంరెడ్డి రామ్‌కుమార్, ప్రదీప్‌తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

భోగాపురం, జూలై2 (ఆంధ్రజ్యోతి): అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడంతో సంతోషంగా ఉన్నారని టీడీపీ మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ అన్నారు. రావాడలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా, లేదా ఆరా తీశారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నెరవేర్చడమే ధ్యేయం

గుర్ల, జూలై2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ మాట నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం ఇదేనని బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ వెన్నె సన్యాసినాయుడు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎస్‌ఎస్‌ఆర్‌పేటలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు సీహెచ్.మహేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో చీపురుపల్లి బీసీ సెల్ కార్యదర్శి దాసరి శివప్రసాద్,సర్పంచ్ ఎరకమ్మ, కె.శ్రీరాములు, కిలారి సూర్యనారాయణ, గోవింద్, పిల్లా అప్పలనాయుడు ఉన్నారు.

ఏడాది పాలన అద్భుతం

డెంకాడ, జూలై2 (ఆంధ్రజ్యోతి): ఏడాది ఎంతో అద్భుతమైన పాలన ప్రజలకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని నెల్లిమర్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు అన్నారు. బుధవారం మండలంలోని దొడ్డుబాడువలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాన్నిఆయన తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లె భాస్కరరావు, విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి రంగరాజు, ఆబోతుల ప్రవీణ్, దంతులూరి చిరంజీవిరాజు, చింతపల్లి రామ్మూర్తి, చందన అప్పారావు పాల్గొన్నారు.

గ్రామాల్లో సదుపాయాలు కల్పిస్తాం

గంట్యాడ, జూలై2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మం త్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మధుపాడలో రెండు రోడ్లను విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసిఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామస్థుల 30 ఏళ్లనాటి కలను నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామస్థుల ఇబ్బందులను దూరం చేయడానికి విశాఖ కార్పొరేషన్ సహకారంతో రహదారిని నిర్మించామన్నారు. మరో రెండు కిలోమీటర్ల రోడ్డును త్వరలో పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, తహసీల్దారు నీలకంఠేశ్వరరావు, ఎంపీడీవో రమణమూర్తి, టీడీపీ నాయకులు కొండపల్లి కొండలరావు, భాస్కరనాయుడు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యంత్రాలతో సాగు రైతులకు లాభసాటి

డెంకాడ, జూలై2 (ఆంధ్రజ్యోతి): యంత్రాలతో వరి సాగు రైతులకు లాభసాటిగా ఉంటుందని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. సింగవరంలో బుధవారం పిట్ట శ్రీనివాసరావు పొలంలో వరి నారు తయారీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ విధానంలో సాగు చేస్తే రైతులకు 6 నుంచి 7 బస్తాల అధిక దిగుబడి వస్తుందన్నారు. సాగు ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, మండల పార్టీ అధ్యక్షుడు పల్లె భాస్కరరావు, పాణిరాజు, పిట్ట అప్పారావు, లింగం రమేశ్, దాడిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

31 మంది ఆర్పీలకు ట్యాబ్‌లు

రాజాం, జూలై2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం 31 మంది ఆర్పీలకు ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారతకు ప్రాధాన్యమిస్తోందన్నారు. గ్రామీణ, పట్టణాల్లోని మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. స్వయం సహాక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలను అందజేస్తోందని వివరించారు.

ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోండ్రు

పేదరిక నిర్మూలనకు పి-4

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు పి-4ను ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. బుధవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీవో ఆశయ్య అధ్యక్షతన పి-4పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమం చేపడుతోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు రాజశేఖర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, వంగా వెంకటరావు, పిల్లా సత్యంనాయుడు, శాసపు రమేశ్‌కుమార్, ఎస్‌వీ రమణ, కోటి, శ్రీను, మడ్డు హరి తదితరులు పాల్గొన్నారు

పారిశుధ్యంపై దృష్టి సారించండి

భోగాపురం, జూలై2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జడ్పీ సీఈవో బి.వి.సత్యనారాయణ సూచించారు. బుధవారం రామచంద్రపేట, తోటపల్లిల్లో ఆయన పారిశుధ్య పనులను పరిశీలించారు. చెత్త సేకరణ, చెత్త సంపద తయారీ కేంద్రాలకు తరలించడం తదితర వాటిపై పారిశుధ్య సిబ్బందితో మాట్లాడారు. తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఆయనతో పాటు ఎంపీడీవో కిశోర్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో గాయత్రి, కార్యదర్శి వి.పుష్పలత ఉన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న సీఈవో

విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలి

గుర్ల, జూలై2 (ఆంధ్రజ్యోతి):విద్యార్థులు జిల్లాలో విద్యా విషయంలో ప్రథమ స్థానంలో నిలవాలని డీఈవో మాణిక్యాలనాయుడు అన్నారు. బుధవారం గుజ్జింగివలస, పాలవలస జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యా విషయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థి బాగా చదువుకోవాలని మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు భానుప్రకాశ్, శ్రీనివాసరావు, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

ఎస్టీ సెల్ ఏర్పాటు చేయండి

రోగులతో మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ చైర్మన్

విజయనగరం రింగురోడ్డు, జూలై2 (ఆంధ్రజ్యోతి): సర్వజనాసుపత్రి (జీజీహెచ్), ఘోషాసుపత్రుల్లో ఎస్టీ సెల్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు ఆదేశించారు. బుధవారం ఆయన సర్వజనాసుపత్రి, ఘోషాసుపత్రిలను సందర్శించారు. సర్వజనాసుపత్రిలో అవుట్ పేషెంట్ విభాగం, జనరల్ వార్డు, సర్జరీ విభాగం, ఐసీయూ, రేడియాలజీ, సిటీ స్కాన్ విభాగాలను తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గర్భిణులు, బాలింతలతో మాట్లాడి, ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిరోజు సుమారు 1,500 మందిఅవుట్ పేషెంట్స్, 4,800 మందికి వివిధ రకాలైన వైద్య పరీక్షలు ఇక్కడ జరుగుతున్న నేపథ్యంలో అందుకు తగిన పారా మెడికల్ సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరతానన్నారు. ఆయనతో పాటు డీఎంహెచ్‌వో డాక్టర్ జీవనరాణి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, ఘోషాసుపత్రి హెచ్‌వోడీ డా.అరుణ శుభశ్రీ, డీసీహెచ్‌ఎస్ డా.పద్మశ్రీ రాణి ఉన్నారు.

గిరిజన విద్యార్థి ఆరోగ్యంపై ఆరా

●నెల్లిమర్ల: మలేరియాలో బాధపడుతూ విజయనగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెల్లిమర్ల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి మున్నా ఆరోగ్యంపై ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్‌డీవీజీ శంకరరావు ఆరా తీశారు. విద్యార్థి చికిత్స పొందుతున్న ఆసుపత్రికి బుధవారం డాక్టర్ శంకరరావు వెళ్లి విద్యార్థితో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఆయనతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్రి సూర్యనారాయణ ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

బొబ్బిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలిలోని బండారు వీధికి చెందిన కరగాని పద్మ(46) బుధవారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఇళ్లల్లో పని చేసుకుని జీవిస్తున్న ఆమె తన ఇంట్లో తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడి ఉంది. స్థానికులు గుర్తించి ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతిచెందినట్లు నిర్ధారించారు. ఇంట్లో కత్తిపీటపై పడి పద్మ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు చెబుతుండగా, ఎవరో హత్య చేసినట్లుగా అక్కడి పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికులు అనుమానిస్తున్నారు. బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి, ఎస్ఐ రమేశ్ ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. విజయనగరం నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించారు. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, ఆమె ఎలా మృతి చెందిందన్న విషయమై ఇంకా నిర్ధారణకు రాలేదని భవ్యారెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సీహెచ్‌సీలోని మార్చురీకి తరలించారు. మృతురాలికి భర్త పైడిరాజు ఇద్దరు కుమారులు ఉన్నారు.

పద్మ(ఫైల్)

30 గొర్రెల మృతి

వేపాడ, జూలై2 (ఆంధ్రజ్యోతి): రామస్వామిపేటలోని ఊర మెట్ట చరియలు విరిగిపడటంతో 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఐదు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో గొర్రెలను రాత్రి వేళల్లో ఉంచేందుకు అనుకూలమైన చోటు లేకపోవడంతో గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పత్రి బాలకృష్ణ వాటిని ఊర మెట్టపై బస చేశాడు. అయితే మంగళవారం రాత్రిమెట్ట చరియలు విరిగిపడటంతో దాంతో పాటు గొర్రెలు జారి క్వారీ గోతిలో పడ్డాయి. దాంతో అక్కడికక్కడే గొర్రెలు మృతి చెందాయి. దీంతో బాలకృష్ణ లబోదిబోమంటున్నాడు. ఈ ఘటనతో గొర్రెల కాపరికి సుమారు రూ.3.60 లక్షలకు వరకూ నష్టం వాటిల్లినట్టు అంచనా. ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు కోరాడు. విషయం తెలుసుకున్న బొద్దాం పశు వైద్యాధికారి అనీల్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మెట్ట చరియలు జారిపడటంతో మెట్టపై ఉంచిన గొర్రెలు జారి క్వారీ గోతిలో ఒక్క దానిపై ఒకటి పటంతో ఊపిరి ఆడక మృతి చెంది ఉంటాయని తెలిపారు. గొర్రెల మృతిపై పశువైద్యాధికారి ఇచ్చిన నివేదికను కలెక్టర్‌కు నివేదిస్తామని తహశీల్దార్ జె.రాములమ్మ తెలిపారు.

మృతి చెందిన గొర్రెలు

ఇంటిలో చోరీ

గజపతినగరం, జూలై2 (ఆంధ్రజ్యోతి): గజపతినగరం రైల్వే కాలనీలో తాళం వేసిన ఇంటిలో బుధవారం చోరీ జరిగింది. ఎస్ఐ కె.కిరణ్‌కుమార్ నాయుడు తెలిపిన వివరాల మేరకు.. రైల్వే కాలనీకి చెందిన పాండ్రంకి పార్వతి నాలుగు రోజుల కిందట హైదరాబాద్‌లోని కుమార్తె ఇంటికి వెళ్లారు. దాంతో ఇంటి తాళాలు పగులగొట్టిన దొంగలు బీరువాలోని అర కేజీ వెండి వస్తువులు, రూ.10 వేలు నగదు అపహరించారన్నారు. బాధితురాలి కుమారుడు గణేశ్ ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేశామన్నారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోండి

విజయనగరం క్రైం, జూలై2 (ఆంధ్రజ్యోతి): సీనియర్ జర్నలిస్టు ఎంఎంఎల్ నాయుడుపై దురుసుగా ప్రవర్తించిన టూటౌన్ ఎస్ఐ మురళీపై చర్యలు తీసుకోవాలని మీడియా సంఘాల ప్రతినిధులు బుధవారం ఎస్పీ వకుల్ జిందాల్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గతనెల 27న పూల్‌బాగ్ అయ్యప్పనగర్‌లో ఓ రిటైర్డ్ అధికారిపై దుండగులు దాడి చేసిన ఘటనపై ఎస్ఐ మురళీ విచారణకు వచ్చిన సమయంలో న్యూస్‌ను కవరేజ్ చేసేందుకు వచ్చిన ఎంఎంఎల్ నాయుడు పట్ల ఎస్ఐ అనుచితంగా ప్రవర్తించారన్నారు. దానిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఎస్ఐపై విచారణ చేస్తున్నామన్నారు. ఎస్పీని కలిసిన వారిలో యూనియన్ నాయకులు శివప్రసాద్, జి.కోటేశ్వరరావు, శివశంకర్ తదితరులున్నారు.

వినతిపత్రం అందజేస్తున్న మీడియా ప్రతినిధులు

విద్యుదాఘాతంతో గేదెలు, పెయ్యి మృతి

శృంగవరపుకోట రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కర్రివాని వీధిలో విద్యుదాఘాతానికి గుర్తై రెండు పాడి గేదెలు, పెయ్యి బుధవారం మృతి చెందాయి. బాధితుడు వేముల వెంకటరమణ మాట్లాడుతూ కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు తమ కల్లం సమీపంలోని విద్యుత్ స్తంభం పడిపోవడంతో కరెంట్ తీగ తగిలి పశువులు మృత్యువాత పడ్డాయని ఆవేదన చెందాడు. ఈ విషయంపై తహసీల్దార్, విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. నష్టపరిహారం ఇప్పించాలని కోరాడు.

నిర్దేశించిన జోన్‌లో విక్రయాలు

విజయనగరం రింగురోడ్డు, జూలై2 (ఆంధ్రజ్యోతి): నగరంలో నిర్దేశించిన జోన్‌లో మాత్రమే వీధి విక్రయాలు సాగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య చిరు వ్యాపారులకు సూచించారు. బుధవారం కొంతమంది తోపుడు బండ్ల వర్తకులు ఆయన్ని కార్యాలయంలో కలిశారు.వ్యాపారాలను యథావిధిగా కొనసాగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య నగర క్రమబద్ధీకరణ చర్యల్లో భాగంగా నూతన విధానాలను అవలంబిస్తున్నామన్నారు. నగరంలో రెడ్‌జోన్, అంబర్‌జోన్, గ్రీన్‌జోన్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎవరినీ ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశం లేదని కమిషనర్ స్పష్టం చేశారు.

బంద ఆక్రమణకు యత్నం

శృంగవరపుకోట రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఔర బందను ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారని ఆయకట్టుదారులు బుధవారం స్థానిక న్యాయాధికారి కనకదుర్గ, తహసీల్దార్ శ్రీనివాసరావులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు అవనాపు ముత్యాలు, వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ వేలాది ఎకరాలకు ఈ బంద ఆధారమన్నారు. దీన్ని ఆక్రమించేందుకు గట్టును కూల్చేపనులు మొదలుపెట్టారన్నారు. దాన్ని ఆక్రమించాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గట్టును కూల్చిన దృశ్యం

జోనల్ విధానానికి సహకరించాలి

విజయనగరం రింగురోడ్డు, జూలై2 (ఆంధ్రజ్యోతి): నగరంలో త్వరలో ఏర్పాటు కానున్న జోనల్ విధానానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య కోరారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ట్రాఫిక్, వన్, టూటౌన్ ఎస్ఐలు, ప్రణాళికా విభాగం అధికారులతో పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, ఎస్ఐలు భాస్కరరావు, గణేష్, మురళీ, టీపీవో అప్పలరాజు, టీపీఎస్ అనిత పాల్గొన్నారు.

మంచికి మద్దతుగా నిలవాలి

మెంటాడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మండల టీడీపీ అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు అన్నారు. బుధవారం మండలంలోని కేబీ వలస, ఇద్దనవలస గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించి మద్దతుగా నిలవాలని కోరారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం నెరవేర్చుతోందని అన్నారు.కార్యక్రమంలో పల్లి సింహాద్రి, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

● జిల్లా ఉప వైద్యాధికారి పద్మావతి

గొట్టివలసలోని ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న పద్మావతి

గరుగుబిల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్య సేవలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ కేవీఎస్ పద్మావతి హెచ్చరించారు. బుధవారం మండలంలోని గొట్టివలస ఉపకేంద్రాన్ని తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రస్తుత వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశంఉండడం వల్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామస్థాయిలో గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులకు మెరుగైన సేవలందించాలన్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. రక్తహీనతకు గురికాకుండా ఉండేందుకు అవసరమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. బృందాలు ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరాలు అధికంగా ఉంటే వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు.అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట డాక్టర్ ఎస్.సంతోష్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూపై అప్రమత్తత అవసరం

● డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో విజయపార్వతి

ర్యాలీని ప్రారంభిస్తున్న విజయపార్వతి

సీతంపేట రూరల్,జూలై 2(ఆంధ్రజ్యోతి):డెంగ్యూపై అప్రమత్తత అవసరమని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో పి.విజయపార్వతి తెలిపారు.బుధవారం సీతంపేటలో డెంగ్యూ నివారణ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞచేయించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డెంగ్యూపై ప్రతిఒక్కరూ అవగాహనకలిగిఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంవో సత్యనారాయణ,దోనుబాయి పీహెచ్‌సీ వైద్యాధికారి భానుప్రతాప్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి జె.మోహనరావు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

సీతానగరం, జూలై2(ఆంధ్రజ్యోతి):గ్రామల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాని డీఎల్‌పీవో నాగభూషణం, డీపీవో కొండలరావు కోరారు.దోమల నివారణకు పారిశుధ్యపనులు చేపట్టాలని తెలిపారు. బుధవారం మండలంలోని అంటిపేట గ్రామన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడుతూ ఇళ్లముందు, వీధుల్లో చెత్తకుప్పలను వేయకుండాచెత్తబుట్టలు,ప్లాస్టిక్‌కవరులో వేసుకొని చెత్తబండిలో వేయడంవల్ల దోమలు కొంతమేర నివారించవచ్చని తెలిపారు.దోమలనివారణకు గ్రామాల్లో మందు పిచికారీ చేయంచాలని ఆదేశించారు. అనంతరం వాటర్ ట్యాంకును పరిశీలించారు. అలాగే కాశీపేటలో డీపీవో పరిశీలించారు. ఆయనతోపాటు ఎంపీడీవో ఎంఎల్ఎన్‌ప్రసాదరావు, ఈవోపీఆర్డీ కేకే కూమర్‌వర్మ పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో లోపాలుంటే చర్యలు

గరుగుబిల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి):పంచాయతీల పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఇన్‌చార్జి ఎంపీడీవో ఎన్.అర్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో ఎల్.గోపాలరావు తెలిపారు. బుధవారం మండలంలోని పెదగుడబ,రాయిందొరవలస, చినగుడబ పంచాయతీల్లో అవగాహనకల్పించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురవడంతో తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉండడంతో క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. రక్షిత పథకాల ప్రాంతాల్లో శుభ్రపరచాలన్నారు. ఇళ్ల నుంచి సేకరించిన తడి, పొడి చెత్తలను సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో లోపాలు ఉన్నట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

కురుపాం,జూలై2 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు ఎటువంటి రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టికాహారం సక్రమంగా తీసుకోవాలని రావాడ రామభద్రపురం పీహెచ్‌సీ వైద్యాధికారి చీకటి శంకరరావు కోరారు. బుధవారం కురుపాంసచివాలయంలో రక్తహీనత నివారణ కమిటీ(ఎనిమియా యాక్షన్ కమిటీ) సమావేశంజరిగింది. ఈసందర్భంగా శంకరరావు మాట్లాడుతూ వైద్యసిబ్బంది రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారికి ఐరన్ మాత్రలు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గర్భిణులకు హెచ్‌బీ టెస్టులు చేసి రక్తహీనత ఉన్నవారికి ప్రత్యేక శద్ధ వహించి పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీ ప్రత్యూశ, ఏఎన్‌ఎంలు పద్మ, నిర్మల పాల్గొన్నారు.

గుమ్మిడిగెడ్డ పనులు వేగవంతం చేయాలి

కురుపాం, జూలై2(ఆంధ్రజ్యోతి):గుమ్మిడిగెడ్డ ప్రాజెక్టు పనులు వేగవంతంగా చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ కోరారు. బుధవారం పార్వతీపురంలో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు కలిశారు. ఈసందర్భంగా గుమ్మిడిగెడ్డ ప్రాజెక్టు విస్తర్ణ పనులపై చర్చించినట్లు తెలిపారు.

40 లీటర్ల సారా స్వాధీనం

కురుపాం, జూలై2(ఆంధ్రజ్యోతి): కురుపాం రెల్లివీధిలో అక్రమంగా సారా అమ్ముతున్న పోరాపు అరవింద్‌ను అరెస్టు చేసి 40 లీటర్లు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాసరరావు తెలిపారు. ఆయనకు సారా సరఫరా చేస్తున్న రాయిపిల్లి ప్రవీణ్ కుమార్ తప్పించుకుని పారిపోయినట్లు చెప్పారు. వీరిద్దరిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. అరవింద్‌కు కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు.

లేబర్‌కోడ్లు రద్దు చేయాలి

జియ్యమ్మవలస. జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆశావర్కర్లకు కనీస వేతనం అమలుచేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. బుధవారం కొమరాడలో ఆశావర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూఈ నెల తొమ్మిదో తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఆశావర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, చట్టబద్ధమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, సంక్షేమపథకాలు వర్తింపజేయాలని, రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యంకల్పించాలని కోరారు.

టంకాల కుటుంబానికి పరామర్శ

పాలకొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్, బీజేపీ నాయకులు టంకాలదుర్గారావు కుటుంబసభ్యులను తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి పరామర్శించారు. దుర్గారావు ఇటీవల మృతిచెందిన విషయం విదితమే.ఆమెవెంట తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్లు సనపతి శేఖర్ పాత్రుడు, సత్తిబాబు, జనసేన నాయకులు ఉన్నారు.

టీడీపీ మండలాధ్యక్షుడిగా వేణుగోపాల్‌నాయుడు

మక్కువ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): టీడీపీ మండలాధ్యక్షుడిగా గుల్ల వేణుగోపాలనాయుడుమంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదేశాలు మేరకు రెండోసారి బాధ్యతలు స్వీకరిస్తున్నారు. పార్టీ నాయకులు ఆయన్ను అభినందించారు.

నేడు మంత్రి పర్యటన

ఇంటింటికి తెలుగుదేశం, సుపరిపాలనతో తొలి అడుగు కార్య క్రమంలో భాగంగా మండలంలోని దుగ్గేరు, మార్కొండపుట్టిల్లో మంత్రి గుమ్మడి సంధ్యారాణి గురువారం పర్యటించనున్నట్టు పార్టీ మండలాధ్యక్షుడు గుల్ల వేణుగోపాలనాయుడు బుధవారం తెలిపారు.

అచ్చెపువలస వద్ద దెబ్బతిన్న వంతెన రెయిలింగ్

మరమ్మతులు లేక.. శిథిలావస్థకు చేరి

● ఏమరపాటుగా ఉంటే పొంచి ఉన్న ప్రమాదం ● ఇదీ అచ్చెపువలస వద్ద తోటపల్లి ఎడమ కాలువపై పరిస్థితి

వీరఘట్టం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అచ్చెపువలస వద్ద తోటపల్లి ఎడమ కాలువపైన ఉన్న వంతెన వద్ద ప్రమాదం పొంచిఉంది. దశాబ్దాల కిందట నిర్మించిన వంతెన పిల్లర్లపై ఏర్పాటుచేసిన రెయిలింగ్‌కు కనీస మరమ్మతులు లేకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. ఇక్కడ ఏపాటి ఏమరపాటుగా ఉన్నా కాలువలోకి జారిపోయే ప్రమాదముందన్న ఆందోళన నెలకొంది. వంతెన నిర్మించిన సమయంలో ఇరువైపులా రక్షణ సిమెంట్‌తో పిల్లర్లపై రెయిలింగ్ నిర్మించారు. ఈ వంతెన మీదుగా అక్కివరం, ములలంక, గాదెలంక తదితర గ్రామస్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనాల తోపాటు ఆటోలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీనికితోడు తర్వాత రెయిలింగ్‌పై నుంచి రాకపోకలు సాగించే వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు.తక్షణమే ప్రజాప్రతినిధులు, నీటిపారుదలశాఖ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

లక్షల వ్యయం.. లక్ష్యం దూరం

● దోమతెరల వినియోగంపై అవగాహన కరువు

సీతంపేట రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సీతంపేట ఏజెన్సీలో మలేరియా నిర్మూలనకు లక్షల రూపాయలు వ్యయం చేస్తున్నా ప్రభుత్వం లక్ష్యానికి చేరుకోలేకపోతోంది. ప్రధానంగాగిరిజనుల్లో అవగాహన లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ, చిత్తశుద్ధి లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ప్రధానంగా లక్షలాది రూపాయలు వెచ్చించి ఏటా కొనుగోలు చేస్తున్న దోమతెరలు వాలీబాల్ నెట్లగాను, పంట పొలాలకు రక్షణగా వినియోగిస్తున్నారు. సీతంపేట ఏజెన్సీలో వర్షాకాలంలో దోమకాటు వల్ల ఏటా మలేరియా జ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో దోమకాటు నుంచి రక్షణకు ఏటా తెరలను పంపిణీ చేస్తున్నారు. సక్రమంగా వినియోగించాల్సిన దోమతెరలను కొందరు గిరిజనులు అవగాహన లేకపోవడం, అధికారుల నిరక్ష్యంవల్ల పంట రక్షణకు, ఆహార పదార్థాలు ఎండబెట్టడానికి, చేపలు పట్టేందుకు వలలుగా వినియోగిస్తున్నారు. తాజాగా ఏజెన్సీలోని దిగువసార గ్రామంలో కొందరు గిరిజనయువకులు దోమతెరను వాలీబాల్ ఆడుకునేందుకు నెట్‌గా వినియోగిస్తున్నారు. తక్షణమే దోమతెరల వినియోగంపైఅధికారులు అవగాహన కల్పించాలని గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

దిగువసారలో వాలీబాల్ నెట్‌గా దోమతెరను వినియోగిస్తున్న దృశ్యం

కబళిస్తున్న క్యాన్సర్

(ఐదో పేజీ తరువాయి)

పరీక్షలు చేస్తే బాధితుల సంఖ్య మరింత పెరగనుంది. కాగా గ్రామాల్లో ఒకరి తర్వాత ఒకరు క్యాన్సర్ బారిన పడుతుండడంతో ఎప్పుడు ఎవరు బలైపోతారో అన్న భయం గ్రామస్థులను మరింత కుంగదీస్తోంది. వైద్యాధికారులు సర్వే చేసి బాధితులకు చికిత్స అందిస్తున్నా పరిస్థితి అదుపులోకి రావడంలేదు. అసలు ఆ రెండు పంచాయతీల్లోనే క్యాన్సర్ ప్రబలడానికి గల కారణాలను ఎవరూ స్పష్టంగా చెప్పలేకపోతున్నారు.

ఇదీ పరిస్థితి..

● కొమరాడ మండలం గంగిరేగువలస పంచాయతీ పరిధిలో చినగంగిరేగువలస, స్వామినాయుడువలస, గంగిరేగువలస గ్రామాల్లో క్యాన్సర్ కారణంగా గత పదేళ్లలో పది మంది వరకు చనిపోయారు. వారిలో దొనక మురళీ (24), దీసరి కళావతి (42), అజ్జాడ లక్ష్మి (45), ద్వారపురెడ్డి గౌరునాయుడు (45), రావాడ గంగమ్మ (45), కోడి మన్మధరావు (48), బగ్గం కళ్యాణి (50), గంగునాయుని చిన్నమ్ముడు (50), దత్తి ఆదినారాయణ (50), దీసరి చిన్నమ్మి (60)లు ఉన్నారు. ఆ పంచాయతీకి చెందిన గుంట్రెడ్డి ఉమామహేశ్వరరావు, మరిశర్ల మహాలక్ష్మి, కర్రి గౌరమ్మ, బూడిద అనిల్, గంట చిన్నమ్మలు, గుడ్లె హేమలత, డొంకాడ సత్యం, ఏగిరెడ్డి పద్మ, దాసరి లక్ష్మమ్మ, కేతిరెడ్డి వసంత, డొంకాడ సత్యవతిలు కాన్సర్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు.

● కంబవలస పంచాయతీ రాజ్యలక్ష్మీపురంలో క్యాన్సర్ బారిన పడి గత రెండేళ్లలో ఇద్దరు చనిపోయారు. బర్ల శ్రీను, నాలి కాళి మృత్యువాత పడగా.. పొట్నూరు రాము, బొట్ట సూరప్పమ్మ, బొట్ట లక్ష్మి, బొట్ట సుమతి క్యాన్సర్ చికిత్స పొందుతున్నారు.

ఆ ఫ్యాక్టరీయే కారణమా?

గంగిరేగువలస, చినగంగిరేగువలస, స్వామినాయుడువలస, రాజ్యలక్ష్మీపురం గ్రామ ప్రజలే ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఓ ఫ్యాక్టరీ వల్లే వ్యాధి ప్రబలుతుందని ఆయా ప్రాంతవాసులు భావిస్తున్నారు. కాగా ఈ సమస్యను వారు గతంలో చాలాసార్లు కలెక్టరేట్ గ్రీవెన్స్ దృష్టికి తీసుకెళ్లినా.. ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. ఇప్పటివరకు ప్రజాప్రతినిధులు, అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల్లో సర్వే చేసి తగు చికిత్స అందిస్తున్నారు. అయినప్పటికీ బాధితుల సంఖ్య పెరుగుతుండడం గ్రామస్థులను కలవరపెడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

(5వ పేజీ తరువాయి)

మంత్రి సందర్శించారు. అధికారులతో కాసేపు మాట్లాడారు. వాటర్ ట్యాంకు శుభ్రం చేయకపోవడానికి గల కారణమేమిటని పంచాయతీ కార్యదర్శి రోహిణిని ప్రశ్నించారు. పంచాయతీ నిధులతో వాటర్ ట్యాంకు శుభ్రం చేయాలని, ప్రజలకు సురక్షిత నీటిని అందించాలని సూచించారు. కాలువల్లో పూడికలు తీయించాల న్నారు. వర్షాలు జోరుగా కురుస్తున్నందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉంద న్నారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు అప్రమ త్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలని సూచిం చారు. అంగన్‌వాడీలు విధులు సక్రమంగా నిర్వహించాలని, లేకుంటే సస్పెండ్ తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్పీభంజ్‌దేవ్, ఏఎంసీ చైర్మన్ సూర్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు పరమేశు, పట్టణ అధ్యక్షుడు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

డోలీ కట్టి.. 5 కిలోమీటర్లు నడిచి..

(5వ పేజీ తరువాయి)

తీసుకున్నారు. దాని ద్వారా సాలూరు ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యులు స్పందించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉంది.

ఎగువ కాషాయవలసతో మరికొన్ని గిరిశిఖర గ్రామాల కోసం కొండ దిగువన ఉన్న కురుకూటిలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని సీపీఎం నేత శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామారావు కోరారు. సుదూరంగా తోణాం పీహెచ్‌సీకి గిరిశిఖర గ్రామాలన్నీ మ్యాపింగ్ అయ్యి ఉన్నాయని తెలిపారు. దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో గిరిజనులకు డోలీ మోతలు తప్పడం లేదన్నారు. అదేవిధంగా గిరిశిఖర గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

● పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

టీడీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురంరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టిసారించాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. బుధవారం బుంటువానివలస పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

●బెలగాం, జూలై 2(ఆంధ్రజ్యోతి: పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వా ములు కావాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పిలుపునిచ్చారు. పార్వతీపు రంలోని ఓ పాఠశాలలో బుధవారం నిర్వహించిన క్లీన్ ఇండియా- గ్రీన్ ఇండియా కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో మొక్కలు నాటారు.

70 కుటుంబాలు టీడీపీలో చేరిక

పార్వతీపురం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):సీతానగరం మండలంలోని బుజ్జి గ్రామానికి చెందిన 70 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి.ఎమ్మెల్యే విజయచం ద్ర పార్వతీపురంలో క్యాంప్ కార్యాలయంలో కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎన్నికల హామీల అమలుకు చర్యలు

● బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు

నాగూరులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న మధుసూదనరావు

గరుగుబిల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి):ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఇచ్చిన హామీలను దఫదఫాలుగా అమలుపరిచేందుకు చర్యలు చేపడుతున్నారని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు తెలిపారు. తమ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. బుధవారం మండ లంలోని నాగూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇం టింటికివెళ్లి పథకాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో హామీలు ఇచ్చినా అమలుపర్చని పరిస్థితి నెలకొం దన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆర్థికలోటు ఉన్నా సంక్షేమ పథకాలకు అవసరమైన నిధులు సమకూరుస్తున్నారని తెలిపారు.

●భామిని, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):పార్టీలో ఎన్ని అంతర్గత విభేదాలు సమన్వయంగా పనిచేయాలని అరకు పార్లమెంట్ పరిశీలకుడు హర్షవర్ధన్ ప్రతాప్ కార్యకర్తలకు సూచించారు. పసుకుడిలో ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్య క్రమం ప్రారంభించారు. కార్య క్రమంలో పాలకొండ నియోజకవర్గ పరిశీలకులు శివ్వాల సూర్యనారాయణ, పడాల భూదేవి, ఢిల్లీశ్వరరావు, రవీం ద్రబాబు, రవినాయుడు, జగదీష్, ఆనదరావు, గోవిందరావు పాల్గొన్నారు.

సకాలంలో సరుకులు పంపిణీ చేయాలి

గుమ్మలక్ష్మీపురం, జూలై 2 (ఆంధ్రజ్యో తి): సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీచేయాలని పార్వతీపురంజీసీసీ డివిజనల్ మేనేజర్ జె.రామారావు కోరారు. బుధవారం గుమ్మలక్ష్మీపురం గిరిజన సహ కార సంస్థ బ్రాంచిపరిధిలోని తాడికొండ, ఇరిడి రస్తాకుంటూబాయి తదితర డిఆర్ డిపోలు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డిపోల్లో లోటుపాట్లును సరిదిద్దాలని కోరారు.

అనధికారికంగా మద్యం కొనుగోలు చేయవద్దు

గరుగుబిల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అనధికార వ్యక్తుల నుంచి మద్యం కొనుగోలు చేయవద్దని సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.పద్మావతి సూచించారు.బుధవారం గరుగుబిల్లిలో విలేకరులతో మాట్లాడుతూ లైసెన్స్‌పొందిన రిటైల్ మద్యందుకాణాల నుంచే మద్యం కొనుగోలు చేయాలన్నారు. అనధికార వ్యక్తుల నుంచి కొనుగోలు చేసిన మద్యం నకిలీది కావచ్చని,వీరి నుంచి కొనుగోలు చేయడం ప్రమాదకరమని తెలిపారు. వివాహాలతో పాటు సామూహిక వేడుకలకు పురస్కరించుకుని తగ్గింపు ధరలకు సరఫరా చేస్తామని మోసం చేసే పరిస్థితులు అధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

సీతంపేట చేరిన గిరిబజార్ వాహనం

సీతంపేట రూరల్,జూలై 2(ఆంధ్రజ్యోతి):ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు నాణ్యమైన నిత్యవసర సరుకులను అందించేందుకు ప్రభుత్వం గిరిజన బజార్ వాహనాలు ఏర్పాటు చేసింది. గిరిజన ప్రాంతంలో వారపుసంతలకు వచ్చే గిరిజనులు నాణ్యమైన సరుకులు పొందలేకపోవడంతో పాటు మోసాలకు గురవుతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం గిరిబజార్ వాహనాలను తీసుకువచ్చింది. మొదటివిడతలో ప్రయోగాత్మకంగా సాలూరు, సీతంపేట ఐటీడీఏల పరిధిలో ఈ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చారు.బుధవారం ఈ గిరిబజార్ వాహనం సీతంపేట ఐటీడీఏకు చేరుకుంది.గిరిజనులకు నాణ్యమైన,సరసమైన ధరలకు ఈ వాహనం ద్వారా నిత్యవసర సరుకులు విక్రయించనున్నారు.

నీటి సమస్య పరిష్కరించాలి

గుమ్మలక్ష్మీపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి):భద్రగిరిఏకలవ్య గురుకుల పాఠ శాలలో నీటి సమస్యను పరిష్కరించాలని సిబ్బంది కోరారు.ఈ మేరకు బుధవారం భద్రగిరి గురుకుల జూనియర్ కళాశాలనుపార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీవాస్తవ పరిశీలించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌ను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏకలవ్య గురుకుల పాఠశాలను కూడా పీవో సందర్శించారు. ఆయన వెంట తహసీల్దార్ శేఖర్ ఉన్నారు.

భామినిలో టేకు దుంగలు సీజ్

భామిని, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భామినిలో అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను రెవెన్యూ సిబ్బంది మంగళవారం రాత్రి సీజ్‌చేశారు. అనంతరం బత్తిలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తరలింపునకు మాకు పర్మిట్‌ఉందని సదరువ్యక్తి తహసీల్దార్ ఎన్.శివన్‌నారాయణకు వివరించారు. ఆ చెట్లు కోతకు అనుమతులు లేకపోవడంతో 23 టేకు చెట్లు కటింగ్ చేసినట్లు గుర్తించి మూడువేలు జరిమానా వేసినట్టు తహసీల్దార్ తెలిపారు. టేకు దుంగలు బత్తిలి ఎస్ఐఅప్పారావుకు అప్పగించారు. పోలీసుల అదుపులో వ్యాన్, దుంగలు ఉన్నాయి.

హామీలు అమలుచేయాలి

పాలకొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈనెల ఎనిమిదో తేదీన సబ్ కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నా విజయవంతంచేయాలని సీపీఐనాయకులు ద్వారపూడి అప్పలనాయుడు,మురళీమోహన్, అప్పలనాయుడు కోరారు. పాలకొండలో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీగ్రామీణప్రాంతంలో మూడుసెంట్లు, పట్టణం ప్రాంతంలో రెండుసెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయడమే కాకుండా ఇంటి నిర్మాణా నికి యూనిట్ కాస్ట్ పెంచుతామని ఎన్నికల ముందు హామీఇచ్చిందని తెలిపారు.

వేతనాల పెంపుపై హర్షం

గుమ్మలక్ష్మీపురం,జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో 20 ఏళ్లుగా పనిచేస్తున్న 1650 మంది ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయలు వేతనాలను ప్రభుత్వం పెంచడంపై ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల సంఘాల నాయకులు బాలన్న, కె.వెంకటరావు, నాగేశ్వరరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం తాము వెట్టిచాకిరి చేశామని గిరిజన గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల ఉపాధ్యాయులకు 16000, లెక్చరర్లకు రూ.18 వేలు చొప్పున మాత్రమే వేతనాలు ఇచ్చే వారని పేర్కొన్నారు.

నేడు నీటి సరఫరా నిలిపివేత

సాలూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): సాలూరు పురపాలకసంఘం ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో పై నుంచి బురదనీరు వస్తోంది. దీంతో గురువారం నీటిసరఫరా నిలిపివేస్తున్నట్టు ఇన్‌చార్జి కమిషనర్ బీవీ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పట్టణవాసులు సహకరించాలని ఆయన కోరారు.

నేడు, రేపు బీఎల్వోలకు శిక్షణ

సాలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురు, శుక్రవారాల్లో బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ నీలకంఠరావు తెలిపారు. బీఎల్‌వోలంతా విధిగా హాజరుకావాలని కోరారు.

నేడు ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల బంద్

జియ్యమ్మవలస, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారుల తీరుకు నిరసనగా గురువారం జిల్లాలోని అన్ని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలు బంద్ నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఏపీపీయూఎస్ఎంఏ) జిల్లా వైస్ చైర్మన్ రౌతు సరళకుమారి తెలిపారు. బుదవారం పెదమేరంగి కూడలిలో విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది అధికారులు తమ మనోభావాలకు దెబ్బతీసేలా వ్యవహరిస్తూ, నిత్యంబెదిరింపులు, షోకాజ్ నోటీసులిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గుర్తింపులు రద్దు చేస్తామని అకారణంగా హెచ్చరిస్తున్నారని తెలిపారు.

5, 6 తేదీల్లో మళయాల స్వామి 63వ పుణ్యారాధన

వీరఘట్టం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వీరఘట్టంలో శ్రీశాంతి ఆశ్రమంలో ఈనెల 5, 6 తేదీల్లో మళయాల స్వాములువారి 63వపుణ్యారాధన నిర్వహించనున్నట్లు శాంతి ఆశ్రమం కార్యదర్శి కర్రి గోపన్న తెలిపారు.ఐదోతేదీన సాయంత్రం స్వాముల వారి చిత్రపటాన్ని గీతాపారాయణం, భజన నామసంకీర్తన మేళతాళాలతో ఊరేగించనున్నట్లు పేర్కొన్నారు. ఆరోతేదీన యజ్ఞకర్త సర్వాజోస్యుల వెంకలక్ష్మీనరసింహశర్మ యాజీతో హోమం,వాసుదేవస్వాహాసహిత గీతాజ్ఞానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

సీతంపేటలో రక్తదాన శిబిరం

సీతంపేట రూరల్,జూలై 2(ఆంధ్రజ్యోతి):సీతంపేట ఐటీఐ కేంద్రంలో ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం రక్తదానశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా 30 బ్యాగ్‌ల రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పి.అమృత మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని తెలిపారు.

ఒంగోలులో దామచర్ల

గోగినేనివారిపాలెంలో మహిళకు ఏడాది పాలనపై కరపత్రం అందిస్తున్న మంత్రి స్వామి

ఇంటింటికీ..

అధికార తెలుగుదేశం పార్టీ జనం బాట పట్టింది. ఏడాది పాలనపై ఇంటింటికీ తిరిగి వివరిస్తోంది. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తోంది. తొలిరోజు బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కరపత్రాలతో ప్రజలను కలిశారు. ప్రజల సమస్యలు వింటూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఇతర చోట్ల స్థానిక నేతలు, క్షేత్రస్థాయిలో నాయకులు ఎక్కడికక్కడ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.

సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో టీడీపీ శ్రేణుల ప్రచారం

- పలుచోట్ల ప్రారంభించిన ముఖ్యనేతలు
- కొండపి మండలంలో పాల్గొన్న మంత్రి స్వామి
- ఏడాది పాలన విజయాలను వివరిస్తూ 30 రోజులపాటు కార్యక్రమం నిర్వహణ

ఒంగోలు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి గత నెల 12 నాటికి ఏడాది పూర్తి కాగా ఏడాది కాలంలో సాధించిన విజయాలు, ఆయా వర్గాలకోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని టీడీపీ అధిష్ఠానం నిర్ణయించింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి క్షేత్రస్థాయి నాయకుల వరకు నెల పాటు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను వివరించాలని నిర్ణయించారు. ఇందుకోసం గత ఆదివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి ప్రత్యేక వర్క్‌షాపును సీఎం ఆధ్వర్యంలో నిర్వహించి మార్గదర్శకాలు తెలిపారు. తదనుగుణంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా ఇంటింటికీ టీడీపీ శ్రేణులు కదిలారు. ఉదయం ఏడు గంటల నుంచే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పార్టీ ముఖ్యనేతలు కార్యక్రమాన్ని చేపట్టారు.

● జిల్లాకు చెందిన రాష్ట్రమంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి సొంత నియోజకవర్గంలోని కొండపి మండలం గోగినేనివారిపాలెంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.

● ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ నగరంలోని ఐదు, ఆరు డివిజన్లలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.

● సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ ఉదయం ఒంగోలులోని తన కార్యాయంలో ముఖ్యనేతలతో ఈ కార్యక్రమంపై కీలక సమావేశం నిర్వహించి సాయంత్రం మద్దిపాడులోని బీసీ కాలనీలో ఇంటింటికీ

మిగతా 2లో...

కనిగిరిలో ఉగ్ర..

గిద్దలూరులో ముత్తుముల

మద్దిపాడులో విజయ్‌కుమార్

ఒంగోలులోని మహిళా మార్ట్‌లో సరుకులు

- వైసీపీ హయాంలో మహిళా మార్టులకు శ్రీకారం
- ఒక్కో పొదుపు సంఘం నుంచి రూ.1500 వసూలు
- రెండేళ్లయినా ఆర్థిక లావాదేవీలపై 'లెక్క'లేని తనం
- బ్యాంకు ఖాతాను మార్చి మరో అకౌంట్ ఓపెన్ చేసిన సిబ్బంది
- రూ.15 లక్షలకుపైగా పక్కదారి పట్టిన వైనం
- అవినీతికి కేరాఫ్‌గా మారిన మెప్మా

మార్ట్ సొమ్ము మాయం!

పొదుపు సభ్యుల పేరుతో దోపిడీ జరుగుతోంది. మహిళా మార్ట్‌ల మాటున ఆర్థిక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. గత ప్రభుత్వం మహిళలను పారిశ్రామికవేత్తలను చేస్తామని మొదలు పెట్టి బోగస్ ఆర్పీలతో దోచేసినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా మార్ట్‌లో వచ్చిన లాభాలను రెండేళ్లుగా లెక్కలు చూపించకుండా రూ.లక్షలు బొక్కేసినట్లు తెలుస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఒంగోలులోని మహిళా మార్ట్ రూ.25లక్షలు లాభాల్లో ఉండగా భాగస్వాములైన పొదుపు సభ్యులకు వాటా ఇవ్వకుండా నిర్వాహకులు గుట్టుచప్పుడు కాకుండా సొంతానికి వాడేసుకున్నట్లు సమాచారం.

ఒంగోలు, కార్పొరేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ హయాంలో 2003లో పొదుపు మహిళల భాగస్వామ్యంతో వారిని వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దేందుకు 'జగనన్న మహిళా మార్ట్‌లు అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటిలో తక్కువ ధరకు నిత్యావసర సరుకులు అందిస్తాయి. ఇందులో పొదుపు మహిళలను భాగస్వాములను చేసింది. మార్ట్‌లలో లాభాలు ఇస్తామంటూ నమ్మబలికింది. ఒక్కో పొదుపు సభ్యురాలు రూ.150 చెల్లించగా, ఒక్కో గ్రూపు నుంచి రూ.1500 చెల్లించింది. వసూళ్ల బాధ్యతను మెప్మా ఆర్పీలకు అప్పగించింది. అందులో భాగస్వాములైన ఆర్పీలు పొదుపు సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి మహిళ నుంచి డబ్బులు వసూలు చేశారు. ఏడాది తర్వాత సొమ్ము తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ మార్ట్‌లు పెట్టి రెండేళ్లు పూర్తయినా నేటికీ మహిళలు చెల్లించిన సొమ్ము తిరిగి ఇవ్వలేదు. లాభాల్లో ఒక్క రూపాయి వాటా దక్కలేదు. మరోవైపు మార్ట్‌లలో సరుకుల అమ్మకం ద్వారా వచ్చిన లాభాలను మెప్మాలోని కొందరు దోచేయడంతో ప్రస్తుతం మార్ట్‌లలో కనీస నిత్యావసర సరుకులు కూడా లేని పరిస్థితి కనిపిస్తోంది.

మార్ట్ ఆర్థిక లావాదేవీల బ్యాంకు ఖాతా మార్పు

మహిళ మార్ట్ ఆర్థిక లావాదేవీలు, అమ్మకాలు, కొనుగోలు, ఇతరత్రా ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి ఏర్పాటు చేసిన బ్యాంకు ఖాతాను సైతం రద్దు చేసి, మరో కొత్త ఖాతాను తెరిచినట్లు తెలిసింది. పాత అకౌంట్‌లో డబ్బులను డ్రా చేయడంతోపాటు, వాటి

మిగతా 2లో...

జిల్లాలో రూ.1.45 కోట్లు వసూలు

జిల్లాలో మహిళా మార్ట్‌ల ఏర్పాటుకు పొదుపు సభ్యుల నుంచి రూ.1.45 కోట్లు వసూలు చేశారు. ఒంగోలులో 4,677 పొదుపు సంఘాలు ఉండగా, 46,770 మంది పొదుపు సభ్యులు ఉన్నారు. చీమకుర్తిలో 623 పొదుపు సంఘాలు ఉండగా, 6,230 మంది పొదుపు సభ్యులు ఉన్నారు. దర్శిలో 805 సంఘాల్లో 8,050 మంది, గిద్దలూరు 965 సంఘాల్లో 9,650 మంది, కనిగిరిలో 960 సంఘాల్లో 9,600 మంది, మార్కాపురంలో 1666 సంఘాల్లో 16,666 మంది సభ్యులు ఉన్నారు. మొత్తం 9,696 సంఘాలు ఉండగా వాటిలో 96,960 మంది పొదుపు మహిళలు ఉన్నారు.

కుప్పలుతెప్పలుగా..

- రైస్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు
- జిల్లా వ్యాప్తంగా 77,245 అప్లికేషన్లు
- పేర్ల యాడింగ్ కోసమే అధికం

ఒంగోలు కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రైస్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. మే 7వ తేదీ నుంచి ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కార్డుల్లో పేర్ల యాడింగ్‌తో పాటు కొత్త కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో జిల్లావ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకున్నారు. ఆ విధంగా ఇప్పటివరకు జిల్లాలోని 38 మండలాల్లో అన్ని రకాల దరఖాస్తులు 77,245 వచ్చాయి. అందులో ప్రస్తుతం ఉన్నకార్డులో పేర్లు యాడింగ్ కోసం అత్యధికంగా 56,271 మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త రైస్ కార్డుల కోసం 8,923 మంది అప్లై చేసుకున్నారు. ప్రస్తుతం ఉన్న రైస్ కార్డులో పేరు తొలగింపు కోసం 1,390, కార్డుల్లో అడ్రసు మార్పు కోసం 2,479, ఆధార్ నమోదు కోసం 1,020 దరఖాస్తు చేసుకున్నారు. రెండు నెలలు గడుస్తున్నా చేర్పులు, మార్పులు జరగకపోవడంతో కార్డుదారులు ఆందోళన చెందుతున్నారు. పక్షం రోజుల్లో విచారణ చేసి అర్హత ఉంటే వెంటనే మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణ ముగింపు దశకు చేరినా కొత్తగా కార్డుల వ్యవహారం కొలిక్కిరాలేదు.

పవన్ కల్యాణ్ పర్యటనకు భారీ ఏర్పాట్లు

- రేపు మార్కాపురం రానున్న డిప్యూటీ సీఎం
- రూ.1,290 కోట్ల తాగునీటి పథకానికి శంకుస్థాపన
- ఎమ్మెల్యే కందులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ఉపముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే కందుల

ఒంగోలు/మార్కాపురం రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జిల్లా పర్యటనకు యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేపట్టింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి అయిన ఆయన తన శాఖ పరిధిలోని గ్రామీణ జలజీవన్‌మిషన్ (జేజేఎం) పథకం కింద జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి మంజూరైన తాగునీటి పథకం శంకుస్థాపనకు ఈనెల 4న మార్కాపురం వస్తున్నారు. అధికారిక సమాచారం ప్రకారం ఆరోజున ఉదయం 10.45 గంటలకు మార్కాపురం శివారులోని నరసింహపురం వద్ద ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకొని అక్కడికి సమీపంలోని తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే సభలో పాల్గొనడంతో పాటు కొంత సేపు విశ్రాంతి తీసుకొని తిరిగి మధ్యాహ్నం 1.40 గంటలకు హెలికాప్టర్‌లో వెళ్లిపోతారు. సుమారు మూడు

మిగతా 2లో...

దాణా పేరుతో దోపిడీ

- పాడి రైతులు చెల్లించిన నగదు స్వాహా
- పశుపోషకుల ఆందోళన

మద్దిపూడి, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పశుపోషకులకు అండగా నిలవాల్సిన పశువైద్య సిబ్బంది కాసులకు కక్కుర్తిపడి ఇష్టారీతిన దోచుకుంటున్నారు. దాణా కోసం పాడి రైతులు ఇచ్చిన డబ్బులు స్వాహా చేశారు. ఆలస్యంగా గుర్తించిన రైతులు ఆందోళన చేయడంతో న్యాయం చేస్తానని పశువైద్యాధికారి చెప్పారు. నెలరోజుల క్రితం ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే దాణా కోసం మండలంలోని మద్దిపూడి, రాజుపాలెం, గంగపాలెం, వల్లాయపాలెం గ్రామాలకు చెందిన 100మందికిపైగా పశుపోషకులు స్థానిక పశువైద్య సిబ్బందికి నగదు చెల్లించారు. అప్పటి నుంచి దాణా కోసం పోషకులు

మిగతా 2లో...

పశువుల ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న పశుపోషకులు

41శాతం మందికి రేషన్

దోర్నాలలో అత్యధికంగా 57.21శాతం అందజేత

ఒంగోలు కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రేషన్ పంపిణీ వేగవంతంగా సాగుతోంది. రెండు రోజుల్లో 41.06 శాతం మందికి రేషన్ సరుకులు అందాయి. జిల్లాలో 1,392 రేషన్ షాపుల పరిధిలో 6,61,187 తెల్లరేషన్ కార్డులు ఉండగా బియ్యం పంపిణీ ప్రారంభించిన రెండు రోజుల్లోనే 2,71,474 మందికి రేషన్ సరుకులు అందాయి. అంటే మంగళ, బుధవారాల్లో జిల్లావ్యాప్తంగా సర్వర్ పూర్తిస్థాయిలో పనిచేయడంతో లబ్ధిదారులకు సరుకులు సకాలంలో తీసుకునేందుకు అవకాశం లభించింది. గత వైసీపీ ప్రభుత్వంలో మొబైల్ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ చేపట్టినా రోజుకు ఐదారు శాతం మించి లబ్ధిదారులకు సరుకులు అందలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొబైల్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేయడం జాప్యంతోపాటు పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని పాత పద్ధతిలోనే రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని గత జూన్ నెల నుంచి ప్రారంభించింది. రేషన్ షాపుల ద్వారా ఉదయం, సాయంత్రం రెండు పూటలా పంపిణీకి ప్రభుత్వం అవకాశం కల్పించడంతో లబ్ధిదారులు వారి అనుకూల సమయంలో షాపుల వద్దకు వెళ్లి

మిగతా 2లో...

వ్యాపారుల వైపే మొగ్గు

- పదిరోజులు చూడాలని వారి ప్రతిపాదన
- ఆ లోపు నోబిడ్‌లు తగ్గింపునకు హామీ
- అందుకు రైతు ప్రతినిధులను ఒప్పించిన అధికారులు
- నేటి నుంచి వేలంకేంద్రాల నిలిపివేత వాయిదా

రైతులు, పొగాకు వ్యాపార ప్రతినిధులతో సమావేశంలో బోర్డు అధికారులు

ఒంగోలు జూలై 2 (ఆంధ్రజ్యోతి): పొగాకు కొనుగోళ్ల విషయంలో మరోసారి వ్యాపారుల ప్రతిపాదనకే బోర్డు అధికారులు ప్రాధాన్యత ఇచ్చారు. వారి సూచనలకు అనుగుణంగా నడుచుకునే విధంగా రైతు ప్రతినిధులతో జరిగిన సమావేశంలో బోర్డు అధికారులు ఒప్పించారు. తద్వారా గురువారం నుంచి వేలంకేంద్రాలు నిలిపివేయాలన్న రైతు కమిటీల నాయకుల నిర్ణయం వాయిదా పడింది. దక్షిణాది వేలం కేంద్రాల్లో నిత్యం నోబిడ్లు 30శాతం వరకు ఉండటంతోపాటు లోగ్రేడ్ బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేయడం లేదు. గరిష్ఠ ధరలపై సీలింగ్ పెట్టి కొంటున్న వ్యాపారులు మీడియం, ఇతర గ్రేడ్ బేళ్ల ధరలు తగ్గించడంపై తీవ్ర ఆవేదనలో పొగాకు రైతులు ఉన్నారు. రెండు నెలలుగా వ్యాపారులతో బోర్డు అధికారులు ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ పది, పక్షం రోజుల్లో పరిస్థితి మారుతుందని వ్యాపారులు చెప్తూ వస్తున్నారు. అలా సమయం గడవడం తప్ప మార్పు లేదని తీవ్రంగా రైతులు ఆవేదన, ఆగ్రహం చెందుతున్న నేపథ్యంలో నాలుగు రోజుల క్రితం ఒంగోలులో దక్షిణాది ప్రాంత రైతు ప్రతినిధులు సమావేశమై చర్చించారు. గురువారం నాటికి నోబిడ్లు తగ్గడంతోపాటు ధరలు మెరుగుదల లేకపోతే వేలంను నిలిపివేయాలని రైతు నాయకులు తీర్మానించారు. ఆ విషయాన్ని బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

రైతులు, వ్యాపార ప్రతినిధులతో సమావేశం

బోర్డు అధికారులు... రైతు, వ్యాపార ప్రతినిధులతో బుధవారం సాయంత్రం గుంటూరులోని బోర్డు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. బోర్డు ఛైర్మన్ యశ్వంత్‌కుమార్, ఈడీ విశ్వశ్రీల నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో వ్యాపారుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ ఐటీసీ, జీపీఐ ఇతర కీలక కంపెనీల ప్రతినిధులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. రైతుప్రతినిధులు తమ ఆవేదనను సమావేశం దృష్టికి తీసుకెళ్లగా, వ్యాపారులు మాత్రం

మిగతా 2లో...

అప్పుల భారంతో యువకుడు ఆత్మహత్య

పంగులూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అప్పులభారంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రామకూరులో చోటుచేసుకొంది. గ్రామానికి చెందిన ఎర్రిబోయిన సురేష్ (36) గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బుధవారం వెలుగుచూసింది. అందిన సమాచారం మేరకు సురేష్ గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు భార్య తిరుపతమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్న సురేష్ లక్షలలో అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చలేని సురేష్ కొద్దిరోజుల క్రితం గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సురేష్‌ను చికిత్స నిమిత్తం చిలకలూరిపేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం అవసరంగా గుర్తించి సమీపంలోని కాటూరి వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సురేష్ మంగళవారం మరణించారు. ఎస్‌ఐ వినోద్‌బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయాల్లో చోరీలు చేస్తున్న నిందితుల అరెస్ట్

- రూ. 56,36,300 విలువ చేసే విగ్రహాలు, ఆభరణాలు స్వాధీనం

కొత్తపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో చోరీలు చేస్తున్న ఇద్దరు నిందితులను, సామగ్రి కొనుగోలు చేస్తున్న వ్యక్తిని ఎల్‌బీనగర్ సీసీఎస్, ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 56,36,300 విలువ చేసే పంచలోహ దేవతా మూర్తుల విగ్రహాలు, బంగారు నగలు, వెండి తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు బుధవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ కర్నూల్‌కు చెందిన కరచ శివానంద(52) వనస్థలిపురం ఎన్‌జీఓస్ కాలనీలో, ప్రకాశం జిల్లా వల్లపల్లికి చెందిన షేక్ హంషరీఫ్(36) ఎల్‌బీనగర్‌లో ఉంటున్నారు. కూలీల అడ్డాల్లో ఇద్దరూ కలిసేవారు. సమయం దొరికినప్పుడు కలిసి మద్యం తాగేవారు. సులభంగా డబ్బు సంపాదించడానికి నేరాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఆలయాల్లో దేవతా విగ్రహాలు చోరీ చేసి విక్రయిస్తే పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని శివానంద పథకం వేశాడు. ఇద్దరూ అద్దె ఆటోలో తిరుగుతూ ఇబ్రహీంపట్నం యాచారం ప్రాంతంలో రెక్కీ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 27న యాచారం గండ్లగూడలో ఆలయాల్లో 4 గంటలు, జూన్ 15న ఉప్పరిగూడ మల్లన్న ఆలయంలో వంద గ్రాముల బంగారు పుస్తెల తాడు, 2 దీపపు షమ్మెలు, జూన్ 24న ఉప్పల్ మెట్రో క్యాష్ అండ్ క్యారీ వద్ద పార్కు చేసిన బైక్ చోరీ చేశారు. జూన్ 29న అబ్దుల్లాపూర్‌మెట్ సద్దుపల్లి తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లో దేవతా మూర్తుల పంచలోహ, వెండి విగ్రహాలు, పూజా సామగ్రి చోరీ చేశారు. జూన్ 30న ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆలయాల్లో పంచలోహ దేవతామూర్తుల విగ్రహాలు, స్వామివార్ల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. సిద్దిపేటకు చెందిన అక్కపల్లి క్రాంతికుమార్(31) ఉప్పల్ భరత్‌నగర్‌లో ఉంటూ మండి మార్కెట్, అన్నపూర్ణ కాలనీలో శివ కుమార్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో స్క్రాప్ వ్యాపారం చేస్తున్నాడు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న విగ్రహాలు, ఇతర సామగ్రి

వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

శివానంద, షరీఫ్ చోరీ చేసిన పూజా సామగ్రి, విగ్రహాలను క్రాంతికుమార్‌కు రూ. 18,500కు విక్రయించారు. బుధవారం ఉదయం ఇబ్రహీంపట్నం మంగల్‌పల్లి గేటు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న శివానంద, షరీఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారించగా చోరీలు చేస్తున్నట్టు అంగీకరించారు. చోరీ సొత్తు కొనుగోలు చేస్తున్న క్రాంతికుమార్‌ను కూడా అరెస్ట్ చేశారు.

నిందితుల నుంచి ఆభరణాలు, విగ్రహాలు, గంటలు, పూజా సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. శివానందపై కాజీపేటలో రెండు, మీర్‌పేటలో రెండు, నాగోల్‌లో చోరీలు చేసి పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు. శివానంద, షరీఫ్‌పై యాచారం, అబ్దుల్లాపూర్‌లో ఒక్కో కేసు, ఇబ్రహీంపట్నంలో నాలుగు కేసులు ఉన్నాయని సీపీ తెలిపారు. సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, ఇబ్రహీంపట్నం, ఎల్‌బీనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు ఎన్. వెంకటేశ్వర్లు, ఎం. మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

లారీ ఢీకొని బైకిస్టుకు తీవ్రగాయాలు

బల్లికురవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వేమవరం నాలుగు రోడ్ల జంక్షన్ సమీపంలో బుధవారం లారీ ఢీకొని మోటార్ బైకుపై వస్తున్న నాగార్జున అనే యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు వేమవరం వైపు నుంచి లారీ వస్తుండగా మల్లాయపాలెం వైపు నుంచి వస్తున్న బైకును మలుపులో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకు లారీచక్రాల కింద నలిగిపోయింది. ప్రమాదం జరిగే సమయంలో వెంటనే బైకుపై ఉన్న వ్యక్తి పక్కకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది. తీవ్రంగా గాయపడిన బైకిస్టును 108లో మెరుగైన వైద్యం కోసం చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు.

గాయపడిన వ్యక్తికి సపర్యలు చేస్తున్న స్థానికులు

మూడు వాహనాలపై కేసులు

మార్టూరు,జూలై2(ఆంధ్రజ్యోతి): మార్టూరు గ్రామంలో పాండురంగస్వామి గుడి వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, అతి వేగంతో వెళ్లే 3 వాహనాలను బుధవారం సాయంత్రం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి గురువారం అద్దంకి కోర్టులో హాజరుపరుస్తామని ఎస్‌ఐ సైదా తెలిపారు.

అద్దంకి డిపోకు పూర్వవైభవం తీసుకురావాలి

- బాపట్ల డీపీటీవో సామ్రాజ్యం

ఆర్టీసీ గ్యారేజ్‌లో కార్మికులతో మాట్లాడుతున్న బాపట్ల డీపీటీవో సామ్రాజ్యం

అద్దంకి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అద్దంకి డిపోకు పూర్వ వైభవం తీసుకురావాలని బాపట్ల డీపీటీవో సామ్రాజ్యం చెప్పారు. బాపట్ల డీపీటీవోగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటిసారిగా బుధవారం అద్దంకి డిపోకు వచ్చిన ఆమె అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు, సిబ్బందితో మాట్లాడారు. గతంలో అద్దంకి డిపో అన్ని విభాగాలలో ప్రథమస్థానంలో ఉండేదన్నారు. అదేస్ఫూర్తితో సిబ్బంది పనిచేయాలని చెప్పారు. 2000-03 సంవత్సరాల మధ్య తాను ఇక్కడ డీఎంగా ఉన్న సమయంలో తనతో కలసి పనిచేసిన కార్మికుల గురించి, అప్పట్లో వచ్చిన అవార్డులు గురించి వివరించారు. తొలిసారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన చోటుకు ఇప్పుడు అధికారిగా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో షాపులను పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడారు. అద్దంకి బస్టాండ్‌లో మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో పరిశీలించారు. డీఎం రామ్మోహనరావు, అసిస్టెంట్ డీఎం మహబూబి, కొండలు, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ప్రభుత్వం

- బల్లికురవలో 'సుపరిపాలనకు తొలి అడుగు' • పాల్గొన్న మంత్రి రవికుమార్ • ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన

బల్లికురవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు సకాలంలో చేరువ చేసేలా బాధ్యతతో పనిచేయాలని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం బల్లికురవ మండల కేంద్రంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంత్రి రవికుమార్ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి చేయుతతో తయారు చేయించిన 16 తోపుడు బండ్లను చిరువ్యాపారులకు ఆయన అందజేశారు. అలానే 8 మంది దివ్యాంగులకు ట్రై మోటార్ స్కూటర్లను అందజేశారు. అలానే వైదన గ్రామానికి చెందిన ఐదుగురు రైతులకు రాయితీపై మంజూరైన వ్యవసాయ డ్రోన్లను అందజేశారు. రైతులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న మినీ కిట్ కంది విత్తనాలను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం బల్లికురవ గ్రామంలో రూ.30 లక్షలతో ఇటీవల అభివృద్ధి పరిచిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ కాలనీవాసులు తమకు ఇంటి స్థలాలు అందించాలని కోరారు. ఎస్సీ కాలనీవాసులు డ్రైనేజ్ కాలువలు అభివృద్ధి పరచాలని కోరారు. నూతన పింఛన్లు, రేషన్ కార్డులలో ఉన్న లోపాల గురించి మంత్రికి పలువురు అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందన్నారు. అయితే టీడీపీ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు వృద్ధులకు రూ.4 వేలు పింఛన్ చేశామని, ప్రతి ఇంటికి దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు అందిస్తున్నామన్నారు. అలానే నిరుద్యోగ యువతకు డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. నిరుపేదల ఆకలి కేకలు లేకుండా 204 అన్న క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. తల్లికివందనం ద్వారా ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉన్న వారికి రూ.15 వేల చొప్పున నగదు అందించామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ తేలప్రోలు రమేష్, టీడీపీ మండల నాయకులు గొట్టిపాటి లక్ష్మయ్య, కొండేటి ఇజ్రాయల్, దూళిపాళ్ల రామగోవిందు, దేవినేని నరేంద్ర గొట్టిపాటి మారుతి, దూళిపాళ్ల హనుమంతరావు, గొట్టిపాటి అనీల్, శంకర్, సింగరయ్య, చంద్రమౌళి, అడుసుమల్లి హర్ష, దర్శి రామస్వామి, మామిళ్లపల్లి ప్రవీణ్, ముండ్రు దానయ్య, జాష్టి శ్రీరంగనాయకులు, చిట్టిపోతు నరేంద్ర, పోగుల శేఖర్, దద్దాల అంజయ్య సర్పంచ్ పందిరి అంజిబాబు, కత్తి అశోక్, ఎంపీడీవో కుసుమకుమారి, తహసీల్దార్ రవినాయక్, ఎంఈవోలు వస్త్రంనాయక్, రమేష్, ఏఈ మాధవ్, గిరినాయక్, ఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాల ద్వారా తెలియజేస్తున్న మంత్రి రవికుమార్

అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా కృషి

- ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు

పర్చూరు, జులై 2 (ఆంధ్రజ్యోతి) : అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పర్చూరు ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే నల్లబర్లీ పొగాకును ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు శ్రీకారం చుట్టడం చరిత్రాత్మక అంశమన్నా రు. బుధవారం స్థానిక ఏఎంసీలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు కొనుగోలు జరగక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో పర్చూరు నియోజక వర్గంలోనే సాగైందన్నారు. పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించే విధంగా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు తమ వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారులు, మార్క్‌ఫెడ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బేళ్లను పరిశీలిస్తున్న చైర్మన్ వెంకట్రావు

ఈ ఏడాది నల్లబర్లీ సాగు చేయవద్దు

పంగులూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది రైతులెవరూ నల్లబర్లీ పొగాకు సాగుచేపట్టవద్దని ఏవో డి.సుబ్బారెడ్డి సూచించారు. మండలంలోని తూర్పు తకెళ్లపాడు, కొప్పెరపాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ నల బర్లీ పొగాకు సాగుకు ప్రత్యామ్నాయంగా జొన్న, మొక్కజొన్న, అపరాల పంటలు సాగు చేయాలని కోరారు. ప్రతి కౌలురైతు సంబంధిత అధికారులను సంప్రదించి కౌలు గుర్తింపు కార్డు పొందాలన్నారు. పంట సాగులో విత్తనశుద్ధి ప్రాముఖ్యతను రైతులందరూ గుర్తించాన్నారు. కార్యక్రమంలో వీవోఏ. సునీత, స్థానిక నేత శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తూర్పు కొప్పెరపాడు గ్రామంలో రైతులకు పంటసాగుపై సూచనలిస్తున్న ఏవో సుబ్బారెడ్డి

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

చీరాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలని ఈఈ జాన్ థామస్ పేర్కొన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలలో భాగంగా బుధవారం సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి చేతులతో స్విచ్‌బోర్డులు, వైర్‌లు తాకరాదని చెప్పారు. ఆక్వాసాగు రైతులు నేలపై తీగలను ఉంచరాదని సూచించారు. రైతులు పొలాల సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని అన్నారు. అలాగే నివాసాల్లో హీటర్ స్విచ్ ఆపకుండా నీటిని తాకరాదని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీఈఈలు హరిప్రసాదరావు, శ్రీనివాసులు, ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది

కౌలు రైతు గుర్తింపు కార్డుల జారీపై అవగాహన

పంగులూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ విషయంలో వీఆర్‌వోలు, వ్యవసాయ సహాయకులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ సింగారావు ఆదేశించారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గ్రామ సర్వేయర్లు, వీఆర్‌వోలు, వ్యవసాయ సహాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలానికి 2500 కౌలురైతు కార్డుల జారీ లక్ష్యంగా ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. పెండింగ్‌లో ఉన్న 567 జాయింట్ ఎల్‌పీఎంల స్ప్లిట్టింగ్ నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.

ONGOLE MUNICIPAL CORPORATION 'E" Procurement Tender Notice No.420 to 459/2025-26, Dt.02-07-2025		
		420 o 459/2025-26
1.	Number of works	40
2.	Total value of works	Rs.501.94 Lakhs
3.	Download Start Time	03-07-2025 @ 4.00 PM
4	Download End Time	10-07-2025 @ 4.00 PM

For Details : www.apeprocurement.gov.in, Ph : 98499 06599

Sd/- Executive Engineer, Ongole Municipal Corporation

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఇప్పుడు మీ ఆత్మీయులకు, ప్రకటనల ద్వారా మరింత చేరువకండి.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ, షష్టిపూర్తి, ఉద్యోగ, వ్యాపార, లీగల్ ప్రకటనలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి
మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥
ఒంగోలు : 99854 11071 97036 18694 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411484

అవీఇవీ

ఇంటింటికీ..

(1వపేజీ తరువాయి)

వెళ్లి ప్రచారం సాగించారు.

- కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి పట్టణంలోని చింతలపాలెం ఎస్సీ కాలనీలో తొలుత కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పామూరు, పీసీపల్లి మండలాల్లోనూ పాల్గొన్నారు.
- మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పట్టణంలోని ఆరవ వార్డులోనూ, దరిమడుగు, కర్లపాడు గ్రామాల్లోనూ పాల్గొనగా, గిద్దలూరు నగరంలో జరిగిన కార్యక్రమంలో అక్కడి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
- దర్శిలో అక్కడి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, పుల్లలచెరువులో టీడీపీ వైపాలెం ఇన్ చార్జీ గుడూరి ఎరిక్షన్‌బాబుల ఆధ్వర్యంలో కార్యక్రమం సాగింది. ఇతర పలు పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో స్థానిక నేతలు పాల్గొన్నారు.
- తొలిరోజున ఆయా ప్రాంతాల్లో ఉత్సాహంగా కార్యక్రమం సాగగా, ఏడాదిలో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ముఖ్యనేతలు పరిశీలించారు.

మార్ట్ సొమ్ము మాయం!

(1వపేజీ తరువాయి)

ఆర్థిక వ్యవహారాలన్నీ బయటకు తెలియకుండా కొత్త బ్యాంకు ఖాతాతో దోపిడీకి పాల్పడినట్లు తెలిసింది. దీంతో బ్యాంకు ఖాతా ప్రారంభంలో ఎంత నగదు ఉంది? ప్రస్తుత నగదు ఎంత? అనే విషయంపైనా ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

మార్ట్ నిర్వహణ కమిటీ నియామకం ఇలా

కనీసం ఇంటర్ విద్యార్హత, వ్యాపారంలో అనుభవం కలిగిన వారితో 11 మందిని కమిటీ సభ్యులుగా నియమిస్తారు. మెప్మా కార్యాలయం రూపొందించిన బైలా ప్రకారం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి వంటి పాలకవర్గ సభ్యులను ఎన్నుకుంటారు. పరస్పర సహాయ, సహకార సంస్థ చట్టం (మాక్స్ యాక్ట్) పరిధిలో జేఎంఎంను రిజిస్ట్రేషన్ చేయించాలి. అన్నీ ఆన్‌లైన్ లావాదేవీలనే నిర్వహించాల్సి ఉంటుంది. ఈ-మార్టు పేరుతో విజిటింగ్ కార్డులు, లెటర్‌ప్యాడ్‌లు, యూనీఫారం, గుర్తింపు కార్డులు, వాల్‌పోస్టర్లు, ప్రచార హోర్డింగ్స్, కరపత్రాలు ఇలా ప్రతి అంశాన్నీ పొందుపరుస్తూ మార్టుల ఏర్పాటుకు సంబంధించి విధివిధానాలు అప్పట్లో సిద్ధం చేశారు. ఇందుకోసం ఒంగోలు నగరంలోని ఊరచెరువులోని నైట్ షెల్టర్‌ను ఎంపిక చేశారు. కానీ అవన్నీ కాగితాల రూపంలో తప్ప ఆచరణలో సాధ్యపడలేదు.

41శాతం మందికి రేషన్

(1వపేజీ తరువాయి)

సరుకులు తీసుకుంటున్నారు. అలా జూలై నెలకు సంబంధించి రెండో రోజైన బుధవారం రాత్రికి 41.06శాతం మంది లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందాయి. జిల్లాలో 30 మండలాలు ఉండగా దోర్నాల మండలంలో అత్యధికంగా 57.21శాతం మందికి సరుకులు అందాయి. దోర్నాల మండలంలో 13,469 మంది కార్డుదారులు ఉండగా మంగళవారం సాయంత్రానికి 7,706 మంది తమ రేషన్ తీసుకున్నారు. పుల్లలచెరువు మండలంలో అత్యల్పంగా 29.30శాతం మందికి రేషన్ అందగా మిగిలిన మండలాల్లో 32 శాతం నుంచి 57శాతం మందికి రేషన్ అందింది.

పవన్ కల్యాణ్ పర్యటనకు భారీ ఏర్పాట్లు

(1వపేజీ తరువాయి)

గంటల పాటు ఉపముఖ్యమంత్రి కార్యక్రమం జరగనుండగా ఇందుకోసం అధికారులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం జేసీ గోపాలకృష్ణ, ఇతర అధికారులతో కలిసి మార్కాపురం వెళ్లారు. అక్కడి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. గతంలో మార్చి 8న సీఎం చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభను నిర్వహించిన ప్రాంతంలోనే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సభను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా, స్థానిక అధికారులతో కలెక్టర్ అన్సారియా సమీక్ష నిర్వహించారు. హెలిప్యాడ్ సభా ప్రాంగణం, పవన్‌కల్యాణ్ విశ్రాంతి తీసుకొనే ప్రాంతాల్లో, శంకుస్థాపన దగ్గర ఏర్పాట్లు, జనసమీకరణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించారు.

దాణా పేరుతో దోపిడీ

(1వపేజీ తరువాయి)

ఎదురుచూస్తున్నారు. పశువైద్యాధికారి మణిశేఖర్‌ను సంప్రదించగా నగదు చెల్లించలేదని చెప్పడంతో వారు అవాక్కయ్యారు. ఆగ్రహించిన పశుదాణా పంపిణీ చేయాలంటూ పశువైద్యశాల వద్ద ఆందోళనకు దిగారు. తమ వద్ద వసూలు చేసిన పశువైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో నినదించారు. దాణా ఇవ్వనిదే ఇక్కడ నుంచి కదిలేదిలేదని భీష్మించారు. ఒక్కొక్కరి వద్ద రూ.600 నుంచి రూ.1200 వరకు నగదు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇలా లక్ష రూపాయలకుపైగా పోగేసినట్లు తెలిసింది. పాడి రైతులు పట్టు వీడకపోవడంతో పశువైద్య అధికారి ఎంతమంది దగ్గర ఎంతెంత తీసుకున్నారనే వివరాలను లిఖితపూర్వకంగా సేకరించారు. ఇప్పటి వరకు 50మందికిపైగా వివరాలు సేకరించినట్లు వైద్యాధికారి తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని చెప్పారు.

వ్యాపారులవైపే మొగ్గు

(1వపేజీ తరువాయి)

గతం వలే ఇంకా ఆర్డర్లు ఖరారు కాలేదని చెప్పినట్లు సమాచారం. మరో వారం, పదిరోజులు ఆగితే పరిస్థితి మారుతుందని అప్పటి వరకు మొద్దు పచ్చ, నల్లబోగులు, లోగ్రేడ్ వంటివి తీసుకురాకుండా ఉంటే మిగతా వాటిలో నోబిడ్లు తగ్గేలా చూస్తామని చెప్పినట్లు సమాచారం. అయితే వ్యాపారుల తీరును రైతు ప్రతినిధులు ఆక్షేపించినా ఫలితం లేదని తెలిసింది. ఈ పరిస్థితుల్లో వ్యాపారులను నియంత్రించాల్సిన చర్యలు కాకుండా వారు చెప్పిన దానికి అనుగుణంగా ఆందోళనలు మరో పది రోజుల పాటు జరగకుండా రైతు ప్రతినిధులను ఒప్పించేలా బోర్డు అధికారులు సమావేశంలో వ్యవహరించినట్లు సమాచారం. గురువారం నుంచి వేలంకేంద్రాల నిలిపివేతను వాయిదా వేస్తున్నామని, గురువారం నుంచి మార్కెట్లో నోబిడ్లు తగ్గేలా చూడాలని రైతు ప్రతినిధులు స్పష్టం చేసినట్లు సమాచారం. వ్యాపారుల సూచనలకు అనుగుణంగా తాత్కాలికంగా మొద్దపచ్చ, నల్లబొగులు వంటివి తీసుకురాకుండా రైతులను బోర్డు అధికారులు ఒప్పించినట్లు సమాచారం. మొత్తం మీద కీలక సమావేశంలో వ్యాపారుల అభిప్రాయానికే మొగ్గు లభించింది.

పశుసంవర్ధక డిప్లొమా కోర్సు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

తిరుపతిరూరల్, జూలై2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా నడిచే ఎస్వీవెటర్నరీ వర్సిటీ పరిధిలోని యానిమల్ హజబెండరీ పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 7వతేది వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవికుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ, అనుబంధ కళాశాలలో రెండేళ్ల కాలవ్యవధితో ఆంగ్లమాధ్యమంలో ఆఫర్ చేసే ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఇతర వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ 'ఎస్వీవీయూ.ఈడీయూ.ఇన్'ని సంప్రదించాలని కోరారు.

'హోమియో'ను సద్వినియోగం చేసుకోవాలి

పర్చూరు, జూలై (ఆంధ్రజ్యోతి) : హోమియోపతిలో అందించే వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దాసరి చంద్రశేఖర్ అన్నారు. హోమియోపతిని కనిపెట్టిన జర్మనీ ఆంగ్ల వైద్యుడు డాక్టర్ శామ్యూల్ 182వ వర్ధంతి సందర్భంగా బుధవారం పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామంలో హోమియో వైద్యం అవశ్యకతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్‌లకు తావులేని హోమియో వైద్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

పేదలందరికీ సంక్షేమ ఫలాలు

- మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి
- గోగినేనివారిపాలెంలో సుపరిపాలన ఇంటింటి ప్రచారం పారంభం
- స్థానిక కాలనీ వాసులతో మమేకం

కొండపి, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పేదలందరికీ సంక్షేమ ఫలాలను అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చెప్పారు. ప్రజా ప్రభుత్వం వచ్చి ఏడాది ముగిసిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆయన మండలంలోని గోగినేనివారిపాలెంలో బుధవారం ఉదయం ప్రారంభించారు. తొలుత గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఆ తరువాత మంత్రి స్వామి గ్రామంలోని ఎస్సీ, బీసీకాలనీల్లో ఇంటింటికీ తిరిగారు. అనంతరం గ్రామ సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గోగినేనివారిపాలెంలో 2014-18 మధ్య కాలంలో దాదాపు 50 లక్షలకు పైగా నిధులతో సీసీ రోడ్లు వేశామన్నారు. తిరిగి గ్రామంలో అవసరమైన ప్రతి పనిని ప్రభుత్వం పూర్తి చేస్తుందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు.

● ఇంటింటి ప్రచారం...

మంత్రి ప్రతి ఇంటికీ వెళ్లి అందుతున్న ప్రభుత్వ పథకాలు, రాకపోతే కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన వ్యక్తిగత సిబ్బందిని వివరాలు నమోదు చేసుకుని ప్రభుత్వ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని మంత్రి ఆదేశించారు. పింఛన్ అందుతుందా? ఉచిత గ్యాస్ డబ్బులు పడ్డాయా? తల్లికి వందనం డబ్బులు అందాయా? లేదా? అనే వివరాలతో పాటు ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ పథకాలను త్వరలో అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా మున్నంగి ఏబు అనే వ్యక్తి పక్షవాతంతో నడవలేని స్థితిలో మంచంలో ఉన్నాడు. తనకు ఆరువేల రూపాయల పింఛన్ వస్తోందని, 15 వేల రూపాయల పింఛన్ ఇప్పించాలని కోరారు. ఏబుకు 15వేల రూపాయల పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. అదేవిధంగా డిగ్రీ పూర్తి చేసిన పలువురికి నిరుద్యోగ భృతి త్వరలో వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మాలపాటి లక్ష్మీనర్సు, టీడీపీ నాయకులు చింతల వెంకటరావు, బొద్దులూరి మోహన్, బొద్దులూరి లక్ష్మీప్రసన్న, కొండపి ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్యచౌదరి, టీడీపీ మండల నాయకులు చాగంరెడ్డి నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, పోటు శ్రీనివాసరావు, దామా మురళి పాల్గొన్నారు.

కాలనీవాసులకు కాల్వలు నిర్మిస్తామని హామీ ఇస్తున్న స్వామి

‘మేము ఓట్లు వేయకున్నా పథకాలు అందుతున్నాయి’.. అభివృద్ధి చేస్తా... ఈసారైనా ఓట్లు వేయండి

● మహిళలు, మంత్రి స్వామి మధ్య మాటామంతీ

గోగినేనివారిపాలెంలో ఎస్సీ కాలనీలో మంత్రి పర్యటిస్తున్నప్పుడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. చర్చి సెంటర్‌లో ప్రచారం చేస్తుండగా కొంతమంది మహిళలు మంత్రి స్వామికి కొద్దిదూరంలో నిల్చుని చూస్తున్నారు. మంత్రి వారిని దగ్గరకు పిలిచారు. ‘తాము ఓట్లేయలేదని.. అందుకే దూరంగా ఉన్నామని’ వారు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నిజాయితీగా విషయాన్ని చెప్పారు.. తప్పులేదు.. తనకు గత ఎన్నికల్లో ఓట్లు వేయకపోయినా మీ కాలనీలో నాలుగు నెలల్లో పూర్తిగా సైడు కాల్వలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి రాకపోతే చెప్పండి, ఇప్పిస్తానని వారితో మంత్రి చెప్పారు. అటువంటిదేమీ లేదని పథకాల డబ్బులు బాగా అందుతున్నాయని ఆ మహిళలు తెలిపారు. రాష్ట్రం కోసం కష్టపడుతున్న సీఎం చంద్రబాబుకు అండగా ఉండాలని అభ్యర్థించారు.

రేపటి నుంచి సెలవుపై వెళ్తున్న కలెక్టర్

● ఇన్‌చార్జి కలెక్టర్‌గా జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఈనెల 4నుంచి 12వ తేదీ వరకు సెలవు పెట్టారు. వ్యక్తిగత పనుల కోసం ఎర్న్‌లీవ్(ఈఎల్)పై సెలవులు పెట్టినట్లు సమాచారం. ఈనెల 13వ తేదీన కలెక్టర్ తిరిగి విధుల్లో చేరనున్నారు. ఈమేరకు జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణను ఇన్‌చార్జి కలెక్టర్‌గా వ్యవహరించనున్నారు. కాగా కలెక్టర్ జమ్మూకశ్మీర్‌కు వెళ్తున్నట్లు సమాచారం.

నేడు ప్రైవేటు పాఠశాలల బంద్

అధికారుల ఏకపక్ష చర్యలకు నిరసనగా...

ఒంగోలు కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలలపై కొందరు అధికారులు అవలంభిస్తున్న ఏకపక్ష చర్యలకు నిరసనగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు బంద్ పాటిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల గుర్తింపును 8 నుంచి 10 సంవత్సరాలకు పెంపు, తల్లికివందనం, ప్రతిభా అవార్డుల్లో తమ పాఠశాలల పిల్లలను చేర్చినందుకు వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా తమను వేధిస్తున్నారని రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ ఆరోపిస్తున్నాయి. షోకాజ్ నోటీసులతో వేధింపులకు పాల్పడుతున్నాయి. ప్రభుత్వం తమ వేదనను అర్థం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని అసోసియేషన్ నాయకులు కోరుతున్నారు. నియమాలు, నిబంధనలు పరిశీలించకుండా నోటీసులు జారీ చేయవద్దని, చర్యలకు ఉపక్రమించవద్దని అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బీన్స్ తప్ప అన్ని కూరగాయల ధరలు అందుబాటులోనే..

ఒంగోలు కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూరగాయల దిగుబడి తగ్గడం వల్ల ధరల పెరుగుదల నమోదు అవుతున్నాయని వ్యవసాయ మార్కెటింగ్ అధికారి ఎం. వరలక్ష్మి తెలిపా రు. బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన మండుతున్న కూరగాయాలు అనే శీర్షికపై ఆమె వివరణ ఇచ్చారు. బీన్స్, క్యారెట్, బంగాళ దుంప తదితర రకాల కూరగాయాలు స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నా యని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కూడా దిగుబడి తగ్గం వల్ల ధరలు పెరిగాయన్నారు. ఒక్కబీన్స్ ధర తప్ప మిగిలిన కూరగాయాల ధరలు అందుబాటులోనే ఉన్నాయని తెలిపారు. బహిరంగ మార్కెట్లో టమోటా, ఉల్లి ధరలు అధికంగా పెరిగితే ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన ధర ప్రకారం రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

5న పీడీసీసీ బ్యాంక్‌లో ఈ ఆఫీసు ప్రారంభం

బ్యాంకు చైర్మన్ సీతారామయ్య

సీతారామయ్యకు కేక్ తినిపిస్తున్న ఉద్యోగులు

ఒంగోలు విద్య, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా ఈనెల 5వ తేదీన స్థానిక పీడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఈ ఆఫీసు సేవలను ప్రారంభిస్తున్నట్లు బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య చెప్పారు. ఈ ఆఫీసు అమలు కోసం బ్యాంకు అధికారులు, సిబ్బందికి ఎన్ఐసీ ద్వారా శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ సీతారామయ్య మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. బుధవారం స్థానిక లాయర్‌పేటలోని బ్యాంకు శాఖలో జరిగిన లోన్‌మేళాలో బ్యాంకు ద్వారా ఏయే వర్గాలకు ఎటువంటి రుణాలు ఇస్తారో వివరించారు. 6వ తేదీన అంతర్జాతీయ సహకార వారోత్సవాలు ముగుస్తాయన్నారు. ఆరోజు నుంచి బ్యాంకులో పూర్తి స్థాయిలో ఈ ఆఫీసు సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి

ఇద్దరికి గాయాలు

తర్లుపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా.. ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీ ఓబాయిపల్లి సెల్ టవర్ వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకుంది. కలుజువ్వలపాడు నుంచి నాతనంపల్లి వెళ్తున్న తంగిరాల కాశయ్య బైకు, కొండారెడ్డిపల్లి నుంచి కలుజువ్వలపాడు వెళ్తున్న నాగం శివ బైకును ఢీకొట్టింది. దీంతో శివ బైకుపై వెనుక కూర్చున్న వెంకటస్వామి (68) తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో శివకు తీవ్ర గాయాలు కాగా.. తంగిరాల కాశయ్యకు కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆటోలో మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన వెంకట స్వామికి భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ బ్రహ్మనాయుడు ఘటనా స్థలానికి వెళ్లారు.

నేడు సమగ్ర శిక్ష ఉద్యోగుల బదిలీల కౌన్సెలింగ్

ఒంగోలు విద్య, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల బదిలీల కౌన్సెలింగ్ గురువారం స్థానిక సమగ్ర శిక్ష ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు డీఈవో కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పరస్పర, అభ్యర్థన మేరకు బదిలీలు మాత్రమే జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేజీబీవీల్లోని బోధన, బోధనేతర సిబ్బంది, పార్ట్‌టైం ఇనస్ట్రక్టర్లు, సీఆర్ఎంటీలు, ఎంఐఎస్‌కో ఆర్డినేటర్లు, విలీన విద్యారిసోర్స్ పర్సన్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మండల స్థాయి అకౌంటెంటెంట్లు, సైట్ ఇంజనీర్లు, మెసెంజర్లు 92 మంది బదిలీ కోసం దరఖాస్తు చేశారు. వీరి బదిలీల తుది సీనియారిటి జాబితా ప్రకారం ఈ కౌన్సెలింగ్ జరుగుతుందని డీఈవో తెలిపారు.

‘మధ్యాహ్న భోజనం’ పటిష్టంగా అమలుచేయాలి

ఒంగోలు విద్య, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఏపీ మోడల్ స్కూళ్లలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేసి విద్యార్థులకు రుచికరంగా వడ్డించాలని ఏపీ మోడల్ స్కూలు జాయింట్ డైరెక్టర్ తాహిరాసూల్తానా ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లోని విద్యార్థులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొనేలా ప్రిన్సిపాల్స్ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బియ్యంతోపాటు వంటకు వినియోగించే దినుసులు పరిశుభ్రమైన ప్రదేశాల్లో భద్రపర్చాలని, విద్యార్థులకు శుద్ధిజలాన్ని తాగునీరుగా అందించాలని తెలిపారు. జిల్లాలోని ఆరు ఏపీ మోడల్ స్కూళ్లలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తింటున్నారన్నారు.

ఆర్‌అండ్‌బీ ఎస్ఈగా రవినాయక్

ఒంగోలు కార్పొరేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రోడ్లు, భవనాలశాఖలో పలువురు అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్‌దండే బుధవారం ఉత్వర్వులు జారీ చేశారు. ఈక్రమంలో శ్రీకాకుళంలో ఆర్‌అండ్‌బీ ఈఈగా పనిచేస్తున్న ఎస్.రవినాయక్‌ను ఒంగోలు సర్కిర్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ (ఎస్ఈ)గా బదిలీ చేశారు. అలాగే విజయవాడ ఆర్‌అండ్‌బీ గ్రామీణ రోడ్ల కార్యాలయంలో డీఈగా పనిచేస్తున్న టి.శ్రీనివాసరావును మార్కాపురం డివిజన్ ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా నియమించడంతో ఇరువురు అధికారులు బదిలీ పైజిల్లాకు విచ్చేయనున్నారు.

వక్ఫ్ భూములను పరిశీలించిన ఆర్డీవో

వక్ఫ్ భూములను పరిశీలిస్తున్న కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి

పొదిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పొదిలి - ఒంగోలు ప్రధాన రహదారికి ఇరువైపులా వక్ఫ్‌బోర్డు భూములు ఉన్నాయి. కోట్ల విలువ చేసే భూముల్లో ఆక్రమణలు జరుగుతున్నట్లు ఇటీవల ముస్లింలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు బుధవారం కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి వక్ఫ్ భూములను పరిశీలించారు. ఆక్రమణలు జరుగుతున్న వాటిలో ఇటీవల నగరపంచాయతీ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి స్పందించి వాటిలో కొన్ని తొలగించారు. వక్ఫ్ భూములకు చైర్మన్ అయిన కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లిన క్రమంలో ఆర్డీవో పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆక్రమిత భూముల్లో శాశ్వత కట్టడాలు, తాత్కాలిక నిర్మాణాలు ఎన్ని ఉన్నాయనే దానిపై చర్చించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ, వక్ఫ్ బోర్డు సభ్యులతో ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వక్ఫ్ బోర్డు భూముల సమస్యపై మరోసారి సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ క్రిష్ణారెడ్డి, నగరపంచాయతీ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి, ఏఎస్ఐ సత్యనారాయణ, ముస్లింలు ఉన్నారు.

ఎక్సైజ్ ఎస్ఐ సైమన్‌పై చర్యలకు ఆదేశం

ఒంగోలు క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి) : మహిళా సీఐ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పొదిలి ఎక్సైజ్ ఎస్ఐ సైమన్‌పై 24 గంటల్లో చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ నిశాంత్‌కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మ ఆదేశాలు జారీ చేశారు. గత ఆదివారం పొదిలి ఎక్సైజ్ స్టేషన్‌లో మహిళా సీఐ ఆదేశాలు లెక్కచేయకుండా ఎస్ఐ సైమన్ బెల్టుషాపుల నిర్వాహకుడి అదుపులోకి తీసుకొని వదిలేశారు. అతని వద్ద భారీగా నగదు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై సీఐ ప్రశ్నించగా ఎస్ఐ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో పాటు ఆమెను కించపరిచేలా మాట్లాడారు. ఈమేరకు సీఐ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం ఒంగోలు వచ్చిన డైరెక్టర్లు నిశాంత్‌కుమార్, రాహుల్‌దేవ్‌శర్మ దృష్టికి డిప్యూటీ కమిషనర్ హేమంత్‌నాగరాజు తీసుకెళ్లారు. 24 గంటలలో ఎస్ఐ సైమన్స్‌పై చర్యలు తీసుకోవాలని వారు ఆదేశాలు ఇచ్చారు. అతనిపై వేటుపడే అవకాశం ఉంది.

భూ అక్రమాలకు పాల్పడిన ఏడుగురి అరెస్టు

పరారీలో మరో ఏడుగురు

డీఎస్పీ సాయిఈశ్వర్‌యశ్వంత్

నిందితుల అరెస్ట్ వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ సాయిఈశ్వర్‌యశ్వంత్

కనిగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కనిగిరిలో సుమారు రూ.10 కోట్లకు పైనే విలువ చేసే భూమికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన 14 మందిపై కేసు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు డీఎస్పీ సాయి ఈశ్వర్‌యశ్వంత్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పట్టణ సమీపంలోని కందుకూరు రోడ్డులో 301, 302 సర్వే నెంబర్లలోని రూ. 10కోట్లకు పైగా విలువైన 95 సెంట్ల భూమిని 14 మంది కాజేసేందుకు కుట్ర పన్నారన్నారు. అందు కోసం రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారుల ధ్రువీకరణకు నకిలీ పత్రాలు సృష్టించారన్నారు. ఈ పత్రాల్లోని వారి ఇంటి పేర్లతో ఉన్న వ్యక్తులను తీసుకు వచ్చి వారసులంటూ తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారని ఆయన వెల్లడించారు. ఇందులో ప్రధానంగా వెలిగండ్ల ప్రాంతానికి చెందిన గోనా బర్నబాస్ మరో 14 మందితో ముఠాకట్టాడని, వీరంతా కలసి అక్రమంగా ఆ భూమిని అమ్మారని తెలిపారు. గతంలో ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులకు విషయం తెలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని డీఎస్పీ వివరించారు. ఆ ఫిర్యాదు మేరకు సంబంధిత రెవెన్యూ రికార్డులు, లింకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లను పరిశీలించగా తప్పుడు రిజిస్ట్రేషన్‌గా నిర్ధారణ అయిందని ఆయన వెల్లడించారు. దీంతో ఆక్రమానికి పాల్పడినవారిపై కేసు నమోదు చేశామని, వారిలో ఏడుగురు పరారీలో ఉండగా, మరో ఏడుగురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ ఖాజావలి, ఎస్ఐ టీ శ్రీరాం, మాధవరావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మానవత్వం చూపిన ప్రజాప్రతినిధులు

రోడ్డు ప్రమాద బాధితుడ్ని తన వాహనంలో ఆసుపత్రికి తరలించిన గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయపడిన వ్యక్తిని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తన కాన్వాయ్‌లో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. గిద్దలూరు మండలంలోని దిగువమెట్ట సమీపంలో బుధవారం ద్విచక్ర వాహనదారుడు రోడ్డుపై వస్తూ అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. అదేసమయంలో కర్నూలు నుంచి గిద్దలూరు వస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆగి ప్రమాదానికి గురైన వ్యక్తికి సహాయక చర్యలు అందించారు. తన కాన్వాయ్ వాహనంలో క్షతగాత్రుడిని ఎక్కించి గిద్దలూరు ఆసుపత్రికి పంపించారు.

గాయపడిన వ్యక్తిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గాయపడిన మహిళను తన వాహనంలో వైద్యశాలకు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

దగ్గరుండి చికిత్స చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

పీసీపల్లి, జూలై2(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళను తన వాహనంలో ఎక్కించుకుని వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స చేయించి మానవత్వాన్ని చాటారు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. వివరాలలోకి వెళ్తే.. మార్కాపురం మండలం గజ్జలకొండకు చెందిన నారు చెంచులక్ష్మమ్మ కందుకూరు నుంచి కనిగిరి వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. పెదఅలవలపాడు దాటిన తరువాత బైక్‌పై నుంచి జారి రోడ్డుపై పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆమెకు నుదుటిపై గాయమై రక్తం కారుతోంది. అదే సమయంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరికి వెళ్తూ రోడ్డుపై రక్తగాయాలతో ఉన్న మహిళను గుర్తించారు. వెంటనే తన వాహనాన్ని ఆపి గాయపడిన మహిళను తన వాహనంలో ఎక్కించుకుని కనిగిరికి తీసుకెళ్లి అక్కడ వైద్యశాలలో చేర్పించి దగ్గరుండి చికిత్స చేయించి మానవత్వం చాటాడు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు గాయపడిన మహిళ కృతజ్ఞతలు తెలిపింది.

బాధ్యతలు స్వీకరించిన పొగాకు బోర్డు ఆర్ఎం

ఒంగోలు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పొగాకు బోర్డు ఒంగోలు ప్రాంతీయ మేనేజర్(ఆర్ఎం)గా శీలం రామారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దక్షిణాదిలోని ఎస్ఎల్ఎస్, ఎస్‌బీఎస్ రెండు రీజియన్లకు ప్రస్తుతం ఒకే ఆర్ఎం పనిచేస్తుండగా ఆ పరిధిలో ప్రకాశం, నెల్లూరు జిల్లాలోని 11 వేలం కేంద్రాలు ఉన్నాయి. వాటన్నింటి పర్యవేక్షణ ప్రస్తుతం నియమితులైన ఆర్ఎం పరిధిలోనే నడవాల్సి ఉంది. ఇప్పటి వరకు ఆ స్థానంలో ఆర్ఎంగా పనిచేసిన ఎం. లక్ష్మణరావు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. అప్పటివరకు బోర్డు విజిలెన్స్ విభాగంలో ఓఎస్డీగా పనిచేస్తున్న రామారావును ఆ స్థానంలో ఉన్నతాధికారులు నియమించారు. గతంలో ఆయన కొండపి,టంగుటూరు కేంద్రాల్లో వేలం కేంద్ర నిర్వహణ అధికారిగా పనిచేశారు.

ఒంగోలు రీజియన్ కార్యాలయంలో ఆర్ఎంగా బాధ్యతలు స్వీకరించిన రామారావు

ఆయుష్షు తీసినా... ఆసరాగా నిలిచింది...!

చెట్లు మానవులకు ఎన్నో విధాలుగా మేలు చేస్తాయి. అటువంటి చెట్లను ఏదో ఒక కారణంతో నిర్దాక్షిణ్యంగా నరికి వాటి ఆయుష్షును తీస్తున్నారు. అటువంటి చెట్టుకు ఒకచోట విద్యుత్ స్తంభం కూలిపోకుండా ఉండేందుకు వాడే సపోర్ట్ తీగను చుట్టారు. ఎన్నో ఏళ్లుగా ఆ చెట్టును ఆసరాగా చేసుకుని ఆ స్తంభం నిలబడింది. ఇప్పుడు ఆ చెట్టును నరికివేశారు. పూర్తిగా చెట్టును నరికి మొదలును మాత్రం అలాగే ఉంచారు. నా ఆయుష్షు తీసినా నీకు ఆసరాగా నిలిచానని ఆ చెట్టు కరెంట్ స్తంభానికి చెప్తున్నట్లు కనిపిస్తున్న ఈ దృశ్యం పెద్దారవీడు మండలం తోకపల్లి - గొబ్బూరు మధ్య జాతీయ రహదారిపై కనిపించింది.

- త్రిపురాంతకం, ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

WANTED IMMEDIATELY

n 1) సైటు సూపర్‌వైజర్, 2) సైటు ఇంజనీర్స్‌గా మా కన్‌స్ట్రక్షన్ నందు పనిచేయుటకు అనుభవము కలిగిన అభ్యర్థులు వెంటనే కావలెను. విద్యార్హత, 1). ఏదేని డిగ్రీ / ఇంటర్, 2). B.Tech Civil or Diploma Civil, Contact సెల్: 6304413121

AJO-240762

లేడీస్ స్టాఫ్ కావలెను

n ఒంగోలు ప్రముఖ ఫర్నీచర్ షాప్‌లో పనిచేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను. వయస్సు 18 నుండి 35 లోపు వారు Q : 10th/Inter, జీతం : 12,000/- ఇవ్వబడును. సంప్రదించండి. సెల్: 9030590855

AJO-240764

PLOT FOR SALE

n ఒంగోలు కార్పోరేషన్ బోర్డర్‌లో రింగురోడ్డు సమీపంలో నివాస గృహాలు మధ్య మంగమూరులో ఇండ్ల స్థలాలు అమ్మబడును. తక్కువ ధరలకే ఇల్లు కట్టించి ఇవ్వబడును. సెల్: 9493521896.

AJO-211479

కోచింగ్

n నవోదయ కోచింగ్ : 5th, 8th నవోదయ ఎంట్రన్స్ లాంగ్‌టర్మ్ క్లాసులు జరుగుచున్నవి. హాస్టల్ వసతి కలదు. సంప్ర॥ గాంధీ పబ్లిక్ స్కూలు, మంగమూరు రోడ్డు, ఒంగోలు, సెల్: 9390410032.

AJO-445

ఉద్యోగ అవకాశాలు

n మంచి ఆహారము, ఆరోగ్యము, సిరిధాన్యములతో తయారు చేసిన ఆహారవస్తువులు, దోస మిక్స్, హెల్త్ మిక్స్, మిల్లెట్ బిస్కెట్స్, కొర్రలడ్డు, వీట్ గ్రాస్ బిస్కెట్స్, కరివేపాకు, మురుగులు మొదలైన ఆహార వస్తువుల ప్రమోషన్ కోసం సంప్ర॥ మధురశ్రీ, ఒంగోలు, సెల్: 8919154522

AJO-233083

క్లాసిఫైడ్ ప్రకటన

బ్లాక్ & వైట్ 4 లైన్లు రూ. 190/-
ప్రతి అదనపు లైనుకు రూ.45/-
కలర్ 4 లైన్లు రూ. 220/-
ప్రతి అదనపు లైనుకు రూ.50/-
5% GST అదనం

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

27వ డివిజన్‌లో కరపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ఒంగోలు మండలం వలేటివారిపాలెంలో..

చీమకుర్తిలో కరపత్రాన్ని అందిస్తున్న టీడీపీ నాయకులు

గత ఐదేళ్లలో విధ్వంసం.. కూటమి పాలనలో అభివృద్ధి

- ఎమ్మెల్యే దామచర్ల
- నగరంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' ప్రారంభం
- ఉత్సాహంగా పాల్గొన్న శ్రేణులు
- మద్దిపాడులో పర్యటించిన ఎమ్మెల్యే బీఎన్

ఒంగోలులో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

మద్దిపాడులో కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బీఎన్, నాయకులు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే అభివృద్ధిలో ఎంతో ముందంజ వేసిందని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని 5,6 డివిజన్లలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మమేకం అయ్యి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమిపై నమ్మకముంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎన్నికలకు ముందే తాము ప్రకటించినట్లు సూపర్ సిక్స్ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. అందులో భాగంగా పించన్లు పెంపు, తల్లికి వందనం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇక అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లోనే పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు. ఇక నిరుద్యోగ యువత కోసం డీఎస్సీ విడుదల చేసి ఉద్యోగాలు అందిస్తున్నామని, రైతన్నల కోసం అన్నదాత సుఖీభవతో అండగా నిలుస్తున్నామని చెప్పారు. అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం హయాంలో పింఛన్లు తొలగించారని, అలాగే రేషన్ కార్డులు కూడా కోల్పోయామని తెలిపారు. పారిశుధ్యం మెరుగుపరచాలని, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన దామచర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

27వ డివిజన్‌లో..

సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నగరంలోని 27వ డివిజన్‌లో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పప్పు శ్రీనివాసరావు, బూత్ ఇన్‌చార్జి వాకాటి వెంకటేష్, పప్పు రవీంద్ర, నారాయణం శివ, నారాయణ, ఎస్‌కే.కరిముల్లా, మునీర్, కరవది సాయి, నవీన్, ఆనందం పాల్గొన్నారు.

ఒంగోలు మండలంలో..

ఒంగోలు(రూరల్): కూటమి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని టీడీపీ నాయకులు కోరారు. బుధవారం వలేటివారిపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను అందజేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజ్‌విమల్, హనీఫ్‌పఠాన్, పోలవరపు వెంకటరామయ్య, నలమోతు బాలగంగాధర్, మండల అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు, వలేటి రాంబాబు, పిల్లుట్ల సుధాకర్, నల్లమోతు ఆంజనేయులు, నరేంద్ర పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే బీఎన్

మద్దిపాడు: అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మద్దిపాడు బీసీకాలనీలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బీఎన్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కూటమి పాలనలో తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి బ్యాంకు ఖాతాలో నగదు జమ చేసినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సుపరిపాలన జరుగుతోందని, గ్రామాల్లో రహదారులు, డ్రైన్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీకాలనీ అభివృద్ధి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ జయంత్‌బాబు, మండవ గోపీనాథ్, సురేంద్రబాబు, మందపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నున్నా బాలసుబ్రహ్మణ్యం, బీజేపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి వెంకట రమణ, అప్పల కుమారస్వామి, పోతినేని శ్రీనివాసరావు, నల్లూరి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: టీడీపీ అధిష్టానం పిలుపు మేరకు చీమకుర్తి పట్టణంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం ప్రారంభించారు. నాయకులు ఉత్సాహంగా ఇంటింటా తిరుగుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. నూతనంగా మంజూరైన అనారోగ్య బాధితులకు పింఛన్లు అందజేశారు. పట్టణంలోని 18,19 వార్డులతో పాటు మరికొన్ని వార్డుల్లో పర్యటించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కాట్రగడ్డ రమణయ్య, పట్టణ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య, యూనిట్ ఇన్‌చార్జి యడ్లపల్లి రామబ్రహ్మం, నాయకులు గొల్లపూడి సుబ్బారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు యథావిధిగా పొగాకు వేలం

ఒంగోలు(రూరల్), జూలై2(ఆంధ్రజ్యోతి): ఒంగోలు పొగాకు వేలంకేంద్రం-2లో గురువారం యథావిధిగా పొగాకు కొనుగోళ్లు జరుగుతాయని వేలంకేంద్రం నిర్వహణాధికారి జె.తులసి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు గ్రామాల వారీగా ఇచ్చిన వివరాల మేరకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురావాలన్నారు. ప్రతి బ్యారన్‌కు నాలుగు బేళ్ల మాత్రమే అనుమతి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. రైతులు గమనించాలని కోరారు.

సూపర్‌బజార్ ఎండీ బాధ్యతల స్వీకరణ

ఎండీ సురేంద్రను అభినందిస్తున్న సిబ్బంది

ఒంగోలు కార్పొరేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ది ఒంగోలు కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ (సూపర్‌బజార్) మేనేజింగ్ డైరెక్టర్‌గా నర్రా సురేంద్రబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉన్న ఆయన ఎండీగా నియమితులు కావడం పట్ల కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ ఉద్యోగులు, ఇతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

మద్దిపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): బసవన్నపాలెం దళితవాడలో చోరీ ఘటన బుధవారం వెలుగుచూసింది. ఎస్సై శివరామయ్య తెలిపిన వివరాల మేరకు.. దళితవాడలో జూపూడి వెంకటేశ్వర్లు ఇంటిలో రూ.30 వేలు నగదు అపహరణ చేసేందుకు త్రోవగుంటకు చెందిన గురవయ్య ప్రయత్నిస్తుండగా అతన్ని పట్టుకున్నట్లు చెప్పారు. కేసు విచారణ జరుగుతుందన్నారు.

టపాసుల తయారీకి లైసెన్స్ తప్పనిసరి

సూచనలు ఇస్తున్న సీఐ శ్రీకాంత్‌బాబు

మద్దిపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): టపాసుల తయారుచేసే వారు లైసెన్స్ తప్పక పొందాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ ఎస్.శ్రీకాంత్‌బాబు హెచ్చరించారు. బుధవారం సీతారామపురం, గురవారెడ్డిపాలెం గ్రామాల్లో మందుగుండు సామగ్రి తయారీ చేస్తున్న కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యజమానులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని, సామగ్రిని తగు ప్రాంతాల్లో భద్రపరచాలని సూచించారు.

శ్రీరామ్‌లో అనస్తీషియా సేవలు ప్రారంభం

ఒంగోలు కల్చరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అనస్తీషియా, క్రిటికల్ కేర్ విభాగాన్ని మరింత పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణ బుధవారం తెలిపారు. హైదరాబాద్‌లోని అనేక ప్రముఖ ఆస్పత్రులలో పనిచేసిన అనస్థీషియా డాక్టర్ ముప్పరాజు దీప్తి ఆస్పత్రిలో సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. ఒంగోలుకు సమీపంలోని పొదురుకు చెందిన డాక్టర్ దీప్తి తమ ఆస్పత్రిలో సేవలు అందజేయనుండటం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ శాంతకుమారి అభినందనలు తెలిపారు.

భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ

రికార్డులను తనిఖీ చేస్తున్న కో ఆర్డినేటర్ నాగేంద్రనాయక్

కొత్తపట్నం, జూలై2 (ఆంధ్రజ్యోతి): కొత్తపట్నంలోని భవిత కేంద్రాన్ని బుధవారం సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ పి.నాగేంద్రనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక మండల పరిషత్ పాఠశాల-1లో నిర్వహిస్తున్న ఈ కేంద్రాన్ని ఆయన పరిశీలించి 14 మంది విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యాప్రగతిని ఆయన పరీక్షించారు. టీచర్ లెర్నింగ్ మెటీరియల్ ద్వారా విద్యార్థులను ఆకర్షించే విధంగా బోధన జరగాలని సూచించారు. భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ ద్వారా అందిస్తున్న సేవలను మండలంలోని తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. ప్రతి బుధవారం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకునేలా చూడాలని ఆయన పేర్కొన్నారు.

రేపటి నుంచి సహజానందస్వామి ఆరాధనోత్సవాలు

సహజానందస్వామి విగ్రహమూర్తి

కొండపి, జూలై2 (ఆంధ్రజ్యోతి): శ్రీ సహజానంద భారతి స్వామి 32వ ఆరాధనోత్సవాలు మండలంలోని పెట్లూరు గ్రామంలో ఆనవాయితీగా శుక్రవారం నుంచి ప్రారంభం అవుతాయని ఆలయ కార్యనిర్వాహణాధికారి, గ్రామస్థులు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో స్వామి ఆరాధన కార్యక్రమం తొలిఏకాదశి రోజున 6వ తేదీన ప్రధాన కార్యక్రమం జరుగనుంది. ఆరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలుతోపాటు, ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు పాల్గొనాలని గ్రామ టీడీపీ నాయకుడు మూలె కోటేశ్వరరావు తెలిపారు.

'సుపరిపాలనలో తొలి అడుగు'ను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే బీఎన్

సంతనూతలపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ కోరారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో టీడీపీ నాలుగు మండలాల అధ్యక్షులు, సెక్రటరీలు, క్లస్టర్ ఇన్‌చార్జులు, కార్యకర్తలతో మాట్లాడారు. నెలరోజుల పాటు ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును వివరించాలన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు మై టీడీపీ యాప్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌటశ్రీనివాసరావు, రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు తదితరులు పాల్గొన్నారు.

సత్య పరామర్శ

విజయకుమార్‌ను పరామర్శిస్తున్న దామచర్ల సత్య

కొండపి(టంగుటూరు), జూలై2, (ఆంధ్రజ్యోతి): టంగుటూరు మండల టీడీపీ అధ్యక్షుడు కామని విజయ్‌కుమార్ తండ్రి కామని రామయ్య వార్ధక్యంతో ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో వివిధ కార్యక్రమాల్లో ఉన్న ఏపీ మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య బుధవారం కామని విజయ్‌కుమార్ కార్యాలయానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ నాయకుడు మక్కెన వెంకటరావు, నాయకులు పాల్గొన్నారు. కొండపి మండలంలోని పెరిదేపి గ్రామంలో ఇటీవల మరణించిన పార్టీ సానుభూతిపరులు రాయపాటి వెంకటసుబ్బమ్మ, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మార్టూరి బ్రహ్మయ్య పరామర్శించారు.

ఏకేయూ వీసీని కలిసిన నూకసాని

వైస్ చాన్స్‌లర్ మూర్తికి బొకే అందజేస్తున్న చైర్మన్ బాలాజీ

ఒంగోలు విద్య, జూలై 2(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పర్యాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ బుధవారం ఒంగోలులో ఆంధ్రకేసరి యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ డీవీఆర్.మూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. వీసీకి బొకే అందజేశారు. రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను బాలాజీ వివరించారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న టెంపుల్ పర్యాటకరంగంపై వారు చర్చించారు. కాగా నెల్లూరు విక్రమసింహపురం యూనివర్శిటీ రెగ్యులర్ వైస్ చాన్స్‌లర్‌గా నియమితులైన కొమరోలుకు చెందిన అల్లం శ్రీనివాసరావు కూడా వీసీ మూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిశాంత్‌కుమార్

మాట్లాడుతున్న డైరెక్టర్లు నిశాంత్‌కుమార్, రాహుల్‌దేవ్‌శర్మ

ఒంగోలు క్రైం, జూలై2(ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విధినిర్వహణలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ నిశాంత్‌కుమార్ పేర్కొన్నారు. ఎక్సైజ్‌శాఖ ఉద్యోగోన్నతి పొందిన ఎస్‌ఐలు, సీఐలు, ఏఈఎస్‌లకు ఒంగోలులోని పోలీసు శిక్షణ కళాశాలలో బుధవారం జరుగుతున్న శిక్షణను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్సైజ్‌శాఖలో నమోదు అయిన కేసులను నూతన సాంకేతిక పద్ధతి ద్వారా దర్యాప్తు చేసేలా శిక్షణకాలంలో పరిణతి సాధించాలన్నారు. బీఎన్ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. చెక్‌పోస్టుల వద్ద పనితీరు, అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. మొత్తం 102మందికి ఆగస్టు 12వ తేదీతో శిక్షణ ముగుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ హేమంత్‌నాగరాజు, పీటీసీ ప్రిన్సిపాల్ లక్ష్మణకుమార్, ఎక్సైజ్ జిల్లా అధికారి ఆయేషాబేగం, ఒంగోలు సీఐ లీనా తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలకు ఉచితంగా న్యాయ సేవలు

- న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఇబ్రహీంషరీఫ్

ఆధార్ కేంద్రం వద్ద న్యాయాధికారి ఇబ్రహీమ్‌షరీఫ్

ఒంగోలు క్రైం, జూలై2(ఆంధ్రజ్యోతి): న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఖైదీలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని ఆ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి షేక్ ఇబ్రహీంషరీఫ్ తెలిపారు. మంగళవారం ఒంగోలులోని జిల్లా జైలును ఆయన సందర్శించి అక్కడ ఖైదీలతో మాట్లాడారు. న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే స్థోమత లేని వారికి న్యాయసేవాధికార సంస్థ నుంచి ఉచితంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ సిస్టం ద్వారా న్యాయ సహాయం అందజేస్తామన్నారు. తొలుత జైలులో వంటగది, స్టోర్ రూమ్ పరిశీలించారు. ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జైలు పర్యవేక్షణాధికారి పి.వరుణారెడ్డి, డాక్టర్ బ్రహ్మతేజ, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.రవిశంకర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వీరరాఘవులు, జైలర్ యల్లమంద తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం పరిశీలన

ఒంగోలు(రూరల్): ఒంగోలు నగరం సంతపేటలోని గల ఆధార్ సేవా కేంద్రాన్ని బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయాధికారి ఇబ్రహీమ్‌షరీఫ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ కొంతమంది పేదలకు ఆధార్‌కార్డులు లేవని, అలాంటి వారికి బాధ్యత తీసుకుని అందేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో పీడీ ఎస్.సువర్ణ, తహసీల్దార్ పి.మధుసూదనరావు, జిల్లా పిల్లల సంరక్షణ అధికారి డి.దినేష్, న్యాయవాదులు ఎ.గ్రేస్‌కుమారి, నూకతోటి రవికుమార్, ఎ.రామసుబ్బయ్య, బచ్చు రాజేష్, పారాలీగల్ వలంటీర్లు పెంట్యాల శ్రీనివాసరావు, పి.సతీష్, ఎస్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హాకీ పోటీలకు ఎంపిక

లోహితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సంతనూతలపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): హాకీ ఇండియా ఆధ్వర్యంలో జార్ఖండ్ రాష్ట్రం రాంచిలో ఈనెల 3 నుంచి 12వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి సబ్‌జూనియర్ మహిళల హాకీ పోటీలకు మైనంపాడు హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని ఎ.లోహిత ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక స్కూలులో హెచ్ఎం నరసింహారావు ఆమెను అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ బ్రహ్మయ్య, పీఈటీలు రవికుమార్, శ్రీనివాసరావు, జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి ఆగమన ఉత్సవాలు

గానం చేస్తున్న వినోద్‌కుమార్

ఒంగోలు కల్చరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని శ్రీఅభయాంజనేయస్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఇక సాయంత్రం స్వామివారికి ఊంజల్ సేవ జరిగింది. దేవస్థాన ఆస్థాన విద్వాంసులు వినోద్‌కుమార్ అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు. ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, అర్జిత సేవల ధర్మకర్త సుశీలాదేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ.రామకృష్ణారావు, ధర్మకర్తలు వెంకటేశ్వరరావు, లక్ష్మీకుమారి, జైశంకర్ పర్యవేక్షించారు. ఆరాధన ఉత్సవాల్లో భాగంగా గురువారం హనుమద్ యాగం, పూర్ణాహుతి, సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణ జరుగుతుందని వారు తెలిపారు.

ఘనంగా ఎంపీ మస్తాన్‌రావు జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ వ్యాపారవేత్త, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలను ద్రావిడ దేశం అధ్యక్షుడు వి.కృష్ణారావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక హౌసింగ్‌బోర్డులోని బొమ్మరిల్లు శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చిరంజీవి, చిరుమామిళ్ళ గోపీకృష్ణ, మల్లిబోయిన రాజు, నాగం వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌలుకార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

కొత్తపట్నం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కౌలు చేసుకునే రైతులు అందరూ కౌలు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏవో జి.కిషోర్‌బాబు కోరారు. బుధవారం మండలంలోని గమళ్ళపాలెం, వజ్జిరెడ్డిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కౌలుకార్డును పొందేందుకు రైతులు గ్రామ రెవెన్యూ అధికారిని, వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, ఏఈవో అజయ్‌కుమార్, వీఏఏ రవి, సిబ్బంది సురేష్, అమృత, జహిదా పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9వతేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఒంగోలులోని యూటీఎఫ్ భవన్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వర్గాల సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హక్కులను కాపాడుకునేందుకు కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఐక్యంకావాల్సిన అవసరం ఉందని చెప్పారు. విశాఖ ఉక్కును కూడా ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసిందని విమర్శించారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం ఈనెల సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఎల్ఐసీ యూనియన్ నేత పారా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో నాయకులు రమేష్, జీవీ.కొండారెడ్డి, ఏవీ.పుల్లారావు, తాళ్ళూరు వెంకటేశ్వర్లు, డి.వీరాంజనేయులు, బాబురావు, టి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నూతన కార్యవర్గం

ఒంగోలు కలెక్టరేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం ఒంగోలులోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఒంగోలు చిట్టిబాబు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఉపాధ్యక్షుడిగా వేల్పుల తిరుమలకృష్ణ, జిల్లా సలహాదారుడుగా పి.గురవయ్య, ఆర్.కొండయ్య, జిల్లా ఇన్‌చార్జిగా జడా ప్రసాద్‌తో పాటు మరో ఐదుగురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. కేంద్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా పోరాటం చేసేది ఒక్క బీఎస్పీ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఒంగోలు వసంత్, ఆంజనేయులు, కాలేషా పాల్గొన్నారు.

విద్యుత్ భద్రత వారోత్సవాల ర్యాలీ

సింగరాయకొండ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా బుధవారం సింగరాయకొండలో విద్యుత్‌శాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక విద్యుత్ కార్యాలయం నుంచి పాకల రోడ్డు వరకు కొనసాగింది. ఏడీఈ యుగంధర్ మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది భద్రతా ప్రమాణాలతో విధులను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, సుజాతనగర్ 4వ లైన్, డోర్ నెంబర్ 7-239/బి లో నివాసం కుంచాల కొండయ్య గారి కుమారుడు కుంచాల దానామూర్తి గారు మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని కొనుగోలు నిమిత్తం అమ్మనబ్రోలు జ్వాలా ప్రసాదరావు గారి భార్య అమ్మనబ్రోలు రామలక్ష్మీ గారితో **తేది.02-05-2025న** విక్రయ ఖరారు అగ్రిమెంట్ వ్రాయించుకొనియున్నారు. ఒరిజినల్‌గా దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థిని అమ్మనబ్రోలు వెంకటేశ్వరరావు గారి కుమారుడైన జ్వాలా ప్రసాద్‌రావు గారు ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెంబర్ 801 ఆఫ్ 1986 ద్వారా కొనుగోలు చేసి సమస్త సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవిస్తూయుండి ఎవ్వరికీ ఎటువంటి వ్రాతలు వ్రాయకుండానే 17-2-2025వ తేదీన మరణించినారనీ, వారి మరణానంతరం, వారి భార్య మరియు ఏకైక వారసురాలు అయిన అమ్మనబ్రోలు రామలక్ష్మీ గారికి సంక్రమించి వారు సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచూ నా క్లయింట్ పేరుపై విక్రయ ఖరారు అగ్రిమెంటు వ్రాయించి అడ్వాన్స్‌గా తగు మొత్తము పొందియున్నారని తెలియజేయడమైనది.

కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికైననూ ఏవిధమైన హక్కులు ఉన్నయెడల, సదరు విక్రయమునకు సంబంధించి హక్కులు గానీ, అభ్యంతరములు గానీ ఉన్న యెడల లిఖిత పూర్వకముగా తగిన దస్తావేజులతో ఈ నోటీసు ప్రచురించిన (15) దినములలోపు ఈ క్రింది సంతకందారులను సంప్రదించగలరు. లేనియెడల ఎవరికీ ఏవిధమైన హక్కులుగానీ, అభ్యంతరములు గానీ లేవని భావించి నా క్లయింట్ దిగువ సెడ్యూల్ దాఖలా ఆస్తికి సంబంధించి విక్రయమును పూర్తిగావింపగలరు. గడువు తర్వాత వచ్చు అభ్యంతరములు నా క్లయింట్‌ను గానీ, తదుపరి జరుగు విక్రయమును గానీ, లావాదేవీలను గానీ బద్ధపరచజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు :

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన ఒంగోలు **గ్రామ సర్వే నెంబర్ 219రు.**లో (వెంగముక్కపాలెం గ్రామ పంచాయతీ పి.ఆర్. నెంబర్ 2, తేది. 30-10-1976 అప్రూవుడ్ ప్లాన్ దాఖలా) య. 1-70 సెంటలోని ప్లాన్ దాఖలా ప్లాట్ నెంబర్ 14రు.లోని ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు:** విన్నకోట శ్రీనివాసరావు గారి ప్లాట్ నెంబర్ 13, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర:** విన్నకోట శ్రీనివాసరావు గారి ప్లాట్ నెంబర్ 15, **ఉత్తరం:** ఏలూరి శివయ్య యితరులకు విక్రయించిన భూమి.

ఈ హద్దులలోని 2730 చ.అడుగులు లేక 304 చ.గజములు లేక 254.1 చ.మీ ఖాళీ స్థలము.

ఇట్లు : **చల్లా వెంకటప్పారెడ్డి,** న్యాయవాది.
డోర్ నెం. 46-139-63, 2వ లైను, కృష్ణానగర్,
వెంకటేశ్వరస్వామి టెంపుల్ దగ్గర, సమతానగర్, ఒంగోలు,
ప్రకాశం జిల్లా, సెల్: **9848044909**

వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి

తర్లుపాడులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందుల

పుల్లలచెరువులో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

వైపాలెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్మన్, నాయకులు

» సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో

ఎమ్మెల్యే నారాయణరెడ్డి పిలుపు

తర్లుపాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను టీడీపీ శ్రేణులు తిప్పికొట్టాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తర్లుపాడులో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందన్నారు. సీఎం చంద్రబాబు తొలి ఏడాదిలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్‌ల పెంపు, యువతకు ఉద్యోగాల నియామకాలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20వేలు అందిస్తుందన్నారు. జగన్‌రెడ్డి పనులు పూర్తి చేయకుండానే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం సిగ్గుచేటన్నారు. త్వరలో మార్కాపురం జిల్లా అవుతుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యు.చిన్నపురెడ్డి, కంచెర్ల కాశయ్య, మండల యూత్ అధ్యక్షుడు మేకల వెంకట్, పి.గోపినాథ్ చౌదరి, లక్ష్మయ్య, జి.సుబ్బయ్య, జి.నరసింహులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఎమ్మెల్యే కందుల అన్నారు. మండలంలోని దరిమడుగు గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

పొదిలి : అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 1వ వార్డులో సుపరిపానకు తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అన్నిర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. వైసీపీ పాలకులు ఇచ్చిన ప్రతి హామీని విస్మరించిన విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన గత పాలకులు ప్రజా ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తుండడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్ : ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ఆదిశగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని 2, 9 వార్డులలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించామని, సూపర్ 6 పథకాలపై అభిప్రాయాలు తెలుసుకోవడంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. వైసీపీ పాలకులవి మాటలు బారెడు, చేతలు జానెడు అని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని గత పాలకులు ప్రజా ప్రభుత్వంపై బురద చల్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మఒడిని ఎంతమందికి ఇచ్చారో జగన్‌రెడ్డి చెప్పాలని అశోక్‌రెడ్డి ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్, సీపీఎస్ రద్దు ఏమయ్యాయన్నారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందని, అన్న క్యాంటీన్లు, ఉచిత సిలిండర్లు, తల్లికివందనం హామీలను అమలు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు షానేషావలి, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాలీశ్వరయ్య, కౌన్సిలర్ చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

కొమరోలు : ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అన్ని హామీలను నిలబెట్టుకున్నామని టీడీపీ మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ మాజీ సభ్యుడు ముత్తుముల సంజీవరెడ్డి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాల అమలుకు చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు గోడి ఓబుల్‌రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు తిరుమలరెడ్డి, నాయకులు చలిచీమల శ్రీనివాసచౌదరి, సుభాని, బాషా పాల్గొన్నారు.

వసతులు కల్పిస్తాం : ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు : సుపరిపాలనతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడమే ప్రభుత్వం లక్ష్యం అని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. బుధవారం పుల్లలచెరువులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామాన్నీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు రూ.15కోట్లతో సీసీ రోడ్డు పనులు చేపట్టామన్నారు. సూపర్‌సిక్స్ పథకాల్లో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పింఛన్‌లు, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, ఆగస్టులో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకున్న ఎరిక్షన్‌బాబు పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, టీడీపీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, నాయకులు కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, శనగ నారాయణరెడ్డి, కొలుకులూరి కుమార్,మేడికొండ లక్ష్మినారాయణ, భాస్కర్, రాధకృష్ణ, ఎంపీపీ వెంకటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : ఏడాది పాలనలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను నెరవేరుస్తున్న మన మంచి ప్రభుత్వం అని ఒంగోలు టీఎన్‌టీయూసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య పేర్కొన్నారు. మండలంలోని కడపరాజుపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో నెరవేర్చిన హామీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెమ్మసాని మల్లయ్య, నాగరాజు, శ్రీను, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం : సూపర్‌సిక్స్ హామీలను ఏడాదిలోనే అమలు చేసి ప్రజా ప్రభుత్వం అనిపించుకుందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని స్థానిక చైతన్యనగర్‌లో బుధవారం ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టీడీపీ ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజా ప్రభుత్వ ఏడాది పాలనపై కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ మస్తాన్ వలి, పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ల మల్లికార్జునరావు, మాజీ సర్పంచి కంచర్ల సత్యనారాయణగౌడ్, టీడీపీ నాయకులు చిట్యాల వెంగళరెడ్డి, కొత్త మాసు సుబ్రహ్మణ్యం, గోళ్ల సుబ్బారావు, మంత్రునాయక్, తోట మహేష్, జనసేన పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త రాజామణి

పత్తిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

శాస్త్రవేత్త రాజామణి

పెద్ద దోర్నాల, జులై 2 (ఆంధ్రజ్యోతి) : పత్తిలో సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త రాజమణి అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో గుంటూరుకు చెందిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం శాస్త్రవేత్తలు రాజామణితో పాటు ఎల్.రాజేష్ చౌదరి, మనోజ్‌కుమార్, దర్శి కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ జీ రమేష్ బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన రైతులకు పత్తి పంట సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తిలో మేలైన నాటు వంగడాలు, హైబ్రిడ్ రకాలు సాగు, పైరును ఆశించే రసం పీల్చుపురుగు, పచ్చదోమ, కాయ తొలుచుపురుగు, గులాబీ రంగు పురుగు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. వేప కషాయంతోనే చాలా వరకు ప్రాథమిక దశలో తెగుళ్లు నివారించవచ్చన్నారు. పత్తి చేను చుట్టూ జొన్న, బంతిపూల మొక్కలు నాటుకోవాలన్నారు.గట్లపై కలుపు మొక్కలు లేకుండా చూడాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట రమణ, ఎస్ఎంఎస్ మానస, టీవీ రెడ్డి, ఏవో జవహర్‌లాల్‌నాయక్, ఐటీడీఏ కోఆర్డినేటర్ మంతన్న పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వారాహి పూజలు

మార్కాపురం వన్‌టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో వారాహి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వేలూరి ఆంజనేయశర్మ, వరుణ్ తేజ శర్మ జగదాంబ మాత మూల విరాట్‌కు అభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం జగదాంబ మాత ఉత్సవమూర్తికి ఏడురోజు దుమ్ర వారాహి అలంకరణ నిర్వహించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు పర్యవేక్షించారు.

ప్రమోషన్లు కల్పించాలి

గిద్దలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వీఆర్వోలందరికీ సీనియర్ సహాయకులుగా, ఆర్ఐలుగా ప్రమోషన్లు కల్పించాలని వీఆర్వోల సంఘం జిల్లాశాఖ అధ్యక్షుడు వైపీ రంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. గిద్దలూరు మండల గ్రామ రెవెన్యూ అధికారులతో జరిగిన సమావేశంలో రంగయ్య ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గ్రేడ్-2 వీఆర్వోలకు గ్రేడ్-1 వీఆర్వోలుగా ప్రమోషన్ కల్పించాలని కోరారు. సచివాలయంతో సంబంధం లేకుండా తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో విధులు నిర్వహించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో స్థానిక వీఆర్వోల సంఘం నాయకులు వెంకటరామయ్య, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీఆర్వోల సంఘ జిల్లా అధ్యక్షుడు

ఫసల్ బీమాతో రైతులకు ప్రయోజనం

కొలుకులలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

పెద్దారవీడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్‌లో పంటలు సాగుచేసే రైతులకు ఫసల్ బీమా యోజనతో ప్రయోజనం చేకూరనుందని ఏవో ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని వైడీ పాడు రాజంపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో లక్ష్మీనారాయణ రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంటలకు సాగు చేసిన రైతులకు బీమా చెల్లిస్తే పంట నష్టపోతే పథకం వర్తిస్తుందన్నారు. బీమా నగదు చెల్లించడానికి కంది, సజ్జ, పత్తి, మిరప, మినుములు, నూగు పంటలకు జూలై 31 చివరి తేదీ కాగా, వరి పంటలకు ఆగస్టు 15 తుది గడువన్నారు. వరి పంటను గ్రామం యూనిట్‌గా, కంది, సజ్జ, పత్తి, మిర్చి పంటలను మండలం యూనిట్‌గా, మినుము, నూగు పంటలను జిల్లా యూనిట్‌గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రీమియం చెల్లించిన రైతులు తప్పక ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. ప్రీమియం చెల్లించబోయే రైతులు డిజిటల్ క్రాప్ సోన్‌సర్టిఫికేట్‌ను రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రామాంజనేయులు, ఏఈవో సునీల్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

రాచర్ల : విత్తన ఉత్పత్తి కోసం మొక్కజొన్న సాగు చేసే రైతులు విత్తన ఉత్పత్తి కంపెనీ ప్రతినిధుల నుంచి అగ్రిమెంట్ తీసుకున్న తర్వాతే మొక్కజొన్న సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. మండలంలోని ఆకవీడు-1, ఆరవీటికోట గ్రామాల్లో బుధవారం ఆయన రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో కూడా విత్తనాలు, పురుగుమందు ఎరువులు కొనుగోలు చేసే రైతులు దుకాణ యజమానుల నుంచి తప్పకుండా రసీదు పొందాలని, పొందిన రశీదులు ప్యాకెట్లు జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, వీఏఏలు ఎన్ మధు శంకర్, కే వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

కొమరోలు : మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రైతులు తమ పంటలకు విధిగా పంటల బీమాను చేసుకోవాలని వ్యవసాయాధికారి రాజశ్రీ తెలిపారు. మండలంలోని బాదినేనిపల్లిలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏవో రాజశ్రీ మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌లో సాగుచేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో లబ్ధిపొందాలన్నారు. ఖరీఫ్‌లో సాగుచేస్తున్న వరి, కంది, సజ్జ, మినుము, నువ్వులు, పత్తి, పచ్చిమిర్చి పంటలకు బీమా చేసుకోవాలన్నారు.

ఎర్రగొండపాలెం రూరల్ : రైతులు సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించాలని ఏవో కె నీరజ అన్నారు. బుధవారం మండలంలోని కొలుకుల, గోళ్లవిడిపి గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సాగు చేసిన పత్తి పంటలను పరిశీలించారు. పత్తి పంటలో తీసుకోవాల్సిన జగ్రత్తలను రైతులకు వివరించారు. ముందుగా ఆయా గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతు భరోసా పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ పొట్టయ్య, డి ధనేశ్వర్ నాయక్, పెద్ద మస్తాన్, పి పార్వతి బాయ్, రైతులు పాల్గొన్నారు.

బేస్తవారపేట : మొక్కజొన్న రైతులు కంపెనీ అనుమతి తీసుకున్న తర్వాతే సాగు చేయాలని ఏవో షేక్ అబ్దుల్ రఫి సూచించారు. బుధవారం మోక్షగుండం, పందిళ్లపల్లె గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది ఎన్.ఆదిగణేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల :ఏటా సాగు చేసే పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని ఎర్రగొండపాలెం వ్యసాయ సహాయ సంచాలకలు వెంకట రమణ అన్నారు. మండలంలోని చిన్నదోర్నాల, చిన్నగుడిపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ పంట మార్పిడి విధానంతో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, యాంత్రీకరణ తదితర పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో జవహర్‌లాల్ నాయక్, ఏఈవో చైతన్యకుమార్, వీఏఏ రాజేంద్రప్రసాద్, హరిజన నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు

వీడ్కోలు సభలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కంభం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌సత్తార్ అధ్యక్షతన ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. బదిలీల ప్రక్రియలో భాగంగా పాఠశాల నుంచి వెళ్లే ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. హెచ్ఎంగా, ఎంఈవోగా సేవలందించి బదిలీపై వెళ్తున్న బి.మాల్యాద్రి మంచితనాన్ని, వృత్తి నిబద్ధతను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఉద్యోగోన్నతిపై హెచ్ఎంగా, రాచర్ల ఎంఈవో-1గా వెళ్లే మొయినుద్దీన్ సేవలను ప్రశంసించారు. అనంతరం ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందచేశారు.

మైనర్లకు ద్విచక్ర వాహనాలిస్తే చర్యలు

గిద్దలూరు టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి పంపిస్తే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ కె.సురేష్ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని అన్నారు. ఇటీవల ముండ్లపాడులో ముగ్గురు చిన్నారులు వాహనం నడిపి ఒకరి ప్రాణం తీసుకున్నారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా, జైలు తప్పదని, ఆ కోవలో తల్లిదండ్రులు కూడా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న విద్యుత్ శాఖ ఈఈ నాగేశ్వరరావు

విద్యుత్ పొదుపుపై అవగాహన ఉండాలి

మార్కాపురం వన్‌టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వినియోగంలో పొదుపు పాటించాలని, భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని మార్కాపురం విద్యుత్ శాఖ ఈఈ నాగేశ్వరరావు అన్నారు. జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ఆదా చేస్తే విద్యుత్ ఉత్పత్తి చేసినట్లేనన్నారు. అనాధికారిక విద్యుత్ వినియోగం అనర్ధదాయకం, చట్ట విరుద్ధమన్నారు. రైతులు విద్యుత్ పరికరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఏడీఈ శ్రీయానాయక్, జేఈలు నాగేందర్ రెడ్డి, యశోధ, డివిజన్‌లోని ఏఈలు, సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

మార్కాపురం వన్‌టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పట్టు పరిశ్రమ కేంద్రంలో ప్రభుత్వం వారితో మార్కాపురం పట్టణ, గ్రామీణ ప్రాంత యువతకు శిక్షణ, ఉపాధి కల్పన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నాగశీను బుధవారం ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, అసిస్టెంట్ ప్లంబర్, పదో తరగతి, ఐటీఐ ఆపై చదివిన యువకులు 16-45 ఏళ్ల వారికి నేర్పిస్తామని ప్రముఖ ప్రైవేట్ కంపెనీలలో ప్లేస్‌మెంట్ చూపిస్తామని తెలిపారు. 16-45 ఏళ్ల యువతులు, మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ నేర్పించి సర్టిఫికెట్ అందిస్తామన్నారు. వివరాలకు 8099424471 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

కనీస వేతనం ఇవ్వాలి

నోటీసు అందజేస్తున్న ఆర్‌పీలు

గిద్దలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ భద్రత కల్పించి, కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేసి కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ మెప్మా ఆర్పీలు కార్యాలయంలో సమ్మె నోటీసు అందచేశారు. గ్రేడింగ్ విధానం రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, గ్రూప్ ఇన్స్యూరెన్స్ రూ.10లక్షలు ఇవ్వాలని, పెండింగ్ వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ ఈనెల 9వ తేదీన జాతీయ కార్మిక సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్లు ఆర్పీల సంఘం ప్రతినిధులు ఫాతిమా, రూతమ్మ, సాయిలక్ష్మి అధికారులకు సమ్మె నోటీసును అందచేశారు.

రేపు డిప్యూటీ సీఎం రాక

మార్కాపురంరూరల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈనెల 4న మార్కాపురంలో పర్యటించనున్నారు. ఉదయం 10.45 నిమిషాలకు గన్నవరం విమానాశ్రయం నుంచి మార్కాపురం పట్టణ శివారు అల్లూరి పోలేరమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.45 నిమిషాల నుంచి 11.15 వరకు తర్లుపాడు రోడ్డులోని సాయిబాలాజీ స్కూల్ ఎదురుగా సభ వద్దకు రోడ్డు మార్గం ద్వారా చేరుకుంటారు. 11.15 నుంచి 11.25 నిమిషాల వరకు పశ్చిమ ప్రకాశంలో తాగునీటి సరఫరా కోసం జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేస్తారు. 11.25 నుంచి 12.45 నిమిషాల వరకు బహిరంగ సభలో మాట్లాడుతారు. మధ్యాహ్నం 12.45 నుంచి 1.30 నిమిషాల సమయం రిజర్వులో ఉంచారు. 1.30 నిమిషాల నుంచి 1.35కి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళతారు.

బెల్టు షాపులపై దాడులు

22 క్వార్టర్ బాటిళ్ల సీజ్, ఇద్దరి అరెస్టు

కంభం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఎక్సైజ్ పరిధిలో బేస్తవారపేట, అర్థవీడు మండలాలలో బెల్టుషాపులపై దాడి చేసిన ఎక్సైజ్ సిబ్బంది 22 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి తెలిపారు. బేస్తవారపేటలో ఎం.చెంచయ్య అనే వ్యక్తి నుంచి 10 మద్యం బాటిళ్లు, అర్థవీడు మండలంలోని పాపినేనిపల్లెలో ఎన్.మంత్రులు వద్ద 10 మద్యం బాటిళ్లు ఉండగా అతనిని అరెస్టు చేసి, సరుకును సీజ్ చేసినట్లు చెప్పారు.

డ్రంకెన్ డ్రైవ్ మిషన్ బహూకరణ

బేస్తవారపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : బేస్తవారపేట మినీ లారీ యూనియన్ సభ్యులు పోలీసులకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ మిషన్‌ను బహూకరించినారు. బుధవారం మార్కాపురం డీఎస్పీ నాగరాజుకు ఆ మిషన్‌ను అందజేశారు. డీఎస్పీ మాట్లాడుతూ లారీ యూనియన్ సభ్యులను ప్రతి ఒక్కరు ఆదర్శకంగా తీసుకొని పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ రవీంద్రారెడ్డి, లారీ యూనియన్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసులు, రఫీ, సభ్యులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం బహిష్కరణ

ఎర్రగొండపాలెం, జులై 2 (ఆంధ్రజ్యోతి) : ఎర్రగొండపాలెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కిరణ్‌గౌడ్, జడ్పీటీసీ సభ్యుడు విజయబాస్కర్, వైసీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, వైసీపీ సర్పంచులు బుధవారం బహిష్కరించారు. సర్వసభ్య సమావేశం తేదీని ప్రకటించిన ఎంపీడీవో శ్రీనివాసరావు సభకు రానందున తాము ఎవరికి సమస్యలు చెప్పుకోవాలని, అందుకు నిరసనగా సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ఎంపీపీ కిరణ్‌గౌడ్ తెలిపారు.

ఆట వస్తువుల అందజేత

గిద్దలూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శాఖ గ్రంథాలయానికి కోలాటం కర్రలు, చెస్‌బోర్డు, ఇతర ఆట వస్తువులను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సలహాదారులు వెంకటేశ్వర్లు అందచేశారు. కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రామిరెడ్డి, కార్యదర్శి ఫరూఖ్, రిటైర్డ్ హెచ్ఎం ఓబులేసు పాల్గొన్నారు.

ఖాసీం పీరుకు పగలు ఉత్సవం

మార్కాపురం వన్‌టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మొహర్రం వేడుకలు సందర్భంగా పట్టణంలోని గొర్లగడ్డ పీర్ల చావిడిలోని ఇమామ్ ఖాసీం(గొట్టిపడియా) పీరుకు బుధవారం పగలు ఉత్సవం నిర్వహించారు. దశాబ్దాల సాంప్రదాయాన్ని అనుసరించి పీరుకు పగలు ఉత్సవం నిర్వహించటం ఆనవాయితీ. వెండి గొడుగులు, నాగాభరణాలు, రంగురంగుల దట్టీలు, పూలమాలలతో అలంకరించిన పీరును భక్తులు దర్శించుకున్నారు. అగ్నిగుండం తొక్కి భక్తులు అడిగిన ప్రశ్నలకు పీరును ఎత్తుకుని ముజావర్లు సమాధానం చెప్పారు. పట్టణంలోని వీధులలో పీరు నగరోత్సవంలో విహరించింది.

పగలు ఉత్సవంలో ఖాసీం పీరు

సమాఖ్య సమావేశంలో మాట్లాడుతున్న డీజీఎం ఉమామహేశ్వరావు

స్త్రీనిధి నగదును వాడుకుంటే క్రిమినల్ చర్యలు

● డీజీఎం ఉమామహేశ్వరావు

వెలిగండ్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : గ్రామ సంఘాల్లో ఉన్న స్త్రీనిధి రుణాలు వసూలు చేసి సొంతానికి వాడుకున్నావీవోఏలపై క్రిమినల్ చర్యలు తప్పవని డీజీఎం ఉమామహేశ్వరావు హెచ్చరించారు. బుధవారం వెలిగండ్లలోని సమాఖ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండలంలో 31 గ్రామ సంఘాలు స్త్రీనిధి రుణాలు తీసుకొని చెల్లించకుండా ఉన్నారని, వాటిల్లో 7,53,000 బకాయిలు ఉన్నాయయి అన్నారు. ఈ రుణాలు ఈ నెల 15వ తారీకులోపు చెల్లించాలన్నారు. కూటమి ప్రభుత్వం సంఘ సభ్యుల పిల్లలకు విద్యా రుణాలు అందిస్తుందని, ఒక్కో సభ్యురాలికి లక్ష చొప్పున ప్రభుత్వం అందిస్తుందన్నారు. స్త్రీనిధి రుణాలను తీసుకొని జీవనోపాధులకు ఉపయోగించి ఆర్థికంగా అభివృద్ధి చెందలన్నారు ఈ కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ సంపత్ కుమార్, ఏపీఎం టీ. జీవరత్నం, సీసీలు పాల్గొన్నారు.

పోతవరంలో సాగు చేసిన పైరును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

దర్శి, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి కె. రాధ సూచించారు. మండలంలోని పోతవరం, దేవవరం గ్రామాల్లో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడ సాగు చేసిన పైర్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగు చేసిన పైర్లకు తప్పని సరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. కౌలు రైతులు కార్డులు తీసుకోవాలని కోరారు. కార్డులు ఉన్న రైతులకు మాత్రమే అన్నదాన సుఖీభవ పథకం అందుతుందని ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి కొప్పల్లి

పామూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : న్యాయం కోసం పేదల పక్షాన నిలబడి పోరాటం చేసిన న్యాయవాది, బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ కొప్పల్లి సుబ్బరాయుడని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కొనియాడారు. మండలంలోని కోడిగుంపుల గ్రామంలో కొప్పల్లి సుబ్బరాయుడు వర్థంతిని ఆయన వ్యవసాయ క్షేత్రంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఉగ్ర, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కొప్పల్లి కాంశ్య విగ్రహాన్ని వారు ప్రారంభించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దశరథరాములు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, యారవశ్రీనివాసులు, చుంచు కొండయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, మన్నం రమణయ్య, తిరివీధి జనార్ధనరావు, గడ్డం బాలసుబ్బయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు ఉగ్ర పరామర్శ

పీసీపల్లి,జూలై2(ఆంధ్రజ్యోతి):పీసీపల్లి పంచాయతీ టీడీపీ గ్రామకమిటీ మాజీ అధ్యక్షుడు మూలె సత్తిరెడ్డిని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన సత్తిరెడ్డి ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొంది ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఉగ్ర సత్తిరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

విద్యుత్‌ను పొదుపు చేయాలి

పామూరు, జూలై 2, (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ దుబారాను అరికట్టి పొదుపు చర్యలు చేపట్టాలని డీఈఈ కృష్ణారెడ్డి సూచించారు. స్థానిక డీఈ కార్యాలయంలో జాతీయ భద్రతా వారోత్సం సందర్భంగా పామూరు విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని పామూరు, సీఎస్‌పురం, వెలిగండ్ల సెక్షన్ షిఫ్ట్ ఆపరేటర్స్‌తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సబ్‌స్టేషన్ నిర్వహణ, ఎల్‌సీ ఇచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో స్థానిక ఇన్‌చార్జి ఏఈ జిలానీబాష, సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాక్సీడ్రైవర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

ది పామూరు ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం జరిగింది. అధ్యక్షులుగా షేక్ నాయబ్‌రసూల్, కార్యదర్శిగా దిండు సత్యనారాయణ, ట్రెజరర్‌గా పటాన్ జిలాని, ఉపాధ్యక్షులుగా కొండయ్య,సహాయ కార్యదర్శిగా పంగా ఆంజనేయులుతో పాటుమరో 13 మందిని నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు. సీఐటీయూ నాయకులు కే మాల్యాద్రి, కాలేషా, నాయబ్‌రసూల్, రవి, శివాజి, నాగేంద్ర, బుజ్జి పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

ముండ్లమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రైతులు పంటలు సాగు చేసే ముందు భూసార పరీక్షలు చేయించుకొని తదనుగుణంగా పంటల సాగు చేసుకున్నట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించ వచ్చని వ్యవసాయ శాఖ ఏఈవో శ్రీకీర్తి అన్నారు. జమ్మలమడ, మారెళ్ళ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు రాధామణి, టీ బాల వెంకటయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డీ యేసేశ్వరమ్మ పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

దర్శి, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : బాలికలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సీఐ వై.రామారావు సూచించారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పరిస్థితులను అవగాహన చేసుకుంటూ అప్రమత్తంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎం.మురళి, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వైభవంగా అఖండ సాయినామ సప్తాహ వేడుకలు

కనిగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సాయిబాబా మందిరంలో అఖండ సాయినామ సప్తాహ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. గురుపౌర్ణమి సందర్భంగా ఏటా నిర్వహించే సాయినామా సప్తాహ వేడుకలు నూతన కార్యవర్గం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి విశిష్ఠ అతిదిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. తొలుత బాబాకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అభాసుపాలైన నాడు-నేడు పథకం

కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం

నిలిచిన పాఠశాల భవన నిర్మాణ పనులు

నాటి వైసీపీ పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరంభించి మధ్యలోనే నిలిచిపోయిన స్కూల్ భవనం

దర్శి, జూలై 2(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకం అభాసుపాలైంది కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం అయి చేపట్టిన పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. కొన్ని పనులు అసలు ప్రారంభంకాలేదు. దీంతో పాఠశాలల్లో విద్యార్థులు మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ఇప్పుడైనా ఆ భవనాల నిర్మాణం పూర్తి చేస్తారనే ఆశతో విద్యార్థులు, తల్లితండ్రులు ఎదరుచూస్తున్నారు. దర్శి మండలంలో నాడు-నేడు రెండవ ఫేస్ క్రింద 39 పాఠశాలల్లో 164 పనులను రూ.18.72 కోట్లతో చేపట్టారు. 124 పనులు ప్రారంభించారు. 40 పనులు అసలు ప్రారంభంకాలేదు. చేపట్టిన పనులు కూడా మధ్యలో కొన్ని, పునాదుల్లో కొన్ని నిలిచిపోయాయి. ఒక్క పని కూడా పూర్తి కాలేదు. అన్నీ అరకొరగానే మిగిలి పోయి ఎటు కాకుండా ఉన్నాయి. అరకొర పనులకు వైసీపీ ప్రభుత్వం రూ.10.28 కోట్లు ఖర్చు చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఒక్క పాఠశాలలో కూడా పనులు పూర్తి చేయకపోవటంతో ప్రజాధనం వృథా చేశారని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మళ్లీ విద్యా సంవత్సరం ఆరంభమైంది. ఇప్పటికీ ఆపనులు అలాగే మధ్యలో నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకానికి పేరు మార్చి మన బడి - మన భవిష్యత్తు పథకంగా నామకరణం చేశారు. ఇప్పుడైనా నిలిచి పోయిన పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హామీల అమలుతో ముందుకు..

'సుపరిపాలనలో తొలిఅడుగు'లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లోని సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపాల్టీ పరిధిలోని చింతలపాలెం ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటిని సందర్శించి వారి యోగక్షేమాలతో పాటు వారికి అవసరమైన మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. ఇదే సమయంలో పంచాయతీ సిబ్బంది పని తీరు, పారిశుధ్యం మెరుగు, విద్యుత్ వీధి దీపాలు, మంచినీటి సరఫరా వంటి సమస్యలపై విచారించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో కనిగిరిలో జరిగిన అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాన్ని ఎమ్మెల్యే అడుగగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు భేరి పుల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ షేక్ వాజిదాబేగం, నీరజ, స్వప్న, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

గుంటుపల్లిలో రైతులతో సమావేశమై మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పీసీపల్లి:ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కనిగిరి శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుంటుపల్లి గ్రామంలో పార్టీశ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికీ తిరిగారు. ప్రజలకు అందుతున్న సంక్షేమపథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిలయన్స్ ప్రతినిధులతో కలిసి స్థానిక సచివాలయంలో రైతులతో సమావేశమయ్యారు.దివాకరపల్లిలో ఏర్పాటు చేస్తున్న సీబీజీ ప్లాంట్‌కు అవసరమైన గడ్డిని పెంచేందుకు రిలయన్స్ కంపెనీకి కౌలుకు భూములు అవసరమని ఆయన చెప్పారు. కంపెనీకి భూములు కౌలుకి ఇస్తే సెటిల్‌మెంట్ భూములకు ఎకరాకు రూ. 30వేలు, అసైన్మెంట్ భూములకు ఎకరాకు రూ. 15వేల చొప్పున రిలయన్స్ కంపెనీ రైతులకు చెల్లిస్తుందని ఆయన చెప్పారు. అందుకోసం రైతులు కౌలు ఒప్పంద పత్రాలను అధికారులకు ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్, టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

బొట్లగూడూరులో సుపరిపాలన కరపత్రాలను అందజేస్తున్న ఉగ్ర

ప్రభుత్వ పథకాలపై ప్రచారం

పామూరు : రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా ప్రజలకు అందుతున్న ప్రభుత్వ, సంక్షేమ పథకాల అమలు తీరు గురించి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రజలను కలిసి వివరించారు. మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతు లబ్ధిదారులతో సంక్షేమ పథకాల అమలు తీరు గురించి అడిగి తెలుసుకొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల హామీల్లో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల తీరు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, యారవ శ్రీనివాసులు, కోటపాటి నరసింహారావు, గుర్రం వెంకటేశ్వర్లు, చుంచు కొండయ్య, సర్పంచ్ వై. బాల, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కోటపాటి వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఏడాది పాలన ప్రజా రంజకం

తాళ్లూరు : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రప్రజలు అన్నివిధాలుగా సంతోషంగా ఉన్నారని టీడీపీ మండల అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా తాళ్లూరు ఎస్టీకాలనీలో మండల టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం బుధవారం చేపట్టారు. టీడీపీ మండల యువనాయకులు ఐ.శ్రీనివాసరెడ్డి, నాయకులు మానం రమేష్‌బాబు, శాగం కొండారెడ్డి, రాచకొండ వెంకట్రావు, పిన్నిక రమేష్, ఆదినారాయణ, రామకోటిరెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షులు మారం వెంకటరెడ్డి, మెలికా అంజమ్మ,మాగంటి శ్రీను, నాదెండ్ల శ్రీను పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు ఎస్టీకాలనీలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

ముండ్లమూరులో

ముండ్లమూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన సూపర్ - 6 హామీల్లో 90 శాతం నెరవేర్చారని టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని శంకరాపురంలో బుధవారం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు వీధులకు వెళ్లి టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను లబ్ధిదారులకు వివరించారు. సర్పంచ్ కూరపాటి నారాయణ స్వామి, మాజీ జడ్పీటీసీ వరగాని పౌలు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం

దర్శి:టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించే కరపత్రాలను దర్శి పట్టణంలో, రామచంద్రాపురంలో ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జి నారపుశెట్టి మధు, రూరల్ క్లస్టర్ ఇన్‌చార్జి రూపినేని రామారావు, నానబాల అంకయ్య, దర్శి పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు యాదగిరి వాసు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు

దొనకొండ : టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వివరిస్తామని మండల టీడీపీ అధ్యక్షుడు మోడి ఆంజనేయులు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా దొనకొండలోని పలు వీధుల్లో బుధవారం గడపగడపను సందర్శించి అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పులిమి రమణాయాదవ్, జిల్లా రిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ మల్లిఖార్జునశర్మ, జిల్లా పరిషత్ మాజీ కోప్షన్ సభ్యుడు షేక్ మగ్బూల్ అహమ్మద్, నాయకులు పాల్గొన్నారు.

పంట సాగు హక్కు పత్రాలపై అవగాహన

వెలిగండ్ల, జూలై 2 :(ఆంధ్రజ్యోతి) మండలంలో పీఎన్‌వరం, గుడిపాటిపల్లి గ్రామాలల్లో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలపై మండల వ్యవసాయాధికారిని శిల్ప ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. పంట సాగు హక్కు పత్రాల గురించి వివరిస్తూ రైతులకు పంట రుణాలు, పంట నష్టపరిహారం, బీమా, సున్నా వడ్డీ తదితర ప్రయోజనాల గురించి వివరించారు. దేవదాయ భూములు చేస్తున్న కౌలు రైతులు కూడా రెవెన్యూ అధికారులను సంప్రదించి ఈ పత్రాలను పొందవచ్చన్నారు. 11 నెలల కాలపరిమితితో అందజేసే పంట సాగు పత్రాలతో వివిధ రకాల విత్తనాలపై రాయతీ పొందవచ్చని తెలిపారు. అనంతరం భూసార పరీక్ష కార్డులు, పచ్చి రొట్ట విత్తన సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో భాగ్యలక్ష్మి, షేక్ జిలాని, నవ్య రైతులు పాల్గొన్నారు.

నూతన వంగడాలతో అధిక దిగుబడి

తాళ్లూరు : రైతులు నూతన వంగడాలను విత్తి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు తెలిపారు. మండలంలోని వెలుగువారిపాలెంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరిలో ఆర్‌జీఎల్ 7034, 7038, 7039 రకాలను చిరుసంచులుగా రైతులచేత నాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు సుష్మ, సుల్తాన్, అజ్మీర్, కృష్ణారెడ్డి, రైతులు, తదితరులుపాల్గొన్నారు.

వెలిగండ్లలో సాగు హక్కు పత్రాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాధికారులు

తహసీల్దార్‌కు సమ్మెనోటీసు అందజేస్తున్న వీఆర్‌ఏలు

దేశవాప్త సమ్మెకు వీఆర్‌ఏల మద్దతు

పామూరు, జూలై 2, (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు కే మాల్యాద్రి పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సమ్మెప్రచార కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ ఆర్. వాసుదేవరావుకు మండల వీఆర్‌ఏ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమ్మెనోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం నాయకులు పైడాల శ్రీనివాసరెడ్డి, షేక్ బీబీ, కొండమ్మ, తదితరులు ఉన్నారు.

దొనకొండలో..

దొనకొండ : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా దొనకొండ పారిశుధ్య కార్మికులు కార్యదర్శి కృష్ణమూర్తికి బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో పారిశుధ్య కార్మికులందరూ పాల్గొంటున్నట్లు కార్మిక సంఘం అధ్యక్షుడు బందెల బాలకోటయ్య, కార్యదర్శి లూకయ్యలు తెలిపారు.

ఏపీటీఎఫ్ సభ్యత్వం చేస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల ఐక్యతే ఏపీటీఎఫ్ విధానం

● ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజ్‌కుమార్

కనిగిరి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు ఐక్యతే లక్ష్యంగా ఏపీటీఎఫ్ ముందుకు వెళ్తుందని ఆ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ పీ రాజ్‌కుమార్ అన్నారు. స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు ఏపీటీఎఫ్ కృషి చేస్తుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సభ్యత్వం పొందటమే కాకుండా సభ్యత్వం చేయించేందుకు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హజరత్‌రెడ్డి, ప్రభాకర్, దండే శ్రీనివాసులు, పి. బసవయ్య పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

ముండ్లమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలో పులిపాడులో ఒకటి, సింగనపాలెం ఒకటి ఆశా వర్కర్ల పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం జాస్మిన్ తెలిపారు. 10వ తరగతి పాసై తెలుగు రాయటం, చదవటంతో పాటు తహసీల్దార్ ధ్రువీకరణ, నివాస పత్రం, ఓటరు గుర్తింపు కార్డు ఉండాలన్నారు. అలాగే వయస్సు 25 నుంచి 45 సంవత్సరాలు ఉండి వివాహిత అయి ఉండాలని వైద్యాధికారి తెలిపారు.

చెట్టుకు ఉరివేసుకుని వేలాడుతున్న మహేష్

ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

తాళ్లూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : మద్యంకు బానిసైన ఓ యువకుడు తల్లిదండ్రులతో గొడవపడి తాగిన మైకంలో గుంటిగంగలోని వృద్ధాశ్రమం వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం కేసు నమోదయింది. పోలీసులకథనం మేరకు తూర్పుగంగవరం గ్రామానికి చెందిన బోగోలు బ్రహ్మం పెద్దకుమారుడు మహేష్ (25)చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు. బ్రహ్మంకు ఇద్దరు కుమారులు. గ్రామంలో సెలూన్ షాప్ నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పెద్దకుమారుడు మహేష్ ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీస్ చేస్తూ పలు గ్రామాలకు వెళ్లి వైద్యం చేస్తుంటాడు. మహేష్ మద్యంకు బానిసై మూడునెలలుగా ఇంటిపట్టునే ఉంటున్నాడు.తల్లిదండ్రుల మాటలు వినకుండా నిత్యం మద్యం సేవించి ఇంటికి వచ్చి గొడవ పడేవాడు. రోజు మాదిరిగానే మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో మద్యం తాగి ఇంటికి వచ్చి తల్లిదండ్రులతో గొడవ పడ్డాడు. అనంతరం మహేష్ ఇంట్లో నుంచి తనతల్లి చీరను తీసుకుని వెళ్లిపోతూ తాను చనిపోతానని బెదిరించి వెళ్లి పోయాడు. రాత్రి పొద్దుపోయినా రాక పోవటంతో మృతుని తల్లి కుమారుని సెల్‌కు ఎన్ని సార్లు ఫోన్ చేసినా తీయలేదు. బుధవారం ఉదయం మహేష్ గుంటిగంగలోని వృద్ధాశ్రమం వద్దగల చెట్టుకు ఉరివేసుకుని మృతి చెంది ఉన్నాడని గ్రామస్థులు కుటుంబీకులకు సమాచారం అందించారు. వెళ్లి చూడగా తమ కుమారుని మృతదేహంగా గుర్తించారు. తండ్రి బ్రహ్మం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ జి. మోహన్‌రావు కేసు నమోదు చేశారు.

పట్టుబడిన మద్యం సీసాలతో దర్శి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు, సిబ్బంది

బెల్ట్‌షాపులపై దాడులు

● ఇద్దరి అరెస్టు, 34 మద్యం సీసాలు స్వాధీనం

దొనకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని బెల్ట్‌షాపులపై దర్శి ఎక్సైజ్ సీఐ కె. శ్రీనివాసరావు నేతృత్వంలో బుధవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరవల్లిపాడు గ్రామంలో మాచర్ల అనే వ్యక్తి బెల్ట్‌షాపు నిర్వహణకు అక్రమంగా నిల్వ ఉంచిన 19 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా దర్శి మండలం చందలూరు గ్రామానికి చెందిన స్వామి అనే వ్యక్తి దొనకొండ నుంచి రుద్రసముద్రం వెళ్లే దారిలోని రైల్వే బ్రిడ్జి వద్ద బెల్ట్‌షాపు నిర్వాహణ కోసం 15 మద్యం సీసాలను తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది ఖాసింపీరా, ఎస్ శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.



రేపల్లె: 1వ వార్డులో మహిళలకు సుపరిపాలన కరపత్రాలను అందిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

ఉత్సాహంగా.. తొలి అడుగు

అమృతలూరు: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

బాపట్ల: కాలనీ వాసులతో సమావేశమై మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

చీరాల: తోటవారిపాలెంలో కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

- జిల్లా అంతటా ఇంటింటికీ టీడీపీ ఆరంభం
- చేసిన పనులు వివరిస్తూ ప్రజల్లోకి ప్రజాప్రతినిధులు
- నాలుగేళ్లలో చేసే పనులు చెప్తూ.. సమస్యలు తెలుసుకున్న నేతలు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఇది మంచి ప్రభుత్వం.. సుపరిపాలనకు.. తొలిఅడుగు.. అంటూ బుధవారం టీడీపీ ప్రజాప్రతినిధులు, నేతలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లారు. చేసిన పనులు చెప్తూ.. రాబోయే నాలుగేళ్లలో చేపట్టే పనులు వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ నేతలు ప్రజలతో మమేకమయ్యారు. నేరుగా తమ గడప వద్దకు వస్తున్న ప్రజాప్రతినిధులకు ఎక్కడికక్కడ ప్రజలు స్వాగతం పలికి, వారిని సత్కరించేందుకు ఉత్సాహం చూపారు. ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జిల్లా అంతటా కోలాహలంగా ప్రారంభమైంది. బూత్ స్థాయి నుంచి నియోజవర్గ స్థాయి వరకు నేతలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఇంటింటికి వెళ్లిన నేతలు వారితో ఫొటోలు తీసుకుని ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలను సేకరించారు. ప్రజలు తెలిపిన సమస్యలతో పాటు వారి అభిప్రాయాలను టీడీపీ యాప్‌లో నమోదు చేశారు. కూటమి పాలనకు ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంక్షేమం.. అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలను చెబుతూ సుపరిపాలనతో ప్రజలకు స్వేచ్ఛ లభించిందని వివరించారు. సూపర్‌సిక్స్ పథకాల్లో ఇప్పటికే పింఛన్ పెంపుదల, ఉచిత గ్యాస్ సిలెండర్లు, తల్లికివందనం అమలు చేశామని చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాల అమలు చేస్తామని ప్రకటించగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన వెంటనే ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు పేదల కడుపు నింపుతున్నాయన్నారు.

తొలి అడుగులో ఎమ్మెల్యేలు..

తొలిరోజు తొలిఅడుగు కార్యక్రమంలో బుధవారం పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బాపట్ల 9, 11వ వార్డుల్లో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ చేపట్టారు. వైసీపీ పాలనలో జరిగిన అన్యాయం గురించి ప్రజలను అడిగి తెలుసుకుని నిరుపేదలపై కక్షపూరితంగా వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమృతలూరులో చేపట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఏడాదిలో ప్రభుత్వం అందించిన పథకాలు, పాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చీరాల మండలం తోటవారిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొండయ్య చేపట్టారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందుబాటులో లేకపోవడంతో పార్టీ శ్రేణులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నాయి.

ఏ యాత్ర చేసిన జగన్‌ను నమ్మరు : మంత్రి అనగాని

రేపల్లె: జగన్‌రెడ్డి పాదయాత్ర కాదు ఏ యాత్ర చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా రేపల్లె మండలం కారుమూరు గ్రామంలో మంత్రి ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి 11 సీట్లు ఇచ్చినా జగన్ బుద్ధి మారలేదన్నారు. ఐదేళ్ల పాలనలో దోపిడీ తప్ప ప్రజలకు జగన్ ఒరగపెట్టిందేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక మతి భ్రమించినట్లు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఉన్న వారినైనా దక్కించుకునేందుకు నోటికొచ్చిన అబద్ధాలు ఆడుతున్నారన్నారు.

బల్లికురవలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తున్న మంత్రి రవికుమార్

సంక్షేమంతో చేరువ : మంత్రి రవికుమార్

బల్లికురవ: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో చేరువైందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బల్లికురవలో జరిగిన కార్యక్రమంలో మంత్రి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందన్నారు. మారుమూల గ్రామాలలో కూడా నాణ్యమైన విద్యుత్ అందించేలా సబ్‌స్టేషన్లు మంజురు చేయించామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి 34,000 కోట్లు సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీల అమలులో తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. వైసీపీకి ఇచ్చిన ఒకే ఒక్క అవకాశంతో రాష్ట్రం పాతికేళ్ల వెనక్కి వెళ్లిపోయిందని మంత్రి తెలిపారు.

వాన్ పిక్ భూముల్లో అక్రమ తవ్వకాలు

- పరిశీలించిన అధికారులు
- చెక్ పోస్టులు ఏర్పాటుకు ఆదేశాలు

వేటపాలెం(చీరాల), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వాన్ పిక్ భూములైన వేటపాలెం మండల పరిధిలోని పుల్లరిపాలెం సర్వే నెం.179లో, దేశాయిపేట రైల్వే గేటు సమీపంలోని సర్వే నెం.22/2 పట్టా భూమిలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, డీఎస్పీ ఎండీ మొయిన్ సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. రవాణా సాగుతున్న మార్గాల్లో చెక్‌పోస్టులు ఉంచి అక్రమార్కులకు అడ్డుకట్ట వేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సిఐ శేష గిరిరావు, ఎస్సై జనార్ధన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలు జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, డీఎస్పీ ఎండీ మొయిన్

ఆ ఇద్దరి కనుసన్నల్లోనే..

ఇసుక తవ్వకాల్లో ఇద్దరు వ్యక్తులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకొని దందా నిర్వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. తవ్వకాలు జరిగిన గుంతలను చూస్తుంటే వేల కొద్ది టిప్పర్ల ఇసుక రవాణా జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఇసుకాసురులపై విచారణ చేసి, వారికి అడ్డుకట్ట వేయకుంటే, అక్రమ రవాణా పునరావృ తమయ్యే అవకాశం ఉందని స్థానికులు చెప్పడం గమనార్హం.

ప్లాస్టిక్ మయం

అమలు కాని నిషేధం

- మహమ్మారిలా మారిన ప్లాస్టిక్
- యథేచ్ఛగా వినియోగం.. విక్రయం
- తనిఖీలు మరిచిన మున్సిపల్ అధికారులు
- కాల్వల్లో, ఖాళీ ప్రదేశాల్లో పేరుకుపోతున్న కవర్లు

నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం

వరద నీటి కాలువ నిండా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు

ప్లాస్టిక్.. ప్లాస్టిక్.. ఎక్కడ చూసినా.. ఎవరి చేతిలో చూసినా.. ప్లాస్టిక్ కవర్లే. కర్రీ పాయింట్ల నుంచి టిఫిన్ బళ్లు సహా పెద్దపెద్ద హోటళ్లలో వేడివేడి ఆహార పదార్థాల ప్యాకింగ్‌కు ప్లాస్టిక్ కవర్లనే వినియోగిస్తున్నారు. ప్రాణాలు తీయడమే కాదు.. పర్యావరణానికి ముప్పు అంటున్నా విక్రయాలు.. వినియోగం యథేచ్ఛగా జరుగుతోంది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా 2018 అక్టోబరు 2 నుంచి అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్లపై నిషేధం విధించింది. అపట్లో దాడులు.. కేసులు.. జరిమానాలతో కొంతవరకు ప్లాస్టిక్ కవర్ల వినియోగం, విక్రయం కొంత అదుపులోకి వచ్చింది. అయితే 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల నిషేధాన్ని నీరుగార్చింది. దీంతో పట్టణాల్లో యథావిధిగా వినియోగం, విక్రయాలు సాగుతున్నాయి. డ్రెయిన్లు, ఖాళీ స్థలాల్లో గుట్టలుగుట్టలుగా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను చూస్తే వాటి వినియోగం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తోపుడు బండ్ల వ్యాపారులు, చికెన్ సెంటర్లు, కూరగాయల వ్యాపారులు, ఆహార పదార్థాల విక్రయదారులు ఇలా అందరూ ప్లాస్టిక్ కవర్లను వినియోగి స్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదు.

(ఆంధ్రజ్యోతి - న్యూస్‌నెట్‌వర్క్)

వేడివేడి ఆహర పదార్థాలు, కూరలు, కూల్‌గా ఉండే జ్యూస్‌లు, పండ్లు, ఇతర సామగ్రి ఏది తెచ్చుకోవాలన్నా ప్లాస్టిక్ కవర్లనే వినియోగిస్తున్నారు. టిఫిన్ బళ్ల నుంచి కూరగాయల వ్యాపారుల వరకు కూడా ప్లాస్టిక్ కవర్లనే వాడుతున్నారు. పర్యావరణానికి పెనుభూతంగా మారిని ప్లాస్టిక్ నిషేధం అమలుకు నోచుకోకపోగా రోజు రోజుకు పెరుగుతుంది. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వాడకంపై నిషేధం అమల్లోకి తెచ్చినా గ్రామాలు సహా పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా అమలు కావడంలేదు. ఎక్కడికక్కడ విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లను బహిరంగంగానే విక్రయిస్తున్నా.. ప్రజలు వినియోగిస్తున్నా పట్టించుకునే వారే లేరు. సామగ్రి ఏదైనా దుకాణాల్లో కొనుగోలు చేస్తే ప్లాస్టిక్ కవర్లపైనే ఆధారపడుతున్నాడు. దీనిని వ్యాపారులు ప్రోత్సహిస్తుండటంతో కవర్లను ఇష్టం వచ్చినట్లు వినియోగిస్తున్నారు. మున్సిపల్ పట్టణాల్లో ప్లాస్టిక్ కవర్లపై కఠిన నిషేధం ఉన్నా అధికారులు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు పైపై దాడులతోనే సరిపెడుతున్నారు. కేసులు నమోదు కఠినంగా వ్యవహరించకపోవడంతో (మిగతా 2వ పేజీలో)

అత్తలూరివారిపాలెం - కృష్ణా జిల్లా వల్లూరుపాలెం మధ్య దొంగదిబ్బపై రెండు జిల్లాల సరిహద్దుల్లో ఎక్సకవేటర్‌తో ఇసుక తవ్వి గుట్టలుపోసి, లారీలకు లోడ్ చేస్తున్న చిత్రం

సరిహద్దుల్లో ఇసుక మాయ

- అనుమతి ఒక పక్క.. తవ్వకాలు మరోపక్క
- దొంగదిబ్బ కొల్లగొట్టేందుకు నదిలోకి ఎక్స్‌కవేటర్

తెనాలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఒక జిల్లాలోని పట్టా భూముల్లో ఇసుక తవ్వుకునేందుకు అనుమతి తీసుకున్నారు. అయితే తవ్వకాలు మాత్రం పక్క జిల్లా పరిధిలో. అధికారులు దాడులు చేసేందుకు వస్తే సరిహద్దుల మాయచేసి, వారికి మామూళ్ల మత్తుమందుచల్లుతున్నారు. అమ్మకాలు మాత్రం రెండు జిల్లాల్లో యథేచ్ఛగా చేసుకుంటున్నారు. నిన్నటి వరకు బాపట్ల జిల్లా గాజుల్లంక, కృష్ణా జిల్లా శ్రీకాకుళం మధ్య ఈ తరహా మాయ జరిగితే, తాజాగా గుంటూరు జిల్లా కొల్లిపర కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం మధ్య ఇసుక దందాకు దిగారు. రెండు జిల్లాల పరిధిలో నది మధ్యలో దొంగదిబ్బ పేరుతో ఇసుక మేట వేసి ఉంది. నదిలో కలసిపోయిన చల్లపల్లి జమిందారుకు సంబంధించిన కొంత భూమి, సొసైటీ భాగాల పట్టాలతో కృష్ణా జిల్లాకు చెందిన కొందరు ఇసుక తవ్వుకునేందుకు అనుమతి తీసుకున్నామని చెబుతున్నారు. అయితే వారు అనుమతి పొందిన భూమి కృష్ణా జిల్లా పరిధిలో ఉంటే, తవ్వకాలు గుంటూరు జిల్లా పరిధిలో జరుగుతున్నాయని స్థానికుల ఆరోపణ. అత్తలూరివారిపాలేనికి చెందిన రైతులు కొందరు సర్పంచ్‌కు, మండల స్థాయి అధికారులకు తవ్వకాలపై ఫిర్యాదులు చేశారు. నెల క్రితం ఇదే అంశంపై వాగ్వాదం జరిగితే, రెండు జిల్లాల అధికారులు జిల్లా సరిహద్దులను నిర్ధారించారు. తర్వాత వరదలతో తవ్వకాలు ఆగిపోయాయి. ప్రస్తుతం నీరు తగ్గడంతో మళ్లీ తవ్వకాలు మొదలు పెట్టారు. అయితే గతంతో తవ్వినచోట కాకుండా గుంటూరు జిల్లావైపు తవ్వకాలు చేస్తున్నారు. దొంగదిబ్బపై సొసైటీ భాగాలుంటే, కృష్ణా జిల్లాలో ఎలా అనుమతులు తీసుకుంటారనేది స్థానికుల ప్రశ్న. నది మధ్యలోనే ఇసుక దిబ్బలు పోస్తున్నారు. మాన్‌సూన్ సీజన్ కావడంతో నదిలో తవ్వకాలు నిషేధం. అయినా నదిలోకి ఎక్స్‌కవేటర్లను దింపి, లారీల్లోకి ఇసుక లోడింగ్ చేస్తున్నారు. డంపింగ్ ప్రదేశాల్లో ఉండాల్సిన ఇసుక గుట్టలు నదిలోనే ఉంటున్నాయి. కొల్లిపర మండలం వైపునకు రావడానికి నీటిపాయ ఉండటంతో లారీలు మొత్తం కృష్ణా జిల్లావైపునకే వెళుతున్నాయి. ఇటు బాపట్ల జిల్లా గాజుల్లంక - కృష్ణా జిల్లా శ్రీకాకుళం మధ్య అనుమతులు ఒకచోటైతే మరోచోట తవ్వుతున్న పరిస్థితి ఉంది. గుంటూరు జిల్లా వైపు అనుమతి ఉంటే, రవాణా మాత్రం కృష్ణా జిల్లాకు తరలిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఘంటసాల మండల అధికారులు శ్రీకాకుళం పక్కన గాలు మార్గంలోకి లారీలు దిగకుండా గండి కొట్టించారు. అధికారులకు మామూళ్లు ముట్టినన్ని రోజులూ అక్రమంగా ఇసుక తరలిపోతున్నా, పట్టించుకోకుండా మామూళ్లు ఆగినప్పుడు గాడి కొట్టించడం ఏమిటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సూర్యఘర్ పథకం నమోదు పెంచాలి

- కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సూర్యఘర్ పథకం నమోదు పెంచాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. సూర్యఘర్ పథకం, పారిశుధ్య కార్యక్రమాలు అమలుపై మండలస్థాయి అధికారులతో బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రజలందరికి సూర్యఘర్ పథకం కింద సౌర విద్యుత్ అందించటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల నమోదు, రుణసదుపాయం, యూనిట్ రౌండింగ్‌పై సెర్ప్, మెప్మా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు.

ముందస్తుగా సాగునీరు

- పశ్చిమ డెల్టాకు నీటి విడుదల
- ప్రధాన కాల్వ నుంచి 317 క్యూసెక్కుల ప్రవాహం

ఉండవల్లి హెడ్ రెగ్యులేటర్ నుంచి విడుదలవుతున్న సాగునీరు

తెనాలి, గుంటూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ డెల్టాలో ఈ ఏడు ముందస్తుగానే కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. నారుమళ్ల పెంపుదల కోసం రైతులకు అవసరమైన సాగునీటిని బుధవారం జలవనరులశాఖ విడుదల చేసింది. ఈ నెల మధ్యలో నీరు విడుదల చేయాల్సి ఉండగా మొదటి వారంలోనే లాంఛనంగా నీటిని విడుదల చేసింది. దీంతో ముందస్తుగానే డెల్టా కాల్వల్లో నీరు పారుదల ప్రారంభమైంది. రెండు రోజుల క్రితం కలెక్టర్ నాగలక్ష్మితో ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం సమావేశమైనప్పుడు ఈ నెల 5 నుంచి నీటిని విడుదల చేయాలని భావించారు. అయితే ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలతో నాలుగు రోజుల ముందుగానే నీటి విడుదలను ప్రారంభించారు. తొలుత కేడబ్ల్యూ మెయిన్ కెనాల్‌కు 317 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాల్వల కింద ఉన్న తాగునీటి చెరువులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. రైతులు నారుమళ్లు పెట్టుకోవడం, నేరుగా వెద పద్ధతిలో వరి నాట్లు వేయడాన్ని బట్టి కాలువలకు నీటి విడుదలను పెంచుకుంటూ పోతామని ఎస్ఈ తెలిపారు. కాల్వ పనులు జరుగుతున్న చోట పరిమాణాన్ని తగ్గిస్తూ, పది రోజుల్లో ఆయా పనులు ముగియనున్నందున పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేస్తామన్నారు.

ఆశ్చర్యం.. ఆనందం

సుదీర్ఘకాలం తర్వాత జరుగుతున్న డెల్టా కాల్వల మరమ్మతు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నీటి విడుదలలో జాప్యం జరుగుతుందని రైతులు భావించారు. దీంతో బోర్ల కింద ఇప్పటికే వెద పద్ధతిలో నారుమళ్లు సిద్ధం చేసుకునే పనిలో రైతులు ఉన్నారు. ఈ క్రమంలో ముందుగానే నీరు వస్తుండటంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముందస్తు సమాచారం లేకుండానే కాల్వలకు నీటి విడుదల చేయడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. సాధారణంగా నీటి విడుదల తేదీని ప్రకటించి అందుకు డెల్టా రైతులను సిద్ధం చేసేవారు. అయితే ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడం, ఇంకా జలాశయాల్లోకి పూర్తిస్థాయిలో ఇన్‌ఫ్లోలు లేకపోవడంతో నీటి విడుదల విషయంలో అధికారులు వెనకడుగు వేయాల్సిన పరిస్థితి. అయితే శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లో పెరగడం, పులిచింతల డ్యాంలో నిల్వ చేసిన నీరు ఉండటంతో ఖరీఫ్ సాగుకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని భావించి అధికారులు నీటిని ముందుగానే విడుదల చేయడం ప్రారంభించారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో కలిపి డెల్టా కింద 5.98 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నది. ఇందులో 5.71 లక్షల ఎకరాలు కేడబ్ల్యూడీ కింద, 27 వేల ఎకరాలు గుంటూరు ఛానల్ కింద ఉన్నాయి. ప్రస్తుత గుంటూరు జిల్లాలో 1,84,190 ఎకరాలు, బాపట్లలో 3,79,997 ఎకరాలు, ప్రకాశంలో 7,164 ఎకరాల రిజిష్టర్డ్ ఆయకట్టు ఉన్నది. అంతే కాకుండా మైనర్ ఇరిగేషన్ కింద 31,505 ఎకరాల యాకట్టు ఉన్నది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కలిసి 270 చెరువులు కూడా ఆయకట్టు కింద ఉన్నాయి.

విద్యుత్ సరఫరా నిలిపివేత

పంగులూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : మండలంలోని రామకూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో భగవాన్‌రాజుపాలెం ఫీడర్‌కు సంబంధించి నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ అనిల్ కుమార్ తెలిపారు. విద్యుత్ మరమ్మతు పనులలో భాగంగా గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. భగవాన్‌రాజుపాలెం ఫీడర్ పరిదిలోని విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలన్నారు.

నేడు అద్దంకిలో..

అద్దంకి, జూలై2(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో విద్యుత్ లైన్ ల మరమ్మతుల దృష్ట్యా గురువారం శింగరకొండ రోడ్డులో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి భవానిసెంటర్, ఎన్టీఆర్ నగర్, కొత్త దామావారిపాలెం, పాతదామావారిపాలెం, కట్టకిందపాలెం,దర్శి రోడ్డు,పోలేరమ్మ గుడి, గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డు, నాగులబండ బజార్,పోస్టాఫీస్ సెంటర్ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని డిఈఈ దామోదరం తెలిపారు.

ఆలయాల్లో చోరీలు చేస్తున్న నిందితుల అరెస్ట్

- రూ. 56,36,300 విలువైన విగ్రహాలు, ఆభరణాలు స్వాధీనం

కొత్తపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో చోరీలు చేస్తున్న ఇద్దరు నిందితులను, సామగ్రి కొనుగోలు చేస్తున్న వ్యక్తిని ఎల్బీనగర్ సీసీఎస్, ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 56,36,300 విలువ చేసే పంచలోహ దేవతా మూర్తుల విగ్రహాలు, బంగారు నగలు, వెండి తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు బుధవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ కర్నూల్‌కు చెందిన కరచ శివానంద(52) వనస్థలిపురం ఎన్‌జీఓస్ కాలనీలో, ప్రకాశం జిల్లా వల్లపల్లికి చెందిన షేక్ హంసరీఫ్(36) ఎల్‌బీనగర్‌లో ఉంటున్నారు. కూలీల అడ్డాల్లో ఇద్దరూ కలిసేవారు. సమయం దొరికినప్పుడు కలిసి మద్యం తాగేవారు. సులభంగా డబ్బు సంపాదించడానికి నేరాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఆలయాల్లో దేవతా విగ్రహాలు చోరీ చేసి విక్రయిస్తే పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని శివానంద పథకం వేశాడు. ఇద్దరూ అద్దె ఆటోలో తిరుగుతూ ఇబ్రహీంపట్నం యాచారం ప్రాంతంలో రెక్కీ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 27న యాచారం గండ్లగూడలో ఆలయాల్లో 4 గంటలు, జూన్ 15న ఉప్పరిగూడ మల్లన్న ఆలయంలో వంద గ్రాముల బంగారు పుస్తెల తాడు, 2 దీపపు షమ్మెలు, జూన్ 24న ఉప్పల్ మెట్రో క్యాష్ అండ్ క్యారీ వద్ద పార్కు చేసిన బైక్ చోరీ చేశారు. జూన్ 29న అబ్దుల్లాపూర్‌మెట్ సద్దుపల్లి తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లో దేవతా మూర్తుల పంచలోహ, వెండి విగ్రహాలు, పూజా సామగ్రి చోరీ చేశారు. జూన్ 30న ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆలయాల్లో పంచలోహ దేవతామూర్తుల విగ్రహాలు, స్వామివార్ల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. సిద్దిపేటకు చెందిన అక్కపల్లి క్రాంతికుమార్(31) ఉప్పల్ భరత్‌నగర్‌లో ఉంటూ మండి మార్కెట్, అన్నపూర్ణ కాలనీలో శివ కుమార్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో స్క్రాప్ వ్యాపారం చేస్తున్నాడు.

శివానంద, షరీఫ్ చోరీ చేసిన పూజా సామగ్రి, విగ్రహాలను క్రాంతికుమార్‌కు రూ. 18,500కు విక్రయించారు. బుధవారం ఉదయం ఇబ్రహీంపట్నం మంగల్‌పల్లి గేటు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న శివానంద, షరీఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారించగా చోరీలు చేస్తున్నట్టు అంగీకరించారు. చోరీ సొత్తు కొనుగోలు చేస్తున్న క్రాంతికుమార్‌ను కూడా అరెస్ట్ చేశారు.

నిందితుల నుంచి ఆభరణాలు, విగ్రహాలు, గంటలు, పూజా సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. శివానందపై కాజీపేటలో రెండు, మీర్‌పేటలో రెండు, నాగోల్‌లో చోరీలు చేసి పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు. శివానంద, షరీఫ్‌పై యాచారం, అబ్దుల్లాపూర్‌ట్‌లో ఒక్కో కేసు, ఇబ్రహీంపట్నంలో నాలుగు కేసులు ఉన్నాయని సీపీ తెలిపారు. సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, ఇబ్రహీంపట్నం, ఎల్‌బీనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు ఎన్. వెంకటేశ్వర్లు, ఎం. మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

పోలీసులు స్వాధీనం చేసుకున్న విగ్రహాలు, ఇతర సామగ్రి

ప్లాస్టిక్ మయం

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారుల నిషేధాన్ని పట్టించుకోవడం లేదు. గుంటూరులో రోజుకి 400 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమైతే అందులో 150 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో తెలుసుకో వచ్చు. తయారీ పరిశ్రమలపైనే దాడులు చేసి వాటి ఉత్పత్తినే నిలిపేస్తే వ్యవహారం ఇక్కడిదదాకా రాదనేది అందరి మాట. అయితే ఈ విషయంలో అటు ప్రభుత్వం, ఇటు అధికార యంత్రాంగం మౌనం వహిస్తున్నాయి. ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్‌తో తయారు చేసిన పాలథిన్ కవర్లు, ప్లాస్టిక్ సీసాలు, గ్లాసులు ఇలా 18 రకాలపై గత జూలై నుంచి కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో ఆధికార యంత్రాంగం అమలు చేయాల్సి ఉంది. నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తులను ఆరికట్టే చర్యలు ప్రస్తుతం ప్రకటనలకే పరిమితమయ్యాయి. 2021 సెప్టెంబరులో 75 మైక్రాన్లకు తక్కువ కాకుండా ఉండే ప్లాస్టిక్ వినియోగించాలని భావించారు. 2022లో 120 మైకాన్ల కంటే తక్కువ ఉండే ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించారు. అయినా రోజు సరాసరి క్వింటాళ్లలో ప్లాస్టిక్ వ్యాపారం సాగుతోంది.

అనారోగ్యం అంటున్నా ఆలకించడంలేదు

ఒకప్పుడు మార్కెట్‌కు, దుకాణాలకు వెళ్తుంటే చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరి వద్ద చేతి సంచి తప్పనిసరిగా ఉండేది. హోటళ్లలో ఆహార పదార్థాలు, మాంసం తదితరాల కొనుగోలు చేసినా స్టీల్ క్యారియర్లు, బాక్సులు తీసుకెళ్లేవారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి ఎక్కడా లేదు. బాక్సులు, చేతి సంచి తీసుకెళ్లడం నామోషీగా భావిస్తున్నారు. దీనికితోడు విక్రయదారులు వస్తువు ఏదైనా కవర్లలో ఇస్తున్నారు. దీంతో ప్రజలు ప్రత్యేకంగా సంచులు, బాక్సులు లాంటివి వినియోగించడంలేదు. కొనుగోలు చేసిన కూరగాయలను వ్యాపారులు కవర్లలో ఇస్తుండగా వాటిని అలాగే తెచ్చి నిల్వ చేసుకుంటున్నారు. టీ, కాపీ తదితర దుకాణాల్లోనూ కప్పులను వినియోగిస్తున్నారు. పేరుకు అవి పేపరు కప్పులంటున్నా వాటి తయారీలో వినియోగించే గమ్ము వేడి టీతో పాటు కరిగి కడుపులో చేరి ప్రాణాంతక జబ్బులు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోజుకు మూడు సార్లు ఈ కప్పుల్లో టీ, కాఫీ తాగితే 75 వేల సూక్ష్మ ప్లాస్టిక్ వ్యర్థాలను కడుపులోకి పంపినట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేడి, చల్లటి వాతావరణాలలో ప్లాస్టిక్‌లో ఉన్న సూక్ష్మ వ్యర్థాలు ఆహార పదార్థాల్లో మిళితమై వాటిని మనం తిన్నప్పుడు కడుపులో చేరి అనారోగ్యం బారిన పడేస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రజలు పట్టించుకోవడంలేదు. ప్లాస్టిక్ కవర్లు.. ఇతర వస్తువులు వినియోగంపై నిషేధం విధించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో నిబంధనలు అమలు కావడంలేదు. ప్రతి మనిషి నిత్యం సగటున 25 నుంచి 50 గ్రాముల మేర ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు పలు సర్వేలు చెబుతున్నాయి. ఈ లెక్కన మూడు జిల్లాల్లో ప్లాస్టిక్ వినియోగం టన్నుల్లో ఉంటుండగా అదంతా చెత్త కుప్పల్లో పోగుపడి అక్కడి నుంచి డంపింగ్ యార్డులకు చేరి చివరికి భూమిలో కరగక నీరు, వాయు, భూ కాలుష్యానికి కారణమవుతోంది. అధికారులు చర్యలు తీసుకోవడం మాట ఎలా ఉన్నా ఎవరికి వారు ప్లాస్టిక్ వినియోగంపై స్వీయ నియంత్రణ అవసరం. ప్రజా చైతన్యంతోనే ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టే అవకాశం ఉంటుంది.

రాజకీయ జోక్యం..

ప్లాస్టిక్ నిషేధం అమలుపై మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. 2019 వరకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పలు మున్సిపాల్టీల్లో ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేశారు. ఆ తర్వాత రాజకీయ జోక్యంతో నిషేధం అటకెక్కింది. ప్లాస్టిక్ విక్రయించే వ్యాపారులకు వైసీపీ నేతలు కొమ్ముకాయడంతో నిషేధం నిలిచిపోయింది. ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గతంలో మున్సిపల్ అధికారులు నిషేధాన్ని పక్కాగా అమలు చేసే క్రమంలో పలు మున్సిపాల్టీల్లో అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్లాస్టిక్ పదార్థాలు ఎంత ఇస్తే అంతకు సమానంగా ఉల్లిపాయలు, ఇతర కూరగాయలు అందించి ప్లాస్టిక్ రహిత తెనాలిగా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఆయా అధికారులు ఉద్యోగ విరమణ చేశాక వచ్చిన యంత్రాంగం వాటి నిషేధంపై పెద్దగా దృష్టిపెట్టకపోవడంతో యథావిధిగా జరుగుతుందన్న ఆరోపణలున్నాయి.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

చినగంజాం, జూలై 2(ఆంధ్రజ్యోతి) : అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగిన రైతులందరూ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆర్.చంద్రశేఖర్ సూచించారు. మండలం లోని పెదగంజాం, నీలాయపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెదగంజాం, నీలాయపాలెం గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వేసే పైర్లైన వరి, వేరుశనగ పంటలను తప్పనిసరిగా ఈ క్రాఫ్ చేయించుకోవాలని తెలిపారు. విత్తన కొనుగోలు అధీకృత లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాల న్నారు. అలానే సంచుల మీద ఉంచిన ట్యాగ్‌లను భద్ర పరచాలని తెలిపారు. పంట వేసేటప్పుడు విత్తన శుద్ధి, యాజమాన్య పద్దతులు పాటించాలని అన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని అన్నారు. కార్యక్రమంలో నీలాయపాలెం గ్రామసర్పంచ్ తూమాటి శ్రీనివాస రావు, ఏఈవోలు డి.శివతేజస్వి, డి.మొబీనా, పెదగంజాం, నీలాయపాలెం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పొగాకు వద్దు- అపరాలు ముద్దు

- రైతులకు వ్యవసాయాధికారుల సూచన

అద్దంకిటౌన్, జూలై 2 (ఆంధ్ర జ్యోతి): రైతులు పొగాకు ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకోవాలని ఏవో కొర్రపాటి వెంకట కృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని గోపాలపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతు అపరాల సాగుకు ప్ర భుత్వం ఉచితంగా కందులు, మినుములు, సరఫరా చేస్తుందని, కావాల్సిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలిపారు. ఉద్యానశాఖ అధికారి ఎస్. దీప్తి మాట్లాడుతు ఉద్యానశాఖ బిందు, తుంపర సేద్య పరికాలను రాయితీపై అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమలో ఏఈవో కోటేశ్వరావు, రేణుక, రైతులు యర్రా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏవో వెంకటకృష్ణ

ఖైదీలకు ఉచితంగా న్యాయ సేవలు

- న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఇబ్రహీంషరీఫ్

ఒంగోలు క్రైం, జూలై2(ఆంధ్రజ్యోతి): న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఖైదీలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని ఆ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి షేక్ ఇబ్రహీంషరీఫ్ తెలిపారు. మంగళవారం ఒంగోలులోని జిల్లా జైలును ఆయన సందర్శించి అక్కడ ఖైదీలతో మాట్లాడారు. న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే స్థోమత లేని వారికి న్యాయసేవాధికార సంస్థ నుంచి ఉచితంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ సిస్టం ద్వారా న్యాయ సహాయం అందజేస్తామన్నారు. తొలుత జైలులో వంటగది, స్టోర్ రూమ్ పరిశీలించారు. ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జైలు పర్యవేక్షణాధికారి పి.వరుణారెడ్డి, డాక్టర్ బ్రహ్మతేజ, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.రవిశంకర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వీరరాఘవులు, జైలర్ యల్లమంద తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం వద్ద న్యాయాధికారి ఇబ్రహీమ్‌షరీఫ్

ఆధార్ కేంద్రం పరిశీలన

ఒంగోలు(రూరల్): ఒంగోలు నగరం సంతపేటలోని గల ఆధార్ సేవా కేంద్రాన్ని బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయాధికారి ఇబ్రహీమ్‌షరీఫ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ కొంతమంది పేదలకు ఆధార్‌కార్డులు లేవని, అలాంటి వారికి బాధ్యత తీసుకుని అందేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో పీడీ ఎస్.సువర్ణ, తహసీల్దార్ పి.మధుసూదనరావు, జిల్లా పిల్లల సంరక్షణ అధికారి డి.దినేష్, న్యాయవాదులు ఎ.గ్రేస్‌కుమారి, నూకతోటి రవికుమార్, ఎ.రామసుబ్బయ్య, బచ్చు రాజేష్, పారాలీగల్ వలంటీర్లు పెంట్యాల శ్రీనివాసరావు, పి.సతీష్, ఎస్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి ఆగమన ఉత్సవాలు

ఒంగోలు కల్చరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీగిరి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీఅభయాంజనేయస్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మ హిళలు పెద్దసంఖ్యలో పాల్గొని 108 సా ర్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఇక సాయంత్రం స్వామివారికి ఊంజల్ సేవ జరిగింది. దేవస్థాన ఆస్థాన విద్వాంసు లు వినోద్‌కుమార్ అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు. ధర్మకర్తల మండలి ఛైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ఆర్జిత సేవల ధర్మకర్త సుశీలాదేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ.రామ కృష్ణారావు, ధర్మకర్తలు వెంకటేశ్వరరావు, లక్ష్మీకుమారి, జైశంకర్ పర్యవేక్షించారు. ఆరాధన ఉత్సవాల్లో భాగంగా గురువారం హనుమద్ యాగం, పూర్ణాహుతి, సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణ జరుగుతుందని వారు తెలిపారు.

గానం చేస్తున్న వినోద్‌కుమార్

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది

చీరాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలని ఈఈ జాన్‌థామస్ పేర్కొన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలలో భాగంగా బుధవారం సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి చేతులతో స్విచ్‌బోర్డులు, వైర్‌లు తాకరాదని చెప్పారు. ఆక్వాసాగు రైతులు నేలపై తీగలను ఉంచరాదని సూచించారు. రైతులు పొలాల సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని అన్నారు. అలాగే నివాసాల్లో హీటర్ స్విచ్ ఆపకుండా నీటిని తాకరాదని చెప్పారు. కార్యక్రమంలో డివైఈఈలు హరిప్రసాదరావు, శ్రీనివాసులు, ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

27వ డివిజన్‌లో కరపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ఒంగోలు మండలం వలేటివారిపాలెంలో..

చీమకుర్తిలో కరపత్రాన్ని అందిస్తున్న టీడీపీ నాయకులు

'సుపరిపాలనలో తొలి అడుగు'ను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే బీఎన్

సంతనూతలపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ కోరారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో టీడీపీ నాలుగు మండలాల అధ్యక్షులు, సెక్రటరీలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలతో మాట్లాడారు. నెలరోజుల పాటు ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును వివరించాలన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు మై టీడీపీ యాప్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌటశ్రీనివాసరావు, రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హాకీ పోటీలకు ఎంపిక



లోహితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సంతనూతలపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): హాకీ ఇండియా ఆధ్వర్యంలో జార్ఖండ్ రాష్ట్రం రాంచిలో ఈనెల 3 నుంచి 12వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి సబ్‌జూనియర్ మహిళల హాకీ పోటీలకు మైనంపాడు హైస్కూల్‌కు చెందిన పదో తర గతి విద్యార్థిని ఎ.లోహిత ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బు ధవారం స్థానిక స్కూలులో హెచ్‌ఎం నరసింహారావు ఆమెను అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ బ్రహ్మయ్య, పీఈటీలు రవికుమార్, శ్రీనివాసరావు, జిల్లా హాకీ అసోసియే షన్ కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గత ఐదేళ్లలో విధ్వంసం.. కూటమి పాలనలో అభివృద్ధి

- ఎమ్మెల్యే దామచర్ల
- నగరంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' ప్రారంభం
- ఉత్సాహంగా పాల్గొన్న శ్రేణులు
- మద్దిపాడులో పర్యటించిన ఎమ్మెల్యే బీఎన్

ఒంగోలు కార్పొరేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే అభివృద్ధిలో ఎంతో ముందంజ వేసిందని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని 5,6 డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మమేకం అయ్యి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమిపై నమ్మకముంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎన్నికలకు ముందే తాము ప్రకటించినట్లు సూపర్ సిక్స్ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. అందులో భాగంగా పింఛన్ల పెంపు, తల్లికి వందనం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇక అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లోనే పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు. ఇక నిరుద్యోగ యువత కోసం డీఎస్సీ విడుదల చేసి ఉద్యోగాలు అందిస్తున్నామని, రైతన్నల కోసం అన్నదాత సుఖీభతో అండగా నిలుస్తున్నామని చెప్పారు. అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం హయాంలో పింఛన్లు తొలగించారని, అలాగే రేషన్ కార్డులు కూడా కోల్పోయామని తెలిపారు. పారిశుధ్యం మెరుగుపరచాలని, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన దామచర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

27వ డివిజన్‌లో..

సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నగరంలోని 27వ డివిజన్‌లో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పప్పు శ్రీనివాసరావు, బూత్ ఇన్‌చార్జి వాకాటి వెంకటేష్, పప్పు రవీంద్ర, నారాయణం శివ, నారాయణ, ఎస్‌కే.కరిముల్లా, మునీర్, కరవది సాయి, నవీన్, ఆనందం పాల్గొన్నారు.

ఒంగోలు మండలంలో..

ఒంగోలు(రూరల్): కూటమి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని టీడీపీ నాయకులు కోరారు. బుధవారం వలేటివారిపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను అందజేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజ్‌విమల్, హనీఫ్‌పఠాన్, పోలవరపు వెంకటరామయ్య, నలమోతు బాలగంగాధర్, మండల అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు, వలేటి రాంబాబు, పిల్లుట్ల సుధాకర్, నల్లమోతు ఆంజనేయులు, నరేంద్ర పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే బీఎన్

మద్దిపాడు: అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే బీఎన్.విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మద్దిపాడు బీసీకాలనీలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బీఎన్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కూటమి పాలనలో తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి బ్యాంకు ఖాతాలో నగదు జమ చేసినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సుపరిపాలన జరుగుతోందని, గ్రామాల్లో రహదారులు, డ్రైన్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీకాలనీ అభివృద్ధి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ జయంత్‌బాబు, మండవ గోపీనాథ్, సురేంద్రబాబు, మందపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నున్నా బాలసుబ్రహ్మణ్యం, బీజేపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి వెంకట రమణ, అప్పల కుమారస్వామి, పోతినేని శ్రీనివాసరావు, నల్లూరి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: టీడీపీ అధిష్టానం పిలుపుమేరకు చీమకుర్తి పట్టణంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం ప్రారంభించారు. నాయకులు ఉత్సాహంగా ఇంటింటా తిరుగుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. నూనతంగా మంజూరైన అనారోగ్య బాధితులకు పింఛన్లు అందజేశారు. పట్టణంలోని 18,19 వార్డులతో పాటు మరికొన్ని వార్డుల్లో పర్యటించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కాట్రగడ్డ రమణయ్య, పట్టణ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య, యూనిట్ ఇన్‌చార్జి యడ్లపల్లి రామబ్రహ్మం, నాయకులు గొల్లపూడి సుబ్బారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

మద్దిపాడులో కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బీఎన్, నాయకులు

అవీ..ఇవీ..

లారీ ఢీకొని బైకిస్టుకు తీవ్రగాయాలు

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ యువకుడు

బల్లికురవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వేమవరం నాలుగు రోడ్ల జంక్షన్ సమీపంలో బుధవారం లారీ ఢీకొని మోటార్ బైకుపై వస్తున్న నాగార్జున అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు వేమవరం వైపు నుంచి లారీ వస్తుండగా మల్లాయపాలెం వైపు నుండి వస్తున్న బైకును మలుపులో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైకు లారీచక్రాల కింద నలిగి పోయింది. ప్రమాదంజరిగే సమయంలో వెంటనే బైకుపై ఉన్న వ్యక్తి పక్కకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది. తీవ్రంగా గాయపడిన బైకిస్టును 108లో మెరుగైన వైద్యం కోసం చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు.

అద్దంకి డిపోకు పూర్వ వైభవం తీసుకురావాలి

● బాపట్ల డీపీటీవో సామ్రాజ్యం

ఆర్టీసీ గ్యారేజ్‌లో కార్మికులతో మాట్లాడుతున్న బాపట్ల డీపీటీవో సామ్రాజ్యం

అద్దంకి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అద్దంకి డిపోకు పూర్వ వైభవం తీసుకురావాలని బాపట్ల డీపీటీవో సామ్రాజ్యం అన్నారు. బాపట్ల డీపీటీవోగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటి సారిగా బుధవారం అద్దంకి డిపోకు వచ్చిన ఆమె అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు, సిబ్బందితో మాట్లాడారు. గతంలో అద్దంకి డిపో అన్ని విభాగాలలో ప్రథమస్థానంలో ఉండేదన్నారు. అదేస్ఫూర్తితో సిబ్బంది పనిచేయాలన్నారు. 2000-2003 సంవత్సరాల మధ్య తాను ఇక్కడ డీఎంగా ఉన్న సమయంలో తనతో కలసి పనిచేసిన కార్మికుల గురించి, అప్పట్లో వచ్చిన అవార్డులు గురించి వివరించారు. తొలిసారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన చోటుకు ఇప్పుడు అధికారిగా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో షాపులను పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడారు. అద్దంకి బస్టాండ్‌లో మరమ్మతు పనులు జరుగుతున్న నేపథ్యంలో పరిశీలించారు. డీఎం రామ్మోహనరావు, అసిస్టెంట్ డీఎం మహబూబి, కొండలు, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

అప్పుల భారంతో యువకుడి ఆత్మహత్య

సురేష్(ఫైల్)

పంగులూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అప్పులబారంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రామకూరు గ్రామంలో చోటు చేసుకొంది. గ్రామానికి చెందిన ఎర్రిబోయిన సురేష్ (36) గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బుధవారం వెలుగుచూసింది. అందిన సమాచారం మేరకు సురేష్ గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు భార్య తిరుపతమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్న సురేష్ లక్షలలో అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చలేని సురేష్ కొద్దిరోజుల క్రితం గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సురేష్‌ను చికిత్స నిమిత్తం చిలకలూరిపేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం అవసరంగా గుర్తించి సమీపంలోని కాటూరి వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సురేష్ మంగళవారం మరణించారు. సమాచారం తెలుసుకున్న రేణంగివరం పోలీసులు సురేష్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ వినోద్‌బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ కోత

మార్టూరు, జూలై2 (ఆంధ్రజ్యోతి):మార్టూరు సబ్‌డివిజన్ పరిధిలో గురువారం విద్యుత్‌కోత ఉంటుందని డీఈఈ ఎం.సురేంద్రబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ కోత ఉంటుందన్నారు. మార్టూరు మండలంలోని డేగరమూడి, యద్దనపూడి మండలంలోని యనమదల, బల్లికురవ మండలంలోని వైదన, ఎస్ఎల్ గుడిపాడు, రామాంజనేయపురం, సంతమాగులూరు మండలంలోని తంగేడుమల్లి ఫీడరు పరిధిలోని తంగేడుమల్లి, చవటపాలెం, గురాజీపల్లి, చుట్టుపక్కల పరిశ్రమలకు విద్యుత్ కోత ఉంటుందన్నారు.

ఘనంగా ఉపాధ్యాయుల వీడ్కోలు సభ

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్ఎం, తోటిఉపాధ్యాయులు

చినగంజాం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలుగా పనిచేసి ఇటీవల జరిగిన బదిలీల కార్యక్రమంలో ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నన్నపనేని రవి ఆధ్వర్యంలో పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు డి.నారాయణరెడ్డి, బి.నాగేశ్వరరావు, ఎ.వీరాచారి, బి.చెంచురెడ్డి, పి.బ్రహ్మయ్య, ఎన్.శ్రీరమణ, జి.హావీలదేవి, ఎం.రాజశేఖర్‌లను ఉపాధ్యాయులు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యూటీఎఫ్ నాయకులు కొమ్మోజు శ్రీనివాసరావు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఆసోది సుదర్శనరెడ్డి, ఉపాధ్యాయులు కే.నాగరాజు, మరియన్‌బాబు, ఎన్.రమణమూర్తి, టి.వినయ్, ఎల్.శివప్రసాద్, పీ.డి. అనీల్‌కుమార్, ఎ.సుబ్బరాజు, సీఆర్పీ రామకృష్ణారెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ కుమార్, గ్రామపెద్దలు, రామదండు సభ్యులు, పెదగంజాంఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.12/2023
IN
O.S.No. 228/2022

మధ్యన :-
గాలం వెంకటరావు ..... డి.హెచ్.ఆర్
మరియు
బిల్లా @ బొల్లా కోటయ్య ..... జె.డి.ఆర్

పై నంబర్ EP లో ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని పై కోర్టు వారు తేది.23-07-2025న ఉదయం గం॥10:30ని॥లకు పై కోర్టులో బహిరంగ వేలం జరుపుతున్నారు. కావున కావలసినవారు సదరు కోర్టు వారి షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

షెడ్యూల్

బాపట్ల జిల్లా - పూర్వం ప్రకాశం జిల్లా - బాపట్ల జిల్లా రిజిస్ట్రేషన్ - పూర్వం మార్కాపురం జిల్లా రిజిస్ట్రేషన్ - అద్దంకి సబ్ రిజిస్ట్రేషన్ - అద్దంకి మండలం - కుంకుపాడు గ్రామ సర్వే నెం.30 - సబ్ డివిజన్ నెం. 30-1 - An extent of Ac.0-23 of dry land bounded by : **East** : Land of Bolla Srinu, **South** : A-Schedule Land (Bolla Veeraiah), **West** : Land of Challa Purna, **North** : Land of Bolla Srinivasa Rao.

DHR Value of Rs. 1.50,000/-
Amin Value Rs.2,00,000/-
Market Value Rs.45,540/-
Date of Sale : 23-07-2025
Date of Further hearing 30-07-2025
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

అద్దంకి
తేది.02-07-2025
దావేపల్లి హయగ్రీవాచారి, M.A., L.L.B.
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్, అద్దంకి

5న ప్రత్యేక సమావేశం

అద్దంకిటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అద్దంకి నియోజకవర్గంలోని మండల స్థాయి, నియోజకవర్గస్థాయి అధికారులతో ఈ నెల 5న పీ4, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అంశాలపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బత్తిన సింగయ్య బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ఇంటింటికీ సంక్షేమ ప్రభుత్వం

● బల్లికురవలో 'సుపరిపాలనకు తొలి అడుగు' ● పాల్గొన్న మంత్రి రవికుమార్ ● ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన

ప్రజలకు కరపత్రాల ద్వారా తెలియజేస్తున్న మంత్రి రవికుమార్

బల్లికురవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు సకాలంలో చేరువ చేసేలా బాధ్యతతో పనిచేయాలని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం బల్లికురవ మండల కేంద్రంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంత్రి రవికుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి చేయుతతో తయారు చేయించిన 16 తోపుడు బండ్లను చిరువ్యాపారులకు అయన అందజేశారు. అలానే 8 మంది దివ్యాంగులకు ట్రై మోటార్ స్కూటర్లను అందజేశారు. అలానే వైదన గ్రామానికి చెందిన ఐదుగురు రైతులకు రాయితీపై మంజూరైన వ్యవసాయ డ్రోనును అందజేశారు. రైతులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న మిని కిట్ కంది విత్తనాలను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం బల్లికురవ గ్రామంలో రూ.30 లక్షలతో ఇటీవల అభివృద్ధి పరిచిన సీసీ రోడ్లను అయన ప్రారంభించారు.అనంతరం మంత్రి గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ కాలనీ వాసులు తమకు ఇంటి స్థలాలు అందించాలని కోరారు. ఎస్సీ కాలనీవాసులు డ్రైనేజ్ కాలువలు అభివృద్ధి పరచాలని కోరారు. నూతన పింఛన్లు, రేషన్ కార్డులలో ఉన్న లోపాల గురించి మంత్రికి పలువురు అర్జీ లు ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మర్చిందన్నారు. అయితే టీడీపీ కేంద్రప్రభుత్వ సహకారంతో ఒక వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు వృద్ధులకు రూ.4 వేలు పింఛన్ చేశామని, ప్రతి ఇంటికి దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు అందిస్తున్నామన్నారు. అలానే నిరుద్యోగ యువతకు డీఎస్సీ ద్వారా 16,347 పొస్టులు భర్తీ చేస్తున్నామ న్నారు. నిరుపేదల అకలి కేకలు లేకుండా 204 అన్న క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. తల్లికివందనం ద్వారా ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉన్న వారికి రూ.15 వేల చొప్పున నగదు అందించామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ తేల ప్రోలు రమేష్, టీడీపీ మండల నాయకులు గొట్టిపాటి లక్ష్మయ్య, కొండేటి ఇజ్రాయల్, దూళిపాళ్ల రామగోవిందు, దేవినేని నరేంద్ర గొట్టిపాటి మారుతి, దూళిపాళ్ల హనుమంత రావు, గొట్టిపాటి అనీల్, శంకర్, సింగరయ్య, చంద్రమౌళి, అడుసుమల్లి హర్ష, దర్శి రామస్వామి, మామిళ్లపల్లి ప్రవీణ్, ముంద్రు దానయ్య, జాష్టి శ్రీరంగనాయకులు, చిట్టిపోతు నరేంద్ర, పోగుల శేఖర్, దద్దాల అంజయ్య సర్పంచ్ పందిరి అంజిబాబు, కత్తి ఆశోక్, ఎంపీడీవో కుసుమకుమారి, తహసీల్దార్ రవినాయక్, ఎంఈవోలు వస్త్రంనాయక్, రమేష్, ఏఈ మాధవ్, గిరినాయక్, ఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు

పొగాకు బేళ్లను పరిశీలిస్తున్న చైర్మన్ వెంకట్రావు

పర్చూరు, జులై 2 (ఆంధ్రజ్యోతి) : అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పర్చూరు ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే నల్లబర్లీ పొగాకును ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక అంశం అన్నారు. బుధవారం స్థానిక ఏఎంసీలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మార్‌ఫెడ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు కొనుగోలు జరగక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించడం హర్షించతగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో పర్చూరు నియోజక వర్గంలోనే సాగైందన్నారు. పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించే విధంగా యంత్రాగం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు తమ వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మార్క్‌ఫెడ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన ఏఎంసీ పాలకవర్గం పనిచేయాలి

మంత్రి గొట్టిపాటి రవికుమార్

నూతన పాలకవర్గంతో మంత్రి రవికుమార్

అద్దంకి, జూలై2(ఆంధ్రజ్యోతి): పదవులు అలంకారం కోసం కాకుండా రైతులకు ప్రయోజనం కలిగే విధంగా మార్కెట్ కమిటీ పాలకవర్గం పనిచేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా వరగాని పద్మావతి, వైస్‌చైర్మన్‌గా ధర్మవరపు నాగేశ్వరరావు, సభ్యులుగా చింతా వెంకటేశ్వరరెడ్డి, గుంజి రామాంజనేయులు, గుంజి రేణుక, కర్నాటి పూర్ణచంద్రరావు, కొప్పర్తి నాగరాజ, మద్దుమాల నారయ్య, మేకల అంకమ్మ, పూనాటి పద్మ, రాయపాటి రామాంజమ్మ, షేక్ రహిమూన్‌బీ, బొప్పుడి భారతి, కురిచేటి వెంకటసుబ్బారావు, మిద్దెబోయిన పాపారావులతో ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి సూర్యప్రకాశరెడ్డి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి రవికుమార్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అద్దంకి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అన్నగారిసంత రైతులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని, అయితే వైసీపీ ప్రభుత్వం హయాంలో పూర్తిగా భ్రష్టుపట్టించారన్నారు. మరలా గాడిలో పెట్టేందుకు పాలకవర్గం కృషి చేయాలన్నారు. కొరిశపాడు మండలం పి. గుడిపాడు వద్ద జాతీయరహదారిపై హోల్‌సేల్ మార్కెట్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు అంగీకరించారన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రయోజనాలకు పెద్దపీఠ వేస్తోందన్నారు. దీనికి నిదర్శనమే బర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడమన్నారు. కొరిశపాడు మండలంలో కూడా బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని గ్రామాలలో ఇంటింటికి కొళాయి కనెక్షన్ ఇచ్చేందుకు జలజీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరు అయ్యాయన్నారు. రూ.85 కోట్లతో అద్దంకి పట్టణంలో చేపట్టిన మంచినీటి పథకం పనులు కూడా పూర్తి చేయించనున్నట్లు తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో రూ.50 కోట్లతో చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులు 6 నెలలలో పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో సంత మాగులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తేల ప్రోలు రమేష్, అద్దంకి ఏఎంసీ మాజీ చైర్మన్ నాగినేని రామకృష్ణ, బత్తుల రామకోటయ్య, చిన్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని మున్సిపల్ కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

అద్దంకిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటిలో ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కారించాలని సీఐటీయూ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఇంజనీరింగ్ కార్మికులు కళ్లకుగంతలు కట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు.స్కిల్ వర్కర్స్‌కు రూ.24వేలు, అన్ స్కిల్ వర్కర్స్‌కు రూ.21వేల రూపాయలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఈ నెల 4న ఛలో విజయవాడ కార్యక్రమంలో కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆదాం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జి.బీష్మా, ఇంజనీరింగ్ విభాగం కార్యదర్శి ఉసురుపాటి సామ్యేలు, కే.జాన్, మారుతి, మార్కు తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు: ఈ నెల 9వ తేదీన దేశ వ్యాపితంగా జరిగే కార్మిక, కర్షక బంద్‌ను అన్నివర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సి.పి.యం. జిల్లా కార్యదర్శి గంగయ్య కోరారు. మండల కేంద్రమైన పంగులూరులో బుధవారం సాయంత్రం జరిగిన సి.పి.యం మండల కమిటీ సమావేశంలో గంగయ్య మాట్లడుతూ కార్మికుల చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం 10 గంటల పని విధానాన్ని తీసుకొచ్చిందని, దీనిని వ్యతిరేకిస్తూ దేశవ్యాపితంగా కార్మికులు కదులుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలు, ఆశాలు, వివిధ రకాల అసంఘిటితరంగ కార్మికులు సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారని గంగయ్య తెలిపారు. 9న జరిగే సమ్మెకు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా మద్దతు తెలిపి సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సి.పి.యం. నాయకులు తలపనేని రామారావు, రాయిణి వినోద్‌బాబు, మానం హరిబాబు, ఏలియా, నాయపాము ప్రభాకర్, సుబ్బరాజుల పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతో నైపుణ్యాలకు పదును

ఎంఈవో వెంకట్రామయ్య

బహుమతిని అందజేస్తున్న ఎంఈవో వెంకట్రామయ్య

పర్చూరు, జులై 2 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు పోటీపరీక్షలు ఎంతగానో దోహద పడతాయని ఎంఈవో పి.వెంకట్రామయ్య అన్నారు. 'తల్లికి వందనం' కార్యక్రమంపై బుధవారం పర్చూరు వైఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు మండల స్థాయిలో వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి నాణ్యమైన ఉచితవిద్యను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఈదర.రాజశేఖర్, మోదుగుల నాగిరెడ్డి, వివిధ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

బల్లికురవ. జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వాహనాలను నడిపేటప్పుడు ఎవరైన నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వై.నాగరాజు హెచ్చరించారు. బుధవారం బల్లికురవ కూడలిలో పలు వాహనాలను ఎస్ఐ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైన సంచరిస్తుంటే వారిపై కదలికలను ప్రజలు గమనించాలన్నారు. అలానే రైతులు రాత్రులు పొలాల్లో విలువైన వస్తువులు ఉంటే ఇళ్లకు తెచ్చుకోవాలన్నారు. బల్లికురవ కూడలిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని చోరీలు జరగకుండా నిఘాపెంచామన్నారు.

ఈ ఏడాది నల్లబర్లీ సాగు చేయవద్దు

పంగులూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది రైతులెవరూ నల్లబర్లీ పొగాకు సాగుచేపట్టవద్దని ఏవో డి.సుబ్బారెడ్డి సూచించారు. మండలంలోని తూర్పు తక్కెళ్లపాడు, కొప్పెరపాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ నల బర్లీ పొగాకు సాగుకు ప్రత్యామ్నాయంగా జొన్న, మొక్కజొన్న, అపరాల పంటలు సాగు చేయాలని కోరారు. ప్రతి కౌలురైతు సంబంధిత అధికారులను సంప్రదించి కౌలు గుర్తింపు కార్డు పొందాలన్నారు. పంటసాగులో విత్తనశుద్ధి ప్రాముఖ్యతను రైతులందరూ గుర్తించాన్నారు. కార్యక్రమంలో వీవోఏ. సునీత, స్థానిక నేత శ్రీనివాసరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

అంతరపంటల సాగుతో అధిక లాభాలు

బల్లికురవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మెట్టపంటలు సాగు చేసే రైతులు అంతర పంటల సాగు చేపడితే అదిక లాభాలు గడించ వచ్చని వ్యవసాయ శాఖ ఏవో పి.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండలంలోని ముక్తే శ్వరం, చెన్నుపల్లి గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఏవో చర్చించారు. గ్రామాలలో ఏ పంటలు సాగు చేస్తారు ఎంత పెట్టుబడులు పెడతారు ఎంత ఆదాయం వస్తుంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేస్తే ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువ వస్తుందన్నారు. అలానే కౌలు రైతులు గుర్తింపు కార్డులను పొందాలన్నారు. కార్డులు ఉన్న రైతులకే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. పచ్చిరొట్ట పైర్లుసాగు చేపట్టి పూత దశలో భూమిలో కలియదున్నితే భూసారం పెరుగుతుందన్నారు. పంట మార్పిడి విదానాన్ని రైతులు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో మౌలాలి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

కౌలురైతు గుర్తింపుకార్డుల జారీపై అవగాహన

పంగులూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ విషయంలో వీఆర్‌వోలు, వ్యవసాయ సహాయకులు సమన్వయంతో పనిచేసి నిర్ణిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ సింగారావు ఆదేశించారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గ్రామ సర్వేయర్లు, వీఆర్‌వోలు, వ్యవసాయ సహాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలానికి 2500 కౌలురైతు కార్డుల జారీ లక్ష్యంగా ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. పెండింగ్‌లో ఉన్న 567 జాయింట్ ఎల్‌పీఎంల స్టిట్టింగ్ నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని గ్రామ సర్వేయర్లు, వీఆర్‌వోలకు సూచించారు. గృహనిర్మాణాల కోసం అందిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పొజిషన్ సర్టిఫకెట్లు జారీ చేయాలని, నీటి పన్ను కట్టించి నిర్ణీత లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు, గ్రామ సర్వేయర్లు, వీవోఏలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానంగా కావూరివారిపాలెం ప్రధాన రహదారి

అధ్వానంగా పాత కావూరివారిపాలెం ప్రధాన రహదారి

కావూరివారిపాలెం (చీరాల), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండల పరిధిలోని కావూరివారిపాలెం పంచాయతీ ప్రజలకు రహదారి సమస్య తప్పడం లేదు. గ్రామంలోని పాలిబోయినవారిపాలెం నుంచి పాత కావూరివారిపాలేనికి దాదాపుగా ముప్పైఏళ్ల క్రితం నిర్మించిన ప్రధాన రహదారి అత్యంత అధ్వానంగా మారింది. రోడ్డు అంచులు పూర్తిగా శిథిలమై రూపాన్ని కోల్పోయింది. పైగా ఆ మార్గంలో విద్యుత్ సౌకర్యం అంతంత మాత్రంగానే ఉంది. దీంతో రాత్రి వేళల్లో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వాహనదారులు, ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. రహదారి మరమ్మతులు చేపట్టి ఇప్పటికైనా వారి వేదనను పట్టించుకోవాలని వేడుకుంటున్నారు.

మూడు వాహనాలపై కేసులు నమోదు

మార్టూరు,జూలై2(ఆంధ్రజ్యోతి): మార్టూరు గ్రామంలో పాండురంగస్వామి గుడి వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, అతివేగంతో వెళ్లే 3 వాహనాలను బుధవారం సాయంత్రం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి గురువారం అద్దంకి కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ సైదా తెలిపారు.

హోమియో వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

● డాక్టర్ దాసరి చంద్రశేఖర్

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

ఉప్పుటూరు (పర్చూరు), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : హోమియోపతిలో అందించే వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దాసరి చంద్రశేఖర్ అన్నారు. హోమియోపతిని కనిపెట్టిన జర్మనీ ఆంగ్ల వైద్యుడు డాక్టర్ శామ్యూల్ 182వ వర్ధంతి సందర్భంగా బుధవారం పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామంలో హోమియో వైద్యం అవశ్యకతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లకు తావులేని హోమియో వైద్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల ప్రేమగా మెలగండి

● ఎంఈవో పురుషోత్తం

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈవో పురుషోత్తం

వేటపాలెం(చీరాల), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రేమగా మెలగాలని వేటపాలెం ఎంఈవో పురుషోత్తం అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆమోదగిరిపట్నం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్య మిత్ర కిట్‌లను పరిశీలించారు. అలాగే బోధనాభ్యాసన, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పల సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేఖరరావు, సుధాకర్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ డ్రోన్ గ్రూపులకు రాయితీ విడుదల

డ్రోన్‌ను సభ్యులకు అందజేస్తున్న ఏవో

అద్దంకిటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కిసాన్ డ్రోన్ గ్రూపులకు రాయితీ విడుదలైనట్లు ఏవో వెంకటకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని బొమ్మనంపాడు గ్రామంలో రాయితీపై వచ్చిన డ్రోన్ పరికలను గ్రూప్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో మొదటి విడతగా మూడు డ్రోన్‌లు మంజూరు కాగా రెండు డ్రోన్‌లు సరఫర చేయడం జరిగిందన్నారు. డ్రోన్‌లు సరఫర చేసిన నాలుగు రోజులలోనే ప్రభుత్వం డ్రోన్ గ్రూపులకు రాయితీ కింద ఒ క్కొక్క గ్రూప్‌కు 7.84 లక్షలు రూపాయలు బ్యాంక్ ఖాతాలల్లో జమ చేశారని తెలిపారు. ఇంత త్వరగా రాయితీ విడుదల చేయడం పట్ల గ్రూప్ సభ్యులు గూడాల పెద్దిరెడ్డి, కోట హరిబాబు, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 1
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు
గురువారం 3 జూలై 2025



'కండలేరు'లో చేపల వేట నిషేధం

రాపూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కండలేరు జలాశయంలో చేపల వేటను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జలాశయంలో చేపలు, రొయ్యలు సంతానోత్పత్తి కోసం ఆగస్టు 31వ తేదీ వరకు ఈ నిషేధం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ సమయంలో ఎవరైనా చేపల వేట సాగించినా, చేపలు అమ్మినా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

కలిగిరిలో తిరుణాళ్ల సంబరం

- కలిగిరమ్మకు విశేష పూజలు
- ఉత్సాహంగా బండలాగుడు పోటీలు
- నేటితో ముగియనున్న వేడుక

ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి అనుమతులు

- ఉమ్మడి జిల్లాలో 12,804 సీట్లకు ఆమోదం
- త్వరలోనే కౌన్సెలింగ్ తేదీల ఖరారు
- అందరి దృష్టి ఫీజుల ఖరారుపైనే!
- 7 నుంచి ఈసెట్ కౌన్సెలింగ్



భూసేకరణ చట్ట విరుద్ధం

- బాధిత రైతుల పక్షాన ఉద్యమిస్తాం
- రేపటి గ్రామసభలో భారీగా పాల్గొనాలి
- అన్నదాతను ఆదుకోకుంటే పోరాటమే
- కరేడులో పర్యటించిన వామపక్ష నాయకులు

రూ.374 కోట్లతో మంచినీటి ట్యాంకులు

పూర్తి వివరాలు 4లో..

అవ్వా.. సమస్యలేమైనా ఉన్నాయా!?

ఆత్మకూరు : ఏడాది పాలనలో సాధించిన విజయాలపై చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం ఆత్మకూరులోని ఒకటవ వార్డు పరిధిలోని టి ముస్తాపురంలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. టీడీపీ శ్రేణులతో కలిసి ఆయన 30 ఇళ్లకు వెళ్లి ఏడాదిలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందించి, కుటుంబసభ్యులు పొందిన ప్రభుత్వ పథకాల లబ్ధిని తెలుసుకుని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఆనం : అవ్వా.. నీ పేరేమి?
అవ్వ : బండి శేషమ్మ సారూ..
ఆనం : నీకు పించను వస్తోందా!?
శేషమ్మ : వస్తుంది. ప్రతి నెల ఇంటికి వచ్చి ఇచ్చిపోతున్నారు.
ఆనం : నీకెందరు సంతానం?
శేషమ్మ : ఇద్దరు కొడుకులయ్యా!
ఆనం : ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా?
శేషమ్మ : ఆ.. అందుతున్నాయి. నాకు రేషన్ కార్డు లేదు. నా రెండో కొడుకు కార్డులో నా పేరు ఉంది. అక్కడ నా పేరు తీసేసి, నాకు ఒక కార్డు ఇప్పించండి.
ఆనం : అలాగే.. ఇంకేమైనా సమస్యలున్నాయా?
శేషమ్మ : నా ఇద్దరు కొడుకులకు ఇళ్ల స్థలం ఉంది. అందులో వారు ఇళ్లు కట్టుకోవడానికి పక్కా ఇళ్లు మంజూరు చేయించండి.
ఆనం : సచివాలయ సిబ్బంది ఎక్కడ? ఈ సమస్యలను నమోదు చేసుకుని పరిష్కరించండి. అంటూ ప్రతి ఇంటికి వెళ్లి కార్యక్రమాన్ని కొనసాగించారు.

గడప గడపకు.. తొలి అడుగు

- ప్రజలతో మమేకం అయిన ప్రజాప్రతినిధులు
- సంక్షేమ పథకాల పట్ల ప్రజల సంతృప్తి
- గ్రామాల్లో మౌలిక వసతుల కోసం విజ్ఞప్తులు

నెల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంతో జిల్లా అంతటా సందడి నెలకొంది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు తొలి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గడప గడప తొక్కి ప్రజలతో మమేకం అయ్యారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన గురించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు పడ్డాయా!? పింఛను ఒకటవ తారీఖునే అందుతోందా!? రూ.4వేల పింఛను సరిపోతోందా!?! ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయా!? అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో వ్యక్తం అవుతున్న సంతృప్తిని చూసి నేతలు సంతోషపడ్డారు. మరోవైపు పలు చోట్ల గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు ఎమ్మెల్యేలను కోరారు. తప్పకుండా త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని నేతలూ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో జిల్లాకు చెందిన మెజారిటీ ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

- నెల్లూరు నగరంలోని 13వ డివిజన్‌లో మంత్రి పొంగూరు నారాయణ ఇల్లిల్లు తిరిగారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఏడాది కాలంలో సిటీ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని వివరిస్తూ, ఎన్ని కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్న తీరును మంత్రి నారాయణ ప్రజలకు వివరించారు.
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు పట్టణంలోని ఒకటో వార్డులో ఇంటింటికి తిరిగారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ఏడాది పాలన పట్ల ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.
- నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విడవలూరు మండలం పొన్నపూడి పాతూరు, రామతీర్థం గ్రామాల్లో, బుచ్చిరెడ్డిపాళెంలో గడప గడప కార్యక్రమం నిర్వహించారు. బుచ్చిలో తల్లికి వందనం పథకం పట్ల పిల్లలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా తమకు బాగా చదువుకునే అవకాశం దక్కింది థాంక్యూ సీఎం సార్, థాంక్యూ ఎంపీ సార్, థాంకూ ఎమ్మెల్యే మేడం అంటూ పిల్లలు కేరింతలు కొట్టారు. కాగా, సంక్షేమ పథకాలు తమకు అందలేదని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 35వ డివిజన్‌లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇతర సమస్యల పైనా ఎమ్మెల్యే ఆరా తీశారు.
- ఎమ్మెల్యే సోమిరెడ్డిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆయన కుమారుడు రాజగోపాల్‌రెడ్డి, కోడలు శృతిరెడ్డిలు మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ఏడాది పాలన ఎలా ఉందో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులను ఎమ్మెల్యే సత్కరించారు. తల్లికి వందనం, సబ్సిడీ గ్యాస్ తమకు అందలేదని కొంత మంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణం వారికి ఆ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి అధికారులను ఆదేశించారు.
- ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కావలి పట్టణం మసునూరులో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇల్లిల్లు తిరిగారు. పాలన పట్ల, పథకాల అమలు పట్ల ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.
- ఉదయగిరిలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచల్‌బాబు యాదవ్ ఆధ్వర్యంలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇల్లులు తిరిగి కరపత్రాలు పంచిపెట్టారు. ఇలా జిల్లావ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇల్లూ తిరుగుతూ కరపత్రాలు అందజేశారు.

నెల్లూరులో కూరగాయల వ్యాపారికి కరపత్రం అందజేస్తున్న మంత్రి నారాయణ

బుచ్చిలో పిల్లలతో మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

సోమశిలలో 31.357 టీఎంసీల నీరు



అనంతసాగరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం 270 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో జలాశయంలో 31.367 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు తెలిపారు. దిగువ డెల్టాకు 3,300, ఉత్తర కాలువకు 425, దక్షిణ కాలువకు 850 క్యూసెక్కుల చొప్పున సరఫరా చేస్తున్నారు.

షేర్స్‌లో పెట్టుబడి పేరుతో రూ.30.4 లక్షలు మోసం

నెల్లూరు(క్రైం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : షేర్స్‌లో పెట్టుబడి పెడితే అధిక ఆదాయం పొందుతారని నమ్మించి రూ.లక్షలు మోసం చేసిన ఘటనపై నెల్లూరులోని చిన్నబజారు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు... నగరంలోని డైకాస్‌రోడ్డుకు చెందిన షేక్ మతీన్ ఫైజాన్ ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఈ సంవత్సరం మే 30వ తేదీన ఆయన ఫోన్ నెంబర్‌కు ఆన్‌లైన్ మార్కెటింగ్‌కు సంబంధించిన లింక్ రావడంతో దానిని క్లిక్ చేశాడు. వెంటనే పలు ఫోన్ నెంబర్లతో ఇషితా మెహతా అనే మహిళ వాట్సప్‌లో చాటింగ్ చేసింది. తాము ఆన్‌లైన్ మార్కెటింగ్‌కు సంబంధించిన సూచనలు, సలహాలు ఇచ్చి లాభాలు వచ్చే ట్లు చేస్తామని చెప్పి వాట్సప్ గ్రూప్‌లో మతీన్ నెంబర్‌ను యాడ్ చేసింది. వారు పంపిన లింక్‌ను ఓపెన్ చేసి ఆధార్‌కార్డు, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను మతీన్ అందజేశాడు. వారు చెప్పిన మాటలు వింటూ షేర్స్ కొనుగోలు చేయడం, అమ్మడం చేస్తూ రూ.1.25 లక్షలు ఆదాయం పొందాడు. పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడితే అధిక ఆదాయం వస్తుందని చెప్పడంతో భార్య బంగారు ఆభరణాలు కుదవపెట్టి, దాచుకున్న నగదు రూ.30.40 లక్షలను పలు దఫాలుగా మోసగాళ్ల అకౌంట్లకు వేశాడు. కొద్ది రోజులకే రూ2.29 కోట్లు నగదు తన అకౌంట్‌లో ఉన్నట్లుగా మెసేజ్ వచ్చింది. అయితే ఆ నగదును తీసేందుకు ప్రయత్నించగా అవి రాకపోవడంతో అనుమానం వచ్చింది. నగదు రావడం లేదని కంపెనీ వారికి ఫోన్ చేయగా విత్‌డ్రా కావాలంటే ముందుగా కొంత నగదు పంపాలని చెప్పడంతో మోసపోయానని గ్రహించి జూన్ 30వ తేదీ ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. బుధవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్ మినరల్స్‌కు గ్రీన్ సిగ్నల్

- ఆన్‌లైన్‌లో దరఖాస్తు
- జిల్లాలో ఎక్కువగా రోడ్ మెటల్, గ్రావెల్
- భారీగా తగ్గించిన డెడ్ రెంటు ఫీజు

నెల్లూరు(వెంకటేశ్వరపురం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మైనర్ మినరల్స్ కు అనుమతులు ఇచ్చేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఏడాది కాలంగా మైనింగ్ చేయకుండా ఖాళీగా ఉన్న పలువురు మైనింగ్ వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన మైనింగ్ అవినీతిపై కూటమి ప్రభుత్వం విచారణ చేస్తుండటంతో ఇప్పటి వరకు అనుమతులు నిరాకరించింది. తాజాగా ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. జిల్లాలో ఎక్కువగా రోడ్ మెటల్, గ్రావెల్ లీజులు మైనర్ మినరల్స్‌గా ఉన్నాయి. జిల్లాలో సూమారు 50 వరకు మైనర్ మినరల్స్ ఉన్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వం లీజుకు డెడ్ రెంటు 10 రెట్లు అధికంగా కట్టాల్సి ఉండగా ప్రస్తుతం దానిని కూటమి ప్రభుత్వం 5 రెట్లకు తగ్గించింది. లీజుదారుడు ముందు 3 రెట్లు కట్టి, వాయిదాల పద్ధతిలో మిగతా 2 రెట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంపై మైనింగ్ మినరల్ వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పన్నుల 'కేసుల మాఫీ'

- 5న ప్రత్యేక లోక్‌అదాలత్
- సద్వినియోగం చేసుకోండి
- నగర కమిషనర్ నందన్

నెల్లూరు(సిటీ), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని భవన యజమానులకు కార్పొ రేషన్ ద్వారా ఎదుర్కొంటున్న పలు కేసుల్లో అపరాధ రుసుముతో పాటు పన్నులు చెల్లించి ఆయా కేసులను మాఫీ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ నందన్ సూచించారు. బుధవారం ఆయన చాంబరులో వివరాలు వెల్లడించారు. నగరంలో పన్ను ఎగవేతదారులు, అనధికార నిర్మాణదారులు, అను మతులను అతిక్రమించి అదనపు కట్టడాలు నిర్మించుకున్నవారిపై కార్పొరేష న్ నుంచి కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. 5వ తేదీన నెల్లూరులోని ప్రధాన న్యాయ స్థానంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తు న్నారని, అక్క డే పన్ను వసూళ్ల సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో పన్ను బకాయితో పాటు అప రాధ రుసుమును చెల్లించి కేసులను మాఫీ చేసుకోవాలని పిలుపునిచ్చారు. నగరంలోని కూరగాయల మార్కె ట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. నారా యణ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న నక్ష శిక్షణలో పాల్గొన్నారు.

మేమింతే...!

అరకొర పనులు చేయడం... పూర్తిస్థాయిలో ఎంబుక్‌లు రికార్డు చేసుకోవడం... వాటిని తీసుకెళ్లి హైకోర్టులో కేసు వేయడం... దీనికి కౌంటర్ వేయకుండా అధికారులు మౌనం దాల్చడం... ఆ తదుపరి హైకోర్టు నుంచి ధిక్కరణ నోటీసులు రావడం... హాజరుకావాలంటూ నేరుగా రాష్ట్ర ఉన్నతాధికారులకు తాఖీదులు అందడం... ఫలితంగా బిల్లులు విడుదల కావడం... ఆ ప్రజాధనాన్ని తలాకొంత పంచుకోవడం... ఇదీ ఇరిగేషన్ శాఖలో కొన్నేళ్లుగా జరుగుతున్న తీరు. అయితే ప్రభుత్వం మారినా ఆ శాఖలో మార్పు మాత్రం రావడం లేదు.

- తీరు మారని ఇరిగేషన్ శాఖ
- దోపిడీకి తెరలేపిన అధికారులు
- విజిలెన్స్ విచారణను హైకోర్టుకు చెప్పని వైనం
- కౌంటర్లు వేయకుండా తాత్సారం
- గత ప్రభుత్వంలోని పనులకు బిల్లులిచ్చే కుట్ర
- చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ఖజానాకు గండి

నెల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇరిగేషన్ శాఖలోని దోపిడీకి బ్రేకులు వేయాలని భావించిన కూటమి ప్రభుత్వం, వైసీపీ ప్రభుత్వంలో జరిగిన పనులపై గతేడాది విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. అయినా ఇరిగేషన్ అధికారుల్లో ఏ మాత్రం భయం గానీ, ఆందోళన గానీ కనిపించడం లేదు. తమ రూటే 'సెపరేటు' అన్నట్లు ఇప్పటికీ పాత పద్ధతినే అవలంబిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఓ వైపు విజిలెన్స్ విచారణ జరుగుతుంటే.. ఈలోపే ఆ పనులకు బిల్లులు చెల్లించేందుకు మాస్టర్ స్కెచ్ వేశారు. పనులు చేసిన కాంట్రాక్టర్లు హైకోర్టులో రిట్ పిటిషన్లు, కంటెంప్ట్‌లు దాఖలు చేస్తుండగా, వాటికి కౌంటర్ వేయకుండా అధికారులు పరోక్ష సహకారం అందిస్తున్నారు. తద్వారా రాష్ట్ర ఉన్నతాధికారులకు పర్సనల్ అప్పీయరెన్స్ వస్తున్నాయి. ఇలా అప్పీయరెన్స్ వచ్చిన వెంటనే ప్రభుత్వం నుంచి తప్పనిసరి పరిస్థితుల్లో బిల్లులు చెల్లించాల్సి వస్తోంది.

రికవరీ ఎలా...?

వైసీపీ ప్రభుత్వంలో ఓఅండ్‌ఎం, ఎఫ్‌డీఆర్, జనరల్ ఫండ్.. ఇలా అన్ని పనుల్లోనూ నాడు అవినీతి వ్యవహారాలు బయటపడ్డాయి. 2022లో ఏకంగా రూ.232 కోట్ల మేర ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్స్ (ఎఫ్‌డీఆర్) కింద అనుమతులు ఇచ్చారు. వీటిలో చాలా పనులు 2019లోనే చేసినవి కావడం గమనార్హం. అలానే ఓఅండ్‌ఎం కింద కూడా రూ.150 కోట్ల మేర పనులు జరిగినట్లు రికార్డు చేశారు. 2023లో ఓఅండ్‌ఎం వర్కులను మంజూరు చేయించి వాటిని ప్యాకేజీలుగా మార్చారు. ఒక్కో ప్యాకేజీలో పదుల సంఖ్యలో పనులు ఉన్నాయి. దీంతో ఏ పని మంజూరైంది..? ఏ పని పూర్తి చేశారు..? అన్న విషయాలు రైతులకు తెలియదు. అలానే కాంట్రాక్టర్ల మెయింటెన్స్ పీరియడ్‌ను కూడా తగ్గించేశారు. ఇక కొన్ని సీజన్లలో కాలువల్లో నీరు పారుతున్న సమయంలో ఓఅండ్‌ఎం పనులు జరిగినట్లు ఎంబుక్‌లు రికార్డు చేశారు. 2019-24 మధ్య కాలంలో నెల్లూరు సెంట్రల్ డివిజన్ పరిధిలో జరిగిన అన్నీ పనులపై ప్రస్తుతం విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఇప్పటికే కొన్ని పనుల్లో అవకతవకలు బయట పడ్డాయి. మరి విచారణ అంతా పూర్తయితే ఎన్ని రూ.కోట్లు రికవరీ వస్తుందో తెలియదు. అటువంటిది ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేస్తే రేపు ఎలా రికవరీ చేస్తారన్న ప్రశ్న తలెత్తుతోంది. గత నెల రోజుల్లో గత ప్రభుత్వంలో జరిగిన ఓఅండ్‌ఎం పనులకు సంబంధించి రూ.11 కోట్ల మేర సుమారు వంద బిల్లులకుపైగా అప్‌లోడ్ చేశారు. ఇంకా రూ.21 కోట్ల మేర మరో 200 బిల్లులు హైకోర్టులో కంటెంప్ట్ రావడంతో వాటిని కూడా అప్‌లోడ్ చేయక తప్పని పరిస్థితి నెలకొంది.

బాధ్యులెవరు!?

ప్రస్తుతం కంటెంప్ట్ కింద వచ్చిన కేసుల్లో చాలా వరకూ గతేడాది రిట్ పిటిషన్ దాఖలు చేసినవే ఉన్నాయి. ఈ రిట్ పిటిషన్ దాఖలైన సమయంలోనే విజిలెన్స్ విచారణ జరుగుతోందని

- మిగతా 3వ పేజీలో

ఇటు శక్తి టీమ్‌లు.. అటు వారియర్స్‌!

- ఆడవారికి అండగా పోలీసుల ప్రత్యేక చర్యలు
- జిల్లా వ్యాప్తంగా ఏడు బృందాల ఏర్పాటు
- విద్యాసంస్థల్లో స్వీయ రక్షణపై శిక్షణ
- హాట్‌స్పాట్లు గుర్తించి నిఘా

నెల్లూరు(క్రైం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మహిళలు, విద్యార్థినుల రక్షణకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఏడు శక్తి టీమ్‌లను ఏర్పాటు చేశారు. నెల్లూరు నగరంలో 3, నెల్లూరు రూరల్ 1, కందుకూరు 1, ఆత్మకూరు1, కావలిలో ఒకటి చొప్పున ఈ బృందాలను నియమించారు. ప్రతీ టీమ్‌లో ఒక ఎస్‌ఐతో పాటు నలుగురు సిబ్బంది ఉంటారు. ప్రధానంగా విద్యార్థినుల రక్షణ కోసం ఈ టీంలు నిరంతరం కృషి చేస్తున్నాయి.

హాట్‌స్పాట్ల గుర్తింపు

మహిళలు, యువతులు, విద్యార్థినులతో ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తించడం, ఇబ్బందులకు గురిచేస్తున్న హాట్‌స్పాట్లను పోలీసులు జిల్లా వ్యాప్తంగా గుర్తించారు. సదరు హాట్‌స్పాట్లలో నిత్యం శక్తి టీమ్‌లతో నిఘా ఉంచుతూ అల్లరి మూకల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. నెల్లూరు నగరంలో 64, కావలిలో 10, ఆత్మకూరులో 14, కందుకూరులో 9 హాట్‌స్పాట్లు గుర్తించారు.

వందల్లో వారియర్ గ్రూప్‌లు

జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల్లో వందల సంఖ్యలో వారియర్స్ గ్రూపులను ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల ను వారే పరిష్కరించుకునేలా శక్తి టీమ్‌ల ఆధ్వర్యంలో ఈ బృందాలను సిద్ధం చేస్తున్నారు.

ప్రాంతం	విద్యాసంస్థలు	వారియర్స్ గ్రూప్‌లు
నెల్లూరు నగరం	93	196
నెల్లూరు రూరల్	124	414
కావలి	83	343
ఆత్మకూరు	58	217
కందుకూరు	28	79

స్వీయ రక్షణపై శిక్షణ

విద్యాసంస్థల్లో చదివే ప్రతీ విద్యార్థినికి ఆత్మరక్షణకు అవసరమైన శిక్షణను శక్తి టీమ్ పోలీసులు అందిస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో వారిని వారు రక్షించుకునేలా సెల్ఫ్ డిఫెన్స్‌లో తర్ఫీదు ఇస్తున్నారు. నెల్లూరు నగరంలో 11,294 మంది, నెల్లూరు రూరల్‌లో 13వేల మంది, కావలిలో 9,500 మంది, ఆత్మకూరులో 7,325 మంది, కుందుకూరులో 4,080 మంది విద్యార్థినులు శిక్షణ పొందారు.

ఆంధ్రజ్యోతి
కావలి
కందుకూరు
గురువారం, 3 జూలై 2025
2
www.andhrajyothy.com

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	116
స్కిన్ చికెన్	212
స్కిన్‌లెస్	234

కోడిగుడ్ల ధర (100): 590

'పది'లో ప్రతిభచాటిన జ్యోత్స్నకు నగదు బహుమతి

కావలిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి) : పదవ తరగతిలో 592 మార్కులు సాధించిన సర్వాయపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఇన్నమూరి జ్యోత్స్నకు రత్నమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణ నగద, జ్ఞాపిక అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత అధ్యాపకుడు పీఏఎస్ ప్రసాదరావు, టీవీఎస్ ట్రస్ట్ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగు నీటి కాలువ
ఆక్రమణ తొలగింపు

కావలి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డులో ఉన్న కొనదిన్నె గిరిజన కాలనీ సమీపంలో తాళ్లపాలెం చెరువు నీటి పారుదల ప్రధాన కాలువ ఆక్రమించి కట్టిన గోడను బుధవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కూల్చివేశారు. సాగునీటి కాలువ కబ్జా చేసి గోడ నిర్మాణం చేపడుతున్నారన్న వార్త జూన్ 28వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. దీంతో స్పందించిన తహసీల్దారు శ్రావణ్‌కుమార్, ఇరిగేషన్ ఏఈలు కిరణ్, హరీష్, సర్వేయర్ సురేష్‌లు అక్కడకు చేరుకుని గోడ నిర్మాణం చేపడుతున్న వ్యక్తికి అది చెరువు నీటి పారుదల కాలువ అని గోడ నిర్మాణం చేపట్టవద్దని ముందుగానే సూచించారు. అయినా వారి మాట లెక్కచెయ్యకుండా నా స్థలలో నేను కట్టుకుంటున్నానని గోడ నిర్మించారు. దీంతో ఆ నిర్మాణం కాలువ స్థలంలో ఉన్నట్లు సర్వేయర్ నిర్ధారించటంతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు అక్రమంగా నిర్మించిన గోడను ఎక్స్‌వేటర్‌తో కూల దోశారు. కాలువ స్థలం కబ్జా కాకుండా తొలగించటం పట్ల రైతులు అధికారులకు, ఆంధ్రజ్యోతికి అభినందనలు తెలిపారు.

కాలువ స్థలంలో నిర్మించిన గోడను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

నాలుగేళ్ల వరకు విద్యుత్ సమస్యలు ఉండవు

- ఎస్ఈ విజయన్ ● సబ్‌స్టేషన్ ప్రారంభం

ట్రాన్సఫార్మర్స్ పారంభం కోసం పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, ఎస్ఈ విజయన్

కావలి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెంగళరావునగర్ సబ్‌స్టేషన్ ఆధునీకీకరణలో భాగంగా 5.0 కేఎంబీఏ ట్రాన్స్‌ఫారంను 8.0 కేఎంబీఏకి పెంచి నూతన ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసినందున మరో 4 ఏళ్ల వరకు ఆ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఉండవని విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్ తెలిపారు. ఆధునీకీకరించిన సబ్‌స్టేషన్‌ను బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ పరిధిలో వేసవిలో 10 నుంచి 20 శాతం వరకు వినియోగం పెరుగుతున్నందున లోడ్ అధికమై విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు వచ్చేవన్నారు. ఈ విషయాన్ని కావలి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సబ్‌స్టేషన్ ఆధునీకీకరణకు రూ.1.3 కోట్లు మంజూరు చేయించారని చెప్పారు. దీని పరిధిలో 100 కేవీ ట్రాన్స్‌ఫారంలు మరో 30 వరకు ఏర్పాటు చేసకునే సామర్థ్యం ఉందన్నారు. ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ వినియోగంకు తగినట్లుగా సబ్‌స్టేషన్ అధికసామర్థ్యంతో ఆధునీకీకరించటంతో ఇక విద్యుత్ సమస్యలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఈఈ బెనర్జీ, డిప్యూటీ ఈఈ రవికుమార్‌రెడ్డి ఏఈలు వసంతరావు, నాగార్జున, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ కోల్పోతున్న
పాడి పరిశ్రమ

- కొరవడుతున్న ప్రభుత్వ ప్రోత్సాహం ● మినీ డెయిరీలతో యువతకు ఉపాధి
- చేయూతనందిస్తే వేల కుటుంబాలకు జీవనాధారం

పాల సేకరణ కేంద్రంలో పాలు పోస్తున్న రైతు

అల్లూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఈ రోజుల్లో పాడి పరిశ్రమలకు గిరాకీ బాగానే ఉంది. అయితే రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహమే కరువవుతోంది. ఎంత దూరమైనా వచ్చి పాలను సేకరించే ప్రైవేటు కంపెనీలు అధికమయ్యాయి. పాడి పరిశ్రమలో ఎంత కష్టపడితే అంత లాభాన్ని పొందవచ్చు. పల్లెల్లో అత్యధికంగా కనిపించే గేదెలు, ఆవులు ప్రస్తుతం పలుచబడిపోయాయి. గతంలో ప్రతీ ఇంటా కనిపించే పాడి గేదెలు, ఆవులు ప్రస్తుతం వీధికో ఇంటిలో దర్శనమిస్తున్నాయి. అయితే ప్రభుత్వం యువతను ప్రోత్సహించి, మినీ డెయిరీలను ఏర్పాటు చేయిస్తే, వేలాది కుటుంబాలు ఉపాధి పొందుతాయి.

● వ్యవసాయానికి అనుబంధం

జిల్లాలో డెల్టా ప్రాంతం అధికంగా ఉండడంతో పలువురు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అత్యధికంగా పంటలు పండించే ప్రాంతం కావడంతో ఇందుకు అనుబంధంగా పాడి పరిశ్రమ రైతులకు తోడవుతుంది. దీనికితోడు గేదెల సంక్షేమంపై అవగాహన కలిగిన ప్రజానీకం ఉండడం, ఈ జిల్లాకు అదనపు వనరుగా ఉంటోంది. జిల్లాలో పూర్వం పాడిపంటలపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవించేవి. అయితే కాలానుగుణంగా పాడిపంటలు కొద్దిప్రాంతాలకే పరిమితమవు తున్నాయి. దీంతో ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలని గతంలో అనేక ప్రభుత్వాలు తమవంతు సహకారాన్ని అందించి, పాడి పరిశ్రను అభివృద్ధి చేసేందుకు కృషి చేశాయి.

షెడ్డులో ఉన్న పాడి గేదెలు

● నేడు ప్రోత్సాహం కరువు

చిన్న,సన్నకారు రైతులు పాడిపై ఆధారపడి కుటుంబాలను పోషించుకునే సంప్రదాయం జిల్లాలో అధికంగా ఉండేది. అయితే దీనికి ప్రోత్సాహం కరువవడంతో పాల దిగుబడి తగ్గుముఖం పట్టింది. అత్యధికంగా యువత ఉద్యోగ ఉపాధిని వెతుక్కోవడంతో కేవలం రైతులు మాత్రమే పాడి పరిశ్రమను కొనసాగిస్తున్నారు.

● దిగుబడి తక్కువే..

పాల సేకరణ కేంద్రాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి తప్ప, పాడిపశువులను పెంచుకునే రైతులు మాత్రం తగ్గిపోతున్నారు. దీంతో పాల దిగుబడి తగ్గుతోంది. అనేకమంది పాడి పరిశ్రమను నిర్వహించేందుకు ముందుకు వచ్చినా, దానిపై సమగ్ర అవగాహన లేక నష్టాల పాలవుతున్నారు. గతంలో జిల్లాలో రోజుకు దాదాపు 3 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి ఉండగా, నేడు సగానికి తగ్గిందని రైతులు వాపోతున్నారు.

పాడిపశువులను పెంచుకుంటున్నాం

వ్యవసాయం మాకు అనాదిగా వస్తున్న వృత్తి, దీనికి తోడు పాడి పశువులను పెంచుకుంటాం. వీటి ద్వారా వచ్చే పాల ఉత్పత్తులను పాల సేకరణ కేంద్రానికి పోసుకొని నెలకు వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ కొనసాగిస్తున్నాం. ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత అభివృద్ధి చెందుతాం. ఆ దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని పాడి రైతులను ప్రోత్సహించాలి..

- గండవరపు వెంకట రమణయ్య, రైతు, అల్లూరు పేట

మినీ డెయిరీలు మంజూరు చేయాలి

కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ కు మద్దతు ఇస్తే పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. ఇంజనీరింగ్ చదివినా రాని ఆదాయం పాడి పరిశ్రమపై వస్తుందని నిపుణులు అంటున్నారు. ప్రభుత్వం సహకరించి యువతకు మినీ డెయిరీలను మంజూరు చేయాలి

- గండవరపు రమేష్, రైతు, అల్లూరుపేట సత్రం

రెవెన్యూ సమస్యల పరిష్కారాని కృషి

మాట్లాడుతున్న తహసీల్దారు లక్ష్మీనారాయణ

అల్లూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామని తహసీల్దారు లక్ష్మీనారాయణ అన్నారు. ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ అధ్యక్షతన బుధవారం జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూలో ఏర్పడిన సమస్యలపై తమతోపాటు తమ సిబ్బంది నిరంతరం కృషి చేస్తూనే ఉన్నామని తెలిపారు. అదేవిధంగా తాగు నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పురుషోత్తం తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో అవసరమైన తాగునీటి సమస్యలు పరిష్కరించామన్నారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను సభ ముందుంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుమ్మడి సురేంద్ర, ఎంపీడీవో రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ పీజీ సెట్‌లో
'టీఆర్ఆర్'కు ఉత్తమ ర్యాంకులు

కందుకూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదలైన ఏపీ పీజీసెట్‌లో కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఎం.రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోటనీలో రేణమాల ప్రియాంక 34, ఎస్కే ఉజ్మా 45, ఇంగ్లీష్‌లో కె.శాంసన్ 58, కె.భార్గవి 81, చరిత్రలో మోజెస్ 85, రాజనీతిశాస్త్రంలో ఎం.శివ 161, సాయి, వీరప్ప, సింధులు 279వ ర్యాంకులు సాధించారని తెలిపారు. అలాగే ఏపీ ఎడ్సెట్‌లో వై. స్నేహ 371, సీహెచ్ ఉదయ్ 423, బి. స్వీటీ 466వ ర్యాంకు సాధించారని తెలిపారు. మరో పదిమంది విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు సాధించి కళాశాల బోధనాస్థాయిని నిరూపించారని పేర్కొన్నారు. అలాగే కళాశాల పూర్వ విద్యార్థిని ఇట్ల సింధుజ సెంట్రల్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించి తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ ఇంగ్లీష్ విభాగంలో సీటు సంపాదించటం తమ కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. టీఆర్ఆర్‌లో అత్యున్నత విద్యాప్రమాణాలు ఉన్నందున గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

భూసేకరణపై నేడు గ్రామసభ

ఉలవపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : ఇండస్ట్రీయల్ హబ్ స్థాపన కొరకు కరేడులో చేపట్టనున్న భూసేకరణకు సంబంధించి గ్రామసభ ఈనెల 4వ తేదీన సచివాలయం-1 వద్ద మధ్యాహ్నం 3 గంటలకు జరుగునుందని తహసీల్దారు శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామసభకు గ్రామ ప్రజలు, రైతులు, తదితరులు హాజరై వారి అభిప్రాయాలను తెలియపరచాలని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు, రైతులు తెలిపే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి గ్రామసభకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని తెలిపారు.

ఇంటింటా 'సుపరిపాలనలో తొలి అడుగు'

- ఏడాది పాలనపై ప్రజాభిప్రాయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే

కావలి : కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని ముసునూరు 15వ వార్డులో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నిర్వహించారు. ముందుగా మహాలక్ష్మమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏమ్మా.. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన ఎలా ఉంది.. మీకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. మీ సమస్యలు ఏమైనా ఉన్నాయా.. అని ఆరాతీస్తూ ప్రజాభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఏడాది పాలనపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ వారి వ్యక్తిగత సమస్యలతో పాటు స్థానిక సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కొందరు తమకు పింఛన్ రావటంలేదని, మరికొందరు ఇల్లు లేదని, ఈ ప్రాంతంలో రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఆ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలలో మంచి స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు తనతో పాటు జరుగుతుందన్నారు. తనతోపాటు టీడీపీ శ్రేణులు ఇంటింటికి తిరిగి పథకాల అమలు, సమస్యలు తెలుసుకుంటారన్నారు. ఈ ప్రభుత్వంలో ధైర్యంగా ఉంటున్నామని, వచ్చే పథకాలు నేరుగా అందుతున్నాయని ప్రజలు చెపుతున్నారన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమం అమలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ అందిస్తున్న పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబూరావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, మొగిలి కల్లయ్య, ఉప్పు వెంకటస్వామి, అమరా వేదగిరి, తిరువీధి ప్రసాద్, కన్నం శ్రీధర్, మాల్యాద్రి, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.


ఉలవపాడు : కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

సుపరిపాలన అందించడమే తెలుగుదేశం లక్ష్యం

గుడ్లూరు : సుపరిపాలన అందించడమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు అన్నారు. తెలుగుదేశం చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గుడ్లూరులో బుధవారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. గుడ్లూరు ఎస్టీ కాలనీలో ప్రారంభించి ఎస్సీ కాలనీ వరకు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, దామా వెంకటేశ్వర్లు, పువ్వాడి వేణు, గ్రామ సర్పంచు పాలకీర్తి శంకర్, జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాసులు, అన్నంగి చలపతి, బీజేపీ నేత ఈ.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అరులైన పత్రి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

లింగసముద్రం, జూలై 2(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని టీడీపీ మండల అధ్యక్షుడు పూరిమిట్ల గురునాధం చెప్పారు. బుధవారం మండలంలోని పెంట్రాల, లింగసముద్రం, యర్రారెడ్డిపాలెం, విశ్వనాథపురం గ్రామాల్లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, బుక్‌లెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కిలారి కొండయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, కిలారి కొండయ్య, ముత్తులూరి సుధాకర్, అడపా రంగయ్య, పూరిమిట్ల బాలకోటయ్య, నీలం బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు : ఇంటింటి ప్రచారం సాగిస్తున్న కూటమి నాయకులు

సుపరిపాలనపై ఇంటింటి ప్రచారం

ఉలవపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలపై బుధవారం మండలంలోనిడ ఉలవపాడు, కరేడు, తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానికంగా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సూచించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ ఇన్‌చార్జ్ పొడపాటి సుధాకర్, ఆయా గ్రామాల క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


లింగసముద్రం : సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న నేతలు

బలవంతపు భూసేకరణ ఆపాలి

- కందుకూరు వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్

కందుకూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : కరేడులో కూటమి ప్రభుత్వం తలపెట్టిన బలవంతపు భూసేకరణ ఆపాలని కందుకూరు వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కరేడు ప్రజలకు, రైతులకు వైసీపీ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. గ్రామస్థులు, రైతుల కనీస అభిప్రాయాలు, వారి మనోభావాలు తెలుసుకోకుండా బలవంతంగా సారవంతమైన భూమిని ఇండోసోల్ కంపెనీకి కట్టబెట్టాలనుకోవడం తగదన్నారు. రైతులు మా భూములు ఇవ్వం.. వాటి జోలికి రావద్దంటూ నిరసనలు తెలుపుతుంటే స్థానిక ఎమ్మెల్యే నష్టపరిహారాల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉన్నపలంగా కరేడు గ్రామం లో 8500 ఎకరాలకు భూసేకరణ అంటు జీవో జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పోర్టు పరిసర ప్రాంతంలోని భూములు బీపీసీఎల్ కంపెనీకి అప్పచెప్పేందుకే ఇండోసోల్‌ను కరేడు ప్రాంతంకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కరేడు జడ్పీటీసీ చేవూరి శ్రీనివాసులు, ఎంపీటీసీలు పోకూరి వినయ్, వెంకట రమణమ్మ, కరేడు గ్రామ వైసీపీ అధ్యక్షుడు దగుమాటి సుబ్బరామిరెడ్డి, నాంచార్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బీద జన్మదిన వేడుకలు

కావలిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి) : రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు జన్మదిన వేడులకు బుధవారం ఘనంగా నిర్వహించారు. వెంగళరావునగర్‌లోని సంయుక్త కార్యాలయంలో, సర్వాయపాలెం, ఆనెమడుగు గ్రామాల్లో బీఎమ్మార్ అభిమాని గోళ్ల మురళి ఆధ్వర్యంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ మాజీ ఛైర్మన్ నగళ్ల శ్రీనివాస్ కిరణ్‌లు పాల్గొని కేక్ కట్ చేసి పేదలకు భోజనం అందజేశారు. కార్యక్రమంలో జేబీ కళాశాల సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ ఆర్ మాల్యాద్రి, డీ శ్రీనివాసులు, మద్దిబోయిన శేషు, స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షుడు ఖాదర్‌బాషా, సంయుక్త అధ్యక్షులు సురేంద్ర, ప్రసాదరావు, ఘనీబాషా, గాదంశెట్టి వేణు, పాదర్తి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

● **అల్లూరు** : రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు జన్మదినం సందర్భంగా మండలంలోని నార్తుఆములూరులోని చైల్డ్ ఆశ్రమంలో బాలల చేత భారీ కేక్‌ను కట్ చేయించారు. అనంతరం బాలలకు అన్నదానం చేశారు. దాసరి కరుణాకర్, గుంజి రుద్రయ్య, దాసరి ప్రభాకర్, పెయ్యల భాస్కర్, శీనయ్య, దళవారి మునిరాజా, గోళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● **బిట్రగుంట** : బోగోలు మండలం ముంగమూరులోని ఆదరణ కేంద్రంలో రాజ్యసభ సభ్యులు బీదామస్తాన్‌రావు పుట్టిన రోజు వేడుకలను ఎస్వీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎం.శేషాద్రియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పేద, అనాథ, అభాగ్యులచే కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కావలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాలసుబ్రహ్మణ్యం, దండు శ్రీనివాసులు, గురవయ్య, బీద ఆనంద్, మదన్, బలరామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిత

కావలిరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యతోనే బంగారు భవిష్యత్ లభిస్తోందని ఇన్‌చార్జి ఎమ్పీడీవో శ్రీదేవి పేర్కొన్నారు. మండలంలోని సర్వాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె సందర్శించి మధ్యాన్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరవచ్చన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తోడ్పాటు అందిస్తుందన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు

వలేటివారిపాలెం, జూలై 2(ఆంధ్రజ్యోతి) : గొర్రెలు, మేకల పెంపకందారులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ ఏడీ ఎంతోటి చెన్నకేశవులు తెలిపారు. మండలంలోని కూనిపాలెంలో బుధవారం పోకూరు పశువైద్యాధికారి సుదర్శన్ సుధాకర్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు నవ్వులూరి రాజారమేష్, పశువైద్య సిబ్బంది చౌడయ్య, రైతులు పాల్గొన్నారు.

దామిశెట్టికి వంగవీటి రాధాకృష్ణ నివాళి

దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వంగవీటి రాధాకృష్ణ

కావలిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): దామిశెట్టి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకుడు దివంగత దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు దామిశెట్టి బాలసురేష్‌బాబు, సుధీర్‌నాయుడు, మల్లికార్జున్‌లను పరామర్శించారు. బుధవారం డీబీఎస్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీవీ రావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలిగిరిలో వర్షం

కలిగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): కలిగిరిలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మబ్బులు పట్టింది. కలిగిరి పరిసర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం దంచికొట్టింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షంతో వాతావరణం పూర్తిగా చల్లబడటంతో ప్రజలు సేదతీరారు.

కోవూరుపల్లిలో రీసర్వేపై గ్రామసభ

బిట్రగుంట, జూలై 2(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం కోవూరుపల్లిలో పూర్తైన భూముల రీ సర్వేపై బుధవారం తహసీల్దారు సానా శ్రీనివాసరెడ్డి గ్రామసభ నిర్వహించారు. రీ సర్వేలో రికార్డు చేసిన రైతుల పేర్లు, భూ వివరాలకు సంబంధించి ఏవైనా సమస్యలు, తప్పుల సవరణపై ఆరా తీశారు. మండలంలో ఇంకా అల్లిమడుగు, జువ్వలదిన్నె, బిట్రగుంట, బోగోలు మాత్రమే రీ సర్వే చేయాల్సి ఉందన్నారు. అధికారుల ఆదేశాల మేరకు వాటిని కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు భరత్‌కుమార్, మండల సర్వేరు వెంకటేశ్వర్లు, ఆర్ఐ రామకుమారి, వీఆర్వోలు. విలేజ్ సర్వేలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోవూరుపల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న తహసీల్దారు శ్రీనివాసరెడ్డి

విద్యా ఉపకరణాలు అందుకున్న పేద విద్యార్థులు, ట్రస్ట్ నిర్వాహకులతో టీడీపీ నేత పులిమి రామిరెడ్డి

విద్యార్థులకు
విద్యా ఉపకరణాల పంపిణీ

కావలిరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బుడంగుంట నక్కలోళ్ల కాలనీలో ఉన్న నిర్మలహృదయ ఎడ్యుకేషన్ ట్రస్ట్‌లో చదువుతున్న విద్యార్థులకు బుధవారం స్థానిక 17వ వార్డు బుడంగుంట టీడీపీ కన్వీనర్ పులిమి రామిరెడ్డి విద్యా ఉపకరణాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనల మేరకు తమ వార్డులో పేద పిల్లలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకు లు, తదితరులు పాల్గొన్నారు.

మేమింతే...!

(1వ పేజీ తరువాయి)

హైకోర్టుకు తెలియజేస్తే అక్కడితో ఆ వ్యవహారం ముగిసిపోతుంది. పోనీ ఆ తర్వాత కంటెప్ట్ అడ్మిషన్ స్టేజీలోనైనా విజిలెన్స్ విచారణ విషయాన్ని హైకోర్టుకు తెలియజేసేందుకు అధికారులకు అవకాశముంటుంది. కానీ సెంట్రల్ డివిజన్‌లో పనిచేస్తున్న అధికారులు ఈ పని చేయడం లేదు. హైకోర్టులో అసలు కౌంటర్లే వేయడం లేదు. కొన్ని కేసులు 2023లో రిట్ పిటిషన్లు దాఖలు కాగా, వాటికి 2024లో కంటెంప్ట్ వచ్చి ఉన్నాయి. అయితే ఇంకా వందల కేసులు రిట్ పిటిషన్, కంటెంప్ట్ అడ్మిషన్ దశల్లో ఉన్నాయి. వీటికి కూడా త్వరగా కౌంటర్ వేయకపోతే విజిలెన్స్ విచారణ పూర్తికాకముందే ఈ బిల్లులు కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ప్రభుత్వ ఖజానాకు భారీగా కన్నం పడడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి వ్యవహరిస్తున్న ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఈ పరంపర కొనసాగే ప్రమాదముందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా ఈ వ్యవహారంపై ఇరిగేషన్ ఎస్ఈ దేశానాయక్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులోకి రాలేదు.

కనుల పండువగా సుభద్ర కళ్యాణం

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ద్రౌపదీ సమేత శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి ఆలయంలో బుధవారం రాత్రి సుభద్ర కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఆ ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు బుధవారం 8వరోజుకి చేరాయి. ఉదయం హోమాలు, విశేష పూజలు, భగవద్గీత పారాయణం, చప్పర ఉత్సవం జరిగాయి. భక్తులతో ఆలయం కళకళలాడింది. సాయంత్రం మహాభారతం ప్రవచనం, హోమాలు, విశేష పూజలు జరిగాయి. రాత్రి సుభద్రార్జునుల కల్యాణం శాస్త్రోక్తంగా, నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కళ్లకు ఇంపు.. కలువల గుంపు!

కనుచూపు మేర తెల్లటి తామర పూలు. ఎటు చూసినా కాంతులు వెదజల్లే దీపాల్లాంటి కలువలు. వాటి చుట్టూ పరుచుకున్న పచ్చటి తామర ఆకులు. గాలి తెమ్మెరలకు నాట్యం చేస్తున్నట్లు తలలు ఊపే తామర విన్యాసం. నెల్లూరు నగర శివార్లలోని పొట్టేపాళెం వద్ద నెల్లూరు చెరువులోని ఈ దృశ్యం చూపరులను కనువిందు చేస్తోంది.

- ఫొటోలు : స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నెల్లూరు

ఏ మండలంలో ఎన్నెకరాలు..

పొదలకూరు	700
సైదాపురంలో	350
కలువాయిలో	350
చేజర్లలో	250
రాపూరులో	400
కలిగిరిలో	200
ఉదయగిరిలో	150
కందుకూరులో	50
సీతారామపురంలో	100
మర్రిపాడులో	50
దుత్తలూరు	100
వరికుంటపాడు	100
ఉలవపాడులో	100
వింజమూరు	100
గుడ్లూరు	100
లింగసముద్రం	20
ఏఎస్‌పేట	25
కావలి	50
కొండాపురం	20
ఆత్మకూరులో	50
అనంతసాగరం	50
దగదర్తి	20
వెంకటాచలం	20
జలదంకిలో	20
వలేటివారిపాళెం	50
సంగం	10
విడవలూరు	5
నెల్లూరు రూరల్	10
బోగోలు	20
ఇందుకూరుపేట	10
మనుబోలు	20
మొత్తం	3500

ఉలవపాడులో డ్రాగన్ ఫ్రూట్ తోట (ఫైల్)

పేద రైతులకు అండగా..

- ఉద్యాన పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం
- వంద శాతం సబ్సిడీతో మొక్కలు
- మూడేళ్లు సంరక్షణకు సహకారం
- జిల్లాలో 3500 ఎకరాల్లో సాగు లక్ష్యం
- ఐదెకరాల్లోపు చిన్న, సన్నకారు రైతులకు వరం

నెల్లూరు (జడ్పీ), జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సన్న, చిన్నకారు రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తోంది. డ్వామా ఆధ్వర్యంలో జిల్లాలో ఈ ఏడాది 3500 ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ఐదు ఎకరాల్లోపు పొలాల్లో ఉద్యాన పంటలకు సబ్సిడీ అందించేందుకు డ్వామా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు రైతులను గుర్తించాలని మండల స్థాయి అధికారులను డ్వామా పీడీ గంగాభవాని ఆదేశించారు. ఈ క్రమంలో రైతుల గుర్తింపు ముమ్మరంగా జరుగుతోంది. నిమ్మ, మామిడి, డ్రాగన్‌ఫ్రూట్, సపోటీ, జామ వంటి పండ్ల తోటలను సబ్సిడీతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే 2082 ఎకరాలను గుర్తించారు. మరో 1453 ఎకరాలను గుర్తించాల్సి ఉంది. ఇందులో 784 ఎకరాలకు ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేసి కలెక్టర్‌కు పంపగా, అందులో 355 ఎకరాలకు అనుమతులు లభించాయి.

సబ్సిడీ ఇలా...

ఐదెకరాలలోపు భూమి కలిగిన రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి, ఆ భూమికి అనువైన పండ్ల మొక్కలను వంద శాతం సబ్సిడీతో అందిస్తారు. డ్వామా అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు అందిస్తారు. రైతు లు నేరుగా బయట ప్రాంతాల్లో మొక్కలు తీసుకుంటే తగిన నిధులను డ్వామా అధికారులు అందించను న్నారు. దీనితోపాటు మూడేళ్లు పంట సాగుకు ప్రభుత్వం సహకారం అందిస్తుంది. మొక్కల సంరక్షణ, పాదులు తీసేందుకు, నీళ్లు పట్టేందుకు, ఇతర పనులను రైతులు సొంతంగా చేసు కుంటే ఉపాధి హామీ పథకంలో ఏడాదికి వందరోజుల పనిదినాలను కల్పించనుంది. ఈ విధంగా మూడేళ్లలో 300 రోజులు డ్వామా ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను రైతులకు కల్పించి, పంటల సంరక్షణకు సహకరి స్తుంది. పొలాలు ఉండి, స్వంతంగా వ్యవసాయం చేసుకోలేని చిన్న, సన్నకారు రైతులకు ఈ పథకం వరంగా మారనుంది. జిల్లాలో అక్టోబరు వరకు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆలోపు 3500 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగును చేపట్టాలనే లక్ష్యాన్ని అధికారులు నిర్దేశించారు.

ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి అనుమతులు

- ఉమ్మడి జిల్లాలో 12,804 సీట్లకు ఆమోదం
- త్వరలోనే కౌన్సెలింగ్ తేదీల ఖరారు

నెల్లూరు(విద్య), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఏపీఈఏపీ సెట్-2025 ద్వారా ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 13 కళాశాలల్లో 12,804 సీట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ సీట్ల భర్తీ కోసం ఇంజనీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియను ఈనెల మూడో వారంలో ప్రారంభించి ఆగస్టులో తరగతులు ప్రారంభించేలా సాంకేతిక విద్యాశాఖ కసరత్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈ ఏడాది ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈసారి 15వేల మంది వరకు ఉత్తీర్ణత సాధించారు. గత విద్యాసంవత్సరం ఏపీఈఏపీ సెట్ కౌన్సెలింగ్ ముందుగా నిర్వహించడంతో అడ్మిషన్ల సంఖ్య పెరిగింది. ఈ ఏడాది కూడా ఉత్తీర్ణత శాతం పెరుగుతుందని కళాశాలల నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సీట్ల సంఖ్య కూడా పెరగడంతో అందరి దృష్టి అడ్మిషన్లపైనే ఉంది. ఏపీ ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థులు ఇంజనీరింగ్‌లో చేరడానికి సంసిద్ధంగా ఉన్నారు. మరోవైపు ఫీజులకు సంబంధించిన ప్రక్రియ మాత్రం ఇంకా ఖరారు కాలేదు. కళాశాలల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఫీజులను నిర్ణయించాల్సి ఉంది. అలాగే డిప్లొమో నుంచి నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో చేరే విద్యార్థుల కోసం ఈనెల 7న ఈసెట్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల కానుందన్నారు. 9 నుంచి 20వ తేదీ వరకు తొలి విడత, 30 నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తారన్నారు. జులై 24 నుంచి ద్వితీయ సంవత్సరం ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

సమస్యను తహసీల్దారుకు వివరిస్తున్న రైతులు

బీపీసీఎల్ పైపులైన్ మార్చాలని ఆందోళన

పనులను అడ్డుకున్న రైతులు

ముత్తుకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీపీసీఎల్ పైపులైన్ అలైన్‌మెంట్‌ను మార్చాలని ముత్తుకూరు, కృష్ణపట్నం పంచాయతీలకు చెందిన రైతులు బుధవారం ఆందోళన చేశారు. ముత్తుకూరు పంచాయతీ పరిధిలో జరుగుతున్న పైపులైన్ నిర్మాణం పనులను వారు అడ్డుకున్నారు. సమాచారం అందుకుని అక్కడకు చేరుకున్న బీపీసీఎల్ అధికారులపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు నష్టపోకుండా పైపులైన్ నిర్మాణాన్ని చేపట్టాలని తాము పలుమార్లు విన్నవించుకున్న బీపీసీఎల్ అధికారులు పట్టించుకోలేదన్నారు. కనీసం సంబంధిత భూములకు చెందిన రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇష్టారీతిన పైపులను నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న తహసీల్దారు స్వప్నకు రైతులు తమ సమస్యను వివరించారు. రూ. కోట్ల ఖరీదు చేసే తమ పొలాల్లో అడ్డదిడ్డంగా పైపులైన్ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. దీంతో తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్రంగా సర్వే చేసి సక్రమంగా అలైన్‌మెంట్‌ను నిర్ణయించాలని కోరారు. రైతులకు ఇబ్బందులు లేకుండా పైపులైను నిర్మాణం చేపట్టే వీలున్నా బీపీసీఎల్ అధికారులు లక్ష్య పెట్టకపోవడం దారుణమని పేర్కొన్నారు. రైతుల పట్ల కంపెనీ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అలైన్‌మెంట్‌ను మార్చి పనులు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో తమ పొలాల్లో పైపులైన్ నిర్మాణం పనులను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. రైతుల అభ్యంతరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, ఏకొల్లు కోదండయ్య, పగడాల సతీష్, ఈదూరు రామ్‌ప్రదీప్‌రెడ్డి, మామిడాల శ్రీనివాసులు, సుంకర శ్రీనివాసయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అత్తమామల హత్య కేసులో అల్లుడి అరెస్ట్

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

కావలి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు ఏసీ కాలనీలో అత్తమామలు చలంచర్ల కల్లయ్య, జయమ్మలను హత్య చేసిన కేసులో నిందితుడైన మృతుల అల్లుడు ఏలూరు వెంగయ్యను బుధవారం అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో హత్యకు గల కారణాలు, నిందితుడా వివరాలను విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. వెంగయ్యకు వెంకాయమ్మతో 13 ఏళ్ల క్రితం వివాహం కాగా వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. చేపల వేటతో పాటు చిల్లకర్ర కొట్టే పనికి వెళ్తూ జీవనం సాగిస్తుంటారు. అత్తమామలైన కల్లయ్య, జయమ్మలు కుమార్తె వెంకాయమ్మ ఇంటికి సమీపం లో ఉంటూ మేకలు మేపుకుని జీవనం సాగిస్తుంటారు. జూన్ 29వ తేదీన వెంగయ్య భార్యను అడవిలో పిట్టల వేటకు రమ్మని పిలవగా ఆమె నేను రాలేనని తిరస్కరించి వేరే వారితో చేపల వేటకు వెళ్లింది. పిట్టల వేటకు వెళ్లి వచ్చిన వెంగయ్యకు ఈ విషయం తెలవడంతో భార్యపై అనుమానం పెంచుకుని మద్యం సేవించి వచ్చి వెంకాయమ్మ తల్లిదండ్రుల ఇంటివద్ద ఉందని తెలుసుకుని ఆమెను మచ్చుకత్తితో వెళ్లి భార్య వీపుపై నరికాడు. దీంతో ఆమె పెద్దగా కేకలు వెయ్యడంతో అడ్డువచ్చిన అత్త మామలు కల్లయ్య, జయమ్మలను కత్తితో నరకగా వారు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం వెంగయ్య పరారు కాగా గాయపడిన వెంకాయమ్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో కలిగిరి సీఐ వెంకట్రావు, దుత్తలూరు, ఉద యగిరి ఎస్ఐలు ఆదిలక్ష్మి టీంలుగా ఏర్పడి పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టగా లక్ష్మీపురం శివారులోని మిద్దెలబోడు కొండరామస్వామి కుంట వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

అంబరాన్నంటిన కలిగిరమ్మ తిరుణాళ్ల సంబరం

- ఉత్సాహంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

కలిగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): కలిగిరమ్మ గ్రామదేవత తిరుణాళ్ల సంబరాలు నాలుగవ రోజు బుధవారం అంబరాన్నంటాయి. అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నర్రవాడ వెంగమాంబ తిరుణాళ్లకు దీటుగా కలిగిరమ్మ తిరుణాళ్లలో బండలాగుడు పోటీలు జరిగాయి. మొత్తం 13 జతల ఎడ్లు పోటీలో పాల్గొన్నాయి. ఆలయ నిర్వాహకులు 9 జతల ఎడ్లకు నగదు బహుమతులు అందజేసి, మిగిలిన నాలుగు జతల ఎడ్ల యజమానులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. స్థానికులే కాకుండా జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ఎడ్ల పందేలను తిలకించడానికి భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు. ఎడ్ల బండలాగుడు పందేలలో మొదటి బహుమతి పల్లిబోయిన కృష్ణారెడ్డి, తూర్పుగోగులపల్లి(అల్లూరు), ద్వితీయ, తృతీయ బహుమతులు, లెనిన్ ఎంటర్‌ప్రైజెస్, పొట్టేపాలెం(నెల్లూరు రూరల్), నాల్గొవ బహుమతి రొడ్డా మస్తాన్, వీరనకొల్లు(కలిగిరి), ఐదవ బహుమతి ఎం శ్రీనివాసులు రెడ్డి, గొల్ల పల్లి(ఆత్మకూరు), ఆరవ బహుమతి దారా వెంగళరావు, ఆదిమూర్తిపురం (కొండాపురం), ఏడవ బహుమతి కుంటా సురేందర్ రెడ్డి, తాడి పత్రి (పొదలకూరు), 8వ బహుమతి ఎం.ప్రమీల, జొన్నవాడ(బుచ్చి), 9వ బహుమతి వెంకటరమణయ్యకి చెందిన రెండు జతల ఎడ్లు, పొట్టేపాలెం(నెల్లూరు రూరల్) సాధించా యి. ఈ పందేలు సుజావుగా నిర్వహించడాకి సహకరించిన సీఐ వెంకటరమణ, ఎస్ఐ ఉమాశంకర్, పోలీసు సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

నేటితో ముగియనున్న ఉత్సవాలు

కలిగిరమ్మ తిరుణాళ్ల గురువారం ముగియనున్నాయి. ఆలయం వద్ద పొంగళ్లు, సాయత్రం ప్రభలు, సుడిమాను ఉత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

కలిగిరిలో జరుగుతున్న బండలాగుడు పోటీలు

మస్తానమ్మ కుటుంబం, మాజీ ఎంపీపీ రమణయ్యతో మంత్రి ఆనం

‘పీ-4’లో లబ్ధిదారులు ఆర్థిక ప్రమాణాలు పెంపొందించుకోవాలి : ఆర్డీవో

ఆత్మకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శి, బంగారు కుటుంబాలు దత్తతస్వీకర్తలు అందజేసిన ఆర్థిక సహాయంతో తమ జీవన ప్రమాణాలను పెంచుకోవాలని ఆర్డీవో బి పావని తెలిపారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మర్రిపాడు మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకుడు కటారి రమణయ్య తాను దత్తత తీసుకున్న పాగల మస్తానమ్మ కుటుంబానికి రూ.50వేల నగదును ఆర్డీవో సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మస్తానమ్మ కుమర్తె పాగల శ్రుతి చదువు కోసం ఈ నగదు అందజేసినట్లు తెలిపారు. అనంతరం టి ముస్తాపురంలో పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి ఈ విషయాన్ని ఆర్డీవో తీసుకెళ్లారు. దీంతో మస్తానమ్మ కుటుంబసభ్యులను, దాత కటారి రమణయ్యను పిలిపించుకుని అభినందించారు.

రేపు డీఆర్‌డీఏలో దిశా నిర్దేశన కార్యక్రమం

నెల్లూరు(హరనాథపురం), జూలై 2(ఆంధ్రజ్యోతి) : వివిధ పరిశ్రమల యూనిట్ల స్థాపనకు సంబంధించి దిశా నిర్దేశన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నామని డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు రూరల్‌లోని యువతకు సంబంధించి డీఆర్‌డీఏ-జాబ్స్-సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ ద్వారా ఈ కార్యక్రమాన్ని ఆరోజు ఉదయం 10 గంటలకు నగరంలోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఢిల్లీకి వెళ్లిన కలెక్టర్

నెల్లూరు(హరనాథపురం), జూలై 1(ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు సంబంధించిన రెండు రోజుల శిక్షణ కోసం కలెక్టర్ ఆనంద్ ఢిల్లీకి వెళ్లారు. గురు, శుక్రవారాల్లో ఆయన ఢిల్లీలో ఉంటారు. శనివారం నెల్లూరులో అందుబాటులో ఉంటారని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ మాధవి

సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపడుతున్న డాక్టర్ మాధవి

నెల్లూరు (వైద్యం), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తాత్కాలిక సూపరింటెండెంట్‌గా డాక్టర్ కొండేటి మాధవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ సిద్దా నాయక్ గత నెల 30న ఉద్యోగ విరమణ పొంద డంతో ఆ స్థానంలో ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా ఉన్న మాధవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దా నాయక్, డాక్టర్ మస్తాన్‌బాషా, ఏడీ ఏడుకొండలు తదిదరులు పాల్గొన్నారు.

రూ.374 కోట్లతో మంచినీటి ట్యాంకులు

- జిల్లా గ్రామీణ నీటిసరఫరా ఎస్‌ఈ రెడ్డయ్య

మనుబోలు, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రూ.374కోట్లతో జల జీవన్ మిషన్ కింద మంచినీటి ట్యాంకుల కోసం 1,725 పనులు చేయిస్తున్నామని జిల్లా గ్రామీణ నీటిసరఫరా ఎస్‌ఈ రెడ్డయ్య తెలిపారు. ఆయన బుధవారం మనుబోలు, వెంకన్నపాళెం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న మంచినీటి ట్యాంకులను పరిశీలించారు. ఆయనతోపాటు నాణ్యతా నియంత్రణ అధికారులు ట్యాంకుల నిర్మాణాలను పరిశీలించి, కొలతలు తీసి జేఈకి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ మాట్లాడుతూ వచ్చే మార్చి 26లోగా పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. అయితే ఇప్పటికే 1206పనులు పూర్తిచేశామన్నారు. 159పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇటీవల 212 పనులకు టెండర్లు పూర్తిచేశామన్నారు. రూ.30కోట్లు బిల్లులు పెండింగ్ ఉంటే ఇటీవల రూ.4కోట్లు ఇచ్చామన్నారు. మంచినీటి ట్యాంకుల నిర్మాణంలో అలసత్వం ప్రదర్శించవద్దని సిబ్బందికి, నాణ్యతప్రమాణాలు పాటించి చేయాలని ఇటు కాంట్రాక్టర్లను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ఐ. వెంకటేశ్వర్లు, నాణ్యతానియంత్రణ డీఈ. వెంకటేశ్వర్లు, జేఈ. శ్రీకాంత్, మనుబోలు ఏఈ. కననానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ నాణ్యతా నియంత్రణ డీఈ వెంకటేశ్వర్లు

వైసీపీ రూ.10 లక్షల కోట్ల అప్పులతో ఖాళీ ఖజానాను మిగిల్చింది!

మేం సుపరిపాలనను అందిస్తున్నాం ● కావలిలో రాష్ట్ర మంత్రి నారాయణ

మంత్రులు నారాయణ, రామానాయుడు, రంగా తనయుడు రాధాకృష్ణ, ఎమ్మెల్యే కృష్ణారెడ్డిలను గజమాలతో సత్కరిస్తున్న రంగా అభిమానులు

కావలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి ఖాళీ ఖజానాను మిగిల్చి వెళ్లిందని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. కావలిలో బుధవారం సాయంత్రం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలతోపాటు వంగవీటి మోహన్‌రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మం త్రులు నారాయణ, నిమ్మల రామానాయుడు, కావలి ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. తొలుత పుల్లారెడ్డి నగర్‌లో రూ.20 లక్షలతో ఆధునికీకరించిన మున్సిపల్ పార్కును వారు ప్రారంభించారు. అనంతరం ఐకాన్ సెల్ఫీ పాయింట్ వద్ద మంత్రులు, ఎమ్మెల్యే సెల్ఫీ తీసుకుని, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా మార్టులో ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం వెంగళరావునగర్‌లో ఉర్దూ ఘర్ షాదీఖానా భవనాన్ని ప్రారంభించి, ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. ఇందిరమ్మ కాలనీలకు వెళ్లేందుకు రూ.1.20 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డును, ట్రంకురోడ్డులో రూ.45 లక్షలతో నిర్మించే రైతు బజార్‌కు శంకుస్థాపన చేశారు. అక్కడే వంగవీటి మోహన్‌రంగా విగ్రహాన్ని డ్రోన్ సహాయంతో రంగా తనయుడు రాధాకృష్ణతో కలిసి మంత్రులు, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఆర్థికపరిస్థితి చిన్నాభిన్నమైన పరిస్థితులలో అభివృద్ధికి సంక్షేమాన్ని జోడించి సుపరిపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తోందని అన్నారు.

రంగా తనయుడికి సముచిత స్థానం

మరో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రంగా తనయుడు రాధాకృష్ణకు త్వరలో సముచిత స్థానం కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం పది కాలాలపాటు కొనసాగే విధంగా రంగా అభిమానులతో పాటు కాపు సామాజికవర్గం అండగ నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో వివిధ వాఖల అధికారులు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

భూసేకరణ చట్టవిరుద్ధం

రైతుల పక్షాన ఉద్యమిస్తాం

కరేడులో పర్యటించిన వామపక్ష నాయకులు

ఉలవపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : ఇండో సోలార్ కంపెనీ నిర్మాణం కోసం తలపెట్టిన బలవంతపు భూసేకరణ చట్టవిరుద్ధమని, కరేడు రైతులకు అండగా వామపక్ష పార్టీలు పోరాడతాయని సీపీఐ, సీపీఎం, సీపీఎంల్ న్యూ డెమోక్రసీ, ఆర్ఎస్‌పీ తదితర పార్టీల నాయకులు పేర్కొన్నారు. బుధవారం కరేడు పంచాయతీలోని పలు గ్రామాల్లో పర్యటించి సోలార్ కంపెనీకి ప్రభుత్వం సేరించనున్న భూములను వారు పరిశీలించారు. కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనవాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కేవీవీ ప్రసాద్ విమర్శించారు. ప్రభు త్వాలు పేద రైతులకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యహరిస్తే రైతాంగాన్ని కూడగట్టి ఉద్యమాలు కొనసాగి స్తామన్నారు. ఈనెల 4వ తేదీన జరిగే గ్రామసభలో ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఇండో సోలార్ కంపెనీకి భూములు కట్టపెట్టడాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రజాభిప్రాయం పరిగణలోకి తీసుకోకుండా బలవంతంగా భూములు లాక్కోవా లని చూస్తే ప్రతిఘటన తప్పదన్నారు. అన్నం పెట్టే రైతులు తమ భూములు కాపాడుకోడానికి రోడ్డెక్కితే పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కరేడు పంచాయతీలో మూడు పంటలు పండే భూములు ఉన్నాయని, వాటిపై ఆధారపడి జీవించే రైతులు, రైతుకూలీలు, చేతివృత్తిదారులు, మత్స్యకారులు సైతం రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేదంటే కరేడు రైతులకు న్యాయం జరిగే వరకు బాధితులతో కలిసి పోరాటం చేయక తప్పదని వామపక్ష నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, జీ వెంకటేశ్వర్లు, పీ.మాల కొండయ్య, బీ సురేష్‌బాబు, వై ఆనంద మోహన్, ఆర్ మోహన్, జీవీబీ కుమార్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కరేడు భూసేకరణ బాధిత రైతులకు మద్దతు ప్రకటిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

- ఐదేళ్లలో రూపాయి పని కూడా చేయలేదు
- కూటమి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో మార్పు
- వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు
- తర్లిపేట పంచాయతీలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రారంభం

కోటబొమ్మాళి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): 'ఎన్నికల్లో ఇచ్చిన హామీల ను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. వైసీపీ దొంగలు మాత్రం కూటమి ప్రభుత్వం ఒక్క సంక్షేమ పథకం అందించలేదని విమర్శిస్తు న్నారు. అలాంటి వారిని ప్రజలే నిలదీయాలి. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యం. ఒక్కరూపాయి పని కూడా చేయలేదు.' అని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. మండలంలోని తర్లిపేట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి పనులు గురించి వివరించారు. ఆ కుటుంబానికి ఏఏ పథకాలు అందాయో చెప్పి, వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి రాష్ట్రం చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. అయినప్పటికీ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కావడం, కేంద్రప్రభుత్వం సహాయం చేయ డంతో రాష్ట్రంలో ఎంతో మార్పు వచ్చింది. ఎన్నికల్లో చెప్పినట్లు పిం ఛన్ల మొత్తాన్ని ఒకేసారి రూ.వెయ్యికి పెంచాం. రూ.32వేల కోట్లుతో 64లక్షల మందికి పింఛన్లు అందించాం. అన్నక్యాంటీన్లను పునరుద్ధరించి పేదలకు రూ. 5కే రుచికరమైన భోజనం అందిస్తున్నాం. ఏడా దికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఈ నెలలో అన్నదాత సుఖీభవ కింద రూ.7వేలు మొదటి విడతగా అందిస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తాం.' అని మంత్రి తెలిపారు.

తర్లిపేటలో రూ.2.75 కోట్లతో అభివృద్ధి పనులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో తర్లిపేట పంచాయతీలో రూ.2.75 కోట్లు అభివృద్ధి పనులు చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మరో ఆరు నెలల్లో మండలంలో ఎక్కడా మట్టి రోడ్డు లేకుండా చూస్తామని, అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు, తారు రోడ్లు వేస్తామని తెలిపారు. కాగా గ్రామానికి చెందిన పలువు రు ఇళ్లు కావాలని, ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరందించా లని, శివాలయం నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని, కారగా యల మార్కెట్‌కు స్థలం చూసి రోడ్డుకు కొద్ది దూరంలో ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఆయన స్పందించి (మిగతా 6వ పేజీలో)

ముగిసిన డీఎస్సీ పరీక్షలు

ఎచ్చెర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ పోస్టుల ఎంపిక కోసం నిర్వహించిన మెగా డీఎస్సీ పరీక్షలు బుధవారం ముగిశాయి. 26 పాటు నిర్వహించిన ఈ పరీక్షల కోసం జిల్లాలో శ్రీశివానీ ఇంజనీరింగ్ కాలేజీ (చిలకపాలెం), శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీ (ఎచ్చెర్ల), కోఆర్ టెక్నాలజీస్ (నరసన్నపేట), ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ(టెక్కలి)తో పాటు జీఎంఆర్ ఐటీ (రాజాం), ఎస్ఎం ఐటీ (ఒడిశా బ్రహ్మపూర్) కేంద్రాలను జిల్లాలోని అభ్యర్థులకు కేటాయించారు. ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు రెండు షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించారు. అన్ని కేంద్రాల్లో కలిపి మొత్తం 37,982 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు.

ఐటీడీఏ ఇంజనీరింగ్ ఏఈ సస్పెన్షన్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మెళియాపుట్టి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖలో పాతపట్నం సెక్షన్ పరిధిలో పనిచేస్తున్న ఏఈ వై.శ్రీకాంత్‌పై ఎట్టకేలకు వేటు పడింది. ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్లు సీతంపేట ఈఈ కుమార్ బుధవారం తెలిపారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన 'అప్పుడూ వారే.. ఇప్పుడూ వారే' కథనంపై ఉన్నతాధికారులు స్పందించారు. దీనితో పాటు గతంలో వచ్చిన 'ఆ ఇంజనీరే కాంట్రాక్టర్' అనే కథనంపై కూడా స్పందించి విచారణ చేపట్టారు. మెళియాపుట్టి మండలంలో చేపట్టిన ఐదు రోడ్ల పనుల్లో ఏఈ శ్రీకాంత్ అవకతవకలకు పాల్పడినట్లు తేలిందని ఈఈ కుమార్ తెలిపారు. దీంతో ఆయన్ను సస్పెండ్ చేసి సీతంపేట కార్యాలయానికి అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు.

మత సామరస్యానికి ప్రతీక

కూర్మనాథపురం

- భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ
- నేడు అగ్నిగుండ ప్రవేశం
- 6న మొహర్రం

6 లో

ఎడమ కాలువ ద్వారా సాగు నీరు విడిచిపెడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యేలు రమణమూర్తి, గోవిందరావు

శివారు భూములకు సాగునీరు అందిస్తాం

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- వంశధార ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల

హిరమండలం, జూలై2 (ఆంధ్రజ్యోతి): వంశధార కాలువల ద్వారా శివారు భూములకు సాగునీరు అందించడమే లక్ష్యమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. బుధవారం ఉదయం పాతపట్నం, నరసన్నపేట ఎమ్మెల్యేలు మామిడి గోవిందరావు, బగ్గు రమణమూర్తితో కలిసి ఆయన గొట్టాబ్యారేజీ వద్ద వంశధార ఎడమ ప్రధాన కాలువ హెడ్ రెగ్యులేటర్ గేట్లు పైకెత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు సాగునీటికి ఎలాంటి కష్టాలు పడకుండా చూస్తామన్నారు. శివారు భూముల వరకూ నీరు అందిస్తామని, అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. మరికొద్ది రోజుల్లో కుడి కాలువ ద్వారా నీటిని విడిచిపెడతామని తెలిపారు.

తొలుత 500 క్యూసెక్కులు ..

వంశధార ఎడమ కాలువ ద్వారా ముందుగా 500 క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టామని, దీన్ని క్రమేపి పెంచుకుంటూ వారంలో పూర్తి స్థాయిలో వదులుతామని గొట్టాబ్యారేజి ఈఈ సీతారాంనాయుడు తెలిపారు. 104 కిలోమీటర్ల మేర ఉన్న ఎడమ కాలువ ద్వారా హిరమండలం, సారవకోట, జలుమూరు, పోలాకి, నరసన్నపేట, (మిగతా 6వ పేజీలో)

జూన్‌లో లోటు వర్షపాతం

- గత నెలలో చిరుజల్లులే తప్ప భారీ వర్షాల్లేవు
- జిల్లాలో 27 మండలాల్లో తక్కువగా నమోదు
- మూడు మండలాల్లోనే ఆశాజనకం
- రైతుల్లో ఆందోళన
- ఆశలన్నీ ఈ నెల పైనే..

శ్రీకాకుళం, జూలై 2 (ఆంధ్రజ్యోతి)

వరుణుడు కరుణించడం లేదు. జూలై మొదటి వారం వచ్చేసినా ఇంకా జిల్లాలో భారీ వర్షాలు కురవడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఆకాశం వైపు చూడా ల్సిన పరిస్థితి ఏర్పడింది. మే నెలలో తీవ్రమైన ఎండతో పాటుగా సాయంత్రం వేళ భారీ వర్షాలు కురవడంతో ఆశించిన స్థాయి కంటే ఎక్కువగా వర్షపాతం ఆ నెలలో నమోదైంది. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. జూన్ మొదటి వారంలో మోస్తరు వర్షాలు కురిశాయే తప్ప భారీ వానలు పడలేదు. ఆ తరువాత పూర్తిగా ముఖంచాటే శాయి. జిల్లాలో 30 మండలాలు ఉండగా కేవలం జి.సిగ డాం, లావేరు, రణస్థలం మండలాల్లోనే వర్షపాతం మెరుగ్గా ఉంది. ఈ మూడు మండలాల్లో మాత్రమే ఆశించిన స్థాయి కంటే కొన్ని మిల్లీమీటర్లు వర్షం అధికంగా కురి సింది. మిగతా 27 మండలాల్లో లోటు వర్షపాతం నెల కొంది. దీంతో రైతులు జూలై పైనే ఆశలు పెట్టుకున్నారు. ఈ నెలలో కూడా పరిస్థితి ఇలానే ఉంటే ఖరీఫ్ సాగుకు ఇబ్బందులు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు.

20.48 మి.మీ లోటు..

వాతావరణశాఖ గణాంకాల ప్రకారం జిల్లాలో 20.48 మిల్లీమీటర్ల లోటు వర్షపాతం నెలకొంది. గత నెలలో 116.67 మిల్లీమీటర్ల వర్షం జిల్లాలో కురవాల్సి ఉంది. కానీ, 96.97 మి.మీ కురిసింది. మేలో 92.33 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా భారీ వర్షాలు కారణంగా ఏకంగా 159.97 మి.మీ వర్షపాతం నమోదైంది. జూన్‌లో 19.7 మిల్లీమీటర్లు లోటు ఉంది. ఈ నెల విషయానికొస్తే 1, 2 తేదీల్లో 14.01 మి.మీ వర్షం కురవాల్సి ఉంది. కానీ, 7.01 మి.మీ నమోదైంది. అక్కడక్కడా చిరుజల్లులు తప్పా భారీ వర్షాలు కురిసిన పరిస్థితి లేదు. దీనివల్ల జిల్లాలో ఇప్పటి వరకు 20.48 మీ.మీ లోటు వర్షపాతం ఉంది.

జూన్ 1 నుంచి జూలై 2 వరకు జిల్లాలో వర్షపాతం వివరాలు.. (మి.మీ)

మండలం	కురవాల్సింది	కురిసింది
ఆమదాలవలస	121.65	99.69
బూర్జ	123.5	106.63
ఎచ్చెర్ల	118.53	101.4
హిరమండలం	158.94	102.28
ఇచ్ఛాపురం	153.75	102.84
జలుమూరు	119.22	89.93
కంచిలి	140.64	111.6
కవిటి	166.47	107.69
కోటబొమ్మాళి	116.65	90.36
కొత్తూరు	150.14	113.46
ఎల్.ఎన్.పేట	116.57	101.43
మందస	129.57	110.79
మెళియాపుట్టి	153.09	106.62
నందిగాం	125.4	108.06
నరసన్నపేట	141.19	89.35
పలాస	133.86	109.61
పాతపట్నం	137.89	102.61
పోలాకి	138.26	84.27
పొందూరు	122.35	106.2
సంతబొమ్మాళి	118.74	95.82
సారవకోట	150.66	96.22
సరుబుజ్జిలి	116.57	96.82
సోంపేట	134.17	112.22
శ్రీకాకుళం	106.21	98.03
టెక్కలి	150.75	101.69
వజ్రపుకొత్తూరు	130.9	108.67

- జి.సిగడాం మండలంలో 111.57 మి.మీ గాను 126.4 మి.మీ (13.29 అధికం) కురిసింది.
- లావేరు మండలంలో 102.99 మి.మీ గాను 110.27 మి.మీ (7.07 అధికం)
- రణస్థలం మండలంలో 113.76 మి.మీ గాను 123.42 మి.మీ (8.49 ఎక్కువ) వర్షపాతం నమోదైంది.

ఇక రైల్వేగేట్లు ఉండవ్

- వాటిస్థానంలో అండర్ పాసేజ్‌లు, ఫ్లైఓవర్ల ఏర్పాటు
- పలాస సబ్‌డివిజన్‌లో 18 నిర్మాణం
- భూసేకరణకు రైల్వేశాఖ ఆదేశం

సున్నాదేవి రైల్వే లెవిల్ క్రాస్ గేటు

పలాస, జూలై 2(ఆంధ్రజ్యోతి): రైల్వే లెవిల్ క్రాస్ గేట్లు ఇక ఉండవు. వాటిని పూర్తిగా ఎత్తివేసి వాటి స్థానంలో వాహనాల రద్దీని బట్టి అండర్ పాసేజ్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించనున్నారు. వచ్చే ఏడాది నాటికి ఈ పనులు పూర్తికానున్నాయి. ఈస్ట్‌కోస్ట్ రైల్వేజోన్ ఖుర్ధా డివిజన్ పరిధిలోని పలాస సబ్‌డివిజన్‌లో ఇచ్ఛాపురం నుంచి పలాస వరకు మొత్తం 18 అండర్ పాసేజ్‌ల నిర్మాణానికి రైల్వేశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు భూసేకరణ చేసి త్వరితగతిన స్థలాలు అప్పగించాలని జిల్లా కలెక్టరేట్‌కు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పలాస డివిజన్ పరిధిలో భూసేకరణకు అధికారులు శ్రీకారం చుట్టారు. దేశవ్యాప్తంగా రైల్వేశాఖలో వినూత్న మార్పులు చేస్తున్నారు. అందులో భాగంగా లెవిల్‌క్రాస్ గేట్లు లేని రైల్వే లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. రైల్వేగేట్ల నిర్వహణ రైల్వేశాఖకు భారంగా మారింది. రైళ్ల రాకపోకలు సాగించే సమయంలో గేట్లు వేయడంతో గంటల కొద్ది సమయం వృథాతో పాటు సిబ్బంది జీతభత్యాలు, నిర్వహణ ఖర్చు ఎక్కువగా ఉంటుంది. దీంతో ఈ భారాన్ని తగ్గించుకోవడానికి లెవిల్‌క్రాస్ గేట్లు పూర్తిగా ఎత్తివేయాలని రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. ఆయా ప్రాంతాల్లో అండర్ పాసేజ్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాలని భావిస్తోంది. కాశీబుగ్గ, తాళభద్ర రైల్వే లెవిల్ క్రాస్‌ల వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం రైల్వేశాఖ నిధుల ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే అంచనాలు సమర్పించింది. వీటితో పాటుగా కొర్రాయిగేటు, పాలవలస వంటి ప్రాంతాల్లో కూడా ఫ్లైఓవర్లు నిర్మించనున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఇచ్ఛాపురం నుంచి పలాస వరకు ముందుగా అండర్ పాసేజ్‌లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సున్నాదేవి, కొండలోగాం జంక్షన్(సొండోడికొట్టు), కొబ్బరూరు, రంగోయి (మిగతా 6వ పేజీలో)

కాలువ కబ్జా చేసి లేఅవుట్‌లో కలిపేసిన దృశ్యం

వంశధార కాలువ కబ్జా

- లేఅవుట్‌గా మార్చేసిన వైనం
- ఓ రియల్టర్ బరితెగింపు
- అడిగితే మాజీ ఎమ్మెల్యే మనవడినంటూ బెదిరింపులు

సంతబొమ్మాళి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మూలపేటలో పోర్టు నిర్మాణం జరుగుతుండడంతో దాని పరిసర ప్రాంతాల్లో ఉన్న భూములకు ఎక్కడాలేని డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా అక్రమార్కులు బరితెగిస్తున్నారు. చెరువులు, సాగునీటి కాలువలు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి లేఅవుట్లగా మార్చేస్తున్నారు. వాటిని ప్రజలకు విక్రయిస్తూ కోట్లు దోచుకుంటున్నారు. ఓ రియల్టర్ మూలపేట పోర్టుకు మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న ఇజ్జువరం పంచాయతీలో వంశధార పిల్ల కాలువను కబ్జా చేసి లేఅవుట్‌గా మార్చేశాడు. దీనికి సుడా అనుమతులు కూడా లేవు. నౌపడ-టెక్కలి ప్రధాన రహదారిలోని నౌపడ రైల్వే గేటు సమీపంలో సర్వే నెంబరు 355-1ఈ, 355-1ఎఫ్‌లో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో లేఅవుట్ వేసి అమ్మేసుకుంటున్నాడు. మెయిన్ రోడ్డు నుంచి లేఅవుట్‌లోకి రావడానికి మధ్యలో ఉన్న వంశధార పిల్ల కాలువను (మిగతా 6వ పేజీలో)

నూజివీడులోనే పీయూసీ-1

- శ్రీకాకుళం క్యాంపస్‌లో ఇంజనీరింగ్ 3, 4 తరగతులు

ఎచ్చెర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) పరిధిలోని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు పీయూసీ-1 తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు పీయూసీ -1 తరగతులు శ్రీకాకుళం క్యాంపస్‌లోనే నిర్వహిస్తుండగా, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి నూజివీడులో నిర్వహించేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ ఏడాది నుంచి కొత్తగా ఇంజనీరింగ్ 3,4 సంవత్సరాల విద్యార్థులకు ఇక్కడి క్యాంపస్‌లోనే తరగతులు నిర్వహిస్తారు. వాస్తవానికి గత విద్యా సంవత్సరం వరకు నూజివీడులో ఇంజనీరింగ్ 3,4 సంవత్సరాల విద్యార్థులకు తరగతులు నిర్వహించారు. పీయూసీ -1 మినహా మిగిలిన అన్ని తరగతులు ఇక్కడి క్యాంపస్‌లోనే జరుగుతున్నాయి. శ్రీకాకుళం క్యాంపస్‌కు ఎంపికైన విద్యార్థులకు నూజివీడు క్యాంపస్‌లో కౌన్సెలింగ్ (మిగతా 6వ పేజీలో)

శ్రీకాకుళం క్యాంపస్‌లో చేరుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు

బాధ్యతగా పనిచేయకుంటే సస్పెండ్ చేస్తా
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
8 లో

కొత్తగా ఐదు వరి వంగడాలు
- రాగోలు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తల కృషి
6 లో

నేడు ప్రైవేటు పాఠశాలల బంద్
- అధికారుల ఏకపక్ష నిర్ణయాలు సరికాదు
7 లో

రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నాం

● మంత్రి అచ్చెన్నాయుడు

కాపుగోదాయవలసలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చి విధ్వంసం సృష్టించిందని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తోందని అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని కాపుగోదాయవలస, లక్ష్మీపురం గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా మూడు పార్టీలు ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకు వెళుతున్నాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో ఏవిధంగా అభివృద్ధి చేయాలనే దానిపై పక్కా ప్రణాళిక ఉందన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నిటినీ నేరవేర్చుతామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడం తన బాధ్యత అని చెప్పారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు సమస్యలు లేని గ్రామాలను తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందాయో.. లేదో అడిగి తెలుసుకున్నారు. కాపుగోదాయవలసలో సిమెంట్ రోడ్లకు, లక్ష్మీపురంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హరివరప్రసాద్, జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, బాడాన రమణమ్మ, కూశెట్టి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

తామరాపల్లిలో..

నరసన్నపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తామరాపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని బుధవారం ప్రా రంభించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ కార్యక్రమాలపై ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాతా సుఖీభవ వంటి పథకాలను త్వరలో అమలు చేయనున్న ట్టు తెలిపారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలు, వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన విధ్వంసాన్ని ప్రజలకు వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల సారథ్యంలో రాష్ట్రం మరింత పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. నియోజవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, పరిశీలకుడు కోయిలాడ వెంకటేష్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, నరసన్నపేట, పోలాకి మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, వైరి భాస్కరరావు, గొద్దు చిట్టిబాబు పాల్గొన్నారు.

వెంకటాపురంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

నైర పంచాయతీలో..

శ్రీకాకుళం రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం రూరల్ మండలం నైర పంచాయతీ పరిధిలోని వెంకటాపురంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా సంక్షేమ పథకాల అమలుకు కట్టుబడి ఉందన్నారు. ప్రతి పథకం లబ్ధిదారులకు చేరే ప్రయత్నం చేస్తున్నామని స్పష్టం చేశారు. వెంకటాపురం గ్రామంలో రూ.46 లక్షలతో రోడ్ల పనులకు భూమి పూజ చేశారు. ఇంటింటికి వెళ్లి గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని వివరించారు. నైర, కిల్లిపాలెం, శాలిహుండం, రక్షిత మంచి నీటి పథకాలు ప్రస్తుతం సమర్థవంతంగా పని చేస్తున్నాయని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ శీర రమణయ్య, టీడీపీ రూరల్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీడీఓ శైలజ, కార్యదర్శి కుప్పిలి శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్, నాయకులు

ధర్మపురంలో...

పొందూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ధర్మపురం గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రవికుమార్ బుధవారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల పనితీరు, సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల స్పందన ను తెలుసుకున్నారు. నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో పార్టీలకు అతీతంగా ఇంటింటికి వెళ్లి.. అందుతున్న పథకాలు, సమస్యలను గుర్తించి... ప్రత్యేక యాప్‌లో పొందుపరచాలని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రగతి, సంక్షేమమే లక్ష్యంగా వెళుతున్న కూటమి ప్రభుత్వంపై జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఆయన జగన్‌మోసం రెడ్డని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో రోడ్ల రూపంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కనిపిస్తోందని అన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి.. సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. నాయకులతో కలసి ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ఆయనకు హారతులిచ్చి.. స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ అన్నెపు రాము, ఎంపీటీసీ అన్నెపు కుమారి, ఎ. కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు సీహెచ్ రామ్మోహన్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కూన సత్యనారాయణ, నాయకులు సీపాన శ్రీరంగనాయకులు, బలగ శంకరభాస్కర్, చింతాడ వాసుదేవరావు, బాడాన గిరి, ఎ. చినరంగ, వండాన మురళి, వరదరాజు లు, గణపతి, ఎం. సీతారామారావు, బి. సత్యం, కె. శ్రీనివాసరావు, ఎస్. మధు, కింజరాపు రమణ, సుమంత్ మండలంనుంచి వందలాదిమంది నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

చంగుడిలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

ప్రజాభిప్రాయమే ప్రామాణికం..

పాతపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాలనకు ప్రజాభిప్రాయమే ప్రామాణికమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం చంగుడి గ్రామంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ పాలకులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో రూ.3 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణాని కి శంకుస్థాపన చేశామన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయన్నారు. గ్రామంలో విద్యార్థులతో మాట్లాడుతూ తల్లికివందనం డబ్బులు పడ్డాయా అన్ని ప్రశ్నించగా.. వారు పడ్డాయంటూ సమాధానమిచ్చారు. మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేను కలిసి ఒడియా మాధ్యమ బ్యాక్ గ్రౌండ్ లేదా అవగాహన ఉండే ఉపాధ్యాయులను లేదా వలంటీర్లను నియమించాలని అభ్యర్థించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఉన్నతాధికారులతో మాట్లాడానని... త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బి.త్రినాథరావు , టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు పైల బాబ్జీ, సర్పంచ్ ప్రతినిధి కె.కాంతారావు, బమ్మిడి నరసింహరావు, శివాల చిన్నయ్య, సీమ రామకృష్ణ, కలమట భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న కలిశెట్టి

సంక్షేమంతో ముందుకు: ఎంపీ కలిశెట్టి..

జి.సిగడాం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. బుధవారం ఆనందపురం గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తోందని అన్నారు. ఇంటింటికి వెళ్లి.. సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందించారు. ముందుగా షిరిడి సాయిబాబాను దర్శించుకుని కోనేరు వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టంకాల మౌళీశ్వరరావు, వజ్జిపర్తి రఘురాం, పొగిరి నారాయణరావు, పొగిరి పాపారావు, వీవీ గోపాలరావుపాత్రో, పడాల అప్పన్న, పప్పల ఆదినారాయణ, కెల్ల కృష్ణ, బాలి తమ్మినాయుడు, కంచరాన సూరన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

(ఐదో పేజీ తరువాయి)

అధికారులతో మాట్లాడి వాటిని నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆయన రూ.60లక్షలతో తర్లిపేట జాతీయ రహదారి నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి ఇరువైపులా మొక్కలను నాటారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ సుధాకర్, ఏఈఈ అజిత్ కుమార్, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, ప్రజాప్రతినిధులు కింజరాపు హరివరప్రసాద్, బోయిన రమేష్, తర్ర రామకృష్ణ, పూజారి శైలజ, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, కర్రి అప్పారావు, గ్రామ సర్పంచ్ వి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శివారు భూములకు సాగునీరు అందిస్తాం

(ఐదో పేజీ తరువాయి)

కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం, వజ్రపుకొత్తూరు, మెళియాపుట్టి, పలాస మండలాల్లోని 398 గ్రామాల్లో 1,48,200 ఎకరాలకు సాగు నీరు అందించనున్నారు. కాలువ పరిధిలో ఉన్న 584 చెరువులను నీటితో నింపనున్నారు. ప్రస్తుతం క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి నదిలోకి ఇన్‌ఫ్లో 1400 క్యూసెక్కులు వస్తుందని ఈఈ తెలిపారు. బ్యారేజి వద్ద 38.01 నీటి మట్టం కొనసాగిస్తూ, దిగువకు 1400 క్యూసెక్కులు విడిచిపెడతామన్నారు. ముందుగా పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని శివారు ఆయకట్టుకు నీటిని పంపిస్తామని తెలిపారు.

బ్యారేజీ పటిష్ఠతకు చర్యలు తీసుకోండి..

హిరమండలం వద్ద ఉన్న గొట్టాబ్యారేజీ పటిష్ఠతకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు కలెక్టర్‌ను కోరారు. గత ఆరేళ్లుగా బ్యారేజీ నిర్వహణకు నిధులు కేటాయించకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటుందన్నారు. అలాగే ఎడమ కాలువను ఆధునీకరించాల్సి ఉందన్నారు. దీనికోసం రూ.1800 కోట్లు అవసరం ఉందని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రవీంద్ర, జడ్పీటీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, వంశధార ఎస్ఈ సుగుణాకరరావు, ఆర్డీవో కృష్ణమూర్తి, ఈఈ శేఖర్‌బాబు, డీఈలు సరస్వతి, అనిల్‌కుమార్, ఏఈ ధనుంజయరావు పాల్గొన్నారు.

ఇక రైల్వేగేట్లు ఉండవ్

(ఐదో పేజీ తరువాయి)

తదితర ప్రాంతాల్లో ఉన్న రైల్వే గేట్లను తొలగించి ఆయా ప్రాంతాల్లో అండర్ పాసేజ్‌లు నిర్మించనున్నారు. ఇప్పటికే ఈస్ట్‌కోస్ట్ డివిజన్ పరిధిలో ఉన్న విశాఖ డివిజన్‌లో 90 శాతానికి పైగా అండర్ పాసేజ్‌ల నిర్మాణం పూర్తయ్యాయి. పది శాతం మాత్రమే మిగిలి ఉన్నాయి. వీటికి ఉన్న చిన్నచిన్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించి ఆ పనులు కూడా చేయడానికి రైల్వేశాఖ చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం అండర్‌పాసేజ్‌ల నిర్మాణానికి సంబంధించిన ఫైళ్లు పలాస ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నాయి. దీంతో అధికారులు నవంబరు నాటికి భూ సేకరణ పూర్తిచేసి రైల్వేశాఖకు అప్పగించనున్నారు. మొత్తం ప్రక్రియ పూర్తయితే వచ్చే ఏడాది నాటికి లెవిల్‌క్రాస్ గేట్లు లేని వ్యవస్థగా రైల్వేశాఖ మారనుంది.

వంశధార కాలువ కబ్జా

(ఐదో పేజీ తరువాయి)

కబ్జా చేసి లేఅవుట్‌లో కలిపేశాడు. అంతటితో ఆగకుండా సాగునీరు ప్రవహించే కల్వర్టును కూడా కప్పేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్‌లో తమ పొలాలకు నీరెలా వస్తుందని ప్రశ్నిస్తున్నారు. దీనిపై సదరు రియల్టర్‌ను అడిగితే తాను టెక్కలి మాజీ ఎమ్మెల్యే మనవడినంటూ బెదిరిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా లేఅవుట్ వేసి దర్జాగా అమ్ముకుంటున్నా ఇటు పంచాయతీ అధికారులు గాని అటు సుడా అధికారులు గాని పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రియల్టర్ మాజీ ఎమ్మెల్యే తాలుకా అని బెదిస్తుండంతో అధికారులు కూడా భయపడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. కలెక్టర్ స్పందించి అక్రమ లేఅవుట్‌పై చర్యలు తీసుకొని వంశధార కాలువను పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

ఇజ్జువరం పంచాయతీలో వంశధార పిల్ల కాలువను కబ్జా చేయడంపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. సంబంధిత రియల్టర్‌పై చర్యలు తీసుకుంటాం. ఖరీఫ్‌లో రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటాం.

-శ్రీధర్, డీఈఈ, వంశధార, టెక్కలి

నూజివీడులోనే పీయూసీ-1

(ఐదో పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారు. కొత్తగా ఈ క్యాంపస్‌కు వస్తున్న ఇంజనీరింగ్ 3,4 సంవత్సరాల విద్యార్థులకు, నూజివీడు క్యాంపస్‌లో నిర్వహించనున్న పీయూసీ-1 విద్యార్థులకు ఈ రోల 14 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని క్యాంపస్ పరిపాలనాధికారి డాక్టర్ ముని రామకృష్ణ తెలిపారు.

కౌన్సెలింగ్ ప్రారంభం..

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు పీయూసీ -1కు ఎంపికైన విద్యార్థులకు నూజివీడు క్యాంపస్‌లో బుధవారం కౌన్సెలింగ్ ప్రారంభమైంది. తొలిరోజు 517 మందికి 437 మంది హాజరయ్యారు. ఇందులో 127 మంది బాలురు, 310 మంది బాలికలు ఉన్నారు. గురువారం కూడా కౌన్సెలింగ్ జగనుందని క్యాంపస్ డైరెక్టర్ కేవీజీడీ బాలాజీ తెలిపారు. ఈ ప్రక్రియ ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్రకుమార్ పర్యవేక్షణలో జరుగుతుంది.

మత సామరస్యానికి ప్రతీక కూర్మనాథపురం

కూర్మనాథపురం గ్రామం

● భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ ● నేడు అగ్నిగుండ ప్రవేశం ● 6న మొహర్రం

నరసన్నపేట/జలుమూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి)

మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది ఆ గ్రామం. ముస్లింల పండుగను హిందువులు భక్తి శ్రద్ధలతో నిర్వహించడమే దీనికి నిదర్శనం. ఆ గ్రామం పేరు కూర్మనాథపురం. జలుమూరు మండలంలోని కూర్మనాథపురం గ్రామస్థులు శతాబ్దాలుగా ముస్లింల పీర్ల పండుగను కొనసాగిస్తున్నారు. క్రీ.శ.1226లో భారతదేశంపై తురుష్కులు దాడి చేసిన సమయంలో కొందరు ముస్లింలు ఈ గ్రామంలో స్థిరపడ్డారు. అప్పట్లో వారు మొహర్రం

ఉత్సవాలకు సిద్ధం చేసిన పీర్లు

సిద్ధమైన అగ్నిగుండం

నెలలో ఈ పండుగను నిర్వహించడం ఆనవాయితీ. అనంతర కాలంలో ముస్లింలు ఈ గ్రామాన్ని విడిచిపెట్టి వలస వెళ్లిపోయారు. కానీ వందల సంవత్సరాలుగా ఈ పండుగను నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఒక్క ముస్లిం కుటుంబం లేకపోయినా... హిందువులంతా ఈ పండుగను 12 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మొహర్రం నెలలో చంద్రుడు కనిపించిన రోజున పీర్లు (త్రిశూలం వంటి పరికరాలు) దించుతారు. 5వ రోజున పీర్లను ఎత్తిగడతారు. ఏడు, పది రోజుల్లో వీటిని హిందువులే పట్టుకొని అగ్నిగుండంపై నడుస్తారు. ఈ పండగకు గ్రామానికి చెందిన ఆడపిల్లలు, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు కచ్చితంగా హాజరై మొక్కులు చెల్లించుకుంటారు. ఆ గ్రామస్తులే కాకుండా జలుమూరు, నరసన్నపేట మండలాలకు చెందిన ప్రజలు కూడా మొక్కుబడులు చెల్లించుకుంటారు. ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన ముస్లింలు ఈ పండుగకు గ్రామానికి వస్తారు. గ్రామస్తులు వారికి స్థానికంగా ఉండడానికి వసతి కల్పిస్తారు. పండుగ ముగిసిన వెంటనే మళ్లీ వీరంతా తిరుగుముఖం పడతారు.

ప్రారంభమైన ఉత్సవాలు..

కూర్మనాథపురంలో ఐదు రోజులుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం ఏడో రోజు ఉత్సవంలో ఏడు బండ్ల కలపను అగ్నిగుండంలో కాల్చి పీర్లు పట్టుకొని హిందువులు అగ్నిగుండంపై నడుస్తారు. 10వ రోజు మొహర్రం పండుగను ఈ నెలన 6 ఆదివారం నిర్వహిస్తారు. 12వ రోజున పీర్లకు గ్రామంలోని చెరువులో పవిత్ర స్నానాలు చేయిస్తారు.

ఆడపిల్లలు మొక్కులు తీర్చుకుంటారు..

గ్రామానికి చెందిన ఆడపిల్లలు వివాహలై... ఏ ప్రాంతంలో స్థిరపడినా కన్నవారి ఊరువచ్చి.. మొక్కులు తీర్చుకుంటారు. పీర్లుకు హిందూ సంప్రదాయంలాగానే బిందె దీపం, ముర్రాటలు సమర్పిస్తాం.

-మెయ్య సుజాత, సర్పంచ్, కూర్మనాథపురం

తరతరాలుగా వస్తున్న ఆచారం..

మా గ్రామంలో తరతరాలుగా వస్తున్న ఆచారం పీర్ల పండుగను నిర్వహించడం. ముస్లిం పండుగను హిందువులంతా ఊరి ఉత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

-ఎస్‌వీ రమణ, కూర్మనాథపురం

కొత్తగా ఐదు వరి వంగడాలు

● రాగోలు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తల కృషి ● మంత్రి అచ్చెన్నకు దిగుబడిపై వివరణ

మంత్రి అచ్చెన్నకు కొత్త వరి వంగడాల ప్రత్యేకతను వివరిస్తున్న శాస్త్రవేత్తలు

టెక్కలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాగోలు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకేశారు. కొత్తగా ఐదు రకాల వరి వంగడాలను సృష్టించారు. పంట కాలం, దిగుబడులు, తెగుళ్ల నివారణ అంశాలను మంత్రి అచ్చెన్నాయుడుకు శాస్త్రవేత్తలు డాక్టర్ పి.ఉదయ్‌బాబు, డాక్టర్ కె.మధుకుమార్, డాక్టర్ జి.శ్రీనివాసరావు, డాక్టర్ ఎం.శ్రీనివాస్ బృందం వివరించారు. ఆర్‌జీఎల్ 7039 (సన్నరకం) పంట కాలం 145 రోజులని.. హెక్టారుకు ఏడు టన్నుల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. దుబ్బు ఎనిమిది నుంచి పది రకాల పిలకలతో పాటు తెలుపురంగు ధాన్యం వస్తాయన్నారు. కాండం ధృఢంగా ఉంటూ గింజల రాలికతో పాటు ఉల్లికోడు, దోమపోటు, ఎండాకు తెగులును తట్టుకోగలదని వివరించారు. ఆర్‌జీఎల్7034 రకం పంట కాలం 140 రోజులని తెలిపారు. చిన్న సన్నరకం కాగా... దుబ్బుకు పది నుంచి 12 పిలకలు, తెలుపురంగు ధాన్యంతో హెక్టారుకు 6.5 టన్నుల దిగుబడి వస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. కాండం ధృఢంగా ఉండడంతో పాటు చేను పడిపోదని వివరించారు. ఉల్లికోడు, ఎండాకుతెగులు, దోమపోటును తట్టుకుంటుందని శాస్త్రవేత్తలు వివరించారు. ఆర్‌జీఎల్ 7030 రకం పంట కాలం 145 రోజులని, హెక్టారుకు 6.5 టన్నుల దిగుబడి వస్తుందని చెప్పారు. దుబ్బుకు పది నుంచి 12 పిలకలతో తెలుపురంగు ధాన్యం పండుతాయని, కాండం ధృఢంగా ఉండడం వల్ల చేను పడిపోదని, ఉల్లికోడు, దోమపోటు, అగ్గితెగులు, మెడవిరుపును తట్టుకుంటాయని తెలిపారు. ఆర్‌జీఎల్ 7038 రకం పంట కాలం 140 రోజులని.. హెక్టారుకు 6.5 టన్నుల దిగుబడి వస్తుందని చెప్పారు. ఇది పూర్తిగా సన్నరకమని, చేను పడిపోదని, ఉల్లికోడు, దోమపోటు, ఎండాకు తెగులు, అగ్గి తెగులును తట్టుకునే శక్తి ఉందని వివరించారు. ఆర్‌జీఎల్7045 రకం పంటకాలం 135 నుంచి 140 రోజులని, హెక్టారుకు 6.5టన్నులు దిగుబడి వస్తుందని వివరించారు. దుబ్బుకు పది నుంచి 12 పిలకలతో పాటు దోమపోటు, అగ్గితెగులు తట్టుకుంటుందని, చేను పడిపోదని, గింజరాలిక తక్కువని తెలిపారు. ఇందుకు సంబంధించిన మినీ కిట్లను మంత్రి అచ్చెన్నాయుడు ద్వారా రైతులకు అందజేశారు. 2026 ఖరీఫ్‌కు ఈ విత్తనాలు మరింత వృద్ధిలోకి వస్తాయని మంత్రికి వారు వివరించారు.

ఆర్‌జీఎల్7045 రకం వరి

అదుపు తప్పి.. విద్యుత్ స్తంభాన్ని ఢీకొని

● కంటైనర్ బీభత్సం

కంచిలి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మకరాంపురం కూడలి వద్ద బుధవారం ఓ కంటైనర్ బీభత్సం సృష్టించింది. ఆదివారం సంత సమీపంలో ట్రాక్టర్‌ను తప్పించబోయిన కంటైనర్ సంతలోకి దూసుకెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడం... పరిసరాలలో ప్రజలెవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో చుట్టు పక్కల గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖాధికారులు..సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కంటైనర్

ఎస్ఎస్‌సీ నోటిఫికేషన్ విడుదల

● జిల్లా యువత వినియోగించుకోవాలి: కలెక్టర్

శ్రీకాకుళం కలెక్టరేట్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): స్టాఫ్ సెలెక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) ఈ ఏడాదికి గాను కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ (సీజీఎల్) నోటిఫికేషన్ విడుదల చేసిందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో గ్రూప్-బీ, సీ పోస్టుల భర్తీకి 14582 ఖాళీలకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. జిల్లా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చే నెల 13వ తేదీ నుంచి 30 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరుగనున్నాయన్నారు. ఈ నెల 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఫీజు చెల్లింపునకు గడువు జూలై 5వ తేదీ రాత్రి 11 గంటల వరకు ఉంటుందన్నారు. దరఖాస్తు సవరణ జూలై 9 నుంచి 11వ తేదీ లోగా చేసుకోవాలని తెలిపారు. ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, పోస్టల్ అసిస్టెంట్, ట్యాక్స్ అసిస్టెంట్, ఆడిటర్ వంటి 37 రకాల పోస్టులు భర్తీ చేయనున్నారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఎస్ఎస్‌సీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని, లేకుంటే మై ఎస్ఎస్‌సీ మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

వరి విత్తనాలు అందించాలి

సోంపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులందరికీ అవసరమయ్యే వరి విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ పొడుగు కామేష్ కోరారు. ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడారు. కామేష్ మాట్లాడుతూ వరి విత్తనాలు కొరతగా ఉండడంతో చాలామంది, కొంతమంది రైతులు ఇప్పటికే వేసిన విత్తనాలు మొలకలు రావడంలేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పట్టణంలో జరుగుతున్న ఆక్రమణలు తొలగించాలని పలువురు సభ్యులు కోరారు. ఎంపీపీ నిమ్మన దాసు, ఎమ్మెల్సీ నర్తు రామారావు, తహసీల్దార్ అప్పలస్వామి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభించాల్సిన సమావేశం 11.30 అయినా ప్రారంభం కాకపోవడంపై పలువురు విమర్శిస్తున్నారు. కోరం లేక పోవడం వల్లే సమావేశం ఆలస్యంగా ప్రారంభించినట్టు అధికారుల ద్వారా తెలుస్తుంది.

'జనవాణి' ద్వారా సమస్యలు పరిష్కారం

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న దాసరి రాజు తదితరులు

ఇచ్ఛాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికి జనవాణి నిర్వహిస్తున్నట్టు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి రాజు అన్నారు. ఈ మేరకు ఇచ్ఛాపురంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి మాట్లాడారు. పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మచిలీపట్నం డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, నాయకులు కృష్ణ, పి.రమాదేవి, చెక్కపల్లి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి మొక్కల పంపిణీ

కంచిలి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పెద్ద శ్రీరాంపురం గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో కొబ్బరి మొక్కల పంపిణీ బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.చిట్టిబాబు మాట్లాడుతూ.. కొబ్బరి అభివృద్ధి బోర్డు, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఉద్యాన రైతులు అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానశాఖాధికారి మాధవీలత, కూటమి నాయకులు మాదిన రామారావు, హెచ్ఈవో బాలరాజు, వీహెచ్ఏ గంగరాజు, శాంతమ్మ, ఎంపీఈవో లలిత, రైతులు పాల్గొన్నారు.

పరిశ్రమలో ఆకస్మిక తనిఖీలు

పరిశ్రమను పరిశీలిస్తున్న అధికారులు

లావేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాతకుంకాం పరిధిలోనున్న రైన్‌బో పరిశ్రమను కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఈ పరిశ్రమ నుంచి వెలువడిన వ్యర్థాలను నేరుగా పంట పొలాలు, గ్రామాల్లోకి పరిశ్రమ యాజమాన్యం విడిచిపెడుతున్న ఫిర్యాదు రావడంతో తనిఖీలు చేపట్టారు. పొలాలు, గ్రామల్లో పరిశీలించగా.. ఎటువంటి వ్యర్థాలు విడిచిపెట్టిన ఆనవాళ్లు లేవని తేలిందని అధికారులు ఎ.నరేంద్రబాబు, సౌమ్య, పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్త గోపీశిరీష్, కాలుష్య నియంత్రణ అధికారి ఈఈ కరుణశ్రీ, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కంచమ్మతల్లి హుండీల లెక్కింపు

కంచిలి, జూలై 2(ఆంధ్రజ్యోతి): కంచమ్మతల్లి హుండీల ఆదాయం రూ.38,473 వచ్చినట్లు కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ నెలకు సంబంధిదించిన విరాళాలను సభ్యుల సమక్షంలో లెక్కించినట్టు తెలిపారు.

పేరాటరాయుళ్ల అరెస్టు

శ్రీకాకుళం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): బైరి గ్రామం సమీపం తోటలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై బుధవారం సాయంత్రం శ్రీకాకుళం రూరల్ పోలీసులు దాడులు చేశారు. ఈ దాడిలో తొమ్మిది మంది పట్టుబడ్డారు. వారి నుంచి రూ.3800 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాము వెల్లడించారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

● వార్డు, గ్రామ మహిళా పోలీసులకు సూచించిన ఎస్పీ

మహిళా పోలీసులతో మాట్లాడుతున్న ఎస్పీ

శ్రీకాకుళం క్రైం, జూన్ 2(ఆంధ్రజ్యోతి): మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని వార్డు, గ్రామ మహిళా పోలీసులను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సూచించారు. జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో ఉన్న మహిళా పోలీసుల బదిలీల కౌన్సెలింగ్ బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 850 మంది వార్డు, గ్రామ మహిళా పోలీసులు జిల్లాలో ఉండగా 350 మందిని కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ వెంకటరమణ, డీఎస్పీ వివేకానంద పాల్గొన్నారు.

మండలస్థాయి కమిటీలతో పార్టీ బలోపేతం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

పొందూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల స్థాయి కమిటీలతో పార్టీ మరింత బలోపేతం అవుమతుందని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలకేంద్రంలో బుదవారం నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విభేదాలను పక్కనపెట్టి అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సిద్ధం కావాలన్నారు. పార్టీ మండల కార్యవర్గం, వివిధ కమిటీ నియామకాలపై అభిప్రాయం సేకరించారు. పార్టీ మండల అధ్యక్షుడిగి చిగులపల్లి రామ్మోహనరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడిగా ఖండాపు శ్రీనివాసరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలిగా అనకాపల్లి విజయలక్ష్మి, రైతు విభాగం అధ్యక్షుడిగా గొర్లె అనంత రామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడిగా ముగడ తవిటినాయుడు, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా కింజరాపు వెంకటరమణ నియమితులయ్యారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడిగా వజ్జ బాబూరావు, నాయకులు కూన సత్యనారాయణ, అన్నెపు రాము తదితరులు నాల్గొన్నారు.

ఆటోల ఫిట్‌నెస్ పరీక్ష ఇచ్ఛాపురంలో చేపట్టండి

ర్యాలీ నిర్వహిస్తున్న ఆటోయూనియన్ సభ్యులు

ఇచ్ఛాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆటోలు, ట్రాక్టర్‌ల ఫిట్‌నెస్ ఇచ్ఛాపురంలో చేపట్టాలని భగవతి, శ్రీస్వేచ్ఛావతి ఓనర్స్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోషియేషన్, ఆటో యూనియన్ల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, కంచిలి మండలాల పరిధిలో ఆటోలు నడుపుతున్న డ్రైవర్‌లు, ఆటో యజమానులు ఇచ్ఛాపురం నుంచి అమీన్ సహేబ్‌పేట మీదుగా హైవే వరకు ఆటోల ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఆటో యజమానులు, డ్రైవర్లు ఇబ్బందిపడుతన్నారన్నారు. కార్యక్రమంలో బారువ, కొర్లాం, కంచిలి, ఈదుపురం, ఇచ్ఛాపురం, ఎంఎస్ పల్లి, రాజపురం, ధర్మపురం, లొద్దపుట్టి, డొంకూరు, జాడుపూడి, సోంపేట, కంచిలి, కవిటి ఆటో యూనియన్ సభ్యులు, డ్రైవర్‌లు, ఆటో యజమానులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

శ్రీకాకుళం అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): లేబర్ కోడ్స్ రద్దు, పని గంటలు పెంపు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జీతాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు తిరుపతిరావు, అప్పలరాజు కోరారు. ఈ మేరకు బుధవారం మునిసిపల్ కార్యాలయం వద్ద జరిగిన సమ్మె కార్యక్రమంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ నాయకులు వై.శ్యామలరావు, సరస్వతి, కళ్యాణి, లక్ష్మీ, పార్థసారధి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

ఆమదాలవలస, జూలై 2(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వంతో పాటు ప్రజలందరి బాధ్యత అని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు బొడ్డేపల్లి జనార్దనరావు అన్నారు. బుధవారం పట్టణంలోని లక్ష్మీనగర్ మున్సిపాల్ పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక జోన్ సమావేశం నిర్వహించారు. విద్య, ఆరోగ్యం స్వావలంబన కోసం వేదిక ప్రజానీకంలో చైతన్యాన్ని కలిగిస్తుందన్నారు. యూటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేపల్లి మోహన్‌రావు, రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం రాములు, రమణమ్మ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా కుమార్

సోంపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడిగా బారువ గ్రామానికి చెందిన మడ్డు కుమార్‌ను ఎన్నుకున్నారు. స్థానిక ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ మంత్రి గౌతు శ్యామసుందరశివాజీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడిగా కుమార్‌ను నియమించారు. చంద్రమోహన్, శ్రీనివాసరావు, గాంధీ తదితరులు ఉన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

జి.సిగడాం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని డీపీవో సౌజన్యభారతి అన్నారు. బుధవారం ఆనందపురం గ్రామంలో పర్యటించి చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. గీన్ అంబాసిడర్‌ను, చెత్త సేకరణను సక్రమంగా సేకరించి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎంపీడీవో రామకృష్ణ, రాజశేఖర్, చిత్తిరి మోహన్, మక్క వెంకటి, వైద్య సిబ్బంది ఉన్నారు.

న్యాయాధికారులను నియమించాలి

మాట్లాడుతున్న జిల్లా బార్ అసోసియేషన్ ప్రతినిధులు

శ్రీకాకుళం లీగల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లా కోర్టు ప్రాంగణంలో ఖాళీగా ఉన్న మూడు కోర్టులకు న్యాయాధికారలను నియమించాలంటూ బార్ అసోసియేషన్ తీర్మానించింది. జిల్లా బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు తంగి శివప్రసాదరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ పలు తీర్మానాలను చేసింది. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పిట్టా దామోదరరావు, స్టేట్ బార్ మెంబర్ గేదెల వాసుదేవరావు, కార్యవర్గ సభ్యులు ఇప్పిలి సీతరాజు, భవానీప్రసాద్, అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలల బంద్

● అధికారుల ఏకపక్ష నిర్ణయాలు సరికాదు

అరసవల్లి, జూన్ 2(ఆంధ్రజ్యోతి): కొంతమంది అధికారులు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై స్పందిస్తున్న తీరుకు నిరసనగా రాష్ట్రంలోని అన్ని అన్-ఎయిడెడ్ పాఠశాలలు గురువారం బంద్ పాటిస్తున్నట్టు ఆ సంఘ నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. పాఠశాలలపై త్రీమెన్ కమిటీలు, తనిఖీలు చేయడం దురదృష్టకరం, తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా ఎప్పటికప్పుడు నోటీసులు జారీ చేయడం, కొంతమంది ఫీల్డ్ అధికారులు అగౌరవకరమైన సందేశాలు, హెచ్చరికలు జారీ చేయడం పాఠశాలల యాజమాన్యాలకు తీవ్ర ఆవేదనను కలిగిస్తున్నాయన్నారు. కొంతమంది అధికారుల ఏకపక్ష నిర్ణయాలతో ఇబ్బందులకు గురవుతున్నామని, సరైన ధ్రువపత్రాలు లేకుండానే పిల్లలను పాఠశాలల్లో చేర్చుకోవాలని బలవంతం చేయడం, షోకాజ్ నోటీసులతో వేధించడం, గుర్తింపును రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. ఏకపక్ష నిర్ణయాలను విరమించి, వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈవో తిరుమల చైతన్యకు సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్ర మంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మణరావు, నాయకులు కె.వేణు గోపాల్, మురళీ కృష్ణ, జ్యోతి భాస్కర్ పాల్గొన్నారు.

డీఈవోకు నోటీసును అందిస్తున్న దృశ్యం

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జి.సిగడాం, జూలై 2(ఆంధ్రజ్యోతి): వ్యాధులపై వైద్యసిబ్బంది ముందు జాగ్రత్తల్లో భాగంగా వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జడ్పీ సీఈవో శ్రీధర్ రాజు అన్నారు. బుధవారం టీడీ వలస గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలో జ్వరాల బారిన పడిన వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పారిశుధ్య మెరుగుపై దృష్టిసారించాలన్నారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తా చదారం ప్రదేశాలలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎంపీడీవో జి.రామకృష్ణ ఏఈ కుసుమ, వైద్యాధికారులు యశ్వంత్, హిమబింధు తదితరులు ఉన్నారు.

బుద్ధుడి విగ్రహావిష్కరణ

సోంపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక మోడల్ పాఠశాలలో బుద్ధుడి విగ్రహాన్ని ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ బుధవారం ఆవిష్కరించారు. ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమోంటోలు, క్యాష్‌ప్రైజ్‌లు అందజేశారు. ప్రిన్సిపాల్ చిన్నాజీ వర్మ, విగ్రహదాత బీన ఆనంద్, పాఠశాల కమిటీ చైర్మన్ బీన ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

ఎచ్చెర్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలన్న డిమాండ్‌తో కార్మిక సంఘాలు ఈ నెల 9న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్‌వీ రమణ అన్నారు. అరిణాం అక్కివలస పరిధిలోని శ్యాంపిస్టన్స్ పరిశ్రమ వద్ద బుధవారం సమ్మెను పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.సూర్యనారాయణ, ఎస్.దుర్గారావు, పి.శ్రీనివాసరావు, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

వేణుగోపాలం నియామకంపై హర్షం

ఎచ్చెర్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా పైడి వేణుగోపాలం నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ పార్టీ నేతలు సంపతిరావు నాగేశ్వరరావు, పైడి భాస్కరరావు, తమ్మినేని గోవిందరావు తదితరులు బుధవారం ఆయన్ని అభినందించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రణస్థలం, జూలై 2(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు సూచించారు. బుధవారం కోటపాలెం పంచాయతీ ఓహెచ్ఆర్ఎస్ తాగునీటి ట్యాంకును పరిశీలించారు. తాగునీటి క్లోరినేషన్ టెస్ట్ చేశారు. వర్షాకాలంలో తీసుకోవల్సిన జాగ్రత్తల కోసం పలు సూచనలు చేశారు. జడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న మధ్యాహ్నం భోజన పథకాన్ని పిరిశీలించారు. ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వి.ప్రకాష్‌రావు పంచాయతీ కార్యదర్శి ఆర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సంతోషిమాత జన్మ నక్షత్ర వారోత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పాత శ్రీకాకుళంలో ఉన్న సంతోషిమాత ఆలయంలో ఈ నెల మూడు నుంచి అమ్మవారి జన్మ నక్షత్ర వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు కమిటీ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. 3న సుప్రభాత సేవతో ప్రారంభమై, సహస్రనామార్చన, కుంకుమ పూజలు, అమ్మవారి తిరువీధి ఉంటుంది. 4న అమ్మవారికి విశేష అన్నాభిషేకం, సూర్య నమస్కారాలు, లక్ష్మీగణపతి మూలమంత్ర మహాసౌర హోమం, చతుర్వేద పారాయణం ఉంటాయని, 5న ముగింపు సందర్భంగా 108 కలశాలతో మహాన్యాస పూర్వక నమక చమక సహిత పంచసూక్తములతో 108 లీటర్లతో మహాక్షీరాభిషేకం ఉంటుంది. నాగవల్లి నదిలో పంచలోహ ఉత్సవ విగ్రహాలకు జలాభిషేకం, విశేష పుష్ప అలంకరణ, హిరణ్యాభిషేకం, చండీ పారాయణం, కుంకుమ పూజలు, 13 పట్టుచీరలతో విశేష ద్రవ్యములతో చండీ హోమం, 58 రకాల ద్రవ్యాలతో పూర్ణాహుతి ఉంటాయని పేర్కొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

గార/ఆమదాలవలస/ఎచ్చెర్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): గార మండలం తూలుగు 11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో పరిధిలో మరమ్మతులు చేపట్టనుండడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఈఈ పైడి యోగీశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో శాలిహుండం, బూరవెల్లి, తూలుగు, ఆమదాలపాడు, మొగదాలపాడు, కొర్ని, కొర్లాం, వత్సవలస తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు తెలిపారు. ● ఆమదాలవలస గాజులకొల్లివలస సబ్ స్టేషన్ 11 కేవీ ఫీడర్ల పరిధిలో గాజులకొల్లివలస, చిన్నజొన్నవలస, మునగవలస, అక్కులపేట, శ్రీనివాసాచార్యులపేట, ఈసర్లపేట, మండాది, రామచంద్రాపురం, చిట్టివలస, సైలాడ, దన్నానపేట, పొన్నంపేట, శ్రీహరిపురం, దివజీపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ● ఎచ్చెర్ల మండలంలో కొయ్యాం సబ్‌స్టేషన్ 11 కేవీ ఫీడర్‌లోని కేకే నాయుడు పేట, బడేవానిపేట ఫీడర్ పరిధిలో నిమ్మవానిపేట, పీకే నాయుడుపేట, అజ్జరాం, కుప్పిలి గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. అన్ని ఫీడర్ల పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటలు నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలివేస్తామని పేర్కొన్నారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సోషల్ వర్క్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ఎచ్చెర్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో పీజీ డిప్లొమా ఇన్ గాంధీయన్ సోషల్ వర్క్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు వర్సిటీ రిజిస్ట్రార్ పి.సుజాత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడాది కాల వ్యవధి గల ఈ కోర్సులో రెండు సెమిస్టర్‌లు ఉంటాయన్నారు. 30 సీట్లు గల ఈ కోర్సులో చేరేందుకు ఏదైనా డిగ్రీ చదివినవారు అర్హులన్నారు. రూ.2 వేలు ఫీజు చెల్లించి దరఖాస్తులను నేరుగా ఈ నెల 15వ తేదీలోగా వర్సిటీకి అందజేయాలన్నారు. ప్రవేశాల కోసం ఈ నెల 20న కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, 21న తరగతులు ప్రారంభమవుతాయన్నారు. వివరాలకు 7893054967 ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు.

అనధికార మద్యంతో ప్రమాదం

శ్రీకాకుళం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): లైసెన్స్ లేని వ్యక్తుల నుంచి మద్యం కొనుగోలు చేయడం ప్రమాదకరమని, ఎందుకంటే నకిలీ మద్యం కావచ్చునని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి తిరుపతినాయుడు బుధవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాలు నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని కోరారు. వివాహాలు, పార్టీలు ఇతర సామూహిక వేడుకలు సందర్భాల్లో మద్యం ధర తగ్గించి సరఫరా చేస్తామని చెప్పేవారి మాటలు నమ్మవద్దన్నారు. అది కల్తీ జరిగితే ఆరోగ్యానికి నష్టం కలుగుతుందని, కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారితీయవచ్చునన్నారు. అటువంటి అనుమానిత వ్యక్తుల వివరాలను వెంటనే ఎక్సైజ్‌శాఖకు టోల్ ఫ్రీ నెంబర్ 14405కు లేదా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి 9440902332కు ఫిర్యాదు చేయాలన్నారు.

నిధులు మంజూరు

ఆమదాలవలస, జూలై 2(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని సరుబుజ్జిలి మండలం యరగాం, పురుషోత్తపురం పరిధిలోని వంశధార కాలువలో పూడికతీత పనులకు నిధులు మంజూరైనట్టు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకుకోసం రూ.42.80 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. నిధులు విడుదలకు సహరించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుకు స్థానిక ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సరుబుజ్జిలి: నిరసన తెలుపుతున్న దృశ్యం

మా పాఠశాలలను తరలించొద్దు

ఆమదాలవలస/గార, జూలై 2(ఆంధ్రజ్యోతి): మా పాఠశాలలను తరలించవద్దని గార మండలం కె.మత్సలేశం యూపీ స్కూల్, ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయా గ్రామాల్లోని పాఠశాలల వద్ద నిరసన తెలిపారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న తమ పాఠశాలలను తలరించవద్దన్నారు.

గార: ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

సమ్మె నోటీసు అందజేత

ఆమదాలవలస, జూలై 2(ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘంలోని ఇంజనీరింగ్, పారిశుధ్య ఔట్ సోర్సింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు అమలు కోసం సమ్మె చేపడుతున్నట్టు సంఘ నాయకుడు తాడి సంతోష్‌కుమార్ అన్నారు. బుధవారం పురపాలక సంఘ కార్యాలయంలో ఇన్‌చార్జి కమిషనర్ జాన్సన్‌కు సమ్మె నోటీసును అందించారు. కార్మికులు భాస్కరరావు, తారకేశ్వరరావు, శ్రీనివాసరావు, నారాయణరావు, వాసు తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అరసవల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ-ఏ కాలనీలో గల కార్యాలయంలో ఆయన 13 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం అందజేశారు.

లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు బుధవారం అమరావతిలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు ఎన్ఈఆర్ తెలిపారు.

ABN ఆంధ్రజ్యోతి
ఏబీఎన్ - ఆంధ్రజ్యోతిలో మరిన్ని క్రైం వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి
మీ స్మార్ట్‌ఫోన్‌లో యాప్ స్టోర్ నుంచి క్యూఆర్ కోడ్ స్కానర్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే, మీ ఫోన్ కెమెరా ద్వారా ఈ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు.

బాధ్యతగా పనిచేయకుంటే సస్పెండ్ చేస్తా

● కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

హిరమండలం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రతి రెవెన్యూ అధికారి బాధ్యతగా పని చేయాలని లేకుంటే సస్పెండ్ చేయాల్సి వస్తుందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. ప్రజలకు అందించే రెవెన్యూ సేవలను చిత్తశుద్ధితో చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. కల్లట గ్రామంలోని ఓ ప్రైవేటు కల్యాణ మం డపంలో టెక్కలి డివిజన్ తహసీల్దార్లు, ఉప తహశీల్దార్లు, వీఆ ర్వోలు, మండల సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. మండలాల వారీగా ప్రజా సమస్యల పరి ష్కార వినతులు, 22ఏ నిషేధ భూముల వివరాలు, ఇళ్లస్థలాల రీ వెరిఫికేషన్ తదితర అంశాలపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందించడమే మొదటి ప్రాధాన్యంగా తీసుకో వాలన్నారు. సమస్యల పరిష్కార వేదికలో (పీజీఆర్ ఎస్) ప్రజల నుంచి వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో ఎంత వరకు పరిష్కరించిందీ ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదే శించారు. ఇళ్లస్థలాల నిమిత్తం ఎన్ని దర ఖాస్తులు పెండింగ్‌లో ఉన్నవి, అందుబాటులో ఉన్న భూమి వివరాలను సిద్ధం చేయాలని తహసీల్దార్లకు ఆదేశించారు. మీసేవ ల్లో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించా రు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ సహాయ కలెక్టర్ డి.పృథ్వీరాజ్ కుమార్, జిల్లా భూ సర్వే, రికార్డుల నిర్వహణాధికారి కె.రమేష్, ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, కేఆర్ ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, తహసీల్దార్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు అందుబాటులో ఉండాలి

జలుమూరు, (సారవకోట), జూలై 2(ఆంధ్రజ్యోతి): వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉం డాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. బొంతు పీహెచ్‌సీని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులపై నమ్మకం కలిగేలా రో గులకు సేవలందించాలన్నారు. గర్భిణులకు మెరుగైన వైద్య సేవలం దించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాల న్నారు. కార్యక్రమంలో తహసీల్దారు విజయలక్ష్మి, వైద్యాధికారులు, సి బ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వంశీ(ఫైల్)

రణస్థలం, జూలై 2(ఆంధ్రజ్యోతి): గిరిజాల పేట సమీపాన రామతీర్థం రోడ్డుపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సంచాం గ్రామానికి చెందిన పి.వంశీ (21) మృతిచెందగా, మరో వ్యక్తి పవన్‌కు గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లిమర్ల నుంచి ద్విచక్ర వాహ నంపై పి.వంశీ, పవన్ రణస్థలం వస్తుండగా.. వెనుక నుంచి కారు ఢీకొన డంతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన వీరిద్దరినీ చికిత్స నిమిత్తం కొండములగాం సీహెచ్‌సీకి తరలించారు. వంశీ పరిస్థితి విషమంగా ఉండడంతో 108 సిబ్బంది శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలిస్తుండగా మర్గమధ్యలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జేఆర్ పురం ఎస్‌ఐ ఎస్.చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సరిహద్దు గ్రామాల సమస్యలను పరిష్కరించాలి

హరిపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామాల సమస్యలను పరిష్క రించాలని సీపీఎం ఆధ్వర్యంలో డలసరి, మాణిక్య పట్నం గ్రామాల్లో గిరిజనులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయకుడు సవర గురునాథం మాట్లా డుతూ ఆంధ్రా ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూములను ఒడిశా రాష్ట్ర అధికా రులు ఆక్రమించి ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నానరని వాపో యారు. గత పంచాయతీ ఎన్నికల సమయంలో ఒడిశా అధికారుల వేధింపులు, అక్రమ అరెస్టులు, కేసులతో గిరిజనులు తీవ్ర ఆందోళన చెందారన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమం లో సీపీఎం నాయకులు గోవిందరావు, మోహనరావు, గిరిజన మహిళలు, యువకులు పాల్గొన్నారు.

పాడైన కోడిగుడ్లు వినియోగిస్తే చర్యలు

వంట నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎంఈవో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

హిరమండలం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో పాడైన, కుళ్లిన కోడి గుడ్లను వినియో గిస్తే వంట ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని ఎంఈవో కె.రాంబాబు అన్నారు. బుధ వారం 'ఆంధ్రజ్యోతి'లో 'ఈ గుడ్లే తినమంటారా?' శీర్షికతో కథనం వచ్చిన సంగతి తెలిసిందే. దీనికి ఆయన స్పందించి పలు పాఠశాలలను సంద ర్శించి ఎండీఎంను పరిశీలించారు. విద్యార్థులకు వండిపెట్టే గుడ్లను పరిశీలించారు. కాంట్రాక్టర్ కుళ్లిన, పాడైనగుడ్లు సరఫరా చేసినట్లు అనుమానం వస్తే తీసుకో వద్దని ఉపాధ్యాయులకు సూచించారు.వెంటనే సీఆర్పీలకు లేదా తనకు సమాచారం ఇవ్వాలన్నారు.

గ్రామీణ స్వపరిపాలనపై అవగాహన అవసరం

పలాసరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామీణ స్వపరిపాలనపై మహిళా సర్పంచ్‌లు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో ఎన్. వసం త్‌కుమార్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పలాస, నందిగాం, మెళి యాపుట్టి మండలాల మహిళా సర్పంచ్‌లకు మూడు రోజుల శిక్షణ కార్య క్రమం బుధవారం ప్రారంభించారు. అనంతరం మహిళా సర్పంచ్ సందేహాలను రీసోర్స్ పర్సన్లు నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మెట్ట వైకుంఠరావు, ఏవో అనూరాధ, డీపీఆర్‌సీ కోఆర్డినేటర్ పేరాడ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవత ఉత్సవాలు

వజ్రపుకొత్తూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): పూడిజగన్నాథపురంలో పెద్దమ్మతల్లి గ్రామదేవత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు సంబరాలు చేస్తున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలి పారు. ఊరేగింపులో పగటి వేషాలు, కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గ్రామంలో మహిళలు ఒకే రంగు చీరలు కట్టుకొని అతిథులకు ఆహ్వానిం చడం ఆకట్టుకుంది. నాగిని, కోయిడాన్స్, బిందెలు డాన్సలు, పౌరాణిక వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పార్కు పరిశుభ్రం

పలాస, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక ముత్యాలమ్మకోనేరు-నెహ్రూ పార్కును వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పరిశుభ్రం చేసే పనులు ప్రారం భించారు. మునిసి పాలిటీకి చెందిన ఈ పార్కును అభివృద్ధి చేయాల్సి ఉన్నా పాలకులు పట్టించు కోకపోవడంతో పిచ్చి మొక్కలు మొలిచి దారు ణంగా తయారైంది. దీంతో పార్కు చుట్టూ వాకింగ్ చేసేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వారే స్వచ్ఛందంగా పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి పార్కు అభివృద్ధి పనులు చేపట్టాలని వారుకోరారు.

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

ప్రభాకరరావు దంపతులను సత్కరిస్తున్న అర్చకులు, గ్రామ పెద్దలు

జలుమూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉద్యోగికి సర్వీసులో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని వక్తలు అన్నారు. శ్రీముఖలింగం ఈవోగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పి.ప్రభాకరరావు, దంపతులను అర్చకులు, గ్రామ పెద్దలు బుధవారం సత్కరించారు. ఆయనకు దుశ్శాలువాతో సత్కరించి ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమం లో సర్పంచ్ టి.సతీష్‌కుమార్, ఎంపీటీసీ కె.హరిప్రసాద్, అర్చకులు ఎస్. వెంకటాచలం, నారాయణమూర్తి, అచ్యుత, శ్రీకృష్ణ, శివ, యోగి, మాజీ స ర్పంచ్ బసవ యోగీశ్వరరావు, న్యాయవాది చింతాడ వెంకటరావు, దేవా లయ సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయానికి దారి మూసివేయడంపై ఫిర్యాదు

ఎస్ఐకి వినతి పత్రం ఇస్తున్న గ్రామస్థులు

మెళియాపుట్టి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మెళియాపుట్టిలో 50 ఏళ్ల నుంచి ఉన్న మల్లి కార్జున స్వామి ఆల యానికి దక్షిణాన ఉన్న రోడును ఆక్రమించి షాపుల నిర్మాణానికి రేకులతో తోవ కప్పివేయడంపై బుధవారం స్థానికులు పోలీసులకు ఫిర్యా దు చేశారు. స్థానికులు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేయ డంతో పాటు ఆలయానికి ఇరు వైపులా రాకపోకలకు అనువుగా రోడ్డు ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడ భూమి ధర ఎక్కువగా ఉండడంతో స్థాని కులు కొందరు ఈ మార్గంపై కన్ను వేశారు. తడవుగా రేకులను అడ్డుగా పెట్టి మార్గాన్ని మూసివేశారని, దీనిని తొలగించాలని ఆ ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ విషయమై ఆలయ ఈవో వాసుదేవరావుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఏడాదిలో చేసిన అభివృద్ధిని వివరించాలి: బగ్గు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

జలుమూరు (సారవకోట), జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సవర డ్డపనస పార్టీ కార్యాలయంలో బుధవారం సుపరిపాలన శిక్షణ నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సగానికి పైగా హామీలు ఏడాదిలోనే నెరవేర్చారన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త బగ్గు అర్చన, నియోజకవర్గ పరిశీలకుడు కోయిలాడ వెంకటేష్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజకుమార్, పార్టీ మండల అ ధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ, నాయకులు సురవరపు తిరుపతిరా వు, సాధు చిన్నికృష్ణంనాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రచారం చేస్తున్న ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు

పలాస, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలను ప్రజలకు వివరించేందుకు 'ఇంటింటికి సుపరిపాలన' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. పట్టణంలోని 2, 19, 23 వార్డుల్లో బుధవారం ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలిచ్చి పథకాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, సీనియర్ కౌన్సిలర్ గురిటి సూర్యనారా యణ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాలి కృష్ణారావు, ఎం.నరేంద్ర (చిన్ని) వేర్వేరు బృందాలుగా వార్డుల్లో పర్యంచి ప్రభుత్వ పథకాలను వివరించారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

ప్రచారం చేస్తున్న చౌదరి బాబ్జి, హేంబాబు చౌదరి

వజ్రపుకొత్తూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పలాస నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు చౌదరి బాబ్జి అన్నారు. బుధవారం 'సుపరి పాలనతో తొలిఅడుగు'లో భాగంగా చినవంక పంచాయతీ గుల్లలపాడులో బుధ వారం ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి పథకాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, క్లస్టర్ కన్వీనర్ దువ్వాడ హేంబాబుచౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్, మండల క్లస్టర్ ఇన్‌చార్జి అర్సవెళ్లి ఉమామహేశ్వరరావు, అక్కు పల్లి యూనిట్ కన్వీనర్ సింగు పల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

పలాసరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పంచాయతీల కార్యదర్శులు, ఇతర అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవో ఎన్.వసంతరావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వర్షాలు పడుతు న్నందున గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

● మంత్రి అచ్చెన్నాయుడు

వినతులు స్వీకరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథ కాలు అందించడం జరుగు తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం నిమ్మాడలోని క్యాంపు కార్యా లయంలో ప్రజాదర్బార్ నిర్వహించి విన తులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్య లను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖరీఫ్‌లో వరి సాగు చేసేందుకు వంశధార కాలువ ద్వారా సాగునీరు విడిచిపెట్టాలని, వైసీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్లు నిలుపుదల చేశారని, వాటిని పునరుద్ధరించాలని, నూతన గృహాలు, రోడ్లు మంజూరు చేయాలని ప్రజ లు వినతులు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అధిక మోతాదులో ఎరువులు వాడొద్దు

నరసన్నపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): వరి సాగులో ఎరువులను అధికంగా వాడవద్దని ఏ డీఏ వెంకటమధు అన్నారు. బుధవారం తామ రాపల్లిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఎదల సాగులో 21 రోజుల వర కు ఎటువంటి రసాయనాలు పిచికారీ చేయరా దన్నారు. కలుపు నివారణకు వ్యవసాయాధి కారుల సూచనలు పాటించాలన్నారు. కాంప్లెక్స్ ఎరువులను మొదటి విడతలో వేయాలని సూ చించారు. ప్రధాన ఫసల్ బీమా యోజన పథ కంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎస్.కిరణ్‌కుమా ర్, ఏవో వై.సూర్యకుమారి, ఏఐవో పి.శిరీష, రై తులు పాల్గొన్నారు.

కలుపు నివారణతో అధిక దిగుబడి

ఎల్.ఎన్.పేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): పంట ల్లో కలుపు నివారణతో అధిక దిగుబడి సాధిం చవచ్చని వ్యవసాయాధికారి కె.సింహా చలం అన్నారు. రావి చెంద్రి గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. అధిక దిగు బడికి, భూమిని సారవంతంగా ఉంచేందుకు సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. కార్యక్ర మంలో మాజీ జడ్పీటీసీ ఎస్.తేజేశ్వరరావు, నర్సింగరావు, రైతులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో ఆకతాయిలపై నిఘా

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో డ్రోన్‌తో పరిశీలిస్తున్న దృశ్యం (సర్కిల్‌లో)

నరసన్నపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): కళా శాలలకు విద్యార్థినులు రాకపోకలు సాగించే స మయంలో ఆకతాయిలకు అడ్డుకట్టు వేసేందు కు డ్రోన్‌తో నిఘా పెట్టామని టెక్కలి సబ్ డివి జన్ శక్తి టీఎం ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. గు రువారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో డ్రోన్ కెమెరాతో నిఘాపై మహిళలకు, వి ద్యార్థినులకు అవగాహన కలిగించారు. గంజా యి, పేకాట తదితర సంఘవ్యతిరేక కార్యకలా పాలకు అడ్డుకట్టవేయడంతో పాటు విద్యార్థిను ల వెంటపడే వారిపై నిఘా ఉంచుతామన్నా రు. శక్తియాప్‌పై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీ గిరిధర్, సిబ్బంది పాల్గొన్నారు.

మండల సమావేశం మమ అనిపించారు

హిరమండలం, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధ వారం నిర్వహించిన మండల సర్వసభ్య సమా వేశం తూతూ మంత్రంగా సాగింది. ఇదే సమ యానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిం దరావు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గొట్టాబ్యారేజీ ఎడమ కాలువ ద్వారా సాగునీరు విడిచిపెట్టేందుకు రావడంతో ఆ కార్య క్రమా నికి కొందరు ప్రజా ప్రతినిధులు వెళ్లారు. సమావేశానికి ఎంపీటీసీలు కూడా పూర్తి స్థాయిలో హాజరవలేదు. ఎంపీపీ తూలుగు మేనక అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రభు త్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్ర మంలో జడ్పీటీసీ పి.బుచ్చిబాబు, ఎంపీడీవో కాశీప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాతపట్నం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పాతపట్నం టౌన్‌తోపాటు సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామా లకు శుక్ర వారం విద్యుత్ సరఫరాలో అంతరా యం కలుగుతుందని టెక్కలి ట్రాన్స్‌కో ఈఈ జి.శంకర రావు, ఏడీఈ ప్రసాద రావు తెలిపారు. ఆర్‌డీఎస్ఎస్ ప్రాజెక్టు పనులు, లైన్ నిర్వహణ చేపడు తున్నం దున ఉదయం 8 గంటల నుంచి మ ధ్యాహ్నం 2 గంటల వరకు పాతపట్నం, తిడ్డిమి, సవరతిడ్డిమి, అంతరాబ, భగం తర, రంకిణి, కాగువాడ, కొరస వాడ, బూరగాం, బోరుభద్ర, చంగుడి, సరాళి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. వినియోగ దారులు సహకరించాలని కోరారు.

ఏటీడబ్ల్యూవోగా మల్లికార్జునరావు

మందస, జూలై 2(ఆంధ్రజ్యోతి): మందస అసిస్టెంట్ గిరిజన సంక్షేమ అధికారి (ఏటీడబ్ల్యూవో) గా ఎం.మల్లికా ర్జునరావు బుధవారం బాధ్యతలు చేప ట్టారు. ఇంతవరకు ఇక్కడ పని చేసిన ఎం.శ్రీనివాసరావు అనంతగిరికి బదిలీ కాగా మల్లికార్జునరావు అక్కడి నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు.

డీటీగా శంకరరావు

నందిగాం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉప తహసీల్దార్‌గా వాన శంకరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. పాత పట్నం ఎన్నికల డీటీగా పనిచేస్తూ ఇక్కడికి రాగా సిబ్బంది, వీఆర్‌వోలు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

యువ వైద్యులపై దాడి దారుణం

పలాస, జూలై 2(ఆంధ్రజ్యోతి): విజ యవాడలో సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువ వైద్యులపై పోలీసుల దారుణ మని మాజీ మంత్రి, వైసీపీ నేత డా. సీదిరి అప్పలరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం జీఎంఈ కాలనీలోని ప్రగతి భవన్‌లో విలేక రులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యువ వైద్యుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నిలిపివేయడం దారుణమ న్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి యువ వైద్యులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

న్యాయం చేస్తామనడం హర్షణీయం

టెక్కలి, జూలై 2(ఆంధ్రజ్యోతి): అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తామని ముందుకు రావడం హర్షణీయమని ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎం.జయసింహ, నియోజకవర్గ కార్యదర్శి వై.కోదండరావు అన్నారు. బుధ వారం స్థానిక జగతిమెట్ట ప్రాంగణంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఫాస్ట్‌ట్రాక్ ఏర్పాటుచేసి త్వరితగతిన న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆరేలమ్మ, గుడ్ల రవి కుమార్, అప్పలస్వామి, రామారావు, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి పరీక్షలు తప్పనిసరి

నరసన్నపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): రక్షిత నీటి పథకాల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటిని పరీక్షించాలని ఎంపీడీవో వెంకటప్రసాద్ సూచించా రు. గురువారం పలు గ్రామ పంచాయ తీల్లో తాగునీటి పరీక్షలను నిర్వహించా రు. వర్షాకాలంలో నీటి కలుషితం కా కుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేష న్ చేపట్టాలని సూచించారు. కార్యక్ర మంలో డిప్యూటీ ఎంపీడీవో రేణుక తది తరులు పాల్గొన్నారు.

మూలపేట పోర్టు ఘనత జగన్‌దే..

టెక్కలి, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యం తో నాటి సీఎం జగన్ మూలపేట పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేడాడ తిలక్ అన్నారు. బుధవారం టెక్కలి సమీపంలోని పోర్టు రహదారిపై ఆయన మాట్లాడుతూ.. అయితే పోర్టును తామే అభివృద్ధి చేస్తున్నామని మంత్రి అచ్చె న్నాయుడు ప్రకటించుకోవడం విడ్డూ రంగా ఉందన్నారు. తల్లికి వందనం ఎంతోమందికి కోతలు విధించారని, అన్నదాత సుఖీభవ ఇప్పటికీ ఇవ్వలేక పోయారని ఆరోపించారు.

జై జగన్నాథ

జగన్నాథ రథోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. గుండిచా మందిరాల్లో స్వామిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

-ఆంధ్రజ్యోతి బృందం

శ్రీకాకుళం కల్చరల్: మొండేటివారి వీధిలో రామావతారంలో జగన్నాథుడు

ఎల్ఎన్‌పేట, టెక్కలి, హిరమండలం, జలుమూరు: సారవకోట మండలం అలజంగిలో పరశురామావతారంలో..

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలో కూర్మావతారంలో..

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

హిందూపురం, మడకశిర, పెనుకొండ	:9985445760
ధర్మవరం, పుట్టపర్తి	: 9963160529
కదిరి	:9052518170

ఏసీఎమ్: 9985411154

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి: కలెక్టర్

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): అధికారులందరూ సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని కలెక్టర్ చేతన్ కోరారు. సీఎం చంద్రబాబునాయుడు ఈనెల 10న కొత్తచెరువులో పర్యటించే అవకాశముందన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన జేసీ అభిషేక్‌కుమార్, డీఆర్వో విజయసారథితో కలిసి సీఎం పర్యటన ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రతి శాఖకు ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తున్నామన్నారు. లోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు. భద్రతలో పోలీస్ శాఖ పటిష్ఠంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో పుట్టపర్తి, ధర్మవరం, కదిరి ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వీవీఎస్ శర్మ, డీపీఓ సమత, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు. జిల్లా రవాణాశాఖ శ్రీనివాసులు, డీఎంఅండ్‌హెచ్ఓ ఫైరోజ్ బేగం, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుంగభద్ర డ్యాం క్రస్ట్‌గేట్ల ఎత్తివేత

6 లో

మాటిచ్చాం.. నిలుపుకున్నాం

గోరంట్ల మండలం కొలిమిపల్లిలో సుపరిపాలన కరపత్రం అందజేస్తున్న మంత్రి సవిత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజినప్ప

ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధి బాట

- నేతల ఉద్ఘాటన
- తొలి అడుగులో.. కదిలిన పసుపుదళం
- ఇంటింటా ప్రజల నుంచి విశేష స్పందన

కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కసముద్రంలో సుపరిపాలన గురించి వృద్ధురాలికి కరపత్రం ఇచ్చి వివరిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి

పుట్టపర్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఏడాది సుపరిపాలనలో తొలిఅడుగు నినాదంతో టీడీపీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. బుధవారం జిల్లావ్యాప్తంగా కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ సమన్వయకర్తలతోపాటు గ్రామస్థాయి కార్యకర్తల వరకు అందరూ క్షేత్రస్థాయిలో ఇంటింటా తలుపు తట్టి ఏడాది పాలనపై ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ హామీల అమలు, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, దీపం-2 కింద మూడు ఉచిత సిలిండర్లు, తల్లికి వందనంతోపాటు త్వరలో వర్తింపజేసే అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, ఏడాది పాలనలో వాటిని నెరవేర్చిన వైనం, రానున్న నాలుగేళ్లలో చేపట్టబోయే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధి, హంద్రీనీవా, తాగు, సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల అనుసంధానం, అభివృద్ధి ప్రతిపాదనలు, యువతకు ఉపాధి కల్పన వంటి అంశాలను ఇంటింటా తీసుకెళ్లారు. రాబోయే నాలుగేళ్లలో జిల్లాకు పెట్టుబడులు వరదలా వస్తాయని తెలిపారు. జిల్లా వైపు దేశం చూసేలా అభివృద్ధి జరగబోతోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగావకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత గోరంట్ల మండలం వానవోలులో పాల్గొని ఇంటింటా ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిపై వివరించారు. కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి, ఎన్‌పీకుంట మండలం కమ్మగుట్టపల్లెలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి అమడగూరు మండలం కసముద్రంలో ఇంటింటా వెళ్లి అభివృద్ధి, సంక్షేమం తెలియజేస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మడకశిర మండలం చందకచర్లలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇంటింటా కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు సూగూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు చేసి, 14వ వార్డులో ఇంటింటా కార్యక్రమం చేపట్టారు. ధర్మవరంలోని 17వ వార్డులో టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఇంటింటా వెళ్లి ఏడాది సుపరిపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మొదటిరోజు జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టారు.

మడకశిర మండలం చందకచర్లలో ప్రజలకు వివరిస్తున్న ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


పూజలు అందుకుంటున్న ఖాశీంస్వామి

భక్తిశ్రద్ధలతో ఐదురోజుల సరిగెత్తు

బత్తలపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో కొలువుదీరిన ఖాశీం స్వామి ఐదురోజుల సరిగెత్తు బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో గూగూడు తర్వాత అంత స్థాయిలో ఖాశీం స్వామి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఐదురోజుల సరిగెత్తు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, స్వామివారిని దర్శించుకున్నారు.

బత్తల ఇంట్లో గది సీజ్

నాలుగు గంటలపాటు సీబీఐ సోదాలు

విచారణకు హాజరుకావాలని నోటీసు

కదిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): వైసీపీ రాష్ట్ర నాయకుడు బత్తల హరిప్రసాద్ ఇంట్లో మంగళవారం రాత్రి నాలుగు గంటలపాటు సీబీఐ అధికారులు సోదాలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు నుంచి కదిరికి వచ్చిన సీబీఐ బృందం మంగళవారం రాత్రి 8గంటలనుంచి 12గంటల వరకు బత్తల నివాసంలో సోదాలు చేశారు. అనంతరం ఓ గదికి తాళం వేసి, సీజ్ చేసినట్లు సమాచారం. ఒక డైరీని తీసుకెళ్లినట్లు తెలిసింది. బత్తల హరిప్రసాద్ తండ్రి వెంకటరమణకు నోటీసులు అందించి, ఢిల్లీకి విచారణకు హాజరుకావాలని సూచించినట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న మెడికల్ కాలేజీ డి పర్మిషన్ కోసం అవకతవకలకు పాల్పడినట్లు, సీబీఐ.. బత్తల హరిప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. సీబీఐ దాడులు నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

మహిళల సొమ్ము పక్కదారి

స్త్రీనిధిని కాజేస్తున్న అక్రమార్కులు

- ఆందోళన చేసినా కానరాని రికవరీ
- నష్టపోతున్న మహిళా సంఘాల సభ్యులు
- రుణం మంజూరులో పర్సెంటేజీల పర్వం



జిల్లా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘాల సమాఖ్య జిల్లా కార్యాలయం

పుట్టపర్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్త్రీనిధి పక్కదారి పడుతోంది. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు రుణాలిచ్చి జీవనోపాధి పెంచేందుకు తీసుకువచ్చినదే స్త్రీనిధి పథకం. కొంత మంది సిబ్బంది నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. అక్రమాలు బయటపడినా సొమ్ము రికవరీ మాత్రం కావడం లేదు. దీంతో నష్ట భారం మహిళా సంఘం సభ్యులపై పడుతోంది. జిల్లాలో మూడేళ్లుగా స్వయం సహాయక సంఘాల లావాదేవీల్లో తరచూ మోసాలు బయటపడుతూనే ఉన్నాయి. వీటిపై మహిళ సంఘాల సభ్యులు ఆందోళనకు దిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 4860 సంఘాలకు రూ.243 కోట్ల రుణాన్ని ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇప్పటికే రూ.24.05 కోట్ల రుణాలు మంజూరు చేశారు. అయితే రుణాలు కొందరికే అందుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా పరిధిలోని చాలా స్వయం సహాయక బృందం సభ్యులు రుణాల కోసం ఎదురు చూస్తున్నారు.

పర్సెంటేజీ ఇస్తేనే రుణం

చాలా మండలాల్లో కొంత మంది రిసోర్సుపర్సన్లు (ఆర్‌పీ) డ్వాక్రా మహిళలకు స్త్రీనిధి రుణాలను మంజూరు చేయించేందుకు పర్సంటేజీలు దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్త్రీనిధి సొమ్ము మంజూరులో కొందరు యానిమేటర్లు, సీసీలు, స్త్రీనిధి మేనేజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు చెప్పిందే వేదంగా మారింది. వీరు కొన్ని సంఘాల సభ్యులకు మాత్రమే స్త్రీనిధి రుణాలు మంజూరు చేయించి, చేతివాటం చూపుతున్నట్లు సమాచారం. రెండేళ్లుగా కొన్ని ప్రాంతాల్లో స్త్రీనిధి రుణాల మంజూరులో అక్రమాలు (మిగతా 6వ పేజీలో...)

ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు: ఎస్పీ రత్న

జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్పీ రత్న

పుట్టపర్తి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రత్న తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం జిల్లా పోలీసుశాఖకు కేటాయించిన ఒక బుల్లెట్, 15 అపాచీ వాహనాలు, 5 శక్తి వాహనాలకు ఎస్పీ పూజలు చేసి ప్రారంభించారు. ఈ వాహనాలను జిల్లాలోని హిందూపురం, ధర్మవరం, పుట్టపర్తి సబ్‌డివిజన్లకు కేటాయించినట్లు ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల సమస్యలు లేదా ఏవైనా అవాంఛనీయ ఘటనలు తలెత్తినపుడు, ట్రాఫిక్ స్తంభించిన సమయాల్లో వేగంగా చేరుకుని, పరిస్థితులను అదుపు చేయడానికి ద్విచక్రవాహనాలు దోహదపడతాయన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యాధునిక ద్విచక్రవాహనాలు అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డీజీపీ హరీష్‌గుప్తాకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు విజయ్‌కుమార్, నరసింగప్ప, శివనారాయణస్వామి, ఆదినారాయణ, హేమంత్‌కుమార్, కేవీ మహేష్, ఆర్ఐలు వలి, మహేష్, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

బూదిలి వంతెనకు మంత్రి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న మంత్రి సవిత

గోరంట్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదిలి గ్రామ సమీపాన చిత్రావతి నదిపై రూ.8.52 కోట్ల వ్యయంతో తలపెట్టిన హైలెవల్ వంతెన నిర్మాణానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత బుధవారం భూమిపూజ చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో వంతెన నిర్మాణానికి హామీ ఇచ్చామన్నారు. ప్రస్తుతం నిధులు మంజూరు చేయించి ఇచ్చిన మాట నిలుపుకున్నామన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా చిత్రావతి నది ఉధృతికి రెండుమార్లు వంతెన కొట్టుకుపోగా.. నామమాత్రపు పనులు చేపట్టారే తప్ప.. శాశ్వత పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. గోరంట్ల పారిశామిక వాడగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వంతెన నిర్మాణం ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, నియోజకవర్గ పరిశీలకుడు నరసింహారావు, తహసీల్దార్ మారుతి, పీఆర్ డీఈ తిరుమలరెడ్డి, టీడీపీ నాయకులు బాలకృష్ణ, సోమశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, నిమ్మలశ్రీధర్, సర్పంచ్ రామాంజనేయులు పాల్గొన్నారు.

సాగు.. దిగులు

- ముందస్తు వర్షాలతో ఖరీఫ్‌కు రైతులు సిద్ధం
- విత్తు సమయంలో కరుణించని వరుణుడు
- నిరాశపరచిన జూన్
- అల్ప వర్షపాతం నమోదు
- 9,491 హెక్టార్లలోనే పంటల సాగు
- ఎటుచూసినా బీడే

సాగుకు సిద్ధంగా ఉన్న భూమి

మడకశిర, జూలై2(ఆంధ్రజ్యోతి): ఏటా పంటలు పెట్టి నష్టపోతున్న అన్నదాతల్లో ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు ఆశలు రేపాయి. దీంతో అప్పులు చేసి, ఖరీఫ్ పంటల సాగుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. విత్తడమే తరువాయి. ఈ తరుణంలో వరుణుడు మొహం చాటేశాడు. జూన్ నెల మొత్తంగా పదును వాన కురువలేదు. జల్లులతో సరిపెట్టింది. అరకొర పదునులోనే అతి తక్కువగా పంటలు సాగు చేశారు. జూలై వచ్చినా వాన లేకపోవడంతో అన్నదాతలు దిగాలు చెందుతున్నారు. ఈసారి కూడా వర్షాభావ పరిస్థితులు తప్పవా.. అని వాపోతున్నారు. వాన లేక జిల్లాలో ఎటుచూసినా బీడే కనిపిస్తోంది.

పదును వాన లేక..


బోరుబావి కింద సాగుచేసిన పత్తిపంట

జిల్లాలో వేరుశనగ అత్యధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. దశాబ్దకాలంగా అతివృష్టి, అనావృష్టి కారణాలతో వేరుశనగ పంట దెబ్బతింటోంది. దీంతో రైతన్నలు నష్టపోతూ అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఈసారి ముందస్తు వర్షాలు.. అన్నదాతల్లో ఆశలు రేపాయి. ఆ తరువాత వాన లేకపోవడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. జూన్‌లో సాధారణ వర్షపాతం 55 మి. మీ, కాగా.. ఈసారి 15.4 మి.మీ, మాత్రమే కురిసింది. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 2.69 లక్షల హెక్టార్లు కాగా.. ఇప్పటివరకు 9,491 హెక్టార్ల లో వేరుశనగ, మొక్కజొన్న, పత్తిపంటలు పెట్టారు. వేరుశనగ సాధారణ సాగు విస్తీర్ణం 1.54లక్షల హెక్టార్లకుగాను 6,631 హెక్టార్లలో మాత్రమే పంట పెట్టారు. విత్తుకు రైతులు సర్వం సిద్ధం చేసుకుని, వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.

వర్షం కోసం ఎదురుచూస్తున్నా..



నాకున్న నాలుగెకరాల్లో ఏటా వేరుశనగ సాగు చేస్తున్నా. ఈసారి ముందస్తు వర్షాలు కురవడంతో పొలం దుక్కులు చేసుకున్నా. విత్తనం సిద్ధం చేసుకుని, వర్షం కోసం ఎదురుచూస్తున్నా.

-తిప్పేస్వామి, రైతు, బంగారుపాళ్యం

పంట దెబ్బతింటే రూ.70వేల దాకా నష్టం

గతేడాది ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు పడినా చివరలో వరుణుడు ముఖం చాటేయడంతో పంటలు దెబ్బతిని, నష్టపోయాం. ఈసారి ప్రారంభంలోనే వర్షాలు పడడంలేదు. రెండెకరాల్లో వేరుశనగకు సిద్ధం చేసుకున్నా. పంట వేశాక వర్షాభావంతో దెబ్బతింటే రూ.70వేలు నష్టం తప్పదు.

-మల్లికార్జున, రైతు, గౌడనకుంట

నెలాఖరు వరకు విత్తుకోవచ్చు

జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 2.69 లక్షల హెక్టార్లు కాగా.. ఇప్పటి వరకు 9,491 హెక్టార్లలో పంటలు వేశారు. నెలాఖరు వరకు పంటలు సాగు చేసుకోవచ్చు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- వైవీ సుబ్బారావు, వ్యవసాయశాఖ జేడీ

ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరగాలి: డీఎంహెచ్ఓ

డెంగీ మాసోత్సవం ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న డీఎంహెచ్ఓ, వైద్యులు, సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మడకశిర రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆటోలు, 108 వాహనాల్లో జరుగుతున్న ప్రసవాలపై డీఎంహెచ్ఓ డాక్టర్ ఫైరోజ్ బేగం స్పందించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాలకు స్పందించి, మడకశిర మండలం కదిరేపల్లి అర్బన్ హెల్త్‌సెంటర్‌లో బుధవారం సమీక్ష నిర్వహించారు. కాన్పులు ఆసుపత్రిలోనే జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ నెలంతా డెంగీ నివారణ మాసోత్సవం నిర్వహించాలని, ప్రజలకు డెంగీ గురించి అవగాహన పెంచాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మంజువాణి, డీసీహెచ్ఎస్ డాక్టర్ వీరమ్మ, ఎస్ఓ కళాధర్, అసిస్టెంట్ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మనాయక్, ఐదు మండలాల వైద్యులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

కటారుపల్లి వద్ద సంచరిస్తున్న జింక

నెమళ్ల నృత్యాలు..
కుందేళ్ల పరుగులు..
జింకల గెంతులతో..
అడవులు..
ఆనందవనాలుగా ఉండేవి..
పరచుకున్న పచ్చదనం..
వన్యప్రాణుల సందడితో..
ఆహ్లాదాన్ని పంచేవి..
అలాంటి అరణ్యాలు
కళ తప్పాయి..
మేత, నీరు లేని
ఎడారులవుతున్నాయి..
ఆకలిదప్పులతో
వన్యప్రాణులు..
మృతువాత
పడుతున్నాయి..

వన విలాపం..!

అడవుల్లో మేత, నీరు కరువు

అంతరించిపోతున్న వన్యప్రాణులు

పట్టించుకోని అటవీ అధికారులు

గాండ్లపెంట వద్ద సంచరిస్తున్న నెమళ్లు

గాండ్లపెంట, జూలై 2(ఆంధ్రజ్యోతి): అడవుల్లో మేత, నీరు దొరక్క వన్యప్రాణుల సంఖ్య తగ్గిపోతోంది. కనబడేది కష్టమవుతోంది. రెండేళ్ల క్రితం వరకు మండలంలో గుంపులు గుంపులుగా జింకలు, నెమళ్లు, కందేళ్లు తదితర వన్యప్రాణులు సంచరిస్తుండేవి. ఇప్పుడు కనిపించకుండా పోతున్నాయి. అడవులకు ఇష్టారాజ్యంగా నిప్పుపెట్టి, బుగ్గి చేస్తున్నారు. దీంతో వన్యప్రాణులకు మేత కరువవుతోంది. నీటి వనరులు కూడా దెబ్బతింటుండడంతో దప్పికతో వన్యప్రాణాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వేటగాళ్ల వలలకు చిక్కుతున్నాయి. ఇలా.. వన్యప్రాణాలు అంతరించిపోతుండడంతో వనాలు కళ తప్పుతున్నాయి. ఇప్పటికైనా వాటి సంరక్షణకు చర్యలు తీసుకోకపోతే.. రాబోయే రోజుల్లో వాటిని పుస్తకాల్లో చూసుకునే దుస్థితి దాపురిస్తుందని జంతు ప్రేమికులు అంటున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు.. అరణ్యాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలనీ, నిప్పుపెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ, వేటగాళ్లను కట్టడి చేయాలని వారు కోరుతున్నారు.

మెప్మాలో డిజిటల్ సేవలు

ఉమ్మడి జిల్లాకు 710 ట్యాబుల పంపిణీ

ఆన్‌లైన్‌లోనే రుణాల చెల్లింపు, రికవరీ, సంస్థాగత నిర్వహణ

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల నిర్వహణ...లావాదేవీలన్నీ పుస్తకాల్లో నమోదు చేసేవారు. ఎలాంటి అవకతవకలు జరిగినా పుస్తకం తెరిస్తేగాని తెలిసేది కాదు. ఇక ఆ పరిస్థితి ఉండదు. ఎస్‌హెచ్‌జీల నిర్వహణ మొత్తం ఆన్‌లైన్‌లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలలోని మెప్మాకు ట్యాబులు అందజేసింది. మహిళా సంఘాల సంస్థాగత నిర్మాణం, రుణాల చెల్లింపులు, రికవరీ మొత్తం ఆన్‌లైన్‌లోనే ఉండాలని ట్యాబులు పంపిణీ చేశారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని 12 మున్సిపాలిటీలలో మెప్మా సేవలు ఇక అన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, ఎస్‌హెచ్‌జీలకు అమలు చేస్తున్న పథకాలు మొత్తం ఈ ట్యాబులోనే ఉంటాయి. ట్యాబులో నాలుగు రకాల యాప్‌లు ఉంటాయి. ఎస్‌హెచ్‌జీల నిర్మాణం, కార్యక్రమాలు, రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను రూపొందించారు. ఇక పుస్తకాలు, పెన్నులతో రాసే పనిలేకుండా నేరుగా ట్యాబులో వివరాలు నమోదు చేయవచ్చు.

↑ మెప్మా కార్యాలయం, ట్యాబులు →

ఉమ్మడి జిల్లాకు 710 ట్యాబులు

ఉమ్మడి అనంతపురం జిల్లాకు 710 ట్యాబులు ప్రభుత్వం అందించింది. అనంతపురం నగరపాలక సంస్థకు 129, తాడిపత్రి 42, గుంతకల్లు 73, కళ్యాణదుర్గం 39, గుత్తి 29, రాయదుర్గం 42 మొత్తం అనంతపురం జిల్లా పరిధిలోని 6 మున్సిపాలిటీలకు గాను 357 మంది రిసోర్స్ పర్సన్ (ఆర్‌పీ)లు ఉన్నారు. ఇక సత్యసాయి జిల్లా పరిధిలో పుట్టపర్తి 25, హిందూపురం 81, కదిరి 50, ధర్మవరం 69, పెనుకొండ 22, మడకశిర 24 మంది మొత్తంగా 271 మంది రిసోర్స్ పర్సన్‌లు పనిచేస్తున్నారు. వీరితో పాటు కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీఓ) 51 మంది, 41 మంది సిబ్బంది మెప్మా పరిధిలోని 12 మున్సిపాలిటీలలో పనిచేస్తున్నారు. మొత్తం ఉమ్మడి జిల్లాలోని 12 మున్సిపాలిటీలలో 710 ట్యాబులు ఆర్‌పీలు, సీసీలు, సిబ్బందికి అందజేసి ఆన్‌లైన్ సేవలు చేపట్టేలా చర్యలు చేపడుతున్నారు. ఒక్కో ట్యాబు రూ.30వేలు చొప్పున మొత్తం 710కి గాను రూ.2.16కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ మున్సిపాలిటీల్లో 8,726 స్వయం సహాయక సంఘాలలో 87,260 మంది మహిళలు ఉన్నారు.

మెప్మా సమాచారమంతా ట్యాబులోనే..

మెప్మా పరిధిలోని సమాచారమంతా ప్రభుత్వం అందజేసిన ట్యాబులోనే ఉంటుంది. ఇక పెన్నూ, పేపర్‌తో అవసరం ఉండదు. మెప్మాలో ఉండే స్వయం సహాయక సంఘాల సంస్థాగత నిర్వహణ, రుణాల చెల్లింపులు, రికవరీ మొత్తం ఆన్‌లైన్‌లోనే ఉంటుంది. ఎక్కడి నుంచి ఏ సంఘానికి, ఏ సభ్యురాలికి సంబంధించిన విషయాన్నయినా ఆ ట్యాబులోనే చూడొచ్చు. ప్రతి సభ్యురాలు, సీఓ, ఆర్‌పీలు కచ్చితంగా ట్యాబు వినియోగంపై కనీస అవగాహన కలిగిఉండాలి.

-విశ్వజ్యోతి, పీడీ, మెప్మా, ఉమ్మడి అనంతపురం జిల్లా

అవకతవకలకు అవకాశం ఉండదు

గతంలో స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్లు రుణాలు తీసుకోవడంలోనూ, తిరిగి చెల్లింపుల్లోనూ పుస్తకాల్లో రాసేవారు. ఇక పుస్తకాలతో పని ఉండదు. ప్రతి అంశం ప్రభుత్వం ఇచ్చిన ట్యాబులోనే ఉంటుంది. లావాదేవీల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉండదు. ప్రతి విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసునే వెసులుబాటు ఉంటుంది. సమావేశాలు, ఇతర కార్యక్రమాలు, సభ్యురాళ్ల హాజరు నమోదు అంతా ట్యాబులో నమోదు చేయాల్సి ఉంటుంది.

-మనోప్రియ, సీఓ, మెప్మా, అనంత నగరపాలక సంస్థ

ట్యాబుతో చాలా ప్రయోజనాలు

ప్రభుత్వం ఇచ్చిన ట్యాబుతో చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇదివరకు ఆయా సంఘాలు, సభ్యుల వివరాలు పుస్తకాల్లో ప్రతి నెల రాయాల్సి ఉండేది. ఇందుకు గంటల కొద్ది సమయం కేటాయించాల్సి ఉండేది. ట్యాబులు ఇవ్వడంతో ఇక ఆ సమస్య ఉండదు. ట్యాబులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మెప్మా ద్వారా అందించే పథకాలు, వివిధ రకాల రుణాలు, పొదుపునకు సంబంధించిన వివరాలన్నీ ఉంటాయి. నేరుగా మహిళలకు తెలియజేయడానికి సులువుగా ఉంటుంది.

-నిర్మల, రిసోర్స్ పర్సన్, మెప్మా, అనంత నగరపాలక సంస్థ

మహిళల సొమ్ము పక్కదారి

(5వ పేజీ తరువాయి)

బయటపడుతున్నాయి. మహిళా సంఘాల సభ్యులకు తెలియకుండానే వారి పేరిట రుణాలు తీసుకున్న వైనాలు కూడా వెలుగులోకి వచ్చాయి. కొన్ని మహిళ సంఘాల సభ్యుల పేర్లతో తీసుకుని అధిక వడ్డీలకు ఇస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇచ్చిన వారికే పదేపదే రుణాలు ఇస్తూ అర్హత ఉన్నా కొన్ని సంఘాల సభ్యులకు గత ఆర్థిక సంవత్సరంలో ఒక్క పైసా రుణం ఇవ్వలేదు. 2023లో బుక్కపట్నం, కొత్తచెరువు, నల్లచెరువు, రేగాటిపల్లిలో స్త్రీనిధి రుణాలు మంజూరులో అక్రమాలు జరిగాయంటూ మహిళలు ఆందోళనలతోపాటు ఫిర్యాదులు చేశారు. జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఇలాంటి ఫిర్యాదు వస్తున్నా తొక్కిపెడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. పర్యవేక్షణ చేయాల్సిన కమ్యూనిటీ ఆర్గనైజర్లు(సీవో) కొంత మంది అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

రికవరీకి చర్యలేవీ..?

- బుక్కపట్నం మండలం మారాల క్లస్టర్ పరిధిలో కృష్ణాపురం, గూనిపల్లి యాదాలంకపల్లి, రామాసాగరం సీసీతండా పరిధిలోని సంఘాలకు సంబంధించి స్త్రీనిధి రుణాలు పక్కదారి పట్టాయి. 2017నుంచి 2022దాకా పనిచేసిన ఐకేపీ సీసీ ప్రసాద్ నిధులను దారి తప్పించినట్లు 2023 మార్చిలో వెలుగుచూసింది. మహిళా సంఘాల నుంచి చెక్కులు తీసుకుని రుణం కింద జమచేయకుండా దారి మళ్లించారు. స్త్రీనిధి మేనేజర్‌ను మచ్చిక చేసుకుని స్నేహితులు, తన వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో రూ.50.17 లక్షలు జమ చేసుకున్నాడు. ఆలస్యంగా తెలుసుకున్న మహిళా సంఘాల సభ్యులు ఇటీవల బుక్కపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదైనా రికవరీ మాత్రం కాలేదు.
- అదే ఏడాది కొత్తచెరువులో స్త్రీనిధి సొమ్మును యానిమేటర్లు, సీసీలు, కంప్యూటర్ అపరేటర్లు స్వాహా చేశారంటూ వెలుగు కార్యాలయం వద్ద మహిళ సంఘాల సభ్యులు ధర్నా చేశారు కొత్తచెరువులోని ఎనిమిది గ్రామ సంఘాల నుంచి రూ. 20 లక్షలు కాజేశారని ఆందోళనకు దిగారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు విచారణకు ఆదేశిస్తే కొంత సొమ్ము రికవరీ చేసి వదిలేశారు.
- బుక్కపట్నం, పెనుకొండ, నల్లచెరువు, కొత్తచెరువు మండలాల్లో చెల్లింపుల బకాయిలు భారీగా ఉన్నాయి. చేన్నేకొత్తపల్లి, ముదిగుబ్బ, నల్లమాడ, గోరంట్ల, కనగానపల్లితోపాటు పలు మండలాల్లో బకాయిలు రికవరీ చేయాల్సి ఉంది. ఇలా 32 మండలాల్లో రూ. 4.55 కోట్ల మేర రుణ బకాయిలు పేరుకుపోయాయి.

చర్యలు తీసుకున్నాం: నరసయ్య, పీడీ, డీఆర్‌డీఏ

జిల్లాలో స్త్రీనిధి రుణాలు పక్కదారి పట్టినట్లు సంఘాల సభ్యుల ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నాం. మహిళ సంఘాలకు ఇచ్చిన రుణాలను రికవరీ చేస్తున్నాం. ఇందుకోసం ప్రతి మంగళవారం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నాం. ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే విచారణ చేపట్టి అక్రమాలు జరిగినట్లు తేలితే క్రమ శిక్షణ చర్యలతో పాటు రికవరీ చేపడుతున్నాం. స్త్రీనిధి రుణాల మంజూరులో అర్హత ఉండి రుణం కావాలని అడిగిన ప్రతి మహిళ సంఘాల సభ్యులకు అందిస్తున్నాం.

అనంత ఉద్యాన ఉత్పత్తులకు భలే గిరాకీ

ఉద్యాన పరిశోధనాస్థానం ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం

మాట్లాడుతున్న ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం

అనంతపురం అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): అనంత ఉద్యాన ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గిరాకీ ఉందని రేకులకుంట ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణా కేంద్రంలో ఉద్యాన రైతులు, ఎఫ్‌పీఓలకు నాణ్యమైన ఉద్యాన ఉత్పత్తుల సాగు, పంటకోత తర్వాత పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. నాణ్యమైన ఉద్యాన పంటలను పండించడం ద్వారా ఇతర దేశాలకు ఎగుమతులు పెరుగుతాయన్నారు. తద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకుని, నాణ్యమైన ఉద్యాన ఉత్పత్తులను సాగు చేసుకోవాలన్నారు. పంటకోత తర్వాత తగిన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా ఎగుమతికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అపెడా ప్రాంతీయ అధికారి అశోక్, నాబార్డు డీడీఎం అనురాధ, ఉద్యాన ఏడీ దేవానంద్, హెచ్‌ఓ రత్నకుమార్, గ్రాంట్ థర్నటన్ భారత్ కంపెనీ స్టేట్ కమిటీ లీడర్ రామాంజులు, ఎఫ్‌పీఓలు, ఉద్యాన రైతులు పాల్గొన్నారు.

చీనీ టన్ను రూ.25వేలు

అనంతపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం చీనీకాయలు (గైరంగాలు) టన్ను గరిష్టంగా రూ.25వేలకు అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు. అలాగే కనిష్టంగా రూ.10వేలు, సరాసరి రూ.15వేలకు విక్రయాలు జరిగాయన్నారు. ఇక సీజనల్ రకం కాయలు టన్ను గరిష్టంగా 15వేలు, కనిష్టంగా రూ.3వేలు, సరాసరి ధర రూ.10వేలు పలికాయన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 727 టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.

తుంగభద్రకు జలకళ

ఆరు క్రస్ట్‌గేట్ల నుంచి 17,635 క్యూసెక్కులు నదిలోకి విడుదల



↑ నిండుకుండలా జలాశయం

రాయదుర్గం, జూలై 2(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర జలాశయం నుంచి అధికారులు బుధవారం నీటిని విడుదల చేశారు. డ్యాం గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 78.100 టీఎంసీలకు చేరాయి. డ్యాం భద్రత దృష్ట్యా ఈ ఏడాది 80 టీఎంసీలకు మించి నీటిని నిల్వ చేయవద్దని నిపుణులు సూచించడంతో అధికారులు ఆరు క్రస్ట్‌గేట్‌లను తెరిచారు. నదిలోకి 17,635 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ఠ నీటి మట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుతం 1625.20 అడుగుల వరకూ నీరు చేరింది. నీటి పారుదల సలహా మండలి తీర్మానం మేరకు కాలువలకు నీటి విడుదల ప్రక్రియ మంగళవారం నుంచి మొదలైంది. వివిధ సాగునీటి కాలువలకు 1,701 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాంలోకి 32,494 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. జలాశయం నీటి నిల్వలు గురువారం ఉదయానికి 80 టీఎంసీలు దాటే అవకాశం ఉండటంతో అధికారులు బుధవారం ఉదయం రెండు క్రస్ట్‌గేట్లను ఎత్తి.. తొలుత 4,680 క్యూసెక్కుల నీటిని నదికి వదిలారు. అనంతరం ఇన్‌ఫ్లో పెరుగుతుండడంతో సాయంత్రానికి నాలుగు గేట్లను రెండడుగుల మేరకు ఎత్తి 9,400 క్యూసెక్కుల నీరు నదికి వదిలారు. ఆ తరువాత మరో రెండు గేట్లను ఎత్తారు. మొత్తంగా ఆరు క్రస్ట్ గేట్‌ల నుంచి 17,635 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

భద్రతకు ప్రాధాన్యం

తుంగభద్ర జలాశయం ఎగువ పరివాహక ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇన్‌ఫ్లో పెరుగుతూ వచ్చింది. గత ఏడాది 19వ క్రస్ట్‌గేట్ కొట్టుకుపోయాక మిగిలిన క్రస్ట్‌గేట్‌ల పరిస్థితిని కేంద్ర జల సంఘం నిపుణులు పరిశీలించారు. డ్యాం భద్రత దృష్ట్యా ఈ ఏడాది నీటి నిల్వలను 80 టీఎంసీలకు పరిమితం చేయాలని సూచించారు. తాజా నిల్వలు, వరదల నేపథ్యంలో డ్యాం అధికారులు ముందు జాగ్రత్తగా నీటిని నదికి వదులుతున్నారు. జలాశయం భద్రతపై గట్టి నిఘా పెట్టారు. సాధారణంగా జలాశయం నుంచి ఆగస్టులో నదికి నీటిని వదిలేవారు. కానీ ఈ ఏడాది క్రస్ట్‌గేట్‌లపై ఒత్తిడి ఉండకూడదని నెలరోజుల ముందే నీటిని వదులుతున్నారు. జలాశయం చరిత్రలో ఇంత ముందస్తుగా నదికి నీరు వదిలిన సందర్భాలు లేవని బోర్డు అధికారులు అంటున్నారు. ఎల్‌బీఎంసీ, ఎల్లెల్సీ, హెచ్చెల్సీ లాంటి ప్రధాన కాలువలకు ఇప్పటి వరకు నీటిని విడుదల చేయలేదు. ఆ కాలువల మరమ్మతుల నేపథ్యంలో తాత్కాలికంగా ఆలస్యం చేస్తున్నారు. ఈ నెల 10 తేదీ నాటికి కాలువలకు చిన్నపాటి మరమ్మతులన్నీ పూర్తి అవుతాయి. దీంతో అప్పటివరకు జలాలను నదికి వదలాల్సిన పరిస్థితి ఏర్పడింది. 10వ తేదీ నుంచి హెచ్చెల్సీతో పాటు ఎల్లెల్సీకి కర్ణాటక వాటా నీటిని వదలాలని నిర్ణయించారు.

న్యాక్ సెంటర్‌లో ఉచిత శిక్షణ

గుంతకల్లు టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని న్యాక్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, అసిస్టెంట్ సర్వేయర్ కోర్సులలో ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని న్యాక్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందురాజులు బుధవారం ప్రకటనలో తెలిపారు. మూడు నెలలు ఉచిత శిక్షణ, వసతి సదుపాయం కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం ప్రభుత్వ గుర్తింపు సర్టిఫికెట్ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 7013858450, 8555841466 నంబర్లలో సంప్రదించాలన్నారు.

చిరు జల్లులు

అనంతపురం అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం చిరుజల్లులు పడ్డాయి. అనంతపురం, గార్లదిన్నె, కూడేరు, తాడిపత్రి, పుట్లూరు, గుడిబండ, మడకశిర తదితర మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి. మిగిలిన పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమైనా వర్షం పడలేదు.

గుడిబండలో కురుస్తున్న వర్షం

ఎమ్మెల్యే V/S టూమెన్ కమిటీ

- శింగనమల టీడీపీలో భగ్గుమన్న విభేదాలు
- మండల కమిటీల ఎన్నికలలో వాగ్వాదం

అనంతపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): శింగనమల టీడీపీలో విభేదాలు భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యుల వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతపురం ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం నియోజకవర్గం లోని ఆరు మండలాలకు సంబంధించిన టీడీపీ ముఖ్య నాయకులతో పార్టీ కమిటీ విభాగం ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ, ద్విసభ్యకమిటీ సభ్యులు ఏడీసీసీబీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, పార్టీ నియోజకవర్గం పరిశీలకులు పర్విన్‌తాజ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ లింగారెడ్డి, జిల్లా టీడీపీ అధికారప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరు మండలాలకు సంబంధించి నూతన మండల కన్వీనర్లు, అనుబంధ కమిటీలపై మాట్లాడారు. అనంతరం మండల కన్వీనర్ల ఎంపిక ప్రక్రియపై గురువారం ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అంతకుముందు నియోజకవర్గంలో చాలా చోట్ల డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల ఎంపిక బాగాలేదని, కొన్ని చోట్ల మార్పులు చేయాలని టూమెన్ కమిటీ వర్గం నాయకులు ఎమ్మెల్యేను కోరారు. అన్ని మండలాల్లో డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లను భర్తీ చేసిన తరువాత సమావేశం పెట్టాలని ఎమ్మెల్యేను కోరారు. ఇదివరకే హామీ ఇచ్చినా పదేపదే అడగడం ఏమిటని టూమెన్ కమిటీ వర్గంపై ఎమ్మెల్యే మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా ఇలా ప్రశ్నించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే ప్రతిసారి అలా మాట్లాడటం సరికాదని ఏడీసీసీబీ చైర్మన్ కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, రామలింగారెడ్డి ఆక్షేపించారు. ఆమె నియోజకవర్గానికి ఎమ్మెల్యే అన్న విషయం మరిచి మాట్లాడితే ఎలా అంటూ బయటికి వచ్చేశారు. ఆగ్రహంతో ఉన్న ఇరువర్గాల వారు ఆర్‌అండ్‌బీ అతిథిగృహం బయట వాగ్వాదానికి దిగారు. పార్టీ పరిశీలకులు పర్విన్‌తాజ్ జోక్యం చేసుకుని ఇరు వర్గాలకు నచ్చజెప్పి, కమిటీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.

ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద టీడీపీ వర్గాల వాగ్వాదం

దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

తిరుపతి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా నడిచే ఎస్వీవెటర్నరీ వర్సిటీ పరిధిలోని యానిమల్ హజ్బెండరీ పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 7వతేది వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవి కుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ, అనుబంధ కళాశాలలో రెండేళ్ల కాలవ్యవధితో ఆంగ్లమాధ్యమంలో ఆఫర్ చేసే ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు. వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ 'ఎస్వీవీయూ.ఈడీయూ.ఇన్'ని సంప్రదించాలని కోరారు.

ఈఈ బాధ్యతల స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ పీఐయూ ఈఈగా నవీన్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లాలో పీఆర్ఐ డీఈఈగా ఉన్న ఆయన్ను క్లియర్ వేకెంట్ ఉన్న అనంతపురం పీఐయూ ఇన్‌చార్జి ఈఈగా నియమించారు. ఈ నెలలోనే పదోన్నతుల ప్రక్రియలో భాగంగా రెగ్యూలర్ ఈఈ గా నవీన్‌కుమార్‌నే నియమించే అవకాశం ఉన్నట్లు కార్యాలయ వర్గాల సమాచారం.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

గుత్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): గుత్తి జీఆర్పీ పరిధిలోని నక్కనదొడ్డి తిమ్మనచెర్ల రైల్వే స్టేషన్ల మధ్య రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్ఐ నాగప్ప తెలిపారు. మృతుడి వయస్సు దాదాపు 45 సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతదేహాన్ని గుత్తిప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బోన్ క్యాన్సర్‌తో బీటెక్ విద్యార్థి మృతి

విష్ణువర్ధన్ (ఫైల్)

ధర్మవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాంనగర్‌కు చెందిన బీటెక్ విద్యార్థి విష్ణువర్ధన్ (19) బోన్ క్యాన్సర్‌తో బాధపడుతూ బుధవారం మరణించాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. రాంనగర్‌కు చెందిన బద్దెల శోభన్‌బాబు, లక్ష్మి దంపతులు కూలిమగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వీరి కుమారుడు విష్ణువర్ధన్ బోన్ క్యాన్సర్‌తో బాధపడుతుండేవాడు. ఐదేళ్ల క్రితం ఆపరేషన్ చేయించారు. నయమైన వ్యాధి ఈ ఏడాది ఫిబ్రవరిలో తిరగబెడింది. బెంగళూరులోని ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి విష్ణువర్ధన్ మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. విష్ణువర్ధన్ రాయలసీమలోని ఓ ప్రైవేటు కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం పూర్తి చేశాడు.

మహిళ అదృశ్యం

మల్లీశ్వరి

తనకల్లు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పూలకుంటపల్లికి చెందిన మల్లీశ్వరి కనిపించకుండా పోయింది. ఆమె తల్లి రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మల్లీశ్వరిని నాలుగేళ్ల క్రితం కర్ణాటకలోని చింతామణి తాలూకా బీముగానిపల్లికి చెందిన వ్యక్తికిచ్చి వివాహం చేశారు. వీరికి కుమారుడు ఉన్నాడు. మల్లీశ్వరి నెల రోజుల క్రితం పుట్టినింటికి వచ్చింది. గతనెల 12న ఆరోగ్యం బాగాలేదని ఆస్పత్రిలో చూపించుకోవడానికి అన్నమయ్య జిల్లాలోని మొలకలచెరువుకు వెళ్లింది. తర్వాత తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితులను విచారించినా ఆచూకీ దొరకలేదు. దీనిపై అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

యువతుల మిస్సింగ్‌పై సిట్ వేయాలి

డీఎస్పీకి ఎన్ఎఫ్ఐడబ్ల్యూ వినతి

అనంతపురం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో యువతులు ఎక్కువగా అదృశ్యమవుతున్నారని దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నియమించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) నేతలు.. అనంతపురం డీఎస్పీ శ్రీనివాసులురావును కోరారు. బుధవారం ఆ సంఘం నేతలు డీఎస్పీని కలిశారు. నేతలు పద్మావతి, లక్ష్మి యశోద, అరుణ మాట్లాడుతూ.. కొంతకాలంగా అనేక పోలీస్ స్టేషన్ల పరిధిలో యువతుల మిస్సింగ్ కేసులు నమోదవుతున్నాయన్నారు. నగరంలో మహిళల భద్రతపై అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. ఈ మిస్సింగ్ కేసులపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. దీనిపై సిట్ వేయాలని కోరారు. ఈ మేరకు డీఎస్పీకి వినతిపత్రం అందించారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

గోరంట్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): కంటైనర్ లారీ ఢీకొనడంతో యువకుడి మృతిచెందాడు. మండలంలోని కదిరి ప్రధాన రహదారిపై కసిరెడ్డిపల్లి సమీపంలో బుధవారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. కదిరివైపు నుంచి కంటైనర్ లారీ పెనుకొండవైపు వెళ్తుండగా కసిరెడ్డిపల్లి సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని ఢీకొని వెళ్లిపోయింది. అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. అతడి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు సీఐ శేఖర్ ఆధ్వర్యంలో కంటైనర్ లారీని పాలసముద్రం క్రాస్‌రోడ్డు వద్ద పట్టుకుని దర్యాప్తుచేస్తున్నారు.

మాజీ వలంటీర్ మోసం

జనాభా లెక్కల పేరుతో రూ.10వేలు కొట్టేసిన వైనం

యాడికి, జూలై 2(ఆంధ్రజ్యోతి): జనాభా లెక్కల కోసం వచ్చానని చెప్పి ఓ దుండగుడు వేలి ముద్రల ద్వారా మహిళ ఖాతా నుంచి రూ.పదివేలు కాజేసిన సంఘటన యాడికిలో జరిగింది. కొండకింద వీధికి చెందిన బాధిత మహిళ మక్కల జయమ్మ తెలిపిన మేరకు... బుధవారం ఉదయం 8:30గంటల సమయంలో మాజీ వలంటీర్ ఇంటివద్దకు వచ్చి జనాభా లెక్కల కోసం వచ్చినట్లు చెప్పాడు. కుటుంబ సభ్యుల వివరాలు, తన బ్యాంక్ ఖాతా వివరాలు తెలుసుకున్నాడని బాధితురాలు తెలిపారు. వేలిముద్రలు తీసుకుని దుండగుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడన్నారు. ఇదంతా అనుమానంగా అనిపించడంతో బ్యాంక్ వద్దకు వెళ్లి వివరాలు చూసుకుంటే మాజీవలంటీర్ వేలిముద్ర వేయించుకున్న సమయంలోనే రూ.10వేలు డ్రా చేసినట్లు బ్యాంక్‌లో చెప్పారని బాధితురాలు వాపోయారు. ఆ మాజీ వలంటీర్ ఇంటివద్దకు వెళితే లేడని, అతడి ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ ఉందని తెలిపారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన జయమ్మ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అదానీ పవర్ ప్రాజెక్టు వద్ద ఘర్షణ

తాడిమర్రి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల సరిహద్దులో నిర్మాణంలో ఉన్న అదానీ పవర్ ప్రాజెక్టు వద్ద కడప జిల్లా లింగాల మండలం పార్నపల్లికి చెందిన ఇరువర్గాల వారు పరస్పరం దాడులు చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పార్నపల్లికి చెందిన వైసీపీ నాయకుడు అశోక్.. తాడిమర్రి మండల వాసులతో కలిసి అదానీ పవర్ ప్రాజెక్టులో కాంట్రాక్టు పనులు చేస్తున్నాడు. పార్నపల్లికి చెందిన ధనుంజయ, పుల్లానాయుడుతో పాత కక్షలు ఉన్నాయి. ఈనేపథ్యంలో మంగళవారం సాయంత్రం పవర్ ప్రాజెక్టు వద్ద ఇరువర్గాల వారి మధ్య వాగ్వాదం తలెత్తింది. దీంతో పరస్పరం దాడులు చేసుకున్నారు. అశోక్ గాయపడ్డాడు.అశోక్ ఫిర్యాదు మేరకు ధనుంజయ, పుల్లానాయుడు, శ్రీనివాసులు, ఎం.శ్రీనివాసులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణవేణి తెలిపారు.

ఓటు హక్కు నమోదు చేసుకోండి

కొత్తచెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక హజరత్ మస్తాన్‌వలీ దర్గా కమిటీ ఎన్నికలకు సంబంధించి ముస్లింలు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వక్ఫ్‌బోర్డు అధికారులు బుధవారం ప్రకటనలో తెలిపారు. జామియా మసీదు, జుమ్మామసీదు, హజరత్ మస్తాన్‌వలీ దర్గా మసీదులో నమోదు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ముస్లిం అర్హుడన్నారు. ఈనెల 21వతేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఆంధ్రజ్యోతి
ద్వారా మిమ్ములను అభిమానించే వారికి శ్రేయోభిలాషులకు, మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేయండి.
Advertisements
జన్మదిన వేడుకలు | వివాహ శుభాకాంక్షలు
విదేశీయాన శుభాకాంక్షలు | స్వదేశాగమన శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు | మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి
యాడ్స్ డిపార్ట్‌మెంట్ :
99854 11165, 99854 11179, 9900167475,
ప్రతి ప్రకటనలపై GST 5% వర్తించబడును.
అనంతపురం : 99854 10956, 99854 01208, 99854 01251, 99854 03749, 77804 27767
గుంతకల్లు : 89195 18075,
హిందూపురం : 97036 18698,
లేదా మీ సమీప ఆంధ్రజ్యోతి ఏజెంట్‌ను సంప్రదించండి.

ఇండస్ట్రీ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు

జేఎన్‌టీయూ వీసీ సుదర్శన్‌రావు

అడ్వెంట్ గ్లోబల్ ఫౌండేషన్‌తో ఎంఓయూ

ఎంఓయూ కుదుర్చుకుంటున్న జేఎన్‌టీయూ వీసీ తదితరులు

అనంతపురంరూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నతమైన పారిశ్రామిక నైపుణ్యాలను పెంచుకుని, ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని జేఎన్‌టీయూ వీసీ సుదర్శన్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అడ్వెంట్ గ్లోబల్ ఫౌండేషన్‌తో సెంటర్ ఫర్ ఫ్యూచర్ స్కిల్స్ ఎస్టాబ్లిష్ చేయడానికి జేఎన్‌టీయూ బుధవారం ఎంఓయూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈసందర్భంగా జేఎన్‌టీయూ వీసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోందన్నారు. విద్యార్థులకు క్వాంటమ్ కంప్యూటింగ్‌లో తర్ఫీదు ఇవ్వటానికి ఈ అవగాహన ఒప్పందం దోహద పడుతుందన్నారు. ఈ ఒప్పందం అనుబంధ కళాశాలలతోపాటు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎంఓయూలో ఎస్ఎస్‌డీసీ, అడ్వాన్స్ లేబొరేటరీస్, డ్రోన్ కిట్స్, ఐఓటి, అటానమస్ సిస్టమ్స్, క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన ల్యాబ్స్‌ను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, కిశోర్, వర్సిటీ ఓఎస్‌డీ ఆచార్య దేవన్న, డైరెక్టర్లు, సత్యనారాయణ, భానుమూర్తి, వైశాలిగోస్పాడే, సుబ్బారెడ్డి, సుజాత, పద్మసువర్ణ, కిరణ్మయి, నాగప్రసాద్‌నాయుడు, ఈశ్వర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, సురేష్‌బాబు, జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వసుంధర తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లు వద్దు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్

క్యూఆర్ కోడ్ పత్రికలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

అనంతపురం టౌన్, జూలై2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ డిమాండ్ చేశారు. విద్యుత్ ధరల పెంపు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ ప్రజలు తమ వ్యతిరేకతను చాటేందుకు రూపొందించిన క్యూఆర్ కోడ్‌లను బుధవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. రాంభూపాల్ మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి రాకముందు స్మార్ట్ మీటర్లు పెట్టబోమనీ, ట్రూఅప్ చార్జీలు, సెకీ ఒప్పందాన్ని రద్దు చేస్తామని హామీలు ఇచ్చారన్నారు. అధికారం చేపట్టాక వాటిని విస్మరించడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా హామీలు నెరవేర్చాలనీ, లేనిపక్షంలో ప్రజలందరినీ కలుపుకుని ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, నాగేంద్రకుమార్, చంద్రశేఖర్ రెడ్డి, నగర కార్యదర్శి రామిరెడ్డి పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే ఉద్యోగాలు ఊడుతాయ్..!

బదిలీలపై సిబ్బందికి డీపీఓ వార్నింగ్

అనంతపురం న్యూటౌన్, జూన్2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గ్రేడ్-5 కార్యదర్శులు, గ్రేడ్-6 డిజిటల్ అసిస్టెంట్స్ బదిలీలలో అక్రమాలకు పాల్పడితే ఉద్యోగాలు ఊడుతాయని డీపీఓ నాగరాజనాయుడు హెచ్చరించారు. బదిలీలపై తన కార్యాలయంలో బుధవారం సుదీర్ఘంగా సమీక్షించారు. బదిలీల జాబితాలో లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. నాయకుల నుంచి సిఫార్సుల నేపథ్యంలో డీపీఓపై ఒత్తిడి పెరిగినట్లు తెలిసింది. ఉన్నతాధికారుల అనుమతితో, ముఖ్యమైన సిఫార్సులపై నిర్ణయం తీసుకుంటానని ఆయన చెప్పినట్లు సమాచారం. డీపీఓ కార్యాలయానికి బుధవారం సైతం సిబ్బంది తమ సమస్యలు చెప్పుకోవడానికి క్యూ కట్టారు. డీపీఓ అందుబాటులో ఉండటంతో కొందరు కలిసి, సమస్యలు చెప్పుకున్నారు. కొన్నింటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, మరికొన్నింటిని సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. బదిలీల జాబితా గురువారం సిద్ధమయ్యే అవకాశం ఉంది.

అప్పులు ఎక్కువై..

భార్యతో గొడవపడి..!

ధర్మవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రియాంక నగర్‌కు చెందిన లింగారెడ్డి(48) అనే వ్యక్తి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వన్‌టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపిన మేరకు, లింగారెడ్డి వంట పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆయనకు అప్పులు ఎక్కువై, వాటిని ఎలా తీర్చాలో తెలియక ఒత్తిడికి లోనయ్యాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. అప్పుల విషయంలో భార్య లక్ష్మీదేవితో బుధవారం సాయంత్రం గొడవపడ్డాడు. విచక్షణ కోల్పోయి, ఆమె తలపై కర్రతో కొట్టాడు. తీవ్రంగా గాయపడిన లక్ష్మీదేవి, అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో చనిపోయిందని భయపడ్డాడు. ఈ క్రమంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లక్ష్మీదేవి పరిస్థితి విషమంగా ఉండటంతో కుమారుడు అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

చంపేసేటోడే..!

అనంతపురం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కట్టుకున్న భార్యను చంపేందుకు ప్రయత్నించాడు భర్త. చున్నీతో గొంతు బిగించి, విష రసాయనం తాగించే ప్రయత్నం చేశాడు. ఇరుగూ పొరుగు గమనించి అడ్డుకోవడంతో ఆమె ప్రాణాలతో బయట పడ్డారు. స్థానికులు తెలిపిన మేరకు, భవానీ నగర్‌కు చెందిన ధనలక్ష్మీతో మునీంద్రకు 20 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ముగ్గురు కూతుళ్లు. మునీంద్ర తన భార్యతో తరచూ గొడవ పడేవాడు. వివాదం ముదిరి, బుధవారం ఆమెను చంపబోయాడు. స్థానికులు అడ్డుకుని, ఆమెను వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాధితురాలు చికిత్స పొందుతున్నారు. ఔట్ పోస్ట్ పోలీసులు వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

మెడికల్ కాలేజీ అకౌంటెంట్ అరెస్టు

అనంతపురం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): అనంతపురం మెడికల్ కాలేజీ అకౌంటెంట్ ఓబులేశ్వరి(43) అలియాస్ వాణిని టూటౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌లో మెస్ కోసం విద్యార్థులు చెల్లించిన ఫీజులు దుర్వినియోగం కావడంతో పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. విద్యార్థి సంఘాల నేతలు ధర్నాలు చేయడం, వివాదం ముదరడంతో వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర అధికారులు వచ్చి విచారించారు. సుమారు రూ.26 లక్షలు కాజేశారని గత నెలలో అప్పటి ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నిందితురాలైన అకౌంటెంట్‌ను అరెస్టు చేశామని టూ టౌన్ సీఐ శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.

రూ.వంద కోసం కత్తితో దాడి

గాయపడిన నరసింహులు

నంబులపూలకుంట, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో రూ.వంద అప్పు చెల్లించే విషయమై బుధవారం కత్తితో దాడి చేశాడు. బాధితుడు నరసింహులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చీమలచెరువు పల్లికి చెందిన రవీంద్రారెడ్డి ఓ మహిళ వద్ద రూ.వంద అప్పు తీసుకున్నాడు. రవీంద్రారెడ్డి, నరసింహులు బుధవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళ అప్పు విషయం ప్రస్తావనకు వచ్చింది. 'అప్పు చెల్లించావా' అంటూ రవీంద్రారెడ్డిని నరసింహులు అడిగాడు. దీంతో ఆగ్రహం చెందిన రవీంద్రారెడ్డి సమీపంలోనే ఉన్న దుకాణంలో కత్తి కొనుగోలు చేసి, తీసుకొచ్చి గొంతుపై దాడిచేసి, గాయపరిచాడు. ఇరువురు పోలీసు స్టేషన్‌కు వెళ్లాడు. గాయపడిన నరసింహులును అన్నమయ్య జిల్లా కేంద్రానికి ప్రైవేటు వాహనంలో తరలించారు. రవీంద్రారెడ్డి పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

ఆర్ఎస్‌కే సిబ్బంది బదిలీ ఉత్తర్వులు జారీ

అనంతపురం అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే వ్యవసాయ, అనుబంధ శాఖల సిబ్బందికి బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలో 250 మంది విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, 315 విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు, 110 మంది పశుసంవర్ధక శాఖ సహాయకులకు బదిలీ చేశారు. తక్షణమే కొత్త స్థానాల్లో చేరాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

మద్యం దుకాణానికి ఒక్కటే దరఖాస్తు

అనంతపురం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గీత కార్మికులకు రిజ్వర్ చేసిన నాలుగు మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానించగా ఒక్క దుకాణానికి మాత్రమే వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారులు తెలిపారు. జిల్లాలో రాయదుర్గం రూరల్ మండలంలో గౌండ్ల కులస్థులకు, డీ హీరేహాళ్ మండలంలో గౌడ కులస్థులకు, గుత్తి రూరల్ మండలంలోని గౌడ్ కులస్థులకు, కంబదూరు మండలంలో ఈడిగ కులస్థులకు మద్యం షాపులు రిజర్వ్ చేశారు. వాటిని గత నెల 30 వరకూ ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గుత్తి రూరల్ మండలంలోని షాపునకు ఒక దరఖాస్తు మాత్రమే వచ్చింది. పోటీలేకపోవడంతో దరఖాస్తు చేసిన గొల్లపల్లి రాముకు షాపు నిర్వహణకు లైసెన్సు మంజూరు చేసినట్లు తెలిపారు. మిలిగిన మూడు షాపులకు ఎలాంటి దరఖాస్తులు రాలేదు. వీటికి త్వరలో మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్‌మోహన్‌రెడ్డి తెలిపారు.

లైసెన్స్‌డ్ దుకాణాల్లోనే మద్యం కొనాలి

ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి

అనంతపురం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే మద్యం కొనాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి బుధవారం ప్రకటనలో సూచించారు. లైసెన్స్ లేని, అనధికార వ్యక్తుల ద్వారా మద్యం కొనడం ప్రమాదకరం అన్నారు. పెళ్లిళ్లు, పార్టీలు, ఇతర సామూహిక వేడుకలకు మద్యం తక్కువ ధరకు విక్రయిస్తామంటూ మోసం చేసే అవకాశం ఉందన్నారు. అలాంటి వారు విక్రయించే మద్యం నకిలీదయ్యే అవకాశం ఉందన్నారు. నాణ్యతలేని, నకిలీ మద్యం వల్ల ప్రాణాలకే ప్రమాదమన్నారు. ఎవరైనా, ఎక్కడైనా అనుమానితులు ఇలా వ్యవహరిస్తుంటే... ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. టోల్ ఫ్రీ పంబర్ 14405కిగానీ, జిల్లా ఎక్సైజ్ అధికారికి 9989628308 నంబరులోగానీ ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు.

మొబైల్ టవర్లు ఏర్పాటు చేయండి

జియో సీఈఓకు మంత్రి లేఖ

ధర్మవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో నెట్‌వర్క్ లోపాలున్న గ్రామాల్లో మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలని జియో సీఈఓకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ముదిగుబ్బ, ధర్మవరంరూరల్ మండలాల్లోని 24 గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్య ఉందనీ, ఫలితంగా విద్య, అత్యవసర వైద్యం, డిజిటల్ సేవలు, ఈ-గవర్నెన్స్ వంటి ప్రాథమిక అవసరాలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంత్రి లేఖలో ప్రస్తావించారు. ఆయా గ్రామాలకు నెట్‌వర్క్ కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

డీఈఓ ప్రసాద్‌బాబు

అనంతపురం విద్య, జూలై2 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి ఉత్తమ అవార్డుల కోసం 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి టీచర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ ప్రసాద్‌బాబు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈఅవార్డులకు అన్ని యాజమాన్యాలకు చెందిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ అర్హులే అన్నారు. దరఖాస్తుకు సంబంధించి కేంద్రమంత్రిత్వ శాఖ పొందుపరిచిన మార్గదర్శకాలను డీఈఓ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ప్రశాంతంగా సమగ్రశిక్ష బదిలీలు

అనంతపురం విద్య, జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్రశిక్ష పరిధిలో బదిలీల పక్రియ ప్రశాంతంగా ముగిసింది. అందులో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న సీఆర్‌టీలు, సీఆర్‌పీలు, ఆపరేటర్లు, వాచ్‌మెన్‌కు బుధవారం మ్యూచువల్, రిక్వెస్ట్ బదిలీలు చేపట్టారు. సమగ్రశిక్ష కార్యాలయంలో ఏపీసీ శైలజ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. కోరుకున్న ప్లేస్‌లు వచ్చినవారు ఆనందంగా వెళ్లారు. చాలా మంది సిబ్బంది దరఖాస్తు చేసుకున్న ప్లేస్‌లు లేకపోవడంతో నాట్ ఆప్టెడ్ ఇచ్చి వెళ్లడం కనిపించింది. అలా కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో జీసీడీఓ కవిత, అసిస్టెంట్ సీఎంఓ ఫణిరాజ్, సూపరింటెండెంట్ ఇక్బాల్ పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలల బంద్

అధికారుల ఏకపక్ష ధోరణికి నిరసన: పుల్లారెడ్డి

పెనుకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రై వేట్ విద్యాసంస్థల సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ పుల్లారెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి గురువారం తెలిపారు. సరైన ధ్రువీకరణ లేని ఫిర్యాదుల ఆధారంగా షోకాజ్ నోటీసులు జారీచేయడం, గుర్తింపు రద్దు చేస్తామని బెదిరించడం, పక్షపాత ధోరణితో తనిఖీలు చేయడాన్ని నిరసిస్తూ బంద్ పాటిస్తున్నట్లు తెలిపారు.

మేము పాల్గొనం: ఏడీపీఎస్ఏ

అనంతపురం విద్య, జూలై2 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి కొన్ని సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం చేపడుతున్న బంద్‌లో తాము పాల్గొనడంలేదని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్(ఏడీపీఎస్ఏ) నాయకులు పేర్కొన్నారు. కమలానగర్‌లోని జిల్లా కార్యాలయంలో సంఘం నేతలు బుధవారం సమావేశమై చర్చించారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గంగాధర్, జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఉమ్మడి జిల్లాల సీఆర్ఓ రవిచంద్రారెడ్డి తదితరులు మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండానే బంద్‌కు పిలుపునివ్వడం సరికాద న్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందన్నారు. అందుకే గురువారం జరిగే పాఠశాలల బంద్‌లో ఏడీపీఎస్ఏ పాల్గొనడంలేదన్నారు. పాఠశాలలు యథాతథంగా నిర్వహించాలని వారు కోరారు. సమావేశంలో ఏడీపీఎస్ఏ నాయకులు రామచంద్ర, చంద్రశేఖరరెడ్డి, భాస్కరరెడ్డి, శ్రీవాత్సవ, జానకీరామ్, రఫీ, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ సమస్యలు పరిష్కరించండి: యూటీఎఫ్

అనంతపురం విద్య, జూలై2(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పీఎఫ్ ఖాతాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి జయచంద్రా రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి తదితరులు జడ్పీ పీఎఫ్ అకౌంట్ ఆఫీసర్‌ను బుధ వారం కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయుల పీఎఫ్ సొమ్ము, పేస్లిప్పులు 2021వరకు మాత్రమే అప్డేట్‌లో ఉన్నాయని, అవికూడా ఒక్కోసారి డిస్‌ప్లే కావడం లేదన్నారు. చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలో 2025వరకు అన్నీ సక్రమంగా ఉన్నాయన్నారు. ఈ జిల్లాలో కూడా ఉపాధ్యాయుల పీఎఫ్ సొమ్మును ఖాతాల్లోకి పూర్తి స్థాయిలో జమ చేసి అప్డేట్ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. దీంతో ఉద్యోగ విరమణ పొందిన టీచర్లు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆమేరకు అకౌంట్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు.

మల్టీ డే క్రికెట్ పోటీల్లో చిత్తూరుకు ఆధిక్యం

శశాంక్ శ్రీవత్స | దీపన్‌సాయినాథ్ | సూర్యచరణ్

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మల్టీ వన్డే క్రికెట్ పోటీల్లో చిత్తూరు జట్టు ఆధిక్యంలో నిలిచింది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీ వన్డే క్రికెట్ పోటీల్లో భాగంగా బుధవారం స్థానిక రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో చిత్తూరు, కడప జట్లు తలపడ్డాయి. మొదటి ఇన్నింగ్స్‌లో కడప 38.4 ఓవర్లలో 125పరుగులకు ఆలౌట్ అయ్యింది. చిత్తూరు బౌలర్లు సూర్యచరణ్, దీపన్‌సాయినాథ్ చెరో ఐదు వికెట్లు పడగొట్టారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన చిత్తూరు 33ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 194పరుగులు చేసింది. బ్యాటర్లు శశాంక్‌శ్రీవత్స 104, జ్ఞానేశ్వర్ 89పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. అనంతపూర్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో కర్నూలు-నెల్లూరు జట్లు తలపడ్డాయి. మొదటి ఇన్నింగ్స్‌లో కర్నూలు 70 ఓవర్లలో 8వికెట్లకు 208పరుగులు చేసింది. బ్యాటర్లు సంజయ్‌నాయుడు 85, సూర్యతేజ 61పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లు సాత్విక్ 3వికెట్లు, నారాయణ 2వికెట్లు తీశారు. జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి పోటీలను పర్యవేక్షించారు.

ఫెన్సింగ్ పోటీల్లో జిల్లాకు పతకాల పంట

పతకాలు సాధించిన విజేతలతో సభ్యులు, కోచ్‌లు

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో జిల్లాకు భారీగా పతకాలు దక్కాయి. ఇటీవల విజయవాడలో జరిగిన ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు 18పతకాలు సాధించారు. అండర్-10 విభాగంలో సాద్విన్, ఆర్య, మోహన్‌కృష్ణ, గౌతమ్‌కృష్ణ, చైత్ర, అన్విత‌భాయ్, అన్వి చౌదరి విజేతలుగా నిలిచారు. అండర్-12లో అబ్దుల్లా, దుర్గావియాన్ యాదవ్, జస్వంత్‌రెడ్డి, బాబాఫకృద్దీన్, ఫణికుమార్, జావీద్, ముక్తామేక, వీక్ష, లిఖితభాయిలు విజేతలుగా నిలిచి పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మురళీకృష్ణ, పుష్పావతి, ఖేలో ఇండియా కోచ్ లక్ష్మి, కోచ్ రాహుల్‌లు అభినందించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు ఈనెల 5, 6, 7 తేదీల్లో మహారాష్ట్రలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్‌క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్‌డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ.సంప్ర॥ 7382114647
AJA- 237895

ఉచిత విద్యావకాశాలు
ఇంటర్‌పాస్ స్టూడెంట్స్‌కి B.Sc (Nursing). B.Sc (MLT),BPT (ఫిజియోథెరపీ) GNM (Nursing) DMLT (బ్లడ్‌టెస్ట్ కోర్సు) Goverment సీట్స్‌కి అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫ్రీ ఎడ్యుకేషన్ మరియు ఫ్రీ హాస్టల్ కలదు. సంప్ర: జి.మురళి,అనంతపురం సెల్ :9030661651.
AJA- 237894

బాడుగకు
అనంతపురము గుత్తి రోడ్ లో PAR VASAVI MUNTIMADUGU Complex లో (Beside Maruti Show Room) 3BHK, 2BHK 11 ఫ్లాట్లు బాడుగకు ఉన్నాయి సంప్రదించండి. 9937610414,9849042827.
AJA-7120

CHANGE OF NAME
I, PRAVIN KUMAR GOYAL, S/o SITARAM GOYAL, R/at Flat No.404, Panchajanya Pariwar Apartment, Teachers Colony, Housing Board Colony Post, Near Water Tank, Hindupur–515201, Sri Sathya Sai District, AP, hereby declare that I have changed my name from PRAVIN GOYAL (Old Name) to PRAVIN KUMAR GOYAL (New Name) as per Aadhar No.2324 7666 2685.
AJA- Ramesh

SALE OR RENT
6.30 ACERS OF INDUSTRIAL LAND WITH 28000 Sqft SHEDS, 230 KVA POWER AVAILABLE NEXT TO MAIN ROAD CONT: 9347064164,7989038751.
AJA-Sathish

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ చిన్న ప్రకటన పెద్ద స్పందన

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

న్యూస్ బాక్స్

6న అక్కదేవతల పరుష

ధర్మవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గుట్టకిందపల్లి వద్ద ఈనెల ఆరోతేదీన అక్క దేవతల పరుష మహోత్సవాన్ని నిర్వహించనున్నట్టు ఆలయ పూజారులు గుంజర మహేశ్, బయన్న బుధవారం ప్రకటనలో తెలిపారు. ఆరో తేదీ ఉదయం అమ్మవారి జలధి, 8 గంటల నుంచి పుణ్యాహవాచనం, పంచామృతాభిషేకం, అలంకరణ తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, మూడు గంటలకు గ్రామోత్సవం చేపడుతామని వారు తెలిపారు.

ఐదో సరిగెత్తు..

ధర్మవరంలో కొలువుదీరిన పీర్లు

ధర్మవరం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొత్తపేట రైల్వేస్టేషన్ ఎదురుగా బుధవారం పీర్ల ఐదో సరిగెత్తు ను ఘనంగా నిర్వహిం చారు. హిమామిహుసేన్, హిమామి హుస్సేన్, హిమామి ఖాశిం, మౌలాలి, బాబావలి, జలాలి టోపీ సాహెబ్ పీర్లను ప్రత్యేకంగా అలంకరించి ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులు చక్కెర చదివింపులు చేయించారు. కార్యక్రమంలో నిర్వాహకులు బిల్లేశ్రీనివాసులు, చంద్ర, కళ్లు మాబుబాషా, హుస్సేన్, నూర్, హిందూపూర్ ఫక్రు, మస్తాన్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

ముదిగుబ్బ, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ధర్మవరం ఆర్డీఓ మహేష్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన బాధ్యతగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయా లన్నారు. వేగంగా స్పందించాలన్నారు. కార్యాలయ నిర్వహణలో ఎలాంటి అలసత్వం లేకుండా, పారదర్శకతతో ప్రజలకు సేవలందించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణస్వామి, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై ఫిర్యాదు

కొత్తచెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కొంతమంది సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాన్‌పై అసభ్యకర పోస్టులు పెడుతున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ నాయకులు సాలక్కగారి శీనప్ప, వలిపి శీనా బుధవారం సీఐ మారుతీశంకర్‌కు ఫిర్యాదుచేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రిని అవమానించే విధంగా ఉన్న పోస్టులను మండలంలోని కేశాపురానికి చెందిన నరేష్ అనే వ్యక్తి తమ ఫేస్‌బుక్ ఖాలోకి షేర్‌చేశాడన్నారు. అంతే కాకుండా టీడీపీ నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేవిధంగా ప్రవర్తించిన అతడిపై చర్యలుతీసుకోవాలని టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారని సీఐ తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

చీడపీడల పట్ల జాగ్రత్త: ఏఓ

నంబులపూలకుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో నీటి పారుదల కింద సాగుచేసిన వేరుశనగ పంటను ప్రస్తుతం ఆకు ముడత, రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఉందని, రైతులు జాగ్రత్త వహించాలని ఏఓ లోకేశ్వర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని తూర్పునడింపల్లి, గౌకనపేటల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సహాయకులు క్రిష్ణానాయక్, కిరణ్‌కుమార్‌రెడి పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

కొత్తచెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మామిళకుంట క్రాస్ సమీపంలో రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారి పక్కన బుధవారం గుర్తుతెలియని అనాథ వృద్ధుడు(70) మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించగా ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు. దీంతో అనాథ మృతదేహంగా కేసు నమోదు చేశామని జమేదార్‌లు అశోక్, రవికుమార్ తెలిపారు. అంతక్రియలు చేయడానికి ఎవరూ రాకపోవడంతో కిజ్మ త్ ఏ ఖల్క్ చారిటబుల్ ట్రస్టు సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. ట్రస్టు సభ్యులు గోపి, రామాంజి, నయాజ్, సాయి ఆ అనాథ వృద్ధుడి మృతదేహానికి హిందూసంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

ఎట్టకేలకు వీధిలైట్ల ఏర్పాటు

కొత్తచెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఏడాది కాలంగా పంచాయతీ అధికారులు వీధిలైట్లు వేయలేదు. డబ్బులు లేవంటూ కాలం గడుపుతూ వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 10న కొత్తచెరువుకు వస్తున్నారని తెలియగానే పంచాయతీ అధికారులు హుటాహుటిన లైట్లను ఏర్పాటుచేస్తున్నారు. దీంతో ప్రజలు ముఖ్యనాయకులు వస్తే తప్ప.. వీధిలైట్లు వేయరా అంటూ చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా సీఎం రాకతో కొత్తచెరువుకు వెలుగులు వచ్చేలా వీధివీధినా లైట్లు ఏర్పాటుచేస్తున్నారు.

అసభ్య ప్రవర్తనపై ఫిర్యాదు

కొత్తచెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఓ హోటల్ యజమాని సుధాకర్ రెడ్డి గత నెల పదో తేదీ తనను అసభ్యకరంగా మాట్లాడుతూ వేధిస్తున్నారని ఓ మహిళ బుధవారం ఫిర్యాదు చేసినట్లు అప్‌గ్రేడ్ సీఐ మారుతీశంకర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

అమడగూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బుధవారం కర్ణాటక ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్ వెంకటరమణ ప్రోత్సాహక నగదు బహుమతులు అందించారు. 500కుపైగా మార్కులు సాధించిన ఆరుగురికి కలిసి రూ.16వేలు అందించారని ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డెప్ప, ఖాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఖబరస్తాన్ ధ్వంసంపై చర్యలు తీసుకోవాలి

నల్లమాడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని వంకరకుంట గ్రామంలో ముస్లిం ల ఖబరస్తాన్‌ను ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఖలందర్ బుధవారం ప్రకటనలో డిమాండ్‌చేశారు. 300 సంవత్సరాల నుంచి ముస్లింలు గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 149-1లో తమ సంబంధీకుల మృతదేహాలను సమాధి చేసేవారన్నారు. అలాంటిది కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా ఎక్స్‌క వేటర్‌తో ఆ సమాధులను ధ్వంసం చేసి, చదును చేయడం సరికాదన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

● సీఐటీయూ నాయకులు

ఓబుళదేవరచెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆయన బుధవారం మండలంలోని మహమ్మదా బాద్ క్రాస్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు అనుకూ లంగా ఉన్న 44 చట్టాలను రద్దు చేసి, కార్పొరేటర్లు మేలు చేసేలా నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చారన్నారు. దీంతో కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

కసముద్రంలో ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

అమడగూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన యేడాదిలోనే ఇచ్చిన పలు హామీలు నెరవేర్చిందని ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనకు తొలిఅడు గు కార్యక్రమంలో భాగంగా వారు బుధ వారం మండలంలోని కసముద్రం గ్రామంలో పర్యటించారు. ఎన్నికల సమయంలో చెప్పిన మేరకు ప్రస్తుతం ప్రభుత్వం యేడాదిలో నెరవేర్చిన హామీలను, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, నాయకులు కమ్మల భాస్కర్, కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, రోహిత్ రెడ్డి, ఈశ్వరయ్య, జయప్ప, టైలర్ రమణ, నాగరాజు, రాము, నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

శ్రీ సత్యసాయి జిల్లా నల్లచెరువు మండలం మరియు గ్రామం **శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం** నందు శ్రావణమాసం నెల **(అనగా 25/07/2025 నుండి 23/08/2025 వరకు)** ఈ క్రింది పనులకు గాను ఆసక్తి కలవారి నుండి కొటేషన్స్ కోరడమైనది.

1).అచ్చు పనులు 2).శాలువాలు సప్లై చేయుట 3).కరెంటు డెకరేషన్ 4).సేమియానాలు వేయుట 5).క్యూలైన్లు ఏర్పాటు 6).పూల డెకరేషన్ 7).వంట చెరుకు సప్లై చేయుట 8).నీటి సరపరా చేయుట 9).అన్నదాన సరుకులు సప్లై చేయుట మరియు కాయగూరలు సప్లై చేయుట 10). వంట పాత్రలు సప్లై చేయుట 11).ఆలయ పరిసర ప్రాంతాలు క్లీనింగ్ జేసీబీతో చేయుట 12). దేవాలయం వద్ద పనిచేయుటకు లేబర్ కూలీలు 13). ట్రాన్స్‌పోర్ట్ 14).వంట మాస్టర్ కూలీలు 15).ఫోటోలు సప్లై చేయుట 16).వంట మాస్టర్ల సహాయ కూలీలు 17).వాటర్ ప్యాకెట్స్ మరియు వాటర్ బాటల్స్ 18). ఫ్లెక్సీలు తయారు చేయుట 19) ఫ్లెక్సీలు కట్టుట పై పనులు చేయుటకు ఆసక్తి కలవారు తమ యొక్క కొటేషన్లను ఈ పేపర్ ప్రకటన వెలువడిన రోజు నుండి 7 రోజులలోపల దేవస్థాన కార్యాలయంలో అందజేయగలరు.

ఇట్లు... కార్యనిర్వాహణాధికారి

సుపరిపాలనతో రాష్ట్ర ప్రజలు సురక్షితం

● ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కుమ్మర వాండ్లపల్లిలో మంచంపై ఉన్న యువకుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి/కదిరి అర్బన్/నంబులపూలకుంట, జూలై 2(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు సుపరిపాలనతో ప్రజలు సురక్షితంగా ఉన్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమాన్ని కుమ్మరవాండ్లపల్లి, నంబులపూలకుంట మండలం కమ్మగుట్టపల్లి, గౌకనపేటలో బుధవారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామాల్లో సమస్యలపై ఎమ్మెల్యేకి పలు వినతులు వచ్చాయి. కుమ్మరవాండ్లపల్లిలో తహసీల్దార్ మురళీక్రిష్ణ, ఎంపీడీఓ పోలప్ప, నాయకులు చెన్నకేశవులు, గంగులప్ప, హరి, భార్గవ్, శ్రీనివాసులు, ప్రేమలత, రమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కమ్మగుట్టపల్లి, గౌకనపేటలో మండల కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ దండే రవి, నాయకులు హనుమంతరెడ్డి, రెడ్డెప్ప, నరసింహులు, నాగేంద్ర, పోలిరెడ్డి, శ్రీరాములనాయుడు, విజయ్‌కుమార్ యాదవ్, ఆంజనప్పనాయుడు, రఘునాథ్‌రెడ్డి, తహసీల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీఓ పార్థసారథి, ఏఓ లోకేశ్వర్‌రెడ్డి, హెచ్‌ఓ ప్రతాప్ రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ సాలేహాబాషా పాల్గొన్నారు. కుమ్మరవాండ్లపల్లిలో పుట్టినప్పటి నుంచి మంచం మీదే ఉన్న కుమార్ యాదవ్ ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను పలకరించారు. ప్రభుత్వం రూ.6వేల పింఛన్ వస్తోందని, రూ.15 వేలు ఇప్పించాలని వారు ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

తప్పుడు మనుషులు కాబట్టే పారిపోయారు

వైసీపీ స్థానిక నాయకుడి ఇంట్లో మంగళవారం రాత్రి సీబీఐ సోదాలు జరిగితే, తప్పుడు మనుషులు కాబట్టే ఇప్పటివరకు సమాధానం చెప్పకుండా పత్తాలేకుండా పోయారని ఎమ్మెల్యే విమర్శించారు. కుమ్మరవాండ్లపల్లిలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ వైసీపీ నాయకులు సిగ్గుతో తలవంచు కోవాలని అన్నారు. ప్రజా వ్యతిరేక రాజకీయాలు చేయడం, కులమతాలను రెచ్చగొట్టి శాంతిభద్రత లకు విఘాతం కలిగించడం, తద్వారా రాజకీయ లబ్ధి పొందడం జగన్ నైజం అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో ముందుకెళ్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వంపై అసూయతో ఫీట్లు చేయడం ఇక జగన్ పని అని ఎద్దేవా చేశారు.

వైసీపీ పాలనలో ప్రజలకు చేసిందేమీలేదు

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న పరిటాల శ్రీరామ్, నాయకులు

ధర్మవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో ప్రచారం తప్ప ప్రజలకు చేసిందేమీలేదని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఎద్దేవా చేశారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని పరిటాల శ్రీరామ్ బుధవారం పట్టణంలోని 17వ వార్డులో ప్రారంభించారు. ముందుగా స్థానిక మారుతీ రాఘవేంద్రస్వామి కల్యాణమండపంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2014లో రాష్ట్రం చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నా, సీఎం చంద్రబాబునాయుడు అన్నిటినీ అధిగమించి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లార న్నారు. కానీ ఆ విషయాన్ని సరిగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడం వల్లనే 2019లో ఓటమి చవిచూశామన్నారు. అలాంటి తప్పు మరోసారి జరగకూడదనే ముఖ్యమంత్రి సుపరిపాలనకు తొలిఅడుగు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ శిక్షకులు శివప్రసాద్, ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నాయకులు చింతలపల్లి మహేశ్‌చౌదరి, పరిశేసుధాకర్, సంధా రాఘవ, ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన పట్టణంలోని 17వ వార్డులో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం ప్రారంభించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిటాలశ్రీరామ్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు.

మంత్రి లోకేశ్ కృషితోనే విద్యాభివృద్ధి

ధర్మవరం రూరల్: మంత్రి నారాలోకేశ్ విద్యాశాఖ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యా రంగంలో కొత్తమార్పులు చూస్తున్నామని, ఆయన కృషితోనే విద్యాభివృద్ధి జరుగుతోందని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని పోతుకుంట గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల అదనపు భవనాలను ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుణుతూరు వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ మహేష్‌చౌదరి, కన్వీనర్ లక్ష్మన్న, తలారి వెంకటలక్ష్మి, విజయసారథి, మాజీ జడ్పీటీసీ మేకల రామాంజి నేయులు, రమేష్, రవి, సునంద, గ్రామకమిటీ అధ్యక్షుడు నారాయణస్వామి, ఐటీడీపీ రాము తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటించండి : ఎంపీడీఓ

బత్తలపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటింటి పచ్చదనం పెంపొందించాలని ఎంపీడీఓ నరసింహ నాయుడు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు తమ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో 10వేల మొక్కలు నాటించి సంరక్షించాల న్నారు. ప్రభుత్వ, దేవదాయ భూములను గుర్తించి వాటిలో అన్ని రకాల పండ్ల మొక్కలు పెంచాలని, దీంతో ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న కోతులన్నీ ఆ వనంలో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

పాత ట్యాంకులను పునరుద్ధరించండి

ధర్మవరం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని పాత ట్యాంకులు, ఫీడర్‌కాలువలు, లింక్ రోడ్ల స్థితిపై దృష్టిసారించి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సాయిమనోహర్ తెలిపారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఎక్కడ తాగునీటి సమస్య ఉండకూడదన్నారు. లెగసీ డంపింగ్ ప్రదేశాలను గుర్తించి శుభ్రత చర్యలు చేపట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఇరిగేషన్ ఏఈ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

కొత్తచెరువు,జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు గోపీనాయక్, వెంకటేశులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం జాతీయ డెంగీ వారోత్సవాలను గ్రామ సచివాలయం, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గ్రామంలో విషజ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుతం వర్షాలు వస్తున్నందున దోమలు వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని మలేరియా, డెంగీ వంటి జ్వరాలు సోకే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని, వేపాకు పొగ వంటి వాటిని వేసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

తనకల్లు, జూలై2 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని కోటపల్లి గ్రామంలో ఉన్నఅంగన్‌వాడీకేంద్రాన్నిఎంపీడీఓ రామానాయక్ బుధవారం తనిఖీ చేశారు. కేంద్రానికెళ్లి రికార్డులు పరిశీలించి, చిన్నారులను పలకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలకు వెళ్లి రికార్డులు పరిశీలించారు. భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందిని వివరాలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆయనతోపాటు అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సేవలే శాశ్వతం: ఎస్పీ

ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందితో ఎస్పీ రత్న

పుట్టపర్తి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ జీవితంలో ముఖ్యమైన ఘట్టమని, ఉద్యోగంలో ఉండగా మనం చేసిన సేవలే శాశ్వతమని ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లలో పలు హోదాలలో పనిచేస్తున్న ఎనిమి ది మంది పోలీసు సిబ్బంది ఉద్యోగ విరమణ చేశారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కాన్ఫరెన్సు హాల్లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ ఉద్యోగ విరమణ చేసిన పోలీసు సిబ్బంది తీపి జ్ఞాపకాలను షార్ట్ ఫిలిం ద్వారా స్క్రీన్‌పై ప్రదర్శించి కుటుంబసభ్యులను సంతోష పరిచారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విధినిర్వహణలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐలు శ్రీరాములు, అబ్దుల్‌కలాం అజాద్, రెడ్డెప్ప, అంజనేయులు, నజీర్ అహ్మద్, ఏఆర్ ఎస్ఐలు లక్ష్మన్న, నాగరాజు, గోపికుమార్‌ను పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీలు విజయ్‌కుమార్, ఆదినారాయణ, స్పెషల్ బ్రాంచ్ సీఐ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, ఆర్ఐలు వలి, మహేశ్, సూపరింటెండెంట్లు సరస్వతి, మల్లికార్జున, వెల్ఫేర్ సిబ్బంది శ్రీరాములు, నరేష్, ఏఆర్ సిబ్బంది, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నాసిరకంగా తాగునీటి ట్యాంక్ పనులు

కొత్తచెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దాహార్తి తీర్చేందుకు కాలనీల్లో తాగునీటి ట్యాంక్‌లను నిర్మాణం చేపట్టింది. ఈ పనుల నిర్వహణ బాధ్యత ఆర్ డబ్ల్యూఎస్ అధికారులది. వారు ట్యాంక్‌ల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఇందులో భాగంగా మండల కేంద్రం లోని వేణుగోపాల్ నగర్‌లో తాగునీటి ట్యాంక్‌ను ఏర్పాటుచేసే పనులను సోమవారం కాంట్రాక్టర్ చేపట్టారు. ఆ ట్యాంక్‌కు పైన వేసిన మూత పగిలిపోయి ఇనుప కడ్డీలు కనబడుతున్నాయని కాలనీవాసులు అంటు న్నారు. ఇంకా ట్యాంక్ ప్రారంభం కాకనే పైకప్పు మూత పగిలిపోయింది. ఇక ట్యాంకు పారంభమయ్యాక ఉంటుందా అనే సందేహాన్ని కాలనీవాసులు వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్లు తాగునీటి ట్యాంక్ పనులను నాసిరకంగా నిర్వహిస్తున్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలను వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతు న్నారు.

ట్యాంక్‌పై పగిలిపోయిన మూత

నేడు ఎమ్మెల్యేల పర్యటన

తనకల్లు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లిరెడ్డిపల్లి పంచాయతీ పెద్దపల్లి, వడ్డుమరవపల్లి, నక్కరాళ్లతండా, నడిమికుంటపల్లి, రత్నగిరి, సుబ్బరాయునిపల్లి, కొత్తకురవపల్లిల్లో గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పర్యటిస్తున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి తెలిపారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ, అభివృద్ధి పనులను వివరిస్తారన్నారు. నాయకులు, కార్యకర్తలు, హాజరై విజయవంతం చేయాలని కోరారు.

● ఓబుళదేవరచెరువు: ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి గురువారం మండలంలోని తుమ్మలకుంటపల్లి పంచాయతీలో పర్య టించనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ శెట్టివారి జయచంద్ర, మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబులరెడ్డి తెలిపారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు బుధవారం తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని కోరారు.

సుపరిపాలనపై నాయకుల ప్రచారం

నల్లమాడలో ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు

నల్లమాడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు బుధవారం మండలకేంద్రంలోని హమాలీకాలనీలో నిర్వహించారు. మండల కన్వీనర్ మైలే శివశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. నాయకులు బుట్టి నాగభూషణ నాయుడు, కోట్లో మంజునాథ్‌రెడ్డి, గడ్డం రమణారెడ్డి, సలాంఖాన్, నరసింహులు, మైలే రామచంద్ర, కె. మంజునాథ్‌రెడి తదతరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన పుట్టపర్తి నాయకులు

నూతన అధ్యక్షుడికి బాబా చిత్రపటాన్ని అందజేస్తున్న పుట్టపర్తి నాయకులు

కొత్తచెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీపీ మాధవ్‌ను ఆ పార్టీ సత్యసాయి జిల్లా కేంద్రానికి చెందిన నాయకులు మంగళవారం విజయ వాడలో మర్యాదపూరకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు పుట్టపర్తి పట్టణ అధ్యక్షుడు కళ్యాన్ తెలిపారు. ఆయనకు బాబా చిత్రపటాన్ని అందజేసి పుట్టపర్తి పర్యటనకు రావాలని, బాబా మహాసమాధిని దర్శించాలని కోరామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరిక్రిష్ణగౌడ్, నాయకులు జ్యోతిప్రసాద్, రామానాయుడు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ఆంధ్రజ్యోతికి స్పందన

అమడగూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : మండలంలోని మహ్మదాబాద్ ఎస్సీ కాలనీలో గత 15 రోజులుగా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యపై అధికారులు చర్యలు చేపట్టారు. ఆ కాలనీలో నీటి సమస్యపై ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'తాగునీట'కి ఇబ్బందులు' అనే వార్త బుధవారం ప్రచురితమైన విషయం విదితమే. ఈ వార్తకు స్పందించిన అధికారులు బోరుకు మరమ్మతులు చేయించి కాలనీలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీవాసులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకి, సర్పంచ్ ఆదినారాయణ, గ్రామస్థులు తిరుపాల్, నరేష్ తదితరులున్నారు.

ఆశా కార్యకర్త పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

పుట్టపర్తి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో ఖాళీగా ఉన్న నాలుగు ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ నాగదుర్గాదేవి బుధవారం ఓప్రకటనలో పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కప్పలబండ, మార్లపల్లిల్లో రెండు, పుట్టపర్తి అర్బన్ పీహెచ్‌సీ కర్ణాటకనాగేపల్లి, బ్రాహ్మణపల్లిల్లో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

మైనార్టీ రుణాల కోసం..

గాండ్లపెంట, జూలై 2(ఆంధ్రజ్యోతి): మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన 21నుంచి 55 సంవత్సరాల వయస్సున్న మైనార్టీలు మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. తగిన ధ్రువ పత్రాలు, ఈ మెయిల్ ఐడీతో ఏపీఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కళాశాలకు రంగులు వేయండి

రంగులు వెలసిన సత్యసాయి కళాశాల

కొత్తచెరువు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలను భగవాన్ సత్యసాయి బాబా 25 ఏళ్ల క్రితం నిర్మించారు. అప్పుడు వేసిన రంగులు వెలిసిపోవడంతో ఆ కళాశాల కళా విహీనంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సత్య సాయిబాబా శత జయంతిని ఘనంగా నిర్వహిం చాలని ట్రస్టు ఆధ్వర్యంలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి, బాబామందిరం తదితర పాఠశాలల, కళాశాలలకు రంగులువేసి ముస్తాబు చేస్తున్నారు. బాబా చేతులమీదుగా ప్రారంభమైన ఈ కళాశాలకు కూడా రంగులు వేయించాలని విద్యార్థులు, అధ్యాపకులు కోరుతున్నారు. ట్రస్టు సభ్యులు స్పందించి కళాశాలకు రంగులు వేసేలా చొరవ తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

సుపరిపాలనకు తొలిఅడుగులో మంత్రి సవిత

గోరంట్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని మంత్రి సవిత అన్నారు. మండలంలోని కొలిమివిపల్లిలో సుపరి పాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని మంత్రి సవిత బుధవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఇంటింటికెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా..? సమస్యలు ఏవైనా ఉన్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే అధికారుల ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తామ న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి జరుగు తోందన్నారు. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛన్ల ద్వారా యేడాది రూ. 35 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. తల్లికి వందనం ద్వారా 57.27లక్షల మంది విద్యార్థులకు ఇప్పటికే నగదు జమ చేయడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, త్వరలో అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు నగదు అందచేయడం జరుగుతుందన్నారు. 204 అన్నక్యాం టీన్లు ఏర్పాటు చేసి, రూ.5కే పేదవాడి ఆకలి తీరుస్తున్నామన్నారు. సొంత ఖర్చుతో గోరంట్లలో అన్నక్యాంటీన్‌ను త్వరలో ప్రారంభించడం జరుగుతుంద న్నారు. గొల్లపల్లి రిజర్వాయర్‌ద్వారా గోరంట్ల మండలంలో సాగునీటి సమస్య పరిష్కరిస్తామని, అలాగే రూ.3.15కోట్లతో ఇంటింటికి కొళాయిల ద్వారా తాగు నీరు అందిస్తామన్నారు. కలియుగ శిశుపాలుడు జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. తప్పుమీదతప్పు చేస్తూ ప్రజలతో మమేకం కాకుండా నియంతపాలన సాగించి నందుకు ప్రజలు ఓటు ద్వారా 11సీట్లకే పరిమితం చేసి బుద్ధిచెప్పారన్నారు. అయినా ఆయనలో మార్పురాలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్య క్షులు కొల్లకుంట అంజినప్ప, అబ్కర్ నరసింహారావు, బాలకృష్ణచౌదరి, సోము శేఖర్, నిమ్మల విద్యాధరణి, నిమ్మల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే రాజు, ఎంపీ బీకే

మడకశిర రూరల్(ఆంధ్రజ్యోతి): ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, ఎంపీ పార్థసారధి అన్నారు. బుధ వారం మండలంలోని చందకచర్ల, గోవిందహళ్లి పంచాయతీ కేంద్రాల్లో సుప రిపాలనకు తొలి అడుగు నిర్వహించారు. చందకచర్ల గ్రామంలో ఆంజనే యస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వం యేడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం ఏం చేయబోతోందని కూడా వివరించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన 9 కుటుంబాలు టీడీపీలోకి చేరారు. పార్టీ కండువా వేసి వారిని ఎమ్మెల్యే ఎంపీ ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు మల తిప్పేస్వామి, కార్యదర్శి శ్రీనివాసమూర్తి, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, మండల కన్వీనర్ నాగరాజు, నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి

- మంత్రి సవిత

చెక్ పంపిణీ చేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రతి మహిళా పారిశ్రామికవే త్తగా ఎదగాలని బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం పెనుకొండలోని వెలుగు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందించే వెలుగు పథకం ద్వారా పథకాలు ప్రజలందరికీ చేరేలా చూడాలన్నారు. ప్రతి మహిళను పారిశ్రామికవేత్తగా తయారయ్యేలా అవగాహన కల్పించారు. వెలుగు ఆవిర్భావం నుంచి 25సంవత్సరాలైన సందర్భంగా కేక్‌కట్‌చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ సోమందేపల్లి మండలానికి రూ.10లక్షలు, పెనుకొండ మండలానికి రూ.20లక్షలు, రొద్దం మండలానికి రూ.15లక్షలు మెగా చెక్‌లను అందజేశారు. కార్యక్రమంలో వెలుగు పీడీ నరసయ్య, పద్మావతి, రవిచంద్రరాజు, ఐదు మండలాలకు చెందిన మహిళా సమైఖ్య లీడర్లు, వెలుగు లీడర్లు పాల్గొన్నారు.

మోస్తరు వర్షం.. రైతుల హర్షం

మడకశిరలో కురుస్తున్న వర్షం

మడకశిర టౌన్, జూలై2(ఆంధ్రజ్యోతి): విత్తన వేరుశనగ పంట సాగు చేసి నప్పటి నుంచి వరుణ దేవుడు కరుణ చూపకపోవడంతో కొన్ని రోజుల నుంచి రైతులు వరుణుడి కోసం ఆకాశం వైపు చూడసాగారు. ఎట్టకేలకు బుధవారం మడకశిరలో ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో పంటకు జీవం పోసినట్టు అయిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల కొంత విత్తని రైతులు విత్తేందుకు సిద్ధం అవుతున్నారు. ఇటీవల వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఈ వర్షం ఉపశమనం ఇచ్చినట్లు అయింది. ప్రభుత్వం సబ్సిడీ విత్తన వేరుశనగ సరఫరా చేయడంతో ఇప్పటికే విత్త నాలు విత్తేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారు. గత ఏడాది కూడా వర్షాలు లేక రైతన్న తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభం నుంచి వర్షం కురిస్తే విత్తనాలు వేయడం వల్ల పంటలు బాగా పండుతాయన్న ఆశలు పెట్టుకున్నారు.

గుడిబండలో...

గుడిబండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మందలపల్లి, సిసిగిరి, దిన్నేహట్టి, పలారం తదితర గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఓ మోస్తారు వర్షం కురిసింది. రైతులు సాగుచేసిన వేరుశనగ కంది, రాగి, తది తర పంటలకు తడి అయిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

దరఖాస్తు చేసుకోండి

అగళి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని సబ్సిడీ రుణాల కోసం మున్సిలు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మండలానికి మూడు యూనిట్లు మంజూరయ్యాయన్నారు. అందులో రెండు యూనిట్లు లక్ష చొప్పున ఒక యూనిట్ రూ.2లక్షలు చొప్పున 50శాతం సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుంద న్నారు. అందుకు 18 నుంచి 50 సంవత్సరాలలోపు వారు అర్హులన్నారు. ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బాధ్యతల స్వీకరణ

రాజేంద్రప్రసాద్

అగళి, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎంపీడీఓగా రాజేంద ప్రసాద్‌ నియమించారు. ఇక్కడ ఎంపీడీఓగా పని చేసిన యాదవేంద్ర పదవీ విరమణ చేయడంతో ఆస్థానం ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో పరిపాలనాధికారిగా పనిచేస్తున్న రాజేంద్రప్రసాద్‌కు ఇన్‌చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు అప్పగించారు.

ఉపాధి హామీ పథకంపై అధికారుల సమీక్ష

అమరాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మండలపరిషత్ కార్యాలయ భవనంలో బుధవారం ఉపాధిహామీపై అధికారులు సమీక్షిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీడీ లక్ష్మీనారాయణ, ఏపీఓ శివన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఉపాధిహామీ కూలీలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఈ టెక్నికల్ అసిస్టెంట్, ఉపాధిహామీ క్షేత్రసహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, జయరంగప్ప, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, జూలై2(ఆంధ్రజ్యోతి): మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్యాయత్నం చేశారు. మండలంలోని శీనప్పపల్లిలో భర్త రామాంజ నేయులు మందలించారని అనూరాధ మనస్థాపానికి గురై ఆత్మహత్యా యత్నం చేసుకుంది. గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ తేజ శ్వని చికిత్స చేశారు. అదేవిధంగా నేసేవాండ్లపల్లికి చెందిన శివప్రభాకర్ వరలక్ష్మీ కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసుకుంది. గోరంట్ల ఆసుపత్రికి తీసుకురాగా డాక్టర్ వినోద్‌కుమార్ చికిత్స చేసి మెరు గైన వైద్యం కోసం హిందూపురం వెళ్లాలని సూచించారు.

బాధితులకు పరామర్శ

పరిగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మంత్రి కార్యక్రమానికి వెళ్లి తిరిగి వెళ్తుం డగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పరిగి బూత్ ఇన్‌చార్జి నారా యణస్వామిని స్థానిక టీడీపీ నాయకులు పరామర్శించారు. బుధవారం హిందూపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతుం డగా పరామర్శించి కుటుంబ సభ్యులకుధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో పరిగి పంచాయతీ అధ్యక్షుడు తిప్పేస్వామి, మహేష్, పొత్తం చంద్ర తదితరులు ఉన్నారు.

భక్తులకు సౌకర్యాలు కల్పించండి

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



సూచనలు ఇస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి సందర్భంగా ఆల యానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు. పట్టణంలోని షిరి డీసాయిబాబా ఆలయంలో బుధవారం సాయంత్రం ఆలయ కమిటీతో ఆయన చర్చించారు. వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి, వెంకటలక్ష్మమ్మ, ప్రభాకర్‌రెడ్డి, ఓబులేశు, మాధవరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం.. రెండు కళ్లు

టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప

హిందూపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వా నికి రెండు కళ్లలాంటివని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, మునిసిపల్ చైర్మన్ రమేష్ అన్నారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్ర మంలో భాగంగా బుధవారం హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తి గత కార్యదర్శి సురేంద్ర, టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మొదట సూగూరు ఆంజనేయస్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటికి వెళ్లి కరప త్రాలు అందజేసి ఏడాదికాలంలో ప్రభుత్వం ఏం చేసిందో వివరించారు. ప్రజాప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిందని, ఏడాదిలోనే రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, పట్టణాధ్యక్షుడు వెంకటేశ్, కన్వీనర్లు రాము, అభి లాష్, శ్రీనివాసులు, కోఆర్డినేటర్లు మంజునాథ్, జయప్ప, రామచంద్ర, టీడీపీ నాయకులు నాగరాజు, బేవనహళ్లి ఆనంద్, షఫీ, గంగాధర్, మంగేష్, అరుణాచలరెడ్డి, అనిల్‌కుమార్, రవీంద్రనాయుడు, గౌరీశంకర్, లక్ష్మీనారాయణ, ఐటీడీపీ రామాంజి, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

శరవేగంగా పెన్నానది బ్రిడ్జి పనులు

రొద్దం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లుకుంట, నల్లూరు గ్రామాల మధ్య పెన్నానదిపై బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా సాగు తున్నాయి. ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.2.80కోట్ల ఉపాధి నిధులు మంజూరు చేశారు. పనులు రెండు నెలలుగా సాగుతున్నాయి. ప్రస్తుతం బేస్‌మెంట్ దశలో సీసీ రోడ్డు పనులు సాగుతున్నాయి. రెండు నెలల్లో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ ధనుంజయనాయుడు పేర్కొన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే కల్లుకుంట నల్లూరు, కోమర్తి గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులేకుండా ఉంటుంది.

శరవేగంగా జరుగుతున్న కల్లుకుంట-నల్లూరు బ్రిడ్జి నిర్మాణ పనులు

సంస్కారవంతమైన విద్యను బోధించండి

రామకృష్ణ సేవాశ్రమ పీఠాధిపతి జపానంద స్వామి

మధ్యాహ్న భోజనం గురించి తెలుసుకుంటున్న స్వామి

పావగడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత సమాజంలో సంస్కారవం తమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందని పావగడ రామకృష్ణ సేవాశ్రమ పీఠాధిపతి జపానంద స్వామి సూచించారు. తుమకూరు లోని ఎంప్రెస్ కళాశాల ఆవరణలో పావగడ రామకృష్ణ సేవాశ్రమ, ఇన్ఫోసిస్ ఆధ్వర్యంలో కల్పామృత మధ్యాహ్నభోజన పథకాన్ని అందిం చారు. అనంతరం స్వామీజీ ఎంతో విలువలతో కూడిన భారతదేశ సంప్రదాయాలను ఇతర దేశాలు గౌరవిస్తున్నాయన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవ సరం ఉందన్నారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రత్నకళ మాట్లాడుతూ విద్యతోపాటు సంస్కారం కలిగిఉండాలన్నారు. విద్య మనిషిని ప్రపంచంలో ఎక్కడికైనా తీసుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ సీఈఓ ప్రభు, మాజీ ఎమ్మెల్సీ హాలనూరు లేపాక్షి, ఎమ్మెల్యే జ్యోతి గణేష్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి కృషి చేయండి

మున్సిపల్ అధ్యక్షుడు సురేష్‌బాబు

పావగడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణ అభివృద్ధికి కృషిచేయాలని మున్సిపల్ అధ్యక్షుడు సురేష్‌బాబు అన్నారు. పట్టణంలోని 23వార్డుల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు పనిచేయాలన్నారు. బుధవారం ఉదయం ఆయన పలు వార్డులను పరిశీలించారు. ఆయా వార్డుల్లో సమస్యలు తెలుసుకున్నారు. ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాలువలు, తాగునీరు, వీధిలైట్లు, అపరిశుభ్రత ఎక్కడైనా కనిపిస్తే ఫోన్ చేసి సమాచారం అందించాల న్నారు. మున్సిపల్ ముఖ్యాధికారి జాఫర్‌షరీఫ్, ఆరోగ్య అధికారి శంషుద్దీన్, మాజీ అధ్యక్షులు రామాంజినప్ప, కౌన్సిలర్ బాలు, సుబ్ర హ్మణ్యం, రిజ్వాన్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

పురంలో పాస్టర్ ఫెలోషిప్ 25

హిందూపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): హిందూపూర్ పాస్టర్స్ ఫెలోషిప్ 25వ వార్షికో త్సవాలు ఘనంగా జరు పుకున్నారు. బుధవారం బెంగళూరు రోడ్డులోని చర్చిలో పాస్టర్లు ఒక చోట కలిసి సిల్వర్ జూబ్లీ నిర్వహించారు.

కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

ఈ సందర్భంగా ఆత్మీయ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో బాబిబ్రహం హిజాజ్ మాట్లాడుతూ హిందూపురంలో పాస్టర్లు ఇలా కలిసికట్టుగా ఒకరినొకరు గౌరవించుకుంటూ యేసు సేవలో ముందుకు వెళ్లాలన్నారు. యేసునేర్పిన మార్గంలో పయనించాలన్నారు. కార్యక్ర మంలో డేవిడ్, యేసురత్నం, జయరాజ్, విజయ్‌కుమార్, జేమ్స్, సజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పింఛన్ అందజేత

సోమందేపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్సపొందుతున్న ఈడిగ కమలమ్మకు టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు ఆకుల రమణ, డీబీ ఆనంద్ వృద్ధాప్య పింఛన్ను బుధవారం అందజే శారు. సోమందేపల్లికి చెందిన కమలమ్మ ఇటీవల అనారోగ్యానికి గురైంది. బేవనహళ్లిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు అక్కడికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేశారు.

కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి

-ప్రిన్సిపాల్ ప్రగతి

హిందూపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరికీ కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరని ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ప్రగతి అన్నారు. డిగ్రీకళాశాలలో సర్టిఫికెట్ కోర్సులను బుధవారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఆంగ్ల భాష, కంప్యూటర్‌సైన్స్ విభాగాల్లో నెలరోజులపాటు వేర్వేరుగా శిక్షణ నిర్వ హించి సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. విద్యార్థి నులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినే టర్ శ్రీలక్ష్మి, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీధర్, భానుప్రకాష్, బోజప్ప, అమరేష్, నరసింహులు, సందీప్, అఫ్సర్‌బాను, అనూష, ఉపేంద్ర తదితరులు పాల్గొ న్నారు.

ఊరికెళ్లారు.. దొంగలు పడ్డారు..!

చిందరవందరగా పడిన బీరువాలోని వస్తువులు

హిందూపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మార్కండేయనగర్‌లో నివాసముున్న కృష్ణవేణి బాయి ఇంట్లో చోరీ జరిగింది. కృష్ణవేణిబాయి మంగళ వారం ఊరికి వెళ్లింది. బుధవారం మధ్యాహ్నం ఆ ఇంటికి తలుపులు తీసి ఉండటాన్ని గమనించిన స్థానికులు ఆమెకు సమాచారం ఇచ్చారు. ఆమె వచ్చి చూడగా బీరువా పగలకొట్టి అందులో ఉన్న బదులాలు బంగారు, రూ.10వేల నగదు కనిపించలేదు. దీనిపై వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. చోరీ మంగళవారం రాత్రి జరిగి నట్టు పోలీసులు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతు చేయరూ..!

పెనుకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నారాయణమ్మ కాలనీ రోడ్డుకు మరమ్మతుచే యాలని ప్రజలు కోరుతు న్నారు. రోడ్డు మొత్తం గుంత లమయమైంది. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీళ్లన్నీ రోడ్డుపై ప్రవహిస్తూ బురదమయంగా ఉంటోంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. పెనుకొండ నుంచి కోనా పురం, మంగాపురం గ్రామ స్తులు, విద్యార్థులు ప్రతి రోజూ ఈ రహదారి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. అనేక వాహనాలు ఈ రహ దారి ద్వారా వెళ్లాల్సి ఉంటోంది. దీంతో ఈ రోడ్డు గుంతలమయం కావడం, నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇప్పటి కైనా నగర పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీతోపాటు రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బురదగుంటగా మారిన రోడ్డు

డ్రైనేజీ పనులు త్వరలో చేపడతాం

నారాయణమ్మ కాలనీలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులకు టెండర్లు పిలిచాం. త్వరలో డ్రైనేజీ నిర్మించి అనంతరం రోడ్డ నిర్మాణ పనులు చేపడతాం.

- సతీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

అమరాపురం(ఆంధ్రజ్యోతి): మండలంలోని హలుకూరు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్య క్షులు జయకుమార్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, సీనియర్ నాయకులు మారుతి, ప్రకాష్, నాగరాజు, హేమంత్ పాల్గొ న్నారు.

రొళ్ల (ఆంధ్రజ్యోతి): మండలంలోని హొట్టెబెట్ట, గుడ్డగుర్కి, పిల్లిగుండ్లు తదితర గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ బీసీ గురు మూర్తి, రాష్ట్ర కుంచిటిగ కన్వీనర్ పాండురంగప్ప, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు బీకే ఈరన్న, మాజీ టీడీపీ అధ్యక్షులు దాసిరెడ్డి, మీడియా కోఆర్డినేటర్ రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు హాజరుకానున్న ఎమ్మెల్యే

రొళ్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని హొట్టెబెట్ట, గుడ్డగిరికి పంచాయతీల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం ఉదయం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ ఈరన్న, ప్రధాన కార్యదర్శి ఉగ్రగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మడకశిర శాసనసభ్యులు ఎంఎస్‌రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతారన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

నూతన వ్యవసాయ పద్ధతులు పాటించాలి

- వ్యవసాయశాఖ అధికారి నాగరాజు

పత్తిపంటపై అవగాహన కల్పిస్తున్న ఏవో నాగరాజు

అగళి, జూలై 2(ఆంధ్రజ్యోతి): రైతులు నూతన వ్యవసాయ పద్ధతులు పాటించాలని వ్యవసాయశాఖ అధికారి నాగరాజు సూచించారు. మండలంలోని టీక్యాదిగెర, హెచ్‌డీహళ్లి తండా, ఇరిగేపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాల్లో పత్తి, వేరుశనగ, పప్పు పంటలను పరిశీలించారు. పంటలలో పాటించాల్సిన నూతన యాజమాన్య, సస్యరక్షణ పద్ధతులను వివరించారు. పథకాలపై వివరించారు. కార్యక్రమంలో అను బంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలో సస్యరక్షణ పాటించాలి

సోమందేపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులు సాగుచేస్తున్న మొక్కజొన్న పంటకు సస్యరక్షణ పాటించాలని ఏఓ విజయభారతి సూచించారు. బుధవారం చాలకూరు, కేతగానిచెరువు గ్రామంలో పొలం పిలుస్తోంది నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ పంటలకు ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకం ఉందని రైతులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. వరి, మొక్కజొన్న కంది, రాగులు, ఆముదం పంటలకు బీమా వర్తిస్తుందన్నారు. వరి ఎకరానికి రూ.200, మొక్కజొన్నకు రూ.165, కందులకు రూ.102, రాగు లకు రూ.100, ఆముదానికి రూ.100 చొప్పున రైతులతో ఉన్న బ్యాంకుల్లో బీమా ప్రీమియంను జూలై 31లోపు చెల్లించాల న్నారు. కార్యక్రమంలో ఏఈఓ అల్లెన్న, బీమా కంపెనీ ఉద్యోగి నరేంద్ర, మాజీ సర్పంచ్ రామాంజినేయులు, ఏపీఓ గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్, ఈఓపీ గౌరీదేవి పాల్గొన్నారు.

చీడపీడలపై రైతులకు అవగాహన

పరిగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం పంటల సస్యరక్షణపై ఏఓ శ్రీకృష్ణ అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల పంట లకు పెట్టుబడి, చీడపీడలు, సస్యరక్షణ, మెలకువలను రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో కొల్లాపుర లక్ష్మీదేవి ఆలయ ప్రాంగణంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రవీణ్ రెడ్డి, జూలారెడ్డి, అనిల్, శివకుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీచరణ్

మాట్లాడుతున్న ఉష శ్రీచరణ్

సోమందేపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇచ్చిన హామీలను నెర వేర్చని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద ఆమె బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ కలిగిన ఫ్లెక్సీలను ప్రదర్శిం చారు. అనంతరం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను అటకెక్కించిందన్నారు. మంత్రి సవిత బీసీలకు పెన్షన్లను విస్మరించారన్నారు. కూటమి ప్రభు త్వానికి ఇంటింటికీ వెళ్లే అర్హతలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యా లను ప్రజలకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అశోక్, కన్వీనర్ గజేంద్ర, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించండి: ఏఐటీయూసీ

హిందూపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు ఇవ్వాల్సిన వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీ యూసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం బెంజిమెం పాఠశాల ఆవరణలో పాఠశాలలో పనిచేసే ఆయాలు, స్వీపర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న నాలుగునెలల వేతనాలు ఇవ్వాలని కోరారు. నెలనెలా ఇవ్వక పోతే కుటుంబపోషణ భారమవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

- రెండు కుటుంబాలు దత్తత తీసుకుంటా
- విదేశీ విద్య పథకం లబ్ధిదారుడు సీఎంకు హామీ
- తిమ్మరాజుపల్లె 'తొలి అడుగు'లో చంద్రబాబుకు విశేష స్పందన

మీ రుణం తీర్చుకుంటా!

తిమ్మరాజుపల్లెలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

శాంతిపురం మండలం తుమ్మిశి మోడల్ స్కూలు సమీపంలో జరిగిన ప్రజా వేదికకు హాజరైన జనం

'ఏమయ్యా.. బాగున్నారా?'

'సార్, బాగున్నాం. మీరు అందించిన విదేశీ విద్య పథకం ద్వారా విదేశాలకు వెళ్లి, అక్కడే మంచిగా చదువుకుని, ఉద్యోగం కూడా అక్కడే సాధించా.'

'గుడ్, మరి మీ ఊరికి మీ వాళ్లకు ఏం చేస్తావ్?'

'సార్, మీరు ఇంతకుముందు మీటింగులో చెప్పారు కదా, పీ ఫోర్ గురించి. నేను బాగా సెటిల్ అయ్యాను కాబట్టి, మా ఊరిలోని రెండు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటాను. వారి బాగోగులు చూసుకుంటాను.'

'వెరీ గుడ్. ఇలాగే కాస్త ఉన్నవారందరూ మీలాగా పేద కుటుంబాలను ఆదుకోవాలి. అప్పుడే పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుంది.'

శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ తిమ్మరాజుపల్లెలో అమెరికాలో ఉద్యోగం చేస్తున్న బాలసుబ్రమణ్యం అనే గ్రామస్తుడికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మధ్య జరిగిన సంభాషణ ఇది.

కుప్పం/శాంతిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తిమ్మరాజుపల్లెనుంచి ప్రారంభించారు. బుధవారం రాత్రి 8.15 గంటలకు తిమ్మరాజుపల్లె చేరుకున్న ఆయన, గ్రామంలోని 16 ఇళ్లు తిరిగి కుటుంబాలను పలుకరించారు. వారి కుటుంబ పరిస్థితులును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా సల్లాపురి అనే గ్రామస్థుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో అమెరికానుంచి గ్రామానికి వచ్చివున్న కుమారుడు బాలసుబ్రమణ్యాన్ని పలకరించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య పై సంభాషణ చోటు చేసుకుంది. తాను 2014-2019లో అమలు చేసిన విదేశీ విద్యా పథకం ఇటువంటి ఫలితాన్ని ఇవ్వడం చూసి మురిసిపోయారు. అలాగే షెడ్యూల్ సమయం మించిపోవడంతో ఆయన ముందుగా ఎంపిక చేసిన 26 గృహాలకు బదులుగా కేవలం 16 ఇళ్లకు మాత్రమే వెళ్లి, వారిని పలకరించారు. వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. అడిగిన వారికి ఆవులు పట్టిస్తామని, విద్యకు సాయం చేస్తామని, డ్వాక్రా మహిళలకు పశువుల మేతకోసం ఉపాధి పథకం కింద గడ్డి సాగు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని చెప్పారు. అలాగే నందీశ్ అనే విద్యార్థికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఉచిత విద్య అందిస్తామని, వారి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. చంద్రయ్య అనే గ్రామస్తుడు తాను రూ.13 లక్షలు అప్పున్నానని, సాయం చేయాలని విన్నవించగా, చూసి వీలైనంత సాయం చేస్తానన్నారు. ఆయన కుమారుడికి ఉచిత విద్య ఇస్తానని, నాలుగు ఆవులు పట్టించి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తానని భరోసా ఇచ్చారు. శివ, చిలకమ్మ అనే దంపతులకు వ్యవసాయ భూమి ఇప్పించడంతోపాటు, ఆవులను పట్టించి వారి పేదరికాన్ని పారదోలడానికి సాయం చేస్తానన్నారు. భర్త వదిలేసిన మునెమ్మకు పింఛను మంజూరు చేయిస్తానని, ఆవులకు బతుకు తెరువుకోసం పట్టిస్తానని, కుమార్తెకు ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. వెంకటస్వామి బిడ్డల చదువుకు సాయం చేస్తానని, ఆయన అడిగినట్లుగా 14 గ్రామాలకు కలిపి రామాలయం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇల్లిచ్చినా తిరస్కరించి గుడారంలో నివాసముంటున్న రాజు అనే వ్యక్తికి పక్కా గృహం నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. వెంకటమ్మ అనే మహిళకు ఇల్లిస్తానని, ఆమె కుటుంబానికి బతుకు తెరువు కోసం ఆటో తీసిస్తానని చంద్రబాబు భరోసా ఇచ్చారు.ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్ తదితరులు పాల్గొన్నారు.

అయినా అదే అభిమానం!

- పర్యటన ఆలస్యమైనా బాబుకు తగ్గని ఆదరణ

కుప్పం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన యధావిధిగా ఆలస్యమైనా, అదే అభిమానంతో జనం ఎదురు చూశారు. ఆయన ప్రతి మాటకూ ఉత్సాహంగా ప్రతిస్పందించారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు, తుమ్మిశి వద్ద ఉన్న మోడల్ స్కూల్ వద్దకు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు చేరుకుని, 2.15 గంటలకు బహిరంగ సభలో పాల్గొనాల్సి ఉంది. అయితే ఆయన సుమారు 1.15 గంటల ఆలస్యంగా మధ్యాహ్నం 3.45కు చేరుకుని, 4 గంటలకు సభా వేదికపై ప్రసంగం ప్రారంభించారు. ఆయన ప్రసంగం గంటపాటు అనర్గళంగా సాగింది. అయినా సరే, అప్పటిదాకా ఓపిగ్గా వేచి ఉన్న మహిళలు, ఇతరులు ప్రసంగానికి ప్రతిస్పందిస్తూ చప్పట్లు కొట్టడం కనిపించింది. విమానాశ్రయం ఏర్పాటు గురించి ప్రస్తావించినప్పుడు హోరుమని శబ్దం చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ప్రసంగం తర్వాత కూడా వివిధ పథకాల పంపిణీలు, స్టాల్స్ సందర్శన, కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకోవడం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ రాత్రి 7.45 గంటలదాకా ఇక్కడే ఉండిపోయారు. తిమ్మరాజుపల్లెలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి సాయంత్రం 4.35 గంటలకు హాజరు కావాల్సి ఉంది. ఈ కార్యక్రమం మరీ ఆలస్యమై పోయింది. సుమారు 3.45 గంటలు ఆలస్యంగా రాత్రి 8.15 గంటలకు ఆయన తిమ్మరాజుపల్లె చేరుకుని ఇంటింటినీ సందర్శించారు.ఈ కార్యక్రమం రాత్రి 11గంటల దాకా కొనసాగింది. తిమ్మరాజు పల్లెలో కార్యక్రమం ముగిశాక చంద్రబాబు రాత్రి 11.15గంటలకు కడపల్లె వద్ద గల స్వగృహం చేరుకుని బస చేశారు.

చిల్లకూరు మండలం తిక్కవరంలో సీసీరోడ్డును ప్రారంభిస్తున్న గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ తదితరులు

అట్టహాసంగా టీడీపీ తొలి అడుగు

- వెంకటగిరి, సత్యవేడు మినహా మిగిలిన చోట్ల మొదలు
- కృతజ్ఞత చాటిన లబ్ధిదారులు
- కలిసికట్టుగా సాగిన నేతలు, శ్రేణులు

తిరుపతి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం జిల్లాలో బుధవారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. వెంకటగిరి, సత్యవేడు మినహా మిగిలిన నియోజకవర్గాల్లో తొలి అడుగు పడింది. పార్టీ నేతల్లో విభేదాలు, అలకలు, అసంతృప్తులు కనిపించలేదు. కలిసికట్టుగా ముందుకు సాగారు. ప్రజల నుంచీ నిలదీతలూ ఎదురు కాలేదు.

సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, తిరుపతి:

సందడిగా ప్రారంభం

- సెంటిమెంటు ప్రకారం ఓజిలి మండలం కురుగొండ్లలో ఉదయం11 గంటలకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తొలి అడుగు ప్రారంభించారు. నియోజకవర్గవ్యాప్తంగా నేతలు, కార్యకర్తలు తరలి రావడంతో పండగ వాతావరణం నెలకొంది. ఈ గ్రామంతో పాటు మానమాలలోనూ ఇంటింటికీ వెళ్ళి ప్రజలను కలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం కూడా వున్నారు.
- తొట్టంబేడు మండలం చిన్న సింగమాలలో వీరభద్రస్వామికి పూజలు చేశాక శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు అందజేసి ప్రభుత్వ పథకాలను వివరించారు.

చంద్రగిరి, గూడూరు:

అభివృద్ధి పనులతో మొదలు

చంద్రగిరి, గూడూరు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలతో 'తొలి అడుగు' వేశారు. చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించి తిరుపతి అర్బన్ మండలం మంగళంలో రూ.27 లక్షలతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను ఎమ్మెల్యే పులివర్తి నానీ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఆపై ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. మంగళం ప్రజలకు తెలుగుగంగ నీటిని అందిస్తామని, ఏడాదిలోగా రూ.5.5 ప్రతి ఇంటికీ కొళాయి, పోలీస్ ఔట్ పోస్టు స్థానంలో పోలీసు స్టేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. గతంలో సర్వే అకాడమీకి కేటాయించిన భూముల్లో మంగళం పేదలకు టిడ్కో ఇళ్ళ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని వివరించారు.

- గూడూరు నియోజకవర్గానికి సంబంధించి చిల్లకూరు మండలం తిక్కవరంలో బుధవారం సాయంత్రం రూ.17 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించడం ద్వారా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తొలి అడుగు ఆరంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.

నగరి: **లబ్ధిదారుల భావోద్వేగం**

విజయపురం మండలం పన్నూరులో ఓ రైతుకు ప్రభుత్వ రాయితీతో డ్రోన్, డ్వాక్రా సంఘాలకు రుణంగా రూ.10 లక్షల చెక్కు పంపిణీ చేయడం ద్వారా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తొలి అడుగును ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ పథకాలను వివరించే క్రమంలో కొందరు లబ్ధిదారులు కృతజ్ఞత చాటారు. తన నలుగురు పిల్లలకూ తల్లికి వందనం కింద నగదు వచ్చిందంటూ దేవి భావోద్వేగంతో కంటతడి పెట్టుకున్నారు. ఓ ఇంటి వద్ద కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఏడేళ్ల సత్యను ఎమ్మెల్యే పలకరించారు. 'నా కొడుక్కి నెలకు రెండుసార్లు నగరి లేదా తిరుపతిలో డయాలసిస్ చేయిస్తున్నాం. ప్రభుత్వం నెలకు రూ.15 వేల పింఛను అందించకుంటే ఎప్పుడో చనిపోయి ఉండేవాడు' అంటూ అక్కడే వున్న మణికంఠ కృతజ్ఞత తెలిపారు. డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, పార్టీ పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- తిరుపతి నగరం 34వ డివిజన్ సుందరయ్య నగర్‌లో టీడీపీ జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఇంచార్జి సుగుణమ్మ, పరిశీలకుడు ఆలపాటి రాజా, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, ముఖ్య నేతలు శ్రీధర్ వర్మ, కోడూరు బాలసుబ్రమణ్యం తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో శ్రేణులు పాల్గొన్నారు.

వెంకటగిరి, సత్యవేడుల్లో వాయిదా

- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విదేశీ పర్యటనకు వెళ్లడంతో బుధవారం తొలి అడుగు జరగలేదు. ఆయన బుధవారం రాత్రి లేదా గురువారం ఉదయం వెంకటగిరి చేరుకుంటారని, గురువారం లేదా శుక్రవారం నుంచీ తొలి అడుగు ప్రారంభమయ్యే అవకాశముందని పార్టీ వర్గాలు తెలిపాయి.
- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై పార్టీ సస్పెన్షన్ వేటు వేసిన క్రమంలో తొలుత పార్టీ సమన్వయకర్త శ్రీపతి బాబు, ఎన్నికలప్పటి పరిశీలకుడు చంద్రశేఖర్ నాయుడు తొలి అడుగు ప్రారంభించేందుకు సన్నాహాలు చేసుకున్నారు. అనూహ్యంగా అధిష్ఠానం కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత కూరపాటి శంకర్‌రెడ్డిని పార్టీ కార్యక్రమాల కో ఆర్డినేటర్‌గా బుధవారం నిమించింది. దీంతో తొలి అడుగు వాయిదా పడగా.. శంకర్‌రెడ్డి వచ్చాకే ప్రారంభం కానుంది.

తోతాపురి.. 1,823 టన్నుల కొనుగోళ్లు

తిరుపతి(కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మామిడి గుజ్జు పరిశ్రమలు బుధవారం 1,823 టన్నుల తోతాపురి రకం మామిడి కాయలను కొనుగోలు చేసినట్లు జిల్లా ఉద్యానశాఖాధికారి దశరధరామిరెడ్డి తెలిపారు. దీంతో ఇప్పటి వరకు 38,848 టన్నులు కొన్నట్లు చెప్పారు. ఇక, శ్రీదేవరాజుఆగ్రో ఫుడ్స్(కేవీబీపురం)లో 24గంటలు, టాసా ఫుడ్స్(నారాయణవనం), శ్రీవర్ష ఫుడ్స్(రేణిగుంట)లో 18గంటలు, లియాన్ ఫుడ్స్(పుత్తూరు) 15గంటలు, నవ క్వాలిటీ ఫుడ్స్(ఎర్రావారిపాళెం) 12గంటలు, రాసా ఫుడ్స్ (బీఎన్‌కండ్రిగ) 8గంటలు, సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ (పాకాల) గంట సమయం వాహనాలు వేచి ఉండే పరిస్థితి ఉందన్నారు. క్యాప్రికాన్(సత్యవేడు) 6 వాహనాలు ఉండగా, చాంబర్లు నిండుగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి
ఉద్యోగ అవకాశం
ఆంధ్రజ్యోతి తిరుపతి యూనిట్ నందు పనిచేయుటకు
డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్ కావలెను.
ఇతర పత్రికలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
అర్హత : ఇంటర్మీడియట్
Salary: అనుభవాన్ని బట్టి నిర్ణయించబడును.
ఆసక్తి కల్గిన అభ్యర్థులు క్రింద తెలిపిన అడ్రస్సును సంప్రదించగలరు.
Interview Date: 5-7-2025
ఉ॥ 10గం॥ నుండి మ॥ 2 గం॥ వరకు
సంప్రదించవలసిన చిరునామా :
ఆంధ్రజ్యోతి ఆఫీసు, తిరుచానూరు బైపాస్‌రోడ్, తూకివాకం, టయోటా షోరూం దగ్గర, తిరుపతి- 517 520,
సెల్ : 99854 11592.

చంద్రబాబుతో శంకర్ రెడ్డి

సత్యవేడు టీడీపీలో మలుపు

- పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా శంకర్‌రెడ్డి

సత్యవేడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు నియోజకవర్గం టీడీపీలో రాజకీయం మరోసారి మలుపు తిరిగింది. ఆ పార్టీ నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా సత్యవేడు మండలానికి చెందిన పారిశ్రామికవేత్త కూరపాటి శంకర్‌రెడ్డిని నియమించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నియామక పత్రాన్ని విడుదల చేశారు. గతకొద్ది రోజులుగా టీడీపీలో అనిశ్చితి నెలకొన్న విషయం తెలిసిందే. దీంతో రాజకీయ పరిణామాలు రోజుకోరకంగా మారడంతో నాయకుల మధ్య సమన్వయం లోపించి శ్రేణులు ఇబ్బంది పడేవారు. అప్పటికీ పార్టీ అబ్జర్వర్లుగా ఇద్దరిని నియమించినా సమస్య కొలిక్కి రాలేదు. దీంతో ఇక్కడి పరిస్థితిని చక్కదిద్దేందుకు శంకర్‌రెడ్డిని పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమించినట్లు తెలిసింది. సత్యవేడు మండలం రేపల్లెవాడకు చెందిన శంకర్‌రెడ్డి కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ పేరిట రోడ్డు పనులు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదిగారు. మండలంలో బలమైన బంధువర్గంతో పాటూ ఆయన తల్లి కమలమ్మ రేపల్లెవాడ సర్పంచ్‌గా సేవలందించారు. ఈయన రాకతో సత్యవేడులో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారనున్నాయి. టీడీపీలోకి భారీగా చేరికలు ఉంటాయని తెలుస్తోంది.

చంద్రగిరి

రేషన్ షాపులు, మధ్యాహ్న భోజనం తనిఖీ

రేషన్ షాపును పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

భాకరాపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): చిన్నగొట్టిగల్లు మండలంలో రేషన్ షాపులు, మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువంశీ బుధవారం తనిఖీ చేశారు. బియ్యం సరఫరా, రవాణా సదుపాయం, లబ్ధిదారులకు పంపిణీలాంటి అంశాల గురించి ఆయన ఆరా తీశారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనం పంపిణీ తీరును పరిశీలించారు. రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. సేవలు, భూసార పరీక్షలు, ప్రయోజనాలను వ్యవసాయ అధికారులు వివరించారు. ఆయన వెంట తహసీల్దారు భాగ్యలక్ష్మి, ఎంపీడీవో గిడ్డయ్య, ఏవో ధనలక్ష్మి, ఎంఈవో-2 గోపీనాథ్, డీలర్ సహదేవయ్య, ఆర్ఐ జానకీరాం, తదితరులు పాల్గొన్నారు

ఆలయ విరాళాల లెక్కలు అడిగితే దాడి

● పోలీసులకు హరిజనవాడ వాసుల ఫిర్యాదు

పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వచ్చిన గ్రామస్థులు

చంద్రగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): దేవాలయ లెక్కలు అడిగినందుకు తమపై దాడి చేశారని పనపాకం పంచాయతీ హరిజనవాడ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపీటీసీ గురవయ్య మాట్లాడుతూ గ్రామంలో వినాయకస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు చందాల ద్వారా రూ.5 లక్షల రూపాయలు వసూలు చేసి, రూ.2.50 లక్షల రూపాయలు తనవద్ద, రూ.2.50 లక్షల గ్రామానికి చెందిన కత్తి గురుస్వామి, కత్తి మాతయ్య, అజయ్, మహేంద్ర, ప్రసాద్, రాజేష్, సుదర్శన్‌ల వద్ద ఉంచారన్నారు. ఎన్నికల తరువాత ఆలయం నిర్మించామన్నారు. రూ.2.50 లక్షలకు లెక్కల అడిగినందుకు అంజయ్ అనే వ్యక్తి తమపై దౌర్జన్యం చేశారన్నారు. తామే దాడులు చేశామని ఆరోపిన్నారన్నారు. తమకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

లఘు వారాహి అలంకారంలో దర్శనం

అమ్మవారికి సారె తెస్తున్న తిరుమలరెడ్డి దంపతులు

రామచంద్రాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): శ్రీశక్తిపీఠంలోని శ్వేతవారాహిదేవి అమ్మవారు బుధవారం లఘువారాహి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పీఠంలో మరకతకాళీ, శ్వేత వారాహిదేవికి తిరుమంజనం చేశాక విశేషంగా అలంకరించారు. ఉదయం వారాహి హోమం జరిగింది. మండల టీడీపీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి దంపతులు వారాహి అమ్మవారికి సారె సమర్పించారు. సాయంత్రం అమ్మవారికి ఊంజల్ సేవ మేళ తాళాల నడుమ జరిగింది.

హస్తకళాకారుల ఆదాయం పెంచేలా చర్యలు

కలంకారీ వస్త్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, చైర్మన్ హరిప్రసాద్

తిరుపతి(కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని హస్త కళాకారులకు ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం అధికారులు, కలంకారీ, హస్త కళాకారుల అసోసియేషన్ నేతలతో ఆయన సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తింపు పొందిన ఉత్పత్తులకు జియోట్యాగింగ్, క్యూఆర్ కోడ్ అమలు చేసి, ఎగుమతులు పెంచుతామన్నారు. విమానాశ్రయంలో హ్యాండ్ క్రాఫ్ట్ అవుట్‌లెట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తిరుమల, తిరుపతి, తిరుచానూరు, శ్రీకాళహస్తి ఆలయాల్లో హస్తకళలకు స్టాల్స్ ఏర్పాటు చేస్తామని వివరించారు. లేపాక్షి సంస్థ కళాకారుల నుంచి ఉత్పత్తులు కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు ఇస్తామని తెలిపారు. హస్తకళాకారుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ హస్తకళాకారులకు క్రెడిట్‌కార్డు, హెల్త్‌కార్డు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటక ప్రదేశాల్లో స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన హస్తకళల స్టాల్స్‌ను పరిశీలించారు. జాతీయ అవార్డులు పొందిన కళాకారులను సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు, ఏపీడీ ప్రభావతి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చంద్రశేఖర్, హస్తకళల ఏడీ సత్యమూర్తి పాల్గొన్నారు.

చిరు వ్యాపారులపై దాడి చేసిన వారిని శిక్షించండి

తిరుపతి(ఎంఆర్‌పల్లె), జూలై 2(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిమెట్టు వద్ద చిరు వ్యాపారులపై దాడి చేసిన 3, 5 సెక్టార్ల ఏవీఎస్వోలు, రెండో పట్టణ సీఐపై చర్యలు తీసుకోవాలని చిరు వ్యాపారులు కోరారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ శ్రీవారిమెట్టు వద్ద చిరు వ్యాపారులు 25 ఏళ్లుగా తినుబండారాలు, కొబ్బరినీళ్లు, మజ్జిగ వంటివి విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఇటీవల మోహన్, ప్రకాష్, శ్రీనివాసులు, భార్గవ, శేఖర్ వద్ద ఏవీఎస్వో సైలేంద్ర, రెండవ పట్టణ సీఐ శ్రీరాములు, ఐదవ సెక్టార్ రమేష్ దౌర్జన్యంగా డబ్బులు, ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారన్నారు. వారిని మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి దారుణంగా కొట్టారని వాపోయారు. దీనిపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

టీచర్ సురేష్‌పై సస్పెన్షన్ వేటు

చిత్తూరు సెంట్రల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ సమయంలో డీఈవో వరలక్ష్మి పట్ల దురుసుగా ప్రవర్తించిన టీచర్ ఎస్.సురేష్‌ను సస్పెండ్ చేస్తూ తిరుపతి డీఈవో కేవీఎన్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా బదిలీ వ్యవహారంలో భాగంగా మే 29న చిత్తూరులో ఉపాధ్యాయ సంఘాల నేతలు పలు అభ్యంతరాలు లేవనెత్తారు. వీరితో పాటు ప్రస్తుతం తిరుపతి అర్బన్ మంగళం ట్రెండ్స్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ ఎస్.సురేష్ ఉన్నారు. ఉపాధ్యాయ సంఘాల నేతల కంటే ఒక అడుగు ముందుకేసిన సురేష్ డీఈవో వరలక్ష్మి పట్ల పరుష పదజాలం ఉపయోగించడంతో పాటు దురుసుగా ప్రవర్తించారు. విధులకు ఆటంకం కలిగించేలా పలువురు ఉపాధ్యాయులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం వంటి కారణాలతో ఆయనపై సీసీఏ రూల్స్ ప్రకారం సురేష్‌పై సస్పెన్షన్ వేటు వేశారు. ఎస్జీటీ టి.విజయకుమార్‌పై విచారణకు ఆదేశిస్తూ డీఈవో వరలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశార

తిరుమలలో హోటళ్ల ధరలపై అబద్ధపు ప్రచారం: టీటీడీ

తిరుమల, జూలై2(ఆంధ్రజ్యోతి): 'తిరుమలలో హోటళ్ల ధరల వివరాలు' అంటూ కొన్ని సోషల్ మీడియా వేదికల్లో వైరల్ అవుతున్న మెసేజ్ అవాస్తవమని టీటీడీ పేర్కొంది. అందులోని భోజన ధరలు, ఇతర వివరాలు తప్పని, ఇలాంటి అబద్ధపు సమాచారంతో భక్తులను గందరగోళానికి గురిచేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించింది. టీటీడీ వెబ్‌సైట్ 'తిరుమల.ఓఆర్జీ' లేదా, కాల్ సెంటర్ 1800 4254141 ద్వారా నిజమైన సమాచారం తెలుసుకోవచ్చని తెలిపింది.

భక్తుడికి తిరిగి ఐఫోన్ అప్పగింత

తిరుమల, జూలై2(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌కు చెందిన రాజేష్ అనే భక్తుడు మర్చిపోయిన ఐఫోన్‌ను టీటీడీ సిబ్బంది తిరిగి అప్పగించారు. బుధవారం ఉదయం అన్నప్రసాద భవనంలో రూ.1.10 లక్షల విలువైన ఐఫోన్‌ను ఇతను మర్చిపోయాడు. గుర్తించిన ఉద్యోగులు భద్రపరిచి, బాధితుడికి అన్నప్రసాద భవనం ఉద్యోగి రూపశేఖర్ తిరిగి అందజేశారు.

గాలులకు నేలరాలిన మామిడి

రామచంద్రాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం సాయంత్రం హోరుగాలితో కూడిన మోస్తరు వర్షం కురిసింది. బలమైన గాలికి తోటల్లోని మామిడి కాయలు నేలరాలాయి. వర్షం కారణంగా కాయ పురుగుపడి చెడిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం చెరకు తోటలకు కొంత ఊరటనిస్తుంది.

తిరుమలలో వాహనాలపై స్పెషల్ డ్రైవ్

● రూ.1.31 లక్షల జరిమానా

తిరుమల, జూలై2(ఆంధ్రజ్యోతి): తిరుపతి ఆర్టీవో అధికారులు, తిరుమల ట్రాఫిక్ పోలీసులు బుధవారం తిరుమలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జీఎన్సీ టోల్‌గేట్ వద్ద నిర్వహించిన ఈ డ్రైవ్‌లో దాదాపు 45 వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలను పాటించని 22 వాహనాలకు రూ.1,31,220 జరిమానా విధించారు. రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు హెచ్ఎస్ఆర్‌పీ నిబంధనలకు లోబడి ఉండాలని రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. మోటర్ వెహికల్ తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, మోహన్‌కుమార్, వెంకటరమణ నాయక్, తిరుమల ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌పై సెక్యూరిటీ గార్డు దాడి

● సోషల్ మీడియాలో వీడియో వైరల్

తిరుమల, జూలై2(ఆంధ్రజ్యోతి): టీటీడీకి చెందిన ఓ సెక్యూరిటీ గార్డు, ప్రైవేట్ ఫొటోగ్రాఫర్ పరస్పరం దాడి చేసుకున్నారు. నాలుగురోజు క్రితం జరిగిన ఈ ఘటన సీసీ కెమెరాల్లో రికార్డు కాగా, ప్రస్తుతం అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అఖిలాండం వద్ద అనధికారికంగా ఓ ఫొటోగ్రాఫర్ ఫొటోలు తీస్తూ భక్తులను ఇబ్బంది పెడుతున్నాడని అక్కడి సెక్యూరిటీ గార్డు అడ్డుకున్నాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈక్రమంలో ఇద్దరూ తిట్టుకుంటూ ఆస్థానమండపంలోని ఫొటోస్టూడియో వద్దకు చేరుకున్నారు. అక్కడ సెక్యూరిటీ గార్డు సహనం కోల్పోయి యూనిఫాం షర్టు విప్పి మరీ ఫొటోగ్రాఫర్‌పై దాడికి దూసుకెళ్లారు. ఒకరిని ఒకరు నెట్టుకుంటూ దాడి చేసుకున్నారు. సమీప దుకాణదారులు వచ్చి సర్దిచెప్పి పంపారు. ఆదివారం జరిగిన ఈ ఘటనపై టీటీడీ బుధవారం స్పందించింది. ఫొటోగ్రాఫర్‌ను వివరణ కోరింది. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన గార్డును తిరుమల నుంచి తిరుపతికి పంపింది.

తిరుమలలో అస్వస్థతకు గురైన వ్యక్తి మృతి

శ్రీనివాస్ మృతదేహం

తిరుమల, జూలై2(ఆంధ్రజ్యోతి): తిరుమలలో మూడురోజుల క్రితం అస్వస్థతకు గురైన గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. తిరుమల టూటౌన్ సీఐ శ్రీరాముడు వివరాల మేరకు.. శ్రీకాళహస్తిలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్(43) అనారోగ్యానికి గురై గత నెల 29న తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి వెళ్లారు. ఆరోగ్య పరిస్థితి బాగలేకపోవడంతో వైద్యులు అదేరోజు రాత్రి స్విమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. శ్రీనివాస్ ఆస్పత్రిలో తెలిపిన ఊరు, పేరు తప్పా మరేవివరాలు లేకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని స్విమ్స్‌లోని మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసినవారు 94407 96772 నంబరుకు తెలియజేయాలని పోలీసులు కోరారు.

మొన్న హామీ.. నిన్న అమలు

మంగళవారం.. తిరుపతి నగరం మూడోవార్డులో మురుగునీటి కాలువ శుభ్రం లేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు చెప్పారు. కాలువ శుభ్రతకు కూటమి నేతలు హామీ ఇచ్చారు.

బుధవారం.. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చొరవ చూపారు. మున్సిపల్ అధికారులతో కలిసి ఆ కాలువలను శుభ్రం చేయించారు. దీంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- తిరుపతి (నేరవిభాగం), ఆంధ్రజ్యోతి**

పొంచి ఉన్న ప్రమాదం

ఆదమరిస్తే అంతేసంగతులు

తిరుపతి రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): రూరల్ మండలపరిధిలో ఎంఆర్‌పల్లె పోలీసు స్టేషన్ నుంచి ఆర్సీపురానికి వెళ్లేమార్గంలో చినుకుపడితే వర్షపునీరు పలుచోట్ల రోడ్డుపక్కనే నిల్వచేరుతోంది. దీంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బంది పడుతున్నారు. గతంలోనూ దీనిపై మీడియాలో కథనాలు వచ్చినా అరకొరగా పనులు చేపట్టి వదిలేశారన్న విమర్శలున్నాయి. ఇదేమార్గంలో ఎంఆర్‌పల్లె పోలీస్‌స్టేషన్ సమీపంలో అపోలో పార్మసీకి ఆనుకుని వెళ్లే మురుగునీరు డ్రైనేజీవ్యవస్థ(యూడీఎస్)కి సంబంధించిన మ్యాన్‌హోల్ పగిలిపోయింది. ఓపెన్‌గా తెరచుకుని ఉంది. వాహనదారులు, పాదాచారులు ఏమాత్రం ఆదమరచినా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీనికి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఎంఆర్‌పల్లె పోలీస్ స్టేషన్ నుంచి ఈఎస్ఐ ఆసుపత్రి వరకూ రహదారిపై కంకర తేలిపోయింది. బైరాగిపట్టెడలోని మున్సిపల్‌పార్కుని ఆనుకుని వెళ్తున్న యూడీఎస్‌కాలువలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు ముందుకు సక్రమంగా పారని పరిస్థితి. దీనిగుండా బయటకు వచ్చే మురుగు రోడ్డుపైకి చేరుతోంది. మురుగునీటి దుర్వాసన భరించలేకపోతున్నామని ఇక్కడి ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

ఈమార్గంలో జాగ్రత్తగా వెళ్లాల్సిందే..

సమన్వయంతో సమస్యలకు పరిష్కారం

● 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

తిరుపతి అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పార్టీకి సంబంధించి అంతర్గత విభేదాల సరిచేసుకుంటూ, కూటమి నాయకులు, కార్యకర్తల సమన్వయంతో అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే పులివర్తినాని అన్నారు. మంగళం పరిధిలో బుధవారం ఆయన తుడా చైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డితో కలసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తిరుమలనగర్ పంచాయతీ తుడాక్వార్టర్స్, కొళ్లఫారం వీధుల్లో సీసీరోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలను పలకరించారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, నియోజవకర్గంలో చేసిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా వివరించారు. మహిళలు మాట్లాడుతూ ఎలాంటి రౌడీయిజం లేకుండా ప్రశాంతంగా గడుపుతున్నామన్నారు. తల్లికి వందనం నగదు, గ్యాస్ నగదు, పింఛన్ సకాలంలో అందుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నాని మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం మూడునెలలు పాటు నిర్వహిస్తామన్నారు. స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించే దిశగా ముందుకెళ్తున్నారు. ఉమ్మడి మంగళం పంచాయతీకి రూ. 5.5కోట్లతో తెలుగుగంగ నీరును జలజీవన్‌పథకం ద్వారా అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సర్వే అకాడమీ ల్యాండ్ స్థలంలో టిడ్కోఇళ్లు నిర్మించబోతున్నామని తెలిపారు. తుడాక్వార్టర్స్‌లో భోజనం చేసి స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. రాత్రి 8గంటల వరకూ 220 ఇళ్లను సందర్శించారు.

ముగిసిన సాక్షాత్కార వైభవోత్సవాలు

గరుడ వాహనంపై కల్యాణ వెంకన్న

చంద్రగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసమంగాపురంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాలు బుధవారం ముగిశాయి. ఉదయం నిత్యసేవలనంతరం ఆలయ ముఖమండపంలోఉత్సవర్లను అభిషేకించి స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ఊంజల్ సేవ అనంతరం ఉత్సవమూర్తిని శోభాయమానంగా అలంకరించి గరుడ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్లు రాజ్‌కుమార్, రమేష్‌కుమార్, అర్చకులు బాలాజీరంగాచార్యులు, శేషాద్రిచార్యులు, పార్థసారధి, నారాయణచార్యులు తదితరుల పాల్గొన్నారు. గురువారం ఉదయం ఉత్సవర్లను ఊరేగింపుగా శ్రీవారిమెట్టు మార్గంలోని పార్వేట మండపానికి తీసుకెళ్లి పార్వేట ఉత్సవం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం ఉత్సవర్లను మళ్లీ ఊరేగింపుగా తీసుకురానున్నారు.

విద్యుత్ భద్రతా వారోత్సవాల బ్యానర్ ఆవిష్కరణ

బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న టౌన్ ఈఈ వి.చంద్రశేఖర్ రావు

తిరుపతి(ఆటోనగర్), జూలై2(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలు విద్యుత్ ప్రమాదాలాకు దూరంగా ఉండాలని తిరుపతి టౌన్ డివిజన్ ఈఈ చంద్రశేఖర్‌రావు సూచించారు. బుధవారం తమ కార్యాలయ ప్రాంగణంలో విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా బ్యానర్‌న ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వర్షం కురుస్తున్న సమయంలో ప్రజలు విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను తాకరాదన్నారు. చెమ్మ చేతులతో స్విచ్‌లు వేయరాదన్నారు. అలాగే విద్యుత్ స్థంభాలను కూడా ముట్టుకోకూడదన్నారు. విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉంటే తమ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డీవైఈఈలు మునిప్రసాద్, రమేష్ బాబు, ఏఈలు కేశవులు, వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణ నారావారిపల్లె పనులు వేగవంతం చేయండి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి పనులనుమరింత వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన ఈఅంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు విషయంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈజీ మార్టు సహకారంతో రీటైల్ అవుట్‌లెట్ స్టోర్లకు చర్యలు తీసుకోవాలన్నారు. కిచెన్ గార్డెనింగ్, టెర్రస్ గార్డెనింగ్‌పై శిక్షణ ఇవ్వాలన్నారు. పంచాయతీల్లో వందశాతం సౌర విద్యుత్ సర్వీసుల లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. మహిళా పోలీసులకు ఆన్‌సైట్ స్క్రీనింగ్ వందశాతం పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి ద్వారా సీసీరోడ్లు, తాగునీటి ట్యాంకులు, 33/11కేవీ ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్ల పనులను పూర్తిచేయాలని సూచించారు. స్వచ్ఛత కోసం హోం కంపోస్టింగ్ లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ, ఉపాధి కల్పనపై ఆరా తీశారు.స్పెషల్ ఆఫీసర్, డీపీవో సుశీలాదేవి, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు శోభన్‌బాబు, శ్రీనివాస్‌ప్రసాద్,డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్, అధికారులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి అరెస్టుకు నిరసన

భాకరాపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అరెస్టుకు నిరసనగా భాకరాపేటలో వైసీపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించాయి. గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపాయి. మండల పార్టీ అధ్యక్షుడు సింహాల మోహన్, ఎంపీపీ యుగంధర్ రెడ్డి, వైఎస్-ఎంపీపీ దామోదర్ రెడ్డి, సహదేవరెడ్డి, భూపాల్, సీతాపతి పాల్గొన్నారు

'స్టాప్ అండ్ వాష్'కు ప్రాధాన్యం

తిరుపతి(నేరవిభాగం), జూలై 2(ఆంధ్రజ్యోతి): గత నెల రోజుల వ్యవధిలో తిరుమల ఘాట్ రోడ్లతో పాటు వివిధ ప్రాంతాల్లో జరగుతున్న వాహనాల ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని జిల్లా పోలీసు యంత్రాంగం స్టాప్ అండ్ వాష్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా 239 ప్రదేశాల్లో 5549 వాహనాలకు తనిఖీలు చేసి 3226 వాహనాల డ్రైవర్లతో స్టాప్ అండ్ వాష్ చేయించారు. దీంతో పాటు 297 మంది వాహనదారులను తనిఖీలు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసులు నమోదు చేశారు. రాత్రి పూట మద్యం తాగి రోడ్లపై తిరుగుతున్న ఆకతాయిలు, రౌడీలు, జులాయిగా తిరుగుతున్న 1837 మందిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. జిల్లాలో 465 హోంస్టేలను తనిఖీలు చేసి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. బహిరంగంగా మద్యం తాగే 1687 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

గుండెపోటుతో ట్రాన్స్‌కో ఏఈ మృతి



పోలయ్య (ఫైల్‌ఫొటో)

చిట్టమూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): చిట్టమూరు ట్రాన్స్‌కో ఏఈ పోలయ్య (56) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు... బుధవారం సాయంత్రం విధులు ముగించుకుని తన స్వగ్రామమైన కోట మండలం విద్యానగర్‌కు వెళ్లారు. ఇంట్లో ఉండగా ఛాతిలో నొప్పి రావడంతో కుప్పకూలి పోయారు. కోట ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. పోలయ్యకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

ఇంటింటా టీడీపీ శ్రేణుల ప్రచారం

చంద్రగిరి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయా పంచాయతీలలో స్థానిక టీడీపీ నాయకులు ప్రారంభించారు. ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి గురించి కరపత్రాల ద్వారా వివరించారు.

పాకాల: ఊట్లవారిపల్లెలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు ప్రారంభించారు. ఇంటింటికీ కరపత్రాలను పంచిపెట్టారు. 55 పోలింగ్ బూత్‌ల పరిధిలోని గ్రామాల్లో స్థానిక నాయకులు పాల్గొన్నారు. మండల టీడీపీ కన్వీనర్ బి.నాగరాజనాయుడు, కార్యదర్శి ఫల్గుణ, మార్కెట్ కమిటీ చైర్మెన్ కె.సుధాకరయ్య, నాయకులు బి.మహేష్ కుమార్, బి.ఈశ్వర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

భాకరాపేట: తిప్పిరెడ్డిగారిపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళీ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి మదనమోహన, ఆర్వీ రమణారెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, దామోదర్, వెంకటనాగిరెడ్డి, గురుమూర్తి, సహదేవరెడ్డి, మునస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం: రావిళ్లవారి పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు తిరుమలరెడ్డి పాల్గొన్నారు. ఏడాదిలో నియోజకవర్గంలో జరిగిన పనులను ఆయన నేతలతో ఇంటింటికి వెళ్లి వివరించారు. నాయకులు జనార్దనచౌదరి, ఉమాపతినాయుడు, నరసింహారెడ్డి, హరిప్రసాద్, ఢిల్లీనాథరెడ్డి, జేడీ జగన్, మునిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఎర్రావారిపాలెం:** స్థానిక పంచాయతీలో టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నాయకులు దేశిరెడ్డి రఘునాథ, మహేష్ నాయుడు, తలకోన ట్రస్ట్ చైర్మన్ సోమనాథ రెడ్డి,మధు,దేవి, కొమ్మాక లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలిఏడాది కార్యక్రమంలో భాగంగా ఊట్లవారిపల్లె, తిప్పిరెడ్డిగారిపల్లె,ఎర్రావారిపాలెం,రావిళ్లపల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు,కార్యకర్తలు

పట్టించుకోండి సారూ..!

ట్రాన్స్‌ఫార్మర్ తుప్పు వదిలేనా?

మంగళం పరిధిలోని సప్తగిరికాలనీ సచివాలయానికి వెళ్లే మార్గంలో ఓ ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా తుప్పుపట్టిపోయింది. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం, ఓల్టేజ్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా విద్యుత్ విభాగం అధికారులు పట్టించుకోలేదని వాపోతున్నారు. ఎప్పుడు పేలుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి పాతదాని స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

- తిరుపతి అర్బన్ (ఆంధ్రజ్యోతి)

'గంగ' నేలపాలు

కరకంబాడి రోడ్డు డీ మార్ట్ దాటుకున్న తర్వాత రోడ్డు అంచులో తెలుగుగంగ పైపుల నుంచి నీరు లీకవుతోంది. మరమ్మతులు చేయడానికి తవ్వి వదిలేశారు. దీంతో మరింత లీకేజీతో తాగునీరు మురుగుకాలువలో కలుస్తోంది. 'అయ్యో నీరు వృథా అవుతోందే' అని దారిన పోయేవారు వాపోతున్నా అధికారులకు మాత్రం పట్టడం లేదు. తిరుపతి నగరంలో తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకునైనా దృష్టి సారించాల్సి ఉంది.

- తిరుపతి అర్బన్ (ఆంధ్రజ్యోతి)

మెగా జాబ్‌మేళాకు స్పందన

అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తున్న సంస్థల ప్రతినిధులు

తిరుపతి అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొత్త వీధిలోని కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మెగాజాబ్‌మేళా విశేష స్పందన లభించింది. పేటీఎం, రీటైల్, అపోలో సంస్థల ప్రతినిధులు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి ఉపాధి అవకాశాలు కల్పించారు. 50మందికి ఉద్యోగం లభించడంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు, కార్యదర్శి శ్రీధర్, హేమచంద్రకుమార్, మధు, సురేష్, సుకుమార్, రామమూర్తి, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం వితరణ

తిరుపతి అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): డాక్టర్స్ డే వారోత్సవాలను పురస్కరించుకుని ప్రసూతి ఆస్పత్రి ముందుభాగంలో బుధవారం ఉదయం లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి ఆధ్వర్యంలో గర్భిణులకు, వారి సహాయకులకు అల్పాహారం అందజేశారు. 95మందికి రక్తపరీక్షలు చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీలదేవి దాతలను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి అధ్యక్షుడు బండి మధుసూదన్‌రెడ్డి, మక్కిన భాస్కర్, చక్రపాణి, పురుషోత్తం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కళా ఉత్సవాలను జయప్రదం చేయండి

శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న చంద్రా నాయక్

తిరుపతి (ఆటోనగర్), జూలై 2 (ఆంధ్రజ్యోతి): సీపీఐ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని ఆగస్టులో ఒంగోలులో నిర్వహించే కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు చంద్రానాయక్, సి.పెంచలయ్య కోరారు. తిరుపతిలో బుధవారం నిర్వహించిన జిల్లా కళాకారుల శిక్షణా శిబిరంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, వందేళ్ల చరిత్ర గల సీపీఐ ఉద్యమ నేపథ్యాన్ని తెలియజేస్తూ కళాకారులు తమ ఆట, పాటలతో ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో నాయకులు పి.మురళి, ఎస్.గుర్రప్ప, జె.నాగరాజు, చారులత పాల్గొన్నారు.

పచ్చదనం కోసం..!

ఎస్వీయూకు రిటైర్డు బ్యాంకు ఉద్యోగి దామోదరం గుప్తా విరాళం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ యూనివర్సిటీలో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం ఓ దాత రూ.25 వేలు విరాళాన్ని అందించారు. యూనియన్ బ్యాంకు రిటైర్డు మేనేజర్ ఎంఎస్ దామోదరం గుప్తా ఈ విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు చెక్కును వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు బుధవారం అందజేశారు. ఇటీవల మృతి చెందిన తన మిత్రుడు సివిల్ అసిస్టెంట్ సర్జన్ కె.కాశీనాథ్ పిళ్లై (పత్తికొండ) జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని ఇచ్చారు. దామోదరం గుప్తాకు యూనివర్సిటీ అధికారులు ధన్యవాదాలు తెలియజేశారు.

టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించండి

ఎమ్మార్‌పల్లె ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నోట్‌బుక్స్ పరిశీలిస్తున్న బాలాజీ

తిరుపతి(విద్య), జూలై 2 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తిరుపతి ఉప విద్యాశాఖాధికారి బాలాజీ సూచించారు. బుధవారం ఆయన ముత్యాలరెడ్డిపల్లె ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హెచ్ఎం హరినాథరెడ్డికి పలు సూచనలు చేశారు. ఈ ఏడాది అత్యుత్తమ మార్కులు సాధించేందుకు ఇప్పటి నుంచే విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను మరింతగా పెంచడానికి కృషి చేయాలని సూచించారు. ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి విజయవంతం చేయాలని ఆదేశించారు. దీనికి ముందు ఆయన ఉపాధ్యాయుల హాజరు, ఇతర రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం గురించి తెలుసుకున్నారు.పదవతరగతి విద్యార్థుల నోట్‌బుక్స్‌ను పరిశీలించారు.

వీధి విక్రయదారులకు గుర్తింపు కార్డులిస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ మౌర్య

తిరుపతి, జూలై2(ఆంధ్రజ్యోతి) : నగర్ పరిధిలో అర్హులైన వీధి విక్రయదారులను గుర్తించి నగరపాలక సంస్థ తరఫున గుర్తింపు కార్డులు త్వరలో అందిస్తామని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. వీధి విక్రయదారులను గుర్తించడం, నిబంధనలపై వెల్ఫేర్ సెక్రటరీలు, ఆర్పీలకు బుధవారం కచ్చపి ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ వీధి విక్రయదారులపై జరుగుతున్న సర్వే పారదర్శకంగా ఉండాలన్నారు. రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే పూర్తయిన వెంటనే గుర్తించిన వీధి విక్రయదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఇతరులు గుర్తింపు కార్డులు ఇస్తే అవి చెల్లవని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మెప్మా సీఎంఎంలు కృష్ణవేణి, సోమకుమార్, సీవోలు, స్ట్రీట్ వెండార్స్ యూనియన్ నాయకులు శివకుమార్ పాల్గొన్నారు.

కాలువల్లో చెత్త వేయొద్దు

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నేత బాలసుబ్రమణ్యం తదితరులు

తిరుపతి, జూలై2(ఆంధ్రజ్యోతి) : నగరంలోని మురుగునీటి కాలువల్లో చెత్త వేయవద్దని, ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య సిబ్బందికి అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య కోరారు. బుధవారం ఉదయం నగరంలోని 2, 3 వార్డుల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులు, స్థానిక నాయకులతో కలసి కమిషనర్ పరిశీలించారు. కాలువల్లో చెత్త ఉండటాన్ని చూసి ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు కూడా కాలువల్లో చెత్త వేయరాదని సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఉన్నారు. కాగా స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడీపీ నేత కోడూరు బాల సుబ్రమణ్యం, సీపీఐ నేత చిన్నం పెంచులయ్య కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

హోంగార్డు కుమారుడికి ఆర్థిక సాయం

తిరుపతి (నేరవిభాగం), జూలై 2(ఆంధ్రజ్యోతి): తిరుపతి హోంగార్డు యూనిట్‌లో పనిచేస్తున్న కిషోర్ కుమారుడు ఎన్. సూర్యకు జిల్లా పోలీసు శాఖ తరపున బుధవారం ఎస్పీ హర్షవర్ధన్ రాజు రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. 10వ తరగతి చదువుతున్న సూర్య శ్రీలంకలో జరగనున్న అండర్ 21 సౌత్ ఏసియా కరాటే పోటీలకు ఎంపికయ్యాడు. అయితే ఆర్థిక స్థోమత లేకపోవడంతో పోటీలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న ఎస్పీ ఈ మేరకు సాయం అందించారు. ఎస్పీకి సూర్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

మధురానగర్ నర్సరీ వీధిలో - మధురానగర్‌లో పొంగిపొర్లుతున్న మురుగునీరు - బురదమయంగా మారిన రోడ్డు

పారిశుధ్యానికి పాతరేశారు..!

తిరుపతి అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్యం పూర్తిగా పడకేసింది. మధురానగర్, సుందరయ్యనగర్, యశోదనగర్, రైల్వేకాలనీ, సప్తగిరినగర్‌లలో మూడు నెలలుగా యూడీఎస్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన యూడీఎస్ కాలక్రమేణ పూడిపోయింది. దీంతో తరచూ మ్యాన్‌హోల్స్, సైడు కాలువల నుంచి వీధులపై మురుగునీరు ప్రవహిస్తూ ఇళ్ల ముందు దుర్గంధం వెదజల్లుతోంది. కంపును భరించలేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. బడి పిల్లలు మురుగు నీటిపైనే ముక్కులు మూసుకుని రాకపోకలు సాగిస్తుండడం కనిపిస్తోంది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. చంటి బిడ్డలతో తల్లులు ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయి. దోమలు విజృంభిస్తుండడంతో రాత్రిపూట జాగారం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో యూడీఎస్ మరమ్మతు పనులు నత్తనడకన సాగుతుండడం కూడా ఒక కారణంగా తెలుస్తోంది. దీనికితోడు చాలా ప్రాంతాల్లో చెత్త కూడా తొలగించడం లేదని ఆయా ప్రాంతాల వారు చెబుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోతున్నారు. కమిషనర్ తమ ప్రాంతాలను సందర్శించాలని వేడుకుంటున్నారు.

రోడ్డును తవ్వి వదిలేసిన దృశ్యం

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు

యూడీఎస్ పాడైనా పట్టించుకోవడం లేదు. ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా స్పందన లేదు. కంపు భరించలేక ఇల్లు వదిలి వెళ్లిపోతున్నాం. బడి పిల్లలు నానా అవస్థలు పడుతున్నారు. పారిశుధ్య కార్మికులు ఉన్నా లేనట్లే అనిపిస్తోంది. అధికారులకు ఇలాంటి సమస్య ఎదురైతే మూలన కూర్చుంటారా.

- లలితాదేవి(మధురానగర్)

రోజుల తరబడి ఇంటి ముందే మురుగునీరు

మురుగునీరు రోజుల తరబడి ఇళ్ల ముందు ప్రహిస్తోంది. ఫిర్యాదుచేసినా స్పందించడం లేదు. ప్రజా సమస్యల పరిష్కారవేదికలోనూ అర్జీల ద్వారా అందించాం. అయినా సమస్యకు పరిష్కారం లభించలేదు. మా ఇబ్బందులు ఎప్పటికి తొలుగుతాయో తెలియడం లేదు.

- హిమబిందు(మధురానగర్)

కంపు భరించలేకపోతున్నాం..

నిద్రలేస్తే మురుగునీరు చూడాల్సి వస్తోంది. కంపు భరించలేకపోతున్నాం. మున్సిపల్ అధికారులకు చెప్పినా సమస్య తీరడంలేదు. ప్రజా ప్రతినిధులు ఓట్ల కోసం క్యూకడతారు. అది చేస్తాం, ఇది నెరవేరుస్తాం అంటూ హామీలు ఇస్తారు. గెలిచిన తర్వాత ఇటువైపు తొంగిచూడరు. ఒక్కసారి చూడండి మా బాధలు అర్థమవుతాయి.

- గజలక్ష్మి (సప్తగిరినగర్)

పండగలా 'తొలి అడుగు'

ఇంటింటికీ సూపర్ 6 పథకాలపై టీడీపీ అభిప్రాయ సేకరణ

ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న రాజేంద్రప్రసాద్, సుగుణమ్మ తదితరులు

తిరుపతి, జూలై2(ఆంధ్రజ్యోతి) : కూటమి పాలన ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో 'తొలి అడుగు' పేరిట బుధవారం టీడీపీ నాయకులు చేపట్టిన కార్యక్రమం పండుగలా ప్రారంభమైంది. సూపర్ సిక్స్ హామీల పురోగతిని ప్రజలకు వివరించడమే కాకుండా ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. ప్రభుత్వంపై ఈ సందర్భంగా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో 34వ డివిజన్‌లోని దేవేంద్ర థియేటర్ శివాలయం వీధిలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ ప్రధాన పరిశీలకుడు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, నాయకులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, శ్రీధర్ వర్మ, రుద్రకోటి సదాశివం, మునిశేఖర్ రాయల్, పాటకం వెంకటేష్, సింగంశెట్టి సుబ్బరామయ్య, ఊట్ల సురేంద్ర నాయుడు, కరాటే చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలపై ముగిసిన వర్క్‌షాప్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 2 (ఆంధ్రజ్యోతి): పద్మావతి మహిళా యూనివర్సిటీలో మూడు రోజులుగా జీవన నైపుణ్యాలపై నిర్వహించిన వర్క్‌షాప్ ముగిసింది. ముగింపు సభలో వీసీ ప్రొఫెసర్ వెన్నం ఉమ, డీన్ ప్రొఫెసర్ వాణి, ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్ ఉష పాల్గొని మాట్లాడారు. ఎంపిక చేసిన 35 మంది అధ్యాపకులు ఇందులో పాల్గొన్నట్లు చెప్పారు. విద్యార్థులకు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి జీవితంలో రాణించేందుకు లైఫ్‌స్కిల్స్ తప్పనిసరిఅని అన్నారు. ఆత్మన్యూనతను వదిలి ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలని కోరారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో 8 మందికి జైలుశిక్ష

తిరుపతి(నేరవిభాగం), జూలై 2(ఆంధ్రజ్యోతి): నగరంలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 23 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారిని బుధవారం తిరుపతి జిల్లా అదనపు న్యాయమూర్తి గ్రంధి శ్రీనివాస్ ఎదుట హాజరుపరచగా కె.వెంకటేష్, ఎస్.మహ్మద్, సి.చరణ్‌కుమార్, ఎస్.సుబ్రహ్మణ్యం, సి.కాశి, టి.విజయ్, ఎం.యువరాజ్, పి.ధనశేకర్‌కు రెండు రోజులు జైలుశిక్ష విధించారు. మొత్తం 23 మందికి రూ.10వేలు చొప్పున రూ.2.30 లక్షలు జరిమానా విధించారు.

రూ.60కోట్లతో అభివృద్ధి పనులు

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి

సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు

తిరుపతి, జూలై2(ఆంధ్రజ్యోతి) : ఏడాది కాలంలో నగరంలో రూ.60కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 33, 9వ డివిజన్ల పరిధిలోని అబ్బన్న కాలనీ, మారుతీనగర్ పరిధిలో రూ19.25లక్షలతో నూతనంగా నిర్మించిన యూజీడీ లైన్, సీసీ డ్రైన్, సీసీ రోడ్లను ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు దూది కుమారి, నరసింహాచారి, నరేంద్ర, సీకే రేవతి, శైలజ, వరికుంట్ల నారాయణలతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంగా నగరపాలక సంస్థలో పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. గతంలో కార్పొరేషన్‌పై రూ.150 కోట్లు అప్పుల భారం మోపగా, ప్రాధాన్యత క్రమంలో రూ.75కోట్లు చెల్లించినట్లు చెప్పారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా ప్రజల నుంచి వస్తున్నాయని చెప్పారు. నగరంలోని మురుగునీరు తూకివాకం వెళ్లే రేణిగుంట ప్రాంతంలో రోడ్డు మధ్యలో కుంగిపోయిందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చి సుమారు రూ.20 కోట్లతో డెమానుస్ట్రేషన్ ప్రాజెక్ట్‌గా పరిష్కరించేందుకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజారెడ్డి, బాలాజీ, బండ్ల లక్ష్మీపతి, వినోద్ రాయల్, రాజేష్ ఆచారి, శేషాద్రి పాల్గొన్నారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై జీపు యజమాని దాడి

● అడ్డుకున్న వారిపైనా దౌర్జన్యం ● అదుపులోకి తీసుకున్న పోలీసులు.. జీపు సీజ్

సీజ్ చేసిన జీపు

తిరుపతి(నేరవిభాగం), జూలై 2(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై జీపు యజమాని దాడి చేసిన ఘటన బుధవారం సాయంత్రం తిరుపతి ఆర్టీసీ బస్టాండు వద్ద చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఆర్టీసీ బస్టాండు వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ వెంకటరెడ్డి విధులు నిర్వహిస్తున్నాడు. రిజిస్ట్రేషన్ లేని జీపు ఒకటి పూర్ణకుంభం సర్కిల్ నుంచి లీలామహల్ వైపు వెళుతోంది. ఆర్టీసీ బస్టాండు బయట ఫ్లైవోవర్‌కు ముందు వైపు పోలీసు సైరన్ వేసుకుంటూ అతివేగంగా వచ్చి రోడ్డుపై ఉన్న రెండు ఆటోలను ఢీకొట్టింది. కానిస్టేబుల్ వెంకటరెడ్డి అతని వద్దకు వెళ్లి జీపును పక్కకు పెట్టాలని కోరారు. ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న జీపు యజమాని కానిస్టేబుల్‌ను కొట్టాడు. దీన్ని గమనించిన కొందరు ఆటోడ్రైవర్లు అక్కడకు చేరుకుని జీపు యజమానిని పట్టుకునే ప్రయత్నం చేయగా అక్కడి నుంచి అతివేగంగా తప్పించుకుని ఫ్లైవోవర్‌పై వెళ్లాడు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అలిపిరి పోలీసుస్టేషన్‌కు సమీపంలో అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. జీపును సీజ్ చేశారు. ఘటనపై విచారణ జరిపి, నివేదిక ఇవ్వాలని ఎస్పీ ఆదేశించినట్లు తెలిసింది.

ఆర్అండ్‌బీ ఈఈ బదిలీ

తిరుపతి(కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా అర్అండ్‌బీ ఈఈగా పనిచేస్తున్న మధుసూదన్ రావును కడప జిల్లా క్వాలిటీ కంట్రోల్ ఇన్‌చార్జి ఎస్ఈగా నియమిస్తూ ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్‌దండే ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి ఆర్అండ్‌బీ ఈఈగా నరసరావుపేట నుంచి రాజానాయక్ బదిలీపై వస్తున్నట్లు అధికారులు తెలిపారు.

బీజేపీ జాతీయ కౌన్సిల్‌లో జిల్లా నుంచి ఇద్దరికి చోటు

దయాకర్‌రెడ్డి - మునిసుబ్రహ్మణ్యం

తిరుపతి(ఉపాధ్యాయనగర్), జూలై 2(ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా నాయకులు ఇద్దరికి జాతీయ కౌన్సిల్‌లో స్థానం లభించింది. గతంలో తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసి ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, గతంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తిరుపతికి చెందిన మునిసుబ్రహ్మణ్యం చోటు దక్కించుకున్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

PASSPORT MISSING
My Passport Number: V5416532 Veeramallu Shivanaga Chandu S/o Kasi Jagannadham Veeramallu, D.No: 23-2-150/1A, TTD Plots, Lakshmi Nagar, MR Palli, Tirupati, Chittoor District, A.P. 517501. I have lost my Passport in My House Swifting. if any one know please inform Ph: 98661 77356..
AJT - 1397

WANTED
తిరుపతి రైల్వేస్టేషన్ ఎదురుగా ప్రముఖ లాడ్జినందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్స్, రూంబాయ్స్, క్లీనింగ్ లేడీస్ కావలెను. వయస్సు: 30 నుండి 45. సంప్ర: 98485 86831
AJT -1399

వెంటనే కావలెను
లేసర్ మెషిన్ ఆపరేటర్, ఎంబ్రాయిడరీ మెషిన్ ఆపరేటర్, ఇన్వెంటరీ మేనేజర్, డేటా ఎంట్రీ, అర్హత : 10th Pass ప్రత్యేకమైన నైపుణ్యాలు అవసరం లేదు. పూర్తిస్థాయి ఉద్యోగం. మరిన్ని వివరాలకు సంప్ర. Darshan Dresses, Cell : 9505751243 / 9440250863.
AJT - 239882

CHANGE OF NAME
I, KAIVARAM USHARANI (Old Name), W/o K MURALI, R/at D.No.28-102/13/5/7-2, Kothapeta, Reddemma Quarters Back Side, Punganur -517247, Chittoor Dist, AP. I have changed my name to K MANJULA (New Name).
AJT - 1398

PLOTS FOR SALE
అతి తక్కువ ధరల్లో 42 సులభ వాయిదా పద్ధతిలో, తుడా/ డిటిసిపి ఆమోదించబడిన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు సంప్ర: 91145 61456.
AJT - 1394

వధువు కావలెను
69 తిరుపతి బలిజ ద్వితీయ చురుకైన వ్యక్తికి తగిన సిరిగల అందమైన స్త్రీ వధువుగా కావలెను. ఇష్టమైన వాళ్ళు మాత్రమే సంప్రదించగలరు. డైరెక్ట్: 83338 67884
AJT - 239883

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237881

WANTED
Wanted teachers for Higher class All Subjects and Computers Teacher,Hostel CooK, for a Reputed School in S.N Puram, Tirupati, Attractive Salary, Cell: 92908 98331,70138 81383.
AJT - 1393

నేపాల్ రైలు యాత్ర
మహాలయ పక్షంలో నేపాల్ (ముక్తినాధ్) తేది. 06-09-25. 12 రో టీ1కి 25,000/- (రైలు, భోజనం, రూం, A/c బస్సు). కె. వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-212094

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

గల్లంతైన తలకోన ఎగువ ఝరి

గల్లంతైన షహీల్

తలకోనలో మదనపల్లె యువకుడి గల్లంతు

ఎర్రావారిపాలెం, జూలై2 (ఆంధ్రజ్యోతి): తలకోన ఎగువన ఈతకు దిగి గల్లంతయ్యాడో యువకుడు. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా మదన పల్లెకు చెందిన రియాజ్ ఆటోడ్రైవర్ కుమారుడు షహీల్ (21) ఆరుగురు మిత్రులతో కలిసి బుధవారం తలకోనకు వచ్చాడు. తలకోన పైభాగంలోని ఎగువ ఝరి వరకు ఎక్కారు. అక్కడి ఎగువగుండంలో సరదాగా ఈతకు దూకారు. నీటి మడుగు నుంచి షహీల్ ఎంత సేపటికీ బయటకు రాకపోవడంతో తోటి స్నేహితులు డయల్ 100కు సమాచారమిచ్చారు. ఎస్ఐ బాలకృష్ణ వెంటనే పీలేరు ఫైర్ సర్వీస్‌కు తెలియజేసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు, ఫైర్, అటవీ సిబ్బంది ఎంత వెతికినా షహీల్ అచూకీ తెలియలేదు. చీకటిపడటంతో వారు వెనుదిరిగారు. శేషాచలంలో ఎత్తు నుంచి నీరు మడుగులోకి వస్తుంది. ఆ నీరు సొరంగాల ద్వారా కింది భాగంలోకి ప్రవహిస్తుంది. నీటి మడుగున సొరంగం ఉందని తెలియక పోవడం, సరిగా ఈత రాకపోవడంతో ఈ యువకుడు గల్లంతయ్యాడని భావిస్తున్నారు. సాధారణంగా జలపాతం దిగువన ఈతకు దిగుతారు. ఎగువ ఝరి ప్రమాదకరం. అంత ఎత్తుకు వెళ్లడానికి అనుమతి కూడా లేదు. ఇటీవల కొందరు యువకులు అధికారుల కళ్ళు కప్పి అక్కడికి చేరుకుని సెల్ఫీలు దిగుతున్నారు.

పశుసంవర్ధక డిప్లొమా దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

తిరుపతిరూరల్, జూలై2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా నడిచే ఎస్వీవెటర్నరీ వర్సిటీ పరిధిలోని యానిమల్ హజబెండరీ పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 7వతేది వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవికుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ, అనుబంధ కళాశాలలో రెండేళ్ల కాలవ్యవధితో ఆంగ్లమాధ్యమంలో ఆఫర్ చేసే ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఇతర వివరాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ 'ఎస్వీవీయూ.ఈడీయూ.ఇన్'ని సంప్రదించాలని కోరారు.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 16 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 3 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

సోమవారం హుండీ ఆదాయం: రూ.3.97 కోట్లు

మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 76,126

తలనీలాలు సమర్పించినవారు: 24,720

ప్లాస్టిక్ కవర్లలో మిగిలిపోయిన తిండిని వెతుక్కుంటున్న పశువులు

తిండి కోసం ప్లాస్టిక్ కవర్లనే తినేస్తున్న పందులు, కుక్కలు

ప్లాస్టిక్ సిటీ

మళ్లీ తిరుపతి నగరాన్ని కమ్మేసిన భూతం

నిషేధాన్ని నీరుగార్చేశారు

ఏడేళ్ల కిందట అత్యంత సమర్థంగా ప్లాస్టిక్ నిషేధం అమలైన తిరుపతి నగరాన్ని మళ్లీ ప్లాస్టిక్ భూతం ఆక్రమించేసింది. నాయకుల పట్టనితనం, అధికారుల ఉదాశీనత వల్ల తిరుపతి ప్లాస్టిక్ సిటీగా మారిపోయింది. అందుకు సాక్ష్యమే ఈ చిత్రాలు...

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

నేడు ప్లాస్టిక్ కవర్ల వ్యతిరేక దినోత్సవం

వర్తమానం దారుణం

2025 జూలై 2: రాష్ట్రంలో అధికారం మారినా తిరుపతి నగరంలో ప్లాస్టిక్ తీరు మారలేదు. కూటమి నాయకులు ప్లాస్టిక్ భూతం జోలికి వెళ్లలేదు. అధికారులు కూడా మనకెందుకీ తలనొప్పి అని ఊరకుండిపోయారు. ఫలితంగా నగరం మొత్తం ప్లాస్టిక్ మయం అయిపోయింది. అత్యంత పలుచనైన కవర్లు సైతం విస్తృతంగా వినియోగంలోకి వచ్చేశాయి. ముంజులు మొదలు, సకల సరకులూ వాటిల్లోనే ఇస్తున్నారు. ఆఖరికి వేడివేడి టీ కూడా ప్లాస్టిక్ కవర్లలో పోసి పార్శిల్ ఇస్తున్నారు. కేన్సర్ కారకం అని ఎంత మొత్తుకున్నా ప్రజలు కూడా మారడం లేదు. కవర్లను మానడం లేదు. వాడేసిన ప్లాస్టిక్ కవర్లే చెత్తకుప్పల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయిన మురుగు కాలువల్లో పారుదల ఆగిపోతోంది. నగర వీధుల్లో తిరిగే పందులూ, పశువులూ ఆఖరికి కుక్కలు కూడా ఆహార పదార్థాల వ్యర్థాలున్న కవర్లను తినేస్తున్నాయి. స్వచ్ఛసర్వేక్షణ్‌లో ప్లాస్టిక్ ఫ్రీ సిటీ అంటూ గొప్పలు చెప్పుకోవడమే కానీ, వాస్తవం మాత్రం దారుణంగానే ఉంది.

గతం ఘనం

2018 అక్టోబరు2: గాంధీ జయంతి సాక్షిగా తిరుపతి నగరంలో ప్లాస్టిక్ నిషేధం అమలులోకి వచ్చింది. అప్పటికే నగరంలో ప్రజలకు దీనిపై విస్తృతంగా అవగాహన కలిగించారు. అప్పటి కమిషనర్ విజయరామరాజు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సహా అనేక సంస్థలు భాగమయ్యాయి. పెద్ద దుకాణాల నుంచి బండ్ల వ్యాపారుల దాకా అందరూ సహకరించారు. తమ ఆరోగ్యం కోసమే అని ప్రజలు అర్థం చేసుకున్నారు. అన్ని రకాల ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు బంద్ అయ్యాయి. ప్రత్యామ్నాయంగా కాయితం పొట్లాలు వినియోగంలోకి వచ్చాయి. చికెన్ దుకాణాలకి ప్రజలు ఇంటి నుంచి స్టీలు డబ్బాలతో వెళ్లడం అలవాటు చేసుకున్నారు. డ్వాక్రా సంఘాలు, నిరుద్యోగులను ప్రత్యామ్నాయ వస్తువులు తయారుచేసేలా ప్రోత్సహించారు. విజయరామరాజు తర్వాత తిరుపతి కమిషనర్‌గా వచ్చిన గిరీష కూడా ఇదే స్ఫూర్తితో నిషేధం అమలును కొనసాగించారు. రెండేళ్లపాటు తిరుపతి నగరం ప్లాస్టిక్ రహితంగా కనిపించింది. 2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రెండేళ్లపాటూ ఇదే పరిస్థితి తిరుపతి నగరంలో కనిపించింది. ఆ తర్వాత వైసీపీ నేతలు నిదానంగా నీరుగార్చే పని మొదలు పెట్టారు. ప్లాస్టిక్ కవర్ల తయారీ యూనిట్లకూ వైసీపీ నేతలకూ ఒప్పందం కుదిరిందనే ప్రచారం జరిగింది. యదాతథంగా మొత్తం అన్ని రకాల ప్లాస్టిక్ కవర్లూ మళ్లీ వచ్చేశాయి. మూడేళ్ల శ్రమ వృథా అయిపోయింది. నేతలకు ముడుపులు ముట్టడంతోనే ఇందుకు తెగబడ్డారనే విమర్శలు వచ్చాయి. నిషేధం కోసం రోడ్ల మీదకు వచ్చి కష్టపడ్డ సంస్థలు కూడా వైసీపీ వారితో మనకెందుకులే అని మిన్నకుండిపోయారు. ప్లాస్టిక్ భూతం మళ్లీ తిరుపతి నగరాన్ని కమ్మేసింది.

కాలువ మూత తెరిస్తే ప్లాస్టిక్ భూతం ప్రత్యక్షం(మధురానగర్‌లో)

కార్పొరేషన్‌పై వ్యర్థాల భారం

నగరంలో నాన్ బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు నగరపాలక సంస్థకు మోయలేనంత ఆర్థిక భారం పడుతోంది. ప్లాస్టిక్‌తో నిండిపోయిన కాలువలు, డ్రైన్లను శుభ్రపరిచేందుకు రూ57.13 లక్షలను ఏటా వెచ్చిస్తోంది.

మంగళం రోడ్డులో

పాస్టిక్ కవర్లూ, వ్యర్థాలతో ప్రగతినగర్, కొరమేనుగుంట ప్రాంతాల్లో పేరుకుపోయిన మురుగు కాలువలు

• సప్తవర్ణ శోభితం

గోవిందుడి పుష్పయాగం

తిరుపతి అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గోవిందరాజస్వామి ఆలయంలో బుధవారం కన్నులపండువగా పుష్పయాగం జరిగింది. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం చేశారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం 4గంటల వరకు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. మూడు టన్నుల మేర(12రకాల సంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల పత్రాలు) పత్ర, పుష్పాలతో ఉత్సవర్లను అభిషేకించారు. వీటిని ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాతలు సమకూర్చారు. సాయంత్రం ఉత్సవర్లు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీఈవో శాంతి, ఉద్యానవనాధికారి శ్రీనివాసులు, ఏఈవో గోపీనాథ్, అర్చకస్వాములు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్‌తో వరి పంటకు పిచికారి

పంటల సాగులో డ్రోన్ల వాడకం ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. బుధవారం బుచ్చినాయుడు కండ్రిగలో రైతు నాగేశ్వరనాయుడు డ్రోన్‌తో వరిపంటకు పురుగు మందులను పిచికారీ చేయించారు. ఎకరం పంటకు డ్రోన్‌తో ఐదు నిమిషాల్లో పిచికారీ చేసేశారు. దీనికి బాడుగ రూ.400 వసూలు చేశారు.

- బుచ్చినాయుడుకండ్రిగ, ఆంధ్రజ్యోతి

'తొక్కిసలాట' ఘటనపై తుదిదశకు న్యాయవిచారణ

● ఈనెలలో ప్రభుత్వానికి నివేదిక ● తిరుపతికి వచ్చిన జస్టిస్ సత్యనారాయణమూర్తి

తిరుపతి(కలెక్టరేట్), జూలై 2(ఆంధ్రజ్యోతి): 'తిరుపతి' తొక్కిసలాట ఘటనలో న్యాయవిచారణ ముగింపుదశకు వచ్చింది. ఈ నెలలో తుదినివేదకను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి బుధవారం తిరుపతికి చేరుకున్నారు. శ్రీవారి వైకుంఠ ఏకాదశి ద్వార దర్శన టోకెన్ల పంపిణీకి సంబంధించి జనవరి 8న తిరుపతిలోని పద్మావతి పార్కు వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతిచెందగా, 44మంది తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. దీనిపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తిని ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ చైర్మన్‌గా నియమించింది. ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు బాధితులు, ఈ ఘటనలో సస్పెండైన అధికారులతో పాటు విధుల్లో ఉన్న వివిధ శాఖల అధికారులు.. ఇలా సుమారు వందమందిని వివిధ దశల్లో విచారించారు. సుమారు 2వేల పేజీల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు తెలిసింది. ఇక, భవిష్యత్తులో టీటీడీ ఆలయాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సలహాలు, చర్యలతో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక ఇవ్వడానికి శ్రీవారి ఆలయంతో పాటు క్యూలైన్లను జస్టిస్ సత్యనారాయణమూర్తి పరిశీలించారు. న్యాయవిచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు నెలల గడువు ముగింపునకు రావడంతో చివరిసారిగా బుధవారం రాత్రి జస్టిస్ సత్యనారాయణమూర్తి తిరుపతికి వచ్చారు. కాగా, గురువారం కలెక్టరేట్‌లో పర్యటన.. శ్రీవారిని దర్శించుకుని వెళ్లనున్నారు.

భక్తుల సేవలకు ఆటంకం కలిగిస్తే చర్యలు

● టీటీడీలో 'ఎస్మా' అమల్లో ఉంది ● ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు సిద్ధమంటూ ప్రకటన

తిరుపతి(వైద్యం), జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి భక్తులకు సేవలు అందించే కాంట్రాక్టు ఉద్యోగులు విధులను బహిష్కరించి నిరసనలకు దిగితే చర్యలు తప్పవని టీటీడీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. కాంట్రాక్టు ఉద్యోగులు వారి సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలని టీటీడీ పేర్కొంది. 'భక్తుల సేవలకు ఉద్యోగులు ఆటంకం కలిగించే చర్యలను నిషేధించే ముఖ్యమైన సేవల నిర్వహణ చట్టం(ఎస్మా) టీటీడీలో అమల్లో ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టు ఉద్యోగులు వారి విధులను బాధ్యతగా నిర్వర్తించాలి. ప్రపంచవ్యాప్త గుర్తింపున్న అధ్యాత్మిక సంస్థల్లో విధులను బహిష్కరించడం సరికాదు. నిబంధనలు ఉల్లంఘించి సమ్మెబాట పడితే ఎస్మా చట్టాన్ని అమలు చేస్తాం. ఎస్ఎల్ఎస్ఎంపీసీ సంస్థతోపాటు కాంట్రాక్టు, పలు సొసైటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు విధులను బహిష్కరిస్తే ఎస్మా చట్ట ప్రకారం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం. గతంలో ఇదే తరహాలో విధులను బహిష్కరిస్తే మళ్లీ విధుల్లోకి తీసుకున్నాం. ఈసారి తొలగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ విధుల్లోకి తీసుకునేది లేదు. ఉద్యోగుల విధులకు టీటీడీతో సంబంధం లేని బయట వ్యక్తులు ఆటంకం కలిగిస్తే క్రిమినల్ చర్యలకూ వెనకాడం' అని ఆ ప్రకటనలో హెచ్చరించింది.

స్విమ్స్‌లో వైద్య సేవలను బహిష్కరిస్తే చర్యలు

'స్విమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి శ్రీనివాస కార్పొరేషన్‌లోని కాంట్రాక్టు ఉద్యోగులు కొంత కాలంగా పలు రకాల కోర్కెలతో విధులను బహిష్కరించేందుకు సిద్ధపడుతున్నారు. స్విమ్స్‌లో ఎస్మా చట్టం అమల్లో ఉన్నందున సమ్మె నోటీస్ ఇవ్వడం చట్ట విరుద్ధమనే విషయాన్ని సిబ్బంది గుర్తుంచుకోవాలి' అని స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప విధులు బహిష్కరిస్తే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. విధులను బహిష్కరించిన వారిని ఒకసారి తొలగిస్తే మళ్లీ తీసుకునే అవకాశం లేదన్నారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సిబ్బంది తమ విధులను కొనసాగించాలని సూచించారు. స్విమ్స్‌తో సంబంధం లేని బయటి వ్యక్తుల ప్రమేయంతో నిరసనలకు దిగితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

ఎర్రచందనం సీజ్డ్ వెహికల్స్ వాడేస్తున్నారు!

రేణిగుంట రోడ్డులో ప్రమాదానికి గురైన టాస్క్‌ఫోర్సు అధికారి వాడిన కారు

మంగళం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎర్రచందనాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ వాహనాలను టాస్క్‌ఫోర్సు అటవీ శాఖ అధికారులు వ్యక్తిగత అవసరాలకు వాడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సీజ్ చేసిన వాహనాలను సొంత అవసరాలకు వినియోగించడం చట్టరీత్యా నేరం. పట్టుబడ్డ వాహనాలలో కండిషన్‌లో ఉన్న వాటిని ప్రభుత్వ, అటవీ శాఖ ఉన్నతాధికారుల అనుమతితో డిపార్ట్‌మెంట్ అవసరాలకు కొంతకాలం వాడుకునే వెసులుబాటు ఉంది. దీన్ని ఆసరాగా తీసుకుని కొందరు అధికారులు డిపార్ట్‌మెంట్ పేరుతో కుటుంబ అవసరాలకు వాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే టాస్క్‌ఫోర్సుకు చెందిన సీఐ స్థాయి అధికారి తన కుటుంబ సభ్యులతో కలిసి సుదూర ప్రాంతానికివెళ్లి తిరిగి తిరుపతికి వస్తుండగా రేణిగుంట రోడ్డులో ఏపీ16 సీఆర్3299 నెంబరు కారు ప్రమాదానికి గురైంది. ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డ ఈ కారును నడిపిన డ్రైవర్ మరో కారును ఢీకొట్టాడు. పైగా దెబ్బతిన్న కారును మరమ్మతు చేయించాలని అవతలి వ్యక్తిపై బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఈ కేసు గురించి టాస్క్‌ఫోర్సు ఉన్నతాధికారులకు తెలియకపోవడం గమనార్హం.

సీజ్డ్ వాహనాలను కుటుంబ అవసరాలకు వాడటం నేరం

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డ వాహనాల్లో కండిషన్ బాగా ఉన్న వాటిని ప్రభుత్వ, పీసీసీఎఫ్ అనుమతితో శాఖాపరమైన అవసరాల కోసం వినియోగిస్తుంటాం. కుటుంబ అవసరాల కోసం వినియోగించకూడదు. నేను వచ్చిన తర్వాత సీజ్డ్ వాహనాలను వాడటంలేదు. మంగళవారం రేణిగుంట రోడ్డులో జరిగిన ప్రమాదం గురించి సమాచారంలేదు. అయితే వాహనానికి పీసీసీఎఫ్ అనుమతి ఉంది. దానిపై స్పష్టత రావాల్సి ఉంది. విచారణ జరుపుతాం.

- ఎస్పీ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్సు

ఇసుక డంప్ స్వాధీనం

సత్యవేడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు మండలం వానెల్లూరు పంచాయతీలో ఇసుక డంప్‌ను శ్రీసిటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడి రంగనాథపురంలోని ఓ మామిడి తోటలో ఇసుక నిల్వలు ఉన్నట్లు బుధవారం సోషల్ మీడియాలో స్థానికులు పోస్టులు పెట్టారు. ఇది వైరల్‌గా మారడంతో సత్యవేడు తహసీల్దార్ రాజశేఖర్, సీఐ మురళి, శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రామస్వామి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ఇసుక నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతం శ్రీసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండడంతో అక్కడి పోలీసులు ఇసుకను స్వాధీనం చేసుకుని, రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఈ ఇసుక నియోజకవర్గంలోని ఓ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిది అన్న ఆరోపణలున్నాయి.

బయటకొస్తే భౌమంటున్నాయి!

- దడపుట్టిస్తున్న వీధికుక్కలు
- రోడ్లపై తిరగాలంటే హడలిపోతున్న స్థానికులు

కుమ్మరవీధిలో గుంపుగా తిరుగుతున్న కుక్కలు

గూడూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధికుక్కలు స్థానికులకు దడ పుట్టిస్తున్నాయి. వీధికుక్కల నియంత్రణకు మున్సిపల్‌ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వాటి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. రాత్రి, వేకువ సమయాల్లో వీధుల్లో తిరగాలంటే స్థానికులు బెదరతో హడలిపోతున్నారు. రాత్రి సమయాల్లో ఇంటికి వెళ్లే సమయంలో వీధికుక్కలు దాడులకు పాల్పడుతున్నాయని వాపోతున్నారు. చిన్నారులు వీధుల్లో ఆడుకునే సమయంలో, ట్యూషన్ల నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు వీధికుక్కలు తరుముతుండడంతో భయాందోళనలకు లోనవుతున్నారు. స్టేడియంలో వాకింగ్‌ చేసుకునేందుకు వెళ్లే వారు కుక్కల వల్ల ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల్లో వెళ్లే సమయంలో వీధికుక్కలు ఒక్కసారిగా తరుముకుంటూ పైకి వస్తుండంతో ప్రమాదాలకు లోనవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో, వేకువ సమయంలో ప్రయాణాలు సాగించేవారు బ్యాగులతో రైల్వేస్టేషన్‌, బస్టాండుకు వెళ్లాల్సి వస్తే కుక్కలు వెంబడించి తరుముతున్నాయని చెబుతున్నారు. ప్రధానంగా కుమ్మరివీధి, రాజీవీధి, పాత బస్టాండు, టవర్‌క్లాక్‌ సెంటర్‌, ఐసీఎస్‌ రోడ్డు, మసీదువీధి, అశోక్‌నగర్‌, మాళవ్యానగర్‌, గాంధీనగర్‌, చర్చివీధి తదితర ప్రాంతాల్లో వీధికుక్కల బెడద అధికంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. గతంలో మసీదువీధికి చెందిన ఆరేళ్ల చిన్నారి శైలాయవీధిలో ఆడుకుంటూ ఇంటికి వెళుతుండగా ఓ వీధికుక్క దాడి చేయడంతో గాయాలపాలైంది. స్టేడియంలో వాకింగ్‌ చేస్తున్న సమయంలో ఓ వ్యక్తిని కుక్క కరిచి గాయపరిచింది. ఇటీవల కుమ్మరివీధిలో ఓ కుక్క దాడి చేయడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఇలా ఎన్నో సంఘటనలు రోజూ జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. మున్సిపల్‌ అధికారులు స్పందించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సమష్టి కృషితోనే మండలాభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గోను రాజశేఖర్‌

డక్కిలి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ గోను రాజశేఖర్‌ అన్నారు. డక్కిలి మండల పరిషత్‌ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సహకారంతో డక్కిలి మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళదామని చెప్పారు. అనంతరం పలువురు సభ్యులు పలు అంశాలపై చర్చించారు. పాఠశాలల విలీనం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామస్థుల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోకుండా ఎంఈవో వెంకటేశ్వర్లు ప్రతిపాదనలు పంపారని వైస్‌ఎంపీపీ గడ్డం సుధీర్‌ రెడ్డి అన్నారు. దీనిపై కొంతమంది సభ్యులు ఎంఈవోను నిలదీశారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎంఈవో సమాధానం దాటవేస్తూ విద్యార్థులకు ట్రాన్స్‌పోర్ట్‌ చార్జీలు చెల్లిస్తుండడంతో పిల్లలకు ఏదైనా జరిగితే ఎవరు జవాబుదారీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో దగ్గవోలు సర్పంచు కోలా చిన్నపుల్లకు బదులుగా ఆయన కుమారుడు మస్తాన్‌ హాజరై తమ గ్రామానికి యూరియా అందలేదని, ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని అధికారులను ప్రశ్నించారు. వ్యవసాయశాఖ అధికారిణి శిరీష స్పందిస్తూ సచివాలయాల వారీగా డీడీ రూపంలో డబ్బులు చెల్లించిన రైతులకు యూరియా పంపుతున్నామని చెప్పారు. కొత్తగా ఇల్లు పొందాలంటే పొజిషన్‌ సర్టిఫికెట్‌ తప్పనిసరని హౌసింగ్‌ అధికారులు తెలిపారు. గ్రామ కంఠంలో ఉన్న స్థలాలకు మాత్రమే పొజిషన్‌ సర్టిఫికెట్‌ ఇవ్వడం కుదురుతుందని తహసీల్దార్‌ శ్రీనివాసులు చెప్పారు. సిబ్బంది కొరత, వాచ్‌మెన్‌ లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో వైద్యసేవలను అందించలేకపోతున్నామని వైద్యాధికారిణి బిందుప్రియ అన్నారు. సమావేశంలో ఎంపీడీవో గుణశేఖర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తరగతుల విలీనాన్ని ఆపండి

విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో మునిరత్నం

నాయుడుపేట టౌన్‌, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తరగతుల విలీనాన్ని ఆపాలంటూ పట్టణంలోని చంద్రబాబుకాలనీలో ప్రాథమిక పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం నిరసన తెలిపారు. చంద్రబాబు కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతులను తుమ్మూరు మోడల్‌ పాఠశాలలో విలీనం చేశారని, కాలనీ సమీపంలో ఉన్న అండర్‌ బ్రిడ్జిలో వర్షాకాలంలో నీరు చేరుతుందని, పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుందన్నారు. సమాచారం తెలుసుకున్న ఎంఈవో-2 మునిరత్నం పాఠశాల వద్దకు చేరుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. తరగతుల విలీనం విషయాన్ని అధికారులకు తెలియజేశామని, వారి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

మా ఊర్లోనే బడి ఉండాలి

ఎంపీడీవో కార్యాలయం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రుల ధర్నా

తడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మా ఊర్లో బడి ఇక్కడ ఉండాలని, మరో చోటుకు మార్చవద్దంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ధర్నాకు దిగారు. తడ మండలం తడ దళితవాడ, అక్కంపేట ప్రాథమిక పాఠశాలను మరోక పాఠశాలలకు అనుసంధానం చేశారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు అర్జీలు అందజేసి తమ పాఠశాలను అక్కడే కొనసాగించాలని కోరారు. అయినా పాఠశాలల మార్పు జరిగిపోయేసరికి బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. ఈ విషయాన్ని ఎంపీడీవో శేఖర్‌నాయక్‌, ఎంఈవో మల్లికార్జునరావు డీఈవో దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను కలెక్టర్‌ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా విరమించారు.

దేవుని వెల్లంపల్లి సమీపంలో సైదాపురంవాసి మృతి

డక్కిలి, జులై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవుని వెల్లంపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో తెలుగుగంగ కాలువ సమీపంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం వెలుగు చూసింది. పోలీసులు వెళ్లి పరిశీలించారు. మృతుడి ఫొటోలను పోలీసులు సోషల్‌ మీడియాలో పోస్టు చేయడంతో సదరు వ్యక్తి సైదాపురం మండలం అనంరాసుపల్లి గ్రామానికి చెందిన కె.రాఘవేంద్ర రాజు(53)గా గుర్తించి బంధువులకు సమాచారం ఇచ్చారు. రాఘవేంద్ర రాజు నాలుగు రోజుల నుంచి కనిపించడం లేదని బంధువులు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివశంకర్‌ తెలిపారు.

షార్‌ రోడ్డులో ఆక్రమణల తొలగింపునకు చర్యలు

షార్‌ బస్టాండు వద్ద ఆక్రమణలను పరిశీలిస్తున్న డైరెక్టర్‌ గోపికృష్ణ, అధికారులు

సూళ్లూరుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణంలోని షార్‌ బస్టాండు నుంచి కేఆర్‌ పాలెం వరకు ఆక్రమణలకు బుధవారం షార్‌ అధికారులు పరిశీలించారు. పలువురు దుకాణదారులు రోడ్డు పైకి వచ్చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండడంతో కొందరు షార్‌ యజమాన్యానికి ఫిర్యాదు చేశారు. దీంతో షార్‌ ఎంఎస్‌ఏ డిప్యూటీ డైరెక్టర్‌ గోపికృష్ణ ఆధ్వర్యంలో అధికారులు ఆక్రమణకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. వాహనాల రాకపోకలకు, ప్రజలు ఇబ్బందులు లేకుండా రోడ్డుపై ఆక్రమణలు తొలగించేందుకు షార్‌ యాజమాన్యం చర్యలు తీసుకోనుంది.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

పెళ్లకూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపీడీవో ప్రమీలారాణి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి వాటర్‌ ట్యాంకల్లో క్లోరినేషన్‌ చేయడంతో పాటు మురుగునీటి కాలువలను శుభ్రపరిచి, వీధుల్లో చెత్తాచెదారాలను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో మొక్కలు నాటడం, ప్లాస్టిక్‌ రహిత గ్రామాలుగా ఉండేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

వైద్యఖర్చులకు ఆర్థిక సాయం

చిల్లకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పారిచెర్లవారి పాళెం గ్రామానికి చెందిన యస్థాని కొద్దిరోజులుగా క్షయవ్యాధితో బాధపడుతున్నాడు. అతడి వైద్యఖర్చుల నిమిత్తం రాజనేని రామా నాయుడు చారిటబుల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో బుధవారం రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్‌ సభ్యుడు ప్రజేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించారని
జడ్పీటీసీ రామకృష్ణపై కేసు

వాకాడు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దుర్భాషలాడారని ఉపాధి ఏపీవో విజయమ్మ ఫిర్యాదు మేరకు వాకాడ జడ్పీటీసీ రౌతు రామకృష్ణతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగబాబు తెలిపారు. ఏడాది క్రితం జరిగిన సాధారణ ఎన్నికల అనంతరం వాకాడులో గ్రామస్థులు రెండు వర్గాలుగా విడిపోయారు. అధికార కూటమి వైపు ఒక వర్గం, మరో వర్గం వైసీపీ వైపు ఉంది. ఈ నేపథ్యంలో తమ వర్గానికి ఉపాధి పనులు చూపడం లేదని వైసీపీ నేత, జడ్పీటీసీ రౌతు రామకృష్ణ మరో నలుగురితో కలిసి మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో అక్కడే ఉన్న ఏపీవోను దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించారని, ఈ మేరకు బాధితురాలు విజయమ్మ నుంచి ఫిర్యాదు అందడంతో జడ్పీటీసీ రామకృష్ణతో పాటు అతని అనుచరులపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ చెప్పారు. రామకృష్ణ అనుచరుడైన ఆదిశేషయ్యను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌ విధించడంతో నెల్లూరు సబ్‌ జైలుకు తరలించామని, మిగిలిన నలుగురు పరారీలో ఉన్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

హామీలను నెరవేర్చిన ఘనత కూటమిదే: పాశిం

కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌

చిల్లకూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే పాశిం సునీల్‌ కుమార్‌ అన్నారు. బుధవారం మండలంలోని తిక్కవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌ కల్యాణ్‌ సారథ్యంలో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతిపాలు చేసి అంధకారంలోకి నెట్టివేసిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేరుస్తూ భరోసా కల్పిస్తోందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో పెన్షన్లను రూ.4వేలకు పెంచి ప్రతినెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించడం జరుగుతోందన్నారు. అలాగే దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్‌ సిలిండర్లు, తల్లికివందనం అమలు చేస్తున్నామని చెప్పారు. త్వరలో మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, నిరుద్యోగభృతి ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, నెల్లటూరు చిరంజీవి, గుండాల లీలావతి, సతీష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, లింగారెడ్డి, త్రివిక్రమ్‌భూపతి, ప్రభాకర్‌, కుమార్‌, సుప్రజ, కీరవాణి, కరుణాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు రైళ్ల రద్దు

తడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చెన్నై - గూడూరు మార్గంలో గుమ్మిడిపూడి - కవరేపేట రైల్వే స్టేషన్‌ మధ్య ఇంజనీరింగ్‌ పనులు, సిగ్నల్‌ వ్యవస్థ మార్పు పనులు జరుగుతున్న నేపథ్యంలో గురువారం ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 3.15 వరకు పలు రైళ్లు రద్దు చేస్తున్నట్లు సదరన్‌ రైల్వే చెన్నై డివిజన్‌ అధికారులు ప్రకటించారు.

రద్దు అయిన రైళ్ల వివరాలు...

- సూళ్లూరుపేట నుంచి నెల్లూరుకు ఉదయం 7.50 నిమిషాలకు వెళ్లే మెమూ రైలు నెంబరు 66035, మధ్యాహ్నం 3.50 నిమిషాలకు బయలుదేరి వెళ్లే మెమూ రైలు రైలు నెంబరు 66037
- నెల్లూరు నుంచి సూళ్లూరుపేటకు ఉదయం 10.20కు వెళ్లే మెమూ రైలు నెంబరు 66036, 6.45 నిమిషాలకు బయలుదేరి వచ్చే మెమూ రైలు నెంబరు 66038
- చెన్నై మోర్‌మార్కెట్‌ కాంప్లెక్స్‌ నుంచి సూళ్లూరుపేటకు ఉదయం 5.50, 7.30, 8.35, 10.15, మధ్యాహ్నం 12.10, 1.05కు వెళ్లే ఈఎంయూ లోకల్‌ రైళ్లు.
- సూళ్లూరుపేట నుంచి చెన్నై మోర్‌మార్కెట్‌ కాంప్లెక్స్‌కు ఉదయం 10.00, 11.45, మధ్యాహ్నం 1.15, 3.10, రాత్రి 9.00కు వెళ్లే ఈఎంయూ లోకల్‌ రైళ్లు.
- చెన్నై నుంచి గుమ్మిడిపూడికి ఉదయం 6.50, 8.05, 9.00, 9.30, 9.40, 10.30, 11.35, మధ్యాహ్నం 12.40, 1.40, 2.40 ఈఎంయూ లోకల్‌ రైళ్లు.
- గుమ్మిడిపూడి నుంచి చెన్నైకు ఉదయం 8.50, 9.10, 9.55, 10.55, 11.25, మధ్యాహ్నం 12.00, 1.00, 2.30, 3.15, 3.45, 4.30కు బయలుదేరి వెళ్లే ఈఎంయూ లోకల్‌ రైళ్లు.
- ఆవడి నుంచి చెన్నై మోర్‌ మార్కెట్‌ కాంప్లెక్స్‌కు ఉదయం 4.25 కు వచ్చే మెమూ రైలు.

వీటితో పాటు చెంగల్‌పట్టు, గుమ్మిడిపూడి, తాంబ్రం మధ్య నడిచే ఈఎంయూ లోకల్‌ రైళ్లు పాక్షికంగా రద్దు కాగా... మరికొన్ని రైళ్లు చెన్నై మోర్‌మార్కెట్‌ కాంప్లెక్స్‌ నుంచి పొన్నేరి వరకు నడపనున్నారు.

చెప్పింది.. చేశాం.. మరింతగా చేస్తున్నాం: విజయశ్రీ

దళిత కాలనీలో ఎమ్మెల్యే విజయశ్రీ, ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యంకు స్వాగతం పలుకున్న గ్రామస్తులు

ఓజిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడమే కాకుండా ఏడాది కాలంలో ప్రజలకు ఎంతో మేలు చేశామని, మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్‌ నెలవల విజయశ్రీ అన్నారు. ఓజిలి మండలం కురుగొండ, మానమాల గ్రామాల్లో బుధవారం సుపరిపాలనలో 'తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈశాన్యం సెంటిమెంటుతో మొదట కురుగొండలో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి స్థానికులతో వారితో మమేకమై మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులున్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన అనుభవం, పాలనాదక్షతతో రాష్ట్రాభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ఏడాది కాలంలోనే సుపరిపాలనతో పారిశ్రామికవేత్తలను ఆకర్షించి రాష్ట్రంలో వివిధ కంపెనీలు స్థాపించేందుకు కృషిచేసిన తీరు దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందని కొనియాడారు. మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, తల్లికి వందనం, ఎన్టీఆర్‌ భరోసా, దీపం పథకం, యువతకు ఉద్యోగ కల్పన, మహిళా సంక్షేమం, సురక్షిత ఆంధ్రప్రదేశ్‌ ఇలా అనేక కార్యక్రమాలతో తొలి అడుగు విజయవంతంగా పడిందని ఎమ్మెల్యే అన్నారు. కాగా, కురుగొండ, మానమాల గ్రామాల్లో ఎమ్మెల్యేతో పాటు టీడీపీ నాయకులకు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, పార్టీ పరిశీలకుడు శివప్రసాద్‌, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దారు పద్మావతి, ఏవో వరప్రసాద్‌, ఏఈ రవివర్మ, ఏపీవో చిన్నయ్య, ఏపీఎం పద్మ, నాయకులు గున్నం మధుసూదన్‌రెడ్డి, ఎస్‌కె ఖలీల్‌, శ్రీనివాసులురెడ్డి, నిరంజన్‌, దారా అంకయ్య, ఈశ్వరరాజు, రఫీ, సుబ్రహ్మణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారు బాధ్యతల స్వీకరణ

నరసింహారావు

వెంకటగిరి టౌన్‌, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వెంకటగిరి తహసీల్దారుగా ఎస్‌వీ. నరసింహారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వెంకటగిరిలో ఎఫ్‌ఏసీ తహసీల్దారుగా ఉన్న రాంబాబు పదవీ విరమణ చేశారు. సూళ్లూరుపేటలో పనిచేస్తున్న నరసింహారావు వెంకటగిరికి బదిలీపై వచ్చారు. ముందుగా గ్రామశక్తి పోలేరమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు.

గుండెపోటుతో ట్రాన్స్‌కో ఏఈ మృతి

పోలయ్య (ఫైల్‌ఫొటో)

చిట్టమూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): చిట్టమూరు ట్రాన్స్‌కో ఏఈ పోలయ్య (56) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు... బుధవారం సాయంత్రం విధులు ముగించుకుని తన స్వగ్రామమైన కోట మండలం విద్యానగర్‌కు వెళ్లారు. ఇంట్లో ఉండగా చాతిలో నొప్పి రావడంతో కుప్పకూలిపోయారు. హుటాహుటిన కోట ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. పోలయ్యకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

వెంకటగిరి, జూన్‌ 2(ఆంధ్రజ్యోతి): కార్మిక వర్గానికి నష్టాన్ని కలిగించే లేబర్‌ కోడ్స్‌ను రద్దు చేయాలన్న డిమాండ్‌తో ఈ నెల 9వ తేదీన చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని యూటీఎఫ్‌ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమ్మె పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, జిల్లా కమిటీ సభ్యుడు వడ్డిపల్లి చెంగయ్య తదితరులు పాల్గొన్నారు

జాయింట్‌ ఎల్‌పీఎంలపై సమీక్ష

తడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో రీసర్వేలో పొందుపరచిన జాయింట్‌ ఎల్‌పీఎంలపై తహసీల్దారు శరత్‌బాబు, సర్వేయర్లతో జిల్లా సర్వేశాఖ జాయింట్‌ డైరెక్టర్‌ అరుణ్‌ కుమార్‌ బుధవారం సమీక్ష నిరహించారు. అనంతరం కొండూరు సర్వే నెంబరు 147/17 భూములను పరిశీలించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌ ఆఫ్‌ సర్వే శ్రీరాములు, సర్వేయర్లు శ్రీను, శరత్‌, పెంచలయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం

నాయుడుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గెరిడీవీధిలో వెలసిన హజరత్‌ మౌలాలి పంజా ఆవరణలో బుధవారం మొహ్రం పండుగ సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో 786 సేవా సంఘం నాయకుడు షేక్‌ మజీద్‌, ఆర్యవైశ్య సంఘం నేత కనమర్లపూడి సుబ్రమణి తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

కోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిట్టేడులో ఉన్న ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్‌ శ్రీలక్ష్మి కోరారు. ఐటీఐలో రెండవ విడత అడ్మిషన్లకు ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ వరకు గడువు పొడిగించిందన్నారు. డ్రాఫ్ట్‌మెన్‌ సివిల్‌ 24, ఎలక్ట్రీషియన్‌ 12, ఫిట్టర్‌ 17, ఎలక్ట్రానిక్‌ మెకానిక్‌ 23, మెకానిక్‌ డీజిల్‌ 47, వెల్డర్‌ 39 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు చిట్టేడులో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని ప్రిన్సిపాల్‌ కోరారు.

సంక్షేమం, అభివృద్ధే కూటమి ధ్యేయం

సంగవరం గ్రామంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

బాలయపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు రాయి మస్తాన్‌ నాయుడు అన్నారు. బుధవారం మండలంలోని సంగవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అబివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రా లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి, శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

గూడలికి ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా

కోట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గూడలి పంచాయతీకి మంగళవారం ఉప సర్పంచు విజయసారధిరెడ్డి తాగునీటి సరఫరా చేస్తున్నారు. స్వర్ణముఖినదిలోని ట్యాంక్‌ నుంచి పైపులైన్‌ ద్వారా పది గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. మూడు రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్‌ కాలిపోవడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఉప సర్పంచు విజయసారధిరెడ్డి గూడలి, రాజుపాళెం, ప్రకాశంకాలనీ, చంద్రశేఖరపురం గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

ట్యాంకరు వద్ద నీళ్లు పట్టుకుంటున్న గూడలివాసులు

బాధితులకు త్వరితగతిన న్యాయం జరగాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో కిరణ్మయి, పక్కనే నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, కమిటీ సభ్యుడు పార్వతయ్య

సూళ్లూరుపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలకు సంబంధించి తక్షణమే స్పందించి కేసు నమోదు చేసి, త్వరితగతిన విచారణ జరిపినప్పుడే సరైన న్యాయం అందించగలుగుతామని ఆర్డీవో కిరణ్మయి అన్నారు. బుధవారం సూళ్లూరుపేట మండల పరిషత్‌ సమావేశ మందిరంలో డివిజన్‌ విజిలెన్స్‌ అండ్‌ మానిటరింగ్‌ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అత్యాచారం, దాడులకు గురైన బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందేలా విజిలెన్స్‌ అండ్‌ మానిటరింగ్‌ కమిటీ కృషి చేయాలన్నారు. పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు వచ్చిన వెంటనే కేసు నమోదు చేయాలన్నారు. పోలీసుల పరిధిలో ఉంటే వెంటనే స్పందించాలని, భూములకు సంబంధించిన వ్యవహారాలు ఉంటే రెవెన్యూ, పోలీసులు సమన్వయంతో విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెళ్లకూరు మండలంలో ఓ గిరిజన కాలనీలో తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించామన్నారు. తడ మండలంలో భూ సమస్యపై కమిటీ దృష్టికి వచ్చినా ఇంకా బాధితులకు న్యాయం ఎందుకు జరగలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటి పక్కన గొడవలు, పొలాల సమస్యలు వంటి చిన్నచిన్న కేసుల్లో సాధ్యమైనంత వరకు మనస్పర్థలకుపోకుండా పరిష్కరించే దిశగా పోలీసులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్‌ మానిటరింగ్‌ కమిటీ సభ్యులు పార్వతయ్య, నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, నాయుడుపేట తహసీల్దార్లు గోపినాథ రెడ్డి, శరత్‌బాబు, శైలాకుమారి, రాజేంద్ర ఎంపీడీవో మురళీకృష్ణ పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్‌ నాగమల్లేశ్వర్‌రెడ్డి

గూడూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు చేపడతామని ఎక్సైజ్‌శాఖ సూపర్నిండెంట్‌ నాగమల్లేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్‌ సెమినార్‌హాలులో డివిజన్‌ పరిధిలోని ఎక్సైజ్‌ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్‌శాఖ ద్వారా లైసెన్స్‌ పొందిన దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలన్నారు. అనధికార మద్యం విక్రయించే వారు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, నకిలీ మద్యం వల్ల అనారోగ్యం పాలవుతారన్నారు. సమావేశంలో ఏఈఎస్‌ ఊహాసిరి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్‌ అప్‌డేట్‌ చేసుకోండి

తడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఆధార్‌ అప్‌డేట్‌ చేసుకోవాలని ఎంపీడీవో శేఖర్‌నాయక్‌ కోరారు. బుధవారం మండల పరిషత్‌ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నుంచి 7 సంవత్సరాలు, 15 నుంచి 17 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వ్యక్తులకు ఉచితంగా ఆధార్‌ అప్‌డేట్‌ చేస్తామన్నారు. మిగిలిన వారు రూ.100 చెల్లించి అప్‌డేట్‌ చేసుకోవాలని కోరారు. దీనిపై గ్రామాల్లో ప్రజలకు వివరించి అందరూ అప్‌డేట్‌ చేసుకునేలా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఆదేశించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు శేషారావు, మస్తాన్‌, గాబ్రియల్‌, పద్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సింగిరికోన నరసింహస్వామి సేవలో

సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్

నారాయణవనం, జూలై 2(ఆంధ్రజ్యోతి): సత్యవేడు నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి కుటుంబ సమేతంగా మండలంలోని సింగిరికోన లక్ష్మీ నరసింహస్వామి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ట్రస్ట్ సభ్యులు గిరిబాబు, భాస్కర్ బాబు స్వామివారి తీర్థ ప్రసాదాలను, లక్ష్మీ నరసింహ స్వామి చిత్రపటాన్ని శంకర్‌రెడ్డికి అందజేశారు.

ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడికి ఘనస్వాగతం

రేణిగుంట, జూలై 2, (ఆంధ్రజ్యోతి): ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌కు ఘనస్వాగతం లభించింది. శ్రీవారి దర్శనార్థం బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి ఇండిగో విమానంలో తిరుపతి విమానాశ్రయం చేరుకున్న ఆయనకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

తారకరామానగర్‌లో డ్రోన్‌తో నిఘా

రేణిగుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కరకంబాడి పంచాయతీ తారకరామానగర్‌లో డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్టీఎఫ్, ఈగల్ బృందం ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాతో పరిసరాలను పరిశీలించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగేవారున్నారా అని పరిశీలించారు. కాగా తారకరామానగర్‌లో గంజాయి బ్యాచ్ ఆగడాలపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురించడంతో పోలీసులు స్పందించారు. సీఐ జయచంద్ర, ఎస్ఐ అరుణ్ కుమార్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

తిరుమలలో అస్వస్థతకు గురై గుర్తు తెలియని వ్యక్తి మృతి

శ్రీనివాస్ మృతదేహం

తిరుమల, జూలై2(ఆంధ్రజ్యోతి): తిరుమలలో మూడురోజుల క్రితం అస్వస్థతకు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. తిరుమల టూటౌన్ సీఐ శ్రీరాముడు వివరాల మేరకు.. శ్రీకాళహస్తిలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్(43) అనారోగ్యానికి గురై గత నెల 29న తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి వెళ్లారు. ఆరోగ్య పరిస్థితి బాగలేకపోవడంతో వైద్యులు అదేరోజు రాత్రి స్విమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. శ్రీనివాస్ ఆస్పత్రిలో తెలిపిన ఊరు, పేరు తప్పా మరేవివరాలు లేకపోవడంతో పోలీసులు గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని స్విమ్స్‌లోని మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసిన వారు నెం.9440796772కు తెలియజేయాలని పోలీసులు కోరారు.

పుత్తూరు వార్తలు

బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా నిషిధరాజు

పుత్తూరు,జూలై2(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు నిషిధరాజు నియమితులయ్యారు. ఆమె నియామకం పట్ల ఆ పార్టీలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనను ఎంపిక చేసిన పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వానతి శ్రీనివాసన్, దగ్గుపాటి పురందేశ్వరిలకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంఉంచి బాధ్యత అప్పగించారని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

గ్రామాలను దత్తత తీసుకోండి

సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్డీవో

పుత్తూరు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సీఎస్ఆర్, పీఫోర్ పద్ధతిలో గ్రామాలను దత్తత తీసుకుని దశలవారీగా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తిరుపతి ఆర్డీవో రామ్మోహన్‌రావుకు తడుకు గ్రామ ప్రజలు విన్నవించారు. పంచాయతీ పరిధిలో క్వారీ అనుమతులకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణను బుధవారం సర్పంచ్ బొబ్బిలి వెంకటేష్‌యాదవ్ అధ్యక్షతన సచివాలయ ఆవరణలో నిర్వహించారు. సర్వే నెం.182లో క్వారీకి 600 హెక్టార్ల భూమిని కేటాయించడం శుభపరిణామం అన్నారు. గ్రామ ప్రజలు, ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య, గూళూరు కరుణ తమ అభిప్రాయాలను తెలియజేశారు. తమది 16 గ్రామాలతో కూడిన అతిపెద్ద పంచాయతీ అని తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని కోరారు. వేణుగోపాలపురం నుంచి సదాశివకాలనీ వరకు రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మైనింగ్ అధికారి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు వ్యాపార మెలకువలు

పుత్తూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలోనే యువతకు వ్యాపార మెలకులను పెంపొందించే లక్ష్యంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి చెప్పారు. రాష్ట్ర సిల్క్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రాజెక్టుపై బుధవారం కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ పోర్టల్‌లో డిగ్రీ అర్హత కలిగిన నలుగురు యువకులు కలిసి టీంగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో నిపుణులు ద్వారా వివిధ వ్యాపారాల్లో శిక్షణ ఇచ్చి యువకులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతారన్నారు.

గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పుత్తూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు ఈనెల 7న జరిగే ఇంటర్వ్యూలకు అభ్యర్థులు సర్టిఫికెట్లతో హాజరు కావచ్చని ప్రిన్సిపాల్ చంద్రమౌళి కోరారు. కంప్యూటర్ సైన్స్ కంప్యూటర్ అప్లికేషన్లు గెస్ట్ లెక్చరర్ పోస్టులకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెస్సీ కంప్యూటర్స్, ఎంసీఏ, ఎంటెక్ అభ్యర్థులు అర్హులని, నెట్, సెట్, పీహెచ్‌డీ అదనపు అర్హతలుగా పరిగణిస్తామని తెలిపారు. వివరాలకు నెం.9966054682లో సంప్రదించవచ్చు. అలాగే ఎస్ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో రెండు గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు ఈనెల 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి కోరారు. ఆంగ్లం, హిస్టరీ లెక్చరర్ల పోస్టులకు సంబంధిత పోస్టు గ్యాడ్యుయేషన్‌లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలన్నారు. పీరియడ్‌కు రూ.375 గౌరవ వేతనం చెల్లిస్తామన్నారు.

గంగమ్మ సేవలో భానుప్రకాష్

వడమాలపేట,జూలై 2(ఆంధ్రజ్యోతి):మండలంలోని అమ్మగుంటలో గంగమ్మ తల్లికి బుధవారం నగిరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రత్యేక పూజలు చేశారు. మేళతాళాలతో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గంగజాతర సంబరాలు ప్రజలో ఐక్యత నెలకొంటుందని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మురళి రెడ్డి, టీడీపీ నాయకుడు మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడుకులో పొలం పిలుస్తోంది

పుత్తూరు టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని తడుకులో బుధవారం పుత్తూరు వ్యవసాయ డివిజన్ సంచాలకులు లక్ష్మీదేవి, ఏవో కోదండయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ పంట నమోదు, పచ్చిరొట, పంట బీమా, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్ల నిరసన విరమణ

పుత్తూరు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నిరసన విరమించారు. తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసనను రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈనెల 17వ తేదీ వరకు ప్రభుత్వానికి గడువు విధించారు. ఈలోగా సమస్యలు పరిష్కరించకపోతే నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కళా ఉత్సవాలను జయప్రదం చేయండి

తిరుపతి(ఆటోనగర్), జూలై2(ఆంధ్రజ్యోతి): సీపీఐ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని ఆగస్టులో ఒంగోలులో నిర్వహించే కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రానాయక్, సి.పెంచలయ్య కోరారు. తిరుపతిలో బుధవారం నిర్వహించిన జిల్లా కళాకారుల శిక్షణా శిబిరంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, వందేళ్ల చరిత్ర గల సీపీఐ ఉద్యమ నేపథ్యాన్ని తెలియజేస్తూ కళాకారులు తమ ఆట, పాటలతో ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పి.మురళి, ఎస్.గుర్రప్ప, జె.నాగరాజు, చారులత పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి సత్యవేడు

రోడ్డు పక్కన జింక కళేబరం

రేణిగుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గురువరాజు పల్లె రోడ్డు పక్కన జింక కళేబరాన్ని స్థానికులు గుర్తించారు. అడవి నుంచి నీటి కోసం ఎండకు పడి మృతి చెంది ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. అటవీ అధికారులు విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

సుపరిపాలనతో రాష్ట్రం సుభిక్షం: ఎమ్మెల్యే సుధీర్

చిన్న సంగమాలలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న సుధీర్

శ్రీకాళహస్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): టీడీపీ పరిపాలనతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎమ్మెల్యే సుధీర్ అన్నారు. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు నినాదంతో ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఇంటింటికీ ప్రచారాన్ని బుధవారం తొట్టంబేడు మండలం చిన్నసింగమాల నుంచి ప్రారంభించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ఇంటింటికీ వెళ్లి ఆరా తీశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాదర్బార్ ద్వారా సమస్యలు పరిష్కారమైన ప్రజలు, అలాగే జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలు పొందిన కుటుంబసభ్యులు సుధీర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రచార సమయంలో ప్రజల నుంచి సానుకూల స్పందన కన్పించింది. ఇక సీఎం రిలీఫ్‌ఫండ్ అవసరమైన వారిని, నిరు ద్యోగుల వివరాలను నమోదు చేసుకున్నారు.

ప్రణాళికబద్ధంగా సూపర్‌సిక్స్...

అనంతరం ఎమ్మెల్యే సుధీర్ విలేకరులతో మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రణాళికబద్ధంగా సూపర్‌సిక్స్ అమలు చేస్తున్నట్టు తెలిపారు. చిన్న సింగమాలలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు 248 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 128 మందికి తల్లికి వందనం, 136మందికి దీపం పథకం అందిందన్నారు. రెండు పశువుల తాగునీటి తొట్లెలు, రెండు గోకులం షెడ్లు, సిమెంటు రోడ్లు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు రూ.1,91, 22,300 మంజూరు, కొత్తబోర్లు, పైపు లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక అన్న దాత సుఖీభవ పథకం కింద 92మందికి నగదు అందించనున్నట్లు చెప్పారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు అంకయ్య చౌదరి, మండల అధ్యక్షుడు మునిరాజా నాయుడు, సీనియర్ నాయకులు చలపతి నాయుడు, చెంచయ్యనాయుడు, జయచంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దొడ్లమిట్టలో తొలి అడుగు

రేణిగుంట (ఆంధ్రజ్యోతి): మండలంలోని దొడ్లమిట్టలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టీడీపీ మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రెడ్డి, వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి బుజ్జి నాయుడు, కట్ట పుట్టాలమ్మ ఆలయ చైర్మన్ పాడి రాజేంద్ర, మునిరాజా, హరికృష్ణ, వేణుచలం తదితరులు పాల్గొన్నారు.

ముసిలిపేడులో సుపరిపాలన...

ఏర్పేడు (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముసిలిపేడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గురవా రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు, పేరం ధనంజయులునాయుడు, మునిరాజాయాదవ్, సుబ్రహ్మణ్యం, సూరినాయుడు, రవినాయుడు, శివశంకర్‌రెడ్డి, మనోహర్‌నాయుడు, దేవేందర్ నాయుడు, కృష్ణవేణి, హంస తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా రాజసూయయాగం

శ్రీకాళహస్తి, జూలై 2(ఆంధ్రజ్యోత): శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా చెన్నైరోడ్డులో కొలువై ఉన్న ద్రౌపది సమేత ధర్మరాజస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాజసూయ యాగం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజసూయయాగం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం స్వామిఅమ్మవార్లకు పలు రకాల అభిషేక పూజలు నిర్వహించి చప్పరాలపై అధిష్ఠింప జేసి పట్టణంలో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని కర్పూర హారతులు సమర్పించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

మార్కెట్ వద్ద నోపార్కింగ్ బోర్డును ఏర్పాటు చేస్తున్న పోలీసులు

శ్రీకాళహస్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని దుకాణదారులను పోలీసులు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డుపైకి చొచ్చుకొచ్చిన దుకాణదారులను హెచ్చరించారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

పరాశరేశ్వరుడి కల్యాణం

నారాయణవనం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన నారాయణవనంలో కొలువై ఉన్న చంపకవల్లీ సమేత పరాశరేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం స్వామివారు అశ్వవాహనంపై విహరించి భక్తులను కటాక్షించారు. ఉదయం నిత్య కైంకర్యాలు జరిగాయి. అనంతరం స్వామి అమ్మవార్లను ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. ఉదయం 10.30 గంటలకు స్వామి అమ్మవార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు చంపకవల్లీ సమేత పరాశరేశ్వరస్వామిని వివిధ పుష్పాలతో అలంకరించి కల్యాణోత్సవం నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని తరించారు. రాత్రి స్వామివారిని అశ్వవాహనంపై మంగళ వాయిద్యాలు, కోలాటాల నడుమ గ్రామంలో ఊరేగించారు.

రైతు సమస్యలను పరిష్కరించాలి

శ్రీకాళహస్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు రామానాయుడు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి మండలం రెడ్డిపల్లిలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబు రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రాయితీపై యంత్రపరికరాలు మంజూరు చేయాలన్నారు. సకాలంలో ఎరువులను, విత్తనాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జె.గురవయ్య, రూరల్ మండల కార్యదర్శి ఎం.శివకుమార్, రమేష్, మల్లీశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

శనీశ్వరస్వామి తైలాభిషేకానికి విరాళం

శ్రీకాళహస్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువై ఉన్న శనీశ్వరస్వామి తైలాభిషేకం నిమిత్తం శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు సమీపంలోని విష్ణు బేరియం ప్రైవేటు లిమిటెడ్ ఎండీ చెరుకూరి కృష్ణమూర్తి రూ.1,09,500ను చెక్కును అందజేశారు. ఈ చెక్కును ఈవో బాపిరెడ్డి స్వీకరించారు. అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన పెద్దిశెట్టి శంకరప్రసాద్ దంపతులు రూ.55,558ల చెక్కును అందజేశారు. ఆలయ అధికారులు స్వీకరించి దాతలకు స్వామిఅమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

'ఉపాధి'లో అక్రమాలపై చర్యలు

కోటమంగాపురంలో సమావేశమైన అధికారులు

కేవీబీపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పనుల్లో సిబ్బంది అక్రమాలకు పాల్పడితే వెంటనే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో మాలతి, ఏపీడీ సరిత హెచ్చరించారు. బుధవారం మండలంలోని కోటమంగాపురం, ఎగువపుత్తూరుల్లో ఉపాధిహామీ పనులపై సర్వే నిర్వహించి కూలీలతో సమావేశమయ్యారు. ఇటీవల కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలపై కూలీలను ప్రశ్నించగా అవి వాస్తవం కాదని చెప్పారు. ఈ క్రమంలో ప్రతి పంచాయతీలో జరిగిన పనులను తనిఖీ చేస్తామన్నారు. మాజీ సర్పంచ్ నాగరాజునాయుడు మాట్లాడుతూ... కొంతమంది వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏఈ భాస్కరయ్య, ఏపీవో భాస్కరరావు పాల్గొన్నారు.

పనుల అడ్డగింత

వరదయ్యపాళెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): తమ భూములను కారుచౌకగా కొనుక్కొని తీరా కొన్నాక తమకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అన్యాయమంటూ కంచరపాళెంవాసులు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని కంచరపాళెంలో ఎస్సీలకు చెందిన 60 ఎకరాలను కొనుగోలుచేసిన యజమానుల తీరును నిరసిస్తూ భూముల్లో జరుగుతున్న పనులను అడ్డుకున్నారు. తక్కువ ధరకు భూములు విక్రయానికి తాము అంగీకరించకపోవడంతో ఎకరాకు అదనంగా రూ.2లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి కొనుగోలు చేసిన తరువాత ముఖం చాటేశారన్నారు. భూ అభివృద్ధి పనుల్లో కాంట్రాక్ట్ పనులను తమకే ఇస్తామని నమ్మబలికి విస్మరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

శోభన్‌బాబు (ఫైల్ ఫొటో)

శ్రీకాళహస్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని తొండమనాడు వద్ద బుధవారం వేకువజామున జరిగింది. ఏర్పేడు మండలం బండారుపల్లికి చెందిన శోభన్‌బాబు(35) నెల్లూరు నగరంలో ఉంటూ లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తుంటాడు. చేపలలోడుతో తొండమనాడు వద్ద బుధవారం వేకువజామున రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో శోభన్‌బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు అప్పగించారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

శ్రీకాళహస్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సంఘ జిల్లా అధ్యక్షుడు కత్తి రవి డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... పెండిగ్‌లో ఉన్న 46 వేల క్లైములకు నిధులు మంజూరు చేయాలన్నారు. గత ప్రభుత్వం మళ్లించిన నిధులను బోర్డుకు జమ చేయాలన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి టి.మల్లికార్జున్, నారాయణ, బాబు, రవికుమార్, విజయకుమార్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సిపాయి భరోసా అందజేత

శ్రీకాళహస్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపురానికి చెందిన సోమయ్య ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం నారాయణపురం చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి సిపాయి భరోసా నుంచి నిత్యావసర సరుకులను అందజేశారు. రత్నంరెడ్డి, బాలాజీరెడ్డి, భరత్‌రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఆదాయం రూ.6.10 కోట్లు

శ్రీకాళహస్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోకు జూన్ నెలకు సంబంధించి రూ.6.10కోట్లు వచ్చినట్లు మేనేజరు మునిచంద్రయ్య తెలిపారు. ఓఆర్ 84.37 శాతంతో జిల్లాలో మొదటి స్థానంలో శ్రీకాళహస్తి డిపో నిలిచిందన్నారు. ఇందుకు సహకరించిన కండక్టర్లు, డ్రైవర్లు, సూపర్‌వైజర్లు, అసోసియేషన్ నాయకులు, గ్యారేజీ, కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీకీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి డిపోను మరింతగా అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు.

విద్యాసామగ్రి పంపిణీ

కేవీబీపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓళ్లూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం బ్యాగులు, పుస్తకాలు, టై, బెల్టులు పంపిణీ చేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, సర్పంచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన

రేణిగుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రుతుక్రమ సమయాల్లో కిశోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా తేజ్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ కోలా విశాలాక్షి పాల్గొన్నారు. అనంతరం శానిటరీ నాప్‌కిన్స్ పంచి పెట్టారు. సీడీపీవో కృష్ణవేణి, నోడల్ ఆఫీసర్ వాసంతి, ఈవో సబీరన్ పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

కేవీబీపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలో బాలిక అదృశ్యమైంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాలు... బాలిక(17) మంగళవారం రాత్రి భోజనం అనంతరం ఆరు బయటకువచ్చి అదృశ్యమైందని తండ్రి ఫిర్యాదు చేశాడు. దీంతో బుధవారం గాలించినా ఆ చూకీ లభించలేదన్నారు. కేసు నమోదు చేసి బాలిక కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

PASSPORT MISSING

My Passport Number: V5416532 Veeramallu Shivanaga Chandu S/o Kasi Jagannadham Veeramallu, D.No: 23-2-150/1A, TTD Plots, Lakshmi Nagar, MR Palli, Tirupati, Chittoor District, A.P. 517501. I have lost my Passport in My House Swifting. if any one know please inform Ph: 98661 77356..

AJT - 1397

WANTED

తిరుపతి రైల్వేస్టేషన్ ఎదురుగా ప్రముఖ లాడ్జి నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్స్, రూంబాయ్స్, క్లీనింగ్ లేడీస్ కావలెను. వయస్సు: 30 నుండి 45. సంప్ర: 98485 86831

AJT -1399

వెంటనే కావలెను

లేసర్ మెషిన్ ఆపరేటర్, ఎంబ్రాయిడరీ మెషిన్ ఆపరేటర్, ఇన్వెంటరీ మేనేజర్, డేటా ఎంట్రీ, అర్హత : 10th Pass ప్రత్యేకమైన నైపుణ్యాలు అవసరం లేదు. పూర్తిస్థాయి ఉద్యోగం. మరిన్ని వివరాలకు సంప్ర. Darshan Dresses, Cell : 9505751243 / 9440250863.

AJT - 239882

CHANGE OF NAME

I, KAIVARAM USHARANI (Old Name), W/o K MURALI, R/at D.No.28-102/13/5/7-2, Kothapeta, Reddemma Quarters Back Side, Punganur -517247, Chittoor Dist, AP. I have changed my name to K MANJULA (New Name).

AJT - 1398

PLOTS FOR SALE

అతి తక్కువ ధరల్లో 42 సులభ వాయిదా పద్ధతిలో, తుడా/ డిటిసిపి ఆమోదించబడిన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు సంప్ర: 91145 61456.

AJT - 1394

వధువు కావలెను

69 తిరుపతి బలిజ ద్వితీయ చురుకైన వ్యక్తికి తగిన సిరిగల అందమైన స్త్రీ వధువుగా కావలెను. ఇష్టమైన వాళ్ళు మాత్రమే సంప్రదించగలరు. డైరెక్ట్: 83338 67884

AJT - 239883

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 237881

WANTED

Wanted teachers for Higher class All Subjects and Computers Teacher,Hostel CooK, for a Reputed School in S.N Puram, Tirupati, Attractive Salary, Cell: 92908 98331,70138 81383.

AJT - 1393

నేపాల్ రైలు యాత్ర

మహాలయ పక్షంలో నేపాల్ (ముక్తినాధ్) తేది. 06-09-25. 12 రో టికి 25,000/- (రైలు, భోజనం, రూం, A/c బస్సు). కె. వాసు, నెల్లూరు. సెల్: 94913 40504

AJR-212094

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా పంపించబడిన /క్లెయిమ్స్‌కు, లేదా వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి



97.69 శాతం మందికి పింఛన్లు పంపిణీ

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సామాజిక పింఛన్ల పంపిణీ 97.69 శాతం మేర పూర్తయ్యింది. మంగళ, బుధవారాలు రెండు రోజులు పింఛన్లు పంపిణీ చేశారు. మొత్తం 1,58,681 మందికిగాను 1,55,010 మంది పింఛన్లు తీసుకున్నారు. వారికి రూ.69.6 కోట్లకుగాను రూ.67.9 కోట్లు పంపిణీ చేశారు. నాలుగు గ్రామీణ మండలాల్లో 26,269 మందికిగాను 25,751 మంది (98.03 శాతం)కి రూ.10.81 కోట్లు, నగరంలో 1,32,412 మందికిగాను 1,29,259 మందికి (97.69 శాతం) రూ.57.08 కోట్లు పంపిణీ చేశారు.

'ఎంవీ ఎంప్రెస్'లో వచ్చిన పర్యాటకులు

విహార నౌక ఎంవీ ఎంప్రెస్ రాక

- తీరంలో పర్యాటక సందడి

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టులో రూ.100 కోట్లతో నిర్మించిన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్‌కు బుధవారం తొలి విహార నౌక 'ఎంవీ ఎంప్రెస్' రావడంతో నగరంలో పర్యాటకుల సందడి కనిపించింది. చెన్నై నుంచి వచ్చిన ఈ నౌకలోని పర్యాటకులు ఉదయం టెర్మినల్‌లో దిగి ఆర్‌కే బీచ్‌లో కొద్దిసేపు గడిపి, ఆ తరువాత నగర పర్యటన చేశారు. తిరిగి సాయంత్రం టెర్మినల్‌కు చేరుకోగా వారితో విశాఖ వాసులు కూడా కొందరు అందులో ఎక్కి పాండిచ్చేరి మీదుగా చెన్నై ప్రయాణమయ్యారు.

టెర్మినల్‌కు వచ్చిన తొలి నౌక కావడంతో రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేశ్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ విజయవాడ నుంచి వచ్చారు. వారితో పాటు విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పర్యాటక శాఖ అధికారులు నౌకలోకి వెళ్లి అన్నీ పరిశీలించారు.

మామూళ్ల కోసం ఫోర్స్

- ఒక్కో మద్యం దుకాణం నుంచి నెలకు రూ.2 వేలు
- బార్‌ల నుంచి రూ.ఐదు వేలు
- డబ్బులు తీసుకుంటూ కూడా కేసులు నమోదు చేస్తున్నారంటూ వ్యాపారుల గగ్గోలు
- నగర పోలీస్ కమిషనర్ హెచ్చరికలు బేఖాతరు

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి):
నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక అధికారాలు కలిగిన ఒక విభాగం మద్యం దుకాణాల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు చేస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆ విభాగం పేరుతో కొందరు కానిస్టేబుళ్లు మద్యం దుకాణం నుంచి నెలకు రూ.రెండు వేలు, బార్‌ల నుంచి రూ.ఐదు వేలు చొప్పున వసూలు చేస్తున్నారు.

నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 142 మద్యం దుకాణాలు, 125 బార్‌లు ఉన్నాయి. దుకాణాల నుంచి నెలకు రూ.రెండు వేలు చొప్పున రూ.2.84 లక్షలు, బార్‌ల నుంచి నెలకు రూ.ఐదు వేలు చొప్పున రూ.6.25 లక్షలు వసూలవుతోంది. ఆ మొత్తం ఎవరెవరికి చేరుతుందనే దానిపై అనేక రకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మద్యం దుకాణాల నుంచి పోలీసులు నెలవారీ మామూళ్లు వసూలుచేయడం, పెట్రోలింగ్ సిబ్బంది బీచ్‌కు వచ్చే సందర్శకులు, పర్యాటకులు ఎవరైనా మద్యం సేవిస్తే వారిని బెదిరించి డబ్బులు వసూలు చేయడంపై నేరుగా సీపీకి కొందరు ఫిర్యాదు చేయడంతో అధికారులను పిలిచి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎవరైనా మద్యం దుకాణాల జోలికి వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో కొందరు పోలీసులు మద్యం దుకాణాలకు దూరంగా ఉండగా, మరికొందరు మాత్రం ఇప్పటికీ వసూళ్లపర్వాన్ని కొనసాగిస్తున్నారు. ఇక పోలీస్ శాఖలో ప్రత్యేక అధికారాలు కలిగిన ఒక విభాగం కూడా మామూళ్ల కోసం మద్యం వ్యాపారులను 'ఫోర్స్' చేస్తున్నట్టు వ్యాపారులే ఆరోపిస్తున్నారు. తమ నుంచి నెలవారీ మామూళ్లు తీసుకుంటూనే ఎవరైనా పండుగలు, ఫంక్షన్లకు కాస్త ఎక్కువ సంఖ్యలో మద్యం సీసాలను తీసుకువెళ్లినా, ఇంట్లో దాచిపెట్టుకున్నా దాడులు చేసి వారిపై కేసులు నమోదుచేస్తున్నారని గగ్గోలు పెడుతున్నారు. సీపీ శంఖబ్రతబాగ్చి ఇప్పటికైనా పోలీస్ శాఖలో మామూళ్ల కోసం 'ఫోర్స్' చేస్తున్న విభాగంపై దృష్టిసారించాలని కోరుతున్నారు.

ఉత్సాహంగా తొలి అడుగు

ఏడాది పాలనపై టీడీపీ ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించిన నేతలు
- దక్షిణ నియోజకవర్గంలో ఎంపీ, గాజువాకలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా హాజరు
- తూర్పు మినహా మిగిలిన నియోజకవర్గాల్లో ప్రారంభం

గాజువాకలో జరిగిన సుపరిపాలనలో ఏడాది కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, నాయకులు

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ తలపెట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం బుధవారం జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఉత్సాహంగా ప్రారంభమైంది. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అందరూ పాల్గొని ఏడాదిలో ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు ... మిగతా 6వ పేజీలో

జీవీఎంసీ 35వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎంపీ శ్రీభరత్, దక్షిణ ఇన్‌చార్జి సుధాకర్

9న జడ్పీ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల తొమ్మిదో తేదీ ఉదయం 10.30 గంటలకు చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షత జరుగుతుందని సీఈవో పి.నారాయణమూర్తి తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కోరారు.

ఏయూలో స్టేషనరీ కుంభకోణం

వైసీపీ హయాంలో టెండర్లు లేకుండానే కొన్ని సంస్థలకు స్టేషనరీ సరఫరా కాంట్రాక్టులు

- అది కూడా మార్కెట్ రేటు కంటే ఎక్కువకు...
- అస్మదీయులకు మేలు చేసేందుకు గత పాలకుల అడ్డగోలు నిర్ణయాలు
- పాలకులు మారినా నేటికీ అదే సంస్థలు కొనసాగింపు
- రూ.లక్షల్లో దుర్వినియోగం
- మంత్రికి ఫిర్యాదులు

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అవసరమైన స్టేషనరీ కొనుగోలులో పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నాయి. గత పాలకులు టెండర్లు లేకుండా ఎంపిక చేసిన సంస్థల నుంచే ఇప్పటికీ వర్సిటీ అధికారులు స్టేషనరీ కొనుగోలు చేస్తుండడం విమర్శలకు తావిస్తోంది. వర్సిటీలో వివిధ విభాగాలకు పేపర్స్, పరీక్షల నిర్వహణకు అవసరమైన ఆన్సర్ షీట్స్, ఓఎంఆర్ షీట్స్, క్లాత్ లైన్డ్ కవర్స్, పెన్నులు, వైట్ పేపర్స్ వంటివి అవసరం. వాటి కోసం సాధారణంగా టెండర్లు పిలుస్తుంటారు. అయితే, గడిచిన ఐదేళ్లుగా టెండర్లు లేకుండానే ఈ స్టేషనరీ కొనుగోలు ప్రక్రియ జరుగుతోంది. గత పాలకులు తమకు కావాల్సిన సంస్థలకు వాటి సరఫరా బాధ్యతను నోటి మాట ద్వారా అప్పగించారు. అది కూడా మార్కెట్ ధర కంటే అదనంగా చెల్లించి మరీ సామగ్రి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఏటా లక్షలాది రూపాయలు దుర్వినియోగం అవు తున్నాయి. అయితే, గత పాలకులు అను సరించిన విధానాన్ని సమీక్షించాల్సిన ప్రస్తుత అధికారులు కూడా ఏమీ పట్టనట్టు వ్యవహ రించడంతోపాటు అదే విధానాన్ని కొనసాగిస్తున్నారు.

ఇవీ కొనుగోలు..

వర్సిటీ అధికారులు కొనుగోలు చేసే స్టేషనరీ ఐటమ్స్‌లో యాడ్ సెల్ పెన్స్, రీఫిల్స్, వంద పేజీల లాంగ్ రిజిస్టర్స్, క్లాత్ లైన్డ్ కవర్స్, ఆన్సర్ షీట్స్, ఓఎంఆర్ షీట్స్, వైట్ పేపర్స్‌తోపాటు 45కుపైగా ... మిగతా 6వ పేజీలో

ఎక్కడికక్కడ రోడ్ల తవ్వకం

యూజీడీ, నీటి సరఫరా, విద్యుత్ కేబుల్స్ కోసం కొత్తగా నిర్మించిన రహదారులనూ తవ్వేస్తున్నారు

- నిబంధనలకు పాతర
- మట్టిని ఖాళీ స్థలంలో పోయాల్సి ఉన్నా రోడ్డుపైనే వదిలేస్తున్న వైనం
- ఇప్పుడు వర్షాలకు ఆ ప్రాంతమంతా బురదమయం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)
నగరంలో విద్యుత్ కేబుళ్లు, నీటి సరఫరా పైప్‌లైన్‌లు, యూజీడీ పైప్‌లైన్‌ల నిర్మాణం కోసం ఎక్కడికక్కడ రోడ్లను తవ్వేస్తున్నారు. ఆ మట్టిని రోడ్డుపైనే వేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఆ ప్రాంతమంతా బురదమయమవుతోంది. ఇది వాహనచోదకులకు ఇబ్బందికరంగా మారుతోంది.

నగరంలో అమృత్ పథకం కింద తాగునీటి పైప్‌లైన్‌ల నిర్మాణం చాలాకాలంగా సాగుతోంది. మరోవైపు అమృత్-2 పథకం కింద యూజీడీ పైప్‌లైన్‌లను వేసే పనులు కూడా

తాగునీటి పైపులైన్ల నిర్మాణానికి ఎంవీపీ కాలనీ రైతు బజారు వద్ద రోడ్లను తవ్వుతున్న కార్మికులు

గత కొన్నేళ్లుగా జరుగుతున్నాయి. ఇది కాకుండా ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయి. అన్నిపనులు ఏకకాలంలో సాగుతుండడంతో నగరంలో ఎక్కడచూసినా రోడ్లను ... మిగతా 6వ పేజీలో

డబుల్ డెక్కర్ ఎలక్ట్రిక్ బస్సు

బీచ్‌రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సు

త్వరలో పర్యాటకులకు అందుబాటులోకి

- తొట్లకొండ నుంచి ఆర్‌కే బీచ్ వరకు నడిపే యోచన
- పరిశీలించిన పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్

సాగర్‌నగర్ (విశాఖపట్నం), జూలై 2 (ఆంధ్రజ్యోతి): పర్యాటకులు సముద్ర సోయగాలతో పాటు ప్రకృతి అందాలను వీక్షించేందుకు వీలుగా బీచ్‌రోడ్డులో నడపనున్న ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సు బుధవారం సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరం ... మిగతా 6వ పేజీలో

అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక ప్రాజెక్టులు

స్టార్ రేటింగ్ కలిగిన హోటళ్లలో పది వేల రూమ్‌ల నిర్మాణమే లక్ష్యం

- అధికారుల సమీక్షా సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్
- ఒబెరాయ్, మై ఫెయిర్ హోటళ్ల నిర్మాణానికి మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం



విశాఖ, విజయనగరం జిల్లాల అధికారులతో సమీక్షిస్తున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో చేపట్టబోయే పర్యాటక ప్రాజెక్టులన్నీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉండాలని పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో విశాఖపట్నం, విజయనగరం జిల్లాల అధికారులతో ఆయన బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో భవిష్యత్తులో ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తారని, వాటికి ఉపయోగపడేలా స్టార్ రేటింగ్ కలిగిన హోటళ్లను నిర్మించి వాటిలో పది వేల రూమ్‌లు సిద్ధం చేయాల్సి ఉందన్నారు. భోగాపురం సమీపాన నిర్మిస్తున్న ఒబెరాయ్ హోటల్‌కు, భీమిలి సమీపాన అన్నవరంలో నిర్మించనున్న మై ఫెయిర్ హోటల్ నిర్మాణాలకు మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. నిబంధనల ... మిగతా 6వ పేజీలో

బెంగళూరు-మాల్దా టౌన్ ప్రత్యేక రైలు

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం దువ్వాడ మీదుగా ఎస్ఎంవీ బెంగళూరు-మాల్దా టౌన్ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులు ప్రవేశపెడుతున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 06565 నంబరు గల ప్రత్యేక రైలు ఈ నెల 13న (ఆదివారం) రాత్రి 11.40 గంటలకు ఎస్ఎంవీ బెంగళూరులో బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 6.13 గంటలకు దువ్వాడ చేరి, తిరిగి అక్కడ నుంచి 6.15 గంటలకు బయలుదేరి మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు మాల్దా టౌన్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06566 నంబరు గల ప్రత్యేక రైలు ఈ నెల 16న సాయంత్రం 4 గంటలకు మాల్దాలో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 3.33 గంటలకు దువ్వాడ చేరుతుంది. తిరిగి అక్కడ నుంచి 3.35 గంటలకు బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 12.45 గంటలకు ఎస్ఎంవీ బెంగళూరు చేరుతుంది.

మళ్లింపు మార్గంలో హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్

సంబల్‌పూర్ డివిజన్‌లో ఆధునికీకరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో విశాఖ-అమృత్‌సర్ మధ్య రాకపోకలు సాగించే హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు (20807/20808) తాత్కాలికంగా మళ్లింపు మార్గంలో నడుస్తాయని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. విశాఖ నుంచి ప్రతి మంగళ, శుక్ర, శనివారాల్లో బయలుదేరే హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ (20807) జూలై 4 నుంచి ఆగస్టు 30 వరకు, తిరుగు ప్రయాణంలో అమృత్‌సర్‌లో ప్రతి ఆది, బుధ, శనివా రాల్లో బయలుదేరే అమృత్‌సర్-విశాఖ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ (20 808) జూలై 2 నుంచి ఆగస్టు 31 వరకు సర్లా జంక్షన్, సంబల్‌పూర్ సిటీ రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగిస్తాయని పేర్కొన్నారు.

టీడీఆర్ ఇప్పించాలని వినతి

కొమ్మాది, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 6వ వార్డు పరిధిలోని రేవళ్లపాలెం గ్రామస్తులు తమకు టీడీఆర్ ఇప్పించాలని కోరుతూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. బుధవారం వారు ఎమ్మెల్యేను నగరంలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఏన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్నామని, ప్రభుత్వం రెండేళ్ల క్రితం మాస్టర్ ప్లాన్ రహదారి నిర్మిస్తామని చెప్పి తమ ఇళ్లను తొలగించిందన్నారు. తొలగించిన ఇళ్లకు నష్ట పరిహారం, స్థలాలకు టీడీఆర్ ఇప్పటివరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

దరఖాస్తుల స్వీకరణకు కౌంటర్ ఏర్పాటు

తగరపువలస, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : చిట్టివలస జూట్‌మిల్లు కార్మికులకు పరిహారాల చెల్లింపునకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణకు మిల్లు యాజమాన్యం స్థానిక కార్మిక సంక్షేమ భవనంలో కౌంటర్ ఏర్పాటు చేసింది. ఈ కౌంటర్‌లో పలు విభాగాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణకు నలుగురు సిబ్బందిని ఏర్పాటు చేశారు. కౌంటర్ పర్యవేక్షణకు, కార్మికుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి కార్మిక సంఘాల నాయకులు కూడా అక్కడే ఉంటున్నారు. ఎంతోకాలంగా పరిహారాల కోసం ఎదురుచూస్తున్న కార్మికులు, వారి కుటుంబీకులు బుధవారం నుంచి కౌంటర్‌లో తమ వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఈనెల 20వ తేదీ వరకు కౌంటర్ ఉంటుందని, ఈలోగా దరఖాస్తులు అందజేయాలని కార్మిక సంఘాల నాయకులు సూచించారు.

నేడు శాకంబరిదేవిగా దుర్గాలమ్మ

కొమ్మాది, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : చంద్రంపాలెంలో దుర్గాలమ్మ అమ్మవారిని ఆషాఢ మాసం నవమి పురస్కరించుకుని గురువారం సాయంత్రం శాకంబరిదేవిగా అలంకరించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు పిళ్లా సూరిబాబు తెలిపారు. బుధవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. గురువారం సాయంత్రం శాకంబరిదేవిగా అలంకరించి, శుక్రవారం ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మళ్లీ సాయంత్రం 5 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు అదే అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.

వర్షాలతో పర్యాటక ప్రాంతాలు వెలవెల

సందర్శకులు లేక వెలవెలబోతున్న రుషికొండ బీచ్

సాగర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) :నగరంలో మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు పర్యాటక ప్రాంతాలు వెలవెలబోతున్నాయి. రుషికొండ, సాగర్‌నగర్ బీచ్‌లకు నిత్యం వేలాది మంది వస్తుంటారు. వర్షాల వల్ల మూడు రోజులుగా సందర్శకులు తాకిడి పెద్దగా కనిపించడం లేదు. అమ్మకాలు లేకపోవడంతో వ్యాపారులు డీలా పడ్డారు. కాగా తీర ప్రాంతాల్లో వర్షంతో పాటు ఈదురుగాలులు వీస్తున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉంది. కెరటాలు సాధారణం కంటే అధిక ఎత్తులో ఎగసిపడుతున్నాయి.

ఉపాధ్యాయుల ర్యాలీ

భీమునిపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కాపుల దిబ్బడిపాలెం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష అడిషినల్ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎంఈఓ మానేపల్లి శివరాణి మాట్లాడుతూ బడిఈడు పిల్లలను పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ మేరకు ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి వెళ్లి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను గ్రామస్తులకు వివరించారు. ఈ ర్యాలీలో పాఠశాల హెచ్ఎం కాసరపు పైడిరాజు, ఎమ్మార్పీ మేరుగు కొండ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలలు బంద్

ఎంఈఓకు వినతిపత్రం ఇస్తున్న యాజమాన్య ప్రతినిధులు

భీమునిపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నోటీసులు, తనిఖీల పేరుతో కొందరు అధికారులు ఇబ్బందులు పెడుతుండటాన్ని నిరసిస్తూ గురువారం ప్రైవేట్ పాఠశాలల బంద్ పాటించనున్నట్టు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. బుధవారం వారు ఎంఈఓ శివరాణికి వినతిపత్రం అందించారు. కొంతమంది అధికారులు అన్యాయమైన, ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఆర్‌టీఈ దరఖాస్తుదారులను తగిన ధ్రువీకరణ పత్రాలు లేకపోయినా పాఠశాలల్లో చేర్చుకోవాలని బలవంతం చేస్తున్నారని చెప్పారు. ఈమేరకు శాంతియుత నిరసనలో భాగంగా పాఠశాలలను మూసివేస్తున్నామన్నారు.

'వార్డు అభివృద్ధికి సహకరించండి'

సింహాచలం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 98వ వార్డులో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ పీవీ నరసింహం, కమిషనర్ కేతన్ గార్గ్‌ను కోరారు. బుధవారం ఆయన కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వార్డులోని సమస్యలను విన్నవించారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

భీమిలి ఏఎంసీ చైర్మన్ రామస్వామినాయుడు

సత్కారం పొందిన ఉపాధ్యాయులతో రామస్వామినాయుడు

పద్మనాభం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని భీమిలి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కె. రామస్వామినాయుడు చెప్పారు. బీఆర్ తాళ్లవలస జెడ్పీ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఫలితాలు సాధించడమే కాకుండా ముగ్గురికి ట్రిపుల్ ఐటీ సీట్లు పొందడంలో కృషి చేసిన ఉపాధ్యాయులను జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బి. అప్పలరాజు, జనసేన నాయకులు రమణ, లక్ష్మణరావు, కిరణ్, శివ, మణి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

పద్మనాభం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు పద్మనాభం పోలీసులు చెప్పారు. మండలంలోని తునిపాలెం గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న కె.రాంబాబు నుంచి ఆరు మద్యం బాటిళ్లు, విజయానందపురంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న బంగారు లక్ష్మణ్ నుంచి అయిదు సీసాలను దాడి చేసి పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సురేశ్ తెలిపారు.

అర్హులందరికీ పథకాలు అందిస్తాం

- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- ఎర్రయ్యపాలెంలో 'సుపరిపాలనకు తొలి అడుగు'

ఎర్రయ్యపాలెంలో అంగన్వాడీలకు వంట పాత్రలు అందిస్తున్న ఎమ్మెల్యే గంటా

భీమునిపట్నం (రూరల్), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన అన్నవరం పంచాయతీ ఎర్రయ్యపాలెంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పథకాలు అందుతున్నాయో లేదోనని అడిగి తెలుసుకున్నారు. .ఈ సందర్భంగా ఎల్లయ్యమ్మ అనే మహిళ తనకు అర్హత ఉన్నప్పటికీ తల్లికి వందనం రాలేదని చెప్పారు. విచారణ చేసి నివేదిక అందించాలని గంటా అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి వంట పాత్రలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 146 కేంద్రాలకు అవసరమైన వంట పాత్రలు అందిస్తున్నామని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో 'తొలి అడుగు'

ఆనందపురం : నియోజకవర్గంలో జరుగుతున్న సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పెద్దిపాలెం చెన్నా కన్వెన్షన్ హాల్‌లో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. అనంతరం పథకాలు అమలు, అడగాల్సిన ప్రశ్నలను గురించి పరిశీలకుడు శ్రీకాంత్ వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, నాయకులు గంద్రెడ్డి స్వామినాయుడు, బీఆర్‌బీ నాయుడు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, బమ్మిడి ఉమ, మొల్లి హేమలత, గాడు చిన్నికుమారి, కొప్పల రమేశ్, వాడ్రాసు అప్పలరాజు, కాళ్ల నగేశ్ పాల్గొన్నారు.

'ఏకపక్ష నిర్ణయాలు సరికాదు'

తగరపువలస : స్థానిక చెన్నా ఫంక్షన్ హాలులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. అతిథులు 2వ వార్డులో అధ్యక్ష ఎన్నికలు జరగకపోయినా అధ్యక్షుడిగా వేరే వ్యక్తిని పిలవడం గందరగోళానికి దారితీసింది. యువ నాయకుడు గంటా రవితేజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అతిథులను ఆహ్వానించే క్రమంలో రెండవ వార్డు అధ్యక్షుడిగా జీరు సత్యనారాయణ పేరు చెప్పగానే వార్డుకు చెందిన పలువురు నాయకులు వేదికపైకి చేరి నాయకులతో వాగ్వాదానికి దిగారు. మే 1న గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన వార్డు సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవులకు తప్ప మిగిలిన అన్ని పదవులకు ఎన్నిక నిర్వహించారు. ఎన్నిక జరగని అధ్యక్ష పదవిలో ప్రస్తుతం వేరే వ్యక్తికి పిలవడం ఏమిటని నేతలను నిలదీశారు. ఈమేరకు కార్యక్రమాన్ని బహిష్కరించారు.

ఇటుక బట్టీలకు గడ్డుకాలం

- వర్షాకాలంలో తగ్గిన అమ్మకాలు
- మండల వ్యాప్తంగా 180 బట్టీలు
- ఇప్పటికే సగానికిపైగా మూసివేత
- అప్పుల్లో నిర్వాహకులు

మద్దిలో ఇటుక బట్టీ

పద్మనాభం రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇటుక బట్టీల వ్యాపారులు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత సీజన్‌లో అమ్మకాలు లేకపోవడంతో చాలా మంది బట్టీలను మూసివేశారు. మద్ది, బోని, పాండ్రంగి, ఏనుగులపాలెం, మునివానిపాలెం, అర్చకునిపాలెం, పోట్నూరు. ఎం. కొత్తవలస గ్రామాల్లో గతంలో సుమారు 180 వరకు ఇటుక బట్టీలు ఉండేవి. ప్రస్తుతం 60కి మించి లేవు. గత ఏడాదిలోనే సుమారు వందకు పైగా మూసివేశారు. ఇటుక తయారీ వ్యయం పెరగడంతో పాటు అమ్మకాలు పూర్తిగా నిలిచిపోయాయి. వర్షాలకు తోడు భవన నిర్మాణాలు జరగకపోవడం, ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణాలు కూడా ప్రారంభం కాకపోవడంతో అమ్మకాలు సాగడం లేదు. గత ఏడాది తయారు చేసిన ఇటుక కూడా పెద్ద ఎత్తున నిల్వ ఉంది. సాధాణంగా ఇటుక తయారీ ఏటా డిసెంబర్ నెల చివరి వారంలో ప్రారంభమై జూన్ చివరి వరకు కొనసాగుతుంది. కానీ ఈఏడాది జనవరి నెలాఖరున తయారీ ప్రారంభించారు. ఏప్రిల్ చివర్లో పలువురు నిర్వాహకులు తయారీ నిలిపివేయడంతో కూలీలు కూడా వెళ్లిపోయారు. మే నుంచే వర్షాలు ప్రారంభం కావడంతో పనులు ముందుకు సాగలేదు. దీంతో రెండు నెలలు ముందుగానే ఇటుక తయారీ నిలిచిపోయింది. నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో ఏటా సరాసరి రూ. 15 కోట్లకు మించి ఈ వ్యాపారం జరుగుతుంది. ఈఏడాది మూడు కోట్లకు మించి కూడా జరగలేదు. ఇటుక తయారీ ఖర్చు, అమ్మకం ధరల్లో వ్యత్యాసం లేకపోవడంతో పెట్టుబడులకు అప్పులు తెచ్చిన నిర్వాహకులు వడ్డీలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఏడాది మరి కొన్ని బట్టీలు కూడా మూత పడడం ఖాయం అని పలువురు ఇటుక బట్టీల యజమానులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం చేపట్టే ఇళ్ల నిర్మాణాలైనా వేగవంతం అయితే కొంతలో కొంత గట్టెక్కే పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు.

వామనావతారంలో జగన్నాథుడు

భీమునిపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఇంద్రజ్యుమ్న మందిరంలో జరుగుతున్న జగన్నాథస్వామి రథోత్సవాల్లో భాగంగా స్వామివారు బుధవారం వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున ఆలయ అర్చకుడు రొంపిచెర్ల లక్ష్మీనరసింహ ప్రసాదాచార్యులు స్వామివారిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. భీమిలి, పద్మనాభం, ఆనందపురం, తగరపువలస, మధురవాడ, బీచ్‌రోడ్ పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం శివ, కేశవ ఆలయ సముదాయం ఎగ్జిక్యూటివ్ అథారిటీ రొంపిచెర్ల సింగరాచార్యులు పలు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తూ, వామనావతార విశిష్టతను భక్తులకు వివరించారు.

సంప్రదాయబద్ధంగా తిరునక్షత్ర పూజలు

సింహాచలం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో విశిష్టాద్వైత మత ప్రచారకులు పెరియాళ్వార్ తిరునక్షత్ర పూజలు సంప్రదాయబద్ధంగా జరుగుతున్నాయి. బుధవారం ప్రభారాధనలు తరువాత ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులు, ఆళ్వార్ల మూర్తులతో శోభాయానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. ఆచారం ప్రకారం స్వామివారికి షోడశోపచారాల పూజలు జరిపారు. స్థానాచార్యులు రాజగోపాల్ సారథ్యంలో అధ్యాపకులు నాలాయిర దివ్య ప్రబంధంలోని నాలుగు వేల పాశురాల్లో కొన్ని పాశురాలను అనుసంధానం చేశారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు కీలకం

సమావేశంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు

సింహాచలం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : గిరి ప్రదక్షిణలో పాల్గొనే స్వచ్ఛంద సంస్థలకు సేవే పరమావధి కావాలని గోపాలపట్నం ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు అన్నారు.ఈనెల 9,10 తేదీల్లో జరిగే గిరి ప్రదక్షిణలో పాల్గొనే స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో బుధవారం ఆయన ఈఓ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు పరిశుభ్ర వాతావరణంలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. రుచి, శుచితో కూడిన ఆహార పదార్థాలను భక్తులకు పంపిణీ చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రధాన రోడ్లకు దూరంగా స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాగా పలు సంస్థల ప్రతినిధులు తమ వాహనాల రాకపోకలకు ప్రత్యేక అనుమతులు కావాలని కోరగా సేవలు కోసం వాడే వాహనాలకు ఎటువంటి అనుమతులు లేకుండా పరిస్థితులను బట్టి రాకపోకలు సాగించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో దేవస్థానం డిప్యూటీ ఈఓ సంగం రాధ, ఏఈఓ ఆనందకుమార్, రమణమూర్తి, ఈఈలు వెంకట రమణ, రామకృష్ణ, డీఈఈ రామరాజు (హరి), సుమారు 30 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అప్పన్న ఆలయంలోకి వర్షం నీరు



ఆలయంలో నిలిచిన వర్షం నీరు

సింహాచలం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సింహగిరిపై మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అప్పన్న ఆలయం తడిసి ముద్దవుతోంది. గతంలో ఆలయం పైకప్పు నుంచి వర్షం నీరు కారడంతో దేవస్థానం అధికారులు పలుమార్లు మరమ్మతులు చేయించారు. తాజాగా పుణేకు చెందిన వెంకటేశ్వర ఆధ్యాత్మిక, చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సనాతన పద్ధతిలో పైకప్పునకు మరమ్మతులు చేసే పనులను ప్రారంభించారు. ఈ పనులు 50 శాతం పూర్తయ్యాయి. అయితే గతంలో కంటే ప్రస్తుత వర్షాలకు ఆలయ ఆవరణమంతా నీటితో తడిసిపోతోంది. దీంతో నిత్య కల్యాణం, వేదాశీర్వచనం వంటి సేవల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

వైభవంగా నిత్య కల్యాణం

సింహాచలం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత నిత్య కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'తొలి అడుగు'

... 5వ పేజీ తరువాయి

వివరించారు. ముఖ్యంగా సామాజిక పింఛన్లు రూ.నాలుగు వేలకు పెంపు, ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు, మత్స్యకారులకు ఆర్థిక సాయం, తల్లికి వందనం, శాంతి భద్రతలు మెరుగు, రోడ్ల నిర్మాణం, మరమ్మతులు వంటి వాటిపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియపరచారు. దక్షిణ నియోజకవర్గంలోని 35వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ఎంపీ ఎం.శ్రీభరత్ పాల్గొన్నారు. ప్రజలను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు సూచించారు. భీమిలి నియోజకవర్గంలోని అన్నవరం, ఎర్రయ్యపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. రెండు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం అందలేదని మహిళ ఒకరు ఫిర్యాదుచేయగా...అందుకు కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 56వ వార్డు పైడిమాంబ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. గాజువాకలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జీవీఎంసీ 67వ వార్డులో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందని, దానిని గాడిలో పెట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం శ్రమిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. గాజువాక భూ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని, విశాఖ స్టీల్‌ప్లాంటును పరిరక్షించామని అన్నారు. స్టీల్‌ప్లాంటు, గంగవరం పోర్టు, ఏపీఐఐసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఇతర నాయకులు 51వ వార్డు పరిధిలోని మాధవధారలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని పరవాడలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు అమలుతో అన్ని వర్గాలకు చేయూత లభించిందన్నారు. తూర్పు నియోజవర్గంలో మాత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభం కానున్నది.

ఏయూలో స్టేషనరీ కుంభకోణం

.. 5వ పేజీ తరువాయి

రకాలు ఉంటాయి. వీటిని కేటగిరీల వారీగా విభజించి టెండర్లు ఆహ్వానిస్తుంటారు. తక్కువ మొత్తానికి సరఫరా చేసేందుకు ముందుకొచ్చిన సంస్థకు అవకాశాన్ని కల్పి స్తుంటారు. అయితే, గడిచిన నాలుగేళ్లుగా టెండర్లు లేకుండానే కొన్ని సంస్థల నుంచి వీటిని కొనుగోలు చేస్తున్నారు. తక్కువకు అందిం చేందుకు మరికొన్ని సంస్థలు ముందుకు వచ్చినా...కాదని మరీ ఆయా సంస్థల నుంచి కొనుగోలు చేస్తున్నట్టు చెబుతున్నారు. క్లాత్ లైన్డ్ కవర్స్‌ను రూ.14 చొప్పున కొనుగోలు చేస్తున్నట్టు చెబుతున్నారు. మరొకరు రూ.10.50కు సరఫరా చేస్తామనివచ్చినా అప్పటి అధికారులు కాదన్నట్టు చెబుతున్నారు. ఈ క్లాత్ లైన్డ్ కవర్స్ ఏడాదికి 1.5 లక్షల వరకూ వినియోగిస్తుంటారు. అలాగే, కంప్యూటర్ స్టేషనరీ ఐటమ్స్ ఐదు నుంచి ఆరు లక్షల వరకు వాడుతుంటారు. వీటికి ఏటా రూ.10 నుంచి రూ.15 లక్షల వరకూ బిల్లులు చెల్లిస్తున్నారు. అలాగే, ఓఎంఆర్ షీట్స్, ఆన్సర్ షీట్స్ కూడా లక్షల్లోనే కొనుగోలు చేస్తున్నారు. వీటికి కూడా భారీ ధరను చెల్లిస్తున్నట్టు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై వర్సిటీ అధికారులతోపాటు మంత్రికి కూడా కొందరు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.

లక్షలాది రూపాయలు మిగులు

వర్సిటీకి అవసరమైన స్టేషనరీ సామగ్రిని 2012-13 ఏడాదిలో టెండర్లు లేకుండా కొనుగోలు చేశారు. మరుసటి ఏడాది అంటే 2013-14లో టెండర్లు పిలిచారు. ఆ ఏడాది కంటే అంతకు ముందు ఏడాది రూ.29,63,796 అధికంగా చెల్లించినట్టు అధికారులు గుర్తించారు. దీంతో అప్పటి నుంచి టెండర్లు పిలిచి తక్కువ మొత్తానికి సరఫరా చేసే సంస్థలకు అవకాశం ఇస్తున్నారు. అయితే వైసీపీ హయాం నుంచి ఈ విధానానికి స్వస్తి చెప్పి అస్మదీయ సంస్థల నుంచి కొనుగోలు చేస్తూ వస్తున్నారు. ఇప్పటికీ అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ కొనుగోలు వ్యవహారాలపై దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

ఎక్కడికక్కడ రోడ్ల తవ్వకం

.. 5వ పేజీ తరువాయి

తవ్వుతున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. రోడ్లను ఏదైనా అవసరం కోసం తవ్వాల్సి వస్తే, జీవీఎంసీ అనుమతించిన మేరకు మాత్రమే కట్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత అదేరీతిలో గోతులను తవ్వి, మట్టిని రోడ్డుపై ఉంచకుండా సమీపంలో ఏదైనా ఖాళీస్థలంలో పోగు వెయ్యాలి. గోతుల్లో కేబుల్/పైపులు వేసిన తర్వాత భవిష్యత్తులో రోడ్డు అక్కడ కుంగిపోకుండా ఉండేందుకు ఒక పద్ధతి ప్రకారం తిరిగి పూడ్చాల్సి ఉంటుంది. కేబుల్ అయితే ముందుగా కొంతవరకు మట్టి వేసి తర్వాత చిప్స్‌తో పూడ్చాలి. తర్వాత కాంక్రీట్ వేసి, ఆపైన తిరిగి బీటీ వేసి ఆ ప్రాంతంలో వున్న తారురోడ్డులో కలిసిపోయి ఏకరూపంలో ఉండేలా చేయాలి. అలా చేస్తే భవిష్యత్తులో తవ్వినచోట రోడ్డు కుంగిపోకుండా ఉంటుంది. అయితే నగరంలో ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు తవ్వకాల పనుల్లో ఈ నిబంధనలేవి పాటించడం లేదు. అక్కయ్యపాలెం మహారాణి పార్లర్ నుంచి తాటిచెట్లపాలెం బజారు వరకూ ఉన్న 80 ఫీట్‌రోడ్డులో అండర్‌గ్రౌండ్ కేబుల్ కోసం కొద్దిరోజులుగా తవ్వుతున్నారు. తవ్వేసిన మట్టి వర్షాలకు బురదగా రోడ్డుపైకి వచ్చేస్తోంది. దీనివల్ల వాహనచోదకులు ఇబ్బందిపడుతున్నారు. సీతమ్మధార ప్రాంతంలో అమృత్ పథకం కింద తాగునీటి పైప్‌లైన్‌ల కోసం రోడ్లను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. ఎంవీపీ కాలనీలో అండర్ గ్రౌండ్ కేబుల్ కోసం రోడ్లను తవ్వేస్తున్నారు. తవ్వేసిన మట్టిని ఖాళీ స్థలానికి తరలించాల్సి ఉన్నప్పటికీ, రోడ్డుపైనే వదిలేస్తున్నారు. దీనివల్ల ట్రాఫిక్ రద్దీ ఉండే డబుల్ రోడ్డులో వాహనచోదకులు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

కాగా నగరంలో కొత్తగా వేసినరోడ్లను వివిధ అవసరాలకు తవ్వేస్తున్నా సరే జీవీఎంసీ అధికారులు కనీసం అభ్యంతరం చెప్పకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీవీఎంసీ అధికారులు ఏదైనా ఒకరోడ్డుని వేయాలనుకుంటే, ముందే ఆ ప్రాంతంలో కేబుల్స్ పైప్‌లైన్‌లను వేయాల్సిన అవసరం ఉందేమో ఈపీడీసీఎల్, జీవీఎంసీ ప్రాజెక్ట్స్, నీటిసరఫరా, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో చర్చించినట్టయితే కొత్తరోడ్లను అలా తవ్వాల్సిన పరిస్థితి ఉండదు. జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొత్తరోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ ఆ రహదారి నిర్వహణ బాధ్యతలు ఐదేళ్లపాటు చూడాల్సి ఉన్నాసరే, తవ్వేసినందున తనకు సంబంధం లేదని తప్పించుకుంటున్నారు. దీనివల్ల రోడ్డు నిర్వహణబారం కూడా జీవీఎంసీపైనే పడుతోంది.

త్వరలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తాం

పల్లంరాజు, జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్

నగరంలో ఎక్కడికక్కడ రోడ్లను తవ్వేస్తున్నారనే ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. కొత్తగా వేసిన రోడ్లను సైతం వెంటనే కేబుల్/పైప్‌లైన్ కోసం తవ్వేస్తున్నమాట వాస్తవమే. నేను ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. రోడ్లను క్రమపద్ధతిలో తవ్వడంతోపాటు కొత్తరోడ్డు నిర్మిస్తున్నప్పుడు ఈపీడీసీఎల్, జీవీఎంసీ ప్రాజెక్స్, నీటిసరఫరా విభాగం అధికారులతో పబ్లిక్‌వర్క్స్ ఇంజనీరింగ్ అధికారులు సమాచారం ఇచ్చిపుచ్చుకునేలా సమన్వయ సమావేశం త్వరలోనే ఏర్పాటుచేస్తాను. దీనివల్ల ఏదైనా రోడ్డులో పైప్‌లైన్/కేబుల్ వేయాల్సి ఉందంటే ఆ పనులు పూర్తయిన తర్వాతే రోడ్డు నిర్మాణం జరిగేలా చూస్తాం.

అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక ప్రాజెక్టులు

... 5వ పేజీ తరువాయి

ప్రకారం ఆయా నిర్మాణాలు సకాలంలో పూర్తికావడానికి అధికారులు సహకరించాలని సూచించారు. విశాఖ జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల భూముల క్రమబద్ధీకరణపై చర్చించారు. నగరానికి వచ్చే పర్యాటకులకు అడ్వంచర్, వాటర్ స్పోర్ట్స్, క్రూయిజ్‌లపై అందరికీ అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రుషికొండ, మధురవాడ, భీమిలి, కాపులుప్పాడ, దబ్బంద, ఎండాడ, యారాడ తదితర ప్రాంతాల్లో చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి ఆయనకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వివరించారు. సమావేశంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, విజయనగరం జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, ఒబెరాయ్, మై ఫెయిర్ హోటళ్ల ప్రతినిధులు, రెండు జిల్లాల ఆర్‌డీఓలు, పర్యాటక శాఖ ఆర్‌డీ జగదీశ్, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి మాధవి, ఈపీడీసీఎల్ ఎస్ఈ శ్యాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సు

... 5వ పేజీ తరువాయి

అధికారులతో మాట్లాడుతున్న సీఎస్ అజయ్‌జైన్

సమీపంలో ఏర్పాటుచేసిన చార్జింగ్ స్టేషన్‌కు చేరుకుంది. దీనిని పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ పరిశీలించారు. బస్సు పనితీరుపై ఆరా తీశారు. మొత్తం ఎన్ని సీట్లు ఉన్నాయి. ఎక్కడి నుంచి ఎక్కడివరకు నడపనున్నారని ప్రశ్నించగా మొత్తం 62 సీట్లు ఉన్నాయని, తొట్లకొండ నుంచి ఆర్‌కే బీచ్ వరకూ బీచ్‌రోడ్డులో బస్సును నడిపేందుకు నిర్ణయించామని అధికారులు వివరించారు. తొలివిడత ఒక బస్సు వచ్చిందని, త్వరలో మరో రెండు బస్సులు చేరుకుంటాయన్నారు. ఈ సందర్భంగా బీచ్ రోడ్డులోని మ్యూజియాలు,సందర్శనీయ ప్రాంతాలను కలుపుతూ పరిమిత టికెట్ ధర నిర్ణయించి పర్యాటకులకు ప్యాకేజీగా అందించాలని సీఎస్ వారికి సూచించారు. ఆయన వెంట జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ జీవీవీ జగదీశ్, ఆర్డీవో సంగీత్ మాధుర్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, తహసీల్దార్ పాల్‌కిరణ్, జిల్లా పర్యాటకశాఖాధికారి కె.మాధవి, తదితరులున్నారు.

వ్యర్థాల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగిస్తున్న దృశ్యం

వెంకోజీపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖ 15వ వార్డు హెచ్‌బీ కాలనీ నుంచి సింహాచలం కొండవాలు ప్రాంతానికి వెళ్లే మార్గంలో కాలువలో వ్యర్థాలను తొలగించారు. అక్కడ పడిపోయిన ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి పారిశుధ్య అధికారులు స్పందించారు. బుధవారం టిప్పర్ సాయంతో డెబ్రిస్ అంతా ఎత్తివేసి తరలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిశోర్, శుభ్రం మేస్త్రి రమణ డెబ్రిస్‌ను తొలగింపజేయించి ఈ మార్గాన్ని శుభ్రంగా తీర్చిదిద్దారు.

ఇగ్నోలో ప్రొఫెసర్ రాంరెడ్డి స్మారకోపన్యాసం

ఎంవీపీ కాలనీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇందిరా గాంధీ జాతీయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక కులపతి, దూరవిద్యా విధానానికి భారతదేశంలో బాటలు వేసిన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి 30వ స్మారకోపన్యాసాన్ని నగరంలోని ఇగ్నో ప్రాంతీయ కార్యాలయంలో జ్ఞాన దర్శన్ ద్వారా ప్రసారం చేశారు. ఈ కార్యక్రమానికి ఇగ్నో ప్రధాన కేంద్రంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ బేరి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇగ్నో ప్రాంతీయ కేంద్రం లో సిబ్బంది రాంరెడ్డి చిత్రపటానికిపుష్పాంజలి ఘటించారు. సీనియర్‌ప్రాంతీయ సంచాలకులుగోనిపాటి ధర్మారావుపాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మాధవ్ చొరవ చూపాలి

» కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ప్రియాంక దండి

వెంకోజీపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడుగా విశాఖ వాసి పీవీఎన్ మాధవ్ నియమితులైనందున అభినందనలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ప్రియాంక దండి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ వాసిగా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఒప్పించి స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం కాకుండా కాపాడాలని, సొంత గనులు కేటాయించేలా చూడాలని, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, రైల్వే జోన్ పూర్తి చేసేలా కృషి చేయాలని ఆమె బీజేపీ నూతన అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను కోరారు.

సినిమా గైడ్

● **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి), లలిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ).

● **కుబేర** : మెలోడీ, సంగం, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

● **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,

● **మార్గన్** : శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), రమాదేవి,

● **8 వసంతాలు** : శ్రీ వెంకటేశ్వర, కన్య హెవెన్ (గాజువాక).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 30, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 40, పచ్చిమిర్చి 46, కాకరకాయలు 38, బీరకాయలు 38, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజీ 22, క్యారెట్ 40, దొండకాయలు 38, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది)50, బరబాటి 38, మల్లంగి 24, చిక్కుడుకాయలు (కిలో) 50, బద్దచిక్కుడు 50, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 28, బీన్స్ (పెన్సిల్) 95, కీరదోస 34, క్యాప్సికమ్ 74, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 32, చిలగడదుంపలు 36, కంద 54, దేమదు చిక్కుడు 56, గోరుచిక్కుడు 42, కూర పెండలం 30, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిదగుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్డు (ఫెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	585
విజయనగరం	589
శ్రీకాకుళం	589

బ్రాయిలర్

రైతు ధర	70
లైవ్ ధర	90
విత్ స్కిన్	150
స్కిన్‌లెస్	160

రహదారిపైనే చెత్త కుప్పలు!

» వారం రోజులుగా తరలించని వైనం » వర్షం పడుతుండడంతో మరింత అధ్వానంగా పరిసరాలు » దుర్గంధంతో స్థానికుల ఇబ్బందులు

పెదవాల్తేరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 19వ వార్డు పెదజాలారిపేట ప్రజా ఆరోగ్య కేంద్రం రోడ్డుపై చెత్తకుప్పలు, చేపల మార్కెట్ వద్ద ఉన్న వీధుల్లో డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయి. మురుగునీరు ప్రవహించక, కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు, ఈగలతో పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొని వ్యాధులకు గురవుతున్నామని చెబుతున్నారు. ప్రజారోగ్య కేంద్రం రోడ్డు నిండా చెత్తకుప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. వారం రోజుల నుంచి చెత్త తొలగించకపోవడంతో వర్షాలకు కుళ్లిపోయి విపరీతమైన దుర్వాసన వస్తోంది. ఈ మార్గంలో పాదచారులు ముక్కు మూసుకుని రాకపోకలు సాగాల్సి వస్తోంది. జీవీఎంసీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డుపై చెత్తకుప్పలు, కాలువలను శుభ్రం చేయాలని కోరుతున్నారు.

పెదజాలారిపేటలో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం

రోడ్డంతా బురదమయం

బురదతో నిండి నడవడానికి వీలు లేకుండా తయారైన పీతలవానిపాలెం రహదారి

మద్దిలపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పీతలవానిపాలెం ముత్తూట్ ఫైనాన్స్ రోడ్డు బురదమయమైంది. ఇక్కడ జీవీఎంసీ భవన నిర్మాణానికి గోతులు తీసిన మట్టిని రోడ్డు మీద వేశారు. దాదాపు నెల రోజులు గడిచినా మట్టిని తొలగించలేదు. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఈ మట్టి కరిగి రోడ్డు బురదగా మారింది. రోడ్డు మీదకు బురద రావడంతో ద్విచక్రవాహన దారులు, పాదచారులు ప్రయాణాలకు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా వాహనాలు వెళ్తున్నప్పుడు బురద తుళ్లి పాదచారులపై పడుతున్నందున వారికి ఇబ్బంది కలుగుతోంది. ఈ రోడ్డుపై మట్టిని తొలగించాలని కోరుతున్నారు.

బైక్ ర్యాలీ విజయవంతం చేయండి

» బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్వాగతానికి భారీగా స్వాగత ఏర్పాట్లు

» పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామ్‌రాజు

సమావేశంలో మాట్లాడుతున్న పరశురామ్ రాజు, పాల్గొన్న ఈర్ల శ్రీరామమూర్తి, దామోదర్

పెదవాల్తేరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా గురువారం సాయంత్రం విశాఖకు విచ్చేస్తున్న పీవీఎన్ మాధవ్‌కు స్వాగతం పలికేందుకు నిర్వహిస్తున్న బైక్ ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు ఎంఎన్ పరశురాం రాజు కోరారు. బుధవారం బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాధవ్ గురువారం సాయంత్రం నాలుగు గంటలకు విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు వస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి ఎన్ఏడీ కొత్త రోడ్డు, మర్రిపాలెం, ఊర్వశి, కంచరపాలెం, కంచరపాలెం మెట్టు, తాటిచెట్లపాలెం, 80 ఫీట్ రోడ్డు, అక్కయ్యపాలెం, గురుద్వార్, డొండపర్తి, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా సంపత్ వినాయక టెంపుల్, సిరిపురం, పెదవాల్తేరు, లాసన్స్ బే కాలనీ తదితర ప్రాంతాల నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తండ్రి పీవీ చలపతిరావు బాటలోనే నడుస్తూ, విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో వచ్చి దేశమంతా పర్యటించి, బీజేపీ పార్టీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్నారన్నారు. ఆయన నాయకత్వంతో రాష్ట్రంలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ ఈర్ల శ్రీరామమూర్తి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌ను కలిసి సత్కరిస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

వెంకోజీపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌ను పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా వారిరువురు విశాఖ నగరాభివృద్ధి, నగర ప్రజలకు కల్పించే మౌలిక వసతులు, అందించే సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంతలక్ష్మి, కార్పొరేటర్ కందుల నాగరాజు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలు చేపట్టాలి : పీడీఎస్‌ఓ

కృష్ణా కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న పీడీఎస్‌ఓ కార్యకర్తలు

మద్దిలపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాలు వెంటనే ప్రారంభించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పీడీఎస్‌ఓ) జిల్లా కార్యదర్శి వి.లక్ష్మీ డిమాండ్ చేశారు. కృష్ణా కళాశాలలో అడ్మిషన్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇంటర్మీడియట్ ఫలితాలు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకూ డిగ్రీ అడ్మిషన్ల కోసం ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. సాధారణ డిగ్రీ ప్రవేశాలు ఆలస్యమవుతున్నందున విద్యార్థులు ఇతర కోర్సుల వైపు మొగ్గు చూపాల్సి వస్తోందన్నారు. దీనివల్ల ప్రతీ ఏడాది ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతోందన్నారు. రాష్ట్రంలో సుమారు నాలుగున్నర లక్షల డిగ్రీ సీట్లు ఉన్నా 50 శాతం కూడా నిండడం లేదన్నారు. రకరకాల కారణాలతో డిగ్రీ అడ్మిషన్లు ఆలస్యం చేయడం వల్ల విద్యార్థులు గందరగోళ పరిస్థితి ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్వరితగతిన డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పీడీఎస్‌ఓ నాయకులు లక్ష్మణ్, నరేష్, యమున తదితరులు పాల్గొన్నారు.

ముడసర్లోవ రిజర్వాయర్ పరిశీలించిన జడ్సీ

చెత్త తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

ఆరిలోవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ముడసర్లోవ రిజర్వాయర్‌ను జడ్సీ-1 కనకమహాలక్ష్మి, ఏఎంహెచ్‌ఓ కిశోర్ బుధవారం పరిశీలించారు. ఇక్కడ నిర్వహిస్తున్న పూడికతీత పనులను పర్యవేక్షించి సూచనలు చేశారు. రిజర్వాయర్ ఎగువ భాగంలో గల శ్మశానం వద్ద చెత్తలు, టన్నుల కొద్దీ పేరుకుపోవడంతో రిజర్వాయర్‌లో నీరు కలుషితమవుతున్నది. ఇక నుండి చెత్తలు రాకుండా ఉండే విధంగా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని జడ్సీ సిబ్బందికి ఆదేశించారు.

మిద్దె తోటల మహిళా రైతులకు సన్మానం

మహిళా రైతులను సన్మానం చేస్తున్న నిర్వాహకులు

మద్దిలపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం కాలనీలోని కళాభారతి ఆడిటోరియంలో బుధవారం సిటీజీ, మనకూరగాయల తోట సంస్థల ఆధ్వర్యంలో మిద్దెతోట కాయగూరల మహామేళా నిర్వహించారు. ఇంటి పైకప్పులు,ఆవరణలలో కాయగూరల పండించే మహిళా రైతులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. బోన్సాయ్ మొక్కలు, మొక్కలతో తయారు చేసిన మినియేచర్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయా సంస్థల నిర్వాహకులు అరుణ, జ్యోతి, సరితలు మాట్లాడుతూ హరిత విశాఖ సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇళ్లలో కాయగూరలు పండించుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా పెందుర్తి ప్రభుత్వ బాలికల వసతిగృహం విద్యార్థులు ప్రదర్శించిన ప్లాస్టిక్ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం మహిళా రైతులకు ప్రదర్శన నిర్వాహకులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరుశురామ్ రాజు చేతుల మీదుగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఏపీ కాలుష్య నివారణ మండలి రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ముకుందరావు, గ్రీన్ క్లైమెట్ టీం నిర్వాహకులు జేవీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ వయో పరిమితి పెంచరూ..

» వీఎంఆర్డీఏ చైర్మన్‌కు సంస్థ ఉద్యోగుల వినతి

చైర్మన్ ప్రణవ్ గోపాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఎంఆర్డీఏ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

సిరిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వీఎంఆర్డీఏ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వయో పరిమితిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 60 ఏళ్ల నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని వీఎంఆర్డీఏ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సంస్థ చైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తమకు కూడా పదవీ విరమణ వయసును పెంచడం ద్వారా ఎంతో మంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే అథారిటీ సమావేశంలో చర్చించి, ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఎన్వీఎస్ఎన్ రాజు, కిషోర్, రవికుమార్, ఏపీ నాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ కుటుంబానికి చేయూత

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గడిచిన 40 ఏళ్లుగా కంచరపాలెంలో ప్రాథమిక వైద్య చికిత్స నిపుణుడిగా సేవలందించి ఇటీవల మృతి చెందిన ఆర్ఎంపీ బాలశంకరం కుటుంబానికి ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సేవా సంఘం ఆర్థిసాయాన్ని అందించింది. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి, జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, జోనల్ గౌరవాధ్యక్షుడు ముమ్మల తిరుపతిరావు, సలహాదారులు కోన ప్రకాష్, నరేంద్ర కుమార్, ఎన్.వెంకటరావు తదితరులు రూ.25 వేలు బాలశంకరం భార్యకు అందించారు.

ఆర్ఎంపీ భార్యకు నగదు సహాయం అందిస్తున్న సంఘం ప్రతినిధులు

ఆథరైజ్డ్ ఏజెన్సీలు పెంచేందుకు ఆర్టీసీ చర్యలు

ద్వారకాబస్‌స్టేషన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విశాఖ రీజియన్‌లో ఆర్టీసీ ఆథరైజ్డ్ ఏజెన్సీల సంఖ్యను పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రయాణికుల సౌకర్యార్థం టికెట్ రిజర్వేషన్ కౌంటర్లు అందుబాటులో ఉంచేందుకు నిర్ణయించారు. ప్రస్తుతం రీజియన్‌లో 24, తెలంగాణాలో రెండు, భువనేశ్వర్, జైపూర్‌లో ఒక్కొక్క ఏజెన్సీలున్నాయి. మరో ఏడు ఏజెన్సీలు ఏర్పాటు చేసేందుకు వీలుగా ఔత్సాహికుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించారు. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, కడప, ప్రొద్దుటూరు, కర్నూలు, శ్రీశైలం, జైపూర్, నౌరంగాపూర్, గుణుపూర్, భద్రాచలం, పార్వతీపురం, పాడేరు, అరకు, చింతపల్లి, నర్సీపట్నం వంటి దూర ప్రాంతాలకు టికెట్ రిజర్వేషన్ చేసుకునేందుకు అందుబాటులో కౌంటర్లు ఏర్పాటుచేస్తారు. నగరంలోని అన్ని కూడళ్లు, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఆథరైజ్డ్ ఏజెన్సీలు ఏర్పాటుచేసి రిజర్వేషన్ అవకాశం కల్పిస్తామని రీజనల్ మేనేజర్ తెలిపారు.

ఫార్మా కంపెనీల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఫార్మా కంపెనీలలో యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా భారీ ప్రమాదాలు జరుగుతున్నందున బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిటు రాష్ట్ర ప్రధానకార్యదర్శి సీహెచ్ నరసింగరావు సూచించారు. జగదాంబ జంక్షన్‌లోని సీటీయూ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫార్మా కంపెనీలలో జరుగుతున్న ప్రమాదాల్లో అనేక మంది మరణించడానికి వారి నిర్లక్ష్య ధోరణే కారణమని ఆరోపించారు.

15వ వార్డులో చెత్తాచెదారం తొలగింపు

వ్యర్థాలు తొలగించి శుభ్రం చేసిన పరిసరాలు

వెంకోజీపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇళ్ల మధ్య వ్యర్థ వస్తువుల నిల్వలను తొలగించాలని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీవీఎంసీ జోన్-3 ఏఎంహెచ్‌ఓ ప్రసాద్, 15వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిశోర్ బుధవారం ఈ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే వ్యర్థ వస్తువులను తొలగించాలని ఆదేశించారు. జీవీఎంసీ 16వ వార్డు ఇసుకతోట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న 15వ వార్డులో వ్యర్థ వస్తువుల నిల్వల వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆన్‌లైన్ ద్వారా జోనల్ కమిషనర్ శివప్రసాద్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు పారిశుధ్య అధికారులు చొరవ చూపి పేరుకుపోయిన వ్యర్థ వస్తువుల బస్తాలు, వ్యాపారం నిర్వహిస్తూ పెట్టిన సామాను తొలగించారు. ఇళ్ల మధ్య వ్యర్థ వస్తువులు ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని, స్థలయజమానికి జరిమానా విధిస్తామని ఏఎంహెచ్‌ఓ ప్రసాద్ హెచ్చరించారు.

డిప్లొమా కరికులం రివిజన్‌పై నేడు ప్రాంతీయ వర్క్‌షాప్

కంచరపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో దసపల్లా హోటల్‌లో పాలిటెక్నిక్ డిప్లొమా కరికులం రివిజన్‌పై గురువారం ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహిస్తారు. ముఖ్యఅతిథిగా సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ జి.గణేష్‌కుమార్ హాజరవుతారు. ఉన్నత విద్యాధికారులు, పారిశ్రామికవేత్తలు, విశ్వవిద్యాలయ ఆచార్యులు, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొంటారు.

రూ.200 ఇస్తేనే టీసీ !

» తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పైసా వసూల్

ఆరిలోవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీసీల కోసం డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ స్కూలులో చదువుకొన్న విద్యార్థులు వివిధ కారణాలతో ఇక్కడ నుంచి వేరే విద్యాసంస్థల్లో చేరేందుకు వెళ్లినప్పుడు టీసీ అడిగితే రూ.200 డిమాండ్ చేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ డబ్బులు ఇవ్వకుంటే స్కూలు సిబ్బంది నెలల తరబడి తిప్పుతూ టీసీలు ఇవ్వడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

ఈ స్కూలులో 7వ తరగతి చదువుతున్న ఒక అమ్మాయి టీసీ కోసం దరఖాస్తు చేసింది. మూడు రోజులు అయినప్పటికీ ఆ అమ్మాయికి టీసీ ఇవ్వలేదు. ఇదే విధానమని నిలదీయడంతో రూ.200 ఇస్తేనే ఇస్తారని తల్లిదండ్రులు తెలిపారు. గత ఏడాది నుంచి ఈ స్కూలు ఇందే తంతు నడుస్తోందని పలువురు తల్లిదండ్రులు వాపోయారు. దీనిపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

పూరి-గుణుపూర్‌కు మరో థర్డ్ ఏసీ కోచ్

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పూరి- గుణుపూరు మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 3 నుంచి 10 వరకు అదనంగా థర్డ్ ఏసీ కోచ్‌ను జత చేస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

ఆక్రమణలు అరికట్టరేం..?

» టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల తీరుపై స్థానికులు అసంతృప్తి

ఆరిలోవ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పాత డెయిరీ ఫారం రాజీవ్‌నగర్ వద్ద కొత్తగా నిర్మాణం చేపట్టిన బస్టాప్‌ను రెండు వైపులా ఆనుకొని అక్రమంగా బడ్డీలు వెలిశాయి. అక్కడ ఉన్న పెద్ద కాలువను పూడ్చి ఈ బడ్డీలను ఏర్పాటు చేశారు. దీని వెనుక టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన కొందరు అధికారుల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఆదర్శనగర్ పెట్రోలు బంకునుంచి ఇందిరానగర్ వెళ్లే మార్గంలో ఒక కార్ షెడ్డును ఏర్పాటు చేశారు. దీని చుట్టూ వాహనాలను కొంతమంది పార్కింగ్ చేయడంతో సర్వీసు రోడ్డంతా వాహనాలతోనే నిండిపోతోంది. ఈ షెడ్డును తొలగించాలని ఇటీవల ఈ ప్రాంతాన్ని పర్యవేక్షించిన మేయర్ పీలా శ్రీనివాసరావు.. అధికారులను ఆదేశించారు. మరి ఎందుకో అధికారులు మాత్రం చేయలేదు. ఈ ప్రాంతంలో ఈ విధంగా ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదు. పైగా మేయర్ ఆదేశించినా తగిన చర్యలు తీసుకోకపోవడంతో అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అండతోనే ఈ ఆక్రమణలు సాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన బడ్డీ

మొబైల్ అధికంగా చూస్తే పిల్లల్లో ఆటిజం

రామ్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పిల్లలు అధికంగా మొబైల్, టీవీ చూడడం వల్ల ఆటిజం సమస్య వచ్చే ప్రమాదం ఉందని, అందుకే వారిని మొబైల్‌కు దూరంగా ఉంచాలని ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ శేషగిరిరావు తెలిపారు. బుధవారం రామ్‌నగర్‌లోని లోటస్ ఆస్పత్రి సమావేశంలో పిల్లల్లో ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్‌తో పిల్లలు విద్య, సామాజిక సంబంధాలను దూరం అవుతున్నారని వివరించారు. పెద్దలు గుర్తించాలని తెలిపారు. అనేక మంది పిల్లలు ఆటిజంతో బాధపడుతున్నారన్నారు. వర్షాకాలంలో పిల్లలకు వైరల్ ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని, అందువల్ల పోషకాహారం అందించాలని సూచించారు.

డిప్లొమా కరిక్యులం రివిజన్‌పై నేడు ప్రాంతీయ వర్క్‌షాప్

కంచరపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో దసపల్లా హోటల్‌లో పాలిటెక్నిక్ డిప్లొమా కరిక్యులం రివిజన్‌పై గురువారం ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహిస్తారు. ముఖ్యఅతిథిగా సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ జి.గణేష్‌కుమార్ హాజరవుతారు. ఉన్నతాధికారులు, పారిశ్రామికవేత్తలు, విశ్వవిద్యాలయ ఆచార్యులు, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొంటారు. పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులకు అవసరమైన సిలబస్ తయారీకి సూచనలిస్తారు.

'సమ్మెను విజయవంతం చేయాలి'

డాబాగార్డెన్స్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ కార్మిక సంఘాలు, సమాఖ్యలు ఈ నెల 9న చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెలో బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు పాల్గొనాలని ఆ సంస్థ ఉద్యోగ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం డాబాగార్డెన్స్ బీఎస్‌ఎన్‌ఎల్ ప్రధాన కార్యాలయ ఆవరణలో నాయకులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బీఎస్‌ఎన్‌ఎల్‌కు మొదటి రివైవల్ ప్యాకేజీ ప్రకటించి ఆరేళ్లు కావస్తున్నా, ఇప్పటికీ ఆర్థిక సంక్షోభం కొనసాగుతూనే ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిస్తేజపరిచే బీజేపీ ప్రభుత్వ విధానాలను బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు, కార్మికవర్గం ప్రతిఘటించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు సాగర్, కుమారమంగళం, విశ్వేశ్వరరావు, త్రినాథ్‌రెడ్డి, శ్రీనివాస్, దొర పాల్గొన్నారు.

6న సినిమాటోగ్రాఫర్ ఎం.వి.రఘుకు సత్కారం

డాబాగార్డెన్స్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తెలుగు సినిమాటోగ్రఫీకి జీవంపోసిన ఎం.వి.రఘు 50 ఏళ్ల కాంతివంతమైన ప్రయాణానికి గౌరవంగా సత్కరించాలని వైజాగ్ ఫిల్మ్ సొసైటీ నిర్ణయించిందని కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. ఈ నెల 6న సాయంత్రం సీతమ్మధారలోని ఓ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. సినీ ప్రియులు, రఘు శిష్యులు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

అల్లూరి జయంతి రేపు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు జీవీ రవిరాజు తదితరులు

డాబాగార్డెన్స్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలను ఈ నెల 4న అల్లూరి విజ్ఞాన కేంద్రం, గురజాడ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు ఏవీకే బాధ్యుడు రాజేశ్వరరావు తెలిపారు. బుధవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఉత్సవాల పోస్టర్‌ను బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు జీవీ రవిరాజు తదితరులు ఆవిష్కరించారు. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉదయం వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా చికిత్సలు చేయిస్తామని, 'స్వాతంత్రోద్యమంలో అల్లూరి పాత్ర'పై పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో నాగేశ్వరరావు, రమణ, మూర్తి, ఎన్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు మానసిక రోగి అప్పగింత

అక్కయ్యపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): టీఎస్సార్ కాంప్లెక్స్‌లో ఆశ్రయం పొందుతున్న ఆంజనేయ (40) అనే మానసిక రోగిని అతని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లాలోని సముద్రం గ్రామానికి చెందిన ఆంజనేయ తల్లి మృతిని తట్టుకోలేక మానసిక రోగిగా మారిపోయాడన్నారు. నాలుగేళ్లు రాయచూరు ఆసుపత్రిలో చికిత్స చేయించినా మందులు వాడకపోవడంతో వ్యాధి తీవ్రత పెరిగి ఊరొదిలి వైజాగ్ వచ్చేశాడని చెప్పారు. నిరుడు డిసెంబరులో ఏయూటీడీ బృందం అతనిని గుర్తించి వసతిగృహంలో చేర్పించింది. శ్రద్ధా మెడిసిన్‌తో కోలుకున్నాడని పేర్కొన్నారు. శ్రద్ధా బృందం ఆంజనేయను నేరుగా ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారన్నారు.

ప్రపంచశాంతిపై 5న సదస్సు

డాబాగార్డెన్స్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రెలిజియస్ ఫ్రీడమ్ (ఐఏఆర్‌ఎఫ్), గాంధీ సెంటర్ సంయుక్తంగా ఈ నెల 5న ప్రపంచ శాంతి అంశంపై సదస్సు నిర్వహించనున్నట్టు ఐఏఆర్‌ఎఫ్ ఛైర్మన్ నరవ ప్రకాశరావు తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు డాక్టర్ ఎల్‌బీ కళాశాల ప్రాంగణంలోని గాంధీ సెంటర్ సెమినార్ హాల్‌లో సదస్సు జరుగుతుందన్నారు. ఆచార్య వి.బాలమోహన్‌దాస్, ఆచార్య కె.రవి, డా.డీఎస్.ఆనంద్ పాల్గొంటారన్నారు.

నేటి నుంచి కుసుమ హరనాథ నామ సప్తాహం

డాబాగార్డెన్స్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రీ కుసుమ హరనాథ 'నామ సప్తాహం' ఈ నెల 3 నుంచి 10 వరకు నిర్వహిస్తున్నట్టు ఆశ్రమ అధ్యక్షుడు బీవీ బాబాజీ, కార్యదర్శి ఆర్‌వీఎస్ రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. కుసుమ హరనాథ ఆశ్రమంలో 168 గంటల పాటు వివిధ భక్త బృందాలతో నిర్విరామంగా షోడశాక్షరి నామ సంకీర్తన ఉంటుందన్నారు. 3న సాయంత్రం 5 నుంచి ఉయ్యాల ఉత్సవం, 6న లోకకల్యాణార్థం కుసుమహరనాథుల లీలాకల్యాణం నిర్వహిస్తామన్నారు.

నత్తనడకన పాఠశాల మరమ్మతులు

దొండపర్తి మండావారి వీధిలో మరమ్మతులలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం

- నిర్లక్ష్యానికి నిలువుటద్దం దొండపర్తి మండావారి వీధిలో జరుగుతున్న పనులు

అక్కయ్యపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 27వ వార్డు దొండపర్తి మండావారి వీధిలో సీబీఎం జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల భవన మరమ్మతులు నత్తను తలపిస్తున్నాయి. సుమారు మూడేళ్ల క్రితం నిర్మించిన ప్రాథమిక పాఠశాలను 2008లో రాజస్థాన్ మండల్ సభ్యులు దత్తత తీసుకుని 2020 వరకు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వదిలేయడంతో సరైన నిర్వహణ లేక దీనస్థితిలో ఉండేది. స్లాబ్, సన్‌సైడ్ పెచ్చులూడాయి. తలుపులు, కిటికీలు విరిగిపోయాయి. నీటి సదుపాయం కూడా లేదు. గతేడాది అక్టోబరు 15న 'దత్తత బడి....దయనీయ స్థితి' శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీన్ని చూసిన ఆ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసి మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు జీవీఎంసీ రూ.16 లక్షలతో ఈ పాఠశాల భవనానికి ఈ ఏడాది మే 15న మరమ్మతులు ప్రారంభించారు. రోజులు గడుస్తున్నా పనులు పూర్తి కావడం లేదు. ఈ పాఠశాలలో ఉన్న 26 మంది విద్యార్థులను అదే వీధిలో ఉన్న కమ్యూనిటీ హాల్‌లోకి మార్చి బోధిస్తునారు. ఈ పాఠశాలకు కేవలం హెచ్‌ఎం మాత్రమే ఉన్నారు. ఉపాధ్యాయులు లేరు. ఆమె విద్యార్థులకు బోధిస్తున్నారు. ఈ నెల 10న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఎక్కడ నిర్వహించాలో తెలియని పరిస్థితి ఉందని ప్రధానోపాధ్యాయిని నిర్మల అంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని మరమ్మతులు తొందరగా పూర్తి చేయించాలని కోరుతున్నారు.

కమ్యూనిటీ హాల్‌లో విద్యార్థులకు బోధన

ఫార్మా కంపెనీల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

- సిటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు ఆరోపణ

మహారాణిపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఫార్మా కంపెనీలలో యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా భారీ ప్రమాదాలు జరుగుతున్నందున బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిటు రాష్ట్ర ప్రధానకార్యదర్శి సీహెచ్ నరసింగరావు సూచించారు. జగదాంబ జంక్షన్‌లోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫార్మా కంపెనీలలో జరుగుతున్న ప్రమాదాల్లో అనేక మంది మరణించడానికి వారి నిర్లక్ష్య ధోరణే కారణమని ఆరోపించారు. తనిఖీల పద్ధతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎత్తేశాయని, కార్మికులు, సంఘాలు, ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కాలం చెల్లిన రియాక్టర్లు, రసాయనాల వినియోగం కూడా ప్రమాదాలకు కారణమని అభిప్రాయపడ్డారు. ప్రెజర్ రియాక్టర్లలో ఈ ప్రమాదాలు తీవ్రంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. సేఫ్టీ ఆడిట్ కంటితుడుపు చర్యలా ఉన్నాయని, ప్రమాదాలు జరిగినప్పుడు నష్టపరిహారంతో ప్రభుత్వాలు సరిపెడుతున్నాయని నరసింగరావు విమర్శించారు. ఫ్యాక్టరీ చట్టాలను తుంగలోకి తొక్కారని ఆక్షేపించారు. ఈ సమావేశంలో గనిశెట్టి సత్యనారాయణ, ఏఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సు

(5వ పేజీ తరువాయి)

సమీపంలో ఏర్పాటుచేసిన చార్జింగ్ స్టేషన్‌కు చేరుకుంది. దీనిని పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ పరిశీలించారు. బస్సు పనితీరుపై ఆరా తీశారు. మొత్తం ఎన్ని సీట్లు ఉన్నాయి. ఎక్కడి నుంచి ఎక్కడివరకు నడపనున్నారని ప్రశ్నించగా మొత్తం 62 సీట్లు ఉన్నాయని, తొట్లకొండ నుంచి ఆర్‌కే బీచ్ వరకూ బీచ్‌రోడ్డులో బస్సును నడిపేందుకు నిర్ణయించామని అధికారులు వివరించారు. తొలివిడత ఒక బస్సు వచ్చిందని, త్వరలో మరో రెండు బస్సులు చేరుకుంటాయన్నారు. ఈ సందర్భంగా బీచ్‌రోడ్డులోని మ్యూజియాలు, సందర్శనీయ ప్రాంతాలను కలుపుతూ పరిమిత టికెట్ ధర నిర్ణయించి పర్యాటకులకు ప్యాకేజీగా అందించాలని సీఎస్ వారికి సూచించారు. ఆయన వెంట జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ జీవీవీ జగదీశ్, ఆర్డీవో సంగీత్ మాధుర్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, తహసీల్దార్ పాల్‌కిరణ్, జిల్లా పర్యాటకశాఖాధికారి కె.మాధవి, తదితరులున్నారు.

నవజాత శిశువుల ప్రాణరక్షణకు శిక్షణ

మహారాణిపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నవజాత శిశువులు పుట్టిన సమయంలో తగినంత ఆక్సిజన్ అందకపోవటం మరణాలకు ప్రధాన కారణమవుతోందని ప్రముఖ శిశు వైద్య నిపుణుడు డాక్టర్ సాయిసునీల్ కిషోర్ అన్నారు. మహారాణిపేటలోని మెడికవర్‌లోని మాతా శిశు ఆసుపత్రి సముదాయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందికి బుధవారం అవగాహన కల్పించారు. శిశువుల ప్రాణాలను రక్షించే నైపుణ్యాన్ని అందించే నియోబ్రీత్ నియోనాటాల్ రిసిపిటేషన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా పుట్టిన కొద్ది నిమిషాల్లోనే నవజాత శిశువులు పెద్దసంఖ్యలో ప్రాణాంతక సవాళ్లు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కీలకమైన ఇలాంటి తరుణంలో శిశువు ప్రాణరక్షణకు కృత్రిమ శ్వాసను అందించే నైపుణ్యాన్ని అలవరుచుకోవాలని సూచించారు. జిల్లాలోని వివిధ ఆసుపత్రులు, నర్సింగ్ హోంలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా శిశు మరణాలను తగ్గించవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ విజయకృష్ణ, డాక్టర్ మౌనిక, డాక్టర్ ప్రియాంక, నర్సింగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మరింత మెరుగ్గా సమాజ సేవ

- ప్రేమ సమాజం నూతన అధ్యక్షుడు మట్టపల్లి హనుమంతరావు

డాబాగార్డెన్స్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రేమ సమాజాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని నూతన అధ్యక్షుడు మట్టపల్లి హనుమంతరావు అన్నారు. బుధవారం సాయంత్రం డాబాగార్డెన్స్ ప్రేమ సమాజంలోని కంచర్ల ఆడిటోరియంలో నూతన కార్యవర్గ (2025-2027) ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. నూతన అధ్యక్షుడు మట్టపల్లి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి వి.మోహనరావు, ఉపాధ్యక్షులు కె.నరసింహమూర్తి, కె.మల్లికార్జునరావు, కోశాధికారి ఎంవీవీకే గుప్తా, కార్యవర్గ సభ్యులతో సమాజం గౌరవ సలహాదారు పి.విశ్వేశ్వరరావు ప్రమాణం చేయించారు. హనుమంతరావు మాట్లాడుతూ తన తండ్రి మట్టపల్లి చలమయ్య విశాఖ అన్నదాతగా ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ప్రేమ సమాజంలోని అనాథలు, వృద్ధులు, రోగుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానన్నారు. మరింత మెరుగైన సేవలందించేందుకు నూతన కార్యవర్గాన్ని సమన్వయం చేసుకుని ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమాజం పూర్వ అధ్యక్షుడు కంచర్ల రాంబ్రహ్మం, ఫైడా కృష్ణప్రసాద్, బుద్ధ శివాజీ, సెక్రటరీ కోన జగదీశ్వరరావులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పి.లక్ష్మీగుప్తా, ఎల్.వెంకటరావు, ఎస్.నాగేశ్వరరావు, వై.ఎస్.జగన్నాథం, ఎస్.సత్యనారాయణ, బి.తాతారావు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న ప్రేమసమాజం నూతన కమిటీ సభ్యులు

రైల్వే ఆసుపత్రిలో అధునాతన ఐస్ లైన్ రిఫ్రిజరేటర్లు

రిఫ్రిజరేటర్లను ప్రారంభిస్తున్న వాల్తేరు డివిజన్ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జ్యోత్స్న, చిత్రంలో డీఆర్‌ఎం లలిత్ బొహ్రా తదితరులు

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు రైల్వే ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా మూడు అధునాతన ఐస్ లైన్ రిఫ్రిజరేటర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. రోగుల భద్రత, అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందించడంలో భాగంగా ప్రాణాలు రక్షించే ఖరీదైన ఇంజక్షన్లు నిల్వ చేసేందుకు అవసరమైన ఐస్ లైన్ రిఫ్రిజరేటరు ఏర్పాటు చేశామని రైల్వే అధికారులు తెలిపారు. ఈ రిఫ్రిజరేటర్లను బుధవారం డీఆర్‌ఎం లలిత్ బొహ్రా, వాల్తేరు డివిజన్ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జ్యోత్స్న బొహ్రా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం మనోజ్‌కుమార్ సాహు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ శరత్‌బాబు, వాల్తేరు డివిజన్ మహిళా సంక్షేమ సంఘం ప్రతినిధులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

వాల్తేర్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా బాలసతీష్

బాలసతీష్‌ను అభినందిస్తున్న బాయ్ సభ్యులు

మర్రిపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వాల్తేర్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎంఈఎస్ బిల్డర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు సి.బాలసతీష్ ఎన్నికయ్యారు. విశాఖ బ్రాంచ్ ఎంఈఎస్ బిల్డర్ అసోసియేషన్ ఛైర్మన్ జీవీరెడ్డి, పలువురు సభ్యులు అయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వాల్తేర్ క్లబ్‌కు ఉత్తమ సేవలందించి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బీవీఎస్ సుబ్బరాజు, రాజశేఖర్, డి.సూరిబాబు, ఎంవీరమణ, పినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రిజం కళాశాలలో కవి సమ్మేళనం

సీతంపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సీతంపేట రాజేంద్రనగర్‌లోని ప్రిజమ్ కళాశాల్లో సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ డి.వి.సూర్యారావు మాట్లాడుతూ కవులకు అధ్యయనం, భాషా పరిజ్ఞానం, భావ పరిపుష్టి అవసరమన్నారు. కవిత్వం రసమయంగా ఉండాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన డాక్టర్ కె.వి.ఎస్. మూర్తి కవులకు సూచనలు చేశారు.

చినుకు పడితే ఎయిర్‌పోర్ట్ పోలీస్‌స్టేషన్ చెరువే!

మాధవధార, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నగరం మధ్యన ఆర్‌అండ్‌బీ హైవే రోడ్డు పక్కనే ఉన్న విశాఖ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ ఇది. కనీస నిర్వహణ లేని ఈ స్టేషన్ ప్రాంగణంలో సందర్శకులు వానాకాలంలో అవస్థలు పడుతున్నారు. ఎకరా 20 సెంట్ల ప్రభుత్వ భూమిలో ఏర్పాటైన ఈ స్టేషన్ ప్రాంగణంలో వెస్ట్ జోన్ ఏసీపీ కార్యాలయం, క్రైమ్ విభాగం, ఎయిర్‌పోర్ట్ జోన్ శాంతిభద్రతల విభాగం, కంచరపాలెం ట్రాఫిక్ స్టేషన్లు ఉన్నాయి. పెద్ద అధికారులు ఇక్కడే ఉన్నా స్టేషన్ రూపురేఖలు మాత్రం దయనీయంగా కనిపిస్తాయి. పిచ్చిమొక్కలతో నిండిన స్టేషను చుట్టూ మూడువైపులా గెడ్డలు ఉన్నాయి. ఎగువ మాధవధార కొండ ప్రాంతం, వుడా కాలనీ నివాసిత ప్రాంతాల నుంచి పారే గెడ్డలతో చిన్న వర్షం వచ్చినా చెరువును తలపిస్తుంది. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు ఇక్కడ ప్రాంగణంలో విశ్రాంత గది నిర్మించి అసంపూర్తిగా వదిలేయడంతో ప్రవేశ ద్వారం ఎదుటే వాహనాల పార్కింగ్, బురద నీటి వద్ద పడిగాపులు పడుతున్నారు. రోడ్డు ఎత్తుకు దిగువగా ఉన్న పాత భవనాల వల్ల ఈ సమస్య మరింత జటిలమవుతోంది. నీరు నిలిచిపోతో8777ంది. రోజుల తరబడి అక్కడే కంపు కొడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదుదారులు వాపోతున్నారు. స్మార్ట్‌సిటీలో ఈ స్టేషన్ రూపురేఖలు మెరుగుపరచాలని కోరుతున్నారు.

ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ ఎదుట నిలిచిన నీరు

వర్షాలతో పర్యాటక ప్రాంతాలు వెలవెల

సాగర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నగరంలో మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు పర్యాటక ప్రాంతాలు వెలవెలబోతున్నాయి. రుషికొండ, సాగర్‌నగర్ బీచ్‌లకు నిత్యం వేలాది మంది వస్తుంటారు. వర్షాల వల్ల మూడు రోజులుగా సందర్శకుల తాకిడి పెద్దగా కనిపించడం లేదు. అమ్మకాలు లేకపోవడంతో వ్యాపారులు డీలా పడ్డారు. కాగా తీర ప్రాంతాల్లో వర్షంతో పాటు ఈదురుగాలులు వీస్తున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉంది. కెరటాలు సాధారణం కంటే అధిక ఎత్తులో ఎగసిపడుతున్నాయి.

దక్షిణ నియోజకవర్గంలో ఎంపీ 'తొలి అడుగు'

మహారాణిపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ దక్షిణ నియోజకవర్గంలో సుపరిపాలన 'తొలిఅడుగు' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. 35వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వారి కుటుంబ సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, బుచ్చా రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా తొలి అడుగు

(5వ పేజీ తరువాయి)

వివరించారు. ముఖ్యంగా సామాజిక పింఛన్లు రూ.నాలుగు వేలకు పెంపు, ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు, మత్స్యకారులకు ఆర్థిక సాయం, తల్లికి వందనం, శాంతి భద్రతలు మెరుగు, రోడ్ల నిర్మాణం, మరమ్మతులు వంటి వాటిపైఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియపరచారు. దక్షిణ నియోజకవర్గంలోని 35వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ఎంపీ ఎం.శ్రీభరత్ పాల్గొన్నారు. ప్రజలను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు సూచించారు. భీమిలి నియోజకవర్గంలోని అన్నవరం, ఎర్రయ్యపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. రెండు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం అందలేదని మహిళ ఒకరు ఫిర్యాదు చేయగా...అందుకు కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 56వ వార్డు పైడిమాంబ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. గాజువాకలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జీవీఎంసీ 67వ వార్డులో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందని, దానిని గాడిలో పెట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం శ్రమిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. గాజువాక భూ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని, విశాఖ స్టీల్‌ప్లాంటును పరిరక్షించామని అన్నారు. స్టీల్‌ప్లాంటు, గంగవరం పోర్టు, ఏపీఐఐసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఇతర నాయకులు 51వ వార్డు పరిధిలోని మాధవధారలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని పరవాడలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు అమలుతో అన్ని వర్గాలకు చేయూత లభించిందన్నారు. తూర్పు నియోజవర్గంలో మాత్రం సుపరిపాలనలో తొలిఅడుగు గురువారం నుంచి ప్రారంభం కానున్నది.

అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక ప్రాజెక్టులు

(5వ పేజీ తరువాయి)

ప్రకారం ఆయా నిర్మాణాలు సకాలంలో పూర్తికావడానికి అధికారులు సహకరించాలని సూచించారు. విశాఖ జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల భూముల క్రమబద్ధీకరణపై చర్చించారు. నగరానికి వచ్చే పర్యాటకులకు అడ్వంచర్, వాటర్ స్పోర్ట్స్, క్రూయిజ్‌లపై అందరికీ అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రుషికొండ, మధురవాడ, భీమిలి, కాపులుప్పాడ, దబ్బంద, ఎండాడ, యారాడ తదితర ప్రాంతాల్లో చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి ఆయనకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వివరించారు. ఈ సమావేశంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, విజయనగరం జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, ఒబెరాయ్, మై ఫెయిర్ హోటళ్ల ప్రతినిధులు, రెండు జిల్లాల ఆర్డీఓలు, పర్యాటక శాఖ ఆర్డీ జగదీశ్, పర్యాటక శాఖ అధికారిణి మాధవి, ఈపీడీసీఎల్ ఎస్‌ఈ శ్యాంబాబు పాల్గొన్నారు.

ఏయూలో స్టేషనరీ కుంభకోణం

(5వ పేజీ తరువాయి)

రకాలు ఉంటాయి. వీటిని కేటగిరీల వారీగా విభజించి టెండర్లు ఆహ్వానిస్తుంటారు. తక్కువ మొత్తానికి సరఫరా చేసేందుకు ముందుకొచ్చిన సంస్థకు అవకాశాన్ని కల్పి స్తుంటారు. అయితే, గడిచిన నాలుగేళ్లుగా టెండర్లు లేకుండానే కొన్ని సంస్థల నుంచి వీటిని కొనుగోలు చేస్తున్నారు. తక్కువకు అందిం చేందుకు మరికొన్ని సంస్థలు ముందుకు వచ్చినా...కాదని మరీ ఆయా సంస్థల నుంచి కొనుగోలు చేస్తున్నట్టు చెబుతున్నారు. క్లాత్ లైన్డ్ కవర్స్‌ను రూ.14 చొప్పున కొనుగోలు చేస్తున్నట్టు చెబుతున్నారు. మరొకరు రూ.10.50కు సరఫరా చేస్తామని వచ్చినా అప్పటి అధికారులు కాదన్నట్టు చెబుతున్నారు. ఈ క్లాత్ లైన్డ్ కవర్స్ ఏడాదికి 1.5 లక్షల వరకూ వినియోగిస్తుంటారు. అలాగే, కంప్యూటర్ స్టేషనరీ ఐటమ్స్ ఐదు నుంచి ఆరు లక్షల వరకు వాడుతుంటారు. వీటికి ఏటా రూ.10 నుంచి రూ.15 లక్షల వరకూ బిల్లులు చెల్లిస్తున్నారు. అలాగే, ఓఎంఆర్ షీట్స్, ఆన్సర్ షీట్స్ కూడా లక్షల్లోనే కొనుగోలు చేస్తున్నారు. వీటికి కూడా భారీ ధరను చెల్లిస్తున్నట్టు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై వర్సిటీ అధికారులతోపాటు మంత్రికి కూడా కొందరు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.

లక్షలాది రూపాయలు మిగులు

వర్సిటీకి అవసరమైన స్టేషనరీ సామగ్రిని 2012-13 ఏడాదిలో టెండర్లు లేకుండా కొనుగోలు చేశారు. మరుసటి ఏడాది అంటే 2013-14లో టెండర్లు పిలిచారు. ఆ ఏడాది కంటే అంతకు ముందు ఏడాది రూ.29,63,796 అధికంగా చెల్లించినట్టు అధికారులు గుర్తించారు. దీంతో అప్పటి నుంచి టెండర్లు పిలిచి తక్కువ మొత్తానికి సరఫరా చేసే సంస్థలకు అవకాశం ఇస్తున్నారు. అయితే వైసీపీ హయాం నుంచి ఈ విధానానికి స్వస్తి చెప్పి అస్మదీయ సంస్థల నుంచి కొనుగోలు చేస్తూ వస్తున్నారు. ఇప్పటికీ అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ కొనుగోలు వ్యవహారాలపై దృష్టి సారించాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఎక్కడికక్కడ రోడ్ల తవ్వకం

(5వ పేజీ తరువాయి)

తవ్వుతున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. రోడ్లను ఏదైనా అవసరం కోసం తవ్వాల్సి వస్తే, జీవీఎంసీ అనుమతించిన మేరకు మాత్రమే కట్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత అదేరీతిలో గోతులను తవ్వి, మట్టిని రోడ్డుపై ఉంచకుండా సమీపంలో ఏదైనా ఖాళీస్థలంలో పోగు వెయ్యాలి. గోతుల్లో కేబుల్/పైపులు వేసిన తర్వాత భవిష్యత్తులో రోడ్డు అక్కడ కుంగిపోకుండా ఉండేందుకు ఒక పద్ధతి ప్రకారం తిరిగి పూడ్చాల్సి ఉంటుంది. కేబుల్ అయితే ముందుగా కొంతవరకు మట్టి వేసి తర్వాత చిప్స్‌తో పూడ్చాలి. తర్వాత కాంక్రీట్ వేసి, ఆపైన తిరిగి బీటీ వేసి ఆ ప్రాంతంలో వున్న తారురోడ్డులో కలిసిపోయి ఏకరూపంలో ఉండేలా చేయాలి. అలా చేస్తే భవిష్యత్తులో తవ్వినచోట రోడ్డు కుంగిపోకుండా ఉంటుంది. అయితే నగరంలో ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు తవ్వకాల పనుల్లో ఈ నిబంధనలేవి పాటించడం లేదు. అక్కయ్యపాలెం మహారాణి పార్లర్ నుంచి తాటిచెట్లపాలెం బజారు వరకూ ఉన్న 80 ఫీట్ రోడ్డులో అండర్‌గ్రౌండ్ కేబుల్ కోసం కొద్దిరోజులుగా తవ్వుతున్నారు. తవ్వేసిన మట్టి వర్షాలకు బురదగా రోడ్డుపైకి వచ్చేస్తోంది. దీనివల్ల వాహనచోదకులు ఇబ్బందిపడుతున్నారు. సీతమ్మధార ప్రాంతంలో అమృత్ పథకం కింద తాగునీటి పైప్‌లైన్‌ల కోసం రోడ్లను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. ఎంపీవీ కాలనీలో అండర్ గ్రౌండ్ కేబుల్ కోసం రోడ్లను తవ్వేస్తున్నారు. తవ్వేసిన మట్టిని ఖాళీ స్థలానికి తరలించాల్సి ఉన్నప్పటికీ, రోడ్డుపైనే వదిలేస్తున్నారు. దీనివల్ల ట్రాఫిక్ రద్దీ ఉండే డబుల్ రోడ్డులో వాహనచోదకులు ఇబ్బందిపడాల్సి వస్తోంది.

చోద్యంచూస్తున్న జీవీఎంసీ అధికారులు

నగరంలో కొత్తగా వేసినరోడ్లను వివిధ అవసరాలకు తవ్వేస్తున్నా జీవీఎంసీ అధికారులు అభ్యంతరం చెప్పకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీవీఎంసీ అధికారులు ఏదైనా ఒకరోడ్డుని వేయాలనుకుంటే, ముందే ఆ ప్రాంతంలో కేబుల్స్, పైప్‌లైన్‌లను వేయాల్సిన అవసరం ఉందేమో ఈపీడీసీఎల్, జీవీఎంసీ ప్రాజెక్ట్స్, నీటిసరఫరా, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో చర్చించినట్టయితే కొత్త రోడ్లను అలా తవ్వాల్సిన పరిస్థితి ఉండదు. జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొత్తరోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ ఆ రహదారి నిర్వహణ బాధ్యతలు ఐదేళ్లపాటు చూడాల్సి ఉన్నాసరే, తవ్వేసినందున తనకు సంబంధం లేదని తప్పించుకుంటున్నారు. దీనివల్ల రోడ్డు నిర్వహణభారం కూడా జీవీఎంసీపైనే పడుతోంది.

త్వరలో సమన్వయ సమావేశం ఏర్పాటుచేస్తాం

నగరంలో ఎక్కడికక్కడ రోడ్లను తవ్వేస్తున్నారనే ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. కొత్తగా వేసిన రోడ్లను సైతం వెంటనే కేబుల్/పైప్‌లైన్ కోసం తవ్వేస్తున్నమాట వాస్తవమే. నేను ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. రోడ్లను క్రమపద్ధతిలో తవ్వడంతోపాటు కొత్తరోడ్డు నిర్మిస్తున్నప్పుడు ఈపీడీసీఎల్, జీవీఎంసీ ప్రాజెక్స్, నీటిసరఫరా విభాగం అధికారులతో పబ్లిక్‌వర్క్స్ ఇంజనీరింగ్ అధికారులు సమాచారం ఇచ్చిపుచ్చుకునేలా సమన్వయ సమావేశం త్వరలోనే ఏర్పాటుచేస్తాను. దీనివల్ల ఏదైనా రోడ్డులో పైప్‌లైన్/కేబుల్ వేయాల్సి ఉందంటే ఆ పనులు పూర్తయిన తర్వాతే రోడ్డు నిర్మాణం జరిగేలా చూస్తాం.

-పల్లంరాజు, జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్

సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబు ధ్యేయం

» 'సుపరిపాలనలో ఏడాది' కార్యక్రమాన్ని నిర్వహించిన టీడీపీ నేతలు

సుపరిపాలనలో ఏడాది కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పి. గణబాబు

గాజువాక, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నారని గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 67వ వార్డులో బుధవారం చేపట్టిన 'సుపరిపాలనకు ఏడాది' కార్యక్రమంలో ఆయన ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కూటమి ఏడాది పాలనపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. సంక్షేమం, రాష్ట్ర ప్రగతి ఏ విధంగా ఉందని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందని, దీనిని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. గాజువాక భూ సమస్యకు శాశ్వతమైన పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని, స్టీల్‌ప్లాంట్, గంగవరం, ఏపీఐఐసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాసరావు, బొడ్డ నరసింహపాత్రుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ

ఆర్పీపేట(కంచరపాలెం): అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని పశ్చిమ ఎమ్మెల్యే పీగణబాబు పేర్కొన్నారు. జీవీఎంసీ 56వార్డు పైడిమాంబ కాలనీలో బుధవారం చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి వివరించారు. పైడిమాంబ కాలనీ, ఆర్పీపేట, గవరకంచరపాలెం ప్రాంతాల్లో కార్యక్రమం నిర్వహించారు.

విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విత్తనాలు పంపిణీ

పెందుర్తి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపురం గ్రామంలో ప్రభుత్వం రాయితీపై సరఫరా చేసిన విత్తనాలను జడ్పీటీసీ మాజీ సభ్యుడు రెడ్డి నారాయణరావు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు కావాల్సిన విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు హిమబిందు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా ఫాగింగ్

ఫాగింగ్ నిర్వహిస్తున్న మలేరియా సిబ్బంది

గోపాలపట్నం, జూన్ 2(ఆంధ్రజ్యోతి): వర్షాలు ప్రారంభం కావడంతో దోమల వ్యాప్తి చెందకుండా మలేరియా విభాగ సిబ్బంది ముమ్మరంగా ఫాగింగ్ చేస్తున్నారు. 89వ వార్డు కొత్తపాలెంలో బుధవారం సాయంత్రం ఫాగింగ్ చేశారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సిబ్బంది సూచించారు.

విధుల్లో 10,377 మంది స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు

ఉక్కుటౌన్‌షిప్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్‌లో ప్రస్తుతం 10,377 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. జూన్ 30న 238 మంది పదవీ విరమణ చేయగా ప్రస్తుతం ప్లాంట్‌లో ఎగ్జిక్యూటివ్‌లు 3,131, నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు 7,246 మంది పనిచేస్తున్నారు. ఇంతకు ముందు ప్లాంట్‌లో 9 వేల మంది నాన్ ఎగ్జిక్యూటివ్, సుమారు 5వేల మంది ఎగ్జిక్యూటివ్‌లు పనిచేసేవారు. కొంత కాలంగా నూతన నియామకాలు లేకపోవడం, పదవీ విరమణలతో ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయకపోవడంతో పోస్టులు మిగిలిపోయాయి. ఈ నెలలోనే 121 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నారు. వీఆర్ఎస్ ప్రకటించడంతో ఉద్యోగులు భారీగానే దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. రోజురోజుకు స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగుల సంఖ్య తగ్గిపోతోంది.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

అక్కిరెడ్డిపాలెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): షీలానగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని జోన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. షీలానగర్, బీహెచ్‌పీవీ క్వార్టర్స్, గవర జగ్గయ్యపాలెం, మార్కెట్ రోడ్డు, కుమిలి లేఅవుట్ ప్రాంతాల ప్రజలు అసౌకర్యం కలుగుతుందని, విద్యుత్ శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

సినిమా గైడ్

● **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),

● **కుబేర** : మెలోడి, సంగం, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

● **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,

● **మార్గన్** : శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), రమాదేవి,

● **8 వసంతాలు** : శ్రీ వెంకటేశ్వర, కన్య హెవెన్ (గాజువాక).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 30, వంకాయలు(తెలుపు) 38, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 40, పచ్చిమిర్చి 46, కాకరకాయలు 38, బీరకాయలు 38, ఆనపకాయ18, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 22, క్యారెట్ 40, దొండకాయలు38, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 50, బద్దచిక్కుడు 50, దోస కాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 28, బీన్స్ (పెన్సిల్) 95, కీరదోస 34, కాప్సికమ్ 74, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 32, చిలగడదుంపలు 36, కంద 54, దేముడు చిక్కుడు 56, గోరుచిక్కుడు 42, కూర పెండలం 30, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండ ఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	585
విజయనగరం	589
శ్రీకాకుళం	589

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	70
లైవ్ ధర	90
విత్ స్కిన్	150
స్కిన్‌లెస్	160

జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన పెందుర్తి ఎమ్మెల్యే

జీవీఎంసీ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి, జూలై 2(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌ను ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులు పూర్తిచేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. విలీన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కూర్మన్నపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. జీవీఎంసీ 87వ వార్డు కణితి రజక వీధి బుధవారం ప్రహరీలు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, సామాజిక భవనాల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మట్లాడుతూ తమకు మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలే ఎన్నుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాల గురించి స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం వద్దు

» ఉక్కు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్

ఉక్కుటౌన్‌షిప్, జూలై 2 (ఆంధ్రజోతి): ఉక్కు ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేని విధంగా జీతాల కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని, కార్మికుల వేతనాల చెల్లింపులో యాజమాన్యం నిర్లక్ష్యం తగదని ఉక్కు కార్మిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలా 75శాతం జీతం మాత్రమే యాజమాన్యం ఇస్తోందని, ఇప్పటి వరకు 305 శాతం జీతం పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఇచ్చిన జీతంలో కూడా కోతలు ఉండడం వల్ల ఆర్థిక ప్రయోజనాలు కోల్పోయామని కార్మిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఐలాలో ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఆటోనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యమే మహాభాగ్యమని, ఒత్తిడితో జీవితాన్ని గడుపుతున్న ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆటోనగర్ ఐలా ప్రాంగణంలో బుధవారం రైజ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని, రైజ్ మెడికల్ సెంటర్‌ను పల్లా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలతో పాటు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు అత్యవసర వైద్య సేవలు రాయితీతో అందించేందుకు రైజ్ మెడికల్ సెంటర్ నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలా కమిషనర్ ఎ.కిశోర్, పలువురు కార్పొరేటర్లు, ఐలా, వాసీవా ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆథరైజ్డ్ ఏజెన్సీలు పెంచేందుకు ఆర్టీసీ చర్యలు

ద్వారకాబస్‌స్టేషన్, జులై 2 (ఆంధ్రజ్యోతి): విశాఖ రీజియన్‌లో ఆర్టీసీ ఆథరైజ్డ్ ఏజెన్సీల సంఖ్యను పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలకు టికెట్ రిజర్వేషన్ కౌంటర్లు అందుబాటులో ఉంచేందుకు నిర్ణయించారు. ప్రస్తుతం రీజియన్‌లో 24, తెలంగాణాలో రెండు, భువనేశ్వర్, జైపూర్‌లో ఒక్కొక్క ఏజెన్సీలున్నాయి. మరో పది ఏర్పాటు చేసేందుకు వీలుగా ఔత్సాహికుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించారు. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, కడప, ప్రొద్దుటూరు, కర్నూలు, శ్రీశైలం, జైపూర్, నౌరంగపూర్, గుణుపూర్, పర్లాకిమిడి వంటి దూర ప్రాంతాలకు టికెట్ రిజర్వేషన్ చేసుకునేందుకు అందుబాటులో కౌంటర్లు ఏర్పాటుచేస్తారు. నగరంలోని అన్ని కూడళ్లు, మండల, నియోజకవర్గం కేంద్రాల్లో ఆథరైజ్డ్ ఏజెన్సీలు ఏర్పాటుచేసి రిజర్వేషన్ కల్పిస్తామని రీజనల్ మేనేజర్ తెలిపారు.

పూరి-గుణుపూర్‌కు మరో థర్డ్ ఏసీ కోచ్

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పూరి- గుణుపూరు మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 3 నుంచి 10 వరకు అదనంగా థర్డ్ ఏసీ కోచ్‌ను జత చేస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

రామకృష్ణాపురం నుంచి శ్రీహరిపురం వరకు నిలిచిన ట్రాఫిక్

స్తంభించిన ట్రాఫిక్

మల్కాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : శ్రీహరిపురం నుంచి రామకృష్ణాపురం వరకు ఉన్న ప్రధాన రహదారిలో బుధవారం ఉదయం గంటన్నర పాటు ట్రాఫిక్ స్తంభించింది. ఒకవైపు వర్షం, మరోవైపు ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా హెచ్‌పీసీఎల్ లేబర్ గేటు, ఓ ప్రైవేటు స్కూల్ ప్రధాన ద్వారం వద్ద నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మల్కాపురం ట్రాఫిక్ పోలీసులు హెచ్‌పీసీఎల్ అధికారులకు, ప్రైవేటు స్కూల్ యాజమాన్యానికి పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదు.

ఇద్దరిపై కేసు నమోదు

పద్మనాభం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు పద్మనాభం పోలీసులు చెప్పారు. మండలంలోని తునిపాలెం గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న కె. రాంబాబు నుంచి ఆరు మద్యం బాటిళ్లు, విజయానందపురంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న బంగారు లక్ష్మణ్ నుంచి అయిదు సీసాలను దాడి చేసి పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సురేష్ తెలిపారు.

ముసురుతో వ్యాపారులు డీలా

నిర్మానుష్యంగా ఉన్న బంక్ కూడలి

గోపాలపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నగరంలో మూడు రోజులుగా ముసురు వాతావరణం ఉండడంతో నిత్యం రద్దీగా ఉండే గోపాలపట్నం ప్రధాన రహదారి బోసిపోయింది. ప్రధాన రహదారిలో ఉన్న వ్యాపార సముదాయాలతో పాటు ఫుట్‌పాత్ వ్యాపారాలు డీలా పడ్డాయి. జనాల తాకిడి ఎక్కువగా ఉండే సింహాచలం రైల్వేస్టేషన్ రోడ్ మార్కెట్ వెలవెలబోయింది. గోపాలపట్నం ప్రధాన రహదారిలో వ్యాపార సముదాయాలు నిత్యం రద్దీగా ఉంటాయి. ప్రధాన రహదారికి ఇరువైపులా 200 మందికి పైగా చిరు వ్యాపారులు ఫుట్‌పాత్‌పై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. ముసురు ప్రభావంతో బడా షాపింగ్ మాల్‌లతో పాటు చిరు వర్తకుల వ్యాపారాలు కూడా మందకొడిగా సాగుతున్నాయి. ఫుట్‌పాత్ వ్యాపారాలు మరింతగా డీలా పడ్డాయి. కాగా గోపాలపట్నం రైల్వేస్టేషన్ కూడలిలో బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వందలాది మంది రైలు ప్రయాణికులతో పాటు గోపాలపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు బస్సులు ఎక్కాలంటే ఎక్కువగా గోపాలపట్నం రైల్వేస్టేషన్ కూడలికే వస్తుంటారు. కూడలిలో బస్‌షెల్టర్ లేకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు.

కార్మిక చట్టాలకు కేంద్రం తూట్లు

లేబర్ గేటు వద్ద ఆందోళన చేస్తున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

మల్కాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : హెచ్‌పీసీఎల్ లేబర్ గేటు వద్ద అఖిలపక్ష కార్మికల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంటక్ ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు కె. సత్యనారాయణ, వైఎస్ఆర్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, సీఐటీయూ మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన జరిగే కార్మిక సంఘాల సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కేంద్రం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్స్ కోడ్‌గా మార్పు చేసి, అన్యాయం చేస్తుందని తెలిపారు. కనీస వేతనం 26 వేల రూపాయులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మల్కాపురం జోన్ అధ్యక్షుడు కె. పెంటారావు, ఇంటక్ నాయకులు తాతబాబు, మల్కాపురం ఏఐటీయూసీ నాయకులు రాంబాబు, హెచ్‌పీసీఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నరేష్, సీఐటీయూ జోన్ నాయకులు పి. పైడిరాజు, బూడి శ్రీను, గంగాధర్, గణేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

సత్కారం పొందిన ఉపాధ్యాయులతో గ్రామ పెద్దలు

పెందుర్తి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : చింతల అగ్రహారం ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన 11 మంది ఉపాధ్యాయులను హెచ్‌ఎం నాగమణి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది బుధవారం సత్కరించారు. ఉపాధ్యాయిని ఎల్. అనంతలక్ష్మి హెచ్‌ఎంగా పదోన్నతిపై వేరే పాఠశాలకు బదిలీ కాగా ఆర్. పద్మ స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. మిగతా ఉపాధ్యాయులు పలు పాఠశాలలకు బదిలీ అయ్యారు. ఈమేరకు మాజీ ఎంపీపీ కాళ్ల వరలక్ష్మి, సర్పంచ్ దాడి గోపి అప్పలనాయుడు ఉపాధ్యాయులను శాలువాలతో కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పి. వెంకటరమణ, ఆళ్ల తాతారావు, పి. అప్పారావు, విద్యా కమిటీ చైర్మన్ బొడ్డేటి నూకరాజు, మద్దాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా రైల్వే లైన్ పనులు

ఎన్ఏడీ జంక్షన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 90వ వార్డులోని విమాన్ నగర్ వెంకటేశ్వరస్వామి ఆలయం వెనుక చేపడుతున్న రైల్వే లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి.గుడి వెనుక ఉన్న ప్రాంతం నుంచి ఆవతల వైపు ఉన్న జువ్వాలమ్మ గుడి ముందు రైల్వేలైన్ వరకు కాంక్రీట్ గోడ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం అదే చోట రెండు రైల్వే లైన్‌లు ఉన్నాయి. వాటి పక్కన కొత్తగా కాంక్రీట్ సపోర్టింగ్ వాల్ నిర్మించి, మట్టిని అందులో పోసి చదును చేస్తున్నారు. రెండు నెలలుగా ఈ పనులు జరుగుతున్నాయి. అదనపు లైన్ కోసం కొత్తగా కాంక్రీట్ బ్రిడ్జి కూడా వేయాల్సి ఉంది. పనులు పూర్తయితే ప్రస్తుతం ఉన్న రహదారి కొంత వెడల్పు తగ్గే అవకాశం ఉంది.

రైతులపై వుడా అధికారుల ఫిర్యాదు

వేపగుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వేపగుంట బీఆర్‌టీఎస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న రైతులపై వుడా అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పెందుర్తి పోలీసులు బుధవారం సాయంత్రం రైతుల పొలాలు వద్దకు వెళ్లి మాట్లాడారు. వుడా భూముల్లో మొక్కలు వేయడం చట్టారీత్యా నేరమని, తక్షణమే పనులను నిలిపివేయాలని చెప్పారు. రైతులు స్పందిస్తూ తమకు ఇప్పటివరకు ఎటువంటి నష్ట పరిహారం చెల్లించలేదని, వుడా అధికారులపై తాము కూడా ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో పోలీసులు అక్కడి నుంచి వెనుతిరిగారు.

పరుశురామ అవతారంలో జగన్నాథ స్వామి

పరశురామ అవతారంలో జగన్నాథుడు

అగనంపూడి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జగన్నాథ రథోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు పరశురామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఇంద్రద్యుమ్న మందిరంలో కొలువుదీరిన జగన్నాథస్వామి, సుభద్ర, బలభద్రులకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి పూజలు చేశారు. బొర్రమాంబ పారాయణ సమితి సభ్యులు విష్ణు సహస్రనామ పారాయణం, సప్తగిరి వెంకటేశ్వర భజన మండలి సభ్యులు భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ అధ్యక్షుడు మాధవ్‌కు అభినందనలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

గాజువాక, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్.మాధవ్‌ను గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు నేతృత్వంలో నాయకులు బుధవారం విజయవాడలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీగా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గొర్లె సత్యనారాయణ, దీనంకొండ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

మల్కాపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య విభాగంలో 45 ఏళ్లపాటు సేవలు అందించిన అప్పారావును, అర్జున్‌రావును బుధవారం స్థానిక జాలర వీధి సామాజిక భవనంలో 61వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేశ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరు పారిశుధ్య విభాగానికి ఎనలేని సేవలు అందించారని, సర్వీస్‌లో ఇరువురిపై ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాలేదని పేర్కొన్నారు. అనంతరం అప్పారావు, అర్జున్‌రావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సతీశ్, సునీల్, నవరత్నం, శానిటరీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న కార్పొరేటర్ బొండా జగన్

కూర్మన్నపాలెం,జూలై 2 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 87వ వార్డు తిరుమలనగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ బొండా జగన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కి బుధవారం కాలనీవాసులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. ప్లాస్టిక్ నివారణ, ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా అవగాహన ర్యాలీలు, ఇప్పటి వరకు కాలనీకి వచ్చిన 24 అవార్డుల గురించి కమిషనర్‌కు వివరించారు. కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని, మిగిలిన కాలనీలకు ఆదర్శంగా మారేలా కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ కుటుంబానికి చేయూత

వైద్యుడి భార్యకు నగదు సహాయం అందిస్తున్న సంఘం ప్రతినిధులు

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గడిచిన 40 ఏళ్లుగా కంచరపాలెంలో ఆర్ఎంపీగా సేవలందించి, ఇటీవల మృతిచెందిన బాల శంకరం కుటుంబానికి ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సేవా సంఘం ఆర్థిక సాయాన్ని అందించింది. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి, జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, జోనల్ గౌరవాధ్యక్షుడు ముమ్మల తిరుపతిరావు, సలహాదారులు కోన ప్రకాష్, నరేంద్రకుమార్, ఎస్.వెంకటరావు తదితరులు రూ.25 వేలు బాల శంకరం భార్యకు అందించారు.

ప్రధానగెడ్డలో పూడికలు తొలగింపు

సీతానగరం ప్రధాన గెడ్డలో పూడిక తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

పెదగంట్యాడ, జులై 2 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 75, 76 వార్డులకు సంబంధించిన రామచంద్రనగర్ నుంచి సీతానగరం వరకు ఉన్న ప్రధాన గెడ్డలోని పూడికల తొలగింపు పనులు జీవీఎంసీ అధికారులు బుధవారం ప్రారంభించారు. ఇటీవల వార్డుల్లోని లోతట్టు ప్రాంతాలకు డేంజర్ బెల్ మోగింది. రామచంద్రానగర్, రిక్షాకాలనీ, డెయిరీ కాలనీ, బాలచెరువు, హెచ్‌బీ కాలనీ లోతట్టు ప్రాంతాలు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో గెడ్డ పొంగినప్పుడు ఈ ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ఇప్పుడు అలాంటి పరిస్థితి రాకూడదని ముందు జాగ్రత్తగా 76వవార్డు కార్పొరేటర్, టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, 75వవార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు పులి రమణారెడ్డి సమస్య తీవ్రతను జీవీఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ప్రధాన గెడ్డలో పూడిక తొలగించాలని ప్రజారోగ్య విభాగం సిబ్బందిని ఆదేశించారు. దీంతో సంబంధిత అధికారులు పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. ముమ్మరంగా వర్షాలు కురవకముందే కాలువలో అడ్డంగా ఉన్న పూడికలు తొలగిస్తే వర్షపు నీరు సాఫీగా దిగువ ప్రాంతాలకు పారుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ పనులను కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

ఆడుకుందాం..రా...

క్రీడలతో క్రమశిక్షణ, దేహదారుఢ్యం సొంతం

20 ఏళ్లుగా బాస్కెట్‌బాల్‌లో ఉచిత శిక్షణ

» అకుంఠిత దీక్షతో సాధన చేస్తున్న యువత

» మహిళల్లో పెరుగుతున్న ఆసక్తి

సిరిపురం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం పిల్లలు నిరంతరం ఫోన్లు, ట్యాబ్‌లకే అంకితమైపోతున్నారు. సెలవులు వచ్చినా సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నారు. వారిని వేసవి శిబిరాల్లో చేర్పించాలనే ఆసక్తి తల్లిదండ్రులకు ఉన్నప్పటికీ ఆర్థిక స్థోమత సహకరించడం లేదు. అమెరికాలో ఆదరణ పొందిన బాస్కెట్‌బాల్ క్రీడను మన దేశంలో ఎంతో మంది ఇష్టంగా ఆడతారు. ఇందులో మెలకువలు నేర్పే శిక్షకులు తక్కువ మంది ఉన్నారు. జాతీయ స్థాయి గుర్తింపు పొందిన కోచ్ రామచంద్ర గత 20 ఏళ్లుగా ఉచితంగా తర్ఫీదునిస్తున్నారు. దీంతో చిన్నారులు కూడా ఆసక్తి చూపుతున్నారు.

గోల్ వేయడంపై శిక్షణ ఇస్తున్న కోచ్ రామచంద్ర

బాస్కెట్‌బాల్ యువతకు ఇష్టమైన క్రీడ. బృందాలుగా ఆడేందుకు అవకాశం కలుగుతుంది. బాస్కెట్‌బాల్‌ను రకరకాలుగా తిప్పి.. చేతితో వారికిచ్చే గీతలోని ఉండి గోల్స్ వేయాలి. అందులో ఉన్న టెక్నిక్స్ ద్వారా ఎప్పుడూ అప్రమత్తంగా ఉండేలా చేస్తోంది.

ఏయూలో సాధన చేస్తున్న యువత

దీంతో పాటు పిల్లల్లో చురుకుదనం.. ఆత్మవిశ్వాసం సొంతమవుతాయి. వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొనడమే కాకుండా, టోర్నమెంట్‌లలో పలువరు క్రీడాకారులు సత్తాచాటారు పురుషులతో పాటు మహిళలు బాస్కెట్‌బాల్ టోర్నీలో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపుతున్నారు.

రెండు జట్ల మధ్య బాస్కెట్‌బాల్‌పోటీలు జరిగే సమయంలో ఒకరు గోల్ వేసేందుకు బుర్రకు పదును పెడుతుంటారు. దానిని ఆపాలని లేదా నియంత్రించాలనే ఉద్దేశంలో లాస్ట్ రౌండ్‌లోని వేసే గోల్స్ ద్వారా అద్భుతమైన ఫినిష్‌లు సొంతమవుతుంటాయి. ఇవి చూసేందుకు స్ఫూర్తిని కలిగిస్తాయి. ఆత్మవిశ్వాసానికి అద్దం పడుతూ కొందరు కుడి, ఎడమ చేతిలో బాస్కెట్‌బాల్‌తో ఆకట్టుకుంటారు.

కొందరు తల్లిదండ్రులు తమ చిన్నారులను మానసికంగా, శారీరకంగా దృఢంగా చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో తెల్లవారుజాము 5 గంటలకే పిల్లలతో సహా గ్రౌండ్‌కు పయనమవుతున్నారు. దగ్గరుండి క్రీడాంశంలో మెలకువలు నేర్పిస్తున్నారు.

ఉచిత శిక్షణ

ఏయూ గ్రౌండ్‌లో 2006 నుంచి బాస్కెట్‌బాల్ శిక్షణ ఇస్తున్నారు. ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్స్ డా.ఎన్.వి.విజయమోహన్, డా.పల్లవి సహకారంతో ఉచిత శిక్షణ కొనసాగుతోంది. ఇక్కడ బాస్కెట్‌బాల్ గ్రౌండ్‌తో పాటు పచ్చని ప్రకృతి ఒడిలో శిక్షణ అందుతోంది. క్రీడాకారులను గ్రేడ్‌లుగా విభజించి తర్ఫీదు ఇస్తున్నారు.

ఉచితంగా నేర్చుకున్నా...

గత 20 ఏళ్లుగా ఉచితంగా శిక్షణ అందిస్తున్నా. బాస్కెట్‌బాల్ ద్వారా పిల్లల్లోని ఎదుగుదలతో పాటు బాడీ ఫిట్‌గా ఉంటుంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న సిద్ధార్థ జాతీయ స్థాయి అండర్-19లో ఆడాడు. స్పోర్ట్స్ కోటాలో ఎందరో ఉద్యోగం సాధించారు. వేసవి శిబిరానికి ఎక్కువ మంది వస్తారు. ఏడాది పొడవునా ఉచిత శిక్షణ ఇస్తున్నా.

- ఎ.రామచంద్ర, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఎంపీఈడీ (కోచ్)

అమ్మాయిలు ముందుకు రావాలి

నేను ఇప్పటికే 23 నేషనల్స్‌లో ఆడాను. బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ రిఫరీగా ఉన్నాను. అమ్మాయిలు ముందుకు రావాలన్నదే నా అభిలాష. మైదానంలో ఉన్నప్పుడు ఆనందానికి, ఉత్సాహానికి గురవుతాను.

-భవానీ బెహరా (బీఎఫ్ఐ)

శిక్షణ పొందుతున్నా

ఉదయం బాస్కెట్‌బాల్ నేర్చుకుంటున్నాను. క్రమశిక్షణ అలవడుతోంది. రెండు గంటల పాటు మైదానంలో గడుపుతున్నా. వేసవి సెలవుల్లో పూర్తి సమయం ఆటలకు కేటాయిస్తున్నాం. తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు.

- చలమశెట్టి లక్ష్య, పాత పోస్టాఫీస్

6న బాలికల చదరంగం పోటీలు

విశాఖపట్నం స్పోర్ట్స్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి అండర్-13 ఓపెన్, బాలికల చదరంగం టోర్నీ కమ్ జిల్లా జట్టు ఎంపికలు ఈనెల 6న విశాఖ వేలీ స్కూల్‌లో నిర్వహిస్తామని ఆల్ విశాఖ చెస్ సంఘంకార్యదర్శి మణికంఠరావు తెలిపారు. టోర్నీలో పాల్గొనేవారు జనవరి 1, 2012న లేదా ఆ తర్వాత పుట్టినవారై ఉండాలన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైనవారు ఆగస్టు 2, 3 తేదీల్లో కృష్ణా జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి చెస్ టోర్నీలో పాల్గొంటారన్నారు. ఆసక్తి గలవారు 4వతేదీలోగా 9030730678, 9989971232 నంబర్లలో సంప్రదించి, ఎంట్రీలు పొందాలన్నారు.

డెంగ్యూపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించండి

» జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

వెంకోజీపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జాతీయ డెంగ్యూ మాసోత్సవాల సందర్భంగా నగర ప్రజలకు డెంగ్యూపై అవగాహన కల్పించాలని మలేరియా విభాగం అధికారులు, సిబ్బందికి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 31 వరకు జాతీయ డెంగ్యూ మాసోత్సవాల సందర్భంగా జీవీఎంసీ, జిల్లా మలేరియా విభాగం సంయుక్తంగా డెంగ్యూ నివారణపై అవగాహన సదస్సులు నిర్వహిసున్నట్టు తెలిపారు. వార్డు సచివాలయం కార్యదర్శులు డెంగ్యూ నివారణపై ప్రచారం చేయాలన్నారు. వైరస్ ఎడిస్ ఈజిప్ట్ దోమలు మంచినీటి నిల్వ ఉన్న చోట్ల గుడ్లు పెట్టి లార్వా, ప్యూపాగా మారి దోమగా వృద్ధి చెందుతాయన్నారు. మనుషులను పగటిపూట కుట్టి డెంగ్యూని వాప్తిచేస్తాయన్నారు. వర్షాకాలంలో ఎక్కువగా వృద్ధి చెందుతాయని, ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని, ప్రతి మూడు రోజులకు ఒకసారి ఇంట్లోని నిల్వ నీటిని మార్చాలని, వాటర్ ట్యాంకులకు పూర్తిగా మూతలు బిగించి ఉంచాలని, కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో నీటి నిల్వలు, పూల కుండీలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమతెరలు ఉపయోగించాలని, కాళ్లు, చేతులకు పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలని, కిటికీలకు మెష్‌లు అమర్చుకోవాలని సూచించారు. జీవీఎంసీ మలేరియా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పరిసరాలను పరిశీలించి డెంగ్యూ నివారణ, జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు.

డిజిటలైజేషన్ వైపే వినియోగదారుల చూపు

» రిటెయిలింగ్ ఇన్ ఆంధ్రా సదస్సులో సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ

సదస్సుకు హాజరైన సీఎంఆర్ రమణ, కంకటాల మల్లిక్, ఆర్ఏఐ ప్రతినిధులు

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులు ప్రపంచ పోకడల కంటే స్థానిక ఉత్పత్తులు, డిజిటలైజేషన్ పట్ల ఆకర్షితులవుతున్నారని సీఎంఆర్ గ్రూపు సంస్థల అధినేత మావూరి వెంకటరమణ అన్నారు. ది రెటెయిలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఏఐ) 'రిటెయిలింగ్ ఇన్ ఆంధ్రా' అంశంపై నోవాటెల్‌లో బుధవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మరో అతిథి కంకటాల మల్లిక్ మాట్లాడుతూ విశాఖ వంటి నగరాల్లో వినియోగదారులు డిజిటల్ అంశాలపైనే ఆధార పడుతున్నారన్నారు. నీరూస్, బిగ్ బాస్కెట్, క్రీం స్టోన్ తదితర సంస్థల ప్రతినిధులు మాట్లాడారు. ఆర్ఏఐ సీఈఓ కుమార్ రాజగోపాలన్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థలో చిల్లర వ్యాపారమే ఎక్కువ ప్రభావం చూపిస్తున్నదన్నారు.

వామనావతారంలో దర్శనమిచ్చిన బలభద్రుడు

» నరసింహావతారంలోనే జగన్నాథుడు

వామనుడిగా బలభద్రుడు, నరసింహావతారంలో జగన్నాథుడు

మహారాణిపేట, జూలై 2, (ఆంధ్రజ్యోతి): దశావతారాల్లో భాగంగా వన్‌టౌన్ టర్నర్ చౌల్ట్రీలో బుధవారం మార్పు చోటుచేసుకుంది. మంగళవారం నారసింహ అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడిని యథాతథంగా ఉంచి, బలభద్రుని వామనావతారంలో అలంకరించారు. జగన్నాథ, బలభద్రస్వాములు ఒకే వేదికపై నారసింహ, వామనావతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆగమ శాస్త్ర సంప్రదాయంలో అర్చకులు అలంకరణలు చేస్తున్నారు. జగన్నాథుడు గురువారం పరశురామావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

6న జిల్లా స్థాయి ఈత పోటీలు

విశాఖపట్నం స్పోర్ట్స్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా సబ్ జూనియర్, జూనియర్ బాల బాలికల ఈత (స్విమ్మింగ్) పోటీలు కమ్ జిల్లా జట్టు ఎంపికలు ఈ నెల 6న బీచ్‌రోడ్డులోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులో నిర్వహించనున్నామని జిల్లా స్విమ్మింగ్ సంఘం కార్యదర్శి మోహన్ వెంకటరామ్ తెలిపారు. గ్రూప్-1, 2, 3 బాల బాలిక విభాగాల్లో ఫ్రీస్టైల్, బటర్‌ఫ్లై, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్, ఐఎం ఈవెంట్లలో పోటీలుంటాయన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైనవారు ఈ నెల 19, 20 తేదీల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఆక్వాటిక్ చాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొంటారని, ఆసక్తి గల వారు 4లోగా వీడీఎస్ఏ కోచ్ శ్రీధర్ 80087 07798, రఘునాథరెడ్డి 83090 95846 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఏయూ సిబ్‌లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూ సిబ్)లో నిర్వహించే మూడేళ్ల బీబీఏ, ఐదేళ్ల బీబీఏ ప్లస్ ఎంబీఏ కోర్సుల్లో మొదటి విడత ప్రవేశాల షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. తొలి విడతలో సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 15లోగా ఫీజు చెల్లించాలని అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డీఏ నాయుడు తెలిపారు. ఇప్పటికే కొన్ని సీట్లు మిగిలాయని, వీటికి ఈ నెల 15న సాయంత్రం ఐదు గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. www.audoa.andhrauniversity.edu.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని పూర్తి చేసి అడ్మిషన్స్ కార్యాలయంలో నేరుగా అందించాలన్నారు. ౹ ఈ నెల 18న గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి సీట్లు కేటాయించనున్నారు. రెండో విడత సీట్లు దక్కించుకున్న అభ్యర్థులు ఈ నెల 21 నుంచి 30లోగా ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదికి కోర్సు ఫీజు రూ.1.5 లక్షలుగా నిర్ణయించారు.

ఆరోగ్యశాఖలో కొనసాగుతున్న కౌన్సెలింగ్

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రేడ్-3 ఏఎన్ఎంల బదిలీల కౌన్సెలింగ్ కొనసాగుతోంది. బుధవారం 300 మందికి కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉండగా, రాత్రి 9 గంటలకి 40 మందికి మాత్రమే బదిలీ జరిగింది. మిగిలిన వారికి అర్ధరాత్రి వరకు ప్రక్రియ కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లాలో 1,300 మంది ఏఎన్ఎంలు పని చేస్తున్నారు. వీరిందరికీ ఆరోగ్యశాఖ ఉత్తర్వులు ప్రకారం ప్రస్తుతం పనిచేస్తున్న మండలాల్లో కాకుండా పక్క మండలాలకు బదిలీచేస్తున్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు నేతృత్వంలో డీపీఎంవో డాక్టర్ ఉమావతి, ఏవో విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్ తదితరులు కౌన్సెలింగ్ నిర్వహించారు.

ట్రాఫిక్ నియంత్రణకు నూతన టెక్నాలజీ

» అధికారులతో ఎంపీ శ్రీభరత్ సమీక్ష

మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్, పక్కన కలెక్టర్, సీపీ, జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొనేందుకు, ప్రమాదాల నియంత్రణ, క్రమబద్ధీకరణ, నిబంధనలు అతిక్రమించేవారిని గుర్తించేందుకు నూతన టెక్నాలజీ అమలు చేయాలని ఎంపీ ఎం. శ్రీభరత్ అన్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్, సీపీ శంఖబ్రతబాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఇతర అధికారులతో ఆయన బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాఫిక్ ఉల్లంఘనలను పాల్పడిన వారిని గుర్తించేందుకు వీలుగా కొత్త టెక్నాలజీని రెండువారాల్లో జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని కంపెనీలకు సూచించారు.

ఏపీఎల్ సీజన్-4లో ఏడు జట్లు

» ఏసీఏ పరిధిలో జోన్‌ల వారీగా ఫ్రాంచైజీలకు అవకాశం

విశాఖపట్నం స్పోర్ట్స్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్-4 ఫ్రాంచైజీల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. త్వరలో జరిగే టోర్నీలో ఏడు జట్లు పాల్గొననున్నాయి. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) పరిధిలో సౌత్, నార్త్, సెంట్రల్ జోన్‌ల వారీగా ఫ్రాంచైజీలను ఎంపిక చేసింది. ఏపీఎల్ సీజన్-4 టోర్నీకి సంబంధించి ఫ్రాంచైజీలను ఆహ్వానించి గత నెల 27న బిడ్డింగ్ నిర్వహించారు. ఫ్రాంచైజీ కోసం ముందుకు వచ్చిన సంస్థల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఏపీఎల్ కార్యనిర్వాహకవర్గం నిర్వహించిన వేలంలో అర్హులైన ఏడు సంస్థలకు అవకాశం కల్పిస్తూ అధికారిక ప్రకటన చేసింది.

ఫ్రాంచైజీలను సొంతం చేసుకున్న సంస్థలు

ఆర్.కె.స్పోర్ట్స్ (సౌత్‌జోన్), అక్షర ఎంటర్‌ప్రైజెస్ ఇండియా లిమిటెడ్ (సౌత్‌జోన్), విజేత సూపర్ మార్కెట్ ప్రైవేటు లిమిటెడ్ (సౌత్‌జోన్), అపర్ణా మెరైన్ ఎక్స్‌పోర్ట్సు (సెంట్రల్ జోన్), మైత్రి మూవీ మేకర్స్ (సెంట్రల్ జోన్), మార్లిన్ గ్లోబల్ ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్ (నార్త్‌జోన్), స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ (నార్త్‌జోన్).

క్రైం... crime news

కారును ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

ఒకరు దుర్మరణం, ముగ్గురికి గాయాలు

తాటిచెట్లపాలెం జంక్షన్‌లో ప్రమాదం

రాము మృతదేహం

కంచరపాలెం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తాటిచెట్లపాలెం జాతీయ రహదారి సిగ్నల్ పాయింట్ వద్ద మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని శంకరమఠం ప్రాంతానికి చెందిన చందక రాము (25), అతని స్నేహితులు పైడిరాజు, ఆర్.రాజేష్, చిరంజీవి బుధవారం వేకువజామున విశాఖ పాలిటెక్నిక్ కళాశాల జాతీయ రహదారి మీదుగా తాటిచెట్లపాలెం వైపు బయలుదేరారు. తాటిచెట్లపాలెం జంక్షన్ (సిగ్నల్ పాయింట్) నుంచి రైల్వే న్యూకాలనీ వైపు మలుపు తిప్పుతుండగా మద్దిలపాలెం నుంచి ఎన్ఏడీ వైపు వెళ్తున్న గుర్తు తెలియని లారీ బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న రాము మృతి చెందగా, స్నేహితులకు గాయాలయ్యాయి. కారు నుజ్జునుజ్జుగా మారింది. పోలీసులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ట్రాఫిక్ సీఐ దాశరథి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

పెందుర్తి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పెందుర్తి సీఐ సతీశ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు క్రిష్ణరాయపురానికి చెందిన బమ్మిడి గౌరీశ్ (41) కార్పెంటర్. ఇటీవల మద్యానికి బానిసవడంతో అప్పులు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈక్రమంలో బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి, పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ రహదారిపై గుర్తు తెలియని మృతదేహం

అక్కిరెడ్డిపాలెం, జూల్ 2 (ఆంధ్రజ్యోతి): జాతీయరహదారిపై షీలానగర్, విమానాశ్రయం మధ్య వంతెన వద్ద గుర్తు తెలియని మృతదేహాన్ని బుధవారం పోలీసులు గుర్తించారు. షీలానగర్ దాటిన తరువాత రెండో బ్రిడ్జ్ కింద మృతదేహాన్ని కూలీలు గుర్తించారు. గాజువాక పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. సుమారు 40 ఏళ్ల వయసు గల పురుషుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తి అరెస్టు

ఎండాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో పరిచయం చేసుకుని న్యూడ్ కాల్స్ చేయించుకుని వాటిని రికార్డు చేసి వేధిస్తున్న కోనసీమ జిల్లాకి చెందిన వ్యక్తిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. నగరానికి చెందిన ఒక మహిళకి గుర్తు తెలియని వాట్సాప్ నంబరు నుంచి కాల్ చేసి మీ అమ్మాయికి సంబంధించిన ఫొటోలు పంపుతూనే అడిగిన డబ్బులు ఇవ్వకపోతే నా దగ్గర ఉన్న ఫొటోలను అందరికీ పంపిస్తానని బెదిరింపు మెసేజ్‌లు పెట్టాడు. కుమార్తె ఇంటర్ చదువుతున్న సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం చేసుకుని న్యూడ్ ఫొటోలు, వీడియో కాల్స్ చేయించుకుని వాటిని రికార్డు చేసి వేధింపులకు గురిచేస్తుండడంతో సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సాంకేతికతను వినియోగించి కోనసీమ జిల్లాలో నిందితుడ్ని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

కత్తితో దాడి చేసిన నిందితుడి అరెస్టు

గోపాలపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రహదారి విషయంలో జరిగిన గొడవలో కత్తితో దాడికి పాల్పడిన నిందితుడ్ని గోపాలపట్నం పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సింహాచలం ప్రాంతానికి చెందిన గనిరెడ్డి సాయి, సిరిపురపు చంద్రశేఖర్ మధ్య ఇంటి సమీపంలోని రహదారికోసం సోమవారం ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో సాయిపై చంద్రశేఖర్ దాడికి పాల్పడ్డాడు. దీంతో సాయి సోదరుడు శ్రీనివాసరావు చంద్రశేఖర్‌ను నిలదీయడంతో అతడిపై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు.

అగ్ని ప్రమాదంలో నాలుగు ఆవులు మృతి

పద్మనాభం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్ది గ్రామం రామకోటి ఆశ్రమం సమీపంలోని లక్ష్మనాయుడు కళ్లాల్లో బుధవారం రాత్రి పశువుల పాకలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో నాలుగు ఆవులు మృతి చెందాయి. మరో నాలుగు ఆవులు గాయాలతో బయటపడ్డాయి. రైతులు సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి వచ్చేశారు. రాత్రి 8.30 గంటల సమయంలో ప్రమాదం జరిగింది. సమీపంలో ఎవరూ లేకపోవడంతో కనకల బంగారునాయుడు, పైడినాయుడులకు చెందిన రెండు పాకలు పూర్తిగా భస్మీపటలమయ్యాయి. ప్రమాదంలో పాకలోని చూడితో ఉన్న మూడు ఆవులతో పాటు, మరో ఆవు అగ్నికి ఆహుతయ్యాయి. వాటితో పాటు ఉన్న నాలుగు ఆవులు తీవ్రంగా గాయపడ్డాయి. ప్రమాదం ఘటన తెలిసినప్పటికి కళ్లాలకు చేరుకునేలా లోగా నష్టం జరిగిపోయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.3లక్షల మేర ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు తెలిపారు. కుటుంబ పోషణకు ఆసరాగా నిలిచిన పాడి ఆవులు మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. మూగజీవాలు అగ్నికి ఆహుతి కావడం స్థానికులను కలచివేసింది. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

అవినీతికి పాల్పడిన కానిస్టేబుల్ సస్పెన్షన్

మహారాణిపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అవినీతికి పాల్పడిన కానిస్టేబుల్‌ను సీపీ డాక్టర్ శంఖబ్రతబాగ్చి సస్పెండ్ చేశారు. పీఎం పాలెం బీచ్ పెట్రోలింగ్ కానిస్టేబుల్ జి.బాబూరావు అవినీతికి పాల్పడి డబ్బులు వసూలు చేసేవాడు వైన్ షాపులో వ్యక్తి నెంబరు తెలుసుకుని తను వసూలు చేసిన డబ్బును అతని ఫోన్ పేకు పంపేవాడు. మరుసటి రోజు తన నెంబరుకు ఫోన్ పే చేయించుకునేవాడు. ఈ విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకువచ్చింది. దీనిపై తీవ్రంగా స్పందించిన పోలీసు కమిషనర్ విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ బాబూరావు అవినీతికి పాల్పడినట్లు తేలడంతో సస్పెండ్ చేశారు.

27 డిఫెన్స్ మద్యం సీసాలు స్వాధీనం

గాజువాక, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అనధికారికంగా విక్రయిస్తున్న డిఫెన్స్ మద్యం సీసాలను పట్టుకుని, నిందితుడ్ని గాజువాక ఎక్సైజ్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. షీలానగర్ వద్ద సూరెడ్డి మహేష్ డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి అతని వద్ద నుంచి 27 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, అరెస్టు చేశారు. నావల్ డాక్‌యార్డ్ ఉద్యోగులతో ఉన్న పరిచయాలతో మద్యం సీసాలను సేకరించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ ఆదేశాల మేరకు ఎస్ఐ ముసలనాయుడు, సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

అనధికారికంగా మద్యం విక్రయిస్తే కఠినచర్యలు

విశాఖపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అనుమతించిన మద్యం దుకాణాల్లో కాకుండా అనధికారికంగా మద్యం విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం విక్రయాల కోసం ప్రభుత్వం లైసెన్స్ కలిగిన దుకాణాలకు అనుమతిచ్చిందన్నారు. అక్కడ మాత్రమే నాణ్యమైన మద్యం విక్రయాలు జరుగుతాయన్నారు. కొంతమంది తక్కువధర పేరుతో కల్తీ, నాశిరకం మద్యం విక్రయిస్తున్నారని, ప్రధానంగా పండుగలు, ఫంక్షన్లుచేసేవారిని సంప్రతించి తక్కువ ధరకు మద్యం సరఫరా చేస్తామంటున్నారన్నారు. దీనివల్ల ప్రాణాలకు ముప్పు కలుగుతుందని, ప్రజలు అలాంటి మద్యం జోలికి వెళ్లొద్దని కోరారు. ఎవరైనా అనధికారికంగా మద్యం విక్రయిస్తే టోల్‌ఫ్రీ నంబరు 14405 లేదా 9440902377 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆర్టీసీలో 35 మంది ఉద్యోగ విరమణ

ద్వారకాబస్‌స్టేషన్, జులై 2 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బంది మొత్తం 35 మంది సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. మధురవాడ, విశాఖపట్నం, మద్దిలపాలెం, వాల్తేరు, గాజువాక, సింహాచలం, స్టీల్‌సిటీ డిపోలతో పాటు ద్వారకాకాంప్లెక్సులో పనిచేస్తున్న వీరిని రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు బుధవారం సత్కరించారు. సహోద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PANASA SRIRAMYA (Old Name), W/o. Boddapati Nageswara Rao, resident of 6-129/2, Kottapeta St., Thummapala, Anakapalli. Change my name from PANASA SRIRAMYA (Old Name) to BODDAPATI RAMYA (New Name). Henceforth I am being called as BODDAPATI RAMYA (New Name) W/o. Boddapati Nageswara Rao, for all purposes.

AJV_ 241691

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

మద్యం అక్కడే కొనుగోలు చేయాలి: సూపరింటెండెంట్

విజయనగరం క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ శాఖ లైసెన్సు పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ బి.శ్రీనాథుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్సు లేని అనధికార వ్యక్తుల నుంచి మద్యం కొనుగోలు చేస్తే ప్రమాదకరమన్నారు. నకిలీ మద్యం హాని కలిగించవచ్చునని, మద్యం ధర తగ్గిస్తామని మోసంచేసే అవకాశం ఉందని అన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు గుర్తిస్తే వారి వివరాలను టోల్ ఫ్రీ నెంబరు 14405 లేదా 94409 02360కు సమాచారం అందించాలన్నారు.

వృద్ధురాలికి పాంప్లెట్‌ను అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్

చేసిన మంచిని వివరించండి

● 'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి శ్రీనివాస్

గంట్యాడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏడాదికాలంలో ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జగ్గాపురం, మధుపాడ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత ఏడాది కాలంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఎన్‌డీఏ ప్రభుత్వం సాధించిన విజయాల్లో తానూ భాగమైనందుకు గర్వపడుతున్నానన్నారు. పెట్టుబడులు, పెన్షన్‌లు, తల్లికి వందనం వంటి ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగించేందుకు ప్రభుత్వం చేసిన కృషిని ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

● గంట్యాడ మండలంలోని బుచ్చి అప్పారావు తాటిపూడి జలాశయం నుంచి సాగునీటిని కూడా మంత్రి (మిగతా 8వ పేజీలో..)

ఉత్సాహంగా అడుగులు 6లో

● జిల్లా వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

టీడీపీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం బుధవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. నియోజకవర్గాల పరిశీలకులు, పార్టీ సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జిలు కూడా ఇందులో భాగస్వాములయ్యారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం అమలు చేయడంతో పాటు అన్నదాత సుఖీభవ పథకం కూడా కొద్దిరోజుల్లో అమలుకానుందని ప్రజలకు వివరించారు.

కబళిస్తున్న క్యాన్సర్

గంగిరేగువలస గ్రామం

● భయం గుప్పిట్లో గంగిరేగువలస, రాజ్యలక్ష్మీపురం
● ఇంతవరకు 12 మంది మృత్యువాత
● చికిత్స పొందుతున్న మరో 14 మంది
● పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేస్తే.. మరింత పెరగనున్న బాధితుల సంఖ్య
● వ్యాధి ప్రబలడానికి కారణాలేమిటో తెలియని వైనం
● ఆందోళనలో గ్రామస్థులు
● ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని విన్నపం

జియ్యమ్మవలస, జూలై2 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో కొమరాడ మండలంలోని గంగిరేగువలస, రాజ్యలక్ష్మీపురం పంచాయతీలను క్యాన్సర్ కబళిస్తోంది. రోజు రోజుకూ బాధితుల సంఖ్య పెరుగుతుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటివరకు 12 మంది మృత్యువాత పడ్డారు. మరో 14 మంది చికిత్స పొం దుతున్నారు. పూర్తిస్థాయిలో వైద్య (మిగతా 8వ పేజీలో..)

బాధిత కుటుంబాల నుంచి వివరాలు సేకరిస్తున్న వైద్యసిబ్బంది (ఫైల్)

కారణాలు ఏమిటో తేల్చాలి..

కొమరాడ మండలంలో గంగిరేగువలస, రాజ్యలక్ష్మీపురంలో క్యాన్సర్ ప్రబలుతుండడం ఆందోళన కలిగించే విషయం. స్పెషలిస్టుల బృందం గ్రామాలకు వచ్చి క్యాన్సర్ ప్రబలడానికి గల కారణాలేమిటో నిగ్గు తేల్చాలి.

-నంగిరెడ్డి మధుసూదనరావు,
టీడీపీ నాయకుడు, రాజ్యలక్ష్మీపురం

విచారణ జరపాలి..

మా గ్రామాల్లో క్యాన్సర్ వ్యాప్తి చెందడానికి కారణం ఓ ఫ్యాక్టరీయే అని భావిస్తున్నాం. దీనిపై విచారణ చేసి వాస్తవాలు బయటకు తేవాలి.

-జి.వెంకటనాయుడు,
ఎంపీటీసీ సభ్యుడు, గంగిరేగువలస

పరిహారమివ్వాలి..

క్యాన్సర్‌తో మరణించి వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఎటువంటి ఆధారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 25లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి.

-కె.సాంబమూర్తి,
సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు

పర్యవేక్షిస్తున్నాం..

కొమరాడ మండల పరిధిలో గంగిరేగువలస, చినగంగిరేగువలస, స్వామినాయుడువలస, రాజ్యలక్ష్మీపురం గ్రామాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం. క్యాన్సర్ బాధితులకు చికిత్స అందిస్తున్నాం.

-టి.జగన్మోహనరావు, జిల్లా సమన్వయకర్త,
ఎన్‌సీడీ అండ్ ఆర్‌బీఎస్‌కే విభాగం

4 గ్రామాల్లో గ్రీన్‌హబ్‌లు

● వీఎంఆర్‌డీఏ సన్నాహాలు ● ప్లాట్లు వేసి అభివృద్ధి చేశాక విక్రయాలు

కొత్తవలస, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాలుగు గ్రామాల్లో గ్రీన్‌హబ్‌లు ఏర్పాటు చేయడానికి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ)సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగానే మంగళవారం సాయంత్రం వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్ కంటకాపల్లి పంచాయతీ పెదరావుపల్లి గ్రామ రెవెన్యూ భూములను రెవెన్యూశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పెదరావుపల్లి, అర్ధానపాలెం, చింతలపాలెం, వీరభద్రపురం గ్రామాల్లో కొంత స్థలాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తారు. చింతలపాలెంలో 15 ఎకరాల 30సెంట్లు, అర్ధానపాలెంలో 29 ఎకరాల 56 సెంట్లు, కంటకాపల్లి పంచాయతీ పెదరావుపల్లి గ్రామ రెవెన్యూలో 72 ఎకరాల 18 సెంట్లు, వీరభద్రపురంలో 15 ఎకరాల ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. ఈ భూములను వీఎంఆర్‌డీఏ అభివృద్ధి చేసి ప్లాట్లు వేసి విక్రయిస్తుంది. తాము సేకరించిన భూములన్నీ ప్రభుత్వ భూములేనని, రైతుల ఆక్రమణలో ఉంటే వారికి నష్టపరిహారం చెల్లిస్తామని తహసీల్దార్ పి.అప్పలరాజు తెలిపారు. ఈ భూముల్లో వీఎంఆర్‌డీఏ నిబంధనల ప్రకారం రోడ్లు, కాలువలు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలతో ప్లాట్లు వేస్తారు. భూములకు సంబంధించిన మ్యాప్‌లను వీఎంఆర్‌డీఏకు ఇప్పటికే అందజేశామని తహసీల్దార్ తెలిపారు. మండలంలోని మరికొన్ని గ్రామాలు కూడా వీఎంఆర్‌డీఏ పరిధిలోకి వెళ్లాయని, దశలవారీగా ఆగ్రామాలలోనూ గ్రీన్‌హబ్‌లు ఏర్పాటు చేయనున్నారని చెప్పారు.

పెదరావుపల్లిలో భూములను పరిశీలిస్తున్న వీఎంఆర్‌డీఏ కమిషనర్

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

● ఆ దిశగానే ప్రభుత్వ పాలన ● మంత్రి సంధ్యారాణి
● శివరాంపురంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'
● ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన

సాలూరు మండలం శివరాంపురంలో మంత్రి సంధ్యారాణికి హారతిస్తున్న మహిళలు

సాలూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు బుధవారం శివరాంపురం గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులిచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ముందుగా మంత్రి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జోరువానను సైతం లెక్క చేయకుండా ఇంటింటికీ వెళ్లారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ' గత వైసీపీ ప్రభుత్వ తీరుతో నిర్వీర్యమైన అన్ని వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిన పెడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి (మిగతా 8వ పేజీలో..)

విద్యాలయాల నిర్వహణకు నిధులొచ్చాయ్..

● జిల్లాకు తొలివిడత రూ.2.15 కోట్లు
● త్వరలో హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్ల ఖాతాల్లో జమ ● ఐదేళ్లు నిర్లక్ష్యం చేసిన వైసీపీ

రాజాం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి)

ఐదేళ్ల వైసీపీ నిర్లక్ష్యానికి గురై గాడితప్పిన విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఆ దిశగా ఒక్కో అడుగు వేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల నిర్వహణకు అవసరమైన నిధుల్ని తాజాగా విడుదల చేసింది. మరో వారం రోజుల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్ల ఖాతాల్లో జమ చేసేందుకు సమగ్రశిక్ష అభియాన్ అధికారుల ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యాలయాల్లో నెలకొన్న కష్టాలు త్వరలో తీరనుండడంతో గురువులు ఊరట చెందుతున్నారు.



తొలివిడతగా రూ.2.15 కోట్లు..

జిల్లాలోని పీఎంశ్రీ పాఠశాలలు మినహా 1770 పాఠశాలలు, కళాశాలల నిర్వహణకు తొలివిడతగా రూ.2.15 కోట్ల కాంపోజిట్ నిధుల్ని ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు కళాశాలల నిర్వహణకు ఈ మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని జిల్లాకు రూ.4.30 కోట్లు అవసరం కాగా తొలివిడతగా 50 శాతం నిధుల్ని మంజూరు చేసింది. ఇప్పటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారాలు, బూట్లు తదితర మెటీరియల్‌తో కూడిన విద్యామిత్ర కిట్లు అందజేసింది. తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.13 వేలు వంతున నిధుల్ని జమచేసింది.

వైసీపీ హయాంలో నిర్లక్ష్యం..

ఐదేళ్ల వైసీపీ పాలనలో సుద్దముక్కలు, చీపుర్లు, రసాయనాలు కొనుగోలు చేయాలంటే ఉపాధ్యాయ (మిగతా 8వ పేజీలో..)

ప్లాస్టిక్ భూతం.. ప్రమాదకరం 6లో

● వినియోగానికి దూరంగా ఉంటేనే ప్రయోజనం
● లేకుంటే ప్రజారోగ్యానికి భంగం
● నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం

పూర్తయ్యేదెప్పుడు? 7లో

● రెండేళ్లుగా పడకేసిన అదనపు భవన నిర్మాణం
● విద్యార్థులకు తప్పని ఇక్కట్లు
● గరికివలస పాఠశాల దుస్థితిది

ఎస్టీ సెల్‌లను ఏర్పాటు చేయండి 7లో

● ఆస్పత్రుల అధికారులను ఆదేశించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ డీవీజీ శంకరరావు

రాజధానికి జిందాల్ నిర్వాసితులు 7లో

● ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు వినతిపత్రం

సమ్మె విరమించండి 6లో

● లేకుంటే చర్యలు తప్పవు
● ఇంజనీరింగ్ సిబ్బందికి నోటీసులు

లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా చూడండి

● ఎస్పీ వకుల్‌జిందాల్

విజయనగరం క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 5న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని ఎస్పీ వకుల్‌జిందాల్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్టేషన్లలో నమోదైన కేసుల్లో ఇరు వర్గాలు రాజీ అయ్యేందుకు అవకాశం ఉండే కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ కేసులు, ఇతర కాంపౌండ్ కేసులను ముందుగా గుర్తించాలన్నారు. ఇరు వర్గాలను సంప్రదించి సమావేశాలు నిర్వహించి వారు రాజీ అయ్యేలా మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. ఇందుకోసం పోలీసు స్టేషన్ స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలన్నారు.

డోలీ కట్టి.. 5 కిలోమీటర్లు నడిచి..

● ఆశావర్కర్‌కు అస్వస్థత ● కొండలు, రాళ్ల రప్పలు దాటి ఆస్పత్రికి చేరిన వైనం

సాలూరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గిరిశిఖర గ్రామస్థులకు డోలీ మోతలు తప్పడం లేదు. అత్యవసర వేళల్లో వైద్యసేవలు పొందేందుకు కొండలు, రాళ్ల రప్పలు దాటి ఆసుపత్రికి చేరుకోవాల్సి వస్తోంది. కొన్ని గ్రామాలకు రహదారులు, పీహెచ్‌సీలు అందుబాటులో లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. సాలూరు మండలంలో గిరిశిఖర గ్రామం ఎగువ కాషాయవలసకు చెందిన ఆశా వర్కర్ కూనేటి శ్యామల జ్వరం, వాంతులు, విరేచనాలతో బుధవారం తీవ్ర అస్వస్థతకు గురైంది.

ఆశావర్కర్‌ను డోలీలో ఎగువ కాషాయవలస నుంచి కొండ దించుతున్న బంధువులు

మధ్యాహ్నం తర్వాత అపస్మారక స్థితికి వెళ్లిపోయింది. దీంతో ఆందోళన చెందిన బంధువులు డోలీ కట్టారు. ఆమెను అందులో కూర్చొబెట్టి (మిగతా 8వ పేజీలో..)

బుద్ధ.. కల్కి అవతారాల్లో జగన్నాథుడు

విజయనగరం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): బుద్ధ, కల్కి అవతారాల్లో జగన్నాథ, భలబద్రులు బుధవారం దర్శనమిచ్చారు. రథోత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్న సంగతి తెలిసిందే. నగరంలోని మన్నార్ రాజగోపాల స్వామి ఆలయం, సంతపేట జగన్నాథస్వామి ఆలయం, దాసన్నపేట జగన్నాథ స్వామి ఆలయం, కాళ్లనాయుడు మందిరం రోడ్డులో వున్న జగన్నాథ స్వామి ఆలయం తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సంక్షేమం.. అభివృద్ధికి సమ ప్రాధాన్యం

● విప్ జగదీశ్వరి

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న విప్ తోయక జగదీశ్వరి

కురుపాం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి... సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేసిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. కురుపాంలో గల గాంధీనగర్, నెయ్యిలవీధి, నాయుడు వీధి తదితర ప్రాంతాలలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి... ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలు తెలుసుకుని... పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో మిగిలిన వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

రాజానగర్ కాలనీలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బేబీనాయన

వర్షంలోనూ 'తొలిఅడుగు'..

బొబ్బిలి/బొబ్బిలి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి 8వ వార్డు రాజానగర్ కాలనీలో ఎమ్మెల్యే బేబీనాయన బుధవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓ పక్క వర్షం కురుస్తున్నప్పటికీ... ఆయన ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను వివరించారు. తల్లికివందనం కార్యక్రమం కింద ఎంతమంది బడిపిల్లలు ఉంటే అంతమందికీ రూ.15 వేలు చొప్పున చెల్లించారని తెలిపారు. అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరించారని చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనా తీరును వివరించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, నాయకులు బొత్స అప్పలు, వెలగాడ వాసు, కింతలి బంగార్రాజు, దిబ్బ గోపి, కాకల వెంకటరావు, బొబ్బాది తవిటినాయుడు, రాయపరెడ్డి భాను, చింతాడ రవి తదితరులు పాల్గొన్నారు. బొబ్బిలి మండలం పారాది గ్రామంలోనూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బేబీనాయన, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అల్లాడ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు

రాష్ట్ర అభివృద్ధే సీఎం లక్ష్యం..

పార్వతీపురం రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెట్టుకున్నారని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బుధవారం బంటువాని వలస గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కరపత్రాలను ప్రజలకు ఎమ్మెల్యే అందించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రతినెలా ఒకటో తేదీన తెల్లవారుజామునే ఇంటింటికి పింఛను పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ.1000 పింఛను పెంచడానికి ఐదేళ్లు కాలయాపన చేసిందన్నారు. ఉచిత గ్యాస్ పంపిణీ, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బోను దేవిచంద్ర మౌళి, అక్కేన శివ, డాక్టర్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

కొండకరకాంలో...

విజయనగరం రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విజయనగరం నియోజకవర్గంలోని కొండకరకాంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. సామాజిక పింఛన్ల పెంపు, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు ఇప్పటికే అమలయ్యాయన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అదే అన్నదాతా సుఖీభవ పథకం అమలు చేయనున్నట్టు సీఎం చంద్రబాబు ప్రకటించారన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన, ఉద్యోగ అవకాశాలు నిరంతర ప్రక్రియని అన్నారు. విజయనగరం నియోజకవర్గ పరిశీలకుడు వీరేష్ చంద్రదేవ్, టీడీపీ మండల నాయకులు బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, వేచలపు శ్రీనివాసరావు, రాజేష్‌వర్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి..

చీపురుపల్లి, జులై 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. గుణిదాంలో బుధవారం సాయంత్రం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గడచిన ఏడాది కాలంలో ప్రజల కోసం అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ నిర్వహించామన్నారు. పదవులు పోతే తప్ప వైసీపీ నాయకులకు ఉత్తరాంధ్ర ప్రజలు గుర్తుకు రారని ఎద్దేవా చేశారు. కల్తీ మద్యాన్ని నిలిపివేశామని, హక్కుదారులకు నష్టం కలిగించే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల్ని ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, మొుగసాల రమేష్, మహంతి అప్పలనాయుడు, కలిశెట్టి సత్యనారాయణ, తమ్మిన అమ్మారావు, దంతులూరి వర్మరాజు, బైరెడ్డి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఉత్తమ పాలన..

నెల్లిమర్ల/పూసపాటిరేగ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉత్తమ పాలన అందిస్తోందని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ 6వ వార్డు, పూసపాటిరేగ మండలం కనిమెళ్ల గ్రామంలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు అమలు

కరపత్రాలను పంపిణీ చేస్తున్న బంగార్రాజు, రవిశేఖర్

చేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15న ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లంక అప్పలనాయుడు, బైరెడ్డి నాగేశ్వరరావు, విసనగిరి అప్పారావు, బైరెడ్డి కల్యాణ చక్రవర్తి, రాజగిరి వాసు, పూసపాటిరేగ మండల టీడీపీ అధ్యక్షుడు మహంతి శంకరరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు, చందక ఆనంద్, మహంతి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వ కృషి..

రాజాం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పొనుగుటి వలసలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి.. వెళ్లి ఏడాది పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆ వివరాలను ఐటీడీపీ యాప్‌లో నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్థికంగా లోటుపాట్లను సవరించడమే కాకుండా ప్రజా సంక్షేమం వైపు వేగంగా అడుగులు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నంది సూర్యప్రకాశరావు, శాసపు రమేష్‌కుమార్, పిల్లా సత్యంనాయుడు, గార గున్నంనాయుడు, జీటీ నాయుడు. గురవాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, శాసపు రాజేష్‌కుమార్, బట్న సూర్యనారాయణ పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

సమ్మె విరమించాలని నోటీసు అందజేస్తున్న కమిషనర్

సమ్మె విరమించండి

● లేకుంటే చర్యలు తప్పవు
● ఇంజనీరింగ్ సిబ్బందికి నోటీసులు

రాజాం రూరల్, జులై 2 (ఆంధ్రజ్యోతి): 'ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే సమ్మె విరమించుకొని... విధుల్లో చేరండి. లేకపోతే తదుపరి చర్యలు తప్పవని' జిల్లాలోని విజయనగరం, రాజాం, బొబ్బిలి, నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్లు సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి స్పష్టం చేశారు. ఈనెల 1న శిబిరాల వద్దకు వెళ్లి సమ్మె విరమించుకోవాలని, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సున్నితంగా చెప్పిన కమిషనర్లు బుధవారం సమ్మెలో పాల్గొన్న సిబ్బందిని పిలిపించి.. ఒకటో నెంబర్ నోటీసులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమ్మె విరమించుకోకపోతే తదుపరి చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని కార్పొరేషన్‌తో పాటు రెండు మున్సిపాలిటీలు, నెల్లిమర్ల నగర పంచాయతీలో సుమారు 300 మంది సిబ్బంది సమ్మెబాట పట్టారు. ఫలితంగా అత్యవసర సేవలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. తాగునీటి సరఫరా పూర్తిస్థాయిలో జరగడం లేదు. వీధిలైట్ల నిర్వహణ అధ్వానంగా మారింది. ఫలితంగా మున్సిపల్ కమిషనర్లపై ఒత్తిడి పెరిగింది. దీంతో సమ్మె విరమింపజేసేందుకు కమిషనర్లు ప్రయత్నాలు ప్రారంభించారు. మున్సిపల్ టెక్నికల్, నాన్ టెక్నికల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది డిమాండ్లు పరిష్కరించే దిశగా మంత్రులు చర్యలు ప్రారంభించారని కమిషనర్లు చెబుతున్నారు. ప్రజల ఇక్కట్లను దృష్టిలో ఉంచుకుని సమ్మె విరమించాలని కోరుతున్నారు.

నోటీసులకు భయపడేది లేదు..

మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం దొడ్డిదారిన కమిషనర్లతో నోటీసులు ఇప్పించడం దురదృష్టకరం. కమిషనర్లు నోటీసులు ఇచ్చినంత మాత్రాన భయపడేది లేదు. అధికారులను అడ్డం పెట్టుకుని వెనక్కి రపించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే... సమ్మెను మరింత తీవ్రతరం చేస్తాం.

-రామ్మూర్తినాయుడు, గౌరవ అధ్యక్షుడు, ఐక్యసంఘాల వేదిక

ప్లాస్టిక్ భూతం.. ప్రమాదకరం

● వినియోగానికి దూరంగా ఉంటేనే ప్రయోజనం ● లేకుంటే ప్రజారోగ్యానికి భంగం
● నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం

రాజాం, జూలై 2 (ఆంధ్రజ్యోతి)

ప్లాస్టిక్.. ఇప్పుడు ప్రతి వస్తువులోనూ ఇమిడిపోయింది. మన నిత్యవసర వస్తువుగా మారిపోయింది. కానీ అదే మన మనుగడకు పెనుముప్పుగా పరిణమిస్తోంది. వివిధ రకాల క్యాన్సర్లకు, ఇతర వ్యాధులకు కారణమవుతుందని తెలిసినా ప్లాస్టిక్‌ను నియంత్రించడంలో విఫలమవుతున్నాం. దీని వాడకంతో వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. పట్టణాల నుంచి పల్లెల వరకు దీని ప్రభావం ఉంటోంది. అక్షరాస్యులు అధికంగా ఉండే నగరాలు, పట్టణాల్లో సైతం ప్లాస్టిక్‌ను అధికంగా వాడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం సందర్భంగా దీని వల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం.

పరిమితికి మించి వినియోగం..

ఉమ్మడి జిల్లాలో విపరీతంగా ప్లాస్టిక్ వినియోగం పెరిగింది. కూరగాయల మార్కెట్లు, కిరాణా దుకాణాలు, చిరు వ్యాపారులు, పండ్ల దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లు తదితర చోట్ల విచ్చల విడిగా ప్లాస్టిక్ సంచులను వాడుతున్నారు. వ్యాపారులు సైతం వాటిని యథేచ్ఛగా ఇస్తున్నారు. జిల్లాలో విజయనగరం నగర పాలక సంస్థ, బొబ్బిలి, రాజాం, సాలూరు, పార్వతీపురం మునిసిపాల్టీలు, పాలకొండ, నెల్లిమర్ల నగర పంచాయతీల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు కొంతకాలం పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆ తరువాత మరచిపోయారు.

విజయనగరం జిల్లాలోని 4 ప్రధాన పట్టణాల్లో రోజుకు 99,183 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతోంది. అందులో 175 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉంటోంది. పార్వతీపురం మన్యం జిల్లాలోని మూడు పట్టణాల్లో 32,412 మెట్రిక్ టన్నుల చెత్త, 55 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉంటోంది.

మూడేళ్ల కిందటి నుంచి నిషేధం..

కేంద్ర అటవీ, పర్యావరణశాఖ ఆదేశాల మేరకు 2022 జూలై 1 నుంచి ప్లాస్టిక్ వినియో గాన్ని నిషేధించారు. 120 మైక్రాన్ల కవర్లు, ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, అమ్మకం, వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది. ప్లాస్టిక్‌తో తయారుచేసే స్టిక్స్, ఇయర్ బడ్స్, జెండాలు, ఐస్‌క్రీం పుల్లలు, క్యారీ బ్యాగ్స్, సిగరెట్ ప్యాకెట్లు, చెంచాలు, 100 మైక్రాన్ల కంటే తక్కువ కలిగిన పీవీసీ బ్యానర్ల వంటివి వాడకూడదు. కానీ ఇదెక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. వాడి పాడేసిన ప్లాస్టిక్ సంచులు, థర్మాకోల్, ప్లాస్టిక్ సీసాలతో మురుగు కాలువలు, డంపింగ్ యార్డులు నిండిపోతున్నాయి. మురుగునిలిచి.. దోమలకు ఆవాసంగా మారుతోంది.

పాలిథిన్‌తో ప్రమాదం..

పాలిథిన్ వెయ్యి సంవత్సరాలైనా మట్టిలో కలవదని సంబంధిత నిపుణులు చెబుతారు. కూరగాయలు 5 నుంచి నెల రోజుల్లో కలిసిపోతాయి. అరటి తొక్క 24 రోజుల్లో, చెరకు పిప్పి 30 నుంచి 60 రోజుల్లో మట్టిలో కలిసిపోతుంది. కాగితపు కవర్ 20 రోజుల నుంచి ఐదు నెలలలోపు..దూది నెల రోజుల నుంచి ఐదు నెలలలోపు కలుస్తుంది. దారం 3 నుంచి 14 నెలలు, కమలాపండు తొక్క ఆరు నెలలు, ఆకులు ఏడాది, సిగరెట్ పీక ఏడాది నుంచి 12 ఏళ్లు, లెదర్ షూ 25 నుంచి 45 ఏళ్లు, నైలాన్ గుడ్డ 30 నుంచి 40 సంవత్సరాలు, అల్యూమినియం డబ్బాలు 80 నుంచి 100 సంవత్సరాల్లో మట్టిలో కలుస్తాయి. పాలిథిన్ మాత్రం 1000 సంవత్సరాలు పడుతుంది. ఇది పర్యావరణానికి అత్యంత ముప్పు కలిగిస్తుందని అంటున్నారు.

ప్రతి ఒక్కరి బాధ్యత..

ప్లాస్టిక్ అనేది ఒక మహమ్మారి. ప్రతి మనిషి జీవితంలో ప్రవేశించింది. దీనిని పారదోలడం అందరి బాధ్యత. లేకుంటే మనిషికి భవిష్యత్ ఉండదు. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించి ప్లాస్టిక్‌ను మనకు మనమే నిషేధించాలి. వస్త్ర ఉత్పత్తులు, గుడ్డ సంచులు, జ్యూట్ ఉత్పత్తులను ఉపయోగించుకుంటే చాలా మంచిది.

-ఆర్వీజే నాయుడు, పర్యావరణప్రేమికుడు, రాజాం

వామనుడిగా జగన్నాథుడు

జగన్నాథ రథోత్సవాలలో భాగంగా స్వామి వారు వివిధ అవతారాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. బుధవారం వివిధ ప్రాంతాలలో వామనావతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో జగన్నాథుని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు చేశారు.

-ఆంధ్రజ్యోతి బృందం



పాలకొండలో వామనావతారంలో జగన్నాథుడు

జియ్యమ్మవలస: చినమేరంగిలో..

పార్వతీపురం టౌన్: పార్వతీపురంలో..

సాలూరులో..

పూర్తయ్యేదెప్పుడు?

● రెండేళ్లుగా సాగని అదనపు భవన నిర్మాణం
● విద్యార్థులకు తప్పని ఇక్కట్లు
● ఇదీ.. గరికివలస ఉన్నత పాఠశాల దుస్థితి

గుర్ల, జూలై2 (ఆంధ్రజ్యోతి): గరికివలస జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అదనపు భవన నిర్మాణానికి అతీగతి లేకుండి. రెండేళ్లుగా అటు చూసే నాథుడే కరువయ్యారు. పాఠశాలలో వసతి సమస్య నేపథ్యంలో గరికివలస-కింగువ సరిహద్దు ప్రాంతంలో సుమారు 2 ఎకరాల్లో భవన నిర్మాణాలకు మూడేళ్ల కిందట ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.49 లక్షల అంచనా వ్యయతో ఇక్కడ నాలుగు గదుల భవన నిర్మాణానికి అప్పటి పాలకులు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఎన్నికలు సమీపించడం, రాజకీయ పరిణామాలు మారిపోవడంతో భవన నిర్మాణం నిలిచింది. ఎక్కడికక్కడే భవన నిర్మాణ సామగ్రిని సైతం వదిలేశారు. చాన్నాళ్లుగా భవనం అసంపూర్తిగా వదిలేయడంతో రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి.వాస్తవంగా గరికివలసలో ఉన్నత పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి తగ్గట్టు వసతి లేదు. ఈ సమస్యను స్థానికులు పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించారు. అయితే ప్రస్తుతం పాఠశాల కొనసాగుతున్న చోట అదనపు భవన నిర్మాణాలకు అవకాశం లేకపోవడంతో గరికివలస-కింగువ సరిహద్దు ప్రాంతంలో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అయితే నేటికీ ఆ భవనాలు పూర్తికాలేదు. అవి ఎప్పుడు పూర్తవుతాయో తెలియని దుస్థితి నెలకొంది. ఇకనైనా పాఠశాల అదనపు భవన నిర్మాణాలు పూర్తి చేయాలని స్థానికులు కోరారు.

తుప్పుపట్టిన ఇనుప గజాలు

అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణం

అధికారులకు నివేదించాం..

గరికివలస జడ్పీ ఉన్నత పాఠశాల అదనపు భవనం అసంపూఇర్త నిలిచిన విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లాం. మరోమారు ఈ విషయాన్ని తెలియజేసి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపడతాం.

-భానుప్రకాశ్, ఎంఈవో, గుర్ల

కళాతో ఎమ్మెల్యే లలితకుమారి

కళాకు శుభాకాంక్షలు

శృంగవరపుకోట రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): చీపురుపల్లి ఎమ్మెల్యే కళావెంకటరావుకు ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాంప్రసాద్ దంపతులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రాజాంలోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.

నేడు హోం మంత్రి రాక

పూసపాటిరేగ, జూలై2 (ఆంధ్రజ్యోతి): మండలంలో కొప్పెర్ల పంచాయితీలో కోనాడ జంక్షన్ వద్ద గురువారం నిర్వహించనున్న అగ్నిమాపక కేంద్రం శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర హోం శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత హాజరు కానున్నారని ఎంపీడీవో రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. ఆమెతో పాటు జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే లోకం నాగమాధవి హాజరవుతారని పేర్కొన్నారు.

మండల పరిషత్‌లో తనిఖీ

వేపాడ, జూలై2 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటరామన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు పనితీరు, కార్యాలయ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుపై పరిశీలనకు వచ్చినట్టు తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆదేశించామన్నారు.

డెంగ్యూపై అవగాహన ర్యాలీ

కొత్తవలస, జూలై2 (ఆంధ్రజ్యోతి): డెంగీ మాసోత్సవాల సందర్భంగా వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలోని తుమ్మికాపల్లిలో బుధవారం వైద్యాధికారి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సీజన్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎల్.సత్యారావు, కామేశ్వరి, జ్యోతి, వెంకటలక్ష్మి, జగదీశ్వరి, విజయలక్ష్మి, దత్తిలక్ష్మి, 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జునోసిస్ దినోత్సవం

గరివిడి, జూలై2 (ఆంధ్రజ్యోతి): గరివిడి పశువైద్య కళాశాలలో బుధవారం జునోసిస్ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల డీన్ ఎం.శ్రీను ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రొఫెసర్ నాగమల్లిక, అని సుప్రియ, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పరుగులు

రేగిడి, జూలై2 (ఆంధ్రజ్యోతి): టీడీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు గురువాన ధనంజయ్, క్లస్టర్ ఇన్‌చార్జి చల్ల భుజంగరావు అన్నారు. బుధవారం సంకిలి, ఉంగరాడ గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కర్రి రమణ, గంగు కృష్ణారావు, నారు జనార్దనరావు, బింగి శ్రీరామ్మూర్తి, బైరి వెంకట్రావు పాల్గొన్నారు.

కూటమితో అభివృద్ధి

దత్తిరాజేరు, జూలై2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మండలంలోని విజయరాంపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు మిత్తిరెడ్డి ఈశ్వరరావు, బోడసింగి సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లూరి సత్యారావు, సీనియర్ నాయకులు మంత్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

గోరపాడు జీడితోటల్లో ఏనుగులు

సీతంపేట రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోరపాడు సమీపంలో గజ రాజులు సంచరిస్తున్నాయి. బుధవారం గ్రామ సమీపంలో ఉన్న జీడితోటల్లో ఏనుగుల గుంపు సంచరించినట్టు స్థానికులు తెలిపారు. పెద్దపెద్ద ఘీంకారాలు చేస్తూ... జీడిచెట్లను నాశనం చేశాయని వాపోయారు. ఏనుగుల గమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అటవీ శాఖ బీట్ అధికారి దాలినాయుడు తెలిపారు. ఏనుగులు సంచరిస్తున్న గోరపాడు, చినబగ్గ, మోహన కాలనీ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని వివరించారు.

జీడితోటల్లో సంచరిస్తున్న గజరాజు

మెరుగైన సేవలు అందించండి

విజయనగరం రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): ఖాతాదారులు, రైతులకు మెరుగైన సేవలు అందించాలని విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున సూచించారు. బుధవారం స్థానిక వీటీ అగ్రహారంలోని డీసీసీబీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. బ్యాంకు ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీశారు. బ్రాంచ్ పరిసరాలు అధ్వానంగా ఉన్నాయని, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. రైతులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థిక సేవలు అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. డిపాజిట్లను పెంచాలన్నారు. ఇతర బ్యాంకులకు దీటుగా సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో జీఎం వాసు, డీజీఎం ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న చైర్మన్ నాగార్జున

రాజధానికి జిందాల్ నిర్వాసితులు

శృంగవరపుకోట రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): జిందాల్ నిర్వాసితులు బుధవారం అమరావతిలోని ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ను కలిశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. భూములు ఇచ్చి సర్వం కోల్పోయి రోడ్డున పడ్డామని వివరించారు. ఇప్పుడు జిందాల్ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి తమకు రావాల్సిన ప్రయోజనాలు ఇవ్వకుండా పనులు చేయడం బాధ కలిగిస్తోందన్నారు. తాము పరిశ్రమలను వ్యతిరేకించలేదని, తమకు దక్కాల్సిన ప్రయోజనాల కోసం అడిగితే తమపై పోలీసులు జులుం ప్రదర్శిస్తున్నారన్నారు. దాడులు కూడా చేస్తున్నారని వాపోయారు. తమకు రాజ్యాంగం కల్పించిన ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ వద్దకు వెళ్లి భూములను వెనక్కి ఇప్పించాలని కోరారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న జిందాల్ నిర్వాసితులు

అందరికీ వైద్య పరీక్షలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విజయనగరం రింగురోడ్డు, జూలై2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వజనాసుపత్రిలోని చర్మవ్యాధుల విభాగంలో రోగులు అందరికీ వైద్యం అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ అప్పలనాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'అక్కడ వైద్యం దూరం' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. వ్యాధి తీవ్రతను అనుసరించి రెండు మీటర్ల దూరంలో కూర్చోబెట్టాల్సి వస్తుందన్నారు. రోగుల చర్మం నుంచి చీము, స్రావాలు వస్తాయన్నారు. ప్రతిరోజు 50 నుంచి 120 మంది రోగులు చర్మవ్యాధి విభాగానికి వస్తున్నారని, వీరందరికీ చికిత్స చేసి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నామన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తున్నామన్నారు.

మంచి పనులు గుర్తించుకోండి

గజపతినగరం, జూలై2 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన మంచి పనులను ప్రజలు గుర్తించుకోవాలని ఏఎంసీ చైర్మన్ పి.వి.వి.గోపాల రాజు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం కొత్తశ్రీరంగరాజపురంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు మక్కువ శ్రీధర్, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, పార్టీ నాయకులు శీరంరెడ్డి రామ్‌కుమార్, ప్రదీప్‌తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

భోగాపురం, జూలై2 (ఆంధ్రజ్యోతి): అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడంతో సంతోషంగా ఉన్నారని టీడీపీ మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ అన్నారు. రావాడలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా, లేదా ఆరా తీశారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నెరవేర్చడమే ధ్యేయం

గుర్ల, జూలై2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ మాట నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం ఇదేనని బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ వెన్నె సన్యాసినాయుడు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎస్ఎస్ఆర్‌పేటలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు సీహెచ్.మహేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో చీపురుపల్లి బీసీ సెల్ కార్యదర్శి దాసరి శివప్రసాద్,సర్పంచ్ ఎరకమ్మ, కె.శ్రీరాములు, కిలారి సూర్యనారాయణ, గోవింద్, పిల్లా అప్పలనాయుడు ఉన్నారు.

ఏడాది పాలన అద్భుతం

డెంకాడ, జూలై2 (ఆంధ్రజ్యోతి): ఏడాది ఎంతో అద్భుతమైన పాలన ప్రజలకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని నెల్లిమర్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు అన్నారు. బుధవారం మండలంలోని దొడ్డుబాడువలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాన్నిఆయన తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లె భాస్కరరావు, విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి రంగరాజు, ఆబోతుల ప్రవీణ్, దంతులూరి చిరంజీవిరాజు, చింతపల్లి రామ్మూర్తి, చందన అప్పారావు పాల్గొన్నారు.

గ్రామాల్లో సదుపాయాలు కల్పిస్తాం

గంట్యాడ, జూలై2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మధుపాడలో రెండు రోడ్లను విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసిఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామస్థుల 30 ఏళ్లనాటి కలను నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామస్థుల ఇబ్బందులను దూరం చేయడానికి విశాఖ కార్పొరేషన్ సహకారంతో రహదారిని నిర్మించామన్నారు. మరో రెండు కిలోమీటర్ల రోడ్డును త్వరలో పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, తహసీల్దారు నీలకంఠేశ్వరరావు, ఎంపీడీవో రమణమూర్తి, టీడీపీ నాయకులు కొండపల్లి కొండలరావు, భాస్కరనాయుడు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యంత్రాలతో సాగు రైతులకు లాభసాటి

డెంకాడ, జూలై2 (ఆంధ్రజ్యోతి): యంత్రాలతో వరి సాగు రైతులకు లాభసాటిగా ఉంటుందని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. సింగవరంలో బుధవారం పిట్ట శ్రీనివాసరావు పొలంలో వరి నారు తయారీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ విధానంలో సాగు చేస్తే రైతులకు 6 నుంచి 7 బస్తాల అధిక దిగుబడి వస్తుందన్నారు. సాగు ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, మండల పార్టీ అధ్యక్షుడు పల్లె భాస్కరరావు, పాణిరాజు, పిట్ట అప్పారావు, లింగం రమేష్, దాడిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

31 మంది ఆర్పీలకు ట్యాబ్‌లు

రాజాం, జూలై2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం 31 మంది ఆర్పీలకు ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారతకు ప్రాధాన్యమిస్తోందన్నారు. గ్రామీణ, పట్టణాల్లోని మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. స్వయం సహక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలను అందజేస్తోందని వివరించారు.

ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోండ్రు

పేదరిక నిర్మూలనకు పి-4

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు పి-4ను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. బుధవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీవో ఆశయ్య అధ్యక్షతన పి-4పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపడుతోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు రాజశేఖర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, వంగా వెంకటరావు, పిల్లా సత్యంనాయుడు, శాసపు రమేశ్‌కుమార్, ఎస్‌వీ రమణ, కోటి, శ్రీను, మడ్డు హరి తదితరులు పాల్గొన్నారు

పారిశుధ్యంపై దృష్టి సారించండి

భోగాపురం, జూలై2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జడ్పీ సీఈవో బి.వి.సత్యనారాయణ సూచించారు. బుధవారం రామచంద్రపేట, తోటపల్లిల్లో ఆయన పారిశుధ్య పనులను పరిశీలించారు. చెత్త సేకరణ, చెత్త సంపద తయారీ కేంద్రాలకు తరలించడం తదితర వాటిపై పారిశుధ్య సిబ్బందితో మాట్లాడారు. తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఆయనతో పాటు ఎంపీడీవో కిశోర్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో గాయత్రి, కార్యదర్శి వి.పుష్పలత ఉన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న సీఈవో

విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలి

గుర్ల, జూలై2 (ఆంధ్రజ్యోతి):విద్యార్థులు జిల్లాలో విద్యా విషయంలో ప్రథమ స్థానంలో నిలవాలని డీఈవో మాణిక్యాలనాయుడు అన్నారు. బుధవారం గుజ్జింగివలస, పాలవలస జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యా విషయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థి బాగా చదువుకోవాలని మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు భానుప్రకాశ్, శ్రీనివాసరావు, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

ఎస్టీ సెల్ ఏర్పాటు చేయండి

రోగులతో మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ చైర్మన్

విజయనగరం రింగురోడ్డు, జూలై2 (ఆంధ్రజ్యోతి): సర్వజనాసుపత్రి (జీజీహెచ్), ఘోషాసుపత్రుల్లో ఎస్టీ సెల్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు ఆదేశించారు. బుధవారం ఆయన సర్వజనాసుపత్రి, ఘోషాసుపత్రిలను సందర్శించారు. సర్వజనాసుపత్రిలో అవుట్ పేషెంట్ విభాగం, జనరల్ వార్డు, సర్జరీ విభాగం, ఐసీయూ, రేడియాలజీ, సిటీ స్కాన్ విభాగాలను తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గర్భిణులు, బాలింతలతో మాట్లాడి, ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిరోజు సుమారు 1,500 మందిఅవుట్ పేషెంట్స్, 4,800 మందికి వివిధ రకాలైన వైద్య పరీక్షలు ఇక్కడ జరుగుతున్న నేపథ్యంలో అందుకు తగిన పారా మెడికల్ సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరతానన్నారు. ఆయనతో పాటు డీఎంహెచ్‌వో డాక్టర్ జీవనరాణి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, ఘోషాసుపత్రి హెచ్‌వోడీ డా.అరుణ శుభశ్రీ, డీసీహెచ్ఎస్ డా.పద్మశ్రీ రాణి ఉన్నారు.

గిరిజన విద్యార్థి ఆరోగ్యంపై ఆరా

●నెల్లిమర్ల: మలేరియాలో బాధపడుతూ విజయనగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెల్లిమర్ల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి మున్నా ఆరోగ్యంపై ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్‌డీవీజీ శంకరరావు ఆరా తీశారు. విద్యార్థి చికిత్స పొందుతున్న ఆసుపత్రికి బుధవారం డాక్టర్ శంకరరావు వెళ్లి విద్యార్థితో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఆయనతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్రి సూర్యనారాయణ ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

పద్మ(ఫైల్)

బొబ్బిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలిలోని బండారు వీధికి చెందిన కరగాని పద్మ(46) బుధవారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఇళ్లల్లో పని చేసుకుని జీవిస్తున్న ఆమె తన ఇంట్లో తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడి ఉంది. స్థానికులు గుర్తించి ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతిచెందినట్లు నిర్ధారించారు. ఇంట్లో కత్తిపీటపై పడి పద్మ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు చెబుతుండగా, ఎవరో హత్య చేసినట్లుగా అక్కడి పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికులు అనుమానిస్తున్నారు. బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి, ఎస్ఐ రమేశ్ ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. విజయనగరం నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించారు. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, ఆమె ఎలా మృతి చెందిందన్న విషయమై ఇంకా నిర్ధారణకు రాలేదని భవ్యారెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సీహెచ్‌సీలోని మార్చురీకి తరలించారు. మృతురాలికి భర్త పైడిరాజు ఇద్దరు కుమారులు ఉన్నారు.

30 గొర్రెల మృతి

వేపాడ, జూలై2 (ఆంధ్రజ్యోతి): రామస్వామిపేటలోని ఊర మెట్ట చరియలు విరిగిపడటంతో 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఐదు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో గొర్రెలను రాత్రి వేళల్లో ఉంచేందుకు అనుకూలమైన చోటు లేకపోవడంతో గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పత్రి బాలకృష్ణ వాటిని ఊర మెట్టపై బస చేశాడు. అయితే మంగళవారం రాత్రిమెట్ట చరియలు విరిగిపడటంతో దాంతో పాటు గొర్రెలు జారి క్వారీ గోతిలో పడ్డాయి. దాంతో అక్కడికక్కడే గొర్రెలు మృతి చెందాయి. దీంతో బాలకృష్ణ లబోదిబోమంటున్నాడు. ఈ ఘటనతో గొర్రెల కాపరికి సుమారు రూ.3.60 లక్షలకు వరకూ నష్టం వాటిల్లినట్టు అంచనా. ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు కోరాడు. విషయం తెలుసుకున్న బొద్దాం పశు వైద్యాధికారి అనీల్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మెట్ట చరియలు జారిపడటంతో మెట్టపై ఉంచిన గొర్రెలు జారి క్వారీ గోతిలో ఒక్క దానిపై ఒకటి పటంతో ఊపిరి ఆడక మృతి చెంది ఉంటాయని తెలిపారు. గొర్రెల మృతిపై పశువైద్యాధికారి ఇచ్చిన నివేదికను కలెక్టర్‌కు నివేదిస్తామని తహశీల్దార్ జె.రాములమ్మ తెలిపారు.

మృతి చెందిన గొర్రెలు

ఇంటిలో చోరీ

గజపతినగరం, జూలై2 (ఆంధ్రజ్యోతి): గజపతినగరం రైల్వే కాలనీలో తాళం వేసిన ఇంటిలో బుధవారం చోరీ జరిగింది. ఎస్ఐ కె.కిరణ్‌కుమార్ నాయుడు తెలిపిన వివరాల మేరకు.. రైల్వే కాలనీకి చెందిన పాండ్రంకి పార్వతి నాలుగు రోజుల కిందట హైదరాబాద్‌లోని కుమార్తె ఇంటికి వెళ్లారు. దాంతో ఇంటి తాళాలు పగులగొట్టిన దొంగలు బీరువాలోని అర కేజీ వెండి వస్తువులు, రూ.10 వేలు నగదు అపహరించారన్నారు. బాధితురాలి కుమారుడు గణేశ్ ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేశామన్నారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోండి

విజయనగరం క్రైం, జూలై2 (ఆంధ్రజ్యోతి): సీనియర్ జర్నలిస్టు ఎంఎంఎల్ నాయుడుపై దురుసుగా ప్రవర్తించిన టూటౌన్ ఎస్ఐ మురళీపై చర్యలు తీసుకోవాలని మీడియా సంఘాల ప్రతినిధులు బుధవారం ఎస్పీ వకుల్ జిందాల్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గతనెల 27న పూల్‌బాగ్ అయ్యప్పనగర్‌లో ఓ రిటైర్డ్ అధికారిపై దుండగులు దాడి చేసిన ఘటనపై ఎస్ఐ మురళీ విచారణకు వచ్చిన సమయంలో న్యూస్‌ను కవరేజ్ చేసేందుకు వచ్చిన ఎంఎంఎల్ నాయుడు పట్ల ఎస్ఐ అనుచితంగా ప్రవర్తించారన్నారు. దానిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఎస్ఐపై విచారణ చేస్తున్నామన్నారు. ఎస్పీని కలిసిన వారిలో యూనియన్ నాయకులు శివప్రసాద్, జి.కోటేశ్వరరావు, శివశంకర్ తదితరులున్నారు.

వినతిపత్రం అందజేస్తున్న మీడియా ప్రతినిధులు

విద్యుదాఘాతంతో గేదెలు, పెయ్యి మృతి

శృంగవరపుకోట రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కర్రివాని వీధిలో విద్యుదాఘాతానికి గుర్రై రెండు పాడి గేదెలు, పెయ్యి బుధవారం మృతి చెందాయి. బాధితుడు వేముల వెంకటరమణ మాట్లాడుతూ కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు తమ కల్లం సమీపంలోని విద్యుత్ స్తంభం పడిపోవడంతో కరెంట్ తీగ తగిలి పశువులు మృత్యువాత పడ్డాయని ఆవేదన చెందాడు. ఈ విషయంపై తహసీల్దార్, విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. నష్టపరిహారం ఇప్పించాలని కోరాడు.

నిర్దేశించిన జోన్‌లో విక్రయాలు

విజయనగరం రింగురోడ్డు, జూలై2 (ఆంధ్రజ్యోతి): నగరంలో నిర్దేశించిన జోన్‌లో మాత్రమే వీధి విక్రయాలు సాగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య చిరు వ్యాపారులకు సూచించారు. బుధవారం కొంతమంది తోపుడు బండ్ల వర్తకులు ఆయన్ని కార్యాలయంలో కలిశారు.వ్యాపారాలను యథావిధిగా కొనసాగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య నగర క్రమబద్ధీకరణ చర్యల్లో భాగంగా నూతన విధానాలను అవలంబిస్తున్నామన్నారు. నగరంలో రెడ్‌జోన్, అంబర్‌జోన్, గ్రీన్‌జోన్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎవరినీ ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశం లేదని కమిషనర్ స్పష్టం చేశారు.

బంద ఆక్రమణకు యత్నం

శృంగవరపుకోట రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఔర బందను ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారని ఆయుకట్టుదారులు బుధవారం స్థానిక న్యాయాధికారి కనకదుర్గ, తహసీల్దార్ శ్రీనివాసరావులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు అవనాపు ముత్యాలు, వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ వేలాది ఎకరాలకు ఈ బంద ఆధారమన్నారు. దీన్ని ఆక్రమించేందుకు గట్టును కూల్చేపనులు మొదలుపెట్టారన్నారు. దాన్ని ఆక్రమించాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గట్టును కూల్చిన దృశ్యం

జోనల్ విధానానికి సహకరించాలి

విజయనగరం రింగురోడ్డు, జూలై2 (ఆంధ్రజ్యోతి): నగరంలో త్వరలో ఏర్పాటు కానున్న జోనల్ విధానానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య కోరారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ట్రాఫిక్, వన్, టూటౌన్ ఎస్ఐలు, ప్రణాళికా విభాగం అధికారులతో పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, ఎస్ఐలు భాస్కరరావు, గణేష్, మురళీ, టీపీవో అప్పలరాజు, టీపీఎస్ అనిత పాల్గొన్నారు.

మంచికి మద్దతుగా నిలవాలి

మెంటాడ, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మండల టీడీపీ అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు అన్నారు. బుధవారం మండలంలోని కేబీ వలస, ఇద్దనవలస గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించి మద్దతుగా నిలవాలని కోరారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం నెరవేర్చుతోందని అన్నారు.కార్యక్రమంలో పల్లి సింహాద్రి, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా శుద్ధజల యంత్రం

వినియోగంలో లేని శుద్ధజల యంత్రం

బొబ్బిలి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి):మండలంలోని కొండదేవుపల్లి ఎంపీపీపాఠశాలలో శుద్ధజల యంత్రం నిరుపయోగంగా మారింది. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు గతంలో నాడు - నేడు పథకంలో భాగంగా శుద్ధజల యంత్రం ఏర్పాటు చేశారు. అయితే సక్రమంగా నిర్వహణ లేకపోవడంతో నెలరోజులుగా ఆ యంత్రం పాడవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో 27 మంది విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈనేపథ్యంలో విద్యార్థులు ఇళ్ల దగ్గర నుంచి వాటర్ బాటిళ్లతో నీటిని తీసుకురావాల్సివస్తోంది. త్వరగా శుద్ధజల యంత్రం మరమ్మతుచేసి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు. కాగా మోటారులో సమస్య గురించి మెకానిక్‌కి తెలియజేశామని, త్వరలో మరమ్మతు చేయిస్తామని హెచ్ఎం బంగారునాయుడు తెలిపారు.

బీఎస్ఎఫ్ జవాన్‌కు స్వాగతం

అప్పారావుకు స్వాగతం పలుకుతున్న బ్రహ్మకుమారీలు

బొబ్బిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి):బొబ్బిలికి చెందిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ హెడ్‌కానిస్టేబుల్ బీకే అప్పారావుకు బుధవారం బ్రహ్మకుమారీస్ స్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న జవాన్ అప్పారావుకు ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయసంస్థ బొబ్బిలి కేంద్రంఇన్‌చార్జి బీకే రాజేశ్వరి అక్కయ్య ఆధ్వర్యంలో భరతమాత వేషధారణలో జాతీయజెండాతో బాలికలు స్వాగతించారు. ఈసందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ఆపరేషన్‌సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్ ఆర్మీతో తలపడిముష్కరులు భారత్‌భూభాగంలోనికి చొరబడకుండా నియంత్రించడంలో సాహసోపేతమైన సేవలందించారన్నారు.

పారిశుధ్య నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న శరత్‌బాబు

బొబ్బిలి, జూలై2 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం కావడంతోవ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యనిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ ఛైర్మన్ రాంబార్కి శరత్‌బాబు కోరారు. బుధవారం బొబ్బిలి మునిసిపల్ కార్యాలయంలో సచివాలయాల వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు, పబ్లిక్‌హెల్త్ సిబ్బందితో సమీక్షించారు సచివాలయాల పరిధిలో సీసీ డ్రెయిన్ బ్లాక్స్ గుర్తించి వాటిని క్లియర్ చేయాలన్నారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికలు తొలగించాలని ఆదేశించారు. ప్రతి రోజూ దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, డ్రైనేజీల్లో మలాథియాన్ మందును పిచికారీచేయాలని కోరారు.పట్టణ ప్రజలు శానిటేషన్ విషయంలో ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సేవలందించాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనరు లాలం రామలక్ష్మి పాల్గొన్నారు.

కాలువల్లో పూడిక తొలగించాలి

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న రామలక్ష్మి

బొబ్బిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రెండురోజులుగా వర్షాలు కురుస్తుండడంతో కాలువల్లో పూడిక తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి కమిషనరు లాలం రామలక్ష్మి ఆదేశించారు. బుధవారం మునిసిపాలిటీలోని మేదరబందజంక్షన్, మార్కెట్‌రోడ్డు, రాజానగర్‌కాలనీ,టీబీఆర్ థియేటర్ రోడ్డుజంక్షన్‌లో పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నంబియార్‌మిల్లు జంక్షన్‌లో డ్రెయిన్లు క్లియర్ చేయాలని, మార్కెట్ రోడ్డులో చెత్తఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బాడంగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం, ఐదో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఐదోతరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు అడ్మిషన్‌కోసం నేరుగా కళాశాలలో సర్టిఫికెట్లతో సంప్రదించాలని కోరారు.ఐదో తరగతి కోసం ఈనెల 4,5తేదీల్లో, ఇంటర్‌లో ప్రవేశానికి ఆరు, ఏడో తేదీల్లో హాజరుకావాలని పేర్కొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

రామభద్రపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి):విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని మండలంలోని ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు ఆదేశాలు జారీచేస్తున్నట్లు ఎంఈవో తిరుమలప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ సాయంత్రం నాలుగు నుంచి ఐదుగంటల వరకు రోజుకు ఒక సబ్జెక్టు టైమ్ టేబుల్ వేసుకొని బోధించాలని తెలిపారు.దీంతో మంచి ఫలితాలు దక్కే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

వీరసాగరంలో 'పొలం పిలుస్తోంది'

బాడంగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని వీరసాగరంలో బుధవారం వ్యవసాయాధికారి గొడ్ల సూర్యప్రకాష్ పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటుచేశారు. వరి నారుమళ్ల యాజమాన్యం,ఎదసాగులో కలుపుయాజమాన్యం గురించి అవగాహనకల్పించారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నారుమళ్లలో ఎక్కువగా నీరు నిలబడకుండా బయటకుపోయేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో సతీష్, వీఆర్వో పాల్గొన్నారు.

చెత్త సేకరణలో నిర్లక్ష్యం వద్దు

బొబ్బిలి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి):చెత్త సేకరణలో నిర్లక్ష్యం చేయవద్దని ఎంపీడీవో పి.రవికుమార్ గ్రీన్‌అంబాసిడర్లను కోరారు. బుధవారం మండలంలోని ఎం.బూర్జవలస గ్రామసచివాలయం పరిధిలోగల గున్నతోటవలసలో పారిశుధ్యపనులు, చెత్తసేకరణ పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు, రజని పాల్గొన్నారు.

రికార్డుల మాయంపై విచారణ చేయండి

శృంగవరపుకోట రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జిందాల్ పరిశ్రమకు కేటాయించిన నాలుగు పంచాయతీల భూముల వివరాల రికార్డులు స్థానిక రెవెన్యూ సిబ్బంది వద్ద 18 ఏళ్లుగాలేవని,అవి ఏమయ్యాయో కలెక్టర్, ఆర్డీవో విచారణ జరపాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ కోరారు. బుధవారం బొడ్డవరలో తమకు జిందాల్ యాజమాన్యం న్యాయం చేయాలని నిర్వాసితులు నినాదాలు చేశారు.

అప్పుడు అగచాట్లు.. ఇప్పుడు ఆధునికీకరణ

● వీఆర్‌ఎస్ పరిధిలో కాలువలకు చురుగ్గా మరమ్మతులు

బొబ్బిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురైన వీఆర్‌ఎస్ కాలువలకు టీడీపీ హయాంలో మహర్దశ పట్టింది. అప్పట్లో కనీసం మరమ్మతులకు సైతం నిధులు మంజూరు కాకపోవడంతో రైతులు అగచాట్లకు గురయ్యారు. వెంగళరాయసాగర్ ప్రధాన, బ్రాంచ్ కాలువల్లో తుప్పలు, డొంకలు పేరుకుపోయాయి. ఖరీఫ్‌లో సైతం ఆయకట్టుకు నీరందేది కాదని రైతులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం వీఆర్‌ఎస్‌తోపాటు పలు కాలువల మరమ్మతులు, ఆధునికీకరణకు ప్రాధాన్యత ఇస్తోంది. దీంతో ప్రస్తుతం కాలువల్లో వివిధరకాల పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

● వెంగళరాయసాగర్ మెయిన్ కాలువ పరిధిలో ఓఅండ్‌ఎం గ్రాంట్‌తో యుద్ధ ప్రాతిపదికన పనులు చేయిస్తున్నారు. ప్రధాన కాలువ 22 టై లెండ్‌లో ఎస్‌డీఎంఎఫ్ గ్రాంట్‌తో పనులు చేపట్టా రు. దీంతో గొల్లపల్లి వెంగళరాయుడి చెరువు డిస్ట్రి బ్యూటరీ లైన్‌కు నీరు పారేందుకు యంత్రాలతో తవ్వుతున్నారు.

● రాజుపేట దగ్గర 18 ఎల్ డిస్ట్రిబ్యూటరీ లైన్‌కు ఎస్‌డీఎంఎఫ్ నిధులతో మరమ్మతులు ముమ్మరంగా జరుగుతున్నాయి. బొబ్బిలి కోటి చెరువు నుంచి వెళ్లే కాలువలు అభివృద్ధి చేస్తున్నారు. 9,700 ఎకరాల ఆయకట్టుకు సక్రమంగా నీరందించేందుకు సుమారు 8.5 కిలోమీటర్ల పొడవున కాలువల్లో రూ.12 లక్షలతో పనులు జరుగుతున్నాయి.

కాలువలకు ముమ్మరంగా మరమ్మతులు..

వైసీపీ ప్రభుత్వం సాగునీటి రంగాన్ని ఐదేళ్లకుపైగా వదిలేసిందని వీఆర్‌ఎస్ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ నాగిరెడ్డి రామారావు ఆరోపించారు. వర్షాలు కురిస్తేనే పంటలు పండేవని తెలిపారు. వెంగళ రాయసాగర్ కాలువల్లో తుప్పల వల్ల చుక్క నీరు అందేదికాదని చెప్పారు. ఖరీఫ్ సీజన్‌లో కాలువలు, నీటివనరుల మరమ్మతులకోసం నిధులు రావడంతో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. అలాగే ఎస్‌డీఎంఎఫ్, ఓఅండ్‌ఎం గ్రాంట్లు రావడంతో రూ.12 లక్షలతో యుద్ధప్రాతిపదికన సాగునీటి వనరులకు మరమ్మతులు చేయించి రైతులకు అనువుగా సిద్ధం చేస్తున్నామని, బొబ్బిలి ఇరిగేషన్ ఏఈ శంబంగి సుధీర్ తెలిపారు. పదివేల ఎకరాల ఆయకట్టుకు రెండు పంటలకు సరిపడా నీరందించాలన్న లక్ష్యంతో పనులు జరుగుతున్నాయని చెప్పారు.


కోటిచెరువు, రాజుపేట ప్రాంతాల్లో మరమ్మతులు చేయకముందు వీఆర్‌ఎస్ కాలువ

మరమ్మతులు చేసిన తర్వాత కాలువ..

చంద్రబాబు పాలనపై ప్రజలకు వివరించాలి

● బొబ్బిలి కోటలో టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం

బొబ్బిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి):వైసీపీ అధినేత జగన్ చేస్తున్న అనుచితమైన విమర్శలు తిప్పికొడుతూ సీఎం చంద్రబాబునేతృత్వంలో జరుగుతున్న అద్భుతమైన పరిపాలనపై ప్రజలకు వివరించాలని టీడీపీ నాయకులు కోరారు. సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమానికి సంబంధించి బొబ్బిలినియోజకవర్గ స్థాయి టీడీపీ ముఖ్య శ్రేణులకు ఎమ్మెల్యే బేబీనాయన ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు బుధవారం బొబ్బిలి కోటలోని దర్బార్‌మహల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీపరిశీలకులు, పార్టీ రాష్ట్రఉపాధ్యక్షుడు ఆర్వీభంజ్‌దేవ్, శ్రీకాకుళం డీసీఎంఎస్ ఛైర్మన్ చౌదరి అవినాష్, బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడులు పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మై టీడీపీ యాప్‌పై అందరికీ అర్థమయ్యేలా టీవీ ద్వారా వివరించారు. జరుగుతున్న కార్యక్రమాలను ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యర్థుల నీతిబాహ్యమైన చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

మైటీడీపీ యాప్‌పై బొబ్బిలికోటలో శిక్షణకు హాజరైన నాయకులు

కబళిస్తున్న క్యాన్సర్

(ఐదో పేజీ తరువాయి)

పరీక్షలు చేస్తే బాధితుల సంఖ్య మరింత పెరగనుంది. కాగా గ్రామాల్లో ఒకరి తర్వాత ఒకరు క్యాన్సర్ బారిన పడుతుండడంతో ఎప్పుడు ఎవరు బలైపోతారో అన్న భయం గ్రామస్థులను మరింత కుంగదీస్తోంది. వైద్యాధికారులు సర్వే చేసి బాధితులకు చికిత్స అందిస్తున్నా పరిస్థితి అదుపులోకి రావడంలేదు. అసలు ఆ రెండు పంచాయతీల్లోనే క్యాన్సర్ ప్రబలడానికి గల కారణాలను ఎవరూ స్పష్టంగా చెప్పలేకపోతున్నారు.

ఇదీ పరిస్థితి..

● కొమరాడ మండలం గంగిరేగువలస పంచాయతీ పరిధిలో చినగంగిరేగువలస, స్వామినాయుడువలస, గంగిరేగువలస గ్రామాల్లో క్యాన్సర్ కారణంగా గత పదేళ్లలో పది మంది వరకు చనిపోయారు.

వారిలో దొనక మురళీ (24), దీసరి కళావతి (42), అజ్జాడ లక్ష్మి (45), ద్వారపురెడ్డి గౌరునాయుడు (45), రావాడ గంగమ్మ (45), కోడి మన్మధరావు (48), బగ్గం కళ్యాణి (50), గంగునాయుని చిన్నమ్ముడు (50), దత్తి ఆదినారాయణ (50), దీసరి చిన్నమ్మి (60)లు ఉన్నారు. ఆ పంచాయతీకి చెందిన గుంట్రెడ్డి ఉమామహేశ్వరరావు, మరిశర్ల మహాలక్ష్మి, కర్రి గౌరమ్మ, బూడిద అనిల్, గంట చిన్నమ్మలు, గుడ్లె హేమలత, డొంకాడ సత్యం, ఏగిరెడ్డి పద్మ, దాసరి లక్ష్మమ్మ, కేతిరెడ్డి వసంత, డొంకాడ సత్యవతిలు క్యాన్సర్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు.

● కుంబవలస పంచాయతీ రాజ్యలక్ష్మీపురంలో క్యాన్సర్ బారిన పడి గత రెండేళ్లలో ఇద్దరు చనిపోయారు. బర్ల శ్రీను, నాలి కాళి మృత్యువాత పడగా.. పొట్నూరు రాము, బొట్ట సూరప్పమ్మ, బొట్ట లక్ష్మి, బొట్ట సుమతి క్యాన్సర్ చికిత్స పొందుతున్నారు.

ఆ ఫ్యాక్టరీయే కారణమా?

గంగిరేగువలస, చినగంగిరేగువలస, స్వామినాయుడువలస, రాజ్యలక్ష్మీపురం గ్రామ ప్రజలే ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఓ ఫ్యాక్టరీ వల్లే వ్యాధి ప్రబలుతుందని ఆయా ప్రాంతవాసులు భావిస్తున్నారు. కాగా ఈ సమస్యను వారు గతంలో చాలాసార్లు కలెక్టరేట్ గ్రీవెన్స్ దృష్టికి తీసుకెళ్లినా.. ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. ఇప్పటివరకు ప్రజాప్రతినిధులు, అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల్లో సర్వే చేసి తగు చికిత్స అందిస్తున్నారు. అయినప్పటికీ బాధితుల సంఖ్య పెరుగుతుండడం గ్రామస్థులను కలవరపెడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

విద్యాలయాల నిర్వహణకు నిధులొచ్చాయ్

(ఐదో పేజీ తరువాయి)

వర్గాలు దిక్కులు చూడాల్సి వచ్చేది. అదిగో పద్దు.. ఇదిగో పద్దు....నిధులొచ్చాయి.. తీసుకోండంటూ ఉపాధ్యాయుల్ని ఊరిస్తూ, ఊదరగొడుతూ వైసీపీ హయాంలో కాలక్షేపం చేశారు. నిధులు మంజూరు చేశామంటూ ప్రకటించి సకాలంలో ఆర్థిక అనుమతులు రాక నిధుల్ని హెచ్‌ఎంల ఖాతాల్లోకి జమచేయని సందర్భాలూ లేకపోలేదు. దీంతో పాఠశాలల నిర్వహణకు అయ్యే ఖర్చులు ప్రధానోపాధ్యాయులు జేబులో నుంచి పెట్టుకున్న దుస్థితి గతంలో చోటుచేసుకుంది.

మార్గదర్శకాలివీ...

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కాంపోజిట్ గ్రాంట్ వినియోగంపై సమగ్రశిక్ష రాష్ట్ర ఉన్నతాధికారులు మార్గదర్శకాలు విడుదల చేశారు. ఆయా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా విడుదలైన నిధుల్ని కాస్త అటు ఇటుగా ఖర్చు చేయాల్సిన విధానాన్ని స్పష్టం చేశారు. సుద్దముక్కలు, తెల్లకాగితాలు, రిజిష్టర్లు, పరీక్షల నిర్వహణకు రూ.5 వేలు, ఆగస్టు 15, రిపబ్లిక్ డే నిర్వహణకు రూ.2 వేలు, విద్యుత్ బిల్లుల చెల్లింపునకు రూ.3,500, ఇంటర్నెట్ కోసం రూ.2 వేలు, జిరాక్స్‌కు రూ.2 వేలు, శానిటైజర్, ఫినాయిల్ తదితర ఖర్చుల కోసం రూ.2,500, తాగునీటికి రూ.2,500, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్వహణకు రూ.2,500 ఖర్చు చేసే వెసులుబాటు కల్పించారు. మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాల నిర్వహణకు ఇచ్చిన నిధుల్లో 20 శాతం ఖర్చు చేయవచ్చు. ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలకు సంబంధించి చిన్నచిన్న మరమ్మతులు సైతం చేసుకునే వీలుంది. తొలిదశలో విడుదల చేసిన నిధులు సద్వినియోగం చేస్తే రెండోవిడత నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని సమగ్రశిక్ష అభియాన్ ఏపీసీ ఏ.రామారావు తెలిపారు.

తొలివిడతగా రూ.2.15 కోట్లు..

జిల్లాలోని 1770 పాఠశాలలు, కళాశాలల నిర్వహణకు తొలివిడతగా రూ.2.15 కోట్లు నిధులు విడుదల అయ్యాయి. త్వరలో ఆయా పాఠశాలల హెచ్‌ఎం.లు, కళాశాలల ప్రిన్సిపాళ్ల ఖాతాలకు జమచేస్తాం. పిఎం.శ్రీ పాఠశాలలకు మాత్రం శతశాతం నిధులు విడుదలయ్యాయి. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కాంపోజిట్ నిధుల్ని వినియోగించాల్సి ఉంటుంది.

-ఎ.రామారావు, ఏపీసీ, సమగ్రశిక్ష అభియాన్, విజయనగరం

అభివృద్ధి.. సంక్షేమమే ధ్యేయం

(ఐదో పేజీ తరువాయి)

బాగోలేకపోయినా.. సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నారు.పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తూ.. పరిశ్రమలు స్థాపించేందుకు శ్రమిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టింది. మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది. మారుమూల గ్రామాల్లో రహదారులు, ఇతర మౌలిక వస తులకు పెద్దపీట వేస్తోంది.' అని తెలిపారు. సర్పంచ్‌లు పంచాయతీ తీర్మానం ఇవ్వ కపోవడం వల్ల శివరాంపురంలో రహదారులు, కాలువల నిర్మాణం జరగలేదన్నారు. ఈ గ్రామంలో వంతెన నిర్మాణానికి తనవంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

తేడా వస్తే సస్పెండే...

శివరాంపురం సచివాలయాన్ని మంత్రి సందర్శించారు. అధికారులతో కాసేపు మాట్లాడారు. వాటర్ ట్యాంకు శుభ్రం చేయకపోవడానికి గల కారణమేమిటని పంచాయతీ కార్యదర్శి రోహిణిని ప్రశ్నించారు. పంచాయతీ నిధులతో వాటర్ ట్యాంకు శుభ్రం చేయాలని, ప్రజలకు సురక్షిత నీటిని అందించాలని సూచించారు. కాలువల్లో పూడికలు తీయించాలన్నారు. వర్షాలు జోరుగా కురుస్తున్నందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు అప్రమత్తంగా ఉండాలని తెలిఆపరు. ప్రజలకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీలు విధులు సక్రమంగా నిర్వహించాలని, లేకుంటే సస్పెండ్ తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్వీభంజ్‌దేవ్, ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు పరమేశు, పట్టణ అధ్యక్షుడు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సెంటిమెంట్‌గా అదే గ్రామంలో శ్రీకారం

సాలూరు రూరల్: సాలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు శివరాంపురం నుంచే ప్రచారం ప్రారంభిస్తారు. గతేడాది మార్చి 16న ప్రస్తుత మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సైతం అసెంబ్లీ ఎన్నికలకు ఇక్కడ నుంచే సెంటిమెంట్‌గా ప్రచార శంఖారావం పూరించారు. తాజాగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని కూడా ఆమె అదే గ్రామం నుంచే శ్రీకారం చుట్టారు.

చేసిన మంచిని వివరించండి

(ఐదో పేజీ తరువాయి)

కొండపల్లి శ్రీనివాస్ బుధవారం విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ సాగునీటికి ఇబ్బంది ఏర్పడినా... చెరువులు దెబ్బతిన్నా మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపిస్తే బాగు చేస్తామని హామీ ఇచ్చారు. తాటిపూడి నీటిని విశాఖపట్టణం తాగునీటి అవసరాలకు, ఆయకట్టు రైతులకు మాత్రమే వినియోగిస్తామని, దానిని మళ్లించే ఆలోచన లేదన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎంవీ రమణ, తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీఓ రమణమూర్తి, తాటిపూడి ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షుడు కె.జగన్నాధరావు, కూటమి నాయకులు కొండపల్లి కొండలరావు, భాస్కరనాయుడు, రొంగలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డోలీ కట్టి.. 5 కిలోమీటర్లు నడిచి

(ఐదో పేజీ తరువాయి)

కొండలు కోనల్ని దాటి.. ఐదు కిలోమీటర్లు నడిచి కురుకూటికి వెళ్లారు. అక్కడ నుంచి జీపును అద్దెకు తీసుకున్నారు. దాని ద్వారా సాలూరు ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యులు స్పందించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉంది.

కురుకూటిలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి

ఎగువ కాషాయవలసతో మరికొన్ని గిరిశిఖర గ్రామాల కోసం కొండ దిగువన ఉన్న కురుకూటిలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని సీపీఎం నేత శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామారావు కోరారు. సుదూరంగా తోణాం పీహెచ్‌సీకి గిరిశిఖర గ్రామాలన్నీ మ్యాపింగ్ అయ్యి ఉన్నాయని తెలిపారు. దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో గిరిజనులకు డోలీ మోతలు తప్పడం లేదన్నారు. అదేవిధంగా గిరిశిఖర గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు.

మహిళా సర్పంచ్‌లకు శిక్షణ

బొబ్బిలి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎంపీడీవో పి.రవికుమార్ తెలిపారు. బొబ్బిలిలో మండలపరిషత్ కార్యాలయంలో బొబ్బిలి,బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాల మహిళా సర్పంచ్‌లకు గ్రామ స్వరాజ్ అభియాన్ ప్రణాళికపై మూడురోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డెంకాడ మండలానికి చెందిన టీవోటీ ఆర్‌ఎన్‌తులసి మాట్లాడుతూ సమర్థవంతంగా మహిళాసర్పంచ్‌లు రాణించి గ్రామాలఅభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రణాళికప్రకారం ముందుకు సాగితే గ్రామాలు అభివృద్ధి బాటన పయనిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

300 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

బొబ్బిలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి):బొబ్బిలి రైల్వేస్టేషన్ జంక్షన్‌లో ఏపీ విద్యార్థి జేఏసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం300 మంది విద్యార్థులకు ఉచిత కంటిపరీక్షలు నిర్వహించారు.విద్యార్థిజేఏసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి బీసపు సాయికిరణ్‌యాదవ్ ఆధ్వర్యంలో మాక్స్ విజన్ వైద్యసిబ్బంది సౌజన్యంతో తనిఖీలు నిర్వహించి మం దులు పంపిణీ చేశారు. పట్టణంలోని అన్ని విద్యాసంస్థల్లో నెల రోజుల పాటు ఉచిత కంటి వైద్యశిబిరాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

కనీస వేతనం ఇవ్వండి

రాజాం రూరల్, జులై2 (ఆంధ్రజ్యోతి): మెప్మా విభాగంలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్లకు (ఆర్పీ) రూ.26 వేలు కనీస వేతనం అములు చేయాలని ఆర్పీల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఆదిలక్ష్మి, ధనలక్ష్మి కోరారు. ఈ మేరకు రాజాం మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడుకు బుధవారం వినతిపత్రం అందజేశారు.

ఏజీపీగా రమణమూర్తి

శృంగవరపుకోట రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): ఎస్.కోట జూనియర్ సివిల్‌కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపీ)గా టీవీ రమణమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో న్యాయాధికారి కనకలక్ష్మి, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విజన్-2047పై సమీక్ష

భోగాపురం, జూలై2 (ఆంధ్రజ్యోతి): ముంజేరులోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే లోకం నాగమాధవి నియోజకవర్గ అధికారులతో విజన్-2047పై సమీక్షించారు. ఈసందర్భంగా చంద్రబాబు, పవన్‌కల్యాణ్ విజన్ 2047 కార్యక్రమానికి అనుగుణంగా నియోజకవర్గం అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు.

భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 34.0
కనిష్ఠం : 26.0

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
1
గురువారం 3 జూలై 2025

చినరంగనిపాలెం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న కలెక్టర్ నాగరాణి

తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలో చినరంగనిపాలెం మునిసిపల్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి క్లాస్ రూమ్‌కి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. బెంచీపై కూర్చుని పిల్లలతో ముచ్చటించారు. బాగా చదువుకుంటున్నారా ? పాఠాలు అర్థమవుతున్నాయా? అని అడిగారు.. తల్లిదండ్రులకు మీపై ఎన్నో ఆశలు ఉంటాయి. వాటిని నెరవేర్చే బాధ్యత మీపై ఉందన్నారు. మధ్యాహ్న భోజన పదార్థాలను పరిశీలించారు. భోజనం రుచిగా ఉంటుందా అని పిల్లలను అడిగారు. పిల్లలకు భోజనాన్ని స్వయంగా కలెక్టర్ వడ్డించి రుచి చూశారు. పిల్లలకు పెట్టే ఆహారంలో ఎటువంటి తేడా వచ్చినా ఉపేక్షించేది లేదని, మెనూ ప్రకారం అన్నీ తయారు చేసి పెట్టాలని ఎండీఎం వర్కర్లను ఆదేశించారు. ఎంఈవో శ్రీనివాస్, హెచ్‌ఎం వెంకట్రావు ఉన్నారు.

డీఎస్పీకి ప్రసంశాపత్రం అందిస్తున్న ఎస్పీ నయీం

పుష్కరాలకు 64 స్నానాల రేవుల గుర్తింపు

ఎస్పీ నయీం అస్మి

నరసాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి):గోదావరి పుష్కరాలకు జిల్లాలో 64 స్నానాల రేవులు అనుకూలమని గుర్తించి ప్రభుత్వానికి నివేదించినట్లు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి చెప్పారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పుష్కరాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ రహదారులు గుర్తించామన్నారు. జిల్లావ్యాప్తంగా 1400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఇప్పటికే 400 కెమెరాలను ఏర్పాటు చేశాం. పట్టణ ప్రాంతాల్లోనే అత్యధిక కెమెరాలు పెడతాం. జిల్లాలో త్వరలో పెట్రోలింగ్ వాహనాలను ప్రవేశపెడుతున్నామని తరుచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. నరసాపురం మండలం నవరసపురం గ్రామంలో గతేడాది కోడి పందాలపై దాడి చేసి పెద్ద మొత్తంలో నగదు, కోళ్లను స్వాధీనం చేసుకున్న డీఎస్పీతో పాటు పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. ఆడిషనల్ ఎస్పీ భీమారావు, సీఐలు యాదగిరి, దుర్గాప్రసాద్, ఎస్సైలు ముత్యాల రావు, నాగలక్ష్మి, వాసు, వెంకట సురేష్ పాల్గొన్నారు.

బియ్యపుతిప్ప హార్బర్ స్థలాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

ఫిషింగ్ ల్యాండా ? హార్బరా ?

బియ్యపుతిప్పలో కేంద్ర బృందం పర్యటన

నరసాపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): బియ్యపుతిప్పలో హార్బర్‌కు కేటాయించిన స్థలాన్ని బుధవారం సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కోస్టల్ ఇంజనీరింగ్ ఫర్ ఫిషరీస్ బృందం సందర్శించింది. చీఫ్ ఇంజనీర్ బెల్లియప్ప ఆధ్వర్యంలో బెంగళూరు నుంచి విచ్చేసిన బృందం గతంలో శంకుస్థాపన చేసిన స్థలం, గోదావరి ప్రవాహం, మట్టి నమూనాలను పరిశీలించింది. గతంలో ప్రతిపాదించిన ఫిషింగ్‌ల్యాండ్, డిజైన్ మార్చి ప్రతిపాదించిన కార్గో హార్బర్ రెండు డిజైన్లను స్థానిక మత్స్యశాఖ అధికారులు బృందానికి చూపించారు. చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ గతంలో ఈ స్థలంలో రూ.13.50 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు ప్రతిపాదించారని అధ్యయనం చేసి అనుమతించామన్నారు. తరువాత డిజైన్ మార్చి కార్గో హార్బర్‌గా మార్చారన్నారు. ఈ స్థలంలో ఏ నిర్మాణం చేపట్టాలన్న దానిపై ప్రభుత్వం నివేదిక కోరిందని అందుకే సర్వే చేశామన్నారు.బృందంలో డిప్యూటీ డైరెక్టర్ గోపాలకృష్ణ, టీడీపీ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, మత్స్యశాఖ సహకార సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏడీఈ దినేష్‌కుమార్, వసంతరావు, మత్స్యశాఖ అధికారి భారతి,వాతాడి ఉమ పాల్గొన్నారు.

రూ.38.16 లక్షలకు మార్కెట్ పాట

నరసాపురం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):ఎట్టకేలకు నరసాపురం మునిసిపల్ మార్కెట్ పాట ఖరారైంది. బుధవారం మునిసిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన పాటలో నలుగురు ధరావత్తు కట్టి పాల్గొన్నారు. ప్రారంభ ధర రూ.37 లక్షలుగా నిర్ణయించారు. ప్రారంభ ధర కంటే రూ.1.16 లక్షల హెచ్చు మొత్తానికి రూ.38.16 లక్షలకు గంటా దుర్గాభవాని పాడుకున్నారు. మిగిలిన వారెవ్వరూ ఆసక్తి చూపించలేదు. గతంలో ఇదే పాటదారుడు రూ.25 లక్షలకు పాడారు. గురువారం కౌన్సిల్ సమావేశంలో దీనిపై ఏ నిర్ణయం తీసుకుంటారోన్నది ఆసక్తికరంగా మారింది.

ప్రాణాలు పోతున్నా పట్టదా ?

అధ్వాన్నంగా సర్వీసు రోడ్డు

నత్తనడకన ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు

ఇరు వైపులా సర్వీసు రోడ్లలో నరకం చూస్తున్న ప్రయాణికులు

గోతుల్లో పడి ఇప్పటి వరకు నలుగురు మృత్యువాత

తణుకు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారిపై ఉండ్రాజవరం జంక్షన్ మృత్యు కూడలిలా మారింది.. ఇక్కడ నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిత్యం ప్రయాణికులు ఈ రోడ్డులో నరకం చూస్తున్నారు. సుమారు కిలోమీటరు మేర వంతెనకు ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డు గోతులు పడి వర్షం నీటితో నిండిపోయాయి. గోతుల్లోపడి ఇప్పటివరకూ నలుగురు ప్రాణాలు కోల్పోయారు.. అనేకమంది గాయాల పాలయ్యారు. ఇంత జరుగుతున్నా నిర్మాణ సంస్థలు మాత్రం పనులను పూర్తి చేయడం లేదనే ఆందోళన వ్యక్తం అవుతోంది. ఉండ్రాజవరం జంక్షన్, తేతలి వైజంక్షన్‌లలో ఫ్లైఓవర్ నిర్మాణానికి 2022లో అప్పటి కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. వీటితోపాటు ప్రారంభించిన రాజమహేంద్రవరం మోరంపూడి వద్ద ఫ్లయ్ ఓవర్ నిర్మాణం పూర్తయి వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ఇక్కడ మాత్రం వంతెన నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. వంతెనకు ఇరవైపులా రోడ్లు గోతులు పడి ప్రయాణాలకు తీవ్ర ఇబ్బందిగా వున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డులో నిత్యం ఇటు రావులపాలెం, పెరవలి నుంచి అటు తాడేపల్లి గూడెం, ఏలూరు తదితర ప్రాంతాల నుంచి వందలాది వాహనాలతో ప్రయాణాలు సాగిస్తారు. వీటితో పాటు నిత్యం వివిధ ప్రైవేట్ పాఠశాలల బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తారు. ఈ వంతెన వద్ద రోడ్లు పూర్తిగా ధ్వంసమైపోవడంతో పాటు గోతులు పడ్డాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మాణం ఎలా వున్న కనీసం రోడ్డుపై గోతులనైనా పూడ్చాలని కోరుతున్నారు.

నలుగురు బలి

తణుకు జాతీయ రహదారిపై ఉండ్రాజవరం జంక్షన్ వద్ద వంతెన నిర్మాణం చేట్టిన 2022 నుంచి ఇప్పటి వరకూ జంక్షన్‌లో ప్రమాదాల కారణంగా నలుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. గతేడాది ఇద్దరు మృతి చెందగా ఈ ఏడాది మార్చి నెలలో ఒకరు చనిపోయారు. ఈ నెల 1వ తేదీన గోతుల్లో గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. గోతుల్లో పడి రోజూ అనేక మంది గాయాల పాలవుతున్నారు.

అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించినా..

వంతెన నిర్మాణంలో అలసత్వం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేయాలని గత ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అయినా నిర్మాణ పనులు మాత్రం ముందుకు కదలని పరిస్థితి ఏర్పడిందని నాయకులు పేర్కొంటున్నారు. దీనిపై వివరణ తీసుకునేందుకు రాజమండ్రిలో వుండే జాతీయ రహదారుల నిర్మాణ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు ఫోన్ చేసినా స్పందించలేదు.

బ్రిడ్జి వద్ద పరిస్థితి పరిశీలించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి

ఇంత నిర్లక్ష్యం తగదు

జాతీయ రహదారి అధికారులు, కాంట్రాక్టరుపై ఎమ్మెల్యే ఆరిమిల్లి ఆగ్రహం

తణుకు, జూలై 2(ఆంధ్రజ్యోతి):"సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా పనులు చేస్తూనే ఉంటారా.. మీ నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోతున్నాయి.. ఎందరో గాయాలవుతున్నారు... ఇంకా ఎంతమంది ప్రాణాలు కోల్పోవాలి..? మీ నిర్వాకం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తున్నది. కనీసం మానవత్వం లేకుండా చేస్తే ఎలా..? అంటూ బ్రిడ్జి నిర్మాణ పనులపై జాతీయ రహదారి అధికారులు, కాంట్రాక్టరుపై ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతంలో పరిస్థితిని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. సర్వీసు రోడ్డు అధ్వాన్నంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద గోతుల్లో వాహనదారులు పడుతున్న ఇబ్బందులను చూశారు. సర్వీసు రోడ్లకు మరమ్మతులు చేయాలని హైవే అధికారులను కోరారు. ప్రస్తుతం వర్షాలు పడటం వల్ల వాహనాలు జారి పడిపోతున్నారని, ఇది ఏ మాత్రం మంచిది కాదన్నారు. మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్‌తో తాత్కాలిక ఏర్పాట్లుకు సంబంధించి మాట్లాడారు.

పాత ఫీజులే..

ఇంజనీరింగ్ కళాశాలకు కనిష్ట ఫీజు రూ.43 వేలు

జిల్లాలో రెండు కాలేజీలకు రూ.1.05 లక్షలు

వైసీపీ హయాంలో రెండు కళాశాలల్లో భారీ కోత

(భీమవరం-ఆంధ్రజ్యోతి):ఇంజనీరింగ్ కళాశాలలకు మళ్లీ పాత ఫీజులనే ప్రభుత్వం ఖరారు చేసింది. ఇప్పటికీ వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాలే కళాశాలలను వెంటాడుతున్నాయి. అప్పట్లో మొత్తం ఫీజును ప్రభుత్వమే చెల్లిస్తుందంటూ గొప్పగా ప్రకటించారు. ఫీజుల్లో కోత పెట్టారు. గరిష్ట ఫీజును రూ. 73 వేలకు కుదించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గరిష్ఠ ఫీజు రూ.1.05 లక్షలకు పెంచారు. కనిష్ట ఫీజును రూ. 43 వేలుగా నిర్ధారించారు. భీమవరంలోని రెండు ఇంజనీరింగ్ కళాశాలలు గరిష్ట ఫీజును దక్కించుకున్నాయి. తాడేపల్లి గూడెంలో ఓ కళాశాలకు మాత్రం కనిష్ట ఫీజునే ఖరారు చేశారు. గతంలో అదే కళాశాలకు రూ. 95 వేలు ఫీజు ఉండేది. వైసీపీ హయాంలో కోర్టును ఆశ్రయించారని ఫీజులో కోత విధించారు. కనిష్ట స్థాయికి తగ్గించేశారు. కూటమి ప్రభుత్వంలో ఫీజులు పెంచినప్పటికీ తాడేపల్లిగూడెం కళాశాలకు వర్తించలేదు. వైసీపీ హయాంలో విధించిన నిబంధనల ఆధారంగా సదరు కళాశాలకు నష్టం జరిగింది. కొత్తగా కమిటీ వేస్తేనే మళ్లీ పెంపు సాధ్యమవుతుంది. అంతవరకు గత ఏడాది కూటమి ప్రభుత్వం పెంచిన ఫీజులనే వర్తింపచేశారు. దాంతో జిల్లాలోని రెండు కళాశాలలకు మళ్లీ నష్టం వాటిల్లింది.

మేనేజ్‌మెంట్ కోటాపై ప్రభావం

ప్రభుత్వం నిర్ధారించిన ఫీజుకు మూడు రెట్లు మేనేజ్‌మెంట్ కోటాలో నిర్ధారించారు. తక్కువ ఫీజులు ఉన్న కళాశాలలకు మేనేజ్‌మెంట్ కోటాలోనూ నష్టం జరుగుతోందంటూ యాజమాన్యాలు ఘొల్లుమంటున్నాయి. వాస్తవానికి ఈ ఏడాది మేనేజ్‌మెంట్ సీట్లకు డిమాండ్ నెలకొంది. జిల్లాలోని అన్ని కళాశాలల్లోనూ మేనేజ్‌మెంట్ కోటా భర్తీ అయిపోయాయి. ఎప్పటిలాగే సీఎస్‌ఈ,ఏఐ, ఇతర కంప్యూటర్ ఆధారిత కోర్సుల్లో చేరేందుకు

- మిగతా 4లో..

మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

H.M.O.P.No: 139 of 2024

Between :

పిటిషనర్ : తోట @ పంజా రోహిత

And

రెస్పాండెంట్ : పంజా లక్ష్మీ ప్రసన్న కృష్ణ సుధీర్

రెస్పాండెంట్ అడ్రసు:

పంజా లక్ష్మీ ప్రసన్న కృష్ణ సుధీర్, S/o. రామశ్రీ నాగేశ్వర రావు, వయస్సు: 33 సం.లు, **R/o.** ఫ్రూట్స్ షాపు, నవుడూరు జంక్షన్, కొణితివాడ రోడ్, వీరవాసరం-పిన్ కోడ్ : 534245.

పై నంబరు పిటీషన్ కి సంబంధించి రెస్పాండెంట్ అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారా నేరుగా అలాగే రిజిస్టర్ పోస్టు ద్వారా వంపిన పిటిషన్ నోటీసులు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా తప్పించుకొనుచూ కాలయాపన చేస్తున్నారు. కావున పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసులు ఇవ్వడమైనది. కావున సదరు రెస్పాండెంట్ ది.30-07-2025 సంవత్సరం తేదీన ఉదయం గం.10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక వారి న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను, లేనియెడల సదరు రెస్పాండెంట్ పరోక్షమందు (Ex-Parte గా) పై పిటిషన్ తీర్మానించబడును.

మట్టా చంద్ర శేఖర బాబు,
బోడ సత్య నాగ మంజిత్,
న్యాయవాదులు, భీమవరం,
Place: భీమవరం,
Date: 03-07-2025
Ph: 99899 28115.

రైతుల ఖాతాలకు ధాన్యం సొమ్ములు

జిల్లాలో రూ.112 కోట్ల బకాయిలు చెల్లింపు

మరో రూ.182 కోట్ల పెండింగ్

(భీమవరం-ఆంధ్రజ్యోతి): రైతులకు కాస్త ఊరట లభించింది. ప్రభుత్వం ధాన్యం బకాయిలను చెల్లించింది. జిల్లాలో రైతులకు తాజాగా రూ. 112 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. మరో రూ.182 కోట్లు చెల్లించాల్సి ఉంది. దాదాపు 75 రోజుల తరువాత బకాయిలను చెల్లించడంతో రైతులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. జిల్లాలో గడచిన రబీకి సంబంధించి 7.40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే రూ. 1400 కోట్లు మేర చెల్లించారు. మరో రూ. 284 కోట్లు బకాయి పడింది. గతేడాది కంటే లక్ష టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు చేశారు. గడచిన అంచనాల ఆధారంగా ప్రభుత్వం సొమ్ములను సిద్ధం చేసుకుంది. జిల్లాలో 6.40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినంత వరకు 24 గంటల వ్యవధిలోనే రైతులకు సొమ్ములు చెల్లించారు. అంచనాలకు మించి ధాన్యం ఉత్పత్తి కావడంతో పౌర సరఫరాల కార్పొరేషన్ లెక్క తప్పింది. ప్రభుత్వం సకాలంలో సొమ్ములను సమకూర్చలేకపోయింది. కొద్ది మొత్తంలోనే పౌర సరఫరాల కార్పొరేషన్ చతికిల పడింది. తాజాఆ రూ.112 కోట్లు జమ చేశారు. మిగిలిన సొమ్ముల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలలు బంద్

ఉచిత సీట్లపై ఫీజు నిర్ధారించాలంటూ డిమాండ్

(భీమవరం-ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు గురువారం బంద్ ప్రకటించాయి. ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్లు కేటాయిస్తోంది. ఫీజు నిర్ధారణ చేయలేదంటూ యాజమాన్యాలు వ్యతిరేకత ప్రదర్శిస్తున్నాయి. గత తెలుగుదేశం ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీట్లు కేటాయించేవారు. ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్లు పొందిన విద్యార్థులకు ప్రభుత్వం రూ.18 వేలు చెల్లించేది. వైసీపీ ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ సీట్లను రద్దు చేశారు ఉచిత సీట్ల విధానాన్ని పక్కన పెట్టేశారు. చివరి రెండు సంవత్సరాల్లో మళ్లీ ప్రైవేటు విద్యా సంస్థల్లో ఉచిత సీట్లు కేటాయించారు. అమ్మఒడి పథకం సొమ్ము నుంచి ఫీజులు వసూలు చేసుకోవాలని అప్పటి ప్రభుత్వం స్పష్టం చేసింది. విద్యార్థులు తల్లిదండ్రులు మాత్రం పాఠశాలలకు ఫీజులు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యథాతథంగా ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుందని ఆశించారు. జిల్లాలో తొలి విడతగా 912 సీట్లు కేటాయించారు. యాజమాన్యాలు చేర్చుకోవడానికి వ్యతిరేకించాయి. మలి విడతో మరో 345 సీట్లు కేటాయించారు.అయితే ప్రభుత్వం ఫీజును నిర్ధారించాలంటూ యాజమాన్యాలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. తల్లికి వందనం సొమ్ములనే మళ్లీ వసూలు చేసుకునే విధానం వస్తుందంటూ ప్రైవేటు యాజమాన్యాలకు సంకేతాలు అందాయి. దాంతో తమ పాఠశాలల్లో ఉచిత సీట్లకు ఫీజు రాదని యాజమాన్యాలు ఒక నిర్ణయానికి వచ్చాయి. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గురువారం బంద్‌కు నిర్ణయించాయి. జిల్లాలో 439 ప్రైవేటు పాఠశాలలున్నాయి. గురువారం అవి మూతపడనున్నాయి.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746
CUB TRUST AND EXCELLENCE SINCE 1904

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నెం.1) శ్రీ సింహాద్రి వెంకట నరసింహా రావు, తండ్రి శ్రీ పాండు రంగా రావు, డి.నం.15-137-1, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి - **534281, నెం.2)** శ్రీమతి సింహాద్రి జల దుర్గ, భర్త సింహాద్రి వెంకట నరసింహా రావు, డి.నం.15-137-1, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి - **534281** నుండి **21-05-2025** నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి **20-05-2025** నాటికి **రూ. 1,22,77,478/- (రూపాయలు ఒక కోటి ఇరవై రెండు లక్షల డెబ్బై ఏడు వేల నాలుగు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే)** లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద **సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్**కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తి
షెడ్యూలు-A : (శ్రీ సింహాద్రి వెంకట నరసింహా రావు, తండ్రి పాండు రంగా రావుకి చెందిన ఆస్తి)

పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు సబ్ రిజిస్ట్రీ, మొగల్తూరు మండలం, మొగల్తూరు గ్రామ పంచాయతీ, మొగల్తూరు గ్రామం, పంచాయతీ బ్లాక్ నం. 15, ఆర్.ఎస్ నం. 501/9లో అసెస్మెంట్ నం. 2229 మరియు డి.నం. 15-6 గల దానిలో ఆస్‌బెస్టాస్ షీట్ షెడ్ మరియు ఎ. 2.86 లో నుండి ఎ.0.50 సెంట్లలో ఎ. 0.10 సెంట్లు లేదా 484 చ.గజాల విస్తీర్ణ స్థలం యావత్తు. సరిహద్దులు: తూర్పు: క్షత్రి మోతీరామ్ సింగ్ బ్రదర్స్ వగైరా, దక్షిణం: కోనయ్య కోడు (రోడ్), పశ్చిమం: గొల్లట సైట్, ఉత్తరం: కట్టోజు సురేష్ బాబు మరియు కట్టోజు లీలా కామకాశి స్థలాలు.

రిజర్వు ధర: రూ. 30,00,000/-
(రూపాయలు ముప్పై లక్షలు మాత్రమే)

షెడ్యూలు-B : (శ్రీ సింహాద్రి వెంకట నరసింహా రావు, తండ్రి పాండు రంగా రావుకి చెందిన ఆస్తి)

పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు సబ్ రిజిస్ట్రీ, మొగల్తూరు మండలం, మొగల్తూరు గ్రామ పంచాయతీ, మొగల్తూరు గ్రామం, డి.నం. 15-137 సమీపాన ఆర్.ఎస్ నం. 501/9లో ఎ. 2.86 సెంట్లలో నుండి ఎ.0.10 సెంట్లలో ఎ. 0.05 సెంట్లు లేదా 242 చ.గజాల విస్తీర్ణ స్థలం యావత్తు. సరిహద్దులు: తూర్పు: తోట లింగేశ్వర రావు, కేసరి నాగ బాబు స్థలం, పశ్చిమం: అనంతపల్లి ఫణీంద్ర రామ వెంకట సుబ్బారావు మరియు ఇతరుల స్థలం, ఉత్తరం: సింహాద్రి జలదుర్గ స్థలాలు, దక్షిణం: దార్ల ఈశ్వరమ్మ స్థలం.

రిజర్వు ధర: రూ. 14,00,000/-
(రూపాయలు పద్నాలుగు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది:	ప్రదేశం
25-07-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, భీమవరం శాఖ, శాంతి నివాస్, 17-2-50, రెస్ట్ హౌస్ రోడ్, భీమవరం, పశ్చిమ గోదావరి - 534201. టెలిఫోన్ నం.:08816-230280, సెల్ నం.9397121831

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. **2.** కాగోరు బిడ్డర్లు **ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, భీమవరం శాఖ,** శాంతి నివాస్, 17-2-50, రెస్ట్ హౌస్ రోడ్, భీమవరం, పశ్చిమ గోదావరి - 534201 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. **3.** కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను **"సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్"** పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన **మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్** వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. **4.** ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు **టెలిఫోన్ నం.:08816-230280, సెల్ నం.9397121831**లను సంప్రదించవచ్చును. **5.** ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. **6.** ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన **మ.01.00 గం.కు** కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. **7.** గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన **వెంటనే** అమ్మకం మొత్తంలో **25% (చెల్లించిన బయానా కలిపి)** చెల్లించాలి మరియు మిగిలిన **75%** మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి **15 రోజులలోగా** చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన **25%** మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. **8.** ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. **9.** చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. **10.** ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. **11.** ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : **01.07.2025** అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, **CIN** - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

వైభవంగా జగన్నాథ రథోత్సవం

హరేరామ, హరేరామ...హరే కృష్ణ, హరే కృష్ణ నామస్మరణతో భీమవరం మారుమోగింది..ఇస్కాన్ ఆధ్వర్యంలో బుధవారం గునుపూడిలోని సోమేశ్వర స్వామి ఆలయం నుంచి జగన్నాథ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. పూలు చల్లుతూ భజనలు చేస్తూ భక్తులు రథయాత్రలో పాల్గొన్నారు.. -2లో

సుపరిపాలనలో తొలి అడుగు

తెలుగుదేశం పార్టీ చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రారంభమయ్యాయి. పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు.పాలకొల్లు రూరల్ మండలంలో మంత్రి నిమ్మల రామానాయుడు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఏడాది కూటమి పాలన ఎలా ఉందని అడిగారు. -4లో

జాతీయ రహదారిపై లారీల బీభత్సం 3 కాల్వలోకి స్కూల్ బస్సు

మావుళ్లమ్మకు గజమాల బహూకరణ

భీమవరంటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మావుళ్లమ్మ అమ్మవారికి వైజాగ్‌కు చెందిన ఈమని సూర్యసంపత్ భారీ గజమాల సమర్పించారు. వీరికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొప్పేశ్వరరావు పూజలు చేసి ఆశీర్వచనం చేశారు. సమర్పించిన గజమాలను అమ్మవారికి అలంకరన చేశారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ వీరికి ప్రసాదాలు అందించారు.

శాకాంబరి అలంకరణల్లో వారాహి, కనకదుర్గాంబ అమ్మవార్లు

శాకాంబరిగా వారాహి, కనకదుర్గాంబ

పెనుమంట్ర/ఏలూరు కార్పొరేషన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పెనుమంట్ర మండలం మల్లిపూడిలోని వారాహి నవరాత్రులు పురస్కరించుకుని ఏడో రోజు బుధవారం వారాహి అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు. అర్చకులు వారణాశి, రామలింగ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తులు పంచామృత అభిషేకాలు, సహస్ర నామార్చన పూజలు నిర్వహించారు. అనంతరం పలు రకాలు పండ్లు, కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. పసుపు కుంకుమ సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించినట్టు ఆలయ నిర్వాహకులు గుడిమెట్ల సాయిబాబారెడ్డి, కార్తీక్ రెడ్డి తెలిపారు. ఏలూరు బావిశెట్టివారిపేటలోని కనకదుర్గాంబ అమ్మవారి ఆలయంలో వారాహి నవరాత్రుల సందర్భంగా బుధవారం వారాహిదేవిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు వారాహి దేవి అలంకరణలో ఉన్న కనకదుర్గాంబను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో సి.హెచ్.చిననాగేశ్వరరావు, సిబ్బంది భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు.

తీర్థ యాత్రల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎం గిరిధర్‌కుమార్

ఆషాఢం యాత్ర స్పెషల్ బస్సులు

తణుకు, జూలై 2(ఆంధ్రజ్యోతి): పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురం డిపోల నుంచి ఆషాఢ మాసంలో పలు దేవాలయాల యాత్రకు ప్రత్యేక బస్సులు నడుపనున్నారు. ఈ మేరకు ఆయా తీర్థ యాత్రలకు సంబంధించిన టిక్కెట్ ధరలను అధికారులు ప్రకటించారు. భక్తుల సౌకర్యార్థం ముందుగా అన్ని డిపోల నుంచి ఒక్కొక్క బస్సు చొప్పున ఏర్పాటు చేశారు. భక్తుల సంఖ్య పెరిగితే మరిన్ని బస్సులు నడిపేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తుంది. షట్ షణ్ముఖ-రామేశ్వరంతో పాటు అరుణాచలం యాత్రకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

యాత్ర ఇలా : షట్ షణ్ముఖ-రామేశ్వరం యాత్రలో భాగంగా భువనేశ్వర్, పూరీ, కోణార్క్, అరసవిల్లి శ్రీకూర్మం పుణ్యక్షేత్రాలకు పూరీ యాత్ర స్పెషల్ సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ధర రూ.3,500, శ్రీకాళహస్తి, తిరుత్తణి, కంచి స్వామిమలై, పూజచోమలై, మధురై, త్రిపురకుండ్రమ్, రామేశ్వరం, తిరుచందూర్, కన్యాకుమారి, పళణి, తిరువాణమలై, శ్రీపురం, కాణిపాకంల దర్శనం కోసం ఏడు రోజులు లగ్జరీ బస్సుకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి టిఫిన్‌తో కలిపి టికెట్ రూ.8వేలు అన్నారు. 35 మంది భక్తులు ఉంటే వారు కోరిన రోజు బస్సు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వివరాలకు 63042 10265 నంబరులో సంప్రదించాలని కోరారు.

8న అరుణాచలానికి ప్రత్యేక సర్వీసు

భీమవరంటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి ఈనెల పదో తేదీన పురస్కరించుకుని అరుణాచలానికి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసును నడుపుతున్నట్టు భీమవరం ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సురేష్ తెలిపారు. ఈనెల 8 మంగళవారం భీమవరం కొత్త బస్టాండ్ నుంచి రాత్రి ఏడు గంటలకు బయలు దేరి శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనాలు చేయించి గురుపౌర్ణమికి అరుణాచలం చేరుకుంటుందన్నారు. అక్కడ గిరి ప్రదక్షిణ, దర్శనాలు పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణంలో కంచి కామాక్షి అమ్మవారి దర్శనం, విష్ణు కంచి దర్శనం చేయించి 12వ తేదీ శనివారం భీమవరం చేరుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని, ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. టికెట్ ధర ఒక్కరికి రూ.3 వేలుగా నిర్ణయించామని, వివరాల కోసం 738292 24754, రిజర్వేషన్‌కు 96660 89036 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉప్పేరు మోడల్ స్కూల్లో పాఠాలు బోధిస్తున్న ఒకే ఉపాధ్యాయుడు

90 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు

కుక్కునూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):కుక్కునూరు మండలంలో ఒక పాఠశాలలో ఎంతమంది విద్యార్థులున్నా అందరికి ఒక్క ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల జరిగిన బదిలీల్లో దాదాపు 58మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయారు. ప్రస్తుతం 28 మంది మాత్రమే ఉన్నారు. ఉప్పేరు మోడల్ స్కూల్లో 90 మంది విద్యార్థులు ఉన్నారు. ఏడో తరగతి వరకు విద్యార్థులకు పాఠాలు బోధించాలి. ప్రస్తుతం ఆ పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారు. ఇదే పరిస్థితి మండలంలో ఉన్న పలు పాఠశాలల్లో ఉంది. ఉదయం విద్యార్థులకు హాజరువేసి విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచి మధ్యాహ్న భోజనం నిర్వహణ చేయడంతోనే ఉపాధ్యాయుడి సమయం గడిచిపోతుంది. పదుల సంఖ్యలో ఉన్న విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడే ఆరు సబ్జెక్టులు ఎలా బోధిస్తారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. బదిలీల సమయంలో ఇక్కడ పరిస్థితి ముందుగా అంచనా వేయక పోవడంతో పోస్టులన్నీ ఖాళీ అయిపోయాయి. ఈ ఏడాది విద్యార్థుల చదువులు ఎలా జరుగుతాయోనన్న ఆందోళన విద్యార్థుల తల్లిదండ్రుల్లో నెలకొంది. జిల్లా అధికారులు ఇప్పటికైనా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఉన్న చదువులు సజావుగా సాగేలా చూడాల్సిన అవసరం ఉంది.

ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ?

ద్వారకాతిరుమల కొండపై ఓ దుకాణంలో ప్లాస్టిక్ సంచులు

గణపవరంలో రోడ్డుపక్కన చెత్త

నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం

అవసరం మేరకు ఏ వస్తువును వాడినా అంత సమస్య ఉండదు. అది మితిమీరితేనే ఇబ్బందులు.. ప్లాస్టిక్ విషయంలోనూ ఇప్పుడు అదే జరుగుతోంది. సౌకర్యం కోసం తయారుచేసుకున్న ఈ పాలిథిన్.. ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా మారింది. ఏ వీధిలో చూసినా రంగురంగుల ప్లాస్టిక్ సంచులే దర్శనమిస్తున్నాయి. నేటి సమాజంలో ప్లాస్టిక్ లేని ఇళ్లు ఉండడం లేదు. మన జీవితంలో భాగమై.. మనతోనే జీవించే ప్లాస్టిక్ సంచులు మనకు మేలు చేస్తున్నట్టు పైకి కన్పిస్తున్నా.. ఇవి పర్యావరణానికి తీరని నష్టం కల్గిస్తున్నాయి. అధికారుల నామమాత్రపు దాడులతో ప్లాస్టిక్ నిషేధం అమలు అంతంత మాత్రంగానే ఉంది. ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన కోసం జూలై 3న.. 'నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం' సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

ద్వారకాతిరుమల/గణపవరం జూలై 2(ఆంధ్రజ్యోతి) :

రసాయనాలతో తయారైన ప్లాస్టిక్ సంచులు పర్యావరణానికి ముప్పుగా మారాయి. 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ ఎన్నేళ్లయినా భూమిలో కరిగిపోకుండా ఉండడం ప్రమాదకరంగా మారుతోంది. ఇవి భూమిలో కలిసిపోయేందుకు 700 నుంచి వెయ్యేళ్ల వరకు పడుతుంది. ఏటా మిగిలిపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలలో కేవలం 9 శాతం రీసైక్లింగ్ చేస్తుంటే మరో 13శాతం వ్యర్థాలను కాల్చివేస్తున్నారు. మిగిలినవి భూమిమీద పేరుకుపోతూ భవిష్యత్ తరాలకు చాలానష్టం చేకూరుస్తున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన కల్పించేందుకు వాడకాన్ని పూర్తిగా నిషేధించేలా ప్రజలను చైతన్యవంతులు చేయడమే 'అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం' ప్రధాన ఉద్దేశ్యం. ప్రపంచాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్న ఈ సంచులపై ప్రజలకు అవగాహన ఉన్నా.. వాటి నివారణ ఆచరణలో సాధ్యపడడం లేదు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ సంచితో ఇంటికి చేరుతున్నాడు. నగరాల్లో సగటున ఓ కుటుంబం రోజుకు ఏడు నుంచి తొమ్మిది పాలిథిన్ సంచులు వినియోగిస్తున్నారు. వాటిని పునర్వినియోగించే అవకాశం ఉండడం లేదు. పంట పొలాల్లో వాటిని పారేయడం వల్ల భూసారం తగ్గిపోతోంది.

ప్లాస్టిక్ నిషేధం అమలుకు దూరం

- పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నా విచ్చలవిడిగా వినియోగం
- అధికారుల తనిఖీలు నామమాత్రం

కొంతమంది పర్యావరణ వేత్తలు, పలు స్వచ్ఛంద సంస్థలు ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయం సూచిస్తున్నారు. పరిష్కారం చెప్పడమే కాకుండా ఆచరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. 1950 తర్వాతే మార్కెట్‌లోకి ప్లాస్టిక్ సంచులొచ్చాయి. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. కేంద్రం ఆదేశాలతో 2022 జూలై ఒకటి నుంచి ప్లాస్టిక్ నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

అధికారుల తనిఖీలు నామమాత్రం

మార్కెట్లలో, దుకాణాల్లో యథేచ్ఛగా ప్లాసిక్ కవర్లను వినియోగిస్తున్నారు. అప్పుడప్పుడు అధికారులు మెరుపుదాడులు జరిపి జరిమానాలు విధిస్తూ కొన్నిరోజులు హడావుడి చేస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో నిబంధనలు అమలు చేయడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్లాస్టిక్ మహమ్మారిని దశలవారీగా ప్రపంచం నుంచి తరిమికొట్టేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు.

ప్లాస్టిక్ వల్ల నష్టాలు ఇవీ..

- నదీ జలాల్లో ప్లాసిక్ చేరడంతో వీటిలో ఉండే హానికర రసాయనాలు నీటిలో కలిసే ప్రమాదం ఉంది. డ్రెయినేజీ సిస్టమ్‌లోకి ఈ ప్లాస్టిక్ వెళ్లి నీటి ద్వారా వచ్చే వ్యాధులకు కారణమవుతాయి.
- ప్లాస్టిక్ వల్ల నీరు భూమిలోకి ఇంకడం లేదు. దీనివల్ల భూతాపం పెరిగి పర్యావరణం దెబ్బతినే అవకాశం ఉంది.
- మైక్రోప్లాస్టిక్‌ను చేపలు, ఇతర జలచరాలు సముద్రజీవులు తినడం వల్ల వాటి శరీరంలో విషం చేరుతుంది, ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది.. ఈ విషం మనకూ ముప్పు కలిగిస్తుంది.
- ప్లాస్టిక్ కాలుష్యం వల్ల ఆవాసాలు, సహజ ప్రక్రియలు మారుతున్నాయి.
- వాతావరణ మార్పులకు అనుగుణంగా పర్యావరణ వ్యవస్థల సామర్థ్యం తగ్గిస్తోంది.

ఇవీ నిషేధం ..

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, అమ్మకం, వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది. 100 మైక్రాన్ల కంటే తక్కువ కలిగిన పీవీసీ బ్యానర్లు, బెలూన్లకు కట్టే ప్లాస్టిక్స్ స్టిక్స్, ధర్మాకోల్ అలంకరణ వస్తువులపై నిషేధం విధించిది. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల నిబంధనల ప్రకారం అలంకరణ కోసం వాడే ధర్మాకోల్, స్వీట్‌బాక్స్‌లు, ఆహ్వానపత్రికలు, ఇయర్‌బడ్స్, ప్లాస్టిక్ జెండాలు, ఐస్‌క్రీం పుల్లలు, ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, చెంచాలు, కవర్లు, బ్యానర్లు తదితరాలు వాడకూడదు.

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు..

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌కు బదులుగా బయోప్లాస్టిక్ సంచులు, పలు రంగులు, డిజైన్లలో లభించే కాగితపు సంచులు. రీసైక్లింగ్‌కు సులభమైనవి. జనపనార సంచులు, క్లాత్ బ్యాగులు, పాత బట్టలతో బ్యాగులు, కాన్వాస్‌తో తయారైన టోట్ బ్యాగ్స్, వెదురుసంచులు, ఇంకా పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలి.

శ్రీవారి క్షేత్రంలోనూ విచ్చలవిడిగా వాడకం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల గ్రామ, క్షేత్ర పరిసరాల్లో యథేచ్ఛగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. ఈవిధంగా విచ్చలవిడిగా ప్లాస్టిక్‌ను వాడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. దాదాపు దశాబ్ధకాలం క్రితం సైతం శ్రీవారి క్షేత్రంలో సంపూర్ణప్లాస్టిక్ నిషేధం అంటూ అధికారులు హడావుడి చేశారు. దుకాణదారులకు హెచ్చరికలు చేశారు. తనిఖీలు చేసి జరిమానాలు సైతం విధించారు. క్రమేపీ నిబంధనలను తుంగలోకి తొక్కేశారు. ప్రస్తుతం ఏ భక్తుని చేతిలో చూసినా క్యారీబ్యాగ్ కనిపిస్తోంది. కొండపైన దాదాపు అన్ని దుకాణాల్లోనూ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు. బాటిల్స్, కొండ దిగువన చిరువ్యాపారులు పండ్లు, నిమ్మకాయలు, జామకాయలు వంటి వాటిని ఈ కవర్ల ద్వారానే విక్రయిస్తున్నారు. అయినప్పటికీ అటు పంచాయతీ అధికారులు, ఇటు ఆలయ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.

ద్వారకాతిరుమల కొండపైకి వెళ్లే దారిలో..

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

ప్లాస్టిక్ వినియోగం, విక్రయాల ఉత్పత్తిపై నిఘా పెంచుతున్నాం. ఇప్పటికే మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్లాస్టిక్ నిషేధంపై తీర్మానం చేశాం. కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక మహాయజ్ఞంలా ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్నాం. గ్రామ, వార్డు, సచివాలయ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేస్తాం. ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం.

- బేబి శ్రీలక్ష్మి, ఎంపీడీవో, గణపవరం

నరసాపురం- భీమ వరంరోడ్డులో రథాన్ని లాగుతున్న భక్తులు

వైభవంగా జగన్నాథ రథోత్సవం

- ఆకట్టుకున్న రథం మార్గంలో వేసిన రంగవల్లులు

భీమవరంటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఇస్కాన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం గునుపూడిలోని పంచారామ క్షేత్రమైన గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయం వద్ద నుంచి జగన్నాథ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై జగన్నాథ, సుభద్ర, బలరాములతో ఆశీనులు అయ్యారు. అనంతరం హారతులు ఇచ్చి.. హరే రామ సంకీర్తన, మేళ తాళాలతో రథోత్సవం బయలు దేరింది. రథం బయలు దేరే మార్గంలో రంగులతో వేసిన రంగవల్లులు భక్తులను ఆకట్టుకున్నాయి. పూలను చల్లుతూ 'హరేరామ, హరే రామ, రామ రామ హరే హరే, హరే కృష్ణ, హరే కృష్ణ' అంటూ నామ స్మరణతో భజనలు చేస్తూ రథయాత్రను ముందుకు సాగించారు. చిరు జల్లులు కురుస్తున్నప్పటికీ భక్తులు భక్తి పారవశ్యంతో స్వామివారి రథంతో ముందుకు సాగారు. పట్టణంలోని పుర వీధుల మీదుగా జువ్వలపాలెం రోడ్డులోని ఏఎస్ఆర్ నగర్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం వరకు సాగింది. అక్కడ స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలు చేశారు. రథోత్సవానికి ఎక్కడా ఇబ్బందులు రాకుండా పోలీసు అధికారులు బందోబస్తును నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని భక్తులు అందించారు.

రథంపై ఉన్న జగన్నాథస్వామి ఆనందోత్సాహాలతో భక్తుల భజన

పరశురాముడిగా జగన్నాథుడు

ద్వారకాతిరుమల, జూలై 2(ఆంధ్రజ్యోతి): పరశురాముని అలంకరణలో జగన్నాథుడు బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఒక చేతిలో గొడ్డలిని, మరో చేతిలో కమండలాన్ని ధరించి ఉన్న పరశురామ అలంకరణ భక్తులను కనువిందు చేసింది. శ్రీవారి దత్తత దేవాలయమైన లక్ష్మీపురం ఆలయంలో జరుగుతున్న జగన్నాథ రథోత్సవాలను పురస్కరిం చుకుని పూరి క్షేత్రం నుంచి తెచ్చిన దారువిగ్రహాలు రోజుకో అలంకరణలో దర్శనమిస్తున్నాయి. బుధవారం పరశురామునిగా ఉన్న అలంకారాన్ని అధికసంఖ్యలో భక్తులు దర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

రేపు మొగల్లులో 'అల్లూరి' ధ్యాన మందిరం ప్రారంభం

- వర్చువల్‌గా ప్రారంభించనున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

యోగాసనంలో ఉన్న అల్లూరి విగ్రహం

మొగల్లులో సిద్ధమైన అల్లూరి సీతారామరాజు ధ్యాన మందిరం

పాలకోడేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : అల్లూరి సీతారామరాజు నడయాడిన పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం మొగల్లు గ్రామం మరోసారి కీర్తి ప్రతిష్ఠలు చాటేందుకు సిద్ధమైంది. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పురిటిగడ్డ మొగల్లులో ఆయన జ్ఞాపకాలను పదిలపరిచే విధంగా అల్లూరి సీతారామరాజు స్మారక మందిరం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ధ్యాన మందిర ప్రారంభోత్సవాన్ని ఒక వేడుకగా చేసేందుకు సిద్ధమయ్యారు. మొగల్లులో 2013లోనే పూర్ణానంద స్వామి సమక్షంలో ఆయన నడయాడిన ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు స్మారక మందిరం అప్పటి ట్రస్ట్ చైర్మన్ దివంగత పెన్మెత్స శ్రీరామరాజు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. కొన్ని అనివార్య కారణాల వల్ల మందిర నిర్మాణం ఆలస్యమైంది. గ్రామంలోని క్షత్రియ యువజన సంఘాల ఆధ్వర్యంలోనే జయంతి, వర్ధంతి సభలను నిర్వహిస్తూ వస్తున్నారు. మొగల్లు గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే పార్టీలకతీతంగా నాయకులు చెప్పుకుంటూ వస్తున్నారు. దీనిలో భాగంగానే అల్లూరి సీతారామరాజు క్షత్రియ సేవా సమితి నాయకులు, ట్రస్ట్ సభ్యులు అల్లూరి నడయాడిన ప్రాంతంలో ధ్యాన మందిరాన్ని నిర్మించేందుకు శ్రీకారం చుట్టి సుమారు 2022 నుంచి భవన నిర్మాణ పనులు తలపెట్టారు. ఆ భవన నిర్మాణంలో భాగంగా నాలుగు సెంట్ల స్థలాన్ని రాజమహేంద్రవరానికి చెందిన డీఎస్ఆర్ బాబు.. అల్లూరి సీతారామరాజు ట్రస్ట్‌కు అందించగా, ధ్యాన మందిరాన్ని నిర్మించేందుకు వీవీఆర్ వర్మ (వెర్టెక్స్ వర్మ) సహాయ సహకారాలతో రూ. 55లక్షలతో ఆ భవనాన్ని ట్రస్ట్ సభ్యులు నిర్మించారు.

వర్చువల్‌గా ధ్యాన మందిరం ప్రారంభం

అల్లూరి సీతారామరాజు 128వ జయంతి పురస్కరించుకుని మొగల్లు గ్రామంలో నిర్మించిన ధ్యాన మందిరాన్ని హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక నుంచి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ భవనాన్ని ప్రారంభించనున్నారు. అదే రోజున చుట్టుపక్కల గ్రామాల క్షత్రియ యువజన సంఘాలు, మొగల్లు గ్రామస్థులు, పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామంలో పండుగ వాతావరణంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ధ్యాన మందిరంలో మరిన్ని సేవలు

క్షత్రియ కార్పొరేషన్ ద్వారా గ్రామంలో నిర్మించిన ధ్యాన మందిరంలో అల్లూరి సీతారామరాజు పేరును రాబోయే తరానికి తెలిసే విధంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది ఆగస్టు 15న స్థలాన్ని అందించిన రాజమహేంద్రవరానికి చెందిన డీఎస్ఆర్ బాబు, భవన నిర్మాణానికి చేయూతనందించిన వెర్టెక్స్ వర్మతోపాటు ఆ గ్రామంలోని మరికొంత మందికి, క్షత్రియ సేవా సమితి సభ్యులను ఘనంగా సత్కరిస్తామని సేవా సమితి రాష్ట్ర చైర్మన్ డి.శ్రీనివాసరాజు తెలిపారు.

ఎస్‌సీఈఆర్‌టీకి చేరిన యూపీ స్కూళ్ల డీగ్రేడ్ ఫైలు

ఉన్నతాధికారుల ఆదేశాలతో నివేదిక పంపిన జిల్లా అధికారులు

ముదినేపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని యూపీ పాఠశాలల స్థాయి తగ్గించి బేసిక్ ప్రైమరీ పాఠశాలలుగా మార్పు చేసిన వ్యవహారం చివరికి రాష్ట్ర విద్యా పరిశోధనా మండలికి చేరింది. మండలంలోని తొమ్మిది మండల పరిషత్తు అప్పర్ ప్రైమరీ పాఠశాలలను డీగ్రేడ్ చేయడంపై వివాదం చెలరేగడంతో ఈ అంశాలను పరిశీలించేందుకు పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. మండలంలోని అన్ని యూపీ పాఠశాలలను బేసిక్ ప్రైమరీ పాఠశాలలుగా మార్పు చేయడంపై బుధవారం ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు జిల్లా విద్యాశాఖాధికారిని పూర్తిస్థాయి నివేదిక కోరారు. కలెక్టర్ ఆదేశాలతో మండలంలో డీగ్రేడ్ అయిన యూపీ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశాల తీర్మానాలను పంపాలని ఎస్‌సీఈఆర్‌టీ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి ఆదేశించారు. తాజాగా తల్లిదండ్రులు, ఎస్ఎంసీ కమిటీల నుంచి సేకరించిన అభిప్రాయాలు, సమావేశాల తీర్మానాలకు సంబంధించిన నివేదికలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులు రాష్ట్ర కార్యాలయానికి పంపారు. డీ గ్రేడ్ అయిన యూపీ పాఠశాలల విద్యార్థులు 6, 7, 8 తరగతులు చదివేందుకు ఎంత దూరంలో ఉన్న జడ్పీ హైస్కూళ్లకు వెళ్లాలి, విద్యార్థుల సంఖ్యతో కూడిన సమగ్ర నివేదికను కూడా అడిషనల్ డైరెక్టర్ కోరగా అన్ని వివరాలతో కూడిన నివేదికను డీఈవో పంపినట్లు తెలిసింది.

జూలైలో 'మే' పుష్పాలు

ఆకివీడు, జూలై 2(ఆంధ్రజ్యోతి): మే పుష్పాలు జూలై మాసంలో వికసించాయి. స్థానిక శాంతినగర్‌లో నివశిస్తున్న టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం ఉమా నివాసంలో బుధవారం మే పుష్పాలు వికసించి కనిపించాయి. చుట్టుపక్కల జనం వాటిని ఆసక్తిగా తిలకించారు.

విజయ దుర్గాదేవి ఆషాఢ మాసోత్సవాలకు ఏర్పాట్లు

ముదినేపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం దేవపూడి గ్రామంలో వున్న విజయ దుర్గాదేవి ఆలయంలో ఆషాఢ మాసోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి భగవాన్‌దాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5న అమ్మవారికి శాకంబరీ దేవి అలంకరణ, 6న ఆషాఢ సారె సమర్పణ, అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు చావలి సత్యసాయిబాబా శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అలంకరణలు చేస్తారని తెలిపారు.

గొల్లలకోడేరులో ధర్నా చేస్తున్న ఆక్వా రైతులు

ఎలక్ట్రికల్ కాటా మోసాలను నివారించాలి

పాలకోడేరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):ఎలక్ట్రికల్ కాటాలతో రైతులను దళారులు మోసం చేస్తున్నారంటూ జిల్లాలోని ఆక్వా రైతులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. గొల్లలకోడేరులో ఆక్వా రైతుల సంఘ సమావేశం బుధవారం పశ్చిమ గోదావరి ఫ్రాన్స్ ఫార్మర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాటా మోసాలను వివరిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఫ్రాన్స్ ఫార్మ ర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు ఎన్.జగపతిరాజు, సుబ్బరాజులు మాట్లాడుతూ అసలే ఆక్వా రైతులు వైరస్, వివిధ రోగాలతో ఇబ్బందులు పడుతూ నష్టాల బారినపడుతున్నామన్నారు. ఆక్వా సాగు చేస్తున్నా పెట్టుబడులు రాక నానా ఇబ్బందులు పడుతున్న తరుణంలో దళారులు ఎలక్ట్రికల్ కాటాలతో మోసం చేస్తూ రొయ్య రైతులను మరిన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. టన్నుకు 60 కేజీలు నష్టపోయేలా ఎలక్ట్రికల్ కాటాలను ట్యాంపరింగ్ చేస్తూ రొయ్య రైతు నడ్డి విరుస్తున్నారన్నారు. రొయ్య రైతులకు న్యాయం చేసేలా తూనికలు, కొలతల అధికారులు ఎలక్ట్రికల్ కాటాలకు ఎటువంటి ట్యాంపరింగ్ చేయకుండా ఉండేలా చర్యలు చేపట్టినప్పుడే రొయ్య రైతు బాగుపడతారన్నారు. జిల్లా ఆక్వా సంఘ రైతులు తులసి రాంబాబు, వీరవల్లి చంద్రశేఖర్, బుజ్జి, నాని, ఈతకోట బాబి, చినబాబు, వర్మ తదితర రైతులు పాల్గొన్నారు.

సహకార వ్యవస్థను బలోపేతం చేయాలి

» జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ

తణుకు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సహకార వ్యవస్థ బలోపేతానికి రైతుల, సిబ్బంది సమష్టిగా పని చేయాలని జిల్లా సహకార అధికారి సంకు మురళీ కృష్ణ పేర్కొన్నారు. అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా బుధవారం తణుకు రూరల్ మండలం దువ్వ సొసైటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు బలోపేతం చేసేందుకు సభ్యులను ఎక్కువ సంఖ్యలో చేర్పించాలని కోరారు. రైతులకు అవసరమైన రుణాలను సకాలంలో అందించడం ద్వారా సహకార వ్యవస్థ మరింత పటిష్టమవుతుందన్నారు. సబ్ డివిజనల్ సహకార అధికారి పి.వెంకటేశ్వరరావు, సొసైటీ కార్యదర్శి రుద్ర సూర్య కిరణ్ పాల్గొన్నారు. సొసైటీలో కొత్తగా సభ్యత్వం పొందిన 10 మందికి జిల్లా సహకార అధికారి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

నేటి నుంచి సదరం స్లాట్‌లు బుక్ చేసుకోవచ్చు

ఏలూరు క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి):జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు వైకల్య నిర్ధారణకు ఈ నెల 3వ తేదీ నుంచి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభించినట్టు ఏలూరు జిల్లా ఆస్పత్రి సేవల సమన్వయాధికారి డాక్టర్ పాల్ సతీశ్ తెలిపారు. జూలై నుంచి సెప్టెంబర్ వరకు మూడు నెలలకుగాను సదరం స్లాట్ బుకింగ్ నిమిత్తం తమ దగ్గరలోని మీ సేవ కేంద్రాలు లేదా తమ గ్రామ, వార్డు సచివాలయంలో సదరం స్లాట్‌లు బుక్ చేసుకోవచ్చన్నారు. ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మంగళవారం శారీరక, మానసిక, బదిరులు, దృష్టి వైకల్యం ఉన్నవారికి, నూజివీడులోని ఏరియా ఆసుపత్రిలో మంగళవారం శారీరక దృష్టి వైకల్యం కలిగిన వారికి కైకలూరు సిహెచ్‌లో సోమవారం శారీరక వైకల్యం ఉన్నవారికి, జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో శారీరక, దృష్టి వైకల్యం కలిగిన వారికి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని డాక్టర్ పాల్ సతీశ్ తెలిపారు.

నకిలీ మద్యం జోలికి వెళ్లొద్దు

భీమవరం క్రైం/ఏలూరు క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ఎస్.అమరేశ్వరన్, ఏలూరు జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఆనాల ఆవులయ్య కోరారు. ఆయా జిల్లాల అధికారులు వేర్వేరుగా ఓ ప్రకటన విడుదల చేశారు. లైసెన్స్ లేని వ్యక్తుల నుంచి మద్యం కొనుగోలు చేయడం ప్రమాదకరమన్నారు. వివాహాలు, పార్టీలు లేదా ఇతర సామూహిక వేడుకల సందర్భాల్లో మద్యాన్ని తగ్గింపు ధరలకు సరఫరా చేస్తామని చెప్పేవారిని నమ్మవద్దన్నారు. నకిలీ మద్యం కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారితీయవచ్చన్నారు. అక్రమ మద్యం విక్రయించే అనుమానిత వ్యక్తుల వివరాలు వెంటనే ఎక్సైజ్ శాఖకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. టోల్‌ఫ్రీ నంబర్(14405)కి, పశ్చిమ గోదావరి జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి(98482 03823)కి తెలపాలని కోరారు. ఏలూరు జిల్లా డ్రిస్టిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి(94409 02425) సమాచారం తెలిపాలన్నారు.

ఐక్యత చాటుతున్న రైతు సంఘం నాయకులు

రూ.50 రాయితీని 15 వరకు కొనసాగించండి

» ప్రభుత్వాన్ని కోరిన కోకో రైతుల సంఘం

పెదవేగి, జూలై 2(ఆంధ్రజ్యోతి):కోకో పంటకు అంతర్జాతీయ మార్కెట్ ధర లభించేలా ప్రభుత్వం ఫార్ములా రూపొందించి, అమలు చేయాలని కోకో రైతులు డిమాండ్ చేశారు. కోకో గింజలకు ప్రభుత్వం అందిస్తున్న కిలోకు రూ.50 రాయితీని ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. పెదవేగి మండలం కొండలరావుపాలెంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో కోకో రైతులను ఆదుకోవాలని నినదించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.రామకృష్ణ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సక్రమంగా తీసుకోకపోవడంతో చాలమంది రైతులు కోకో గింజలను నిర్ణీత కాలంలోగా విక్రయించలేకపోయారని, దీంతో రైతుల దగ్గరే కోకో గింజల నిల్వలు ఉన్నాయని, వాటన్నింటిని విక్రయించుకోవడానికి అనువుగా ప్రభుత్వం అందించే రాయితీని ఈనెల 15వ తేదీ వరకు కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి
DAILY CLASSIFIEDS
క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

LAND FOR SALE

తాడేపల్లిగూడెం యాగర్లపల్లి కరెంట్ ఆఫీసు దగ్గరలో 600 చ.గ. తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకం.సంప్రదించండి : **99895 15392, 98498 49363**

AJN - 242742

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/ రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. **Cell: 9550648668**

AJD:207846

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్టవ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఎదుగుదల లేని డీసీఎంఎస్

» ఎరువులు, విత్తనాల అందుబాటు అంతంతే
» వ్యాపార విస్తరణపై దృష్టి సారించని వైనం
» కొత్త చైర్మన్ అయినా రైతులకు సేవలు విస్తరిస్తారా ?

అడుగంటుతున్న వ్యాపారాలు

ఏలూరు డీసీఎంఎస్ కార్యాలయం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి):

సహకార స్ఫూర్తికి విరుద్ధంగా డీసీఎంఎస్ తప్పటడుగులు వేస్తోంది. రైతులకు, ఇతర వర్గాలకు సేవలందించడం ప్రధాన మార్గంగా ఉండాలి. కానీ పూర్తిగా రైతుల సేవలను అందించడంలో వైఫల్యాలే ఈ శాఖను కుంగదీస్తోంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాల విస్తరణ చేయకపోవడంతో ఏటేటా ఎదుగుదల లేకపోగా.. రానురాను నిర్వహణకే గడ్డుకాలం దాపురించే పరిస్థితి ఏర్పడింది. జిల్లా సహకార కో-ఆపరేటింగ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, ఇతరత్రా ఏర్పాట్లలో అవకాశాలను సద్వినియోగం చేసుకోకపోగా.. ప్రైవేట్ వ్యాపారాల విస్తరణకు దొడ్డిదారిన మార్గాలకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఏలూరు జిల్లా కేంద్రంగా కేవలం సూపర్‌బజార్, జనరిక్ ఔషధాల కేంద్రాలే పనిచేస్తున్నాయి. 2022లో నిర్మించిన ఒక కన్వెన్షన్ (ఫంక్షన్‌హాల్) ఆదాయం వచ్చేది తప్ప.. పెద్దగా ఆదాయం వచ్చేవి ఏ మాత్రం ఏర్పాటు చేసుకోలేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఏలూరు సూపర్‌బజార్ లాభాల్లో నడవడానికి అవకాశం ఉన్నప్పటికీ పెద్దగా లాభాలబాట పట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. నగరానికి నడిబొడ్డున కీలకమైన డీసీఎంఎస్ కాంప్లెక్సు ఉన్నా తద్వారా షాపులు, ఇతరత్రా కాంప్లెక్సు విస్తరణ ద్వారా ఆదాయం పొందేందుకు వీలున్నా కూడా దృష్టిలోపం శాపంగా మారింది. డీసీఎంఎస్ కేంద్రంగా ఒకప్పుడు లేపాక్షి పుస్తకాలు, టెక్స్టుబుక్స్ విక్రయాల క్యూలో నిల్చొని కొనేవారు. టెక్స్టుబుక్స్ మినహాయించినా, కనీసం నోట్‌బుక్స్, ఇతర పుస్తకాలను విక్రయాలను చేసినా బ్రాండ్ ఇమేజ్‌తో కొనుగోళ్లు పెరుగుతాయి. అవకాశాలన్నీ పుష్కలంగా ఉన్నప్పటికీ అందిపుచ్చుకొనేవారు. అందించే వారు కరువయ్యారు. ఏడాదిలో రూ.100 కోట్ల పైబడే వ్యాపారాలు చేస్తున్నట్టు చూపిస్తున్నప్పటికీ కేవలం రూ.5 కోట్లకు మించి లాభాలు రావడం లేదని సమాచారం. ఇదంతా ఎవరి కనుసన్నల్లో సాగుతుంది.. జిల్లా కేంద్రంలో ఉద్యోగుల పాత్రపైన అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వారి జీతాల కోసం కార్యాలయంలో పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది.

ఎరువులు అంతంతమాత్రమే

ఉమ్మడి జిల్లాలో 20 బ్రాంచిలైన అప్పనవీడు, బాదరాల, భీమవరం, బుట్టాయగూడెం, చింతలపూడి, దొండపూడి, ఏలూరు, గజ్జరం, జంగారెడ్డిగూడెం, కామయ్యపాలెం, ఖండవల్లి, నల్లజర్ల, నిడదవోలు, పెనుమంట్ర, పెరవలి, పెరుగ్గూడెం, పోతవరం, వీసీహెచ్ గూడెంల్లో ఎరువుల డిపోల ద్వారా వ్యాపారం చేస్తున్నారు. వీటిల్లో కేవలం ఎరువులే రెండు సీజన్లలో అమ్మకాలు సాగిస్తున్నారు. కీలకమైన కాంప్లెక్సు, ఇతర ఎరువుల నిల్వలు ఉంచకపోవడం వల్ల ప్రైవేట్ బాటలో రైతులు నడుస్తున్నారు. ఆక్వా రంగంలో కూడా ఎక్కువగా పలు పురుగు మందులు, యూరియా, దాణాల విక్రయాలు జిల్లాలో విపరీతంగా పెరిగాయి. ఈ రంగంవైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. విత్తనాలు, పురుగు మందుల విక్రయాల తగ్గిపోయాయన్న విమర్శలున్నాయి. ప్రైవేట్ వ్యాపారాలకు మార్గాలు ఏర్పాటు చేసేలా పురుగుమందుల అందుబాటులో ఉంచే పరిస్థితి లేదన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏయే వ్యాపారాల విస్తరణ వల్ల రైతులకు మేలు జరుగుతుందో రైతులతో ముఖాముఖి మాట్లాడడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఆదాయం పెరిగే అవకాశం ఉంది.

ఎర్రకాలువ నుంచి నీటిని విడుదల చేస్తున్న కరాటం రాంబాబు

ఎర్రకాలువ నుంచి సాగునీరు విడుదల

జంగారెడ్డిగూడెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): కొంగువారిగూడెం శ్రీకరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ జలాశయం నుంచి సాగునీటిని బుధవారం విడుదల చేశారు.ఎడమ ప్రధాన కాలువ ద్వారా డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, కుడి ప్రధాన కాలువ ద్వారా జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డీఈ సునీత మాట్లాడుతూ కుడి ప్రధాన కాలువ నుంచి పది వేల ఎకరాల ఆయకట్టుకు, ఎడమ ప్రధాన కాలువ నుంచి ఐదు వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరందుతుం దని తెలిపారు. ఎర్రకాలువ ప్రాజెక్ట్ చైర్మన్ వందనపు రమణ, ఇరిగేషన్ ఏఈ రాహుల్ భాస్కర్, ఆయా నీటి సంఘాల అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కలిదిండి ఆక్వా మందుల షాపుల్లో తనిఖీలు చేస్తున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

నిషేధిత ఆక్వా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

» మత్స్యశాఖ ఏడీ రాజ్‌కుమార్

కలిదిండి, జూలై 2(ఆంధ్రజ్యోతి): నిషేధిత ఆక్వా మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ ఏడీ రాజ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం ఏలూరు జిల్లాలోని కలిదిండి, కోరుకొల్లులోని ఆక్వా మందుల షాపులను టాస్క్‌ఫోర్స్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. కలిదిండి వినాయక ఆక్వా మందుల షాపులో లేబుల్ లేకుండా విక్రయిస్తున్న మందులను, కోరుకొల్లు కార్తికేయ ఆక్వా మందులు షాపులో సీఏఏ అనుమతి లేని మందులను గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఎంపెడా ఏడీ దుర్గారావు, కలిదిండి మండల మత్స్య శాఖాధికారి రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల గ్రాంటు వినియోగంపై మార్గదర్శకాలు

కమిషనర్ ఉత్తర్వులు జారీ

ముదినేపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నూతన బడుల వ్యవస్థలో కొత్తగా ఏర్పాటైన మోడల్ ప్రాథ మిక పాఠశాలల తల్లిదండ్రుల కమిటీకి ప్రభుత్వం కేటాయించిన నిధుల వినియోగంపై మార్గదర్శక సూత్రాలను విడుదల చేస్తూ విద్యాశాఖ పాఠశాల మౌలిక వసతుల విభాగం కమిషనర్ బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు తల్లిదండ్రుల కమిటీల ఖాతాల నుంచి నిధుల వినియోగానికి విద్యాశాఖ కమిషనర్ అనుమతి తప్పని సరిగా ఉండాలని, ఉల్లంఘన జరిగితే బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టాల్సిన పనులను కూడా కమిషనర్ సూచించారు. పాఠశాలల్లోని తరగతి గదుల విభజన, కొత్త ఫర్నిచర్, గ్రీన్ బోర్డులు ఏర్పాటు, పెయింటింగ్ వేయటం, వరండాలను గదులుగా మార్చటం, భవనాల మరమ్మత్తులకు మాత్రమే తల్లి దండ్రుల ఖాతాల్లోని నిధులను వినియోగించాలని స్పష్టం చేశారు. ఇందుకు విరుద్ధంగా నిధుల వినియోగం జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ వితరణ

చాట్రాయి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సి. గుడిపాడు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థు లకు స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు పుచ్చకాయల నోబుల్ రెడ్డి, తల్లాడ శ్రీనివాసరావు, ఫౌండేషన్‌కు చెందిన వెంకటేశ్వరరెడ్డి, యోగేంద్రరెడ్డి, హెచ్‌ఎం బుక్కయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విరాళం చెక్‌లను అందిస్తున్న రిటైర్డ్ టీచర్ కోటేశ్వరరావు

పాఠశాల, గ్రామాభివృద్ధికి రిటైర్డ్ టీచర్ విరాళం

దెందులూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): తనకు ఆ గ్రామంతో ఏవిధమైన సంబంధం లేకపోయిన తాను చదువు చెప్పిన పాఠశాలకు, గ్రామానికి విరాళం అందించి నేటి తరానికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు టీవీ కోటేశ్వరావు ఆదర్శంగా నిలిచారు. 1985లో దెందులూరు మండలం చల్లచింతలపూడి సంస్కృతోన్నత హైస్కూల్లో హిందీ పండిట్‌గా చేసినందుకు గాను 40 ఏళ్ల తరువాత చదువు చేప్పిన హైస్కూల్ చూసేందుకు హైదరాబాద్ నుంచి వచ్చి హైస్కూల్‌ను చూసి పాఠశాల అభివృద్ధికి రూ.10 వేల చెక్‌ను హెచ్‌ఎం మల్లేశ్వరికి అందించారు. చల్లచింతలపూడి గ్రామాభివృద్ధికి లక్ష రూపాయలను పంచాయతీకి అందజేశారు. అందరూ చదువుకోవాలని విద్యావ్యాప్తి చేయాలని అందుకే ధనవంతుడిని కాకపోయిన దాచుకున్న లక్షా పది వేల రూపాయల విరాళాన్ని గ్రామాభివృద్ధికి అందించానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు గ్రామస్థులు అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.

కాల్వలోకి ఒరిగిన స్కూల్ బస్సు

తప్పిన ముప్పు

మొగల్తూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):రామన్నపాలెం ప్రధాన కాలువలోకి బుధవారం సాయంత్రం ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు ఒరిగింది. నరసాపురానికి చెందిన ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు విద్యార్థులను తూర్పుతాళ్లు వైపు తీసుకువెళుతుండగా రామన్నపాలెం పంచాయతీ పరిధి జెట్టిపాలెం వద్ద పంట కాలువలోకి ఒరగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సులోని 33 మంది విద్యార్థులు, డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

అగ్నికి ఆహుతవుతున్న వాటర్ ప్లాంట్

వాటర్ ప్లాంట్ దగ్ధం

ఆకివీడు, జూలై 2(ఆంధ్రజ్యోతి):వాడుకలో లేని నాందీ ఫౌండేషన్ వాటర్ ప్లాంట్ అగ్నికి ఆహుతైంది. స్థానిక ఆనాల మంచినీటి చెరువు గట్టున ఉన్న ఈ ప్లాంట్‌లో బుధవారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పరికరాలు కాలి బూడిదయ్యాయి. ఈ ప్లాంట్ కొంతకాలంగా నిరుపయోగంగా ఉంది. అగ్నిమాపక శాఖాధికారులు, సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. ఆకతాయిల కేర్‌లెస్ స్మోకింగ్ వల్ల ఈ అగ్నిప్రమాదం జరిగిందని అగ్నిమాపకశాఖాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు తెలిపారు.

పట్టుబడిన నిందితుడు, మద్యం బాటిళ్లు

మద్యంలో నీళ్లు కలిపి విక్రయం

నరసాపురం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మద్యం సీసాలు తీసుకొచ్చి వాటిలో మద్యం, నీళ్లు కలిపి విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి 15 లీటర్ల నీళ్లు కలిపిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం సీఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లికి చెందిన పి. శ్రీనివాస్ పది లీటర్ల మద్యాన్ని కొనుగోలు చేశాడు. కోనసీమ జిల్లా నుంచి మద్యం సీసాలు తెచ్చి వాటిలో నీళ్ళు, కొనుగోలు చేసి మద్యాన్ని కలిపి చిల్లరిగా విక్రయాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. నిఘా వేసి అరెస్టు చేయగా అతని వద్ద 15 లీటర్ల మద్యం దొరికిందన్నారు. ఎస్సైలు ఖాసిం, జైనులాబ్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

వాగ్వాదానికి దిగాడనే హత్య!

» వీడిన పంట కాల్వలో మృతదేహం మిస్టరీ » నిందితుడి అరెస్టు » వివరాలు వెల్లడించిన ఎస్పీ

వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ నయీం

నరసాపురం, జూలై 2(ఆంధ్రజ్యోతి):కొప్పర్రు పంట కాల్వలో ఈ ఏడాది జనవరిలో కొట్టుకొచ్చిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం మిస్టరీ వీడింది. తొలుత పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే దర్యాప్తులో హత్య అని తేలడంతో నిందితుడిని అరెస్టు చేశారు. సెల్‌ఫోన్, లాకుల వద్ద లస్కర్ల తెలిపిన వివరాల ఆధారంగా కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. వివరాలను ఎస్పీ నయీం బుధవారం డీఎస్పీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం నడిపల్లికి చెందిన చుక్కల శ్రీనివాస్ మృతదేహం ఈ ఏడాది జనవరి 27న కొప్పర్రు పంట కాల్వలో లభ్యమైంది. అయితే అప్పటికే బాగా కుళ్లిపోవడంతో గుర్తించ లేకపోయారు. శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో హత్యగా భావించి దర్యాప్తు చేపట్టారు. పాలకొల్లు, కవిటం, మార్టేరు లాకుల వద్ద పోలీసులు మృతదేహంపై ఆరా తీశారు. పెరవలి దాటిన తరువాతే కొట్టుకొచ్చినట్లు విచారణలో తేలింది. సెల్ సిగ్నల్, మిస్సింగ్ కేసుల ఆధారంగా మృతుడు పెరవలి మండలానికి చెందిన చుక్కల శ్రీనివాస్‌గా గుర్తించారు. చివరిసారి అతనికి ఫోన్ ఇదే మండలానికి చెందిన చిరువ్యాపారి మల్లిపూడి శ్రీనివాస్ నుంచి వచ్చినట్టు పోలీసుల విచారణలో తేలింది. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా.. ఇద్దరి మధ్య తలెత్తిన వాగ్వాదంతో తాను శ్రీనివాస్‌ను హత్య చేసి కాల్వలో పడేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. ఈ కేసు ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన నరసాపురం రూరల్, పాలకొల్లు రూరల్, పోడూరు, పెరవలి ఎస్సైలకు ఎస్పీ ప్రశంసా పత్రాలం దించారు. సమావేశంలో అదనపు ఎస్పీ భీమారావు, డీఎస్పీ శ్రీవేద, సీఐ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వేగవరం వద్ద జాతీయ రహదారిపై లారీల బీభత్సం

వెనుక నుంచి లారీని ఢీకొన్న మరో లారీ - పలు వాహనాలు ధ్వంసం

నుజ్జునుజ్జయిన వాహనాలు

జంగారెడ్డిగూడెం, జూలై 2(ఆంధ్రజ్యోతి):వేగవరం వద్ద జాతీయ రహదారిపై బుధవారం రెండు లారీలు బీభత్సం సృష్టించాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాల య్యాయి. తెలంగాణ నుంచి వైజాగ్‌కు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ ముంబై నుంచి రాజమండ్రి పేపర్ లోడ్‌తో వెళ్తున్న లారీని వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీ కొంది. ఈ ప్రమా దంలో ముందున్న లారీ ఓ కారు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి రోడ్డుకు ఎడమ పక్క ఉన్న దుకాణాల్లోకి దూసుకువెళ్లింది. వెనుక నుంచి ఢీ కొట్టిన లారీ అదుపు తప్పి కుడి వైపున ఉన్న దుకాణాలపైకి దూసు కెళ్లింది. ఈ ఘటనతో అక్కడి వారంతా భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ పాపన ఫిన్నెభాయ్, రోడ్డు పక్కన ఉన్న కొప్పర్తి నాగేంద్ర బాబు అనే వ్యక్తికి తీవ్ర గాయా లయ్యాయి. సీఐ సుభాష్ ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని తన వాహనంలో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో వేగవరం గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. రోడ్డును ఆక్ర మించి దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని రాస్తారోకో చేశారు. ఆందోళన కారులతో సీఐ సుభాష్ మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. ఈ ప్రమాదంలో రోడ్డు పక్కన ఉన్న పలు ద్విచక్ర వాహనాలు, కార్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వరదలు ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు చేపట్టండి



సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

వేలేరుపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి):గోదావరి నదికి వరదలు సంభవించే ప్రమాదం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు తహసీల్దార్ డీవీ సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. పార్టీ మండల కార్యదర్శి ధర్మాల రమేశ్ మాట్లాడుతూ గతంలో వచ్చిన వరదల కారణంగా ఇళ్లు మునిగి సమీపంలోని గుట్టలమీద వర్షాలకు తడుస్తూనే ఉండాల్సి వచ్చిందని అలాంటి పరిస్థితులు మరలా తలెత్తకుండా తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ఏడాది కూడా గోదావరి నదికి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, నిత్యవసర సరుకులు బియ్యం, బరకాలు, కొవ్వొత్తులు అందుబాటులో ఉంచుకుని వరదబాధితులకు అందించాలని కోరారు. తహ సీల్దార్‌ను కలిసిన వారిలో ఆ పార్టీ నాయకులు మడిమి దుర్గారావు, కారం వెంకట్రావు, మడకం ఏసు బాబు, కరటం ప్రకాశ్, కొత్తా వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

కత్తితో దాడి.. ముగ్గురికి రిమాండ్

పెంటపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి):పాత గొడవల కారణంగా ఒక వ్యక్తిపై ముగ్గురు వ్యక్తులు కత్తితో దాడి చేసిన ఘటన పెంటపాడులో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం పెంటపాడు గ్రామానికి చెందిన గుబ్బల ప్రసాద్‌కు అదే గ్రామానికి చెందిన నెల్లి దుర్గాప్రసాద్, నెల్లి గురువులు, నెల్లి చంటిలకు పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గుబ్బల ప్రసాద్ తన యజమాని రమణతో కలసి వెళ్తుండగా దుర్గాప్రసాద్, గురువులు, చంటి రమణతో గొడవ పడ్డారు. తన యజమానితో ఎందుకు గొడవ పడుతున్నారంటూ ప్రసాద్ ప్రశ్నించడంతో కత్తితో అతనిపై దాడి చేశారు. తలకు తీవ్ర గాయమైన ప్రసాద్‌ను తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులు దుర్గాప్రసాద్, గురువులు, చంటిని అరెస్టు చేసి తాడేపల్లిగూడెం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ స్వామి తెలిపారు. కోర్టు నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించిందన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడి దుర్మరణం

ఏలూరు క్రైం, జులై 2 (ఆంధ్రజ్యోతి): ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏలూరు గిలకలగేటు వద్ద బుధవారం రాత్రి సుమారు 65 ఏళ్ల వయస్సు కల్గిన ఒక వృద్ధుడు రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న ఏలూరు రైల్వే ఎస్ఐ సైమన్, కానిస్టేబుల్ విజయ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఏలూరు రైల్వే ఎస్ఐ సెల్ నెంబర్ 99892 19559కు సమాచారం అందించాలని రైల్వే పోలీసులు కోరారు.

క్షణికావేశంలో గృహిణి ఆత్మహత్య

జంగారెడ్డిగూడెం, జూలై 2(ఆంధ్రజ్యోతి): అత్తగారితో గొడవపడిన కోడలు క్షణికావేశంలో కలుపు మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. లక్కవరం ఎస్ఐ శశాంక వివరాల ప్రకారం టెక్కినవారిగూడెం గ్రామానికి చెందిన గౌతు నాగవెంకట శిరీష (39) మంగళవారం తన అత్తగారితో గొడవ పడింది. క్షణికావేశంలో కలుపు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. బంధువులు జంగారెడ్డిగూడెం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి భర్త, కుమారుడు ఉన్నారు.

కంపోస్టు పిట్స్ నిర్మాణం చేపట్టాలి

ఆచంట, జూలై 2(ఆంధ్రజ్యోతి):మండలంలో 1800 కంపోస్టు పిట్స్ నిర్మాణం చేయాల్సి ఉన్నందున ఆ దిశలో చర్యలు చేపట్టాలని ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బందిని ఎంపీడీవో బిక్షమోహన్ ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ కంపోస్టు పిట్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించి వీటి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

బడికి రాని విద్యార్థులకు అవగాహన

పాలకొల్లు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): స్థానిక బీఆర్‌ఎంవీఎం హైస్కూల్ హెచ్‌ఎం జాన్సీ లక్ష్మీభాయ్ ఆధ్వర్యంలో పట్టణంలోని జీవీఆర్‌ఎంవీ ప్రాథమిక పాఠశాల పరిధిలో గల చింతల తోట, బ్రహ్మానందరెడ్డి కాలనీ, లాకు దిగువ ప్రాంతాల్లో బుధవారం ఉపాధ్యాయులు పర్యటించి బడికి రాని చిన్నారులను కలిసి వారికి అవగాహన కల్పించారు. హెచ్‌ఎం ఆర్.భవానీప్రసాద్, ఉపాధ్యాయులు అనిశెట్టి వెంకటేశ్వరరావు, ఐపిసిహెచ్ శ్రీనివాస్, రమాదేవి, సీతారాం పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలకు జీవనోపాధి

పాలకోడేరులో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కనుమూరి భరత్

పాలకోడేరు/కాళ్ల/ఉండి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా మహిళలు ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకొని తమ కుటుంబానికి మహిళలు అండగా నిలబడతారని డిప్యూటీ స్పీకర్ కను మూరు రఘురామకృష్ణరాజు తనయుడు భరత్ అన్నారు. పాలకోడేరులో డ్వాక్రా కార్యాలయం వద్ద వెనుకబడిన తరగతుల సహకార సంస్థ సహకారంతో ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం కనుమూరి భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కుట్టుశిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన 147 మిషన్లను పరిశీలించి శిక్షణ పొందుతున్న మహిళలతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ మహిళలకు అండగా నిలబడుతుందన్నారు. కాళ్ళ ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహం సముదాయంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని బుధవారం భరత్ ప్రారంభించారు. మండలంలో 144 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్న ప్రసాద్, సర్పంచ్ బండా విజయ, పెంటపాటి వెంకట నగేశ్వరరావు, ఈవోపీఆర్డీ భాస్కరరావు, తహసీల్దార్ సుందర్ సింగ్ పాల్గొన్నారు. ఉండిలో కూడా కుట్టు శిక్షణ కేంద్రాన్ని భరత్ ప్రారంభించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

కాళ్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): పెద అమిరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 32 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం 'ముఖ్యమంత్రి సహాయ నిధి' నుంచి మంజూరైన రూ.17,47,756 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం లబ్ధిదారులకు డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు తనయుడు భరత్ అందించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

6న ఉచిత ర్యాబిస్ టీకాలు

ఆకివీడు, జూలై 2(ఆంధ్రజ్యోతి) : ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 6న పెంపుడు జంతువులకు ఉచిత యాంటీ ర్యాబిస్ టీకాలు వేస్తామని వెటర్నరీ ఏడీ, వైద్యులు మల్లేశ్వరరావు తెలిపారు. బుధవారం వెటర్నరీ ఆసుపత్రిలో జూనోసిస్ వ్యాధులపై పెంపుడు శునకాల యాజమానులకు అవగాహన కల్పించారు.

చినతాడేపల్లి, కొండ్రుప్రోలులో పొలం పిలుస్తోంది

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి):చినతాడేపల్లి, కొండ్రుప్రోలు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఆర్ గంగాధరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్ విత్తన మార్పిడి, ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న యంత్రాలు, విత్తనాలు, ఎరువుల గురించి వివరించారు. ఏవో వి నారాయణరావు, ఏఈవో ఆర్ విద్యాసాగర్, కార్యదర్శి రమేష్, రైతులు పాల్గొన్నారు.

పదవులు బాధ్యతలను పెంచుతాయి

భీమవరం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని భీమవరం ఎడ్యుకేషనల్ సొసైటీ కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, సంస్కార భారతి కార్యదర్శి చెరుకువాడ రంగసాయి అన్నారు. ఇటీవల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన బొండా రాంబాబును భీమవరం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాస్ మాట్లాడారు. రాంబాబు మాట్లాడుతూ మీ అందరి సహకారంతో సమాజానికి మరింత సేవలందిస్తానని అన్నారు. కార్యక్రమంలో భట్టిప్రోలు శ్రీనివాసరావు, పుప్పాల శేషు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌ఆర్ హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆనంద్‌కుమార్

పెంటపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి):ప్రత్తిపాడు ఏఎస్ఆర్ హోమియోపతి వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఆనంద్‌కుమార్ వింగాలి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ప్రిన్సిపాల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కడలి శ్రీనివాస్, డాక్టర్ డి.సురేంద్ర, ప్రొఫెసర్ డాక్టర్ ఆనందరావు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

పాలకొల్లు టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):సమాజంలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి వివిధమైన చర్యలు తీసుకోవాలని ఆలోచన చేయాలని ఏఎస్‌ఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ విద్యార్థులను సూచించారు. కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజ రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా వైస్ ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడారు.

కాంట్రాక్ట్ కార్మికుల వినూత్న నిరసన

పాలకొల్లు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు బొమ్మ మీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచాలని, పనికి తగిన వేతనం ఇవ్వడం, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

వీరపేరంటాలమ్మ హుండీ లెక్కింపు

ఉండి, జూలై 2(ఆంధ్రజ్యోతి): వీరపేరంటాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపును నిర్వహించారు. బుధవారం వెలివర్రులోని అమ్మవారి ఆలయం వద్ద హుండీని లెక్కించగా రూ.7లక్షల6వేల 798లు వచ్చినట్లు భీమవరం దేవదాయశాఖకు చెందిన తనిఖీదారు వెంకటేశ్వరరావు తెలిపారు. అమ్మవారికి భక్తులు, సమర్పించిన 5నెలలు 20రోజులకు సంబంధించి కానుకలని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో తోట శ్రీనివాసరావు, ట్రస్టుబోర్డు చైర్మన్ గాదిరాజు వెంకట్రాజు, మాజీ చైర్మన్ ముదునూరి వీర్రాజు, ముదునూరి రంగరాజు, మంతెన రంగరాజు పాల్గొన్నారు.

5న జాతీయ లోక్ అదాలత్

భీమవరం క్రైం, జూలై 2(ఆంధ్రజ్యోతి):జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకుని పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ చేసుకోవాలని భీమవరం మూడో అదనపు జిల్లా న్యాయాధికారి, మండల న్యాయ సేవాసంస్థ చైర్మన్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న న్యాయమూర్తి డి.లక్ష్మీనారాయణ అన్నారు. జూలై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అన్ని సివిల్ కేసులు, రాజీ కాదగ్గ క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, బ్యాంక్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, మనోవర్తి, గృహ హింస తదితర కేసులను రాజీ చేసుకోవచ్చన్నారు. సివిల్ కేసులు రాజీ పడితే అప్పటి కట్టిన కోర్టు ఫీజు వాపసు వస్తుందన్నారు. ప్రతిరోజు అన్ని కోర్టుల్లో ప్రీలోక్ అదాలత్ సిట్టింగ్‌లను ఏర్పాటు చేసి ట్రైనింగ్ అయిన మీడియేటర్ ద్వారా కేసుల రాజీకి ప్రయత్నం చేస్తున్నామన్నారు.

పాత ఫీజులే..

(1వ పేజీ తరువాయి)

విద్యార్థులు అనేక్తి మూసారు. సదరు కోర్సులకు ఫీజులు అధికంగానే ఉన్నాయి. మెకానికల్, సివిల్ కోర్సులకు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వరకే మేనేజిమెంట్ సీట్లను భర్తీ చేశారు.మూడు రెట్లు పెంచాలని పక్కన పెట్టారు. విద్యార్థులు సదరు కోర్సుల్లో చేరేందుకు ముందుకు రావడంతో మేనేజిమెంట్ సీట్లకు ప్రభుత్వ ఫీజుతోనే సరిపెట్టారు. డిమాండ్ ఉన్న సీట్లకు మాత్రం తక్కువ ఫీజు ఉన్న కళాశాలలకు అన్యాయమే జరుగుతోంది. ప్రభుత్వం నిర్ణయించిన కన్వీనర్ కోటా ఫీజుకు అదనంగా వసూలు చేయలేకపోతున్నాయి. అదే ఇప్పుడు తక్కువ ఫీజు ఉన్న కళాశాలలకు ఇబ్బందికరంగా మారింది.

ఈ ఏడాది పెరిగిన సీట్లు

ఈ ఏడాది ఇంజనీరింగ్ సీట్లు పెరిగాయి. అదికూడా ఏఐ, ఐటీ వంటి కోర్సుల్లో పెరిగాయి. గతేడాది దాదాపు 11,500 సీట్లు మాత్రమే ఉండేవి. ఈ ఏడాది 12,990 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 14 ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లను ప్రభుత్వం ప్రకటించింది. పశ్చిమలో 10, ఏలూరు జిల్లా పరిధిలో నాలుగు ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి. వాటిలో మొత్తంపైన 12,990 సీట్లను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. వాటిలో 30 శాతం సీట్లను మేనేజిమెంట్ భర్తీ చేస్తుంది. ఇతర సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేయనున్నారు.

భీమవరంలో కరపత్రాలు చూపుతున్న సీతారామలక్ష్మి, తదితరులు.. అత్తిలి మండలం కెవిఎస్ గట్టులో బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి.. నరసాపురంలో యూప్‌ను చూపుతున్న ఎమ్మెల్యే నాయకర్, పొత్తూరి

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన

జిల్లా అంతటా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలు

ప్రజల వద్దకు వెళ్లిన ప్రజా ప్రతినిధులు.. అభివృద్ధి సంక్షేమ పథకాల తీరుపై ఆరా

పాలకొల్లు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి):ఆర్థిక ఒడుదుడుకులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో సుపరిపాలన సాగుతున్నదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లారు. ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం అమలుతో తల్లిదండ్రుల్లో ఆనందం కనిపించిందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పాలకొల్లు ఏఎంసీ చెర్మన్ కోడి విజయభాస్కర్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి పాల్గొన్నారు.

భీమవరం టౌన్: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఇంటింటా సంక్షేమం ప్రతిపల్లె ప్రగతి బాటలో ముందున్నాయని తెలుగు దేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం పట్టణ టీడీపీ అధ్యక్షుడు మద్దుల రాము అధ్యక్షతన పట్టణంలోని 6వ వార్డు బొక్కవారిపాలెం రామాలయం వద్ద నుంచి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తున్నదన్నారు. పార్టీ పరిశీలకుడు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు, పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, పట్టణ కార్యదర్శి చల్లబోయిన గోవింద్ పాల్గొన్నారు.

నరసాపురం రూరల్: ఏడాది కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ విప్ నాయకర్ అన్నారు. బుధవారం గొంది, చిట్టవరం, పట్టణంలోని లాకుపేట గ్రామాల్లో టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజులతో కలిసి తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దాల అంజిబాబు, శాంతరాజు, వైఎస్ నాగేశ్వరరావు, పోలిశెట్టి సత్తిబాబు, కోపల్లి శ్రీను, వాతాడి ఉమా, పైడికొండల కృష్ణ, జక్కం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

వల్లూరులో ఎమ్మెల్యే పితాని తనయుడు వెంకట్.. పెంటపాడులో వలవల బాబ్జి కరపత్రాల పంపిణీ

తాడేపల్లిగూడెం రూరల్: ఏడాదిలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించిందని కార్మిక సంఘ బోర్డు చైర్మన్, తాడేపల్లిగూడెం టీడీపీ ఇన్‌చార్జి వలవల బాబ్జి పేర్కొన్నారు. చినతాడేపల్లిలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పార్టీ మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా గ్రామంలో ప్రజల అభిప్రాయాలను వలవల బాబ్జి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ మిద్దే కనకారావు, మాజీ సర్పంచ్ అత్తంటి తాతయ్య, చిటకన శ్రీను, పరిమి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆచంట: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం వల్లూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సంవత్సర కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో ఎమ్మెల్యే పితాని తనయుడు వెంకట్ ఇంటింటికి వెళ్ళి అందించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు కేతా మీరయ్య, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాస్, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, జోగి సత్యనారాయణ పాల్గొన్నారు.

పాలకోడేరు: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తనయుడు భరత్ ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి అందుతున్న పథకాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మహిళల నుంచి విశేష స్పందన రావడంతో భరత్ మరింత రెట్టించిన ఉత్సాహంతో గ్రామమంతా తిరిగారు. కార్యక్రమంలో డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కునాధరాజు మురళీ కృష్ణంరాజు, కొత్తపల్లి నాగరాజు, మోగల్లు బాబు, బల రామరాజు, భూపతిరాజు వంశీకృష్ణంరాజు, పాలా వెంకట చలపతి, సంకురుడు, కమ్మిలి రాంబాబు, కొత్తపల్లి ఏడుకొండలరాజు పాల్గొన్నారు.

కాళ్ళ/ఉండి: కాళ్ళ గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికీ తెలుగు దేశం' కార్యక్రమం బ్రోచర్‌ను భరత్ బుధవారం విడుదల చేశారు. అనంతరం ఉండి నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కొత్త నాగేంద్రకుమార్‌తో కలిసి ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్న ప్రసాద్, ఎంపీపీ పెన్మెత్స విశ్వనాథరాజు, జడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు పెంటపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఉండిలో జరిగిన కార్యక్రమంలో ఉండి డిస్ట్రిబ్యూటరీ కమిటి వైస్ చైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కాగిత బుజ్జి, మండల టీడీపీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెగింటి రూత్‌కళ, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు కరిమెరక శ్రీను, చినబాబు, కిన్నెర వెంకన్న, మాజీ సర్పంచ్ ముదునూరి విజయ కృష్ణంరాజు, పాల్గొన్నారు.

అత్తిలి: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం అత్తిలి మండలం కె సముద్రపుగట్టు గ్రామంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పార్టీ శ్రేణుతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో దాదాపు రూ.90 లక్షలతో అభివృద్ధి పనులతోపాటు రూ.5 కోట్లు మేర సంక్షేమాన్ని అందించినట్లు చెప్పారు.

పిప్పరలో కరపత్రం అందిస్తున్న ఆప్కాబ్ చైర్మన్ గన్ని

గణపవరం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకమని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. బుధవారం పిప్పరలోని మండల టీడీపీ అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో సుపరిపాలన, తొలిగడప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. గన్ని ఇంటింటా పర్యటించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఉంగుటూరు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ఆకాశం స్వామి, రాష్ట్రక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి రామకృష్ణంరాజు, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యాళ్ల సుబ్బారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కూనసాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి

పెంటపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి):రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారని భవన, కార్మిక సంక్షేమ మండలి చైర్మన్ వలవల బాబ్జి అన్నారు. బుధవారం పెంటపాడు గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్ళి కూటమి ప్రభుత్వ పాలనపై ఆరా తీశారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, బండారు వెంకట్రావు, నల్లమిల్లి చినగోపిరెడ్డి, పాతూరి రాంప్రసాద్‌చౌదరి , దాసరి కృష్ణవేణి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

తణుకు, జూలై 2(ఆంధ్రజ్యోతి):ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించిన విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలని బాలురున్నత పాఠశాల హెచ్‌ఎం కె.పద్మావతి అన్నారు. బుధవారం స్కూలు ప్రాంగణంలో నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళంలోని ఐఐటీల్లో సీట్లు సాధించిన కె.తన్మయ ప్రియ, పి.వర్షిణి, టి. శ్రీవల్లిలను సత్కరించారు. కార్యక్రమంలో స్టేఫ్ సెక్రటరీ సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆరిమిల్లి కృష్ణతులసీ

తణుకు, జూలై 2(ఆంధ్రజ్యోతి): సాల్వేషన్ ఆర్మీ స్థాపించి 160 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న సాల్వేషన్ ఆర్మీ వసతి గృహంలో విద్యార్థులు, వృద్ధులకు దుస్తులు, దుప్పట్లను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి కృష్ణతులసీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1865లో బిలియం బూత్ సాల్వేషన్ ఆర్మీ సంస్థను స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో మందికి స్ఫూర్తి అన్నారు. పాస్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆచంట: ఆచంట పెదపేటలో రక్షణ సైన్యం వార్షికోత్సవాన్ని సంఘ సేవకురాలు జి. ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, గృహ సమితి స్త్రీలు పాల్గొన్నారు.

సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలి

తణుకు, జూన్ 2(ఆంధ్రజ్యోతి):ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. బుధవారం సమ్మెకు సంబంధించిన నోటీసును మునిసిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్‌కు అందజేశారు.

కార్మికుల హక్కులను కాపాడుకోవాలి

భీమవరం టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):కార్మికుల హక్కులను ఐక్య పోరాటాల ద్వారా కాపాడుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి వాసుదేవరావు ఉద్యోగ, కార్మికులకు పిలుపునిచ్చారు గురువారం హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం స్థానిక తటవర్తి భాస్కర్ షాపు వద్ద జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడారు ఈనెల 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు

పంట పండని భూములను ఆక్వా జోన్‌లో చేర్చాలి

ఆకివీడు రూరల్ జూలై 2(ఆంధ్రజ్యోతి):పంట పండని, బీడు వారిన భూములను ఆక్వాజోన్‌లో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రామసభ తీర్మానించింది. చెరుకుమిల్లి గ్రామంలో ఆక్వాజోన్, తడిచెత్త, పొడిచెత్తపై బుధవారం సర్పంచ్ నందమూరి ప్రకాష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఒక పంట మాత్రమే పండే భూములు, బీడువారిన చౌడు భూములను ఆక్వా జోన్‌లో పెట్టాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఇంటిలో తడి చెత్త పొడి చెత్తను వేరుచేసుకుని సిబ్బందికి అందజేయాలని కోరారు. ఎఫ్‌డీవో రాంబాబు, డీపీఆర్‌సి రామలక్ష్మీ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

తణుకు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి):నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్‌సీసీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తణుకులోని స్పందన మానసిక వికలాంగులకు 125 కిలోల బియ్యాన్ని, నిత్యా వసర వస్తువులను అందజేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ మనోజ్ బాబు తెలిపారు. ఎన్‌సీసీ జిల్లా అధ్యక్షుడు ఏ శ్యాంబాబు, కార్యదర్శి బీ డేవిడ్ రాజు, గౌరవ అధ్యక్షుడు ఆర్ సాల్మన్ జోసఫ్, ఉపాధ్యక్షులు విజయప్రసాద్ పాల్గొన్నారు.

టీడీపీ పాలకొల్లు పట్టణ కమిటీల ఏర్పాటు

టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులను పూలదండలతో అభినందిస్తున్న మంత్రి నిమ్మల

పాలకొల్లు అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పాలకొల్లు పట్టణ టీడీపీ కమిటీలు, అనుబంధ కమిటీలను మంగళవారం రాత్రి ప్రకటించారు. పట్టణ కమిటీ అధ్యక్షుడిగా గండేటి వెంకటేశ్వరరావు (జీవి) తిరిగి ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా వల్లభు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. పట్టణ యూత్ విభాగానికి మండెల రామ్ ప్రసాద్, మండెల ఉదయ్ భాస్కర్, మహిళా విభాగానికి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా దబ్బా ఎస్తేరు రాణి, పెండ్యాల భవానీ, రైతు విభాగం చోడిశెట్టి జ్ఞానశంకర్, ఇనుకొండ వెంకన్న, ఎస్సీసెల్ విభాగం ఉందుర్తి సురేష్, బుగ్గే బాబూరావు, టీఎన్‌టీయూసీ విభాగం పిసిని రామ దుర్గారావు, రంకిరెడ్డి శ్రీనివాసరావు, బీసీ సెల్ విభాగం మేడిశెట్టి కేశవరావు, వాకాడ రామ్ గణేష్, ఎస్టీ విభాగం కూతాడ శ్రీనివాసరావు, కూతాడ జయరాజు, మైనారిటీ విభాగం మహ్మద్ అబ్దుల్ రఫీ, షేక్ అహ్మదాలి, పట్టణ ట్రేడర్స్ (వాణిజ్య విభాగం) మద్దుల శేష కిరణ్ గుప్త, బాలి ఏడుకొండలు, ఐ-టీడీపీ విభాగం రేఖపల్లి ప్రభుదాస్, మల్లుల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, పెచ్చెట్టి బాబు, కర్నేన గౌరునాయుడు, కర్నేన రోజారమణి అభినందించారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్‌ను సత్కరిస్తున్న జేకామ్ సభ్యులు

భీమవరం క్రైం, జులై 2(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యమే మహాభాగ్యమని, మనస్సును ప్రశాంతంగా ఉంచుకుంటే ఎప్పుడూ ఆరోగ్యంగానే ఉంటామని జేకామ్ భీమవరం ఛైర్మన్ పెరుమాళ్ళ రామ్మోహన్‌రావు, వైస్ చైర్మన్ పేరిచర్ల కృష్ణంరాజు అన్నారు. భీమవరంలో బుధవారం జేకామ్ భీమవరం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 11 మంది వైద్యులను సత్కరించారు. రామ్మోహన్‌రావు, కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. సత్కార గ్రహీతలు మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్య విషయంలో వైద్యుల సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో జేకామ్ భీమవరం సెక్రటరీ మధుబాబు, ట్రెజరర్ బొండాడ కృష్ణకాంత్, కోచ్ సంతోష్, సభ్యులు పాల్గొన్నారు.

టీబీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ రవికుమార్

పెంటపాడు, జూలై 2(ఆంధ్రజ్యోతి):టీబీ వ్యాధి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ రవికుమార్ అన్నారు. బుధవారం పెంటపాడు, ముదునూరు పీహెచ్‌సీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ బరువు తగ్గడం, ఆకలి వేయక పోవడం, జ్వరం రావడం తదితర లక్షణాలు ఉంటే తప్పని సరిగా టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తోట రాజేష్‌కుమార్, డాక్టర్ పూజిత తదితర సిబ్బంది పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్లు వితరణ

గణపవరం, జూలై 2(ఆంధ్రజ్యోతి):గణపవరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాలికల హాస్టల్‌కు సీలింగ్ ఫ్యాన్‌లు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెల్లంకి నరేశ్‌కుమార్, కార్యదర్శి కిలారి రవి బాబు, కోశాధికారి కాళ్లకూరి సత్యనారాయణ మూర్తి, సభ్యులు వంకాయల నాగవెంకటకృష్ణ, అబ్దుల్ గఫూర్, పాల్గొన్నారు.

పితాని వెంకట్ పరామర్శ

పెనుగొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి):వడలి గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన కంకిపాటి మందేశ్వరరావును ఎమ్మెల్యే తనయుడు పితాని వెంకట్ పరామర్శించారు. అదే ప్రమాదంలో చనిపోయిన నక్కా ఏసు కుటుంబ సభ్యులను, మరొక ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయిన ఖండెల్లి సాయిరామ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జగనన్న కాలనీ వాసులు తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.

పెనుగొండ అభివృద్ధికి తీర్మానాలు

పెనుగొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి):పెనుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నక్కా శ్యామలా సోని శాస్త్రి అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. సభలో గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు తీర్మానాలు ఆమోదించారు. ప్రగతి నివేదికలు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ప్లేట్లు, ఫ్యాన్‌ల వితరణ

పోడూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి):పోడూరు మండలంలోని బండారువారిచెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనం ప్లేట్‌లు, సీలింగ్ ఫ్యాన్‌లను బుధవారం అందజేశారు. రిటైర్డ్ హెచ్‌ఎం పోడూరి సత్యనారాయణ జ్ఞాపకార్థం భార్య నాగమణి, ఆకెళ్ళ వ్యాఘ్రావధానులు జ్ఞాపకార్థం మనుమడు వ్యాఘ్ర సత్య శ్రీనివాస్ పంపిణీ చేశారు.

ఫర్నీచర్ అందజేత

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి):కొండ్రుప్రోలు సచివాలయానికి జనసేన నాయకులు పైబోయిన వెంకట రామయ్య రూ.50వేల విలువ చేసే ఫర్నీచర్‌ను పంచాయతీ కార్యదర్శి సుంకర శ్రీనివాస్‌కు అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కర్రి సురేష్, బొట్టా శ్రీను, పటాన్ వల్లి పాల్గొన్నారు.

శ్రీ బైరాగి మఠం
కస్వాపెంటపాడు గ్రామం, పెంటపాడు మండలం, ప.గో.జిల్లా
టెండర్-కమ్-బహిరంగ వేలంపాట ప్రకటన

పై సంస్థకు చెందిన పెంటపాడు మండలం, కస్వాపెంటపాడు గ్రామ సర్వేనెం.247లో గల య.3.34 సెంట్లు చేపలు చెరువు 3 సంవత్సరములు సేద్యమునకు అనగా 2025-2026 నుండి 2027-2028 వరకు 1 సంవత్సరం నగదు మక్తా అడ్వాన్స్ చెల్లించు పద్ధతిన, లీజునకు ది.15.07.2025, మంగళవారం ఉదయం 11.00గం.నుండి ఆలయ ప్రాంగణం నందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్-కమ్-బహిరంగ వేలంపాట నిర్వహించబడును.కావున ఆసక్తి గలవారు ఆధార్ లేదా ఏదైన నివాసధృవీకరణ పత్రంతో పాటు, ధరావతు సొమ్ము రూ.30,000/- చెల్లించి, పాటలో పాల్గొన ప్రార్థన.

కస్వాపెంటపాడు,
ది.02.07.2025

బి.వి.చంద్రశేఖర్,MSc.,B.Ed.,
ఫిట్ పర్సన్
ఫోన్: 8639677596